6139

ఆంధ్రపత్రిక స్వర్ణోత్సవ సంచిక

[ఏబదిఐదవ సంవత్సరాది సంచిక]

విశ్వావసు: 1964 - 65



సంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్



వెల రు. 7-50

ఆంధ్రపత్రికా కార్యాలయమున ముద్రితము

సంచిక: 55


ఆంధ్రపత్రిక స్వర్ణోత్సవ సంచిక

విశ్వావసు: 1964-65

విషయానుక్రమణిక

గమనిక:

75వ పుటలో ఉండవలసిన ఛాయాచిత్రం 211 వ పుటలోను, 211 వ పుటలో ఉండవలసిన ఛాయాచిత్రం 75 వ పుటలోను పొరపాటున పడినవి. దీనిని గమనించ ప్రార్థన.



బొంబాయిలో ఆంధ్రపత్రిక స్థాపన మొదలు ఆంధ్రపత్రికా కార్యాలయంలో అనవరతం అర్చనలు అందుకుంటున్న మహాగణాధిపతి.

ఆంధ్రపత్రిక

సంవత్సరాది సంచిక

వివిధ వ్యాసములతోను, చిత్రపటములతోను

నాంధ్రపత్రికాధిపతిచే ప్రకటింపఁబడి

బొంబయి తత్వవివేచకముద్రాక్షరశాలలో ముద్రింపఁబడినది.

సాధారణనామ సం॥ చైత్ర శు॥ ప్రతిపద్యము భానువాసరము.

బొంబయి.

ANDHRAPATRIKA

THE ANNUAL NUMBER.

CONTAINING

Pictures of Eminent Persons

And Contributions from Telugu Scholars, &c.

Printed at the Tatva-Vivechaka Press.

1910

BOMBAY.

తొలి సంవత్సరాది సంచిక తొలిపుట ప్రతిరూపం



తొలిసంచికలోని తొలిప్రకటన



స్థాపకులు:

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు

విజ్ఞాపనము

[1910 సాధారణ సంవత్సరాది సంచిక నుండి]

భగవదనుగ్రహమువలనను నాంధ్ర మహాజనుల యాదరాతిశయమువలన నీ సంచిక బహిర్గతము గాఁజాలినది. గ్రంథాదిని స్వకీయ విషయక ప్రశంసను జేయుట సామాన్యము. కార్యారంభమున సంభ్రమ విషాదములును, గార్యాంతమున స్వోత్కర్షాభిలాషయును జనించుట సహజము. విజయాఖ్య సార్థక నామధారియైన యర్జునునకు సైతము యుద్ధారంభాంతములందు విషాదాభిమానములు గలిగినవి. కాని శ్రీకృష్ణుని హితోపదేశము వలన నీ విషాదాభిమాన భావనలు దొలఁగినవి. స్వల్పారంభములకును గార్య సాధనానుకూలంబులైన కారణంబు లనేకములు గాన వాటిని నిరూపించుట దుర్లభము. సామాన్యముగఁ గార్య పరిణతివలనఁ గారణ సంపత్తి యూహింపఁదగియుండును. కాని సహజ స్వాభిమానమువలనఁ గారణసంపత్తి స్వోత్కర్షముగఁ బరిణమించవచ్చును. గ్రంథారంభమునఁ బీఠికను వ్రాయుటకుఁగల ప్రయోజనము స్వకీయకార్యక్రమమును నిరూపించుటయును, నితరుల సహాయమునుఁ గృతజ్ఞతా పూర్వకముగ గ్రహించుటయును.

ఆంధ్రభాషయందు సంవత్సరాది సంచికలను ముద్రించుట కిదియే ప్రథమ ప్రయత్నము. దీని ముద్రణము పుష్యమాసాంతమునం దారంభమై చైత్రమాసాదిని ముగిసినది. సుమారు రెండున్నర మాసములలో ముద్రణము సాంతమైనది. ఆంధ్ర ముద్రాక్షరశాలలు లేని బొంబాయినగరమునందుఁ బత్రికా నిర్వహణము కష్టతరముగ నున్నది. పత్రికకుఁ దోడుగ స్వల్ప కాలములో నీ సంచికను ముద్రించుటకుఁగల వ్యయ ప్రయాసములఁ జదువరు లూహింపఁగలరు. ఈ కార్యవేగమువలన నీ సంచికయం దనేక లోపము లుండుట సహజము. సజ్జనులు గుణగ్రహణులు దోషపరాఙ్ముఖులు. వ్యాసలేఖకులు ఈ సంచికకుఁ బ్రధాన పోషకులు. వారి స్వార్థాభావ సహాయమువలన నీ కార్యము కొనసాగినది. కొన్ని వ్యాసములు సకాలమునఁ జేరినవి. కొన్ని విళంబముగఁజేరినవి. కొన్ని చేరనేలేదు. చేరినవాటిలోఁ గొన్ని వ్యాసము లతిదీర్ఘములు. ఇందువలన ముద్రణాది వ్యవస్థలలో ననివార్యములైన లోపములు గలిగి సామ్యత్వాభావము గొంత యేర్పడినది. కాని దీనిలో ముద్రితములైన వ్యాసములు భాషాభిమానులచేతను, భాషాభిజ్ఞులచేతను వ్రాయఁబడుటంజేసి, యవి భాషాభివృద్ధికిని భాషా జ్ఞానాభివృద్ధికిని దోడ్పడఁగలవు. ఆంధ్రదేశమునందు భాషాభిమానులు, విద్యావంతులు గ్రంథకర్తలు, సంఘ సంస్కరణ పరాయణులు మొదలగు పూజారు లనేకులు గలరు. ఈ మహనీయుల సౌశీల్య సద్భావన లాంధ్రలోకాభివృద్ధికిఁ దోడ్పడుచున్నవి. ఈ సత్పురుషుల కృత పరిచయమును దృఢపరచుటయే ఈ సంచిక ప్రధానోద్దేశము. ఆంధ్రుల యాదరణ పోషణవలన నాంధ్రపత్రిక దేశమునందంతట నల్లుకొనుచున్నది. ఈ యాదరణానురాగ భావములను బలపరచుటకై ఈ సంచిక ముద్రింపఁబడి చందాదారుల కుచితముగా నియ్యఁబడుచున్నది. ఈ సంచికయందు 248 పుటముల వ్యాసములును, 126 చిత్రపటములును ముద్రింపఁబడినవి. రెండు రూప్యముల చందాధనమునకుఁ బత్రికను, సంచికను నందఁజేయుచుఁ బత్రికవలనఁ బొందెడి లాభమును గ్రాహకు లూహింపఁగలరు. ఈ సాహసోద్యమ మనేక దురూహాపోహలకుఁ గారణముగా నుండినది. కాని వాటి నిరూపణ నిరసనము లిచ్చోట ననుపయోగములు. సుందర రూపముతోఁ బ్రత్యక్షముగానుండు నీ సంచిక యా దురభిప్రాయముల రూపుమాపఁగలదు. ఈ సంచికను గైకొనువారు దానియందుఁ గన్పట్టు లోపాలోపములఁ దెలిపిన నవి కృతజ్ఞతా పూర్వకముగ గ్రహింపఁబడును.

ఈ సంచికను బ్రచురించుటకుఁగల సామర్థ్య మాంధ్ర మహాజనుల సాహాయ్యమువలనఁ గలిగినది. వారిలో ముఖ్యు లిచటఁ బేర్కొనఁబడి వారలకు సవినయంబుగ వందనంబు లర్పింపఁబడుచున్నవి. 1. వ్యాసములను వ్రాసి పంపి భాషాభిమానమును వహించిన స్త్రీ పురుషులు, ముఖ్యముగ విజ్ఞాన చంద్రికా గ్రంథమాలకు సంపాదకులగు కొమర్రాజు లక్ష్మణరావుగారు వ్యాసములను వ్రాసియు, ఛాయా చిత్రపటముల నందజేసియు, కార్యోపక్రమణమును నిరూపించియును గడు ప్రయాసమున కోర్చి సహాయమును జేసిరి. 2. రఘుపతి వెంకయ్య బ్రదర్సుగార్లు:—వీరు చెన్నపురిలో సుప్రసిద్ధులైన ఛాయా చిత్రకారులు. తమ కళా నైపుణ్యమును జూపుచు ఛాయా చిత్రపటములనుండి సులభముగను సుందరతరముగను అతి శీఘ్రముగ ముద్రణాసాధనములను గల్పించి యిచ్చిరి. 3. ఆనంద ముద్రాక్షర శాలాధిపతులు:—4. వైజయంతి ముద్రాక్షర శాలాధికారులు:—5. భువనగిరి రంగయ్య శ్రేష్ఠిగారు:—6. చిత్రకళా ముద్రణా యంత్రాధిపతులు:—7. ఛాయా చిత్రపట ప్రేషకులు:—తమ చిత్ర పటములను బంపినవారలు; ఇతరుల చిత్రపటములను సంపాదించి పంపినవారలు; ఛాయా చిత్రపట ముద్రణా సాధనములఁ బంపినవారలు:—8. తత్త్వ వివేచక ముద్రాక్షర శాలాధిపతులు:—వీరీ సంచికలోని మూడవపంతు పుటలను జిత్రపటముల నన్నిటిని త్వరలోఁజక్కఁగా ముద్రించి కార్యభారమును నిర్వహించిరి.

ఈ కార్య సాఫల్యమునకుఁ దోడ్పడిన మిత్రు లనేకులు గలరు. వారల సౌహార్ద భావమునకు వందనములు. చేరిన వ్యాసములలోఁ గొన్నిటి ముద్రించుట కవకాశము గలుగలేదు. ఈ వ్యాసలేఖకులు మన్నించుటకుఁ బ్రార్థితులు. ఛాయా చిత్ర పట ముద్రణా వ్యవస్థలలో లోపము లున్న మన్నింపఁ బ్రార్థితులు.

స్త్రీల చిత్రపటము లాలస్యముగాఁ జేరినందునఁ జివరను వేయ వలసి వచ్చినది. అర్జున విజయమునకు శ్రీకృష్ణాదులు గారకులు. ఆంధ్రపత్రికా విజయమున కాంధ్రులు గారకులు. బాల్యావస్థయందున్న నీపత్రికయందు దోసము లుండుట సహజము. ఆంధ్రపత్రికయును యథాశక్తి దేశ సేవను జేయ యత్నించుచున్నది. ఈ బాలపత్రికం దమ పుత్రికా రత్నంబునువలెఁ బెంచి పోషించుట కాంధ్రలోకాలంకారులైన నరనారీమణులు ప్రార్థితులు. సాధారణ సంవత్సరమునఁ బరమేశ్వరుఁ డందరికిని శాంతి సంతోషములఁ బ్రసాదించునుగాక.

—పత్రికాధిపతి.

PUBLISHERS' NOTE.

The Andhra Patrika, though comparatively young, is well received and patronized by the Telugu people. These contributions are published in a book form with a view to awaken more interest in the Telugu language in general and in the Andhra patrika in particular. With the kind help and co-operation of the Andhra people, the publishers have been able to bring out the book in a short time and they take this opportunity of gratefully acknowledging their help and co-operation. Our thanks are specially due to those Telugu Scholars who readily contributed to this Number, to those ladies and gentlemen who accorded permission to print their pictures in this special Number, to Messrs R Venkiah Bros, the well known Photographers of Madras, who prepared many of the photo zinco blocks used in this book, to the Proprietors of the Vyjayanthi and the Ananda Presses and lastly to the Proprietors of the Tatwa-Vivechaka Press who printed the pictures with care and promptitude. The book is presented as a souvenir to the subscribers of the Andhra Patrika with a hope that the Andhra people will patronize the paper more liberally in future.

ఆంధ్రపత్రికా ప్రశంసలు

[1910 సాధారణ సంవత్సరాదిసంచికనుండి]

మహామహోపాధ్యాయబిరుదాంచితులగు బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నశర్మగారిచే వ్రాయబడినది.

కం. [illegible]జించె నాంధ్రభాష సంజీవని చెన్నపురిని—సమగనె బొంబా
యిం దెలుగు నాంధ్రపత్రిక రంజించు ననేక విషయ రాజిం జనులన్.

గీ. ఆంధ్ర భాష సంజీవని యప్పు డొప్పె నచ్చి యష్టాక్షరి యనంగ నంత నిప్పు
డాంధ్రపత్రిక యిద్ది పంచాక్షరిగను దగెను శ్రీముఖి యిది యిది తత్సమధ్య.

కం. పూర్వదిశం బొడముటనో నాం బూర్వాచారులనె యిద్ది పేరి నలరించెన్
సర్వాచార విచారణ నర్వాచీనులను గూడ సంతతము నిదే.

ఆ. అద్ది పౌర్ణమాసి నాంధ్ర సంజీవని పూర్ణచంద్రుపోల్కిం బొడముచుండె
నాంధ్రపత్రిక యిది యావిర్భవిలు బుధవారమందు వృద్ధి పరిఢవిల్లి.

ఉత్సా. అరయ నాంధ్రపత్రికయున సర్వ మిట్లు గ్రాహ్యమై
ధరణి నాంధ్రు లెల్ల దీనిఁ దప్పకయె గ్రహించి యే
పారయాలయు [illegible] బుద్ధిమంతులైన నం
ద రహి నిటు [illegible] [illegible] బుధ హితంబుగన్.

శా. ఆసక్తిం [illegible] [illegible] [illegible] [illegible] శ్రీయాంధ్రభా
షా సంజీవని [illegible] [illegible] సర్వార్థ సంయుక్తిచే
నా సింగంపె [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] బొందెడున్.

విశేషార్థములు —ఆంధ్ర భాషా సంజీవని, ప్రకటోత్పత్తిసం॥ విజయదశమియందుఁ గలిగెను. ఆంధ్రపత్రికా ప్రశంస పద్యషట్క మిద్ది ఇవుడు [illegible] సా. వి. ద [illegible] [illegible] ఇది, [illegible]—ఆ గజలక్ష్మిని మధ్య భాగమునఁ గలది.

బాలకవి—భోగరాజు నారాయణమూర్తిగారిచే వ్రాయబడినది.

ఉ. [illegible]ను డేనియల్ మధుసూదన్ దమిందిరఁ ద్రాసినట్లుగా
మేలగు ముద్దు మాటలను మీరు లిఖించు నిపోడ వార్తలన్
జాల ముదంబునం జదివి సంతస మొందరె యాంధ్రపత్రికన్ ?
బాలురు బాలికాసుతులు పండితవర్యులు పామరుల్ భువిన్.

సీ. సంఘ సంస్కరణాసు సరణుల కెనలేని సంఘ సంస్కరణాను సరణగరులు
వాణిజ్య విషయ సద్వర్తుల కెనలేని వాణిజ్య విషయసద్వార్తచితులు
చాతుర్యయుత కథా సక్తుల కెనలేని చాతుర్య యుత కథా సంచయములు
నఖిల వార్తా వినోదాత్ముల కెనలేని యఖిల వార్తా వినోదాతిశయము

లెనగు నీ పత్రిక సయారే యున్నిగతుల నెల్లవారి యుల్లములు రంజిల్లఁజేయు
నాంధ్రపత్రిక నెల్లరు నాదరింప వలదె భాషాభిమానులై వరలు నెడల?

గీ. ఇంగిలీషు పత్రికలను నెల్లవారు తెలిసికొనువారె తద్భాష దెలియకున్న?
వాంధ్ర భాషార్ణవంబున నమృతభాండ మటుల జనియించి యాలోప మణఁచె నిదియ.

మత్తేభ విక్రీడితము

వెం యత్యల్పము; లాభ మత్యధికమో విన్నాణమా! మేల్; పదం
బుల ముద్దాడగ నొప్పు; నక్కరములా! ముత్యాలు; వ్యాసంబులా!
యొలుకుందేనెలు; వింతలా ! హృదయమం దుత్సాహ మొందించు; నిం
పలరంగా మన యాంధ్రు లెల్లరును దోడై దీనిఁ గాపాడరే!

సీ. ఆంధ్రదేశంబున నఖిల గృహములకుఁ బచ్చతోరణమయి ప్రబలుఁగాక
విద్యార్థులకును సద్విద్వజ్జనులకును కరభూషణంబయి గ్రాలుఁగాక
కడువేడ్క మెప్పొంది కాంతామణులచేత వడి వడి ముద్దులు వడయుఁగాక !
ఆంధ్ర భాషాంగన కవయుంబు విహరింపఁ బూలవనంబయి పొసఁగుఁగాక !

తే. గీ. వింత కథలకు నిలయమై వెలయుఁగాక ! వార్తలకుఁ బుట్టినిల్లయి వరలుఁగాక
చండకరుఁడును చంద్రుండు నుండుదాక ఆంధ్రపత్రిక ధరణిలో నలరుఁగాక !

అష్టావధాని రామడుగు శీతారామశాస్త్రిగారిచే వ్రాయఁబడినది.

అయ్యా, తాము వెలిపుచ్చిన యాంధ్రపత్రిక జాడ జాడ మిక్కిలి యానందకరంబై పండితపామరజనంబుల హృదయారవిందమ్ములకు నవనవోన్మేషశాలియగు నభోమణి వగిది విలాసకరంబయ్యె. వెండియుం దీని వర్ణింప చతుర్ముఖ పంచముఖ షణ్ముఖాది సహస్రముఖులకైన శక్యంబు కాదని తలంచెద నైనను నా సామర్థ్యంబు కొలంది వ్రాసిన పద్యంబులు హిక్యంబులుదు ప్రచురింప వేడెద.

ఉ. చారు కరాభిరామ నవ సారస గోరస సార పూరితో
దార విశేష చిత్ర విశద ప్రకట స్ఫుట భాసమాన శృం
గార చరిత్ర పద్య పద కల్ప పురాణ ధరామరేంద్ర స
మ్మార సుధీమణి ప్రథిత సుందర సృగా శోభ నొప్పెడిన్.

లేఖలు

చిల్కలపూడి శ్రీరామరావుగారిచే వ్రాయఁబడినది

అయ్యా, దేశాభివృద్ధికై ఆవశ్యకములగు అంశములను ప్రచురపరచు మీ పత్రికారత్నంబు గైకొను ప్రాముఖ్యత బొగడ యెరికి తరము? మీరు ప్రచుర పరచు యంశములన్నియు కొన్ని పత్రికలవలె దుర్బోధన లు చేయక ప్రజలకును, ప్రభుత్వమువారికిని మిగుల అనురాగము జనింపజేయు చున్నదనుట కేమియు సందియము లేదు. మరియు నొక్కయద్భుత విషయంబు గలదు అదేమన యెల్లరకు అతి సులభముగా వశపరచు చందా మొత్తము బహుస్వల్పమై నందున అనగా రూ. 2—2—0లు మాత్రమే. వెయ్యేల యీ పత్రికకుగల సర్వాంగ సుందరమగు రచన మరియొకదానికి గలదనుట అనాదరణీయము.

ఆంధ్రపత్రిక ఎంతేనియు ఆంధ్ర సంతతికి మహోపకారి యని మనోవాక్కాయములచే నుడివెదను. అయినను యొక కొదువ గలదు. మన్నించెదరేని విన్నవించుకొనియెద. ఆ కొదువ తీర్చ మీరు నడుకట్టుటే గాక ఆంధ్ర సంతతికి గూడ హితవు గలుగవలెను. ఆ కొదువ నుడుటకెంతేని సంతసంబు సర్వజనులకు సమ్మదంబు. అయ్యా, అదే మన లొందరలో ద్వైవారపత్రికగా మారి కొలదికాలములోనే దినపత్రికగా మారునట్లుగా యొనర్చి సర్వేశ్వరుండు మీ పత్రికకుగల ఈ కొదువ దీర్చి సంరక్షించుగాత.

నందుల సుబ్బారాయశర్మగారిచే వ్రాయఁబడినది.

ఆర్య పుత్రులం కందరకు నానందదాయకంబైన నీ యాంధ్రపత్రిక భక్తి పరాయణులకు భక్తి మార్గమును వినోదాభిలాషులకు వినోదమును కలుగజేయుచు బాలురకు నయితము సుబోధకముగ నున్నదనుమాటయం దెంతమాత్ర మతిశయోక్తి లేదు. మరియు పత్రికయంతయు ప్రకటనలతో నిండించి యొక్కొక్క వత్సరంబు కయిదారు రూప్యములను చందాలంగొను సంపాదకులవలె గాక రూప్యక ద్వితయమున కేబదిరెండు పత్రికలను బంపుచు పత్రిక ముద్రణాది వ్యయములకు సహితము జాలని స్వల్ప చందానుగొని పాటుబడుచున్న యీ పత్రికాధిపతు లెంతయు వందనీయులు. ఆంధ్రదేశీయులగు నా మిత్రులందరు నీ పత్రికా సుధా రసమును గ్రోలి యానందించుటకును పత్రికాభివృద్ధి కొరకును శ్రియఃపతిని మిగుల ప్రార్థించుచున్నాడ.

చించినాడ వేంకటరత్నశాస్త్రివారిచే వ్రాయఁబడినది.

విద్వజ్జనానందకందంబగు భవత్పత్రికా రత్నంబు మృదువచనముల చేతను నవరస సమన్విత పద్యంబులచేతను చారుని తీరున విదేశ సందేశంబులు చదువరులకు నుపదేశించుచు సంస్కృత మల్లికావల్లికా మతల్లికవలె వెల్లడలం బెల్లుగ నల్లుకొనుచు చదువరులకు నక్కరకురాని విషయ మిసుమంతయును గానరాక పలువిషయంబుల నుపదేశించుటంజేసి పత్రికా రాజమని పెక్కుమందిచే నక్కాణింపబడిన భవత్పత్రికా రత్నంబు నాకు గ్రమముగ వందుచున్నదనుటకు మిక్కిలి సంతసించుచున్నాను.

ఆంధ్రమహాజనుల కొక విన్నపము

[1910 సాధారణ సంవత్సరాదిసంచికనుండి]

ఈ భారత మహాఖండములోని ప్రజా సమూహములో దాదాపు రెండుకోట్ల జనులు ఆంధ్రు లున్నారు. ఈ మన యాంధ్రుల కొక ప్రసిద్ధమైన భాషయు, నొక దేశమును గలదు. ప్రపంచమునఁగల భాషలకెల్ల మాతృసమానమైనదని జగత్ప్రసిద్ధిఁ గాంచిన సంస్కృత మహాభాషతో సఖ్యము గాంచియున్న మన యాంధ్రమును సాటిలేని భాషగాఁ జేయవలయునన్న యది యసాధ్యమైనది గాదు. భాషల యుచ్చనీచస్థితులనుబట్టియే యాయా జనుల నాగరికత తెలియవచ్చును గాన, మన మిప్పు డెంతటి నాగరికులమైనది లోపపూరితమైయున్న మన భాషయే వెలిపుచ్చుచున్నది. కావున విద్యాధికులైన మనదేశీయులు, ఆంగ్లేయాది వివిధ భాషలలోని సారమునంతను పీల్చి, పిప్పిచేసి, దానిని మన యాంధ్రములో నించి, దీనిని మించిన భాష లోకమున మఱియొకటి లేనట్లుచేయుట, వారికిఁ బ్రథమ కర్తవ్యమైనది. ఆంధ్ర భాషాభివర్ధనీ సంఘము మొదలగు సంఘములవా రీ కార్యమును జేయఁబూనినారు గాని, వారు వేలు వేలుగఁ దమకుఁ దోఁచిన విధమున నిర్వర్తింప సాహసించుటవలన వారు చేయఁదలఁచిన మహోపయోగము త్వరలో సాఫల్య స్థితికి రాఁజాలదు. ఈ మహా ప్రయత్నమునకు ఆంధ్రదేశములోని మహాజనులగు ధనవంతులు, విద్యావంతు లందఱు నేకీభవించి విద్యాపరిషత్తు నొకటి స్థాపించి, సక్రమముగాఁ బనిని జరుప నారంభించినఁ, గొద్దికాలములోనే శవావస్థలోనున్న మన భాష నవయౌవన విలాసస్ఫూర్తితో వెలసి, మనదేశము నుద్ధరింపఁగలుగు ననుటకు సందేహముండదు. ఈ మహా ప్రయత్నమువలన విద్యాధికులయ్యును అర్జనాభావముచేఁ బరితపించుచున్న ఆంగ్లేయ పట్ట పరీక్షలలో గడితేరినవారికిని, సంస్కృతాంధ్ర పండిత నివహమునకును, గౌరవ జీవనోపాయము గలుగును. మనకుఁగావలసిన వస్తువులన్నిఁటిని మనదేశమే మనకొసఁగునంతటి ధన బల విద్యా సంపన్నమగును. ఈ మహత్కార్యమునకు ధన సహాయ మెట్లు గలుగునని మనవా రడుగవచ్చును. ప్రయత్నించిన అదియు సులభ సాధ్యమైనదే. తమ పవిత్ర జీవనముల వలనఁ బ్రజల సంపూర్ణ విశ్వాసములఁ బడసిన మహాపురుషులు ప్రతి పల్లెను గలరు. వారి ప్రోత్సాహమువలన నెవరికిని అంత బరువుగాఁ గానకుండునట్లు ప్రతియూరు, ప్రతి గ్రామముననున్న యార్జనపరుఁడైన ప్రతి ఆంధ్రదేశీయునియొద్దనుండియు సంవత్సరమునకు రూపాయ లేక అర్ధరూపాయ వంతున రాఁబట్టిన నా సొమ్ము లక్షల సంఖ్యకు వచ్చుననుటకు ననుమానము లేదు. కాని ఈ సొమ్మును భద్రపరిచి వివిధోపయోగ కార్యములకు వినియోగ పరచుటకు నుత్తరవాదియగు సభలోని సభికులందఱును అనుభవ పరిపూర్ణులును, విశ్వాసపాత్రులును, విద్యాధికులును, ధనవంతులును, గౌరవనీయులునుగా నుండఁగలిగిన, ధనము ప్రోఁగుటకుఁగాని, దానివలన దేశమునకు లాభము కలుగుటకుఁగాని సందేహముండదు. అట్టి మహాపురుషులు మన దేశమునఁగలరు. అట్టి సత్పురుషులంద ఱేకీభవించి, సభలు చేసి ధనమును క్రోడీకరించి మన యాంధ్రదేశ పట్టణములలో విద్యావ్యాప్తికిని, వాణిజ్యమునకును, పరిశ్రమములకును అనుకూలాతిశయమును గలిగిన యొక పట్టణము నేర్పరచి, యొక గొప్ప ధనాగారమును, పరిశ్రమ యంత్రశాలల నచ్చట స్థాపింపవచ్చును. ఇంతియకాక యర్హులైన విద్యాధికులను విదేశముల కంపి, వివిధ పరిశ్రమల విద్య వారికి నలవడఁజేయవచ్చును. విద్యాపరిషత్తును స్థాపించి గ్రంథ భాషాంతరీకరణ వ్యవహారమును జరుపుటకును, ముఖ్యావశ్యకమైన సంపూర్ణ నిఘంటువు నొక్కటిని రచింపఁజేయుటకునుఁ బనిఁ బూనవచ్చును. దీనివలన మన యాంధ్రులకు ముఖ్యపట్టణ మొక్కటి లేని లోపము దొలగును. బహువిధ పరిశ్రమములవలన బహుజన జీవనోపాయములకు మార్గము గలుగును. దీనివలన నాంధ్ర విశ్వ విద్యాలయ మొక్కటి తలచూపుట కవకాశము కలుగును. దానినిబట్టి బహువిధ పరిశ్రమ కళాశాల లుత్పన్నము కావచ్చును. పాశ్చాత్య పద్ధతి ననుసరించి, యాంధ్ర భాషలో సమస్త విద్యలును, సమస్త పరిశ్రమలును, విద్యార్థులకు నేర్పుటకు మనకు వీలు గలుగును. దీనినిబట్టి విద్యార్థు లల్పవయస్సులోనే, యల్ప ధన వ్యయముతోనే పాండిత్య విద్య గడించి, తమ విద్యా ప్రభావమునుబట్టి తాము ప్రవేశించు ప్రతి పరిశ్రమములోను, వ్యయ ప్రయాసలఁ దగ్గించి, లాభము నినుమడింపఁజేయఁగల నూతనాంశములను గనిపెట్ట సమర్థు లగుదురు. కల్పనాశక్తిలేని లోపముచే బహుకాలముగాఁ గాంతిఁ దొఱఁగియున్న మనదేశము మరలఁ దేజోవిరాజితమై మహోన్నతి గాంచును. ఆంధ్రభాషకుఁదోడు విద్యార్థులందఱికిని, ఆంగ్లేయ హిందీ భాషలలో అఖండ పాండిత్యమును, విధాయకముగఁ గలిగించిన, నొక మన దేశముననే కాక ప్రపంచమంతయు వారు సంచారము చేయఁ గలిగి, వివిధోపయోగ వార్తల సంగ్రహించి, మన దేశోన్నతికిఁ దోడు పడుదురు. తప్పని పనిగా స్త్రీ పురుషుల నందఱిని నీతి విద్యా బలయుతులుగాఁజేసి యొక్కొక్క పరిశ్రమ విద్యలో వారికిఁ బ్రవేశమును గలిగించిన, మన యాంధ్రులందఱును బురుషార్థపరు లగుటవలన, వారిలో భూమికి బరువుగాఁదోచువా రెవ్వరుండరు. ఇదంతయు ననుకూలురై, ప్రజాహితకారులై, న్యాయవంతులై, సహనశీలురైన పాలకుల కాలములోఁ బ్రజలు చేయవలసిన పని కాని రాజులు బలాత్కారపరచి చేయవలసిన పనికాదు. ఈ పనికి మనకు ధనలోపము లేదు. దీనికై పాటుపడు సామర్థ్య లోపము లేదు. కాని దేశ భాషాభిమాన లోప మొక్కటియే దీని కాటంకమై యున్నది. ఆ యభిమానాగ్నియే ప్రతియాంధ్రుని హృదయము

లోను బుట్టి ప్రజ్వరిల్లిన మన కార్య సాఫల్యమునకు మన పాలకులగు నాంగ్లేయుల సత్ప్రభుత్వకాలముకంటె మంచి సమయము మనకు దొరకదు. ఈ కార్యసాధనవలననే మనము ప్రస్తుత బాల్యావస్థను బాసి, యువావస్థను బడయఁగలిగి "పుత్రం మిత్రవ దాచరేత్" అను నుడి ననుసరించి భావజ్ఞులగు మన పాలకుల మైత్రికిఁ బాత్రులుగాఁ గలుగుదుము. బద్ధకంకణులై మన పాలకులు జేయఁబూనిన మేలుపనిని మనము ఫలింపజేసినవారల మగుదుము. వారి పాలననుండి మనకు హిత మాచరింపనెంచిన పరమ దయాపరుఁడైన పరమేశ్వరుని యాజ్ఞను పాలించినవార మగుదుము. తక్కిన మన దేశ భ్రాతృవరుల కందఱికిని మనము మార్గదర్శకుల మగుదుము.

ఆంధ్రదేశ బాంధవులారా! ఇది యొక గొప్ప విషయము. ఈ విషయమును గురించి ధీమంతులును, విద్యావంతులునైన తమబోటులకు విశేషముగఁ దెలియఁజేయ నావశ్యక ముండదు. నూతన సంవత్సరాది దినమున, మన దేశోన్నతి కావశ్యకమగు నూతనాంశము నొక్కటిని, తమ యోచన కొఱకుంచుట తన కర్తవ్యమని తలఁచి, మా యాంధ్రపత్రికా బాలిక, పై విషయమును దమ ముందటఁ బెట్టినది.

ఉ. శీలము శాస్త్ర విద్యయును శేముషి నాఁబడు దివ్యభూషలన్
దాలిచినట్టి ధన్యులు వదాన్యులు నౌ తమ రాంధ్ర పత్రికా
బాలిక చేయు విన్నపము భవ్యమతిన్ దలపోసి చూచి దో
షాలిని బోనడంచి మన యాంధ్ర సతీమణి నుద్ధరింపరే.

ఆంధ్రులు

[1910 సాధారణ సంవత్సరాదిసంచికనుండి]

ఆసేతు హిమాచల పర్యంతంబును ప్రాక్పశ్చిమ సముద్రముల నడుమను దనరారెడి భారతమాతా సంతతివార లనేక జాతీయులు. తల్లులు స్వశరీర రసముచే దమ బిల్లల బోషింతురు. తల్లులకు దల్లియగు దేశమాత స్వకీయ పరకీయ భేదములేక దేశవాసుల నెల్లర గాపాడును. క్షీరసాగర మథనంబున దేవదానవులు గలుముల వేలుపును గాంచినటులు మహాసముద్ర మథనంబున భారతమాత ప్రభవించినది. కమలమునుండి మంగళ దేవతవలె గమలాకారముగల లంకనుండి భరతఖండము వెలువడినటుల దోచుచున్నది. ఈ దేశమాత కున్నత నగరాజం బుత్తమాంగంబువలెను, సముద్రశాఖలు బాహువులభంగిని, సుజల పూరితంబులైన నదీ నదంబులు ప్రాణాధారంబులైన రక్తనాళికల రీతిని నొప్పుచున్నవి. భరతఖండమున లేని సుఖ శీతోష్ణస్థితి వేరొక దేశమునందును గనబడదు. భూమి ఫలవంతమై సస్య సమృద్ధిని గలిగియున్నది. ఈ సుఫలత్వము స్వదేశ సంతానాభివృద్ధికిని బరదేశీయుల రాకకును ముఖ్యకారణము.

హైందవు లార్యులనియు నార్యేతరులనియును రెండు విధములుగ నున్నారు. కిరాతులు, భిల్లులు, చెంచులు, కోయలు మొదలగు వనచరు లాదిమ దేశీయులు. ద్రావిడు లార్యేతరులలో వేరొక జాతీయులు. ద్రావిడు లాదిమ దేశీయుల నిర్జించి దేశము నాక్రమించుకొనిరి. ఆర్యులు ద్రావిడులను దక్షిణమునకు బారద్రోలి యుత్తర భాగముల నాక్రమించుకొనిరి. ఆదిమ దేశీయులును ద్రావిడులును గాక నార్యేతరు లనేకు లీ దేశమును నివాసముగ గైకొనిరి. ఆదిమ దేశీయులు ద్రావిడులవలనను నార్యులవలనను జయింపబడి హీన స్థితియందుంచబడిరి. ఇదియె మన దేశమునందలి హీన జాతీయుల దుస్థితికి గారణము. భరతఖండమునందలి దక్షిణ ప్రదేశములందు ద్రావిడులును నుత్తర దేశములం దార్యులును బ్రబలిరి. కాలక్రమమున నార్యులు దేశమునందంతట వ్యాపించి యార్యేతరులపై దమ యాచార వ్యవహారముల బ్రసరింపజేసిరి. కాని దక్షిణాపథ మార్యావర్తమువలె నార్యులకు ముఖ్యస్థానము గాలేదు. మగధరాజ్య మార్యుల రాజ్యములలో బ్రఖ్యాతిగాంచిన దక్షిణ రాజ్యము నడుమ దండకారణ్యమును, దానిక్రింద ద్రవిడ రాజ్యములును వ్యాపించియుండెను. వింధ్యపర్వతములకు దక్షిణమునను ద్రవిడ రాజ్యముల కుత్తరమునను నాంధ్రులు దమ సామ్రాజ్యమును స్థాపించిరి. రామాయణమునం దాంధ్రరాజ్యము దక్షిణ దేశములలో నొకటిగ బేర్కొనబడినది.

"తథైవాంధ్రాంశ్చ పుండ్రాంశ్చ చోళాన్ పాండ్యాంశ్చ కేరళాన్"

దక్షిణ దేశమునందలి యాంధ్రదేశమునందు సయితము సీతను వెదకుమని సుగ్రీవుడు హనుమంతుని నాజ్ఞాపించెను. ఆంధ్ర నామ మెటుల గలిగినది విచారణీయము. ఆంధ్ర, అంధ్ర, తెలుగు, తెనుగు పదములు పర్యాయపదములు. త్రిలింగ దేశముల నడుమ నుండుటంజేసి తెలుగు దేశముగ నెంచబడినదని కొందరిమతము. భూమి నల్లగా నుండుటంజేసి తెనుగునాడు లేక తెనుగుదేశ మనబడినదని కొందరి మతము. ఆంధ్రు లార్యులా ద్రావిడులా యను సంశయము గలుగుట సహజము. ఆంధ్ర ద్రావిడ భాషలకుగల సన్నిహిత బాంధవ్యమునుబట్టి యాంధ్రులును ద్రావిడులలో నొక శాఖగా నెంచబడవలయును. రామాయణకాలమునాటికి దక్షిణమునం దార్యుల రాజ్యములు ప్రబలలేదు. నందులు మగధరాజ్యము నేలునపు డాంధ్రులు స్వతంత్రులుగ నుండిరి. మౌర్యవంశజుడైన యశోకవర్ధనుని కాలమునం దాంధ్రులు మౌర్యసామ్రాజ్యములోనివారుగ నుండిరి. ఆంధ్రరాజులు 30 దుర్గములను, 1,00,000 పదాతులను, 2,000 అశ్వికులను, 1000 గజములను గలిగియుండిరి. కృష్ణానదీతీరమునందున్న శ్రీకాకుళము వీరికి రాజధానిగా నుండెను. రాజ్యము కృష్ణా గోదావరుల నడుమను దూర్పు సముద్రమునుండి పడమటికనుమలదగ్గర గోదావరీ నదీతీరమునందున్న సుప్రసిద్ధమైన నాశికాక్షేత్రము వరకు వ్యాపించియుండెను. కొన్ని సమయములందు దక్షిణమున పెన్నవరకును నుత్తరమున జగన్నాథమువరకును వ్యాపించి యుండినది.

" గత్వాథా దూర్ధ్వభాగా దర్వాక్ శ్రీశైలాత్పరాత్,
తావదాంధ్రాభిధో దేశః . ..."

అశోకవర్ధనుడు లోకాంతరగతుడైనపుడు వాని సామ్రాజ్యము విచ్ఛిన్నముకాగా నాంధ్రులు మరల స్వతంత్రరాజులైరి. ఆంధ్రులు రమారమి 550 ఏండ్లు క్రీ. పూ. 300 నుండి క్రీ. త. 236 వరకు నాంధ్రదేశమును బాలించిరి. ఈ రాజులలో నేడవ పురుషుడు హాలుడు దేశభాషల బోషించెను. బృహత్కథ పైశాచీభాషలో వీని కాలమునందు రచియింపబడినది. క్రీ. త. 111 నుండి 138 వరకు నేలిన రెండవ విలివాయకురుడు శకబాహ్లిక యవన ఘూర్జరాదులైన పరదేశీయుల నోడించి కీర్తిశేషుండయ్యె. యజ్ఞశ్రీ యనురాజు కడపటి యాంధ్రరాజులలో బ్రసిద్ధికెక్కెను. ఆంధ్రసామ్రాజ్యము క్రీ.త.236వ సంవత్సరముతో విచ్ఛిన్నమాయెను. పిమ్మట నారవ శతాబ్దమువర కాంధ్రుల చరిత్రాంశములు దెలియవు. కొందరి మతమున నాంధ్రరాజులు ద్రావిడులు, కొందరి మతమున వా రార్యులు. కాని చోళ పాండ్య కేరళ దేశాధిపతులవలె నాంధ్రులును నార్యులు గారనుటయె యుక్తి యుక్తముగ నుండెడిని. ఆంధ్రదేశమున కుత్తరమున నార్యులును దక్షిణమున ద్రావిడులు నుండుటంజేసి ఈ యుభయ

జాతీయుల యాచార వ్యవహారముల కెక్కువ సంయోగ మీదేశమునం దేర్పడినది. వీరి యాచార వ్యవహారములును, భాషా విశేషములును, గుణశీలములును, నాకార విలాసములును దీని నిరూపించుచున్నవి. ఆంధ్రదేశమునందు దక్షిణ దేశమునకన్న బౌద్ధమతమెక్కువగా వ్యాపించినది. అమరావతి, భట్టిప్రోలు, గుడివాడ, జగ్గయ్యపేట మొదలగుచోట్లనున్న స్తూపములు దీనికి నిదర్శనములు. దక్షిణదేశమునందువలె నాంధ్రదేశమునందు బెద్ద దేవాలయములు లేవు. ఆంధ్రులు వర్తకమునకై సముద్రమును దాటి దూరదేశములకు వెళ్లినటుల నిదర్శనము లనేకములు గలవు. ఆకాలమునందు వర్ణభేద మింత పట్టుదలగా నున్నటులఁ దోచదు. స్త్రీలు విద్యా స్వతంత్రములను గలిగియున్నటుల విజయసింహుడైన విలివాయకురునికై వానితల్లి బలశ్రీ చెక్కించిన శిలా శాసనములవలన నూహింపఁదగియున్నది. మూఁడవశతాబ్దము నడుమ నాంధ్రరాజ్య మంతరించినది. తిరిగియాఱవశతాబ్దమువరకు నాంధ్రదేశ చరిత్రాంశములు దెలియవు. ఆఱవ శతాబ్దమునుండి పదునొకొండవ శతాబ్దము దనుక నాంధ్రదేశమును చాళుక్యులు పాలించిరి. ఆంధ్రరాజులు తూర్పునుండి పశ్చిమమునకుఁ దమరాజ్యమును వ్యాపింపఁజేసినటులు చాళుక్యులు పడమటినుండి తూర్పువరకు రాజ్యమును వ్యాపింపఁజేసిరి. తూర్పుదేశమునందు వెంగిపురము రాజధానిగ నుండెను. రాజ్యాభివృద్ధియైనపిదప రాజధాని రాజమహేంద్రవరమునకు మార్చఁబడియె. చాళుక్య లుత్తర హిందూస్థానము నుండివచ్చిన రాజపుత్రులు, చంద్రవంశజులు. వీరికాలమునం దాంధ్రదేశమున బౌద్ధమతము తగ్గి బ్రాహ్మణమతము హెచ్చినది. ఎల్లోరా ఎజెంటాలలో నుండు గుహావిహారములు వీరి రాజ్యవ్యాప్తిని బ్రాహ్మణమతాభిమానమునుఁ దెలుపుచున్నవి. ఈ రాజులలో నిరువదియేడవరాజగు రాజరాజనరేంద్రుడు నన్నయ భట్టారకునిచే నాంధ్రీకరింపఁబడిన మహాభారతమునకుఁ గృతిపతియై తెలుగుబాసకు మహోపకారమునుఁజేసి శాశ్వతకీర్తినిఁ గాంచెను. పండ్రెండవ శతాబ్దమునం దాంధ్రదేశమును చోళరాజులు పాలించిరి. ఓరుగంటి సంస్థానాధీశులైన గణపతిరాజులు పండ్రెండు, పదుమూడు శతాబ్దములం దాంధ్రదేశమును మహావైభవముతోఁ బాలించిరి. ఈ వంశజులలోని రుద్రమదేవియును ప్రతాపరుద్రుఁడును సుప్రసిద్ధులు. కళింగరాజులైన గజపతులు పదునాల్గవ శతాబ్దమునం దాంధ్రదేశములోని కొన్నిభాగముల నాక్రమించుకొనిరి. రెడ్డులు నీ కాలములోఁ గొంత దేశమునకుఁ బాలకులైరి. పదునాల్గవ శతాబ్దమునం దాంధ్రదేశమునందు మహమ్మదీయులు నెలవుల నేర్పరచుకొనిరి. పదునాఱవ శతాబ్దారంభమున నాంధ్ర రాజ్యలక్ష్మి కృష్ణదేవరాయుల వశవర్తిని యయ్యె. ఈ శూరాగ్రేసరుఁ డాంధ్రభాషాయోషామణినిఁ బోషించి చిరకీర్తినిఁగాంచెను. పిమ్మటనాంధ్రదేశము మహమ్మదీయుల వశమైనది. ఆంధ్రదేశమునం దాంగ్లేయుల పరిపాలనము పదునెనిమిదవ శతాబ్దమునందు ప్రారంభమై పందొమ్మిదవ శతాబ్దమునందు సుస్థిరముగా స్థాపింపబడినది.

దేశాభివృద్ధికిని భాషాభివృద్ధికిని సుస్థిరమైన సత్పరిపాలనము ఆవశ్యకము. రాజ్యలక్ష్మినిఁ గాపాడఁజాలినవారలె భాషాయోషనుఁ బోషింపనోపుదురు. పూర్వము భూపతులు పండితులఁ బోషించి విద్యాభివృద్ధినిఁ జేయుచుండిరి. ఈ సత్పరిపాలకులవలన సత్కవులు, శూరాగ్రేసరులు, మంత్రిపుంగవులు, దేశభక్తులు గౌరవింపఁబడుచుండిరి. ఆంధ్రులును నితర హైందవ జాతీయులవలె దురాచారపీడితులై యజ్ఞానాంధకారములోఁబడి తమ యుచ్చస్థితినుండి దొలగిపోయిరి. ఆంధ్రుల గత వైభవము దేశాభిమానమునుఁ బురికొల్పనోపదా? నాగమశాసనుఁడు, కవిబ్రహ్మ, ప్రబంధ పరమేశ్వరుఁడు మున్నగు సార్థక నామధేయులచే రచియింపఁబడిన కావ్యరాజంబులు భాషాభిమానమును బుట్టింపఁజాలవా? నా జన్మభూమి, నా మాతృభాష, నా స్వదేశము అని యొకసారియైనను దలపోయని తేజోవిహీనుఁడైన కుక్షింభరుఁడుండునా? నవశక్తి దేశమునందంతట దన ప్రతాపమును వ్యాపింపఁజేసి దేశ భాషాభిమానుల మనంబుల దృఢముగ నాకర్షించుచున్నది. సాధువృత్తిని బూని దేశాభివృద్ధికై ఈ ప్రతాపమును నియమించుట దేశభక్తుల విధి. కాలమునుబట్టి సాధన సంపత్తియును మారినది. దేశభక్తుల దేశసేవ ఈ సాధన సంపత్తి ననుసరించియుండవలయును. లేనియెడల ననిష్టములకుఁ గారణము గాఁగలదు. దేశారాధనమునకు దౌర్జన్య మీ కాలమున నెంతమాత్రమునుఁ బనికిరాదు. దౌర్జన్యమువలన దేశమునందు సంక్షోభము గలిగి దేశాభివృద్ధికి భంగము గలుగును. దౌర్జన్య మిహపరసుఖములనుఁ బాడుచేయును, ధర్మారంభమువలన నంతరాయములు నశించి విజయము నవకూరును.

ప్రస్తుతము తెలుగుబాసను మాటలాడుజనులు రెండు కోట్లకుపైగాఁ గలరు. వీర లన్నిరాష్ట్రములందును వ్యాపించియున్నారు. 1,50,00,000 తెలుగువారు బ్రిటిషు ఇండియాలోను, 50,00,000 నైజాము రాజ్యమునందునుఁ గలరు. బ్రిటిషు ఇండియాలోనివారు విశేషముగఁ దెలుగు మండలములలో నున్నారు. కాని రామేశ్వరమునకునుఁ గాశికాపురమునకును, రంగూనునకును క్వెట్టాకును నడుమనున్న ముఖ్యపట్టణములందెల్లఁ దెలుగువారు గలరు. వీరల నందఱ నేకీభావులుగఁజేయుట కాంధ్ర భాషకు శక్తి సామర్థ్యములు గలవు. భిన్నదేశములందుండు తెలుగువారి నేకజాతీయులనుగఁ జేయుటకు మాతృభాషయె తగిన బంధన సాధనము.

హైందవుల భాగ్యవశమున నాంగ్లేయులు హిందూదేశమునకు బాలకులై దేశమునందు శాంతిని స్థాపించి దేశాభివృద్ధినిఁ జేయుచున్నారు. వీరి సత్పరిపాలనము విద్యాభివృద్ధికిని వాణిజ్యాభివృద్ధికినిఁ బరిశ్రామికాభ్యున్నతికినిఁ దోడ్పడుచున్నది. ఆంధ్రులును మిగిలిన హైందవులు వర్ధిల్లుచున్నారనుట నిర్వివాదాంశము కాని వంగ మహారాష్ట్ర ఘూర్జర ద్రవిడాది దేశీయులవలెఁ దమ జనబాహుళ్యమునకుఁ దగినటుల వృద్ధిఁ జెందునటుల తోచదు. ద్రావిడులును మహారాష్ట్రులును ఘూర్జరులును నాంధ్రులకన్న సంఖ్యాబాహుళ్యమునఁ దక్కువగనున్నను శక్తి సామర్థ్యములం దాంధ్రులను మించియున్నారు. దీనికి ముఖ్యకారణము వారల యధిక విద్యాభివృద్ధి. తెలుగుదేశమునందు దక్షిణదేశముకంటెఁ గళాశాలలును బాఠశాలలును దక్కువగ నున్నవి. చెన్నపురియందు దేశీయులచేఁ బ్రచురింపఁబడుచున్న యాంగ్లేయ దైనిక వార్తాపత్రికలు మూఁడును నాంధ్రేతరులచేఁ బ్రచురింపఁబడుచున్నవి. విశేష వ్యాసముగల తెలుగు వార్తా

పత్రిక యొకటియును లేదు. ఇంతవరకొక యాంధ్రుఁడును మున్నత న్యాయాధీశుఁడు గాలేదు. ఉన్నత న్యాయవాది పదవిఁ బొందియుండలేదు. మండలాధిపతియును గాలేదు. ఎల్లేపద్ది జానకిరామయ్య గారొకరు మాత్రము మండల న్యాయమూర్తిగ నుండిరి. వ్యవస్థా కల్పిత పౌరసేవా పరీక్షలలోఁ (Statutary Civil Service) గృతార్థులైనవారు గానరారు. స్త్రీల కుపయుక్తమైన యున్నతవిద్యాలయ మొక్కటియైన నాంధ్రదేశమునందు లేదు. చెన్నపురిరాష్ట్రమునకు రాజధానియైన చెన్నపురి తెలుగు మాటలాడువారికి దక్షిణ సరిహద్దు. అయిన నది ప్రధాన నగరంబగుటంజేసి యాంధ్ర భాషా వ్యాపన కదియె ముఖ్యస్థానముగ నున్నది. అచ్చటినుండిగాని లేక వేరొక ముఖ్యపట్టణము నుండిగాని యాంధ్ర భాషా వ్యాపనకుఁ దగిన వ్యవస్థల నేర్పాటుఁ జేయవలయును. ప్రజలు విద్యావ్యాపనకై పాలకుల సహాయమునె నమ్మియుండక స్వయంసహాయమును నమ్మి పని జేయవలయును. పాలకులు సేయవలసిన పను లనేకములు. వారి యాదాయ మనేక కార్యములకై యుపయోగింపఁబడవలసియున్నది. ధనము వివిధ ప్రదేశములనుండి వచ్చుటంజేసి యన్ని ప్రదేశములవారి కొరకు వినియోగింపఁబడవలసియుండును. ఇందువలననె మిగిలిన దేశీయులును విద్యాభివృద్ధికై స్వయంసహాయము రెండువిధములఁ జేయఁదగియున్నది, మొదటివిధము ధనసహాయము. రెండుకోట్లకు పైగానున్న యాంధ్రులు నిశ్చలమైన భాషాభిమానముఁ బూనిరేని యాంధ్రకళాశాలకుఁ దగిన ధన మొక్క పెట్టునఁ బోగు గాఁగలదు. మహద్భావనాంకురంబులు మహత్కార్యములకు బీజములు. స్వల్పారంభంబులె మహత్కార్యములుగఁ బరిణమించును. ఆంధ్రదేశంబున విద్యావ్యాపనసుజేసి సరసశబ్దార్థాలంకృతంబును మృదు మధుర గంభీరంబునునైన దేశభాషను సుద్ధరింపఁగోరని యాంధ్రు లుందురని నమ్ముట కవకాశము లేదు. ఈ దేశ భాషాభ్యుదయము మనసకలారంభములకునుఁ బునాది. ఐకమత్యమునకు మూలబీజము. పరిశ్రామికాభివృద్ధికిఁ బ్రధాన సాధనము, వాణిజ్యాభివద్ధికిఁ జతురోపాయము, జ్ఞానాభివృద్ధికి సరళమార్గము, పురుషార్థ సాధనమునకుఁ జక్కని త్రోవ.

ఇపుడు ధనార్జనమునకును జ్ఞానాభివృద్ధికిని రాజ భాషయైన యాంగ్లేయభాష యభ్యసింపఁబడుచున్నది. ఈ భాషయందుఁగల గ్రంథసామగ్రి వేరొకభాషయందుఁ గానరాదు. దీనియందుగల శాస్త్రగ్రంథములకుఁ బరిమితి లేదు. మతగ్రంథములకు మితి లేదు. కల్పనా కథల కంతము లేదు. చరిత్ర గ్రంథములకు గడువు లేదు. కావ్యనాటకములకు గణన లేదు. ఈ భాష విద్యార్థులకు బఠనార్హమైనదైనను నాంగ్లేయభాష యెన్నటికిని దేశభాష గాఁజాలదు. సామాన్య జనులకు విద్యాసంపత్తి దేశభాషవలననె గలుగనున్నది గాన దేశభాషను వృద్ధిచేయుట భాషాభిమానులకుఁ బ్రథమ కర్తవ్యము.

స్వయంసహాయము నవలంబించుటకు రెండవ మార్గము స్వార్థత్యాగము. విద్యాధికులందరును రాజకీయోద్యోగములను న్యాయవాదివృత్తిని నవలంబింపదురేని దేశహితార్థము కంకణమును గట్టుకొనువారుండుటకు వీలుండదు. ఉపాధ్యాయవృత్తి నవలంబించుటవలనను ధనార్జనము తక్కువైనను దేశహితముఁజేయుటకెక్కువ వీలు గలదు. పునహాలో ఫర్గసనుకళాశాలోపాధ్యాయులు మహారాష్ట్రదేశమునకు మహోపకారముఁ జేయుచున్నారు. మచిలీబందరులో స్థాపింపఁబడుచున్న యాంధ్రజాతీయ కళాశాలోద్ధారకులు స్వయంసహాయమును నమ్మి స్వార్థ త్యాగదీక్షను వహించి పనిజేయుచున్నారు. ఆంధ్రదేశీయు లీ సదుద్యమమునకుఁ దోడ్పడి దీనిం బోషింపఁ బ్రయత్నింపవలయును. ఇట్టి సదుద్యమములను బోషించుటయె దేశభక్తులకు భాషాభిమానులకు బ్రథమ కర్తవ్యము.

నైజాము రాజ్యమునందు ధన సంపన్ను లనేకులు గలరు. ఆ రాజ్యమునందు 50 లక్షల జనులు తెలుగు భాషను మాటలాడువారు గలరు. వారి యభివృద్ధికై యొక యాంధ్రకళాశాల నైజాము రాజ్యములో స్థాపించుట ముఖ్యము. ఈ రాజ్యమును బూర్వము గణపతిరాజులు పాలించి యాంధ్రభాషను పోషించిరి. ఇపుడీ రాజ్యము స్వదేశ రాజ్యములలో ప్రథమస్థానము నలంకరించుచున్నది. సహజ సద్గుణాలంకారులును స్వదేశ భాషాభిమానులునైన శ్రీ నైజాముగా రీ యుద్యమమునకుఁ దోడ్పడవచ్చును.

ఆంధ్రదేశ బాంధవులారా! మన పూర్వపు యున్నతస్థితిని దలపోయుడు, భాషాభిమానులారా! భాషాభివృద్ధికై ఇతర రాష్ట్రీయులు సేయుచున్న ప్రయత్నములను గమనింపుడు. మనము చేయవలసిన యత్నములను యోచింపుడు. కవివరులచే రచియింపఁబడిన భారతాది గ్రంథరాజములలోని భాషాస్వారస్యమును మాధుర్యమునుఁ గ్రోలి చూడుడు. బ్రిటిషు పరిపాలనమువలన సౌలభ్యంబులైన సాధన సంపత్తినిఁ జేపట్టుడు. దయామయుఁడైన సర్వేశ్వరుని నమ్మి దేశ భాషాహితార్థమై పనిచేయుడు. సఫలీకృతమహోరథు లచిర కాలముననఁ గాఁగలరు.

—పత్రికాధిపతి.

ప్రస్తావన

[1912 పరీధావి సంవత్సరాది సంచికనుండి]

ఇతర భాగములవలె నాంధ్రదేశమును నభివృద్ధిఁ జెందుచున్నది. కానియభివృద్ధి యితర ప్రదేశములందువలె వేగముగా జరుగుచున్నటులు తోచదు. విద్యయందును, వాణిజ్య పరిశ్రమలయందును ఆంధ్రులు వెనుకనుఁబడియున్నారు. వారిపుడైనను మేల్కొని స్వజాతీయాభివృద్ధికై పాటుపడినఁగాని ప్రఖ్యాతిని గడింపనేరరు. తెలుగు దేశమునందు నిరుడె ప్పటిరీతిని మండల సభలు, శాఖాసభలు గూడినవి. నియోగి మహాజనులు, వైదిక బ్రాహ్మణులు, ఆర్యవైశ్యులు, విశ్వ బ్రాహ్మణులు, కమ్మ మహాజనులు మొదలగువారు దమ శాఖా సభలను జయప్రదముగ నడిపించిరి. సభల ప్రయోజనము స్వకీయ జాత్యభివృద్ధి. ఈ యభివృద్ధి మాటలవలనఁగాక క్రియారూపమును గైకొనినపుడుకాని ప్రయోజన మేర్పడదు. కులాభిమానులు ప్రతి సమావేశ సమయమునందును చందాలను వసూలుచేసి యా సొమ్మును దమ జాతివారి విద్యాభివృద్ధికయి వినియోగించవలసియుండురు. యువ్వనులకు స్వదేశమునందును బరదేశములందును విద్యను జెప్పించు భారము సంఘముపైఁ గలదు. ఈ విషయమై ప్రతి జాతివారును దమ భారమును బూనిన విద్యావ్యాపనయును సంఘాభివృద్ధియును నతి త్వరితముగఁ గాఁగలవు. ఇందుకు వ్యతిరిక్తముగా నీ సభలు కుల పక్షపాత సభలుగాఁ బరిణమించిన దేశానర్థమునకు మూలము గాఁగలవు. సంఘము నా మహాపద్రవమునుండి గాపాడుట దేశాభిమానుల విధి.

విద్యావ్యాపనము

వంగరాష్ట్ర ద్రవిడ దేశములందువలెఁ దెలుగు దేశమునందు విద్య వ్యాప్తినిఁ గాంచుటలేదు. పునహా నగరమునందలి ఫర్గ్యూసను కళాశాలనుబోలిన కళాశాల యాంధ్రదేశమునందు లేదు. బందరు జాతీయ కళాశాల పోషణములేకను వృద్ధినొందుటలేదు. స్త్రీ విద్య మిక్కిలి హీనస్థితిలో నున్నది. బొంబాయి నగరమునందు యువ్వనవతులు పాఠశాలలకుఁ బోవుటను జూచినపుడు పరమాహ్లాదము గలుగుచుండును. తెలుగుదేశమునం దీ యువతులు నలుగురు పిల్లలకుఁ దల్లులై యుత్సాహమునుఁ గోల్పోయి వార్ధక్య స్థితియం దుందురు. బొంబాయి, కలకత్తా నగరములందీయువతీమణుల ముఖసంపజములనుండి తేజోవిలాసము లుట్టిపడుచుండును. వారు యువతుల కనురూపమైన పరమోత్సాహమును గలిగియుందురు. ఆంధ్రదేశమున కా మహద్దశ యెపుడు పట్టునో తెలియదు.

విద్యాభ్యాసార్థ మాంధ్రు లితర రాష్ట్రవాసులవలెఁ బరదేశములకుఁ బోవుచున్నారు. వంగరాష్ట్రమునందువలె వారల బోషించుటకుఁ దగిన నిధులుగాని, ప్రోత్సహించుటకుఁ దగిన సంఘములు గాని లేవు. విద్యార్థుల పరదేశ గమనార్థ మొక నిధి నేర్పాటు చేయుట యవసరము. మహారాష్ట్రులు (పైసా ఫండు) కానీ నిధిని స్థాపించి విద్యాభివృద్ధినిఁ బరిశ్రామికాభివృద్ధినిఁ జేయుచున్నారు. ఆంధ్రులు పరదేశమున కేగిన వారలను బహిష్కారముతో సత్కరించుచున్నారు. వారు స్వదేశమును స్వగృహమును వదలి విద్య నభ్యసించుటకై పరదేశములకుఁ బోవుచున్నారు. వారే భావి పౌరులుగా నున్నారు. విదేశవాసమువలన ప్రజ్ఞా పాండిత్యములను గడించుచున్నారు. ఆ విద్యాధికులు స్వదేశమునకు వచ్చినపుడు వారలను వైరి వెలులపాలు చేయకుండుటయేగాక బరిపూర్ణాదరముతో సంఘమునందుఁ జేర్చుకొనుట యాంధ్రుల ముఖ్య విధి. కొంతి రామమూర్తిగారు గత సంవత్సరమునందు పౌర సేవా పరీక్షలో నుత్తీర్ణులై యాంధ్ర దేశమునకు సత్కీర్తిని గడించిరి. ఈ కఠిన పరీక్షయందుఁ గృతార్థులైన యాంధ్ర బ్రాహ్మణులలో రామమూర్తిగారు మొదటివారు. రాగల నవంబరులో వారు స్వదేశమునకు వచ్చినపు డాంధ్రులు వారికి హృదయంగమమైన స్వాగతంబు నొసంగుట యుచితము.

సంఘ సంస్కరణము

సంఘమునందు మెల్ల మెల్లగా మార్పులేర్పడుచున్నవి. మతములు మారుచున్నవి. నూతనాచారములు ప్రబలుచున్నవి. ప్రాచీనాచారము లుద్ధరింపఁబడుచున్నవి. దేశమంతయు. బరివర్తనాయత్తమైనది. సంఘ సంస్కరణ విషయమున నాంధ్రులు ద్రావిడులకు ముందంజను వేయుచున్నారు. కాని వారి సంస్కార ప్రియత్వము దృఢరూపము వహించలేదు. అతి బాల్య వివాహములు, కన్యాశుల్కములు, వరశుల్కములు స్వచ్ఛంద విహారమునుఁ జేయుచున్నవి. అతి బాల్య వివాహములు సంఘాభివృద్ధికి వేరు పురుగులుగా నున్నవి. దుర్బలత్వమునకు, వ్యాధిగ్రస్థతకు, నల్పాయుష్యమునకు నీ వివాహములు పుట్టినిల్లులు. వీటి యుపసంహారమునుఁజేసి ప్రాచీనార్యాచారావలంబనము నవలంబించుటయే చేయఁదగిన సంస్కరణములలో మొదటి సంస్కరణము. రజస్వలానంతర వివాహములు పూర్వము శాస్త్ర సమ్మతములై యాచరణయం దుండెడివి. ఇపు డీ యాచార మపరూపమైనది. దాని యపరూపమే సకలానిష్టములకును గారణమైనది. ఈ దురాచారము నుపసంహరించుటకై దేశమునందటను వివాహ సంస్కరణ మండలులు స్థాపింపఁబడుచున్నవి. సంఘ సంస్కరణాభిమాను లందఱును నీ మండలులందుఁజేరి సంస్కరణ ప్రతిజ్ఞనుఁ బూనుట ముఖ్యము. విజ్ఞాన చంద్రికా గ్రంథమండలికి వ్యవస్థాపకుఁడైన శ్రీ ఆచంట లక్ష్మీపతి గారు హిందూ వివాహ సంస్కరణముయొక్క చెన్నపురి శాఖకు గార్యదర్శులు. గత వత్సర వృత్తాంతములలో వారి వివాహ మెన్ని

కము గాంచినది. శ్రీమతి రుక్మిణమ్మగారి పరిణయము పురాణ ప్రసిద్ధ రుక్మిణీ కల్యాణమువలె జనాదరణమును గాంచినది. బొంబాయియం దిట్టి వివాహము ఇంకొకటి జరిగినది. ఆ పరిణయమునం దొక యాంధ్ర బ్రాహ్మణుఁడు మహారాష్ట్ర నారీమణిని వివాహమాడెను. శ్రీమతి తారాబాయిగారు మెట్రిక్యులేషన్ పరీక్షయందు నెగ్గి ఉపాధ్యాయినిగా నెల కేఁబది రూప్యములను గడించుచున్నది. పెండ్లియాడిన కోటంరాజు పున్నయ్యగా రాంధ్ర పత్రికాభివృద్ధికై పాటుపడుచున్నారు. బాల్య వివాహములు పోయి యిట్టి యవ్వన వివాహములు ప్రబలుట శ్రేయస్కరము.

గత వత్సరమునం దాంధ్ర భాషాచరిత్రమునం దొక నూతన యుగ మేర్పడినది. భాషాభివృద్ధికై చెన్నపురియందు "ఆంధ్ర సాహిత్య పరిషత్తు" స్థాపింపఁబడినది. ఆ పరిషత్తునకు శ్రీ పిఠాపురము రాజాగారు అగ్రాసనాధిపతి. జయంతి రామయ్యపంతులుగారు కార్యనిర్వాహక సభాధ్యక్షుఁడు. పురాణం నాగభూషణంపంతులు, వేదము వెంకటరాయశాస్త్రి, ఆచంట లక్ష్మీపతిగారలు కార్యదర్శులు. ఈ పరిషత్తుయొక్క ముఖ్యోద్దేశము 'తెలుగుభాష యొక్కయు వాఙ్మయముయొక్కయు అభివృద్ధికి నుపచరించు పన్ని కార్యములను జేయుట'' అయియున్నది. పరిషత్తును స్థాపించుటవలన నాంధ్ర భాషకుఁగల యొక గొప్ప కొఱత తీఱినది. కార్యనిర్వాహక సభ్యులు శ్రద్ధాళువులై కార్యమును నిర్వర్తించిన భాషాభ్యుదయమునకై ఈ పరిషత్తు మహోపకారమును జేయఁగలదు. గత సంవత్సరమునందు దానికి వెనుకటి సంవత్సరమునందువలె రమారమి 600 గ్రంథములు తెలుగు భాషయందుఁ బ్రచురింపఁబడినవి. వాటియందు ముప్పాలు పద్య రూపమును వహించినవి. శేషించినవి గద్యరూపమును గైకొనినవి. గ్రంథ ప్రచారణీ సంఘము లభివృద్ధినిఁ జెందినవి. ఆ సంఘములు నూతన గ్రంథములను బ్రచురించుచు భాషా సేవను యథాశక్తిని చేయుచున్నవి. విరుడు కవివరులందఱును తమ ప్రజ్ఞా పాండిత్యములను శ్రీ పంచమజార్జి రాజరాజేంద్రుని రాజ్యాభిషేచన మహోత్సవమును వర్ణించుటకై వినియోగించిరి. నానావిధములైన పద్యములు, పాటలు, శతకములు, గ్రంథములు శ్రీ జార్జి చక్రవర్తిని ఢిల్లీ దర్బారును వర్ణించుచుఁ బ్రచురింపఁబడినవి. కొన్ని పద్యము లీ సంచికయందు హైందవుల రాజభక్తికిని, నాంధ్రుల కవిత్వాభిమానమునకును, కవిత్వాభినివేశమునకును విదర్శనములుగా ముద్రింపఁబడినవి. విద్యావ్యాప్తినిఁ గాంచిన పాశ్చాత్య దేశములయందు వచన గ్రంథము లధికముగను పద్య గ్రంథములు స్వల్పముగను రచియింపఁబడుచుండును. గ్రంథకర్తల విద్యాభినివేశనము జనసామాన్యమునకుఁ గల గ్రంథపఠనా సక్తియును దీనికిఁ గారణములు. తెలుగు గ్రంథకర్తలు తమ పాండిత్యమును వచన రచనలకై యధికముగా నుపయోగించిన జ్ఞానము వ్యాపించి భాషాభ్యుదయమును దేశాభ్యుదయమునుఁ గాఁగలదు. గత వర్షమునం దాంధ్రలోకమునందు గవుల కలహములు ముదిరినవి. ఈ కలహములు పక్షపాత భావమునుఁ బెంపొందించినవి. యుక్తాయుక్త విచారమును వెనుక నుంచినవి. తుదకు జాతి ద్వేషాభిమానము లుగాఁ బరిణమించినవి. భాషా యోష నియోగి వైదికభేదమును బ్రాహ్మణ శూద్రపక్షపాతమును బూనక దన బిడ్డలను సమాన భావములతో సంభావించుచున్నది. ఈ దురవస్థనుండి భాషాభిమానులు భాషను గాపాడవలసియుందురు.

గ్రామ్య గ్రాంథిక భాషలు

గ్రామ్య గ్రాంథిక భాషా వివాదములు పెరుగుచున్నవి. విద్యార్థికుల ప్రయత్నము లాంగ్లేయభాషయందు సాహిత్యమును సంపాదించుటకై వినియోగింపఁబడుచున్నవి. సాహిత్య లాభార్థము గాకున్నను ఉదర నిమిత్తమైనను నాంగ్లేయభాష యభ్యసింపఁబడుచున్నది. ఆంగ్లేయభాష పరిపూర్ణత్వమునొందిన రాజభాష. రాజకీయ కార్యాలయములం దీ భాష వాడుకయం దున్నది. న్యాయసభలయం దీభాష యుపయోగింపఁబడుచున్నది. శాస్త్రీయ విద్య నభ్యసించుటకీ భాషాపాండిత్య మవసరమగుచున్నది. విద్యార్థికు లీ భాషను పది పదునాల్గేం డ్లభ్యసించుచున్నారు. పల్లెలయందును ఇంగ్లీషుమాటలు తలవని తలంపుగా ముచ్చటలందుఁ జేర్పఁబడుచున్నవి. ఆంగ్లేయ భాషయందుఁ బ్రవేశము గలవారి సంభాషణములు సగ మింగ్లీషు మాటలతోను సగము తెలుగు పదములతోను నిండియుండును. కారణమింటనుఁ దెలుగు వాడఁబడుచున్నది. పాఠశాలయం దింగ్లీషు నేర్పఁబడుచున్నది. ఆంగ్లేయఁ భాషనుఁ దప్పులు లేకుండను మాటలాడుట, వ్రాయుట యవసరము. ఆ యవసరము తెలుగుభాష విషయమై లేదు. ఇట్టి యవసరము గలిగినపుడె జనులు దేశ భాషల నభ్యసింతురు. వాటిని జక్కగ మాటలాడను వ్రాయను నేర్చెదరు. మహారాష్ట్ర దేశమునందు మధ్యతరగతి పాఠశాలలోఁ జదువంతయును మహారాష్ట్ర భాషయందుఁ గఱపఁబడుచున్నది. మహారాష్ట్రులు ముచ్చటలాడునపు డింగ్లీషు పదప్రయోగములు దక్కువగా వారిప్రసంగములయందుఁ గానఁగను. ఆంధ్రులకు జన సమూహమునఁ దెలుగుభాష నభ్యసించుటకుఁ దగిన యవసరము గలుగలేదు. పూర్వమునుండియును వాడుక భాషకును గ్రాంథిక భాషకును సన్నిహిత సమావేశ మేర్పడియుండలేదు. ముందెపుడైన గలుగ నున్నదేమో తెలియదు.

సంస్కృతభాషా చరిత్రమును బరిశీలించిన సంస్కృతము కేవలము గ్రాంథిక భాషగాను ప్రాకృతము వాడుక భాషగాను నుండినదని స్పష్టమగుచున్నది. విద్యావంతులు ముఖ్యముగా బ్రాహ్మణ మతాభిమానులు తమ గ్రంథములను సంస్కృత భాషయందు వ్రాయుచుండిరి. అవి సామాన్య జనులకు దుర్బేధ్యముగ నుండెను. బౌద్ధులు సామాన్య జనులకుఁ దెలియుటకై దమ గ్రంథములను బ్రాకృత భాషయందు వ్రాయుచుండిరి. తెలుగుభాష కీ స్థితి యుఁనేరమేమో విచారణీయము.

నన్నయ భట్టారకుని కాలమునుండియును వాడుకభాషయును గ్రాంథిక భాషయును వేరు వేరుగా నుండినవని యొప్పుకొనవలసియున్నది. ఆ కాలమునందును సంస్కృత పద జటిలమైన గ్రాంథికభాష గ్రంథస్థముగ నుండియుండును. 100 కి 98 వంతున జదువను వ్రాయను నేర్చినఁ ఇంగ్లండునందు సయితము గ్రాంథిక భాషకును వాడుక భాషకును సంపూర్ణ సమావేశ మేర్పడలేదు. కాని విద్యావంతులు గృహములందు మాటలాడు భాషకును, వ్యవహారములందు వాడుకజేయు భాషకును. విద్యాలయ

ములందు నేర్చుకొనుభాషకును విశేష వ్యత్యయ ముండదు. విద్యావిహీనుల విషయములో నాంధ్రదేశమునందువలె వ్యత్యయము గలదు. ఈ వ్యత్యయము విద్య వ్యాపించినకొలది యంతరించుచున్నది. ఆంధ్రదేశమునందును నాంధ్రభాష యభ్యసింపఁబడిన కొలది వాడుక భాషకును గ్రాంధిక భాషకునుఁ గల దూరము తగ్గియవి సన్నిహిత సాహచర్యమును వహించగలవు. ఇపుడు కేవలము గ్రంధస్థమైన భాష యపుడు సామాన్యజన ముఖస్థము గాఁగలదు. సామాన్య జనుల విద్యా వివేకముల పెంపున వారి ముఖస్థమైన భాష గ్రంధస్థము గాఁగలదు. ఈ ఫలప్రాప్తికిఁ జిరకాలము పట్టవచ్చును. కాని ఈ సన్నివేశమునకై భాషాభిమానులు పాటుపడ కలిగియుందురు. విద్యా ప్రవీణులు వాడుక పదములను దమ పుస్తకములందునుఁ జేర్చుటవలన నీ సంయోగమునకు మార్గదర్శకులు గాఁగలరు. నిర్దుష్టముగ నాంధ్ర భాషయం దొక లేఖనైనను వ్రాయు శక్తి సామాన్యులకు లేదు. విద్యాధికుల కుండవచ్చును. అర్ధానుస్వారములను, శకటరేఫలను, కళలను, ద్రుత ప్రకృతికములను, సరళములను, సంధులను బూర్తిగా నుపయోగించుచు వ్రాయు వాడుక తగ్గుచున్నది. కాని నింద్యమైన వాడుకభాష యంతయును నేవిధమున జూచినను గ్రాంథిక భాషగా మారనేరదు. విద్యావ్యాపనమువలన నింద్యమైన గ్రామ్య మనింద్యముగా మారగలదు. గ్రాంథికభాషయందలి యనవసర నియమములు మారగలవు. కొండమీదఁ గూర్చున్న గ్రాంధిక భాషకును పల్లపుభూమియందు నిలిచియున్న వాడుకభాషకును విద్యా వ్యాపనవలన సమాన ప్రదేశమున సమావేశ మేర్పడఁగలదు. ఆంధ్రదేశమునందు రవీంద్రనాథునివంటి భాషా నిర్మాణకుడు పుట్టినఁగాని ఈ సంయోగము గలుగుటకు వీలు గలుగదు. అంతవరకును ఈ రెండు పక్షముల వారును తగవులాడుచుండుట సహజము. ఉభయ పక్షములందును లోపము లుండవచ్చును గాని వారి యుద్యమములు భాషా సేవకైయని యొప్పుకొనవలసియున్నది.

వ్యా స ము లు

వంగ మహారాష్ట్ర దేశములందు విద్యావంతులు పత్రికా నిర్వాహకులకు సంవత్సరాది సంచికలను బ్రచురించుటకై విశేష సహాయమునుఁ జేయుచు భాషాసేవనుఁ జేయుచున్నారు. ఉన్నత న్యాయాధీశులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ఉద్యోగస్థులు, డాక్టరులు దమకెంతటి తొందర పను లున్ననుఁ దీరికఁ గల్పించుకొని సంచికలకు వ్యాసములను వ్రాయుచున్నారు. మాసిక మనోరంజని సంధ్యావర్తమాని మొదలగు వార్తా పత్రికల సంవత్సరాది సంచికలను సర్. గణేశనారాయణ చంద్రావార్కరు, వాఛాగారు మొదలగు దేశాభిమానులు వ్యాసములను వ్రాసి, దేశమునకు మహోపకారమునుఁ జేయుచున్నారు. ఆంధ్ర మహాజను లీ విషయమున వెనుకంజవేయుట శోచనీయము. సంవత్సరాది సంచికను బ్రకటించుటకుఁగల ప్రయోజనము విద్యావంతుల యభిప్రాయములనుఁ బ్రచురించి సామాన్య జనుల కుత్సాహ వివేకములను బుట్టించుటయియున్నది. విద్యావంతుల వ్యాసములే ఈ సంవత్సరాది సంచికకు సుభూషణములు. ఆయలంకారములు లేని సంచిక రాణింపనేరదు. ముందైనను విద్యావంతులు, దమ యమూల్య విద్యాభరణంబులచే నీ సంచిక నలంకరించి మాతృభాషను బోషించుటకు బ్రార్థితులు.

ఈ లోటుపాటును నివారించుటకును వ్యాస లేఖకులకుఁ బ్రోత్సాహమును గలిగించుటకును నీ సంచికయందు ముద్రించిన వ్యాసములలోఁ గొన్ని వ్యాసములకు బహుమతు లొసంగఁబడినవి. ఆ వ్యాసము లంత యుత్తమములు గాకున్నను వ్యాసలేఖకులు దమ శక్తి కొలది వ్రాసి పంపినందులకు సంతసింపవలసియున్నది. వ్యాసలేఖనమునకు ముప్పది విషయములు నిర్ణయింపఁబడినవి. వాటిలోఁ బదియేడు విషయములను గురించి మాత్రము వ్యాసములు వ్రాయఁబడినవి. రాజ్యాంగ వ్యవహారములను గురించి యెవరును వ్రాసియుండలేదు. నూరు వ్యాసములకుఁ బైగాఁ బంపబడినవి. ఆంగ్లేయ పరిపాలనాలాభములను గురించి వ్రాసిన వ్యాసములు విస్తారముగఁ గలవు. ఆ వ్యాసములన్నియును బరీక్షింపఁబడి బహుమానములకుఁ దగిన వ్యాసములు నిర్ణయింపఁబడి ముద్రింపఁబడినవి. రెండు వ్యాసములు సమానముగా నున్నపుడు బహుమానము పంచఁబడినది. బహుమతు లొందిన వ్యాసములు, విషయానుక్రమణికయందుఁ దెలుపఁబడినవి.

సంచికయందు 40 వ్యాసములు ముద్రింపఁబడినవి. వ్యవసాయ పరిశ్రమల గురించిన వ్యాసములు 10, రాజకీయ విషయములగురించినవి 6, సంఘస్థితికి సంబంధించినవి 10, ఆరోగ్యము, సంగీతము, చరిత్రము, భాషాస్థితి మొదలగు విషయములకు సంబంధించినవి 14ను గలవు. ఢిల్లీనగర చరిత్రము, ఢిల్లీ దర్బారు, సంస్థానముల చరిత్రములు విపులముగ వ్రాయఁబడినవి. శ్రీ పంచమజార్జి రాజేంద్ర రాజ్యాభిషేచన వర్ణములను గురించిన పద్యములు 200లు ప్రచురింపఁబడినవి. వ్యాసములందు దేశాభ్యుదయమునకు కవసరములైన విషయములనుఁ జేర్చుటకు యత్నముచేయఁబడినది. దేశాభిమానము, భాషాభిమానము, వ్యవసాయము, పరిశ్రమలు, రాజ్యాంగములు, సంఘస్థితి, దేశ చరిత్రము, స్త్రీల స్థితి మొదలగు విషయములను గురించిన వ్యాసములు గలవు. చదువరులు, వ్యాసములందలి లోటుపాటులను నిర్ణయింప నోపుదురు.

చి త్ర ప ట ము లు

శ్రీ రాజదంపతుల ఢిల్లీ రాజ్యాభిషేచన మహోత్సవము దేశ చరిత్రమునం దొక సుప్రసిద్ధేతిహాసము. దేశమంతయును నా మహోత్సవమయమైనది. రాజభక్తి భరితంబులైన సత్కార్మలన్నిచోట్లను ననుష్ఠింపఁబడినవి. శ్రీరాజదంపతులకు హృద్గతరమణీయంబైన స్వాగతంబొసగఁబడినది. రాజులు, మహారాజులు, శ్రీమంతులు, రాష్ట్రపాలకులు, సైనిక బృందంబులు దర్బారునకై ఢిల్లీ నగరమునందు గుమిగూడిరి. శ్రీ పంచమజార్జి రాజరాజేంద్రుని, శ్రీ మేరీ రాజ రాజేశ్వరిని, రాజ కుటుంబమును, రాజాగమనమును, బొంబాయి ఢిల్లీ నగర ప్రవేశములను, ఢిల్లీదర్బారును, వేటాడుటను, కలకత్తావినోదములను, స్వదేశగమనమునుఁ దెలుపు చిత్రపటములు 50 గలవు. పురాతన సుప్రసిద్ధ సంస్థానాధీశుల చిత్రపటములు 55 గలవు. ప్రాచీన ఢిల్లీ నగర పరిస్థితిని దెలుపు చిత్రపటములు 12 గలవు.. హిందూదేశ పాలకులను జూపు పటములు 24 గలవు. సామ్రాజ్య శాసన సభయొక్కయు, మద్రాసు, బొంబాయి రాష్ట్రముల యొక్కయు సభా పటములు గలవు. సుప్రసిద్ధులైన మహాజనుల

చిత్రపటములును జేర్పఁబడినవి. చీనాదేశ పరివర్తనమువలన సుప్రసిద్ధిని గాంచిన చీనాదేశనాయకుల పటములును జేర్పఁబడినవి. జాతీయ సభాధ్యక్షుఁడైన విష్ణునారాయణధరుగారి పటము సైతము గలదు. మొత్తమున 172 చిత్ర పటములు ముద్రింపఁబడినవి. చిత్రపట వీక్షణమువలనఁ జదువరులు దర్బారు వైభవ మహాత్మ్యములను నూహింపఁగలుగుదురు.

స్వ విష య ము

దైవకృపవలన మూడవ సంవత్సరాది సంచిక బహిర్గతమైనది. పత్రికా నిర్వహణము కష్టసాధ్యము. దేశ భాషా పత్రికా నిర్వహణ మత్యంత కష్టసాధ్యము. ఆంధ్రేతర రాష్ట్రమధ్యమున నాంధ్ర పత్రికా నిర్వహణము దుస్సాధ్యము. సామాన్యముగా దేశీయ వార్తాపత్రికా నిర్వాహకులకు లాభము పూజ్యము. గౌరవము శూన్యము. భార మధికము. విషమావస్థలవలన విషాదము జనించుట సహజము. నిరుత్సాహము గల్గుట నిశ్చయము. విషాద, నిరుత్సాహములు రక్షింపవు. ప్రజ్ఞావాదములు నిరుపయోగములు. రంధ్రాన్వేషణము సుకరము. గుణగ్రహణము దుష్కరము. చేసినది కొంచెము. చేయగలిగినది విస్తారము. తప్పు లెక్కువ. ఒప్పులు తక్కువ. సంగతి సందర్భము లిటు లుండగా స్వవిషయక నివేదన మసంగతము.

మూడేండ్లుగ నాంధ్రపత్రిక క్రమము తప్పక ప్రచురింపఁబడుచున్నది. మూడు సంవత్సరాది సంచికలు గ్రాహకుల కందింపఁబడినవి. ఈ సంచికలకై వేలకొలది రూప్యములు వ్యయమైనది. మూడవ సంచిక యందలి దర్బారు పటములను, సంస్థానాధీశుల పటములను సమకూర్చుటకయి వందలకొలది రూప్యములు వ్యయమైనవి. ప్రచురణభార మధికమైనది. ఆంధ్రదేశ భాషాభ్యుదయముల కీ ప్రయత్నము లిసుమంతయైనను దోడ్పడిన ప్రయాసభారములు నిష్ఫలములుగాక సఫలము లగునను నాశ నూతనోత్సాహమును బుట్టించుచున్నది.

ఆంధ్రుల యాదరణ పోషణములవలన నాంధ్రపత్రిక దినదినాభివృద్ధిని జెందుచున్నది. రాజులు, విద్యావంతులు, సామాన్యులు బీదలు, భాగ్యవంతులు, స్త్రీలు, పురుషులు పత్రికను దమ యుదార సంకల్పములచేతను, వ్యాసములతోను, చందాలవలనను బోషించుచున్నందులకు వారల కనేక వందనంబులు. ఆంధ్రపత్రికాభివృద్ధి యితర ఆంధ్రపత్రికలతోఁ బోల్చినపు డాశ్చర్యముగనుండినను నది విశేషముగాదని యంగీకరింపవలసియున్నది. ఆంధ్రభాష దేశ భాషలందు మూడవదిగ నున్నది. మాధుర్యమున మొదటిదిగ నున్నది. ఇతర భాషలందు 2,000 చందాదారులుగల వార్తాపత్రికలును, దైనిక పత్రికలును నుండగా నాంధ్ర భాషయందు మంచి వ్యాపకముగల వార్తాపత్రిక లేకుండుట శోచనీయము. ఇదియే ఢిల్లీ దర్బారున నాంధ్రపత్రికల పరాభవమునకు ముఖ్య కారణము. ఈ కొరతను దీర్చి పత్రికా వ్యాపనమును జేయుట కాంధ్రులు ప్రార్థితులు. సంవత్సరాది సంచికను జదువువారందఱును గట్టి పట్టుఁబట్టిన నచిరకాలమున నాంధ్రపత్రిక విశేష వ్యాపకమును గలిగి దేశ భాషాభ్యుదయమున కింతకన్న నెక్కుడుగఁ దోడ్పడు గలదు. ఆంధ్రదేశ బాంధవులు పూర్వమువలె ముందును దమ యుదరాశ్రయముతో నాంధ్రపత్రికను సన్మానించుటకు ప్రార్థితులు. ఆంధ్రపత్రికాభివృద్ధికై పత్రికా నిర్వాహకులకును, గ్రాహకులకును, ప్రోత్సాహము నొసంగుటకు సర్వేశ్వరుని యపార కృప దోడ్పడుగాత!

వం ద న ము లు

చందాదారులకును, వ్యాసములను వ్రాసిన వారలకును, ఛాయా చిత్ర పటముల నంపిన వారలకును, నితర పోషకులకును ననేక వినతులు. సంచికయందలి చరిత్రాంశములన్నియును సుప్రసిద్ధాంగ్లేయ చరిత్ర గ్రంథములనుండి సమీకరింపబడినవి. ఇంపీరియల్ గెజటీర్, పురుషోత్తమ విశ్రాము మౌజీగారి దర్బారు చిత్ర పుస్తకము, ఢిల్లీ చరిత్ర గ్రంథములు మొదలగునవి విశేషముగ నుపయోగింపఁబడినవి. ఈ గ్రంథోపకృతి కృతజ్ఞతా పూర్వకముగ స్వీకరింపఁ బడుచున్నది. ఛాయా చిత్ర పటములను ముద్రించుటకు దగిన పట ఫలకములను జేసిన శిల్పకారులకును, సంచికను ముద్రించిన తత్త్వ వివేచక ముద్రాక్షర శాలాధిపతులకును, నితర విధముల సహాయమును జేసిన వారలకును వందనములు.

పరీధావి నామ సంవత్సరమునందు సకల జనులును సదాశా సంపన్నులై మనోవాంఛా ఫలసిద్ధిని బొంది సుఖించెదరుగాత! సకల ప్రపంచమునకును నీశ్వరుడు శాంతి సుఖములను బ్రసాదించెడుగాత! హిందూదేశము ధన ధాన్య సమృద్ధిని గలిగి యారోగ్యప్రదమై వర్ధిల్లుగాత!

—పత్రికాధిపతి.

దేశోద్ధారకుని తుది రచన

[1938 బహుధాన్య సంవత్సరాదిసంచిక ప్రస్తావన]

ఓన్నమః ప్రణవార్థాయ శుద్ధ జ్ఞానైకమూర్తయే,
నిర్మలాయ ప్రసన్నాయ దక్షిణామూర్తయే నమః.

శ్రీ సచ్చిదానంద పరమాత్ముని లీలా విలాస విలసితమైన విశ్వమునందు ఒక చాంద్రమానాబ్దము గతించినది. బహుధాన్య సంవత్సరము ప్రారంభమైనది. గత సంవత్సరేతి వృత్తమును వ్రాయు సంకల్పించుటగాని, వర్తమాన సంవత్సర ఫలమును గుణింపబూనుటగాని దుష్కరము. మహాకాలము అనంతమైన ఈ చిత్ర విచిత్రమైన ప్రకృతి లీలలను సర్వత్ర ప్రకృతి ప్రత్యక్షముచేయుచున్నది. ఆత్మపరాయణులైన ధీమంతులు సత్యాన్వేషణమును ప్రపంచోద్ధరణమునకు వినియోగపఱచుచున్నారు. స్వార్థపరాయణులైన అజ్ఞానులు పరపీడన పరాయణులై ప్రపంచ విలయమునకు వినియోగపడుచున్నారు.

ధర్మాధర్మ సంకటము

ప్రవృత్తియందు ధర్మాధర్మములకును, పరార్థ స్వార్థములకును సంరంభము సహజమై ధర్మసంస్థాపనము సంభవ మగుచున్నను యుగలక్షణములను యథార్థముగ గ్రహించుట దుర్లభము. ప్రపంచమంతయును శాంతిసంకల్పమును జేయుచు మహాసంగ్రామ ప్రయత్నములను చేయుచున్నది. అబిసీనియా, చీనా, స్పెయిను సంగ్రామములు ప్రత్యక్ష ప్రమాణములు.

శాంతిస్థాపనమున కేర్పడిన నానాజాతి సమితి శాంతిస్థాపనమునకేకాక ధర్మ నిర్ణయమునకును నిరర్థకమైనది. ప్రపంచమునందు ధర్మసందేహము సంభవించినప్పుడెల్ల మహా సామ్రాజ్యములు తమ మతమును చెల్లుబడి చేసుకొనుచున్నవి. కొన్ని సమయములందు ధర్మనిర్ణయములను చేసినను, నిర్ణయములు కాగితములమీద కలవుగాని క్రియారూపమును తాల్పలేదు. కారణము స్వార్థపరాయణత్వమునందుగల ప్రతిష్ఠ ధర్మమునకు కలుగకున్నది. అనన్యముగనున్న మహాప్రళయమును నివారించుట ఎవరికిని సాధ్యము కాదు. ఇది స్వకర్మానుఫలము. నాయకులు సంగ్రామ కర్మల నారాధించుచున్నను ప్రజలు శాంతిని కోరుచున్నారు.

బహుధాన్య సంవత్సరము

సంవత్సరాదిని ప్రజలు శాంతి సంకల్పము చేసి, శాంతి సౌఖ్యములను సాధించుటకు భగవంతుని కోరుట ఆచారమైనది. పంచాంగశ్రవణ మీ సనాతనాచారమును స్మరింపజేయుచున్నది. బహుధాన్య సంవత్సరమునకు శుక్రుడు రాజు, బుధుడు మంత్రి, కుజుడు సేనాధిపతి. పంచాంగము గుణించిన సంగ్రామము ఫలించుటకు ఎంతకాలము పట్టునది దైవాధీనము, కాలగర్భమునందు కలదు. ప్రజలందరును శాంతిస్థాపనమునకును, సంగ్రామ నివారణకును హృదయ పూర్వకముగ ప్రార్థనలను చేయుదురు గాక!

గాంధిజీ

గాంధిమహాత్ముడు శాంతిసంరంభమునందు ప్రదర్శించిన అపూర్వమైన సత్యాగ్రహ సాధనమును ప్రజలు మాటలందుగాక సంకల్పమందును, క్రియలయందును చూపుటకు తపస్సును చేయుట ధర్మము. చిరకాల సంవర్ధితమైన పశుబలారాధన స్థానమును సత్యాగ్రహము ఆక్రమించుటకు చిరకాలాభ్యాసము అవసరము. ఆయుధ నిర్మాణ, ధారణ, విక్రయ సాధనమును జీవయాత్రను గడపుచు తన్మూలమున శ్రీమంతులు, బలవంతులు, దురభిమానులునైన పాశ్చాత్య ప్రజలకును వారి ప్రవృత్తులకును నిది సులభసాధ్యము కాదు. మాటలయందు జపాను అవలంబించిన చీనా సంగ్రామమును తీవ్రముగ ఖండించుచు, క్రియలయందు జపానుకు ఆయుధములను అమ్ముచున్న యూరపు రాజ్యముల నీతి ధర్మ విరుద్ధము. ఇట్టి క్లిష్ట పరిస్థితులయందు శాంతిస్థాపనమునకు 35 కోట్ల భారతీయుల ధర్మబలమును శతవిధముల వినియోగించుట తగియున్నది. అపూర్వమైన నిర్బంధములవలన కృశించియున్న భారతీయులకు కర్తవ్యమును నిర్ణయించుటయే అసాధ్యముగ నున్నది. భారతీయ భౌతికబలము కృశించినను నిత్యమైన ఆత్మబలము క్షీణింపక అఖండముగ ప్రకాశించుచున్నది. ఆత్మ సంస్మరణమును జేసి గాంధిమహాత్మునివలె ప్రజలు ఆత్మశక్తిని నారాధించి తాము తరించి ప్రపంచమును తరింపజేయుటకు పాటుపడుట కర్తవ్యము. గాంధిమహాత్ముడు అపూర్వమైన మహాపురుషుడు. ప్రపంచోద్ధరణమునకు అవతరించిన మహానుభావుడు. కేవలము దైవబల సంపన్నుడైన మానవుడు. రాజకీయ, సాంఘిక, మతాది విషయములయందు ఆయన సత్యాగ్రహ సమర సాధనమునను పొందిన విజయములు ధ్యాన, మననయోగ్యములు. ప్రపంచ చరిత్ర మారంభమైన తరువాతను దుర్బలభిక్షుకు డొకడు చేయగల్గిన యపూర్వ పరివర్తనమును పాశ్చాత్య రాజ్యములు గ్రహించుట భావి యోగ క్షేమములకు ప్రయోజనకరము. ప్రపంచ భావి పరిణామము ఏ రూపము దాల్చినను గాంధి మహాత్ముడు బోధించిన అహింసా, ధర్మ, సత్యములు ప్రతిష్ఠమ బడయగలవు.

కాంగ్రెసు విజయము

గతించిన సంవత్సరమునందు కాంగ్రెసునకు అఖండము, అపూర్వమునైన విజయము కలిగినది. ఇది సత్యాగ్రహ ప్రభావము. నిరంకుశ ప్రభుత్వము నిర్ఘాంతపోయినది. ఆబాలగోపాలము కాంగ్రెసు పతాకమును, వందేమాతరము గీతములను దేశమునందంతటను ప్రక్షత్యము చేసినది. ఇది ప్రజా హృదయమునందంతర్గతమైన పరమోత్సాహమును, ప్రభుత్వ హృదయమందలి భయభ్రాంతులను లోకమునకు ప్రత్యక్షము చేసినది. కాంగ్రెసు నాయకులు మంత్రిపదవులను స్వీకరించి కొన్ని రాష్ట్రములందు ప్రభుత్వమును నిర్వహించుచున్నారు. సంపూర్ణ స్వాతంత్ర్య స్థాపనమునకు ఇది ప్రథమ సోపానము. ప్రజలు స్వరాజ్య ప్రభుత్వమునందు రంధ్రాన్వేషణమును చేయక సకల విధముల పోషించుట కర్తవ్యము. కాంగ్రెసు మంత్రుల ధర్మశీలము గతించిన స్వల్పకాలమందే సువ్యక్తమైనది. గతించిన ఇరువదియైదేండ్లయందును దేశమునందు సాంఘిక, రాజకీయ,మతాది సకల విషయముల యందును సంప్రాప్తమైన మహాపరివర్తనము భావ్యభ్యుదయమునకు శుభసూచకముగ నున్నది. ఈ మహాపరివర్తనసిద్ధికి ప్రాణమానవధనములను సమర్పించిన త్యాగమూర్తులకు జోహారులు.

ఆంధ్రాభ్యుదయము

1910 కీంక సంవత్సరమున మా మొదటి సంచిక ప్రచురింపబడినది. బహుధాన్య సంవత్సరమునందు 29 వ సంచిక వెలువడుచున్నది. గతించిన 30 ఏండ్లనుండియు ప్రజాహృదయమునందు గల్గిన మహా ప్రబోధమును సంవత్సరాది సంచికలు దిఙ్మాత్రముగ సూచించుచున్నవి. ఆంధ్రుల సాహిత్య, కళా, మత, సాంఘిక రంగములందు చిరకాలాగతములైన పూర్వాచారములను, నిర్బంధ నిర్మాణములను విసర్జించి నవీన మార్గములను అవలంబించిన విధమును కావ్యములు, గీతములు, విమర్శనములు, పరిశోధనలు, చరిత్రాంశములు విశదము చేయుచున్నవి. సాహిత్యమునందు కల్గిన అపారమైన వికాసమును ప్రచురితములైన కావ్యములు, గీతములు విశదము చేయుచున్నవి. నవీన రచనలు ప్రజాదరణమును బడయుచున్నవి. ముప్పదేండ్లకు పూర్వము పరిహాసపాత్రములైన అప్పారావుగారి ముత్యాలసరములు నేడు ప్రజాదరణమునకు పాత్రములగుచున్నవి. ప్రాతపద్ధతులను క్రొత్తరీతులను ఖండించుట ధీమంతుల లక్షణము కాదు. విమర్శనము చేయుటకు సకల జనులును అధికారులు. సంగీతకళయందును ఆంధ్రుల యభినివేశమును గానసభలు, గాన కళాశాలలు, పండిత సత్కారములును విశదము చేయుచున్నవి. కళారంగమునందు చిత్రకారులవలంబించిన నూతన విధానము చిత్ర ప్రపంచమునందు ప్రశంసలను బడసినది. హరిజనోద్యమము, పునర్వివాహములు విశాలములైన ప్రజా హృదయములను వెల్లడి చేయుచున్నవి. ఆంధ్రులు అస్వతంత్రస్థితియందున్నను స్వయంసహాయమునను రాజకీయ రంగమునందును స్వాతంత్ర్య ప్రియత్వమునను గల విధమును సత్యాగ్రహ సమరము విశదము చేసినది. నిరంకుశ ప్రభుత్వమునందు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము సాధ్యము కాకపోయినను స్వరాజ్య ప్రభుత్వమునందు సాధ్యము కానున్నది. నూతన సంవత్సరమునకు సరిగ మద్రాసు ఎసెంబ్లీ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణావశ్యకతను అంగీకరించినది. ప్రజలు చిరకాలమునుండి పాటుపడుచున్న రాష్ట్ర నిర్మాణమునకు యావచ్ఛక్తిని వినియోగించి తీర్మానము కార్యరూపమును దాల్చుటకు ప్రయత్నించుదురుగాక. ఆంధ్రాభ్యుదయమునకు సకల విధముల పాటుపడి ప్రజాదరణమునకు పాత్రుడైన మహాపురుష వీరేశలింగముగారికి జోహారులు.

ఆంధ్రాభ్యుదయమునకు పాటుపడిన సకల మహా జనులకును కృతజ్ఞతాపందనములు. గత సంచికలకును బహుధాన్య సంచికకును ప్రచురణమునందు సహాయము చేసిన మిత్రులకు వందనములు. నా స్వల్పమైన సేవకు ప్రజలు చూపిన గౌరవ ప్రేమాదరణ సత్కారములకు కృతజ్ఞుడను. సచ్చిదానంద పరమాత్మ సకల లోకములకును సకల జనులకును . శాంతి సౌఖ్యములను ప్రసాదించుగాక!

ఏఁబదివేల బేరము

శ్రీయుత క. రామానుజరావుగారిచే వ్రాయఁబడినది.

[1910 సాధారణ సంవత్సరాదిసంచికనుండి]

చెన్నపట్టణమందలి షాహుకారుపేట లక్ష్మికి నివాస స్థలము. మార్తాండోదయము మొదలు రాత్రి పన్రెండు గంటలవఱకును, ఆ వీధిలో నింటింట లక్ష్మి తాండవ మాడుచుండును. ఆ వీధిలో ధనవంతులగు కోమటుల యొక్కయు, వారికంటె ధనవంతులగు గుజరాతీలయొక్కయు, వారికంటె నెక్కుడు లక్ష్మీపుత్రులగు మార్వాడీలయొక్కయు నిండ్లుండుటచే వర్తకమునకు ఆవీధి పుట్టినిల్లుమటకు సందియము లేదు. రవల కెంపులు మొదలైన విలువగల రాళ్ల మానికలతో గొలుచువట్టి వర్తకు లచ్చట నున్నారని చెప్పినచో వచ్చటి ప్రతియింటను రూపాయిలు, కాసులు, నవరసుల మొదలైన వెండి బంగారు నాణెము లెల్లప్పుడును ఘల్లు ఘల్లు మనుచుండు నని వేరుగ జెప్పవలెనా?

ఒకనా డుదయమున నేడుగంటలవేళ జగజీవనలాల్ షాహుకారు యొక్క నాలుగంతస్తుల మేడయెదుట రెండు గుఱ్ఱముల కోచిబండి యొకటి వచ్చి నిలిచెను. ఆ బండిలో వెనుకప్రక్క నొక పురుషుఁడును, అతనిభార్యయు గూర్చుండియుండిరి. వారికి నెదుట నైదారు వెలల పిల్లవాని నెత్తుకొని యొకదాసి కూర్చుండియుండెను. బండికి వెనుక చిత్రమైన దుస్తుల ధరించిన గుఱ్ఱపువాం డ్రిద్దరు నిలిచియుండిరి. బండికి ముందుభాగమున నెత్తుగనున్న యాసనముపై కోచిమన్ అనగా గుఱ్ఱములను తోలువాఁడును, వానిప్రక్కన మరియొక సేవకుఁడును గూర్చుండియుండిరి. బండి వచ్చి నిలిచినతోడనే వెనుకనున్న గుఱ్ఱపువాం డ్రిద్దరును దిగి ముందుకు వచ్చి గుఱ్ఱపు కళ్లెములను పట్టుకొని నిలువఁబడిరి. ముందు నున్నతాసనముపై గూర్చున్న సేవకుఁడు దిగి యొద్దకు రాగానే యజమానుఁడు తన జేబులో నుండి తన పేరుగల విజిటింగ్‌కార్డు నొకదానినితీసి వానికిచ్చెను. వాఁడు ఆ యింటి గుమ్మములో కూర్చున్న సేవకుని చేతి కిచ్చి నీ యజమానునకీ కార్డు చూపుమని వానిని లోనికిం బంపెను. జగజీవనలాల్ ఆ కార్డును చూచుకొని రాజా ఆఫ్ నర్సాపూర్ అని చదివి తత్తరపాటుతో లేచి బండి యొద్దకు వచ్చెను. ఈ వర్తకుఁడు గొప్ప రాళ్ల వర్తకుఁడని విఖ్యాతిఁజెందిన వాఁడు. రవ్వలు, కెంపులు, పచ్చలు, వైడూర్యములు మొదలైన విలువలేని మాణిక్యముల వర్తకమే ఎల్లప్పుడును చేయుచుండును. పుష్యరాగముల వంటి తక్కువ వెలగల రాళ్లనుగాని, వెండి బంగారములనుగాని ముట్టనే ముట్టఁడు. అతని వద్దులన్నియు వేలు లక్షలుగల సంఖ్యలతో నిండియుండును. గొప్ప గొప్ప రాజులు మహారాజ లితనియొద్ద లక్షలకొలఁది వెలగల రాళ్లను నమ్మకగా తీసికొని పోవుచుండిరి. ఆ రాజులకు తగిన మర్యాదలుచేసి వారిని సంతోషపెట్టి, వారెక్కుడు రాళ్లను గొనునట్లు చేయు సామర్థ్యమీ ముసలిషాహుకారునకుం గలదు. అందుచేతనే ఒకానొక రాజు వచ్చెనని తెలిసినతోడనే మన షాహుకారు తత్తరపాటుతో లేచి ఎదురేగెను. అతఁడు బండి సమీపమునకు వచ్చినతోడనే, అచ్చట నిలుచున్న సేవకుఁడు బండి తలుపు దీసెను. బండిలోనుండి జమీందారుగారు దిగివచ్చి షాహుకారుతో షేక్‌హాండుచేసి "మీరేనా జగజీవనలాలు షేట్జీగారు?" అని యడిగెను. అందు కతఁడు 'చిత్తమని' తలయూపఁగా "నేడు బహు సుదినము. ఎన్ని దినముల నుండియో యనుకొనఁగా నేడు మీ దర్శనము లభించినది. కుబేరుని తరువాత తామే కుబేరులని వినియున్నాను."

"చిత్తము. మీవంటి రాజాధిరాజుల యనుగ్రహ ముండ నేను కుబేరుఁడనే. లోనికి దయచేయుఁడు" అని మాట్లాడుకొనుచు వారిద్దరుము లోనికి పోయిరి. వారివెంటనే జమీందారుగారి భార్యయు, పిల్లను నెత్తుకొన్న దాసియు, షాహుకారు నింటిలోనికిఁ బ్రవేశించిరి. సాధారణముగా జమీందారుల భార్యలకు ఘోషా యున్నప్పటికిని ఈ జమీందారుఁడు ఇంగ్లీషు ఫాషన్ గలవాఁడగుటచే తన భార్యకు ఘోషా లేకుండ జేసినట్లు కావవచ్చు చున్నది. ఘోషామాత్రము లేదుకాని, ఆమెకు వంటిమీద నగలుమాత్ర మపరిమితముగా నుండెను. మెడలోనున్న సూర్యహారమే యొక పదివేలు చేయవచ్చును. చంద్రహారమే పదియైదువేలు చేయవచ్చును. కాళ్లకున్న బంగారపు పాంజేపులు అయిదువేలయిన కరీదు చేయునో? అట్లే దాసి బుజముపై విశ్రమించుచున్న బాలునికిని మిక్కిలి విలువగల నగలు పెట్టఁబడెను.

వారందరును లోనికి వెళ్లిన తరువాత, ఆ షాహుకారు, మేడమీద గొప్ప గొప్ప రాజులకొరకై వెలగల కుర్చీలతోను, సోఫాలతోను, పటముల తోను, అలంకరింపఁబడిన హాలులోనికిఁ దీసికొనిపోయి జమీందారుగారి నొక కుర్చీమీదఁ గూర్చుండఁబెట్టి అతని భార్యకు కొంచెము చాటునన్న యొక స్థలమును కూర్చుండుటకు చూపించెను. తానును జమీందారుగారి నెదుటనున్న యొక కుర్చీమీదఁ గూర్చుండి యిట్లు సంభాషింపఁ దొడఁగెను.

జగ: — "అయ్యా, మీరు మా ఇంటికి వచ్చుట సుకలిత విశేషము. తమ రాజధాని ఏ జిల్లాలోనండి?"

జమీం: — "మా సంస్థానము గోదావరి జిల్లాలో నున్నది. మిక్కిలి గౌరవముగల సంస్థానము. ఇతర జమీందారులకులేని యనేక గౌరవములు మాకు కలవు. మేము కలెక్టరును చూచుటకు వెళ్లునపుడు పదిహేను ఫిరంగులు కాల్చెదరు. వెండి కుర్చీలమీదగాని మేము కూర్చుండము. కాని నే నింగ్లీషు ఎడ్యుకేటెడ్ జంటిల్‌మన్ అయినందున ఈ పిచ్చి ఆచారమును పాటింపను. టట్ నాన్సెన్సు అని మా ఆడవారి ఘోషాకూడా తీసివేసితిని. అంతా నొక్కసారిగా తీసివేసిన బాగుండదని మావాండ్రు మగవారి నెదుటనే కూర్చుండక కొంచెముప్రక్కగా కూర్చుండుదురు. సంస్థానమునకు పేష్కష్ పోగా మూడులక్షల ఆదా కలదు. ఈ సంగతుల కేమిగాని నిన్నటిదినము జయపురము మహారాజాగారు 'మీవద్దనుండి కొన్న లక్ష రూపాయిల జవాహిరి చూచితిని. వారికి నాకు మిక్కిలి స్నేహము. బాల్యమునుండి ఒక ప్రక్కన పెరిగినట్లు పెరిగినాము."

జగ: — "చిత్తము మహారాజులంగారికి నాయందు మిక్కిలి అనుగ్రహము. ఈ సంవత్సరము వారు నావద్ద ఎంతలేదన్నా పది లక్షల జవాహిరీ కొన్నారు."

జమీం: — "రవ్వలంటే మీవద్దనే రవ్వలు, ఏమి ఆ కాంతి? ఇది వరకు రవ్వ లనేకము కొంటినిగాని ఇట్టి వెన్నఁడును చూడలేదు. ఇంకను మీవద్ద అట్టి రవ్వలు గలవా?"

జగ: — "ఎన్ని వలయునో కలవు. కొనువారుండిన రవలకేమితక్కువ. తెప్పించెదనా" అని యడిగి జమీందారుగారు తలయూపగానే లేచి లోనికిఁ

బోయి సేవకునిచే నొక పెద్ద ట్రంకు పెట్టెను పట్టించుకొనివచ్చి బల్లమీదపెట్టి దానిం దెఱచి రవల పొట్లము నొకటి వెనుక నొకటి తీయుచు జమీందారుగారికి చూపఁదొడఁగెను. ఆతఁడు ఇవి బాగున్నవవి బాగుండలేదనియు, అవి బాగున్న విని బాగుండలేదనియు జెప్పుచు దీని వెలయెంత దానివెల యెంత అని యడుగుచు "మీరు మిక్కిలి సత్యసంధులని జయపుర మహారాజుగారు నాతో జెప్పినంతనే వచ్చితిని. క్రమమైన వెల జెప్పవలయును సుమా" యని నడుమ నడుమ ననుచు తనకు చక్కగ గానుపించిన వానిని భార్యవద్దకు తీసుకొనివెళ్లి చూపుచు మరల దెచ్చుచు ఒక గంటవరకు రవల బేరము చేసెను. తుద నేబదినేల వెలగల రవలను బేరము చేసి విడిగా తీయించెను. వర్తకుఁడు ధర కొంచె మధికముగా జెప్పుచున్నను మన జమీందారుమాత్రము వాని ధరలు చక్కగ నెరింగిన వాడగుటచే మోసపోలేదు. షాహుకారు జమీందారుగారి రత్న పరీక్షా జ్ఞానమునకు మిక్కిలి యాశ్చర్యమందుచు నడుమ నడుమ ఆతనిని పొగడుచుండెను.

ఇట్లేసిసిలు పరిచిన రవల నన్నిటిని చిన్నచిన్న పొట్లములుగాగట్టి ఆ పొట్లముల నన్నింటిని జమీందారుగారు తన యొద్దనున్న పెద్దమనీ బాగ్‌లో పెట్టి దానిని తన జేబులో నుంచుకొని షాహుకారుతో నిట్లనెను.

"అయ్యా అప్పనగా నాకు చీదఱ. కొన్న సరుకులకు వెల వెంటనే ఇయ్యవలయునని నా తాత్పర్యము. మేము ఇంటినుండి బయలుదేరునప్పుడు మీవద్దకు రావలెనని యనుకొనలేదు. రేపు రావలెనని తలంచితిమి. ఈ త్రోవను నేడు మరియొకచోటికి పోవుచుండగా నిదియే మీ ఇల్లని మా బండివాఁడు చెప్పెను. అందుచే మిమ్ముల చూడవలెనని యాగితిమి. సరే చూచినందుకు లాభమేయైనది. మొదట నిచ్చటికి వచ్చెదమని తలంపనందున పైకము వెంట లేదు. నేను ఇంటికివెళ్ళి పైకము తీసుకొని వచ్చెదను. అంతవరకు మనవాండ్రిక్కడనే యుండెదరు. తండియార్పేటవరకు మనవాళ్లను తీసుకొని వెళ్ళవలసిన పనియున్నది. కావున ఇప్పుడు వీరి నింటికి తీసికొనిపోవుట యెందుకు" అని చెప్పి యాతఁడు వెంటనే లేచి భార్యతో నే వచ్చువరకు నీ విక్కడనే యుండుమని చెప్పి కోచిబండి నెక్కి వెంటనే వెళ్లిపోయెను. భార్యాపుత్రులను తన ఇంటనే యుంచి వెళ్లుటకు జమీందారుగారొక కారణము చెప్పెను, జగజీవనలాలు మాత్ర మా కారణమును నమ్మక, జమీందారుగారు మిక్కిలి మర్యాద గలవాడగుటచే తన నమ్మకమునకై వారిని తన యింట దించిపోయెనని తలఁచి, ఆతని యుక్తికిని, మర్యాదకును మిక్కిలి సంతసించెను.

జమీందారుగారు వెళ్లి అరఘంటయిన తరువాత వాని సేవకుడు పరుగెత్తుకొని మేడమీదికి వచ్చి "దొరసానిగారూ? ఖజానా తాళపు చేతులగుత్తి మీవద్దనే యున్నదట. దొరగారు మరచి ఇంటికి వెళ్లినారు. తొందరగా తీసుకొని రమ్మని పంపినారు. నా చేతి కిచ్చిన నేను త్వరగా వెళ్లెదను. ప్రొద్దెక్కుచున్నది. పైకము తెచ్చి షాహుకారుగారి కిచ్చి మనము తండియార్పేట వెళ్లవలసియున్నది" అని తొందరగా పలికెను. అంత నామె తాళపు చేతులగుత్తి తీసి వానిపై వేసి తొందరగా పొమ్మని యాజ్ఞాపించెను వాడు పదియడుగులు వేయగా మరల వానిని బిలిచి ఏమో యాలోచించి 'గుత్తినిటు తే' యని తీసికొని "దినములు మంచివి కావు. ఈ దినములలో ఎవ్వరిని నమ్మకూడదు. లక్షలకొలఁది ధనమున్న ఖజానా తాళపుచేతులు వీని కిచ్చి పంపిన వీఁడేమిచేయునో? ఇదివఱకు వీఁడు నమ్మిక కలవాఁడేగాని ధనముఁ జూచిన ఎట్టివారికి దుర్బుద్ధి పుట్టక మానదు. ఏమంటీ షాహుకారుగారూ నిజమేనా" అని యడుగగా నాతఁడు "నిజమే నిజమే డబ్బునెడల బహుజాగ్రత్తగా నుండవలెను" అని గంభీర వాక్కుతో తలయూపెను. అంత నామె "అట్లయిన నేనే తాళపు చెవులగుత్తిని తీసుకొనివెళ్లి పైకము తీసుకొని మేమిద్దఱము వచ్చెదము. నేను వచ్చువరకు అబ్బాయి పాల కేడ్చునేమో కావున కొంచెము పాలిచ్చి వెళ్లెద"నని "సీతా సీతా" యని తన దాసిని పిలిచెను.

అంతవరకు దాసి పిల్లవానిని జోలపాడి నిద్రబుచ్చుచు మేడక్రింద నొంటరిగా నుండెను. దాని జోలపాట మాత్రము పైకి చక్కగ వినబడుచుండెను. యజమానురాలు పిలిచినతోడనే యది పిల్లవానిం దీసికొని యజమానురాలివద్దకు వచ్చెను. పిల్లవాని శరీరమంతయు నగలతో నిండియుండెను. ముఖముమీదగూడ రవల పతకములు, కెంపుల పతకములు, పచ్చల పతకములు వ్రేలాడుచు ముఖమును కప్పివేసియుండెను. ఆపిల్లవానిని తెచ్చి యిచ్చినతోడనే యామె వానికి పాలిచ్చి యొక చిన్నపరుపు దెప్పించి యచ్చట వేయించి వాని నచ్చట బరుండ బెట్టి భద్రమని దాసికిఁజెప్పి తన శరీరముమీఁది యేబది యిరువదినేల విలువగల నగలనుతీసి యా పిల్లవాని ప్రక్కనే యుంచి "మీ నమ్మికకొరకు వీని నిక్కడ నుంచుచున్నానని" షాహుకారుతో చెప్పెను. అంత నాతఁడు నవ్వి "కోటి వెలగల మీ కుమారునే ఇచ్చట నుంచుచున్నపుడు వేరె నగలుంచవలయునా?" ఒకరిపై నొకరికి నమ్మికలేనియెడల కలియుగ మెట్లుసాగు"నని "మీరు వెళ్లుటకు నా కోచిబండిని తెప్పింతునా?" యని యడిగెను. అందుపై అచ్చటనున్న సేవకులు "అక్కఱలేదు. నేను నడిచి వచ్చిన తాళపుచేతిగుత్తి తీసికొనివచ్చుట కాలస్యమగునని నా యజమానుఁడు నన్ను కోచిబండిమీదనే పంపెను. అది వాకిట సిద్ధముగా నున్నది" అని చెప్పెను. అంత నా యజమానురాలును, సేవకుఁడును బండిలో నెక్కి వెడలిపోయిరి

యజమానురాలు వెడలిన కొంతసేపటికి యా దాసి షాహుకారు వద్దకు వచ్చి "అయ్యా బీదదానిని నన్ను మరవకుడు. మా దొరవారు మీ యొద్ద నెన్నో రాళ్ల కొన్నారు. మీ కింత లాభమైనప్పుడు నాకు కొంచెము యీనా మియ్యకూడదా? దొరసానిగారితో చెప్పి ఇంకా రాళ్ల కొనునట్లు చేసెదను" అని పెక్కుమాటలు చెప్పి ఎన్నడెవ్వరి కేమియు నియ్యని లుబ్ధాగ్రేసర చక్రవర్తియగు జగజీవనలాలుయొద్దనుండి యొక రూపాయి బహుమానము పడసెను. రూపాయి చేతిలో పడగానే అది "అయ్యా మాది శూద్రజన్మము. కల్లుగాని, సారాగాని త్రాగనిది యుండలేము. మా దొరగారికి, దొరసానిగారి కీ పేరన్న గిట్టదు. నెలదినములనుండి లేక చచ్చిపోవుచున్నాను. వారు వచ్చువరకు ఈ ప్రక్క యంగడిలోనికి పోయి మీరు దయచేసిన రూపాయితో పావలా సారా త్రాగివచ్చెదను. నిముసములో వచ్చెదను. అంతవరకు చిన్న దొరగారిని కొంచెము చూచుచుండుడి. నిద్రలో ఏడ్చెనేని కొంచెము జోకొట్టుడి" అని చెప్పి దాసి సారాయి అంగడికొరకు వెలుపలకు వెడలిపోయెను.

జగజీవనలాల్ షాహుకారు తన కా దినమున మంచిలాభము వచ్చెనని సంతసించుచు జమీందారుగారి రాక కెదురు చూచుచుండెను. పదిఘంటలాయెను. పదునొకండు ఘంటలాయెను, పండ్రెండు ఘంటల సమయమై 'ధమ్మ'ని పిరంగిమ్రోత వినఁబడెను. దాసిగాని, జమీందారుగాని, అతని భార్యగాని, సేవకుఁడుగాని తిరిగిరారైరి. షాహుకారుకు గొంత సంశయము పుట్టఁదొడఁగెను కాని కడుపున పుట్టిన బిడ్డను, ఇంత ధనమును విడిచి వారెల పోయెదరని యాతఁడు కొంతవరకు సమాధానము చేసికొనెను. ఇంతలో నొంటిగంటయ్యె. రెండు వేసిరి. అప్పటికైనను, ఎవ్వరు తిరిగిరాలేదు. పరుండి నిద్రబోవుచున్న పిల్లఁడైనను లేవలేదు. కొంత యేడ్వనైనను, యేడువలేదు. అయ్యో! పాపము పిల్లవాఁడు ఆహారములేక సొమ్మసిలెనేమో యని షాహుకారు ఆ పిల్లవానియొద్దకు పోయి వాని నెత్తుకొని చూడఁబోవ నేమి యాశ్చర్యము! వాడు పిల్లవాఁడుకాఁడు. అది పిల్లవానియంత యాకారముగల యొక జాతి బొమ్మ!! అందు కా షాహుకా రాశ్చర్యపడి తమ సేవకుల నందరిని పిలిచి దానిని చూపెను. తుదకు వారందరును అదియొక మోసమని తెలిసికొని "మోసమైన మనకేమి మనరాళ్ల వెలకంటె మించిన నగ లున్నవి. వారెక్కడకుఁ బోయిన మనకేమి" యని తలచి నగలకు మదింపు వేయసాగిరి. ఒక్కొకనగ తీసి చూచిన కొలఁదిని అవి గిల్టునగలేగాని నిజమైనవికాదని స్థిరపడెను. ఆ నగలన్నియు నూరు రూపాయలకంటె నెక్కుడు వెలచేయవు. ఇదంతయుఁజూచి జగజీవనలాలు గుండె కొట్టుకొని యేడువసాగెను. పోలీసువారి కీ సమాచారమును తెలిపిరి. రహస్యపు పోలీసువారు కొందఱును జగజీవనలాలు సేవకులు కొందఱును మారువేషములతో నర్సాపురమువెళ్లి విచారించి నర్సాపురపు జమీందా రీ సృష్టియం దెచ్చటను లేడని నిశ్చయించి తిరిగి వచ్చిరి.

ఎంతమంది జమీందారులనో మోసపుచ్చిన తనను ఈ బూటకపు జమీందారు మోసపుచ్చెకదాయని చింతించుట తక్క జగజీవనలాలుకు మరి యే యుపాయమును లేకపోయెను.

పొట్టచీల్చి బిడ్డను తీయుట

మ-రా-రా-శ్రీ ఆచంట లక్ష్మీపతి, బి. ఏ. ఎం. బి. సి. ఎం. గారిచే వ్రాయఁబడినది


[1910 సాధారణ సంవత్సరాదిసంచికనుండి]

పై శీర్షికను చదువునప్పుడు అందుండు చీల్చు అను పదమును చూచినతోడనే మీకు ఒక విధమయిన భయమును, సంశయమును కలుగవచ్చును.


ఏలయన పొట్టచీల్చిన తరువాత తల్లి బ్రతుకునా! ఏమి ఈ సాహసవుపని అని భయమును, పొట్టలోపల జీవించియుండెనో లేదో, భూమి మీద పడిన తర్వాత నవేక గండములు గడచి జీవించునో లేదో యను సంశయాస్పదమయిన కూనకొరకై తల్లి పొట్టను చీల్చుట తగునా? అని సంశయమును, కలుగవచ్చును.

ఈ క్రింద వ్రాయఁబోవు వ్యాసమును చదువువారికి అట్టి భయమును, సంశయమును తీఱునని తలంచుచున్నాను. తగిన శస్త్రవైద్యుని తులతో పొట్టచీల్చుట యనగా గజ్జి కురుపును చిదుపుటకంటె సులభము. ఏలయనగా మనము గజ్జి కురుపును చిదిపినప్పుడు కొంచెమయిన నొప్పియుండకపోదు. శస్త్రవైద్యులు పొట్ట చీల్చునప్పుడు లేశమును నొప్పియుండదు.

పాశ్చాత్య వైద్యశాలలయందేమి, ఇప్పుడు మన చెన్నపట్టణమునందేమి, లెక్క లేకుండ నిట్టి శస్త్రక్రియలు (ఆపరేషనులు) ప్రతివారమును జరుపఁబడి అనేకుల తల్లులును, బిడ్డలును పునర్జన్మము పొందింపఁబడుచుండుటచే పొట్టజీల్చుట యన్నంతమాత్రమున భయపడు మా చదువరులకు ఈ వైద్య వృత్తాంతమును కొంతవరకు తెలుపవలసియున్నది. పల్లెలవక పట్టణములనక ప్రతియూరియందును శిశువులు ఎందరెందరో



1.వ పటము



2 వ పటము

పుట్టుచున్నారు. వేయింటికి 970 మంది తల్లులు వైద్య సహాయము లేకయె పురుడు పోసికొందురు. కాని ఈ క్రింద వివరింపబోవు సృష్టి వైపరీత్యములచే కొందఱును, తెచ్చిపెట్టుకొన్న సుఖవ్యాధులు మొదలగు వాని కారణములచే కొందఱును తమంతట తాము సుఖప్రసవము కాజాల కున్నారు.

సృష్టి వైపరీత్యములు ఎట్లు కలుగునని తెలిసికొనవలెననిన జననావయవములయొక్క శాస్త్రజ్ఞానము కొంతవఱకు కావలసియున్నది.

పై (1వ) పటములో చూపబోవు ప్రకారము స్త్రీయొక్క జననావయములు నిర్మింపబడియున్నవి. అందు అండకోశము లనునవి కోడిగుడ్ల ఆకారముగనుండు రెండు కాయలవంటి అవయవములు. ఒక్కొక్కటి బాదం కాయంత ఉండును. ఇవి స్త్రీయొక్క పొట్టలో బొడ్డున కిరువైపులను వెన్నెముకవైపు గోడ నంటియుండును. ఇందు స్త్రీబీజము లుద్భవించి పెరుగుచుండును. స్త్రీబీజములు ఒక్కొక్క అండాశయములో సాధారణముగా ప్రతినెలకు ఒక్కొక్కటి పక్వమగును. అట్లు పక్వమయిన స్త్రీబీజము అండాశయమును పగల్చుకొని బైటపడును. ఇట్లు బయటపడినప్పుడు దీని ప్రమాణము అంగుళములో 250 వ వంతు ఉండి గుండ్రముగా నుండును.

తక్షణమే ఈ స్త్రీబీజము అండనాళమని చెప్పబడు గొట్టములో ప్రవేశించును. ఎట్లన ఈ గొట్టముయొక్క కొనయందు పాము నాలుకలవలెనుండు చిన్న చిన్న అంచులు వ్రేలాడుచు ఎల్లప్పుడు ముందుకు వెనుకకు కొట్టుకొను చుండును. ఇట్లు కొట్టుకొనుచుండు అంచులయొక్క కదలికవలన ఆ చుట్టుప్రక్కలనుండు ప్రదేశములో ఒక విధమయిన నుడిగుండ మేర్పడును. అండాశయమును పగల్చుకొని బయలుపడిన స్త్రీ బీజము ఈ నుడిలోబడి అండనాళముగుండ పోవుచుండును. ఇట్లు పోయి అది గర్భకోశమునందు జేరును. ఈ సమయమునందు స్త్రీయొక్క గర్భ సంబంధమయిన అవయవములయందు నెత్తురు అధికమయి కొన్ని రక్తనాళములు పగిలి ఋతుస్రావ మేర్పడును. ఎడమప్రక్కనుండు అండకోశములో క్రమక్రమముగా పెరుగుచున్న నాలుగు స్త్రీ బీజములను చూడుడు. ఈ స్త్రీ బీజములు తమంతట తాము పిండములు కానేరవు. స్త్రీ పురుష బీజముల సంయోగము పిండోత్పత్తికి ఆధారమయియున్నది. పటములో పురుషుని యొక్క రేతస్సులోనుండు పురుష బీజములు స్త్రీయొక్క జననావయవములగుండ ఈదుకొనుచు పోవుచున్నవి చూడుడు. ఈ పురుషబీజములు స్త్రీబీజములకంటె మిక్కిలి చిన్నవి. అతి చురుకయినవి. వీనియందు రెండు ముఖ్యభాగములు కలవు

1. కొంచెము లావుగనుండు మొదటి భాగము తల.
2. అతిసూక్ష్మమయిన పొడుగాటి వెనుకభాగము తోక.


ఈ తోక నిరంతరము మిక్కిలి వేగముతో నాడుచుండును. దీని సహాయముచే నీ పురుష బీజములు అతి చురుకుగ నీదుకొని పోవుచుండును. ఈ పురుష బీజములనే క్రిందితరగతి జీవులను గూర్చి వ్రాయునపుడు జీవశాస్త్రమునందు సూక్ష్మ బీజములని వ్రాసియుంటిమి. స్త్రీ బీజములను స్థూలబీజము లందురు.

(విజ్ఞానచంద్రికా గ్రంథమాల, 3వ గ్రంథము జీవశాస్త్రము 2వ కూర్పు 128 వ పుట చూడుడు.)

ఇట్లీదుకొనిపోవు పురుష బీజములు స్త్రీ బీజముల కొరకై వెదకికొనుచు గర్భకోశముగుండా పోయి పోయి తుదకు ఏదో యొకటి, ఋతుస్రావమైన కాలమున అండకోశమునుండి బయలుదేరి అండనాళముగుండ వచ్చుచుండెడు స్త్రీ బీజమును చేరి దానియందు ప్రవేశించి దానితో నైక్యమగును. ఇట్లైక్యము చెందలేకపోయిన పురుషబీజము లన్నియు నాశము జెందును. 1 వ పటమును చూడుము. ఇట్లు ఐక్యమగుటచే నేర్పడిన సంయుక్త బీజమే పిండమగును. ఇట్లు స్త్రీ పురుష బీజము లైక్యమగుటయే పిండోత్పత్తి యనబడును. ఈ తరుణమున నీ పిండము ఏకకణము. ఇదియే చీలి చీలి అనేక కణములయి ఒక్కొక్క కణమునుండి ఒక్కొక్క భాగము పుట్టి మానవ శరీరమంతయు నిర్మింపబడుచున్నది.

ప్రతి అండకోశమునుండి నెలకొక స్త్రీ బీజము పుట్టునని చూచియుంటిరి గదా. ఇందు ఏ స్త్రీ బీజమునందైనను పిండోత్పత్తి అయినచో రెండవ స్త్రీబీజము పెంపుమాని నశించిపోవును. ఒకానొకప్పుడు ఇరువైపులనుండు రెండు అండకోశములనుండి వచ్చు రెండు స్త్రీ బీజములును ఏక కాలమున రెండు పురుష బీజములతో నైక్యమైన ఎడల రెండు పిండములుత్పత్తియగును. ఈ రెండును వృద్ధిపొందినచో ఇద్దరు కవల పిల్లలు పుట్టుదురు. 2 వ పటమును చూడుడు.

ఇదిగాక పిండోత్పత్తి కాకపూర్వము అరుదుగా స్త్రీ బీజము చీలి కణవిభాగము నొందినట్లయిన అందు ఒక్కొక్క కణము ఒక్కొక్క పురుష బీజముతో నైక్యమయి అనేక పిండములు, ఉత్పత్తి అగుటయు కలదు.



3.వ పటము

ఇ శ్లేర్స్ డి యొకానొకచో ఆరుగురు పిల్లలు ఒక్కసారిగా పుట్టిరి. అట్టి విచిత్రమయిన కానుపునకు పుట్టిన శిశువుల పటము లిందు పొందుపరచబడి నవి. 3 వ పటము చూడుము.

మనదేశమునందు సరియయిన లెక్కలు లేకపోవుటచేత ఇట్టి జనదము లెన్నియో జరుగుచున్నను మనకు తెలియకున్నవి. కాని ఉన్నత దశయందున్న దేశముల వారందరు వీని లెక్కలు వేసియున్నారు. ఇంగ్లండు దేశములో 2,85,219 జననములలో 3,718 కవలపిల్లలు పుట్టిరి. అనగా 76½ జననములకు ఒక్కొక్క కవల పిల్లల జత పుట్టుచుండును.

ముగ్గురు పిల్లలు ఒక్కటిగా పుట్టుచుండుట ఇంగ్లండు దేశములో "చర్చిలు" అను నాయన 430 టిని లెక్కవేసియున్నాడు. ఆయన లెక్క ప్రకారము 6,000 జననములలో ఒక్కటి చొప్పున ముగ్గురు పిల్లల కానుపులు తేలెను

నలుగురుపిల్ల లొకసారిగాపుట్టు ప్రసవములు 3, 71, 126 కాన్పులకు ఒక్కటి కనపడుచున్నది

అయిదుగురు పిల్లలు గలవి కూడ నున్నవి గాని అంతగా లెక్కకు రాలేదు.

ఒకసారిగా ఆరుగురు పిల్లలు పుట్టిన ప్రసవములనుగూర్చి ఇద్దరు వ్రాసియున్నారు ఆ 1888 సం లో వెస్సాలి (Vassali) అను నాతడు ఒక జననమునుగూర్చి వ్రాసియున్నాడు. అందు నలుగురు మగ పిల్లలును ఇద్దరు ఆడపిల్లలును ఏక ప్రసవమున జన్మించిరి. ఆరుగురు పిల్లలు పుట్టిన మరియొక ప్రసవమునుగూర్చి ఆ 1903 సం. రం. మేయినెల 27 తేదీని కెర్, కుక్‌మెన్ (Kerr and Cockman) అను వారలు ఆఫ్రికాలో అక్రా (Accra) అను గ్రామమునందు చూచినట్టుగా వర్ణించియున్నారు. ఆ పుట్టిన ఆరుగురిలో అయిదుగురు మగపిల్లలు, ఒకటె ఆడుది. అందరుపిల్లలును పుట్టినప్పుడు బ్రతికియుండిరి


ఈమెకే మొదటి కానుపున నల్గురు పిల్లలును, రెండవ కానుపున ముగ్గురు పిల్లలును, మూడవ కానుపున ముగ్గురు పిల్లలును, నాల్గవ కానుపున ఆరుగురు పిల్లలును పుట్టినట్టు వ్రాసియున్నారు. ఈ నాల్గవ కానుపునందు పుట్టిన పిల్లలయొక్క ఫొటోగ్రాపు పటములు 3 వ పటములో చూపబడినవి.

పయిన జెప్పిన ప్రకారము ఏక ప్రసవమున ఏర్పడు పెక్కు పిల్లలు వేరువేరుగా పుట్టిన ఎడల తల్లికి అపాయము లేకుండ సుఖ ప్రసవము కావచ్చును. కాని ఒకానొకప్పుడు ఈ శిశువులన్నియు ఒండొంటితో నైక్యమయి 4, 5 పటములలో చూపిన ప్రకారము వికార రూపము లేర్పడ వచ్చును.

ఇదిగాక సామాన్యముగ కన్పట్టు సృష్టి వైచిత్ర్యములలో ముఖ్యమయినది మరియొకటి కలదు.



4 వ పటము



5-వ పటము

స్త్రీబీజము పక్వమై అండకోశమును విడిచిన తరువాత ఎప్పుడయినను పురుష బీజముతో నైక్యమయి పిండముగా నేర్పడవచ్చును. ఇది క్రమముగా గర్భకోశమునందు జేరినచో నచ్చట శిశువునకు తగిన పోషణగల్గి వృద్ధినొందును. కాని అరుదుగా నీ స్త్రీబీజము అండనాళములో ప్రవేశింపకపూర్వముగాని అండనాళముగుండా పోవునప్పుడుగాని పురుష బీజముతో జేరి పిండోత్పత్తి నొందిన యెడల నాపిండ మక్కడనే పెరిగి గర్భకోశమును చేరకయే దారిలో చిక్కుకొనవచ్చును.

అండనాళములో ప్రవేశింపక పూర్వము స్త్రీబీజము పిండోత్పత్తి నొంది యచ్చటనే నిలిచిపోయినచో నా పిండము గర్భకోశమునకు వెలుపలనే పెరుగును. అట్టి పిండము చక్కగ వృద్ధిపొందినను అది వెలుపలకువచ్చు మార్గములేక పొట్టలోనే పెరిగి తల్లిప్రాణమును తీయును.

లేదా అండనాళములో నెక్కడయినను పిండము చిక్కుకొనునెడల నిదే ప్రకారము వృద్ధి అయిన పిండమునకు వెలుపలకు వచ్చుటకు మార్గము లేకపోవును. 1 వ పటము చూడుము.

ఇదిగాక శిశువు క్రమముగా పెరిగినను తల్లియొక్క గర్భకోశమునందుగాని, గర్భమునుండి వెలుపలికివచ్చు మార్గమునందుగాని, ఏవయినను ఆటంకములున్నచో శిశువు వెలువడుట కష్టతరము.

ఇట్టివి జాతిభేదముగల స్త్రీ పురుషులకు కలుగు సంకరపు దాంపత్యములలో చాల యుదాహరణలు కనపడుచున్నవి.

ఎట్లన ఆజానుబాహుడగు ఐరోపియనునకును మిక్కిలి పొట్టిదగు ఒక నీగ్రో స్త్రీకిని కలుగు దాంపత్యమున జన్మించు శిశువు తండ్రియొక్క బీజబలముచేత పెద్దదిగా నుండవచ్చును. అట్టి పెద్ద శిశువు తన తల్లియొక్క చిన్న గర్భకోశమునుండి చిన్న మార్గముల ద్వారా జన్మించుట దుర్లభము.

ఇట్టి స్త్రీ నొకతెను నే నుండుపేటలో చిరకాలమునుండి చూచుచున్నాను. ఈమె ప్రతి ప్రసవమునకును వైద్యశాలకుబోయి కడుపు కోయించుకొని బిడ్డను తీయించుకొని సుఖముగ వచ్చుచుండును. ఈమెయొక్క ప్రసవములను మూడింటిని నే నెరుగుదును. పిల్లలును సురక్షితముగానున్నారు. తల్లియు ఇంకను కనుచు పెంచుచున్నది.

ఇట్టివియే అనేకములు ప్రతి సంవత్సరమునను ఇచ్చటి వైద్యశాలలో చూచుచుందుము.

ప్రసవము కష్టముగా నుండునను అనుమానముగల స్త్రీలు ముందుగనే వైద్యశాలలకుబోయి పరీక్షించుకొందురు. కడపటి ఋతుస్రావమయిన తేది సరిగా చెప్పిన ఎడల వైద్యుడు లెక్కవేసి నీకు ఫలానానెల ఫలానాతేదిని ఇన్ని గంటలకు ప్రసవ సమయమని చెప్పును అనగా కడాపటి ఋతుస్రావము కనుపించినతేది మొదలు సాధారణముగా 280 దినములు లెక్కించిన ఆనాడు ప్రసవ దిన మగును. ఎట్లన జనవరి 1 తేదిని ఋతుస్రావమయిన యెడల అక్టోబరునెల 7 వ తేది ప్రసవ దినమగును.

ఆ తేదినాటికి కొద్దిరోజులకు పూర్వమే అట్టి స్త్రీ వైద్యశాలకు పోయియుండును. వైద్యుడు పరీక్షించి శిశువు పరిపూర్ణ పక్వమైనదో లేదో జననమొందుటకు తగిన స్థితిలో యున్నదో లేదో తెలిసికొనగలడు ఇట్లు తెలిసికొని ఫలానాతేది ఇన్ని గంటలకు ఆమె బిడ్డను జనన మొందింపవలయునని వైద్యుడు ఏర్పాటు చేసికొనును.

ఇది తన ఇష్టప్రకారము పగటిపూట నిర్ణయించుకొనును. ఏలయన ప్రసవ సంబంధమయిన నొప్పులు వచ్చువరకు కాచుకొని యుండవలసి వచ్చినచో ఒకానొకప్పుడు అది రాత్రులయందు తటస్థించును. దీపపు వెలుగున శస్త్రవైద్యము చేయుట కొంచెము కష్టముగా నుండును. కావున శస్త్రవైద్యుడు కొంచె మించుమించుగా మామూలని యిష్టము వచ్చిన దినమున శస్త్రము (ఆపరేషన్) చేయుటకు ఏర్పాటు చేసికొనును.

ఆరోజున ఆ స్త్రీని ఉదయముననే స్నానము చేయించి ఆపరేషన్ బల్లమీద వెల్లకిలగా పరుండబెట్టుదురు. పిమ్మట శస్త్రవైద్యుడు స్త్రీయొక్క బొడ్డున కొకవైపున కడుపు పొడుగున 8 అంగుళముల కోతను పెట్టి గర్భకోశమును పయికితీసి దానిని అరంగుళముల కోతచే చీల్చును. వెంటనే అదివరకు నిద్రించుచున్న గర్భకోశమునుండి కావు కావుమనుచు బిడ్డ పయికి తియ్యకొనిపోబడును ఈ సంయమును చూచినవా రెట్టివా రయినను ఇట్టి సృష్టి వైచిత్ర్యమునుజూచి ఆశ్చర్యపడకమానరు.

అంతట శస్త్రవైద్యుడు గర్భకోశమునందు శేషించియుండు మావి మొదలగు పదార్థములను తీసివేసి చక్కగ తుడిచి గర్భకోశమును, పిమ్మట పొట్టను అవలీలగ కుట్టివేయును.

ఇట్లు ప్రసవమునొందిన తల్లియు జన్మించిన శిశువును లేశమయినను సంకటమునొందక సురక్షితముగా నుందురు. నేను చూచినంతవరకును విన్నంతవరకును శస్త్రవైద్యుడు తరుణమందు ఈ ఆపరేషను చేసినచో అపాయము ఎంతమాత్రమును మాతాశిశువులకు కలుగనేరదని దృఢపర్చగలను.

పరికించిచూడుడు. ఇతర దేశములందు అనేకులు స్త్రీలును పురుషులును ఇట్టి వైద్యమును గ్రహించి లెక్కలేని ప్రజల ప్రాణములను కాపాడుచున్నారు.

మనదేశములోనో, ఇంతటి ముఖ్యమైన వైద్యశాస్త్రమును ఎరుకలపాసి చేతచిచ్చి అనేక ప్రాణముల కోలుపోవుచున్నాము. మన ఘోషా పద్ధతుల ననుసరించి మనదేశమునందలి తల్లులకు నా వైద్యులు ఎంత యుగత్యమో వేరుగ వ్రాయనక్కరలేదు.

తల్లుల దుర్బలత్వమున్నూ అతిబాల్య వివాహాది దురాచారములచే గరతరములను హెచ్చుచున్నది. చిన్న చిన్న తల్లులు పెద్ద పెద్ద బిడ్డలను కనవలసి వచ్చుచున్నది. ప్రథమ ప్రసవమున మరణము అధికముగానుండుటయే దీనికి నిదర్శనము. కావున మంత్రసానితనము చేయుట యనునది ఒక లోపముగా నెంచక, నిపుణముగా నెంచి దేశహితము గోరువారు తమ ఆడుబిడ్డలకు చక్కగ విద్య గరిపించి గొప్ప గొప్ప శస్త్రవైద్యులుగా జేసి అనేక ప్రాణములను కాపాడుట విధియైయున్నది.

మొదటి నాలుగు పటములను పెర్లెటుగారి ప్రసవ శాస్త్రీయమునుబట్టి వ్రాయబడినవి. 5 వ పటము చెన్నపట్టణ వైద్యకళాశాలకు సంబంధించిన ప్రదర్శనశాలలో ద్రావకములో నిలువయుంచబడినయొక పిల్లయొక్క ప్రతిమ. అట్టివి అనేకములు ఈ కళాశాలలో యున్నవి. కళాశాలాధిపతిగారి యనుమతి పొంది ఎల్లవారును వీనిని చూడవచ్చును 5 వ పటములోని పిల్ల చెన్నపట్టణములో పుట్టినది. జననమొందిన కొద్ది దినములలోనే మృతినొందెను పటము మా మిత్రులగు రామ పుదువాల్ బి ఏ యల్ యమ్. యస్ గారిచే వ్రాయబడినది.


మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నశర్మగారు


భారతమార్తాండ పండిత గట్టులాల్‌గారు


పూండ్ల రామకృష్ణయ్యగారు


మండపాక పార్వతీశ్వర శాస్త్రిలవారు


పులుగుర్త లక్ష్మీనరసమాంబగారు


మహామహోపాధ్యాయ గంగాధరశాస్త్రిగారు

మహామహోపాధ్య కొక్కొండ వేంకటరత్నశర్మగారు :—వీరు గొప్ప ఆంధ్ర పండితులు. ఉభయభాషా కోవిదులు. చెన్నపురి రాజధాని కళాశాలలోను, రాజమహేంద్రవరము కళాశాలలోను ప్రథమాంధ్రోపాధ్యాయులుగా నుండి ప్రస్తుత ముపకారవేతనము బొందుచున్నారు. బిల్వేశ్వరీయాది బహు గ్రంథకర్తలు. ఆంధ్రులలో మహామహోపాధ్యాయ బిరుదు వందినవారిలో వీరు ప్రథములు ద్వైతమతావలంబులుగ నుండి యద్వైతమును స్వీకరించినవారు.

భారత మార్తాండ పండిత గట్టులాల్ :—ఘూర్జరదేశమున కృష్ణమతమును స్థాపించిన వల్లభాచార్యులు వెనాటి తెనుగు బ్రాహ్మణుడు. ఆయనతోబాటు గుజరాతి దేశమునకుబోయి యచ్చటనే నిలచిపోయిన యాంధ్ర బ్రాహ్మణ కుటుంబమునకుఁ జేరిన వాడితడు. స్ఫోటకముచే జిన్ననాడే యంధుడయినను సంస్కృతమున నఖండ పాండిత్యమును గడించి సకల శాస్త్ర పండితుడని పేరుపొంది, పెక్కు రాజ సన్మానములను, భారత మార్తాండయను బిరుదును బడసెను. ఇతడు ఘటికాశత గ్రంథ నిర్మాణమునకును, శతావధానమునకును, ఆశుకవిత్వమునకును ప్రఖ్యాతుడు. ఇతడు గతించి యానేడు లయిన.

పూండ్ల రామకృష్ణయ్యగారు :—వీరు నెల్లూరువాసులై, ఆంధ్ర భాషాభిమానము గలిగి, "అముద్రిత గ్రంథ చింతామణి" యను నొక మాస పత్రికను స్థాపించి, యింతవరకముద్రితములై యుండిన యాంధ్రగ్రంథములను ముద్రించియు ననేకాంధ్రగ్రంథములపై విమర్శలం బ్రకటించియు నాంధ్ర భాషా సేవం జేసి కీర్తిశేషులైరి.

మండపాక పార్వతీశ్వరశాస్త్రులవారు :—వీరు బొబ్బిలి యాస్థాన కవీశ్వరులుగ నుండి, బహు గౌరవనీయులై కీర్తిశేషులైన కవిశిఖామణి. ఈయన రమారమి 80 గ్రంథములు రచించిన సుకవి. చతుర్విధ కవిత్వమును మృదు మధుర నిరర్గళధారతో జెప్ప గలిగిన సామర్థ్యము వీరియం దుండినది. 150, 200 చరణములుగల యుత్పలమాలికలను జెప్పుటయందు వీరిని మించినవారు మరియొక్కరు లేరు. వీరు వినయ సౌశీల్యాది గుణసంపత్తిని గలిగియుండిరి. 1897 వ సంవత్సరమున వీరు పరలోకప్రాప్తిని గాంచిరి.

పులుగుర్త లక్ష్మీనరసమాంబ.—ఈమె మహిళా కళాబోధిని మొదలగు నాంధ్ర కావ్యములను రచియించి, సావిత్రియను చక్కని మాసపత్రికను రెండు సంవత్సరముల వరకును బ్రకటించిన యాంధ్ర విదుషీమణి. ఈమె నివాసస్థలము కాకినాడ. భర్తపేరు పులుగుర్త వేంకటరత్నంపంతులుగారు. ఈ వనితామణి విద్యావతియగుటకు వీరే కారకులగుటచే వేంకటరత్నముగారు శ్లాఘాపాత్రులు.

మహామహోపాధ్యాయ గంగాధరశాస్త్రిగారు:—ప్రస్తుతము కాశీ క్షేత్రములో మిక్కిలి ప్రఖ్యాతిగాంచిన యాంధ్రులు. వేషమును, ఆచారమునుబట్టి వీరు మహారాష్ట్రులుగఁ గానవచ్చినను, వీరి పూర్వులు గోదావరిజిల్లాకుఁ జేరినవారగుటవలన నాంధ్రులనుటకు సందేహము లేదు. వీరు పెంపెక్కిన కాశీ సంస్కృత పాఠశాలలో సాహిత్య వేదాంతాది శాస్త్రములకు మహోపాధ్యాయులుగ నున్నారు. వీరి విద్యకును, సౌజన్య సంపదకును దొరతనమువారు మెచ్చి, 1887 వ సంవత్సరము మహా మహోపాధ్యాయ బిరుదును 1903 వ సంవత్సరము సి. ఐ. ఇ. బిరుదు నిచ్చిరి.

[ఈ ఛాయా చిత్రాలు 1910 సాధారణ సంవత్సరాది సంచికలో ప్రకటించబడినవి సం.]

ఔరంగజేబు
తన గురువునకు వ్రాసిన యుత్తరము

మ-రా-రా-శ్రీ కే. వి. లక్ష్మణరావు ఎం. ఎ. గారిచే వ్రాయఁబడినది.

[1910 సాధారణ సంవత్సరాది సంచికనుండి]

ఔరంగజేబు నెడల నెన్ని దుర్గుణములున్నను అతఁడు గొప్ప విద్వాంసుఁడని చెప్పక తప్పదు. అతనికి భాషా పాండిత్యమును, లౌకిక వ్యవహార జ్ఞానమును, దూరదృష్టియుఁ గలవు. అతని యక్షరములు ముత్తియముల వలె ముద్దులు మూటఁగట్టుచుండెను. తనయొద్దకుఁ బంపబడిన ముఖ్యమైన యర్జీల కన్నిటికిని, అతఁడు స్వహస్తముతో బ్రత్యుత్తరములు వ్రాయుచుండెను. అతనికి చిన్ననాఁడు చదువు చెప్పిన ముల్లాసాలె అనునతఁ డొకప్పుడు తనకు గొప్ప యుద్యోగ మీయుమని యర్జీ పంపఁగా, అందుకు బాదుషహా ఈ క్రింది విధమున బ్రత్యుత్తర మంపెను

"మీరు నాకు అనావశ్యకమైనట్టి అరబ్బీభాష నేర్పుటయందుఁ బెక్కు సంవత్సరములు నిరర్థకముగ గడిపి కోమలమైన నా బుద్ధిని, తీక్ష్ణమైనట్టి నా స్మరణశక్తిని వ్యర్థపుచ్చితిరి. జీవితమునం దెప్పుడును ఉపయోగపడని భాష రాజపుత్రులకు నేర్పుటకు పది పన్నెండు వత్సరములు వెచ్చించుటయు, ఆ భాషయందు నన్ను వైయాకరణిగను, ధర్మశాస్త్రజ్ఞునిగను చేయ యత్నించుటయు నెంత హాస్యాస్పదములు. ఉపయోగమైన విద్యలను, జ్ఞానమును బాలకులకు వారి వారి బుద్ధి ననుసరించి చిన్ననాఁడు నేర్పుటయందు కాలము గడుపుటకు మారుగా మా గురువులవారగు మీరు మా బాల్యమును వ్యర్థపుచ్చిరి గదా? అయ్యో! భూగోళజ్ఞానమా ఏమియును లేదు. పోర్చుగలు, హాలండు, ఇంగ్లండు మొదలగు దేశములు కొన్ని కలవనియు, అవి ఆ యా స్థలములందు కలవనియు, నాకు నేర్పితిరా? ఆ దేశములు ద్వీపములా, ద్వీపకల్పములా, సమభూమియందున్నవా, లేక ఎత్తు స్థలములందున్నవా యన్న సంగతులు నాకు తెలియవలదా? చీనా, పారసీకము, పెగు, తార్తారి మొదలైన దేశముల రాజులు హిందూదేశపు బాదుషహా యొక్క పేరు విని గజగజ వణకెదరని నా ఎదుట మీరు చేసిన ముఖస్తుతి వలననే దేశ దేశ చరిత్రములన్నియు నాకు దెలిసిన వనుకొంటిరా? ఈ జగత్తుమీదనున్న వేరు వేరు రాజ్యము లెవ్వి? అందలి ఆచార విచారములు, రాజవ్యవహారములు, మతములు నెట్టివి? ఆ యా రాజ్యములను గల సంపత్తులును, విపత్తులును, ఆ యా దేశము సంపద్విపత్తులలో, ఆ దేశస్థుల యొక్క ఏ యే గుణావగుణములవలన ఎట్టి యెట్టి మార్పులు గలిగినదియు, ఎట్టి మహత్కారణములచే గొప్ప రాజ్యములు తలక్రిందగునదియు అనుమహద్విషయములు చరిత్రాధ్యయనము లేకయే మా కెట్టులు తెలియగలవు? ఈ విషయములు మాకు నేర్పితిరా? రాజపుత్రులు పైని వర్ణింపబడినట్టి యత్యంతావశ్యకములగు వివిధ విషయములను నేర్చుకొని జ్ఞానసంపన్నులై తమ బుద్ధిని వికసింప జేయవలయును. కావున రాజపుత్రుల యొక్క జ్ఞానార్జనకాలమగు బాల్యదశయందలి యొక్కొక్క క్షణము మిక్కిలి విలువగలదియని యెఱింగి నా బాల్యదశను మీరు చక్కగ వినియోగపఱచితిరా? మీరు నాకు లేనిపోనట్టియు, బుద్ధిని భ్రమింపఁజేయునట్టియు లౌకిక వ్యవహారమునకు నిరుపయోగకరమైనట్టియు పర భాషాజ్ఞానము గఱపుటయందే కృతకృత్యులమైతిమని తలంపరేదా? మొదట పరకీయ భాష నొకదానిని నేర్పి దాని మూలముగా శాస్త్రములు, ధర్మ వివేచనము, న్యాయనీతి మొదలైన యావశ్యకములైన విద్యల నేర్పుట సులభమని తలంచితిరా? ఈ యావశ్యకములగు విద్యలన్నియు మీరు నాకు నా మాతృభాషలోనే నేర్పియుండకూడదా? "నేను ఔరంగజేబునకు తత్త్వజ్ఞానశాస్త్రమును నేర్పెదను" అని మీరు నా తండ్రియగు శాహజహాను బాదుషహాగారితో నొకప్పుడనియుంటిరి. మీ రనేక సంవత్సరములకు బ్రహ్మ, ఆకాశము, ఘటపటములు మొదలైన నీరస శబ్దములచే నేదోయొక విషయము నాకు బోధింప యత్నించినట్టు నాకు జ్ఞాపకమున్నది. ఆ విషయమును గ్రహింపవలయునని నేను పెక్కు పర్యాయములు యత్నించితిని. కాని యందువలన నా జ్ఞానభాండారమునకును, రాజ్యకర్తృత్వమునకును, ఏమిలాభము కలిగినది? మీరు తేప తేప యుచ్చరించుచున్నందున నీరసములును, పలుకుటకు కఠినములును అగు ఘటపటాది పదములు కొన్ని నాకు జ్ఞాపకమున్నవి. కాని వానితో సంబంధించిన, విషయచర్చ మాత్రము నేను ఎప్పటిదప్పుడు మరచిపోవుచుంటినని మీరెఱుఁగరా? నేడు ఆ విషయ చర్చ జ్ఞాపకమున్నను దానివలన నాకు ప్రయోజన మేమి? ఇట్లు మీరు కోమలమైనటువంటి నా బుద్ధిని, మనుపదనమును వ్యర్థము చేసితిరిగాదే? నిజముగా నిరుపయోగములైనను మీరు ఆవశ్యకములని తలచిన ఈ విషయములు మీరు నాకు నేర్పినందున మీకు మాత్ర మొక లాభము కలిగినది. మూఢులును, అజ్ఞానులునగు మావంటివారికి మీరు సర్వజ్ఞులనియు, సర్వ శాస్త్రపారంగతులనియు, అత్యంత పూజ్యగురువర్యులనియు, నిరర్థక గౌరవ భావమును కొంతకాలము మాకుఁ బుట్టింపఁగలిగితిరి. అందువలన పెక్కుదినముల వఱకు మీ మాటను మేము మన్నించుట తటస్థించెను. రాజులను వ్యర్థముగా స్తుతించుట, సత్యమును తలక్రిందుచేయుట, వక్క వినయములు నటించుట యను గుణములు మాత్రము మీయందుఁ జక్కగ వసించుచున్నవి. మిమ్ముల నేను నా రాజసభయందు, ఒక సరదారునిగ నియమింపవలయునని మీరు కోరితిరిగదా. మీయొక్క ఏ గుణమునుఁజూచి నేను మీ కా పదవి నొసగవలయును? మీరు నాకు రాజకీయ, సైనిక, వ్యావహారిక విద్యలలో నే విద్య నేర్పితిరని మిమ్ముల నేను గౌరవింతును? నన్ను నావశ్యకములైన విద్యలలో బారంగతునిఁజేసి యుండిన యెడల సికందరు (అలగ్జాండరు) బాదుషహాకు పరమపూజ్య గురువర్యుఁడగు మహా విద్వాంసుఁడైన అరిస్టాటల్ ఎడల గల పూజ్యభావమునే చూపియుందును. అట్టి యుపయోగకరములగు శిక్షగాని, లాభకరములగు విద్యలనుగాని నేను మీవలనఁ బడయలేదు కావున మీ విషయమై గౌరవముగాని, పూజ్యభావముగాని నాకు లేదు. మీరు వచ్చిన త్రోవనే వెళ్లుడు. మీ పల్లెటూరిలోనే దేవునిస్మరణఁ జేసికొనుచు కాలము గడుపుడు. మీరు నా రాజసభలో బ్రవేశింపఁగూడదనియు, మీరెవరోయిచ్చటి వారెవరికిని తెలియఁగూడదనియు నా యభిప్రాయము."



గరికపాటి సుబ్బారాయుడుగారు



వీరేశలింగం దంపతులు



శంకరా రాధ్యులుగారు

గరికపాటి సుబ్బారాయుడుగారు బి. ఎ. —రాజమహేంద్రవరపు కళాశాలలో జదివి బి. ఎ. పట్టపరీక్షలో గడతేరినవారిలో గరికపాటి సుబ్బారాయుడుగారు మొదటివారు. వీరు దొరతనము వారి విద్యా వ్యాసంగ శాఖలో ప్రవేశించి, క్రమ క్రమాభివృద్ధినిగాంచి ఇపు డాంధ్రులెవ్వడు నింతవరకుబొందని ఇన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్స్ ఉద్యోగము నందున్నారు. వీరు కృష్ణా, గుంటూరు, నెల్లూరు మండలములలోని పాఠశాలలను పరీక్షించు చుందురు. వీరిక్రింద చాలమంది అసిస్టెంట్లు, మరియు సబ్ ఇన్‌స్పెక్టర్లు గలరు.

రావు బహద్దరు కందుకూరి వీరేశలింగంపంతులుగారు —సత్యాన్వేషణమే పరమోద్దేశముగాగల ఈ మహనీయుడు సంఘ మత సంస్కరణములకును, ఆత్మ త్యాగమునకును ఆంధ్రదేశములోనివారికి మార్గదర్శియనుటకు సందేహములేదు. వీరికి గద్యతిక్కన యను బిరుదు గలదు. వీ రాంధ్రభాషకు జేసిన మహోపకారమెట్టిదనిన వీర గ్రంథములే వేనోళ్ల శ్లాఘించుచున్నవి. వీరు వ్రాసిన ప్రహసనములు, నాటకములతో ఆంధ్రదేశీయులను నీతి మార్గ ప్రవిష్టులనుగా జేసి దేశమునకు మహోపకారమును జేసినారు. గద్య పద్యాత్మకమైన వీరి ప్రబంధములు మహదద్భుత రచనాశైలిని గలిగి, పండిత పామర జనరంజకముగా నున్నవి. స్త్రీ విద్యాభివృద్ధి కొరకును, వితంతూద్వాహముల కొరకును దీక్ష వహించి ఎవి చేసినవారు. రాజమహేంద్రవరములోనున్న హితకారిణీ సమాజమునకు దమ సర్వస్వమును ధారవోసి పరోపకారమే తమ జీవిత సర్వస్వమని జగమునకు జాటించినవారు.

శ్రీ శంకరారాధ్యులు —వీరు దక్షిణ హైదరాబాదులోనున్న యారాధ్య బ్రాహ్మణులలో 'ప్రముఖులై' శైవ సాంప్రదాయకులను కోమట్లకు గురువులైయున్నారు. విద్యాగుణ సంపన్నులు. దాన ధర్మ నిరతులు ఆంధ్రభాషాభిమానులు.

[ఈ ఛాయా చిత్రాలు 1910 సాధారణ సంవత్సరాది సంచికలో ప్రకటించబడినవి. సం.]

ప్రస్తుతకాలమందు బాల బాలికా విద్యను గురించియు, జాతీయ విద్యను గురించియు మనదేశమునందు కొంత యత్నము జరుగుచున్నది. ఇందును గురించి పాడుపడుచున్న మహనీయుల కీ యుత్తరములోని రెండు మూడు సంగతు లాదరణీయములు. బాల బాలికలకు బోధింపబడు విషయములు వారికి, వారి జీవిత కాలములో నుపయోగకరముగా నుండవలయును. కేవలము పాండిత్యము జూపుటకై అనుపయోగకరములగు విషయములు వారికి నేర్పి వారిచే గుడ్డిపాఠము చేయించి కాలము వ్యర్థపుచ్చుట, వారికిని, దేశమునకును హానిప్రదము. బాలురకు శాస్త్రములన్నియు వారి మాతృభాషలోనే నేర్పవలయునుగాని పరభాషలో నేర్పుట కేవలము ద్రావిడ ప్రాణాయామమని ఠారంగడేబు ఉత్తరమువలన మనవారు ముఖ్యముగా నేర్చుకొనవలయును. మొదట పరభాష నభ్యసించుటకు బాలుర కాల మెంతయో వ్యర్థమగును. అట్లు పరభాష వచ్చినతరువాత, ఆ భాషలో శాస్త్రముల నభ్యసించుటకంటె మొదటనుండియు స్వభాషలోనే శాస్త్రాధ్యయనము చేసిన యెడల బాలుర కెంతయో కాలము, శ్రమయు కలిసి వచ్చునుకదా? తెలివిగల పిల్లవానికి ఇంగ్లీషుభాష చక్కగ నభ్యసించుటకు సుమారు ఆరేడు సంవత్సరములు పట్టును. అప్పటి కా బాలునకు ఇంగ్లీషులో గ్రంథావలోకనము చేయుటకును, శాస్త్రాభ్యాసము చేయుటకును అధికారము కల్గును. ఇట్లు పరభాషాధ్యయనమునకై ఏడెనిమిది సంవత్సరములు వ్యర్థమగుచున్నవి. దేశభాషలలో శాస్త్రములు జెప్పిన యెడల నీ ఏడెనిమిది సంవత్సరములలో నెన్నియో విద్యలలో బారంగతుడు కావచ్చును. ఇప్పుడు మనదేశమందు ఇంగ్లీషువారి ప్రభుత్వ మున్నందునను, ఇంగ్లీషుభాషలో గ్రంథభాండార మసంఖ్యముగ నున్నందునను ధనముగలవారు కొందరా భాష నభ్యసించుట యావశ్యకమే. మేము వలదనము. కాని సకల శాస్త్రజ్ఞానమును, ఇంగ్లీషు భాషయను గదిలో బెట్టి తాళమువైచి, ఏ. బి. సి.డి. అను తాళపు చెవిని సంపాదించుటకు ఎనిమిది సంవత్సరములు ముక్కుపట్టుకొని తపస్సు చేయనివారలకు జ్ఞానభాండారములోని సొత్తును కొల్లగొట్టు నధికారము లేదనియు, విద్యా మహిమయు మాతృభాషా ప్రభావమును తెలియని దూరదృష్టివిహీనులు తప్ప మరెవ్వరును చెప్పజాలరు. జ్ఞానార్జనమార్గము లన్నియు పరభాషయొక్క యధీనమువందుండుటకంటె దేశము పాలించి మూర్తీభవించిన యజ్ఞానాంధకారము మరొకటి కలదా? కావున స్వభాష మూలముననే జ్ఞానార్జనము చేయవలయునని ఠారంగడేబు నుత్తరములోనున్న విషయమును నా జాతీయ పాఠశాలాధ్యక్షులు గమనింపవలయును. అట్లు చేయక వారు ఇంగ్లీషు భాషనే జ్ఞాన సాధనముగా బెట్టిరేని ఠారంగడేబు తన గురువును నిందించినట్లు రాబోవుతరమునందలి విద్యార్థులు తమ యాయుష్యములోని పది సంవత్సరములు పాడుచేసినందులకు మనలను నిందింపక మానరు.

ఆయుర్వేదము

ఆయుర్వేద మార్తాండ భిషఙ్మణి పండిత డి. గోపాలాచార్యులు ఎ.వి.ఎస్. గారిచే వ్రాయఁబడినది

[1910 సాధారణ సంవత్సరాదిసంచికనుండి]

ఆయుర్వేద మన నెద్దియో, ఎపుడది యుత్పన్నమైనదో, అందుంగల విశేషంబు లెవ్వియో, అందలి ప్రయోజనంబు లెవ్వియో, ఈ మొదలగు విషయములన్నియు విపులముగ దెలిసికొనుట యత్యావశ్యకమై యున్నను ప్రకృతము గ్రంథ విస్తరణభీతిచేత కొన్నిటిని మాత్రము సంక్షేపముగా వ్రాయుచున్నాడను

ఆయుర్వేద శబ్దనిరుక్తి

ఆయుః వేదః అను రెండు పదములచే నిమిడియుండు "ఆయుర్వేద" అను సమస్తపదమునకు "ఆయుఃవిందతి వేత్తివా ఆయుర్వేద" అను వ్యుత్పత్తిచేత ఆయువును (అనగా,

"శరీరేంద్రియ సత్త్వాత్మ సంయోగాధారి జీవితం,
నిత్యగ శ్చానుబంధశ్చ సంయోగా దాయు రుచ్యతే"

అను ప్రమాణంబు ననుసరించి శరీర, ఇంద్రియ, సత్త్వ, ఆత్మలు, ఒకటిగఁజేరి యుండుటయే ఆయువు) పొందుట, దెలిసికొనుటయే ఆయుర్వేదమని దెలియుచున్నది

ఆయుర్వేదమునకు ప్రాచీనత

"ఋగ్వేద స్యాయుర్వేద ఉపవేద." అను వ్యాసకృత చరణ వ్యూహోక్తిచేత ననాదికాలమున పరమాత్మముఖమునుండి వెలువడినట్టియు ఎల్లదేశములయందలి చరిత్రకారులచేత ప్రథమ రచనలని ఉద్ఘోషింపఁబడుచున్నట్టియు ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వవేదము లనెడి నాలుగు వేదములలో మొట్టమొదటిదియగు ఋగ్వేదమునకు ఆయుర్వేదము ఉపవేదమని దెలియుచున్నది.

అనాదియగు ఋగ్వేదమున కుపవేదమగుటచేత ఋగ్వేద అథర్వవేదాదుల యందు "య. అ. 6 మ 22 మన్త్రయాన అప ఓషధయ స్సంతు" యజుర్వేదమను "త్రిర్నో అశ్వినా దివ్యాని భేషజా" అని 1—3—4 ఋగ్వేదమునను "వచ్య మాయురేతి య ఏవం విద్వా మన్నంహరా కురుతే"అనియు వైద్య ప్రతిపాదకములగు శ్రుతులు పెక్కులుగాఁ గానంబడుటచేతను ఈ ఆయుర్వేదముకూడ నతి ప్రాచీనతమమని యూహింపఁ దగియున్నది.

ఆయుర్వేదమున కుపవేదత్వ నిర్ణయము

మొట్టమొదట మహర్షులు పారలౌకికసుఖావహములగు శ్రుతులన్నిటిని ఋగ్యజుస్సామా థర్వ సంహితలుగ సమకూర్చినపిదప నిహసుఖముల నన్నిటిని బోధించెడు మిక్కిలి పెక్కుడుగనుండు మిగిలిన శ్రుతులలో చికిత్సాద్వారోగ్య భాగ్యముల కనుకూలించిన శ్రుతి సముదాయమున కాయుర్వేదమనియు, గానమునకు సంబంధించిన శ్రుతులకు గాంధర్వవేదమనియు, ఈ రీతి ధనుర్వేదాయుర్వేద గాంధర్వ వేదాదులు నాలుగనియు దెలియుచున్నయది. ఈరీతి నాలుగు వేదముల యనంతరము సమకూడిన యాయుర్వేద గాంధర్వవేద ధనుర్వేదస్థాపత్య వేదములు నాలుగింటికి నుపవేదములనియు తదనంతరములగు జ్యోతిషాదులకు వేదాంగములనియు నామధేయముల ఋషిపుంగవులు వ్యవహరించిరని దెలియవచ్చుచున్నది. అట్లుగానిచో ఋగ్వేదాదులయందు వైద్య ప్రతిపాదకములగు శ్రుతులు లేకపోయి యుండవచ్చును.

అట్టి శ్రుత్యాత్మకమగు నాయుర్వేదము నామపూర్వకముగా ఋగ్వేదాదులవలె గానరాకున్నను ఋగ్వేదాదులయందు చికిత్సా బోధక శ్రుతులు తామగఁ గానంబడుటచేతను శ్రుత్యాత్మకమగు నాయుర్వేదము కూడ నున్నట్లు లూహింపవలెను.

ఆయుర్వేదోపదేశ పరంపర

తాదృశ శ్రుత్యాత్మకంబగు నాయుర్వేదంబును పరమాత్మ చతుర్ముఖునకును, చతుర్ముఖుండు దక్షప్రజాపతికిని. దక్షుండు అశ్వినీ దేవతలకును, అశ్వినేయులు సహస్రాక్షునకును, ఇంద్రుండు ఆత్రేయులకును, ఆత్రేయులు అగ్నివేశులకును, అగ్నివేశులు భేడ జాతూకర్ణ ధన్వంతరి చరక సుశ్రుతులు మొదలగువార్లకును, క్రమప్రాప్తంబుగ నుపదేశించినట్లు పరంపర దెలియుచున్నది.

ఈ యాయుర్వేదము శ్రుత్యాత్మకమగుటచేతను, సర్వజనులకును దెలిసికొనుటలో దుర్ఘటమైనదగుటచేతను, శస్త్రచికిత్స, కాయచికిత్స, రసాయనచికిత్స మొదలగు చికిత్సలన్నియు పరస్పరముగ సంకలితముగ నుండుటగని చతుర్ముఖుండు గూఢమగు శ్రుత్యాత్మకమగు నీ యాయుర్వేదమును ప్రత్యేక ప్రత్యేకముగను శస్త్రచికిత్స, కాయచికిత్స, బాలచికిత్స, నేత్రశ్రోత్రాది చికిత్సాదుల నాచరించుటలో వైద్యులకు నధికముగు సౌకర్యంబు లుండునట్లును సర్వజన సుబోధంబుగ

1. శల్యతంత్రము. (Surgical treatment)
2 శాలాక్యతంత్రము (Eye diseases etc)
3 కాయచికిత్స (General diseases)
4 భూతవిద్య. (Mental diseases)
5 కౌమారభృత్యము (Management of children)
6 అగదతంత్రము (Texicology)
7 రసాయనతంత్రము (Science of Reguvoration)
8 వాజీకరణతంత్రము (Science of Aphrodisiacs)

అను ఎనిమిది విధములుగ విభజించి లక్ష శ్లోకములు గలిగి వేయి అధ్యాయములుగ నేర్పడిన "బ్రహ్మసంహిత" యను గ్రంథమును వెల్లడి పరచినట్లు సుశ్రుతాది గ్రంథములనుండి తెలియవచ్చుటయేగాని ఆ యామపూర్వకమగు గ్రంథము మాత్రము ఈ ప్రాంత్యములఁ గానరాకున్నది.

శల్యతంత్రాదుల వివరము

1. శల్యమనఁగా —నానావిధములగు గడి, కొయ్యలు, రాళ్లు, ఇసుక, ఇనుము మొదలగు లోహములు, పెంకులు, ఎముకలు, వెంట్రుకలు, గోళ్లు మొదలగునవి శరీరమం దనేక కారణములచే ప్రవేశించి, వివిధ రూపములుగ గలుగంజేయునట్టి బాధలను; చీము మొదలగువానిచే గలుగు బాధలను; సింహాస్యము, కాకముఖము, మొదలగు యంత్రములచేతను, వృద్ధిపత్రము, తీక్ష్ణాగ్రము మొదలగు శస్త్రములచేతలు, క్షారము, అగ్ని మొదలగు ఇతర సామగ్రులచేతను, బాధనివారణ రూపములగు చికిత్సలను బోధించు భాగము.

2 శాలాక్యమనఁగా —భుజములకు పైనుండు చెవులు, ముక్కు, ముఖము, నేత్రములు మొదలగు వానియందు పుట్టిన వ్యాధుల నుపశమింపజేయు చికిత్సలను దెలుపు భాగము

3 కాయచికిత్సయనఁగా—సర్వ శరీరమందు బుట్టెడు జ్వరము, అతిసారము, రక్తపైత్యము, క్షయము మొదలగు వ్యాధుల ప్రతీకారములను వివరించు భాగము

4 భూతవిద్య యనఁగా —దేవ, అసుర, గంధర్వ, యక్ష, రక్ష, పితృ, పిశాచ, నాగ, గ్రహాదులు మొదలుగాగల దుష్టగ్రహములచే పీడితులయిన వారలయొక్క పీడానివృత్త్యుపాయ చికిత్సలను విభాగము చేయుభాగము

5 కౌమారభృత్య మనఁగా.—బాలుర సంరక్షణ, తల్లుల చనుబాలయొక్క దోషదోషముల విభాగము, వానిచే వచ్చెడి బాలుర రోగములు మొదలగువానిఁ దెలుపుచు వాని ప్రతీకారములను వివరించు భాగము

6. అగదతంత్ర మనఁగా:—పాములు, తేళ్లు, సాలెపురుగులు, ఎలుకలు మొదలగు వాని విషములు వసనాభి, శంఖపాషాణ మొదలగు కందమూల పత్ర ధాతువిషములు, ఆ విషములు గలిగించు దోషములు విభాగములు మొదలగునవి తెలిసికొను నుపాయములను ఆ యా దోష ప్రతీకారములను, ప్రత్యేక ప్రత్యేక పదార్థములను కలుపుటచే గలుగు విష దోషాదులను వివరించు భాగము.

7. రసాయన తంత్రమనఁగా:—ముదిమిని లోగొట్టి ఆయుస్సును బుద్ధిని బలమును వృద్ధిపరచి రోగములను నివర్తిచేయునట్టి ఔషధములను నిరూపించు భాగము.

8 వాజీకరణ తంత్రమనగా:—అల్పమయిన, దోషములచే దుష్టమయిన, క్షీణమయిన రేతస్సుగలవారలకు ఆప్యాయనము, ప్రసాదము, ఉపచయము వీనిని గలుగజేయు నిమిత్తమును, సంతోషమును గలుగజేయు నిమిత్తమును, ఏర్పడినట్టి ఔషధ భాగము.

ఇటు లెనిమిది విధములుగ విభాగము చేయబడిన శాస్త్రమందు చికిత్సకు ఎన్ని విధములును, సాధన సామగ్రులును సంగము లావశ్యకములో యవి యన్నియు లోపము లేకుండునట్లు పై నెనిమిది తంత్రములుగ నేర్పాటుచేసి ఇతర వైద్య శాస్త్రకారుల యొక్క సాహాయ్య మపేక్షింపకయు, పెక్కు గ్రంథ రత్నంబులు ఋషి పారంపర్యముగ రచియింపబడి యున్నయవి.

పై నెనిమిది విధములగు అంగములతో చేరిన చికిత్సా శాస్త్రమునం దనేక గ్రంథములు గానవచ్చుచున్నను, వైదిక కాలము నార్యులకుంగల జ్ఞానమును తెలియజేయు శ్రుతు లనేకములు గలవు. ప్రస్తుతమందు శస్త్రచికిత్స కాయచికిత్సాదులను బోధించు శ్రుతులను కొన్నిటిని మాత్ర ముదాహరించుచున్నాడను.

శల్యతంత్ర బోధక శ్రుతులు

"యజ్ఞస్య శిరోచ్ఛిన్నత తే దేవా అశ్వినా వబ్రువన్ భిషజౌ వై స్థ ఇదం యజ్ఞస్య శిరః ప్రతిధత్త మితి . . తతో వై యజ్ఞస్య శిర ప్రత్యధత్తాం" యజు 6—4—9 యజ్ఞపురుషుని శిరస్సు ఛేదింపబడినపుడు దేవతలు దేవవైద్యులని విఖ్యాతిగాంచిన యాశ్వినేయులను యజ్ఞపురుషుని శిరస్సును మరలసందానము చేయుడని యానతిచ్చినవో వారలు వారి శస్త్రక్రియాకౌశలముచే యజ్ఞపురుషుని శిరస్సును సంధించిరని.

"సద్యో జంఘా మాయసీం విశ్పలాయై"

విశ్పలయను స్త్రీకి కాలువిరిగిపోయినపు డినుముతో చేయబడిన కాలును అర్ధరాత్రి కాలమునందె అశ్వినేయులు సంధానముచేసిరనియు ఋగ్వేద ప్రథమాష్టకమున,

"అస్మై అక్షి నాసత్య విచక్ష ఆధత్త మదస్రా భిషజా ధవాన్"

అటులె మరియొక సమయమున కనుపోయినవారికి వేరొకటిదియగు కన్నును దెచ్చి యమర్చి యాశ్వినేయులు చికిత్స చేసిరనియు.

శిరస్సంధాన అక్షిసంధాన ప్రతులచే బోధితములగు విషయములచేత, శాలాక్య తంత్రమందలి శస్త్రకర్మయొక్క నైపుణ్యము బోధించుచున్నది మరియు జంఘాసంధాన బోధకమగు శ్రుతిచేత శల్యతంత్ర సామాన్యమగు శస్త్ర కౌశలము తేటపడుచున్నది

"యువం శ్యావాయ మశ్వినా జరంతం పున ర్యువానం చక్రథు శ్శచీభి" ముదిమి తనము నమభవించుచున్న చ్యవనుడను ఋషిని మీ చికిత్సా కుశలతచేత మరల యౌవనవంతునిగా చేసిరని నాసత్యనేయులతో చెప్పిరనియు తెలియవచ్చుటచేత రసాయన తంత్ర నైపుణ్యము అధికముగా గానయాడబడగియున్నది

కాయచికిత్సా బోధక శ్రుతులు

"ఎక్తం బాతా స్యావఘ" అధ 1—5—23 రాత్రులయందు బుట్టిన ఎఱ్ఱ, గుంటకలగర, నల్ల, నీలి అనునోయోషధులారా మీరు నా శరీరమునందలి కిలాసము (బొల్లి) పలితము (తలనెరియుట) పోనడచి మరల స్వాభావికమగు రూపమును గల్గింపుడు

"త్రిర్నో అశ్వినా దివ్యాని భేషజా
త్రిధాతు శ్శర్మ వహతం శుభస్పతి." ఋ 1—34—6

ఓ ఆశ్వినేయులారా! శుభకరంబులగు నౌషధుల కధిపతులగు మీరలు దేవలోక భూలోకములయందుం బుట్టిన యోషధులను మూడేసిమార్లు మా కొసంగుడు. అట్టి మూడు విధములచేత వాత, పిత్త, శ్లేష్మంబులను మూడు ధాతువులను సుఖము పొందింపుడు. బృహస్పతి పుత్రుండగు శంయుడు అనువానికింగల సౌఖ్యమును నా కుమారునికిం గల్గింపుడు

"వాత ఆవాతు భేషజం శంభుమయో భునో
హృదే ప్రణ ఆయూంషి తారిషత్." ఋ. 8—8—44.

వాయుదేవుండు రోగమును శమింపజేయునదియు, హృదయమునకు సుఖమును గల్గించునదియునగు నౌషధము నిచ్చుగాక. దానంజేసి మాకు అనంతంబగు నాయువు వృద్ధినొందుగాక.

ఇట్లు కిలాసనాశక, త్రిదోషశామక, హృదయ సుఖజనక చికిత్సా విశేషము కాయ చికిత్సయందలి గౌరవము సుద్ఘోషించుచున్నవి.

ఇటుల వైదిక కాలమునందు ఋగ్వేదాదులు శస్త్రచికిత్స, కాయచికిత్స, ఊర్ధ్వాంగ చికిత్సాది బోధకమగు ఆర్యవైద్య శాస్త్రముయొక్క అభివృద్ధి నుద్ఘోషించుటచేత నార్యులు శస్త్రచికిత్స, కాయచికిత్స, నేత్రశ్రోత్రాది చికిత్సలయందు నేర్పరులు కారని ఎవరు చెప్ప సాహసించెదరు.

ఈరీతి వైదికకాలముననె నెక్కుడు అభివృద్ధిగాంచిన నీ యాయుర్వేద చికిత్సలు ఋషి పరంపరగ నభివృద్ధినిం బొందుచున్నవనుటకు రెండువేల వత్సరములపుడు విరచితములగు జగద్విఖ్యాతమ్మైన చరక సుశ్రుత వాగ్భటాది గ్రంథములయందుంగల రోగ నివర్తక రూపములగు ఓషధులును వానిచే చేయంబడు నౌషధములను గురించియు చిరకాలమునకు పూర్వమె యార్యులు మిక్కిలి గౌరవమును పొందిరనుటయు, ఔషధములచే రోగములను కుదుర్చుటయందు మిక్కిలి నిపుణులనుటయు అబాలగోపాలము సుప్రసిద్ధముగా నిదర్శనములుగ నున్నయవి మరియు సర్ విలియం హంటర్ అను సుప్రసిద్ధ హూణ చరిత్రకారుడు "భారతీయు లాయుర్వేదౌషధములయందును ఓషధితత్వ నిరూపణమందును చిరకాలమునకు బూర్వమె ఖ్యాతిగాంచిరనియు" వెండియు "హిందువుల పదార్థ తత్వశాస్త్రమును మనము దావిపలన పొందిన యుపకారమును బట్టి చూచిన యెడలను, ఉబ్బస రోగములకు నల్ల యుమ్మెత్త ఆకుయొక్క పొగను పీల్చుట పక్షవాత, అజీర్ణ వ్యాధులకు ముషిణిని ఉపయోగించుట మొదలగు హిందువుల పురాతన చికిత్సలను ఐరోపాఖండమున వైద్యశాస్త్రజ్ఞులు నవీనముగ నవలంబించి రనుసంగతిని మనము జ్ఞప్తికి దెచ్చుకొనిన యెడల వారి చికిత్సలలో ననేకము అమూల్య గుణములు గలవిగా నుండుట స్పష్టమగుచున్నది" అని లండన్ నగరమునందలి కింగ్స్ కాలేజిలోనుండు మిస్టర్ జే యఫ్. రోవె యం. డి ఎఫ్ ఆర్. అండ్ యల్. ఎస్. అను ఓషధితత్వ శాస్త్ర పండితుడు నుడివెను. ఈరీతి పాశ్చాత్య వైద్యవరులు కాయ చికిత్సల నుద్దేశించి యుద్ఘోషించుచుండుటచేత నార్యులు ఔషధములచే చికిత్సలను జేయుటలో మిగుల సమర్థులనుట మిక్కిలి పురాతన విషయమై యుండుటచే నా కాయ చికిత్సను గురించి ముచ్చటించుట ప్రకృతము కాని యక్కాలమున వారికిం గల శస్త్ర చికిత్సయందలి నేర్పరితనము ఉత్కృష్ణత నిమ్నతమగుటచే ప్రకృతము యుక్తమ్మైన ఆ శస్త్రచికిత్సల మాత్రము వెల్లడించు నుద్దేశముతో శస్త్ర చికిత్సకు నవశ్యకముగ సంబంధించిన యంత్రములు, శస్త్రములు, క్షారములు, మొదలగు వానిని వానిభేదములను వాని ప్రయోజనములు మొదలగువానిని సంక్షేపముగ వ్రాయుచున్నాడను

శస్త్రచికిత్స ఎమినిది విధములు

"శస్త్రకర్మా ష్టవిధం త ద్యథా"

1 ఛేద్యం... ..నరకతగినది.

2. భేద్యం . ... .రెండుగా చీల్చతగినది

3. లేఖ్యం. . .గీరతగినది

4. వేధ్యం ... గుచ్చతగినది.

5 ఏష్యం. వెతగతగినది

6 ఆహార్యం . బైట వెడలింపతగినది.

7 విస్రావ్యం . స్రవింపచేయుతగినది.

8. సీవ్యం .. కుట్టదగినది.

అని శస్త్రాదులచే చేయదగిన కృత్యముల నెనిమిది విధములుగ సుశ్రుత సూ అగ్రోపహరణీయాధ్యాయమున వివరింపబడెను

యంత్రములు

"యంత్ర శత మేకోత్తరం" సుశ్రుత. సూ అ 7 అను వాక్యముచేత యంత్రములు నూటయొకటనియు, (యంత్రమనగా అనేక కారణములచే చర్మమున, మాంసమున, నెముకలలోను గుచ్చుకొని మనస్సును శరీరమును విశేషముగ బాధించెడు శల్యములను—అనగా ఇనుప మేకులు ముళ్లు ఎముకలు సీసపు రవలు మొదలగునవి—బయలకి వెడలదీయుటకు సాధనములైనవి యంత్రములని) అందు .

1	స్వస్తికయంత్రములు	24	మొత్తము 101
2.	సందంశయంత్రములు	2	
3.	తాలయంత్రములు	2	
4.	నాడీయంత్రములు	20	
5.	శలాకాయంత్రములు	28	
6.	ఉపయంత్రములు	25	

ఈరీతి నా నూట యొక యంత్రముల నారువిధములుగ నాయా చికిత్సల సౌలభ్యముకొరకు నేర్పరుపబడెను.

మరియు ఆ యంత్రము "తాని ప్రాయశో లౌహాని భవన్తి తత్ప్రతి ప్రతిరూపకాని వా తదలాభే" "వ్యాలానాం మృగపక్షిణాం ముఖై ర్ముఖాని యంత్రాణి ప్రాయశః సదృశాని తస్మాత్సామాన్యా దాగమా దుపదేశా దన్యయంత్రదర్శనా ద్యుక్తితశ్చ కారయేత్" ఆ యంత్రములు శాస్త్రప్రకారముగను ఆచార పరంపరగను వ్యాలము మృగములు పక్షులు మొదలగు వాని ముఖముల యాకృతినిం బోలినవిగను, ఇనుము మొదలగు లోహములతోగాని వానికి ప్రతిరూపకములగు దంతములు కొయ్యలు మొదలగు వానితోగాని చేయవలెననియు "సమాహితాని యంత్రాణి ఖరశ్లక్ష్ణ ముఖానిచ, సుదృఢాని సురూపాణి సుగ్రహాణిచ కారయేత్" అను వాక్యముచేత గరుకైన నునుపైన ముఖములు గలవిగను బలముగలవిగను చూచుట కందముగను పట్టుకొనుటకు సుఖకరముగను యంత్రములు నిర్మాణము చేయవలెనని తెలియవచ్చుచున్నది.

స్వస్తికాది యంత్రముల ప్రమాణము

"స్వస్తికాని అష్టాదశాంగుల ప్రమాణాని సింహ వ్యాఘ్ర తరక్షు ఇత్యాది...ముఖాని మసూరాకృతిభిః కీలకై రవబద్ధాని మూలేం కుశవ దావృత్తవారాణ్యగ్ర స్థ్యస్థివిష్ట శల్యోద్ధరణార్థ ముపదిశ్యన్తే"

స్వస్తిక యంత్రములు పదునెనిమిది యంగుళముల పొడుగును, సింహము, ఎలుగుగొడ్డు, చిరుత మొదలగువాని ముఖములంబోలి ముఖములను గలవిగను చిరుసెన గల బద్దలవలె నుండెడి కీళ్లతో బంధింపబడినవిగను మొదళ్ళు అంకుశమువలెనె వంగి నవిగను నుండవలెను. ఇట్టి ఈ యంత్రములను ఎముకలయందు గుచ్చుకొనియున్న ఖమసమేకులు మొదలగు శల్యములనుం దీయుటకై ఉపయోగించవలెనని తేటపడు చున్నది. స్వస్తికాది యంత్రములవలెనె సందంశ యంత్రము లారు అంగుళములు గలవిగను మాంసము, సిరలు, నరములు వీనియందు తగులుకొన్న శల్యములను వాకర్షిం చుట కుపయోగింపవలెననియు చెప్పంబడెను నాడీ యంత్రము లనేక ప్రకారములైనవి గను ఏకముఖ ఉభయ ముఖములుగలవిగను స్రోతో మార్గములు వెట్టవంతటి లావు గలవిగను స్రోతస్సులయందలి గుచ్చుకొనియున్న శల్యములను గ్రహించుటయందును స్రోతోరోగములను పరీక్షించుటయందును ఆ యా కార్యములకు అనుకూలమగు వైశాల్య ముగలవిగను నుండవలెనని బోధపడుచున్నది తాలయంత్రములు పనిరెండు అంగు ళములు గలవిగను చేపలయొక్క పొలుసులవలె నుండునట్టి కొనలు గలవిగను చెవుల ముక్కులయందలి ముక్కునందలిగల శల్యముల వెలికిదీయుటయందు వినియోగింపవలె ననియు గోచరముగుచున్నది

శలాకాయంత్రములయొక్కయు, ఉపయంత్రములగు దారములు, తంత్రులు, చర్మములు, నారలు, బట్టలు క్షారములు మొదలగు వానిని వివరముగ చెప్పబడెను. మరియు

"స్వబుద్ధ్యా చాపి విభజే ద్యంత్రం కర్మాణి బుద్ధిమాన్,

అసం ఖ్యేయ వికల్పత్వాత్ శల్యానా మితి నిశ్చయః"

అను ప్రమాణము ననుసరించి శల్యములన్నియు సంఖ్యాతీతములగుటచేత ననుభవజ్ఞుడగు బుద్ధిమంతుడగు వైద్యుడు, ఆ యా సమయోచితముల ననుసరించి యంత్ర కర్మలను నేర్పరచుకొనవలెనని చెప్పుచుండుటచేత, యంత్రములచే గలుగు దోషములు మొదలగునవి రాకుండునటులను యంత్ర ప్రక్రియలయందు మిక్కిలి సౌలభ్యమును క్రియాకుశలతయును సూచించుచున్నది.

శ స్త్ర ము లు

"వింశతి శస్త్రాణి తద్యథా"

1. మండలాగ్రము, 2 కరపత్రము, 3 వృద్ధిపత్రము, 4 నఖశస్త్రము, 5. ముద్రిక, 6 ఉత్పలపత్రకము, 7 అర్ధధారము, 8 సూచి, 9,కుశపత్రము, 10. ఆటీముఖము, 11 శరారీముఖము, 12 అంతర్ముఖము, 13 ఆర, 14 వేతసపత్రక. 15. బడిశము, 16 శంకులు, 17 ఏషణి, 18 త్రికూర్చకము, 19 కుఠారిక, 20 వ్రీహిముఖము. ఈరీతిగ సుశ్రుత సూత్ర 8 అధ్యాయమున మండలాగ్రాది శస్త్రములు ఇరువదియని చెప్పబడెను

శ స్త్ర స్వ రూ ప ము

మరియు వాగ్భటమున ఆవే శస్త్రములు

"షడ్వింశతి స్సుకర్మార్థై ర్ఘటితాని యథావిధి
శస్త్రాణి రోమవాహీని బాహుల్యే నాంగులాని షట్
సురూపాణి సుధారాణి సుగ్రాహాణి చ కారయేత్
అకరాలాని సుధ్మాత సుతీక్ష్ణావర్తితే యసి
సమాహిత ముఖాగ్రాణి నీలాంభోజ చ్ఛవీని చ
నామానుగత రూపాణి సదా సన్నిహితాని చ
స్వమానార్ధ చతుర్భాగ ఫలా న్యేకైకశోపి చ
ప్రాయో ద్విత్రాణి యుంజీత తాని స్థానవిశేషతః."

అను ప్రమాణములచేత శస్త్రములు ఇరువదియారు విధములవియు అవి విధ్యుక్త ప్రకారమున బాగుగా కాచబడిన ఉక్కుతో సుప్రసిద్ధులగువారిచే చేయబడి నవిగను రూపమునందు మిక్కిలి మనోహరములుగను మంచి పదునుగలవిగను రోమవాహిను లను పట్టుకొనుటయందు రమ్యముగను వంకరలు లేనివిగను చక్కని ముఖములు మొదళ్ళు గలవిగను నల్లకలువలవలె తళతళయను మెరుగు గలవిగను నా యా పేరు లకుతగు నాకారములు గలవిగను, వాని ప్రమాణములతో సగముగాని నాల్గవవంతుగాని వాడిగలవిగను ధైర్ఘ్యముచేత నారంగుళముల పొడవు గలవిగను ఒక్కొక రకములో రెండు మూడు గలవిగను నుండవలెనని దెలియుచున్నది.

ఇటుల శస్త్రములరీతిని, ఆకృతిని, కాంతిని, కొంత మొదలగువానిని వివరముగ వర్ణింపబడెను.

పదునుయొక్క భాగము, స్వరూపము, పరిమితి

"తత్ర ధారా భేదనానాం మాసురీ లేఖనానా మర్ధమాసురీ వ్యధనానాం విస్రావ ణానాం చ కౌశికీ ఛేదనానా మర్ధకౌశికీ."

భేదన కర్మయం దుపయోగించెడు శస్త్రములకు పదునైన కొన చిరు సెనగబద్ద ప్రమాణముగను, లేఖన కర్మయం దుపయోగించెడు శస్త్రములయొక్క పదునైన కొన చిరు సెనగబద్దలో సగముండవలెననియు, గుచ్చుటకు స్రవింప జేయుటకు ననుకూలములగు శస్త్రములయొక్క కొనలు, వెంట్రుకవలెనుండవలెననియు, ఛేదనయోగ ములగు శస్త్రములయొక్క పదునైన కొన వెంట్రుకలో నర్ధభాగము గలవిగ నుండ వలెననియు తెలియవచ్చుచున్నది.

పా య న సం స్కా ర ము

పాయనమనగా పా, పానె అను ధాతువులన బోధకమగు పర్యాయముచేత శస్త్రము లను నిప్పులో కాలిచి క్షారద్రవ, తైల, ఉదకములయందుంచుట లేక క్షారద్రవ తైల ఉదకములయందు శస్త్రములనుంచి బాగుగా కాచుటయని తెలియ వచ్చెను ఛేదనాది క్రియలు చేయునపుడు ఆ యా యవయవ ప్రదేశములను మాంసాది పుష్టులను ననుసరించి భిన్న భిన్న శస్త్రముల నుపయోగింపవలెననియు నట్లుపయోగించునపుడు శస్త్రములకు "పాయన" అను సంస్కారమును జేయ వలెననియు నా పాయన సంస్కారముచేత శస్త్రములకు పదును మొదలగు గుణములే గాక, కర్మలయందు విశేషోత్కర్షము కూడ గలుగునని చెప్పబడెను.

"తేషాం పాయనా త్రివిధా క్షారోదక తైలేషు తత్ర క్షారపాయితం శరశల్యా స్థిచ్ఛేదనేషు ఉదకపాయితం మాంసచ్ఛేదన భేదన పాటనేషు తైలపాయితం సిరావ్యధన స్నాయు చ్ఛేదనేషు" క్షారపాయనముచేత బాణములు శల్యములు అస్థి వీని ఛేదన కర్మల యందు సౌకర్యమును ఉదకపాయనముచేత మాంసముయొక్క భేదనమందును పాటన మందును సౌకర్యమనియు తైలపాయనముచేత సిరలయొక్క స్నాయువులయొక్క భేద నమునకు హితమనియు, శస్త్రములకు పాయనము మూడు విధములుగ విభజింపబడెను.

ఈరీతిగ పాయన సంస్కారము చేయుటచేత శస్త్రములకుంగల దోషముల పోవుటయేగాక కర్మలయందు సౌకర్యమును నాధునిక శస్త్ర వైద్యులాచరించెడు క్రిమి నాశకము కూడ సూచించుచున్నటుల తెలియవచ్చెడి.

ఇరువది విధములగు శస్త్రములకు కర్మలయందు వినియోగము

మండలాగ్ర కరపత్రములు, భేదన లేఖన కర్మలయందును వృద్ధిపత్ర నఖశస్త్ర ముద్రిక ఉత్పలపత్రిక అర్ధధారలు ఛేదన భేదన కర్మలయందును, సూచి కుశపత్ర ఆటీ ముఖ శరారీముఖ అంతర్ముఖ త్రికూర్చకములు స్రవింపజేయు కర్మయందును, కుఠారికా వ్రీహిముఖ ఆరా వేతస పత్రములు వ్యధనకర్మయందును, బడిశ దంత శంకువులు ఆహ రణ కర్మయందును, ఏషణి అనులోమన కర్మలయందును, సూచులు కుట్టుటయందును నుపయోగింపవలెనని దేటపడుచున్నది.

ఇట్లు శస్త్రముల యాకృతియు కర్మ సౌకర్యమును వాని వినియోగమును విపు లముగ వర్ణింపబడెను

శస్త్రకర్మయందు నైపుణ్యము

సుశ్రుత చికిత్స అ. 14: "బద్ధగుద పరిస్రావిణోస్తు స్నిగ్ధస్విన్న స్యాభ్యక్తస్యాధో నాభే ర్వామత శ్చతురంగుల ముపాహాయ రోమరాజ్యా ఉదరం పాటయిత్వా చతురంగుళ ప్రమాణాని అంత్రాణి నిష్కృష్య నిరీక్ష్య బద్ధగుదస్య అంత్ర ప్రతిరోధకరం అశ్మానం వాలంవా పోహ్య మలజాతం వా తతో మధు సర్పిభ్యా మభ్యజ్య అంత్రాణి యథా స్థానం స్థాపయిత్వా బాహ్యం వ్రణ ముదరస్య సీవ్యేత్" బద్ధగుద పరిస్రావిణియను నుదర రోగములయందు స్వేద స్నేహ భ్యజంసకర్మల నాచరించిన పిదప రోగియొక్క బొడ్డుకు రోమరాజికిని ఎడమ ప్రక్కన నాలు గంగుళములు విడిచి పొత్తి కడుపును చీల్చి లోనుండెడు అంత్రమును నాలుగంగుళముల పరిమితిని మాత్రము బైటకిలాగి అంత్రమందు ప్రతిరోధకముగ నుండునట్టి రాళ్ళనుగాని వెంట్రుకలనుగాని చక్కగ దెలిసికొని యనంతరము అంత్రమును ఛేదన పూర్వకముగ రాళ్ళను వెంట్రుకలను బైటకుదీసి లేక ప్రతిరోధముగనుండు మలముగాని బైటకిదీసి శస్త్ర కర్మ విధుల ప్రకారము క్షాళనాదు లొనరించి వ్రణహరమగు తేనె నెయ్యి వీనిచే నా అంత్ర ములను చక్కగ పూసి మొదట యథాస్థానమున ఆ అంత్రముల స్థలమునందే దిరిగియుంచి పుండుతో గూడిన చీల్చబడిన ఉదర చర్మమును సూచిశస్త్రముచేత కుట్టివేయవలెను.

ఇదేరీతి పరిస్రావిణియను నుదర రోగమునందు కూడ "శల్యముద్ధృత్య అంత్ర స్రావాన్ సంశోధ్య తచ్ఛిద్రమంత్రం సమాధాయ కాలపిపీలికాభిః దంశయేత్ దష్టేచ తాసాం కాయా నపహరేత్ న శిరాంసి తత పూర్వవత్ సీవ్యేత్ సంధానంచ యథోక్తం కారయేత్" అని చెప్పినట్లు అంత్రములను బైటకి వెడలించి ఆహారాదులద్వారా లోన ప్రవేశించిన రాళ్ళు గోళ్ళు మొదలగు శల్యములను బైటకిదీసి చిల్లులుబడి కారుచుండెడి అంత్రమును చక్కగ శోధనచేసి చిల్లులతోగూడిన ఆ అంత్రమును నెప్పటి స్థలమునందుంచి అంత్ర మందుగల రంధ్ర సామాన్యము కరుచుకొని యుండుటకై నల్ల గండుచీమలను దెచ్చి ప్రతి

తంత్రమునకును ఒక్కొక్క చీమను కరిపించి, యాచీమలు కరుచుకొనినతోడనే వాటితలలు గాక మిగత శరీరములను తీసివేయవలెను. అనంతరము బద్ధగుదమందు చెప్పిన ప్రకారము నుదరమును కుట్టవలెను.

అక్రమ ప్రసవములయందు శస్త్రకర్మ

వాగ్భటము. శారీర. అ 2.
"హస్తపాద శిరోభి ర్యో యోనిం భుగ్నః ప్రపద్యతే
పాదేన యోని మేకేన భుగ్నో న్యేన గుదం చ యః
విష్కంభౌ నామ తౌ మూఢౌ శస్త్రదారణ మర్హతః
మండలాంగులి శస్త్రాభ్యాం తత్ర కర్మ ప్రశస్యతే
వృద్ధిపత్రం హి తీక్ష్ణాగ్రం న యోనౌ వవచారయేత్"

గర్భాశయమందలి శిశువుయొక్క చేతులు పాదములు శిరస్సు వేర్వేరు కాలముల యందు మర్మస్థానముఖమును పొందుటచేతను, లేక ఒక కాలుమాత్రము నిర్గమనద్వారము నుండి బయలు వెడలుటచేతను విష్కంభమను మూఢగర్భసంజ్ఞను పొంది శస్త్రకర్మకు వర్హములై నవనియు అట్టి శస్త్రకర్మ క్రూరమగు వృద్ధిపత్ర తీక్ష్ణాగ్రములను శస్త్రములచేతగాక మండలాగ్రమనెడి శస్త్రముచేత శస్త్రకర్మ మాచరింపవలెననియు సూచించుచున్నది.

మరియు "పూర్వం శిరఃకపాలాని దారయిత్వా విశోధయేత్, కక్షోర స్థలయిఖకే ప్రదేశే వ్యతమే తతః, సమాలంబ్య దృఢం కర్షేత్ కుశలో గర్భశంకునా, అభిన్న శిరసం త్వక్షి కూటయో ర్గండయోరపి" మొదలు శిరస్సంబంధమగు కపాలమును చీల్చి బహిఃప్రదేశమునకు దీసి శోధింపవలెను. పిదప కుశలుడగు వైద్యుడు చంకలు ఎదురురొమ్ము గడ్డము మొదలగు ప్రదేశములలో నెద్దానినైనను గర్భశంకువను యంత్రము నుపయోగించి యా యా యవయవములను బైటికి దీసివేయవలెను.

శిరస్సు ఛేదింపవవుడా శిశువుయొక్క యక్షికూటమున గర్భశంకును ఉపయోగించి వెలికిదీయవలెను. మరియు "బాహుం ఛిత్వాంసవక్తస్య వాతాధ్మాతో దరస్యచ, విదార్య కోష్ఠమంత్రాణి బహిర్వా సంనిరస్యచ, కటీసక్తస్య తద్వచ్చ తత్కపాలాని దారయేత్" భుజ శిరస్సు అడ్డుపడి వాతముచేత పొట్టఉబ్బి యుండువవుడు బాహువులను దెగనరికి కడుపును పేగులను చీల్చి వెలికి దీసివేయవలెననియు, పిరుదులు తగులుకొన్నయెడ తొడలను నరికి ఆ తుండ్లను పై రీతిగనె వెలికిదీయవలెననియు బోధించుటయేగాక "యద్యద్వాయు వశాదంగం సజ్జేద్గర్భస్య ఖండశః, తత్త చ్ఛిత్వా హరే త్సమ్యక్ రక్షేన్నారించ యత్నతః" అక్రమ ప్రసవములయందు వాతముచే యే యే భాగము నిర్గమన ద్వార విరోధమును చేయునో యా యా భాగమును తునక తునకలుగా నరికి బైటికి దీసివేసి ప్రయత్నముచే గర్భిణిని సంరక్షింపవలెనని బోధించుచున్నది.

శస్త్ర చికిత్సల కనుకూలమగు యంత్రములు శస్త్రములు క్షారములు మొదలగునవి వివరముగ చెప్పుటచేతను వాని వాని స్వరూపములను భేదములు మొదలగునవి నిరూపించుటచేతను శస్త్ర చికిత్సలకు గావలసిన యావశ్యకమగు సామగ్రుల నన్నింటిని శస్త్రకర్మకు పూర్వమె నిలవ చేసికొని యుంచవలెనని సుశ్రుత. సూ. 8 అధ్యాయమున బోధించుటచేత నిక్కాలమువారలవలెనె పదార్థముల నన్ని వకచోటూరి జేర్చి యుంచుకొనుచుండిరని తెలియవచ్చుచున్నది అటుల గ్రహింపబడిన యంత్ర శస్త్రాది సామగ్రులను నానావ్యాధి భేదములచేత నా యా శస్త్రములను యంత్రములను నుపయోగింపవలెననెడి విధులు చూడ వారి వారి సంపూర్ణానుభవజ్ఞాన గరిమచేత నేర్పాటు చేసిరని యూహింపవలసినట్లున్నది.

మరియు పైనుదాహరణముగ నుపరచిన యుదరరోగ శస్త్రకర్మను అక్రమ ప్రసవములయందలి శస్త్రకర్మను విచారించిచూడ నిక్కాలపు మత్సర రహితులగు శస్త్ర చికిత్సా విశారదులచే గొనియాడబడునట్లున్నవిగాని కేవల హాస్యాస్పదములుగా నున్నట్లు గానరావు మరియు నా శస్త్ర చికిత్సలలోగూడ రాచకురుపులు, అశ్మరి, అర్శోరోగము, అంతర్విద్రధులు, నేత్రవ్యాధులు, గళరోగములు మొదలగువానియందు వారికింగల శస్త్ర చికిత్సా నైపుణ్యమును చూడ గడచిన రెండువేల సంవత్సరములకు పూర్వమె యింతటి యంత్రశస్త్ర సామగ్రితో చికిత్సా సౌకర్యమునకై యా యంత్రశస్త్ర సామగ్రులలో భేదములు కల్పించి తదనుకూలముగ శస్త్రకర్మలు గూడ నెనిమిది విధములని నిర్ణయించి శస్త్రకర్మల నాచరించుచు ప్రపంచమునకు మేలుచేయుచుండుట నిక్కాలపువారలకు మిగుల నాశ్చర్యమనుటకు సందేహమేమియులేదు.

ఆకులు అలములచేత మానములను కాపాడుకొను చుండిరని చరిత్రకారు లుద్ఘోషించు నా యనాగరిక కాలముననె మన ఆర్యులు శస్త్ర చికిత్సలయందు ఇక్కాలపు శస్త్ర చికిత్సలకన్న మున్నత స్థానము నందినట్లు పై వాక్యముల నెరుంగదగు.

మరియు శస్త్ర యంత్రాది సామగ్రులచేతను, శస్త్రకర్మలయందలి నిపుణతచేతను కూడికొనియున్న నాయుర్వేద శస్త్ర చికిత్సలే లుప్తముగాక క్రమముగ పరంపరలచే లక్ష్య లక్షణములతో నింతకాలమువరకు ననుసరించుచుండి వచ్చిన యెడల నెంతటి మహోన్నత పదవి యందుండుడుమో జెప్పజాల.

మరియు సుశ్రుత సూత్రస్థానమందలి 1. 7. 18 20. 21. 22 23. 24 25. 26. 27. అధ్యాయములను, చరకమున చికిత్స 13 వ అధ్యాయమును, వాగ్భట సూత్ర. 26. 27. 28. 29. 30. అధ్యాయములను పకటూరిఅయినను చదివిన పురుషుడు ఆర్యులకు శస్త్రచికిత్సయందు ప్రవేశములేదను బుద్ధిమాలిన్యమును నిశ్చయముగ విడనాడగలడని దృఢముగ చెప్పగలను.

ఇట్లు సమగ్రమగు ననాదిశస్త్ర చికిత్సల నన్నిటిని బుగుప్సాకరములనిదలచి యన్యాయముగ నిరక్షర కుక్షులగు మంగలులపాలుచేసిన మనబుద్ధి వైచిత్ర్యమున కేమనవచ్చును?

రసశాస్త్రము, ప్రయోజనము

మరియు నార్యులు అష్టాంగ విశిష్టమగు చికిత్సా శాస్త్రమున నిపుణులై నవిగాక రసశాస్త్రమును కూడ నుపజ్ఞులైరి. ఇట్టి నాగార్జునాది మహాసిద్ధులచే విరచితములగు "రసార్ణవ రససిద్ధి మన్థాన భైరవ రససారములు" మొదలగు గ్రంథములవల్ల తాంత్రిక యుగమున మహోన్నతదశయందున్నట్లు పెక్కు చరిత్రములనుండి వెల్లడియగుచున్నది. ఆ తాంత్రిక వైద్య ప్రతిపాదకమగు గ్రంథములలోని విషయములు కేవల రోగ నివృత్త్యుపాయములను బోధించుటయెగాక ప్రాపంచికోపయోగములగు మహదైశ్వర్యప్రాప్తి హేతువగు వజ్రవైడూర్యాది రత్నములయొక్కయు సువర్ణముయొక్కయు నిర్మాణమును చెప్పుటతో త్సి నొంటక ఐహిక సుఖానుభవానంతరము శాశ్వతమగు పరసుఖమునకు కూడ మార్గదర్శియగు నా పాదరసమునుండియే లోహసిద్ధితోపాటు దేహసిద్ధి కూడ కాగలదనియు తద్వారా జీవన్ముక్తి యనియు సిద్ధాంతపరచిరి.

ర స శా స్త్ర వి వ ర ణ ము

రసశాస్త్రము రసఖండ చికిత్సాఖండ రసాయనఖండ మంత్రఖండ వాదఖండము లని యైదు విధములుగ విభజింపబడెను. అందు రసఖండము, అభ్రకము—వైక్రాంతము మొదలగు ఖనిజ పదార్థములు బంగారు, వెండి, ఇనుము, మొదలగు లోహములు, వజ్రములు వైడూర్యములు, ముత్యములు మొదలగురత్నములు వీనియొక్క యుత్పత్తిభేదములు స్వరూపము మొదలగువానిని వర్ణించుచు పై పదార్థములు చికిత్సోపయోగమగునట్లు వాని శుద్ధి మారణ సత్వపాతన ద్రుతులను నాలుగువిధ పరిణామములను శోధనమారణాదుల కావశ్యకమగు యంత్రములు మూసలు మొదలగు వాని లక్షణములు వాని పరిభాషలను బోధించు భాగము.

చికిత్సాఖండము—శోధన మారణ సత్వపాతనద్రుతులచే పరిణామరూపమగు అభ్రక సువర్ణ లోహాది పదార్థములచేతను తత్తద్రోగ నాశకమగు ఔషధముల బోధించుభాగము.

మంత్రఖండము—మంత్రములచే జ్వరాదిరోగ శామకమును, అపస్మారాది మానసిక రోగనాశకమును బోధించుభాగము.

వాదఖండము—వజ్రములు, వైడూర్యములు, పద్మరాగము మొదలగువానిని నిర్మాణముచేయు విధానమును బంగారు, వెండిని చేయు విధానమును బోధించు భాగము.

రసాయనఖండము—వ్యాధి సామాన్యమును బోనడచి ముదిమి రాకుండునటు లౌషధ ప్రయోగముల ఖేచరాది గమనమున కనుకూలమగు ఘుటికా ప్రయోగములను, దేహసిద్ధి, జీవన్ముక్త్యుపాయములను బోధించుభాగము.

ఈరీతి నైదు ఖండములను విస్తరమగు విషయములతో పెక్కు గ్రంథములు వ్రాయబడియున్నవి.

పై వాదఖండ, మంత్రఖండ, రసాయన ఖండమునందలి విషయము లిక్కాలపు వారికి నతిశయోక్తులుగ దోచుచున్నను, ప్రకృతము మనము వినెడి చూచెడి విషయములలోనగు ఫల్స్ డైమండ్సు, జర్మన్ సిల్వర్, కన్నడియన్ గోల్డ్, ఆకాశయానము మొదలగునవి జ్ఞప్తికి దెచ్చుకొనిన వాని నతిశయోక్తులని యూహింపజాలరని తలచెదను.

మిగత రసఖండ చికిత్సా ఖండము విషయమై సర్వజన సామాన్యముగ నిర్వివాదాంశమె. ఈ రసశాస్త్ర వి యములను గురించి డాక్టర్ పి. సి. రాయ్‌గారు వ్రాసిన హిందూ కెమిస్ట్రి, యను పుస్తకమును చూచిన చక్కగ విశదముగాగలదు.

కాయచికిత్సయొక్క యౌన్నత్యము, క్షీణ్యము

ఆర్యులు చిరకాలమునకు పూర్వమె, చికిత్సా శాస్త్రమున మిగుల ఖ్యాతిగాంచిరనియు, అవాప్తిలోత్పత్తిగలవారనియు పాశ్చాత్య విద్వద్వైద్య ప్రకాండు లనేకులు ఒప్పుకొనిన యభిప్రాయములతో గొన్నిటిని సూచించెదను. లండన్ కింగ్స్ కాలేజిలో నుండు ఎం. డి. యన్. ఆర్. అండ్ యల్. యన్. ఉపపదధారులగు డి. యస్. రోవ్ దొరవారను నౌషధి తత్వశాస్త్ర పండితు లిట్లు సెలవిచ్చిరి. "ఇప్పటి వైద్యశాస్త్రజ్ఞులుగానున్న యనేక విషయములను గురించి హిందువు లాదికాలమందునే యనేక విధములగుచికిత్సలను ప్రయోగములతో గనిపెట్టిరని గూడ జూపజాలిన హిందువులనైపుణ్యము వారిశాస్త్రముయొక్క ప్రాచీనతయు, అవాప్తిలోత్పత్తియు దెలుపుచున్నవని నా యభిప్రాయము" మరియు ప్రొఫెసర్, హొరెస్ హెమాన్, విల్సన్, సర్ హంటర్ విలియం, కర్నల్ క్లార్కు ఐ. యం. యస్. సర్జన్ జనరల్ కలకత్తా, కర్నల్ కింగ్ ఐ. యం. యస్. సర్జన్ జనరల్ బర్మా మొదలగు పాశ్చాత్య వైద్య పుంగవులు కూడ స్తుతించుటకు నవకాశమును బొందిన యాయుర్వేద చికిత్సాశాస్త్రము ఇతర శిల్ప శాస్త్రములవలెనె యనేక కారణములచేత క్రమ క్రమముగ క్షీణించుచు వచ్చెను.

అట్లు క్రమ క్రమముగ క్షీణించుచు వచ్చినను చికిత్సా శాస్త్రమనునది యితర తర్క వ్యాకరణాది శాస్త్రములవలెగాక ప్రాణి సామాన్యమునకును నాధారభూతమగు శరీర సంరక్షణ కత్యావశ్యక మైనదగుటచేత ఉపద్రవము బొందుచున్నదైనను ఆర్యవిద్యల యందు ప్రేమంగల కొందరను దేశీయులచేతను నా యా కాలములయందలి ప్రభువుల చేతను నా యాకాలమున కొంత కొంత [illegible] గాపాడుటచేత నిర్మూలము నకు నిట్టి హీనస్థితిలోనైనను చూచుట కవకాశమైనది

ఆయుర్వేద [illegible]

ఇటీవల కొంత కాలమునుండి యాయుర్వేద చికిత్సా శాస్త్రము [illegible] శ్రీ శ్రీ శ్రీ [illegible] రాజ్యాధి [illegible] శ్రీ [illegible] గారి రాజ్య తంత్రాది [illegible] నా యా దేశములయందు [illegible] విశేషాభివృద్ధి చేయుటచేతను [illegible] కలకత్తా నగర వాస్తవ్యులగు [illegible] శిరోమణులని ప్రఖ్యాతిచెందిన శ్రీ శ్రీ [illegible] మూలమూర్తి కవిరాజ ద్వారకానాథసేన్ [illegible], ఆయుర్వేద విశారద కవిరాజ విజయరత్నసేన్ కవిరంజనులవంటి మహనీయులు మహామహోపాధ్యాయులను రాజకీయగౌరవబిరుదము లొసగుటచేతను తిరిగి నాయుర్వేద మంకురితమై నలువిసల వ్యాపించుట కవకాశమైనది బెంగాల్, హిందూస్థాని, మహారాష్ట్ర, ఆంధ్ర, కర్ణాట, ద్రావిడాది దేశభాషలలో నాయుర్వేదీయ గ్రంథములగు చరక సుశ్రుతాదులు భాషాంతరీకరింపబడుటయేగాక నాంగ్లేయభాషయందుకూడ భాషాంతరీకరింపబడి పెక్కు గ్రంథములు ముద్రితములై యున్నవి

చిరకాలమునకు పూర్వము అనగా ఎ. డి. 400 వ ఆరబ్బువారు మన భారతీయ విఖ్యాత వైద్యశాస్త్రమును వారి యరబ్బీ భాషయందు మున్ముందు పరివర్తనము చేసిరనియు దానినుండి గ్రీకు దేశీయులు వారి స్వభాషకు మార్చుకొనిరనియు మనలకు చరిత్రలవల్ల దెలియుచున్నట్లులె ఇక్కాలపు శాస్త్రాభిమానులగు మహనీయులు నాయుర్వేదీయ గ్రంథములను వారి వారి స్వభాషలలో మార్చుకొనుటచేత కేవల భరతఖండ వాసులేగాక ఇంగ్లండు మొదలగు దేశీయులు కూడ దెలుసుకొనుటకు అవకాశమైనది

కలకత్తా రాజ్యమున నాయుర్వేదాభివృద్ధి

ఈవిధముగ వభివృద్ధికి వచ్చుచున్న నాయుర్వేదీయ చికిత్సలను బంగాళాదేశము నందు గత సంవత్సరమున గిర్తిశేషులైన యాయుర్వేద విధియనంబరగు మహామహోపాధ్యాయ కవిరాజ ద్వారకానాథ సేన్ కవిరత్నమువారి పాశ్చాద్గురువర్యులును సర్వ తంత్ర స్వతంత్రులును చరక చతురాననులని ఖ్యాతిగాంచిన శ్రీ గంగాధర కవిరాజులవారు వంగ దేశమున నవతరించి చరక సుశ్రుతాది గ్రంథములకు చక్కని వ్యాఖ్యానములు రచించి దేశమునకు మహోపకారమును చేసినదేగాక శాస్త్ర సామాన్యమున వారికింగల యసమాన పాండిత్యముచేత తర్క వ్యాకరణసాంఖ్య ధర్మశాస్త్రాదులకు కూడ వ్యాఖ్యానముల రచించి శాస్త్ర సామాన్యమును శిష్యులకు బోధించినదిగాక అభిమానశాస్త్రమగు నాయుర్వేద శాస్త్రము నిక్కాలపు ఆయుర్వేద మహోపాధ్యాయులకు ఖ్యాతిగాంచిన పై మహా మహోపాధ్యాయ [illegible] కును రాజేంద్రకవిరాజ్ మొదలగువార్కును లక్ష్యలక్షణములు బోధించుటచేతను వారి శిష్యపరంపరలనుండి బంగాళా దేశమందును నా ప్రాంత్యదేశ ములయందును నాయుర్వేదము వ్యాపించుట కవకాశము గలిగి యున్నతస్థితికి వచ్చు చున్నయది

బొంబాయి రాజ్యమున నాయుర్వేదాభివృద్ధి

బొంబాయియందు గడచిన 13 సంవత్సరములుగ భారత భూషణ ఆనరెబిల్ డాక్టర్ ఎర్. బాలచంద్ర కె. టి. యల్. యం పే పి డాక్టర్ దేశముఖ్ యం డి డాక్టర్ పోపట్ రాం యల్ యం యస్ జే. పి మొదలగువారలచే నొక యాయుర్వేద విద్యాలయము స్థాపింపబడి యందు లక్ష్య లక్షణ పురస్సరముగ నాయుర్వేదమును బోధించుటకు తోడుగ పాశ్చాత్య చికిత్సలయందలి యనాటమీ లోనగు భాగములను కూడ చేర్చి బోధించుటవలన నాయుర్వేద ప్రచారము బొంబాయియందును నా ప్రాంత్యముల యందును వ్యాపించుచున్నది

మరియు పై యాయుర్వేద విద్యాలయమున నుత్తమ పరీక్షయం దుత్తీర్ణులైనవారిలో కొందరగు స్వదేశ సోదరీమణులు కూడ నుండుటచే నాయుర్వేద ప్రచార మధికముగ నున్నదని వేరు చెప్పనక్కరలేదు

మరియు నీ యాయుర్వేదమును వింక నెక్కుడుగ వ్యాపింపచేయవలెనని బద్ధ కంకణులైన డాక్టర్ ఎర్ బాలచంద్ర కే. టి. గార్ల ఆయుర్వేద మహోపాధ్యాయ శంకర దాజీ శాస్త్రీపదెనార్లయొక్కయు, ప్రోత్సాహబలముచేతను బొంబాయి నగర సమీప మందు గోదావరీ మహానదికి జన్మస్థానమనదగిన పంచవటీ క్షేత్రమను ప్రసిద్ధిచెందిన నాసికపురమునందు శ్రీ శ్రీ శ్రీ దర్భాంగ సంస్థానాధీశులగు హానరెబిల్ రామేశ్వరసింగ్ మహారాజులవారి పరిపోషణ మనుసరించిన శ్రీ పదాజీ యాయుర్వేద విద్యాపీఠమను నొక మహాసభను స్థాపించి ఈ సభాముఖమున నా యా ప్రాంత్యముల కల యాయుర్వేద వైద్యులకును, వైద్యములకును మిగుల ప్రోత్సాహము చేయుట , నాయుర్వేద చికిత్సలు శాస్త్రము కూడ బొంబాయియందును మధ్యరాష్ట్రమందును శాఖోపశాఖలతో వర్ధిల్లు కొనుట కవకాశమైనది.

చెన్నరాజధానియందలి యాయుర్వేదాభివృద్ధి

చెన్నపురియందు శ్రీ కన్యకాపరమేశ్వరీసభావారలు 12 సంవత్సరములకు పూర్వ మాయుర్వేద వైద్యశాలను 7 సంవత్సరములకు పూర్వ మాయుర్వేదకాలేజిని స్థాపించి తద్వారా [illegible] చేయించుటయేగాక పంజాబ్, బెంగాల్, [illegible], మైసూర్, మలబార్ మొదలగు దూరదేశములనుండి వచ్చి విద్యాభ్యాసము చేయు విద్యార్థులకు [illegible] లోనగి యాయుర్వేదమును లక్ష్య లక్షణ పూర్వకముగ బోధించుటకు [illegible] డాక్టర్ శ్రీంగారపు మొదలియార్, [illegible] యల్ యమ్ గారి యొక్కయు, డాక్టర్ యస్ వెంకటస్వామినాయుడుగారు, యం బి సి. యం. గార్లయొక్కయు సహాయముచేత నాంగ్లేయ చికిత్సయందలి యనాటమీ, ఫిజియాలజి, మెటీరియా మెడికా, హైజిన్, కెమిస్ట్రీ, ఫిజిక్సుంతోటి కూడ నాయుర్వేద విద్యాదానము చేయించుచుండెను, ఆనరబిల్ జస్టిస్ వి కృష్ణస్వామయ్యర్ బి. ఎ బి ఎల్ గారు, చెన్నపురిలో శాఖాభూతముగు మైలాపూరునందు నాయుర్వేద వైద్య శాల పాఠశాలలు స్థాపించి, చికిత్సా దాన వైద్య దానములు చేయుచుండెను, చెన్న రాజధానియందు నాయుర్వేదము వ్యాపించి [illegible]

కేరళ దేశమున నాయుర్వేదాభివృద్ధి

మలయాళ దేశమందలి అనంతశయనము కొచ్చి కొల్లంగోడు మొదలగు సంస్థానాధిపతులచేతను, నా యా సంస్థానాధిపతులచేతను [illegible] పూర్వము "ఆర్యవైద్య సమాజము" అను నొక వైద్యసభను స్థాపించి దానినుండి విద్యాభ్యాసము చేయువార్కు సహాయ్యాదులచే విద్యాదానము చేయుచు [illegible] కొట్టక్కాలి నా ప్రాంత్యమునులో నొక [illegible] వైద్య [illegible] విద్యార్థుల కుత్సాహజనకముగు బహుమానముల [illegible] సంతోష మగునట్లు [illegible] మలయాళదేశమందుగూడ నాయుర్వేదాభివృద్ధి [illegible]

కర్ణాటక దేశమున నాయుర్వేదాభివృద్ధి

దక్షిణాపథమందలి యార్య విద్యలకెల్ల [illegible] కర్ణాట రాష్ట్రమునకు రాజధానియైన మహీసూరు నగరమున శ్రీ శ్రీ కృష్ణరాజ ఒడయార్ బహద్దర్ జి సి ఎస్ ఐ మహారాజులుంగారు [illegible] శాస్త్రములను [illegible] మహాపాఠశాలల స్థాపించి [illegible] అభివృద్ధికి తెచ్చినట్లులె యాయుర్వేదమును కూడ అభివృద్ధి [illegible] అత్యధికముగ నభివృద్ధి జేయుదలచి యందుకై యొక యాయుర్వేద [illegible] స్థాపించి యందు విద్యార్థులకు నాయుర్వేద [illegible] యనాటమీ, ఫిజియాలజీ వగైరా ఆంగ్లేయ చికిత్సా [illegible] వారి ద్వారా వారి రాష్ట్రమునందలి [illegible] ప్రచారమునం జేయ బద్ధకంకణులైన శ్రీ మహారాజులు [illegible] వారలమై యుండవలెను ఆయుర్వేద ప్రచారమునకు [illegible] శ్రీ మైసూరు మహారాజులంగారివలెనే [illegible] వారి వారి రాజ్యమున నాయుర్వేద కలాశాల వైద్యశాలలు స్థాపించి ప్రచారము చేసినచో నాయుర్వేద మతిశీఘ్రములో సర్వత్ర వ్యాపించుననుట కొంతయు సందేహము గలదా.

సర్వత్రాయుర్వేదాభివృద్ధి

మరియు బరోడా జయపూర్ గ్వాలియర్ [illegible] కాశ్మీర్ మొదలగు రాజ్యములయందు ఆ యా సంస్థానాధీశులచేత సంస్కృతవిద్యలన్నియు నభివృద్ధి చేయబడుచున్నట్లులే ఈ యాయుర్వేదశాస్త్రము మాత్రము విద్యార్థులకు బోధపరింపబడుచు కేవలము శాస్త్రమును మాత్ర మభివృద్ధి చేయింపబడుచుండుటయం దెలియవచ్చుచున్నది [illegible] బరోడా మొదలగు రాజ్యాధిపతులు లక్ష్య లక్షణ ప్రధానముగు నీ చికిత్సా శాస్త్రమును లక్ష్యమును బోధింపకపోవుట [illegible]

అధికముగ నశించిన యాయుర్వేదాంశములు

చికిత్సాశాస్త్రము కేవల పఠనమాత్రము చేతను కేవలాభ్యాసము మాత్రము చేతనుకూడ, ప్రయోజనము లేనిదగుటంజేసియు కేవల మౌషధైకసాధ్య చికిత్సలుమాత్రము కొంతవరకు లక్ష్య లక్షణములగు పరంపరలు [illegible]. కేవల శస్త్రసాధ్య చికిత్సలకు మాత్రము లక్షణము కొంత దెలియుచున్నను సభ్యానభాగము కేవల సుశ్రుత గ్రంథమందలి చరిత్ర మాత్రావశిష్టమైయున్నది మరియు, ప్రత్యేక స్వతంత్ర చికిత్సలని ప్రసిద్ధిజెందిన, కన్నులు, చెవులు, ముక్కు, గొంతు మొదలగు, శాలాక్య చికిత్సలలో లక్షణ జ్ఞానము కొంతయుండినను సభ్యాస [illegible] విదేహ మహారాజగారి తోడనే గతించినట్లుండుటచేతను స్వప్నావస్థయందుకూడ మన వారికి నేత్రాదిశాలాక్య తంత్ర చికిత్సలు ప్రత్యేక చికిత్సలని గోచరము గాకుండుట యాశ్చర్యము గాదు.

మరియు ప్రసవ శాస్త్ర, శరీర శాస్త్ర, విష శాస్త్రాదులన్నియు నాయుర్వేదమునందు విపులముగనున్నను నవ్వియు నిక్కాలపు వైద్యబ్రువుల కాకాశ మీమాంసగా దోచుచున్నయవి.

ఓషధి తత్వశాస్త్రము గుణపాఠములన్నియు ఆటవిడుపు పద్యములవోలె వల్లించుటలో వర్యవసానమగుచున్నవి.

రసశాస్త్రమునందలి ఐదు ఖండములలో చేరిన ఖనిజ పదార్థములు వాని శోధన మారణాదులలో కొంతజ్ఞానమున్నను యంత్రాది నిర్మాణములు వానినుండి రసశోధనాదులు, రసాయన సిద్ధఘుటికా నిర్మాణము, వాదఖండమందలి రత్నాది నిర్మాణము మొదలగు ప్రక్రియలు కైవారములను జూపెడు భట్రాజుల వాక్యావళులకన్నను నీచస్థితిలోనున్నయవి.

ఆ యు ర్వే ద మ హి మ

చిరకాలమునకు పూర్వము లక్ష్యలక్షణములతో ప్రఖ్యాతిగాంచిన చికిత్సాశాస్త్రము ప్రకృతము పెక్కు విషయములయందు మనవారికింగల జ్ఞానము లుప్తముగానున్నను, కేవల మౌషధ సాధ్యవ్యాధులలోగూడ యత్కించిత్ జ్ఞానముగల చికిత్సకులనువారిచే నుపయోగించెడు సామాన్యపు మందులు క్రూరములగు వ్యాధులను నివర్తి చేయుటలో నద్వితీయములని సుప్రసిద్ధ పాశ్చాత్య వైద్యవరులచేగూడ గొనియాడబడుచుండ నాయుర్వేదముయొక్కయు యందలి చికిత్సాతిశయములయొక్కయు మహిమను వర్ణింపజాలను. ఈ రీతి చికిత్సాబ్రువులచేత నుపయోగింపబడు మందులయందలి యోషధులకే ఇట్టి గౌరవమున్న నార్య వైద్యమును సాకల్యముగ లక్ష్య లక్షణములతోడ నభ్యసించినచో నూటికొక వ్యాధియైనను విఫలము నొందదని యూహించుట యబ్బురమా.

ఆయుర్వేదము నభివృద్ధి చేయుమార్గములు

చిరకాలమునకు పూర్వము మిక్కిలి ఖ్యాతిగాంచిన శస్త్ర చికిత్స ప్రసవ చికిత్స మొదలగు చికిత్సలను తిరుగ వృద్ధిచేయవలెనన్నచో పరస్పర మాత్సర్యములు విడనాడి పాశ్చాత్యులవలెనే గురుముఖమున లక్ష్య లక్షణములుగ ఆయుర్వేద చికిత్సల నభ్యసించి మనలకు కేవల మభ్యాస భాగములో లుప్తమై గగన కుసుమములంబోలియున్న శస్త్రాది చికిత్సల నన్నిటిని ప్రకృత మాయా ప్రత్యేక చికిత్సలయందు లక్ష్య లక్షణములచే ప్రసిద్ధి జెందిన పాశ్చాత్య వైద్యపుంగవుల సాహాయ్యముచే నభ్యసించిన నాయుర్వేద శస్త్రాది చికిత్సా భాగములన్నియు నచిరకాలములోపలనే మహోన్నతికి దేగగలుగుటకు సందేహములేదు

ఇట్లు పాశ్చాత్య చికిత్సకుల సాహాయ్యముచే నభ్యసించి అంతటితో తృప్తిజెందక ప్రతి క్షణకాలమున నాంగ్లేయ వైద్యవరులు నవీన నవీన విషయముల నెట్లు ఊహలచే గనుగొని లక్ష్య లక్షణములతో సిద్ధాంతపరచుచుందురో యటులె "ఆచార్య స్సర్వచేష్టాసు లోక ఏవహి ధీమతః" అను శుక్రాచార్యోక్తిని స్మరించుచు మహాజనుల పద్ధతుల నవలంబించి నవ నవ విషయములయందు బుద్ధిని ప్రవేశింపజేసి క్షణకాలమును కూడ వృథా వ్యయము చేయక విద్యార్జనయం దాసక్తులుగానుండుట ముఖ్యకర్తవ్యమైనదిగా నెంచుకొని ప్రత్యహముం దాముజేయు నభ్యాస సంపత్తిచేత సంపాదించిన క్రొత్త క్రొత్త విషయములను ప్రచార పత్రముల మూలమున ప్రచురపరచి పలుదేశములయందలి పండితుల చర్చ కవకాశముం గలుగంజేసి సిద్ధాంతములను గ్రంథరూపముగ వేర్పరచుటయు విద్యార్థులకు పాఠ్య ప్రవచనములచే వెల్లడి పరచుటయు నత్యావశ్యకముగ జేయుటచే నాయుర్వేదము తిరిగి మహోన్నదశకని రాగలదని నొక్కిచెప్పవలెనా.

ఆయుర్వేదాభిమానులకు విజ్ఞాపనము

ఓ భారతీయులారా, యార్యసంతతివారమైన మనము మన దేశ కాల, ఆచార, ప్రకృతి, మొదలగువానికి కొంచమైనను విరోధము లేకుండ మనదేశముయొక్క శీతోష్ణస్థితుల ననుసరించి నిరామయుడగు భగవంతుని నిర్హేతుక జాయమానకటాక్షముచేత సృజించిన ధర్మార్థకామ మోక్షములనెడు చతుర్విధ పురుషార్థములకు సాధనభూతమైనసి స్వాస్థ్యభూతమున కనుకూలమగు శస్త్రాది చికిత్సాంగములతో రాజిల్లెడు నాయుర్వేదము నభివృద్ధిజేయుటలో తగు సర్వ ప్రయత్నములుగలవారలై యా యా పట్టణములయందు నాయుర్వేదాభివృద్ధికై స్థాపించియున్న యార్యవైద్యశాల కళాశాలల నభివృద్ధి కిం దెచ్చుచు లేనిచోట్ల వైద్యశాల కళాశాలలను స్థాపించుచు శిథిలములగు నాయుర్వేదీయ గ్రంథములను ముద్రించుచు సాధ్యమగునంతవరకు నా యా దేశ భాషలలో సులభశైలిని గ్రంథముల రచించి ప్రచారము జేయుచు మన సోదరీ సోదరులకు నీ యాయుర్వేదముం గరపి మన యావజ్జీవితకాలము దృఢగాత్రులమై యాయురారోగ్యముతో నుండు నటు లాశీర్వదించుచుండెడి యా పరాత్పరునియందు కృతజ్ఞతగలవారమై యుండవలెనని సకల సప్పాదయ విధేయుడనై విన్నవించుచున్నాడను.





శ్రీమతి కొటికలపూడి సీతమ్మగారు :—ఈమె ఆంధ్రమున సంస్కృత మృదుమధుర కవిత్వమును చెప్పనేర్చిన వనితామణి. ఈమె కాపుర స్థలము రాజమహేంద్రవరము.

తిరుపతి వేంకటేశ్వర కవులు:— వీ రిరువురును శతఘంటా కవులు వీరియాశుకవితా నైపుణ్యము మహోన్నతమైనది. వీ రనేక గ్రంథములకు గర్తలు సామాన్యజనులును, గొప్ప సంస్థానాధిపతులును వీరి శక్తిసామర్థ్యములకు మెచ్చి యనేక బహుమతు లొసంగియున్నారు. వీరు మంచి యోగ్యతగలవారు. సంస్కృతమునను, నాంధ్రమునను సమానప్రజ్ఞ వీరికి కలదు

[ఈ ఛాయా చిత్రాలు 1911 విరోధికృత్ సంవత్సరాది సంచికలో ప్రకటించబడినవి. సం.]



కొటికలపూడి సీతమ్మగారు

తిరుపతి వేంకటేశ్వర కవులు

చమత్కార చంద్రిక

మ. రా. రా. శ్రీ మంగిపూడి వేంకటశర్మగారి విరచితము

[1911 విరోధికృత్ సంవత్సరాదిసంచికనుండి]

ఆ. వె. కుతిక నలుపుగాని శితికంఠుఁడా గాఁడు
పాము గాదు నెమలిపక్షి గాదు
గంతులిడుచు నడుచుఁ గాని కప్పయుఁ గాదు
దీనిభావ మేమి? తెలుపరయ్య!

గీ. వెలయు వర్ణత్రయంబున వృక్ష మొకటి
మొదటి వర్ణద్వయంబునఁ బొదలు గజము
అమరు జంబీర మంత్యద్వయంబు వలన
వృక్ష మేదియొ ? తెల్పుడీ! విబుధులార !

ఆ. వె. కనులు మూయఁ డెప్పుడుఁ గ్రతుభుజుండును గాఁడు
వాలముండుఁ గాని పాము గాదు
తీర్థసేవ సేయు దేవభక్తుఁడు గాఁడు
దీని భావమేమి తెలుపరయ్య!

తే. గీ. పక్షివర్యుండు పరగుఁ బంచాక్షరముల
వాని తలఁదీయఁ క్షుద్రదేవత జనించు
వాని తలఁదీయఁ దక్కెడ జాను మీరు
దాని ప్రథమాక్షరముఁ దీయఁ దనరు నృపతి.

ఉత్తరములు:— . ఊరపిచ్చుక. . దానిమ్మ. . చేప . కపోతరాజా.

హ రి క థ

మ. రా. శ్రీ అజ్జాడాదిభట్ల నారాయణదాసుగారిచే వ్రాయఁబడినది

[1911 విరోధికృత్ సంవత్సరాదిసంచికనుండి]

ఆస్తిక్యమును ధర్మాధర్మములును సర్వజన మనోరంజనముగ నృత్య గీతవాద్యములతో నుపన్యసించుట హరికథ యనఁబరగు. అట్టియోపన్యాసకుఁడు కథకుఁడనఁబడును. దైవభక్తియు సత్యము భూతదయయు హరికథ యందలి ముఖ్యాంశములు. దేవుని గొల్చి తరించిన ప్రహ్లాదాది పరమ భాగవతుల చరిత్రములును సావిత్రీ ప్రముఖ పతివ్రతా చారిత్రములును హరిశ్చంద్రాది వీర చరితములును దెల్పినచో మంచి యభివృద్ధి యగునని వాల్మీకి వేదవ్యాసుఁడు మొదలగు మహర్షులు కావ్య పురాణేతిహాసంబులఁ బన్నిరి. నారదుఁడు దొట్టి పరమ మునులు భగవన్నామ సంకీర్తనము సేయుచు నాడుచు బాడుచు లోకులం దరింపఁజేసిరి.

శ్లో. వీణావాదన తత్వజ్ఞ శ్రుతి జాతి విశారదః,
తాలజ్ఞ శ్చాప్రయాసేన మోక్షమార్గం నియచ్ఛతి.

అను యాజ్ఞవల్క్య స్మృతివచనానుసారముగ యోగముచేతను సంగీతముచేతను దక్క వేరు మార్గమున మోక్షము సాధింపరాదనియు యోగముకన్న నిరపాయమగు సంగీతావలంబనముచేత,

శ్లో. గాయం శ్చరిత్రాణి రథాంగపాణేః
నృత్య న్నిరస్తాఖిల కర్మబంధః,
నిరంకుశ స్సర్వసమో విరాగీ
కైవల్య మభ్యేతి ముకుందభక్తః.

అను నారద స్మృతి ప్రకారము సర్వ వస్తువులయందు వాసుదేవభావనచే మనోవాక్కాయ కర్మములచే దేవుని భజించుచు సర్వజనులకు దైవభక్తిని బోధింపఁదగు మోక్షసాధనము సంగీతముకన్న వేరులేదని రూఢిగ దెలిసిన పురందర విఠ్ఠలాది వాగ్గేయకారు లీ కలియుగమున గీత ప్రబంధములు విరచించి యాడుచు బాడుచుం బరులఁ దరింపచేసి తాము తరించిరి.

శ్లో. తస్య గీతస్య మాహాత్మ్యం కే ప్రశంసితు మీశతే,
ధర్మార్థ కామమోక్షాణా మిద మేవైకసాధనమ్,

అను శాస్త్రముంబట్టి వాగ్గేయకార సత్తముఁడగు వాల్మీక మహర్షి శ్రీ మద్రామాయణ మను గీత ప్రబంధ మొనరించి కుశలవులచే జగదాహ్లాదకరంబుగఁ ద్రేతాయుగంబునఁ బాడించెను. భరతముని ప్రముఖుల నాదికాలమున "శివస్తోత్ర ప్రయోజ్యాని మోక్షాయ విదధే విధిః" అని బ్రహ్మ గచితములగు మద్రకాది గీతములను శివసన్నిధిం బాడిరి. కలియుగమునందు ప్రాచీనులలో సుప్రసిద్ధులగు వాగ్గేయకారులు జయదేవుఁడు గీతగోవిందమును, నారాయణతీర్థులు శ్రీ కృష్ణ లీలా తరంగములును, దీక్షితులు కృతులును విరచించిరి ఆంధ్ర భాషయందు గూడ క్షేత్రయ్యుఁడు, రామదాసు, త్యాగరాజు, సుబ్రహ్మణ్యకవి, గోగులపాటి కూర్మన్న మొదలగు మహానుభావు లుభయ తారకముగ గీత బంధముల గావించి ప్రఖ్యాతి వడసిరి. కొద్దికాలమునుండి మహారాష్ట్రము మొదలగు పెక్కు దేశంబులలో సంగీత సాహిత్య విశారదులు కొందరు జీవనార్థమై కథకవృత్తి నవలంబించి హరిభక్త వేషంబుల ధరించి దైవభక్తిని ధర్మాధర్మములను జనులకు బోధించుచు పౌరాణికులు కథకులు భాగవతులు దాసులు మొదలగు సంజ్ఞలం బరగుచున్నారు.

శ్లో. విష్ణుభక్తా ఏవ విప్రా నానావేదవిదా అపి,

యను స్మృతివాక్యము చొప్పున సూతాది కథకులం దలంచి బ్రాహ్మణేతరులు గూడ కథకులై యుచిత సత్కారములు వడయుచున్నారు. హరికథా శ్రవణమువలన శ్రోతలకు నిఖిల శ్రేయోభివృద్ధి యగును. కథకులకు గూడ ధర్మార్థ కామ మోక్షములు లభించును. శ్రుతి స్మృతి విజ్ఞానము, శబ్దాను శాసనజ్ఞత, అభిధాన ప్రవీణత, ఛన్దః ప్రభేద వేదిత్వము, అలంకార కౌశలము, రసభావ పరిజ్ఞానము, దేశస్థితిచాతురి, నానాభాషా వైశద్యము, సర్వకాకు విశారదత్వము, కలాశాస్త్ర నైపుణి, తూర్యత్రితయ చాతుర్యము, హృద్య శారీర శాలిత, లయతాల కలాజ్ఞానము, ప్రభూత, ప్రతిభోద్భూతభాక్త్వము, సుభగ గేయత, దేశీరాగాభిజ్ఞత్వము, వాక్పటుత్వము, సభా విజయ సామర్థ్యము, రాగద్వేష పరిత్యాగము, ఉచితజ్ఞత, స్పార్ధత్వము, అనుచ్ఛిష్టోక్తి నిర్బంధము, నూత్న ధాతు వినిర్మాణదక్షత, పరచిత్త పరిజ్ఞానము, ప్రబంధ ప్రగల్భత, ద్రుతగీత విరచనా నైపుణి, పద్యాంతర విదగ్ధత, త్రిస్థాన గమన ప్రౌఢి, వివిధాలప్తి నిపుణత, విశేషావధానశక్తి, రమ్యరూపము, స్వేచ్ఛా సంచారము, స్వతంత్ర జీవనమును, వాగ్గేయకారుఁడగు నుత్తమ కథకుని లక్షణములు.

సీ. ఘనశంఖమో యన గంశంబు పూరించి మేలుగ శ్రుతిలోన మేళగించి
నియమము తప్పక నయఘనంబుల బెక్కు రాగ భేదంబుల రక్తిగొల్పి
బంతు లెగిర్చిన వగిది కాలజ్ఞతన్ జాతి మూర్ఛన లొప్ప స్వరము పాడి
చక్కని నృత్యము సర్వ రసానుకూలంబుగాగ నభినయంబు చేసి
స్వకృత మృదు యక్షగాన ప్రబంధసరణి
వివిధ దేశంబులం జిన్న పెద్దలుగల
బలు సభల హరిభక్తి నుపన్యసింప
లేని సంగీత కవితాభిమానమేల.

ఆంధ్రుల కొక విన్నపము

మ. రా. శ్రీ తాపీ ధర్మారావు బి. ఏ. గారిచే వ్రాయఁబడినది

[1911 విరోధికృత్ సంవత్సరాదిసంచికనుండి]

లోకంబున బ్రాకటదశం బొంది విఱ్ఱవీగుచున్న భాషాసమితిం జూచి మన యాంధ్రంబు నందుఁ గానమి, నమిత విషాదమునుం బొంది, పొందికగా నమర్చు శక్తి లేకుండుటం జేసి చేయునదిలేక శోకంబు ద్విగుణీతంబుగా నెంత వంత నందుచున్నార లనేకులుంట మీ రెఱుంగనిదియా? అట్టివారల కిప్పు డటునటు కానుపించు భాషోద్ధరణోద్యమంబులం గాంచినంత దిగ్విజయంబుఁ జేసినట్లు సంతోషం బుప్పొంగు గదా మనభాష—కాదుకాదు—యింక నెక్కడిభాష భాష యనినంత నభిమాని నయనంబులనుండి బాష్ప ధారలు వెల్లిగొరియుచుండ, నాంధ్రు లే పదమునకుఁ బదమిటికి నాల్గుమాటలు సంస్కృ పద్యమించి, చేతగాక దేహీ యని యితర భాషల యాచించుచుండ నిదియొక భాషయా? ఇదియే బాస యని మనవారు వేయి వేషంబులు వాసిగాంచునా? హా! ఆంధ్ర భాషామ తల్లీ, నీ కెట్టి ప్రాప్తివచ్చినది ఇది నీ యుపయోగానర్హతా, యాంధ్రుల దౌర్భాగ్యమా, లేక మా పామరితనమా? లేకున్న నాంధ్ర భాషానకుతూహల మానసములారా, తొల్దొల్త నే భాషాగీతంబు లంగనాజనులు పాడ నయ్యవి నత్యంత సుఖంబున శయనించినారమో, పిదప నే భాష మన తల్లి దండ్రులు బుడుతా, నాయనా యని మన మనంబు లుప్పొంగ బిలిచినారలో, ఇంకను నే భాష ననందర్భంబులగు రెండు పదంబులు దడబడ నుడివి జనకుల కాహ్లాదంబును మనకు మోదకలాభంబును జేయజాలితిమో యే భాష మృదుత్వంబునకు రెండవ ఇటాలియనని వన్నెకెక్కెనో యట్టి మనయాంధ్రంబు ప్రహేయస్థితి నుంట యేమి? అక్కటా కృష్ణా గోదావరీ పుణ్యనదీ జలాసిక్త వసుంధరాభాగ వివర్ధిష్ణుండై నన్నయ తిక్కనాది విద్వాన్ ప్రవీణులచే సానఁబెట్టఁబడి, యల్లసాని పెద్దమాత్యునిచే మెరుంగునంది, మ్లేచ్ఛకులాటవీ దవానలుండగు కృష్ణరాయ యుష్ణీషంబున నగ్రస్థానమున వెలింగెడి యాంధ్రభాషారత్నంబు మన చేతులంబడి చమురెక్కి, మేటిం మని క్రిందు పీదుమఁగానక త్రుళ్ళిపడెడు నితర భాషా కల్పితరత్నంబులకు పోటుపడియుంటం గాంచినందులకు విచారమందని వారుందురా? ఎంత జింతించిన నేమి? ఆంధ్రంబున మాటలాడఁ దొడగినంతఁ దొట్రుపా టొదవుటయు, నాల్కయాడకుంటయు, హుమ్మనిపూని నోర్దెఱచినంత నీరెలుంగుపడుటయు, నాలుగు పుల్కకు జెమ్మటలు గ్రక్కి దేహమంతయుఁ దొల్లింటి పటుత్వముడిగి వడవడ వడంకుటయు, భయమ్మున జరణంబులు నీరంబుగతి నుండుటయు, లోనుగాగల మరణ చిహ్నంబులు గావరా, హూణ భాషా రసాయనంబునకు గరంబు లొగ్గుటఁ జూచినంత మనభాష ప్రహేయస్థితి నున్నది యన వోపదా? సంస్కృతంబునకు ముద్దు చెల్లెలనఁదగియున్న యాంధ్రంబునకుఁ దెవరినై కనుగానక ప్రహేయంబను నభిధేయంబ నొసంగిన నన్ను క్షమింప వేడికో లనవరంబగునా. కాదుకాదు—నిక్కంబుగ నది ప్రహేయమే. ధీచాతురి నెట్టి యూహలు మనోగతంబులుగనున్నను వాని వెలిగ్రక్క గ్రుక్కిళ్ళు మ్రింగుట హీనముగాదో, మన పూర్వులు ద్రొక్కినదారినే పడినపాటఁ బాడెడి బానిసవృత్తి దీనత్వంబుఁ దోపదో, ఇతర భాషలనున్న యుద్గ్రంథంబులలోని చమత్కారోహలం గాంచి మనలేమికిఁ గుందుట దిక్కుమాలినతనంబుగాదో, మన గ్రంథంబులలోని రసంబ నెల్లరకు వెరుక సేయుఁదగు రసవిమర్శకులు గలుగమి గ్రంథంబు లోకమూలం ధూళి ధూసరితంబులయియుంట గాంచినంత నన్ను దుఃఖ పరంపరలు ప్రహేయస్థితిం దెలుపవో, మాతృ భాషేతరంబగు హూణంబున దిక్కు చరణంబు లొక్క మొగిఁ గంఠగతంబు లగ నుండ, బొట్టబిల్లనను తెలుగు పదంబులు గానరాని యాంధ్ర బి. ఏ. లను జూచినంత దమంతఁ దాము నన్ను విశ్వాసంబులు లమునత్వంబు వెల్లడి సేయవో, నేయేల తెలుంగన్నంత నాంధ్రులే పెదవి విఱిచి (after all that is not a good language) యనుమాట నయితము హూణంబుననే నుడివినంత జింతనుండి నిముచున్న యాంధ్ర భాషాభిమాను హృదయంబునందలి ఖేదంబు వెల్లడిసేయ వదనంబున గూడెడు స్వేద కణజాలంబు ప్రహేయంబనుమాట బొటదో, మీర యెఱుంగుదురు.

ఇట్టి లోపంబులం గుర్తెఱింగి కొందరు భాషా సంస్కరణ కుతూహలాన్వమాన మానసులు లేచి, భాషా సంరక్షణంబునకుం గంకణంబు గట్టుకొని శ్రీహరీ, దాని రూపు మాపి గ్రామ్యంబునం దెచ్చిరి. ఆర్యులారా, భాషను జీవిత భాషగ నుంచవలయుననుట నిక్కువంబే, దానిలోపంబుల సవరింపవలయుననుట సత్యంబే, భాషా సంస్కరణము కర్తవ్యమే. కాని యిదియా సంస్కరణము, యెద్దానిని మన మాంధ్రంబునకు వేరు పురుం గవులెనో దానిని స్థాపించుటయా తెలుంగునకు సంరక్షణము. ఇందుకు దెలుంగన నేమియో యెఱుంగని హూణ భాషాభిముఖ్యం బెన్నింటి జెప్పినన్నరే, అజ్ఞానంబుననో, సుజ్ఞానంబుననో పలువు రీతిఁ దన్నిభాషల నేర్పరి యున్నంత నసత్యయుతో గర్వ పర్వతాధిరూఢుండయి ద్రవిడుఁ డెన్ని యసందర్భ ప్రలాపంబు లాడినన్నరే, తద్వ్యాఖ్యానుసారంబుగ జనిన నతి సులభంబుగ గ్రంథకర్త నామంబు నందవచ్చునని యేమో వల్లెయని మనవారలు గ్రామ్యపద భూయిష్ఠంబగు గారడి పత్త్రంబు లెన్ని యల్లినన్నరే, వా యూహాకంబును జూడ వ్యాకరణయుక్తమే మేటియని తోచెడిని. ఎవ్వారిఁ జూచి మనవారలు గ్రామ్యంబు వ్రాయుమంచిదియని కేరుచున్నారలో, ఆ యాంగ్లేయుల పత్త్రంబులు మనమెఱుంగనివియా? అందు చిరజీవితంబులగు గ్రంథంబుల నెంత గ్రామ్యమున్నదో మనకుదెలియదా? గంజాంమువారి పత్త్రంబులకొండల నడుమను, విశాఖపురివారి కావ్యంబుల సంద్రంబునను, గోదావరి కృష్ణా జిల్లాలవారి గ్రంథంబుల నదులలోను గలుగు నీ గ్రామ్య పూహాయే మన నన్నయాదులకుం గలిగియుండిన నెంత సంతాపకరముగ నుండును. వారి యర్థంబులెల్ల మన కనర్థంబులుగాగ వారి భారతము భారతమమయి యుండును కదా వారి మనంబుల నిట్టి దురూహ పొడమనీయనందుకు దైవమున కంజలి నిడే సేయుచున్నవాడ.

మనవారల కిప్పుడున్న హూణపద యాచనావృత్తి మాన్పుకొనుచున్న చక్కని త్రోవ యొక్కటియే—యుపన్యాసంబులను వృద్ధి సేయుటయు, భాషాంతరీకరణంబులం బురికొల్పుటయు. దీనిం దుదముట్ట గ్రహించిన గలుగులాభం బింతింతనరాక యుండుననిన వాతో నేకీభవించువార లనేకు లుండుటకు సంశయంబు లేదు దీనం గలుగు ముఖ్యాంశంబు, మన యూహల నాంధ్రంబున పలుప సమర్థుల మగుచు నాంధ్ర వాఙ్మయంబును వృద్ధి చేయఁజాలినవార మగుదుము. ఇట్టి భాషాంతరీకరణోపన్యాసంబుల వలననే కదా పరోపదేశ భాషలన్నియు వృద్ధికి వచ్చెనని చెప్పి యందు నేనంతయు నిమిడ్చితినని భావించెద.

పిదప మనకండ్లకు గట్టినట్లగుపడునవి ప్రస్తుతము 'పీరాముసేవ' యయి యున్న నవల నాటకంబులు ఇయ్యవి యసంఖ్యాకంబులయి దిన దినముం బ్రవర్ధమానం బగుటం గాంచి యెంతయు సంతసింతుముగాని, ఇంచుక పరిశీలించిచూడ వింత యూపందం బకారణం బగునేమో యని తోఁచుచుండును. ఏలనన నీ పత్త్రంబుల గథావస్తు చమత్కారంబులకును, బిలిబిలి పద్యంబులకును, శృంగార రంగంబులకును జూచుచున్నారలేకాని పాత్రల మనః ప్రదర్శనంబున కింతయుఁ జూచుట గానకున్నారము. ఆంధ్ర మహాజనులారా పాత్రలతో సమంబుగ రంగంబునకు వచ్చి తన యూహల వెల్లడిచేయు కవింగల నవల యందును, రంగంబున గానరాకయే తెర మరుంగునుండి పాత్రం నాడించుచు నను యానుసరణంబుగ దన యూహల బ్రచురించు కవింగల నాటకంబునను కథయే ప్రధానమయ్యెనేని సంధ్యాకాలాది వర్ణనలనుచు, కవి యూహలనుచు, విశేషాంశంబులనుచుం జదువరుల కాలంబును వ్యర్థము చేయుచు, నెన్నియో వొంక తిరుగుడులం దిరిగి తాజచ్చి మమ్ముంగూడఁ జంపనేల? వ్రాయువానికి శ్రమ వ్యయమును, చదువరులకు కాలవ్యయమును, నచ్చువేయువారలకు ధన వ్యయమును గలిగింపక "అనగనగ నొకరాజ"ని తిన్నగ కథలం జెప్పరాదా. అటుగాక నవలలనియు నాటకంబులనియు నూతన నామంబులం గల్పించి, పేరుబెద్దయు, మారుదిబ్బయుం జేయనేల? ఆ కథా చమత్కారంబులును బిలిబిలి పద్యంబులును చదువరుల మనంబుల నాల్గుదినములయిన లేనపెట్టఁ జాలకున్న వాని వలనంగల ప్రయోజనంబు లేమి? కాన నింక వో కవీశ్వరులారా, గ్రంథకర్తలారా, ఇంక మీ కల్పనలను కథలను మాని యొక్కింత విషయ నైజములయందు (Incident and character) మీ దృష్టి నిలుపుడు. నిలిపి మీచే వ్రాయఁబడు గ్రంథము యందలి పాత్రల నైజ విషయంబుల పరస్పర సంపర్కంబుం జూడుడు. చూచి నైజంబుల వృక్షంబుల గతిం జెంపుడు. ఆ విధమున మనః ప్రదర్శనంబు (Potrayal of mind) గావింపుడు. అట్టి మనః ప్రదర్శనంబునకే మీరు బూనిరేని మీ కథలెంత పురాతనంబులయినను, నవీనుల మనంబులకంటె మీచే గోరఁబడు జయంబు మీకగును. లేదేని మీ కథా చమత్కార మెంతయుండినను, మీ కల్పన లెంత నవీనంబులయినను రామ రాను విప్రనారాయణుని సద్భావంబట్లు పటుత్వంబు (6వ పుట చూడుడు)





వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు బహదర్‌గారు   మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రిగారు   సర్ సాలార్‌జంగ్‌గారు

రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయుడుగారు.—పదునేడవ శతాబ్దమునందు త్రిలింగ దేశమునందుండు రాజమండరిలో నగ్రగణ్యుడై నవరత్నస్థగిత కిరీటాధిపతియై త్రిలింగదేశమును పాలించిన ఈ సుప్రసిద్ధుడు కార్యశూరులని ఘనతగాంచిన కమ్మకుల భూషణుడు. క్షాత్రదక్షుడని జగత్ప్రఖ్యాతి వడసిన జగ్గన్నపతికిని పతివ్రతా శిరోమణి యగు అచ్చమాంబకును సుతుడు. శ్రీ శ్రీ వేంకటాద్రీంద్రుడు శైశవమునుండియు భాషాభిలాషచే ప్రబల షోడశవర్షంబుల ప్రాయము వచ్చువరకు సంస్కృతాంధ్ర తురుష్క భాషలయందు కృతార్థుడగుటయేగాక రాజ్యాంగ తంత్ర నైపుణ్యమునం దతిప్రసిద్ధి వడసినవాడయి ఇద్ధాత్రీంద్రుడు తమ పూర్వుల కనాటి రాజధానియగు లక్ష్మీనృసింహాపురాధిపత్యము వహించి ప్రజాక్షేమమే తన క్షేమముగా నరసి పరిపాలించుచు నూతన రాజ్య స్థాపనయం దభిలాషియై సామోపాయముచే ధనశక్తి సామర్థ్యములను బరపి మలరాజు, యార్లగడ్డ, వత్సవాయి, ఇమ్మనేని, కల్దిండి, జూపల్లి, మానూరు, అశ్వారావు, మాణిక్యరావు, వెలుగోటిరావు మొదలయిన రావుల రావించి మన్నించి రాజ సమ్మేళన సభల స్థాపించి, నూతన రాజనీతి పద్ధతుల నేర్పరచి, ఆ రాజబృందమువలన సమస్తయశ ప్రశస్తిం జెంది, శ్రీమాన్ మహారాజ రాజాధిరాజ రాజావాసిరెడ్డి వేంకటాద్రినాయుడు బహదర్ మన్నెసుల్తాన్ మన్నెహంవీర మన్నెరాయ ముస్తుభాన్నగర్ ముస్తుజాన్నగరు వీరశంకర బసవవీర ప్రతాపరాజ మార్తాండ గండర గండాద్యనేకభోజమహారాజ బిరుదాంకితుండయి ప్రఖ్యాతి వడసి కమ్మ రాష్ట్రమును స్థాపింప కుతూహలాయత్తచిత్తుడై, జగ్గయ్యపేట, అచ్చమ్మపేట మొదలుగాగల నూతన పురంబుల నిర్మించెను. విద్యాధికుడగుటచే రాజ్యాంగ ములన్నిటిలో విద్యాపోషణయే ముఖ్యాంశముగ గైకొని, వివిధ దేశ విద్వద్వరేణ్యుల బిలిపించి, పోషించుచు కవివరులను రావించి గౌరవించుచు భోజరాజాంధ్ర భోజరాజు లనంత రము భాషా యోషా పోషణ శూన్యమై యున్నదని యూహించి ఆ యా విద్వన్మణులలో నుభయభాషా విద్వత్కవి నవరత్నముల నేర్పరచ్చి తన ప్రధాన రాజధానియగు అమరావతీ పట్టణంబున సభా భవనమున కెదురుగా విద్యాభవన మేర్పరిచి అందు భాషాయోషను కవిరత్నములచే నలంకరించి, విద్యావిహీనతచే నంధకార బంధురముగనుండు నాంధ్ర ప్రపంచమును ప్రచండ తాండవముగ ప్రకాశింపజేసి వివిధ దేశ విద్వద్వరేణ్యులచే రచించిన ప్రబంధముల కృతి నొందెను.

మహా మహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రిగారు—వీరు విజయనగరమహారాజాస్థాన సంస్కృత కళాశాలలో ప్రధానోపాధ్యాయులు మహాపండితులగుటచేత దొరతనమువారు మహామహోపాధ్యాయ యను బిరుదమునిచ్చి గౌరవించిరి.

నవాబు సర్ సాలార్‌జంగ్‌గారు.—పందొమ్మిదవ శతాబ్దమున హిందూదేశమునకు కీర్తిని గణించిన రాజనీతిజ్ఞులలో సాలారుజంగ్‌గారినిబోలినవారు లేరు. వీరి దూరదృష్టి సిపాయిల తిరుగుబాటు సమయములో నైజాము రాజ్యమును రక్షించినది. ఈ మహానీయుడు 1853 నుండి 1883 వరకు నిజామురాజ్యమునకు మంత్రిత్వము వహించిరి. ఈ కాలములో నీ మంత్రిపుంగవునిచే రాజ్యతంత్రములలో ననేకమైన మార్పులు చేయబడినవి. రాజ్యాదాయాభివృద్ధి చేయబడినది. విద్యాలయములు స్థాపింపబడినవి. వైద్యశాలలు గల్పింపబడినవి. న్యాయసభ లేర్పరుపబడినవి. రాజ్యాంగములన్నియును బ్రిటిషు రాజ్యమునందువలె స్థాపింపబడి ఈ యమాత్యవర్యుని ప్రజ్ఞాకౌశలముచే బాగుగ నడిపింపబడినవి. ఇటీవల బ్రిటీషు పరిపాలకుల కొసంగబడిన బీరారు రాష్ట్రమును నైజామునకు రాబట్టవలయునని వీరు విశేషముగ శ్రమపడిరి. సర్ సాలార్‌జంగ్‌గారి ప్రభుభక్తియును, దూరదృష్టియును, రాజనీతి పరిజ్ఞానమును, సత్యప్రియత్వమును, స్వాతంత్ర్యమును శ్లాఘనీయములు. ఈ మహనీయుడు 1883 లో కీర్తిశేషుండయ్యె.

[ఈ ఛాయా చిత్రాలు 1911 విరోధికృత్ సంవత్సరాది సంచికలో ప్రకటించబడినవి. సం.]

పిడవలసి వచ్చును. మనః ప్రదర్శనంబైన నీ సత్యత్వ తిరోధానముండదు. ఏలనన మనంబు మారునట్టిదికాదు. ఇయ్యదియే జనసామాన్యాంశము (Universalelement). ఆయ్యది దేశకాల భేదంబులకు నెడమియ్యక, జాతి విరోధంబులకు లొంగక, వర్ణ భేదంబులకు బట్టువడక మానవుల ననుసరించు గుణ సముదయంబగుట నే దేశంబుల జూచినను ఎట్టి కాలంబుల పరీక్షించినను, ఏజాతి నడుమనుండినను, ఆయా దేశకాల వర్ణంబులకుం దగి, ఎల్లరచే మెప్పునందును. ఎవని సమాధి దూర దేశంబులో నున్నది కదా యని దేశీయులెల్ల నెప్పుడు విచారింతురో అట్టి డాంటె (Dante) యను నిటాలి యనునకు సర్వోత్కృష్టమగు పదవియు, నెవని మాహాత్మ్యంబు నాగడ నేవోళ్ళచిలువకయినను దరముకాదో, ఎవనికి లోకమంతయు దన నిజస్థితిం జూపెనో, అట్టి షేక్స్పియరను (Shakespeare) మహానునకు లోకముయొక్క మెప్పును, ఎవని చరిత్ర యాంధ్రుల కెల్లరకుం గరతలామలకంబో, యెవని ధీతేజంబు సమర్థింప నలవికాక దైవతావతారంబని యెన్నబడెనో, యెవని కవిత్వముగు కార్యము గల్గుట కల్లయో అట్టి కాళిదాసునకు నుజ్జ్వల మిచ్చిన యున్నతోత్తుంగ స్థానంబును, ఈ జన సామాన్యాంశమే యిచ్చెను.

ఇంక వాఙ్మయంబునకు అప్రకటిత ప్రాకటితంబులగు సృష్టి వైచిత్రంబులను, ప్రకృతియందలి బహుత్వంబునందు నేకత్వమును జనుల కెరుకపరచుటయే గవి యొంత యుగత్వమో, కవి యందలి స్వారస్యంబుం దెలిసికొనుమార్గంబు జూపు విమర్శకుండును నంత యుగత్వమనియే నా యూహ. రత్నగర్భయగు సంద్ర మున్నంత వరియా? దాని లోతు వల్లముల వెదకి, ఎంతయో శ్రమకోర్చి, సీటుముత్తిముత్యంబుల జనుల కిచ్చువాడడు లేకున్న నా రత్నగర్భవలని లాభ ముండునా! ఇంత పరోపకారియగు విమర్శకుండును మున్ను మనము జూచిన తిట్టు నార్కు వారిలో నొక్కడయియుండబోడు గదా. విమర్శకునకు దిట్టుటలో నేమియు లేదు. ఎద్దానియందైన నంద మున్నయెడల దాని నితరుల కెఱుక చేయుటయే వాని కార్యము. విమర్శ వలని లాభంబుల వేరుగ జెప్పక, మనలో మేటియగు షేక్స్పియరు 17 వ శతాబ్దమున వ్రాసిన వాడయ్యు 19 వ శతాబ్దంబున కోలెరిడ్జి (Coleredge) యను కవి విమర్శ వ్రాయునంత దనుక నింత మెప్పును బడయలేదని చెప్పి యీ దృష్టాంతమే చేసేయు ననివెల్లం జేయుననుకొనియెద.

కావ నో యాంధ్ర మహాజనులారా! ఆంధ్రంబునుండి ప్రహేయంబను దానిం దొలగ ద్రోయ విలువుడు, గ్రామ్యమును దూరంబున నునువుడు, మనః ప్రదర్శన, నైజ నిర్మాణాది జన సామాన్యాంశము కొరకు జాడుడు. విమర్శల వర్ధిల్లజేయుడు. అట్లు జేసి మా వందనము లందుడు.



వావిళ్ల రామస్వామిశాస్త్రిగారు



దాసు శ్రీరాములు పంతులుగారు



పైడా రామకృష్ణయ్యగారు

కీర్తిశేషులయిన వావిళ్ల రామస్వామిశాస్త్రిగారు:—వీరు చెన్నపురిలో ప్రసిద్ధికెక్కిన సంస్కృతాంధ్ర గ్రంథ విక్రేతలయి యుండిరి. అనేక గ్రంథములను ముద్రింపిరి. సంస్కృతాంధ్రములలో మంచి పండితులని పేరు పడసిరి.

దాసు శ్రీరాములు కవిగారు:—దాసువారి కుటుంబము కృష్ణా గోదావరి జిల్లాలలో మిక్కిలి ప్రఖ్యాతిని గాంచినది. శ్రీరాములుపంతులుగారు విద్యాధికులకు వారుగురు పుత్రుల జనకుడు. ఆంధ్ర భాషాకోవిదుడు. ఆంధ్ర దేవీ భాగవతము మొదలగు గ్రంథములను రచించెను. వీరు మృతినొంది కొన్ని సంవత్సరములయినవి.

పైడా రామకృష్ణయ్యగారు:—వీరు కాకినాడలో గొప్ప వర్తకులు. ధర్మదాత. రావు బహద్దర్ కందుకూరి వీరేశలింగంగారికి స్త్రీ పునర్వివాహములు చేయుటకయి 30 వేల రూపాయలిచ్చినారు. వధూవరులకు మరికొంత ధనమిచ్చుచుండెడివారు. స్వపట్టణమందు గూడ చాల ధర్మకార్యము లొనరించినారు.

[ఈ ఛాయా చిత్రాలు 1911 విరోధికృత్ సంవత్సరాది సంచికలో ప్రకటించబడినవి. సం.]

హిందూ స్త్రీల ప్రస్తుత స్థితి

శ్రీమతి మామిడన్న కామేశ్వరమ్మగారిచే వ్రాయఁబడినది

[1911 విరోధికృత్ సంవత్సరాదిసంచికనుండి]

లోకమునందు ప్రతి వస్తువును మార్పు చెందుట ప్రకృతి ధర్మము. మార్పు జెందని వస్తువు లోకమున లేదు. స్త్రీలయందును నట్టే మార్పు కలిగినది. మొదట నణువులు చేరి క్రమ క్రమముగ బొమ్మరాళ్లయి, చిన్న మెట్టలై, చట్టులై, పెద్ద గుట్టలై, కొండలై, పర్వతములైనవి గదా! వెనుకటి చీమదూరని చిట్టడువులును, కాకిదూరని కారడవులును నిప్పుడు సుందరములగు మందిరములచేతను సువాసనగల చక్కని పుష్పముల నిచ్చు చెట్లచేతను ఔషధరాజముల నిచ్చు ఓషధుల చేతను జీవనాధారములగు ధాన్యములు పండు పంటపొలములచేతను నద్భుతమగు మార్పు చెందినవి. వెనుకటి స్థితిని జూచియుండిన మానవుండు ఇంతవరకు బ్రదికియున్నచో నీ యద్భుతమగు మార్పుఁజూచి యాశ్చర్యమును బొందక మానఁడు. సమస్తమునకును కాలము ప్రధానము. ప్రస్తుతము స్త్రీ విద్యయందును నట్టి మార్పే కలిగినది. విద్య నభివృద్ధిపరుప పాటుపడినవారే లోకమునకు నిజముగు నుపకారము చేసినవారు. వారి యుద్దేశమునకు ఫలము కలుగుచున్నది. ఈ కాలమందు యే పట్టణములు పల్లెటూళ్లు చూచినను అందరు కాకున్న కొందరైనను చదువురాని స్త్రీలు లేరు. ఇప్పటి స్త్రీ వెనుకటికాలపు స్త్రీలవలెగాక విరామము గలిగినపుడు పుస్తకముఁ జదువుకొనును, వీణ ఫిడేలు హార్మోనియము వాయించును. యంత్ర సహాయమున బట్టలు కుట్టును. పత్రికలకు వ్యాసములు వ్రాయును, మెడ పట్టీలల్లును, పరీక్షలకు చదువును. స్త్రీలు చదువుకొనగూడదను మధ్యకాలపు మాట మరపునకు వచ్చినది. ఎచ్చట చూచినను స్త్రీ సమాజములు హెచ్చి మంచి చెడ్డలు ముచ్చటించుచున్నారు. ఐకమత్యము నభివృద్ధి చేసికొనుచున్నారు. ఉపన్యాసములు చదువుచున్నారు. పత్రికలకు వ్యాసములు వ్రాయుచున్నారు. ఇంతేకాక హిందూసుందరి, సావిత్రి మొదలగు పత్రికలను చూచినచో నెంతమంది సుందరీమణులు చక్కని వ్యాసములు వ్రాయుచున్నారో మనకు తెలియుచునే యున్నది. ఈ కాలమందు స్త్రీలు పత్రికాధిపత్యమును చక్కగ నిర్వహింపఁ గలుగుచున్నారు. సభలయందు చక్కని ఉపన్యాసముల నిచ్చుచున్నారు. మృదు మధుర కావ్యములు రచించుచున్నారు. లంకాయాగము, కుశలవుల కథ మున్నగునవి మనోహరముగాఁ బాడి, యానందించుచున్నారు. ఇట్లనేక మంది స్త్రీలు హృదయరంజకముగా నుండు చరిత్రములను జదివి కాలము సద్వినియోగమునకుఁ దెచ్చుచున్నారు. ప్రస్తుతపు స్థితి చూడగా పూర్వపు సీత, సావిత్రి, దమయంతి, చంద్రమతి మున్నగువారివలె నీ స్త్రీలోకము కొద్దిరోజులలో నున్నత స్థితికి రాగలదను ధైర్యము కలుగుచున్నందుల కెంతయు సంతసింపవలసియున్నది. ఇందుకు తోడ్పాటుగా పట్టణములలో జనానా పాఠశాలలుంచుటయు కొందరు స్త్రీలు బోధకురాండ్రుగా పల్లెలకేగుటయు అవసరమైయున్నది. ధనము లేమిచే నీకార్యమును కొనసాగనేరకున్నది. ఇట్టి ప్రయత్నములు ధనవంతులగు పురుషుల సహాయమునను విద్యావతులగు స్త్రీల ప్రోత్సాహమునను నెరవేరవలయును. బోధకురాండ్రుగా రాబోవువారి వ్యయమును ప్రతి గ్రామమున విద్యయుంచు ధర్మాదాయపు సొమ్ము ఖర్చులను భరించిన యెడల బాగుగ నుండును.

సోదరీమణులారా! లోకోపకారులు స్త్రీవిద్యాభిమానులునగు మీరు చెప్పుట మాత్రమేగాక పై జెప్పిన సంగతులను గమనింప ప్రార్థితులు.


గాజుల లక్ష్మీనరసుసెట్టిగారు


ఆర్. వెంకయ్యనాయుడుగారు


కూచి నరసింహం పంతులుగారు


డొక్కా సీతమ్మగారు


బాలకవి బాలాంత్రపు రామచంద్రసత్యనారాయణ


శ్రీమతి మొసలికంటి రామాబాయమ్మగారు

గాజుల లక్ష్మీనరసుసెట్టిగారు:—వీరి చరిత్ర విపులముగ నాంధ్రపత్రికలో నొక పర్యాయము ముద్రింపబడినది. చెన్నపురి కాపురస్థుడు. వ్యాపారమువలన చాలాధనము నార్జించెను. ఆకాలములో దొరతనమువారి చర్యలను న్యాయము తప్పినప్పుడు నిర్భయముతో ఖండించుచు సీమలోని పై యధికారులకు వయితము విజ్ఞాపనముల బంపుచుండెను.

ఆర్. వెంకయ్యనాయుడుగారు:—ఈయన చెన్నపురియందు సుప్రసిద్ధమగు రూపపటముల ఉత్తమ కార్యస్థానము గలవాడు. చిత్ర చాతురియు గలవాడు. స్వశక్తివలన ధనమార్జించి చెన్నపురిలో పెద్దవారయిన ఆంధ్రులలో వెంకయ్యగారొకరు.


కూచి నరసింహముపంతులుగారు:—వీరు పిఠాపురములోని రాజాగారి హైస్కూలులో ప్రధానోపాధ్యాయులుగా నున్నవారు. వీరివద్ద ననేకమంది చదువుకొని ఆంధ్రదేశమున మన్నతోద్యోగములలో నున్నారు.

డొక్కా సీతమ్మగారు:—గోదావరిజిల్లా రామచంద్రపురము తాలూకా మండపేట గ్రామవాసినియగు అనపిండి భవానీశంకరుడుగారి పుత్రికయు, రాజవోలు తాలూకాలోని లంకలగన్నవరము కాపురస్థుడగు డొక్కా జోగన్నగారి భార్యయునగు డొక్కా సీతమ్మగారు 60 ఏండ్లు, జీవించి, 1909 వ సంవత్సరము 27 ఏప్రిలుతేదీని స్వర్గస్థురాలయ్యె. ఆమె దివారాత్రములు జాతిమత వివక్షత లేకుండ నన్నప్రదానము చేసి, తాము వినినంతవరకు క్షుద్బాధ నెవ్వరికిని గలిగింపదయ్యె. స్వసుఖమును లేశమపేక్షింపక యామె చేయుచుండిన యన్నప్రదానము మండలమందంతట ప్రసిద్ధమై యెడ్వర్డు సార్వభౌముని పట్టాభిషేక సమయమున నామెకు దొరతనమువారు గౌరవ సూచకముగ పత్రము నొసగిరి. ఆమె కిద్దరు పుత్రులు గలరు. వారు తల్లియొక్క గౌరవమును క్రియాపూర్వకముగ నిప్పటికిని నిలుపుచున్నారు. ఆమె పుత్రికలిరువురు నామె బ్రతికియున్నప్పుడే మృతులైరి.

బాలకవి బాలాంత్రపు రామచంద్ర సత్యనారాయణ:—ఈ బాలుడు పదునేను సంవత్సరములు మాత్రమే జీవించెను. ఈ పిన్న వయస్సుననే రుక్మిణీకళ్యాణము, ద్రౌపదీ స్వయంవరము, శ్రీరామవిజయము అను చరిత్రములు గల గ్రంథముల వ్రాసెను. శైశవమున నింతటి మేధానిధియగు బాలుని జీవితము బాలకుల కెల్ల నాదర్శముగ నుండ నోపును.

శ్రీమతి మొసలికంటి రామాబాయమ్మగారు:—ఈమె చెన్నరాజధానిలో ననేకచోట్ల డిస్ట్రిక్టు మునసబు పని చేసిన నాభి రామమూర్తిపంతులుగారి పుత్రిక. కృష్ణాజిల్లా కంచేరునం దిపుడు ప్రచురింపబడుచున్న హిందూసుందరిని పది సంవత్సరములు నడిపినది. మాతృభాష ఓఢ్రమే యయినను, సంస్కృతాంధ్ర భాషలయం దీమెకు మంచి పాండిత్య మున్నది. సంగీతమును జక్కగా బాడగలదు. ఈమె పాడు కృతులు స్వకల్పితములు. తెలుగు భాషలో జక్కగా నుపన్యాసము లిచ్చుచుండును. ఈమెచే స్థాపించబడిన స్త్రీ సమాజములు ఆంధ్రదేశమందు వర్ధిల్లుచున్నవి. గృహకర్మ నిర్వహణమునం దీమె కత్యంత శ్రద్ధ కలదు. వంటలక్క యను గ్రంథ రచన కీమె చాల సహాయపడినది. స్త్రీ విద్యాభివృద్ధికై ఎంతయు పాటుపడుచున్నది.

[ఈ ఛాయా చిత్రాలు 1911 విరోధికృత్ సంవత్సరాది సంచికలో ప్రకటించబడినవి. సం.]



[ఈ ఛాయాచిత్రం 1912 పరీధావి సంవత్సరాది సంచికలో ప్రచురించినది. సం.]


KING EMPEROR EDWARD VII.
QUEEN ALEXANDRA.
QUEEN EMPRESS VICTORIA.
శ్రీ సప్తమరాజరాజేశ్వరుడు.
శ్రీ అలెగ్జాండ్రా రాణి.
KING EMPEROR. GEORGE V.
QUEEN EMPRESS MARY.
శ్రీ విక్టోరియా మహారాణి.
శ్రీ పంచమజార్జి చక్రవర్తి
శ్రీ మేరీ మహారాజ్ఞి.

బ్రిటిషు రాజకుటుంబము


Prince Albert Frederick.
Prince George Edward.
రాజకుమారుడు.
రాజకుమారుడు.
Princess.
Victoria Alexandra Mary.
Prince John Charles
Prince Henry William.
రాజకుమారుడు.
రాజకుమారుడు.

[ఈ … 1912 …]

నేటి తేట తెలుగు

రావుసాహెబు గిడుగు రామమూర్తి పంతులుగారు బి. ఎ. ఎల్. టి.

[1913 ప్రమాదీచ సంవత్సరాదిసంచికనుండి]

"అనావశ్యకములయిన నిర్బంధములను దీసివేసి భాషను సుసాధ్యము చేయుట పరమ ప్రయోజనకరము ... .భాషాభివృద్ధిని బట్టియే జనుల నాగరికతయు నభివృద్ధి చెందుచుండును కనుక "జనుల యభివృద్ధినిగోరు దేశాభిమానులందఱును ముందుగా "నాంధ్రభాషను మంచిస్థితికి దీసికొని వచ్చుటకై ప్రయత్నింపవలెను "మనవారు దేశ భాషలు మంచిస్థితిలో లేవా యని యడుగవచ్చును "లేవనియే మేము దృఢముగా చెప్పగలము.... .(పండితులు) "తమ పాండిత్యమును కనబఱుప జూచుచున్నారే కాని జనులకు తెలివి గలుగుటకై లేశమయినను ప్రయత్నింపకున్నారు"—కం. వీరేశలింగము పంతులుగారి బంగారపు పలుకులు.

మన దేశములో బ్రిటిష్గవర్నమెంటువారు సర్వజనసామాన్యముగా చదువు చెప్పించడానికి మొదలుపెట్టి రమారమి అరవై సంవత్సరాలు అయినది. ఇంతకాలమూ పండితులు పాత తెలుగునే పుస్తకాలు వ్రాసి ఫస్టుక్లాసు మొదలుకొని ఎమ్. ఏ. క్లాసదాకా చదివిస్తున్నారు. పండితులే తెలుగు పాఠాలు చెప్పుతున్నారు. పండితుల తెలుగు ఎంతమట్టుకు వృద్ధిపొందినది? ఈ పాత తెలుగు ఎంతమంది మాటాడగలరు? తెలుగు వారిలో ఇంగ్లీషు పుస్తకములవల్లనా, తెలుగు పుస్తకములవల్లనా, వ్యాపించినంతమట్టుకయినా ఇప్పుడు విద్య వ్యాపించినది? ఈ అరవై సంవత్సరములలో, ఎంతమంది ఇంగ్లీషు, అన్యభాష అయినా, చదవడము, వ్రాయడము, మాటాడడమూ కూడా నేర్చుకున్నారో చూడండి. పాత తెలుగు పండితులయినా పొరబాట్లు లేకుండా వ్రాయలేరే!

తెలుగు కాంపొజిషన్ గురించి సెనేటులో మొన్న మొన్న చర్చ జరిగినప్పుడు ఏమన్నారు విద్యాధికార్లు? తెలుగు పరీక్షలో నెగ్గిన బి. ఏ లు తెలుగున సలక్షణముగా ఒక కథ అయినా వ్రాయలేరట! మద్రాస్ గవర్నమెంట్‌వారున్ను తమ జి. వో. లో ఈ సంగతి చాటించినారు. ఇండియా గవర్నమెంటువారున్ను, దేశభాషలలో విద్య వ్యాపించవలసినంత మట్టుకు వ్యాపించలేదు అన్నీ, ప్రజలకు లోక వ్యవహారములో తెలివితేటలు కలిగించే విద్యలు దేశభాషలలో చెప్పలేదు అన్నీ, ఇంతకాలమూ విద్యావ్యాపకమునకై చేసిన ప్రయత్నము, పెట్టిన ఖర్చు ఇంచుమించుగా వ్యర్థమైనది అన్నీ, ఇకమీదట వాడుకలో ఉన్న భాషలలోనే తెలివి కలిగించే విద్యలు నేర్పడానికి ప్రయత్నము చేయవలసినది అన్నీ వ్రాసి, రిజలూషన్ ప్రకటించి ఉన్నారు.

జనాభా లెక్కలలో వేసినట్టు, తెలుగున సంతకము చేయగల వారందరూ చదువు వచ్చినవారే అని ఒప్పుకొన్నా, తెలుగువారిలో చదువుకొన్నవారు వేయింటికి 75 గురు మాత్రమే. అంటే, వేయింటికి 925 గురు తెలుగువారు సంతకమైనా చేయలేరు అన్నమాట. తెలుగువారి అందరిలో బ్రాహ్మణజాతివారు గదా విద్యా గురువులు. ఈ బ్రాహ్మలు తెలుగు వారిలో నూటికి ముగ్గురే ఉన్నారు. వీరికి విద్య నేర్చుకోడానికి ఎన్నెన్నో సులువులు ఉన్నవి. మొదటి సంగతి, అక్షరాభ్యాసము వారికి విహితకర్మ. ఇంతేకాక, బ్రాహ్మల పిల్లలకు ధర్మానికి అనేకమంది సాయము చేస్తారు. అనేక తరాలనుండి విద్యాభ్యాసము బ్రాహ్మణ వంశములలో వేరునాటుకొని ఉన్నది. పిల్లలు తమ పొట్ట పోషించుకోడానికి కూలీ నాలీ చేయనక్కరలేదు. స్వగ్రామము, స్వగృహము విడిచి దూరదేశాలకు పోయి పది పన్నెండు సంవత్సరాలు వేరే చింతలేకుండా చదువుకోవచ్చును. ఇన్ని సులువులుగల బ్రాహ్మలలోనే చదువురానివారు, ఇంకా నూటికి అరవైమంది ఉన్నారు. ఇకను ఇతర జాతులమాట చెప్పేది ఏమున్నది? ఒక కార్డుమీద చిన్న ఉత్తరమయినా వ్రాయలేనివారు, రెయిల్వే టికెట్‌మీద ఏ వూరి పేరున్నదో చదువుకోలేనివారు, వెయ్యింటికి 925 గురు ఉన్నప్పుడు, తెలుగు జాతులవారు నాగరికులని చెప్పడానికి నాలుక తిరుగుతుందా? యూరపు ఖండములో ఈ కాలములో న్యూస్‌పేపరు చదవలేనివారిని కిరాతులుగా ఎంచుకొంటారు. అంతమట్టుకు చదవడము వ్రాయడము సర్వ సామాన్యమయినవి. నలుగురు పండితులు నాలుగు సంస్కృతపు ముక్కలు, నాలుగు పాత తెలుగు ముక్కలు వల్లించి, రెండు బండిరాలు, రెండు అరసున్నలు, రెండు బండమాటలు, పెట్టి పాత గొడవలు రెండు పురాణాలు తెలిగించగానే, తెలుగుభాష వృద్ధిలోనికి వచ్చినట్టేనా? ఓనమా అయినా రాని కోట్లకొలది తెలుగు వారందరూ తెలివిగలవారున్ను నాగరికులున్ను అయినట్టేనా? అథమపక్షము నూటికి ఏభైమంది అయినా పుస్తకము చదివి అర్థము చేసుకోగలవారు తమ అభిప్రాయములను స్పష్టముగా వ్రాయగలవారు ఉండవద్దా.

నాగరికజాతిలో పూర్వకాలములో చదవడము వ్రాయడము అరుదే. అప్పటి లోక వ్యవహారమునకు ఇవి అంతగా అవశ్యములు కావు. తెలివితేటలు కలిగించే ఇతర సాధనములు, ఉన్నమట్టుకు అందరికీ సామాన్యముగా ఉండేవి. బహుస్వల్పముగా ఉండేవారు చదువు వచ్చినవారు, ఎవరో నలుగురు దేవతలాగు పురాణము చెప్పినా వారే, పంచాంగము చెప్పినా వారే. తక్కిన జనులలో విద్యవల్ల కలిగే ఎక్కువ తక్కువలు ఆకాలములో ఏమీ లేవు. ఇప్పటి లోక వ్యవహారములలో ముఖ్యాలు ముఖ్యమైనవి కాగితముమీదనే జరుగుతూ ఉన్నది. వ్రాయలేనివారు, వ్రాసినది చదవలేనివారు ఎంత మోసపడుతున్నారో ఎంత నష్టము పొందుతున్నారో చూడండి. పూర్వకాలములో రామావధానులు, రామినాయుడు, మంగలి సిరపడు, చాకలి సరవడు, గొల్లకోనారి, మాదిగ వెంకడు అందరూ ఒకటే. ఎవరయినా ఉత్తరాలు వ్రాయనూ అక్కరలేదు, చదవనూ అక్కరలేదు, రసీదులూ లేవు. సంతకాలూ లేవు. మునసబు అధికార్లు నోటి మాటలతోనే వ్యవహారాలన్నీ పరిష్కరించేవారు. ఇప్పుడో అర్జీలు, సమనులు, స్టేటుమెంటులు, వాఙ్మూలాలు, నోటీసులు డిక్రీలు, నకళ్ళు, మనియార్డర్లు, రెయిల్వే టికెట్లు, పండుల కేటలాగులు, ధరవరలపట్టీలు, ట్రేడు డైరెక్టరీలు, రిపోర్టులు, గెజట్‌లు, మ్యునిసిపల్ కౌన్సిల్ ప్రొసీడింగ్సు, న్యూస్ పేపర్లు, పాంఫ్లెట్లు, పుస్తకాలు, బులిటెన్లు మొదలయినవి ఎన్ని ఉన్నవో చూడండి. కొంచెము చదవడము, వ్రాయడము వస్తే, లోక వ్యవహారములో ఎన్ని సంగతులు తెలుసుకోవచ్చునో చూడండి. తెలివే ప్రధానమైతే నేటి తేట తెలుగులోనే తెలివి సులభము కాదా?

ఈకాలములో రామావధానులుగారి మనుమడు బి. ఏ. బి. ఎల్. అయి ప్లీడరీ చేస్తాడు. లేదా స్కూల్‌ఫైనల్‌దాకా చదువుకొని హెడ్ గుమాస్తా అవుతాడు రామినాయుడు మనుమడు డిప్యుటీ కలెక్టరు అవుతాడు లేదా పోలీసు ఇన్‌స్పెక్టర్ అవుతాడు. (తెలుగులో పాండిత్యముచేత కాదు సుమండీ) అయితే మంగలి వెంకడు, గొల్ల గోపాలుడు, చాకలి సరవడు ఇప్పటికీ రామావధానులు, రామినాయుడు తాత ముత్తాతలంత సత్యకాలపు వాళ్ళే. ఇప్పుడు ఇంగ్లీషు బళ్ళలో జాతి భేదము లేకుండా అందరికి సరిసమానముగా చదువు చెప్పబట్టిగాని, బ్రాహ్మణ పండితులకే విద్యాధికారముంటే బ్రాహ్మణేతరులలో విద్య ఈ మాత్రమయినా వ్యాపించునా? తెలుగుదేశములో విద్య ఇంత తక్కువగా ఉన్నప్పుడు విద్య ఎడల నిజమైన అభిమానము గలవారు చేయవలసిన పని ఏమిటి? విద్యవల్ల కలిగే ఫలము, లోక వ్యవహారానికి పనికివచ్చే జ్ఞానమా? లేక కేవలము శబ్దజాలమా? ఏదో ఒకటి వల్లించడమా? వల్లించినదానిలోని విషయము తెలుసుకోడమా? జ్ఞానము కలిగించే సాధనము ఎంత సుకరముగానుంటే అంత మంచిది గదా! మాటకు, ఇప్పుడు కాసీయాత్ర చేసేవారు రెయిల్‌బళ్ళ ఎక్కిపోతున్నారు కారా? రెయిల్‌బండికంటె ఎడ్లబండి ఎక్కిపోతే ఎక్కువ పుణ్యమని, అంతకన్న కాలినడకను పోతే మరింత పుణ్యమని ఇంకా రోడ్డుమీద దొర్లుతూ పోతే మరీ ఎక్కువ పుణ్యమని, మన పౌరాణిక పండితులు మనకు హితోపదేశము చేసినా, ఎంతపుణ్యము దొరికితే అంతే ఆయెను అని, వారూ మనమూ రెయిల్‌బండిమీదనే పోతున్నామా, లేదా? పైకిమాత్రం అంటారు శాస్త్రిగారు బుగ్గిలో దొర్లుతూ పోతే బొందెతోనే స్వర్గానికి పోతామని వ్యవహారములో ఆ మాట మీద విశ్వాసం మనకూ లేదు. వారికీ లేదు. వాదానికిమాత్రం శాస్త్రం ఒప్పుకోవలెను! అలాగునే ఉత్తవాదానికి పాత తెలుగు, నిత్యమూ వ్యవహారములో నేటి తేట తెలుగు!

పూర్వము వేదములలోని భాష లోకులు మాటలాడుకొనే రోజులలో, ఇప్పుడు బొబ్బిలి పాటలాగు, వేదములు అందరికీ బోధపడేవి. రానురాను ఆ భాష మారి, తుదకు వాడుకలేక ఎవరికీ తెలియకుండా అయినది. ఇట్లా మారి ఏర్పడిన కొత్త భాషే సంస్కృతము భారతము పంచమవేదమని చెప్పి, పూర్వపు ఇతిహాసములు అన్నీ ఎత్తి, అందరికీ తెలిసేటట్టు అందరూ వాడుకొనే భాషలోనే తర్వాత తేటగా వ్రాసినారు. ఆ భాషను వ్రాసినవారు, పూర్వ భాషతో కలపక, తమకాలపు వాడుకను అనుసరించే వ్రాసినారు. వాడుకలోఉన్న భాషకు మార్పు కలగడము అనివార్యము గనుక ఆ సంస్కృతము కూడా కాలక్రమమున మారి, ప్రాకృత భాషలు ఎన్నో ఏర్పడినవి ఆ భాషలలో గ్రంథాలూ పుట్టినవి అయితే ప్రాకృతములూ, సంస్కృతమూ కలిపి ఏకభాషగా ఎవరూ చేయలేదు. సంస్కృతములో వ్యాకరణము వ్రాసినవారు అయినా వాడుకలో ఉన్న భాషనే పరీక్షించినట్టు అనేక నిదర్శనములు ఉన్నవి. శబ్దముల రూపభేదముల అంగీకరించినారు. స్వరము ఏర్పరిచినారు. తూర్పు దేశమువారు ఈలాగు ఉచ్చరిస్తారని, ఉత్తరదేశమువారు

చేవెంద్ర వేంకటచలం పంతులుగారు

బిషప్ అజరయ్యగారు

రావుబహదూర్ బయ్యా నరసింహేశ్వరశర్మగారు

చేవెంద్ర వేంకటాచలం పంతులుగారు :—నోబిలు దొర యొక్క దైవభక్తిచే సమ్మోహితులై క్రైస్తవమతము స్వీకరించి బ్రాహ్మణులలో కీర్తిశేషులు శ్రీ చేవెంద్ర వేంకటాచలం పంతులుగారొకరు వీరు ఎ. ఎ పరీక్షయందు కృతార్థులైన పిమ్మట గవర్నమెంటుద్యోగమున బ్రవేశించి, తమ శక్తి సామర్థ్యముల వలనను, కార్యదీక్ష వలనను, న్యాయబుద్ధి వలనను, క్రమముగా డిప్యూటీ కలెక్టర్ హోదా వహించి, యనేకుల కనేక విధములైన యుపకారము లొనర్చిరి దయార్ద్రహృదయులు [illegible] పరోపకార విరతికిని, దీనరక్షణ పరాయణత్వమునకును, పండిత సన్మానమునకును మిటి లేదు వీరి గృహ మెప్పుడును ఆంగ్లేయాంధ్ర గీర్వాణ పండితులచే నిండియుండెడిది. దానకర్ణులును, భక్తిపరాయణులును నగు వేంకటాచలం పంతులుగారు 1907 మార్చి 7 వ తేదిని మృతినొందిరి.

అతి పూజనీయులగు మహాధిపతి అజరయ్యగారు :— వీరు తిరునల్వేలి జిల్లాకు చెందిన స్వదేశ క్రైస్తవులు ఎస్ ఏ పరీక్షలో కృతార్థులయిన పిమ్మట క్రైస్తవమత వ్యాపనార్థమై చాల కృషి సలిపిరి తరువాత దేశీయ క్రైస్తవమత [illegible] నకు నాదినారము [illegible]

స్థానముగా నేర్పరుచుకొని ఆ రాష్ట్రమందును మరి యితర చోటులను ఉన్న చర్చి ఆఫ్ ఇంగ్లాండుసంఘ మెందినవారి కందరికిని గురువుగా నున్నారు ఈయన గడచిన జనవరి మాసమందు బిషప్‌గా కలకత్తాలో చేయబడిరి. ఈ గొప్ప పదవి నందుటకు మొట్టమొదటి భారతీయు డీయనయే.

[illegible] గా రావుబహదూర్ [illegible] వి నరసింహేశ్వరశర్మగారు :—వీరు విశాఖపట్టణము, గంజాం జిల్లాల [illegible] పూర్వమును, ప్రస్తుతమును చెన్నపురి శాసన నిర్మాణ సభా సభ్యులుగ నున్నారు ఈ పనియందు దేశీయుల పక్షమును వహించి వీరి విధ్యుక్త ధర్మములను చక్కగా నిర్వహించుచున్నారు వీరు ధనమును సత్కార్యములకు ధారాళముగా వినియోగించుచుండురు ఈ సంవత్సరము జరుగు ఆంధ్ర మహాజనసభ కధ్యక్షులుగా [illegible] వీరియందున్న గౌరవాదరణములు వ్యక్తీక [illegible]

[ఈ [illegible] చిత్రాలు 1913 ప్రమాదీచ సంవత్సరాది సంచికలో [illegible]]

[illegible] ఉన్నారని, [illegible] భాష)లో ఈలాగు ఉన్నది, అని, ప్రత్యేకముగా [illegible] ఉన్నట్లుగా చూపించినారు.

పాతని పట్టుకొని పాకులాడేవారు కొందరు, [illegible] ఎప్పుడూ ఉంటారు పాతగిల్లినకొద్ది [illegible] దూరమైనకొద్ది దృష్టి మాక్షమము అన్యులు [illegible] వేదము గొప్పది. శాస్త్రిగారికన్నా అవధానులు గొప్పవారు తెలుగు [illegible] సంస్కృత రామాయణము చదివితే [illegible] తెలుగు [illegible] సంస్కృత పండితులు ఎక్కువ గొప్పవాళ్ళు మనుకుంటారు తెలుగు పండితులు కూడా [illegible] తములో పాండిత్యము ఉన్నా లేకపోయినా ఉన్నట్లే [illegible] పాత తెలుగు పండితులు కవి త్రయమును ప్రమాణముగా ఉంచుకొని [illegible] తెలుగు వ్రాసేవారిని తక్కువగా చూస్తున్నారు. కొత్త తెలుగు వ్రాసేవారిని చూచి వారూ వీరూ [illegible] పల్లెటూళ్ళలో [illegible] రవిక తొడుక్కుంటే పాపి, పట్నములో కోటు తొడుక్కుంటే దొర సాని; అని ముసలమ్మలు అన్నట్లే.

ప్రస్తుత విషయమునకున్న విూదచెప్పిన మాటలకున్న సంబంధ మేమిటంటే - మొదటి తెలుగు కవులు తమ వ్యవహారములోఉన్న తెలుగుభాషను వ్రాసినారు వారి తెలుగు కాలక్రమమున మారినది ఎంతో కొంత దానికిన్ని ఇప్పుడు వాడుకలోఉన్న తెలుగుకున్ని భేదము ఉండబట్టి పాత భాషలో చెప్పిన వాక్యముల అర్థము, ఆ భాష [illegible] కొన్న పండితులకుగాని స్పష్టముగా తెలియడము లేదు పాత భాషలో కల్పించిన వేదముల లోని సారము కొత్త సంస్కృతములో భారత రామాయణములు వ్రాసి చెప్పినట్లుగా, పాత తెలుగులో వ్రాసిన పుస్తకములలోని విషయములు సర్వ సామాన్యముగా తెలిసే టట్లు చేయవలెనంటే, కొత్త తెలుగు అనగా ఇప్పుడు వాడుకలోఉన్న భాషలో తిరిగి చెప్పవలెను గదా కొత్త విద్యలు నేటి తేటతెలుగులో కాగితముమీద వ్రాస్తే నష్టము కావా? ఈలాగు చేయడము అన్ని దేశములలోను అన్ని భాషలలోను [illegible] కావా? పది పదిహేనువారు పాతగిల్లిన ఇంగ్లీషులో కీస్తుమత గ్రంథములు వాటి మాటికి కొత్త కొత్త ఇంగ్లీషులో వ్రాస్తున్నారు కారా? మనదేశములో కూడా పూర్వము అదే సంప్రదాయము గదా ఇందులో వైపరీత్యము ఏమి ఉన్నదని పండితులు రణగుణ ధ్వని చేసి ఆకాశము బద్దలు కొట్టుతున్నారు.

[illegible] ఉండవు ఉండలేదు విద్యలు అన్ని [illegible] లోక వ్యవహారము మారినప్పుడు దానితో కూడా [illegible] ఇప్పుడు సివిల్ కోర్టులలోను, క్రిమినల్ [illegible] పూర్వపు ధనుర్విద్య ఈ కాలపు యుద్ధ [illegible] ఈ కాలములో చెల్లుతవా? లోక వ్యవహారము [illegible] నాగరికత ఎక్కువ అయినకొద్ది ఈ లోక వ్యవహారము శాఖోప శాఖలుగా భిన్న భిన్నమై దుర్బోధము, దుర్భరము అవుతుంది. శాస్త్రములు, కళలు లెక్కకుమిరి పెరుగుతవి ఇవి అన్ని నేర్చుకోడము అందరికీ సాధ్యమా? సర్వజన సామాన్యమైన విద్యవల్ల [illegible] వ్రాయడము, చదవడము, కొంతగణితము, దేశచరిత్ర, భూగోళ వివరము, [illegible] ఉత్పత్తి వృద్ధి బోధించే శాస్త్రము, రాజ్యపరిపాలన, ప్రజల నడవడి, [illegible] విద్య ఎంతో కొంత వచ్చిన పిమ్మట ప్రజలు తమ తమ వ్యాపారములకు ఉపకరించే విద్యను గ్రహించవలసి ఉన్నది. కడుపుకూటి కోసము దినమంతా శ్రమపడవలసినవారి అందరికీ అన్ని శాస్త్ర విద్యలు స్వాధీన మవుతవా? పాత తెలుగు పాండిత్యము [illegible] పాత తెలుగు కవులకు కావలెను; లేదా [illegible] తెలుగు [illegible] కావలెను, గాని అందరికీ ఎందుకు? అందరూ సంస్కృతము నేర్చుకోరేమి? [illegible] బ్రాహ్మలయినా చదవరేమి? దేశభాష అయిన సంస్కృతముకన్న [illegible] అయిన తెలుగు ఎందులో ఎక్కువ?

పూర్వకాలము [illegible] దేశములో పుట్టిపెరిగిన విద్యలలో ఎన్నో రూపుమాసిపోయి నవి [illegible] అవి [illegible] లోక వ్యవహారమునకు అనుకూలముగా లేవు. లోకముతో కూడా మారని [illegible] ఏదీ వృద్ధి పొందదు. లోకమును అనుసరించి మారి నవి వృద్ధిపొంది, మారని వాటిని అణగద్రొక్కి నిర్మూలము చేయకమానవు. ఇది లోక ధర్మము [illegible] కాదు, చెట్లు, చేమలున్ను, రాజ్యములు, వ్యాపారములు, భాషలు, విద్యలు కూడా [illegible] మారని ఎడల వృద్ధిపొందవు మాన్పునట్లే [illegible] ఉంటుందా? జంతువులకు జీవము [illegible] భాష [illegible] విద్యకు లోకవ్యవహారముతో సంబంధ మున్నది

పూర్వకాలమున [illegible] దేశములో ద్విజులే గదా విద్యలు నేర్చుకొనేవారు. వారిలో నయినా అందరూ కారు సర్వ సామాన్యముగా ప్రజలందరికోసము ఉద్దేశించి ఏ రాజున్నూ

బడులు పెట్టించి విద్యలు చెప్పించలేదు బ్రిటిషువారి పరిపాలనవల్లనే మనకు కలిగినది ఆ భాగ్యము. అయితే దురభిమానముచేత పండితులూ, పండితమ్మన్యులున్నూ, నిజము తెలియని విద్యాధికారులున్నూ, ప్రజలకు అందరానిదిగా చేసినారు విద్యను. పండితులు కవులున్నూ కల్పించుకొన్న కృత్రిమ భాషలో బాలబోధలూ, కథలూ, చరిత్రలూ వ్రాసి పిల్లలు చదువలేకుండాను చదివినా అర్థము కాకుండాను చేసి, ఫస్టుఫారము మొదలు [illegible] చదివినా, ఇంగ్లీషు చదివినా, పండితులు వేదాలు, శాస్త్రాలు చదివినప్పుడు, [illegible] చెప్ప, పిల్ల బుద్ధి వికసించకుండా పాడ్చి పాడుచేసారు. [illegible] తెలుగు [illegible] లతో విద్య చెప్పవలెనన్న సంగతి ఆలోచించుట [illegible] మనము [illegible] [illegible] సంవత్సరముల కిందటివరకు కృత్రిమభాష [illegible] విద్య చెప్పడము ఆచారముగా ఉండేది. [illegible] విద్యార్థులు [illegible] ఉండేవారు [illegible] కలిగి [illegible] వల్లించి, ఆ కృత్రిమభాష, [illegible] గ్రంథాలు వల్లెవేసినవారు మనదేశములో పూర్వ సంప్రదాయము [illegible] తెలుగుభాష నేర్చుకొనేవారు సినిమాలు నేర్చుకొన్న వెంటనే సంస్కృతములో వ్రాసిన బాలరామాయణము, [illegible] అమరము, ఆంధ్రము, శబ్దాలు, సంస్కృత కావ్యాలు, వసుచరిత్రాదులున్ను ఈ విధము చదువుకొని ప్రబంధాలు ఆరంభించేవారు! ఇదే [illegible] నేను వేంకటరాయశాస్త్రిగారు గ్రామ్యదేశ నిరసనములో [illegible] ఎంతో కోపముగా వ్రాసినారు ఈ చెప్పు తెలుగు చెప్పక పోవడముచేతనేను తెలుగుపిల్లలకు తెలుగు బాగా రాకపోవడము! భళాభళి! నిజము! శాస్త్రిగారు సెలవిచ్చిన సంగతి వాస్తవమే! ప్రతి తెలుగువాడు తెలుగు పండితుడు కావలెనంటే, ఇదే ఉత్తమమయిన పద్ధతి అయితే ఇప్పుడు "గ్రాంధిక శైలిని", "వ్యాకరణ శైలిని" నిరుష్టముగా వ్రాస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూవున్న ఎమ్. ఏ. పండిట్సు, బి. ఏ. పండిట్సు, ఎఫ్. ఏ. పండిట్సు [illegible] శాస్త్రిగారు చెప్పిన పద్ధతిని తెలుగు అభ్యసించినట్టు [illegible] అంతా హాస్య పండితులే పండిట్ వాలియేలను సుబ్బారావు [illegible] "సంతోషానివిడి" అని, "నిరోగము" అని సంస్కృతములున్న "బుజాపు చేయుట", "మాటల ధోరణి", "లక్కైన వారిని నీకు బక్కగ తెలియునా?" "మేము వినయము నీకు ప్రదర్చియు జావడయు", "త్రోసెడిపిల్ల", "తినివై చిందీ", "తిగిచిచేయుము" అని అసంస్కృతాలు, సంకరాలు, పాత—కొత్త తెలుగులు కలిపి, పిసికి, ప్రయోగించినారు నిరు గుండెలు బక్క వల్లించినారట, సంస్కృతనిఘంటువులున్ను వ్యాకరణములున్ను! నేను ఈలాగున వ్రాయడము వీరి దోషములు ప్రకటించడానికి కాదు ఎంతో అభిమానము, పూనిక కలిగి రాత్రింబగళ్ళు వడవల్లించి, పుట్టినది మొదలు సంస్కృతము, తెలుగు చదువుతూ, గ్రంథములు రచిస్తూ, అధ్యాపకవృత్తిలోనే కాలక్షేపముచేస్తూ ఉన్న వీరికే చక్కగా స్వాధీనము కాలేదే భాష; ఈ కాల్పు బడులలో చదివే పిల్లలకు ఎట్లు పట్టడము కష్టముకాదా అని అడుగడానికి. లెక్కలు, హిస్టరీ, జియాగ్రఫీ, నేచర్ స్టడీ, డ్రాయింగ్, ఇంగ్లీషు మొదలగునవి ఎన్నో నేర్చుకొంటూ పదింట నొకటిగానున్న తెలుగు పాఠములు అమరోపపద్ధతిని వల్లించడము బడిపిల్లలకు ఏలాగున వల్లపడుతుంది? సంస్కృత విద్యార్థులను చూస్తున్నాము కామా? ఏలాగు రఘువంశము వల్లిస్తున్నారో! దీనానికి ఒక శ్లోకము చొప్పున వ్యాఖ్యానముతో కూడా చదివి ఒప్పచెప్పుతారు గురువుగారికి ఈలాగున చెప్పుమంటే మన పండితులు తెలుగువిద్య చెప్పి తెలివి పుట్టిస్తారట మన తెలుగుపిల్లలందరికీ! దీనానికి అరవై గడియలు "గ్రామ్య" తెలుగు వాడుతూ, వాదానికి గ్రాంధిక తెలుగు మంచిదని చిందులు తొక్కుతున్నవారు, తమ పిల్లలకు ఈ రీతిగానే చదువులు చెప్పించి లాభము చూపించరాదా? ఒక్కొక్క కాలేజీకిన్ని, ఒక్కొక్క హైస్కూలుకున్ను, ఒక్కొక్క తెలుగు పండితుడే కదా ఉన్నాడు తక్కిన మాస్టరులలో ఒక్కడయినా తెలుగు టెక్స్ట్ పాఠము చెప్పలేడుగదా! ఏమి గతి? ఈ మాస్టర్లందరు తాము నేర్చుకొన్న మరి ఏ సబ్జక్టు పాఠము చెప్పుతున్నా చెప్పడానికి తయారుగా ఉంటారు తెలుగు చెప్పుమంటే మాత్రము తమకు రాదని వెనక తీస్తారు. కారణము ఏమిటి? తెలుగు గ్రంథాలలోని తెలుగు ఈ తెలుగు మాస్టర్లు నిత్యమూ వాడుకొంటూ ఉన్న తెలుగు కాదు. అది వేరే భాష ఇంగ్లీషు గ్రంథాలలో ఉన్న ఇంగ్లీషు బోధపడని ఇంగ్లీషు మాస్టర్లను చూచినారా ఎక్కడయినా? లక్షల కొలది అమ్ముడవుతున్న ఇంగ్లీషు పుస్తకాలు ఏవో ఫిజిక్స్ కెమిస్ట్రీ వంటివి తప్ప, సాధారణముగా ఏ పుస్తకము పడితే ఆ పుస్తకము చదువగలడు ప్రతి ఇంగ్లీషువాడున్ను, ఇంగ్లీషు వారిదాకా ఎందుకు? ఇంగ్లీషు నేర్చుకొన్న తెలుగువారే చదువగలరు. తెలుగు బి. ఏ. గారు తాను పరీక్షకు చదవని పుస్తకము ఒకటి స్వతంత్రముగా చదువగలరా? ఒక కొత్త పద్యానికి "పదచ్ఛేదము" చెప్పగలరా? నా మాటలు అతిశయోక్తులు, ఉత్ప్రేక్షలు అనేరు కొందరు, గని నా అనుభవమునుపట్టి నాకు వాస్తవముగా తోచిన సంగతులే వ్రాస్తున్నాను వేదము వేంకటరాయశాస్త్రిగారిని అడగండి; ఆయన నామాట కాదనరు చూడండి. ఇప్పుడు గ్రంథకర్తలుగా పేరుపొందినవారు అనేకమంది ఎంత తంటాలుపడి గిజగిజ గింజుకొంటున్నారు కారు. వారి తెలుగు పూర్వుల వ్యాకరణ సూత్రములను అనుసరించి ఉన్నదని భ్రమపడుతున్నారుగాని దోషములు ఎన్నో ఉన్నవి ఇప్పటి గ్రంధములలో నిర్దుష్టమైనది, ఒకటి అయినా నాకు కనబడలేదు. మధ్యకవులు, ఆధునిక కవులు వ్రాసిన కావ్యములలోనే అనేకమయినవాటిలో లక్షణ విరుద్ధములయిన ప్రయోగములు ఉన్నవి. అవి రావుబహద్దరు వీరేశలింగముపంతులుగారే విమర్శించి చెప్పినారు. ఆ పంతులు వారి గ్రంథములలోనూ ఉన్నవి కొన్ని పూర్వ లక్షణాలకు విరుద్ధమైన ప్రయోగములు. ఇంతమందికి ప్రమాదము కలగడానికి కారణము ఏమిటంటే; బాగా పరిచయముగల స్వభాషలో గ్రంథములు వ్రాయక పరిచయము లేనట్టిదిన్ని, పాణిని వ్యాకరణమువంటి విపులమయిన లక్షణము లేనట్టిదిన్ని, పూర్వకవుల కావ్యములే శరణగా గలదిన్ని, అయిన ఒక కృత్రిమ భాషలో వ్రాయడమేను. స్వభాషలో వ్రాయడము స్వగ్రామములోను, స్వగృహములోను తిరుగడమువంటిది గదా. బొంబాయివంటి పెద్ద పట్నములో కొంతకాలము కాపురమున్న తర్వాతకూడా, మన వ్యవహారముతో సంబంధించిన స్థలములతో మాత్రము పరిచయము కలగవచ్చునుగాని, తక్కిన భాగములు కొత్తగనే ఉంటవి. మాపుగాని, ప్లానుగాని పట్టుకొనిచూస్తే వెంగురూ గొప్పవనుకొనే స్థలములు మాత్రము పోల్చుకోవచ్చును, గని తక్కినవి అన్ని తెలియవు. వ్యాకరణము ప్లానువంటిది. నిఘంటువు పట్నములోని వస్తువుల పట్టివంటిది. ప్లానూ, పట్టీ, పట్నము స్వరూపము తెలియచేసినా పట్నములో కాపురముండి నాలుగు మూలలా తిరిగేవారు వ్యవహరించినట్లు స్వేచ్ఛగా స్వతంత్రించి తోవతప్పకుండా కొత్తవారు తిరగలేరుగదా?

అట్లే భాషలో మనోభావములు వ్యక్తపరచేడను కూడాను. 'నాకు ఆకలి వేస్తున్నది', 'నాకు ఆకలి అవుతున్నది', 'నాకు ఆకలిగా ఉన్నది' అనే వాక్యములు వాడుకలో ఉన్నవి. అందరమూ వాడగలను. 'నాకు ఆకలి గదిరినది', 'నాకు ఆకలి పొడమినది', 'నేను క్షుత్పీడితుండను'—అనే వాక్యములు చెవులకు కొత్త. 'నాకు ఆకలి వేస్తున్నది' అనడానికి మారుగా 'నాకు ఆకలి వైచుచున్నది' అని ప్రయోగించడము హాస్యాస్పదముగా ఉంటుంది. ఏ గ్రంథములలోనూ అట్టి ప్రయోగములు కనబడవు అట్టివి కల్పించి వాడినందుచేత సైజధర్మము చెడి భాష కృత్రిమమైనది అవుతుంది. కర్రబొమ్మకూ జీవముతో ఉన్న మనిషికీ ఎంత భేదమో అంత భేదముంటుంది. అట్టి కృత్రిమభాషకున్నూ, వాడుకలో ఉన్న భాషకున్నూ కంటి చూపులో కనబడేటట్లు నోటిమాటలో వినబడవలెను మనో భావము.

ఎంతో శ్రమపడితేనేగాని కృత్రిమభాష పట్టువడదు పోనీ, ఇంత శ్రమపడి నేర్చుకుంటే, లాభమేమైన ఉన్నదా? ఈ కృత్రిమభాష లోకవ్యవహారములో ఎవరైనా మాట్లాడుతున్నారా? లేదు. సభలలో వాడుతారా? లేదు. కోర్టులలో ప్లీడర్లు ఈ భాషలో వాద ప్రతివాదములు చేస్తారా? లేదు. అసెంబ్లీకు అడ్రెస్ ఈ భాషలో ఇస్తారా? లేదు. జడ్జీలు మునసబులు ఈ భాషలో విమర్శ చేస్తారా? లేదు తీర్పులుగాని రాటీనామాలుగాని ఈ భాషలో వ్రాస్తారా? లేదు. బడిలో మాస్టర్లు పాఠాలు బోధపరిచేటప్పుడు ఈ భాష వాడుతారా? లేదు పౌరాణికులు ఈ భాషలో పురాణములకు అర్థము చెప్పుతారా? లేదు. గనుక ఈ భాషలో పాండిత్యము లోక వ్యవహారానికి ఎందుకూ బనికిరాదు. పండితులకే అది ప్రయోగించడములో ప్రమాదము సంభవిస్తూవుంటే, సాధారణులు ఈ భాషనేర్చి కంపోజిషన్, కవిత్వము కూర్చగలరా? ఇంత దుస్సాధ్యమైనభాషను ప్రతి తెలుగు పిల్లవాణ్ణి నేర్చుకొమ్మని బలవంత పెట్టడముచేతను, అందులో వ్రాసిన పుస్తకములే చదువవలసడముచేతను, ప్రజలలో విద్య వ్యాపించడములేదు ప్రైమరీ స్కూళ్లలో మాస్టర్లకే కాదు, హైస్కూళ్లు కాలేజీలలోఉన్న మాస్టర్లకైనా ఈ గ్రాంథిక తెలుగు రానప్పుడు వారివద్ద చదువుకొనే పిల్లలకు ఆ భాష ఎట్లు వచ్చేను? ఇంగ్లీషు కథల పుస్తకము కులాసాగా చదువుతాడుగాని విజయవిలాసము, మనుచరిత్రము ఎవ్వడూ ముట్టుకోడు. తెలుగంటే అసహ్యము గదా! బాగా ఆలోచించండి దురభిమానము విడవండి నిజము కనుక్కోండి తెలుగు పుస్తకమంటే తెలుగు పిల్లలకే అసహ్యమెందుచేత? తొమ్మిదిఏళ్ల ఈడుగల తెలుగు పిల్లలు నూరు ఇంగ్లీషు కథల పుస్తకాలు చదివినారు. అతిశయోక్తి కాదు.

అవిచ్ఛిన్నముగా సంప్రదాయానుసారము కవులు అందరూ నన్నయ కాలము మొదలుకొని నేటివరకూ వాడుకచేస్తూ వచ్చిన భాషను విడిచి, గ్రామ్యభాషను గ్రంథములు వ్రాయడము ఉచితముకాదని వాదించే వారి వాదములో అనేక దోషములున్నవి. భాషమారదు అని వాదిస్తారా? ప్రత్యక్షముగా కనుపడుతున్నదానికి విరుద్ధము గదా! భాష మారకూడదని వాదిస్తారా? ఈ విధి ఎక్కడనున్నదో మొదట చెప్పవలెను. వ్యాకరణము చదువుకుంటే భాష చక్కగా వస్తుందంటే అనుభవానికి విరుద్ధము. ఏ దేశములో అయినా గొప్ప కవులు వైయాకరణులు కారు. వ్యాకరణములోని సూత్రము ఒకటి అయినా రాకుండా చక్కగా వ్రాయగలవారు అనేకులున్నారు. గ్రామ్యమనగా అధమజాతుల వాడుక. ఇప్పటి ఉత్తమ జాతుల వాడుక గ్రామ్యము అనకూడదు. ఒక వేళ గ్రామ్యమనగా పూర్వభాషా సంప్రదాయమునకు విరుద్ధము అయినది అంటే, నన్నయవాడుకకు భిన్నముగానున్న తిక్కన వాడుక, నన్నయ తిక్కనల వాడుకకు భిన్నముగా ఉన్న పెద్దన వాడుక, ఇట్లు పూర్వకవుల వాడుకకు భిన్నముగా ఉన్న తర్వాతి కవుల వాడుక గ్రామ్యమని చెప్పవలెను. అప్పుడు గ్రామ్యమందు దోషమే ఉండదు. మంచిగాని చెడ్డగాని ఔచిత్యముగాని అనౌచిత్యముగాని ఏ శబ్దమునకూ శాశ్వతమైన లక్షణము కాదు. ఒక ప్రదేశములోగాని, కాలములోగాని, అనుచితమైనది మరిఒక ప్రదేశములోగాని, కాలములోగాని, ఉచితమవును. ఇది అన్ని భాషల చరిత్రములలోను కనబడుతున్నది. మాటలకు గౌరవము ఆ మాటలు ఆడేవారిని బట్టి ఉంటుంది. "పాపి" ఏమి పాపము చేసుకున్నది? "ఇల్లాలు" ఏమి పుణ్యము చేసుకొన్నది? "కూడు కుడవడము" ఎందుచేత గ్రామ్యమైనది? "మనుగుడుపుల"కు అంత గౌరవమేల? కళ్లెంకోసము కాటికిపోయినా, "కాటికిపోయినవాడు" అనకూడదు గదా. వెల్లూరితో "బొక్క" అంటే తప్పులేదుగాని, ఉత్తరజిల్లాలలో ఆశ్లీలము. ద్రౌపది నడిచినడిచి అలసిపోయివుంటే, "అలసి



శ్రీ పరకాల మహాదేశికస్వామి సార్వభౌములవారు



కావలి వేంకటపతిరావుగారు



పి. వి. కృష్ణస్వామిశెట్టిగారు

శ్రీకృష్ణ బ్రహ్మతంత్ర పరకాలస్వామి సార్వభౌములవారు — వీరు పూర్వాశ్రమమున మైసూరు రాజ్యమునకు చెందిన హొసదుర్గమున జన్మించిరి. వీరు బాల్యమున శాస్త్రములు నభ్యసించి, తమ విద్వద్గరిమచే మైసూరు రాజ్యమున పరిషద్విద్వత్సాస్థానమునకు ఆస్థాన విద్వత్పదవిని పొందిరి. శ్రీ స్వాములవారికి వేదాంతాది శాస్త్ర ప్రతిభతో పాటు సాహిత్యమునందును, ఆంధ్రమునందును, కన్నడమునందును అపార పాండిత్యము గలదు. శ్రీవారలు ఇప్పటికి అలంకార మణిహారము, శ్రీనివాస విలాసము మొదలగు గొప్ప గ్రంథములను, హంస సందేశము, పాదుకా సహస్రము మొదలగువానికి గొప్ప వ్యాఖ్యానములు రచించి చిన్న చిన్న సంస్కృత, తెలుగు, కన్నడ గ్రంథములు లెక్కకు మీరినవి రచించిరి. శ్రీవారి కవితా ప్రౌఢిమ, వాక్య రచనయు అప్రతిహతము వర్ణనాతీతము. శ్రీవారి కవిత్వమునకై పూర్వాశ్రమమున కవి గండభేరుండ, కవి రస [illegible] అను నిరుపమాన బిరుదములు బడసిరి. [illegible] 25 సంవత్సరములప్పుడు శ్రీమాన్ మైసూరు మహారాజులవారికి ఆచార్యపీఠమగు శ్రీ బ్రహ్మతంత్ర పరకాల మఠమున సంయమి పదవి నలంకరించి శ్రీ మన్మహారాజులవారికి ఉపదేశ గురువు అయిరి. ఇప్పటికి శ్రీవారికి 75 వత్సరములు గలవు. దేశమందంతటను గొప్పగా సన్మానింపబడుచున్నారు.

కావలి వేంకటపతిరావుగారు — వీరు నియోగిబ్రాహ్మణులు బి ఎల్ పరీక్ష మొట్టమొదట చెన్నపురిలో జెక్కినప్పుడు కృతార్థులయిన వారిలో వేంకటపతిరావుగారొకరు. అత్యధిక మేధాశక్తిగల దేశభక్తుని ఇరువది సంవత్సరములు చెన్నపురి హైకోర్టులో న్యాయవాదిగా నుండి సుమారు నాలుగు లక్షల రూపాయలు ఆర్జించెను. ఈయన 32 వ యేటనే—1812 వ సం లో— మృతినొందియుండకున్నచో నాంధ్రులలో నత్యున్నత గౌరవము నొందగలిగినవాడే. ఈయన యకాల మరణము ఆంధ్రులకు గొప్ప లోపమును గలిగించెను.

పి వి కృష్ణస్వామి చెట్టిగారు బి. ఏ బి ఎల్ — ఈయన చెన్నపురిలో నవు వైశ్య కులజుడై న్యాయవాదిగా నున్న దినములలో నొక అభియోగము లేదనకున్న మిగిలిన ఎగ్జి మితర న్యాయవాదులకును [illegible] అంత ధర్మశాస్త్రము పరిజ్ఞానము గలదు. చెన్నపురిలో వైశ్యులచే చేయబడిన అనేక ధర్మములకు నాయకులుగా నున్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరి దానములు పంచి స్థితికి తెచ్చిన దీ మహనీయుడే. ఇప్పుడు వృత్తిని మానుకొని వయోభారమునందుచే సుఖముగా కాలము గడుపుచున్నారు.

[ఈ ఛాయా చిత్రాలు 1913 ప్రమాదీచ సంవత్సరాది సంచికలో ప్రకటించబడినవి. సం]

సది, దానివి మోచికొని తెమ్ము" అని ధర్మరాజా తమ్మునితో చెప్పినట్టు ఇపుడు ఎవడైనా "ఆవిడను మోసుకొని తెచ్చినాడు" అనవచ్చునా?

అయితే, వాడుకలో ఉన్నభాష ఒక్కలాగు ఉన్నదా? ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్కమాదిరి ఉంటుందే. అది అందరికీ తెలుస్తుందా? అని కొత్త తెలుగుకోసము కొట్టుకొనేవారిని కొందరు ఆక్షేపిస్తున్నారు. గ్రాంధికభాష మాత్రము ఒక్కమాదిరిని ఉన్నదా? చూడండి. 1. సంధి విషయములో కొన్నిచోట్ల బహుళమట, కొన్నిచోట్ల వైకల్పికమట, కొన్నిచోట్ల తరచు. 2. వరళాదేశము పండితుల ఇష్టము. విహితముకాదు. వాడు మా (చూ)చె. వాడు వో (పో)యె. 3. ఉయ్యెల మొ. రమారమి పది భిన్న రూపములు, ఒకరిత మొ. రమారమి అరవై; తెప్ప, తేప మొ. వాటికి ఎన్నిటికో రెండేసి ఉన్నవి రూపములు. 4. బహువచన రూపములు అనేక రీతులు; కొడవండ్లు మొ. 5. ద్వితీయా విభక్తి రూపములు. ఉ. కంసునిన్, కంసునిం, కంసుని, కంసున్, కంసుం, కంసుంగ! చతుర్థీ విభక్తి ప్రత్యయములు కి, కిని 6. వర్తమానకాలము, భవిష్యత్కాలము, తద్ధర్మకాలము అన్నీ ఒక్కటే. 7. నన్ను వరిగి, నాపై వరిగి అని సకర్మక అకర్మక అర్థములు 8. వ్రేయను—వ్రేలాడుమ అని అనుబంధము కలిగిగాని లేక గాని. 9. అనియెను, అనెను, అనితిని, అంటిని. 10. ప్రతిమాటకు అర్థభేద లేని పర్యాయ పదములు అనేకములు 11 ఒకే మాటకు అనేక అర్థములు. 12. శబ్దపల్లవములు—ఇటువంటి వ్యత్యాసములు ఎన్నో ఉన్నవే గ్రాంధిక భాషలో! వీటిలో పదోవంతు అయినా ఉండునా ఈ కాలపు నాగరికుల తెలుగు భాషలో భేదములు? పోనీ, తక్కువకాదు, ఎక్కువే ఉన్నది వ్యత్యాసము అని ఒప్పుకొన్నా లోక వ్యవహారములో ఉండి, నోటను పలుకుతూ, చెవికి వినబడుతూ ఉన్న భాష ఏదైనా గ్రహించడము, మాటలాడడము బహుసులభము. బరంపురము లో తెలుగు పిల్లలు ఓఢ్రము నూట్లాడగలరు. చెన్నపట్నములో అరవంకు తెలుగు వస్తుంది. బళ్ళారిలో తెలుగులకు కన్నడము వస్తుంది. అందరికి ఇంగ్లీషు వస్తుంది అలాగువే గుంటూరు తెలుగువారు, కర్నూలు తెలుగులో భిన్నరూపము వాడుకలోఉంటే, నేర్చుకొంటూరు నేర్చుకొంటున్నారు వాల్తిగా ఒకరిమాట ఒకరికి తెలియునంత వ్యత్యాసము ఉన్నదా గుంటూరి తెలుగుకూ, కర్నూలు తెలుగుకూ? ఎంటే ఇక్కడివారు అక్కడా, అక్కడివారు ఇక్కడా ఉద్యోగాలు చేస్తున్నారుగదా సలాగు కార్యాలు నిర్వహించుకొని వస్తున్నారంటి? నా అనుభవాన్నిపట్టిచూస్తే తెలుగుదేశమంతటా చదువు నేర్చినవారందరూ మాట్లాడేభాష ఇంచుమించుగా ఒకటేభాష. దిగువ జాతులవారికి చాలామందికి ఈ భాష వాడుకభాష కాకపోయినా, బాగా తెలుస్తుంది ఇది సులభముగా మాటలాడడము నేర్చుకోగలరు నేర్చుకుంటున్నారు కూడా. గొప్పవారిళ్లలో నౌకర్లుగా ఉన్నవారిలో చాలామంది తమ యజమానులు మాట్లాడినట్టే మాటలాడుతున్నారు. ప్లీడర్లవద్దకు తరుచుగా వెళ్లే క్లైయింట్లు నాగరికభాష మాటలాడడము అలవాటు చేసుకొంటున్నారు. ఇట్లే ఆఫీసులలోను, కోర్టులలోను, దేవుడిసన్నిధి, బజారులోను, మీటింగులలోను, అన్ని జిల్లాల తెలుగు మాటలు అన్ని జాతుల తెలుగు మాటలు కలిసి పొసెక్కుతున్నవి ఉత్తమజాతుల వాడుకభాషకు గౌరవము సహజము. గనుక అది వ్యాపిస్తున్నది భేదాలుంటేనేమి? రైలింజిలో అరిగిపోతున్నవి ఏమన్ని దిగుళ్ళు అన్నీ. ఇదే కొత్త తెలుగు నేటి తేట తెలుగు; వ్రాస్తున్న నా తెలుగు; చదువుతూన్న మీ తెలుగు

తేటతెలుగుభాష అన్ని విధములా యోగ్యమైనది అందరికీ సాధ్యమైనది మాదిగ వెంకడు మొదలుకొని వెంకటావధానులవరకున్ను వెయ్యింటికి 75 గురు మాత్రమే ఓనమాలు వచ్చినవారున్నప్పుడు గ్రాంధికభాష వచ్చినవారు 5 గురైనా ఉంటురో, ఉండరో! అయితే నాగరికుల తెలుగు, తేటతెలుగు లోక వ్యవహారములో ఇప్పుడు వాడుతూ ఉన్నవారే వెయ్యింటికి అభిమానము నూరుగురైనా ఉంటారు అది తెలియుటకు గలిగినవారు వెయ్యింట మున్నూరుగురైనా ఉంటారు. క్రమ క్రమముగా వాడుక ఎక్కువయి అంతకంతకు దిగువ జాతులకు అది వ్యాపిస్తుంది. ఈ తేటతెలుగులో తెలివి కలిగించే విద్య అందరికీ సర్వసాధారణముగా చెప్పితే సరస్వతి తెలుగుదేశములో తాండవ మాడదా? కొద్దికాలములోనే తక్కిన దేశములతోపాటు మన తెలుగుదేశము

కూడా నాగరికము కాదా?

ఎవరికీ సాధ్యముకాని, వసరేని పంత తెలుగులోనే అభిప్రాయాలు వ్యక్తపరచవలె నన్న పిచ్చి ప్రయత్నాలు చేస్తూ ఉండబట్టి భాషకు ఏ విధమైన అభివృద్ధి లేకుండా ఉన్నది, గాని మనకు సహజముగా వాడుకలోనున్న మన తెలుగునే ఆదరించిన ఎడల ఎంత ఉపకరిస్తుందో చూడండి ఇండస్ట్రియల్ రిఫార్మర్లు, పొలిటికల్ రిఫార్మర్లు, సానిటరీ రిఫార్మర్లు, అగ్రికల్చరల్ రిఫార్మర్లు, ఎడ్యుకేషనల్ రిఫార్మర్లు, లిటరరీ రిఫార్మర్లు, ఈ తేట తెలుగు రిఫార్మర్లు నోటను వెల్లువని ఉరమించవచ్చును గదా సంపట్లు పుస్తకాలు కురిపించవచ్చును గదా. విద్యలు పారించవచ్చును గదా. తెలుగువారి బుద్ధి సారవంతమై ఎట్టి పంట పండునో ఎవరు చెప్పగలరు?

పండితులారా! మీ దురభిమానము విడిచిపెట్టండి. దేశమంతా విద్య కావలెనని మొర పెట్టుకొంటూ ఉన్నది సులభముగా వచ్చే తేట తెలుగులోనే విద్య నేర్పడము మాని మైనస్సుడు పాత భాష నేర్చుకొంటేనేగాని విద్య సంపాదించడానికి వల్లకాదు అని మీ రెందుకు అడ్డు పెట్టుతారు మీరు గ్రామ్యులు కారుగదా? మీ నోటను వచ్చేమాట అశ్లీలము కాదు గదా! మీరు నిత్యమూ వాడుకొనే భాష శంఖములో పోసిన తీర్థమువంటిది, అదే అందరికి ఇచ్చి ఉద్ధరించరాదా?



బొంబాయిలోని తెలుగు విద్యానిధికి కార్యనిర్వాహక సభ్యులు :— ఈ నిధి 1909 లో స్థాపింపబడినది 25,000 రూ ల మూలధనమున్నది. బొంబాయిలో నొక భాగమగు కామాటిపురమందున్న తెలుగువారిలో ధనాఢ్యులే ధనమును వారి జాతివారి యొక్క బిడ్డల చదువుకయి దాన మొసంగిరి. ఈ పాఠశాలలోను మహారాష్ట్ర భాషయేగాని తెలుగు చెప్పబడుటలేదు.

నామములు : (ఎడమప్రక్క నుండి కుడి ప్రక్కకు చదువవలయును) నేలమీద కూర్చున్నవారు—విఠోబ కె. పిసం, రాజారాం పి. కుమార్, షంకర్ ఆర్. జిల్కర్ (ఆనరరి సెక్రటరి), డాక్టర్ గంగారాం ఇ. గంధం

కుర్చీమీద కూర్చున్నవారు :—ఉప్పు శాయన్న, రాజా బాబాజీ, శివాజీ ఎల్. జయ (ఆడిటర్), రావుబహదూర్ ఎల్లప్ప బాలారాం (ప్రెసిడెంటు), శంభాజీ మల్హాజీ గంగ్ల (ట్రెజరర్), మాధవరావు మహాదేవ ఖంద్రె, రావుసాహెబ్ మానాజీ రాజాజీ (వైస్ ప్రెసిడెంటు), శాయాజీ నాగూజీ (వైస్ ప్రెసిడెంటు) గారలు.

నిలుచున్నవారు :—గణపతిరావు గంటూర్, రామయ్య ఎల్. కోల్పేక్ (ఆడిటర్), ప్రభాజీ ఎస్. నాథి, లింగు ఎస్. ఘంట, షంకర్ ఎస్ పర్వా, లక్ష్మణరావు వి. కాలేవర్, డాక్టరు వి. జి. అకూలా, అబ్బాజీ, శాయన్న పావడె, షంకర్ ఎస్. గంగ్ల (ఆనరరి సెక్రటరి), వెంకటరావు ఎస్ కోడెల్, శాయన్న శాంతిబాకు గార్లు.

[ఈ ఛాయా చిత్రం 1913 ప్రమాదీచ సంవత్సరాది సంచికలో ప్రకటించబడినది. సం.]

స్త్రీలకు గావలసిన విద్య

కొండ వేంకటప్పయ్య పంతులుగారు బి. ఏ; బి. ఎల్.

[1913 ప్రమాదీచ సంవత్సరాదిసంచికనుండి]

శిల్పకారుని హస్తలాఘవమునంజేసి మొండిగా నుండు బండవయితము జగన్మోహనాకృతి వహించినట్లును, కొరగాని గులకరాయిగా గనుపించు శిలావిశేషము సానబెట్టుటచేత వజ్రమయ తేజఃపుంజంబు విడంబించినట్లును, తొలుత నేమియు నెరుగని ప్రాకృత జనుండయినను విద్యాప్రభావమువలన మహాపురుషుండగుచున్నాడు. అందుచే బుద్ధి ప్రకాశించుటకు విద్య యావశ్యకమని స్పష్టమగుచున్నది. అట్టి బుద్ధి పురుషులకువలెనే స్త్రీలకును సామాన్యమగుట ఎరింగి స్త్రీలకును విద్య గర్పుట యవసరమని మనదేశమున నిప్పుడనేకు లంగీకరించుచున్నారు. కాని యీ మత మింకను సర్వజన సమ్మతము కాదయ్యెను.

పూర్వము లోకమునం దన్నిదేశములలోపల విద్యలయందు ముందంజ వేసిన ఈ భరతఖండమున స్త్రీలకు విద్యనేర్పుట యనావశ్యకమును అనర్థదాయకమును అని దలంచెడివార లుండుటెంతయు విస్మయమును విషాదమును గల్పించుచున్నది. గత కాలములందు ప్రజాభిమానములేని పరరాజుల దండయాత్రలకు లోనయి స్వతంత్రతవములను గోలుపోయి పరతంత్రులుగా నుండిన జనులకు బుద్ధులు మొక్కవోవుటయు వారి విశాల హృదయంబులు హ్రస్వంబులగుటయు సహజము.

ప్రాక్తనులగు మహర్షుల యుగములో స్త్రీలు విద్యా వైదుష్యము సముపార్జించి పేరోలగంబులందు సయితము తమ పాండిత్యము ప్రదర్శించిరని తెలియుచున్నది. జనక చక్రవర్తి యెదుట విద్యా విశారదులగు మహామునులమధ్య వేదాంత విద్యాకోవిదుండగు బ్రహ్మిష్ఠయునగు యాజ్ఞవల్క్యునితోడ గార్గేయియును యోషిద్రత్నము వేదాంత ప్రసంగము సల్పెనను బృహదారణ్య కథ యొక గొప్ప నిదర్శనము. ఆదిశంకరులకును మండన మిశ్రునకును జరిగిన మత సిద్ధాంత వివాదములందు జైమినియు వేదవ్యాసులును ఒల్లని మాధ్యస్థ్యమును భర్త్రాజ్ఞబడసి మండనమిశ్రుని భార్య యుభయభారతి యనునామె వహించెనని శంకర విజయగాథయును నొక రీతి దృష్టాంతమే. మరియును కాళిదాసాది మహాకవిప్రణీత గ్రంథములందు శ్లోకరచనా చమత్కృతియు, చిత్రలేఖనా నైపుణ్యమును సిలిబోధనా సామర్థ్యమునుగల యువతులు వర్ణింపబడి యుండుటచేత స్త్రీలకు విద్యాభ్యాసము ఆకాలమున నరిది గాదని తోచెడిని.

క్రీస్తు శ. 8 వ శతాబ్దప్రాంతమున రచియింపబడిన రాజశేఖర సూక్తిముక్తావళి వల్లభదేవ సుభాషితావళి మొదలగు గ్రంథములందు మోరక విజ్జిక * మొదలగు సీమంతినులచే లిఖియింపబడిన శ్లోకము లుదాహృతములయియున్నవి. ధనదదేవుని శార్ఙ్గధరపద్ధతియందు—

శీలా విజ్జా మారులా మోరికాద్యాః
కావ్యం కర్తుం సంతి విజ్ఞాః స్త్రియోపి,
విద్యాం వేత్తుం వాదినో నిర్విజేతుం
విశ్వం వక్తుం యః ప్రవీణః స వంద్యః.

అని వ్రాసియుండుటచేత ఆ దినములలో కావ్య కర్తృక సామర్థ్యముగల ప్రసిద్ధ స్త్రీలుండిరనియు వారు గౌరవపాత్రులుగా నెంచబడుచుండిరనియును స్పష్టమగుచున్నది.

క్రీస్తు శ. 12 వ శతాబ్దమునాటి భోజచరిత్రయందు విద్వత్కుటుంబ స్త్రీలును మాఘుపత్నియును సమస్యాపూరణమున నడిపిన శ్లోకములు గన్పట్టుచున్నవి పూర్వులగు నాంధ్రయువతులలో రుద్రమదేవి రాజ్యభారము వహించెను. నాయకురాలు అశ్వారూఢయై రణరంగమున నిలిచి తన సేనల పురిగొల్పుచు శత్రువీరుల నెదిర్చెను. కుమ్మరి మొల్లయును తరిగొండ వెంగమయును కవిత్వము నడిపిరి. కీర్తిశేషురాలైన శ్రీ బండారు అచ్చమాంబగారు రచియించిన అబలాసచ్చరిత్రయందు విద్యావతులును, గుణవతులును, ధైర్యవతులును, యశోవతులునగు హిందూసుందరీమణు లనేకు లున్నారు.

కాబట్టి పూర్వకాలమున మనదేశమున స్త్రీలు విద్యా స్వాతంత్ర్యము కలిగియే యుండిరనియును కాలక్రమమున దేశమున గలిగిన దుస్సంప్రదాయములవలన నయ్యది యంతరించెననియును స్పష్టమగుచున్నది.

ఈకాలమున అన్యదేశపు స్త్రీలు విద్యాబుద్ధులందు చేరి స్వకుటుంబ పాలన సమర్థత వహించి సంఘసంస్కర్తలుగా నుండుటయును ఒకానొక హిందూసుందరియును విద్యా వైదుష్యము సంపాదించి కీర్తిమంతయగుటయును తెలిసికొని కొందరు మన వారిప్పుడిప్పుడు స్త్రీలు విద్యాభ్యాసమువలన ప్రయోజకురాండ్రు కాగలరని నమ్ముచున్నారు. కాని స్త్రీలకు విద్య నేర్పుట యుక్తమనెడి వారయినను స్త్రీ లభ్యసింపవలసిన విద్యావిషయములంగూర్చి భిన్నాభిప్రాయులుగా నున్నారు.

కొందఱు తెలుగుభాష చదువను వ్రాయను నేర్పిన చాలు నందురు. మరికొందఱు సంస్కృతాభ్యాసము చేయుట యుక్తమందురు. ఇంకను కొందఱు ఆంగ్లేయ భాష నభ్యసించు టావశ్యకమందురు. కాని స్త్రీ లేయే భాష లభ్యసింపవలయునో ఏయే శాస్త్రములు చదువవలయునో ఏయే విషయములందు వారలకు జ్ఞాన మావశ్యకమో నిర్ణయించుట సుకరము కాదు. బుద్ధి వైశద్యమాలోచించిన యెడల స్త్రీలు పురుషులకు వెనుకబడువారుకారు. స్త్రీలలో కవులును, గణితశాస్త్ర ప్రవీణులును, వైద్యవిద్యా విశారదలును, రాజ్యపరిపాలనా సమర్థులును కలరు. ఇకను ధైర్యము, సాహసము, మొదలగు గుణంబు లెన్నితమేని యుద్ధభూములందు అమేయ పరాక్రమము జూపిన యువతులు గలరు. ఇట్లు వివిధ విద్యా విషయ సామర్థ్యములందు ప్రవీణలగువారు తమ జీవితములవలన హిందూదేశ పూర్వ చరిత్రమును అన్యదేశపు చరితలను అలంకరించిరని చరిత్ర పరిచయము గలవా రెల్లరకును విశదమే.

మానవులకు పుట్టుకతోడనే యుత్పన్నములయిన మనోవృత్తి బీజాంకురములు కొంతలు సాగినకొలది ఆవరణములవలన క్రమముగనో నక్రమముగనో పెరిగి స్వభావ చేష్టలకు కారణభూతము లగుచున్నవి. మనోవృత్తులు సుశిక్షితములయిన యెడల సుశీలమున యోగ్యప్రవర్తనయు ప్రాదుర్భవించును. అట్లుగానిచో దుర్మార్గమునకు లోనగును. స్త్రీలకును పురుషులకువలెనే మనోవృత్తుల శిక్షా విశేషంబునంజేసి గుణ విశేషంబులు కల్గుచున్నవి. కావున వారలకు విద్యా ప్రయోజనములును శిక్షావిధి ననుసరించియే యుండుననుట స్పష్టము. కావున విద్యవలన దొసగు పొసగునంట వెర్రితో మంచి చురుకుదనమును దిట్టతనమును గలిగిన స్త్రీలు సద్గుణముగలవారయ్యెనేని ఎంతటి విద్యలయిన నేర్వగలరు. ఎంతటి మహాత్కార్యములయిన సాధింపగలరు.

విద్యమానమగు ప్రపంచమునందు స్త్రీ పురుష జీవితాదర్శములలో వ్యత్యయము నిరూపించి తదాదర్శ పోషకములగు విద్యలు ముఖ్యముగా గఱపవలయును. స్త్రీలకందఱకు ఒకసాటి లోక విజ్ఞాన మావశ్యము గావున నట్టి తెలివి గలిగించు శాస్త్ర విషయము లభ్యసింపుట ముఖ్యము

నిత్యము ఇంద్రియ గోచరమగుచు జీవితముతోడ నిరంతర సంబంధముగల భౌతిక విషయములు జ్ఞానేంద్రియములగల స్త్రీలకును పురుషులకును సమర్పనీయములే. అట్టి జ్ఞానములేనివారలు పురుషులైనను స్త్రీలైనను కేవలము పశుప్రాయు లనుటకు సంశయములేదు. కూపస్థ మండూకములుగా నుండక విశాలమగు నీ విశ్వమునుగూర్చి యొకసాటి జ్ఞానము గలుగుటకు భూగోళ ఖగోళముల స్వరూపము లించుకయైన నెఱుంగవలయును. తమ వంశమునందలి పూర్వుల చరితంబు లెఱింగినట్లు తమ దేశ చరిత్రను గూడ కొంతవఱకైన తెలిసియుండుట యవసరము. ఇంతటి సామాన్య జ్ఞానము స్త్రీల కందఱకు నత్యావశ్యకము.

మఱియును మనదేశమున స్త్రీలు వివాహితలయి గృహిణులుగా నుండవలసిన వారగుటచేత గృహ పరిపాలనా విధులును, ఆరోగ్యశాస్త్రమును, శిశుపోషణ క్రమమును, బాలశిక్షా పద్ధతులను, పాకశాస్త్రమును, గృహోపాంత వన నిర్మాణ రీతులును చక్కగా నేర్చియుండవలయును.

---

*విజ్జిక రచియించిన శ్లోకము.

కవే రభిప్రాయ మశబ్దగోచరం
స్ఫురంత మార్ద్రేషు పదేషు కేవలం,
వదద్భి రంగైః కృతరోమ విక్రియైః
జనస్య తూష్ణీం భవతో య మంజలిః.



ఎడింబరోలోని ఆంధ్ర విద్యార్థులు .— వీ రందరును వివిధ విద్యల నార్జించుటకయి గ్రేటు బ్రిటనుకు వెళ్లియున్నారు ఇంతమంది యాంధ్రుల నొక్కచోట నుంచి కూర్చి తీయబడిన ప్రథమ చిత్రపట మిదియే ఈ యాంధ్రపత్రిక సంచికకయి మా ప్రతినిధి ఈ పటమును బంపియున్నారు

నామములు .—(ఎడమప్రక్క నుండి కుడిప్రక్కకు చదువవలయును) పి వి రమణమూర్తి, సి వి ధర్మారావు, డి. లక్ష్మణస్వామి, కె గోపాలరావు, సి వేంకటరావు, కోవ సీతారామారావు, బి పి బాలకృష్ణ నాయుడు, ఎస్. వి ఎల్ నరసింహారావు, ఎస్ జగన్నాథరావు, సి కృష్ణారెడ్డి, ఎం వి. కృష్ణారావు, రాజా ఎం. వి ఎస్. చలపతిరావు, జి వి కృష్ణారావు, పి హెచ్ రామిరెడ్డి, ఎం. రామస్వామి, ఎం రామచంద్రరావు, డి గోపాలకృష్ణయ్య, సత్యనారాయణరావు, టంగుటూరి జానకిరామయ్య, బి ఎస్. విజయదేవ, బి సూర్యనారాయణ సెట్టి బి ఎ., వి కె ఎం కృష్ణన్, పి ఎస్ భాస్కర్, ఎం నారాయణరావు

[ఈ ఛాయాచిత్రం 1913 ప్రమాదీచ సంవత్సరాది సంచికలో ప్రచురించినది. సం.]

నీతియును దైవభక్తియును స్త్రీలకు అవసరములే గావున నీతిబోధకములగు గ్రంథములను మతవిషయిక గ్రంథములను కొన్ని చదివి గ్రహించుటయేగాక పావనులగువారల చరిత్రలను తెలిసికొనవలయును.

అంగనలకు సహజోత్పన్నములగు మార్దవ సౌకుమార్యాది గుణ విశేషంబులను వ్యక్తీకరింపదగిన విద్యలు నభిమతా విద్యలుగా నవలంబించుట యుక్తము. స్త్రీలు సామాన్యముగ కంఠ స్వారస్యము మాత్రమే గాక భావప్రకాశమునందును సహజ సామర్థ్యము కలవారగుటచేత సంగీతము నభ్యసించుటవలన హృద్యములగు భక్తిరస ప్రధానములగు గానముచేసి ఆనందము కల్గింప జాలుదురు. అటులనే చిత్రలేఖన నైపుణ్యమును వారు సంపాదింపదగినదే. దయయును, సహనమును, ఆదరణయును వారలకు నుగ్గుతో పోసిన వగుటచేత వైద్యవిద్య నేర్చి ఔషధ సేవనము పథ్యపానములను సమయానుకూలముగ నొసంగి రోగపీడితులగువారిని కాపాడు పోషణక్రమము నెరుంగుట మిక్కిలి యుక్తము. మన దేశమున స్త్రీలు పురుష వైద్యులకు తమ వ్యాధులను వెల్లడించుటకు సమ్మతింపక మానుషముసకై క్రూరవ్యాధుల పాలబడి తమ సౌఖ్యమును ప్రాణములను గోలుపోవుచున్నారు బంగాళా దేశమునందు కొందరు స్త్రీలు ఐరోపా మొదలగు దేశములందు వైద్యశాస్త్రము నభ్యసించి తమతోడి యువతులకు చికిత్సలు జేయుచున్నారు. అటి వైద్యవిద్యాభ్యాసమువలన స్త్రీలు మితిలేని మేలుచేసిన వారగుదురు.

మరియును బాలికా పాఠశాలలో స్త్రీలు ఉపాధ్యాయినులుగా నుండుట యవసరము. మగ పిల్లలకును ఆడుబిడ్డలకును స్త్రీలు ఉపాధ్యాయినులుగా నుండుటవలన విద్య బాగుగా నబ్బును. జపానుదేశమునందు బాలికలకును కొంతవఱకు బాలురకును స్త్రీలే యుపాధ్యాయినులుగా నుండుటవలన ఆ దేశమున విద్య శీఘ్రకాలములో నభివృద్ధి చెందినది. ఉపాధ్యాయినులుగా నుండుటకు ఉపాధ్యాయశిక్షాశాలలో పరీక్షలయందు తేరినవారు కావలయును. కావున కొందరు యువతులు అట్టి శిక్షాలయములందు బోధనావిధులను నేర్వవలయును.

ప్రస్తుతమున స్త్రీ విద్యాభిమానులగు వారుపట్టణములలో క్రైస్తవమతావలంబికలగు పాశ్చాత్య వనితలచేత తమ గృహములం దాడువారలకు విద్యాభ్యాసము చేయించుచున్నారు. మతాంతరులతోడ సంపర్కము వలదని కొందరట్టి ఏర్పాటు లంగీకరించుటలేదు.

కావున స్వదేశ స్త్రీలే విద్యాబోధకులుగా నేర్పడి ఇండ్లలో స్త్రీలకు విద్య గరపుటకు బూనిన యెడల నిరాక్షేపణగ నట్టి విద్యా వ్యాపకమార్గములు విరివిగా సాగగలవు.

ఆంధ్ర భాష మాతృభాషయగుటచేతను సంస్కృతభాష మహోన్నతమగు నార్యభాషగానుండి యనేక యుద్గ్రంథములు గలిగి మన పూర్వుల సుజ్ఞానమున కాలవాలముగా నుండుటచేతను ఆంగ్లేయ భాష రాజభాషగానుండుటయేగాక ఆధునిక విజ్ఞానము బడయుటకు ముఖ్యసాధనముగా నుండుటచేతను మన యాంధ్రుల కెల్లరకును ఈ మూడు భాషలు అభ్యసనీయములే కావున వారి వారి సామర్థ్యము కొలది వారికి వలనగు భాషల జదువవలయును

మన సంఘమున బాలికలు పిన్నవయస్సునందే సామాన్యముగ వివాహితలగుచుంట చేత వివాహానంతరము కొలది కాలములోపలనే పాఠశాలల వదలుచుండుట వలనను అటుపిమ్మట వారికి విద్యా వ్యాసంగమున కవకాశము లేకుండుటచేతను యువతులగువారు చదువుకొనుటకు దగిన విద్యాశాలలు లేమింజేసియు ప్రస్తుతము స్త్రీల విద్య మిక్కిలి హైన్యదశలో నున్నది.

1911 వ సంవత్సరములో నడచిన జనసంఖ్య లెక్కలవలన చెన్నపురి రాజధానిలోని తెలుగుజిల్లాలలో నుండు స్త్రీలలో 100 కి నొక్కరు మాత్రమే చదువుకొనినవారు కనుపడుచున్నారు. బడికిపోవు ఈడుగల పిన్నవారలలో గంజాము, విశాఖపట్టణము, బళ్ళారి, అనంతపురము జిల్లాలలో 100 కి ముగ్గురు మాత్రము గలరు. కడపలో నూర్గురికి నలుగురును, కర్నూలు, నెల్లూరు మండలములలో నయిదుగురును, కృష్ణామండలమునందు పదునొకండ్రు చొప్పునను నున్నారు. తెలుగు జిల్లాలన్నిటిలో నేకండరి పాఠశాలలు బాలికల నిమిత్త మేర్పడినవి అయిదు మాత్రమే. కావున మిక్కిలి కొఱతబడియున్న స్త్రీ విద్య నభివృద్ధిచేయుటకై వయస్సు వచ్చినవారు నయితము నిరాక్షేపణగ విద్యాభ్యాసము చేయుటకు తగిన పాఠశాలలు నిర్మాణముచేసి యందు కేవలము ప్రాథమిక విద్యతో పరిపూర్ణక ఉన్నతవిద్య నేర్పుటకు తగిన యొనరు లేర్పరచవలయును. ఉన్నతములగు జాతీయాదర్శములతో మత్తమములగు ఆధునిక విజ్ఞాన విశేషముల సందర్భానుసారముగ సమ్మేళనముజేయు విద్యాపద్ధతుల నవలంబించి లౌకిక పారమార్థిక

జ్ఞానము నభివృద్ధిజేసి ప్రజ్ఞావతులుగా జేయుటయేగాక సదాచారపరులుగను సంఘమునకు నుపకర్త్రులుగను జేయవలయును

స్త్రీలెప్పుడును పరభృతులుగానుండక స్వతంత్ర జీవనము చేయుటకు తగిన పరిశ్రామిక విద్యలు నేర్పవలయును.

పాశ్చాత్యవిద్య నభ్యసించినను మనవారు పాశ్చాత్యుల జీవితాదర్శముల నాదరింపదగదు. నవనాగరికత చెందిన పాశ్చాత్య దేశములవారు లౌకికాభివృద్ధియందు లక్ష్య మెక్కువయుంచి ధనద్రవ్యాదులకై కడలేనిపాట్లు పడుచుందురు. వారలలో తల్లి బిడ్డలకును, తండ్రి కొడుకులకులను, అన్నదమ్ములకును, అక్క చెల్లెండ్రకును ఆదరణ సౌహార్దంబులు మనయందువలె గాఢములు గావు. వారలకు వివాహ సంబంధము కొన్ని సందర్భములందు విడగొట్టుకొనదగిన కట్టుబాటు అట్టి యాదర్శముల ఔన్నత్య లోపములవలన గాబోలు పట్టపరీక్షలందు తేరిన పాశ్చాత్య యువతులలో వివాహము మానివేయుపద్ధతి ప్రబలమగుచున్నది. మహోన్నతములగు కార్యములసాధించుటకయి విద్యాదయితులగువారు పావనమును అనుపమానమునగు బ్రహ్మచర్యము వహించి వైవాహికస్థితి అంతరాయమని యెంచి దానిని విడనాడినను వంద్యులే కాని కేవలము స్వచ్ఛందవృత్తి వహింపంచి సంసారము శృంఖలమను తలంపుతో సవి యొల్లక విద్యాప్రౌఢిమచేత స్వతంత్ర జీవనము స్వసాధ్యమనుగదా యని విఱ్ఱవీగుచు నిరంతరము కన్యలుగా నుండుట శ్లాఘనీయముగాదు వివాహము జాత్యభివృద్ధిహేతువగుటంజేసి దాని కేవలము స్వతంత్ర సౌఖ్యమునకయి విడనాడుట మానవజాతి నిర్మూలనంబునకు కారణమగు కావున అట్టి దుస్సంప్రదాయము కెడమియ్యరాదు. మనదేశపు స్త్రీ లేమి విద్యలు నేర్చినను వైన ఉడిపినట్టి మహోన్నత కార్యకలాపంబులకై నిర్దుష్టముగ బ్రహ్మచర్యంబు బూనినప్పుడు తప్ప లేనిచో వైవాహిక వృత్తి విరసింపదగదు. స్వచ్ఛమై, అవిచ్ఛిన్నమై, ఇహలోకపరలోకసాధనీభూతమయి, పరమపవిత్రమై, పతియే సర్వాంబును నిశ్చయాత్మకమయి, పతి భక్తి గాఢానురాగము చేత నిరంతరాత్మత్యాగ స్వరూపమగు ఆర్యగృహిణీ ధర్మము నేటికిని సర్వదేశముల వారికిని శ్లాఘాపాత్రముగ నుండుటకు హిందూ స్త్రీల దృఢ వ్రతమే కారణము కావున అట్టి ధర్మము నెప్పటికిని కాపాడుదురు గాక!

మరియు దైవచింతనచేసి భర్తృవిహీనలైన యువతులు వేనవేలు మనదేశమునందు గలరు. వీరు అవివాహ నిష్ఠాబద్ధులై తమ జీవితములను బంధుగృహసేవనంబుల ధారవోయుచున్నారు. అట్టివారలకు విద్యాధిక్యత కలుగచేసి విద్యాబోధకులుగ నుండుటకు నవకాశము కల్పించితిమేని అనతికాలములోపల మన దేశమున ప్రతిగృహమును సరస్వతీ సదనమును ఇందిరామందిరమునయి విలసిల్లును.



బొంబాయి సాంకేతిక విద్యాలయములోని ఆంధ్ర విద్యార్థులు :— వీరు బొంబాయిలోని విక్టోరియా టెక్నికల్ ఇన్‌స్టిట్యూటునందు కర్మ విద్యల నభ్యసించుచున్నారు. వీరి నామములు :—కూరుచున్నవారు (ఎడమప్రక్క నుండి కుడి ప్రక్కకు) జి. రంగారావు, వి. హనుమంతరావు, జి. రామమూర్తి, పి. హెచ్. మల్లికార్జునరావు. నిలబడి యున్నవారు — కె తిరుమలరావు, సి. హెచ్ రంగారావు, సి వి. నరసింహము గార్లు.

[ఈ ఛాయాచిత్రం 1913 ప్రమాదీచ సంవత్సరాది సంచికలో ప్రచురించినది. సం.]

కీర్తిశేషులగు
బెల్లముకొండ రామరాయ కవీంద్రులు

[ఒక గుంటూరు మండల వాసి]

[1914 ఆనంద సంవత్సరాదిసంచిక]

సీ. అనవరతాన్న విద్యా దానతృప్త విద్యార్థివిరాజద్గృహాంగణుండు
వ్యాకృతి తర్క వేదాంత మీమాంసాది రమణీయశాస్త్ర పారంగతుండు
సకల విద్వజ్జన స్తవనీయ విషయ విభాసితా ప్రతిమాన భాష్యకర్త
సరస సంస్కృత కావ్య చంపూముఖ శతాధిక గ్రంథ నిర్మాణ కలితయశుఁడు
విపుల దుర్వాది కానన వీతిహోత్రుఁ డాత్మ విజ్ఞానవర్తి సత్యవ్రతుండు
హరి బెల్లముకొండ వంశాబ్ధి విధుఁడు రామరాయ కవీంద్రుండు ధీమహితుఁడు.

ఈ వంశీయ కవిచక్రవర్తి శా॥ శ॥ 1797 వ సంవత్సరమునకు సరియగు (క్రీస్తుశకము 1875) యువసంవత్సర మార్గశిర బహుళ అమావాస్యా సోమవారమున త్రికాలజ్ఞ లగ్నమున జనించెను. గుంటూరుజిల్లా నరసారావుపేట తాలూకాలోచేరిన పమిడిపాడు (ప్రైడి పాడు) వీరి జన్మభూమి తండ్రి మోహనరాయుఁడు తల్లి హనుమాయమ్మ ఋగ్వేది. ఆశ్వలాయన సూత్రుఁడు. వీరి పూర్వులు సుమారు 7, 8 తరములనుండి మంచి పాండిత్యము గలవారు వీరికి 3 అగ్రహారములును, పెక్కు గ్రామములందు మాన్యములును గలవు. ఇవన్నియు పూర్వు లార్జించినవియే 7 వ యేట వీరికి పితృవియోగము తటస్థించెను బాల్యమునందు రాజకీయ విద్యయగు హూణభాషను కొంతవఱకుఁ జదివిరిగాని, వీరి మాతామహి మాత్ర మందుల కంగీకరింపక కుల క్రమాగతమగు పాండిత్యమున కంతరాయము వాటిల్లకుండ తమ మనుమనికి సంస్కృత విద్యను, వీరికి సమీపజ్ఞాతియగు బెల్లముకొండ సీతారామయ్యగారి దగ్గరఁ జెప్పించెను. బాల్యమునుండియు అసమాన ధారణాశక్తి కలిగియుండి ఒక్క పర్యాయము వినినదానిని వెంటనే మరల నొప్పజెప్పుట మన రామారావు గారికి మంచినీళ్ల ప్రాయమై యుండెను. ప్రథమమున రఘువంశ కావ్యమున 40 శ్లోకములను మాత్రము గురువులవా రన్వయించి బోధించిరి గాని తరువాత పంచకావ్యములను వారే స్వయముగ అన్వయించి అర్థమును చెప్పుచుండిరట. 16 వ యేట నైషధము మురారి మున్నగు గ్రంథములను తామే స్వయముగ పఠించి విద్యార్థులకు పాఠములు చెప్ప మొదలిడిరి. 17 వ యేట వల్లభరాయస్తవము మున్నగు గ్రంథముల రచింప మొదలిడిరి. 18 మంజరులుగల సముద్ర మథనమను చంపూకావ్య మా సంవత్సరమునందే రచించిరట. 19 వ సం. వివాహమాయెను. 20 వ యేట పురిఘళ్ల రామశాస్త్రి, సుబ్రహ్మణ్యశాస్త్రియను సోదరులగు పండితుల తమ ఇంట నిల్పుకొని తర్క వ్యాకరణముల నభ్యసించిరి. వేదాంతశాస్త్రమును తామే స్వయముగ నభ్యసించి శ్లోకరూపముగ ఉపనిషదర్థమును సంగ్రహించి వ్రాసిరి. సిద్ధాంతకౌముదికి శరద్రాత్రి యను పేర విపులమయిన వ్యాఖ్యాన మొనర్చిరి. ఆంధ్రులలో మాధవాచార్యుని తరువాత ఇట్టి సర్వతోముఖమగు పాండిత్య శక్తి కలిగి ఇన్ని గ్రంథములను రచించిన పండితకవి మరొక్కఁడు పుట్టియుండలేదనుటయే వీరి మహిమను తెలుపఁగలదు.



కీ. బెల్లముకొండ రామరాయ కవీంద్రులు

దినచర్య

వీరు సుమారు జాము ప్రొద్దుండగా లేచి శరీర వ్యాయామ మొనర్చి 200 దండెములు తీసి వెలుపలనుండు బావియొద్ద చన్నీళ్లతో స్నానము చేయుచు కంఠదఘ్నమగు జలమునందు నిలుచుండి సహస్ర గాయత్రి జపించి బ్రహ్మయజ్ఞ మొనర్చి గృహంబునకు వచ్చి విద్యార్థులకు పాఠములుచెప్పి మరల స్నాన మొనర్చి సహస్ర గాయత్రిని జరిపి విద్యార్థులతోపాటు భుజించుచుండువారట.

గ్రంథరచనము

వీరు కావ్యములను, వ్యాఖ్యానములను, ఖండనములను, స్తోత్రములను కలిపి దాదాపు 148 గ్రంథములను రచించిరి. ఈ గ్రంథములు వ్యాకరణశాస్త్రమునందును, అలంకారశాస్త్రమునందును, వేదాంతశాస్త్రమునందును, ధర్మశాస్త్రమునందును గలవు కావ్యములందును, స్తోత్రములందును, భాగవతచంపు వ్యాఖ్య, మురారినాటక వ్యాఖ్యలందును వీరు గనంబఱచు నచ్చిన కల్పనలు, యమకములు, వ్యంగ్యార్థవిసర యమ మున్నగు విషయములు పాఠకులకు విస్మయావహములుగ నొనర్చును. ఎట్టి శాస్త్రీయగ్రంథమునుగాని కావ్యమునుగాని వ్రాయుచున్నను ఒక్క యక్షరమునైనను కొట్టి వ్రాయువారు కారు.

స్వభావము

గర్వమన్న నేమో యెఱుంగరు. తమ యాదాయమునంతయు విద్యార్థుల భోజనాదికమునకును యాచనకై సంచరించు విద్వాంసుల సత్కారమునకును సెలవు చేయుచుండువారు. ఏమాత్రము అవకాశము లభించినను గ్రంథములను వ్రాయుచు ఆరోగ్యావహమగు శరీర వ్యాయామమును కొంతకాల ముపేక్షించిరి

దాన వీరికి దేహము దుర్బలమయి వ్యాధి సంభవించెను. కొంతకాలము వేదాద్రియందు తప మొనర్చిరి మిత్రుల బలవంతముమీద వ్యాధికై ఔషధసేవఁ జేసిరి. కాని వ్యాధి కుదురలేదు. తరువాత గీతాభాష్యార్కప్రకాశ మనుపేర శంకర గీతాభాష్యమునకు సుబోధమగు వ్యాఖ్యానమును రచించిరి. ఇతర మతములవారు గీతాభాష్యమునందుఁ గనంబఱచిన దూషణములకు సమాధాన మీ గ్రంథమునఁ జూపినట్లు మరొక్క గ్రంథమునఁ జూపియుండలేదు. ఈ గ్రంథమును వ్రాయునపుడు వ్రణములేచి శస్త్ర

ఆంధ్రమాతాశీర్వచనములు

[ఈ ఛాయా చిత్రం 1913 ప్రమాదీచ సంవత్సరాది సంచికలో ప్రచురింపబడినది. సం]

ఏడ రామదాసుగారు

పరిషత్కర్తలు, గ్రంథకర్త, ఆంధ్రదేశమంతట శిష్యులు గలరు.

[ఈ ఛాయా చిత్రం 1914 ఆనంద సంవత్సరాది సంచికలో ప్రకటించినది. సం.]

కలూరి జగన్నాధరావుగారు

[ఈ ఛాయాచిత్రం 1915 రాక్షస సంవత్సరాది సంచికలో ప్రచురితమైనది. సం]

చికిత్స చేయించి వచ్చిన వైద్యుడు శస్త్రముచేత ప్రాణమును కోయుచుండగా వీరు శ్రీభాష్య వ్యాఖ్యానము వ్రాయుచుండువారట. వీర్నాడు తాలూకాయం దున్నవారిలో ఎందరు వీరివద్ద విద్య నభ్యసించినవారె. వీరు పరుల కోరిక ననుసరించి అష్టావధాన శతావధానములను నెరయు మూడు పర్యాయములు లొనర్చిరట. 18 మందికి విశేషాక్షరియు, ముప్పదిరు వ్యస్తాక్షరియు లవధానమునందు చెప్పెడివారట. శతావధానులగు శ్రీ జాప్యాజాల హనుమచ్ఛాస్త్రిగారును పెండ్యాల లక్ష్మీనారాయణశాస్త్రిగారును వీరి శిష్యులని మాత్రము నేను వినియుంటిని ఇక్కినవారిని బాగుగా నెఱుంగను. వీరు "శాంకర శాంకర భాష్య విమర్శన" మను పేరుతో శ్రీ భాష్యమునందు రామానుజాచార్యుల వారి శాంకర భాష్య ఖండనమునకును సమాధానము వ్రాయుట కుపక్రమించిరి. కాని దురదృష్టవశముచే ఆ పండిత శిరోరత్నము నుంచుటకు భగవంతునికి ఇష్టములేక కాబోలు ప్రమాది సం కార్తిక శు 9 యందు బ్రహ్మదేవుడు తన లోకము నకు కొనిపోయెను.

వీరి గ్రంథములలో ముద్రించినవి

1. రుక్మిణీ పరిణయ చంపూ, సవ్యాఖ్య. 2 శుక సందేశము, సవ్యాఖ్య. 3. హయగ్రీవశతకము, సవ్యాఖ్య. 4 వేదాంత కౌస్తుభము 5 కందర్ప విలాసము 6. కృష్ణ లీలాతరంగిణి

ముద్రణమునందున్న గ్రంథములు

గీతా భాష్యార్క ప్రకాశము— ఈ గ్రంథ ప్రాశస్త్యమును గ[illegible]గారు వీరులు ముద్రింపనుంచుటకు 2 వేల రూప్యముల నిచ్చిరి. ఈ గ్రంథముద్రణానంతరము క్రమముగ గ్రంథములని యం వెలువడ లవు.

2

జాప్యాజాల హనుమచ్ఛాస్త్రిగారు

శా. తల్లీ! భారతమాత! నీ కడుపునన్ దారిద్ర్య విచ్ఛిత్తిగా
సుస్తోత్రంబులలోన నీడుగ ఘాయుల్ పెట్టరాకుండ మా
యభ్యుస్తంబు వెలుగ నట్టునతం డాయుర్దయ సిద్ధ్యర్థమై
పల్లీలం బోషరించె లోకముల నీ నా చేత మెచ్చుంగదా!

సీ. వైరి ముఖాబ్జముల్ వాడి వత్తిలు గాగ
వాక్య చంద్రికలను బరపు విధుడు
సహోత్తర చతుర్దశ దశక కృతి కృతి
చాతుర్య హృదయాబ్జ సరసి సరసి
వివిధావధాన ప్రవీణ శిష్యాగ్రణీ
లదిగంతకీర్తి కాంతావిభుండు
రామానుజాచార్య రచిత గీతాభాష్య
ఖండనపరుచిత శంకర విభుండు
రాను రమాభాష్య కవి సార్వభౌముఁ డకట!
నౌతికంబును విడనాడి బ్రహ్మపదము
నంది విజ్ఞానమయమును బొందెనయ్యా
హైందవుల దురదృష్టమో యనగ నేడు.

సీ. శ్రీ భాష్యఖండనఁ జేయు దొడంగితి
రామ రామ కవీంద్ర! వ్రాయుడేమి?
సహధనీ! యని పిలువఁ దగ్గదే
శిష్యవత్సల కోప శిష్యమేమి?
శత్రువులు చేరుచోఁ గొత్తము ల్యాపించు
నిపుడు చూపింపగా నగునేమి?
సకల భాష్యార్క ప్రకాశముద్రిత ప్రతి
మిదె తప్పు చూడఁగఁ గదియ నేమి?
గురువు దైవం బటం చనుకొనెదు మిమ్ముఁ
డుండుఁ డా రామునుకొను లగ్గగారి
యాజ్ఞవల్క్య గురుండుగా నరయు వార్య
విడిచి పోయితె? కవివర్య! విద్యధుర్య!

మ. కవితాపల్లిక కాలవాలమయి లోకఖ్యాతిఁ డా వాకునం
భవుఁడేగెం, దరువాత నీరిడియెఁ ద భవ్యాత్ముఁ డా వ్యాస మా
నిసరుం, దయ్యె నువన్ను మంతటను వాసిం బూనఁ డా కాళిదా
ము, వసంతాకృతి నీవు దోచ నిటి సంశోషించె నిక్కపు !

3

చావలి వేంకటకృష్ణయ్యగారు

ఉ. ఏగతి సంస్కృతం బికను వృద్ధిగనున్ మన కొండవీటు? వే
శేగతి విద్యార్థులకు నేర్పెడు శాస్త్రము లభ్యసింపఁగా?
సాగునె వేఱుచోట నిటు సత్రము? పాండితి యేపురంబులో
నే గురువొద్దఁ గల్గు? వచియింపుము, మాగతి యేమి కావలెన్?

ఉ. ఏరిని జూచుకొంచు వహియింతు మికన్ గరువంబు మేము? వే
శ్శేరికి నబ్బు నీ ప్రతిభ? యేరికినైనను నేర్పియుంటివో?
నేరిచికొంగ నిలుగునె నీ దశ? జ్ఞానధునీశ! నిన్నుఁబోల్
వారు జనించుమాట శతవత్సరముల్ గతియించుమీఁదఁగా!

చ. అభినవ శంకరుండవు రవంతయున న్నిటఁ బొల్లు లేద, యా
సభ బెజవాడలోనఁ గడు శాంతియు దాంతియు దోఁచ బల్కితి
వు 'భువిని బాదబుల్ గనగఁబోఁడు భేదము'లంచు నీకు నే
మి భయము? తత్త్వవేత్తలను మేటివి, నీ కెటు గల్గు భేదముల్?

ఉ. జ్ఞానము గల్గు నాత్మకుఁ బ్రసాదము బ్రహ్మమునందు నైక్యమున్
మానవ దేహమున్ వదలి మానుగఁ బొందుట యంచు నేర్పదే?
యా నియమంబునే సతము నాత్మను నిల్పి చరించుచుంటి నీ
వో నయశీల! తుచ్ఛమగు యోజన నుంత యెఱుంగకుండఁగన్!

మ. మునుమున్ వ్రాసితి మీది పద్యముల నీ పోకన్ విచారించుచున్
మనమం దుండెను నమ్మకంబు సుత సంతానంబు ప్రాప్తించు నీ
కనుచున్, వ్రాయఁగ జాలనైతి; అది సత్యంబయ్యె నీనాటి కో
యనఘా! ధన్యుడనైతి, నన్నయము భవ్యంబై నిడంబించుతన్!

భాష, భావము, సంగీతము

కోపల్లి హనుమంతరావు పంతులుగారు ఎం. ఏ., బి. ఎల్

[1914 ఆనంద సంవత్సరాదిసంచికనుండి]

ప్రతిభాషయందలి వాఙ్మయమును సాహిత్యము, శాస్త్రము అను రెండు శీర్షికల క్రింద నిమిడియుండును. భావప్రధానమై, రసభరితమై, వివిధాలంకార శోభితమై, హృదయరంజకమగునది సాహిత్యము. అభిప్రాయ ప్రధానమై తత్త్వ నిరూపణోద్దేశమై మనస్సునకు ధర్మ నిశ్చయముం జేయునది శాస్త్రము.

సాహిత్యము, శాస్త్రము—ఈ రెంటికిని తగిన భాష ఆవశ్యకము. కాని శాస్త్ర సందర్భమునందు భాష అభిప్రాయమునకు వాహనమని చెప్ప నగును. ఇందు అభిప్రాయము వెల్లడి యగుటయే ముఖ్య విషయము. స్పష్టత, కరకుతనము, నిర్మలత్వము శాస్త్ర శైలియందు మిగుల ప్రశంస నీయములు. ధర్మశాస్త్రములు, ప్రకృతి శాస్త్రములు, తర్కమీమాంసా శాస్త్రములు మొదలగు సర్వశాస్త్రములును మనుష్యుల మేధాశక్తిని సమాధానపఱచి విశ్వాసము కుదుర్చునంతవఱకును ఈ శీర్షికయందుఁ జేర్ప వచ్చును.

సాహిత్యమునందు భాషాప్రయోజన మింతకన్న చాల నెక్కుడు. భాష సాహిత్యమున కొక అలంకారము నిచ్చు వలువ యనినఁ జాలదు. కళా సౌందర్యమునకు శరీర సౌష్ఠవ మెటులో అటులే సాహిత్యమునకు భాషయు సుందర స్వరూపమువంటిది. భావము ప్రాణము. భాష విగ్రహము. ఈ రెంటి సమ్మేళనమువలన సర్వజన మనోమోహనమగు లావణ్య మావిర్భ వించుచున్నది. ఇట్టి కవి సృష్ట లావణ్యమునందు అంగసౌష్ఠవము నెంచి, కళా విభ్రమములను వేర్వేఱదీసి, గుణ సంపదను గుర్తించి, భావ నిరూపణమును జేయునది సాహిత్య విమర్శనము.

క. తను వగు శబ్దార్థంబులు,
ధ్వని జీవ, మలంక్రియా వితానము సొమ్ముల్,
తనరు గుణంబులు గుణములు,
ఘనవృత్తులు వృత్తులౌర! కావ్యేందిరకున్.

అను సాహిత్య లక్ష్మీవర్ణనమందు లోపము వెదుకరాదుగాని, భావమునకును భాషకును చాలినంత భేద గుణ నిరూపణమును జేసినట్లు కనఁ బడదు. కొంతవఱకును కావ్యప్రకృతియందు వెనుక మన మెన్నినట్లు భావ భాషల కత్యంతమైత్రి నిజమని మన మొప్పుకొనవలయునుగాని, భావ సౌభాగ్యమును, భాషాసంపదయును వేర్వేరని యెంచని యెడల, సత్కావిత్వము వర్ధిల్లనేరదు. ఇట్లెంచుచు రెంటికిని తగు పొందికతో సమాశ్రయము చేయుటయే మహాకవుల నేర్పరితనము. ధ్వని మాధుర్యమునుండి సహాయము గోరక, చిత్రాలంకార నైపుణ్యముఁ జూపకుండియు, భావ సారస్యమువలననే రస ముప్పతిలం జేయు శక్తి మహాకవుల కుండవచ్చునుగాని జనహృదయము నంటినతోడనే కరఁగించు సామర్థ్య మీ కవిత్వములో నంతగ నుండదు; కనుక ఇది యొక లోపముగ నెంచక తప్పదు. ఇటులే పద లాలిత్యమును, చిత్రరచనా కౌశలమును ఎంతయుండినను అర్థగౌరవము లేని కవిత్వ మెన్నటికిని రాణింపనేరదు. ఈ న్యాయము ఆధునికాంధ్ర కవుల యం దుదాహరణీయము. ప్రబంధము లనుపేర బయలువెడలిన లెక్కలేని మాతృ గ్రంథములు శబ్ద ప్రపంచమునందలి మాధుర్యమునంతను కొల్ల పెట్టవలయుటకు సందియములేదు. ఏ దేశ సాహిత్యమునందును కేవల సంగీత మునందుఁగాక శబ్దజాలమునం దీ శ్రావ్యగుణమును, కర్ణేంద్రియము నిట్లు కరగించు శక్తియు అనూహ్యములు. భాషా ప్రభుత్వ మింత చేత నుండియు, హృదయరంజకముగాని కవిత్వముఁ జూచిన భావగౌరవము యొక్క విలువ ఎంతయో తేటపడవచ్చును. ఈ విషయ మిం దించుక సవిస్తరముగా విచారించెదము.

పదముల పొందిక యన్నవేమి? ఇందు విశేషమేమి? కవిత్వమందలి శబ్దలాలిత్యమునకును సంగీతమునందలి శ్రావ్యగుణమునకును సంబంధమేమి? ఈ ప్రశ్నలకు తగిన యుత్తరముల ప్రయత్నించెదము. శబ్ద మన రెండు విషయము లిం దిమిడియున్నవి. ఒకటి ధ్వని. ఇట్టి ధ్వనికి జనసంకేతముగా వచ్చినయర్థము రెండవది. శబ్దములు ఒండొంటితో చేరుటవలన ధ్వని తరంగమగును. ఇట్టి చేరికవలననే వేర్వేరు భావకళికలన్నియుఁ గలసి పూర్ణ భావ స్వరూప మేర్పడును. సరసధ్వనిమైత్రివలన శ్రావ్యరవ ముత్పన్నమగు చున్నది. అర్థము పొందిక వలన రస ముప్పతిల్లును. ధ్వనిమైత్రివలన వచ్చు శ్రావ్యరవమునకును, అర్థము పొందికవలన వచ్చు రసోత్పత్తికిని, సత్కవిత్వమం దొక విశేషసంబంధ మున్నది.

శబ్దమునకు జనసంకేతార్థము గాక ధ్వనివలన స్ఫురించు సారస్యము కొంతయున్నది. ఇట్టిది కవిత్వమునందువలె శబ్దజాలములు చేరిన ప్రతి సందర్భమునను ధ్వనిప్రవాహమునందు తేటపడును. సంకేతార్థమునకును, ధ్వని సారస్యమునకును కుదురు మైత్రియే సత్కావ్యము నందలి యొక ముఖ్య లక్షణముగ పరిగణింపఁబడుచున్నది. రౌద్రరస వర్ణనమందు ధైర్య విక్రమములను, కోపోద్రేకమును తెల్లమగునట్లు పరుషాక్షరము లును, సంయుక్త ధ్వనులునుగల పదజాలము లుపయోగపడుటయు, భక్తి కరుణ మోహము మొదలగు సౌమ్యభావముల వర్ణనములయందు సరళధ్వను లెక్కుడుగ నుపయోగపడుటయు, ఎల్లరకును దెలిసిన విషయమే. చక్కని కవిత్వశైలిని పరీక్షించినకొలఁదిని, అప్రయత్నముగనో యనునట్లు సందర్భించు ధ్వనిభావమైత్రి రసవంతమగు పట్టుల నెల్ల అనేకముగ వెల్లడి యగుచుండును. ఇట్టి ధ్వని భావ మైత్రివలన నుద్భవిల్లు హాయియు ఆహ్లాదమును చవిఁజూచువార లెఱుంగవలయునేగాని చెప్పి తెలుపుట దుర్లభము. అందులో ఆంధ్రకవిత్వమునందలి ధ్వనిమాధుర్యమును భాషాసంతతివారు దక్కఁ బరులెన్నఁడైన తెలిసికొనఁగల్గుదురా యనునది గొప్ప సంశయము. అచ్చ తెనుఁగునందలి సౌమ్యము కొంత, గీర్వాణమందలి గాంభీర్యము కొంత, అన్య భాషా పదములను వశీకరణము చేసికొను ధారాళత్వ మొక కొంత, అంతయుఁజేరి సకల కళావిభ్రమమును, సర్వ రసస్ఫూర్తియు ధ్వనివితానమునఁ బ్రసరింపఁ జేయఁజాలు ఆంధ్ర శబ్ద జాలములను బోలినవి, ప్రకృతిప్రపంచమునందలి చిత్రస్వర మాధుర్యము దక్క, మానుష కల్పిత మేదియు గానరాదు. ఇంత శ్రావ్యము గావుననే ఇటీవలి యాంధ్రకవు లందఱును ధ్వని మాధుర్య మోహమున మునిఁగి తేయని పదముల నోలలాడుచు, అర్థ గౌరవమున నేమియో మఱచి తమ నేర్పరితనములతో సంప్రీతులై యున్నట్లూరకున్నారు. ఇదియు నొక గొప్ప వినష్టి. సాహిత్యమందలి ధ్వనిమాధుర్యము పదార్థము నాశ్రయించియుండునది. అర్థమును విడనాడిన మాధుర్య మెందుకును కొఱగాదు. వ్యర్థపద

ముల యల్లికలో నిజమైన పారస్యమే లేదు. అదియొక విధమైన చాతుర్యము. గణ నిర్ణయము కొలగాని పని; వేఱుకాదు. భావమును వ్యక్తీకరించు పదములు సజీవరేణువులు. ఇవి కవిత్వ సరళిని జేరినపుడు ప్రాణసహిత లావణ్యము బయల్పడును. అట్టి లావణ్యమునకు ధ్వని మాధుర్యమొక క్రొత్త కళ.

ఇది చాల ముఖ్య విషయము. సంగీతమునందలి ధ్వని మాధుర్యముతోడ పోల్చి చూచిన, కొన్ని క్రొత్త విషయములు తెలియఁగలవు. సంగీతమునందు ధ్వనియే ప్రధానము. మధురమైన స్వరమునుండియే రస ముప్పతిలును. ఇది ప్రకృతి ప్రపంచ లక్షణము. ప్రకృతియందు రూపలావణ్యమున్నటులే ధ్వని మాధుర్యమును నున్నది. రసోత్పత్తికి రెండును సమమే. ఈ ధర్మమును బట్టియే పిపీలికాది సర్వజంతువులును గానమాధుర్యమునకు లోనగుట లోకప్రసిద్ధము.

మానవులలో సంగీతమునకును, వాగ్జాలమునకును ప్రథమములో నెట్టి సందర్భమును నుండియుండెడిది కాదు. అనఁగా, ప్రస్తుతము సంగీతమెక్కువగా నేరువని అనాగరికులలో సంగీతమునం దొక ధ్వని విలాసమే గాని భావ పారస్య మేమియు లేదు. కాని గానవిద్య యెక్కుడైన కొలఁదిని పదముల కూర్పువలన భావోదయము గావించి భావమును సంగీతమున తగు రాగములఁజేర్చి రసవిస్ఫురితముఁ గావేర్చిరి. ఇట్టి యభివృద్ధిగాంచిన పట్టుల సంగీతమున, పదగుంభనమువలనఁ జేరరాని రసావిర్భావమును సూచించుచున్నది. మానవ హృదయమునందు భాషాతీతమగు భావమును, భావాతీతమగు రసమును లోలోన నెక్కడనో యణఁగియున్నది. జనహృదయమును భేదించి రసప్రవాహము వెలివడునట్లు చేయు అద్భుతశక్తి మహాకవులకును మహా గాయకులకును మాత్రమే గలదు. గోటిమీటువకు మ్రోఁగు తంబుర తీఁగవలెనే జనహృదయము వారి చిత్రకల్పనలకు నిరంతరమును చలించుచుండును. ఒకమాట, ఏ సందర్భమున ఏ కవి వాక్కునుండి వెడలినదో, మనోమర్మభేదియై మానవలోకము నంతయు అనంతశోకవారి లో తల్లడిల్ల జేయఁగల్గును. ఒక కీర్తన, ఏ గాయకుఁడో, ఏభక్తుఁడో తన శారీరమును జేర్చి, సృష్టివిధానమున కనువగు లయంగూర్చి, నటరాజేశ్వరుని తాండవ పారవశ్యమును వెల్లడి చేయుచు పాడిన- శైలితో, కాలాంతమువఱకును ప్రతిధ్వనుల వినఁగల్గును.

ఇట్లు సర్వసృష్టియం దంతర్గర్భితమగు భావమును, భావ ప్రకటనమునకు వలయు భాషా ప్రాగల్భ్యమును, భావమును భాషయును లయముఁజెందు రసమాధుర్యమును, జేరి ఏకరసస్ఫూర్తిగాంచినపుడే నిఖిల రసామృతమూర్తియగు సర్వేశ్వరుని యారాధనము మానవచిత్తమునందు సఫలత నొందఁగలదు.

శ్రీ నందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితుల చరిత్ర

క. మార్కండేయ శర్మగారు

[1914 ఆనంద సంవత్సరాదిసంచికనుండి]



శ్రీ నందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితులు

భారతఖండము సనాతనధర్మమునకు జన్మభూమి. సనాతన ధర్మరహస్యములు శ్రుతిస్మృతులందు ప్రతిపాదింపఁబడియుండును. ఈ సనాతన ధర్మములను అందరు యథాశాస్త్రముగాఁ జేయుచున్నయెడల దేశీయులు సకల క్షేమములను పొందుదురని ఋషులు అభిప్రాయపడిరి. ఈ కథానాయకుఁడును అట్టి తలంపు గలవాఁడే. శాలివాహన శకము సం. 1742 నకు సరియగు ప్రమాది సం. జ్యేష్ఠ శుద్ధనవమినాఁడు శ్రీ దీక్షితులవారు జన్మించిరి. తండ్రి ఘంటయ్య, తల్లి చిన్నమ్మ కృష్ణ యజుర్వేద శాఖాంతర్గతమగు ఆపస్తంబ సూత్రము. భారద్వాజసగోత్రము. ఆర్వేల నియోగిశాఖకు చేరినవారు. వీరి జన్మభూమి రేపల్లె. కొంత కాలము తండ్రిదగ్గఱను, ఇతరుల దగ్గఱను సాహిత్యాలంకార తర్క వ్యాకరణ శాస్త్రములు పఠించిరి. వీరి కపుడు 16 సం. వయస్సు. వీరికి ఆయేటనే వివాహ మాయెను. కొంత కాలమునకు భార్య మరణించెను. విద్యయందు వీరు చెందుచున్న యభివృద్ధిని గాంచి సహింపరానివారిలో కొందరు వీరికి శత్రువులయిరి. అట్టి శత్రువుల నిర్బంధముచేత ఈ దీక్షితులవారి పురోహితుఁడు సగము కర్మ చేయించి తక్కిన సగము సభయందు నీవు క్షమాపణమును కోరినఁగాని జరుపనని బెదరించెను. గ్రంథ సహాయముచేత దీక్షితులవారా కర్మను నెరవేర్చుకొనిరి. వీరి సాహసమును గాంచి మిత్రులును, శత్రువులును పలువు రేర్పడిరి. ఆ కాలమునందు సుప్రసిద్ధులగు కృత్తివెంటివారి సాహాయ్యము తలన నియోగిబాలుర నేర్పఱచి స్మార్తకర్మలను బోధించుచు వారిని వెంటఁబెట్టుకొని దక్షిణదేశమునకుఁబోయి 18 మాసములుండి వేదమును, శ్రౌతప్రయోగమును, పూర్వోత్తర మీమాంసలను చక్కఁగ నభ్యసించిరి. వీరు దక్షిణదేశమునకుఁబోయి యున్నపుడు అజినమేఖలాది బ్రహ్మచర్య చిహ్నములతో ప్రకాశించుచున్న వీరి విద్యార్థులను, వారు సలుపుచున్న అగ్నికార్యాది ఆశ్రమాచార నియమములను అచటి పండితులు చూచి కీర్తించియు 'ఇట్టి కీర్తిని బాల్యమునందే వహించినాఁడు. ఎటులైనను పరాభవింత'మని తర్క వ్యాకరణములందు వాదమునకు వచ్చి యోడిపోయి వేదాంతమునందు మరల వాదమునకు వచ్చి యోడిపోయినవారలై మరల సభ్యమును సహించి "అద్వైత మతస్థాపక" యను బిరుదము నిచ్చి సత్కరించిరి:

తరువాత శ్రీ దీక్షితులవారు స్వదేశమునకు వచ్చి రేపల్లెయందును బందరునందును పాఠశాలల నేర్పాటుచేసి శ్రౌత స్మార్త సాహిత్య తర్క వ్యాకరణాది పాఠములను బోధించు నేర్పాటు చేసిరి. దాదాపు 200 విద్యార్థులు విద్యాభ్యాసమును చేసిరి. ఉద్గ్రంథములగు భాష్యాది గ్రంథములను మాత్రము తాము బోధించుచు తక్కిన పాఠములను సమర్థులగు శిష్యులచేతఁ జెప్పించుచుండిరి. వైష్ణవులు, వైదికులు మున్నగువారివలెనే నియోగులును యాజనాదికమును నిర్వహించుకొనుట శాస్త్రీయమని శ్రీ దీక్షితులవారు బోధించుచుండిరి. షోడశకర్మలను చదివిన కొందఱు విద్యార్థులను సమీప గ్రామములకుఁ బంపి నియోగి బ్రాహ్మణులకు ఉచితముగ విద్యను బోధించి అచటివారలను పరస్పరము యజనయాజనాదులు నిర్వహించుకొనుటకు సమర్థులనుగఁ జేయుచుండిరి.

వీరు వ్యాపింపఁజేసిన యంశములు

1. ఆశ్రమాచార నియమము లవలంబించి విద్యను చదువవలయును.
2. ఆవశ్యకమగు మంత్రజాతము ప్రథమమున సార్థకముగ చదివి పిదప ఇతరాధ్యయనము చేయవలయును.
3. యథోక్త మంత్ర ద్రవ్యాది సంపత్తు ప్రకృతమున లభించుట లేదు గావున యజ్ఞములను పిష్టపశువుతో చేయవలయును గాని ప్రత్యక్షముగ పశువులను హింసింపరాదు.
4. నాస్తికబుద్ధితో మతాచార ధర్మములను పరిత్యజించినవారి ఆశౌచమును శిష్టులు విడువవలయును.
5. శాస్త్రవిరుద్ధమగు నాచారమును విడువవలయును.

వీనిని ఆచరణమునందు పెట్టుచున్న కాలమునందు శ్రీ దీక్షితులవారికి బంధువులందును, నియోగులందు పలువురును, వైదికశాఖయందు కొందఱును శత్రువులుగా నేర్పడిరి. వీరిలో కొందఱు సమయము లభించిన దీక్షితులవారిని చంపవలయునని వేచియుండిరి. కొందఱు వ్యవహారములచిక్కులు తెచ్చిపెట్టిరి. చిట్టచివఱకు పుష్పగిరి స్వాములవారి సమీపమున ఆ పీఠమునం దున్న పండితులతోను, ఇతర పండితులతోను శాస్త్రచర్చలు జరిగి, శ్రీ దీక్షితులవా రొనర్చు

శాస్త్ర విధి ప్రచారము ఈకాలమున ఆచరించవలసినదే అయినను అలసు లగువారు చేయజాలరు అని స్వాములవారు నిర్ణయించిరి. ఈ శాస్త్రార్థము సుమారు 40 దినములు జరిగెను. శ్రీ దీక్షితులవారికంటె 20 వర్షములు ఎక్కువ పెద్దవారును, 2, 3 శాస్త్రములందు పాండిత్యము కలిగిన ప్రసిద్ధ గ్రంథకర్తలునగు నిత్యానందనాథులు మున్నగువారు తామొనర్చిన గ్రంథములందు శ్రీ దీక్షితులవారిని కులాచార్యునిగను, దక్షిణామూర్త్యవతారముగను స్తుతియొనర్చిరి.

శాస్త్రములందా యా యాశ్రమములకు విధించిన మతాచారములను యథాశాస్త్రముగ నాచరించువారలే శ్రీ దీక్షితులవారికి మిత్రులును, బంధువులును అయియుండిరనిన స్వభావోక్తి యగును. శ్రీ దీక్షితులవారు పరమహంసాశ్రమము స్వీకరించి చిదానంద సరస్వతి యని ప్రసిద్ధినంది శ్రీముఖ సం. కార్తిక శుద్ధ నవమియందు సిద్ధిని పొందిరి. వీరి శిష్యకోటిలో శ్రౌతము కోటేశ్వరశాస్త్రి; ఆనందరావు, నరసింహశాస్త్రి, విజయరామశాస్త్రి అనువారు సుప్రసిద్ధులు. వీ రొనర్చిన స్వధర్మాచరణ ప్రచారణమును శ్రీ ద్వైతాద్వైత మతస్థాపన కోటేశ్వరశర్మశాస్త్రిగా రొనరుచున్నారు. గుంటూరునందు శ్రీ మందపాటి వేంకట లక్ష్మీనారాయణరావు గారిచేత చిదానందాశ్రమమను పేర శ్రీ దీక్షితులవారి కొక మఠము కట్టబడినది. ఇచట శాశ్వతముగ నొక పాఠశాలయు, గ్రంథభాండాగారమును ఏర్పరుచుటకుగాను కృషి జరుగుచున్నది.

శ్రీ దీక్షితులవా రొనర్చిన గ్రంథములలో చాలవరకు మాకు లభించినవి. వానిసంఖ్య దాదాపు 25. ఇందులో ప్రధానములగువాని నామములు కొన్ని ఇచ్చుచున్నాడను.

1. వేదపదసూచి, 2. ప్రమాణసూర్యోదయము, 3. విశ్వపత్యసురవిజయము, 4. మంత్రప్రశ్నపదము, 5. స్మార్తానుక్రమణిక, 6. రక్షోవిజయము, 7. విధవాపునరుద్వాహఖండనము, 8. వియోగమత సిద్ధాంతదీపిక మున్నగునవి.

వీరి జీవిత చరిత్రమును గురించి సమగ్రముగ నెఱుంగగోరువారు గుంటూరు చిదానందాశ్రమసంఘమువారు ప్రచురించిన దీక్షిత చరిత్ర గాంచునది.

దేశ చరిత్రలు - నవలలు

తణికెళ్ళ వీరభద్రుడుగారు బి. ఎ (ఆనర్సు)

[1915 రాక్షస సంవత్సరాది సంచికనుండి]

స్వదేశ చరిత్రము నేర్చియుండుట ప్రతి మనుజునకు నత్యావశ్యకము అట్టి దేశ చరిత్ర పరిజ్ఞానము దేశాభ్యుదయమునకు మిక్కిలి సహకారి. పూర్వమం దెట్టి వీర ప్రధానులు మనమాతృదేశము నలంకరించిరో, ఏయే రాజ్యము లభివృద్ధి చెందెనో, వాని నెంతటి మహా చక్రవర్తులు పాలించిరో తెలిసియుండుట సంతోషదాయకము అంతేకాక, అట్టి పుణ్యదేశమున కేల ఇట్టి క్షీణదశ యుద్భవిల్లెనో గ్రహించుట మిక్కిలి యుపయోగకారి. మన ప్రాచీనుల ఘనతనుగూర్చి వినినప్పుడును, హైందవ వీరుల పరాక్రమమును ఆర్య వనితల మానసంరక్షణమును దేశభక్తుల స్వార్థ త్యాగమును గురించి చదివినప్పుడును, ఒడలు పులకరించి మనయందొక నూతనశక్తి జనించును. ఇట్టి మహా పురుషుల సంతతివారమని మది యుప్పొంగ, మన జాతియాభివృద్ధి కవకాశము కలదని యాశ పుట్టి, ఆత్మశక్తియందొక వింత నమ్మకము కలుగును. ఆ యాత్మవిశ్వాసమునకును దేశాభ్యుదయమునకును పరస్పర సంబంధము కలదు. అట్టి స్వజాతీయ విశ్వాస ముద్భవించినపుడే మనకు మన ప్రాచీనుల సాహస చరితములందు మరింత కౌతూహలము కల్గుటయు, మనము సదా వారి నామోచ్చారణము సేయుచు హృదయములందు నూతన బీజములు నాటుటయు తటస్థించును. ఆధునికాంధ్ర దేశస్థితినిగూర్చి ఇంచుకసేపు యోచన సేయువారికి 16—వ శతాబ్దమందు ఇంగ్లాండుదేశ మెట్లుండెనో జ్ఞప్తికి రాకమానదు. ఆంగ్లదేశము పరరాష్ట్రములతో పోరు సల్పుచు, స్వదేశ రక్షణమునందు ప్రాణత్యాగమున కుద్యుక్తులయిన యాంగ్లశూరులు తమ దార్ఢ్యమునుగూర్చి సంతసించునపుడు, వారికి తమ పూర్వికుల చరిత్రములు వినవలెనని యాశ పొడముటయు, కవీశ్వరులును నాటకకర్తలును సమయము చూచి గ్రంథములను వ్రాసి దేశ చరిత్రను నేర్పి, దేశభక్తిని హెచ్చించుటయు మనకు తెలిసిన యంశమే. అవ్విధముననే మన యాంధ్ర దేశమందుఁగూడ స్వదేశ చరిత్రను తెలిసికొనవలెనని మితిలేని యాతురత జనించినది. ఇట్టి పిపాసమునకు చికిత్స యేది యన, తగిన గ్రంథములు చరిత్రలు వ్రాయఁబడుటయు, మన ప్రాచీనుల పరాక్రమాది పుణ్యగుణములు వేనోళ్ల ఘోషింపఁబడుటయు తప్ప వేఱులేదు.

దేశచరిత్రను ప్రజకు వాఙ్మయ రూపమున తెలియఁజేయుట త్రివిధము. ఏదో యొక మహాశూరుని సాహసకృత్యముగాని, యొకానొక యుద్ధముగాని వర్ణించి పద్యకావ్యము వ్రాయవచ్చును. అట్టి కావ్యము లింగ్లీషులో వాల్టరు స్కాటు అను దేశభక్తుఁ డొకఁడు వ్రాసెను గాని మన భాషయం దున్నట్లు గాన్పింపవు. శివాజీవంటి మహారాజుయొక్కగాని, పద్మినివంటి మహా పతివ్రతయొక్కగాని పవిత్ర చరిత్రము కథగాఁగల కావ్యము హృదయమును రంజింప, మన మనస్సు పరిశుద్ధతనొంది యొకింతసేపు ప్రాపంచిక విషయముల మఱచుటయు, మనయందొక విధమయిన భక్తి జనించుటయు, మన ప్రతినాళమందును పవిత్రరక్తము ప్రవహించుటయు సహజము. చరిత్రము చిన్న కథయుగాఁదీసి కావ్యములు రచించుటకు నాటకములును నవలలును ఉచితములు. నాటకమునకును నవలకును నొక భేదము గమనింపవలెను. నవలయందు గ్రంథకర్త తానే కథను చెప్పును. పాత్రములను వర్ణించి తన యభిప్రాయమును వెల్లడి చేయుచుండును. నాటకమందున్నచో గ్రంథకర్త మనకు గోచరముకాఁడు. అతని యభిప్రాయము గ్రహింపవలసినదేకాని తనంతట తాను తెలియఁజేయుఁడు. పాత్రలుచేయు కార్యములను బట్టియు వారాడు పల్కులను బట్టియు మనము పాత్ర సంపోషణక్రమము తెలిసికొనఁగలము. నాటకకర్త ప్రతి విషయమును ప్రత్యక్షముగా రంగస్థలమున చూపును. నవలాకారుఁ డయినచో నొకా నొక పురుషునిఁగాని, పట్టణమునుగాని వర్ణించునపుడు ప్రతి విషయమును విశదముగా చెప్పవలెను. ఇట్టి భేదములు కొన్నియున్నను మనము నవలలను నాటకములను ప్రస్తుత సందర్భమున నమ దృష్టితోఁ జూడవచ్చును. నవలయందయినను ఒక పురుషునిఁగాని యొక్క స్థితినిగాని వర్ణించునపుడు గ్రంథకర్త దానిని జాగరూకతతో చిత్రించి, నాటక రంగస్థలమున దిద్దుకొఁ బడుగు పాత్రమునుగాని మఱి పట్టణమునుగాని చూడఁగలుగుచో యా విధముననే పాఠకుఁడు తన మానసిక నేత్రముతో స్పష్టముగా చూడఁగల్గునట్లుగను, వర్ణింపవలెను. అట్టి వర్ణనమును నాటకోచితమని వాడవచ్చును. ఈ నడుమ ప్రకటింపఁబడిన "విజయనగర సామ్రాజ్యము"లోని వర్ణనలు చిత్రముగాను స్వాభావికముగాను నున్నవి. జగన్మోహిని విజయసింహుల పరస్పర ప్రేమమును జ్ఞప్తియందుంచుకొని ఈ క్రింది వాక్యములను తిలకింపుఁడు:—

"అంత నామె కన్నులనుండి బాష్పములు మౌక్తికజాలమువలెఁ గ్రిందఁబడఁజొచ్చెను. దానిని మన విజయసింహుఁడు కనిపెట్టెను అతని హృదయము నీరాయెను. అతనికేమియు తెలియలేదు. అతఁడేమి సేయను బ్రయత్నింపలేదు. కాని యప్రయత్నముగాఁ జేతి రుమాలుతోఁ గూడిన యాతని మంజులహస్తము జగన్మోహిని కనులను దుడువ నారంభించెను రెండవ హస్తము మా సౌభాగ్యశాలియొక్క కేశపాశమునఁబడి జాలజంమువలెఁ బ్రకాశించుచున్న యాకేశపక్షమున మెఱపుదీవియవలె బ్రకాశింపఁజొచ్చెను అతని హృదయము బల్మమయియెను అతనికి నిమసమువరకు స్మృతిలేదు. అది యుభయత్ర సట్లే యుండెను ఆమె మాటలాడుటకుఁ బ్రయత్నించెను కాని మాట రాలేదు, ఎట్టకేల కిట్లనియెను."

(పుట. 62)

ఇట్టి వర్ణనమే నాటకోచితము. ఆ సుందరుఁడు జగన్మోహిని కనులను రుమాలుతోఁ దుడుచుటయు వారు మాటాడలేక చేష్టలు దక్కి బొమ్మలవలె నిలువఁబడుటయు రంగస్థలమందలి ప్రదర్శనమువలె స్పష్టముగా కండ్ల యెదుట కాన్పించుచున్నది. ఈ శైలిసౌలభ్య మేమి! ఈ వర్ణన మెంత స్వాభావికము! దీర్ఘ సమాసములను పదగుంభనమ్మును శైలి యనుకొని యూహించువా రెంతటి వెఱ్ఱివారు!

చరిత్ర గ్రంథములు కావ్యము లనిపించుకొనుట కొక గుణము ముఖ్యముగాఁ గావలసియున్నది. దానినే మనము కవనమని పిలువవచ్చును. కవనమున్నచోఁ గావ్యమగును. ఈ కవితా చమత్కృతియే ప్రతి గ్రంథమునకును ప్రాణము. చరిత్రలయందువలె, చెప్పిన యంశములు వట్టి పొడిమాటలతోఁ జెప్పక, ఉపమానాద్యలంకారములుగల శైలితో హృదయరంజకముగా వర్ణించినచో నట్టి గ్రంథము రసపూరితమగును మఱియు దేశ చరిత్రయందు విఖ్యాతి చెందిన యొకానొక పురుషుఁడు వర్ణింపఁబడినను, మనుష్యస్వభావము చిత్రింపఁబడి మానవులకు తరణోపాయము చూపఁబడినను, అట్టి గ్రంథము కావ్యమే యగును. అందుచేత నవలలు కావ్యములు కావచ్చునుగాని చరిత్రలన్నియు కావ్యములు కావు. విమలాదేవి యను నవల ఔరంగజేబు జీవిత చరిత్రను కొంతవఱకు తెలియఁజేసిన మాట వాస్తవము ఆ నవలయం దితర సుగుణములు కలవు గనుకనే యది కావ్యమయినదికాని ఔరంగజేబు చరిత్రనుగూర్చి వ్రాయఁబడిన పుస్తకము లన్నియు కావ్యములా?

చరిత్ర నవలలను మూఁడు తరగతులుగా భాగింపవచ్చును. (1) చరిత్రయే కథాభాగముగాఁ గలవి కొన్ని. వానియందు చరిత్రాంశములకు తప్ప నితర విషయములకు చోటుండదు. (2) మఱికొన్ని నవలలు పేరునకు మాత్రము చరిత్రాత్మకములుగాని నిజముగా శృంగారము ప్రేమ మొదలగు నంశములే వాని కథాభాగముగా నేర్పడును. చరిత్రాంశము వట్టి విషయేకాని నవలాకారుని దృష్టియంతయు జవ్వనుల యనురాగమును వాత్సల్యమును గూర్చియే యుండును. హూణభాషయందు వాల్టరు స్కాటుయొక్క నవల లిట్టివియే. "హేమలత" యందలి కథ రాజపుత్రస్థాన చరిత్రయయినను, హేమలతా ముదనసింహుల ప్రేమానుబంధమే ముఖ్యముగా దోఁచును. (3) మఱికొన్ని నవలలందు చరిత్రాంశము ముఖ్యమయినను, ఇతర కథలు నితర విషయములును లేకపోవు. చరిత్రయే ముఖ్యభాగముగా నేర్పడును. "విమలాదేవి", "రాణీసంయుక్త", "సగుణ", "విజయనగర సామ్రాజ్యము"— ఇవి యట్టివని చెప్పవచ్చును. విమలాదేవియందు విమలా విజయసింహుల ప్రేమయు, ఇందిరాదేవి చమత్కృతులును మిక్కిలి యానందమును గల్పించునుగాని మొగలాయి చక్రవర్తితో రజపుత్రవీరులు పోరు సల్పిన విధమును, ఆ క్షత్రియశూర శిఖామణులు తమస్వాతంత్ర్యమును గాపాడుకొనిన విధమును నవలయందలి ముఖ్యాంశమని చెప్పుటకు సందేహమేమి? మఱియు విజయనగర సామ్రాజ్యమందు ఆంధ్రసామ్రాజ్యమును ఆంధ్ర పరాక్రమమును ఆంధ్రదేశభక్తియు వర్ణించుటయే గ్రంథకారుని ముఖ్యాభిప్రాయమని తోఁచును. కథను రెండు భాగములుగా విభజింపవచ్చును రామరాజును తురుష్కులు నోసపుచ్చుట కెన్ని కుటోపాయములు పన్నిరో, వారిబారినుండి చక్రవర్తిని దప్పించుట కాతని మిత్రు లెట్లు స్వార్థత్యాగము చేసిరో, తుద కెట్లీ సామ్రాజ్య మస్తమించెనో కథకు ముఖ్యభాగము. జగన్మోహినీ విజయసింహులకును, స్వర్ణ

కుమారి రాధాకుమారులకునుగల ప్రేమాసంబంధము రెండవభాగ మయియున్నది. ఈ రెండు కథలకును పరస్పర సంబంధము కలదు. అది యంతయు నేల? ఆంధ్రుల సౌన్నత్యమును శౌర్యములు బాహుపరాక్రమమును శ్లాఘించుటయే గ్రంథకర్త ముఖ్యోద్దేశమయినచో, సదా దేశాభిమానము గలిగి తమ భర్తలను ఆంధ్రమాత సేవకయి స్వార్థత్యాగము సేయుమని పురికొల్పుచు పురుషవేషముతో యుద్ధభూమికి తాము బోయి తమ నాథులవెంటఁ దోడు నీడవలెఁ దిరుగుచు, వారితోఁబాటు శత్రుక్షయము సేయుచు, తుదకు వారితో నేకకాలమందే సమర రంగమునఁ బ్రాణములు విడిచిన యా వీరవనితల చరిత్ర నవలాకారుని ప్రధానోద్దేశమునకును భిన్నము కాదే! ఆంధ్రయువజనమే కాక యువతులు కూడ మాన రక్షణమందును దేశరక్షణమందును ప్రాణములు గోల్పోయిరను విషయము కవి ప్రథమోద్దేశమునకు సహకారియయి యాంధ్రశౌర్యమును వేనోళ్ల జాటుచున్నది.

చరిత్రాత్మకముగు నవల వ్రాయునప్పు డొక విషయము మఱువఁదగినది కాదు. గ్రంథకర్త దేశచరిత్రను వాఙ్మయరూపమున దేశీయులకు గఱపుటయే యుద్దేశముగా భావించినచో దేశ చరిత్ర ననుసరించియే వ్రాయుట మంచిది. ముఖ్యాంశములు చరిత్రాధారముల ననుసరించి వర్ణించిన తర్వాత కొన్ని చిల్లర మార్పులను పాత్రోచితముగా చేయవచ్చును. కథను రసవంతముగా చేయుటకు కొన్ని విషయములను మార్చ వలసివచ్చును. కాని మన యభిప్రాయమునుబట్టి చరిత్రను మార్చఁగూడదు. ప్లాసీ యుద్ధమునుగూర్చి నవల వ్రాయునెడల సురాజాదౌలాను దూషింపవలసియుండును. క్లైవు సాహసవంతుఁడనియు సురాజాదౌలా దుర్మార్గుఁడనియు నెల్లరకును తెలిసిన యంశమేకాని క్లైవునందుఁగల యభిమానమువే నతని లోపములను గుణము లన వచ్చునా? బ్రిటీషు ప్రభువులు వచ్చుటచే దేశము వృద్ధిచెందెనుగాని మీర్జాఫరు తన రాజును మోసపుచ్చుటను గప్పిపుచ్చవచ్చునా? మనకు చరిత్రజ్ఞానము ప్రధానమయినది కనుక, సాధ్యమయినంతవరకు చరిత్ర భాగమును కథలో నింపుట మంచిది. సగుణ యను నవల యొకటి నూతనముగా ప్రకటింపఁబడినది కథ మహారాష్ట్రదేశపు చరిత్ర 19—వ శతాబ్దమునందలి మహారాష్ట్ర దేశస్థితియు, మహారాష్ట్ర ప్రముఖులు హోల్కారు, సింధియా, బాజీరావు మొదలగువారి చరిత్రములును పూర్తిగా నందు చర్చింపఁబడినవి. అనవలయం దితర కథలు లేకపోలేదు సగుణకును పాండురంగారావుకు గల యనురాగము ముఖ్యమయినది అదికాక వలసినంత హాస్యరసము కూడ ఆ నవలయందుఁ గలదు. నజీబ్‌ఖాను తురుష్క బాలుని చేష్టలును, వాని చరిత్రమును మనకు హాస్యమును గలుగఁజేయునుగాని యతఁడు ప్రధాన కథకు కూడ నావశ్యకమయిన పాత్రమే. షేక్స్పియరు కవి సార్వభౌమునిచే రచియింపఁబడిన చరిత్ర నాటకముల పద్ధతి పరిశీలించినవారి కీ సంగతి బోధపడఁగలదు. నాల్గవహెన్రీ నాటకమున రెండు కథ లున్నవి చరిత్ర భాగము ప్రధానమయినది. హాస్యరసము నిచ్చు రంగములన్నియు రెండవ కథకు చెందినవి. కాని హెన్రీ యువరాజు రెండు కథలకును ముఖ్యుఁడగుటచే రెండింటికిని సంబంధము కలదు. క్రమముగా నివికి పరస్పర సంబంధము హెచ్చు, రెండవకథ మొదటిదానితో నైక్యమగుటయు, దానికి సహకారి యగుటయు చూడఁగలము. వివిధ రసములున్నఁగాని గ్రంథము సంతసము నీయదు కనుక నొకటికంటె నెక్కుడు కథలను గలిపినను అవి యన్నియు నొకఫలమునే సూచించుచున్నయెడల, చాల బాగుగా నుండును. చమత్కారముతో వ్రాయఁబడిన నవలగాని నాటకముగాని స్తంభములమీఁద మోపఁబడిన ప్రాసాదముతోఁ బోల్చవచ్చును. సౌష్ఠవము క్రుంగకుండుటకు ప్రతి స్తంభము నెట్లవసరమో నాటకమం దన్ని యంశములు నవశ్యకమయియుండుట మంచిది.

పాత్రపోషణము నవలకు ముఖ్యమయినది. మన నవలాకారు లనేకులు నవలయందు పాత్ర సంపోషణక్రమమన నెట్టిదో యెఱుఁగరు. అదికాక కథాభాగమం దెక్కువ శ్రద్ధ చూపి, పాత్రములనుగూర్చి యోచన చేయనే చేయరు. కథ యద్భుత కృత్యములతో నిండియుండవలెనని కొందఱి యభిప్రాయము. కథాభాగమం దెక్కువ యభిరుచి చదువరులకుఁ గల్పింపవలెనని యెంచి పాత్రపోషణమును గురించి శ్రమపడరు. చరిత్ర ననుసరింపవలెను. మఱికొన్ని చిల్లర మార్పులను చేయవచ్చును. కథానాయకునియందు లోకమందలి సద్గుణములన్నియు మూర్తీభవించెనని వ్రాయు నాచారము కలదు. లేక మఱి యొకఁడు దుర్మార్గుఁడాయెనా ప్రపంచమందలి సర్వ దుర్గుణములును గలిగియుండి పాపము చేయుచున్నవని చెప్పుదురు కథానాయకుఁ డెంత ఘనుఁడయినను మనుష్యుఁడే యని జ్ఞప్తియం దుంచుకొనవలెను. లేనిచో నింత సంగతులనుజూచి యద్భుతపడి ఇది కల్లయా నిజమా యని చదువరులు సంశయ మొందవచ్చును. వారును మనవలెనే మనుష్యులనియు, వట్టివారు మనదేశమందుండిరనియు సూచించుచుండుట యుచితము. సన్మార్గులకంటె దుర్మార్గులను వర్ణించుట కష్టతరము. వారి యూహలు వారి యుద్దేశములును విశదము సేయవలెను. అది యేల? వారి హృదయమంతయు మన కండ్ల యెదుట నైపుణ్యముతో చిత్రింపఁబడిన ఛాయాపటమువలె నుండవలెను. ఈ విషయమునందే కవి జాగరూకత వహింపవలెను. "విమలాదేవి" కంతకును నయున సాలుని పాత్ర స్వభావోద్భవము, మిక్కిలి కష్టమయినదని చెప్పనివా రెవరు? చరిత్ర నవలయందు నూతన పాత్రములుకూడ కల్పింపవచ్చును. "విమలాదేవి" యందలి ఇందిరయే దీనికి దృష్టాంతము.

చరిత్రాత్మకముగు నవలలవలని ప్రయోజనము లేవి యని యెవరయినను ప్రశ్నింపవచ్చును మన పూర్వికు లేకారణములచే క్షీణదశకు వచ్చిరో తెలియఁగలదు ఏ కథ చదివినను సంఘీభావము బలమనియు,నొక కుటుంబమున గృహకలహము పుట్టినచో నాకుటుంబ మభివృద్ధి చెందుట కల్ల యనియు మనకు స్పష్టమగును. ఇట్టి నీతులు బోధపడి ముందునకు మార్గ మేర్పడవచ్చును ఈ సందర్భమున నొక్క విషయము కొంచెము విచారమును కలుగుజేయుచున్నది. వ్రాయఁబడిన నవలన్నియు హిందువుల ఔన్నత్యమును జాటుచు, తురుష్కుల దుష్కార్యములను గూర్చి దూషించుచున్నవి. తురుష్కులలో సత్పురుషులగు చక్రవర్తుల చరిత్రలలోని భాగములను గూడ నవలలుగా వ్రాసి హిందువులకును తురుష్కులకును పరస్పరానుబంధమును సూచించునవలయే, మన మందఱము నిత్యము ప్రార్థించు హిందూ మహమ్మదీయ సమ్మేళనమును సమకూర్చినదగును. చరిత్రనవలలవలని ఫలములు రెండు: కావ్యములను జదువుటవలన గల్గు నానందము మొదటి ఫలము. రెండవది దేశ చరిత్రను తెలిసికొనుటయు, దానివలనఁ గలుగు లాభమును మన పూర్వ చరిత్ర మనకుఁ దెలిసినఁగాని మనకు ముందు రాఁబోవు సౌఖ్యమందు నమ్మకము కలుగదు. దేశసేవ చేసినఁగాని దేశాభ్యుదయమున కవకాశము లేదు. మనకు మన శక్తి తెలిసినఁగాని మనము హీనులమనియే ఎంచుకొందుము. అప్పుడు మన యత్నములు నిష్ఫలములని నెరఁజెందుదుము. మన దాక్ష్యమందు విశ్వాసము కలిగినఁగాని మన మేమియు నెఱవేర్పఁజాలము. హనుమంతుఁడు మహాబలశాలియయ్యును దన సామర్థ్యము తన యెదుట వర్ణింపఁబడినపుడే ధైర్యమూనుటయు, సప్తసముద్రములను దాఁటుటయు సంభవించినది. మన శక్తి తెలియవలెనన్న మన ప్రాచీనుల ఔన్నత్యము మనకుఁ దెలియవలెను. మానవజాతికి శిరోభూషణములగు వీరాగ్రేసరులను పతివ్రతాతిలకములను గూర్చి చదివినపుడే మన మనస్సు పవిత్రమయి యా మహాపురుషుల సంపర్కమువే నానందమును బొందుటయేకాక, మనయందు దేశభక్తి జనించును. గాఢమయిన దేశభక్తి ప్రతిమనుజునియం దున్నఁగాని దేశము బాగుపడనేరదు గదా! ప్రపంచమందలి దేశము లన్నింటిలో మనదేశము ప్రాముఖ్యము వహింపవలెనన్న, ప్రజలందఱు నెంతకాలము పాటుపడి ఎన్ని కష్టముల కోర్చి ఎంత స్వార్థత్యాగము చేయవలెను? తర్వాతఁ గద దేశమునకు సౌఖ్య మబ్బుట? "వ మాతః వంద్నేవత" మన మంత్రమును మనము నిత్యమును స్మరింపవలెను గదా! ముప్పదిమూఁడు కోట్ల ప్రజలకేమియు గొఱంత లేకుండ సమస్త సౌఖ్యముల నిచ్చు మన ఈప్సితముల నెఱవేర్చు కామధేనువయి, మనకు జన్మమిచ్చిన హైందవరాజ్యలక్ష్మి మనకు దేశమాత గదా! ఇట్టి పుణ్య దేశమందు జన్మమొంది సకల సౌఖ్యములతోఁ దులదూఁగుచు "ఇది నాయది. నా జన్మభూమి" యని మది సప్పొంగని మానవుఁ డెవఁడు? తల్లిదండ్రులకు కష్టములు సంభవించిన కొలంది పరస్పరప్రేమ హెచ్చినట్లు మాతృదేశమునకయి స్వార్థ త్యాగముఁ జేసినపుడే మన కామెయందలి భక్తి వేయి మడుంగు లధికమగును. ఇట్టి నిజమయిన దేశసేవ ఎంతటివారికి లభింపవలయు? "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" యని వాక్రుచ్చిన మాతృసేవా తత్పరుఁ డెంత యనుభవశాలియో కదా!

యూరపు ఖండ
ఘోరఖండన భాస్వద్రత్నాపంచకము

మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నశర్మగారు

[1915 రాక్షస సంవత్సరాది సంచికనుండి]

మానవు లందఱు మహిచరు లగుటన్—మహిపై యుద్ధ మొనర్తురు గా!
ఈ నవాహవంబున నన జలచరు—లింక వియచ్చరులై రహహా!
పూనికి నందందే పోరుం బోరి—బొనరింతురు వేఁగులు, తీఁగెల్
గానఁబడవి నవి వేఁ గాకన మిటఁ—గాంచ మహాయుద్ధ మిదె కదా!

జయాపజయములు దైవికములె య్యై—నమకొనఁ దుద, నిప్పటి యూహల్
ప్రయోజనము లేనివి యనుచుం జె—ప్పనొ; నైన, నే నుడివెద సం
దియ మేటికిఁ? గైజరున కందఱుం—దెలియఁగ శత్రులు, మిత్రులుగా
వయమున న్జార్జిచక్రవర్తికి—న్జయము సిద్ధమని యననగుఁ గా!

సాయపడిరి యాస్ట్రియావారి కని—జర్మను; లింగ్లిషువా రన్నన్
దోయము వా రగుఁ బ్రాన్సువారికిని—దుర్బలులగు బెల్జియనులకున్;
న్యాయం బీయది యగుట నందఱు స—హాయులైరి ఈ పక్షమునన్;
శ్రేయం బిదె కద దైవము దోడగు—సిదము జయ మాంగ్లేయుల కౌ

హైందవు లాంగ్లేయులతోఁ గూడి మ—హాహవముం జేయుటఁ జూడన్
బొందగుఁ గృష్ణార్జునులు గూడుకొని—పోరికిఁ దొడఁగినయ ట్లహహా!
సందేహంబుం గలదే జయ మిటు—సమకొనుటకు, ధర్మం బెందుం
బొందుపడునొ యందే మేల్గలు పగుఁ; బోలుం గద శాంతియె మేలై

అప్రార్థితు లయ్యును సమయజ్ఞత—నాంగిలేయులకు సహాయులునై
దీప్రపవిదారణముఁ జలుపుటం—దెలిసి వారలు కృతజ్ఞతతో
క్షిప్రముగనె తమతో సమానులుగఁ—జింతించి నమస్వాతంత్ర్యం
బే ప్రసిద్ధముగ నొసఁగవలయుటన్—హిత మిది హైందవులకు నెందుని

తన దొరునిది బలతారతమ్యమును—దలఁపక, వృషభము వ్యాఘ్రముతో
వనిపేసి వినాశముఁగాంచె; నటులె—యక్కట! యేమఁ గదా!
ఘనముగు . భల్లూకంబు న్మార్కొనె, కనునె గెలుపు? గడు గాసిపడున్.
.ఘనగొన నఖిల మృగంబుల సింహము—ఖ్యాతిగ గెల్చి జయముఁ గాంచున్.

ఫ్రెంచివార లింగ్లీషువారలును—ప్రేమగుడిఁ గూడుటఁ జూడఁగ
ద్రావంచిత చందన కర్పూరంబులు—వలనొప్పఁగ బొందినయటౌ
గాంచన్ జర్మను లాస్ట్రియనులు వే—డ్క్యం గూడుట రసమును బులుసున్
మించి కలసినట్లగుడు నెవరికి;—మేలగు రష్యావారె ధ్రువుల్

సర్వ విధంబుల స్వతంత్రశక్తికిని—జనుట బ్రిటిషు ప్రభుతయె సూర్యుం;
డుర్వీ ప్రజాప్రభుతచేతఁ జంద్రుని—యోజం దోఁచును ఫ్రాన్సు; మహా
గర్వంబునఁ గ్రౌర్యంబున జర్మను—ఖ్యాతిగ నంగారకుఁ డన నౌ;
గుర్వాభము రుష్య సామ్రాజ్యము;—గొలలు సర్వియయా బుధుభంగిన్.

అలమునకు మూలంబగు నాస్ట్రియ—యా శని; జర్మను పక్షమునం
దాలోచింపక చేరఁగాన శు—క్రాచార్యుండగుఁ దుర్కీ; వే
యేలా? యాంగ్లేయ ప్రభుత్వ మను—సిద్ధబలుండు జనార్దనుఁడే
కేల దర్బ గొనె; జపాను రాహువు;—కేతువు బెల్జియ మనఁగ జనున్.

నెపోలియనువలెఁ బ్రపంచ జయమున—నెగడఁ గడఁగన క్లైగెగ్గ యగున్;
విపులబలు లయిన యాంగిలేయులే ఫ్రెంచివారితోఁ గలసిరి స
త్కృపాంతరంగులు గావున, వారలు—గేరక చేరినఁ గడు లగ్గౌ
నిపుడు విపులకున్ హిత మిది; కైజరె— యెనవయువలె నశోకుని కాంతిన్.

భూమిఁ గంసునికి గెలుపబ్బెనె శ్రీ—పురుషోత్తమునికె గొల్పొదవెన్;
భీమశక్తి శల్యునికిన్ జయమయ్యెనె—భీమాగ్రజుండు యుధిష్ఠిరుఁడే
శ్రీమంతుఁడు విజయము హరిశ్చంద్ర గనెఁ;—జెందునె కైజరు గర్వితుఁ డా
స్వామి హరిక్రుపన్? ధర్మిష్ఠుండగు—జార్జి చక్రవర్తి విజయుఁడౌ.

అయనయ సంపన్నుండు స్నీతి—న్యాయ ధర్మ పరిపాలకుఁడున్
దయాసీరుఁ డాయోధసహీరుఁడు—తంత్రావాప విశారదుఁడున్
క్రియా ప్రధానుఁడు కైజరు లోఁగొని—కీర్తనీయ శాంతిం జేతన్
జయార్జునుం డట జయముం బ్రాతియె—జార్జి చక్రవర్తి విజయుఁడౌ.

తేటగీతి

శ్రీ మహామహోపాధ్యాయ నామ బిరుద—రత్న కొక్కొండ వేంకటరత్నశర్మ
సముదితం బినరత్నాసశి మిది భీమ—భండననివారకము శాంతిభద్రదంబు.

సమర శాంతిరస్తు. సర్వేజనాః సుఖినో భవంతు




కాశీనాధుని బ్రహ్మయ్యలింగం అయ్యవార్లుగారు

[ఈ ఛాయాచిత్రం 1915 రాక్షస సంవత్సరాది సంచికలో ప్రచురితమైనది. సం.]



అక్కన్న మంత్రి



మాదన్న మంత్రి

[ఈ ఛాయా చిత్రాలు 1916 నళ సంవత్సరాది సంచికలో ప్రచురించినవి. సం.]



ఆంధ్రపత్రికా భవనము—మద్రాసు.

[ఈ ఛాయాచిత్రం 1917 పింగళ సంవత్సరాది సంచికలో ప్రకటించినది. సం.]

నాట్య సుందరి

బసవరాజు అప్పారావుగారు బి. ఏ.

[1918 కాళయుక్తి సంవత్సరాదిసంచికనుండి]

ఆడవె ఆడవె
అమ్మలమిన్నా,
ఆడవె లే నడు
మల్లెల్లనాడన్.
ఆడెదు నీ నడుమందము గాంచిన
అల్లాడవె ప్రేమను లోకంబుల్?
ఆడవె ఆడవె
అమ్మలమిన్నా.
పాడవె పాడవె
భామామణిరో,
పాటలాధరము
బాగులు గుల్కఁగ

వలపుఁజిల్కు నీ పాటల విన్నన్
పరవశ గాదే ప్రకృతి యెల్లన్?
పాడవె పాడవె
భామామణిరో!
చూడవె చూడవె
సుందరవదనా,
సొగకన్నులను
సొలఁగ ప్రేమము
సొంపు లొల్కు నిన్ జూచినంతనే
మక్కలు సైతము సొలవె ప్రేమన్?
చూడవె చూడవె
సుందరవదనా.



ఆంధ్రపత్రికా కార్య నిర్వాహకులు.

[ఈ ఛాయాచిత్రం 1917 పింగళ సంవత్సరాది సంచికలో ప్రచురించినది. సం.]

ఆంధ్రకవుల యపరాధములు

శతావధానులు రామకృష్ణకవులు

[1918 కాళయుక్తి సంవత్సరాదిసంచికనుండి]

ఆంధ్ర లోకోపకారము నాచరింప
భారతమ్మును నన్నయభట్టు తెలుఁగు
జేయుచున్నాఁడు సరియె; బడాయి గాక
తొలుత సంస్కృతపద్య మెందులకుఁ జెపుఁడి!

క. నారాయణభట్టారకుఁ
గూరిమి సహపాఠిఁ బేరుకొని కొండాడన్
నేరిచిన నన్నపార్యుఁడు
పేరిండి గా క్షేమి? కొలఁదు విద్యాగురువిన్.

ఉ. పిర్యము పర్వముం బెదురు వేటుగ దక్కిన మూఁడొ నాలుగో
మిర్యములట్టి పద్యములఁ మేల్మిని పోలునవా సధర్వణా
చార్యుని భారతంబు విని సైదిక నన్నయ చేసినట్టి ది
ష్కార్యముఁడీరగౌరవముఁగాల్పదె? నిక్కమయేని యొక్కఁడున్.

తే. నరపకవిరాజు మంత్రి భాస్కరుని కన్న
నెక్కుడగువాఁడ నని కదా యెఱ్ఱప్రెగడ
మఱల రచియింపఁబూనె రామాయణంబు
మారుపేరును లేకుండ మారక పెడ.

గీ. పామరుఁడువోలెఁ దిక్కన సోమయాజి
పెంచి యాంధ్రీకరింపక విడిచినట్టి
భారతమ్మున శ్రేష్ఠ్యంబు పట్టి కావి
యెఱ్ఱప్రెగ్గడ బండార మెవ రెఱుఁగరు?

క. మన యెఱ్ఱన హరివంశముఁ
దెనిఁగించినవాఁడు మంచిదే నాచన సో
మన యుత్తర హరివంశము
గనుఁడీ! యది యెంత చక్కఁగా నున్నదియో.

తే. అచ్చతెనుఁగు పదంబుల నిచ్చకొలఁదిఁ
బుచ్చి తలతిక్కయన్నయుమ్మలను బెట్టి
పాడుచేసెను నన్నయభట్టు దారి
యుభయకవిమిత్రు లహ! తిక్కయజ్వగారు.

తే. తనకు సంస్కృతభాషలోఁ దగిన శక్తి
లేమి మొఱఁగఁగఁ దిక్కనసోమపీథి
యట్టె బిగఁబట్టి యొక శ్లోక మల్లెఁగాక
యుభయ కవిమిత్ర బిరుద మే ప్రభు వొసంగె?

క. తనమాట తనకె తెలియక
చని యొక పాలివి వాక్య సందర్భంబున్
వివి యర్థ మెఱింగిన తి
క్కన పాండిత్యంబు వేఱ యడుగఁగ నేలా?

క. కొమ్మన కొమరుని కయితకుఁ
గుమ్మరి గురవయ్య లేఖకుం డట! యిదియె
ల్లం దారాశర్యన కొక
కొమ్ము గలుగు వేల్పు వ్రాయఁ గుదిరిన లాగో?

తే. గురుకుల క్లిష్టుఁడయి విద్యఁ గఱవఁబోక
సహజ పాండిత్యుఁడ నటంచు సంబరపడు
పోతనామాత్యు నే రాజు పూజ సేయు?
దేవరల దయ్యములను గిర్తింపకేమి?

క. ఏ కాలమందుఁ గాని
వ్యాకరణాదుల ప్రశస్తి వడసిన కవులం
జేకొండ్రు వ్వవులు కొండ్రె య
వాకు లివి చవాకు లిన్ని వలికెడువారిన్?

ఆ. పాడి కవిత్వ మల్ల పోతరాజను లేఁడు!
వేఁడు పిలిచి గౌరవింపరాని
పొలికుఁడయి రేఁగి యవనీశ్వరులఁ దిట్టె
నక్క ద్రాక్ష పండ్ల వానుడి గతి.

తే. రావు సర్వజ్ఞ సింహ భూరమణుతోడ
బావ శ్రీనాథ కవిసార్వభౌముఁ డేమొ
చెప్పె తత్కారుణాపాత్రుఁ జేయుసిదవ
భోగినీదండకము వాఁడె పోతరాజు.

ఉ. తీరును తీరులేక వడియున్న తతిన్ మడిగట్టుకొన్నటుల్
నేరుము లాడుచుండెద రనేకులు, లభ్యము గాఁగ నెట్టె క
ష్క్యారితి కేవి సిద్ధపడి కొంచెపుఁ గార్యము లాచరింతు, రీ
తీరు ప్రపంచమందు గలదే మన పోతన చెప్ప నేటికిన్?

తే. ఆంధ్ర కవిచక్రవర్తుల కందఱకును
నీ పలుకు చాల మేలుబంతియగుఁగాక!
తెలుఁగుసేతయె కా? స్వతంత్రించి నీవు
చేసినది యేది? శ్రీనాథ! చెప్పుకొఁగ.

ఆ. మధ్యవళ్ల పెట్టి మంజరీ ద్విపదఁ
ల్నాటి వీరచరిత వాఁ బెనఁచిరి
వది స్వతంత్ర కావ్యమని యేరు మెచ్చుకొ
నంగవలెనొ? కమలనాథపుత్ర!

తే. ఎఱచిఁ దినువార లేనియు నెమ్మి మెడకుఁ
గట్టుకొందురె? శ్రీనాథ కవివరేణ్య!
సానికూఁతుల తగుల మీశామనకును
బలికితివి నీ స్వభావము బయలుగాను!

తే. టంకములఁ దీర్చి మాడి కడావి గిన్నె
లందు భోజన మొనరించి యందలంబు
లెక్కి తిరిగిన గొప్ప కవీశ్వరుండె
యౌను శ్రీనాథుఁడు, గుణాఢ్యుఁ డగునొ? [illegible]

తే. ప్రోలుమారికచేఁ దాళపత్ర పుస్త
కాటవుల సర్పపుందెరువాట్లు గొట్టి
కొఱతఁబడు నని కుకవిని గొసరి తిట్టె
పెద్దన యొనర్చినట్టి తప్పిదము నదియె.

తే. మారన కథా విధానముఁ జూఱలాడి
కోరి శ్రీనాథు తెరువులు గొల్లగొట్టి
మనుచరిత్రం బొనర్చి పెద్దన గడించె
నాంధ్ర కవితా పితామహుండన్న బిరుదు.

ఆ. మనుచరిత్ర మందుకొని రాజు పెద్దన
పల్లకీఁ దన కేలఁ బట్టియెత్తె
నడిగినట్టు లగ్రహారంబు లిడె ముక్కు
తిమ్మనార్యుకంటె దిట్టఁ డనియె?


తే. తనకు నంతఃపురమునకు మనములందు
నెడమడుగు పుట్టముద్దు లొల్కెడు నడుమను
బారిజాతాపహరణంబుఁ బల్కి మాన్పి
నట్టి తిమ్మన ఋణము రా జెట్లు తీర్చు?

తే. కృష్ణరాయఁడు చేసిన విష్ణుచిత్త
కావ్యమందలి భావము ప్రావ్యమె యగు
నెన్ని మార్లు పఠించిన నెఱుకపడని
నట్టి పాషాణ పాక మెవ్వండు నదువు?

తే. శ్లిష్ట కావ్యంబుఁ జేసి విశిష్టయశముఁ
గనిన పింగళి మారన గడుసువాఁడె
కాని, శుభ మస్తని యదేమి? గారుడంబుఁ
దెలుఁగుఁ జేసినవాఁడు వైదికుని వగిది.

కవనధోరణి కల్పనా గౌరవంబు
శబ్ద విన్యాసమును జెప్ప సంబరంబె;
భోగపుంబడంతులా కలాపూర్ణకథకు
నెత్తిన ప్రధాన నాయిక? లెంత తప్పు!

తే. తగని గర్వంబునం జేసి తన్నుఁ దానె
పొగడుకొనువాఁ డటంచుఁ జెప్పుదురుగాక,
వారి పలుకులు రావు తెనాలిరామ
కృష్ణకవి నోట బంగారు గిలకదిటు.



ఆంధ్రపత్రికా యంత్రశాల.

[ఈ ఛాయాచిత్రం 1917 పింగళ సంవత్సరాది సంచికలో ప్రచురించినది. సం.]


తే. ఒకఁడు స్వప్న ప్రకారము నుగ్గడింప
వెల్లవారలకుఁ గలలె తెల్లవార్లు
నవ్వుదు రను తలంపు లే దెవ్వరికివి
పేరుకొన నేమిటికి నట్టి బీద కవుల?

తే. దేవతా ప్రార్థనంబునఁ దేశ నగర
రాజవర్ణనములు కథా రచన యంత
త్రొక్కి విడిచిన పుంతయే దిక్కుమాలి
కవనముం జెప్పఁదగిన ప్రజ్ఞానిధులకు.

,, గానట బీవట వేలుపు
బానంబటియుంచి యాంధ్ర భాషా గ్రంథ
ధ్యానము లేకయె తెలుఁగులు
జేసెద మనుచుంద్రు బుధులు సిగ్గుఱుఁగ రొకో?

తే. పూర్వకవిరాజులకు నిది భూషణంబొ
దూషణమొ యనుకొనఁడు మీ తోఁచినట్లు
నన్నయాదుల పట్ల మాకున్నఁ గూర్మి
గలుగువారలు లేరు జగమ్మునందు.

తే. మ్రదనగరాంధ్ర విద్వత్సమాజ దత్త
మాత్మ విషయ క్రియా లబ్ధ రత్న ఖచిత
హేమబిరుదాభిరాములు రామకృష్ణ
రచయితలు పీఠపురయువరాజ గురులు.



[ఆంధ్ర మహాజన సభ—ధర్మపాఠశాల, రంగూను.]



దివాన్ బహదూర్ వి. నాగయ్యగారు బి. ఏ.



రావు బహద్దరు పిటి త్యాగరాయశెట్టిగారు

కీర్తిశేషులయిన దివాను బహదూర్ వి నాగమయ్యగారు .— నాగమయ్యగారు ఆంధ్ర నియోగి బ్రాహ్మణులు తిరునల్వేలి జిల్లా యందలి తామ్రపర్ణీ నదీ తీరమున గల వీరరాఘవపురము వీరి జన్మస్థానము వీరు 1850 వ సంవత్సరము డిసెంబరు నెలలో జనన మందిరి ఇరువది సంవత్సరము లయినను నిండకపూర్వమే చెన్నపురి విశ్వవిద్యాలయపు బి. ఏ పరీక్షలో కృతార్థులయిరి. వీరు కొంతకాలము తిరువాన్కూరు మహారాజాగారి యున్నత కళాశాల యందు ఆంగ్ల చరిత్ర, గణితశాస్త్రము మొదలగు వానిని బోధించు పండితులుగ పనిచేసి దివాన్ సర్. టి. మాధవరావుగారి కాలములో తహసీలుదారుపదవికి నియోగింపబడిరి తమ బుద్ధి విశేషముచేతను వ్యవహార జ్ఞానముచేతను కొలదికాలములో దివాన్ పేష్కారుద్యోగమును పొంది అప్పుడప్పు డయిదు పర్యాయములు దివానుగ గూడ పనిచేసిరి. వీరికి రాజకీయ వ్యవహారములయందుఁ గల నిపుణతను బ్రిటిషు ప్రభుత్వమువారు గ్రహించి, దివాను బహదూర్ బిరుదము నొసంగిరి. ఈయన జనాభా లెక్కలు తయారు చేయుటకై నియమింపబడి తన పనిని కడు శ్లాఘనీయముగ నెఱవేర్చెను. లండను నగరమున నున్న చరిత్రకారుల సంఘమువారు వీరిని తమసంఘమునం దొక సభ్యునిగ జేర్చుకొని గౌరవించిరి. మహారాజాగారి యానతిచొప్పున 1904వ సంవత్సరమునం దారంభించి, రెండు సంవత్సరములలో తిరువాన్కూరు దేశ సంగ్రహ చరిత్ర మను మూడు సంపుటముల మహా గ్రంథమును ఆంగ్లభాషలో రచించిరి. వీరి పూర్వులు కృష్ణాతీర వాసులు, బొప్పూడి గ్రామ వాస్తవ్యులు. వీరు 1916 వ సంవత్సరము జూను నెలలో ఆకస్మికముగ నే రుగ్మతయు లేకయే మరణించిరి.

పిట్టి త్యాగరాయశెట్టిగారు:— బ్రాహ్మణేతరోద్యమమునకు మూలవిరాట్టు వారు. జస్టిసు, ఆంధ్రప్రకాశిక, ద్రావిడన్ దైనిక పత్రికలను స్థాపించి బ్రాహ్మణేతరోద్యమమునకు విశేషముగా కృషి చేయుచున్నారు. గొప్ప వర్తకులు, వాణిజ్య వ్యాపారములయందు వారికున్న అనుభవము అపారము. చెన్నపురి శాసనసభ్యులుగ నుండిరి. అనేక సంవత్సరముల నుండియు మునిసిపల్ కమీషనరుగా నున్నారు. దక్షిణ ఇండియా వ్యాపార సంఘమున కధ్యక్షులు.

[ఈ ఛాయాచిత్రాలు 1918 కాళయుక్తి సంవత్సరాది సంచికలో ప్రచురించినవి. సం.]



సార్జెంటు ఎస్.వి. రెడ్డినాయుడుగారు, దక్షిణాఫ్రికా దివాన్ బహద్దరు పానుగంటి రామారాయణంగారు

సార్జెంటు ఎస్. వి. రెడ్డినాయుడుగారు :— ఈయన డిప్యూటీ తహశీల్‌దారుగానుండిన సుంకరి ఆళ్వారుదాసు నాయుడుగారి మూడవ కుమారులును, లేటు సుంకరివెంకటరెడ్డి సుబేదారుగారి మనుమలునై యున్నారు ఈయనవయస్సు 22 సంవత్సరములు. వీరు వివాహమైన కొలది దినములలోనే తూర్పు ఆఫ్రికాకు సైనికుడుగా పోవ నియ్యకొనిరి. వీరు కలకత్తాలో ఉద్యోగము చేయుచు బి. ఎన్. రైల్వే సైనికుడుగా చేరి కొలది దినములలో కార్పొరల్ పదవి పొందిరి. ఒక సంవత్సరము గడచిన పిమ్మట సార్జెంటుగాఁ జేయబడి, ఖ్యాతి పదవియందు దేశమును కొలుచుచున్నారు. వీరు తఱచుగా విశాఖపట్టణపు టాంధ్ర అడ్వకేటునకు తూర్పు ఆఫ్రికా సంగతులనువ్యాసరూపముగాఁ బంపుచుందురు. రెడ్డి నాయుడుగారు యుద్ధరంగమున నిరంతరముఁ బోవక్క లేదు వీరికి తీరుబడి యున్నప్పుడు సంఘ సేవకై పాటుపడుచుందురు చదువరాని యాంధ్ర సైనికుల కుత్తరములు వ్రాసిపెట్టుట గాని, చదివి వినిపించుటగాని, యితర రంగముల ముచ్చటలు చెప్పుటగాని చేయుచుందురు ఈ సంఘసేవకై నాయుడుగారు మన యాంధ్ర నాయకులను తోడ్పడుమని హెచ్చరించుచున్నారు. విశాఖపట్టణమందు ఎస్. రంగమన్నారుగారు, కాకినాడయందు డి. వి. యస్. ప్రకాశరావు పంతులుగారు, బెజవాడలో ఆ వేంకటరమణయ్య పంతులుగారు తమ శక్తి కొలది పాటుపడుచు కావలసిన వార్తాపత్రికలు, కవరులు, కాగితములు మొదలగునవి ప్రోవుచేసి తూర్పు ఆఫ్రికాకు పంపుచున్నారు నాయుడుగారు పూనికిమై కార్యము సాధించి తిరిగి త్వరలో దేశమునకు వచ్చెదరుగాక!

పా రామారాయణంగారు:—వీరి ఆంధ్రభాషాపాండిత్యము లెస్స. ఎం. ఏ పరీక్షయందు కృతార్థులయిరి. సామ్రాజ్య శాసనసభలో సభ్యులుగాను, విశాఖపట్టణములో జరిగిన ఆంధ్రమహాజనసభ కగ్రాసనాధిపతులుగాను నుండిరి ఇప్పుడు బ్రాహ్మణేతరోద్యమ వ్యాసమునకయి యావచ్ఛక్తిని వినియోగించుచున్నారు పానగల్లు జమీందారులు



ఆంధ్ర మహాజనసభ—నాటకశాఖ, రంగూను.

[ఈ ఛాయాచిత్రాలు 1918 కాళయుక్తి సంవత్సరాది సంచికలో ప్రచురించినవి. సం.]



దక్షిణాఫ్రికాయందలి యాంధ్ర సిపాయిలు [ఈ ఛాయా చిత్రం 1918 కాళయుక్తి సంవత్సరాది సంచికలో ప్రచురించినది సం.]

హైందవ చిత్రలేఖనము

పోడూరి రామచంద్రరావు గారు

[1919 సిద్ధార్థి సంవత్సరాదిసంచికనుండి]

హైందవ విద్యార్థులు ప్రాచీన హైందవ చిత్రలేఖనముంగూర్చి యథార్థ జ్ఞానమును గల్గియున్నారు. వారి లలిత కళాతత్త్వజ్ఞానము ఉత్తమాధమముల విభేద మెఱిగించి పూర్వ కళా నైపుణ్యమునుండి ప్రస్తుత కళాభ్యాసమును గుర్తింపఁగల సామర్థ్యమును గల్గినదిగా నున్నది. అట్టివారికి చారిత్రకమైన విమర్శనాత్మకమైన వర్ణనతోఁ గూడిన ఈ వ్యాసము బుద్ధి వికాస కారణమగునని నమ్ముచున్నాను. మొన్న మొన్నటి వఱకు హిందూదేశమునఁ జిత్రలేఖనము కళ యున్నదను మాటయే పశ్చిమ ఖండవాసులు నమ్మకుండిరి. అట్టితఱి అజంతాలోని మధ్యాలకములపైని చిత్తరువులు ప్రాచీన హైందవ కళావైశ్య ప్రకటనమునకు హేతువు లయ్యెను. అక్షరమతులకు సామ్యమును మఱింగు వఱచి భేదమునే సూచించునట్టియు, ఏవికీఁగల సంబంధమును స్థిరపరుపఁగలదియు నగు నొక మార్గ్గ నిశ్చయము గనఁబడుటయేకాక, దానియందు ఇద్దరులు గూడ నగుట తటస్థించినది. బౌద్ధధర్మము భారతీయ కళావస్తు నిర్మాణమునకు మార్గ్గ తేజ మొసంగినదని చెప్పవలసియున్నది.

ఆ ధర్మము చరిత్రాత్మకమైనది. దాని యాదిమ చరిత్రమంతయు శిలలయందు శిల్పాలకె వర్ణనార్హమై యుండెను. దాని సాంప్రదాయములన్నియు చాలవఱకు పవిత్రములు. ఏకాశయములుగల భిన్న దేశీయులకు సర్వ సామాన్యములగు వ్యవహార సాధనము లగుచున్నప్పుడు కళావాక్కు సహజమైన సాధనము. క్రీ. శ. 67 వ సంవత్సర ప్రాంతమున కశ్యపమదుంగుఁడను భారతీయ మతగురువు మింగ్టి చక్రవర్తి కోరికపై సాంఖ్య చిత్రకళావస్తువులతోఁ గూడ చయనమై పోయెను. ఆకాలమునుండియు హిందూదేశమునుండి చైనా జపాను దేశములకు ఎల్లలు పరంపరగఁ బోవుచుండిరి. వారిలోఁ గొంద అవటనే వివాసముల నేర్పఱచుకొని శిల్పవృత్తియందే కాలముఁ గడుపుచుండిరనుట్కు ప్రమాణములు గలవు. 8 వ శతాబ్దారంభమున నిర్మింపఁబడినదనుకొను జపానులోని హోరియుజి దేవళమునందలి సుప్రసిద్ధ చిత్రపటమును గూర్చి చెప్పుచు బినియన్ అను నతఁడు ఇది పూర్తిగ భారతీయ శిక్షణ సమన్వితమనియుఁ బాత్రౌచిత్యమునందును, జీవస్ఫురణమందును, నిపుణమై సునిబద్ధమైన యాకార విశేషములయందును అజంతా గుహలలోని చిత్రములను స్మరణకుఁ దెచ్చుచున్నదనియు, వ్రాసియున్నాఁడు. ఏడవ శతాబ్దమందలి నారయుగమునందలి చిత్రములను గూర్చి ఓల్డన్ అను నతఁడీ యభిప్రాయమునే ఇచ్చియున్నాఁడు. రిక్కెట్సు అను నతఁడు 15 వ శతాబ్దమునందుండిన లోహ సంబంధపు శిల్పమునందు గూడ నీ సూచనలే స్పష్టముగ వక్కాణించుచున్నాఁడు.

అజంతాలోని చిత్రములు 100—628—వ సంవత్సరములనాటివని చెప్పనగును. ఇందలి కడపటి పటము 626—628 వ సం. ల మధ్యదని సారసేకరాకైన

ఖుస్రుపర్వీజు నొద్దనుండి వచ్చిన రాయబారులను భారతీయ నృపాలుడగు 2 వ పులకేశి గౌరవించుటయే దృఢముగా దెలుపుచున్నది. ఈ చారిత్రక కథను విడిచినచో నిను, ఈ మందిరములందేమి, ఇతర మందిరములందేమి పారసీకదేశముయొక్కయు భారతదేశముయొక్కయు చిత్రకళలకు గల సాదృశ్యమును సూచించు లక్షణము లనేకములు గలవని బ్రౌను చెప్పుచున్నాడు. 7— వ శతాబ్దమున భరత వర్షమున బౌద్ధధర్మము నశించినప్పుడే ఈ కళ గూడ అంతరించినట్లు కనబడుచున్నది. తరువాత వేయి సంవత్సరములకు గూడ భారతీయ చిత్రము లెచ్చటను నిదర్శనమునకైన గానరాకున్నవి. కాని భారతీయ కళను గురించి సాక్ష్యమిచ్చు నాధారములేవియు లేకుండినను భారత పరిసర దేశములందలి కళాపరిశీలనము కొంతవఱకు సహాయకారి గానున్నను. క్రీస్తు ననంతరము తొలి శతాబ్దములలో యవన, భారత, పారసీక, చీనా నాగరికతలకు కూటస్థానమగు తూర్పు టర్కీ స్తానులో సామ్యాన్వేషకులచేత అజంతా శిల్పములలో నొకవిధ చేరికయున్నట్లు యుండు ననుటకు పలుమ లెస్సియో స్టీన్ లి కాగూల పరిశ్రమచే వెల్లడి అయినవి.

ఈ విధముగ 10 వ శతాబ్ది పర్యంతము నామమాత్రావశిష్టమై ఈ కళ భారత ఖండమున 16 వ శతాబ్దపు ద్వితీయ భాగమున నక్బరు చక్రవర్తి కాలములో తిరిగి తలయెత్తెను. అతని కుమారుడును విలాస పురుషుండునునగు జహాంగీరు కాలములో సున్నత దశను పొందెను. ఈ మొగలాయి ప్రభువులందఱు రసికాగ్రేసరులగుటచే వారి రాజ్యకాలములో నన్నివిధముల శిల్పములును వృద్ధి పొందుచువచ్చెను. అబ్దుల్ ఫజల్ అను నతడు ఈ కాలపు చిత్రకళా వ్యవస్థను గురించి యొకింత ప్రౌఢముగ నుపన్యసించుచు సందర్భవశమున నక్బరు చక్రవర్తికి ఈ శిల్పులయందును వారి శిల్పకళా దక్షతయందును గల యాత్మాభినివేశమును దెల్పియున్నాడు ఈచక్రవర్తి యొక్క ఆదర్శభావమే కల్మాక్, షిరాజ్, టాబ్రిజ్, సమర్కండ్ ప్రాంతములనుండి అనేకుల నీ దేశమునకాకర్షించెను. రాను రాను ఈ కళ, మొగలాయీలు కాలక్రమమున నీ దేశీయులలో కలిసిపోయినట్లు, భారతీయకళతో నేకీభావము నొందెను. విదేశీయ శిల్పులతోబాటు హైందవ చిత్రకారులను గలసి పని చేయుచుండిరి. రసికాగ్రేసరుడైన చక్రవర్తియు వారల సహజనైపుణ్యమును గ్రహించి తగు నవకాశములు గల్పించుచు వచ్చెను. ఉదారుడును మజ్హబునందు నిర్బంధము లేనివాడు నగు నీ తని వికటమున వీరలు కలసి మెలసి పని చేయుచుండుటచే నిరు తెగలవారును ఒండొరుల యనుభవజ్ఞానము నుపయోగించుకొనుటకు సంసిద్ధులై యుండుట చేతను సర్వానుకూలమైన ఈ స్థితిగతులలో, నీ యుభయ మార్గముల సమ్మేళనమే కళాభివృద్ధికి కారణమైనదనుటయు ఈ యానుకూల్యారంభమునుండియే మొగలుల శిల్పకళా సాంప్రదాయము ఉద్భవించినదనియును సాకుటకు నిస్సంశయము కాగలదు.

పెర్సీ బ్రౌను తన పుస్తకములో 'రాజపుత్ర యుగము' అను శీర్షికతో వ్రాసిన రాజపుత్ర కళాసాంప్రదాయము ఈ మొగలాయి సాంప్రదాయమునకు సమకాలికమై దానిని చాలవరకు పోలియుండెను. కాని, బ్రౌనుగారు రాజపుత్రుల కళాప్రయోగ విషయమున విశుద్ధ భారతీయమగుటచేత, అజంతాలోని పురాణవస్తు సమాగమమేయని వాదించుచున్నారు. వీరియందు రాజపుత్రుల వ్యక్తిత్వమును నాగరికతయును ముద్రితములై యున్నట్లు, నేటివఱకు తెలియనగునవియు నీ సంధికాలమున రాజపుత్రస్థానములోని హిందూ చిత్రకళా సాంప్రదాయమును చెక్కుచెదరకుండ గాపాడిన దిదియే యనియు జెప్పుచున్నారు. రాజపుత్రులకును మొగలాయీలకునుగల విరోధమును ఒక నాగరికత మఱియొకరి నెట్లు ప్రేరేపించినదియు జూచినపుడు రాజపుత్రుల చిత్రకళ, ప్రాచ్యంపురాణశైలికన్న సమకాలికమైన మొగలాయి శైలినే యనుకరించినట్లు తోచుచున్నది. బ్రౌను దొరగారు ఈ దేశీయ విద్య మొగలాయిప్రభుత్వమునందే తిరిగి తలయెత్తుచున్నదనియు, సంతకుపూర్వము దానిస్వరూపమెట్టిదో తనకు తెలియరాదనియు జెప్పుచున్నారు.

పిమ్మట రాజపుత్రకళకు జయపూరు సంస్థాన మాట పట్టాయెను. అచటినుండియు, రాజపుత్రస్థానములోని ఇతర పట్టణములనుండియు క్రమ క్రమముగ నీ విద్య మొగలాయి ఆస్థానమును జేరి 17 వ శతాబ్దమున నొక్కొక్క సమయమున ఢిల్లీ, ఆగ్రా, లాహోరు మొదలగు నొక్కొక్క పట్టణమున దత్తద్దేశ భేదముల నందుచు, మొత్తముమీద రాజపుత్ర కళా లక్షణములతోడనే వెలయుచుండెను. మొగలాయి ప్రభుత్వము క్షీణించుటతోడనే భారతదేశమున నీ విద్యయు క్షీణింపజొచ్చెను. మఱియు 1760 సం లో నీ ప్రభుత్వము ముగిసినపుడీ విద్య చాల క్షీణదశయందుండెను. ఢిల్లీ, లక్నో పట్టణములలో కొందఱు శిల్పు లింకను నీ వృత్తి నాధారముగ జేసికొనియుండిరి. కాని వారి కల్పనలు జీర్ణించిన కళయొక్క యనుకరణములు మాత్రమే యని చెప్పవలయును ఈసమయమునగు గులవిద్యయందభిమానముగల కొందఱు శిల్పులు పాటలీపుత్రమునకు వచ్చి క్రొత్తమార్గములం ద్రొక్క మొదలిడిరి. కాని వారి పనియందించుక గుణముండినను భావరహితమై యుండెను.

దక్షిణదేశములో నీ కళ ఉత్తరదేశమునకన్న భిన్న మార్గములలో పెంపొందెను. 17 వ శతాబ్దప్రారంభముననే దక్షిణమున దారసీక శైలి యొకటి యనుసృతమైనది అప్పటికి అప్పుడప్పుడు హిందూస్థానమునుండి శిల్పుల కుటుంబములు వచ్చి చేరుచుండెను. వారి సంతతివారు నేటికిని హైదరాబాదు, గోల్కొండలలో గానుపించుచున్నారు. ఇంకను దక్షిణమునకు సొంతమగు నించుక విన్నాణము లనేకములు గానవచ్చును. వీనినిబట్టి చూడగా నివి ప్రత్యేకముగ పుట్టి పెరిగినట్లు తోచుచున్నది. కాని ఉత్తర దేశపు విద్యతో సన్నిహిత సంబంధము కలదనియే సాంప్రదాయకులు చెప్పుచున్నారు ఇటీవలనే ఈ విద్యలు రెండు విధములై తంజావూరునందును, మైసూరునందును వెలసెను.

తంజావూరులోని శిల్పులు 18 వ శతాబ్ద్యంతమున దొలుదొల్త హిందూస్థానమునుండి వచ్చినవారే! వారి సంఖ్య క్రమ క్రమముగ వృద్ధి నొందినది తంజావూరి రాజులలో గడపటివాడైన శివాజీ కాలమున (1833—1855) దంత, దారువులు రెంటియందును సుప్రసిద్ధమైన పనిని జేయు 18 కుటుంబములవారై యుండిరి. శివాజీ మరణానంతరము ఈ కులమంతయు చెదరిపోయెను కాని నేటికిని తమ కులవిద్యను ఆశ్రయించియున్న కొలది కుటుంబములవారు మాత్రము "బజారుపట"ములను వ్రాయుచున్నారు

మైసూరులోని శిల్పిసంఘము 19వ శతాబ్దానంతరమున రాజా కృష్ణరాజ ఉడయార్‌వారి ప్రభుత్వములో ఉన్నత దశను పొంది 1868 వ సం లో నాయన మరణించినపు డంతటితో నడుగంటెను. ఇట్లు చిత్రకళ అంతకంత కధోగతి జెందుచు పూర్తిగ శిథిలమగుచుండెను కాని పెర్సీ బ్రౌన్ ఇట్టి కృశించిన కళయొక్క పునరుద్ధారణకు ప్రతికూలము కాదనియు మాతృశక్తి యేది యేది ఉద్భవించినచో గళాజీవనమును మఱల వికసింపజేయనగుననియు నుడువుచున్నాడు. వంగదేశమున నిటీవలఁ బొడసూపినది ఈ మాతృశక్తియే కదా!

ఈ మాతృశక్త్యుద్భవమునకు అవనీంద్రనాథఠాకూరు నాయకుడు ఈయన ఇతర విద్యారంగములలో ప్రసిద్ధిఁ గాంచిన యొక విద్వత్కుటుంబమున జనియించెను. సునిశితమైన సహజకళా పాండిత్యము గలవాడు. మోహన విగ్రహుడు ఈయన కొందఱు శిల్ప యువకులను తన చుట్టుఁ జేర్చుకొని పనిని ప్రారంభించెను కొలది కాలములోనే వీరలకృషి యెంతో సాఫల్యము నొందినది ఈ యభినవ మండలివారు చేయుపని ఏదో యొక గ్రుడ్డి యనుకరణముగాని అథవా అనేక శైలులపై నాధారపడిన యొక కృత్రిమ సృష్టిగాని గాదు అట్లుగాక వారల చిత్రములు మొత్తముమీద నభినవ సంకల్పముల కనువైన వ్యక్తియొక్క ఆత్మాశయముల దృఢముగఁ దెలుపగల స్వాతంత్ర్యమును గల్గియున్నవి. ఈ సంఘమువారు చేయుపనియంతయు సాంప్రదాయ మార్గములనే సమున్నత మనోభావములను చిత్రించుటయందు శిల్పకునికిగల యవ్యాజమైన కుతూహలమునే తెల్పుచున్నది. ఈ సంఘమును స్థాపించుటలో హిందూదేశము కళావ్యాప్తికాలమున నేమార్గము ననుసరించెనో ఆ మార్గమే కొంతవఱకు అవలంబింపబడినది.

ఈ మాతృనోద్యమ మిప్పు డభినందింపబడుచున్నను జను లింకను గుణ గ్రహణపారీణులైనఁగాని నిజమగు లాభము నొందఁజాలదు. బ్రౌను, భారతీయుల గుణ గ్రహణశక్తి ఈ విషయమున పరిపక్వము నొందలేదనియు, ఈ జ్ఞానము పరిణతి నొందినచో ఈ కళ గూడ నేమాత్రమైన పరిణామము నొందఁగలదనియు నభిప్రాయపడుచున్నాడు. ఈ రెండు శక్తులును ఎప్పుడు కలసి పనిచేయుట కారంభించునో అప్పుడే భారతీయ కళా పునరుద్ధారణ మాసన్నమైనదని తలంపవచ్చును.

నన్నయభట్టు వంశపుకవి - గోపాలుని రామకవి

బారిస్టరు ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగారు

[1919 సిద్ధార్థి సంవత్సరాదిసంచికనుండి]

నేను గుంటూరు కాలేజిలో చదువుకొనుచుండఁగా ఫిరంగిపుర వాస్తవ్యులగు లేటు చిలరా కృష్ణయ్యపంతులుగారు నన్నయ్యభట్టు మహాబ్రాహ్మణుఁడని గురుజాడ శ్రీ రామమూర్తిపంతులుగారు వ్రాసిరనియు అది సరికాదనియు నన్నయ్యభట్టు వంశమువారు గుంటూరుజిల్లా వినుకొండ తాలూకాలో నున్నారనియు చెప్పియుండెను. ఈ కృష్ణయ్యగారి కింగ్లీషు రాకున్నను సంస్కృతాంధ్రములలోఁ దగుపాటి సాహిత్యమును ఆంధ్రదేశపు పూర్వచరిత్రలోఁ జక్కని యభినివేశమును తనరకపు పండితులకంటె నెక్కువ విశాలదృష్టియుఁ గలిగియుండెను. దీని విషయమై విచారణ చేయవలయునని కృష్ణయ్యగారి కభిలాష యుండెనుగాని వారి కకస్మాత్తుగా మరణము సంభవించుటచే ఆ విచారణ యంతట నిలిచిపోయెను. కృష్ణయ్యగారి మేనల్లుఁడు ప్రస్తుతము నరసారావుపేటలో ప్లీడరుగనున్న నడింపల్లి జగన్నాథరావుపంతులుగారు ఈ విషయమై కొంత విచారించి గోపాలుని రామకవిచే రచింపఁబడిన గ్రంథము నొక ప్రతిని సంపాదించియుంచినారు. గోపాలుని వంశమున నితర కవులుఁ గలరనియుఁ దెలియవచ్చినది. జగన్నాథరావుగారు ఈ విషయమున నింకను కృషిచేసి ఈ తాలూకాలో తమకుఁ గల వరసతి నుపయోగింతురని తలంచెదను ప్రస్తుతము రామకవినిగూర్చి తెలియవచ్చినంతవఱకు వ్రాయుచున్నాను.

ఇప్పుడు దొరకిన ప్రతి కొండవీటి కాగితములపై వ్రాయఁబడి మిక్కిలి శిథిలమైయున్నది. వినుకొండ తాలూకా ముప్పాళ గ్రామములో గోపాలునివారి గృహమునందు మరియొక తాళపత్రప్రతి గలదఁట. అది దీనికంటె పూర్వపుదని వింటిని. ఈ కాగితపు ప్రతిలో మూఁడు గ్రంథములు వ్రాయఁబడియున్నవి. ప్రతివిలేఖకుఁడు గోపాలుని కృష్ణయ్య. దీని మూలగ్రంథము ఇప్పటికిని గలదని వింటిని.

1 పారిజాతాపహరణము

ఈ ప్రతిలోని మొదటి గ్రంథము పారిజాతాపహరణమను యక్షగానము. ఇది వీధి నాటకముల ఫక్కి నుండును. కృతికర్త కృతిభర్తల పేర్లు లేవు. దీని మొదటి పుటలు పోయినవి.

2. ద్రౌపదీ స్వయంవరము

రెండవ గ్రంథము ద్రౌపదీ స్వయంవరము. ఇది మూఁడాశ్వాసముల ద్విపద ప్రబంధము. దీనిలోని

"మదనారి పురవాసు మూర్తివిలాసు
సదమలగుణశాలి సత్యసంశీలి
పుట్టనామాత్యసత్పుత్రుండు నీతి
బట్టినఁ దగ వీరభద్ర సత్కవిని"

అనుదానివలన కవిపేరు వీరభద్రుఁడని తేలుచున్నది. మఱియు,

వసుధలోపల సూర్యవంశంబునందు
పొసఁగ జన్మించిన పుణ్యపురుషుండు
కరుణాపయోనిధి గాంభీర్యమూర్తి
ధరలోన నెన్నఁగ దగినట్టి ఘనుఁడు
రమణతో శ్రీ కనకరాజు చెన్నప్ప
క్రమములోఁదుపు నన్నుఁ గరుణించి బిలిచి.

అనియు,

మేరుధీరుఁడు బుద్ధి మించినవాఁడు
సకల పురాణముల్ సకల శాస్త్రములు
సకల విద్యలు నెఱుఁగు జాణశేఖరుఁడు
గండర గండాంకగండభేరుండ
దండిబిరుదాంకుఁడై తనరారువాఁడు
పరఁగ సరస్వతీభండారమునకు
ఇరవొంద నెఱిఁగిన యినకులోత్తముఁడు

అనియు కవి కృతిభర్తను గూర్చి వ్రాసియున్నాఁడు. కవిని గూర్చియు కృతిభర్తను గూర్చియు ఇంతకంటె నిప్పుడు తెలియదు.

3. చిత్రాంగదా పరిణయము

ఇదియొక పద్యకావ్యము. కవి గోపాలుని రామకవి. కావ్యము అహోబళ నరసింహస్వామి కంకితము. ఇది కొంచెము ప్రౌఢముగా నున్నది. ఇప్పుడు దొరకిన ప్రతిలో రెండవ యాశ్వాసము కొంతవఱకే వ్రాయఁబడియున్నది. చివర పద్యము పూర్తిగనయినను వ్రాయఁబడియుండలేదు. కాలము నిర్ణయించుటకు సరియయిన యాధారములు కనఁబడవు. గ్రంథములోని విషయములనుబట్టి కవి మిక్కిలి ప్రాచీనుఁడు కానటు తోఁచుచున్నది.

కవి యాదియందు త్రిమూర్తులను వారి భార్యలను విఘ్నేశ్వరుని హనుమంతుని తార్క్ష్యుని కుమారస్వామిని కౌమోదకీ ఖడ్గ శార్ఙ్గములను పూర్వఋషులను స్తుతించియున్నాఁడు. షష్ఠ్యంతములు గలవు.

గురుఁ డీ విధముగా స్తుతింపఁబడియున్నాఁడు:

క. పొంగుచు తారకయోగ వి
ధిం గల లక్ష్యానుభవము దెలుపుచు మహరా
జాంగవిధుని మద్గురు నర
సింగని శివరామఘనుని సేవింతు మదిన్.

ఈ ఘనుఁ డెవ్వరో మన కింకను తెలియవలసియున్నది. కవిస్తుతి

సీ. రామాయణార పూర్ణవివేకి వాల్మీకి
శ్రితకాళకవి ప్రవీణు బాణు
విమల పొలంకార విఖ్యాతి భవభూతి
మానిత శబ్ద సమాజ భోజ
మూ విత్సన్నతమోరవి భారవి
కవితాచణోల్లాసు గాళిదాసు

సహజోపమానవిస్తంద్రుఁ జోరకవీంద్రుఁ
నుత్ప్రేక్ష్య కవితామయూఖ మాఖ
వా మనంబునఁ దలపోసి నన్నపార్య
సోము భాస్కరభీమాది సుకవిజనులఁ
బ్రణుతి గావించి శ్రీనాథు రంగనాథుఁ
బోతనార్యుల స్మరియించి పూజఁజేతు.

పై పద్యమున శ్రీనాథుఁడును పోతనార్యుఁడును స్తుతింపఁబడి యుండుటచే కవి 15—వ శతాబ్దికి తరువాతి వాఁడనుట నిశ్చయము. ఏకాలమువాఁడో నిశ్చయముగఁ జెప్పవీలులేదు.

చ. అటఁజని కాంచె పాండుసుతుఁ డభ్రపటీవరతానమాన వి
స్ఫుటకలషడ్జ గాన భవ భూరి భయార్తి విలీన గూఢపా
త్పటల జఘృక్ష కేలి కల ధర్షణ హేతు తరంగ రంగదా
ర్భటపటు విస్ఫురీవిశద భవ్య విశాలము శీతశైలమున్.

ఈ పై పద్యమును అల్లసాని పెద్దనయొక్క "అటఁ జని కాంచె భూమిసురుఁడు....." అను పద్యముతోఁ బోల్చిన యెడల వీరిలో నొకరు రెండవవారి ననుసరించియుందురని చెప్పవచ్చును.

మన కవి పెద్దన ననుకరించిన యెడల పెద్దనకు తరువాతివాఁడు అనఁగా 16—వ శతాబ్దిలోనివాఁడో తరువాతివాఁడో అయిన ట్లెంచవలసి యున్నది. ప్రస్తుతము కవికాల విమర్శనము నింతటితో విరమింతము.

క వి వం శ ము

కవి ఆశ్వాసాంతమున నిట్లు వ్రాసియున్నాఁడు:

గద్య. ఇది శ్రీ మదహోబల లక్ష్మీనరసింహ కరుణా కటాక్ష వీక్షణ విచక్షణా క్షీణ మహిమా కలిత లలిత కవితా విలాస మృదు మధుర వచన రచనా విలాస గోపాలయార్యాన్వయాంభోనిధి సంపూర్ణ రోహిణీ కళత్ర మౌద్గల్యసగోత్ర పవిత్ర ఆపస్తంబ సూత్ర యోగానందయామాత్య పుత్ర సరససన్మాన రామాభిదాన ప్రణీతంబైన చిత్రాంగదా పరిణయం బను శృంగార కావ్యంబునందు ప్రథమాశ్వాసము సంపూర్ణము.

దేవతాదిస్తుతు లయిన తరువాత ఈ విధముగా నున్నది:

వ. మద్వంశక్రమం బభివర్ణించెద.

మ. వివిధామ్నాయ పురాణశాస్త్ర పటిమావిర్భూతుఁ డధ్యాత్మ మా
ర్గ విశేష ప్రతిపాదమానసుఁడు సాంఖ్యస్థైర్య నిష్ఠాసుయో
గవినోదానుభవ ప్రమోదుఁడు తపోగ్రజ్వాలి మౌద్గల్యమౌ
నివరేణ్యుండు ప్రకాశమందె ధరణిన్ విజ్ఞానపారీణుఁడై.

క. ఆ మౌద్గల్యసగోత్ర ల
లాముఁ డనుపొగడ్త గని యిలన్ శబ్దపటి
ష్ఠ మేయదక శికా
కాముఁడు నన్నయ జనించె గణనాగణుఁడై.

సీ. తగ నంధ్రశబ్దచింతామణి పంచప
రిచ్ఛేద నియతి నిర్మించె మొదల
గణవర్ణకూట లక్షణ శుభాశుభ ఫల
శిక్షా ప్రబంధముల్ చేసె నాది
కవి జనాళికిఁ జమత్కార కల్పనలను
మించి జాడల నేర్పరించెఁ దొలుత
సంస్కృతం బంధ్ర భాషాయుక్తి సాధించి
నిర్దుష్టనామముల్ నిలిపె రూఢి
భారతామ్నాయ పాథోధిపటిమఁ దెలిసి
వేస్క వీద నపేక్షించి విబుధు లెల్ల
నౌర! నన్నయభటు విద్యలకు రట్టు
కుకవి వాకట్టు సత్కవి కోటగట్టు.

క. ఆ నన్నపార్య వంశాంభోనిధి సంపూర్ణచంద్రుఁడు పొలికను దయా
నూనగుణాలంకారుఁడు దీవిధి గోపాలుఁ డమిత తేజుఁడు పుట్టెన్.

సీ. పిన్న యీడున జను లెన్న వ్యాకరణాది శాస్త్ర పరిజ్ఞానచణతఁ గాంచె
సకల వేద పురాణ సంహితోచితార్థ వాచక ప్రజ్ఞాప్తి వన్నె కెక్కె

తత్త్వాఢ్యుఁడై సాంఖ్యతారకప్రఖ్యాత రాజవిద్యా ప్రచారములఁ బ్రబలె
లయమెప్పఁగా మంత్రలయహఠాదులను యోగాభ్యాసరూఢిదేహంబుమఱచె
దీక్ష లొప్పు నహోబల తీర్థమందు
నృహరినిం గూర్చి పెక్కునా ళ్లహరహంబు
తపము గావించి మెప్పించి తగిన వరము
లందె గోపాలు డార్య మహాత్ముఁడగుచు

క. ఆ వంశమున ననేకులు ప్రావిర్భవ మంది రెలమి పారంపరయా
ధీవర్యులు గుణధుర్యులు ప్రావీణ్యులు రాజకార్యపరతాగణ్యుల్.

ఉ. లాలిత పాకశుద్ధి శుభ లక్షణ లక్ష్య సమృద్ధి నవ్యవా
గ్జాలవిధంబులైన రసకల్పిత మాధురి శబ్దధోరణీ
లాలనయుక్తి సాధకవిలాసము లౌ భళి మెచ్చనచ్చు గో
పాలునివారి యిల్లు నికిపట్టు గదా కవితామతల్లికిన్.

సీ. సకల రాజాస్థాన జనమనోరంజన
ప్రవర శేఖరులు గోపాల్నివారు
ప్రత్యక్ష బాహాట పాంచాలనట సాధ్య
ప్రవర శేఖరులు గోపాల్నివారు
హితజనపాలనోచిత కార్య కృత కృపా
పరిణమతులు గోపాల్నివారు
....
ప్రకటయోగానుభవులు గోపాల్నివారు
అట్టి గోపాల్నివారిలో నంఘు విభవ
దిక్ప్రభుస్థానపాళి సందీప్తహేళి
రమ్యగుణహేళి సూరపరాజమౌళి.

శా. నానాయుక్తిబల ప్రవీణతల విన్నాణంబుగా రాజసం
స్థానామాత్యవిధుల్ రచించి బుధ పోష్యస్థావ్య సంపాదనా
హీనస్థాపన నేర్పుటించి వికటించేవారి మగ్గాడె యో
గానందుండు నియోగి నైపుణత లాహా చెప్ప వాశ్చర్యముల్!
....

వ. (యోగానందునివలన) ఆమెకు రామన వెంకన యన నాత్మ జాలు సంభవం బంది రందులో రామ కవివర్యుఁడు సదా హరి సత్కృపాకటాక్ష ప్రలబ్ధ పాతక చణుండ.

పై పద్యములవలన కవి తాను నన్నయ భట్టారకుని వంశమున జనించినట్లు స్పష్టముగఁ జెప్పియున్నాఁడు.

వినుకొండ తాలూకాలోని ముప్పాళ మొదలగు గ్రామములయందును దరిశి తాలూకాలోని కొన్ని గ్రామములయందును మౌద్గల్యసగోత్రులును ఆపస్తంబసూత్రులునగు గోపాలునివారు అనేకు లున్నారు.

నన్నపార్యుడు ఆదిపర్వములో తన్నుఁ గూర్చి

సీ. తన కుల బ్రాహ్మణు ....
లోకజ్ఞు నుభయ ....

అని చెప్పుకొనియున్నాఁడు. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు నన్నపార్యుఁడు "తన కుల బ్రాహ్మణు" అని వ్రాసికొనియుండుటచేతను భట్ట బిరుదాంకితుఁడగుటవలనను వైదికశాఖవాఁడనియు, గురుజాడ శ్రీ రామమూర్తిగారు పై పద్యమున నన్నయ్య "లోకజ్ఞు" అను విశేషణము నుపయోగించుకొని యుండుటచే వైదిక లౌకికములు రెండునుఁ గలిగియున్నాఁడనియు, అందువలన నతఁడు చాళుక్యులతో నేతెంచిన మహారాష్ట్ర బ్రాహ్మణుఁడై యుండవోవుననియు వాదించియుండిరి. కాని, అవి వట్టి యూహలు. శ్రీవాధువకును భట్టు అనియు ఆచార్యుఁడనియు బిరుదములు గ్రంథములవలనను శాసనములవలనను స్పష్టముగా నున్నవి. గోపాలుని వారు ఇప్పటికిని నన్నయ సంతతివారమని చెప్పుకొందురు. రామకవియు నట్లె పైఁ జెప్పినట్లు వ్రాసియున్నాఁడు. ఈ గోపాలుని వారు ఆర్వేల నియోగులు. వీరు పాకనాటిశాఖకు చెందియుందురు.

(పై పద్యములలో లేఖక ప్రమాదములు సవరించలేదు.)



ది కె. సి. పి. లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : 38, మౌంట్ రోడ్ మద్రాసు-6.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు & వర్క్స్: పి. బి. నెం. 2278, తిరువత్తియూరు, మద్రాసు-19.
టెలిఫోన్ 52201 (5 లైనులు) తంతి: FABRIKATER
మేనేజింగ్ ఏజెంట్స్ వి రామకృష్ణ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్.
ఛైర్మన్ శ్రీ వి రామకృష్ణ, I C S. (రిటైర్డ్)

చేరింపబడిన మూలధనము :	రు. 3,00,00,000
పిలువబడి, చెల్లింపబడిన మూలధనము :	రు. 1,11,93,840
[illegible] :	రు 1,97,73,668

సెంట్రల్ వర్క్‌షాప్స్, మద్రాసు-19 నందు తయారగునవి:

మెసర్స్ ఫైవ్స్ లిల్లీ—కెయిల్, పారిస్, ఫ్రాన్స్‌వారి సహకారముతో
పంచదార మరియు సిమెంటు పరిశ్రమలకు
కావలసిన పూర్తి యంత్ర పరికరములు.


మెసర్స్ ఇమ్‌కో కార్పొరేషన్, సాల్ట్ లేక్ సిటీ, యు.ఎస్.ఏ వారి
సహకారముతో రోటరీ వాక్యూమ్ ఫిల్టర్లు.

విల్‌హెల్మ్స్‌బర్గర్ మేష్కినెన్ ఫేబ్రిక్ హెన్రిచ్స్ & సోహ్నె, హాంబర్గ్
వారి సహకారముతో ప్లేట్ వర్కింగ్ మెషినరీ.

సల్ఫ్యూరిక్ ఆసిడ్ మరియు సూపర్ ఫాస్ఫేట్
యంత్ర పరికరములు, ఇతర భారీ పరిశ్రమలకు,
అన్ని రకములైన స్టీల్ కాస్టింగులకు యంత్రములు.

వుయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్‌నందు తయారగునవి:
పంచదార, కన్‌ఫెక్షనరీ మరియు డినేచర్డ్ స్పిరిట్.

మాచర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు తయారగునవి:
పోర్ట్‌లాండ్ సిమెంట్.



S A

ఏకలిపి

కొమాండూరి శఠగోపాచార్యులుగారు, బి. ఎ. (ఆనర్సు)

[1919 'సిద్ధార్థి' సంవత్సరాదిసంచికనుండి]

ఏతద్భరతఖండమున కనేకులు సంగ్రహప్రపంచమని పేరిడిరి. ఇందుఁ గల నైసర్గిక స్వరూప వైచిత్రియేకాక జనుల జాతి మత భాషాదులయందలి వివిధ భేదములను మరే యే ఇతర దేశమునందును గానరావని చెప్పవచ్చును. ఇట్టి భేదములన్నియు నేక దేశమునందు కూడియుండుట తారతమ్య చర్చ చేయఁబూనుకొను కొందఱు విద్వాంసులకు మిక్కిలి యుపయోగకారి యగుట యథార్థము. కాని, వానిలోని కొన్ని వైషమ్యములు మన జాత్యైక్యమునకు భంగకరములుగా పరిణమించుచున్నవి. ఇతర దేశములలో కూడ నక్కడక్కడ కొన్ని విషయములందు భేద వైషమ్యము లున్నవి కాని, అన్ని విషయములందును విచిత్రత యొక్క మన దేశమున మాత్రమే సమకూడి జాత్యైక్యమునకు హానికరములగుటకు పరస్పరము సహాయము గావించుచున్నవి. వానిలోని కొన్ని సమస్యలు పరస్పర సంబంధము కలవగుటవలన వానిని పరిష్కరించుట దుస్సాధ్యముగా నున్నది. కాని, యొకొక్కటి పరిష్కృతమైన కొలది ఇతర సమస్యలను పరిష్కరించుట సులభతర మగును.

కొంతకాలమునుండి ఏక భాషను వ్యాపింపజేయుటకు మన దేశమున ప్రయత్నములు జరుగుచున్నవి. నాగరి ప్రచారిణీసభ మొదలగు కొన్ని సంస్థలు హిందీ భాషను సాధ్యమైనంతవఱకు సర్వసామాన్య వ్యవహారిక భాషగా చేయుటకు ప్రయత్నించుచున్నవి. ఈకార్యము సందరి కష్టసాధ్యమని యనేకు లెంచియే యున్నారు. ఈ విషయమున మనదేశము యూరపు ఖండముతో పోల్పబడుచున్నది. కాని యూరపు ఖండమునం దంతటను (ఒకటి రెండు దేశములందు తప్ప) జనులందఱు నొక్క లిపినే వాడుచున్నందున వారొకరి భాష నింకొకరు నేర్చుకొనుట సులభము. అదిగాక, యూరపు ఖండము ఏకదేశము కాక అనేక దేశములు కూడియున్నందున అచ్చట కొన్ని యంతర్దేశీయ వ్యవహారములకు మాత్రమే యేక భాష కావలసియున్నది. అంతవఱకే కావలయునన్నచో ప్రస్తుతము మనదేశమున నింగ్లీషుభాష ఈ కార్యమును నిర్వర్తించుచునే యున్నది. భరతఖండ మేక దేశమైనందున మన రాజకీయ సాంఘిక మత సారస్వతవృద్ధికై మన కేకభాష కావలసియున్నది. మొదట దేశమున నేక లిపి యేర్పడినంగాని యేక భాషావ్యాపన సౌకర్యము కలుగదు. ఏకలిపియే యున్నచో, అన్ని ప్రాంతములవారును సామాన్య భాషనుగాని తమ ప్రాంతములందలి మఱియొక భాషను గాని నేర్చుకొనుట సులభసాధ్య మగును.

మన దేశమున ప్రస్తుతము నూటికి తొంబదిమంది జనుల కే లిపి జ్ఞానమును లేదు. జన సామాన్యములకు అక్షర పఠనము వ్రాయను నేర్పుట కిప్పుడే ప్రయత్నములు ప్రారంభింపబడుచున్నవి. ఇట్టి తరుణముననే యేకలిపి నిర్మాణమును వ్యాపింపజేయుటకు తగిన ప్రయత్నములు సలుపవలయును.

ప్రస్తుతము హిందూదేశమున సుమారు 10 ముఖ్య లిపు లుపయోగములో నున్నవి. అందు ఇంగ్లీషుభాషకై యుపయోగింపబడు రోమనులిపి యూరపుఖండపుది. అరబ్బీ మొదలగు తురుష్క భాషల లిపియే ఉర్దూ భాషకును లిపిగా నేర్పడినది. తక్కిన వానిలో ముఖ్యమైనది దేవనాగరి. బంగాళి, గుజరాతి, తెలుగు మొదలగునవన్నియు దీనిని పోలినవే.

ఇందు దేవనాగరి నేకలిపిగా చేయుటకు కొంతకాలమునుండి ప్రయత్నము చేయబడుచున్నది. కీర్తిశేషులగు శారదాచరణమిత్రగారి యధ్యక్షతక్రింద నీ యుద్దేశముతో కలకత్తాలో నేకలిపి విస్తార పరిషత్తు స్థాపింపబడి, అనేక ఘనుల ప్రోత్సాహముతో దేవనాగర్ అను బహుభాషా మాసపత్రికను ప్రకటించుచుండెను. కాశీ, కలకత్తా మొదలగు నగరములందు స్థాపింపబడి హిందీ భాషా వ్యాప్తికై కృషి చేయుచున్న సభలకు దేవనాగరి నేకలిపిగా చేయుట కూడ ముఖ్యోద్దేశమైయుండుటవలన వానికి నాగరి ప్రచారిణీ సభలని పేరువచ్చెను. దేవనాగరి ఇప్పుడు మనదేశమునం దన్నిటికన్న నెక్కువ విరివిగా వ్యాపించియున్నదగుటచే అదియే యేక లిపి యగుటకు నిలువఁదగునా యను విషయమును మన మిప్పుడు నిష్పక్షపాతబుద్ధితో విమర్శింపవలసి యున్నది. దేవనాగరి హిందీ, మహారాష్ట్ర భాషల లిపి. ఈ జనులు సుమారు పది కోట్లుందురు. (కాని, వీరిలో మిక్కిలి స్వల్పసంఖ్యాకులు మాత్రమే లిపిజ్ఞానము కలవారని మనము జ్ఞప్తియం దుంచుకొనవలయును) అదిగాక, సంస్కృతమునందలి యనేక ప్రాచీన గ్రంథములు నాగరిలిపిలోనే యచ్చుపడియుండుటవలనను నాగరి సంస్కృతపు స్వకీయలిపిగా నెంచబడుటవలనను అది పవిత్రముగా నెంచఁబడి సంస్కృత భాషజ్ఞు లనేకులచే నేర్చుకొనఁబడుచున్నది. ఇందలి యక్షరముల యేర్పాటును వాని వరుసయు శబ్ద శాస్త్ర విహితముగా నున్నవి. కాని, దేవనాగరిజాతి లిపులలో, ముఖ్యముగ నాగరిలో, అనేక లోపములు కూడ కలవు. ఈ లిపిని వ్రాయుట కష్టసాధ్యము. శీఘ్రముగ వ్రాయుటకు వీలుపడదు. ఈ లిపిలోని ప్రత్యక్షరము నొక కట్టడమువలె నుండును. దీనికన్న గుజరాతి బంగాళి తెలుగు మొదలగు లిపుల నెక్కుడు సులభముగ వ్రాయవచ్చును. ఈ యన్ని లిపులలోను సంయుక్తాక్షరములను కలిపి వ్రాయు పద్ధతి యుండుటవలన వాని గుణితమును నేర్చుకొనుట కష్టము. అది ముఖ్యముగ కోమల మనస్కులగు బాలురకు శ్రమను కలిగించును. వాని యచ్చులు సిద్ధముచేసి కూర్చి ముద్రించుటయు వ్యయ ప్రయాసకరము. ఇందువలననే దేశ భాషలందు టైపురైటింగు యంత్రములు వ్యాపించుట దుస్తరమయ్యెను. ప్రస్తుతకాలమునందు వివిధ వ్యాపారాలయములందును కచేరీలయందును టైపు యంత్రములు ప్రాముఖ్యము వహించుచున్న విషయ మందఱికిని తెలిసియేయున్నది. సౌలభ్యమును మాత్రము విచారించినచో నాగరియు నితరములగు దేశీయలిపులు నేకలిపి యగుట కనర్హములని తోచక మానదు. ఉర్దూలిపియు మిక్కిలి క్లిష్టమను సంగతి యందఱికిని విదితమే. ఇక పాశ్చాత్యలిపియగు రోమనక్షరముల విషయము విచారింపవలసియున్నది. లిపివంటి విషయమును విమర్శించునప్పుడు జన సౌకర్యమునే ముఖ్యముగా నెంచుకొని, ఆత్మీయతాభిమానమును విడువవలయును. ఎంత క్లిష్టమైనను సౌకర్యరహితమైనను మన దేశీయలిపియే మనకుండవలయునని తలంచుట తప్పు. లిపి యనునది మానవుల యభిప్రాయ రూపమైన భాషను పరస్పరము పరోక్షముగా గూడ తెలియఁజేసికొనుట కేర్పడిన ముఖ్యోపకరణము. ఇందు పవిత్ర జాతీయతా సమస్యలు లేవు. ఉపకరణములకు అందము గాని పూజ్యత గాని ముఖ్యములు గావు. సౌకర్యమే ప్రధానము. ప్రస్తుత కాలస్థితి బట్టి యుపయోగము తగ్గిన ప్రాంతీయకరణమును విడిచి సుగమమును సుకరమునగు సార్వలౌకికమును గ్రహించుట పురోభివృద్ధి కోరు వారికెల్లరకు కర్తవ్యము. రోమనులిపి ఇప్పుడు ప్రపంచమునం దన్ని ఖండములలోను విశేషముగా వ్యాపించియున్నది. నాగరికులగు ఇతర దేశములందు సంచారము చేయుటకును ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకును రోమను లిపి యత్యుపకారి యగుటయేకాక మిక్కిలి సులభముగ కూడ నున్నది. యూరపు ఖండమునం దొకటి రెండు దేశములలో తప్ప తక్కిన యన్ని దేశములలోను రోమను లిపియే స్వల్ప భేదములతో వ్యవహరింపబడుచున్నది. అందు ముఖ్యముగ ఆధునిక నాగరికతకును విజ్ఞానమునకును ఆలవాలములని ప్రసిద్ధి చెందిన ఇంగ్లండు, ఫ్రాన్సు, జర్మనీ దేశీయు లీ లిపినే వాడుదురు. వారి వాఙ్మయమంతయు నిందే లిఖితమైనది. నవీన ప్రపంచ మనఁబడు నమెరికాఖండమంతట నీ లిపియే వ్యాపించియున్నది. ఆఫ్రికాఖండమందలి ప్రధాన భాగములలో రోమను లిపి ఇతరలిపుల నణచివేయుచున్నది. ఆస్ట్రేలియా మొదలగు పెద్ద పెద్ద ద్వీపములు కూడ పాశ్చాత్యుల వశమైన రాజ్యములగుటచే నచ్చటను రోమను లిపియే యుపయోగములో నున్నది. నవీన సంస్కరణములను గ్రహించి ప్రాచ్యములందు విడి వెడి స్వదేశాభివృద్ధి తత్పరులగు జపానీయులు క్లిష్టమగు తమ దేశీయ లిపిని విడిచి రోమను లిపిని గ్రహింప నిశ్చయించిరనియు, తమ పాఠశాలలందంతటను వారి బాలురకు నేర్పుచున్నారనియు తెలియుచున్నది. జపాను, చీనా దేశముల లిపి యొక్కటియే యగుటవలనను చీనాలో కూడా పాశ్చాత్య సంపర్కము వ్యాపించుచుండుటవలనను అచ్చట కూడ రోమనులిపి వేగముగా వ్యాపించుచున్నది. అందుచే అచిరకాలముననే చీనావారును రోమను లిపినే గ్రహింతురని తలంపవలసియున్నది. మనదేశమున కూడ రోమనులిపినే ముఖ్యలిపిగా గ్రహింపవలసి యుండుటకు కారణములు కలవు. దేవనాగరి మొదలగు దేశీయ లిపులు చీనా, జపానుల లిపియంత క్లిష్టము కాకపోయినను సులభతరమగు రోమను లిపి మనకు మేలు సేయగుటకు కారణాంతరములు కలవు. తమ యేబదికోట్ల ప్రజల కొక్కటియే లిపియున్నను తాము స్వతంత్ర దేశములైనను చీనా, జపానులకు రోమను లిపి గ్రాహ్యమే యుక్తతరమగునప్పుడు, మన దేశమున కూడ క్రమముగ రోమను లిపియే వ్యాపకలిపి యగుటకు సందేహ ముండదు. 31 కోట్ల భారతీయులును భిన్న ప్రదేశముల దాయా

లిపుల నుపయోగించుచున్నారు. ప్రస్తుత మెక్కువ వ్యాపకముగల దేవనాగరి తదితరము లగు గుజరాతి, బంగాళి మొదలగు సంభితరలిపుల స్థానము నాక్రమించజాలదు మహమ్మదీయులు దేవనాగరిని గ్రహించుటకు కొంచెమైన నిష్టపడరు. ఇక మన మదరాసు రాష్ట్రమున ముఖ్య ద్రావిడభాషలగు తెలుగు, అరవము, కన్నడము, మళయాళము వేర్వేరు లిపులు కల్గియున్నవి దక్షిణ కన్నడమున మహారాష్ట్రమును (నాగరియు) గంజాము ప్రాంతమున వోఢ్రమును కొంతమంది తురకలచే ఉర్దూను వ్యవహరింపబడుచున్నవి. ఇట్టి స్థితి గతులను కలుగు క్లేశ మనుభవనైకవేద్యము రాజకీయ స్థితి కూడ విచారణీయము. ప్రస్తుతము మన దేశములోని ముఖ్య భాగమంతయు ఆంగ్లేయుల సార్వభౌమాధికారములో నున్నది. మన రాజ్యాంగవేత్తలు తమకు ప్రస్తుతము గోచరించినంతవరకు ఇంగ్లండుతో మనకు కొంతవరకు శాశ్వత సంబంధ ముండక తీరదని నిర్ణయించియున్నారు. అందువలన వాంగ్లుల ప్రోత్సాహమున రోమనులిపి మనదేశమున వ్యాపించక తప్పదు ఇప్పటికే నగరములందలి విద్యార్థులు మాత్రమేకాక అక్షరజ్ఞానముకల జానపదులలో చాలమంది రోమనులిపి జ్ఞానము కలిగియున్నారు. ఇరువదియారక్షరములు మాత్రమే యగుటవలన ఒక్క దినములో నెవరైనను నేర్చుకొనవచ్చును. అందువలన ముందు ముందు ఈ లిపి ఇంకను వేగముగ వ్యాపించుటకు సందేహములేదు.

రోమను లిపిలోని కొన్ని గుణదోషములను మన మిప్పుడు గమనింతము. రోమను అక్షరములను సంయుక్తములుగా (గుణితములతో) వ్రాయు పద్ధతి లేనందున మన దేశీయ లిపులలోని ముఖ్యదోష మందు లేదు అచ్చులుగాని హల్లులుగాని విడి విడిగానే వ్రాయబడును. అందువలన అచ్చుకూర్పు టైపుయంత్రము సులభము లగును ఇట్టి సదుపాయము లనేకములు కల్గును మన దేశీయభాష లన్నిటికిని రోమనులిపి వ్యవహారము సౌఖ్యావహమై యేక లిపి సిద్ధిని కల్గించును మరియు, దేశీయులు సులభముగ నాంగ్లాది పాశ్చాత్య భాషలను నేర్చుటకును, అట్లే పాశ్చాత్యులు మన దేశ భాషలను నేర్చుటకును సులభమార్గ మేర్పడును. ఈ లిపిని గ్రహించుటవలన మనకు అపవిత్రతగాని ఆంగ్లభూతుల మగుటకాని సంభవించునని తలంచుట కేవలము పొరపాటు. ఆంగ్లభాషను స్వభాషగా నుపయోగించుటవలన జాతీయతకు కల్గు హాని యాంగ్లలిపిగ్రహణమాత్రమున కలుగదు. అందువలన లేనిపోని సందేహములను సందడించుకొనక మన దేశీయు లీ యుద్యమమునకు వెంటనే సహకరించుట దేశహితకరము.

దేశీయ భాషలకు రోమను లిపి నుపయోగించుట కిప్పుడిప్పుడు స్వల్ప ప్రయత్నములు చేయబడుచు వచ్చెను. అనేక సంస్కృత గ్రంథము లిప్పుడు పాశ్చాత్యులు సులభముగా చదువుకొనుటకై రోమను లిపిలో ముద్రింపబడియున్నవి. భాషా సంబంధమగు గవర్నమెంటు జవాబు లెక్కలు రాయల్ ఏషియాటిక్ సొసైటీ వారి ప్రచురణములు మొదలగువానియందు దేశీయ భాషా వాక్యములకు రోమనులిపి వాడబడుచున్నది. ఇప్పటికిని లిపిబద్ధములుకాని కొన్ని మన దేశ భాషల సంబంధమగు పుస్తకములు రోమను లిపియందే ప్రకటింపబడుచున్నవి. హిందూస్తానీభాషను నేర్చుకొనుట కుపయోగించు కొన్ని పుస్తకములు కూడ ఈ లిపిలో కలవు. కాని, ఈ యత్నములు కొన్ని తాత్కాలిక స్వల్ప సౌకర్యములకొఱకు ముఖ్యముగా నైరోపియనులచే నవలంబింపబడిన ప్రక్రియయే గాని యేకలిపి వ్యవహారార్థము కాదు. స్థిరముగా మనము రోమను లిపిని గ్రహించుచో అందు వలసిన కొన్ని మార్పులను చేసికొని జనానుమోదకముగ నుండునట్లు దానిని ప్రకటింపవలయును. అట్టి యుద్యమము మన దేశీయులచేతనే స్థాపింపబడి వ్యాపింపజేయబడవలయును దీనికి పాశ్చాత్యులు కూడ మనకు తోడ్పడిన యెడల వారి సహాయమును మనము గైకొనవచ్చును. కాని, వారి యంగీకారమును పడయుటకై వారి లిపిలో నిప్పుడుండు లోపములను కూడ మనము కొని తెచ్చిపెట్టుకొనగూడదు. ప్రస్తుత మాంగ్లాది భాషల రోమను లిపియందలి యనేక లోపములు పాశ్చాత్యులకు తెలిసియేయున్నవి. వీనిని తొలగించుటకు వారిలోని విద్వాంసులు కొందఱు తమ యావచ్ఛక్తిని వినియోగించు చున్నారు కాని, ఈ విషయమున వారికి పరస్పర మైకమత్యము లేకపోవుటవలన శతాబ్దములనుండి యానుపూర్వికముగ వచ్చుచున్న ఈ లోపములను సవరించుట ఇంకను జయప్రదము కాకున్నది. ప్రస్తుతము మహారణ సంబంధమగు సమస్యలందు మగ్నులై యున్న పాశ్చాత్యు లీ విషయము చర్చించి సవరించుకొనుట తటస్థించదు. ఇప్పుడు పూర్తిగా వారి సహాయము నపేక్షించుటకును వీలులేదు. అందలి దోషములను మనమే సవరించుకొని మన దేశీయములగు గుణములనందు జొనిపి స్వీకరించుట కర్తవ్యము. ఇప్పుడు ప్రతి సంవత్సరము కూడుచున్న సామాన్య భాషా సమావేశమునుగాని ప్రత్యేకసర్వహిందూదేశ సభయందుగాని ఈ సమస్య చర్చింపబడిన బాగుగ నుండును. కాని, యెంత యుపయోగకరములగు వా[illegible] మన దేశమున సర్వజనామోదమును బడయునను సంగతి మన కనుభవసి[illegible] యుద్యమము ప్రత్యేక వ్యక్తుల యుత్సాహ కార్యముల వలననే నెఱవేరవ[illegible]న్నది. వార్తాపత్రికా నిర్వాహకులును గ్రంథముద్రాపకులును దేశీయ భాషలకు ప్ర[illegible]తి మెంత స్వల్ప భాగమునకైనను ఈ లిపి నుపయోగించి పరీక్షించిన జయప్రదము [illegible]చ్చును. ఇంగ్లీషులోని యక్షర విన్యాసము (స్పెల్లింగు)ను గూర్చిన కష్టములును ఉచ్చారణయందు కల్గు వైషమ్యములును మనకు సంబంధించినవి కావు. ఈ క్రింద సూచించిన కొన్ని నియమము లాలోచింపదగినవి.



ఆకారపు భద్రయ్యగారు [illegible] రామచంద్ర[illegible]గారు నోరి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు

ఆకారపు భద్రయ్యగారు — [illegible] శబ్దాను శాసనార్థ గ్రంథాలు [illegible] సిరకులు

కోరాడ రామచంద్రశాస్త్రులు [illegible] శాస్త్రి పుత్రులు [illegible] పాండితీ ధురీణులు రామచంద్రశాస్త్రులుగారు [illegible] బ్రహ్మశ్రీ శిష్ట్లు కృష్ణమూర్తి శాస్త్రులుగారి [illegible] యున్నారు ఈయన మచిలీ బందరు చేరి అప్పుడు [illegible] ప్రకటించుచు, మృదుమధుర రచనతో [illegible] గ్రంథములు రచించిరి. వీరి స్వగ్రామము తొలుత గోదావరిజిల్లా అమలాపురం తాలూకా కేసనకుర్రు [illegible] పండితవంశము బందరునందు స్థిర నివాస మేర్పరచుకొని [illegible] యువ సంవత్సరమున జన్మించి శార్వరి వత్సరమున [illegible] గ్రంథములో మన వృత్తాది గ్రంథములు ముద్రి[illegible] ప్రచారములో నున్నవి

నోరి సుబ్రహ్మణ్యశాస్త్రులవారు—తెనాలి సంస్కృత కళాశాలలో పండిత్య [illegible] వ్యాకరణశాస్త్రమున గొప్ప పండితులు. భగవాన్ బాలగంగాధరతిలక్ గారి గీతారహస్యమును ఆంధ్రీకరించి ఆంధ్రదేశమునకు గొప్ప సేవ చేసియున్నారు.

[ఈ చాయా చిత్రాలు 1919 సిద్ధార్థి సంవత్సరాది సంచికలో ప్రచురించినవి. సం.]

[illegible], చిన్నవి యను రెండు భేదము [illegible] యక్షరములందు [illegible] కలిగి, వ్యాకరణానుసార మాంగ్లేయ భాష [illegible] శ్యకత యేమియు లేనందున వానిలో [illegible] యక్షరము లెక్కువ సులభమై [illegible] మునే మన ము[illegible]

రోమనులిపియందు [illegible] దేశీయాక్షరముల [illegible] భేదము [illegible] మనము తెచ్చిపెట్టు[illegible] పాశ్చాత్యులు [illegible] లిపియందు [illegible] 'ఇటాలిక్' [illegible] స్థానమును గ్రహించు [illegible] వ్రాయుటగాని అట్టి యక్షరములను ముద్రించుట గాని [illegible] కనుక, ఈ ఇటాలిక్ అక్షరముల [illegible] అవసరమగు వ్యవహరింపవచ్చును. ఇందువలన ఆంగ్లేయులవలెనే ప్రతియక్షరమును నాలు విధములుగ నెట్టుకొను కష్టము తొలగును

ప్రస్తుతము రోమను అక్షరముల వరుస నియమ రహితముగ నున్నది అచ్చులును హల్లులును మిశ్రితము [illegible] ఉచ్చారణ స్వభావమును బట్టి దేశీయాక్షరములవలె వరుసగా నేర్పరుపబడకయున్నవి ఈ యక్షరములను మనము దేశీయాక్షరములవలె క్రమమైన వరుసనే యుంచుకొనవచ్చును

రోమను అక్షరముల పేర్లు కూడ సరిగ లేవు. చాల హల్లులు ఇకారముతో చేర్చి యుచ్చరింపబడుచున్నవి మన దేశమున సాధారణముగ అకారముతో కలిపి యుచ్చరింపబడును సరిగా చూచిన హల్లుల యుచ్చారణకు అచ్చులను కలుపనక్కరలేదు సులభముగా నుచ్చరించుటకు కలుపబడును ఇది గాక, ఎకారోచ్చారణగల యక్షరమును 'ఇ' యని చెప్పుటయు గకారమునకు 'జి' యనుటయు కలదు మన మిట్లు పెట్టుకొనక మన పద్ధతినే యుచ్చారణకు తగినట్లు పేరు పెట్టుకొనుట మంచిది

ఒకే యుచ్చారణకు రెండక్షరము లుండుట వ్యర్థము అట్టివానిలో నొక దానిని విడిచియో, మరియొక సంజ్ఞనిచ్చియో నవరించుకొనవలయును k వలన క కారమును [illegible] వలన సకారమును ద్యోతితమగుచున్నందున c కి చకారోచ్చారణ కల్పించుట చాల యుక్తము [illegible] రాయల్ ఏషియాటిక్ సొసైటీ [illegible] ch [illegible] చకారోచ్చారణము [illegible] ch వలన చకారమును సూచించుట [illegible] శాస్త్రదుష్టము

ఇట్లే [illegible] యక్షరములు రెండు మూడు సంజ్ఞలకు వాడబడుచున్నవి. అందు [illegible] g ని గకారమునకే యుపయోగించి j ను మాత్రమే జకారము [illegible] f [illegible] ఫకారమును ఇట్లే z వలన [illegible] a, e, i, o, u ఇట్టి యచ్చుల [illegible] 'ఔ' [illegible] ou వలన 'ఔ' ను [illegible] kh తో "ఖ"ను, gh తో 'ఘ'ను [illegible] పద్ధతి. [illegible] n [illegible] చుక్క మొదలగు వానిని చేర్చి తెలుపవచ్చును ఇట్లే శ, ష లను s కు గుర్తులను చేర్చి సూచింపవచ్చును అనుస్వారమునకై m n లకు చుక్క చేర్చి వ్రాయవచ్చును h కు గుర్తు చేర్చిన విసర్గము ద్యోతిత మగును ఉచ్చారణ సామ్యము కలవానికి భిన్న భిన్నాక్షరములను పెట్టుటకన్న ఒక యక్షరమునకే చిన్న [illegible] చేర్చి తెల్పుటవలన ఆ యక్షరముల సంబంధము కూడ తెలియుచుండును తెలుగున కొన్ని యుత్తక్షరములకు మన మిట్లు చేయుచున్నాము [illegible] మొదలగునవి సంయుక్తాక్షరము లగుటచే వానికి ప్రత్యేకాక్షరము లక్కరలేదు

అంకెల విషయమున కూడ వివిధ భాషలవారు మనదేశమున వేఱు వేఱు గుర్తులనే యుపయోగించుచున్నారు ఇంగ్లీషు అంకెలు సులభమైనవే యగుటవలన వానినే పెట్టుకొనవచ్చును తెలుగున [illegible] ఈ యంకెలు చాలవఱకు వ్యాపించియున్నవి. (అరబ్బీ యంకెలని పిలువబడు నివి మొట్టమొదట హిందూదేశమునకే సంబంధించినవి)

[illegible] మార్పులను చేసికొని రోమను అక్షరములను దేశభాషల కుపయోగించుట మిక్కిలి లాభకారి గనుక ఇది తప్పక పరిశీలింపవలసిన విషయము. వార్తాపత్రికా నిర్వాహకులు తమ పత్రికలయందు ఎంత స్వల్పభాగమునైన ఇందులకై వినియోగించియు గ్రంథ ప్రచారకులు చిన్న చిన్న సర్వోపయోగి పుస్తకముల నీ లిపియందు ముద్రించియు సహాయము చేసిన నిది శీఘ్రముగ వ్యాపింపగలదు ఈ లిపి సమస్య పరిష్కృతమైన, భాషా సంబంధమగు కొన్ని ఇతర సమస్యలు కూడ సులభముగా పరిష్కరింప వీలు కలుగును. ఇందువలన హిందీ, ఉర్దూ, బంగాళీ మొదలగు మిశ్రిత సమీప భాషలకు అన్యోన్య సంబంధము హెచ్చుటయు దేశభాషలందు ఒకే విధమగు సాంకేతిక పారిభాషిక పదముల నుపయోగించుటయు సులభముగ నుండును

వావిలాల కూచెన్న

ఒంగోలు వేంకటరంగయ్యగారు బి. ఏ. బి. ఎల్.

[1919 సిద్ధార్థి సంవత్సరాదిసంచికనుండి]

ఆంధ్రుల ప్రతిభ అన్ని శాస్త్రములలోను విద్యలలోను కళలలోను మహోన్నత నైపుణ్యముఁ జూపియున్నది. మగధరాజ్యమువఱకు సామ్రాజ్యమును సాగించిన పూర్వు లాంధ్రులు తెలుఁగువారు కారనువారు తమ సిద్ధాంతమును స్థాపించుకొను భారమును వహించియున్నారు. ఆదికాలమునుండి ప్రసిద్ధముగ నాంధ్ర సారస్వతమునం దెల్ల "ఆంధ్రము", "తెలుగు" అనునవి పర్యాయ పదములుగ వాడఁబడుచున్నవి. నన్నయభట్టు కృతిమై, మన కిపుడు నిలిచియుండు భారత భాగములు "ఆంధ్ర" శబ్దము "తెలుఁగు"నకు పర్యాయపదముగ ప్రయోగింపఁబడినట్లు తోఁచదు. కాని "ఉభయ కవిమిత్రుఁ"డని తిక్కన సుద్దేశించినపుడు సంస్కృతాంధ్రకవి యని సంప్రదాయానుసారముగ సర్థకల్పన చేయఁబడుచుండె. ఆదిపర్వ ప్రథమ భాగమున నన్నయ ప్రశంసలో "ఉభయభాషా కావ్య రచనాభిశోభితుఁ" డన్న యెడ సంస్కృతాంధ్రములుగాక వేరుభాషలని చెప్పనగునా? వలను కాదు. "ఆంధ్రము" "తెలుఁగు" పర్యాయపదము లనుటకు "భారతామృతము కర్ణపుటంబుల నారఁగ్రోలి యాంధ్రావళి మోదముం బొరయునట్లుగ" తెనుంగుబాస వినిర్మించిన లిక్కశర్మ నన్నయభట్టారకుని "ఆంధ్ర కవిత్వ విశారదుఁ"డని స్తుతించియుండుట కంటెను వేఱు ప్రమాణ మక్కఱ లేదు. ఆంధ్రమునకు "తెనుఁ" గను పే రెట్లు ఏ కాలమున వచ్చినదో అన్వేషింపవలసి యున్నది.

ఇట్లు ఆంధ్రులలో—తెలుఁగువారిలో నందము - అపస్తంబ కుమారిలభట్ట ప్రభృతి వేదమూర్తులను నన్నయ తిక్కనాది కవిసమ్రాట్టులను ఇంకను సమధిక నిరతిశయ ప్రజా భాషితులయిన మహాపురుషులను విజా రెఱింగియే యున్నారు. నాకు తెలిసినంతవఱకును ఎవ్వరుగాని ప్రస్తావింపని నూతన నామమొకటి నేఁడు స్మరణకు వచ్చుచున్నది. పేరు చెప్పిన నితఁడా యందురు కాఁబోలు. జ్యౌతిషిక శిరోమణి "వావిలాల కూచెన్న" యను గణిత విద్యాపారంగతుని పేరు ఎచ్చట డాఁగియుండెనో! "ఆత్మానం మానుషం మన్యే" యని పలికిన దశరథసుతునివలె, పాశ్చాత్య విద్వద్బృహ్మ "ఘనా న్నారాయణో దేవ" యని ఉద్ఘోషించినను నిజబోధకమైయున్న స్వరూప జ్ఞానము కలుగకున్నది.

వావిలాలవారు తెలుఁగు జిల్లాలయం దంతట నున్నారు. వీరు తెలగాణ్యపు బ్రాహ్మణులు ఇప్పటి వావిలాలవా రెవరును ఈ కూచన్నగారి పేరును వినినట్లు గనఁబడదు. 1825 సంవత్సర ప్రాంతములందు గంజాముజిల్లాలో సైనికోద్యోగమున నుండిన వారన్‌గారు మన జ్యోతిష సిద్ధాన్తములనెల్ల మన దైవజ్ఞుల వలన నేర్చి అద్భుత ప్రజ్ఞాశాలురై "కాలసంకలిత" మను గొప్ప జ్యోతిష గ్రంథము నింగ్లీషున వ్రాసియున్నారు. మిలిటెరీ అధికారి యెచ్చటవో భారతీయ జ్యోతిషశాస్త్ర మెచ్చటవో!! ప్రాయశః ఐరోపీయను విద్వాంసులు జీవయాత్రకు విద్యవే గాక అభిమాన విద్యలు వినోద విద్యలని కొన్నిటిని అభ్యసించి వానియం దపార ప్రజ్ఞను సంపాదించియున్నారు. తెలుఁగు సారస్వత మిట్టిదని కొలఁదిగనైను దెలిసికొనుటకు బ్రౌణ్యము దిక్కయి యుండెను. కవి జీవితములు ఈవల వెడలినవి. బ్రౌణ్యకర్త చారల్స్ ఫిలిప్ బ్రౌను జిల్లా జడ్జి. లౌకిక న్యాయాంజలి యను మూఁడు సంపుటముల గ్రంథమును కర్నల్ జేకబు అను మఱియొక మిలిటెరి యుద్యోగి ప్రకటించియున్నాఁడు. కలకత్తా మింటులో నుద్యోగిగ నుండిన విల్సను సంస్కృత నాటకముల నన్నిటిఁ జదివి ఆంగ్లీకరించియున్నాఁడు. ఇట్టి యుదాహరణము లెన్నిటినైనఁ జెప్పనగు. జీవయాత్రాపరమగు ఉద్యోగవిద్యగాక అభిమాన విద్య కళల నభ్యసించి వన్నెయు వాసియుఁ గాంచినవారు మనవారిలో నెంద ఱుందురు? పూర్వకాలమున మనవారు రాజకీయోద్యోగులయ్యు శాస్త్ర పరిచయము గలిగి కృతిపతులై యుండిరి. సాళువ తిమ్మరుసు (అప్పాజి) అగస్త్య భారతమునకు వ్యాఖ్యానము వ్రాసియున్నాఁడు. "ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాస" కర్త గణపవరపు వేంకటకవి తంజావూరు రాజగు ముద్దళగిరి భూపాలునియొద్ద సేనాధిపతిగ నుండెను. ఆంధ్రకవితామహుఁడగు పెద్దన కృష్ణరాయల సామ్రాజ్యమున నన్నియూ రనంయ (దక్షిణ ఆర్కాటుజిల్లా) అధికృతుఁడై యుండెను. విద్యారణ్యులవారి చరిత్ర మెఱుఁగనివారు లేరు. అళియ రామరాయల మంత్రియుఁ గొండవీటికి కొంతకాలము రాజప్రతినిధిగ నుండిన తోడరమల్లు రామయామాత్యుఁడు "స్వరమేళ కళానిధి" యను గొప్ప సంగీత గ్రంథమును రచించెను. ఈయన శిల్పకళా నైపుణ్యము గలవాఁడై తన రాజునకు "రత్నకూట"మను విచిత్ర ప్రాసాదమును కట్టించెను. తంజావూరు రాజగు రఘునాథరాయలు రామాయణాద్యనేక సంస్కృతాంధ్ర గ్రంథములను రచించెను. దిగ్విజయముచేసిన కృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదను వ్రాసెను. రాజ మంత్ర తంత్ర ప్రవీణుఁడగు మన తిక్కన ఆంధ్ర భారతీయులకు భారతమునే ఇచ్చెను. ఇందఱిపేర్లు పఠింపఁగ నన్నయ కేవల కవిమాత్రుఁడని త్రోసివేయఁదగినవాఁడు కాఁడు. ఈయన రాజరాజేంద్రుని యాస్థానమునందు శాసన లేఖకుఁడుగఁ గూడ నుండె నఁట! వారన్‌గారి యుపాధ్యాయుఁడు శ్రీకాకుళము సమీపమునందు నొక్కపురము నివాసి. ఈ కూచన్నగారి సమాచారము వారన్‌గారికిఁ జెప్పి వారి గ్రంథముల నిచ్చెనని వారన్ చెప్పియున్నాఁడు. ఆ యుపాధ్యాయుని పేరు సరిగఁ దెలియ లేదు. ఇంగ్లీషున "జోస్లా బార్కర్ జోసి" అని యున్నది. బహుశః ఈ బార్కర్ శబ్దము భాస్కర శబ్దముగ నుండును. కూచెన్నగారు వ్రాసియుంచిన గ్రంథముల పేర్లు తెలియుటలేదుగాని తెలుఁగు పంచాంగ గణితమున కనుకూలించు పథకముల (టేబిల్సు) నాయన గుణించియుంచె నఁట? వీటిని వారన్ ఉపయోగపఱిచి శ్లాఘించియున్నాఁడు. కూచెన్నగారి ప్రశంస ఎపిగ్రాఫియా ఇండికాలో ప్రొఫెసరు జాకోబిగా రొక కొంత చేసినట్లున్నది. 1893 సంవత్సరము రాయల్ ఏషియాటిక్ సొసైటీవారి జర్నలునందు (పుట 751) బర్జెసుగారు "నోట్సు ఆన్ హిండూ ఎస్ట్రానమీ" అను గొప్ప వ్యాసమును వ్రాసియున్నారు. అందులో కూచెన్నగారి ప్రశంస గలదు.

నూతన సిద్ధాన్తశిరోమణియుఁ బ్రకృతమున నెల్లూరుజిల్లా కలెక్టరునునగు యల్. డి. స్వామికన్నుపిళ్లగారు ప్రకటించిన "ఎఫిమెరస్" అను క్రీస్తుశకము 1 మొదలు 2000 సంవత్సరములవఱకు తిథివార నక్షత్రయోగకరణాదులను నిర్దుష్టముగఁ దెలుపు మహాగ్రంథమునను కూచెన్నగారి ప్రశంస గలదు. కూచెన్నగారి జీవితాదులను గూర్చి విశేషాంశములు దెలిసికొనఁగోరి శ్రీ స్వామికన్నుపిళ్లగారిని సందర్శింపఁగ పై సంగతులు మాత్రము కొంతవఱకు వారివలనఁ దెలిసినవి. (94 వ పుట చూడుడు.)

సంగీతము-స్వరప్రభావము

చెలికాని లచ్చారావుగారు

[1919 సిద్ధార్థి సంవత్సరాదిసంచికనుండి]

సంగీతము సామవేదరూపమున భగవన్ముఖమునుండి వెలువడినట్లు చెప్పఁబడుచున్నది. దానిని మన పూర్వు లధిష్ఠాన దేవతఁగ భావించి పూజించుచుండిరి. సంగీతము సాధనచేసి తెలిసిన వారిది యం దంతర్గాతములై యున్న దివ్యశక్తులను బయలుపఱచి జ్ఞానాభివృద్ధిఁ జేసి యిహపర సౌఖ్యసాధనంబై మానవుని యున్నత స్థితికి సాయపడఁగలదని చెప్పవచ్చును. పిపీలికాది బ్రహ్మపర్యంతము ప్రాణికోటి కెల్ల నానంద మొసఁగునది యొక్క సంగీతమే! శంకరాదులు సంగీత రసజ్ఞ శిరోమణులు కదా! ఇట్టి సంగీత సుధారసమును గ్రోలు మానవులు ధన్యులు గదా! స్వకీయముగ రంజింపఁజేయునది గనుక స్వరము. స్వరము ప్రధానముగఁ గలది సంగీతము. గీతవాద్య నృత్యంబులంచేరి సంగీతమనఁబడుచున్నది. వేదాది మంత్రములవలె నిదియు శాస్త్ర సమ్మతముగ నుచ్చార్యము. వేదమంత్రము లపస్వరంబున పనర్థదము లెట్టు లగునో అటులే సంగీత మపస్వరంబున ననర్థదమగుచున్నది. మంత్రములనఁగ దివ్యజ్ఞాన సంపన్నులగు ఋషిసత్తములచే నియమానుసారముగను, శక్తియుతముగను కూర్పఁబడిన అక్షర విశేషములు (words of power). ఆ యక్షరముల నుచ్చరించుటవలన గలిగిన ఫలమే మంత్రశక్తి. ఇందు సాత్త్విక తామసములు గలవు. ఉపాసనావిధులచే నుపాసకులు కోరిన ఫలసిద్ధినిఁ బడయుచున్నారు. వశిష్ఠుఁడు సాత్త్విక మంత్రోపాసనచే భగవదాదులను వశముచేసికొన్నట్లును జనమేజయుఁడు తామసమంత్రోపాసనవలన సర్పములను దగ్ధము గావించినట్లును పురాణ ప్రసిద్ధంబయ్యె. ఈ మంత్రములుగల శ్రుతి, స్మృతి, పురాణాదులను మనవా రాధ్యాత్మిక శాస్త్రములని పేర్కొనిరి. ఇందు పరమాత్మ జీవాత్మ ప్రకృతి మొదలగు అతీంద్రియవిషయములను బోధింపఁబడియుండును. మహామునులు వేదముల కాధారమగునదియు, పూర్ణానంద మొసఁగునదియునగు పరబ్రహ్మ స్వరూపము ఓంకారమని తలంచిరి. ఇదియే ప్రణవ స్వరూపము (ఓం అ ఉ మ్) ప్రణవము అక్షరత్రయంబై, మంత్రత్రయంబై, నాదబిందు కళాత్మకంబై, సృష్టిస్థితి లయ కారణభూతంబై యుండు. ఇట్టి గుంభితభావ ప్రభావంబు లాధ్యాత్మిక సిద్ధాంతంబులం దొప్పు. ఇవి ఆత్మానుభవమునుబట్టి విజృంభించ వెంతెంత ఘన కార్యంబులైనను చేయవచ్చును. ఒక్క (ఓంకార) స్వరమునందే ఇంతటి అక్షరార్థంబు లిమిడియుండి మహాద్భుత శక్తి గలిగియున్నపుడు ప్రణవ ప్రతిపాదితమయి సామవేదసారమనఁబడు సంగీతమున కెట్టి మహాద్భుతశక్తియుండునో యూహింపుఁడు. ఆ యా నియమాక్షర ధ్వన్యాదులనుబట్టి ఆధ్యాత్మిక శాస్త్రంబులందుండు మంత్రాదుల కెట్టి శక్తి గలదో సంగీతమున కట్టి శక్తి కలదని నిరూపించవచ్చును. ఇఁకఁ బ్రకృతి శాస్త్రమునఁగల భిన్నవస్తు సంయోగశక్తిని గ్రహింతము. ప్రాణవాయువు 1 వంతును నత్రజని 4 వంతులుఁజేరి వాయువగుచున్నది. ప్రాణవాయువునందు దీపముంచిన నెందటికంటె నధిక తేజమునఁ బ్రకాశించుటయు నత్రజనియందు నార్పు స్వభావమును గలదు. విడివిడిగ వేర్వేరైన యొకదానిని పీల్చినఁ బ్రాణహాని యగును. రెండును వంతుల ప్రకారము కలిసిన సాధారణవాయువై ప్రాణాధారమగుచున్నది. కావున వస్తువులు కలిసినప్పుడొక గుణమును వేఱయిన నొక గుణమును కలుగుచున్నవి. ఇది సాత్త్విక మంత్రము వంటిది. సున్నము, పసుపుల కలయిక యుగ్రమంత్రము వంటిది. కావున నొండొంటికి సంబంధమున్నప్పటికి వస్తుగుణము లా యా కూడికలనుబట్టి మారుచున్నవి గదా. అట్టివే మంత్రాదులకును ఆ యా నియమితాక్షరముల కూడికలను బట్టి, శబ్దోచ్చారణబట్టియు నా యా శక్తు లుదయించుచున్నవి. ఇందుఁ బ్రత్యక్షములగువాటికి ప్రకృతిశాస్త్రములనియు స్వాత్మానుభవమునుబట్టి ఆచరించువాని కాధ్యాత్మికశాస్త్రములనియు పేరులు. కొందఱు మొదటి దానిని మాత్రమే విశ్వసింతురు. మరికొందఱు రెండవదానినే నమ్మెదరు. ఏది యెట్లున్నను నుభయంబుల ప్రభావము సంగీతమున గుంభితమై యున్నట్లు చూపింపఁగలము. ఆధ్యాత్మికమునం దష్టాక్షరివలె సంగీతమున సప్తాక్షరి (స—రి—గ—మ—ప—ధ) కలదు. ఈ సప్త స్వరములకు షడ్జమ, ఋషభ, గాంధార, మధ్యమ, పంచమ, ధైవత, నిషాదములని వరుసగ పేరులు. తయ్యస్థాయి స్వరము మున్నగునవి పరిభాషలు. శాస్త్రమునందు చెప్పిన చొప్పున లక్ష్య లక్షణ సమన్వితంబుగ నభ్యసించిన సంగీతము మిగుల ప్రతిభగాంచును. సంగీతమునకు శాస్త్ర మెంత యవసరమో కళయు నంతియే యవసరము. శాస్త్రము శ్రుతి లయ జ్ఞానాదులతో నడుగు తప్పకుండ దాని వంటియే యుండును. శాస్త్రము నియమములకు కళలేనిది రక్తికట్టదు. రక్తి గట్టనిదే శోభించదు.

గుణములును బయలుపడవు. కావున సంగీతమున కపస్వరంబు లనర్థదాయకములని తెలియుచున్నది. శబ్దము, స్వనము, రవము, ధ్వని, మ్రోత, నాదము అను పర్యాయ పదములచే స్వర మొప్పుచున్నది. స్వరము మ్రోత రూపముగ నాప్పుడల యనియు నది కలిగినప్పుడెల్ల నొక్కొక్క యాకార విశేష ముదయించుననియుఁ బ్రకృతి శాస్త్రములవలనఁ దెలియవచ్చుచున్నది. మ్రోతవలన నంతరాళమున నొక్కొక్కరూ పుదయించుటచేత మ్రోతల గుంపైన స్వర సముదయమువల్ల ననేకములగు నాకారములు భిన్న భిన్న రూపములతో నుదయించుచుండును. మఱియును సంగీత స్వరములను బయలు యంత్రములనుండి వ్యాపించు నాద ప్రకారమువలన నసుపు టిసుకవేలమీద రేఖాగణితోక్తములగు వివిధ రూప విశేషములు పొడముచుండుటను ప్రత్యక్షముగ జూడఁగునని ప్రకృతి శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. మన ముచ్చరించు ప్రతి యక్షరమునందును బయలి వాయువు కదలి దానియం దొక యల పుట్టుచున్నది. ఈ యక్షరమునకు వాయ్వాకాశ సూక్ష్మతత్వములం దొక చలనము పుట్టి యొక రూప మేర్పడును. ఇట్లు శబ్ద సమూహముచే ననేకరూపము లుదయించుచున్నవి. వీనికి కాంతియుమాదులు గూడ గలవు. వసంతరాగము నపరదిన మందును, మేఘరంజని మధ్యాహ్న కాలమందును, ప్రాతఃకాలమున భూపాలరాగము పాడవలెనని చెప్పుదురు. ఒకఁడు మేఘరంజిని పాడి మబ్బు గ్రమ్మించి వర్షము కురియించినట్లును, మఱియొక్కఁడు సారంగరాగమును పాడి లేడిని వశము చేసికొన్నట్లును వినఁబడియెను. ఏదేని రాగమును సరిగఁ బాడిన యెడల దాని స్వర సమ్మేళనమువలన నంతరాళమున గలుగు మ్రోతచేత నయ్యై రూపము లుదయించునని సిద్ధాంతము చేయఁబడినట్లు వార్తాపత్రికలవల్లను గ్రంథములవల్లను తెలియుచున్నది. వాట్సు హ్యూగ్సు దొరసాని "వాయిస్ ఆఫ్ ఫిగర్స్" అను గ్రంథమువలన నీ సిద్ధాంతము నిజమని రుజువు చేయుచున్నది. ఈమె ఈడోఫోను యంత్రమువలనఁ దాను పాడిన సంగీత స్వరమువలన నుదయించు వివిధ రూపములను లోకమునకుఁ జూపింప నేర్చినది. కొన్ని కొన్నిజాతుల చూర్ణములను వెదజల్లి సంగీత స్వరముల యాకారముల నా చూర్ణ రేణువులతోఁ గనుపడఁజేయును. నక్షత్రములు, ఫలములు, పుష్పములు సర్పములు మొదలగువాని యాకార విశేషములన్నియు కాంతివంతములై సూక్ష్మాకారములతోఁ గనుపడును. ఇటు లామె సభ్యులకుఁ గనుపరచె నట! దీనింబట్టి చూడ స్వర విశేషము రూప విశేషమును బొడమించుననియు నా యా స్వర సముదయ సమ్మేళనమువలన నా యా రూపము లుదయించుననియు దద్భిన్నత్వమున నా విశేషము లుదయించుననియుఁ దేలుచుండెను. దీనినిబట్టి దృష్టి కగోచరములైన వానికి రూపములను గల్పించి ప్రత్యక్షముగ స్వాధీనము జేసికొను శక్తి మంత్రాదులకువలె సంగీతమునకు గూడ నుండినట్లు తేలుచున్నది. మఱియు భావ రాగ తాళంబులఁ బ్రకాశించెడి నృత్తగీత వాద్యములచే భక్తులు సంకల్పించుకొను రూపమును ప్రత్యక్షముగాఁ జేసికొనవచ్చునని చెప్పఁబడుచున్నది. సంకల్పమున రూపములఁ గ్రహింపవచ్చును. ఇతరుల సంకల్పములను దెలిసికొనవచ్చును. దేహబలమునకన్న బుద్ధి మనోబలము శతాంశ మెక్కువ. మనోబలము ఇతరుల మనస్సును స్వాధీనపఱచుకొనఁగలదు. దీనినే ప్రకృతి శాస్త్రజ్ఞులు విల్‌పోర్సు అని యందురు. ప్రత్యక్షముగ నిప్పుడు ఫ్రాన్సుదేశమున మనస్సంకల్పములను ఫొటోగ్రాఫున నెత్తుచున్నారట! దూరమందుండు స్నేహితుని మనస్సునందు సంకల్పించుకొని కూర్చుండ నెదుటివాని రూపము పలక నానిమనస్సునందు తలంచుకొనువాని రూపమే పడునఁట. ఇట్టి దానినే మున్ను మనవారు కనిపెట్టి మనస్సునందు పుట్టు సంకల్పము సూక్ష్మాకాశములో ప్రతిబింబ మేర్పడునని చెప్పుచుండిరి. ఈ సంకల్పశక్తి ఘన కార్యముల నయినను చేయఁగలదని మనవారి సిద్ధాంతము. సంగీత సాధనమున నట్టి మహాద్భుత శక్తు లందినట్లు భక్తులచరిత్రలవలన తెలియుచున్నవి గదా! మఱియు గాన కళావతంసులగు పర్వత నారద హనుమదాదుల సంగీతంబున శిలలు సైతము నీరయినట్లును పిల్లను రాళ్లను గానొనర్చినట్లును వినియున్నాము. సంగీతమున కట్టి శక్తి కలదా? ఈమధ్య నమెరికాయందొక గాయకుఁడు వంతెనమీఁద కూరుచుండి విలాపార్థము గాన మొనర్చుచుండ నా వంతెన గడగడ వణక నారంభించెనట! అతఁడు పాటఁ జాలించినప్పుడు వంతెన కదలకుండెనట. అతఁ డాశ్చర్యము నొంది తిరిగి యా స్వరమునే యదే కాలమున నాపాటనే ఆరం

94వ పుట చూడుడు.)

స్వాతంత్ర్య రథము

దువ్వూరి రామరెడ్డిగారు

[1920 రౌద్రి సంవత్సరాదిసంచికనుండి]

అంబుదంబుల నమృత పూరంబు లొలుక
నింద్ర చాపపుఁ దోరణ మింపు గులుకఁ
గార మెఱుగులు నెల్లెడఁ గడలుకొనఁగ
వెడలె స్వాతంత్ర్యరథము వీథియందు.

చ. జలధరమాలఁ జీల్చుకొని స్యందనకాంతి నభోంతరాళము
జ్జ్వలితముఁ జేసి యంధతమసంబులఁ బాపి మహాలసైన క
ఖల జనలెత్తఁ జేయుచుఁ బ్రభాత విభాకర టంకపట్టు సొం
పిలుచు నవీన జీవనము వేడ్కగ నింపె సమస్త సృష్టిలోన్.

ఉ. ఆ రథమందు దీప్తిమయమై కనుపట్టె నిజ ప్రభావ దు
ర్వార స్వతంత్రమూర్తి కడుపండువు సేయుచు, "ధర్మదేవతా
కారమొ! శాంతిదేవతయొ! యకల్మష సత్యనికేతనంబొ! యం
సారఫల స్వరూపమొ! ప్రజా హృదయంబొ!" యనఁ జెలంగుచున్.

మ. ఒకచేతన్ రుధిరంపుఁ బాత్రమును వేఱొక్కంటఁ బీయూషపా
త్రికయుం గైకొని సభ్యతా మిషమునన్ దేశంబులం దెల్ల నిం
తకు ధర్మంబులు గాక నెన్నఁబడు నన్యాయ్యంబు రీతులతో
విహరింపంబై చనుఁగాక యంచుఁ గరుణావేశమ్ము దీపింపఁగన్.

తే. వచ్చినెత్తురు నమృతంపు పాత్రఁ బోసి దివ్య దుగ్ధంబుగను మార్చె దేవి మహిమ!
హాలహాలగర్భమందైన నమృతరసము సంభవించు నటం చిలఁ జాటనేమొ?

చ. నిలువదు స్యందనంబు ధరణీపతి పాలన దండభీతిచే
నిలుప దనాథ బాష్పములు నిల్చిన పల్లపునేల మోసగిం
పుల మఱపించు క్రించు దనపుం జతురాత్ముల కాఁగటో డన
ర్గళ జవ మొప్ప నేఁగెడిని కన్నులకుం గనరానిచోటికిన్.


తే. గీ. పూర్వసింహాసనంబులు, ప్రోజ్జ్వలంపు మణిమయ కిరీటములు, భోగమందిరములు,
చక్ర సంఘర్షణంబునఁ జదిసిపోయి యవియవి యనంగరాక రూపఱెడు నేఁడు.

తే. గీ. లేవు దివ్యతురంగముల్; లేవు కరులు
ప్రజలె యాతేరుమోకులఁ బట్టువారు
వాయుజవమునఁ దారకాధ్వమున నేగు
నంతరాయశతంబుల నైన దాఁటి.


తే. గీ. తేరుజాడల నెత్తురు పాఱి పాఱి బంగరుంబంటఁ బండించె, బక్కనేలఁ
జక్రనేములు దాఁకిన స్థలములెల్ల సస్యలక్ష్మికిఁ గల్యాణశాల లయ్యె.

తే. గీ. స్యందనాసీనయగు దేవి "శాంతి శాంతి"
యనుచు మంజులగానమ్ము నలరఁజేసి
నవ్య నక్షత్ర వీణాస్వనంబులందు
మేళవించెను జనులు విస్మితులు గాగ.

తిక్కన సోమయాజి ఘంటము ఒఱ



ఒఱ ముందువైపు



ఒఱ వెనుకవైపు

[ఈ ఛాయాచిత్రా , 1920 రౌద్రి సంవత్సరాది సంచికలో ప్రచురించినవి. సం.]

(90 పుట తరువాయి)

కూచెన్నగారి కాలము క్రీస్తుశకము 1298 ప్రాంతముల నుండ వలయునని శ్రీ స్వామికణ్ణుపిళ్లగారు చెప్పినారు. ఆ కాలములో దూర దర్శక యంత్రాదుల సహాయ మేమియులేక తన పూరియింటఁ గూర్చుండి పలకమీద కోటి వేసికొని ఆచంద్రార్కము ఉపయోగించు జ్యోతిర్మాన పధకముల నిర్దుష్టముగ ఆ బ్రాహ్మణుఁ డెట్లు గుణింపఁగల్గెనో యని ఆశ్చర్యముగ నున్నది.

ఆంధ్రుల ప్రాచీన ప్రాశస్త్యమున కుపకరించి సూర్య సమీపవర్తి యగు బృహస్పతివలె చిరకాల మౌఢ్యమునున్న ఈ మహామహుని తిరుగ బృహస్పతివలె స్వయం ప్రకాశబింబముగఁజేయ నాంధ్ర చారిత్రకశోధకులు పూనుకొనవలయును.

15—వ శతాబ్దమున బాలాదిత్యకులు అను మఱియొక సిద్ధాన్తి యుండెనని బర్జెసుగారి వ్యాసమువలనఁ దెలియుచున్నది. ఈయన రామే శ్వరాక్షరేఖకు పంచాంగమును గుణించె నఁట. ఈయన ఆంధ్రుఁడో, కర్ణాటకుఁడో సందేహముగ నున్నది. ఎవరైనను వీరి చరిత్రమును కనుగొనఁ దగును.

(91 పుట తరువాయి)

భింప మరల వంతెవ కదల నారంభించె నఁట! అప్పు డక్కడనున్న జనులెల్లరు వాశ్చర్య మగ్నులై స్వరమునకును లోహమునకును సంబంధ మేదో కలదని నిశ్చయించి స్వర మహిమను కద్భుతపడసాగిరని వార్తాపత్రికలవలన వినియుంటిమి. ఒక్క దేవకామిని సంగీత శక్తియే యట్లున్నని శాపప్రాతుఁ జేసెను. శంకర శ్రీ కృష్ణాదులు నృత్తగానంబులకు లోనై తాండవ మాడినట్లు పురాణ ప్రసిద్ధము గదా! శంకరుని ఢక్కా వాద్యధ్వనులే సంస్కృతాక్షరములుగ నయ్యెనని చెప్పెదరు గదా! మనవా రొక జ్యోతిష శాస్త్రమును కను గొని దాని నభివృద్ధి పరచునప్పటికి ఎన్నో వేలు సంవత్సరములు పట్టినట్లు తెలియు చున్నది. కాన భారతీయ సోదరులారా! ఇట్టి సంగీత విద్యను భక్తి తాత్పర్యంబులతో భరత వర్షంబున నభివృద్ధిపఱచి తల్లాభంబులు బడయుదురుగాక యని కోరుచున్నాము. జగ దీశ్వరుఁ డట్టి వరప్రసాదము మన కనుగ్రహించునుగాక.

కౌమారభృత్యము

ఆయుర్వేద విశారద చావలి రామమూర్తిగారు

[1920 రౌద్రి సంవత్సరాదిసంచికనుండి]

కుమారుల రక్షణ మనునది యాయుర్వేదాష్టాంగములలో నొక ముఖ్యమగునది. శిశువులకు వలయు దినదినాభివృద్ధియు సంభవించెడు వ్యాధుల చికిత్సయు, నీ భాగమున విపులముగా విమర్శింపఁబడినవి. ఈ భాగము కేవలము మన యాయుర్వేదము నందే కాక ఆంగ్ల యూనాని వైద్యకము లందును విమర్శింపఁబడినవి కాని ప్రకృతము మనదేశమున కాయుర్వేదీయ పద్ధతులంతటి యుపకారకములు లితరములు గావని యెల్ల రెఱింగిన విషయమగుటను ఈ పద్ధతులు మన దేశమున విశేష వ్యాప్తిలో లేనందువలన సామాన్యము చాల నష్టములకుఁ లోనగుచున్నది కావున నీ విషయమును గొంచెము వివరింపఁబూనితిని

శిశువు జనించినతోడనే సైంధవ లవణము గలిపిన తేనె నేయి శరీరమునకు బూసి శరీరము నావరించియుండు మావిని తీసివేయవలయును. అనంతరము ప్రసవము వలనఁ గలిగిన ఆయాసముపోవుటకై బలాతైలము మున్నగు తైలములచే జక్కగ శరీరమును తడుపవలెను. సైంధవ లవణము కలిపిన తేనె నేయిని వ్రేలితో శిశువునోటియందు రాయుటవలన కఫము మున్నగు దోషములు హరించును. దీనితో గర్భోదకమును గలిపి దానిని శిరముపైని [illegible] వేయవలయును. పిదప నాభినాళమును నాలుగంగుళములకు పైనొకదారముగట్టి యక్కడ ఛేదించి యా నాళశకలముతోఁ గూడిన సూత్రమును శిశువు మెడలోఁ గట్టవలయును. ఛేదించిన నాళమును చెంగల్వకోష్టుచే కాచిన తైలముతో లేపనము చేయవలయును

తరువాత పాలుగల చెట్ల ఆకులు మొదలగునవివేసి కాచినవియును, సుగంధ ద్రవ్యములచే కాచినవియును బంగారు, వెండి, మొదలగు లోహములు వేసి కాచినవియునగు నీళ్లతోగాని గోరువెచ్చని నీళ్లతోగాని శిశువులకు ఆకాలములయందుండు దోషములకు దగినట్లు వెంగయాకు మొదలగువానిని వేసి కాచిన జలముతోఁగాని స్నానమును జేయవలయును.

స్తన్యపానక్రమము

శిశువునకు మొదటి దినమున నల్లసుగంధిపూల చూర్ణము తేనె నేయి వీనిని గలిపి మూఁడుసారులు నాకింపవలయును. రెండు మూఁడు దినములందు లక్ష్మణ యను మూలికతోఁ దయారుచేసిన నేతిని త్రాగింపవలయును. మూఁడవ దినముగాని నాల్గవ దినముగాని తల్లికి స్తన్యము ఆవిర్భవించును. అప్పటినుండియుఁ దల్లిపాలు పిల్లల కాహారముగా నుపయోగింపవలయును. మొట్టమొదటిసారి చేపిన పాలను మొదటఁ గొన్ని ధారలను బైట పిండివేయవలయును. అట్లు చేయకున్న బిడ్డకుఁ బ్రమాదము వాటిల్లును. తల్లి పాల నిచ్చుచుండుటయే పిల్లలు క్రమక్రమాభివృద్ధి నొందుటకు ముఖ్యకారణము. ఒకవేళ తల్లిపాలు లేనియెడల [illegible] మిక్కిలి ప్రేమగలదియును, సమానజాతి గలదియును యోగ్యురాలును రోగము లేనియు [illegible] వ్యసనము లేనియు [illegible] జీవద్వత్సయును [illegible] బాలు గలదియునగు స్త్రీని శిశువునకు బాలిచ్చుటకై నియమించవలెను. ఆ శిశువునకు సదా ఆరోగ్యము మంచి బలము గలుగును. శిశువులకు శుద్ధమయిన స్తన్యమునే యుపయోగింపవలయును. శుద్ధస్తన్య లక్షణము వాగ్భటమున నిట్లు వివరింపఁబడినది. పాలను నీటిలో వైచిన తోడనే భేదము లేకుండ నీటిలోఁ గలసిపోయిన యెడల నవి శుద్ధమగు పాలు. వాత దూషితమగు పాలు నీటిలో వేసినతోడనే నీటిపైని తేలుటయు, నురుగు గట్టుటయు మొదలగు గుణము లగపడును. ఆ పాలను సేవించినచో మలమూత్రబంధము గలుగును. పైత్యదూషితమగు స్తన్యము నీటిమీఁద వేసిన తోడనే పచ్చని రంగు గీత లగపడును. దానిని సేవించిన సర్వాంగతాపము గలుగును. కఫదూషితస్తన్యము నీటిమీఁద వేసినతోడనే బరువుగట్టి నీటిలో మునిఁగిపోవును. దాని నుపయోగించిన వహ్నిమాంద్యము గలుగును.

వీనితో రెండేసి దోషము లున్నయెడల ద్వంద్వజములనియు మూఁడు దోషము లున్నయెడల సాన్నిపాతిక దూషితము లనియు నెఱింగి శుద్ధమగు స్తన్యమునే బిడ్డల కుపయోగింపవలెను. ఒకవేళఁ బైని చెప్పిన లక్షణములుగల యుపమాత (పాలతల్లి) లభింపనియెడల మేకపాలిచ్చుట యుత్తమము. అవియు దుర్లభములయినచో నావుపాలను మేకపాలతో సమానగుణము గలవానిగాఁజేసి యుపయోగింపవలయును. వాగ్భటాచార్యుఁడు "ఆవుపాలలో ముయ్యాకుపొన్న, కొలపొన్న [illegible] వేళ్లగాని, ముయ్యాకుపొన్న కొలపొన్నల వేళ్లను మాత్రమేగాని వేసి కాచి కొంచెము చక్కెరఁ గలిపినచో నవి మేకపాలకుండు లాఘవాది సుగుణములు గలవి యగు"నని చెప్పియున్నాఁడు. బిడ్డ కాఱుమాసములు గడచునంతవఱకు బాలిచ్చువారుగాని పోయువారుగాని మిగుల వివేకముతో మెలఁగవలయును. తెలివిలేమిని బిడ్డ యేడ్చినప్పుడెల్లఁ బాల నిచ్చినచో నజీర్ణము కలుగును. ప్రస్తుతము మన దేశమునందలి శిశుమరణమున కిది యొక హేతువనుట నిస్సంశయము. కావున నదివఱకు త్రాగించిన పాలు బాగుగ జీర్ణించినవని తెలిసికొని తిరిగి పాలనిచ్చుచుండవలయును. ఆఱు మాసములకు లోఁబడిన శిశువునకు క్షీరాదుఁడనియును (పాలు మాత్ర మాహారముగాఁ గలవాఁడు) ఆటు తరువాత క్షీరాన్నాదుఁడనియు సంజ్ఞలు గలవు. ఆరు మాసములు గడచిన పిదప శిశువునకు మామూలురీతి పాలను లఘువును బృంహణమును [illegible] దంతములు మొలచిన పిదప శిశువునకు క్రమముగాఁ దల్లిపాలు [illegible] మాన్పించుటలో మిక్కిలి లఘువును పుష్టికరమును [illegible] నుపయోగించుచుండవలయును. శిశువునకు దంతము లంకురించిన పిదప (1) [illegible], అతిమధురము, తేనె, పేలపిండి, [illegible] వీనిని ఒక్కటిగఁ గలిపి ఆవిరిపై [illegible] (2) మారేడు పిందెలు, ఏలకులు, పేలపిండి, చక్కెర వీనిని ఆవిరిపై ఉడికించి [illegible] నుపయోగించిన [illegible] (3) [illegible], చక్కెర, పేలపిండి, మరియును తృప్తికరములు బలకరములు [illegible] మాత్రలు చేసి యిచ్చినచో [illegible] శిశువునకు [illegible] మాసములు గడచిన పిదప స్తన్యమును క్రమక్రమముగా నాపివేయవలెను. కొందరు పాలుగల తల్లులు తమ బిడ్డలకు అయిదారేండ్లు వచ్చువఱకును స్తన్యము నిచ్చుచుండుట [illegible] అది పిల్లలకుఁ బాల బుద్ధిమాంద్యమును గలుగఁజేయును కావున ఈ దురభ్యాసము [illegible] ఆ వయసున్న చిన్నపిల్లలు చాపల్యమున [illegible] పనులు చేయుటయు [illegible] నితరులు భయపెట్టుటయుఁ గలదు. అట్లు భయపడిన శిశువునకు బాలగ్రహాదివ్యాధు లనేకములుగ సంభవించును. [illegible] ఈ విషయమును [illegible] గ్రహించి యెడల గొప్ప అనర్థము వాటిల్లును. ఈ విషయమున వాగ్భటాచార్యులు [illegible] అని తెలిపియున్నాఁడు. [illegible] బాలురకు బ్రాహ్మ్యాదిఘృతము [illegible] చాల లాభము గలుగును. బ్రాహ్మ్యాదిఘృతము — మండూకబ్రాహ్మి, తెల్లఆవాలు, [illegible], [illegible] పాల, చెంగల్వకోష్టు, సైంధవ లవణము, పిప్పళ్లు, వీనిని సమభాగములుగా [illegible] దానికి నాల్గవ భాగము నేతిని కలిపి యథావిధిగ నేయి మిగులునట్లు కాచి [illegible] దీని నుపయోగించినచో బిడ్డలకు వాక్పటుత్వము బుద్ధిపాటవము జ్ఞానశక్తి ఆయుర్వృద్ధి గలుగును. మఱియును పిల్లలకు [illegible] గ్రహబాధ [illegible] నశించును

వచాదిఘృతము—వస, తిప్పతీగ, కచ్చూరములు, కరకకాయలు, తెల్ల [illegible], వాయువిడంగములు, శొంఠి, ఉత్తరేణి వీనిని సమభాగములుగా గ్రహించి కల్కముచేసి ఆవు నేతిలో జేర్చి విధిప్రకారము పాకముచేసి యిచ్చిన శిశువునకు బలము బుద్ధి జ్ఞానశక్తి ఆయుర్వృద్ధి వాక్పటుత్వమునుఁ గలుగును. ఇట్టి సులభములు మహత్తములునగు ఔషధము లెన్నియో యాయుర్వేదమునఁ జెప్పబడియుండినను తెలియకపోవుటచేత బిడ్డలను పాడుచేసికొనుచున్నారు. విజ్ఞులగువారైనను శిశురక్షణమున బద్ధాదరులగుదురుగాక యని ప్రార్థించెదను.

హస్తివర్మ ఉర్లాము శాసనము

[1920 రౌద్రి సంవత్సరాదిసంచిక నుండి]

ఈ వ్యాస రచయిత పేరు ఏ కారణంవల్లనో కనిపించడం లేదు. ఈ శాసనం శ్రీ నాగేశ్వరరావు పంతులుగారిద్వారా రావు బహద్దూర్ హెచ్. కృష్ణశాస్త్రిగారికి అందినట్లు, దాని శ్రీ చిలుకూరి రాజగోపాలరావుగారు "సౌత్ ఇండియన్ రిసెర్చ్" పత్రిక 1919 జులై సంచికలో ప్రచురించినట్లు 'ఎపిగ్రాఫియా ఇండికా' 17 వ సంపుటిలో ఈ శాసనం ప్రచురించిన ప్రొఫెసర్ ఇ. హుల్ట్జ్, పి. హెచ్. డి. తెలిపారు. కనుక ఈ వ్యాసం రావుబహద్దూర్ హెచ్. కృష్ణశాస్త్రిగారు వ్రాసిఉంటారేమో! ప్రొఫెసర్ ఇ. హుల్ట్జ్ తెలిపిన అంశాలలో భాగం ఇక్కడ ఉదాహరిస్తున్నాము. సం.

No 19. Urlam Plates of Hastivarman By Professor E. Hultzsch P. H. D.

"This is a set of three copper plates... .The plates were received by Rao Bahadur H Krishna Sastry from K Nageswara Rao, Editor of the 'Andhra Patrika' who stated that they are the private property of the Rajah of Urlam, Chicacole taluk, Ganjam Dt. Mr T Rajagopala Rao has already published the text of the inscription on them in his Journal 'South Indian Research' for July 1919. ...."

(Epigraphia Indica Vol XVII
P P 330 334.)


క్రిందటి సంవత్సరమున (1919) జూన్‌నెలలో నా మిత్రులైన శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు ఉర్లామురాజాగారివలన తమ కంపబడిన యొక తామ్రశాసనమును పరిశోధనార్థమై నా కొసఁగిరి. ఈశాసనము మూఁడు రాగి రేకులమీఁద వ్రాయఁబడినది ఈ రేకులు ఒక యుంగరమువలన బంధింపఁబడియున్నవి రాజదత్తము లగు తామ్రశాసనములకుండు నుంగరములమీఁద రాజముద్రిక యుండుట యాచారము. కాని ఈ శాసనపు టుంగరముపైనుండు ముద్రిక యెప్పుడో యెట్లో ఛేదింపఁబడినందున, దీనిపై నది యిప్పుడు కానఁబడుటలేదు కాఁబట్టి ముద్రికవలన తెలియఁదగిన విశేష విషయములను తెలిసికొను నవకాశము నాకుఁ గలుగలేదు. ఈశాసనమునందలి రాగి రేకులలో మొదటిదానికి ఒక్కప్రక్కను మాత్రమే అక్షరములు కలవు తక్కిన రెండింటికిని రెండు ప్రక్కలను అక్షరములు కలవు ఇందలి లిపి మిక్కిలి ప్రాచీనమైనది ఆంధ్రాక్షరములతో వ్రాయఁబడిన ఈ శాసనము క్రీ శ నాలుగవ శతాబ్దమునాఁటిదై యుండవచ్చును. ఇందలి లిపి మిక్కిలి ప్రాచీనమైనదనుట కెంతమాత్రమును సందేహములేదు ఈ శాసనము ఇప్పటి కించుమించు పదునాఱు శతాబ్దములకుముందు వ్రాయఁబడినను, అక్షరము లెంతమాత్రమును అఱిగిపోక, స్ఫుటములై నిన్ననో నేఁడో వ్రాయఁబడినట్లున్నవి ఈ శాసనము ఉర్లాము సంస్థానములో ఏ గ్రామమునందు ఎప్పుడు ఏ ప్రదేశమున ఏ సందర్భమునందు దొరికినదో శ్రీ నాగేశ్వరరావుపంతులుగారు విచారించి ప్రచురింపఁగర్తలు. ఇది ఊఁకతో నిండిన మట్టికుండయందు భూస్థాపితమై దొరికినట్లు తెలియవచ్చుచున్నది. అందువలననే ఇందలి యక్షరము లంత స్ఫుటముగా నున్నవి లేనియెడల రేకులు చిలుముపట్టి మట్టిచే తినఁబడి ఎప్పుడో జీర్ణదశకు వచ్చియుండును. ఈశాసనము త్రికళింగమను నాంధ్రరాజ్యము మహోచ్ఛదశయందున్న ప్రాచీన కాలమున నాదేశపు చక్రవర్తులలో నొక్కఁడగు హస్తివర్మ మహారాజుచే వ్రాయింపఁబడినది. ఈతఁడు గాంగవంశజుఁడు.

మన మిప్పుడీ శాసనమునకు కాల నిర్ణయము చేయవలసియున్నది మహారాజైన హస్తివర్మ ప్రవర్ధమాన విజయరాజ్య వత్సరములు 80 అగు కార్తిక కృష్ణాష్టమినాఁడీ దానము చేసినట్లు మాత్రమే మన కీ శాసనము తెలుపుచున్నది. కాని, ఈ హస్తివర్మ తండ్రి తాతలెవ్వరో ఈ ఆఱువది (80) సంఖ్యను శాలివాహన శకమునకుగాని, హూణశకమునకుగాని మార్చుట యెట్లో—మున్నగు విషయములు మనకుఁ దెలియరావు సముద్రగుప్తునితో యుద్ధముచేసి యోడిపోయిన హస్తివర్మ యొక్కఁడు కలఁడుగాని, యాతఁడు వేంగి దేశాధిపుఁడైనట్లు గయాక్షేత్రమునందలి స్తంభముపై వ్రాయఁబడిన శాసనమువలనఁ దెలియవచ్చుచున్నది. కళింగ నగరాధిపుఁడైన మన శాసనములోని హస్తివర్మయు నొక్కరే యనుటకు వలసినంత యాధారము దొరకునంతకును, ఆ హస్తివర్మను మన శాసనములోని హస్తివర్మగా నూహింప వీలులేకున్నది. అందువలన నీ శాసన కాలమును మనము వేరు సాధనములవలన నిర్ణయింపవలసి వచ్చుచున్నది "గంగామలకుల తిలక" అను శాసనములోని సమాసమువలన నీ హస్తివర్మ గంగవంశపు రాజైనను, కళింగదేశపు చరిత్రమింకను స్పష్టముగా వ్రాయఁబడకపోవుటచేతను, పాశ్చాత్య పరిశోధకులు వ్రాసిన కొన్ని విషయములు అన్యోన్య విరుద్ధములై యుండుటచేతను, గంగరాజుల చరిత్రమును నేను శాసన ప్రమాణానుసారముగా నిచ్చోట ముందు నిర్ణయించి, ఆ వెనుకనే హస్తివర్మ కాల నిర్ణయము చేయవలసియున్నది.

శాసనములవలనఁ దెలియఁబడిన సంగతుల ననుసరించి, త్రికళింగరాజులను రెండు శాఖలవారినిగా మనము విభజింపవలసియున్నది అందు రెండవ శాఖవారిలో నొకఁడైన కామార్ణవుఁడను రాజు తత్పూర్వపు కళింగ వంశపు రాజులను జయించినట్లు అనంతవర్మ చోడ గంగదేవుని సింధురాపురపు శాసనమువలనఁ దెలియవచ్చుచున్నది ఈ రెండవ శాఖవారి వంశవృక్షము కొన్ని శాసనముల ననుసరించి ఈ క్రింద వివరింపఁబడినది. ఒక్కొక్కరాజుయొక్కయు రాజ్యపరిపాలన కాలము కూడ దీనివలనఁ దెలియఁదగును. ఈ శాసనము నితర శాసనములతో సరిపోల్చి చూచి, సరియైన కళింగరాజుల పట్టికను ఈ వ్యాసాంతమునందుఁ జేర్చుచున్నాను.

నేను (ప్రక్కపుటలో)తెలిపిన మొదటి వంశావళికి ఆధారము లెవ్వియని ప్రశ్నింపవచ్చును "వియ దుదధి శైల గణితేషు శకవత్సరేషు పుష్యే మాసి" అనఁగా శక సంవత్సరములు 1040 యం దొసఁగఁబడిన, త్రికళింగాధిపుఁడగు అనంతవర్మ చోడ గంగదేవుని సింధూరపురి తామ్రశాసనములో నీవంశావళి తెలుపఁబడినది. ఈ శాసనము ఇప్పుడు చెన్నపురిలోని చిత్రవస్తు ప్రదర్శన శాలయందు చూడవచ్చును ఇది గాక శక సంవత్సరములు "అజగిరినిధి" అనఁగా 979 సంవత్సరపు ఫాల్గుణ శుద్ధ ద్వాదశి ఆదివారమునాఁడు త్రికళింగాధిపుఁడగు వజ్రహస్తదేవునిచే నొసఁగఁబడిన నదగాము తామ్రశాసనమువలను గూడ నీ వంశములోని గుండమరాజు (10 యవరాజు) వంశావళి (పదవేదవరాజు) వజ్రహస్తుని వఱకును దెలుపఁబడినది ఇందలి లెక్కలనుబట్టి ఈ వంశపు రాజులు పండ్రెండుగురు చేరి 432 సంవత్సరములు ఏలినట్లగుచున్నది.

పైని చెప్పినది రెండవ వంశమునకు సంబంధించిన త్రికళింగ రాజుల విషయము. మొదటి వంశమునకు చేరిన కళింగరాజుల చరిత్రమునకు ఇంకను ఆధారము లంతగా దొరుకలేదు పశ్చిమ చాళుక్య చక్రవర్తియగు మంగళేశ రణవిక్రాంతుఁడు వంగాంగ కళింగ వట్టూర మగధ మద్రక కేరళ గాంగ మూషక పాండ్య ద్రమిళ చోళియ ఆళుప వైజయంతి పురాధీశులను జయించినట్లు బాదామి శాసనమువలనను, సత్యాశ్రయపులకేశి కళింగరాజులతో యుద్ధము చేసినట్లు ఐహోలు శాసనమువలనను దెలియుచున్నందున ఈ శాసనముల కాలమునాఁటి కళింగ రాజ్య చరిత్రము విశదమగుచున్నది వారిలోని మొదటిరాజగు కామార్ణవుఁడు బాలాదిత్యుని జయించి కళింగాధిపుఁడైనట్లు అనంతవర్మ శాసనమువలన దెలియఁబడుటచే, ఈ బాలాదిత్యుఁడెవ్వఁడో మనకుఁ దెలియవలసియున్నది (1) శక సంవత్సరములు 620 ప్రాంతమునందు బాలాదిత్యుని కుమారుఁడైన ప్రభాకరాదిత్యుఁడను రాజొకఁ డుండినట్లు కలకత్తా చిత్రవస్తుశాలలోనున్న సారానాథ శాసనమువలనఁ దెలియుచున్నది. ఈ శాసనము శిథిలమై యున్నందున ఈ బాలాదిత్యుఁడే కళింగాధిపుఁడని నిర్ణయించుట సులభముకాదు. (2) మగధరాజ్యము నేలిన గుప్తవంశములో నొక బాలాదిత్యుఁడు కలఁడు. అతనిచరిత్రయు మనకంతగా తెలియదు (3) గుప్తశకము 310 ప్రాంతములో ధ్రువసేన బాలాదిత్యుఁ డొకఁ డుండినట్లు వల్లభి శాసనమువలనఁ దెలియవచ్చుచున్నది ఈ శాసనమువలన భటార్కుఁడను రాజునకు ధరసేనుఁడను కుమారుఁ డుండినట్లును, అతనికి శిలాదిత్యుఁడును, అతనికి కరగ్రాహుఁడును, ఆకరగ్రాహునికి ధరసేన బాలాదిత్యులను నిరువురు కుమారులును గలిగినట్లు తెలియవచ్చుచున్నది.


మహావిష్ణువు
చంద్రుడు
గాంగేయుడు
కోలాహలుడు
గంగవాడిలో కోలాహలపురాధిపుడు
వీరోచనుడు
81 మంది రాజులు — వంశపారంపర్యముగా
వీరసింహుడు
కామార్ణవుడు 1
దానార్ణవుడు
గుణార్ణవుడు II
మారసింహుడు
వజ్రహస్తుడు
ఇతడు బాలాదిత్యుని జయించి కళింగరాజై 36 ఏండ్లు రాజ్యపాలనము చేసెను [1]
40 సంవత్సరములు [2]
కామార్ణవుడు II
నగరము రాజధానిగా 50 సం. రాజ్యమేలెను [3]
రణార్ణవుడు 5 సం. [4]
వజ్రహస్తుడు II 15సం. [5]
కామార్ణవుడు III 19 సం [6]
గుణార్ణవుడు II 27 సం. [7]
గుండమరాజు 3 సం.—[10]
పేరు తెలియదు
జితాంకుశుడు 15 సం.—[8]
కామార్ణవుడు IV 35 సం.—[11]
వినయాదిత్యుడు 3 సం.—[12]
కళింగాంకుశుడు 12 సం. [9]
వజ్రహస్త అనియాంకభీముడు 35 సం.— [13]
రెండవభార్య
కామార్ణవుడు సం. ½ [14]
గుండమరాజు 3 సం. [15]
మధుకామార్ణవుడు 19 సం. [16]
వజ్రహస్తుడు 33 సం. [17]
రాజరాజు 8 సం.[18]
అనంతవర్మ చోడ గంగదేవుడు

మనకిట్టి గానవచ్చిన ఈ బాలాదిత్యుఁ డెవ్వఁడో తెలిసికొనుటకు ఆధారములు లేవు. కాని ఈతని పూర్వమునందు త్రికలింగము నేలిన రాజుల శాసనము లనేకములు మనకుఁ గానవచ్చుచున్నవి. అందు సత్యవర్మ యను రాజు కళింగనగరమునుండి సూర్యునిగా పను యమున "గాంగేయ వంశ సంవత్సర శత్ర త్రయైక పంచాశతి" నొసగిన శాసనమువలన బాలాదిత్యునికి బూర్వమందు గాంగకశకము 351 సంవత్సరములు 351 లో సత్యవర్మ యుండెననియును తెలియుచున్నది. సత్యవర్మకును బాలాదిత్యునికిని నడుమ ఎందఱు రాజు లుండిరో తెలియుటకు వీలులేదు. ఈ ఇరువురికిని నడుమ దమారమ ఏఁబదేండ్ల వ్యవధి యుండినను నుండవచ్చును.

హోమర్స్వాంగు అను చీనాదేశపు యాత్రికుని కాలమునందు కళింగరాజ్యమునకు రాజమహేంద్రవరము ముఖ్యపట్టణమని వ్రాయుచున్నాడు. వేంగి రాజ్యమును జయించిన రెండవ సత్యాశ్రయ పులకేశి కళింగ రాజులతో యుద్ధము చేసినట్టు ఐహోలు శాసనమువలనఁ దెలియఁబడినదని ఇదివఱకే నేను చెప్పియున్నాను. పులకేశియొక్క ఈ శాసనము శక సంవత్సరముల 556 నాఁటిది మఱిగరేఁడు కళింగరాజును జయించిన విషయము గూడ ఇదివఱకే చెప్పఁబడినది. ఈ బాలాదిత్యుఁడు పశ్చిమ చాళుక్య చక్రవర్తులకు సంబంధించిన మనుష్యుఁడు కావచ్చును. ఏది యెట్లున్నను శక వర్షములు 351లో సత్యవర్మ శాసనము తరువాత మనకు మొదటివంశపు గాంగుల శాసనములు కానవచ్చుటయే లేదు. ఈ కాలమునందు దేశము చాళుక్యులకు స్వాధీనమై యుండినను ఉండవచ్చును. సత్యవర్మ తరువాత మనకుఁ దెలిసిన రాజు బాలాదిత్యుఁడే. వీరి నడుమ ఒక నూఱు లేక ఏఁబది సంవత్సరముల వ్యవధి యుండవచ్చును. సత్యవర్మ తరువాతివాఁడే బాలాదిత్యుఁడని తలంచుటకు ఆధారము లెవ్వియు లేవు. పేరునుబట్టి ఈ బాలాదిత్యుఁడు చాళుక్య వంశపు రాజుగా కానవచ్చుచున్నాఁడు. ఇదిగాక సత్యవర్మయొక్క యీ శాసనము గాంగేయ సంవత్సరములు 351 లో కానవచ్చుచునే ఆ సంవత్సరమునందే సత్యవర్మ చనిపోయెనని గాని, బాలాదిత్యుఁడు 591 లో రాజ్యభ్రష్టుడైనందున అతఁడు ఆ పిదపనే రాజ్యము నకుఁ గూడ వచ్చెనని చెప్పుట యెంతమాత్రము పాడి. ఎట్లు చూచినను సత్యవర్మకును బాలాదిత్యునికిని నడుమ లేదా గాంగవర్షములు 351 కిని శాలివాహనశకవర్షములు 591 కిని సుమారు—అర్థశతాబ్ది సంవత్సరముల వ్యవధానమైన నుండ వచ్చును లేనియెడల వ్రాయఁబడియున్న శాసనములోని లిపికిని ప్రాచీనమునైన యక్షరముల తత్త్వమును పరిశీలించి సమాధానము రాదు. గాంగేయ శక సంవత్సరములు 284 లో అనంతవర్మ యను మహారాజుండినట్లు 'ఇండియన్ ఆంటి క్వేరి' పత్రిక 18 వ సంపుటములోని 164 పుటవలనఁ దెలియుచున్నది. గాంగేయ శక వర్షములు 183 లో గుణార్ణవుని కుమారుఁ డగు దేవేంద్రవర్మచే నొక శాసనము వ్రాయఁ బడినట్లు 'ఎపిగ్రాఫియా ఇండికా' యను పత్రికయొక్క మూఁడవ సంపుటము 131 వ పుటలో వ్రాయఁబడియున్నది. ఇంద్రవర్మ యను రాజు రెండు శాసనము లొసఁగినట్లు "ఇండియన్ ఆంటిక్వేరి పత్రిక" 13 వ సంపుటములోని 120, 134 పుటలవలనఁ దెలియుచున్నది. ఇందు మొదటి శాసనము గాంగేయశకము 146 వ సంవత్సరమునను రెండవది 128 వ సంవత్సరమునను వ్రాయఁబడినవి. గాంగేయశకము 91 వ సంవత్సరములో గంగమహారాజగు ఇంద్రవర్మరాజసింహుని శాసనమొక్కటి కానవచ్చుచున్నది. అచ్యుతాపురపు తామ్రశాసనమువలన కళింగ రాజ్యాధిపుఁడగు నింద్రవర్మ యను రాజేంద్రుఁడు గాంగశక వర్షములు 87 లో వరాహవర్తనియందలి సిద్ధార్థ గ్రామమును గౌతమ సుగోత్రుఁడగు దుర్గశర్మకు ఒసఁగినట్లు తెలియుచున్నది. ప్రస్తుతమున మనము విమర్శించుచున్న శాసనము గాంగశక వర్షములు 80 వ సంవత్సరమునకుఁ జెందియున్నది. గాంగశకము 87 వ సంవత్సరమునాఁటి ఇంద్రవర్మయొక్క శాసనమును గాంగశకవర్షములు 80 నాఁటి మన ప్రస్తుత శాసనమును వ్రాసిన వారొక్కరేయని "ఇదం వినయ చంద్రేణ భాను చంద్రస్య సూనునా శాసనం రాజసింహస్య లిఖితం స్వముఖాజ్ఞయా" యను శ్లోకము వలనఁ దెలియుచున్నది. హస్తివర్మ తరువాతివాఁడే ఈ ఇంద్రవర్మ యని తెలుపుటకు 87వ సంవత్సరపు శాసనముకంటె ప్రబలాధారము లెవ్వియు మనకు లేవు. ఆ శాసనము నీ దిగువ నుదాహరించుచున్నాము.

1. ఓం స్వస్తి సర్వర్తు రమణీయా ద్విజయ కలిఙ్గనగరా త్సకలభువన
   నిర్మాణైక,
2. సూత్రధారస్య భగవతో గోకర్ణస్వామిన శ్చరణ కమలయుగల ప్రణామా,
3. ద్విగత కలికలఙ్కో వినయనయ సంపదా మాధార స్స్వసిధారా పరి,
4. స్పందాధిగత సకల కలిఙ్గాధిరాజ శ్చతు రుదధి తరంగ మేఖలావనీత,
5. ల ప్రథిత తామలయశాః అనేక సమర సంక్షోభ జనిత జయశబ్ద,
6. గాఙ్గామలకుల ప్రతిష్ఠః ప్రతాపాతిశయానామిత సమస్త సామన్త,

Second plate First side

7. చూడామణి ప్రభామఞ్జరీపుఞ్జ రంజిత చరణో మాతా పిత్రు పాదానుధ్యాతః,
8. పరమ మహేశ్వరః శ్రీ మహారాజేన్ద్ర వర్మా వరాహ వర్తన్యాం సిద్ధా
   ర్థక గ్రామే,
9. సర్వా సమవేతా న్కుటుమ్బిన స్సమాజ్ఞాపయతి విదిత మస్తు వో యథా
   స్మిన్గ్రామే
10. మే రాజతటాక సీమే హంస్య భూ క్షేత్రీకృత్య సర్వకరైః పరిహృ,
11. తేనా చన్ద్రార్క ప్రతిష్ఠ ఙ్కృత్వా మాతాపిత్రోః ఆత్మనశ్చ పుణ్యాభి
    వృద్ధయే గౌత,
12. మసగోత్రాయ చ్ఛన్దోగ బ్రహ్మచారిణే దుర్గశర్మణే మాతృభట్టారికా

Second plate Second side

13. పాదానుధ్యాటక ప్రతిష్ఠాపిత పాదగయనే ఉదక పూర్వకమస్మాభి స్సంప్ర
    దత్తం,
14. తదధిద్యాస భూమి సమ పాంయంతా (స్తు) శేసని త్సరివాధా కాయ్యా
    సీమా లిఙ్గాని,
15 పూర్వేణ రాజతటాక పాసస్సైవ దక్షిణేన స్పృసేన పరిపాల్య వర్మిక త్రయా.
16 ఉత్తరేణా కపాలసన్ధ పరిపాలన స్తతః నేష్మ కోన్యః పాలన
17 స్త్రోధ మర తతరుద్వయా తతః కారవృక్ష శ్చేతి తటాకో దేశ బద్ధ మోక్ష
   నకేసరి
18. ద్విపాతః కాయ్యేతి భవిష్య ద్రాజభి శ్చాయ న్దాన ధర్మో మపి
    ల్య స్తధాచ వ్యాసగీతా.

Third plate

19. బహుభిర్వసుధా దత్తా బహుభి శ్చానుపాలితా యస్య యస్య యదాభూమి
    స్తస్య,
20 తస్య తదాఫలం॥ షష్ఠిం వర్ష సహస్రాణి మోదతే దివి భూమిదః ఆక్షేప్తాచాను,
21. మన్తా చ తాన్యేవ నరకే వసేత్॥ స్వదత్తాం పరదత్తాం వా యత్నా ద్రక్ష యుధిష్ఠిర,
22. మహీంమహిమతాం శ్రేష్ఠ దానాచ్ఛ్రేయోనుపాలనమితి ప్రవర్ధమానవిజయ,
23 రాజ్య సంవత్సరా. సప్తాశీతి (87) చైత్రా మావాస్యాం ఇదం వినయ చన్ద్రేణ
24 భాను చన్ద్రస్య సూనునా శాసనం రాజసింహస్య లిఖితం స్వముఖాజ్ఞయా॥

ఈ శాసనమును కాలనిర్ణయము చేయునప్పుడు బాలాదిత్యుఁడు ఎప్పుడు రాజ్యభ్రష్టుఁడయ్యెనో తెలియవలసియుండును. శక సంవత్సరము 591 లో ఇతఁడు కామార్ణవునిచే జయింపఁబడినను ఈ శాసనము అంతకు పూర్వపుకాలము నాఁటిదే యగుట నిశ్చయము. సత్యవర్మ యొసఁగిన శాసన మొకటి గాంగశకము 351—కి చెందియున్నందున బాలాదిత్యునకు పూర్వము 351 సంవత్సరములు గాంగులు రాజ్యమేలినమాట సిద్ధము. మన హస్తివర్మ శాసనము గాంగవర్షములకు 80 నాఁటిది యగుటచే ఇతఁడు సత్యవర్మకు 351—80=271 సంవత్సరములకు మునుపటివాఁడు. సత్యవర్మ శకవర్షము 591 లోనె రాజ్యమునకు వచ్చుటయు ఆ యేటనే బాలాదిత్యునిచే ఓడింపఁబడుటయు అదే సంవత్సరమునందే బాలాదిత్యుఁడు గూడ కళింగ రాజ్యమునుండి తొలగింపఁబడుటయు సంభవముగునేని గాంగవర్షములు 351 ని శకవర్షములు 591 గ సరిగణింపవచ్చును. అట్లైన సత్యవర్మకు 271 సంవత్సరములకు ముందున్న హస్తివర్మ 591—271 = 320 శకవర్షము నాఁటివాఁడగును. కాని పై మూఁడును ఏకకాలమందునే జరుగుట అసంభవమగుటచేతను పేరునుబట్టి బాలాదిత్యుఁడు వర్మరాజులలోనివాఁడు గాక చాళుక్యవంశజుఁడుగ కానవచ్చుటచేతను చాళుక్య చక్రవర్తులు శకవర్షములు 523, 556 సంవత్సరములలో సైన్యము కళింగముతో పోరాడుచుండుటచేతను ఒకప్పుడు కళింగరాజ్యమునకు ప్రధాన పట్టణము రాజమహేంద్రవరమై యుండినట్లు హోమర్స్వాంగు చెప్పుచుండుటచేతను ఈ శాసనమునందలి లిపి యత్యంత ప్రాచీనమగుటచేతను ఇదివఱకు మనకు దెలియఁబడిన ప్రాచీన పూర్వ చాళుక్య శాసనములలోని లిపికంటెను గూడ నందలి లిపి ఎక్కువ ప్రాచీనముగఁ గానవచ్చుటచేతను బాలాదిత్యుఁడు కామార్ణవునిచే జయింపఁబడిన 591 వ సంవత్సరమునకును సత్యవర్మయొక్క గాంగశకవర్షములకు 351 కిని నడుమ 50 సంవత్సరముల వ్యవధి యుండునట్లు తలంచుట అసంభవము కాదు. అప్పుడు హస్తివర్మ శాసనము 36—20=250 శక హూణ శకవత్సరములు 270+78=348 అగును. అదియే సముద్రగుప్తునిచే వేంగిరాజు ఓడింపఁబడినట్లు తెలుపుచున్న గదూ క్షేత్రము లోని ప్రసిద్ధ శాసనముయొక్క కాలము. ఎట్లు చూచినను ఈ హస్తివర్మయే సముద్రగుప్తునిచేత ఓడింపఁబడిన హస్తివర్మగ కానవచ్చుచున్నాఁడు. అట్లు కాకపోయినను ఈతఁడు శక వత్సరములు 270 లేక హూణవత్సరములు 348 కాలమువాఁడనుటకు సందేహమే లేదు. అప్పుడు సత్యవర్మ రాజ్యమునకు వచ్చుటయు రాజ్యము పోగొట్టుకొనుటయు బాలాదిత్యుఁడు రాజ్యమునకు వచ్చుటయు బాలాదిత్యుఁడు రాజ్యభ్రష్టుడగుటయు రెండవ వంశపు గాంగులు కళింగాధిపు లగుటయును వీనికన్నిటికిని 50 సంవత్సరములు వ్యవధి యుండును. కాబట్టి ఈహస్తివర్మయే సముద్రగుప్తునికాలమునాఁటి హస్తివర్మగ మనము ఊహించుకొనవలయును.

పాశ్చాత్య పరిశోధకులు గాంగశకవర్షములను హూణశకవర్షములనిగా మార్చు పద్ధతిని ఇంకను కనిపెట్టలేదు. ఈ శాసనమువలన మనము ఇంచుమించుగ దీనిని తెలిసికొనవచ్చును.

సముద్రగుప్తుఁడు క్రీస్తుశకము 326 మొదలుకొని 375 వరకు పరిపాలించినట్లు చరిత్రమువలన తెలియుచున్నది. ఈతఁడు 320 క్రీ. శ. సంవత్సరములో సింహళద్వీపరాజగు మేఘవర్మచేత బహు సత్కారముల నందినవాఁడు. ఈతఁడు 11 రాజ్యములను జయించినందునను, అందు వేంగిరాజ్యము గూడ నుండినందునను, ఇతర రాజ్యముల జయించిన వెనుకనే ఈతఁడు దక్షిణ రాజ్యములకు వచ్చినందునను వేంగిరాజ్యము నితఁడు జయించిన నాఁటికాలము ఇంచుమించుగ క్రీస్తుశక వర్షములు 350 అయియుండును. అదియె హస్తివర్మకాల మగుటచేతను ఈహస్తివర్మ తరువాత నే ౦ సంవత్సరములనాఁటికి

మీ పంటలను అత్యధికం చేయుటకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన

జెటూర్ 35 H.P. (హిందూస్థాన్) డీశల్ ట్రాక్టర్లనే కొనండి


ఈ ట్రాక్టర్లు [illegible]

దున్ను చేయుటకు అమర్చబడినవి.

రెడీ స్టాకు నుండి డెలివరీ లభించును.

ధర: రు. *12,500/-*


[పన్నులు, డెలివరీ చార్జీలు అదనం]



హిందూస్థాన్ జెటూర్ 50 H.P. డీశల్ ట్రాక్టర్లు

రెడీగా సప్లయి చేయగలము. అధిక బరువు లాగుటలో ప్రసిద్ధి గాంచినది.

ధర: రు. *17,650/-* (పన్నులు, డెలివరీ చార్జీలు అదనం)



"ఆల్విన్స్" రెఫ్రిజిరేటర్స్

ఆల్విన్ ప్రెస్టికోల్డు *6.25* Cft మరియు

ఆల్విన్ *4.4* Cft రిఫ్రిజిరేటర్లు

ఆల్విన్ రెఫ్రిజిరేటర్	*9* Cft	రు. 1,850
ఆల్విన్ ప్రెస్టికోల్డు	*6.25* Cft	రు. 1,500
ఆల్విన్ రెఫ్రిజిరేటర్	*4.4* Cft	రు. 1,090

(పన్నులు అదనం)

'రాయల్ ఎన్‌ఫీల్డు'

మోటారు సైకిల్సు మరియు స్కూటర్స్

రాయల్ ఎన్‌ఫీల్డు మోటారు సైకిల్సు 3.5 H.P. & 1.75 H.P.,

రాయల్ ఎన్‌ఫీల్డు ఫెంటాబ్‌లస్ 1.75 H.P. స్కూటర్లకు

వెంటనే బుక్ చేసుకొనండి.



అన్ని రకముల స్పేరు పార్టులు మావద్ద దొరకును. సర్వీసు మా ప్రత్యేకత.

: డిస్ట్రిబ్యూటర్స్ :

పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్

(H.O.) *రాజగోపాలాచారి వీధి* : : విజయవాడ - 2

Grams: 'TRACTORS' P. B. No.: 349 Phone No.: 498

బ్రాంచీలు: గుంటూరు, నెల్లూరు, కాకినాడ.

NVKR

ఇంద్రవర్మ కళింగరాజై యుండుటచేతను గాంగశకవర్షములు 80 ని క్రీ. శ. వర్షములు 350గ మనము కొంతవఱకు పరిగణించుకొనవచ్చును కాబట్టి 350—80=క్రీస్తుశకము 270లో లేక గాంగశకము ఆరంభమైనట్లు ఊహింపవచ్చును. దీనివలన గాంగశక వర్షములకు 270 కలిపిన ఎడల క్రీస్తుశక వర్షములువచ్చునని తెలియుచున్నది కాని ఇంచుమించుగ కొంతవఱకు మాత్రమే దీనివలన సంవత్సర పరిమితి తేలగలదు ఈ హస్తివర్మయు ఈతని వంశపువారును శైవులు "పరమ మాహేశ్వర" అను పదము ఈ వంశపు రాజులకు సామాన్యమై యున్నది వీరు అఖండ శివ పూజాధురంధరులై శైవమతము ప్రతిష్ఠించినటుల దీనివలన నిశ్చయింపవచ్చును.

ఉర్లాము శాసన ప్రతిబింబము

మొదటి రేకు రెండవ ప్రక్కన

శ్రీ స్వస్తి సర్వర్తు సుఖరమణీయా ద్విజయ కలిఙ్గ నగరాత్సకల భువన నిర్మాణైక
సూత్రధారస్య భగవతో గోకర్ణస్వామిన శ్చరణ కమలయుగల ప్రణామా దపగత
కలికలఙ్కో వినయ నయ సమ్పదా మాధారః స్వాసిధారా పరిస్పన్దా దిగ
త సకల కలిఙ్గాధిరాజ్య శ్చతు రుదధి తరఙ్గ మేఖలా వనితల ప్రథి
తతానఃలయశాః అనేక సమర సంక్షోభ జనిత జయశబ్దో గాఙ్గ
మలకుల ప్రతిష్ఠః ప్రతాపాతిశయానామిత సమస్త సామన్త చూడా

రెండవరేకు— మొదటి వైపున

మణి ప్రభా మఞ్జరీ పుఞ్జ రఞ్జిత చరణో మాతాపితృ పాదాను ధ్యాతః పరమ
మాహేశ్వరః శ్రీ మహారాజో హస్తివర్మా క్రోష్టుకవర్తన్యాం హెహాన్నావకగ్రామే
వ్వా సమవేతా న్కుటుమ్బిన స్సమాజ్ఞాపయతి విదిత మస్తు వో యథాస్మాభి
అస్మి న్గ్రామే గ్రహారిక సకాశా త్క్రీత్వా ద్వ్యర్ధా హలస్య భూ శ్చేదీకృ త్వాచన్ద్రార్కా
ప్రతిష మగ్రహార ఙ్కృత్వా సర్వకరైః పరిహృత్య మాతాపిత్రో రాత్మనశ్చ పుణ్యాభివృద్ధయే
ఉరాపల్లి నివాసినే వత్సగోత్రాయ వాజసనేయ బ్రహ్మచారిణే జయ

రెండవరేకు — రెండవ ప్రక్క

శర్మణే కార్తిక కృష్ణష ష్ఠ్యా ముదక పూర్వ [o] సంప్రత్త ద్విదిత్వా స్వభూమి మనుపా
యతాం న కేనచి త్పరివాధా కార్యేతి। సీమాలిఙ్గాని చాత్ర పూర్వేణ వల్మీక స్తతః
క్షేత్రపాలీ తతో ఘోషణ వాప్యాః పశ్చిమ పాలీ తతః పునరపి క్షేత్రపాలీ తతో వల్మీకః
తతః కృత్రిమా పాషాణపఙ్క్తిః ఉత్తరేణాపి క్షేత్రపాలీ తతో వల్మీకః పున ర్వల్మీకః
[త] తో పూర్వ వల్మీక మనుప్రాప్తేతి। భవిష్యద్రాజభి శ్చాయ న్దానధర్మో నుపాలనీయః




శివుని ప్రళయ తాండవము

చిత్రకారుడు శ్రీ [illegible] 1928 [illegible]





కోపల్లి హనుమంతరావుపంతులుగారు.—వీరు ఆంధ్ర దేశమునందలి జాతీయ విద్యావిధానమునకెల్ల పట్టుకొమ్మ యును నిఖిల భారత వర్షమున కాదర్శప్రాయమునగు ఆంధ్రజాతీయ కళాశాలకు జన్మదాతలు. ... ఆంధ్ర భాషా సముద్రము దరి నీది ... జీవిత సర్వస్వము నంతను ధారవోసినవారు. మహా త్యాగశీలురు, శిరోమణులు ఆంధ్రులు, ఆంధ్రదేశము ఆంధ్రభాష జీవించియున్నంతకాలము వీరి కీర్తి ... రాదు. పంతులుగారిని బోలిన స్వార్థ త్యాగులు, వ్రతులు, నిశ్చలచిత్తులు, మేరు గంభీరులు, ... దేశ మొక ఎదిమంది ... ఆంధ్రదేశ మొక్కటియేగాక సమస్త భారత ఖండము ... జాతీయ విజ్ఞాన సంపూర్ణమై మహోత్తమ ... హనుమంతరావుగారు ... సర్వాణము ... అధ్యాత్మికమును ... ఆంధ్రుల హృదయ సీమలయందు నిత్యశాశ్వతమూర్తియై వెలుగుచుండుట నిక్కము. ఇట్టి వీరు ౧౯ సంవత్సరము ...



ద్విభాష్యం? ... దొరగారు, నరసాపురము

[ఈ ఛాయాచిత్రం 1920 రౌద్రి సంవత్సరాది సంచికలో ప్రచురితమైనది.]

కోపల్లి హనుమంతరావుగారు

[ఈ ఛాయాచిత్రం 1922 దుందుభి సంవత్సరాది సంచికలో ప్రచురితం.]



నిమ్మరాజు వేంకటాద్రికవి

కొణిదెన బాలకృష్ణయ్యగారు

[1921 దుర్మతి సంవత్సరాదిసంచికనుండి]

వేంకటాద్రికవికి గుంటూరు మండలమునందలి నర్సారావుపేట తాలూకాలోని యనమదల గ్రామము నివాస స్థలము. ఈయన వేంకట కృష్ణమంత్రికిని తిరుమలాంబకును పౌత్రుడు ఇతనితండ్రి వేంకట రమణప్ప. తల్లి పుల్లమాంబ. విద్యాగురువు ఇనగంటి వేంకటజోగి. శ్రీవత్స గోత్రము ఆరువేలనియోగి. ఈతని ఇష్టదైవము వేణుగోపాలమూర్తి. ఈ గోపాలుని యనుజ్ఞ వలనఁ దాను "కైవల్య కంద రామాయణమును" రచించినట్లు లిక్కవి తన గ్రంధమునఁ జెప్పియున్నాడు. ఈ రామాయణము భారతమంత గొప్ప గ్రంధమై యున్నది.

వేంకటాద్రికవియొక్క స్వీయసంతతివారు నశించిరి. కాని యాతని జ్ఞాతులు యనమదల గ్రామమునఁ బెక్కు రున్నారు. వారు చెప్పుచున్న వంశక్రమము ననుసరించి చూడ నిక్కవి పదునెనిమిదవ శతాబ్ది మధ్యమున, ననఁగా క్రీ. శ. 1740-1760 ప్రాంతమున జీవించియుండినట్లును, కొంచె మించుమించుగ నాకాలముననే "కైవల్య కంద రామాయణము" రచింపఁబడినట్లును తోఁచుచున్నది. కవి తన గ్రంథమునఁ దన సమకాలికులగు కవులనుగాని తక్కుంగల సనాతనాధునాతన కవీశ్వరులఁ గాని పేర్కొనక, గీర్వాణ రామాయణ కృతికర్తయగు వాల్మీకిని ప్రార్థించి, యవ్వల నాంధ్రమున రామాయణముల రచియించిన భాస్కరాదులను మాత్ర మీ క్రింది పద్యములలో నుదాహరించియున్నాడు.

కం. ఘన మాదికావ్య మీవలఁ
దెనుఁగున భాస్కరుఁడు జెప్పెఁ దేటగ జగతిన్
అనువొంద రంగనాథుం
డను వాది కవీంద్రు లెల్ల నధికత రామా.

కం. వరివరి విధముల రఘుపతి
చరితంబులు జెప్పి రట్టి చతురులలోనన్
పరమ దయాకర! యుష్మ
ద్వరకవి నే వేంకటాద్రి వసరుగ రామా.

ఈతఁడు శ్రీ రామభక్తి ధురంధరుఁడై "కైవల్య కంద రామాయణ" మను నొక గ్రంథమును మాత్రమే రచించినటుల నాతని బంధుగులు చెప్పుచున్నారు వారియొద్ద నా రామాయణపు ప్రతి వ్రాతిక యొక్కటి తాటియాకులపై వ్రాయఁబడియున్నది మాత్రక యేమయ్యెనో ఇప్పటివారు చెప్పఁజాలకున్నారు. ఈ తాళీదళ సంపుటములను నిమ్మరాజు వేంకటదాసు (పెద్ద వెంకయ్య) గారు మిగుల శ్రద్ధగాఁ గాపాడుచుఁ బఠించుచున్నారు. కొలఁదికాలము క్రిందట నీ రామాయణ పద్యములను వీధిబడులలోని విద్యార్థులకు, అచటి గ్రామములోని యుపాధ్యాయులు బోధించుచుండినట్లు గొందరు వృద్ధు లిప్పుడును జెప్పుచున్నారు. ప్రకృతము మన కలవడిన తాళీదళ సంపుటము గ్రంథకర్త మనుమఁడును కీర్తిశేషుఁడునునగు నిమ్మరాజు అప్పయ్య స్వహస్తమున లిఖించినటులు దదంతమున వ్రాయఁబడియున్నది.

ఈ రామాయణమున నాలుకాండములును, ఎనిమిది యాశ్వాసములు గల యుత్తర కాండమును నున్నవి. అన్నియుఁ గందపద్యములు.

ఉత్తరకాండముతోఁ గలిపి ఇందలి పద్యసంఖ్య 11052. ప్రతిపద్యమునకును చివర "రామా" యను మకుటము జేర్పఁబడినది. కవియన్నియుఁ గంద పద్యములుగ వ్రాసిన తన సామర్థ్యమును గ్రంథాంతమున నిట్లు వ్రాసికొనియున్నాఁడు.

కం. కందమునకు ఘనుఁడందురు
కుందవరము చౌడకవిని, గురిగా నున్నన్
అందముగ వేంకటాద్రియు
కందములకు ఘనుఁడె యంద్రుడు కపు లిల రామా.

ఈ పద్యము చౌడప్ప పద్యమున కనుకరణమేగాని యన్యము గాదు. చౌడప్ప కందములకుఁ గల సరళత వేంకటాద్రికవి కందములలో నొక్కదానియందును గన్పట్టదు. గ్రంథమంతయు రంగనాథరామాయణము ననుసరించి వ్రాయఁబడినట్లు లందందుఁగల కథల పట్టులు చెప్పకయే చెప్పుచున్నవి. ఇందు చ్యుత సంసార ఛందో వ్యాకరణాదికములగు దోషములు లెక్కలేనన్ని యున్నవి. కొన్ని ప్రక్షిప్తములును లేకపోలేదు. గాని యన్నియు నట్టివే యన నవకాశములేని ప్రమాదములు పెక్కులు గన్పట్టుచున్నవి.

వేంకటాద్రికవికి సంస్కృత భాషా పరిచయ మంతగ లేనట్లు లాతని రామాయణమువలన మనము దెలిసికొనవచ్చును. ఇప్పటి గ్రామ్య భాషా పోషకులగు నూతన సంస్కర్తల ప్రయోగములకుఁ దగు నిదర్శనము లిందనేకములుగ నున్నవి. కవిత్వ మంత సరసమైనదిగ నుండలేదు. కాని తనకుఁ గలిగిన భాషా పరిచయము నూరక వ్యర్థము చేసికొనక భాషాభిమానముననో, భక్తిపారవశ్యముననో, యింత పెద్ద గ్రంథమును రచించిన వేంకటాద్రికవియొక్క సమర్థతయును నోపికయును దలంచినపుడుమాత్రము మనకు అమ్మహాత్ముని కవితను గౌరవింపకఁ దప్పదు. మఱియు "రామకథ" గావున రంధ్రాన్వేషణమునకుఁ బనిలేదు. రామభక్తుఁడగు నీక్కవి తన గ్రంథమునఁ నీ క్రిందివిధముగ గద్యమును వ్రాసియున్నాఁడు. "గద్యము: ఇది మఱియు వాల్మీకి మహర్షివలన సంస్కృత విరచితంబైన శ్రీ మద్రామాయణ మహాకావ్యం బాంధ్రభాషగా శ్రీ తిరుమల వేంకటాచలపతి కరుణాకటాక్ష వర లబ్ధకవి నిమ్మరాజ వంశపయఃపారావార రాకాసుధాకర వేంకటరమణప్ప నందన వేంకటాద్రి నామధేయ ప్రణీతంబైన కైవల్య కంద రామాయణంబునకు కృతికర్తయైన వైకుంఠపతి శ్రీమన్నారాయణమూర్తి కర్ణణంబుగా నొసర్చిన యుద్ధకాండము సంపూర్ణము."

ఇక నీ కంద రామాయణమునందలి పద్యముల గొన్ని శైలికై ఈ క్రిందఁ బొందుపఱచెదను.

బాలకాండము.

కం. "అందము గలిగిన మేడల
చందము దినమణి శతంబు చాడ్పున వెలయన్
అందరి చిత్తం బెంచగ
కందర్పునియన్న కలవి గాదుగ రామా."

అయోధ్యాకాండము.

కం. తన నగరుఁ జేరవచ్చుట
విని, సీతాదేవి తాను వెలఁదులతోడన్
వినయత నెదురుగ వచ్చియుఁ
దనపతి పటుఁ బారజూచి తలకుచు రామా.

అరణ్యకాండము.

కం. నిను, నా తమ్ముని, నిద్దఱ
పనివడి నే విడులుగాని పలికిన ప్రతినన్
విను, విడువక నే జరిపెద
నను పతి పలుకులకు పులికి యువనిజ రామా.

కిష్కింధాకాండము.

కం. కన సుకృతికి నిటు దగు నా?
జనకజతోఁ గూడ బుద్ధి జనియెనొ నీకున్
ఘన విరహాగ్నినిఁ గ్రాగితి
విను ననఁగా నేమి ఫల మి కియ్యెడ రామా.

సుందరకాండము.

కం. అనయముఁ గొండల దిరుగుచు
నిడుమలఁబడి యున్నయట్టి హీనుని పొందున్
విడువక గోరగ నేటికి?
పడతీ! నను గోరితేని భాగ్యము రామా.

యుద్ధకాండము.

కం. ఇనకులమున నుదయించిన
ఘనుఁడే శ్రీరామమూర్తి కారణ పురుషుం
డని యెంత జెప్పినను మఱి
విననేరవు పాప మేమొ? విను మిట రామా.

ఉత్తరకాండము.

కం. తన బల మెదిరి బలంబును
గనవేరక నెవ్వఁడయిన గదిసినయేనిన్
విను మతఁడు జయముఁ జెందం
డని పలుకుదు రార్యు లెపుడు నతనిని రామా

నాస్తికదర్శనములు

శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు

[1921 దుర్మతి సంవత్సరాదిసంచికనుండి]

నాస్తిక మతాచార్యులు తమ మతమును గురించి రచించిన స్వతంత్ర గ్రంథములు మనకుఁ గానవచ్చుటలేదు. బౌద్ధులయు, జైనులయు మతములు కొంచెముగానైనను గానవచ్చుచున్నవి కాని, చార్వాకమత మూలగ్రంథములు స్వల్పముగనైనఁ గానవచ్చుటలేదు. ఈ మతమును ఖండించువారు తమ ఖండనమునకు ఉపయోగించునంతవఱకు ప్రతిపాదించిన విషయమే తన్మత స్వరూపమునకు నాధారముగానున్నది. 'సర్వదర్శన సారసంగ్రహము'నందు చార్వాక మతమును మాధవాచార్యులవారు ఉపపాదించియున్నారు. ఆ విషయమును గొంత యిట వ్రాయఁదలఁచుచున్నాము.

చార్వాక దర్శనము

"చార్వాకుని చేష్టితము దురచ్ఛేదమయినది ప్రాణులందఱును తలఁచుగా—

గీ. బ్రదుకువఱకును సుఖముగా బ్రదుకవలయు
మృత్యుముఖమునఁ బడనివాఁ డెవఁడు లేఁడు
బూదెవలెనయిగా మారిపోయినట్టి
కాయమీయంది మరల వేగిరి వచ్చు?

అను లోకగాథ ననుసరించును నీతి కామశాస్త్రానుసారముగా అర్థకామములనే పురుషార్థములనుగాఁ దలంచుచుఁ బారలౌకికమగు నర్థము నపహ్నవించుచు చార్వాక మతము ననుసరించువారుగానే కానఁబడుచున్నారు. కావుననే ఆ చార్వాక మతమునకు 'లోకాయతము' అను అన్వర్థమగు నామాంతరము.

నేల నీరు నిప్పు గాలి యను నాలుగు తత్త్వములనుండి పరిణమించిన దేహాకారములందు సురాబీజములనుండి మదశక్తివలెఁ జైతన్యము పుట్టుచున్నది. ఆ దేహాకారములు నశింపగా, ఆ చైతన్యము కూడ నశించును.

విజ్ఞానఘనమైన ఆ చైతన్యము భూతములనుండి పుట్టి, వానితోపాటు నశించును. దేహమునుఁ బాసినచో దానికి సంజ్ఞ (జ్ఞానము) ఉండదు. చైతన్యముతోఁ గూడిన దేహమే ఆత్మ. వేఱుగా ఆత్మ లేదు. ఉన్న దనుటకుఁ బ్రమాణము లేదు. ప్రత్యక్ష ప్రమాణమే ప్రమాణము. అనుమానాదులకుఁ బ్రామాణ్యము లేదు.

స్త్రీయాలింగనాదులవలనఁ గలుగు సుఖమే పురుషార్థము. ఇందును దుఃఖముండుటఁజేసి పురుషార్థము కాదనరాదు. ఏలన, అనివార్యమైన దుఃఖమును బరిహరించి సుఖము మాత్రమే అనుభవింపఁదగినది కదా! చేపలు కావలయువాఁడు ముల్లు చేపలను, పొలుసుల చేపలను బట్టుకొని, తనకుఁ గావలయు పదార్థమునే స్వీకరించును. (1) ధాన్యము వలయువాఁడు పొట్టుతోఁ గూడిన వానిఁ గైకొని యుపయుక్తమునే గ్రహించును. దుఃఖభీతిచే ననుకూల సుఖము నెవఁడును విడనాడఁడు. జంతువులు తినిపోవునని వరిపైరు నాటకుందురా? భిక్షుకులు కలరని కుండల వండకుందురా? దుష్టమగు సుఖము భీరుఁడెవఁడేని విడుచునో వాఁడు పశువు.

చ. పరసుల కెప్పుడున్ విషయసంగవ జాతసుఖంబు దుఃఖసం
కరమని రోసవెంచి విడఁగాఁదగు నంట! వివేకభావ మా
వరులను దెల్ల బియ్యము నపారముగా విడుచుండు వానిఁ
బరుసని, పెల్లు పొట్టులకుఁ బట్టని, ఎవ్వఁడు పారఁబోసెడున్.

ఓయీ! పారలౌకిక సుఖము లేనియెడలఁ జాల ధనముచేతను శరీరాయాసముచేతను సాధ్యమైన అగ్నిహోత్రము మొదలగు కర్మలయందు విద్వాంసులు కొందరు ప్రవర్తించుచున్నారన్నచో నదియుఁ బ్రమాణము కాదు. వైదికులమని తలఁచు ధూర్తబకములచే నొండొండ అనృత వ్యాఘాత పునరుక్త దోషములచే కర్మకాండ ప్రామాణ్యవాదులు జ్ఞానకాండమును, జ్ఞానకాండ ప్రామాణ్యవాదులు కర్మకాండమును, ప్రక్షిప్త మొనర్చుటచేతను త్రయి ధూర్త ప్రలాప మాత్రమగుటచేతను అగ్నిహోత్రము మొదలగునవి బ్రదుకు దెఱువునకు బరమ ప్రయోజనములు. ఇందుకు కాథాలకము కలదు:

గీ. అగ్నిహోత్రంబు వేదత్రయంబు మఱియు
బూది తాల్పుట దండంబు పుచ్చుకొనుట
పౌరుషము బుద్ధియును లేనివారలకును
బ్రదుకుదెఱువని యా బృహస్పతి వచించె.

కావున ముల్లు మొదలగు వానివలనఁ గలుగు బాధయే నరకము. లోకసిద్ధుఁడగు రాజు పరమేశ్వరుఁడు. దేహనాశము మోక్షము.

దేహమే యాత్మ యను సిద్ధాంతమునందే 'నేను కృశుఁడను' 'నేను నల్లవాఁడను' అను నెడల సామానాధికరణ్యము పొసఁగుచున్నది. 'నా శరీరము' అను వ్యవహారము "రాహువుయొక్క తల" అనునటుల ఔపచారికము అనఁగా, దేహమే ఆత్మ కావున (తాను) నేను స్థూలుఁడను అను నెడ అన్వయము సరిగా నుండును. అయితే 'నా శరీరము' అనునది యెట్టులు? అనిన, శరీరమే తాను. తాను శరీరముకంటె వేఱుకాఁడు. శరీరముకంటెఁ దాను వేఱుకాకున్న 'నా శరీరము' అనునది యెట్టులన్నచో 'రాహువుయొక్క తల' అను ప్రయోగమునకు ఔపచారికము. రాహువునకు తల వినాగా శరీరము వేఱులేదు. అటులు లేకున్నను తలకంటె వేఱుగాఁ గొంత యున్నటులు 'రాహువుయొక్క' అని వాడుచున్నది. అటులే 'నా శరీరము' అనునది ఔపచారికము. యీ విషయమంతయు నీ క్రింది శ్లోకములచే సంగ్రహింపఁబడినది—

"అత్ర చత్వారి భూతాని భూమివార్యనలానిలాః
చతుర్భ్యః ఖలు భూతేభ్యః చైతన్యముపజాయతే
కిణ్వాదిభ్యః సమేతేభ్యః ద్రవ్యేభ్యో మదశక్తివత్
'అహం స్థూలః కృశోఽస్మి' తి సామానాధికరణ్యతః
దేహః స్థౌల్యాదియోగాచ్చ స ఏవాత్మా న చాపరః
'మమ దేహోఽయ' మిత్యుక్తిః సంభవే దౌపచారికీ"

పృథివ్యప్తేజోవాయువులను నాలుగు భూతములనుండి, సురాబీజములనుండి మదశక్తివలెఁ జైతన్యము పుట్టును. 'నేను స్థూలుఁడను కృశుఁడను' అను ప్రయోగ సామానాధికరణ్యమువలనను స్థౌల్యాది యోగమువలనను దేహమే ఆత్మ. మరొకటి కాదు. 'నా దేహము' అనునది ఔపచారికము.

స్వభావమువలననే జగతి కలుగుచున్నది.

ఆ. నిప్పు వేఁడిగాను నీరు చల్లదిగా
గాలి చల్లనిదిగ గలుగ నెవఁడు
ఎవఁడు చిత్ర మెట్లు సృష్టించియున్నాఁడు?
వాని యునికి స్వభావముచేఁ గలుగు.

ఈ విషయము నంతయును బృహస్పతి యిటులు వక్కాణించి యున్నాఁడు—

గీ. స్వర్గములు లేవు లే నపవర్గములును
పారలౌకికమను నాత్మ వేఱు లేదు
వర్ణములు నాశ్రమాదులు వాని క్రియలు
సుంత యేనియు ఫలమును జూపలేవు

గీ. అగ్నిహోత్రంబు వేదత్రయంబు మఱియు
బూది పూతయు దండంబు పుచ్చుకోలు,
పౌరుషము బుద్ధియును లేనివారలకును
బ్రదుకు దెఱువుగ నేసిరి బ్రహ్మగారు.

క. క్రతువునఁ జంపంబడు పశు
తతి స్వర్గం బరుగుజాడ తప్పనిచో, నా
క్రతువుల యజమానులు తమ
పితరుల నేలా వధింప విడిచెద రోరీ!

గీ. చచ్చిపోయినవారికి శ్రాద్ధకర్మ
తృప్తికిని దాను హేతువౌనెడల, నింకఁ

---

(1) ఈ యర్థము కల వాక్యములు 'స్వరితా ద్వంహితాయా మనుదాత్తానా–' 1—2—38 ఇత్యాది మాత్రభాష్యమునందుఁ గానిపించుచున్నవి. వీని పౌర్వాపర్యము విచారింపవలసియున్నది.

దిరుగు జంతువులకును బాథయకర్తౌ
నందు లోకంబునందు వ్యర్థంబు కాదె!

క. దానం బిచ్చినచో స్వ
ర్గానం బడియున్న వారు కడుఁ దృప్తిపడం
గా, నిట మేడమీఁదనుండెడు
మానిసిమూకలకు నేల మఱి యీయ రహో!

గీ. బ్రదుకువట్టుమ సుఖముగా బ్రదుకవలయు
బదులు చేసియు నేయి (త్రావంగవలయు
బూదెవలయునుగా మారిపోయినట్టి
కాయ మీయది మఱల నెటుల వచ్చు?

క. ఈకాయ మిడిగి పర మను
లోకము వేంచేయుచో 'పరో పొరా' యని శో
కాకులులగు సఖిబంధుల
యాకలనము మఱలఁ జేయునయి దా దేలా?

ఉ. కావునఁ బ్రేతకార్యములు కావు ఫలప్రదముల్ ద్విజాధముల్
జీవనమార్గముం గడుపఁ జేసిరు. వీనిని వేదకర్తలున్
మూవురు, భండధూర్తులును మొండినిశాచరుఁ డన్నవాఁడు వా
వావిధి వాగుచుండుదురు 'జర్ఫరి తుర్ఫరి' యుంచుఁ బండితుల్

సారాంశము

ఈ మతమున నీతియుక్తమగు సుఖోపభోగమే పరమపురుషార్థము ప్రత్యక్ష ప్రమాణమే ప్రమాణము తదితరములు అప్రమాణములు వీరు అనుమానానుమితి శబ్ద ప్రమాణములను ప్రబలముగా ఖండించియున్నారు. ఆ ఖండనమును బౌద్ధులు ఖండించిరి వారిని ఖండించి యొకరీతిగా అద్వైతులు తా మొక మతమును సిద్ధాంతముచేసికొన్నారు.

నాస్తికశబ్దవిచారము

పాణిని 'నాస్తిక' అను శబ్దము నెటులు నిర్వహించినాఁడు—"అస్తి నాస్తి దిష్టం మతిః" (4—4—60) కాశికాకారుఁడు ఈ సూత్రమునకు ఇటులు అర్థమును వ్రాసెను:—

ప్రథమా సమర్థములయిన అస్తి—నాస్తి—దిష్ట అను వానికి షష్ఠ్యర్థమున ఠక్ ప్రత్యయము 'ఇతనికి మతి కలదు గాన ఆస్తికుఁడు ఇతనికి మతిలేదు కాన నాస్తికుఁడు మతియున్నమాత్ర ప్రత్యయము రాదు. ఇది యేమి? పరలోకము కలదను మతి యితనికిఁ గలదు. కాన ఆస్తికుఁడు తద్విపరీతుఁడు నాస్తికుఁడు ఈ యర్థము అభిధానశక్తిస్వభావమువలన (లోకమునందలి వాడుకవలన) లభించును, అని.

కైయటుఁడు —

పరలోక కర్త్రకా చ సత్తా వివక్షితా— అని వ్యాఖ్యానము వ్రాయుటచే పరలోకము కలదను మతి కలవాఁడు ఆస్తికుఁడని తెలుచున్నది అయితే మనువు—వేదము ప్రమాణము కాదని వాదించువాఁడు నాస్తికుఁడు అను సభిప్రాయమును (2—11 లో) ఇచ్చియున్నాఁడు మరికొందఱు 'ఈశ్వరుఁడు లేఁడనువాఁడు నాస్తికుఁడు' అని యభిప్రాయపడుచున్నారు వారి మతమున సాంఖ్య మీమాంసాదర్శనములును నాస్తికము లని చెప్పవలసి వచ్చును గాన, నాస్తికుఁడు కూడ ఆ మతములు నాస్తిక మతములని చెప్పనొల్లఁడు.

కొందఱు వెనుకఁ జెప్పినవంతయు సంగ్రహించి మఱికొంత చేర్చి ఇటుల చెప్పుచున్నారు "పరలోకము లేదు. తత్సాధనమగు అదృష్టము—తత్సాక్షియగు ఈశ్వరుఁడును—లేరను బుద్ధి యెవనికిఁ గలదో, వాఁడు నాస్తికుఁడు"

ఈ మతమునందలి ఏకదేశి ఎత్తులు కొంద రిటులు చెప్పుచున్నారు:—పరలోకము ఈశ్వరుఁడు లేరు అనువాఁడు నాస్తికుఁడు ఈ యుదాహరించిన మతముల నాలోచింపఁగా ఇటులు తేలుచున్నది —

వేదకాలమునుండి సూత్రకాలమువఱకు కర్మవిధులు మిగుల ప్రచారమునందుండుటవలన ఆకర్మవిధులు చాలవట్టు ముఖ్యముగ పరలోకమునందుపొందఁదగు ఫలములు కలవగుటఁ జేసి, యప్పుడు పరలోకమునందు విశ్వాస మిత్యావిశ్వాసవాదమైన కానివాఁడు కర్మానుష్ఠానమే సంభవింపకపోయియుండును. అనేకములగు నీ కర్మములు మనుష్యులచేయు, ప్రత్యక్షముగ ఫలమునుమంతయుఁ బొందమిచేఁ గాని, కొంతకొక కారణముచేఁగాని, యెవరికిఁ గర్మవిధియందు శ్రద్ధ వశించెనో, వానికి క్రమముగా పరలోకమునందు విశ్వాసము హాస్యమై పోయియుండును. బహుశాయాసపాధ్యము అయిన కర్మఫలము ఈ లోకమునందే చవి చూడ వెంచిన వీరికి, ఆ యడుగంటుటవలనను, వీరి ప్రతిపక్షులు కర్మలు ఫలమిచ్చి తీరునని సమర్థించుకొనుటకు మిక్కుటముగా పరలోకము గూర్చి వ్రాయుటవలనను, వారు పరలోకమే లేదను వాదముఁ గొనియుందురు. దానఁజేసి కాశికాకారుని వ్యాఖ్యానము సమంజసముగా నున్నదనుటను మఱియు వేదాప్రామాణ్యవాదియు నాస్తికుఁడను నిర్వచనము కూడ సరియైనదియే. ఎట్లను బరమును తిరస్కరించువారు తత్ప్రతిపాదకములగు వేదములను తిరస్కరింప వెనుదీయరు. తల్లి చెవులు త్రెంపువానికి పినతల్లి చెవులు తీరవువ్వులును కావు కదా!

"ఈశ్వరుఁడు లేఁ డనువాఁడు నాస్తికుఁ" డను వాద మర్వాచీనము. అధ్వరమీమాంసకాభిమతములగు కర్మలలో నీశ్వరునిఁ బ్రవేశ పెట్టుట కవకాశము లేదు కావున అచట నచట యాగములలో ఈశ్వరార్పణము కూడ అర్వాచీనులచేఁ బ్రవేశపెట్టఁబడియుండును.

కాల వివర్తనమువలన ఏకైక ధర్మానుయాయులు స్వప్రతిపక్షులకు నాస్తిక పదమును ప్రయోగింపను వచ్చిరి.

'లింగార్చన పరా నిత్యా నాస్తికా స్సంప్రకీర్తితా' అని మాధ్వులును—

'తప్తముద్రాంకితను ర్నాస్తికం ధర్మ మాస్థితః
పతితుర్య స్స విజ్ఞేయః సర్వధర్మను గర్హితః'

అని శైవాదులును—ఇటులు తదితరులును—ఒకరి నొకరు నాస్తికులని దూషించికొనుచు సాగుచుయినది ఇది యంతయు విద్వాంసు ప్రపంచమున విశేషించి చెప్పనక్కఱలేదు.

2. లౌకాయతికులు

లోకాయతిక మను నామము బార్హస్పత నామాంతరము 'లోకాయతమ్ అధీతే, వేద వా' అను నర్థమున ఠక్ ప్రత్యయము చేయఁగా లౌకాయతిక శబ్దము నిష్పన్నమగును పాణిని సూత్ర ప్రణాళికలో ఈ శబ్దమును బట్టించియుండుటఁజేసి ఆ వ్యుత్పత్తి ప్రాయశ కల్పింపబడును.

3. లోకాయతికుఁడు

ఒకానొకట లౌకాయతికి శబ్దస్థానమున లోకాయతిక మను కూడఁ గలదు శారీరక భాష్యమున —లోకాయతికా నామ పరిషదేన దేహః, (2—2—2) ఇటులనే 3—3—53 సూత్ర భాష్యమునఁ గూడఁ గలదు ప్రతాపరాయ సంస్కృతమగు మహాభారతము (1—70—49) నందును గలదు

4. లోకాయతుఁడు

పండితులు నాస్తిక పదమునకు పర్యాయముగ లోకాయతపదము వాడఁబడుచున్నది రామతర్థకృతమగు వేదాంత సార టీకర' (జాకోబ్ పరిష్కృతము) 'లోకాయతానాం చార్వాకవిశేషణాన్' అని 141 వ పుటలోఁ గలదు హరిభద్రసూరి షడ్దర్శన సముచ్చయమున—

లోకాయతా వదం త్యేవం నాస్తి దేవో న నిర్వృతిః
ధర్మా ధర్మౌ న విద్యేతే న ఫలం పుణ్యపాపయోః

అని కలదు తట్టీకాకారుఁడు మణిభద్రుఁడు లోకాయత పదమునకు నాస్తికులని యర్థము వ్రాసెను శ్రీహర్షుఁడు నైషధమునను 17 వ సర్గ- 94 వ శ్లోకమున లోకాయత పదమును నాస్తికార్థమునఁ బ్రయోగించెను ఈ యర్థమునఁ గ్రమముగా లౌకాయతికులు, లోకాయతికులు, లోకాయతులు అను పదములు ప్రచారములోనికిఁ దేఁబడినవి లోకాయత మనఁగా చార్వాకశాస్త్రమని యమర టీకాకారుఁడు వ్రాసెను అయినను ఈ పదమీ యర్థమునందే శక్తము కాదు సామాన్యముగా దర్శనశాస్త్రము గూడ దీని యర్థము ఈ పదము తార్కిక పర్యాయమని వ్రాయుచు శబ్దకల్పద్రుమకారుఁడు దానికిఁ బ్రమాణముగా—

ఐక్యన హాత్మ వందనా సమహాయ విచారకై
లోకాయతికముఖ్యైశ్చ శుశ్రావ స్వరమీరితమ్

(248—30— హరివంశే)

ఈ శ్లోకము నుదాహరించినాఁడు (ముద్రిత పుస్తకములలో నీ శ్లోకము కానరాలేదు.)

రామాయణమునందుఁ జీవ వ్రాసిన తిలకుఁడు

కచ్చిన్న లోకాయతికాన్ బ్రాహ్మణాన్ తాత సేవసే
అనర్థ కుశలా హ్యేతే బాలాః పండితమానినః (2—38)

అను శ్లోకమునందలి లోకాయతిక శబ్దమునకు శుష్కతర్కవాదూకులని యర్థము చెప్పి, దీని ముందటి

ధర్మ శాస్త్రేషు ముఖ్యేషు విద్యమానేషు దుర్బుధాః
బుద్ధి మాన్వీక్షికీం ప్రాప్య నిరర్థం ప్రవదంతి తే (2—39)

ఈ శ్లోకమునందులకుఁ బ్రమాణముగా యుద్ధరించినాఁడు. ఇది యట్లుండఁ గూడ సంగ్రహించుచున్నది. అటులు లోకాయత పదముచే వితండ శాస్త్రము బోధింపఁబడుచున్నది అభిధాన ప్రదీపికలో 'వితండసత్థం విఞ్ఞేయం యం తం లోకాయతం' అని కలదు ఈ విచారమువలన లోకాయతిక శబ్దము తొలుత శుష్కతర్కవాదులకు చెల్లునదిగానుండి పిదపఁ దత్పర్యాయమగు నేఁడు నాస్తికులకుఁ గూడఁ జెల్లునదాయెను లోకాయతా సిద్ధాంతము కల ఈ వితండ శాస్త్రమే హేతు శాస్త్రమని చెప్పఁబడుచు, నచట నచట, నిందింపఁబడుచున్నది

2 కేవల హేతువాదుం గర్వించుచు ప్రసిద్ధమె కదా!
హైతుకాన్ బకవృత్తీంశ్చ వాఙ్మాత్రేణాపి నార్చయేత్

(విష్ణుపు—3—18—99)

---

2 చూ. మను 2—11 చూ. మహాభారతము

కొన్ని తావుల నత్యుక్తి చెప్పువాడును హైతుకుడు నాబడుచున్నాడు:—

త్రైవిద్యో హైతుక స్తర్కీ నైరుక్తో ధర్మ పాఠకః
త్రయశ్చాశ్రమిణః పూర్వే పరిష త్స్యా ద్దశావర
(మను—12 -111)

ఇటు హైతుకుండనగా శ్రుతిస్మృత్యవిరుద్ధ శాస్త్ర జ్ఞుడని [illegible]

5. బార్హస్పత్యుండు

నాస్తికుడను బార్హస్పత్యుడని [illegible] నాస్తికః' అని తన నిఘంటువున వ్రాసియున్నాడు [illegible] డని యొక్కెడ ప్రసిద్ధము. కావుననే [illegible] మతానుసారి యని విశేషణమును దయిచ్చినాడు [illegible] దెల్పవలయునట్లు వచట వచట బార్హస్పత్య [illegible] మై త్ర్యుపనిషత్తు (7. 8) మొదలగువని [illegible] చోటుల బృహస్పతి యసురులకు నాస్తికవాద [illegible]

"బృహస్పతి శుక్రాచార్యుని వేషము [illegible] నను, అసురుల నాశముకొరకు, ఈ అవిద్యను [illegible] నమంగళమునను, అమంగళమును మంగళమునను తలంచుచు వేదశాస్త్ర [illegible] ముగా నిందవలయువందురు"

ఈ యుపనిషత్తునందే కొండొకటి—

"ఒకానొకప్పుడు దేవతలును అసురులును ఆత్మనెరుగ [illegible] బ్రహ్మకడకేగి నమస్కరించి ఇట్లు పలికిరి.—భగవానుడా! మేమాత్మ తత్త్వ [illegible] వచ్చితిమి మాకుం దెలుపుము అనగా బ్రహ్మ ఆలోచించి ఈ రక్కసులు [illegible] అనగా దేహాత్మవాదులు గాన, దేవతల కుపదేశించు దానికంటె [illegible] శింపదగునని యటు లొనర్చెను ఆ మూఢులు ఆ యుపదేశమును [illegible] అనూయాపరులు—ముక్తి విరోధులు—అనృతవాదులునై ఇంద్రజాలమువలె [illegible] మును సత్యముగాం గాంచిరి కాన వేదమార్గమును [illegible] వేదములు [illegible] చున్నరు కాని బ్రాహ్మణుల [illegible]"

బృహస్పతియే కాక బ్రహ్మ కూడ [illegible] తేలుచున్నది ఛాందోగ్యోప నిషత్తునందుం గూడ అసురులు దేహాత్మవాదులని కలదు (8—8) [illegible] వామదేవుడగు ప్రజాపతి బృహస్పతివాడు [illegible]

"దేవతల పక్షమున నింద్రుడును అసురుల పక్షమున విరోచనుడును [illegible] స్వేషణమునకు దర్భ పవిత్ర పాణులై ప్రజాపతి కడకేగి బ్రహ్మచర్యము [illegible] మున్నూరేండ్లు నివసించిరి ప్రజాపతి వారి కొక [illegible] జూపి యిదియే యాత్మ అని తెలిపెను వారలు [illegible] మందిరమునకు తప్పినొందలేక, మరల ప్రజాపతిని [illegible] విరోచనుడు శరీరమే ఆత్మ యనుకొని [illegible] శరీరము [illegible] చెను [illegible]—ఈ లోకమున [illegible] రించుము ఇహాముత్రముల [illegible]"

ఈ సంప్రదాయము [illegible] బార్హస్పత్య [illegible] చేయని వారిని అసురుడని శిష్టులు తలంచురి [illegible] మును [illegible] మునిపాదించుచున్నది (ఉపనిషత్ వాక్యము) [illegible] షత్తు చే [illegible] అట్టులతో [illegible] అలంకరించుచున్నారు [illegible] సంస్కారముచే ఈ లోకమును జయింపగలమని వారి తలంపు

ప్రజాపతి యంతవాడు ఎంతటి యసురులనైనను వంచించి [illegible] తలంచి ఇటీవలి మైత్ర్యుపనిషత్తున బృహస్పతి నాస్తికోపదేష్టగా చెప్పబడెను [illegible] మూలర్—

It is not unlikely that Brihaspathi was introduced in the latter Upanishad in order to take the place of Prajapathi, becauce it was felt to be wrong that this highest diety should ever missleads anybody, even the demons.

అని వ్రాసినాడు. బృహస్పతి పేరులు పలు తెలియంగావచ్చుచున్నవి ధర్మశాస్త్ర కర్తయగు బృహస్పతి యొకడు కలడు. 3 భారతమునందే కొండొక బృహస్పతి 4 ఉశనునితోంగూడ (ఉశనుడువేఱు—బృహస్పతి వేఱు) వంచనా శాస్త్రకారుడని కలదు ఋగ్వేదమున (నా యెఱిగినంతవఱకు) బృహస్పతిపేర నిరువురు ఋషులు కలరు అందొకడు 5 అంగిరసుడు. కొండొకడు 6 లౌక్యుడు ఈ లౌక్యనకును లౌకాయతికమునకుం గల సంబంధము విచారింపదగియున్నది. తత్సూక్తములలో నాస్తిక వాద గంధమైనను లేదు. ఋగ్వేదముననే 7 బృహస్పతి యను పేర నొక దేవత కలదు. ఈ భాషలవి యందు ఏతి పట్టు కొన్నచో బృహస్పతు లింకను దొరకువేరు. కాని దొంగ యెవడో తేలదు. మహాభారతము ఏ బృహస్పతికి వంచనాశాస్త్ర కర్తృత్వ మారోపించుచున్నదో ఆ బృహస్పతి ఈ గౌరవమున కర్హుడు

ఉశనా వేద యచ్ఛాస్త్రం యచ్చ వేద బృహస్పతిః
స్త్రీ బుద్ధ్యా న విశిష్యేతే తాస్తు రక్ష్యాః కథం నరైః?

స్త్రీణాం బుద్ధ్యర్థ నిష్కర్షా దర్థ శాస్త్రాణి శత్రుహన్
బృహస్పతి ప్రభృతిభి ర్మన్యే సద్భిః కృతానివై
(మ. భా 13—39,—8 10)

ఇట్టులనే [illegible] నిర్వ [illegible] నవాద పక్షమున [illegible] వాద [illegible]

6. చార్వాకుండు

[illegible]

"The name of Charvaka is clearly connected with that of Charva and this is given as synonym of Buddha by Bala Sastry in the preface of his edition of Kasika"

అని [illegible] బుద:— అని [illegible] 'బుధ పనో [illegible]' అని [illegible] అని కలదు— [illegible] దలచి సుప్ర [illegible]

[illegible] మతమును [illegible] ఇంకను [illegible] కాని [illegible]

(3) 13— 12 (4) 13 39, 8 10 (5) 10—71 'ఐహితా దాంగిరస' అనుమ్రదనము (6) 10—72 (7) 8 96—15

చార్వాకుడు కాన వేఱుగా గానబట్టుమ. న్యాయకుసుమాంజలి యను గ్రంథము క్షణ భంగవాది యగు బౌద్ధుని చార్వాకు డని వాడినది. ప్రకాశకారుడు నటులే చెప్పెను:—

స్యాదేతత్ మాభూ దధ్యక్ష మనుమానం వా క్షణికత్వే, తథాపి, వందేహస్తు ఏతావతా పి సిద్ధం సమీహితం చార్వాకస్యేతి. (1 స్తబక—192 పా—పా)

విచారింపగా చార్వాకుడువేఱు బౌద్ధుడు వేఱు. చార్వాకుడు నాస్తిక శిరోమణి కాని స్వయముగా నాస్తిక వాద రచయితకాడు ఈతడు బృహస్పత్యనుయాయి యని కానిపించెడిని.

7 పాషండుడు, పాషండి, పాషండకుడు, పాషండికుడు

పాషండశబ్దము కూడ నాస్తిక పరముగా గవులచే వాడబడినది. శ్రీహర్షుడు నైషధీయమున (17—102)

బభాణ వరుణః క్రోధా దరుణః కరుణోజ్ఝితః ,
కిం న ప్రచండాత్ పాషండపాః! పాశా ద్బిభేషి నః

అని ప్రయోగించినాడు. సాంప్రదాయకులు దీనికి గిష్టముగా వ్యుత్పత్తి నిచ్చియున్నారు పాపం + సనోతి—చూపుచేతను గలియుకచేతను పాపము కలిగించువాడు 8 వృషోదరాదులలో బెట్టి సాధింపవలయును లేక, పాతి— పా (క్విప్) = వేద ధర్మము షండయతి=పాడొనర్చువాడు కాగా పాషండుడు 9 కొందఱు పాషండ శబ్దము సంస్కృతము కాదనియు, వైదేశికముగాని ప్రాదేశికము గాని యగునియు నభిప్రేతు లగుచున్నారు. 10 ఈ శబ్దము న్యాయ కుసుమాంజలి మొ గ్రంథముల యందు గూడ బ్రయుక్తమై యున్నది బౌద్ధుల యెడ నీ శబ్దము ఆనర్థదా వృత్తమై యున్నది అర్హతులుగూడ నీ శబ్దముచే దిరస్కృతులు కాకపోవుటలేదు కెంతియుకాదు. విరుద్ధాచారముకల ప్రతివాడును ఈ శబ్దముచే వ్యపదేశింప బడుచున్నాడు 11 అటనట 12 పాషండి 13 పాషండక 14 పాషండికపదము లీ స్థానమున ప్రయోగింపబడినవి

8. పాషండుడు బౌద్ధజైనుల యుద్దేశము

బౌద్ధ గ్రంథములలో బాషండ పదముప కెక్కుడు ప్రచారమున్నది ఆ పదముచే బౌద్ధులు తమ్ము సంబోధించుకొనక తమకు విరుద్ధములగు వన్నిటియెడ బ్రయోగింతురు. వారు తొంబదియాఱు తెఱగులగు పాషండులు కలరని వ్రాసినారు.

కుటీసకాది చతు త్రింశత్ ద్వాషష్టి దిట్ఠియో
ఇతి ఛ్ఛన్నవతి ఏతే పాషండా సంపకాసితా
(అభిధాన ప్రదీపికా—440)

కుటీచకాదినామములు 34 మిగిలినవి 62 ఈ మతములు బ్రహ్మజాల మాత్రమున వర్ణింపబడ్డవి. అర్హతులు 36 ౹ పాషండులను జెప్పిరి.

అపియసయం (18—సం) కిరియాణం అకిరియవా ఈజాదాలి
చుంపీ ఈ (84) అణ్ణాణియ సత్తట్టీ వేణ్ణయాణంచ బత్తీసం(32)—
(మణిభద్రః)

పాణిని 'నాస్తిక' శబ్దమును సాధించుటచేసి యాతనికంటె నీ వాదము ప్రాచీనతరము. మహాభారతము రామాయణము మైత్ర్యుపనిషత్తు ఛాందోగ్యము బృహదారణ్యకము కఠములందును నీ వాదము కలదు బ్రాహ్మణములందును నీ వాదము కలదు మంత్రభాగములందును నీ వాదము కలదు దేవతల గూర్చి ఋషులు ఆయా వస్తువులు బ్రార్థించునట్లు జెప్పిన కొన్ని ఋక్కులలో—నీ విషయము కానిపించెడిని. ఏవిధముగా నైనను వారి కోర్కి ఫలించునెడ నా మంత్రము మహిమ కలదని వారికి దానియెడ బ్రమాణబుద్ధి పొడమియుండును. ఇటులు అప్రామాణ్యము గూడ గల్పింపక పోలేదు. అట హేతువు వారి స్తుతులు ఫలింపకుండుటయే. వ్యర్థమనోరథులకు దాని ప్రామాణ్య మెటులు? ఏ దేవునందు విశ్వాసము మితిమీఱియుండెనో ఆ దేవునందే అవిశ్వాసము కూడ నొక పెడ బెఱుగుచునే యుండెనని కానబడుచున్నది ఈ క్రింది విషయములు పై విషయమును స్థిరీకరించును.

15 యుద్ధమును గోరు హోజనులారా! ఇంద్రుడుండు నెడల మీ రింద్రుని కొఱకు నిజమగు స్తోత్రమును భరింపుడు. నేమర్షియగు భార్గవుడు ఇంద్రుడని యొకడు లేడనుచున్నాడు. ఆ ఇంద్రు నెవరు చూచిరి? మే మెవరి గొండాడుదుము?

ఇట్లనుటచేసి ఇంద్రుడు వాదమాత్రమని తేలుచున్నది

16 ఓస్తోతా! నేమగో! నీ ప్రక్కనున్న నన్ను గనుము సర్వ భువనములను మహత్త్వముచే దిరస్కరించుచున్నాను సత్యోపదేష్టలగు విద్వాంసులు నన్ను స్తోత్రము లచే సంతస పెట్టుచున్నారు. మఱియు దారణశీలుడనగు నేను భువనముల దద్దరిల్ల జేయుచున్నాను.

కొండొకట నిటులు చూపబ్బెడిని.

17 జను లెవనిని ఘోరు డందురో ఆ ఇంద్రు డెట నున్నాడు? జనులు ఇంద్రుడని యొకడు లేడందురు. ఆ ఇంద్రుడు భయపెట్టి శత్రువుల డబ్బు హరించుచు. కాన నింద్రుని విశ్వసింపుడు. ఇంద్రుడు కలడని విశ్వసింపుడు.

ఈ సూక్తమునందు నాకాలమున నింద్రునియెడ నిశయము కలదనితేలును. వైదిక దైవములలో నింద్రున కత్యున్నత పదవి కలదు. అటులు విచికిత్సయు గలదు. మఱికొన్ని చోటుల నాతనియెడ బరమ విశ్వాసము కలదు.—

18 యోధులను నా ఇంద్రుడు గొప్ప బలముచే ఒనుల సౌఖ్యము కొఱకు యుద్ధము లొనర్చును ఎవ్వ డింద్రుడు ధనమ సాధనమగు వజ్రముచే మేఘముల గొట్టునో అప్పడే ప్రకాశవంతుడగు నాతనియెడ విశ్వాసము కలుగును

19 మిగుల గొప్పదగు నింద్రుని బలము జూడుడు నేల నీతని దావులను సుఖ్యములను పోషకులను నీతని వనములను సంపాదించెను ఒతని బలమునెడ విశ్వాసము నెందుడు

20 ఇటులు పెక్కు లుదాహరింపనగును ఈ పర్యాలోచనముచే మంత్రకాలమునాటికే దేవతలయెడ సంశయబుద్ధి కలిగెనవచ్చును బ్రాహ్మణ సమయమునను, సూత్రకాలమునను, ఇట్టి విచికిత్స కలదని నువిస్పష్టమ వేయేల? జ్ఞాన మెవ్వ డారంభమాయెనో అప్పడే ఈ విచికిత్స కారంభము మంత్రములు కొన్ని యనర్థకములని ఎలుడ, రుకోష్మింపినారు వారి వాదము ఖండింప మహా సంరంభముతో గొండఱు గ్రంథములు రచించినారు అంతియుకాక వారు స్వమతము నువపాదింపను గూడ బలు గ్రంథము వ్రాసియున్నారు మంత్రము లనర్థకములని ప్రతిపాదించు కౌత్సుని న్యనిరుక్తమునందు యాస్కుడు ఖండించినాడు. 21

9. సంఘర్షణము

నాస్తిక శబ్ద పరిణామమును రెండవ ప్రకరణమునలన నెఱిగియున్నారము. కాలము గతించిన కొలది చార్వాకులును బౌద్ధులును అర్హతులును నాస్తిక మతము క్రింద ప్రత్యేకముగా వివక్షితులయిరి ఆ మూడును ఒండొం డభిన్నములయినను ఆ మూడు కలిసి నాస్తిక మతము అను శీర్షిక క్రిందికి రా నవకాశము కలిగియున్నది. బ్రాహ్మణ, మంత్ర, ఉపనిషత్, సూత్ర కాలములందు నాస్తిక మతము నువపాదించు గ్రంథములు కానరావు పురాణకాలమునందు అట్టి మతము అందలి కథలయందు దువపాదింపబడియున్నది పదపడి మాధవాదులు ఖండనమున కువయుక్తములగు నంశముల నటనటనుండి యుద్ధరించుకొనినారు పురాణకాలమునందలి నాస్తిక మత కథ నొండు ఉద్ధరించుచున్నాము

22 ధర్మజ్ఞుడును నహుషరాజును నేన మహారాజసభలో బ్రహ్మ చిహ్నధారియు నగ్నుడును మహాకాయుడును నరసిన వెంట్రుకలు కలవాడును చంకయందు నెమలియాకలతో గట్టిన పిఛ్ఛకట్ట దాల్చువాడును డెంకాయ కమండలువు చేబట్టినవాడును వేద శాస్త్రముల దూషించు మరుచ్ఛాస్త్రమును బఠించువాడును నగు నొక పురుషుడు ప్రవేశించెను వేను డా పాపిని జూచి— ఇట్టి చిత్ర రూపమును దాల్చి నీ వెవడవు? ఏల వచ్చితివి? ఈ వేసమేమి? నీ పేరేమి? నీ ధర్మమేమి? నీ పని యేమి? నీ వేదమేమి? ఆచారమేమి? నీతి యేమి? భావనయేమి? జ్ఞానమేమి? ప్రభావ మేమి? ధర్మ లక్షణమును సత్యమేమి? అని ప్రశ్నలు నైనగా, పాపుడిటులని మడివెను ఇట్టి శంకలు నైచుచున్నావు నీవు మహా మూఢుడవు నేను ధర్మమునకు గుండెకాయను నేనే జ్ఞానమును నేను సత్యమును. బ్రహ్మమును. పెక్కేల? జినరూపము ధరించిన నేను సర్వమును.

వేనుడు—నీ ధర్మమేమి? దర్శనమేమి? ఆచారమేమి?

---

(8) 3—18 వి—విష్ణు—పు—చూ. (9) పాలనాచ్చ త్రయీ ధర్మః పాశబ్దేన, నిగద్యతే తం షండయంతి తే యస్మాత్పాషండా స్తేనహేతునా. (10) The great epic of India (Hopkins) P.49 Foot note చూ.

(11) పద్మపురాణము ఉ ౹ 42 అ (12) చూ విష్ణుపురాణమ్ (13) చూ. శబ్దరత్నావళి (14) చూ. మణిభద్రకృత షడ్దర్శనసముచ్చయ టీక.

(15) ప్రసుస్తోమం భరత వాజయన్త ఇన్ద్రాయ సత్యం యదిసత్య మస్తి, నేన్ద్రో స్తీతి నేమఉత్వ ఆహ కఈం దదర్శ క మభిష్టవామ. (8—100.) (16) అయ మస్మి జరితః పశ్య మేహ విశ్వా జాతా న్యభ్యస్మి మహ్నా, ఋతస్య మా ప్రదిశో వర్ధయన్త్యా దర్దిరో భువనా దర్దరీమి

(17) యం స్మా పృచ్ఛన్తి కుహసేతిఘోరం ముతే మాహుర్నైషో అస్తీత్యేనం సో అర్యః పుష్టీర్విజ ఇవా మినాతి శ్రదస్మై ధత్త సజనాస ఇంద్రః (2—12—5 (18) స ఇ న్మహాని సమిధాని మజ్మనా కృణోతియుధ్మ ఓజసా జనేభ్యః, అథాచన శ్రద్ధధతి ఇంద్రాయ వజ్రం నిధ నిఘ్నతే వధం (1—55—5) (19) తదస్యేదం పశ్యతా భూరి పుష్టం శ్ర దింద్రస్య ధత్త నవీర్యాయ, సగా అవిందత్ సో అవింద దశ్వాన్ స ఓషధీః సో అపః సవనాని (1—103—5.)

(20) చూ— ఋక్ 1—104, 6—6; 6—101; 10—2—2 Max Muller's Lectures on the Religion PP 140, 147-307-10. (21) అథా పీద మంతరేణ మంత్రే ష్వర్థ ప్రత్యయో న విద్యతే ..... యది మంత్రార్థ ప్రత్యయాయ అనర్థకం భవతీతి కౌత్సః అనర్థకా హి మంత్రాః (నిరుక్తమ్—పూ—వ—1—5—1.) (22) భూమి ఖండము—36 అధ్యా—పద్మ పురాణము—చూ

పురుషుడు—జైనులు దేవతలు. గ్రంథాభావము గురువు. దయ పరమ ధర్మము. అదియే మోక్షము అపార మేమనగా, యజనము యాజనము వేదాధ్యయనము సంధ్య తపస్సు దానము హవ్యము, కవ్యము పితృతర్పణము శివపూజ, వైశ్వదేవము, కృష్ణ పూజ ఈ మొ. ఏవియు లేవు జిన ధ్యాన ముక్తమము ఇది జైన ధర్మము.

వేనుడు—ఇది యెల్ల వేద విరుద్ధము విక్కము చెప్పుము.

పురుషుడు—పంచతత్త్వములచే వృద్ధి నొందిన శరీరమే ఆత్మ. ఇది వాయు స్వరూపము వేద ప్రోక్తములగు కర్మలకు దీనితో నేమి సంబంధము? నీరిలో బుడగ లెటుల పుట్టునో అటులే భ తము ల పుట్టుచు భ మి రజః నము ల నము దా ర ము. శోభూని య ం ద దకవ ు పుట్టను వె ంగుకూడ పటనే కలద. ఈ వ రాడి ంచి వాయువు కదలించును. నీరున నాకాశ మావరించెను నీరుపడి బుడగలు పొటమరించు చున్నవి. అనగా జీవులు ఉదక మధ్యమున ఒకానొక గుంద్రని తేజస్సు రెప్పపాటు కాలము కనపట్టి వెంటనే యెట్లు నశించునో, అటులు భూతసంయోగమయి పోవుచుండును. అంత్యకాలమున నాత్మ యెద్దింటిలోఁ గలిసిపోవుచుండును మానవులు మోహ యుక్తులై తిరుగుదురు. అజ్ఞానముచే శ్రాద్ధమును పితృతర్పణమును జేయుచున్నారు. చచ్చినవాఁ డెచట నున్నాఁడు? ఎటులే తినును? శ్రాద్ధము పెట్టు టెవనికి? ఇది విక్కమనుటకు ఎవఁడు చూచెను? అతిథి ఇంటికి వచ్చునో విందు చేయవలసినదియే. వేదములఁ బ్రతిపాదితమగు కర్మ దారుణ మయినది. అశ్వమేధమున గుఱ్ఱమును, వాజపేయమున మేఁకను, రాజసూయమున ననేక ప్రాణులను, పుండరీకమున నేనుఁగును జంపవలసినదని వేదము చెప్పెడిని. ఇది యేమి కర్మము అట నేమి ధర్మము? ఏమి ఫలము? వేదపండితులకుఁ బశువారణము ధర్మమా? ధర్మము నశించినది దయలేని ధర్మ మేమి ధర్మము? జీవహింసము ధర్మముకాని మారణము ధర్మమా? స్వాహాకారము స్వధాకారము తపస్సు, వీనికేమి? వీని నన్నింటి నెవ్వడు బట్టిన నపుడు చేయవలెను. దయాహీనమగు కర్మ నిష్ఫలము దయ వీడునో వేదము లవేదములు. దయాదాన పరుడై జీవుల రక్షింపవలయును అటులు రక్షించు చండాలుఁడైనను, శూద్రుడైనను, వాఁడే బ్రాహ్మణుడు నిర్దయుఁడేని బ్రాహ్మణుడు చండాలుడు పెల్లు మాటలను జెప్పునది వేదము కాదు. జ్ఞానము నేది నిర్వచించునో యదియే వేదములు. దయాహీనులగు విప్రులయందును అట్టి వేదములందును సత్యము లేదు. జినధర్మము భుక్తిముక్తి ప్రదాయకము బహు పుణ్య దాయకమగు విషయమును మీకుఁ జెప్పుచున్నాను. శాంత శాంతచిత్తముతో దయ నేర్చుకొనవలయును చరాచరాత్మకుఁడగు జినుని ధ్యానింప వలయును. అతనికి నమస్కారాదికము చేయువలయును తరి దండ్రుల పాదముల కెప్పుడు వ్రాలఁగరాదు ఇఁక నితరులకు మ్రొక్కఁగూడదని వేఱ చెప్పనేల?

వేనుడు—ఈ విప్రులు గంగాదినదులను పుణ్యతీర్థము లనుచున్నారు. విక్కము నా కెఱిఁగింపుము

పురు—ఓ మహారాజా! మిన్నులనుండి మబ్బులు వర్షించుచున్నవి. గుట్టల మీఁదను నేలమీఁదను నీరుపడును. అది యంతయు నడుగుఁ గదా! నదులు జల ప్రవాహములు చెరువులు సముద్రములు నంతియ కదా! పర్వతములు రాతి గుంపులు కావా? ఇవి పుణ్యతీర్థములనియు పుణ్యక్షేత్రము లనియు నెటులు ఒప్పుదురు? ఆ పుణ్య తీర్థములలో స్నానము చేయుచో సిద్ధి కలుగు నెడల వానియందె వ్రేలుచుండు చేపలేల సిద్ధిఁ జెందవు? కావ నిది యంతయు నసత్యము. జీవుఁడే తీర్థము. జీవునియందే ధర్మము కలదు. తపోదానాదికమగు సమస్త పుణ్యము జీవునియందే కలదు. జినుఁడొకఁడే సర్వమయుఁడు. తీర్థాదులన్నియుఁ గల్పితములు. జినుఁడే ధ్యేయుఁడు—ఇటులు బోధింపఁ బడి వేనుడు పాపి యాయెను."

ఈ కథవలన నాస్తిక మతమున దయ ముఖ్యమని తెలుచున్నది. ఈ యహింసనే మూల సూత్రముగాఁ జేకొనిన నాస్తికమతమును ఒక మతముక్రింద నిలువఁబెట్టి యద్వైతులు ఖండించుచున్నారు.

ఏ భూతమును జంపరాదు. జన్మమునఁ బశువును జంపవలయును (24) అని వేదము లిఖితంతముతో శాసించుచున్నది. అయినను వేదమతమునకు అహింసయే మూలము కాదు. అదియే మూలమగుచో (25) గీతాదికము విరోధించును. అట్లని హింస చేయుమని గీతాభిప్రాయము కాదు. తన్మతమున (26) దయకూడ సంతతపాతియై యున్నది. బౌద్ధమతమున అహింసయే పరమధర్మమని మూలసూత్రము. బుద్ధునకు జన్మమునం దేని పశుహింస యెడ నంగీకారములేదు. రామానుజులు కూడ నీయెడ బుద్ధుని వాద యమును నమీపించెను. ఆస్తికు లందఱు బుద్ధుని నందువలననే బహిష్కరించియుండురు ఆ మతమును గానఁబడు విశ్లథత్వము కూడ బహిష్కార హేతువై యుండెను

10. నాస్తికులవలన లాభములు

పరిశీలించి చూచుచో—వేదములు స్మృతులు (పురాణములు) నేఁటి సంఘ సంస్కార పరాయణు లెంత సంస్కారములు కావలయునని తలఁచుచున్నారో, యంతకు మిక్కుటముగాఁ గూడ సమజ్ఞ యిచ్చుచున్నవి. కలియుగమునందు నిషేధించిన ధర్మముల నన్నింటి బరిశీలించుచో నీ విషయము తేట తెల్లము కాఁగలదు ఈ విషయముల కడ్డు దగిలినవారు బౌద్ధులు. వారి ప్రచార మెక్కుడైన కొలఁదిఁ బురాతనాచారముల మార్పు వచ్చి వచ్చెను. బౌద్ధులకును బురాతనాచార పరాయణులకు మితిలేని వైరము పెనఁగెను. బౌద్ధు లహింసా ధర్మ నిబద్ధులు. పురాతనులో నంతగా గారు. అనగా 'ఒక దవడమీఁద గొట్టుచో రెండవ దవడను జూపించువారు' కారు. 'అపకారికి నుపకారము నెనమెప్పక చేయువారు' కూడ వారుదురు. కాని క్రోధమును దీర్చుకొనక మానువారు కూడఁ గారు. వారికిని వీరికిని ప్రబల వైరముష్పటులు 'హస్తినా తాడ్యమానోపి న గచ్ఛే జ్జైన మందిరమ్' (ఏనుగుచేఁ ద్రొక్కఁబడినను జినాలయమునకుఁ బోరాదు) లోనగు వాక్యములు నేఁటికిని విద్వాంసుల నాలుకలపైఁ దాండవించుచున్నవి.

యాజ్ఞవల్క్యస్మృతి, అర్థశాస్త్రము, గౌతమస్మృతి మనుస్మృతి మొ. వానియందు వర్ణాంతర కన్యా వివాహము విహిత మయినది ఆదిత్య పురాణము బృహన్నారదీయము మొ. ఆ ధర్మమును కలివర్జ్యము లని ప్రతిపాదించెటిని కావున నీ స్మృతులు ఆ స్మృతులకంటె నిటీవలి వనుట నిస్సంశయము క్రీ. శ. 8—వ శతాబ్ది దాఁక బ్రాహ్మణులు వర్ణేతరకన్యా వివాహము మద్యపానము మాంసాహారము విధవా వివాహము ప్రౌఢా వివాహము మొదలగు నాచారములు బాటించువా రని నిశ్చయింపఁ గొన్ని యుద్గ్రంథములు సాక్ష్యమిచ్చుచున్నవి ఆ కాలమున వర్ణేతర స్త్రీలయందు గలిగిన సంతానమునకు వారు బ్రాహ్మణ్యమును (27) బ్రసాదించుచుండిరి. ఇంతియకాక బ్రాహ్మణుల కాయ బ్రాహ్మణపుత్రులు దశ పేయాది యజ్ఞ కర్మములందు ఆర్త్విజ్యమును గూడఁ జేయువారు. ఈ విషయమును ద్రౌహ్యాయణుఁడును (28) ఆపస్తంబుఁడును (29) గూడ వక్కాణించియున్నారు. అది యటుండె ఇఁకఁ గలివర్జ్యముల వివరింతము.

బృహన్నారదీయమున

సముద్రయాన మొనర్చినవానిఁ జేర్చుకొనుట కమండలుధారణము వర్ణేతర స్త్రీ వివాహము మఱఁదివలన బుత్రోత్పత్తి, మధుపర్కము నెడఁ బశువధ, శ్రాద్ధమున మాంసభోజనము, వానప్రస్థము, దత్తాక్షత కన్యను గొండొకని కిచ్చుట, దీర్ఘబ్రహ్మచర్యము, నరమేధాశ్వమేధములు, మహాప్రస్థానగమనము, గోమేధము, మఖము బ్రాహ్మ

(23) చార్వాకదర్శనమున. శరీరమునకు భూత చతుష్టయమే కారణమని కలదు. (24)మా హింస్యాత్ సర్వభూతాని యజ్ఞాయ పశు మాలభేత (25) గీతాభిప్రాయము యుద్ధ మొనర్చుటలోఁ దుదకుఁ బర్యవసన్నమయినది (26) అహింసా సత్యమక్రోధ స్త్యాగశ్శాంతి రపైశునమ్ దయా భూతే ష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్ (16—2)(27) గౌతమస్మృతి-4-22-24మా (2)తే దశ మాతృ పితృ వి త్యన్వాఖ్యాయ ప్రవర్తేయు రాదశమా త్పురుష దితి హ్యాహ । య ద్యబ్రాహ్మణీ మధిగచ్ఛేయు ర్బ్రాహ్మణ్యే వాధ్యాసం దశ సంపూరయేయుః । అప్యరంత్య యుతః స్మరేయుః—శ్రౌతసూత్రమ్ (2)ధర్మచర్యయా జఘన్యో వర్ణః పూర్వం పూర్వం వర్ణ మాపద్యతే జాతిపరివృత్తౌ. 5—11—10) అధర్మచర్యయా పూర్వోవర్ణో జఘన్యం జఘన్యం వర్ణ మాపద్యతే జాతిపరివృత్తౌ 5—11—11

జూదము ఇంద్ర శూద్రపాకము ఈ మొదలగునవి నిషిద్ధములు

బ్రహ్మపురాణమున

పునర్వివాహము, జ్యేష్ఠాంశము, గోవధ భ్రాతృజాయ, కమండలువు, విధవకుఁ బుత్రుఁడు పుట్టకున్న మఱఁదిని నియోగించుట, బాలికనుగాని అక్షతయోనినిఁ గాని మఱొకని కిచ్చుట, వర్ణేతర స్త్రీ వివాహము, అతిథి పితృ దేవతల కొఱకు గోవధ మొనర్చుట వీనిని నిషేధించుచున్నది

ఈ వర్జ్యధర్మము లన్నియు ప్రాచీనాచరితములని సువ్యక్తము. ధృష్టుఁడు రథీతరుఁడు అగ్ని వైశ్యుఁడు యౌవనాశ్వుఁడు హరిశ్చంద్రుఁడు హర్యశ్వుఁడు ఈ మొదలగువారి కొమారులు క్షత్రియులయినయులును, పిదప బ్రాహ్మణులయి గోత్రకారులుగా గూడ నయినటులును విష్ణుపురాణము రెండవ యంశమున జూపట్టెడిని దీని నంతయు పరిశీలించి చూచుచో—వర్ణ వ్యవస్థ నేటివలె ప్రత్యభివృద్ధికిని ఆతంకముగాక మనుజుల కుండవలయు సర్వస్వాతంత్ర్యమునకు ఊఁతకోలగా నున్నదని గ్రహింప వీలగుచున్నది కొంతకాల మీ రీతి బోవఁగా గట్టుదిట్టము లే హేతువులచేతనో యెక్కుడయినవి ఆ ప్రాచీనాచారముల నెవ్వరో యడ్డియుందురు ఆ యాతంకములవలన భరతఖండమంతయు వచలాయమానమైపోయినది ఇపుడు మన మా ప్రాచీనాచారముల వర్జించిన వానిని గూర్చి విచారింపవలసియున్నాము

కల్కిపురాణమున

మహాభారత యుద్ధాంతకాలమునందు సహభోజనములందును వివాహ సంబంధములందును ఒండొరుల పరమైత్రి కల బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులలోఁ జాలమంది ప్రాణిహింసనము కల యజ్ఞాది క్రియలనుండి విముఖులై బహు భార్యా వివాహమునేకాక ఏకపత్నీ వివాహమును గూడ విడిచి మాంసమద్య నిషేవణమును బరిత్యజించి నూతనముగా జైనమతమను నొక మతము గల్పించి జైనులైరి అని కలదు దీనింబట్టి చూడఁగా ఈ జైనులే పూర్వాచారములు బరిత్యజించి నవీనాచారముల నెక్కొల్పినటుల సువిస్పష్టము బుద్ధుని ధర్మములఁ గూర్చి చెప్పు సమయమున కల్పిత 'వివాహః కామాయతనమ్' (పెండ్లి కామమునకు కిల్లు) 'మద్య మాంస నిషేవణమ్ రాగ మోహ హేతుః' (మద్య మాంససేవ రాగ మోహములకుఁ గారణము) 'ధనం లోభ కారణమ్' (ధనము లోభమునకు మూలము) అని వీనిని నిషేధించినది పరోపకారము మాతా పితృ శుశ్రూష గవాది పశుసేవ అనాథ జన సహాయము పేదలమీఁ సన్న్యాసము ముఖ్యధర్మము లని ధమ్మపదము చెప్పుచున్నది ఈ ధర్మములన్నియు జైన బౌద్ధ నాస్తిక సాధారణములు గతానుగతికములుగా వచ్చు ప్రాచీనాచారములఁ దొలఁగించుకొని ఈ ధర్మముల నెంకొయ్యుకొని జైనాది నాస్తికులు ప్రాచీనాచార పరాయణ సంఘమునుండి వేఱుపడి బాహ్యులయి క్రమముగా వారి మతము బెంచికొనిరి. ప్రతి మతమునకు అభివృద్ధినొందఁ గొంతకాల మావశ్యకముకావఁ బెరిఁగి పెరిఁగి బుద్ధుని చేతను, జైనులచేతను తుదకు ప్రతిష్ఠితము లయినవి. వైదిక మతాధిక్యము వారలకాలమునఁ దప్పునటులు కానిపించెను కావున వైదికులు కూడఁ దమ మతమును సంస్కరించికొనవలసి వచ్చినది. బౌద్ధ లిచ్చు వాదత్తులు ఖండింప వీలులేకపోయెను. వారి ధర్మములు వారికే తప్పుగాఁ గనిపించెను హింస విధవావివాహము మద్యపానము మాంసనిషేవణములఁ గూర్చి బౌద్ధులు చేసిన దూషణమువలన వారు మేలుకొనిరి. ధర్మపరీక్ష యను గ్రంథమునఁ అమితగతి యను నొక బౌద్ధుఁడు—

8) మాతా వివాహ్యమానా స్వవరేణ స్వైవ వీక్షితా
వినివేద్య స్వసంబంధం మయా పృష్టా ప్రోథవా
అచక్షత న దోషోస్తి వరేణా స్యా వివాహనే
ద్రౌపద్యా. పఞ్చ భర్తారః కథ్యన్తే యత్ర పాణ్డవా
జనన్యా స్తన కో దోష స్తత్ర భర్తృద్వయే సతి
ఏకదా పరిణీతాపి విపన్నే దైవయోగతః
భర్త ర్యక్షతయోని స్త్రీః పునస్సంస్కార మర్హతి
ప్రతీక్షేతా ష ట్వర్షాణి ప్రసూతా వనితా సతి
అప్రసూతా త్ర చత్వారి ప్రోషితే సతి భర్తరి
పఞ్చ స్వేషు గృహీతేషు కారణేసతి భర్తృషు
న దోషో విద్యతే స్త్రీణాం వ్యాసాదీనా మిదం వచః

(ఓ తపోధనులారా! నా తల్లి ఇంకొకని బెండ్లియాడుచున్నది. దోషము కలదని తెలుపుఁడు. ద్రౌపదికి పాండవు లైదుగురు భర్తలు. ఇరువురైన యెడల నీ తల్లి కేమి దోసఁగు? ఒకతూరి పెండ్లియైన దైవికముగా భర్త చనిపోయినచో అక్షతయోని యగు స్త్రీకి పునర్వివాహము విహితము. భర్త పరదేశ మేఁగుచో సంతు కల యాఁడుది యారుమేండ్లును—లేనిది నాలుగేండ్లును—ఎదురు చూడవలయును కారణ పురస్సరముగా నీ యైదుగురుభర్తలయెడ స్త్రీలకు దోషములేదని వ్యాసాదులుపలికిరి.) అని ప్రాచీనాచారముల నిందించినాఁడు. ఈరీతిగాఁ బెక్కురు జైనులును దూషించియున్నారు. ఆ కాలమున నీ యాచారములను రోసినవారు బౌద్ధులుగనో, జైనులుగనో మాఱిపోయిరి. వారు వేదములఁగూడఁ గొన్ని యెడల బహిష్కరించిరి మద్యమాంస నిషేవణము మానిరి. బహుపత్నీ వివాహము ఏకపత్నీ వివాహము విధవా వివాహము తుదకు

వివాహమును గూడఁ బోనాడిరి జనుల కందఱకు వారి యెడ విశ్వాస ముదయించెను. ప్రాచీను లేమి చేయుదురు? తమ మతమును బరిష్కరించుకొనవలసి వచ్చినది పురాతన దురాచారముల మాని ఆ కాలమునకుఁ దగినటులు వేద శాస్త్రములకు వ్యాఖ్యానములు వ్రాసి నూతనములగు స్మృతులను బురాణములను రచించుకొని ప్రచ్ఛన్న బౌద్ధులయి వ్యవహృతమగు వేదములను రక్షించుకొనిరి కలివర్జ్య ధర్మము లన్నియు క్రీ. శ. 4 లే. 5 శతాబ్దినుండి ఆచరణములోనికి వచ్చినవి ఈ విషయము స్ఫుటముగా సూత్రములందును స్మృతులందును భాష్యములందును జూపట్టుచున్నది.

ఈ పర్యాలోచనము మనకుఁ దాఱుమాఱు లొనరించుచున్నది ఏలన—నేటికాలమున ఆస్తికుల మనువారు ఏ యాచారముల నవలంబించుచున్నారో వానికి నాస్తికులు మార్గదర్శకులు ఈ యాస్తికులు తమకు నాస్తికులు మార్గదర్శకులని యొప్పుకొందురా? నేటి సంఘ సంస్కర్తలు నాస్తికు లీ యాచారములకు విరోధులని చెప్పిన విశ్వసింతురా? కాని గ్రంథములఁ బరిశీలించుచో నాస్తికులే మార్గదర్శకులని దృఢప్రమాణములు కానిపించుచున్నవి విచారించఁగా నేటి యాస్తికులే పురాతన వేద స్మృతి విరుద్ధ వర్తనముల నాచరించుచుండిరనియు, నేటి సంఘ సంస్కర్తలే పురాతన స్మృత్యనుయాయులనియుఁ దేలక మానదు. లెస్సగాఁ బరిశీలనము చేయనిచో ఎది తప్పు ఎదియొప్పుగాఁ గానిపించి తీరును నాస్తికు లీ విధముగా సంఘమునకుఁ బవిత్రత్వము తెచ్చియున్నారు ఈశ్వర సద్భావము మాత్రము వారికి గిట్టదు.

10 ఈ ధర్మము కల పద్యములు వేయున్నవి, ఆంధ్రలోకమున వాడుకలో నున్నవి.

Roopkala

సురేష్ పిక్చర్స్

SP

ప్రతిజ్ఞా పాలన

దర్శకత్వం: సి.యస్. రావు, B.A., LITT., నిర్మాత: D. రామానాయుడు

VIJAYA PUBLICITIES

శంకరమతమున జగత్తు అసత్యమా?

కావ్యతీర్థులు : బంకుపల్లి మల్లయ్యశాస్త్రులుగారు

[1921 దుర్మతి సంవత్సరాదిసంచికనుండి]

అద్వైతులేమి, ఇతర మతస్థులేమి, ఈ మతభేదము పాటించని పాశ్చాత్య పండితులేమి "శ్రీ శంకరులవారు బ్రహ్మ సత్యము జగత్తసత్యము అని అన్నారు." అని అనుకున్నారు. కాని శంకరుని భాష్యము లన్నియుఁ బరిశీలింపగా నా బుద్ధి కట్లు తోఁచలేదు. బ్రహ్మ సత్య మను నంతవరకు నిర్వివాదమే. కాని జగత్తు మాత్రము అసత్యమని చెప్పినట్లు కానరాదు. ఏమన? కొన్నిచోట్ల—జగత్తులో జీవుని విషయమై చెప్పినవి కొన్ని భాగములు, వియదాది ప్రపంచము విషయమై మఱికొన్ని భాగములును—కావచ్చును. అసత్యములని తోఁచు భాష్యము లన్నియు జీవ విషయములుగా సమన్వయముచేయుటకే వీలుగా మన్నవి. వియదాది ప్రపంచము విషయమై వ్రాసిన భాష్యము లెంతమాత్రమును అసత్యత్వమును జెప్పవు.

కొన్ని యెడల 'నిది పరమార్థ విషయము కాదు' అంటే—అసత్యము అని యర్థము చేసుకొనుటచే నీ భ్రమ వచ్చినట్లున్నది. మరి దీని యర్థము నా మతమున నెట్లంటే ? పరమార్థము-మోక్షము. అర్థములు-ధర్మము, కామము, అర్థము, మోక్షమును. అందు నుత్కృష్టార్థము మోక్షమును గనుక యది పరమార్థము అని. ఇట్లైన నా యా యా చోట్ల "నిది పరమార్థ విషయము కాదు" అంటే మోక్ష విషయము కాదు అనియే అర్థము చెప్పితే సరిపడును. అంతేగాని దానికి 'ఇది సత్యము కాదు' అని అర్థము చేయరాదు. ఇట్లున్నందువల్ల నే భాష్యమును విరోధించదనియే నా నమ్మకము. దృష్టాన్తము లన్నో యుభయ వాదములకును ఆధారములుగా గానుపించును. అయినను స్వప్నాది దృష్టాన్తములు జీవపరములుగాను, మృద్ఘటాది దృష్టాంతములు వియదాది ప్రపంచ విషయములుగాను, సమన్వయించుట సులభము. న్యాయ్యము.

అయితే జగత్తు అసత్యము కానప్పుడు అద్వైతసిద్ధి యెట్లని శంకింపవచ్చును. ఆశంక అనవసరము. అద్వైతమంటే జగత్తులేదని యర్థము భాష్యములో నెక్కడను జెప్పలేదు. మరేమన్నారంటే "ఏక మేవా ద్వితీయం" అను శ్రుతికి మరియొక చేతన పదార్థము లేదని యర్థము జెప్పినారు. కాని, అచేతనమైన జగత్తులేదని చెప్పలేదు. జగత్తున్నను బ్రహ్మకు సద్వితీయత్వము రాదని "నచ నభసా సద్వితీయత్వ"మను భాష్య గ్రంథములో స్పష్టముగా వ్రాసిరి.

అలాగు జగత్తునే ఒప్పుకొననప్పుడు అధ్యాస భాష్యమే సమన్వయింపదు. ఏమన—రెండు వస్తువులు ఒప్పుకొన్నప్పుడే యధ్యాసము. లేకుంటే అధ్యాసము సంభవించదు. అది లేనప్పుడుతత్పరిహార ప్రయత్నము నిష్ఫలము.

అయితే సాంఖ్యాది మతములకు అద్వైతమునకును భేదమేమి అందురా? వలసినంత భేదమున్నది. వారు బ్రహ్మ భిన్నముగా మఱియొక యచేతనమును ఒప్పి, అది స్వతంత్ర మన్నారు. మఱియు సత్యమైన చేతనాంతరమును గూడ ఒప్పుకొన్నారు. అద్వైతు లట్లుకాదు. వీరు చేతనాంతరమును ఒప్పరు సరే కదా, ఈ జగత్తు కూడా బ్రహ్మలోనే యున్న దందురు. అదియును స్వతంత్రము కాదు; బ్రహ్మాధీనము అందురు. కాన నద్వైతమునకు భంగము లేదు. జగత్తు బ్రహ్మలో నొక్కభాగమయితే బ్రహ్మసావయవమా? వికారము చెందునా? అని శంకించినప్పుడు సమాధానమేమంటే—అవును. వికారమును జెందును. కాని బ్రహ్మమాత్రము నిరవయవమే. ఏదేది వికారము జెందునో అయ్యది తప్పక సావయవముకాక తీరదు అనుయుక్తి బ్రహ్మ భిన్న పదార్థములకే కాని బ్రహ్మ విషయమై చెల్లదు. యుక్తి యెప్పుడును బ్రహ్మను చెప్పలేదు. బ్రహ్మను జెప్పునది యొక్క శ్రుతియే యని భాష్యములోనే శంకరులవారు వ్రాసియున్నారు.

అది ఉపాసనార్థముగాని పారమార్థికము కాదన్నారే అందురేమో! అవును—నా యర్థము యొప్పున గూడ నట్లే. కాని ఉపాసనా విషయ మంటే అసత్యమని మాత్రము అర్థము కాదు. అట్లయిన బృహదారణ్యక భాష్యము విరోధించును—దానిలో ప్రాణోపాసనను చెప్పుచు శ్రీ శంకరుడు ఉపాసనార్థమై చెప్పిన విషయము యథార్థమేగాని అయథార్థ మెంత మాత్రమును గాదన్నారు గనుక. ఇదిగాక, విజ్ఞానవాదమును ఖండించుచు నాచార్యులవారు బాహ్య ప్రపంచమైన, స్తంభ, కుడ్య, ఆదికము—భావ పదార్థమే గాని అభావ పదార్థమని ఎంతమాత్రమును అనరా దన్నారు. అసత్యమైనప్పుడు అభావ పదార్థమనియే వ్రాసియుందురు.

మఱియు, కార్యము ఉత్పత్తికి బూర్వము కూడ సత్తే అని చెప్పుటచేత—ఉత్పత్త్యనంతరము గూడ సత్తే అని స్పష్టముగా సత్కార్య వాదమునే స్థాపించినారు. కార్య మన్నది జగత్తే. శంకరుని మతమున అది సత్తే. అది యెన్నడును అసత్తు గాదు. అసత్తయితే స్వప్న దృష్టాన్తమును తీసికొని, 'స్వప్నమునకు జాగ్రదవస్థలో బాధ కలుగుచున్నది. జాగ్రదనుభూతవస్తువున కే యవస్థలోను బాధ లేదు.' అను "వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్" అనుమాత్ర భాష్యమును సూత్రమును నెట్లు సమరుస పెట్టగలరు?

ఇక బ్రహ్మాత్మైకత్వజ్ఞానము కలిగేవఱకును, జగత్తు సత్యము గానే కనుబడును అని శంకరులవారంటే కొందఱు, చిగుళ్లకు చేవలెక్కించి, తరువాత నసత్యము అని యర్థము చేసి, కావున, నెప్పుడును అసత్యమే యనుచున్నారు. అది న్యాయ్యము కాదు. ఆయవస్థ మనస్సుకూడా లేని యవస్థ. అప్పుడు ప్రపంచ మిట్టిదని గోచరించు సాధనమైన మనస్సులేనిది ఇదమిత్థమని యెట్లు నిర్ణయింపగలరు? కాక జాగ్రదనుభూత ప్రపంచ మే యవస్థలోను బాధితము కాదు అని చెప్పుచుండగా—వీరెవరు తరువాత నసత్య మనుటకు? అది వీరి మతము కావచ్చును. గాని, శంకరమత మెంత మాత్రమును కాదు. అప్పుడు శంకర మతమున జగత్తుకు అభావమే, సుషుప్తిలో నెట్లో అట్లు. ఇందుకు "సత్త్వాచ్చావరస్య" అను సూత్రములో కారణమయిన బ్రహ్మ యేలాగు మూఁడు కాలములయందును సత్తో, యట్లే జగత్తు కూడ మూఁడు కాలములలోను సత్తేకాని యసత్తుకాదు అని చెప్పిన భాష్యము మరింత బలకరము.

ఇంకొకటి—జగత్తుసు అనాదులలో నొప్పి, యధ్యాసము అనాది—అనంతము— అని చెప్పుటచేత గూడ స్వాములవారి మతమున జగత్తునకు ప్రవాహ నిత్యత్వము కూడ అంగీకారమని చెప్పగలము.

మఱొక్కటి—బ్రహ్మలో 'శక్తి' అను జగద్బీజము దీపములో వెలుతురువలె నున్నది—అని చెప్పి, అది బ్రహ్మకంటె భిన్నమని అభిన్నమని, సత్తని, యసత్తని, సావయవమని, నిరవయవమని నిర్ణయింపలేము. అది యున్నందువల్ల బ్రహ్మకు దోషము రాదు. బ్రహ్మకు శక్తికినిగల సంబంధము వైశిష్ట్యము కాదు. మిథ్యా సంబంధము అని తమ "సర్వ వేదాన్తసార సంగ్రహ" మను గ్రంథమున వ్రాసియున్నారు. మిథ్యాఅంటే—అనిర్వచనీయ మన్న యర్థమే గాని యసత్యమని విద్వాంసు లెవ్వరును అనరు. కనుక జగత్తు అసత్యమని శ్రీ శంకరులవారి మతము కాదు.

కానుఁగు చెట్టు

పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు

[1921 ధుర్మతి సంవత్సరాదిసంచికనుండి]

నక్కదోసకాయ యూరుఁగాయ, గోఁగుకూరపచ్చడి, బఱ్ఱె పెరుఁగు అంతే. అంతకంటె నక్కడ నేమి దొఱకును? అవే పంచభక్ష్య పరమాన్నములు. ఇట్లను దినము వేళపాళ యనిలేక కొర్నిపాటి సుబ్బరాజుగా రన్నప్రదాన మాచరించుచుండిరి. అన్నము తప్పయున్నను. విస్తరి బొడ్డుమేడియాకు విస్తరి. ఉప్పు తోతియున్న నీరు దిగుడు బావి నీరు. ఇప్పటి మాటయా? దాదాపుగా మా తండ్రుల క్రిందటిమాట. ముప్పది సంవత్సరము లిట్లు బ్రాహ్మణుఁ డన్నప్రదాన మొనర్చినాఁడు. మహానుభావుఁడు. నిర్గర్వుఁడు. నల్వురు మోయఁదగిన చొప్ప మోపును తానే పొలమునుండి తలపైఁ బెట్టుకొని తెచ్చి బఱ్ఱెలకు వేయును. వాని పాలు పాలికాపులచేఁ బితికింపక తానే పిదుకును. ఇంట నందఱ కాతని భార్యయే వంట చేయును. వంటలక్కలు కాని నీళ్లబ్రాహ్మణులు కాని వారి కెవ్వరును లేరు. ఉంచుకొనవలసిన యావశ్యకతయు వారికి లేదు. తమ ఇంటిపని నొకరిచే జేయించుట వారు తప్పుగ భావించుచుండెడివారు. పచనాదికృత్యములను బైవారిచేఁ గూలిపెట్టి చేయించిన యెడల నతిథిపూజాఫలము పరిపూర్ణముగఁ దమకు సిద్ధింపదేమో యని వారికి భయము. పాలుమాలిక లేక, యొడలు దాఁచుకొనక భూతసంతుష్టి చేయుటయే పుణ్యకార్యమని నమ్మి వారట్లు చేసిరి.

మగనికిఁ దనకుఁ దవ్వెడు బియ్యము కుత కుత లాడించుటకే ఈ కాలపుఁ గులకాంతం కోపిక లేద. దొడ్డిలో దాసి పిధిగుమ్మములో సేవకుఁడు. ఇంటిలో వంటలక్క. ఇంత పైబలగ మున్నఁగాని యాలుమగనికంటె నెక్కువలేని ఇద్దఱి కాపుర మీ దినములలోఁ గడచేరకుండ నున్నది. వంటపాలిలో వారవైచిన బట్ట ఉతుకునిపాలు. పెరటిలోఁ బాఱవైచిన తప్పెల దాసిపాలు. పడమటింటిలోని పప్పు నేయి సామాను బావనక్కపాలు. అమ్మగారు పడకటింటిలో నారంగజేబు నవలను జదువును నావులింతలపాలు. అయ్యగారు రణాటిళ్లపై నంతకములతో నప్పులపాలు ఇంతే కదా ఇప్పటి సంసారముల సౌభాగ్యము! అతిథిపూజ లేదు సరే కదా—పతి విస్తరిలోఁ బచ్చడి మెతుకులయినఁ జేసిపెట్టిన దేది? వంట ప్రొయ్యియొద్దఁ గూరుచుండు నెడల మొగము మెఱుఁగు కఱఁగి పోవునప్పుడు మగని మొగాన నింక ముద్దులేకాని మఱియేమున్నది? ప్రాపయతి మంజరీ ద్విపదలో నుండ నప్పునో లేదో తెలియునుగాని, నిప్పుడికిన తఱువాత నుప్పువేయవలయునో—యుడుకక ముందు వేయవలయునో తెలియదు ఉండలు బిళ్లెడు గాయలు కాకుండ నత్తెసరువేయఁగల యమ్మగా రన్నపూర్ణాదేవిగారు. వంటయింటిలోని ప్రాణహాతులతోను బజారులోని కారపుబూనతోను గాపురము లెట్లో జరుగుచున్నవి జరుగక మానునా? కాలచక్రము నెవ రడ్డగలరు? ఆయు వుండగా నెవరేమి చేయఁగలరు? మగల బ్రదుకులే ఇట్లు తిగవాఱుచున్నప్పుడు మఱఁదుల, బావల, యత్తల బ్రదుకు లడుగవలయునా?

కాని యాహా! ఏమి దుర్గమ్ము!! దూపాటి సీమనుండి వచ్చినవాఁ డొకఁడు. నల్లమలనుండి వచ్చినవాఁ డొకఁడు. కోనసీమనుండి వచ్చినవాఁ డొకఁడు. పలనాటిసీమనుండి వచ్చినవాఁ డొకఁడు. ఇట్లందఱు యతిథులై రాగా, వారి కందఱకు బహు పరిశుభ్రముగా వండి, భర్త కుట్టి సిద్ధపఱచియుంచిన యాకులలో వడ్డించి, వారు సంతుష్టిగఁ భుజించిన తరువాతఁ దాను భుజించును. ఇట్లొక్క దినమా? ఒక్క మాసమా? ఒక్క సంవత్సరమా? ఆఁడుదాని పరిపూర్ణ సహాయము లేకుండ బ్రహ్మదేవుఁడైన నన్నప్రదాన మాచరింప లేఁడు. అన్నప్రదాన పుణ్యమంతయు నంగనదే!

ఇక నీ యతిథులకు సాయంకాలమున మూఁడుగంట లగుటతోడనే—అనుపఁగాయ దినములలో తంపటవైచిన యనుప గుగ్గిళ్లు—లేఁజొన్న కంకుల దినములలో నూచ బియ్యము—మొక్కజొన్న పొత్తుల కాలములో మొక్కజొన్న పొత్తులు—ఇట్లు ఏ యే కాలములో నేది వచ్చునో—యది యల్పాహారముగ వారి యెదుటఁబెట్టి తాను చే గుడ్డమంత గంటము చేతఁ బుచ్చుకొని, తాటియాకులపై భాగవతమో, హరివంశమో మరేదియో యా సుబ్బరాజుగారు వ్రాసికొనుచుండును. ఇట్లాతఁ డెన్ని గ్రంథములో వ్రాసినాఁడు కవీశ్వరు లాతనికిఁ గన్నులు గట్టినట్లుందురు. తిక్కన సోమయాజి యాఱడుగుల పొడుగువాఁడని—గ్రద్దముక్కు కలవాఁడని—నడుము కట్టులోఁ బాఱ కత్తి కలవాఁడని కాలిన మొక్క జీడివన్నె రంగువాఁడని యాతఁడా యతిథులతోఁ జెప్పుచుండును. చేతిలోనున్న యనుపపప్పు ముందుఁ గథలోనున్న కాలినమొక్క జీడి వన్నెక్కువ రుచింపకుండుటచేఁ గాఁబోలు వా రా మాటలను గణింపకుండెడివారు. తిక్కన సోమయాజిగా రిట్లుండెనని మీకెట్లు తెలిసినదని యాయన నెవ్వరు నడుగలేదు. అడిగిన యెడల గారణ మాయనకు మాత్ర మేమి తెలియును? అట్లాయనకుఁ దోచుటయే కారణము. పింగళి సూరన్నగారికి ముందు దంతములలో నొకటి పడుగని యొకటి పొట్టియని చెప్పును. ఆయనకు అలాగున గనబడుచుండగ నెవరు కాదనఁగలరు? ఒకనాడు తాను తన భార్యయుఁ బండుకొని యుండగాఁ దాను "దుర్గా! పోతరాజుగా రెట్లుండురని నీ యభిప్రాయ?"మని యామె నడిగెను. ఈ ప్రశ్న యామె కెందులకో బోధపడదు. "పొడుగుగాను, సన్నముగాను నుందురని నే ననుకొందును" అని యామె బదులు చెప్పెను. భర్త యడిగిన నడుగుమగాక! భార్య కీ ప్రత్యుత్తర మెందులకో యంతకంటె బోధపడదు. "అలాగునఁ గాదు సుమీ పొట్టిగా నుండును తగు మాత్రమైన బొజ్జగలిగి యుండును" అని భర్త బదులు చెప్పెను. కొనని, కాదని, భార్యా భర్త లిట్లొక్క నిముసము సంభాషించుకొన్నపిమ్మట భర్త—"నే నన్నమాటయే నిజమగునెడల—నదిగో—గోడబల్లమీఁదఁ బెట్టిన మద్దెల యున్నదే అది గణగణ మ్రోఁగును" అనునరి కేదైన ఎలుక దానిని గదల్చెనో మరేమైన జరిగెనో తెలియదు కాని, మద్దెల గణగణ మ్రోఁగెను. అంత నాతఁడు మహానందముగ లేచి మద్దెలను క్రిందికి దింపి దానికి బూజ లొనర్చి పోతరాజుగారి మద్దెలయని దానికిఁ బేరిడి పోతరాజుగారి గజేంద్రమోక్షాది గాథలలోని పద్యము లన్నియు గీర్తనములుగాఁ బాడుకొనుచు మద్దెల వాయించుకొనుచుండెను ఇది జరిగి యిరువదేండ్లు దాటినది. అల్పాహార కాలమునం దీ కథ యతిథులకుఁ బ్రతిదినము చెప్పును. అట్లు కొంతసేపు చెప్పి—

క. "పలికెడిది భాగవతమఁట
పలికించెడివాఁడు రామభద్రుండఁట నేఁ
బలికిన భవహరమగునఁట
పలికెద వేఱొండుగాథ పలుకఁగ నేలా?"

యను పద్యమును చదివి "ఆహా! మహానుభావుఁడు! ఎంత మృదులముగా—నెంత లలితముగా—నెంత మనోహరముగాఁ—జెప్పినాఁడో"యని కన్నుల నీరు బలబల రాల్చుచుండును. ఉపవసియ్యవుఁ బదముచేఁ దొంగిలు గార్చుచున్న భక్తప్రియులకుఁ బోతరాజుగారి కవిత్వ మప్పుడు కావలయునా?

ఇట్లు కొంతకాల మత్యుచ్ఛ్రయముగా నా సంసారమునకు దినములు జరిగినవి. కాల మొక్కరీతిగఁ గడచునా? వర్షములు వెనుకఁ బట్టినవి పంటలు తగ్గిపోయినవి క్షామము తలసూపినది. అందువలన నతిథులు మఱింతవచ్చుచున్నారు. అందఱకు సంతుష్టిగఁ బెట్టుచునే యున్నాఁడు. అప్పులు చేసినాఁడు—పాటి పెరళ్లమ్మినాఁడు ఇళ్లమ్మినాఁడు. ఇంటిలో బాత్రసామగ్రి నమ్మినాఁడు కోటప్పకొండ మ్రొక్కుతో సంబంధించిన తన యెడమకాలి వెండి కడియ మమ్మినాఁడు. అమ్మగా మిగిలిన రెండు గేదెలు కూడఁ జచ్చిపోయినవి ఇంటిలో నేమియు లేదు మట్టమధ్యాహ్న మగునరి కిద్దఱతిథులు వచ్చినారు ఇంటిలో నరసోలెడు గింజలు లేవు అప్పుడు భార్యయొద్ద కాతఁడు పోయి యిప్పుడు వచ్చిన యతిథులను బూజించు టెట్లు?— అని యడిగెను పసుపురాచిన దారమును మెడను గట్టుకొని మంగళసూత్ర మిచ్చి "ఇది యమ్మి వారికిఁ గావలయు సామగ్రి తెండు అమ్మాయి చద్దియన్నము తినినది. మన మీ దినము భుజింపవలదు వారికి సాయంకాలము కాకుండ భోజనముపెట్టి పిల్లను దీసికొని రాత్రి యెటకైన బోవుద"మని భార్య పలికెను మంగళసూత్రమునకు రెండు వరాలు కాఁబోలు వచ్చినవి. కొంత వ్యయపరచి యా యతిథులకు సంతుష్టిగా భోజనముపెట్టి శిష్టాన్నము కొంత సాయంకాలమునఁ గూఁతునకుంచిపెట్టి తాము తినక, వా రా రాత్రి యెవ్వరితోడను జెప్పకుండ వెడలిపోవఁ బ్రయత్నించిరి. కాని, ఈ యూరమన్న యొక సంపన్నుఁడీ యంశమును గర్ణాకర్ణిగా విని యాయనయొద్ద కా రాత్రి వచ్చి "సుబ్బరాజుగారూ! మీకు దుర్దినములు వచ్చినవి. దరిద్రతకంటె దుస్స్థితి లేదు మిమ్ము నేను గనిపట్టుదును. మీ రెక్కడికిని బోవలద"ని చెప్పెను. "ఓ యబ్బ! దుర్దినములు మాత్రము మమ్మేమి చేయఁగలవయ్యా? దరిద్రము పోతరాజుగారు పడలేదా? ఆయనకంటె మే మెక్కువవారమా? ధర్మబుద్ధిచే నొకరు నా కింత పెట్టఁగ నేను దినువాఁడను గాను. పోతరాజుగారిని రక్షించిన యొంటిమిట్ట కోదండరామమూర్తి మమ్మేల రక్షింపకుండును?

అడవులబట్టి పోవుదుము నాయనా! పోతరాజుగారు "అడవి రక్షలేని యబలుండు వర్ధిల్లు రక్షింతుండు మందిరమునఁ జచ్చు"నని చెప్పినారు నన్నడ్డు పెట్టకుము. కాని నా దొక్క కోరిక యున్నది ఎవ్వరైన పథికులు నన్నువెడల నీవు వారిని చేతనగునంతవఱ కాదరించుచుండుము. అట్లు చేయునెడలఁ బోతరాజుగారు సంతసింతురు" అని చెప్పి యాతని పంపివైచి, ఇదివఱకుఁ దాను వ్రాసిన తాటాకు గ్రంథము లన్నియు నటుక మీఁదఁ బదిలముగా దాఁచి, తాను వ్రాసిన పోతరాజుగారి భాగవతమును దేవతార్చనను బెట్టెతోఁ గూడ నంగవస్త్రమునఁజుట్టి తలపైఁ బెట్టుకొని, పోతరాజుగారి మద్దెం పీఁటను గట్టుకొని, గంటము మొలలో బెట్టుకొని, కూఁతునెత్తుకొని, భార్యచేయి పట్టుకొని—

కం॥ శ్రీకంఠ చాపఖండన
పాకారి ప్రముఖ వినుత, భండన విలస
త్కాకుత్స్థ వంశ మండన
రాకేందు యశో విశాల రామనృపాలా.

యని పఠించుకొనుచు వెడలిపోయెను.

2

అది మహమ్మదీయుల రాజ్యము ఆ యూరి పేరేదో తెలియదు. జోడుగుఱ్ఱాల బండిమీఁద నవాబుగారు బయలుదేరి—'కాసు' తోఁటఁ జూచి తిరుగ నింటికిఁ బోవుచున్నారు. ఆ దారిలో నొక బ్రాహ్మణుఁడు నిలువఁబడియున్నాఁడు గుఱ్ఱపుబండి వచ్చుచున్నది. "ఓయబ్బా! ఆపవయ్యా బండి! ఒక్కటే పరుగా?" యని బండివాని కాతఁడు కేక వైచెను. బండియాపక యాతఁడు తోలుకొనిపోవుచుండగా నా బ్రాహ్మణుడు గుఱ్ఱపుఁ గళ్లెములను బట్టుకొని బండి నాఁపెను. గుఱ్ఱములు బెదరుచున్నవి కాని వానిని గదలనీకుండ నాతఁడు పట్టుకొనియున్నాఁడు ముందుఁ గొంతదూరము పోయిన తురుఫు సవారులు వెనుకకు దిరిగిరి. మరికొందఱు జనులు మూఁగిరి. నవాబుగారు బండి దిగినారు ఆయనయొద్ద కాతఁడువెళ్లి "మాయబ్బా! నీ వేనటయ్యా! ఈ చుట్టుపట్ల పాలాలకంతకును రాజవు? నవరేకాని, నాకేమైన భత్యమేర్పాటు చేసి, తాటాకు గ్రంథాలు వ్రాయనవరాదటయ్యా! నాకు జరుగుబాటుగను మందును నీకు ఖ్యాతిగను మండును. సుఖముగా గూరుచుండి వ్రాయుదును నీ కచ్చేరీలోనికి వచ్చి రాసీయరవి నిమ్నఁ జాచుట కీడకు వచ్చినాను ఎవరేమి చెప్పుకొందురో వినవచ్చును. బండి నిమ్మళముగాఁ దోలించుకొనరాదయ్యా" యని నవాబుగారితో ననియెను బ్రదుకు దెరువు కొఱకుఁ బ్రభుని ప్రథమమున సందర్శించినప్పటి సంభాషణ మిట్లున్నది. పాపము! భటత్వ మెఱుఁగునా? ప్రభుత్వ మెఱుఁగునా? మన్నన యెఱుఁగునా? మార్దవ మెఱుఁగునా? మర్యాద యెఱుఁగునా? మాట తిరెఱుఁగునా? అయ్యో! వట్టి జానపదుఁడు. రూపమున మోటు. వస్త్రమున మోటు. పలుకున మోటు వట్టి నిష్కల్మషుఁడు. అమాయకుఁడు. మనమున నొకటి నోట నొకటి యున్నదా? శుద్ధ సత్యకాలపువాఁడు. ఋషి విగ్రహుఁడు. హరి హరి! ఇప్పటి ఇంద్రజాల మహేంద్రజాల మహామహోపాధ్యాయులలోని వాఁడా? ఇప్పటి వారిలోఁ గొందఱు సత్యసంధులకుఁ దక్క దఱచుగా నెవ్వరినిఁజూచినను నోసలు వెక్కిరింపు. నొరిగిలింపు. మొగమెదుట నమస్కారములు. వెనుకఁ దిరస్కారములు. పలుక తేనెపట్టు— పిడికిలి కోలపట్టు. పెదవిని మందహాసము. హృదయమునఁ జంద్రహాసము' అతఁ డిట్టి వారిలోవాఁడా? తన కుపకారపుమాట యేదో యెఱుఁగఁడు ఎదుటివాని కపకారపు మాట యేదో యెఱుఁగుడు. మనసులో నేది సత్యమని తోఁచునో యది పైకి రావలసినదే. ఆ వచ్చుటలో నొక పొంపు లేదు సంతన లేదు. నీటులేదు మాటలేదు. వట్టి కఱ్ఱపడి కంకరరాతి పాకముతో రావలసినదే! అతఁ డనినమాటలు విని నవాబుగారు కొంత విశ్చేష్టితులై యూరకుండిరి నవాబుగారివంటి వానిని సుబ్బరాజుగారెట్లు చూడ లేదో, సుబ్బరాజుగారివంటివానిని నవాబుగా రట్లు చూడలేదు "మాయబ్బ అదేమి మాపయ్యా!

'కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే
వారేరీ సిరి మూఁటకట్టుకొని పోవంజాలిరే భూమిపైఁ
బేరైనం గలదే శిబిప్రముఖులున్ బ్రీతి యశస్కాములై
యీరే కోర్కులు వారలన్ మఱచిరే! యిక్కాలమున్ భార్గవా'

యని పోతరాజుగారు సెలవిచ్చి రయ్యా! అడుగక యఱువదియేండ్లు కడిగినా నయ్యా! నీ పొలాలన్నియు నాకూఱకే యిచ్చినను నా కక్కఱలేదు ఏదో కొలువు చేయించుకోనయ్యా! ఎందులకింత యోజన? నీవిచ్చు భత్యము నాకేమియు నక్కఱలేదు వింటివా? పూట కొక్క యతిథి కన్నముపెట్టి మిగిలిన గంజితో నా కూఁతురును రక్షించుకొందును నేను నా భార్యయు బస్తుండెదము కాదేని కాయయో కసరో తినుచుందుము. మా మాటకేమి?" అని బ్రాహ్మణుడు పలికెను. ఇంకను నవాబుగారు నిర్వ్యగ్రుడ్లు వైచుకొని చూచుచుండగా "నీతో నాకేమి పోనయ్యా—రాజన్నప్పుడు పోతరాజుగారే రాజుగాని నీ వెక్కడి రాజవయ్యా" యని యాతఁడు పోఁబోవుసరికి నవాబుగారు భటులకుఁ గనుసన్నచేసిరో యేమో కాని నల్వురు భటులు సుబ్బరాజుగారిని మన్నములోని కెముకలేకుండఁ గొట్టిరి. సుబ్బరాజుగారు రామ రామ యనుచు నా దెబ్బలన్నియు నే మాత్రము తిరుగుబాటయిన లేకుండ కన్నయినఁ జిట్లించుకొనకుండ సహించెను. మరియొక భటుఁ డింతలో వచ్చి యాయన జన్నిదమును ద్రెంపఁబోవగ నాతని నెత్తిపై తన గంటము మొదటితోఁ గొట్టెను. వాఁడు గిలగిలలాడుచుఁ గ్రిందఁబడిపోయెను అంత సుబ్బరాజుగారు కారాగృహమందుంపఁబడిరి నవాబుగారు తమ మహలునకుఁ బోయిరి.

3

స్ఫోటకపు వ్యాధుంచే విషూచి వ్యాధుంచే నా మహమ్మదీయ గ్రామమంతయు నిండియున్నది. జనులు కుప్పతిప్పలుగాఁ జచ్చుచున్నారు. బండ్లమీఁదవైచి శవములను దీసికొని పోవుచున్నారు. సుబ్బరాజుగారి కారాగృహమున కొక్క నలుబది బారల దూరములో నొక కానుగు చెట్టున్నది. అది వీధిప్రక్క నున్నది దానిక్రిందనే, దుర్గమ్మ యామె కూఁతుతో నివసించుచున్నది తనకుఁ, దనభర్త కన్నము లేకపోయినను ఏ జిరుగడమో కల్లపెండలమో తిని కాలక్షేపము చేయఁగలరు కాని, అయిదేండ్లపిల్ల యట్లు బ్రదుకు గలదా? ఆ పిల్లను సంరక్షించుట కామె యెచ్చటనైన దాస్యమున కొప్పుకొని చేయవంయును గదా? నెక్కడెక్కడఁ దిరిగినను సదుపాయమగు నొకరి దొఱకలేదు. తుద కొక్క యింట నెలకొక్కవరా జీతమున కొప్పుకొని యా యింటను స్ఫోటకపు వ్యాధిచే బాధపడుచున్న యొక కాంత కుదయమునుండి సాయంకాలమువఱకు నుపచారము చేయుట కంగీకరించెను మాసవేతనములోఁ దీర్చుకొను పద్ధతిమీఁద నొక్కమాడ ముందుగాఁ దీసికొని పిల్లదానికిఁ గావలయు సామగ్రికొని కుండలోఁ దెల్లవాఱకముందే రవంతవండి, కూఁతునకు బెట్టి దానిని దండ్రి గారాగృహము గుమ్మము వెలుపల విడిచి తాను సేవకుఁ బోవుచుండును. ఇట్లు పదునైదు దినములు గడవకుండ నామెపిల్లకు జ్వరము వచ్చెను పుచ్చుకొన్న మాడ కింకను రెండు దినముల సేవ బాకి యున్నది ఋణము తీర్చుకొనకుండ రాదనియు, నుచితముగ నెవ్వరి సొమ్మును దీసికొనఁగూడదనియు నా జ్వరము తోడనే పిల్లను గారాగృహాంగణమున విడిచి సేవకుఁబోయి యా బాకి తీర్చుకొని, యంతటినుండి సేవకు రాఁజాలనని చెప్పెను. పిల్లకు స్ఫోటకము వచ్చినది. రెండేఁడాకు లడ్డు కట్టుకొని యా చెట్టుక్రిందనే దాని చాటునఁ బిల్లను బెట్టుకొని కంటికి మంటికొక్కధారగా నేడ్చుచుండును. తండ్రి కారాగృహమందు భిక్షాన్నవరాణమును జదువుకొనుచుండును. ఇట్లుండగా బైఁట చాటున గుడ్డలలోఁ బిల్లను బెట్టుకొని యొక్కనాఁ డుదయమున దుర్గమ్మ కారాగృహము నొద్దకువచ్చి పిల్లను తండ్రికి జూపి యేడ్చెను. ఉదయ మయిదు గంటలకే యా పిల్ల మరణించెను. మృతినొందిన తన కూఁతును రోదనము చేయుచున్న భార్యను గాంచి కన్నులనుండి జారిన ఇందుగింజలంతటి రెండు బాష్పముల నట్టె త్రోసివైచి—"ఓయబ్బా! ప్రపంచ మిట్టిదని యెవరెఱుఁగరు? తొందరపడకు. ఒంటిమెట్ట కోదండరాముఁ డిచ్చినాఁడు. ఆయనయే తీసికొన్నాఁడు. ఓయబ్బా! తన సొమ్ము తాను

యుగకర్త
జ్ఞాపకార్థం



కీర్తిశేషులు **శ్రీ జి.కె. మంగరాజు**

(1896 - 1964)

చలన చిత్ర పరిశ్రమకు - డిస్ట్రిబ్యూటరుగ, ప్రదర్శకునిగ, నిర్మాతగా మూడు దశాబ్దాలపాటు సేవ చేశారు.

మా కంపెనీ - డైరెక్టరు, ఛైర్మన్, వ్యవస్థాపకులు. కలకత్తా మద్రాసుల మధ్య తొలుత టాకీ నెలకొల్పిన మహానుభావుడు.

తొలి తెలుగు చిత్రాన్ని నిర్మించడానికి ప్రోత్సహించిన ఉత్సాహి.

చలనచిత్ర పంపిణీ దారుగ దారితీసిన తొలి ఆంధ్రుడు.

అనుభవజ్ఞులు, ప్రజ్ఞావంతులు అయిన పలువురు సాంకేతిక నిపుణులను, నటులను నిర్మాతలు కావడానికి ప్రోత్సహించారు.

ఆంధ్రా ఫిల్మ్ ఛాంబరు అవతరించినప్పుడీయనే ప్రథమ ఛైర్మన్.

పూర్ణయాత్రా స్పెషల్ రైళ్లు నడిపి అశేష ప్రజానీకంచే కీర్తింపబడ్డారు.

ఆయన బహుముఖప్రజ్ఞను, ఉపజ్ఞను యిక్కడ పొందు పరచాలని చూడడం సూర్యునికి దివిటీ పట్టడం లాంటిదే.

ఇట్లు

పూర్ణాపిక్చర్స్ (ప్రై) లిమిటెడ్

డైరెక్టర్లు, సిబ్బంది: విజయవాడ, విశాఖపట్నం, గుంటకల్, సికింద్రాబాద్, మద్రాస్

దీసికొనఁడేమి? సీతరాజుగారి మాటయందు నాకున్నట్లే నీకుఁ బ్రమాణబుద్ధి యున్నది కావునఁ జెప్పెదను.

'మచ్చిక నీరికెల్ల బహుమాత్రము చోద్యము! దేహ పుష్టమున్
హెచ్చుచు మండు జాచెదరు చావకమానెడువారి భంగి నీ
వచ్చినవారి కేడ్చెదరు చావక కొల్లక దాఁగవచ్చునే?
యెచ్చటఁబుట్టె నచ్చటికి నేగుట నైజము ప్రాణికోటికిన్'

అందువలన నిప్పుడు మన యమ్మ వైకుంఠమున నున్నది. నే నెఱుఁగుదును. నాకు రాత్రియే తెలిసినది" అనెను. ఇంతలో "స్ఫోటకపు శవము నవటికిఁ దీసికొని రాఁగూడదు. హాహా" యని భటులామెను బెదరించిరి. ఆమె యేడ్చుచు, "నాయనలారా! పోవుదును. క్షమింపుఁ"డని భర్తవంక తిరిగి "ఎవ్వరికైన నొకటంక మిచ్చినఁగాని ఈ పిల్లకుఁ దరువాతి కర్మము జరుగదు. నాయొద్ద నేమియు లేదు. నేనే తీసికొనిపోయి నా చేతుల తోనే ఈ పని చేయవలయునా?" యని గోలున నేడ్చుచుఁ దటాలునఁ బోయెను. ఆమె యేడ్పు చూచి భర్త గుండెలే కావు—బ్రహ్మాండ గోళమంతయు గడగడ వడకినట్లయ్యెను. నిజమైన యాపద వచ్చినప్పుడు—అందులో మహాపతివ్రత కాపద వచ్చినప్పుడు—ఆ యాపద కన్నకడుపుతోఁ జేరినప్పుడు—పుడమింతోఁ బెల్లగిల్లినట్లు ప్రకృతీకంపమగుచు నవఁగా నాశ్చర్య మేమి? అంత సుబ్బరాజుగారు—

"లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యెఁ బ్రాణంబులున్
ఠావుల్దప్పెను మూర్ఛ వచ్చె తనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ మన్నింపందగున్ దీనునిన్
రావే ఈశ్వర! కావవే వరద! సంరక్షించు భద్రాత్మకా!"

యను పద్యమును జదువుకొని కొంత శాంతపడి రామనామస్మరణ మొనర్చుకొనుచుండెను.

4

సుబ్బరాజుగారి గంటపు దెబ్బ తినిన భటుఁ డిరువది దినములు బాధపడి మరణించెను. ఖూనీ నేరము చేసినందులకు సుబ్బరాజుగారిని నబాబుగారింక శిక్షింపవలసియున్నది. విచారణ కొక్క దినమున నాయనను నబాబుగారి కచ్చేరికి దీసికొనిపోవుట కేర్పాటయినది. వకీళ్లు కావలయునా? దస్తావేజులు కావలయునా? సాక్ష్యము కావలయునా? నబాబుగారి యెదుటనే కదా నేరము జరిగినది? భీష్మైకాదశి దినమున విచారణ జరుగనై యున్నది ఆ యుదయముననే దేఁకుకొనుచు నాతనిభార్య కారాగృహమునొద్దకు వచ్చి భర్తను గాంచి "నాకీ యుదయమునుండి వాంతులు భేదు లగుచున్నవి నా తను నీ సాయంకాలమునకు నిల్చునని తోఁపదు నడువలేక ఇట్లు దేఁకుకొనుచు వచ్చితిని. సర్వధా యనుగ్రహ ముంపవలయును." అని లోయేటంబడిన గొంతుతోఁ బలికెను భార్యను గాంచి భర్త కొయ్యవారెను ఒక్క నిముసమునకుఁ బ్రజ్ఞఁగాంచి చూచునరికిఁ దన పాదముల నాయనకలాశలనుండి యావలకు లాఁగి వానిని గన్నులందుఁ జేర్చుకొని—శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః—యని భార్య యనుచున్నది. భర్తకుఁ గంటివెంట నీటి చుక్క లేదు. భార్య కంతకంటె లేదు. అతితుచ్ఛమైన వస్తువునకయిన రసమున్నది అతి నీచమైన కార్యమునకైన రస మున్నది అగ్నిజ్వాలలకైన రస మున్నది కాని యతిదుఃఖమున రసము లేదు. "మీ పాద సన్నిధిని నాకు మరణింపవలయునని యున్నది కాని ఈ వ్యాధిగల నన్నిక్కడఁ గొంతసేపైన నుండనీయరు. భటులు సొమ్మసిల్లకుండనే స్వామీ వెడలిపోదును నమస్కారము" అని యామె దేఁకుకొనుచుఁ బోయెను. ఆమె యేమనుకొనుచుఁ బోయెనో యాయన యేమనుకొనుచుఁ గొట్టులోనుండెనో వారికే తెలియవలసినది. అంత

కం. కలఁడందురు దీనుల యెడఁ
గలఁడందురు పరమయోగి గణములపాలన్
గలఁడందు రన్ని దిశలను
గలఁడు కలండనెడువాఁడు కలఁడో లేఁడో

యని చదువుకొనుచు నిట్లు గలిగిన సందేహమును వెంటనే పరిహరించుకొని,

కం నీపాద కమలసేవయు
నీ పాదార్చకులతోడి నెయ్యము నితాంత
శ్రీపాద కమల సేవయుఁ
దాపనముం దార నాకు దయసేయఁగదే

యని ధ్యానించుకొనుచుండెను. ఇంతలో విచారణకొఱకు నాయనను గచ్చేరికిఁ దీసికొనిపోవు భటులు వచ్చిరి. వా రాయనను దీసికొని పోవుచుండఁగ "ఆ కానుఁగుచెట్టుక్రింద నన్నొక్క సారి నిలువనయ్యా! నా భార్యను చూచినట్లు" నని వారిలో నొక్కని నాతడు కోరెను. వా రంగీకరింపక చెట్టుప్రక్కనుండియే యాతనిఁ దీసికొని పోవుచుండ "దుర్గా! దుర్గా! దుర్గా" యని సింహగర్జనమునఁ బిలిచెను. పలుకలేదు. ఆమె మరణించెనని నిశ్చయపఱచుకొని కోదండరామప్రభూ యని యొక్క కేకవైచి "ఓ కానుఁగుచెటా? నా దుర్గను, నా బిడ్డను నేను పోషించుకొనలేని దినములలో నీవు నీడ నిచ్చి వారిని బోషించితివి దిక్కుమాలినదైన నా భార్య కళేబరము ప్రక్కనుండియే దానిని జూడకుండ నేను బోవుచున్నాను. నీవట్టి దానవు కావు. నీవింక నామె యొద్దనే కనిపెట్టుకొని యున్నావు. నీవే నాకంటె ధన్యత కలదానవు. నీ కుత్తర జన్మమున మహాత్మునకు జన్మము నిచ్చుదువుగాక" యని నడుచుచునే చెట్టును దాఁటి కచ్చేరికిఁ బోయెను. కచ్చేరిలో విచారణ యేమున్నది? "నీవు మా భటుని గంటముతోఁ గొట్టి చంపితివి. నీకు మరణశిక్ష యేల విధింపఁగూడదో చెప్పుకొందువా" యని నబాబుగా రాయన నడిగిరి. "ఓయబ్బా! గంటపుదెబ్బకే చచ్చి పోవువాఁడయ్యా! గట్టిగాఁ గొట్టనే లేదయ్యా! నా యొద్ద ఎన్ని గ్రంథములు వ్రాసిన గంటమయ్యా! ముందు జన్మమున వాఁడు మంచి కవియై పుట్టును. ఈతఁడు మంచి మేలు పొందుటకే యాతఁడుఁ బోయినాఁడని నమ్మనయ్యా! మఱి నన్నడో చెప్పుమంటి రెందుకు? నన్నడుగ నెందుకు? నీ యిష్టము వచ్చినట్లు చేసికోవయ్యా. అదీ యడిగి నీవేమాత్రము చేయఁగలవయ్యా? హా హా" యని కచ్చేరినుండి పోవుటకుఁ బ్రయత్నించ భటులాయనను బట్టుకొనిరి. ఇంత గర్వి, ఇంత పొగరుబోతు, వింత దుర్మార్గుఁడు లేఁడని యచ్చటివారందఱనుకొనిరి. ప్రజల యభిప్రాయముల భిన్నత్వము, సౌభాగ్యము నిది. ఈ యంశమునందే కాదు. అన్ని యంశములందుఁ గూడ నిట్టిదే—అతని తల నఱుక వలయునని నబాబుగారు భటుల కాజ్ఞాపించెను. "ఓయబ్బ! ఇంతే కదా! ఈమాత్రానికి నన్నిడకుఁ బిలిపించు టెందుకయ్యా" యని యా బ్రాహ్మణుఁడు పలికెను. భటు లాతని వధ్యస్థానమునకుఁ గొనిపోయిరి. తలారి కత్తి చేతఁ బట్టుకొని యాతని మొగముగాంచి గడగడ వడఁకి నే నీ పనిని చేయఁజాలనని కత్తి నావలఁ బాఱవైచెను. నీ నఱుకలేవని నబాబుగా రాతని నడుగ "అతని రూపము నాకేమో భయంకరముగా నున్నది. నా చేతులాడకున్న" వని యాతఁడు నబాబుగారి పాదములపైఁ బడెను "నీ వాతని నఱుకకుండువేని నిన్ను ముందు నఱికింతుఁ"నని నబాబుగా రాతనిని బెదరించిరి. అంత వాఁడేమి చేయఁగలఁడు? గడగడ వడకుచు సుబ్బరాజుగారి కంఠమున బిస్మిల్లా యని కత్తి విసరెను. కంఠము తెగలేదు. మరియొకసారి చేతఁ త్రిప్పుకొని వైచెను. తెగలేదు "ఓయబ్బ! నీవలనఁగాదయ్యా. భాగవతము తలమీఁదనుండఁగా దల తెగునని యే యనుకొంటివటయ్యా! నీ బొందవడ! ఎక్కడనో యడవి మృగమువలె నున్నావు నిను. నీవేమియు గన్పడకు. వెనుకకు విఱిచి కట్టిన నా చేతులు విప్పవయ్యా. భాగవతము తలమీఁదనుండి దింపుదును. తరువాత సుఖముగా నఱుకుదువు కాని—ఎందుకింత మోదన" అని సుబ్బరాజుగారు పలికిరి చేతులు విప్పుమని నబాబుగారు భటులకు సంజ్ఞ చేసిరి. అంత సుబ్బరాజుగారు కొన్నిసాటి ప్రయాణమునుండి యా నిముసమునకుఁ దలమీఁదనే కట్టుకొనియుంచిన భాగవతమును దీసి, కన్నుల కద్దుకొని దూరముగనుంచి దానికి బ్రదక్షిణ మొనర్చి సాష్టాంగ మాచరించి లేచి "కోదండరామప్రభూ!" యని బ్రహ్మాండ కటాహ మదరున ట్లొక్క కేకవైచి చావనట్లుగఁ గ్రిందఁబడి ప్రాణములు విడిచెను. కత్తితో భటుఁడింక నఱుకుట ఎందుకు? అతఁడెట్లు మరణించెనో? యని యందఱు నాశ్చర్యముగా నున్నది పరీక్షించి చూడఁగ నాతనినోటినుండి రక్త మొలికినది పిడుగుపడినట్లు కోదండరామప్రభూ యని యాతఁడు వైచిన కేకతో గొంతులోని రక్తనాళము తెగి యా రక్తపుఁ జుక్కలు నాయుద్వారమునఁ బోవుటచే మాసిరి యాడక నిముసములో మరణ మీతనికి సిద్ధించినదని యటనున్న వైద్యుడు Scientific Explanation (శాస్త్రీయ సమాధానమును) చెప్పి, తన పాండిత్యమందఱకుఁ దెలిపెనదో లేదో యని యటు నిటు చూచెను. పరమాత్ముని యాజ్ఞ యయినది కావునఁ బ్రాణములు దేహమును వదలిపోయినవని చెప్పఁగ నందఱకును దెలిసినమాట.

సుబ్బరాజుగారు మరణించిన తమమాట వినినంతనే కన్నుల నీరై వఁగనబడెనో కడుపులో నేమైన గుబులు పుట్టెనో కాని గడగడ వడఁకి బారున నబాబుగా రేడ్చిరి. వారికంటె ముందుగాఁ గాఁబోలు వారి భటులేడ్చిరి. అచ్చటి ప్రజ లందఱకంటె ముందుగాఁ గాఁబోలు నేడ్చిరి అంద ఱేడ్చుచున్నారు. ఎందుల కేడ్చుచున్నారో ఎవ్వరు నెఱుఁగరు? ఏది? ఆ సమయమున నెవ్వరికైన మతి యున్నదా? చైతన్యము యున్నదా? గోలున్న రోదనము తప్ప నంతకంటె నేమియు లేదు. అంతయుఁ దీరిన తరువాత నేర్చిన లాభ మేమి? సుబ్బరాజుగారి కథ విన్నవారికే కన్నులు చెమ్మగిల్లవలసి యుండఁగ నాయన కథను జూచిన వారికిఁ గడుపు చెఱువయ్యెనవఁగ నాశ్చర్య మేమి? నబాబు గారేమో రామభక్తుఁడైనాఁడట. అగుఁగాక. రామభక్తు లెందఱులేరు. వారిలో నాతఁ డొకఁడు. నవకోటి లింగాలలో నొక లోటిలింగము లెక్కయేమి? ఆర్యావర్తదేశమున నా రామచంద్రమూర్తి మాహాత్మ్యమెఱుగని వరుఁ డెవ్వఁడు? వరువిలు కెందులకు? కోతి వడుగు—కొండముచ్చు వడుగు—కాకి వడుగు—గ్రద్ద వడుగు. అంతవఱకుఁ గూడ నెందులకు? చెట్టువడుగు—పుట్టవడుగు—కొతివడుగు—అప్పవడుగు—దేశమంతటను రామనామము తారకోటి జిహ్వలతో మాఱు మ్రోఁగుచున్నది. రాముఁడు లేనిచోటెది? రామునిగూర్చి యొకానొకఁ డిట్లు పలికినాఁడు.

సీ. నిధి పురాణంపు వేదికపై నీవు, పారాయణంపుఁ బీటపైని నీవు
దృశ్య ప్రబంధంపుఁ దెరల సందున నీవు, స్మృతివార్త శ్రుతిఁ బద్ధ యెడను నీవు,
గొల్లసుద్దుల తొలుకు బొల్లలందున నీవు, యక్షగానపుఁ జిందులందు నీవు
చందాల బజనపై మోఁడితంబుర నీవు, తోలుబొమ్మల సంతగోల నీవు.

పడుకగదుల గోడల నీవు భక్త హృదయ
సదనమున నీవు యాయావరతను నీవు—
సృష్టి నీమయమో? నీవు సృష్టిమయమొ?
యెట్లయునదేమి? రామ! రక్షింపుమయ్య!

ములుగు పాపయారాధ్యులు

ముదిగొండ బసవయ్యశాస్త్రిగారు

[1921 దుర్మతి సంవత్సరాదిసంచికనుండి]

సాహిత్య పాండిత్యవైభవయుతుడును కొండవీటి భోజుడుననుగు కృష్ణరాయని యాస్థానమువలెనే వాసిరెడ్డి వేంకటాద్రి ప్రభువర్యుని యాస్థానము కూడ పాపయారాధ్యాది మహాకవులతో విందారియుండెడిది. వేంకటాద్రినాయని యాస్థానము నష్టదిగ్గజములను యెనమండుగురు పండితులు కలరు. మన సుప్రసిద్ధ మహాకవి పాపయారాధ్యులు కూడ వారిలో నొకడని కొందఱు చెప్పెదరు. కాని యది యంత సరియైనదిగాఁ దోఁపదు. పాపయారాధ్యులు తా నొకచో—

సీ. "వాసిరెడ్డి కులాబ్ధి వనజాతుండగు రాజ
సింహాల సన్నిధిఁ జెలిమిఁగాంచి"

అని చెప్పుటవలన నీ కవి యష్టదిగ్గజములలోనివాఁడుగాక, చెలిమి యనుటవలన నా బాల్యమిత్రుఁడని యూహింపదగియున్నాడు. ఇంకేమన పాపయారాధ్యులు నాయన కా బాల్యమిత్రుఁడు. పాపయారాధ్యుఁడు సంస్కృతాంధ్ర భాషా పారంగతుఁడు, సరస కవితా విశారదుఁడు. ఈ మహాకవి సంస్కృతమునందు ఏకాదశీ మాహాత్మ్యమను చంపూప్రబంధమును రచియించి వేంకటాద్రి ప్రభువర్యునకు కృతి నొసంగి తదాస్థానమునం దభినవ కాళిదాస బిరుదమును వహించెను. ఈ ప్రబంధము పీఠికయందలి యొక్క శ్లోకమును జూపుచున్నాము:

శ్లో. శ్రీ వేంకటాద్రి నృపతే ర్గుణరత్నరాశే
రేకాదశీ వ్రత విశేష కథా ప్రపంచః
చంపూ ప్రబంధలలితో భజతి ప్రతిష్ఠాం
విద్వన్నతా మతిశయోక్తి ధురా గరిష్ఠః

ఈ ప్రబంధమునందు వేంకటాద్రినాయని కథానాయకునిఁజేసి నాయని ఏకాదశీ వ్రత పరాయణత్వమును దాన దాక్షిణ్యాది గుణగణంబును రాజ్యపాలనా వైభవంబును చక్కఁగ వర్ణించినాఁడు. వేంకటాద్రినాయని లక్ష్మీపురాధీశ్వరుఁడని చెప్పియున్నాడు. కృష్ణాతీరస్థమగు చింతపల్లి గ్రామమునకు లక్ష్మీపురమను నామాంతర మున్నట్లు వాడుక గలదు. నాయని పూర్వులు చింతపల్లిని రాజధానిఁ జేసికొనియుండిరి వేంకటాద్రి ప్రభువు క్రీస్తుశకము 1765 వ సంవత్సరమునందు జన్మించి, 1786—87 ప్రాంతము వఱకుఁ గూడ నీ చింతపల్లిలో నుండినట్లును, పిదప నిజపరివార సహితముగ నమరావతిని రాజధానిగ మార్చుకొని యందు ప్రవేశించి యున్నటులను, దెలియవచ్చుచున్నది. నారిది చింతపల్లిలో నిప్పటికిని శిథిలావస్థ నందియున్న గొప్ప కోట కలదు. ఇంతియ కాక నాయని వంశ్యులలో గూడ గొందఱిప్పటికి నాగ్రామమందు నివసించియున్నవారు. పాపయారాధ్యుని వంశ్యులలో గూడ నొకరు కలరు. దీనిబట్టి వేంకటాద్రినాయనికిని పాపయారాధ్యులకును చిరతరబాల్యసఖ్యత స్నేహ మున్నట్లు దృఢపడుచున్నది. వేంకటాద్రి ప్రభువర్యుఁ డమరావతిని రాజధానిగ మార్చుకొనిన పిదప నమరావతి యమరావతిని బోలి సమస్త వైభవములతో నిండియుండెను. ఆ పట్టణమునం దిప్పటికిని యొక ప్రదేశమునకు నందనమని పేరు వాడుకగా నున్నది వేంకటాద్రిప్రభు నమరావతీశ్వరుఁడగుట వలన తన యాస్థాన పండితు లష్టదిగ్గజములనియు దన విహారోద్యానవనమునకు నందనమనియుఁ దనకొలువుకూటమునకు సుధర్మ యనియుఁ దద్వృత్తాంతమును బ్రవహించు కృష్ణానదికి దివిజగంగయనియు పేరులుపెట్టి గర్వించుకొని భూలోక దేవేంద్రుఁడై మహావైభవముతో పాలించిన మొనర్చినట్లు స్పష్టపడుచున్నది. వేంకటాద్రీంద్రుఁడు చక్కని భాషాజ్ఞానము కలిగి యుభయ భాషారచనా చాతుర్యుడై యనేక విద్వత్కవుల నాదరించి యనేక సంస్కృతాంధ్ర గ్రంథాధినాథుఁడై యభినవభోజుఁడను సార్థక బిరుదమును నిర్వహించుకొనియెను. జగత్ప్రసిద్ధుఁడగు నీ రాజేంద్రునిగూర్చి చెప్పవలయునవి పెక్కువిషయములు కలవుగాని గ్రంథ విస్తరభీతిచే నింతటు విరమించి ప్రకృత విషయమగుటచేత పాపయారాధ్యుని గురించి విచారింతము.

ఈ కవి లింగధారి బ్రాహ్మణుఁడు. కౌండిన్యగోత్రుఁడు. తండ్రి తల్లి భ్రమరాంబ. తండ్రి వీరనారాధ్యుఁడు. గురువు శ్రీ శంభులింగస్వామి. తండ్రి నివాసస్థలము ప్రథమమందు చింతపల్లి. పిదప రాజసన్మానితుఁడై యమరావతియందు నివసించెను. కవుల చరిత్రయందు ఈ కవిని గురించి వేమనారాధ్యుల సంగమేశ్వరారాధ్యుల అని శీర్షికతో నింతక వ్రాయఁబడి యున్న. వేమనారాధ్యుల అనునది మూలపురుషుని నామము. ఈ కవికి ములుగువారని గృహనామము సుప్రసిద్ధము. సంగమేశ్వరారాధ్యులు అని ఈ కవికి నామాంతరము కాని పెక్కు గ్రంథములయందు పాపయారాధ్యులు అనియే వ్రాసికొనియున్నాడు సర్వమధురమునం దిట్లు గద్య పద్యములు వ్రాసికొనినాడు

క. ఇది యపరంజి సొమ్మునయి నింపుగ కెంపులు చెక్కినట్లు తో
స్పిదముగ మింటివెల్వరులఁ బెద్దల నిద్దరఁ జెప్పు కబ్బమై
మొదవుల పాలతెమ్మ లన మ్రుచ్చిలిగిల ములుగు పాపయా
రదు లొనరించు సర్వ మధురంబను దొంతటి నిప్పసంబగున్

మఱియు నీ కవి తాను రచించిన గ్రంథములం దొక్కొక్క రీతి గద్యములను వ్రాసుకొని యున్నాడు సరస సహృదయాను రంజనమునం దిట్లున్నది—గద్యము: ఇది శ్రీ మదుభయ భాషా రచనా రసోగ్ర నృత్యన్నాటకాలంకార గ్రంథాంధ్ర ప్రబంధ బంధుర కవితా నిబంధన శ్రీ వావ్వేమనారాధ్యవంశ పయఃపారావార రాకాసుధాకర పాపయారాధ్యాభిధాన విరచితంబగు సరస హృదయాను రంజనమునందు ప్రథమాశ్వాసము వేమనారాధ్య చరిత్రలో :

సీ. పదపదార్థ నిబంధ బంధురంబుగ ధరా తల మెల్ల నెరుగ శంతను చరిత్ర
సరస శృంగారానుషంగముల్ తనరఁ జూపఁగ నహల్యావధూ పరిణయంబు
ధీమజ్జన స్తవ్య ధీమజ్జనోన్మేషకరముగా నలరు ఘూర్జర చరిత్ర
లసదలంకార లాలన నిశంకటముగాఁ బరగు నింద్రాత్మజా పరిణయంబు

తే. శతక పూజాస్తవంబు లతిసంఖ్య
మీనం వివు పొసంగించు సారకావ్య
రచన మాకెల్ల సమ్ముదార్ద్రతఁ బొసంగె
వరసరుచిసాంద్ర సంగమేశ్వర కవీంద్ర!

అని ఈ విధముగ నభిధానాంతరమును వ్రాసికొనియున్నను ప్రాయికముగా దేవీ భాగవతాది మహా గ్రంథములయం దీ పాపయారాధ్యాభిధానమునే చెప్పుకొని యుండుటను బట్టి పాపయారాధ్యులనియే ఉదాహరించితిని వీరేశలింగకవిగా రీ కవిని గుఱించి యించుక వ్రాసియుండిరని యుదాహరించితిని కాని వారికి కవుల చరిత్ర వ్రాయునాటికీ కవి కుల గోత్రములైన సరిగా తెలియవని చెప్పుటకు సాహసింపవలసి వచ్చినది ఇదియు గాక, మఱికొన్ని చరిత్రములు కూడ వీరేశలింగముగా రిట్లు వ్రాసియుండిరి. వారి సాహసవ్రాత యం దొకటి కలదు "ఈ కవి కవిత్వము ప్రౌఢమైనదియే కాని వ్యాకరణ దుష్టములం దనేకములు కానంబడుచున్నవి" అని వ్రాసియుండిరి. కాని పంతులుగా రెంచినటుల ఈ కవి కవిజన సామాన్యుఁడు గాక సకల శాస్త్ర పారంగతుడై సంస్కృతాంధ్రములయం దనేక ప్రబంధములను రచియించి కవిత్వమునం దభినవ కాళిదాసు అను సార్థక బిరుదము వడసినవాఁడు ఈ కవి విరచిత గ్రంథముల నిట నుదాహరించుచున్నాము. 1 ఏకాదశీ మాహాత్మ్యము (చంపువు) ఇది వేంకటాద్రినాయని కంకితము 2. కల్యాణ చంపువు 3 వేదాంతసార సంగ్రహము. ఈ మూఁడును సంస్కృతమునందు రచియింపఁబడినవి. ఈ గ్రంథత్రితయము మిక్కిలి ప్రౌఢమై విద్వత్కవిమనోరంజకమై కవిపాండిత్య ప్రకర్షమును దెలుపుచున్నది

ఇక నాంధ్ర ప్రబంధములు. 1. సరస హృదయానురంజనము 2. శ్రీమతీ పరిణయమను నామాంతరముగల సర్వ మధురము. 3 దేవీభాగవతము. 4 వేమనారాధ్య చారిత్రము 5. అహల్యా సంక్రందన విలాసము 6 శంతను చరిత్ర 7 ఘూర్జర చరిత్రము 8. ఇంద్రాత్మజా పరిణయము మున్నగునవి వీనిలో సర్వ మధురము మూఁడాశ్వాసముల అచ్చ తెలుఁగు కబ్బము. మిగిలినవి మిశ్రభాషతోని రచియింపఁబడినవి. మొత్తముమీఁద నీ కవి సంస్కృతమునందును మిశ్రభాషయందును అచ్చ తెలుగునందును గ్రంథములను రచియించి తన కవిత్వమును త్రివిధగతిని బ్రవర్తింపఁజేసెను. శతకపూజాస్తవం బసంఖ్య సంఖ్య యనికవియె వాకొనియున్నాఁడు గాన నిక నాటికి పరిమితియే గాన్పింపదు వీనిలో 1. శంతనుచరిత్ర 2 ఘూర్జరచరిత్ర 3 ఇంద్రాత్మజా పరిణయము-ఈ గ్రంథత్రితయ మెం దడఁగియుండెనో కన్నులఁ గను భాగ్యము కల్గినది కాదు మఱియు నీ కవి బహుళ గ్రంథ రచనా ధురంధరుఁడగుటయేకాక బహు లోక మాన్యమంది విద్యార్థులకు

విద్యాదాన మొనరించి తాను రచించిన కల్యాణ చంపువును పఠన గ్రంథముగఁ జెప్పినటు లీయన శిష్య ప్రశిష్యులవలన నీ కృష్ణా గుంటూరు మండలములం దందందు పరివ్యాప్తి కలిగియున్నది. ఈయన ప్రశిష్యు లొకకొంద ఱిప్పటికిని గలరు. వారివలన నీ మహాకవి యొక్క ప్రతిభా విశేషము లీ యా ప్రాంతముల వినఁబడుచుండును. కాని వానికన్న కవివాక్యములే మనకు పరమప్రమాణములు. వేమనారాధ్యచరిత్రమునందు వంశావతారము నిట్లున్నది:—

సీ. కాంతి సౌందర్య చాతుర్య దాక్షిణ్యాది గుణములు మూర్తిగైకొని నవంగ
హరనేత్రదగ్ధ శంబరవైరి మరుఁడొచు ధరణిలోపల రూపు దాల్చె ననఁగ
మర గురుత్వ మటుంచి నర గురుత్వము సేయ జగతి కేగిన బృహస్పతి యనంగ
తన పురాతన కవిత్వ స్థైర్య మెనగూర్పఁ దలఁచి పుట్టిన కాళిదా సనంగ
గీ. తగినవార లటంచు సద్ధర్మపతులు
సతు లొనర్చుచు పూజింప సర్వతంత్ర
సార ముఖ భూషణాదుల నందివాఁడ
రసన నమ ముల్గు పాపయారాధ్య చంద్రుఁడు

సీ. సరస శేఖర తర్క శాబ్దికాలంకార సాహిత్య సౌత్రమార్య చక్రవర్తి
సంస్కృతాంధ్రానేక సత్ప్రబంధ నిబంధ బంధుర కల్పన ధరితయుతుఁడ
దిన కర్మయుత మహా త్రివిధ లింగార్చనా యత్త చిత్తైక నిత్యనరుండ
షట్స్థలజ్ఞానామ సంధాన కరలసత్పరమ శివాద్వైత పండితుండ
గీ. వేమనారాధ్య వంశాబ్ధి సోముఁడనుచు
జనులు వినుతింప నెగడితి జగమునందు
విమల కౌండిన్య గోత్ర పవిత్ర ముల్గు
పాపయారాధ్య నామ విభ్రాజితుండ.

మ. నను విద్వజ్జన జాల లాలిత వచో నైపుణ్య సద్గ్రంథ గుం
ఫన ధారాళ కవిత్వ తత్త్వ కలనా సారంపరీ సారగున్
ఘన దైవజ్ఞ కళా విచక్షణ మహోనాళికుఁ జేరంగ ర
మ్మని రావించి నచించె వందితవచో మాధుర్య మేపారఁగన్.

మ. వర పుంభావ సరస్వతీ చతురతా వాల్లభ్య సంభావనా
కర సాతంజల వాగ్విశుద్ధ కవితా కల్హారమాలీ రసాం
కురిత స్నిగ్ధ నిబంధ బంధుర కథాంకూరాంకిత గ్రంథ క
ల్ప రతోత్సాహివి పాపయార్య సుకవీ! ప్రత్యక్ష శోభారవీ!

ఈ పద్యములవలనఁ బాపయారాధ్యుని గుణగణ మెల్లరకు దెలియుటయేకాక జ్యోతిశ్శాస్త్ర పారంగతుఁడనియు మహావైయాకరణి యనియు పాపయారాధ్యుని వాక్యము లనే వినుచున్నాము వినుటయేగాక కవిత్వమునందలి ప్రయోగ కౌశల్యము ఈయన పాండితీ వైభవమును జాటుచున్నది. ఇంక నీ కవి శిఖామణిం గూర్చి చెప్పవలయుననవి యనేకములు కలవు గ్రంథ విస్తరభీతిచే నింతటు విరమించి యొక్క విషయముతో నీ చరిత్రమును ముగించుచున్నాము. పాపయారాధ్యులు పరమ భాగవతోత్తముఁడు. ఈయన భక్తి యంతయు దేవీపరమై యున్నది. దేవీ భాగవతము నాంధ్రీకరించిన వారిలో నీయనయే ప్రాథమికుఁడు. వేంకటాద్రి ప్రభువు గతించిన పిదప గొంతకాలమునకు తన వార్ధక దశయందు నొక కుమారుఁడు సంస్కృత భాగవతమును జదువుచుండఁ దానొక జాలీను నామకొని వినుచు, వాని ధోరణి మరియొక కుమారునకు నాంధ్రీకరణమును జెప్పి వ్రాయించి యాఱు మాసములలో సంపూర్తి నొనరించెను. ఈయన రచించిన భాగవతమునం దెల్లయెడల భక్తిరసము వెల్లివిరిసియుండును. పాపయారాధ్యులు తా నొకనాఁడు చాముండేశ్వర్యాలయమునకుఁ బ్రదోష కాలమున దర్శనార్థమై పోవునప్పటికి సందరి యర్చకుఁడు తలుపులుమూసి పోయియుండెను. ఆ సమయమందు భక్త్యావేశముతో—"ముక్తిద్వారము తల్పు దీయఁగదె చాముండా! జగజ్జననీ" యనెడు మకుటముతో నిరువదేడు పద్యము లాశుధోరణిఁ జెప్పునప్పటికా జగదీశ్వరిచేఁ గరుణ గల్గి తలుపులు తెఱచెనని చెప్పుదురు. ఆ పద్యములలో నొకటిమాత్రము నిట జూపుచున్నాము.

శా. ముక్తాపాండుర హాస చంద్రికలు కెమ్మోవిం గుబాళింప మా
దృక్తాపత్రయి విప్పవించి సతి కెంతోఁ బ్రేమఁ బుట్టించి ప్రా
గుక్తా శ్రీ చరణాంగదా రవ సముద్యోతాంగివై వచ్చి నీ
ముక్తి ద్వారము తల్పు తీయఁగదె చాముండా! జగజ్జననీ!

పాపయారాధ్యుని గ్రంథములు ముద్రణాది సాధన సంపత్తిలేక వ్రాతప్రతులుగా యుండుటవలన లోకమంతగా నీతని కవిత్వము నెఱిఁగి యుండదు. కావున నీతని కవిత్వమును గుఱించి యించుక ముచ్చటించి విడిచెదను. పాపయారాధ్యులు కవిని సామాన్యుఁడు గాక నిరుపమాన పాండితీ వైభవోపేంద్రుఁడు. ఈతని కవిత్వమును విమర్శించి చూచిన నీతనికి నాంధ్ర మున నొక లక్ష్యముతో మండినట్లు గాన్పించదు. ఇంతమాత్రమున నీతని యాంధ్ర కవిత్వమున కేమిని కొఱత యుండెనా? కేవ లాంధ్రమందు గూడ నొక కావ్యమును రచియించెను. కావున నుభయభాషా కవితా విశారదుఁడగు నిమ్మహాకవి కవిత్వ మనర్గళ గంగాప్రవాహంబై నిరాఘాటమై లలిత మృదు పదభూయిష్ఠమై సర్వాలంకారాలంకృతమై చదువఁ జదువ జవులు గొల్పుచు మనోహరమై యుండును. ఈతని కవిత్వమునుండి యుదాహరణార్థము దిఙ్మాత్రముగఁ గొన్ని పద్యముల నిం దుదాహరించియున్నాము. ఆ పద్యములను బట్టి ఈతఁ డసమాన వ్యాకరణ విద్వాంసుఁడని స్పష్టపడక మానదు.

పుష్పాంజలి - శ్రీ కృష్ణ లీలాశుక కవి

మానవల్లి రామకృష్ణకవిగారు, ఎమ్. ఏ.

[1922 దుందుభి సంవత్సరాదిసంచికనుండి]

మందార మంజరీ స్యంది మకరంద రసాబ్ధయః
కస్య నాహ్లాదనాయాలం కర్ణామృతకవే ర్గిరః — గంగాంబ.

సకలజన నిరంతరాస్వాద్యమగు కృష్ణకర్ణామృతము రచించిన మహాకవి యెవ్వఁడో యతనిశీల మెట్టిదో యేదేశ మతనిఁగని సాఫల్యము చెందెనో యతని పితృభ్రాతృకళత్ర పుత్రాదు లెవ్వరో యను సందేహ పరంపరలు విప్ర సమారాధనములందును బువ్వుబంతులందును వెన్నెల పులగములందును బాఱువేటల వనభోజనములందును గృష్ణకర్ణామృతకారుని వాగమృతధారలు గ్రోలినవారు పొందకుండరు. అతఁడు చింతామణి యను వేశ్యకై తన శీలమును దారవోసి తత్త్వోపదేశముచే జ్ఞానోదయము నొంది శృంగార సర్వస్వ రసాధిదేవతయగు శ్రీకృష్ణునిఁ బరమప్రేమమున భజించి యతనితో సాయుజ్యము పొందెనని కథలు చెప్పుదురు. అతఁ డాంధ్రుఁడని మన మెల్లరము తలఁచియున్నారము. కృష్ణవేణ్ణానదీతీరమున నమరేశ్వరము చెంత నొక మఠమున నతఁడు జీవించి యుండెననియు శ్రీకాకుళ క్షేత్రమున నుండెననియుఁ గొందఱను చెప్పుదురు. ఓడ్రులును వంగదేశీయులును శ్రీ పురుషోత్తమమగు జగన్నాథమున నతఁడు నివసించెననియు నతనియింట బిల్వవృక్షము మంగళాస్పదముగా నున్నందున నతనికి బిల్వమంగళస్వామి యను పేరు గలదనియు మొదలుగాఁ బెక్కు కథలు గూర్చి భాగవతమునఁ ద్రయోదశస్కంధము రచించి యతనిఁ బరమ భాగవతాగ్రగణ్యుఁడుగా నొనర్చి యర్చింతురు. శ్రీ కృష్ణ పూజా పరమార్థులగు నోడ్రులకుఁ గృష్ణుని లీలాశుకం బారాధనీయం బనుట యేమి వింత?

నేటి కాలమునఁ గవుల చరిత్రము మాత్రము చక్కఁగాఁ దెలిసికొని యొండు రెండు పద్యములు నోటికి రప్పించుకొనినచో నొక్కొకని కవితా సర్వస్వమంతయుఁ గ్రోలినంత సంతోషము పడుచున్నారము. ఇట్టి మలభ సంతోషులగు మనలఁ గీర్తిశేషులగు కవులు స్వర్గలోకమునుండి చూతురేని తప్పక యామోదింతురు. కావున నతని చరిత్రము విని తృప్తిఁ బొందుదము. లీలాశుకుం డెవ్వఁడనుట యతని గ్రంథములు మఱికొన్ని లభింపఁగా నించుక వెలివడుచున్నది. మన యాంధ్రులకును నోడ్రులకును మాళవ ఘూర్జరులకును సైత మాశాభంగము కలిగింపఁజాలిన యతని జన్మస్థానము కేరళ దేశమనని చెప్పుటకు సిగ్గుపడుచున్నాఁడను. అతఁడు బాల్యముననే శంకరాచార్యులవలె సన్న్యసించినందున నతని ప్రియ సర్వస్వమగు "చింతామణి" భక్తజన చింతామణియగు కృష్ణుఁడే కాని చర్మసుందరియగు వాఁడుది కాదు. తురీయాశ్రమవర్తియై కేరళమున భారత నదీ తీరమునఁ దిరునావా యను నామాంతరముగల శ్వేతారణ్యమున నతఁడు దనకాలమంతయుఁ బుచ్చెను. అతని కృతులఁ జదువఁగా గంగా బృందావన ప్రాంతములఁ గొంతకాల మతఁడు విహరించియుండునని తలఁప వలసియున్నది. ఇతఁడు మూఁడు వ్యాకరణముల నాచార్యుఁడనఁదగినంత పాండిత్యము సుపార్జించి సంస్కృత ప్రాకృత వ్యాకరణములకు వ్యాఖ్యలం గూర్చె. దేవప్రణీతమగు దైవవ్యాకరణమునకుఁ బురుషకార మనువ్యాఖ్యయు, భోజదేవుని యష్టాధ్యాయికిఁ గృష్ణలీలా వినోదమను వృత్తియుఁ, వరరుచికృతమగు ప్రాకృత ప్రకాశమునఁ గొక్కొక్క సూత్రమున కుదాహరణముగా గోవిందాభిషేకమను ప్రాకృత కావ్యమును మఱి కొన్ని కృతులును లీలాశుకుని శబ్ద శాస్త్ర పరిశ్రమ ముద్ఘోషించుచుండును. సుబంత తిఙంత సామ్రాజ్యములను గ్రంథములు నితనివే యని నేను సందేహించెదను అవి భోజుని యష్టాధ్యాయి ననుసరించి సిద్ధాంత కౌముదివలె శబ్ద నిష్పత్తి ప్రదర్శకములగు గ్రంథములు. "బుభుక్షితై ర్వ్యాకరణం న భుజ్యతే" యన్నట్లు భక్తిరసమున కేకటఁ గొనియున్న మన కతని వ్యాకరణ రచనతోఁ బనిలేదు. లీలాశుకుఁడు గోవిందాభిషేకమున నెనిమిది సర్గలు రచించి వరరుచి ప్రాకృత వ్యాకరణమునకు మార్గము చూపిన పిదప నతని శిష్యుఁడు దుర్గాప్రసాదయతి దానికి వ్యాఖ్య రచించి మఱియు నాలుగు సర్గలు త్రివిక్రమ వ్యాకరణ లక్ష్యముగా రచించి ముగించెను. ఇతఁడు లీలాశుకునిఁ గూర్చి యేమనియె?

"కోదండమంగళవరో గదితో హి ధామ్ని
శ్రీ కృష్ణ దర్శనపరః కిల కర్ణవృత్త్యా,
జాతః క్రమేణ పరహంస పదే సితో స్మిన్
యోంకస్థిత స్తు మసలోక్య జగాను తృప్తిమ్.
శ్రీ పద్మపాద మునివర్య వినేయవర్గ
శ్రీ భూషణం ముని రసౌ కవిసార్వభౌమః,
శ్రీకృష్ణరూప పరమామృత పానశీల
స్త్రే తదీయ చరితం బహుధా హితాయ."

అని వ్యాఖ్యా ప్రారంభమునను,

"శ్రీకృష్ణ లీలాశుక బద్ధకావ్యం
వివృత్య లోకస్య హితాయ పూర్వమ్,
తచ్ఛేష పూర్తిం చ పున ర్విధాయ
వివృణ్మహే ధోత్తరభాగ మేతమ్."

అని నవమసర్గ ప్రారంభమునను,

"ముక్తిస్థలాలయ శివాపద భక్తిలేశా
ద్దుర్గాప్రసాదయతిరి త్యభిధాం దధానః,
కర్తా స్వయం సుకృతమత్ర ఫలాన్యభీప్సుః
కృష్ణై ర్భియా మ్యథ విశుద్ధికరా మహాంతః"

అని గ్రంథాంతమునను జెప్పుకొనియె నడుమ నొకచో "పావ మంగళ గృహో యతీశ్వరః" అని లీలాశుకునిఁ బేర్కొనియె. పై విషయము లాలోచింప నితని గృహనామము బిల్వమంగళమనియు (బిల్వ యన కేరళ భాషలో వింటి సంబంధ మనుట) నితఁడు పద్మపాదాచార్యుని వంశమునో శిష్యవంశమునో పవిత్రీకరించెననియుఁ దోఁచుచున్నది. ముక్తిస్థలము శ్వేతారణ్యమునకు దక్షిణము. ముక్కుత్తల యను భగవతీ క్షేత్రము పశ్చిమాంబుధికిఁ గొన్ని మైళ్ళ దూరమున నుండును వలయో

రభేదమను న్యాయమున బిల్వమంగళ శబ్దము జనించి పిదప బిల్వవృక్షమును దత్సంబంధమగు చిలుక కథలును బుట్టియుండునేమో! ఇతనికాలమెప్పుడని స్పష్టముగాఁ జెప్పుటకు వలనుగాదు. క్రీ. శ. 1050 వఱకు నుండిన భోజుని యష్టాధ్యాయికి నితఁడు వ్యాఖ్య రచించుటయుఁ బురుషకారమున హేమచంద్రు నుదాహరించుటయు నితని గ్రంథముల విద్యారణ్యులు ధాతువృత్తిలోఁ బేర్కొనుటయుఁ జూడనువారు క్రీ. శ. 1250-1300 ప్రాంతముల నుండెనని యూహింపవచ్చును. ఇతఁడు పెక్కు కృతులు నానా విషయముల రచించె. అన్నిటిలో శ్రీకృష్ణుని స్తుతియే ముఖ్య విషయమై యుండును. ఇతఁడు పూర్వోత్తర మీమాంసల నుత్కృష్టపాండితి గడించెనని యితని కేనోపనిషద్వ్యాఖ్య వ్యాఖ్యానమువలనఁ దెలియును. దాని పేరువలెనే నిక్కముగా నది "శంకర హృదయంగమ"యే. ఇతఁ డీశానదేవుఁడను మహా తాంత్రికుని శిష్యుఁడు గావునఁ గృష్ణపూజాపరముగా గ్రమదీపిక యను నొక తంత్ర గ్రంథము నిర్మింపఁగలిగెను.

"ఈశాన దేవచరణా భరణేన
దామోదర స్థిరయశః స్తబకోద్గమేన
లీలాశుకేన రచితం తవ దేవ కృష్ణ
కర్ణామృతం వహతు కల్పశతాంతరేఽపి"

అని కృష్ణకర్ణామృతమునఁ జెప్పిన ఇతని గురువగు నీశానదేవుఁడు అంత్రపద్ధతి యను మహాగ్రంథమును రచించిన ఋషికల్పుఁడు. అతఁ డాదిత్య ప్రజ్ఞుఁడను మహాత్ముని శిష్యుఁడు.

"ఆదిత్యప్రజ్ఞ సంజ్ఞం య దాదిత్యా దధికం మహః
నిర్జితః సమదృష్ట్యేవ నిర్మలం యేన మన్మథః
అర్చితై రస్త్ర కుసుమై రారా దారాధయన్ యయౌ."

నిర్మల్యుఁడగు నతని సమదృష్టిచేతనే జయింపఁబడి మదనుఁడు స్వైతము తన యస్త్రార్థ మేరితెచ్చిన కుసుమముల నతని పాదములఁ బూజించిపోవు నంతటి యాదిత్యప్రజ్ఞముని శిష్యుఁడు—

"ఈశానదేవ ఇత్యాసీ దీశానో మునితేజసామ్
అస్పదస్య హి యస్యాసీ దశేష గుణ సంపదామ్
అద్వితీయ ఇతి ఖ్యాతి రాత్మ బుద్ధ్యై వ సేవతామ్."

ఈశానదేవుఁ డాధ్యాత్మదృష్టిచేతను లోకము వారలకును నద్వితీయుఁడయ్యె. ఏ రిరువురనాశ్రయించిన శిష్యులు—

"తయోరనుగ్రహాంగ సంక్రాంత జ్ఞానసాగరాః
సాగరా ఇవ గంభీరాః సంతి ధన్యా సహస్రశః"

అని పెక్కండ్రు విద్యాసాగరులవంటి యతులు కీర్తిస్తంభముల వంటి కృతులు రచించుట యుప్పెరువేమి?

"తయోరేవ కృపాపాత్రం కృష్ణలీలాశుకో మునిః
యదాశ్రమాంగణే నిత్యం రమంతే తంత్ర విస్తరాః"

అని లీలాశుకుఁడు వారి శిష్యుఁడు. పై కర్ణామృత శ్లోకములోని నీలిదామోదరులే యితనిఁ గన్న తల్లిదండ్రులు—

"తిలకం కులపాలినాం నీలితి విలయం శ్రియామ్
యమళం జనయాంచక్రే యం చ కీర్తిం చ శాశ్వతీమ్"

పతివ్రతా తిలకమగు నీలికి లీలాశుకుఁడును గీర్తియు నవలుగా జనించిరఁట మృత్యుభయములేని కీర్తి యను కూఁతురే యామె సౌభాగ్యమును శాశ్వతముగా నిలిపెను.

"యస్య దామోదరో నామ పితా పవిత్ర సన్నిభః
అన్వయస్య హి యస్యా స స్వధమర్జ్ఞ మరుద్గణాః"

ఇతని తండ్రియగు దామోదరుఁడు హవిర్భాగముల నొసఁగి దేవతల నప్పుల కాపులుఁగాఁ జేసికొనియెనఁట. ఇతని మిత్రుఁడు భాగవతాది వ్యాఖ్యాతయగు రాఘవేశానయతి. ఇతని మనస్సు—

"యస్య దక్షిణ కైలాస లీలా పరిణతం మహః
చర్చా చందన గంధేన సుగంధయతి మానసమ్"

అని దక్షిణ కైలాస మను కీర్తికన్న శ్వేతారణ్యమునఁ బ్రసన్నుఁడగు మృత్యుంజయస్వామి దర్శనముచే నిత్య వికసితమగుచున్నదని,

స్వర్ణోత్సవము జరుపుకుంటున్న ఆంధ్రపత్రికకు
శుభాకాంక్షలు అందిస్తూ ఆంధ్రప్రజలకు నాజ్ సినీ కార్పొరేషన్



VIJAYA...

"కృష్ణలీలా శుకస్యాస్య కిశోర మధిదైవతమ్
స్తుతిరత్న మిదం బ్రూతే వేణువాది ముఖేందువా"

శ్రీ కృష్ణుడే మురళీనాద మధురముగు వాక్యున కవి ప్రశంస రచించెనని తన పుట్టుపు నిందుక ఇమ్మహాకవి స్మరించుకొనియున్న మనము సంశయ [illegible] గానలసియున్నది. ఇతని కృతులు పెక్కు [illegible] [illegible] గోవిందాభిషేకము, గణపతిస్తుతి, కర్ణామృతము, రామచంద్రస్తుతి, [illegible], కృష్ణ చరితము, [illegible], బృందావనస్తుతి, [illegible], శంకర హృదయంగమము, [illegible], వ్యాకరణ గ్రంథములును ముఖ్యములు

కథ [illegible] మహాకవుల [illegible] [illegible] [illegible] నిలుపోవక [illegible] [illegible] మధురపద సందర్భోచితములై హృదయావర్జకములై యున్నవి దేవీ స్తుతులును మహేశ్వర స్తుతులును నిగూఢార్థ గంభీరములై ప్రౌఢోక్తి గుంఫ నంభరితములై [illegible] యున్నవి [illegible] "[illegible]" [illegible] [illegible] దేవీస్తుతియును [illegible] దర్ప దళనము గావించుచున్నది. గేయ ప్రబంధరత్నమగు గీతగోవిందము పోదంతి [illegible] మనోహరమై శృంగారరస పరిపోషబంధురమై [illegible] [illegible] [illegible] [illegible]

ల్లేఖనమున భక్తి ప్రవాహపాతముతో శబ్ద తాండవము కలసియాడనోపదు. కృష్ణలీలాశుకుడు కృష్ణబాల క్రీడలే తలంచుచు గోప గోపీ జనంబులలో [illegible] యున్నది యున్నట్లు చెప్పజాలు తన సహజ వాగ్ధోరణియు నూరకుండమిచే నేమైన వర్ణించుచుండగా దాను "వసుదేవ [illegible]" [illegible] విలసిల్లుచుండె. ఇతని కృష్ణస్తుతి మహిమము [illegible] రెయుంగుదురు. వేఱ కొన్ని యెడలనుండి కొంత యుదాహరించెదను. [illegible]—

"[illegible] సేవావసర కాంక్షిణీ
[illegible] దేవకీసుతమ్."

"[illegible] కలుగునో యని యువ్విళులూరు [illegible] [illegible] యని తెర [illegible] కృష్ణభక్తులు [illegible]

[illegible] శపమ్
[illegible] కటాక్షిత [illegible].
వందే [illegible]
[illegible] మిత సత్తః.
అవికంక [illegible]
[illegible]
[illegible] కిం [illegible]
[illegible] మధ్యదేశ.
మధ్యే మధ్యే కృష్ణ [illegible]
[illegible] సహస్రైః
[illegible]
[illegible] వేష [illegible].

బృందావన వ్యసనిన స్తవ దేవ కృష్ణ
లీలాశుకేన రచితం విచితం రసాఢ్యః
ప్రత్యక్షరం పరిదుహన్మధు కర్ణయో స్తే
స్తోత్రం తదేత దనిశం విలిహంతు ధన్యాః.

అని మొదలుగా నరువది శ్లోకములలోఁ గృష్ణుని రాసక్రీడ వృత్త విశేషములతో విక్కని వర్ణించెను రాసక్రీడావర్ణనము పెక్కండ్రు శృంగార రసమనోజ్ఞముగా వర్ణించినను భక్తి ప్రాధాన్య ధన్యము గాదు. విద్యాచక్రవర్తి యను మహాకవి రుక్మిణీకల్యాణమున రాసక్రీడ యుద్భుతముగాఁ దనవిద్యా గాంభీర్య మెఱుకపడ నొకసర్గమంతయు వర్ణించెను

శ్లిష్టోభయభ్రమిత విస్ఫురణోత్తరాణి
స్వస్రగ్రగ్ వలత్కపణపం [illegible]
అర్ధక్రమ [illegible] లంఘితాని
రేజుః పదాని సుదృశాం చలనాన్తరాణి.
స్వే స్వే [illegible]
ప్రేమద్రుతాంతరతయా పరనిర్వ్యపేక్షాః
[illegible] పార్శ్వయుగ [illegible] విష్ణోః
గోపీజనస్య వవృతే మదనోపచారః.

ఇత్యాది భావములు వినకుఁ గవితయుఁ బాండిత్యము నొసఁగుఁగాని తీవ్రముగా హృదయగ్రంథిని భేదింపనా యని సంశయించెదను.

లీలాశుకుఁడు తన రచించిన పద్యము లెల్లనుఁ గృష్ణప్రోక్తములవియే తలంచుచుఁ దన్నతనికే సర్వార్పణము చేసికొనియె. కాలవధ కథ (మార్కండేయుని కొఱకు శివుఁడు యముని జయించుట) కృష్ణుఁడే యేమేవి వినఁగోరిన గోపికలకుఁ జెప్పినట్లున్నది

"ఇత్యాత్మనా నిగదితాం సకల ప్రజానాం
[illegible] పరివ్రత వాకలయ్య
అంతస్స్మితాభిహసితే జగత్తమస్య
నాథే [illegible] ప్రశవాన్పులత్వం
[illegible]
[illegible] కాలజిత్
[illegible] లోచనానాం
[illegible] పరి ముక్తి కృత్యమ్
[illegible]
[illegible]
[illegible]
[illegible]
కించిద [illegible] చరితం పురారేః
శృణ్వంతు... ... ..."

అని శివుని కథయుఁ గృష్ణుని నోటనే వినుచున్నాము యముని గర్వము నంహరించి శివుఁడు కోప ముపసంహరించుకొని విష్ణుభక్తితో యథావిధి సుఖవర్షమునుండ మహర్షివరులకు "రజత గిరివిహార హరిహరారాధనంబు" గలిగిన—

అఖిల మునిజనానా మంతరస్వేవణీయం
నిఖిల నిగమవాచాం విభవైర్లక్షణీయం
నయనపథ ముపేతం నంగనానందపూరం
సపది తపనుభాయా వ్యాపేషు రుక్మిసింద్రాః

అని జగత్సృష్టికి సితాసిత బీజరూపములు న వ్వైపత ద్వయమును వొక సర్గమున మాలసీవృత్తిగంధియగు ద్రుతద్రుతపలోఁ బాడుచుఁ గొనియాడి ధన్యులైరి.

ఫణిఫణమణి లక్ష్మీపుంజపింజాకృతేన
ప్రతిభయ లలితాంగం దంతి చర్మాంబరేణ
మధుర మమర నారీ మంథరాపాంగలీలా
వ్యతికరితవిహారాగార పీతాంబరేణ.
గిరివర నిజ కన్యా లోచన చ్ఛాయపూర్త్తై
రపి చ భుజగహార్త్తై రాదృతం బాహుమధ్యే
నిచిత మురసి లక్ష్మీ దివ్య లీలారవిందై
రవిరత వన మాలా షట్పదాన్ వారయంత్యా.
సజల జలదనీలం శారదాంభోదశీలం
కబళిత నవసితం కాలకూటానురాగి
[illegible]
[illegible] భూయాత్.
[illegible] తరంగోత్తుంగ గంగావతంసం
[illegible]
[illegible]
రుచిర [illegible].

అని మొదలుగా [illegible] తలఁపవలయు. శివస్తుతితో లీలా[illegible] భక్తియుతే కూర్చెను.

[illegible]
[illegible]
[illegible]
[illegible] తత్పదమ్.
దేవ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] కమ్ [illegible]
[illegible] పాదిఖాను
కిం బ్రూమహే కియు [illegible] మహేశ
కే వా వయం తవ [illegible]

అని యద్భుత [illegible] కవిత
జిహ్వే [illegible] కవీశ్వరాణామ్
విశ్వాధిక [illegible] కృష్ణ లీలా శుకస్య [illegible]
భూయాత్.

అని లీలాశుకుని కీర్తి లక్ష్మి విలసిల్లు [illegible]? [illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] పాతు నః.

అని యిట్లు స్వభావోక్తి రమ్యముగా స్తుతించు కవి యొక్క జన్మమెత్తి [illegible] లీలాశుకుని యీ బాలకృష్ణ స్తన్యపానలీలా వర్ణనము వినియుండనేని రవివర్మ తన చిత్ర లేఖ [illegible] లను చూపుచు మఱియొక చిత్ర పటమును మన కనుగ్రహించియుండును యీ పద్యములం దక్షుల [illegible] యీ [illegible] నీ జగంబున విలువక [illegible] వార లక్షలను [illegible] యుగాన్తైనను [illegible]. ఆ [illegible] లీలాశుకునింటి [illegible].

"[illegible]
[illegible]."

అని లీలాశుకుఁడు [illegible] దరిగానక యలయుచుండు [illegible] ముంథముగా గోపికలు రోటికిఁ గట్టఁ గలిగిన యా వరతత్త్వమే యుపనిషత్తులు వెదకి వేసారిన వరలక్ష్యమని భక్తిరసపరమిత లోకమున కనుగ్రహించె. లీలాశుకుని ప్రభావ మంతయు నుదాహరణములతో గ్రంథ రూపముగాఁ ద్వరలోఁ బ్రకటించుటయే యుత్తమమని దీని నింతటితో విరమించుచున్నాఁడ.

ఆదిభరతుడు

కొండిపర్తి వీరభద్రాచార్యులుగారు

[1923 రుధిరోద్గారి సంవత్సరాదిసంచికనుండి]

పూర్వకాలమున మనదేశము నాటుజాతులవారితో నిండియుండెననియు, క్రమ క్రమముగా మధ్య ఆసియానుండి వలసలైవారు వేరువేరు కాలములందు వచ్చి యిప్పటి యాదిమవాసులను కొండలకు, గుట్టలకు, అడవులకు దరిమివేసి వాసయోగ్యములగు మైదానములను దా మాక్రమించుకొని రనియు చరిత్రకారు లనేకులు వ్రాయుచున్నారు. ఆర్యులు నట్టివారితో నొకతెగవారని వారి యభిప్రాయము. ఇందుకు భిన్నముగా ఆర్యులు స్థలాంతరమునుండి వచ్చినవారు కారనియు, వారెప్పుడు నీదేశమునందే వెలసినవారనియు కొందఱు చరిత్రకారులు వక్కాణించుచున్నారు. ఏదెట్లున్నను సుమారు నాలుగువేల వత్సరముల క్రిందట ఆర్యులు హిందూదేశపు వాయవ్యభాగమున నుండిరనియు, అప్పుడు వారొకజాతిగా గలిసి యైకమత్యముతో మెలగుటకు మారుగా ఉమలోదాము పారట ములు పలువురు భిన్నభిన్నములగు కూటములుగ నుండిరనియు నందఱు నంగీకరించుచున్నారు.

ఆకాలపు టార్యులు సంపూర్ణమగు సంఘీభావము లేనివారయ్యును, వారిచుట్టును నివసించుచుండిన యితర సంఘములకంటె సరళస్వభావులును, దైవభక్తియుతులును, సాంఘికనీతియం దనురక్తిగలవారును, పరశ్రేయస్సహిష్ణుత కలవారునై యుండిరి. ప్రతికుటుంబమును వేరువేరుగ నివసించుచుండెను. ఆ కుటుంబమునకు మూలపురుషుడు అనగా తండ్రి సర్వాధిపతి. తక్కినవా రందరును వాని యధికారమునకు లోబడి నడువవలయును. ఆవులు, ఎడ్లు, గొఱ్ఱెలు వారిసంపద. ఈ పశువులకు మేతయును, దమ కాహారమును నెక్కడ సులభముగ దొరకెడినో యచ్చటికెల్ల పోవుచుండెడివారు. వారికి స్థిరములగు నివాసస్థలములు లేవు. వర్షకాలములందు కొండగుహలలోను, లోయలలోను, తలదాచుకొనుచు వానలు లేనప్పుడు బయల్నివాదను, నరణ్యపరిసరములందును దిమ్మరుచుండిరి. ఒక్కచోట తమ మందలకు దొరికిన మేత యైపోగానె మరొకచోటికి బోవుచుండిరి. ఇట్లు సంచారములు చేయుచు నొకకుటుంబ మొకపర్వతపార్శ్వమున జేరియుండ, ఆపర్వతమునకు మరొకప్రక్కన వేరొండు కుటుంబము వసించుచుండవచ్చును. అప్పుడు వారిమందలు వీరిమందలు నొకానొకచోట కలిసిపోయెడివి. తగవులు పొసగెడివి. సాధారణముగా శాంతముతోడనే వివాదములు దీర్చుకొనుచుండెడివారు. సఖ్యతతోనే యెవరోయొకరు స్థలాంతరములకు వెడలిపొయ్యెడివారు. కాని క్రోధపూరితులై పోరి యొండొరుల నిర్జించుకొనుచుంటయు నప్పుడప్పుడు సంభవించుచుండెడిది.

ఒక్కొకసమయమున ననార్యులగు నాటుజాతులవారితో యుద్ధములు వాటిల్లుచుండెడివి. ఆర్యులు సామాన్యముగా సరళస్వభావులని చెప్పియున్నాము. వీరితో దలపడుచు నడుచు వచ్చిన యనార్యులట్లుగాక తీవ్రస్వభావులును, కఠినహృదయులునై యుండి వీరిని బాధించుచుండెడివారు. కక్షలబలాబలము ననుసరించి జయాపజయములు వాటిల్లుచుండెను. అరుదుగ మైత్రి సంభవించుటయు గలదు.

ఆ కాలపు ఆర్యులు నిరాడంబరజీవులు. వారి జీవితావశ్యక పదార్థములు కడుంగడు స్వల్పములు. శరీరమున ప్రాణములు నిలుపుకొనుటకు కవసరమగు నాహారము, శీతమునుండి గాచుటకు దగిన దుస్తులును నున్నచో తృప్తినందెడివారు. పశుసంపదను మించిన సంపద వారికి లేదు. లోహరూపమగు ధనము వారెరుగరు. మిక్కుటముగ ఆస్తిని కూర్చిపెట్టుకొనుట వారికి తెలియదు. ఒండొరుల బాధించుకొని సాధించుకొనుటకు దగిన దుష్ప్రేరణలు వారికి లేవు. సుస్థిరగృహముల నిర్మాణమునకు వారు గడంగలేదు. ఎచ్చట నిలుగనున్న నచ్చటి కేగెడివారు. వారి నొక్కస్థలమునకు బంధించియుంచు పరిస్థితులును శూన్యములు. అందుమూలముననే వేరువేరు కుటుంబములకు మైత్రి గల్పించుకొనవలయుననిగాని, యొండొరుల సహాయము చేకూర్చుకొనవలయు ననిగాని, పరస్పర సానుభూతితో పెద్దపెద్ద సంఘముల నిర్మింపవలయు ననిగాని, వారిని ప్రేరేపించు పరిస్థితులు మొదట లేవయ్యెను. ఇందులకు మారుగా వారిని వేరువేరుగా నుంచు పరిస్థితులే మెండుగ నుండెను. సంఘబాహుళ్యమైనకొలది వారి కొక్కచోటనుండుట యసంభవమగు చుండెను అందరికి నాహారము దొరకుటయు, నందరిమందలకును మేత దొరకుటయుం గష్టమగుచుండెను. పరుల సంపర్కము లేకుండ దమను గాపాడుచుండుటయే ప్రతికుటుంబమువారును దేవుని ప్రార్థించెడివారు. ఋగ్వేదమును బరిశీలించిన నప్పటి యార్యుల సంఘస్థితియు జీవితాదర్శములును తెల్లము గాగలవు.

ఈస్థితి చాలకాలము సాగినది. జనసంఖ్య హెచ్చుచు రాగా కుటుంబములు పెరుగుచు రాగా వారు ద్రిమ్మరుటయు నెక్కువయ్యెను. క్రమక్రమముగా విశాలప్రదేశములకు చేరిరి పెద్దపెద్ద శిఖ్యాల చోటకు చేరిరి. ప్రవాహతీరములకు చేరిరి. అక్కడ ఒక్కొక్క కుటుంబమునకును, వారిమందలకును నవసరములగుటేగాక రెండుమూడు కుటుంబములకు సుఖముగ జీవింపతగిన పైరములు, స్పర్ధలు లేక మనగల్గిరి. అతిసంచలనస్థితి లేనివారు గాన నొకరు సేకరించి పెట్టుకొనిన దానిని మరొకరు దపహరించుట సంభవించెడి. అందరికిని జాలినంతయాహారము సులభముగ లభించుటచేత వారు వెంటనే స్థలాంతరములకు పోవలసిన యావశ్యకత తొలగినది. చిరకాల మొక్కచోట కలిసిమెలిసి యుండు రెండుమూడు కుటుంబములకును మైత్రి యేర్పడినది. పరస్పరానురాగము సిద్ధించినది. కొన్నాళ్ళకే రెండుమూడు కుటుంబములు నొక్కశ్రేణిగ గూడుకొనచ్చిరి. పూర్వ మొక్కొక్క కుటుంబ మితరకుటుంబములయెడ వర్తించినట్లు నిప్పుడు ఒకశ్రేణి యితర శ్రేణులయెడ వర్తింపసాగెను. కాలక్రమమున శ్రేణుల పెరుగసాగినవి. ఇదివరలో ప్రవాహమున కూడుచు విడిపోవుచు నుండు పుడకలమాదిరి ఒక్కస్థలమునగూడుచు, నొండొరులతో బంధములేక విశ్రాంతిగా విడిపోవుచు వచ్చిన కుటుంబములు పెద్దపెద్దశ్రేణులుగా నేర్పడినవి. అంతసులభముగా విడిపోజాలకుండెను

శ్రేణులలో జనము హెచ్చుగ నుండుటచేతను, వారు సులభముగా విడిపోజాలక యొకేస్థలమున చిరకాలము నివసించుచుంటచేతను, స్థిరతరనివాసస్థానము లేర్పడసాగెను మరియు వారందరి యాహారసామగ్రియములకై యన్ని ఋతువులందును ప్రకృతిని నమ్మియుంటకు వీలులేకయ్యెను. పదార్థముల సేకరించి పెట్టుకొను నాచారము సాగినది. పదార్థముల యుత్పత్తింగూర్చి శ్రద్ధవహింపవలసినవారైరి. ఇందుకొరకై వారు పంచభూతముల రూపమున ప్రత్యక్షమౌ ప్రసాదము నర్థింపవలసినవారైరి. ఎండవానలు గాడ్పులు నీటిధారలు నిరిక్షసుఖములకు మూలాధారములై పూజనీయములైనవి. వివియన్నింటికి నిలయమగు తమనివాసస్థానము సకలప్రీతార్థప్రదాయినియై యుత్తమ దేవతయై వెలసినది. తల్లి ఒడ్డుకవలె జన్మస్థానము ప్రధానపోషకురాలుగ నుండెను. మరణానంతరము సుఖముల నిచ్చు స్వర్గముకంటెను నుత్తమముగ గ్రహింపనయ్యెను. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసియని వారు గానము చేయుచుండిరి.

ఇప్పటికి కొన్ని స్థిరావాసములును కొంతకొంత స్థిరచరాస్తియు నేర్పడినవి. ఏదినమున కాదిన మాహారపదార్థములను సంపాదించుకొనుటకు మారుగా కూర్చి పెట్టుకొనిన దాని ననుభవించు వసతు లేర్పడినవి. మమకారలోభములు పెరుగసాగినవి ఈ గుణములు మత్సరములకు దారిచూపినవి. ఒకరియాస్తిని జూచి మరొకరు మాత్సర్యమూనుట, తస్కరణములు సాగినవి. క్రమముగా కుటుంబములకు కుటుంబములకు శ్రేణులకు శ్రేణులకు కలహములు తలసూపినవి. ఇట్లు వీరిలో వీరు కలహించుటేగాక వీరి నివాసములకు పరిసరములందు నివసించు ననార్యులతోడను హెచ్చుపెరిగినవి. స్థిరచరాస్తుల శ్రేణులకు కలహములు తలసూపినవి. ఇట్లు వీరిలోవీరు కలహించుటేగాక వీరివివాసములకు పరిసరములందు నివసించు ననార్యులతోడను హెచ్చుపెరిగినవి. స్థిరచరాస్తులతోపాటు రణములు, జయాపజయములు, కక్షలు, పరస్పరద్వేషములు, ఈ ద్వేషముల సాధించుకొను నిమిత్తము వేర్వేరుతెగలవారికి మైత్రి చిత్రవిచిత్రములుగ సాగినవి. పూర్వ మున్న సంతుష్టి, శాంతి, యానందము దూరములైనవి. మరియు నాశయం దాసక్తియు పెరిగినది.

స్వభావమును తెంచుకొని యొండొరుల క్షేమమును బాటించుచు కొన్ని నీతులను రచించుకొని సంఘనిర్మాణమునకు గడంగిరి. సంప్రదాయసామరస్యము గలవారికి ముమ్మొందు సఖ్యత సమకూరగలదు. కావున వేర్వేరు ఆర్యశ్రేణులు తా మొకజాతి యని నిర్ణయించుకొని తమలో దేశకాలముల ననుసరించి యుత్పన్నములైన భిన్నభిన్నాచార సంప్రదాయములయెడ సహిష్ణుతయు, పరస్పరసానుభూతియు, గౌరవమును వహింప నిశ్చయించుకొనిరి. సమయానుకూలములగు మార్పులను సవరణలను గావించుకొని యార్యసంప్రదాయము నొకదానిని నిరూపించుకొనిరి. ఈ మహార్యజాతి నిర్మాణమునకు మూలపురుషుడై, వివిధ శ్రేణుల సఖ్యముగూర్చి, యందరి భక్తిగౌరవముల జూరగొనిన మహనీయుని చారిత్రము సర్వత్ర పూజనీయమగుటకు సందియముండదు. వీని చరి

డము ఋగ్వేదమున గానవగును. వీనివే గావింపబడిన మహత్కార్యములు ఐతరేయ బ్రాహ్మణమున వర్ణితములై యున్నవి. ఈ మహాపురుషుని నామము భరతుడు. భరత డను నామముగల వీరులు మన గ్రంథములలో ననేకులు గన్పించుచున్నారు. వారిలో వీతడు ప్రథముడును మహార్యజాతి నిర్మాణకుండునై యున్నాడు. కావున వీనిని ఆది భరతు డని ప్రశంసించియుంటిమి.

భరతుడు జన్మించునాటికి ఆర్యశ్రేణులు అనేకము సింధుగంగా నదీయాశయముల నవ్వలవ్వల స్థిరనివాసముల నేర్పరచుకొని [illegible] మును గుడురుల్గావరి తమ యు [illegible] గ్రహించిరి. ఎవరికివారు తమ [illegible] స్వార్థ [illegible] నేయు చుండిరి. వానిని పూజింపుచుండిరి. కాని [illegible] భూమిని గుడురులు సుంధ మైనని కాదు. నిరండరు [illegible] ప్రభవించినా [illegible] వొక్కమూలము నుండి యుల్ఫ [illegible] మను జ్ఞానము వారికి లేదు పూర్వముసు [illegible] యుండిరి. ఏక సంప్రదాయము కలవారయ్యును కాలానుసరణిని వారి [illegible] స్థితులుమబట్టి కల్పిన కించిద్భేదములను గొండంతలుగాసేసి సంఘర్షించుచుట కొల్లకుండిరి.

భరతుడు దేశాటనముచేసి యాయా యార్యశ్రేణుల పెద్దలతో గలసి సంభాషించి, వారివారి యాచారవ్యవహారముల విమర్శించి, పైపైని కెరుకొనిన భేదము లెన్ని యున్నను వానియడుగున బరగు నేకవరత్వమును నిరూపించి ప్రకటించి వివిధ శ్రేణులవారికి సమష్టి భావమును బురికొల్పెను వారిసంప్రదాయమునందలి మూలభావము, లెవ్వియో, ప్రధానాంశము లెవ్వియో, అప్రధానాంశము లెవ్వియో వి [illegible] యుందరి దృష్టివి ప్రధానాంశములపైకి ద్రిప్పగలిగెను. అప్రధానములను గొన్నింటి మార్చియు, గొన్నింటి నవరించియు, గొన్నింటి దొలగించియు నవీనార్యసంప్రదాయము నొకదానిని సర్వాంగసుందరముగ బయలుదేరదీసెను. ఎంతయో కష్టపడెను వాని కష్టము ఫలించె వది. సింధునదీయాశయమున నెల్లగల యార్యశ్రేణుల నతడొక్క మహాజాతిగ సమ్మేళనము గావింపగల్గినాడు.

వేర్వేరు కుటుంబము లేకమై శ్రేణులుగట్టి జీవించుట నేది యాధారభూత మయ్యెనో ఆజన్మస్థానాభిమానమునే భరతుడు ముఖ్యాధారముగ గ్రహించెను, ఆజన్మ భూమియొక్క పావనిగ్రహమునే ఘనతరముగ నొనర్చెను అదివరకు మి [illegible] సంకుచితమై పూర్ణతయేలేని యూకారమును [illegible] గావించి యొక దివ్యసుందరవిగ్రహమును నిర్మించి వారియెదుట ప్రతిష్ఠించెను అందరును నమస్సి పూర్ణాభిమానముతోడను, భక్తిశ్రద్ధలతోడను [illegible] నొర్చెను. ఆ సంపూర్ణసుందరవిగ్రహమున కొకనామము కావలెను గదా నామరూపముల ననుసరించియే జగత్తు వెలయుచున్నది వని లేనినాడు జగమే లేదు నామరూపములునుపిడి వడి యుండజాలవు. నామములేనిది రూపముగాని, రూపములేనిది నామముగాని నుండజాలవు. ఇప్పుడే సంఘటించిన వేర్వేరు శ్రేణులందరికిని హితవుగ నుండగల నామ మేది? అంతకు పూర్వము కొన్నిపేర్లు శ్రేణులవారు తమ నివాసస్థలములకు జంబూద్వీపము, ఆర్యావర్తము, సప్తసింధువు, మొదలుగాగల పేరుల వెట్టి వ్యవహరించుచుండిరి. సింధునదీయాశయమంతయు నీ నామముచే గ్రాహ్యముగనుండెను కాని వీనిలో దేనికి ప్రాముఖ్యము నిచ్చుట యుచితమని [illegible] దాని నంద రును మహానందముతోడ స్వీకరించిరి "భారతవర్షము" అనుపేరియే యది! చెల్లా చెదరై యుండి, దుర్బలములై మెలగుచుండు తెగలను శ్రేణుల నన్నింటిని సమ్మేళనము గావించి యొక్క మహార్యజాతిని నిర్మించి తమనందరిని గణనీయులుగ నొనర్చిన భరతుని కింతకంటె వారు కృతజ్ఞతను జూపగల యుపాయ మేముండగలదు! అప్పటినుండి యార్య నివాసము లన్నింటికిని సమష్టినామము భారతవర్షమై వరగెను భారతవర్ష మనగా భరతుని నాయకత్వముక్రింద సమ్మేళనము గాంచిన ఆర్యశ్రేణులన్నియు నివ సించు సమష్టిభూభాగము.

భరతుడు మహావీరుడు. సప్తసింధువు నాశ్రయించియున్న యార్యశ్రేణుల నొక్కటిచేసి వారందరికి నాయకుడై క్షాత్రధర్మమును నెంకొల్పినాడు నాయకుని శ్రేష్ఠత్వము నానివాయకత్వము నొప్పుకొని వర్తించువారందరికిని క్షేమము సమకూర్చుట నవసరించియుండును అందరి కష్టములను దనవిగ భావించి వాని నివారణ తనవిధిగ నెంచి యతడు వర్తింపవలసియుండును నాయకుడనగా నందరి పొడస్థలము, నమ న్కృతులను వందగొరువాడుకాడు అందరి కొఱకు పాటుపడువాడు అందఱికి సేవ చేయు వాడు సర్వసామాన్యుడగు సేవకుడని యర్థము భరతు డట్టి నాయక శ్రేష్ఠుడు వాని నాయకత్వమును దేరినవారి నావరించి యనేకముగ ఆనాగరక జాతు లుండెను నారివిాన వార్యశ్రేణులకు పెక్కు ఇక్కట్టులు మూడుచుండెను ఈయనార్యులు వీరి గోవులను, పంట లను,పశువులను,స్త్రీలను నయితము దొంగిలించుకొని పోయెడివారు ఆటంకపరుపవడినప్పుడు ఘోరయుద్ధము సలిపి క్రూరముగ బాధించెడివారు బుద్ధికుశలతయుం దెల్వున్నను పశు బలమున నవార్యులు బలిష్ఠులుగ నుండిరి.కేవలము నరళ మార్గమున బోయెడి యార్యులను మాయోపాయముల బన్ని భంగపరచుచుండెడివారు వీరినే దస్యులు, రాక్షసులు, దైత్యు లనని యార్యులు వ్యవహరించుచు వచ్చిరి వీరితో వంపడి వీరిని నిర్జించుట భరతుని కు ప్రధాన విధిగ నేర్పడినది.

కావున భరతుడు కొంత యోధగణమును సిద్ధపఱచెను రణనీతి [illegible] చారము గావించెను. యుద్ధవీరులకు శిక్షణ ము నమర్చెను దస్యులతో సంగ్రామముల సలిపెను. విజయముల భగవంతుని కర్పించుచు యాగముల సలిపెను.సిద్ధపరచె ఈతడు జయించిన

కిరాతులు, హూణులు, యవనులు పౌండ్రులు మొదలగు ననేకజాతులవారిని ఆర్యసంఘ మున జేర్చెను వారిని అనేక విధముల సంస్కరించెను. ఈతని శిక్షణ ధర్మము వ్యాపించి నంతవరకు దేశమున కంతటికిని ఆర్యావర్తమను నామ మమరినది ఆర్యులను వారితో [illegible] భారతభూభాగము [illegible] ముతో [illegible] ప్రేమ గౌరవ పూరితమనై భరతునిమీద [illegible] వీడు [illegible] నాధారపడి [illegible] నివాస [illegible] ప్రకటించెను [illegible] దీ [illegible] స్థిరమగునటుల ప్రజా [illegible] ఆర్యులు తమ నివాస భూమి [illegible] వారి యెదుట ప్రతిష్ఠించి, దాని [illegible] విధించిరి

"గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు"

దీని భావ మేమనగా ఓ గంగ యమునా సరస్వతి శుతుద్రి పరుష్ణి నా ప్రార్థనల గైకొనుడు అసిక్నీనదితో గలియు మరుద్వృధా, ఓ వితస్తా, సుషోమానదితో గలయు ఆర్జీకీయా నా ప్రార్థనల నాలకింపుడు" ఈ స్తోత్రము నార్యులెల్లరు నను దినము [illegible]ంచెడివారు

ఈ స్తోత్రముకంటె నప్పటి ఆర్యుల మాతృభూమిని సమగ్రముగ ప్రదర్శింప జాలునదియు [illegible] మాతృ పోష ణమున [illegible] వారందరికిని భారత వర్షము మాతృదేవత. స్వరము [illegible] దేశభక్తి [illegible] పావనము [illegible] ధర్మముగ నేర్పడినది

[illegible] స్వదేశమును దేవతగా భావించి ధ్యానించుట క్రొత్తకాదు. [illegible] యార్య నివాసము లేర్పడియున్న [illegible] పిలుచుచు మాతృభూమి గాని పూజించెడివారు [illegible]

"[illegible] శ్రుతి [illegible]
[illegible]"

ఆది భరతుడు [illegible] విధానమే భారత దేశ [illegible] నాటి [illegible] ఈ మహా [illegible] తరువాతను విశాల [illegible] ఆర్యుల [illegible] సంపూర్ణ [illegible] దేశ [illegible] ఆర్యులు క్రొత్తగా నాక్రమించుచు వచ్చిన [illegible] ప్రజలను సదా శత్రు [illegible] భావించి [illegible] చేయుటకాదు, తమ [illegible] సంప్రదాయము నంగీకరించినట్లు వారిని గూడ దమలో జేర్చుకొనుచు వచ్చిరి వారి యాచారములను గూడ గౌరవించుచు వచ్చిరి ఇట్టు లనేక జాతుల వారార్యులలో గలసిపోయి అందరు నార్యులమని చెప్పుకొను చుండిరి [illegible] ఫలించినది ఇట్లు క్రొత్తగ జేరినవారి [illegible] పూర్ణవికాస కలితముగ నొనర్చి,

"గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు"

అని ఆర్యు [illegible] పఠించుచు ముఖ్య నదుల నెల్ల నాహ్వానించి పూజించు చున్నారు మన కృష్ణా గోదావరి నదుల [illegible] కావేరి నదియు స్తోత్రమున జేర్ప బడినవి క్రమ క్రమముగా, ప్రధానముగను ఎత్తైనములను, తటాకములను, నగరము లను గూడ [illegible] దిముద్పట చేసినది అఖండ భారత [illegible] స్వరూ పము సమష్టి సందేశికిని ధ్యేయమై వెలుగుచున్నది దీనికంతకును మూల పురు షుడు ఆది భరతుడు ఆలదే ఈ విశాలభూఖండమున నివసించు వివిధ జాతులను, జాతి మత వర్ణభేదము లేక యొక్క మహా కుటుంబముగ జేర్చి యొక్క మహామాత నాశ్రయించియుండు దివ్యమార్గము నేర్పరచియున్నాడు ఈ సూత్రము నంగీకరించి ఆధునిక భారతీయులు హిందూదేశము నాశ్రయించియున్న సమస్త జనమును, హిందూ ముసల్మానులు, పార్సీ, క్రైస్తవాది మత భేదములులేక, యూరోపు, అమెరికా, టర్కీ, గ్రీసు, ఇండియా యను భేదములు లేక ఈ దేశమున నివసించుచు,ఈ దేశమాత వారా ధించుట, ఈ దేశ ప్రేమమునకై ఆత్మార్పణము గావించి ప్రవర్తించుచు నందరము సోదర ప్రజగ భావించి మహానందమును పొందగలుగు ఇట్లు దలపోసి ఆది భరతునకు మన మెంత కృతజ్ఞుల జూపవలసియుండునో వాని స్మృతిని మన మెట్లు గౌరవింపవలసి యుండునో నా సోదరులెల్లరును యోచింపవలయును.

దేవాలయములు

వల్లూరి సూర్యనారాయణరావుగారు

[1924 రక్తాక్షి సంవత్సరాదిసంచికనుండి]

మనదేశములో దేవాలయమ్ము లేని గ్రామమే లేదు. అట్టి గ్రామమేదైన నున్న యెడల, అక్కడ మంచి తీర్థము కూడ తీసికొనగూడదని పెద్దలు చెప్పుదురు. సాధారణముగా ఈ దేవాలయములకు భూములిదివర ప్రజలవలనగాని ప్రభువులచే నీయబడి అర్చకుని జీవనమునకును నిత్య నైవేద్య దీపారాధనలకే చాలదు. ఇప్పుడిప్పుడు కొన్ని జిల్లాలలో దేవాలయపు భూములు బాగుగా ఫలించుచుండుటచేత అనేక దేవాలయములకు సాలుకు వేయి మొదలు పదివేల రూపాయీలవరకు ఆదాయము వచ్చుచున్నది కాని, యిదియంతయు పూర్వకాలములోవలెనే, అనే అనుభవించవలయునని అర్చకుల వాదన. ఇవి, దేవునివిగాని అర్చకుల సర్వీసు ఈనాములు కావనియు అట్లైన ఎడల భోగమువాండ్రు, భజంత్రీలు, స్వస్తివాచకులు మొదలగు స్వామి నౌకర్లకు పట్టా లిచ్చినట్లే వీరికిని పట్టాల నిచ్చియుందురనియు, దేవుని నిత్య నైవేద్య ధూపదీపారాధన ఖర్చులలో అర్చకుని భూతాది ఖర్చులు చేరియున్నవనియు నిటీవల హైకోర్టువారు తీర్మానించియున్నారు. అర్చకుడు లేనిదే దేవునికి అర్చనయే జరుగదు గనుక నితనికి ప్రత్యేకించి సర్వీసు మాన్యములు ఎక్కడనోగాని వేరుగా నీయబడియుండలేదు కాబట్టి అర్చకుని కుటుంబమువారు స్వామివారి ఆయివజులోనుండియే జీవింపవలెను కాని ఈ ఆయివజు ఎంత వృద్ధియగుచున్నను, అంతయు తమ కుటుంబములకే వినియోగించి దేవాలయము దుస్థితిలో నుంచుటయు, ఉత్సవములు మొదలగునవి సరిగా జరిపింపక పోవుటయు తటస్థించుటచేత స్వామివారి యీనాములను అర్చకులనుండి లాగుకొని వారి భూతాదికి నెల జీతముల నిచ్చుటకు కోర్టువారు, నూతన ట్రస్టులను ఏర్పరచుచున్నారు. సి. ప్రొ. కోడు సె. 92 క్రింద దేవాలయముల మేనేజిమెంటు విషయమై స్కీములు ఏర్పడుచున్నవి. ఇదిగాక ఈ యర్చకుల కుటుంబములు తామర తంపరగా పెరిగినప్పుడు స్వామివారి ఈనాములను విభాగించుకొని, ఆయివజునంతయు తమ జీవనోపాధికే వినియోగించుటచేత, కోవెల మరమ్మతులు, యీనాముల మరమ్మతులు, ఉత్సవములు, మొదలగునవి నిలిచిపోవుచున్నవి గనుక నిట్లు పంచుకొనగూడదనియు ఒకటి రెండు చిన్న కుటుంబములకు సరిపడునట్లుగనే జీతముల నేర్పాటు చేయవలసినదనియు కోర్టులు తీర్పుల నిచ్చుచున్నవి. తక్కిన కుటుంబ మెంబర్లు ఇతర కోవెలలలోగాని, మరి యొకచోటగాని ఉద్యోగములు సంపాదించుకొనవలసినదేగని, స్వామివారి భూములమీద జీవించువారలై అంటియుండరాదు. అప్పుడు మంచి సంస్కారులైనవారొంది వీరికి జీతములు వృద్ధిచేయబడి, గొప్ప కోవెలలకు తీసికొనబడుదురు

తమ పూర్వులకంటె, నిప్పటివారికి దైవభక్తి కొరవడుటవలననో, లేక మనలోని నవనాగరికులకు రూపాసన రుచింపకపోవుటచేతనో కొందరు అర్చకుల అసమర్థతా దుష్ప్రవర్తనలవలననో ఈ దేవాలయములను, ప్రజలు త్రొక్కిచూడకున్నారు. ఇవి శిథిలములగునప్పుడు ఔదాసీన్యము వహించుచున్నారు. ఉత్సవములు మొదలగు వానికి విరాళముల నొసగకున్నారు కాబట్టి కనీసము అర్చకునికి రు. 20 లు నెల జీతమిచ్చి నిత్య నైవేద్య దీపారాధనలకు నెలకు రు. 15 లు ఏర్పరచినయెడల దేవాలయముల మరమ్మతులకును, ఉత్సవములకును సొమ్ము మిగులకపోదు. ఇట్టి దేవాలయములకు స్కీముల నేర్పాటు చేయించుకొన్నయెడల స్వామివారికి వచ్చు ఆయివజును, ఏ యే కార్యములకు నెంతెంత ఉపయోగింపవచ్చునో ట్రస్టుద్వారా నిబంధనలను చేసెదరు. ఈ నిబంధనలను, అప్పటప్పటి సంగతి సందర్భములననుసరించి ప్రజలు కోర్టువారిచేత మార్పించుకొనవచ్చును. ట్రస్టీని తీసివేయించవచ్చును. లెక్కలను తనిఖీ చేసికొనవచ్చును. వానిని ప్రచురించవచ్చును. లెక్క కాపీలను బడయవచ్చును. ఇట్టి సౌకర్యములు కలుగజేసినను గ్రామస్థులు తమ దేవాలయపు వ్యవహారములను తామే చక్కగా జరిపించుకొనజాలని యెడల వీరు స్వపరిపాలన కెట్లర్హులు? మహా మాటయేబది రూపాయలు ఖర్చు పెట్టిన యెడల శాశ్వతముగా ఒక స్కీము నేర్పాటు చేసికొనవచ్చును.

ఈ స్వల్ప మొత్తమును గూడ ఖర్చు పెట్టజాలరనియు, జాగరూకతతో ట్రస్టుల నడతను గురించి పై తనిఖీ చేయరనియు, పౌర జీవన జ్ఞానము మన పల్లెటూరివారికింకను పట్టువడలేదని ప్రతి తాలూకాకును, జిల్లాకును కమిటీల నేర్పాటు చేయుటకు మన మద్రాసు శాసన నిర్మాణ సభలో ఒక బిల్లును ప్రవేశపెట్టినారు. దీనిలో మరికొన్ని మార్పులుచేసి దరిదాపు శీఘ్రకాలములోనే తీసికొని వచ్చెదరు. ఈ బిల్లు ప్యాసయిన ఎడల మన స్కీములక్రింద నేర్పడిన ట్రస్టీలు కోర్టులకు బదులు ఈ కమిటీల కుత్తరవాదులై యుందురు. ఈ కమిటీలు కోర్టుల పై తనిఖీకి లోబడి యుండవలెనుగాని కార్యనిర్వాహక శాఖకు లోబడుచుట మంచిదికాదని నా యభిప్రాయము. కమిటీలకును, ట్రస్టీకిని, ప్రజలకును మధ్య సంభవించు తగవులు పిటీషనులమీద కోర్టులు పరిష్కరించిన యెడల వారి తీర్పులు స్పష్టముగ నుండుటయు త్వరలో స్వల్ప ఖర్చుతో న్యాయమును పొందుటయు ఆ యా గ్రామ ప్రజాభిప్రాయమును శీఘ్రముగ కనుగొనుచుండుటయు తటస్థించును. ట్రస్టీలమీద పై తనిఖీకి గ్రామ కమిటీల నేర్పరచుటయే మంచిది. శాఖోపశాఖలతో గవర్నమెంటు డిపార్టుమెంటుగా మన దేవస్థానములను మార్చుట వలన నెంతమాత్రము లాభము లేకపోగా ప్రజా స్వపరిపాలనమునకు ఆటంకము కూడ కలుగజేయును. ప్రస్తుతస్థితిగతులలో నొట్లు ఎన్నికలకంటె గ్రామస్థులు కోర్టుల మూలముగనే తమ కమిటీ మెంబర్లను నామినేటు చేయించుకొనుట యుచితము.

పెద్దతిరుపతివలెనే ద్వారకా తిరుమల, సింహాచలము, కోటప్పకొండ, శ్రీశైలము, అంతర్వేది, కోటిఫలి, ద్రాక్షారామము, ఒకిరిపర్తి, అన్నవరము మొదలగు ప్రసిద్ధ దేవాలయములకు కూడ స్కీముల నేర్పాటు చేయవలెను. విజయనగరము, పిఠాపురము, పెద్దాపురము, నూజివీడు, బొబ్బిలి, వెంకటగిరి మొదలగు సంస్థానాధీశులు ట్రస్టీలుగానున్న దేవాలయములకు కూడ స్కీముల నేర్పాటు చేయని యెడల వా రేవిధముగ స్వామివారి ఆయివజును వెచ్చించుచున్నారో జనుల కెట్లు తెలియగలదు? పూర్వపు జమీందారులిచ్చిన ఈనాముల ఆయివజును, భగవత్కైంకర్యపరులు ప్రతిదినము నిచ్చుకానుకలను నీ రెట్లు వినియోగించుచున్నారో ప్రజలకు తెలియవలసినది విధి. ఈ జమీందారులు తమ తాసేదారులగుండా కొన్ని దేవాలయములను స్వయముగా మేనేజి చేయుచున్నారు. వీరు తమ క్రింది యుద్యోగస్థులమీద నమ్మకముంచుదురు. గాని ప్రజల కమిటీలమీద వీరికి విశ్వాసము తక్కువ కాబట్టి, ఆ యా చోట్ల ప్రజలు స్వల్పముగ ఖర్చుచేసి ఈ గొప్ప దేవాలయములకు కూడ త్వరలో స్కీముల నేర్పాటు చేసికొనవలెను. వీనినిబట్టి హైందవమతము విజ్ఞానము పెంపొందింపవచ్చును. పాశ్చాత్య దేవాలయములవలె మనవి కూడ మంచి సంస్కారులచేత మేనేజి చేయబడును. ప్రజల ఐహికాముష్మిక సుఖములకు తోడ్పడగలవు సంగీతము, శాస్త్రవాచకము, హరికథా కాలక్షేపములు, నాటకములు, వేదాంతబోధ, పురాణ పఠనము, సంస్కృత పాఠశాలా స్థాపనము మొదలగునవి యెన్నియో మత సంబంధమైన కార్యములకు స్వామివారి ఆయివజును ఉపయోగింపవచ్చును. ఈ విషయములో ఉచితముగ కొందరు న్యాయవాదులైనను ప్రజలకు తోడ్పడిన యెడల నిజమైన జాతీయ జీవనమునకు సహకారులగుట కెట్టి సందేహములేదు. నానావిధమైన మన పూర్వపు శాస్త్రములు, కళలలోని విజ్ఞానమునకు ఆధునిక విషయములను జేర్చి పూర్వపు పరిభాష పదములతో గ్రంథములను రచియింపించి నిజమైన జాతీయ విద్యను వ్యాపింపజేయవచ్చును. మన విదేశ ప్రభువులు వారి మత వ్యాపనకు మన సొమ్ము ఖర్చు చేయుచున్నారు గాని మన మతవ్యాపనకు ఒక్క దమ్మిడియైనను నీరీయరు. కాబట్టి ఈ కాలములో, దేవాలయముల ఆయివజును, మన మతమునకును జాతీయ విద్యకును ఖర్చు పెట్టుకొనుట శాస్త్ర సమ్మతము న్యాయమునైయున్నది. ప్రస్తుత బిల్లులో తగిన సవరణలు, మన ప్రతినిధులచేత చేయించి, దేవాలయములను, కుంతలగు అర్చకుల చేతులలోనికిగాని, ప్రజాహితకరములైనను తక్కువ కార్యముల కుపయోగించుటకు కార్యనిర్వాహక శాఖవారి చేతులలోనికిగాని పోనీయక మన మత జాతీయ విద్యావ్యాపనకే ఖర్చు పరునట్లు చేయుట మన విధి

దేవస్థాన పుస్తీము

1 దావా దేవాలయమునకును, దాని ఆస్తులకును ఒక్కరే ట్రస్టీగా నుండవలెను. చాతుర్వర్ణ్యములలో చేరి మేజరై మనోదార్ఢ్యముగల యే మగవాడైనను ట్రస్టీగా నుండవచ్చును అతను, దేవాలయమున్న గ్రామములోని కాపురస్థుడుగగాని దానికి అయిదు మైళ్ళలోపుగానున్న ఇతర గ్రామ నివాసిగ గాని యుండవచ్చును. నెలకు ఏబది రూపాయీల ఆయివజు వచ్చేవాడుగ గాని లేక తన వంతునకు రెండువేల రూపాయీలకు తక్కువ కిమ్మతుకాని స్థిరాస్తి కలవాడుగానియుండవలెను ఆయన దున్నాప్తెంటుగ గాని నీతిబాహ్యమైన నేరమునకు శిక్షింపబడిన వాడుగ గాని యుండగూడదు.

2. పైన చెప్పిన యోగ్యతలుగల ట్రస్టీ తా నేర్పడిన తేదీ లగాయతు మూడు సంవత్సరములవరకు ఆ పదవిలో నుండవచ్చును. ఆ గడువు కాలమైన తరువాత తిరిగ జయవనే కోర్టువారు ఏర్పరుచుచుండవచ్చును.

3 ట్రస్టీ చనిపోయినప్పుడుగాని మరియే ఇతర కారణములచేతగాని ట్రస్టీ

ఎదవి ఖాళీ [illegible] దేవాలయము [illegible] కోర్టువారిచేత [illegible] ట్రస్టీని [illegible]

4 [illegible] ట్రస్టీ [illegible]

5 [illegible] కోర్టువారు కోరినప్పుడు [illegible] ట్రస్టీ లెక్కలను [illegible]

6 [illegible] ట్రస్టీ, [illegible] ఒక ప్రత్యేక [illegible] లెక్కలు [illegible] స్వామివారి [illegible] రూపాయలు [illegible]

7 [illegible] వరకు, [illegible]

8 [illegible] వృద్ధిపరచవలెను.

9. [illegible] దేవాలయ [illegible]

10 [illegible] ట్రస్టీ [illegible] 15 [illegible]

11. [illegible] ట్రస్టీ [illegible] 15 [illegible]

12 [illegible] ఘంటలవరకు తెరచి యుంచవలెను. [illegible] ట్రస్టీ [illegible] ప్రకారము ఎక్కువ కాలము [illegible]

13 [illegible] ట్రస్టీ [illegible] యంగీకారము లేనిదే [illegible] కోర్టు [illegible] చేయకూడదు

14 [illegible] ఆదాయము [illegible] (బడ్జెట్టు) [illegible] (బిల్లును) [illegible] దాఖలుచేసి, వరి సాంక్షను [illegible]

15 [illegible] రావలసిన శిస్తులు [illegible] ట్రస్టీ [illegible] లెక్క [illegible] ప్రకారము ట్రస్టీ [illegible]

16 [illegible] ట్రస్టీ [illegible] చేయుచవలెను.

17 [illegible] రూపాయలకంటె [illegible]

18 [illegible]

19 [illegible]

20 [illegible]

చైతన్య స్వరూప సిద్ధాంతములు

పారనంది జగన్నాథస్వామిగారు ఎమ్. ఏ.; ఎల్. టి.

[1924 రక్తాక్షి సంవత్సరాదిసంచికనుండి]

మన దేశ సిద్ధాంతములో ఆత్మ మనస్సులు రెండు భిన్న పదార్థములు. పాశ్చాత్యుల శాస్త్రములో వస్తుతః రెండూ ఒకటేకాని, వ్యాపారములవలన భిన్న రీతుల విచారణీయము లగుచున్నవని చెప్పవచ్చును. ఈ ప్రపంచమునంతను చేతనా చేతనములుగ విభజించి, చైతన్యమునంతను ఒకే పదార్థముగ నిరూపించి, చైతన్యముయొక్క భిన్నావస్థలు పరిణామ క్రమములో వ్యక్తమగుచున్నవని అన్ని మతములు అంగీకరింపక తీరదు. మనుష్యునిలో వ్యక్తమైన చైతన్యస్థితిని రెండు భిన్న పదార్థములుగ పరిగణించుటకంటె ఒకే వస్తువుగ నిరూపించుట ఎక్కువ శాస్త్రీయముగ తోచుచున్నది. ఆ వస్తువుయొక్క వివిధ వ్యాపారములకు వివిధ నామము లుంచుట బాగుగానే యున్నదికాని, ఆ నామములను వస్తువులని భ్రమపడుట సంభవించుచుండును. ఈ చైతన్యముయొక్క స్వరూపము వివిధావస్థలు ఈ వ్యాసములో క్లుప్తముగా విచారింతము.

మనుజుని జాగ్రదవస్థలో వ్యక్తమగుచున్న చైతన్యమే పూర్ణమైన చైతన్యమని తదితర చైతన్యావస్థ మరొకటి లేదనిన్నీ నిద్రలో ఈ చైతన్యము నిర్వ్యాపారమగుననిన్నీ మొన మొన్నటివరకు తలుస్తూ ఉండిరి. ఈ సిద్ధాంతము శాస్త్రములలో మారినా, సామాన్యులలో ఇంకనూ నాటే ఉన్నది. నిద్రలో ఇంద్రియములన్ని వ్యాపారము లేనివి అగుటచేత, ఇంద్రియములద్వారానే బాహ్య ప్రపంచ జ్ఞానము కలుగవలెను కాబట్టి, చైతన్యమునకు నిద్రలో స్థితివ్యవహారము లుండవు. ఈ సూత్రమును అనుసరించి జాగ్రచ్చైతన్యము, నిద్రాచైతన్యము అని రెండింటిగ చైతన్యమును విభజించుచుండిరి. ఈ సిద్ధాంతమునకు కొంచెము పర్యాయముగా నిద్రాచైతన్యమునకు లీనచైతన్యమని పేరుపెట్టి, నిద్రలో చైతన్యము లీనమై యుండునని చెప్పినారు. వారైనా ఈ లీన చైతన్యమునకు ఏ ప్రత్యేక వ్యాపారమును కల్పించియుండలేదు.

లీన చైతన్యముయొక్క విశేషము స్మృతి, ఏకాగ్రతలలో చక్కగ వ్యక్తమగుచున్నదని త్వరలో చాలామంది గ్రహించినారు. ఇదివరకు కలిగిన అనుభవము జాగ్రచ్చైతన్యమునకు వచ్చినప్పుడు ఆ వృత్తికి స్మృతి అనిపేరు. ఈ వ్యాపారమును చక్కగ విమర్శిస్తే, మూడు అవస్థలు కనబడును. అనుభవ జననము, అనుభవస్మృతి, జననస్మృతి కాలములకు మధ్య ఆ అనుభవముయొక్క స్థితి. ఈ స్థితి లీనచైతన్యము. జననమైన తరువాత ఆ అనుభవము సంస్కార రూపమున లీనమై యుండి, స్మృతి కాలమున తిరిగి జాగ్రదవస్థకు వచ్చుచుండును. ఇది లీనచైతన్యముయొక్క ఒక విధమైన వ్యాపారము.


ఏకాగ్రతను పరిశీలించినచో మరొక విశేషము వ్యక్తమగును. ఏ యొక్క నిమిషమందైనను అనేకేంద్రియములు పనిచేస్తూ ఉండును. కాని ఆ వృత్తులన్నిటిలో దేనియందో ఒక దానియందు ఏకాగ్రత ఉండును. మిగిలినవన్నీ లీనములగును. ఎట్లన, నే నీ వ్యాసమును వ్రాయుచున్నప్పుడు నా నేత్రములు చూచుచుండును; నేను వ్రాయుచుండు అక్షరమేకాక మీది అక్షరములు, కలముయొక్క రంగు, క్రింద కాగితముపై ఉన్న ఎప్ప, వ్రాస్తూ ఉన్న బల్ల ఆకారము, చుట్టు ప్రక్కల వస్తువుల ఆకారము, ఇవన్నీ కొద్దిగనో, గొప్పగనో దృగ్గోచరము లగును. ఆ ఇంద్రియ వృత్తులకు సంబంధించిన మనోవృత్తులుండి తీరును. ఆ వృత్తులన్నీ నా ఏకాగ్రతలోనికి చేరలేదు అవి అందుచేత లీనము లైనవి. ఇట్లు నేత్రేంద్రియము ఎట్లు లీన చైతన్యమునకు సామగ్రి చేర్చునో అలాగే ఇతరేంద్రియములు కూడా చేర్చును. లీనచైతన్యమునకు చేరిన ఇవన్నీ ఒక్కరీతిగా ఉండవు. వాటి లీనత ఎక్కువ తక్కువగా ఉండును. ఈ ఎక్కువ తక్కువ వాటి ప్రసరించిన మనస్సుయొక్క ఏకాగ్రతను పట్టి ఉండును. ఏ వృత్తులు ఆ కాలమున మనస్సున ఎక్కువగా నాటినవో, ఏవి ఏకాగ్రతలోనున్న వ్యక్తికి సంబంధించినవో, అవి తక్కువ లీనము లగునో అవి స్మృతి కాలములో సులభముగా జాగ్రదవస్థకు వచ్చును.

ఈ సిద్ధాంతమే చాలాకాలమువరకు సర్వాంగీకృతమై యుండెను. నిద్రావస్థ, లీన, అలీనము లనెడి జాగ్రదవస్థ ఇవి చైతన్యముయొక్క స్వరూపములని మన శాస్త్రజ్ఞు లందరూ సిద్ధాంతీకరించియుండిరి. ఇట్లుండగా మనస్సంబంధమైన నూతన సామగ్రి కొంత జిజ్ఞాసకు వచ్చినది. వ్యక్తమై యున్న పంచేంద్రియముల ద్వారానే అనుభవమంతా సంపాదించగలము ఒకరికి తిరిగి తెలియజేయగలము అనే సూత్రమునకు విరోధముగానుండు సంగతులు అనేకములు సందర్భించినవి. వాటికి టెలిపథీ అని పేరుపెట్టినారు. దూరస్థు లిద్దరు ఉత్తరములు మొదలైన ఏ సాధారణ మార్గమున కాకుండా, బాహ్యేంద్రియముల సహాయము లేకుండా, ఒకరి కొకరు ఒక సంగతిని తెలియబరచుకొనగలరు. ఇప్పుడు బాహ్యచైతన్యము ప్రవర్తించలేదు గదా. అలాగే ఒక వ్యక్తి యోగ నిద్రలో ప్రవేశించి, అతడు జాగ్రచ్చైతన్యములో ఎరుగని సంగతిని చెప్పుట; ఒక వ్యక్తిని అట్టి నిద్రలో ప్రవేశపెట్టగా అట్టి సంగతులను చెప్పుట; జాగ్రదవస్థలో వాటిని గురించి ఎట్టి ప్రశ్నలు వేసినా, ఎంత ప్రయత్నము చేసినా, వాటి అనుభవము ఏమిని లేకుండుట; ఈ విధమైన వాటికి హిప్నాటిజము అని పేరుపెట్టినారు. ఇట్టి సంగతుల పరీక్ష వలన లీన చైతన్య స్వరూప విషయమై సిద్ధాంతము మారవలసి వచ్చినది.

లీన చైతన్యమును రెండు సోపానములుగ విభజించినారు. ఒక రకము సులభముగ, సాధారణముగ, జాగ్రచ్చైతన్య ప్రయత్నముల వలన జ్ఞప్తికి రాగలిగినవి; ఎట్టి ప్రయత్నము చేసినా, జాగ్రచ్చైతన్య ప్రభావము ఉన్నంతసేపూ స్మరణకు రాకున్నవి, అసాధారణ పరిస్థితులలో వచ్చుచున్నవి రెండోరకము. వీటినిబట్టి చైతన్యమునకు వచ్చుటకు, రాలేకపోవుటకు ఒక ద్వారమును దాటి రాగలిగి యుండవలెనని ఒక రూపకమును కల్పించి శాస్త్రజ్ఞులు వర్ణించుచుందురు. చైతన్య ద్వారమును దాటగలిగేవి, దాటలేనివి, అని రెండు విధముల అలీన చైతన్య మున్నదని సిద్ధాంతము ఏర్పడినది. ఈ భేదములకు కారణము ఏకాగ్రతా తారతమ్యములని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. ఎందుచేతననగా అసాధారణ

పరిస్థితులలో వ్యక్తమగుచున్నవి ఒకప్పుడు అనుభవములోనికి వచ్చియున్నట్లు ఇతర రుజావులు కనబడుచున్నవి; కాని జాగ్రదవస్థలో స్మృతికి, రాకుండా ఉన్నవి. జాగ్రచ్చైతన్యములో ద్వారము దాటిరాలేక పోవుట, యోగనిద్రలో వచ్చుచుండుటను పట్టి చూడగా, ఈ బాహ్యచైతన్యము కంటె అలీనచైతన్యము ఎక్కువ సంపద కలదిగా తోచుచుండును. ఏకాగ్రితలోనున్న సమ్మేళనము ఎరుగైనపుడు, దాని సమయమున లీనచైతన్యమునకు చేయుచున్న సామగ్రి ఇంత అంత అని చెప్పటము కాదు గదా. ఈ లీనచైతన్యముయొక్క వ్యాపారములు ఆత్మజిజ్ఞాసాసంఘము వారు (Psychic Research Society[1]) పరిశీలిస్తూ ఈ సిద్ధాంతమును స్థాపిస్తూ ఉన్నారు.

ఇంతవరకు చెప్పిందానిని సంగ్రహించినచో చైతన్యముయొక్క భిన్నరూపములను తెలియజేయుటకు ఈ క్రింది పట్టీని తయారు చేయవచ్చును:- -



ఈ రెండు లీనచైతన్యములు వాటికి సందర్భించిన పరిస్థితులలో జాగ్రత్స్థితికి రాగలిగినచో నిరూపమున వ్యాపారములోనికి వచ్చినచో, అరూపమునే చరిగి అనుభవమునకు ఆ లీనచైతన్యము మనోవృత్తులు రాగలవు. అందుచేత ఇవి చైతన్యములో ఉన్నవేకాని, చైతన్యములు లీనములు కావు.

ఇట్లుండగా మనోవిభవైన చైతన్యమును అంగీకరించుట లీనమది కాదు సర్వాంగీకారము పొందలేదు పరిణామవాదము ననుసరించి చైతన్యపరిణామమును పరీక్షించుటచేత మనుజుని మనోనిర్మాణములో జంతుసంబంధములైన భావములు, వాంఛలు, మొదలైన మనోవృత్తులు వాసనారూపమున లీనములై యున్నట్లు కనుగొనినారు. ఏవాంఛలు జంతువులు నిరాటంకముగ తీర్చుకొనుచున్నవో, వాటిని మనుజుడు బహిరంగముగ ఆలోచింపలేకున్నాడు. అలాగని అవి వానిమనస్సు కూర్పు నుండి తొలగిపోలేదు. ఏభావములు, చర్యలు అనాగరిక కుటుంబములలో నిర్దుష్టములో, వాటిని నాగరికులు నిర్మూలము చేయలేకున్నా బహిరంగముగ ప్రకటింపలేకున్నారు. ఇట్టివన్నీ పరంపరలో వాసనలుగా పిల్లలలో వ్యక్తమగుచున్నట్లున్ను, వాటిని సాంఘికనియమములచే అణచివేయుచున్నా ఉన్నట్లున్ను శాస్త్రజ్ఞులు కనిపెట్టినారు. ఆ భావములను ఆ వాంఛలను, తెగడియు నాగరికులు, ముఖ్యముగ నీలివరులు యత్నించుచున్నారు. వీటి ఉనికి బాలుర మనస్సుల కూర్పులోనే కాకుండా పెద్దవారి మనస్సు కూర్పులో కూడా ఉన్నట్లు మరొకవిధమున ఇటీవల మనశ్శాస్త్రజ్ఞులు కనుగొనుచున్నారు. ఉన్మాదము, అస్థిరత, మతివిభ్రమము, దయ్యము పట్టుట, గ్రహబాధ, ఈ మొదలైన పేర్లతో వ్యవహారములో ఉన్న (Hysteria and Merotic disorder) మనస్సంబంధమైన రోగముల పరీక్ష ఇటీవల ఎక్కువైనది. ఆ జబ్బులకు శారీరకచికిత్స ఎంత చేసినా రోగనివృత్తి లేకుండెను. మనశ్చికిత్స చేయవలెనని ప్రయత్నించుటలో చెప్పనిగ్గని వాంఛలు ఆరోగులను బాధిస్తున్నట్లు స్పష్టమైనది. ఏవో కొన్ని వాంఛలు ఉన్నట్లున్నా, ఆవాంఛల సంగతి సూచించుటకైనా జంకుచున్నట్లున్నా, ఏవో కొన్నికొన్ని చెప్పినా సాక్షాత్తుగా చెప్పక ఏదోవిధముగా సూచిస్తూ ఉన్నట్లున్నా, వచ్చియాతు ఉచ్చరించుటకు నాగరికుడు ఎంత సిగ్గుపడునో అంతకంటె ఎక్కువ సిగ్గుతో ఉన్నట్లున్నా, ఈ మొదలైన సంగతు లనేకములు తెలిసినవి. అట్లే స్వప్నముల స్వభావమును తెలుసుకొన ప్రయత్నించిన పరీక్షకులుకూడా అలాగే చెప్పుచున్నారు ఏవాంఛలు జాగ్రత్ స్థితిలో మనోవ్యాపారములోనికైనా రాలేవో అవి ఒకొక్కప్పుడు మారువేషముతో స్వప్నములోనికి వచ్చి కొంత ప్రకాశించినట్లుగాని పొంది పోవుచున్నవని వారి మతము. ఈ వాంఛలు, ఈ వాసన, బాహ్యచైతన్యమునకు ఎప్పుడు రావలెను. అవి చైతన్యాంతరములైన లీనచైతన్యములు.

ఈ పరిస్థితులను చైతన్యస్వరూప నిరూపణ మారులనవచ్చినది మనకు జాగ్రత్స్థితిలో వ్యక్తమయ్యే వృత్తులనే కాకుండా జాగ్రత్స్థితికి వచ్చినా రాలేని వాసనరూపవృత్తులు, మనోవృత్తులున్నూ ఇంకా అనేకములు ఉన్నవనిన్ని, మనస్తత్వజ్ఞులు వాటిపరీక్ష చక్కగ చేయునిది అనేక వ్యాపారముల స్వభావమును సమన్వయించవలెదనిన్ని తెలిసినది. మనుజుని వ్యాపారమును పరీక్షించినపుడు అనేకవ్యాపారములకు చాలా చిన్నచిన్న వాటికి ఉచితమైన కారణములను నిరూపించలేకున్నామని అందరికి తెలిసిన విషయమే. ఈ కారణములు లీనచైతన్యములో ఒకచోట ఎక్కడో జన్మపొందుతూ ఉన్నవి. సాధారణ లీనచైతన్యములోనివైనపుడు వాటిని కనుగొన శక్యమగును. అసాధారణ లీనచైతన్యములోనివైనపుడు ఈ బాహ్యప్రయత్నము చాలకున్నది. అతీతలీనచైతన్యమైనపుడు తెలుసుకొనుటకు ప్రత్యేకసాధనసామగ్రి చక్కని శాస్త్రీయకుశలత కావలసివచ్చుచున్నది. ఈచైతన్యమును నిరూపించుటకు ఉద్యుక్తమైయున్న మతమునకు ఇంగ్లీషులో (Psycho Analysis[2]) అనిపేరు. ఈ సూత్రమును సిద్ధాంతముగ అంగీకరించినా, ఈ మతముయొక్క సిద్ధాంతముల విషయమై ఇంకా చర్చ జరుగుచున్నది.

ఈరకము లీనచైతన్యముతో కూడా మూడురకముల లీనచైతన్యము, ఒకరకము జాగ్రచ్చైతన్యము సిద్ధమైనవి.

1. ఈ సంఘము వారి పనివి ఈ టెలిపతీ, హిప్నాటిజము వ్యాపారములు వర్ణిస్తూ ఆత్మజిజ్ఞాస లేక "శరీరము విడిచిన తరువాత ఆత్మస్థితి" అనే పేరుతో నేను వ్రాసిన పుస్తకము ఆంధ్రపత్రికా కార్యాలయమున దొరుకును

2. ఆత్మజిజ్ఞాస అనుపేరుతో Psychic Research గురించి వ్రాసినట్లు, ఈ Psycho Analysis గురించి ఒక చిన్నపుస్తకమును వ్రాయవలెనని కుతూహలము ఉన్నది

యెంకి పాటలు

పురాణం సూరిశాస్త్రి గారు బి. ఏ.

[1925 క్రోధన సంవత్సరాదిసంచికనుండి]

మానవ ప్రతిష్ఠానమందు చక్రనేమిక్రమము నగుపడుచుండును. ప్రస్తుత కాలమందు తత్త్వజ్ఞులు, శాస్త్ర పరిశోధకులు విమర్శకులు, కళోపాసకులు, చింతించు సమస్యలు మానవ చరిత్రలో బలుమారు తలచూపి, యిప్పటి మేధావులచే పరిష్కరింపబడుచు వచ్చినవి. మత నైతిక రాజకీయ సాంఘిక సమస్యా సందర్భములం దెటులో అటులనే కళావిషయములందుకూడ కొన్ని సమస్యలే, కొన్ని సంప్రశ్నములే, యభిరుచులే, ప్రపంచమం దెల్లెడల గోచరించును. కాలవశంబున నొక్కొక్క విధమగు కళాస్వరూపము, వాఙ్మయశైలి, గౌరవ మొందుచుండినను మహా మేధావులగు కవులు శిల్పకులు, ఆదివరకు పన్నెకెక్కి ప్రస్తుతము వాడుకతప్పిన వాఙ్మయ రూపములను జేకొని వానిలో నవ్యభావముల బ్రకటించుచుందురు. ఇందుచేత కావ్యరూపములందు సరళ వికాసమునకు బదులు ఆవర్తక్రమము నగుపడును. ప్రకృతి శాస్త్రములందును, వీనిపై నాధారపడిన యాయుర్వేదము, ఎంజినీయరింగు, పారిశ్రామిక ప్రయోగ విద్యలు మున్నగు వానియందును, కాలక్రమమున క్రొత్త పద్ధతు లేర్పడి ప్రాచీన రూపము లంతరించుచుండును. మానవ మానస ప్రతిష్ఠితంబులగు మత సాంఘిక రాజకీయ నైతిక కళా విషయములు నాగరికతా వికాసములో విప్పొందుచుండినను వేర్వేరు దేశకాలములలో నివి యొక్కొక్క రూపమున జెన్నొందినను, వీని ప్రాచీన రూపములు సంపూర్ణముగ నస్తమించవు. ఈనాటి మానవలోకమును బరిశీలించిన యెడల నరు డుత్పన్నమైనది మొదలు నేటివరకును బలకరించిన వికాససోపానము లన్నిటిని నిదర్శించు ప్రతినిధు లగుపడును. అభిరుచు లగుపడును భావము లగుపడును. కావ్య చిత్ర శిల్ప రూపక సంగీతాది లలితకళల వికాస సోపానములన్నియు నీనాడు కూడ సమస్త దేశములలో నిలచియుండి, తద్రూప సంస్కారుల మెప్పువడయుచు, ప్రజానంద మొసగూర్చుచు, వినోదకారులై, జ్ఞానదాయకములై యుపచరించుచున్నవి. కళాస్వరూపము లస్తమించవు. ఇవి వివిధ రసముల మానస వికాసమును, అభిరుచులను, దెలుపునవై వాని ప్రభావమున రూపుదాల్చునవి. మానవలోకమందు బహురూపమగు సభ్యతలు, సంప్రదాయములు, అభిరుచులు వ్యక్తమగుచుండును. అందుచే నన్నిరకముల రుచులను, ప్రవృత్తులను, రంజింపజేయు కళా స్వరూపము లుండక మానవు.

కళయొక్క యుద్దేశ్యము మనోరంజనము. ప్రయోజనము పరమార్థమును రసానందమును గలిగించుట, లోకికార్థమున సరచిత వేర్పరచుట; శీలవర్తనమును పోషించుట. ఇవి సత్కళల నిత్యధర్మములు మనోరంజకమగు సౌందర్యమంతయు, మానవు లామోదించెడి కళలన్నియు, నీతిమయమే సత్య పూర్ణమే, పరమార్థ సూచకమే. కళా స్వరూపము దానిని రచించెడి శిల్పకుల ప్రయోగ చాతుర్యము ననుసరించియు, వారలు సంబోధించు సాముదాయిక సంస్కారమునుబట్టియు వేర్వేరు విధముల నుండవచ్చును. దీనినిశ్చయము. నిశ్చయమైన కావ్యాంతస్సారము పవిత్రోదార సద్భావ శోభితంబై, వెలుగునప్పుడు దాని వెలుపలి యుడుపు తెల్లనైననేమి? పెద్ద యుల్లికలతో విచిత్ర బంధ చమత్కారములతో, దుష్కర పదజాలములతో, ప్రకటింపదగు నుత్తమ భావములను తేనెలూరెడి తేట పలుకులతో సరసముగ సుబోధకంబుగ వర్ణింపగల ధీయుతులుండురేని వారిని మెచ్చక తీరునా? ప్రసిద్ధులగు కవి గాయక శిల్పకులు యేరాగమందైనను, వృత్తమందైనను, శిలావర్ణ సాహాయ్యమునైనను, సమస్త రస భావావస్థల నుద్దీపింపగలిగియున్నారు. శిల్పకుని క్రియా నైపుణ్యము వస్తుపరికరములను, సాధన సౌకర్యములను, అతిక్రమించి సిద్ధధ్వజమెత్తుచుండును. దీని నెరింగియు మన పెద్దలు 'క్రియాసిద్ధిః సత్త్వే భవతి మహతాం నోపకరణే' యని చాటియున్నారు.

కళా ప్రపంచ చరిత్రమును పరిశీలించిన యెడల కావ్య రూపక నృత్య సంగీతాదులు విద్యా సంస్కార విహీనులైన ప్రాకృత జనంబుల రసావిష్ట ప్రలాపములం దుదయించిన ట్లగుపడును. మన దేశ వాఙ్మయమునకు వాల్మీకి యాదికవియనియు, పాశ్చాత్య కావ్యములు హోమరు రచనలయం దుదయించెననియు, తెలుగు కవితలు నాగమశాసనుని భారతాంధ్రీకరణములో మొదలిడెననియు, విశ్వసించువారు కలరు. కాని యీ యాదికవుల కావ్యములు అంతకు పూర్వముండిన ప్రాకృత కవికల్పితంబులగు గేయ మాధుర్య మెప్పారు గ్రామ్య గీతికా టీకములందుండి యుత్పన్నమైనవను ఖ్యాతి నొందియుండలేదు. ఆదికవులు చాలవరకు ఆనాటి వాడుక పదములను, పంథానుల రీతులను ననుసరించియే రచియించిరి. మహాకవికృతులందు గ్రామ్య సంకేత వైఖరు లనేకముగ నగుపడును. రామాయణములో మిక్కిలి పారంపర్యముగ దోచు 'రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్ అయోధ్యా మటవీం విద్ధి గచ్ఛ తాత యథాసుఖమ్' అను శ్లోకపురీతి సామాన్య సంభాషణ క్రమమును బోలియున్నది. ప్రాకృత గీతములలో నగుపడు వీర దేవతా కథలు, రసములు, నీతి ప్రవృత్తి, రమ్యావస్థా వివర్ణనము, మహాకావ్యములందు విస్తరింపబడినవి. ప్రాకృత గీతములు ప్రకృతిని, కంద్యార జాతి రసావేశమును యథా రూపముగ జిత్రించిన హృదయ వైశాల్యమును, సహజ వైదగ్ధ్యమును, చిత్తశుద్ధిని, రసావేశమును ప్రకటింపగా నవకవులగు వాల్మీకాదులు ప్రాకృత గీతికా మాతృకలకు సద్భావముల జెప్పి [illegible] చమత్కారముగ శృంగరించి, నీతిని, పరమార్థమును, పరతత్త్వమును, ధీరోదార స్వభావములను, ఎక్కువ ప్రతిఫలించిరి. భావ భారమునను, రస నిష్పత్తిని ఆవేశ పారవశ్యమునను, వీరి ధోరణి కొన్ని తావుల సుందర విచిత్ర పదాలంకృతమై కల్పన సంకీర్ణత నేర్పరచెను. వీరు సంస్కృతపదభూయిష్ఠముగ, సహజ భాష నవలంబించిరి కాని, సవరణ నాటికే ఫలపాకము సందు క్రైత లల్ల జూపిరి. ఈ రహస్య మెరుంగక తరువాతి కవులు ఆదికావ్యముల లోని జటిల గంభీర భాగములనే కావ్యాదర్శముగ గైకొని వాని రీతుల ననుకరించిరి. ప్రాకృత కవులు ప్రకృతినే రసభావముల సదుపాయమునుండి రసావేశ సప్తస్వరములో రసప్రధానములగు కావ్యములను, గీతములను రచించుచుండిరి. ప్రాంతిక కవులు పూర్వ కవి కృతుల నాధార పరచుకొని కావ్య ప్రపంచమున మెరయుచుండిరి. ప్రాకృత గీతములు రస ప్రధానములు; దేశీయ పద సంకలితములు; జాతీయ గీతక వైఖరుల ననుకరించునవి. ప్రబంధ కావ్యములు, భాష ప్రధానములై విదేశీయ పదజాలములు, విజాతీయ వృత్త వైఖరులు సంకీర్ణ కల్పనా చమత్కారములును గల్గియున్నవి. ఇవి రాజపోషితములై పండితాభిమతములై, గ్రంథస్థములై, దేశమందు నిలచియున్నవి. తేట పలుకుల పల్లెటూరుపాటలు యాంపాటలు దేశ కాలావస్థానుకూలముగ నెప్పటికప్పుడు నవ్య వైఖరుల దాల్చుచు, జన సామాన్యమునకు ప్రధాన జ్ఞానదాయక సాధనములై యలరుచుండెను. వీనికి లౌకిక సహాయము లేకున్నను, స్వకీయరస పోషణమునకై గ్రంథస్థ వాఙ్మయముకన్న నెక్కుడు వ్యాపకముండి, కర్ణాకర్ణిగ జనులందు వ్యాపించుచుండెను. ఇప్పటివరకు ప్రతిదేశమందును రెండు వాఙ్మయ ప్రవాహములు, ప్రభువృత్తోపజీవులైన లాక్షణిక వాఙ్మయము, ప్రజాభిమతమైన ప్రాకృత వాఙ్మయము, స్వతంత్రముగ ప్రవహించుచుండెను. ప్రాకృత గీతములు గ్రంథస్థము కాకున్నను నంతరించుచుండినవి. కాని యిప్పటికిప్పుడు కొందరు విద్వాంసులు, ఖరుసులు, వీని విలువను గుర్తించి వీనిని వ్రాసుకొని వినుపించుచున్నారు. కొందరు కవులు వీని ధోరణి ననుకరించి రచించుచుండగా శ్రీనాథుని పలనాటి వీరచరితము యిట్టి ప్రాకృత గీతికానుకరణ ప్రవృత్తికో, సుడయుంచెననుటకు సందియముండదు. కొందరు రసజ్ఞులు, విమర్శకులు, వీని నభిమానించుచుండిరి. ఇందుచే నిరంతరము లిఖిత వాఙ్మయ రూపములనుండి ప్రభవించిన లాక్షణిక కవిత్వ మభిమానించువారికిని, ప్రాకృత రసోచిత గీతికా మాధుర్య మభినందించువారికిని, వాగ్వాదము లుదయించుచుండెను. కాని, ప్రపంచ పరిపాలనము రాజాధీనమైయుండి, యధికారభావములు మెప్పు బడయుచుండిన కాలములందు పారస్వత సందర్భములలో గూడ లక్షణాధికార మేలగుచుండెను. ప్రస్తుత పరిస్థితులలో, సర్వ సమత్వము, ప్రజాస్వామ్యము, మానవాదర్శమైన యెరుకతన జనసామాన్యమునకు పెద్దలు గౌరవించుటయేకాక వారికి రుచించు కావ్యకళాదులను గూడ నామోదించుచున్నారు. అంతమాత్రమే ఈ వివాదమందలి ముఖ్యాంశము, భాషా విషయమే కాదు. వృత్త సంబంధికాదు. కావ్యము, రసమయమా? భావ ప్రధానమా? రసభావములు శోభిల నెడ ప్రాకృత కావ్య స్వరూపము లామోదింపరాదా? లేక యుదార రసభావ ప్రదీపనమున కుదారకల్పన వైచిత్ర్యము నవసరమా? అను సమస్యలే ప్రధానమై యున్నవి.

తెలుగుదేశము, ఆధునిక కాలస్వభావము ననుసరించి ప్రజాభీష్టమగు కావ్యాదర్శము గ్రహించుచున్నది. కొందరు రసజ్ఞులు ప్రాకృత గీతముల బ్రచురించుచున్నారు. విమర్శకులు, గ్రామ్యపద ప్రయోగమును అభిమానించుచున్నారు. సాహిత్య సభ్యులు మున్నగు కవులు, కథకులు, లక్షణ ప్రశంస నంటకయే గ్రామ్యరీతులలో రసవత్కావ్యము లను చిప్పి కథలను గల్పించి వెదజల్లుతున్నారు. లక్షణాభిమానులు కొందరు యెంకి

పాటలవంటి సంగీతకృతులు తెలుగుదనకు ముప్పుతెచ్చునని వెరగొందుచున్నారు. గ్రామ్య గీతము లశ్లీల కథా సందర్భముల జిత్రించి యాంధ్రుల నీతిసత్త్వముల కలుషించునని కొందరనుమానపడుచున్నారు. మరికొందరు, ప్రజామరంజకములగు సారస్వత మాధురీయుమయ్యును, విద్వత్కవులిట్టి నీచ సారస్వత ముత్పత్తి చేయకూడదనియు, గ్రాంధిక వాఙ్మయంబున, యాలపాటల కాస్కార మొసంగకూడదనియు, విన్నవించుచున్నారు. వాఙ్మయ ప్రవాహ మహిత ధాటి ప్రాబల్యమున రసపుష్టిచే వెల్లివిరిసి దేశముల నాక్రమించుచున్నది.

యాలపాటలు నీతి బాహ్యములనియు, ప్రబంధ కావ్యములు నీతి భరితము లనియు, చెప్పజాలము. బూతు తలపులు తేట పదములలో గూర్పబడినను, దుష్కార సమాన గర్హితములయ్యును, నింద్యములే యగును. యాలపాటలు సులభముగ నర్థమగు గాన వీనిలోని నీచరసోద్ధతి యెక్కువ హానికరమని వాదింపవచ్చును. కాని, కళాస్వరూపములవలన నీత్యనీతులు ఏర్పడునని నమ్మజాలము. రామాయణము జదివినందున శ్రీరామ సద్గుణము లలవడినవారును, రసోచ్చిష్ట వాఙ్మయ పఠనంబున పోకిరులైన వారును, నా కగుపడరు. జనాంతర సంస్కార ఫలితముగను, యిహలోక సాంగత్య విశేషమునను, పుత్రెకు పుట్టెడు బుద్ధులే మానవుల నీతి సాలిత్యములకు గారణమగును. మనుష్యుని సాంఘిక మత నైతిక రాజకీయోద్యమముల లేపిదలు కళా స్వరూపముల వెలిగింపవచ్చును. కాని, యివి ప్రత్యేకముగ కళాంశములుకావు. వీనిని పోషింపవలసిన బాధ్యత కావ్యములకులేదు. సౌందర్య నిరూపణమందు కళలు లౌకిక మర్యాదల నతిక్రమించి నడచినను వానికి భిన్నముగ వర్తించినను లోపములేదు. అయినను, యెంకిపాటలు మున్నగు నవీన ఖండ కావ్యములలో విశ్వ ప్రణయ సూత్రము లగుపడునేకాని నీచ శృంగార సూచన లగుపడవు.

వ్యతిరేక విమర్శకులు చాలవరకు తా మలవడిన కావ్య కళా సంప్రదాయములకు దాసులై వానినే పరమ ప్రమాణములుగ నెంచుదురు. విద్య విషయ పరీక్షకు దోడ్పడు సాధనమై యుపకరింపవలెనుగాని మనస్స్వాతంత్ర్యమును ద్రుంచు నిర్బంధ శృంఖలముగ నాచరించకూడదు. అహంకారాభిమానముల వర్జించి కళా స్వరూపములను వాని ప్రత్యేక సంప్రదాయములలో పరిశీలించి బాహ్య భేషజ ప్రాగల్భ్యమునకును అంతస్సార పాటవమునకును గల భేద మారసి విమర్శింపవలసియుండును. ఇట్టి విశాలావలోకన మేర్పడిన సర్వజ్ఞులే, రసపిపాసువులే, సౌందర్య విచక్షణులే, రసజ్ఞులనిపించుకొందురు. వీరే విమర్శక వ్యాపార మలంబింపదగుదురు.

ప్రాచీన కవులు రసభావ పటుత నేర్పడిన వస్తు నిర్దేశములందు కొన్ని తావుల శబ్ద వైచిత్ర్య ముపయోగింపజేసిరి. రసవాహిని గురియుచుండు పట్టులలో మిక్కిలి హృదయావేదనను దెలుపవలసిన సందర్భములందు ప్రసిద్ధకవులందరు గ్రామ్య సంకాశ భాషా ప్రయోగము నవలంబించుచుండిరి. నన్నయగారు, రాజసూయాధ్వర విజయ సందర్భమున వర్ణించిన 'మదమాతంగ తురంగ' పద్యములోని విషయము పేలవముగుటచే పదరత్న విరచితాలంకార సౌందర్య మేర్పరచి రంజింపజేసెను. పోతన 'కలడందురు దీనుల యెడ', 'మన సారథి మనసచివుడు' మున్నగు హృదయ విదారక రసవత్సందర్భములందు సంభాషణ వైఖరుల రసవాహక సామర్థ్యమును నిదర్శించెను. గ్రామ్య పలుకు లొసంగెడి ప్రీతిని, ఒలికించెడి జీవకళను గ్రాంధికరీతు లేర్పరచజాలవు. 'మాకోసము తల్లిదండ్రు లదిగో యిదిగో యని చూచుటాయె' యిందుగల సొగసు, మర్మ విదారక స్వదేశ సంస్కృతి, 'నను నియమనంబు గానకయున్న నూరెల్ల నరయు మజ్జనకుఁ డెంతదలు వోక్క', యను పెద్దన ప్రయోగమందు గానరాదు. పూర్వకవులేమి, నవీనులేమి, గద్య పద్యముల జీవ ప్రతిష్ఠతతో రచించువారందరు సమకాలిక సంభాషణ వైఖరులనే యవలంబింతురు. భాషలు తమంతట దాము మిన్నలై యవతరించలేదు. ధీమంతుల భావపరితోషకము లచే యేలికల బాసలకు సారస్వత గౌరవ మేర్పడినదికాని పదములకు స్వాభావిక వైచ్యోన్నతులు లేవు. యాలపాటల భాషా మర్యాదలను ఆక్షేపింపవలసిన కారణ మగుపడదు. వారి కథా సందర్భములు, భావములు, రసమూర్తి నిండార విప్పొందినచో, వానివలన రసానంద మేర్పడి గుండెలు జల్లురని సౌందర్య సాక్షాత్కార మొదవినచో వాని నొక కావ్యరూపముగ నేల యంగీకరింపకూడదో తెలియకున్నాము.

మర్మము విడిచి యంతఃకరణతో మాటాడు సందర్భములందు మన ముపయోగించెడి పలుకు తేరవులే మనకు సహజమైనవి. అట్టి పలుకులే వాక్యగతులే వాణీవిలాసములే హృదయ మర్మముల దాకి యలరించి, కరగించి నిశ్చలీయముగ దోచి యుల్లము మత్తావహ పరుచును. మన నిత్య జీవితమునకు సంబంధించని యలంకార చమత్కారము, వ్యాకరణ విశుద్ధత, లాక్షణిక కావ్యఫణితులు, విచిత్ర రమణీయములై శిల్ప నైపుణ్య సూచకములై యసాధారణ కల్పన ప్రధానములు కావచ్చును. కాని, హృదయ మర్మముల గదలించి రసావేశ మేర్పరచ జాలవు. ప్రాబంధిక ప్రణయ సంభాషణములలో వొక్కటైనను 'నాకు నీకు తోడు అయితే మల్లెపూల తెప్పగట్టి తెప్పమీద తేలిపోదము పదరా' యను గ్రామ గీతితో సర్వ గౌరవమందును, శృంగార మర్యాదలందును, శయ్యామార్దవ మందును సవయైన నగుపడవు. ప్రబంధములలోని రసాడంబరము గుగ్గిలపు మంటవలె మిన్నంటి విప్పారియు గాల్పనేరదు. గ్రామ్యగీతము లత్యంత సుకుమారవాణీ విలాస శోభితములై యాబాల గోపాల మానందించు లలిత సౌందర్యమున శివ్వొందుచున్నవి. దేశభాషలందు తెలుగు 'లెస్స'. అందున జనసామాన్య ముపయోగించు వాడుక పలుకు లద్వితీయ గీతా మాధుర్యరాసులై తడియారకుండును. ప్రాకృతాంధ్రము జనసామాన్యమైన భాష. భక్తి శృంగార రసములు గేయ కావ్యములందు మిక్కిలి రుచించుచుండును. ప్రాకృత

జనంబుల గీతికలు జాతీయగాన వైఖరులలో గూర్చబడి, తమ భాషయొక్క సంగీత ప్రభావమును సంపూర్ణముగ వెలిబుచ్చును వీనిలో వైదుషీ ప్రాగల్భ్యము, విజాతీయ సంపర్కము బొత్తుగ నగుపడదు. ఆంధ్ర పదముల తేట పాటలు ఆంధ్ర జాతీయ గీతా క్రమముల లలిత కాంతులతో, మేళవించి ప్రాకృత జన నైజమగు విస్పష్ట రస మూర్తితో యాలపాటలందు సాక్షాత్కరించును. వీని పాటనెరింగి, యుపయోగమెరింగి, సర్వోదార భావ వాహక సామర్థ్యమును గుర్తించి, ప్రశంసనీయముగ చక్కని గేయకావ్యము కూర్చిరచిన నండూరి సుబ్బారావుగారి నసామాన్య ప్రతిభా విశారదులుగ నెంచదగినారు. వీరి 'యెంకి పాటల'లోని గొన్నిటి నీయెడ రసభావ టీకా సమన్వితంబుగ వివరింపనున్నాను.

వలపులాడి, తన చిత్తమంతయు ప్రియునకు వశపరచియున్నది. లౌకిక సంపదలను, ఆభరణాది పారితోషికములను ఆశించుటలేదు. 'నరకు లేమి కావాలి నంతపిల్లా! నీవు మనసు మిడిసి మన సియ్య నాయుడుబావా!' ఎంత పవిత్రమైన, అమాయకమైన కోరిక! ప్రియుని ప్రణయమే యపేక్షించుచున్నది. తన కిట్టి లాభము కలుగకుండినను ప్రియుడు, 'సల్లగుండుటయే' వాని యాయురారోగ్య సంపదలనే వాంఛించుచున్నది. 'నువ్వు సల్లగుండు సద్దాక నాయుడుబావా' అను వాక్యములలోనున్న 'ఆయుష్మాన్ భవ, విజయీభవ' మున్నగు గీర్వాణాశీర్వాద వాక్యములలో గల రస మగుపడదు. ఇందు సావిత్రి తక్క, మరి యే ప్రబంధ నాయికయు, యెంకికి సరిరాదని చెప్పవచ్చును. యెంకిపలుకులు 'సల్లగుం' డుటలోనే దాని యపార నిర్మలతుక ప్రేమ స్వరూపమును జూపుచున్నది. దాని కడుపు చలువను తేటపరచుచున్నది. 'ఏడనే నీ కావుర మెల్లురుపిల్లా! నీ నీడలోనే మేడ కడతా నాయుడుబావా!' మనోహరుని జీవితమున కితరముగ నెంకి వర్తింపనేరదు. వలచిన మగడు స్వతంత్ర పౌరుష ప్రభావ సంపన్నుడగువాడు. యెంకి, వానితో నైక్య మొందనేరదు. వానిలో చేరజాలదు. కాని వాని ననుసరించి వాని ప్రభావమున తనకందు సద్గతులలో జీవింపగలదు. మరియు నీడ, వస్తు భ్రాంతి నేర్పరచునుగాని వాస్తవ స్థితి కలదికాదు. మానవదేహము, జీవితము, నీడవలె చంచలమై, యనిత్యమై యున్నది. ఇట్టి నీటిబుగ్గను లేనీడలు వరించి తన మనోవాక్కాయ కర్మముల వశపరచి తదర్పిత జీవనయై చరించుటలో నిత్య సద్వస్తువును సాధింపగల యుత్తమ ప్రణయతత్త్వ మనుభూతమగుచున్నది. దైహికమైన, సాంసారికమైన, ప్రణయ ప్రశంసలలో వలపు చేతలలో, పరమార్థ సాధకంబగు భక్తి సౌధ సాదము లేర్పడుచున్నవి. మేడ కడతా ననుటలో నఖండమైన నిత్యమైన పరమైశ్వర్య మనుభవింతునని యర్థము. ఈ యైశ్వర్యానుభూతికి అలౌకిక సాధనములు వేరొండులేవు. బాల్య కౌమార యవ్వన జరావస్థలలో మనకభిమతమగు వస్తు ప్రపంచమే మనల నాకర్షించి సంగ సంపర్క మేర్పరచి, రాగ ద్వేష పూరితుల గావించి, కర్మ నిబద్ధుల జేయు లౌకిక సందర్భములే పరిమితమైన రీతిని వాడ ఇడినచో లోతు చూపున జాడబడినచో, నిత్యైశ్వర్య విభూతు లొసంగగలవు. లోక మంతయు పరమేశ్వరుని నీడ. మన మానవ సంకల్పము లిందునవే చెంగాట లాడుచు మనోరథ పరంపరల మాహించి సాధించుకొనుచు, మనోరథ పరంపరల మాహించి సాధించుకొనుచు, దురాశా దుర్మోహ నిబద్ధములై లౌకిక సంపదల నరయుగలవు. అటుకాక నిస్సంగముగ, నిరపేక్షగ, వర్తించువార లీ లోక విషయములందే పరమైశ్వర్య సాధకంబగు నిబద్ధ ప్రణయశక్తి నొందగలరు. అనిత్యా నిత్యమగు లోకమే మనల కర్మబద్ధుల గావించుటకును, మోక్షసిద్ధుల నొనర్చుటకును, ఉపయోగించుచున్నది. యెంకి పరతత్త్వ సాయుజ్య మపేక్షించు సాధక జీవము. నాయుడుబావ నిత్య సద్గుణ సంపద్విలాసితుడగు పరతత్త్వము. భక్తియోగ రహస్యముల నీ పాటయందు వన్నెటి వలపు బాపులో, నమేయ భావ గాంభీర్యమును, అమాయక ప్రణయాలాపమును బొందుపరచి చూపియున్నాడు.

"యెవక జన్మములోన యెవరమో" నంటి,
సిగ్గొచ్చి నవ్వింది సిలక—నా యెంకి
. . . .
"ముందు మన కేజన్మ ముందోలె" యంటే,
తెల తెల్లబోయింది పిల్ల—నా యెంకి
. . . .
"యిన్నాళ్ళ మనకోసె ఈ మొకము" అంటే,
కంట నీ రెట్టింది జంట నా యెంకి."

ప్రాక్తనవాసనా ఫలితముగ పతి పత్నీ మైత్రాదు లేర్పడుచుందురు. మనుష్యుడు కార్య కారణ సంబంధ మరయు హేతువాదములో జీవకోటిని అతిశయించుచున్నాడు. ప్రస్తుత మనుభవించెడి సిరిసంపదలతో, ననుకూల పరిస్థితులలో, యదృచ్ఛా సంప్రాప్తములుగ నెంచి సంతసించక, అవి భూత భవిష్యత్తులందు కూడ నెటులుండెనో, ఉండబోవునో, యను నాలోచనయందు రమించుచుండును. ఈనాటి ప్రియసమాగమ లబ్ధి చిరంతనముగ తనదై తన వెంట నెన్నంటి వచ్చినదని తలపులో నొక వింత సంతస మొందుచుండును. లౌకిక పద ప్రముఖులగువారు తమ యున్నత పదవికి వంశ పారంపర్య మేర్పరచుకొనుచుందురు. యెంకి పూర్వ జన్మములో కూడ తన్నెడబాయని యర్థాంగిగ నుండెనని యామెచే చెప్పించుటయం దీ నాయకు డుత్సాహియై యుండవచ్చును. లేక, యిప్పటి ప్రణయ ప్రసంగములు కార్య రూపమును దాల్చియుండిన యెడల 'నేను నీ భార్య'నని చెప్పింప వేడుక యాతని డెందమున దలయెత్తి యుండవచ్చును. ఈయని ప్రశ్నమునకు మాటగ జవాబియక 'సిగ్గొచ్చి నవ్వింది సిలక నా యెంకి' యనుటలో నై యర్థమును సూచించుచు వైవాహిక క్రియవలన నదివరకు బద్ధులయ్యుగ

పంచుమండిన ప్రియురాండ్ర కేర్పడు లజ ను రమ్యముగ సరసముగ జిత్రించియున్నాడు. చౌర్య సురత వ్యాపార లీలావిధి యుభయులపట్ల నొకింత వెలువరింపుతో గూడి యుండును. వైవాహిక ధర్మమందు ప్రణయ సందర్భములు భక్తి విశ్వాసలజ్జా సమన్వితములై, రసోద్రేక మెరుంగని, బాహాటార్భట మంతరించిన, లేత తళుకులతో నగుపడుచుండును. జనవాంతర సంబంధవశమున పూర్వ తపఃఫలముగ, విహాలోకమందు యెంకి తన మనోనాథుని గూడియుండవచ్చును. భూత స్థితి కార్యకారణ సంబంధ విచారణచే కొంతవరకు నిరూపించవచ్చును కాని, భావి పరిణామ మెటులుండునో? ఇం దెవరి సంస్కార మేరీతిగ బరిణమించి, భావిజన్మలో నెట్టి రూపము నొసంగునో? ప్రస్తుతానంద సంతృప్తితో పరిచిన కష్టముల మరచి, సుఖ ఫలోపేతములుగ భావించి, సమన్వయించుకొనవచ్చును. కాని భావిస్థితిని యాలోచించునప్పుడని మానసమ్మెట్లు గల్లంతకమానదు. భావిస్థితి తెలియునంతనే వైవాహిక దేహ విసర్జనాసురూపమగు మరణము భీతావహ మగుచున్నది. భావి జన్మలో నిష్టార్థసిద్ధికలు గలుగవో యను శంకచే, యెంకి తెంచెల్లబోవచ్చు. లేక నాయకుడీ ఐహిక సౌఖ్యముల, దేహసంబంధముల, నిరంతరవ్యాప్తి నపేక్షించుచుండ యెంకి (సాధకురాలు, సంసార పరివర్తనముతో విసిగి వేసారిన జీవుడు సత్వరమోక్షప్రాప్తిని కాంక్షించుచు సంబంధ వినాశ మన్వేషించుచు) నాయకు డడిగిన ప్రశ్నమున కచ్చెరువంది వెలవెలబారి యుండవచ్చును సృష్టిక్రియా విరతుడగు పరమేశ్వరుడు జీవుల నెల్ల విశ్వ వ్యవహార నిర్వాహక ప్రవృత్తిలో మండగోరుచుండును. ముముక్షువులగు సాధకులు సంసార పరివర్తనములనుండి తప్పించుకొని విశ్వ వ్యాపారములకు దూరముగనుండు నిత్యసుస్థితి నపేక్షించుచుందురు. ఓమారుఖయ్యాము చెప్పినట్లుల, జీవవాహిని యనంతముగ బారును 'అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత! అవ్యక్త నిధనాన్యేవ' అను నటులు భూత భవిష్యత్తు లగోచరములై సంశయాస్పదములై నమ్మరానివై ఛాయారూపులై యున్నవి. ఎన్ని విద్యల గరచినను, విజ్ఞాన ప్రపంచమెల్ల శోధించి విచారించినను, భూత భవిష్యత్స్వరూపముల దెలియజెప్పినవారు, జీవుని భావిగతు లరసి తేటపరచినవారు అగుపడరు అందుచే రేయింబవళ్లు నిష్ప్రయోజనముగ భావిస్థితినిగూర్చి చింతించి, విసుగొంది, దరిగానక విలపించుకన్న నైహికమగు వర్తమాన పరిస్థితులనే నిత్యముగ నమ్మి, ఇహలోక ఫలములతో సంతుష్టిజెంది, సదానంద భరితులమై, మన జీవిత కాలమును గడుపు టుచితమని పారశీక కవిపుంగవు డభిప్రాయపడుచున్నాడు రసోన్మాదమొంది నిత్యానందములో చీకు చింతలు లేక జీవిత కాలమును గడుపవలయునని సి.మారుఖయ్యా మునదేశించుచున్నాడు. అవ విత్రదుర్నీతి ప్రసంగములతో నోకు చేసుకొనుమని అతని యభిప్రాయము కాదు.

నిత్యానంద పరవశులై, జీవయాత్రలో దాపరించెడి మంచి చెడ్డల నన్నిటిని సుఖానందసంధాయకంబులుగ సన్వయించుకొని, యోగియై, విహరించవలెనని యాతని తలంపు. కొందరు వేదాంతులు 'ఆయు ర్నశ్యతి పశ్యతాం ప్రతిదినం యాతి క్షయం యవ్వనమ్' మున్నగు భావములతో 'వెలిగి వెలిగి జ్యోతి మలిగిపోయేటప్పుడు ప్రమిదతో ఒకమాట చెప్పిపోయినదా' యను తలంపున నైహిక సంబంధము లనిత్యమనియు, నైహిక సంసారమొక భ్రాంతియనియు, దీనిలో మున్పుల మున్నీరుతక్క వేరొండు సుఖమెద్దియు గోచరింపదనియు, 'తస్మాత్ జాగ్రత జాగ్రత' యనుచున్నారు. యెంకికి, వెనుక సంగతి తెలియదు. కాని ప్రస్తుత స్థితినిబట్టి వెనుక సంగతి యూహింపగలదు. భావిగతి యయోమయము. అందుచే ప్రస్తుతస్థితిలోనే వర్తమాన జీవన ప్రపంచమందే తన ప్రణయ సాధనము, భక్తి ప్రేమములను, ప్రబర్తించి పరమానంద మొందదలచుచున్నది. కాని, భక్తి సాధన ప్రవృత్తిలోనున్న జీవుడు నిత్యానంద పరవశుడై, ముందు వెనుకల మరచి, చిందులాడుచున్నను, దేహ సంబంధమున సంప్రాప్తమగు సుఖ దుఃఖములకును కష్ట నిష్ఠురములకును, వగవకమానడు. 'యెన్నాళ్లు యీ సుఖము' అని యడుగ నిత్య నిశ్చల సుఖానుభవ మీ జగమున దొరకదను మాచవతో సుఖదుఃఖము లీ యుపాధి ధర్మము లను తలంపుతో, 'కంట నీరెట్టింది జంట నాయెంకి'. ఈ గీతికా రత్నమందు సుబ్బరావుగారు లసదృశ రస వైభముతో నగాధ తత్త్వార్థముల దెలిపి, యోమరుఖయ్యా మొసంగిన యుపదేశములనే బలపరిచియున్నారు. కాని, ఈ భావములను ఖయ్యాము విచారకరముగ నయోమయముగ వెలువరించియుండ, సుబ్బారావుగారు, మనోహర సుకుమార నిరూపణ మొసంగియున్నారు వీరి యెంకిపాటలలో వెలుగొందు తత్త్వార్థములు విశిష్టాద్వైతపరముగ నున్నవనుటకు సందియముండదు. ఇందుననే కాదు, రూపకల్పన మెచ్చట గలదో జీవాత్మ పరమాత్మల సంబంధము లేయెడ కావ్యరూపమును దాల్చినవో, చిత్ర శిల్పాది నిరూపణ మొందినవో, అచటనెల్ల విశిష్టాద్వైత భావన క్రమములే యగుపడును. అద్వైత సిద్ధాంత మొక నాస్తికవాదము; విశ్వ సౌందర్యమును మూలంట పెకలించు, భక్తి నిర్మూలన మొనర్చు శస్త్రవిద్య. భగవద్గీతలు, ఉపనిషత్తులు, వేదాంత సూత్రములు, భాష్యములు మున్నగువానిలో నద్వైత సిద్ధాంతములు రాణిల్లుచుండునుగాని భాగవత రామాయణాది కావ్యములందు జీవుని సాధకుడగను, వియోగ దుఃఖ మనుభవించెడి వలపుకత్తెగను, పరమేశ్వరుని సిద్ధ స్వరూపముగను చింతించు విశిష్టాద్వైత మర్యాదలే గోచరించును.

'యెంకివయసు' అను పాటలో 'పడుకుంటే నా కేటో బ్రమపుట్టవాదీ కడుపులో పెయ్యేసి కలిపేసినాదీ!'

అని యొక చక్కని స్వప్న వృత్తాంతమును మువ్వటలిస జిత్రించియున్నారు. 'అంపల్లె బొమ్మల్లె, ధ్వాజల బరిణల్లె, ముక్కల్లె నాయెంకి, మురిగిపోయిందంట' తిరుపతి యాత్రలో ఏడుకొండులవాని జూడబోయెడి పల్లెటి యాత్రికుల ప్రయాణ సన్నాహ మత్యంత విలాస యుక్తముగ వర్ణింపబడినది. 'అ సామి మీదెన్నో పూమా లాడుకొంటూ, కొండ మెట్లన్ని నీ కొంగట్టు కెక్కాలి' యనుటలో 'అడుగు అడుగు దణ్ణాలవాడా, ఆపద మొక్కులవాడ' అను భావమును జూపించియు యెంకన్న చేయవలసిన ఘనకార్యము, 'తేతిరి వగలేల రెప్పెయ్య కెంకీని సల్లంగ మాడమాని సామితో సెప్పాలి' అనుకుంటున్నాడు మన నాయకుడు. ఇది యెంత స్వభావ సిద్ధముగ నున్నదో చూడండి.

కాని, ఈ ప్రణయ పటుత్వము కాల ప్రభావమున నొకింత మబ్బు చూపినట్లగుపడును. 'పాటుమండే యెంకి పలుకు రాజేశావ?' యను పాటలో యెంకికి జబ్బు వచ్చినప్పుడు తన విచారమును జూపుచు 'రంగులైన చీరకట్టి, బజారంచు రవిక తొడిగి, బజారుపాలైతివే రమణి ముద్దులగుమ్మ', 'బందారు రైలు యెందుకూ, గుంటూరు మాకామెందుకూ, రాధారి చీటియెందుకూ, పదిమంది గూడేదెందుకో, అల్లుడా మేనల్లుడా!' మున్నగు జాలికరమగు పాటలలో విలసిల్లు కావ్యధోరణి యగుపడుచున్నది. విరహ వేదనలో తన సంచారి భావముల ప్రకటించిన తెరంగు "అకాలపు యెంకి" అను దానిలో నగుపడును.

మన దేశములో జాతియోద్యమ మారంభించినదిమొదలు సుప్రసిద్ధమగు జాతీయ గీతికా ఫణితులలో నవ్య భావముల ప్రకటింపసాగిరి. పార్శ్వమట్ల నమకరించెడి నాటక గీతికా క్రమముల నవలంబించి, యాడువారి పాటల ప్రాచీన మనోహర లాలిత్యమును దర్పియున్నను, మేలుకొలుపు, కోలం, లాలిపాటలు, దసరా పద్యములు మున్నగు నవ్య తెనుంగు తెరవుల నవేక రమ్యకావ్యము లుదయించినవి. తరువాత యాలపాటలను మాటోట్లు పాహసించి ప్రచురింపసాగిరి. వల్లూరు జగన్నాథరావు, ప్రాశ్చాత్యాంగ్రగీత క్రమములలో నెక్కు సంఘ సంస్కరణ భావోద్దీపకంబులగు పాటల గర్పించి గ్రామఫోను సహాయమున ప్రకాశింపజేసియున్నారు. మన దేశములోని యుత్సాహవంతుల మాట చొప్పున కొందరు పండితాగ్రేసరులు, విద్వత్కవులు, యాలపాటల వరస లావణ్యమభినందించియున్నారు. శాస్త్ర వాఙ్మయము, భావ ప్రధానమై ప్రపంచములోని నానా దేశముల విజ్ఞ లొసంగిన యమూల్య పారితోషికము నందికొనుచు, సంస్కృతాంగ్లేయాది విదేశ పద జాలముతో, సమర్థించవలసియున్నది. కాని, రస ప్రధానమగు కావ్యముల కిట్టి యన్యాశ్రయ మనవసరము. మనుష్యుని, రసానుభవముల గమ్మగ, తీయగ, వెలిగించు సుకుమార మనోహర పదజాల మన్ని జాతులకును, జాతీయ భాషలకును, స్వాభావికముగ నేర్పడియున్నది. ఇట్టి పలుకు విరులతో స్వతంత్ర వికాసమొందిన జాతీయ గీతికా గమకములతో —చక్కని, చల్లని, కైతదండ అల్లవచ్చును. సుబ్బారావుగారి, మార్గదర్శక స్వాతంత్ర్య మభినందించుచు, నిట్టితెరవున నవీన ప్రయత్నములు జరుగుగాకని వేడుచున్నాము.



HEAVY STRUCTURAL FABRICATION BY

SPECTRA STRUCTURALS

For the design and fabrication of Heavy Steel Structures like Bridges, Tanks, Towers, Industrial Structures, Factory Buildings, Pressure Vessels, Chimneys and similar engineering items, it will pay you to consult us. Our well-equipped factory and experienced Technical personnel are always at Your service.



THE SPECTRA STRUCTURALS PRIVATE LTD.,

Works :
MOULA ALI (C.Rly.)
SECUNDERABAD-17.
Phone : 71156

Regd. Office :
6-3-853, AMIRPET
HYDERABAD-16.
Phone : 32720

Grams : "SPECTRA"

N.V.K.R.

దక్షిణాది తెలుగు - కొన్ని పాత వుత్తరాలు

వేమూరి విశ్వనాథశర్మగారు ఎం. ఏ.; ఎల్. టి.

[1925 క్రోధన సంవత్సరాదిసంచికనుండి]

చోళదేశము (తంజావూరు రాజ్యము) ఆంధ్ర నాయకుల పరిపాలనక్రిందనున్న కాలమున తెలుగుభాష యీ దేశాన చాలా ప్రచారంలో ఉండేది. రాజులకు మాతృభాషవుటచేత రాజకీయ వ్యవహారాలు కూడ తెలుగులోనే నడిచేవి. ఇతర భాషలు మాట్లాడే రాజులకు తంజావూరి నాయకరాజులు తెలుగులోనే వ్రాసేవారు. వారి ప్రత్యుత్తరాలు కూడ తెలుగులోనే ఉండేవి. ఈ పద్ధతి ఆంగ్లేయుల కంపెనీవారి హయాములో కూడా జరుగుచుండెను. దీనినిబట్టి ఈ దేశంలో తెలుగుభాషకుండిన ప్రాముఖ్యము కొంత వర కూహించుటకు వీలగును.

తెలుగు నాయకుల తరువాత మహారాష్ట్రులు రాజ్యానికి వచ్చిరి. మహారాష్ట్ర రాజులు కూడ నాయకుల పద్ధతినే అవలంబించిరి. ఇతర రాజులకేమి, కంపెనీ దొరలకేమి వీరు వ్రాసిన ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే ఉండేవి. వీరి కితరులు వ్రాస్తుండిన ఉత్తరాలు కూడ తెలుగులోనే నడిచేవి. తంజావూరి మహారాష్ట్ర రాజులలో ప్రసిద్ధికెక్కిన తుల్జాజీకిన్ని అతని తమ్ముడు అమరసింహ మహారాజుకున్ను వ్రాసిన తెలుగుత్తరాలు నలభై వరకు నాకు లభించినవి. ఇందు శృంగేరి స్వాములవారు మొదలుకొని ఆర్కాటు నవాబువరకుగల అన్ని జాతులవారు వ్రాసిన ఉత్తరాలు గలవు. మచ్చుకు కొన్ని ఉత్తరాలు యిచ్చట ప్రచురించుచున్నాను. ఈ ఉత్తరాలన్నీ రమారమి నూటయేబది సంవత్సరాల నాటివి.

ఈ వుత్తరాలు చదివినమీదట అప్పటి దక్షిణాది తెలుగు స్వచ్ఛముగా నుండెదని స్పష్టమగును. అరవ మాటలే కానరావు. తురకల సంపర్కము సోకిన తరువాత కృష్ణరాయల నాటికే వారి మాట లనేకము మన భాషలో జీర్ణించినవి. ఇట్టి వ్యత్యాసమునకు కారణ మేమైయుండును? తెలుగునకు అరవమునకును పొత్తు కుదురుట కష్టమని అనుకుంటాను. లాలిత్యమైన సరళ స్వభావముగల తెలుగులో పిడిరాళ్ళవంటి కటువు పదములుగల అరవ మాటలకు యిమిడిక కుదురదు. ఇంతకంటె మరియొక కారణము కానరాదు. అరవంలోనుంచి తెలుగు పుట్టిందని భ్రమ పడెడివారి వాదమునకు ఈ రెండు భాషలకు సౌహార్ద్దిక లేకుండుటయే ప్రబల విరోధము.

అయితే యిప్పు డిక్కడి తెలుగువారు మాట్లాడే భాషలో మున్పాతిక వంతు అరవ మాటలే. దీనికి కారణము వేరు. ఇది తెలుగు మరచిపోవుటవల్ల వచ్చిన దురవస్థ. మహారాష్ట్ర రాజుల కాలములో తెలుగు కుండిన రాజకీయ ప్రాముఖ్యము వారి తరువాత పూర్తిగ పోయినది. అందుచేత నిక్కడి యాంధ్రులు కూడ తెలుగు మరచిపోవుట తటస్థించినది. మన దేశములో కూడ ఇంగ్లీషు చదివినవారు తెలుగు మాటలు తోచక యింగ్లీషుతో తెలుగు మాట్లాడుదురు. అట్లే యిక్కడి తెలుగువారు అరవము కలిపి తెలుగు మాట్లాడుదురు. అంతమాత్రముచేత ఈ భాషలకున్ను తెలుగుకున్ను ఒకదానిలో నొకటి జీర్ణించుటకు తగినంత సౌహార్ద్దిక గలదని చెప్పుటకు వీలుపడదు. ఈ సంగతిని భాషా పరిజ్ఞాతలు గమనించెదరను తలంపుతో ఈ పాత ఉత్తరాలను ప్రచురిస్తున్నాను.

1. శృంగేరి స్వాములవారి శ్రీముఖం

ఆశీర్వచనానంతరము :—

"ఈ ధర్మ సంస్థానము అనాది సిద్ధమైన శ్రీ శంకరాచార్య శారదాగురు పీఠమనే టువంటి సేతు హిమాచల పర్యంత్రం ప్రసిద్ధమై ఉండేదానివల్ల ఈ సంస్థాన విషయమందు తాము పూర్ణ సాభిమానం వుంచి నడిపించేటటు వంటిది. అనేక శ్రేయసుకు కారణమై ఉండేది పరిగదా సింహాసనం! శ్రీ సేతు యాత్రార్థం స్వారీ దిగ్విజయం చేసేటందుకు మార్గ సంరక్షణార్థం కుంఫిణీ సరకారునుంచి కావలసిన సహాయం చేయించి యిచ్చి దావాదారి లిఖితపత్రమోదులుగా వ్రాయించి యిచ్చినదానివల్ల స్వతంత్రము సంస్థాన సమేతంగా వెడలివచ్చి వున్నారము గనుక సధ్యా ఆ ప్రాంత్యానకు విజయంచేయడ మొదలు ఫంన్నది ఆ వివరమంతా అరుణాచలశాస్త్రి శ్రుతం చేసినదానివల్ల సవిస్తరం అంతఃకరణకు విదితమయ్యేని ప్రాకు (వరకు) శ్రీసేతుయాత్రార్థం అమ్మయ్యాచార్యులవారు దయచేసి ఉండినప్పుడు అనేక సేన సత్కారాలు చేసి ఈ ధర్మ సంస్థాన విషయమందు బహుతరం సాభిమానం వుంచి నడిపించి ధర్మకీర్తి సంపాదన చేసుకొని ఉండిన దానివల్ల యిప్పుడున్ను సంస్థాన మర్యాదానుసారంగా యాత్ర పూర్తైత మైయ్యేటటుగా సకలాంశముల యందున్ను పూర్ణ సాభిమానం వుంచి నడిపించి శాశ్వత ధర్మకీర్తి సంపాదించుకొనేటటు చేయించవలెను. సకల ధర్మ మార్గములున్ను తెలిసి నడిపించే టువంటి ప్రజ్ఞాశాలి మహాప్రభూలకు సత్రికా ముఖాంత్రం విశేషం వ్రాయించి పంపించవలెనది యేమి వున్నది. యింతోధిక సామ్రాజ్య వైభవాతిశయం కావలెనని శ్రీ శారదా అమ్మవారు శ్రీ చంద్రమౌళీశ్వరస్వామికి ప్రార్థనచేసి ప్రసాద మంత్రాక్షతలు పంపించి వున్నది. తీసుకొనేటటు చేయించవలెను.

2. ఒక శుభలేఖ

"శ్రీమత్సమస్త సద్గుణ సంపన్న అఖండిత లక్ష్మీ సేవా ప్రసన్న అన్యాల పరోపకార అనేక ధర్మ పరిపాలక స్నేహిత పరిపూర్ణ వాత్సల్య మహాంమ్మేరు సమాన ధీరులయిన్న మహారాజశ్రీ సంబాజీ శివరావు వారికి,—

శ్రీ వైద్యలింగం సాష్టాంగ దండములుపెట్టి కాయంగ్గల విన్నపాలు. యిచ్చట ఆవణిమాసం ౨౦ తేదివర్కు కుశలం తమ నిరంతర సకల సంతోష సాంబ్రాజ్య అతిశయములకు వ్రాయించి పంపిస్తూ రావలెను. తా॥ తైమాసం ౨౮ తేది భానువారం దినమందు ధనుర్లగ్నమున చిరంజీవి తమ్ముడు శివవెదంబ్బరానికి వివాహ ముహూర్తం నిశ్చయమై వున్నది. గన్క తాము కటాక్షించి యింత్తపర్యంత్రం విజయంచేసి ముహూర్తం వెలిపించి యిచ్చేలాగ్ను కాయవలెను. తాము అభిజ్ఞలుగన్క విశేషించి వ్రాసుకో గలది లేదు గదా. కడమ యిచ్చట సద్వగల ప్రయోజనములంకున్ను అప్పటి సుభోదయములకున్ను వ్రాయించి పంపిస్తూ రావలెను. యింతే దండములు.

3. అమరసింహుడు శంకరాచార్యులకు

"శిష్య ముఖ్య శిష్యులైన శ్రీ మదమరసింహ్మ భూపాలకులు అనేక దండప్రణామములుచేసి కాయంగ్గల విన్నపములు:—తా॥ శ్రీవారు చెప్పినట్లు ప్రదేశానిక్కి తర్లి చాలాదినము లాయను. గన్క శ్రీవారి చరణారవింద దర్శనాపేక్ష చాలా ఉన్నది గన్క అప్పటి ప్రదేశ సంచ్చారం శీఘ్రమంగ్గా చేసుకొని ఆషాఢ శుద్ధ పౌర్ణమి యీనలో కుంభకోణ ప్రదేశానిక్కి వచ్చి చేరితె చాల సంతోషంగ్గా వుండున్ను. హరిభట్టు ధనేకర్ అనే బ్రాహ్మణుడిక్కి కొంచ్చెం అపవాదం వచ్చింది. శ్రీవారి సముఖానిక్కి విదితంగ్గా శ్రుతమై వుండును గద. ఆ బ్రాహ్మడు ధర్మశాస్త్ర విధాయకుడు గన్క హవ్య కవ్యాది సమస్తమున్ను నిలిచిపోయి వున్నది. గన్క వారి బంధువులు మరిన్ని వుండ్డే బ్రాహ్మణులు నగరి వారి సద్దవచ్చి చాలా అర్జు చేసిరి గన్క మనకున్ను ఆ బ్రాహ్మణ్ణి పునీతుడు కాయవలెనని తోచి శ్రీవారి సముఖానిక్కి విజ్ఞాపనము వ్రాసుకొన్నది. హరిభట్టు చెప్పినట్లుగ నములో ఉన్నాడు. అతడు శ్రీవారి సముఖానిక్కి వచ్చును. వాడియందు శ్రీవారు దయచేసి ప్రాయశ్చిత్త రూపంగ్గా యేమైనా చేయించ్చి వారిని పునీతుడుగ కాయత్గది. యీ కార్య నిమిత్యం మన సక్కిలు త్రియంబక సంభాజిరావువారు శ్రీవారి సన్నిధానమందు విజ్ఞాపనము చేస్తురు. అలాగున దయచేసి కాయత్గది."

4. కంపెనీ దొర వ్రాసినది

"శ్రీమత్సమస్త సద్గుణ సంపన్న హిందు శిరోమణి దేవ బ్రాహ్మణ వేదపాలకులైన శ్రీమదఖండిత లక్ష్మీ అలంకృతులైన రాజమాన్య రాజపూజిత మహారాజరాజశ్రీ సంతుజివార్కి—

మెస్తర్ బెయిన్ దుబాసి తక్కవల్లి రంగ్గనాయకులు దణ్ణములుపెట్టి కాయంగ్గల విన్నపములు. మేమున్ను నెలంబ్బినాను నం॥ సంగ్గనిలి ౨ తేది స్థిరవాసరముల


మధు పిక్చర్స్
జ్వాలాద్వీప రహస్యం
దర్శకత్వం: B.విఠలాచార్య
నిర్మాత: మల్లిఖార్జునరావు
నవయుగ
REVATHI

వర్కు—తమయొక్క ఆశీర్వాదంవల్లను శ్రీరంగపురము (తిరుచినాపల్లి) లో క్షేమం. తమ యొక్క ఖుశాలీ నామా నిరంతరం దయవుంచి నిరూపం వ్రాయించి పంపిస్తూ రావలెను. తమవద్ద సెలవు పుచ్చుక వింన్న ఉదయాన శ్రీరంగపురం చేరినాను. మా దొరవద్దవున్న అరకార సుబ్బయ్య తమయొక్క స్రావున జీవనం చాయవలెనని దొర వెంబడివి పోక సెలవు పుచ్చుక యిచ్చటనే విడిచెను. దొరన్ను యీయన నిమిత్యం చాలా చెప్పిపోయినాడు. కాబట్టి తమకు మనవి చేసుకుంన్నాను. యీయ్యను మంచ్చివాడు. ననిపాటం యందున్ను జాగ్రత కలిగి వుండును. వాయందున్న చాలా దయవుంచి యీయ్యనకు తమ స్రావున అప్పుంతరం చేసి సంరక్షణ చేసేటట్టు దయచేసి నడిపించవలసినది. నేను సార్వ ధాత్మయొక్క శ్రేయస్కరం కోరుతూ వున్నాను. తమకు మిక్కిలిన్ని వువదలించి వ్రాయ వలెనేదు గదా. అప్పటి శుభోదయాములకుంన్ను యిచ్చట నే నడుచుకోగలందుల్కు నిరూపం వ్రాయించి పంప్పించే దయ శాయవలెను. యిదే దండ్నములు. వింన్నపత్రం తప్పులు క్షమించవలెనవది. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ."

5. ఇంకొక పత్రం

"శ్రీమతు సకలగుణ సంపన్నులైన రా॥ రాజపూజితులగు రాజ శ్రీ అప్పన్నపంతు (మంత్రి) గార్కి,—

మెస్త్రకొస్మువారు సలాం. నేమున్ను చెప్పవట్టములోను సుఖం. మీయొక్క సకల శుభ సంతోషాతిశయములకు వ్రాయించి అప్పించటం దయశాయవలె. శ॥ మొన్నటిదినం మోపని నిమిత్యం వ్రాసి అప్పించిన జాబుకు బదులు కాబట్టి రా॥ రామా శాయవివారిని పిల్వనప్పించి మా జాబులోని మతలవు అన్ని తెలుసుకుంట్టె అయ్యని సింకు విశదపడుచును. మహారాజావార్కి వా అనేక సలాములు చెప్పవలెను. మార్చినెల 9 తేది 1779 సం॥"

6. మిషనరీదొరపత్రం

"శ్రీమత్సమస్త సద్గుణ సౌజన్య మేరుధైర్య సాగర గాంభీర్య వయ వినయ ఔదార దాక్షిణ్య స్నేహ పరిపూర్ణ ఖండలక్ష్మీ ప్రసన్న అవ్యాజ పరోపకార నిరత బహు కుటుంబాధార రాజమాన్య రాజపూజిత మహారాజరాజశ్రీ పృథివ్యా రాజ సంతు స్వామివారి సముఖానకు,—

శ॥ దామోదర పద్మనాభయ కృతానేక నమస్కారములు. ఈ ఆశ్విజ బ. 10 భాను వారం వర్కు శ్రీరంగపురంలో క్షేమం. తమ నిరంతర సాంద్రాద్య విభవాతిశయముల్కు దయచేసి వ్రాయించ్చ తగ్గది. మా థోర మెస్త్రరుపిల్లవారు చిన్నవాండ్లను నాగూరిలో వుంచ్చి రావలెనని సైన్యం త్వరగా వచ్చినందున్ను మహారాజరాజశ్రీ మహారాజావారి భేటీకి వచ్చేటంద్కు యుక్తపడక వుండ్డెనని వ్రాయమనిరి. ఆ సైనం చిత్తగించ్చగలరు. భాగ సతపురం అనే గ్రామంలో మేము కొంత్త స్థలులు ఉద్ద్రక్షయార్కి తీసిఉండుల్లో ఆ గ్రామంవారు దురాగతాలు చేస్తున్నారు. అందుకు దయచేసి తాకీదు శేయించ్చ వలెనని. పస్థజ్ఞుల్కు విశేషంగ్గా వ్రాయకోవలెనని దోమి ఫ్లేన్సర. యిచ్చట కాగలం దక్కుకున్న తమ శుభోదయముల్కున్ను వ్రాయించ్చి పంప్పించేటట్టుగా దయశాయ వలెను. ఖురే అనేక నమస్కారములు.

7. ఒకవేశ్య వ్రాసినది

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులయ్ని మహారాజ ఛత్రపతివారి పాదపద్మము లకు పుష్ప గంధ కస్తూరి పన్నీరు పరిమళాదులంచాత పూజ చాయుచున్నవంట్టి పాదపద్మములకు, —

విన్నపములు శీనురాజు వెంక్కటరామవు నిరంత్తరమునంన్న అనేక సాష్టాంగ దండ్నములుకిట్టి శాయుంగ్గల విజ్ఞాపనములు శేర్వాశ సముఖానను తలపులిక్కని కటాక్ష వీక్షణం చొప్పున యిల్లు ప్రవేశించ్చినాను. సముఖమున తలవు తీస్కిని బయలు వెలిచ నాటమంచి దివ్యపాదారవిందములమీద అప్పంచ్చుల ప్రతిభక్తి జ్ఞానమేకాని యితరము లేదు. అది అట్లా ఉండ్దగా సముఖమున చెప్పినవంటి మేలుంన్న ఆదరణ మంన్న యిది నా శరీరం వుండ్సునట్కు మరవవల్పినిలేదు. అది యిట్లాగుంట్టె చంద్రుం ఢ్ని యుద్దొన్ని కళలు యెరిశ్శ వుండ్ను అటువలెనే మారుంన్ని యెడలాన్ని కమ లములు యేరీతిని వుండ్నో అటువలెనో దీరణ్యాన్ని కెండ్ని వుంన్నాను. ఇంతటికిన్ని తమ సాదారి కెండ్త దర్శనంవల్లను నాకు సక్కల పాప విమోచనం అయినది. అక్కడ నుంచ్చి వచ్చినే నాటనుంచ్చి సముఖమందున్న కొలువు మనస్సుకు కోరుతుంన్నానుగాని మరి నాటలేదు. యేలినవార్కు అబ్బు శీఘ్రముగ సముఖమందున్న శాన నాయగలందులకు నన్ను వేడుకున్నాను. వదినేఖోట్ల దండ్నములు.

శ్లో. వుండ్నుండ్డ యేమేమి వూరకే చింత్తింతు
 చింత్తించ్చి నాలోన చింన్నబోదు
 చింన్నబోయి యుకింత్తసేపు తెలివిగ నుండ్డు
 తెలిసి వ్యాకుల మింమ్ము తలవుసమ్ము
 తలచినంత్తనె నన్ను నిలచినట్లనె తోచు
 తోచి నే దిగ్గనలేచి జూతు
 జూచి నేను నార జాచి కౌగిటు గ్రుత్తు
 గ్రుచ్చి కౌగిటలేక నెచ్చనార్తు
 నెచ్చనార్చియు తమియంత్తు నెలల నింత్తు
 పలుల నడ్డింత్తు తలవ యోచన తలంత్తు



రాజా మీర్జా సల్లసరాజ వేంకటపతిరాజా బహద్దరువారు

వీరు పెద్దాపురం సంస్థాన పాలకులు. క్రీస్తుశకం 1740 లో నిజా ముల్కుల్కుమంచి నిరారు సర్కారుకు 'సర్ లష్కర్' గా నియమితులయిరి. వీరు అష్టశాస్త్రజ్ఞులు. ఆంధ్ర, పారశీక, వ్రజ భాషలలో పెక్కుగ్రంథాలు వ్రాసినవారు.

[1929 శుక్ల సంవత్సరాది సంచికనుండి]

వీరు మన సెంత్తు అంత్త సంన్నియు తలంత్తు
భవ్యగుణవార వేణుగోపాల శౌరి.

8. పుదుచేరి నవాబు జాబు

"షహామతు ఆవాలిమర్త బహదుపుకేలు సమారీ మంజాలతు మలాజా మెహరుబాన్ మొక్రం మొకలిసాన్ మహారాజ అమరశింహరాశే సల్లమత్సావాలా.

మేమింన్నా ఖుషీని వుంన్నాము. మీ ఖుశాలినామా హమేశా వ్రాయించ్చి పంప్పిం మ్మాని రావలెను. శ॥ విలాయితీహాకుంన్ ప్రకారం పుదుచేరి నగులరా యీ ప్రదేశాలను ప్రాంసువారి తాలూకాల్కు మంన్ను గవునరుహోదా మొక్రరు చేశి రవానాచేసివారు గన్కు యిక్కడ దాఖలు అయినాము. పూర్వాపూర్వంనుంచ్చి ప్రాంసు సర్కారుక్కంన్ను తమ సంస్థానమునంన్న నడుచుకొని వస్తూవుంన్న దోస్తియత్తిసాకు దినేదినే మా దినముం యందున్ను అధిక అభివృద్ధి కాగలందుకు మానల్లనయ్ని ప్రయత్నములుచేసి మీ స్నేహం శంప్పాదించవలెనని మా మనస్సున పూర్తిగా వుంన్నది. తమ అంతఃకరణలోనుంన్ను అదే మేరకు వుంన్నదనే అభిప్రాయం మాకు ముందుగా వుంన్న గవునరువారి ఉత్తర ప్రత్యు త్తరాలవల్లను మాకు బాగా తెలిశి అధిక సంతోషంగా వుంన్న మొదలయ్ని అభిప్రాయ ములు శీనురాయలు తమకు తెలిపించ్చును గన్కు జ్యాదా వ్రాయగలది యేమి వుంన్నది. హామేష మీ ఖయిరాఫీయతు సమాచారంలు నివశోరి వుంన్నాము. ఖాతిద్కు తేవలెను

ఆంధ్రపత్రిక-ఉగాది సంచికలు

సత్తెనపల్లి హనుమంతరావుగారు

[1925 క్రోధన సంవత్సరాదిసంచికనుండి]

తెలుగువారియం దుద్భవించి, అత్యధిక వ్యాప్తియందున్న పత్రిక లన్నిటిలో ప్రసిద్ధి గన్నది ఆంధ్రపత్రిక. ఆంధ్రపత్రిక కీలకనామ సంవత్సర భాద్రపద శు 14 బుధవారమునాడు బొంబాయి నగరమున నవతరించినది. పత్రికాభివృద్ధికి పత్రికాధిపతుల యుత్తమ యోగ్యతలతోపాటు అమృతాంజనమును సాయ మొనర్చినది. ఆంధ్రుల రాజకీయ, జాతీయ, సాంఘిక సారస్వతోన్నతుల గన్నరచిన ఆంధ్రపత్రిక కాధారభూత మగు నమృతాంజనము నిజముగ నాంధ్రుల యజ్ఞాన ధ్వంసమునకు అమృతాంజనమే. ఆంధ్రపత్రికా తత్త్వమును గ్రహించుటకుగాని, విశదీకరించుటకుగాని నే సమర్థుడ నైనను, ఆంధ్రపత్రికల యభివృద్ధిపై నాకుగల యభిలాషయే నన్నీ పత్రికా చరిత్రము సూక్ష్మదృష్టిని వ్రాయ ప్రేరేపించినది. ఆకృతిలో నేమి? విషయ బాహుళ్యములో నేమి, సౌందర్యమును జూపుటచేతనే, ఆంధ్రపత్రిక విరివిగ చదువరుల నారంభమునందే యాకర్షించినది. ఆంధ్రపత్రికా పఠనమునకై గ్రాహకు లెక్కువగ మూగుటకు స్వల్పచందా కూడ తోడ్పడినది. ప్రథమమున ఆంధ్ర వారపత్రిక చందా రు. 2—20 లు ఈ స్వల్ప చందాకుతోడు చిత్రపట సంశోభితమును, వివిధ వ్యాస విరాజితమును, సర్వాంగ సుందరమును, అద్భుతోపయోగప్రదమును, ఆకర్షణీయమును, అమూల్యమునగు ఉగాది సంచిక చందాదారులకు ఉచితము ఇంత చౌకగా లభించిన, పత్రికను గొనువారి కేమి తక్కువ? అప్పటినుండే ఆంధ్రపత్రిక అందరకును పరిచయమైనది. పల్లెటూరి ప్రజలు, పట్టణవాసులు, పండితులు, పామరులు, రైతులు, వర్తకులు, రాజకీయవేత్తలు వీరు వారనేల నందరును ఆంధ్రపత్రిక నాదరించినవారే. సామాన్య జన సౌకర్యముకై అల్పమగు చందాను నిర్ణయించుటచేతను, చదువరుల స్వాంతమున లలరించుటకై విశేష విదేశ వార్తలను విపులవిషయములను విశదీకరించుటవలనను, విలువగల ఉగాది సంచిక నుచితముగ చందాదారుల కొసగుటకు పత్రిక అధిక వ్యయ ప్రయాసలకు లోనుగావలసి వచ్చినది. ఆర్థికముగ ఆంధ్రపత్రిక కమృతాంజన మెంత యాధారమగుచున్నను, చందాను పత్రికాధిపతులు క్రమ క్రమముగ హెచ్చు చేసినారు. అప్పటికే కాదు. యిప్పటికైనను హెచ్చుచేసిన చందా యితరాంధ్ర పత్రికల చందా లన్నిటికన్న తక్కువయే!

ఈ స్థితియందే ఆంధ్రావని సమీపమునకు పత్రికను జేర్చుటకును, స్వీయ ముద్రణాలయమును సంపాదించుటకును పత్రికాధిపతులు కృషి సలిపినారు. వారి కృషి సఫలమైనది. మదరాసు నగర మాంధ్రదేశ ప్రాధాన్యము గలదైనను, ఆంధ్రుల కతి సన్నిహిత సంబంధము గందు. ఆంధ్రపత్రిక ప్రమాదీచ సంవత్సరాంతమున మదరాసు నగరమును నివాస మొనర్చుకొనినది. స్వకీయ ముద్రణాలయమును సంపాదించినది.

ఆంధ్రోద్యమము

తొలిదేశమునగు వంగ మహారాష్ట్ర గూర్జర ద్రావిడములతో పోల్చుకొనిన మన యాంధ్ర దేశస్థితి వెనుకబడియున్నది. ఆంధ్రులు, ఆంధ్రభాష, ఆంధ్రదేశ గౌరవ పోషణములకు మన యాంధ్రపత్రిక చాల సేవ యొనర్చినది. అందులకు ఫలముగ ప్రారంభింపబడినదే ఆంధ్రోద్యమము. ఆంధ్రోద్యమమున కీపత్రిక యొనర్చిన ప్రబోధ మమూల్యమైనది. ఆంధ్రపత్రికా జననము, ఆంధ్రపత్రికా కృషియు, ఆంధ్రోద్యమము నారంభించిన దనుట అతిశయోక్తి గాదు. ఆంధ్రపత్రికాధిపతుల బోధనలచే నేమి, దేశీయుల సంఘటిత పరాక్రమముచే నేమి, ఆంధ్రత్వమును భారత జాతీయ మహాసభ గుర్తించినది. ప్రభుత్వ పక్షమువారును క్రియలతో వెనుకాడినను, మాటలలో మన్నించినారు.

ఆంధ్రుల కుమదినమును ఆవశ్యక విషయముల నవగాహ మొనర్చుదగు ఆంధ్ర దినపత్రిక కొఱతను ఆంధ్రపత్రికాధిపతులు గుర్తించినారు. ఇదివర కెందరో యత్నించి ఆరంభించి, విఫల పరంపర జిక్కినారు. అప్పుడు అధోగతియందున్న దేశ ముద్ధరింప బడుటకు దినపత్రికావశ్యకతను గ్రహించినవా రెంతకాలమో యుపేక్షింపలేదు. తమ సంకల్పమును దేశీయులకు చాటినారు. వారి సాయ సంపదను సేకరించినారు. ఆనంద సంవత్సర చైత్ర శు 6 నాడు ఆనంద ప్రదముగ ఆంధ్ర దిన పత్రికా ప్రచురణ మారంభించినారు. ఆంగ్లభాష నెఱుంగని ఆంధ్రులకు దిన పత్రికాపఠన ప్రాప్తి కలిగినది. ఆంధ్రుల ప్రత్యేక వ్యక్తిత్వము [illegible]. దైనిక పత్రికా మూలమున నాంధ్రము [illegible] మహాసభలు, సాంఘిక సభలు, భాషాసభలు, రాజకీయసభలు, గ్రంథాలయసభలు, విదేశవార్తలు ప్రభుత్వపు లోటుపాటులు సమస్తమును ఆంధ్రుల కవగాహనము కాబడినది.

ఐరోపా మహాసంగ్రామము

ఈ సమయమునందే ప్రపంచ శాంతి సముద్రము నల్లకల్లోల మొనర్చిన సంగ్రామ ఝంఝామారుతము ప్రచండ తరముగ వీచినది. వీచికలు మన మదరాసు రాజధానికి గూడ సోకినవి. ఈ తరుణమున ఆంధ్ర దినపత్రిక ప్రత్యక్షముగాని తపాలకచేరి ఆంధ్రదేశమున లేదు. తపాలు సౌకర్యముగల ప్రతి పల్లెకును దినపత్రిక వ్యాపించినది. దినపత్రికా ప్రతులు వేనవేలు ముద్రించుటతో కార్యాలయము నిమగ్నమైనది. ఆదివారమున గూడ సంగ్రామ వార్తల ప్రకటించినారు. ప్రత్యేక చందాదారులకేకాక, ఆంధ్రపత్రికను కొనదలచిన వారికందరికిని రైలు స్టేషనులలోను, అంగళ్లలోను, ఆంగ్ల పత్రికలతోపాటు విక్రయింపదగు నేర్పాటు లొనర్పబడినవి. యుద్ధకాలమున చౌకగా పత్రికను ముద్రించుట దుష్కరమైనది. పాఠక లోక తృప్తికొరకు విపుల విదేశ విషయములను, యుద్ధవార్తలను వ్యయ ప్రయాసలకులోనై క్రమముగ ప్రకటించుచు సంపాదకులు పత్రిక చందాను హెచ్చించినారు హెచ్చిన చందాను సంతసముగ భరించి ద్విగుణీకృతోత్సాహముతో గ్రాహకు లెక్కువగ చేరి ఆంధ్రపత్రిక నాదరించిరి. నిత్యమును ఐరోపా రణరంగమును కండ్లయెదుట చిత్రించినట్లు వర్ణించు పత్రికాధిపతుల లేఖినీ ప్రభావ మెంతయు పొగడదగినది. ప్రారంభమున ఆంధ్ర దినపత్రిక చందా రు. 12 లు. దైవానుగ్రహమున యుద్ధాగ్ని చల్లబడినది; ఆపత్సమయమున ప్రభుత్వమువా రొసర్చిన వాగ్దానము లుత్సాహముతో నెరవేర్చుటకు మారుగ సంకుచిత మొనర్ప యత్నించినారు. మరియు నిరంకుశ పరిపాలనాస్త్రమును ప్రజలపై సంధింపబూనినారు

మహాత్మాగాంధీ—సహాయనిరాకరణము

ఆ సమయమునందే లోకోత్తర పురుషులగు గాంధి మహాత్ములు భారత రాజకీయ రంగమున ప్రవేశించినారు. పాలకజాతి స్వార్థమును, పాలితుల అమాయకత్వమును విధ్వంస మొనర్ప సత్యాగ్రహ మంత్రమును జపించినారు. అంతటిలో ప్రభుత్వముపై ప్రజలకుగల వ్యామోహ తిమిరములన్నియు పటాపంచలైనవి. అందుకు ఫలముగ పంజాబులో ప్రజలు పలుబాములకు లోనై ప్రఖ్యాతి గనినారు. తరువాతనే అసహాయవాద మవతరించినది. ఆర్యావర్తమును పట్టి యూగించిన యా యగాధ గాథల నన్నిటిని ఆంధ్రదేశమున కతిశీఘ్రముగ వ్యాపింపజేసిన దాంధ్రపత్రికయే సుమీ! ఆంధ్ర దినపత్రికా సందర్శన మహాభాగ్యమున ఆంగ్ల భాషా పరిచయములేని పలుమంది ఆంధ్రు లిప్పుడు భారత రాజకీయముననేమి, ప్రభుత్వ మోసములనేమి, ప్రపంచ స్థితిగతులనేమి, తాము తర్క పరీక్ష యొనర్చి గ్రహించుటయే కాక ఇతరుల కతి సుబోధకముగ బోధించుట కుత్తీర్ణులైనారు. అసహాయవాదము నాంధ్రలోకమున వ్యాపింపచేయుటతో పాటు ఆంధ్రపత్రిక భారత జాతీయ మహాసభా వ్యవహారముల నన్నిటిని పూస గ్రుచ్చినట్లు విశదీకరించుచున్నది. ప్రత్యేక మొక దిన పత్రికయే ఆంధ్రుల కింతటి విజ్ఞానము నను గ్రహించినప్పుడు పలు పత్రికలు ప్రచారముగల పాశ్చాత్యు లెంతటి ధన్యులో? ఆంధ్రుల విజ్ఞాన కోశమున ఆంధ్రపత్రిక చరాస్తి. చరాస్తి యెంత వెలగలదైనను స్థిరాస్తియు నవసరమే కద. అట్టివే ఉగాది సంచికలు. ఈ సంచిక లాంధ్రుల గ్రంథాగారముల, గృహముల, కరముల నలంకరింపదగినవి. ఈ సంచిక లన్నిటి నొకసారి సింహావలోకన మొనర్చి ఈ వ్యాసమును ముగించుచున్నాను. ఆంధ్ర వారపత్రిక నేటి చందా రు. 4—8—0 లు. దైనిక పత్రిక చందా రు. 24 లు. ఆంధ్రపత్రికతోపాటు దేశాభివృద్ధి కమూల్య సేవ నొనర్చు పత్రికల కన్నిటికిని నా కృతజ్ఞతను యిందు మూలముగ వెలిపుచ్చుటకు వ్యాస బాహుళ్యమున జంకితిని.'

1. సాధారణ సంవత్సరాది సంచిక

తెలుగు పత్రికల పక్షమున ప్రచురింపబడిన ప్రథమ సంవత్సరాది సంచికయే యిది. ఈ సంచికయందు బ్రిటిషు సామ్రాజ్యాధిపతులు, భారత స్వతంత్ర సంస్థానాధిపతులు, ఆంధ్రదేశ మహారాజులు, రాజులు, రాష్ట్ర గవర్నరులు, ప్రభుత్వోన్నతోద్యోగులు, భారతదేశ సేవా ధురంధరులు, ఆంధ్ర దేశాభిమానులు, కవులు, పండితులు,

యాష్ట్రదత్తములు మున్నగువారు చిత్రింపబడినారు. మేలైన కాగితములపై 125 చిత్రము లీ సంచిక నలంకరించి తమ్ము దర్శించువారల తన్మయుల నొనర్చినది. ఆయుర్వేదమును గూర్చియు, వాఙ్మయ మత సాంఘికములను గూర్చిన 248 పుటల విద్వాంసుల వ్యాసములు గలవు.

2. విరోధికృన్నామ సంవత్సరాది సంచిక

గత సంచికలో ముద్రింపబడని స్వదేశ సంస్థానాధీశ్వరులు, ఆంధ్ర జమీందారులు, భారతదేశ నాయకులు, పుణ్యక్షేత్రములు, దేవాలయములు, గోపురములు మున్నగు 210 చిత్రపటములును, వివిధ విషయములపై 60 వ్యాసములును గలవు. పెక్కు విద్యార్థు లీ వ్యాసముల రచించి ఆంధ్రావబోధ మొనర్చ సాయపడుచున్నారు.

3. పరీధావి సంవత్సరాది సంచిక

ఈ సంచికయందు ఏడవ ఎడ్వర్డు ప్రభువర్యుని కుటుంబము గలదు. ఢిల్లీ దర్బారు ప్రదర్శన మతి శ్లాఘనీయముగ ప్రదర్శింపబడెను. దర్బారు దర్శనాగంతుకు లగు మహారాజాల పటములు పెక్కులు గలవు. ఢిల్లీ పురాతన కట్టడములు చూపబడెను. మొత్త మీ సంచికలో 172 చిత్రము లున్నవి. శ్రీ పంచమజార్జి సార్వభౌముని రాజ్యాభిషేచన వర్ణనాదులను గూర్చిన యనేక కవీశ్వరుల పద్యము లిందు గలవు. ఢిల్లీ నగర వర్ణనమును, జార్జి చక్రవర్తియొక్క ఢిల్లీ పట్టాభిషేకోదంతమును, కొన్ని స్వదేశ సంస్థానాధీశుల చరిత్రములును వ్రాయబడినవి. ఈ సంచికలోని కొన్ని వ్యాసములకు పత్రికాధిపతులు బహుమతి లొసగినారు. మనరాజధానిలోని ముఖ్య పట్టణముల జనసంఖ్యయును, తెనుగు మండలముల జనాభాయు నిందు గలవు. దీనిని దర్బారుసంచిక యన దగును.

4. ప్రమాదీచ సంవత్సరాది సంచిక

ఇందులో ఆంధ్ర రాష్ట్రీయ పట మొకటి వివిధ వర్ణములతో చిత్రింపబడినది. ఆంధ్రోద్యమ వ్యాప్తి కీ పటమే పునాది. ఆంధ్రుల సద్భోధించు దివ్య చిత్రము లెన్నియో కలవు. పుణ్యక్షేత్రముల దేవాలయముల గోపురముపటము లాంధ్రుల శిల్ప విద్యా నైపుణ్యమును జాటుచున్నవి. హార్డింజి ప్రభువర్యుని ఢిల్లీ ప్రవేశోత్సవ పట మీ సంచిక ముఖ పత్రము నలంకరించినది. ఇన్నూరు పటము లీ సంచికలో నున్నవి. ఇందులో వ్యాసములు తక్కువైనను రాజకీయ సంబంధములు 10 గలవనుటచే ఆంధ్రుల యభిరుచి మారుట తెలియగలదు. భాషా విషయిక వ్యాసము లారు గలవు. మత సాంఘిక సంబంధాధికము లిరువదియారు గలవు.

5. ఆనంద సంవత్సరాది సంచిక


ఇది ఆంధ్రపత్రికా స్వకీయ ముద్రణాలయమున మదరాసులో ముద్రింపబడినది. బొంబాయి తత్వ వివేచక ముద్రణాలయముయొక్క సహాయమున కిది యెమాత్రము తీసిపోవుటలేదు. చెన్న నగరమున గల ముఖ్య భవనములును, ప్రభుత్వ మందిరములును, కళాశాలలును, దేవాలయములును, ఇందు ముద్రింపబడినవి. మదరాసు రాజధానికి సంబంధించిన చిత్రములే యిందెక్కువగ నున్నవి. బొంబాయి రాజధాని కెల్కారు వంటి యులును విద్యార్థులును నగు నయిదుగు రక్క పెళ్లేంద్ర పటము లిందు గలవు. ఇం దిరువురు వైద్యోద్యోగులు; ఇరువురు బి. ఏ. లు; ఒక్కరుత్త తనముల్ల విద్యా విశారదత్వమున భరతఖండమునేగాక ప్రపంచమంతయు విభ్రాంతితో ముంచినది. పశ్చిమ ఖండ పరిపాలకుల పటములు గలవు. రవీంద్ర కవిచంద్రుని రంగుల చిత్ర పట మొకటి గలదు. ఆంధ్రోద్యమ వ్యాసములును, మహాపురుషుల చరిత్రములును 16 గలవు. మిగిలినవి మత భాషా సాంఘికములు. వెయిగల 250 పుటల వ్యాసము లీ సంచిక నలరారుచున్నది.

6. రాక్షస సంవత్సరాది సంచిక

దీనిని సంగ్రామ సంచిక యనవచ్చును. ఐరోపా మహాసంగ్రామమునకు సంబంధించిన చక్రవర్తుల, సేనానుల సైన్య నివహముల, రణరంగముల, యుద్ధ పరికరముల చిత్రము లత్యుత్తమరీతి జిత్రింపబడినవి. రణరంగములందున్న యుద్ధములతో దగుల్కొన్న దేశపటములును, ఆంధ్రభాషలో కొన్ని గలవు. చిత్రపట సంగ్రహా మత్యధిక వ్యయ ప్రయాస సాధ్యమేయైనను, స్వీయ దేశీయ జన ప్రబోధమున కాంధ్రపత్రికాధిపతుల ప్రయత్న మీ రూపమున సాక్షాత్కరించినది. గోపాలకృష్ణ గోఖలే రంగుల చిత్ర పట మిందు గలదు. నానా దేశ పతాకముల రంగుల పటములును గలవు. ఈ సంచికలోని ప్రథమ వ్యాసములు ఐరోపా మహా సంగ్రామ చరిత్రాత్మకములు. ఈ వ్యాసములలో (యుద్ధకారణములు) రాజ్యముల బలా బలములు, మున్నగునవి విమర్శింపబడినవి. యుద్ధములో దగుల్కొన్న కొన్ని రాజ్యముల చరిత్రలు గలవు.

7. నల సంవత్సరాది సంచిక

ఈ సంచికలో భారత జాతీయ సభాధ్యక్షులు, పెక్కండ్ర చిత్రము లున్నవి. పౌరాణిక గాథలను, ఆంధ్రుల కళా కౌశలమును దెల్పు పటములు గూడ కొన్ని కల్పింప



వధూవరులు

[1929 శుక్ల సంవత్సరాది సంచికనుండి]

బడినవి. వ్యాయామ ప్రదర్శనములు, మల్లయుద్ధము చూపబడెను. ఐరోపా రాజుల చిత్రములు, రంగుల దేశపటములు, యుద్ధ సంబంధమగు చిత్రములు మొత్తము ముప్పది యున్నవి. ఈ సంచికలోని యెంబది వ్యాసములలోను సగము ఆంధ్రులు ప్రత్యేకతను పురిగొల్పునవై యున్నవి. యుద్ధ చరిత్రము గూడ యిందు దుద్ధరింపబడినది.

8. పింగళ సంవత్సరాది సంచిక

ఈ సంచికలో ఆంధ్రపత్రికా భవనమును, ముద్రణాలయమును, కార్యనిర్వాహకవర్గమును అలంకరింపబడినవి. జ్యోతిశ్శాస్త్ర సంబంధమగు రంగులపటమొకటి గలదు. రాక్షస సంవత్సరాది సంచికవలెనే యుద్ధవీరులు, యుద్ధపరికరములు, యుద్ధ దేశములు ఈ సంచికలో గలవు. ఈ మూడు సంచికల పరిచయము ఆంగ్ల విద్యావాసన వెరుగని ఆంధ్రులకు దేశ చరిత్ర జ్ఞాన మందరచినది. ఇవి మూడు సంగ్రామ కాలమునకు చెందినవగుటచే పత్రికాధిపతులు ఆంధ్రదేశమును ఆంధ్ర దేశావశ్యకతను ఏమరక అనేకము కొలది ఆంధ్రోత్తేజక చిత్రములను వ్యాసములను ప్రకటించియేయున్నారు.

9. కాళయుక్తి సంవత్సరాది సంచిక

జాతీయవర్గముతోపాటు చెన్నపురి బ్రాహ్మణేతర పక్ష నాయకుల పటములు నిందు ప్రకటింపబడినవి. దేశాభిమానులగు వైశ్య కులావతంసుల పటములు గూడ కొన్ని గలవు. యుద్ధ సంఘటన చిత్రములిందును చూపబడినవి. ఆంధ్రోద్యమ స్వరాజ్యోద్యమము లిందెక్కువగ ప్రస్తావింపబడినవి శేషించిన యుద్ధచరిత్రమును విశదీకరింపబడెను.

10. సిద్ధార్థి సంవత్సరాది సంచిక

సంగ్రామ సంధిసభా ప్రతినిధులును, రాయబారులును, భారత రాజకీయ సంస్కరణ సభాధ్యక్షులును, సభ్యులును చిత్రింపబడినారు. భారతదేశ స్వాతంత్ర్య సంపాదనార్థమై ఆంగ్లదేశమునకు వెడలిన భారతీయ వివిధ రాజకీయ పక్ష నాయకుల చిత్రములు గలవు. ఆంధ్ర వాఙ్మయ సాంఘిక సంస్కార ప్రియులును, ప్రేరకులును, ఆంధ్రదేశ పితామహులును, మూల పురుషులునగు వీరేశలింగము పంతులవారి చిత్రపటము గూడ నున్నది. రాజకీయ విషయక వ్యాసములే ఈ సంచికయం దధికముగ నున్నవి. మాంటుఫర్డు నివేదికమునుగూర్చిన చర్చ విశేషముగ గలదు. భరత ఖండ వైశాల్యమును జన సంఖ్యయు సామ్రాజ్య రాష్ట్రీయ శాసనసభా వివరములును, ఆంధ్ర మండలముల రాజకీయ జాతీయ స్థానిక సభల వివరముల నిందు గలవు. ఆంధ్రదేశ గ్రంథాలయముల పట్టిక గూడ గలదు.

11. రౌద్రి సంవత్సరాది సంచిక

దేశహితైషులగు స్వార్థత్యాగులగు కొందరు మహనీయుల చిత్రములతో నీ సంచిక ముఖపత్ర మలంకరింపబడినది. సప్తమాంధ్ర సభలకు సంబంధించిన పటములును, అఖిల భారత గ్రంథాలయ ప్రదర్శన పటములును ప్రభుత్వోద్యోగుల దేశీయ నాయకుల చిత్రములు నిందు గలవు. 1919 వ సంవత్సరమున మదరాసు యూనివర్శిటీలో పట్ట పరీక్షయందు నెగ్గిన యువతీమణుల చిత్రము లిందున్నవి. వాఙ్మయ రాజకీయ వ్యాసములే పెక్కులు గలవు. గత సాలున ముద్రింపబడిన ఆంధ్ర గ్రంథముల వివరణ పట్టికయు నిందు గలదు.

12. దుర్మతి సంవత్సరాది సంచిక

లోక కల్యాణ సంధానకులగు గాంధి మహాత్ములును, ఆయన సాధన సామగ్రియగు రాట్నములు మగ్గములు మున్నగునవి ఈ సంచికా ముఖపత్ర చిత్రములు. పంజాబు దురంతములు ఈ సంచికలో ముద్రింపబడినవి. స్థానిక రాష్ట్ర ప్రభుత్వ వర్గపు పటములును గలవు. కీర్తిశేషులగు లోకమాన్య బాలగంగాధరుని పట మత్యంతాకర్షణీయముగ చిత్రింపబడినది. ఆయుర్వేదోద్ధారకులగు పండిత. డి. గోపాలాచార్యులవారి పటమిందున్నది. లోకమాన్యుని నిర్యాణమును గూర్చిన పలువురి కవుల విషాద గీతము లిందు గలవు. వివిధ విషయములను గూర్చిన పెక్కు వ్యాసములు నిందు గలవు.

13. దుందుభి సంవత్సరాది సంచిక

అహమ్మదాబాదులో జరిగిన జాతీయ మహాసభా మంటప, ఖాదీ నగరము లిందు చిత్రితములు. శాంతస్వరూపులగు గాంధిమహాత్ముని శిక్షను ననుసరించిన దేశారాధకుల చిత్రము లిం దెక్కువగ రచింపబడినవి. వీరందరును ప్రభుత్వపు జయిల్ శాలల నిధులు గుడిచినవారే నిర్బంధములపాలై బందిశాలల జేయుచున్న వారి వేషములు త్యాగములు భరత వర్ష భావి భాగోదయమునకు శుభ చిహ్నములు. ఆంధ్ర జాతీయ కళాశాలా స్థాపకులును పోషకులునగు కే. శే. కోపల్లె హనుమంతరావుగారి పటము గూడ నున్నది. తమ పురుషులతోపాటు దేశ స్వాతంత్ర్య సంపాదనార్థమై దీక్ష వహించిన మహిళామణుల పటములును గలవు. స్వయం నిర్ణయ మార్గములను నుపదేశించినట్టియు, నిరాకరణ వాదోత్సాహ ప్రతిపాదకములై నట్టియు వ్యాసములు గలవు. అహమ్మదాబాదు సభలో నవరించబడిన దేశీయ మహాజన సభా సంవిధాన నిబంధన మిందున్నది.

14. రుధిరోద్గారి సంవత్సరాది సంచిక

సత్యాగ్రహ మంత్రబద్ధులై, శాంత గుణోపేతులై స్వాతంత్ర్య పక్ష రక్షణ వ్యాపారులైన జాతీయ నిరంకుశోద్యోగులచే బడుచున్న కష్ట పరంపర లిందు మనోజ్ఞముగ చిత్రింపబడినవి. గయాక్షేత్రమున జరిగిన జాతీయ మహాసభా భవనమంతయు చిత్రించి చూపబడినది. సుకృతి ఆశ్రమపు చరిత్రము లిందున్నవి. భారత స్వరాజ్యోద్యమ స్వరాజ్య సభలో మహాత్ముని ఉపదేశ స్వరూప కల్పన పటము అత్యంత మనోహరముగా

ఆది మాంధ్ర నాయకుల పటములు కొన్ని యున్నవి. భారతీయుల నాందోళ నలకు లెల్ల నొసర్పు రాజకీయమే యొక్కలముగ ప్రధానముగ నున్నను, ఆంధ్ర దేశావతరణ వ్యాస ప్రకటన మీ సంచిక యేమరలేదు. మేధా విధులచే వ్రాయబడ్డ గద్య వ్యాసములేమి, మృదు మధుర ధోరణీగల పద్య ప్రసంగములేమి 130 గలవు.

15. రక్తాక్షి సంవత్సరాది సంచిక

భారత స్వరాజ్య సంపాదన దీక్షచే ప్రభుత్వ నిర్బంధములపాలై నపి విముక్తులైన దేశీయులచే పరివేష్టింపబడినట్టియు, మృత్యుద్వారమునుండియు, నిరంకుశపాలనా నిర్బంధమునుండియు, వెలువడిన గాంధి మహాత్ముని కృశించిన ఉత్తేజక రూపమీ సంచికా ముఖపత్రమున శోభించుచున్నది సర్వజన కారుణ్య విలసన మూర్తియగు వారని మూర్తి వేరొక రంగులపటమున చిత్రింపబడినది. కలియుగ వైకుంఠము వలె ప్రత్యక్షమైన కాకినాడ కాంగ్రెస్ వివరములన్నియు, ఈ సంచికలో చిత్రింపబడినవి. ఆంధ్రపత్రికా జననము నేటితో ధృత సంవత్సరి పదేండ్లనుండి అర్థింపబడుచున్న మహాగౌరవము, దేశీయ మహాసభ కాహ్వాన మొసగు మహాద్భాగ్యము ఆంధ్రులకు కల్పినది. కనుకనే 38 వ దేశీయ మహాసభా దృశ్యముల నన్నిటిని వివరముగ ఈ సంచిక చిత్రించినది మూవ్వాళ్ళ మురిపెముతో మునిగిన బ్రిటిష్ ప్రభుత్వోద్యోగు లిందుగలరు. నాగపూరు స్వరాజ్య పతాక విజృంభము లిం దెన్నదగిన చిత్రములు. అసహాయవాద విజయ చిహ్నములం దిది అతిత దృశ్యము. గాంధిమహాత్ముని విమోచన చరిత్రతోబాటు మామూలు ధోరణిని కొన్ని ముఖ్య వ్యాసములేగాక 38 దేశీయ మహా సభాధ్యక్షుల, ఆహ్వానకర్తల ఉపన్యాసములు, తీర్మానముల వివరములు నిందున్నవి. ఖిలాపత్ సభోపన్యాసములు తీర్మానములును గలవు. తదితర కాకినాడ సభా వృత్తాంతములు వర్ణనాతీతములు.

16. క్రోధన సంవత్సరాది సంచిక

ఇది ఆంధ్రపత్రిక పదునారవ ఉగాది సంచిక. ఇందులోని చిత్ర పటములను దర్శించియు, వ్యాసములను పఠించియు ఆంధ్రు లిప్పుడిప్పుడె ఆనందించుచుందురు. ఈ సంచికలన్నియు, ఆంధ్ర సారస్వతమున, రాజకీయమున, చరిత్రమున, సాంఘికమున అవి, యివి యన నేల ఆంధ్రత్వ నిరూపణమున కవసరమైన పనులలో అతిశయము లేదు. ఇట్టి ఆవశ్యకతను దీర్చిన ఆంధ్ర దేశారాధకుల, ఆంధ్ర దేశ బాంధవులు, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులవారు దేశోద్ధారకు లనుట సమంజసమే యగును. దేశోద్ధారక బిరుద మిట్టి త్యాగశీలుని, కార్యశూరుని నాశ్రయించుటచే శుద్ధి వడసినది. ఈ బిరుదము వారి కిచిన శ్రీ పంతులవారి సువిశాలబుద్ధిని, కార్య నిర్వహణ దీక్షను శాంత స్వభావమును, ఔదార్యమూర్తిని, సంతత పరిశ్రమమును ఆదర్శముగ గైకొని ఆంధ్రులు కృతకృత్యులయ్యెదరని నా యాశయము.



ఉపన్యాసధోరణి 1929 శుక్ల సంవత్సరాది సంచికనుండి]

గోల్డెన్ జూబ్లీ సందర్భమున
ఆంధ్రపత్రికకు శుభాకాంక్షలు



పద్మనాభం సమర్పించు
రేఖా & మురళీ ఆర్ట్స్

దేవత

దర్శకత్వం: K. హేమాంబరధర రావు
నిర్మాత: B. పురుషోత్తం



శ్రీకృష్ణలీల

పంప సేన్ల నాటి చిత్రము

[1929 శుక్ల సంవత్సరాది సంచికనుండి]

యతిప్రాసలు

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి గారు

[1930 ప్రమోదూత సంవత్సరాదిసంచికనుండి]

ఈ యతిప్రాసలను గూర్చి [illegible] పండితులలో [illegible] భిన్నాభిప్రాయము లున్నవి. [illegible] కొందఱు, [illegible] కొందఱు. మొదటి [illegible] తెల్పు అభిప్రాయము లివి —

"ప్రాచీనులు యతిప్రాస [illegible] గ్రంథములు [illegible] యున్నారని చెప్పుచుండలేదా? వారు [illegible] సర్వలోకపూజ్య పండితులు గదా. యతిప్రాసములకు [illegible] ఆధునికులు [illegible] వర్జింపలేని లేనివారగుటచే [illegible] పోయిన వారు [illegible] యతిప్రాసల [illegible] పద్యమునకు యతిప్రాసలు ముఖ్యములు"

[illegible] వీరు కేవల ప్రాచీన సాంప్రదాయికులు. [illegible] సంప్రదాయ [illegible] [illegible]

[illegible] సాంప్రదాయములలో [illegible] యతిప్రాస [illegible] యుండవలె ననియు వాదింతురు. [illegible] వారి తెల్పు క్రొత్త యుక్తి లేమియు లేదు.

[illegible] వారు తెల్పు అభిప్రాయము.—

"కవిత్వమునకు రసము ప్రధానము 'వాక్యం, రసాత్మకం కావ్యం' అని సాహిత్య దర్పణ కారుడును, 'సాఘ్య హి రసో యథాతథం కవిభిః' అని ఆంధ్ర శబ్ద చింతామణి కారుడును [illegible] చాటుచున్నారు యతిప్రాసలు రసోత్పాదకములు గావు. ప్రత్యుత కొన్నిచోట్ల రసభంజకములుగ నగుచున్నవి మఱియు కవిత్వమునకు నిర్బంధములు గూడను. యతిప్రాసలు నిర్బంధములలో బడినచో పంజరములోని పిట్ట వలె భావ నిర్బంధములలో బద్ధుడై కవి గిలగిల కొట్టుకొనును వానికి స్వాతంత్ర్యము కావలె. ఆంధ్రమునందువలె సంస్కృతమున యతిప్రాసలు లేవు. అందు రసస్ఫూర్తి కలుగుట లేదా? ఆంగ్లమునను గొప్పమహాకవులు నియమోల్లంఘనము చేసి వ్రాసిన కావ్యములు రసవత్తరములుగా నుండలేదా? కనుక యతిప్రాసములు [illegible] కవిత్వమునకు హాని రాదు. అది కావ్యము కాకపోదు. యతిప్రాసము లున్నంత మాత్రముననే అది పద్యము కాదు. రసవంతమగు పద్యమును, గద్యమును [illegible] 'అయినచో పద్యమేల వ్రాయవలెను? రసవంతమగు గద్యమే వ్రాయరాదా? పద్యము వ్రాసినపుడు యతిప్రాసము లుండరాదా' అందురా? అది ప్రశ్న గాదు. కవికి దోచిన భావము పద్యమునందు గణనియమమును బొంది యొక విధమగు సంగీతమునకు బద్ధమై చిత్తాకర్షకతను వహించి మాధుర్యమును గూర్చుచున్నది. గద్యమునందు గణనియమము లేకపోవుటచే సంగీతమునకు బద్ధముకాక చిత్తాకర్షణ శక్తిలేనిదై రసస్ఫూర్తియందు గొరవడియున్నది. మఱియు నొకటే భావమును గద్యమునందును, పద్యమునందును వ్రాసిచూడుడు. అప్పుడు మీ ప్రశ్నకు గల విలువ మీకే తెలియగలదు. కనుక యతిప్రాసలు [illegible] రసవిఘ్నములగు కావ్యములు వెడలుననుట నిస్సంశయము."

అని ఈ మతములందున్న సత్యాసత్యములను మనము విచారింపవలెను. అందు ముందు ఈ యతిప్రాస నియమము ఇతర భాషలలో గూడ గలదా? మన భాషయందు వీనిని నియమించిన వారి అభిప్రాయమేమి? వారి అభిప్రాయ మెంత సమంజసము? అను విషయమును బరిశీలింతము.

సంస్కృత భాషలో యతి, విశ్రాంతి, విరతి, విశ్రామము మొదలగునవి పర్యాయపదములు. 'యతి ర్విశ్రామ సంజ్ఞికా' అని లక్షణము చెప్పబడినది. అనగా పద్యపాదమును రెండు భాగములుగా జేసి మొదటిభాగము చివర ఆపుట. రెండుభాగములను ఏక సమాసాంతర్గతములై కూడ నుండరాదనియు. కాని ప్రథమ భాగాంతాక్షరమును, ద్వితీయ భాగాద్యక్షరమును ఏక పదములో యుండరాదు. కాని ఆంధ్రమునందువలె సంస్కృతమున అక్షరమైత్రి లేదు. మఱియు సంస్కృతమున ప్రాసమే లేదు. కాని అంత్య ప్రాసము గలదు.

"వృద్ధో [illegible] గృహీత్వా దండం
తదపి న ముంచ త్యాశాపిండమ్."

[illegible] అంత్యప్రాసము ఆంధ్రమునందు పోతన కవిత్వమునందు [illegible] ప్రాముఖ్యముగా [illegible] ద్రావిడ కర్ణాటక భాషలలో వాడు ప్రాస నియమము గలదు. కాని యతి నియమములేదు. "కన్నడక్కె యతి యిల్ల, కోణక్కె మతి యిల్ల" అని కన్నడ [illegible] అనగా కన్నడమునకు యతిలేదు. [illegible] మతిలేదు అని అర్థము. ద్రావిడ భాషయందును యతిలేదు. ఈ ప్రాస సంప్రదాయము ప్రాచీన కర్ణాటక భాషనుండియు, యతి సంప్రదాయము సంస్కృతమునుండియు వచ్చియుండును. [illegible] యతిని సంస్కృతమునుండియైనచో ఆంధ్రమునందు వ్యాస విశ్రామ మేర్పరచి ప్రథమ భాగాంతాక్షరమును ద్వితీయభాగాద్యక్షరమును ఏక సమాసమునందు యుండరాదని [illegible] బాటించరైరి. ఆంధ్రభాషలో ఈ యతి ప్రాసముల నేర్పఱచినవారి లక్ష్యమేమో తెలియకున్నది. ద్రావిడ కర్ణాటక భాషలందు నియమ [illegible] గొప్పదనము కలుగునని.

ఈ యతి ప్రాసములందు రసస్ఫూర్తి కలుగునా? [illegible] తెలుగు భాషలో [illegible] యతి ప్రాసములు కలిగియుండి రసస్ఫూర్తిగ గలిగించుచున్నవి.

అంగటిలో అన్నీ ఉన్నవి—అల్లునినోట [illegible]
అప్పు లేకపోతే—ఉప్పు గంజి [illegible]
అప్పు ఉన్నవి—[illegible]
ఒధము [illegible]
బ్రాహ్మణులలో [illegible]
[illegible]

ఇట్టి తావులందు యతిప్రాసలు రసోత్పాదకములు [illegible] రసోత్పాదక మనగా సౌందర్యోత్పాదకము అనుటయె. [illegible] ఆంధ్ర పద్యములందు యతిప్రాసలు రసోత్పాదకముగ లేవు. దీనికి [illegible] కారణములు:

1. ఏ అక్షరమునకు ఏ యక్షరమును యతిస్థానమం దుంచవలెను
2. యతిస్థానము సంస్కృతమునవలె విశ్రాంతి స్థానముగా నుండుట
3. పాదమునకు పాదమునకు ప్రాసాక్షరము దూరమై యుండుట

ప్రాసాక్షరము సమీపమందున్నచో అనుప్రాసమునందువలె ఇంపుగ నుండును. దూరమైన నింపుగ గలుగదు. ఇప్పటి యతులలో పద్యముల యొక్క [illegible] శ్రావ్యతను గలిగించుటకు మఱేమియు గలిగింపదు. సంస్కృతమునందు [illegible] స్థానములందు యతిస్థానములందువలె విరుగుట [illegible] సౌందర్యమును [illegible]

[illegible]
అథ ప్రజానా మధిపః ప్రభాతే
[illegible]

కనుక యతిస్థానము విభక్తము గావించి ఏ యక్షరమునకు ఏ యక్షరము యతిగా నుండవలెనో యతి [illegible] సొంపు లిచ్చి తద్వారా రసోత్పాదనము కావచ్చును.

ఇక ప్రాస. నాలుగు పాదములకు ఏకాక్షరమునే నియమించుట. మాని అదే పాదమునందు దగ్గఱగా నేర్పరచినచో [illegible] సొంపును, తద్వారా రసమునకు [illegible] స్కారమును గాగలదు. ఎట్లన్న—

ఉ. అంతట వంతసం పడుచు
[illegible] వచ్చి భర్తపై
[illegible] మెన్నదా.
దండము పెట్టియుం బల్కెనో ప్రియా!
కన్నుల కర్వు దీర నిను
కాంచుట యెన్నడు [illegible]
[illegible]
[illegible] పేతెంబు [illegible]

ఈ పద్యములో 1, 2, 4 పాదములలో ప్రాసాక్షరమునకు సమీపమందే ప్రాసము వేయబడినది. మూడవ పాదములో ప్రాసములేదు. ఉండవలసిన [illegible]

[illegible]

రసభంగమగును. కనుక దీసివేయబడినది. మఱియును గద్యమునకును, పద్యమునకును ఒక్కటే వ్యాకరణ ముండుట యుక్తమని తోచదు. కనుక గద్యమునందుఁ గల స్వాతంత్ర్యము పద్యమునం దుండదు గల నియమములకు దానుబద్ధమై యుండవలయును. అందువే గద్యమునందుఁ గాక భాషను స్వతంత్రముగాఁ బ్రయోగించవలసి యుండును. అట్టి సమయములందు విసంధి మొదలగు దోషములు కావచ్చును, యతి మొదలగువాని ప్రస్న్త ప్రయోగమునకై విసంధి మొదలగువాని నుపయోగించుటయే మేలయి తోచుచున్నది. కనుకనే పై పద్యములో విసంధి చూపబడినది. గద్య పద్యములకు ఒక్కటే వ్యాకరణము గూడదను పరిభాషకు పూర్వ కవుల వ్యాకరణ విరుద్ధ ప్రయోగములే జ్ఞాపకత్వము వహించుచున్నవి.

ఆంధ్ర కవిత్వమునకు యతిని నియమించిన లాక్షణికులు వృ ష భు ము—లకుఁ బరస్పరము మైత్రి చెప్పినప్పుడు ఋ బ భ మ—లకుఁ గూడ దానిని. ఈ యక్షరములు ప్రత్యేకముగా వారికేం జేసిన మహాపకార మేమియో తెలియదు. మఱియును మైత్రి చెప్పుటలో వ్యంజనములకు స్వర సాహిత్యముయొక్క మైత్రియు నిర్బంధముగా విధించిరి. పై సామెతలో 'బ్రాహ్మణులలో చిన్న కవ్వంలో పెద్ద' అను సామెతలో 'బ్రా కె' లకు యతి చెప్పబడినది. అందువలన రసభంగము అగుటలేదు. రసభంగము కానప్పుడు స్వర మైత్రి యేల అవశ్యముగా నుండవలెనో తెలియకున్నది. కాని దయాపరులగు లాక్షణికులు యతులలోవలెనే ప్రాసములందును స్వరమైత్రిని విధింపక కవికి స్వాతంత్ర్యమిచ్చినందులకుఁ గవి వారికిఁ గృతజ్ఞత చూపవలెను. కనుకఁ బైని నేను సూచించినటులు యతిప్రాసములు పద్యమునకు సౌందర్యము నిచ్చు ననుటలో సందేహములేదని నా మతము. ఒకానొకచో రసముకొఱకు యతిప్రాసములు విడిచినను హాని లేదు. ("కమ్మని కర్పూ రీలు" యందువలె) ఈ విషయమున నా వ్రాసిన పద్యముల నిందుదాహరింతును :


క. శ్రీకృష్ణదేవరాయు
క్ష్మాకాంతుని జన్మదినము మన రాజేశ
క్ష్మాకాంతు వాధిపత్యము
మాకుం బండుగలమీదఁ బండుగలు గదా.

మ. కనుచుండంగనె తెంపి యెల్ల విరులన్
గర్వించెఁ బూఁబొట్టు మా
తన వైధవ్యము గొన్న బాలిక దయా
దాక్షిణ్యములే మాని, ఆ
తని కీ క్రౌర్యము కాదు కూడదని బో
ధల్ సేయదో? అంతరా
త్మ నిగూఢంబుగ, సంతరాత్మయును లే
దో? దాని కే లేమియున్?

ఈ రెండు పద్యములందును నాల్గవ పాదమునందు యతిభంగమయినది కాని అది పోయినదని చెప్పువఱకును దోచదు. ఏలన, అందలి భావ సౌందర్యము పైకి స్ఫురణము పొనుగాని యతి పైకిఁ బోదు.

మనము పద్యము చదువఁగానే బాగుగానున్నదని చెప్పుదు రనుకొందు. వారిలో ఎంతమంది రసమును ఆనందించుచున్నారో, యతిప్రాసముల కెంతమంది ఆనందించుచున్నారో విచారింపుడు. పైని మొదటి పద్యములోని 'పండుగలమీదఁ బండుగలు' అనునది నానుడి. మాకున్ అను మకారముతో యతి సిద్ధించుటకై ఈ నానుడిని ఎగురఁ గొట్టుట భావ్యమా? నానుడి ద్వారా సిద్ధించు సౌందర్యము కొఱకు యతిని దీసివేయుట యుక్తమా? లాక్షణికులారా! యోచింపుడు. మీరొకవేళ "పండుగలమీదఁ బండుగలు గదా" అను దానిని యతిప్రసిద్ధికై "మంగళము గదా" అని యనరాదా, అప్పుడు సౌందర్యము చెడదు గదా అనవచ్చును. మంచిది. కాని "పండుగలమీద? బండుగలు" అను నానుడిలోనున్న సౌందర్యము "మంగళముమీద మంగళము గదా" అను మడికారములో లేదని నా తలంపు. ఏలన, రెండవది మొదటి దానికి సంస్కృతీకరణము. ఈ రెంటికిని సహజమునకును, కృత్రిమమునకును గల భేదమే యుండును.

ఇక రెండవ పద్యములో నాల్గవ పాదమునందు యతిప్రసిద్ధికై 'లేదో' అను దానిని 'లేదా' అనరాదా అని మీ రడుగవచ్చును. మంచిది. కాని 'లేదా' అనునప్పటి అర్థము వేఱు, 'లేదో' అన్నప్పటి అర్థము వేఱు. అర్థము మాఱినచో అందము చెడును. దానితో రసభంగము. కనుక యతిప్రసిద్ధికై భిన్నార్థమును గల్పించి రసభంగము చేయుట న్యాయ్యమా? యతి భగ్నమైనను రసము పోషించుట న్యాయ్యమా? విచారింపవలెను. కవిత్వమునకు జీవితము రసమని ఎల్లరును అంగీకరింతురు. మీరును భిన్నమని చెప్పరు. ఇట్టి యిక్కట్టులు గలిగినప్పుడు వృత్తమునే మార్చుకొని నానుడులు పోకుండను, భిన్నార్థకము రాకుండను, మఱియొక వృత్తములో వ్రాయరాదా



"రూపాయీలు, అణాలు, పైసలు—"

రూపాయీలు, అణాలు, పైసలు. [1930 ప్రమోదూత సంవత్సరాది సంచికనుండి]

NVKR

అవి మీ రడిగినచో, లక్షణమునందుఁ గల అభిమానముచే చెప్పుచున్నారు గాని రస దృష్టితో [illegible] సుస్పష్టమే.

[illegible] ప్రారంభించినప్పుడు [illegible] పద్యము వ్రాయ [illegible]. అప్రయత్నముగా నేదో పద్యము ప్రారంభింపబడును. దానిని [illegible] వాఁడి తోఁచగానే అది ఆ పద్యమునకు సరిపోవు [illegible] [illegible] యతిప్రాస సిద్ధికొఱకు సౌందర్యమును ధ్వంస మొనర్చి పద్య మంత [illegible] సరిపోవు వృత్తములో వ్రాయుచుంట కేవల [illegible] [illegible] నా మనవి. కనుక నాపుడలకు [illegible] [illegible], [illegible] రసభంగమగుచుండు, [illegible] [illegible] లక్షణముని వ్రాయుటకు [illegible] నిజముగా [illegible] వృత్తము.

యతిప్రాసలు [illegible]. [illegible] యతిప్రాసలు [illegible]. [illegible] కవిత్వము [illegible] యతిప్రాసలు. [illegible] [illegible]. [illegible] పద్యము [illegible] కవిత్వము [illegible] ఆవశ్యకమని [illegible] [illegible] [illegible] వినిర్మింపబడుటయు నష్టము.

[illegible]

ద్వీపాంతరవాసము

1. [illegible]
[illegible]
[illegible] ప్రాడ్వివాకుని [illegible]
[illegible] గుండెలు [illegible].

2. [illegible] ప్రశ్నముల [illegible]
ప్రశ్నములు వేసి దోషిగా నిర్ణయించి
నాకు ద్వీపాంతర ప్రవాసంబు శిక్ష
వేసి పంపిరి నే నెంత మూర్ఖుఁడనొ.

3. ఒకసారి [illegible]
[illegible] గాంచి
ఒక [illegible] వాత్యా [illegible]
గడుఁ [illegible] గాంచి
ఒకమా [illegible]
[illegible] గాంచి
ఒకసారి [illegible]
[illegible] గాంచి

4. [illegible]
[illegible]!
[illegible]
[illegible] నుంటి నీ [illegible].

5. ఇంక నీ జన్మతో నాకు శిక్ష [illegible]
నీ ముఖాంభోజమును గాంచి [illegible]
[illegible]
భాగ్య మది నాకుఁ బట్టునే ప్రాణనాథ!

[illegible] జన్మము ద్వీపాంతరవాస శిక్షగా [illegible] [illegible] చెప్పబడినది.

[illegible] వ్రాయుట [illegible].

యతిప్రాసముల [illegible] కావ్యములు వ్రాయ [illegible]



ఉత్సాహం —1 ([illegible])
[1930 ప్రమోదూత సంవత్సరాది సంచికనుండి]



పార్కులో వేడుకలు [1930 ప్రమోదూత సంవత్సరాది సంచికనుండి]

పన్నీరు పువ్వు

రాయసము వెంకటశివుడు గారు

[1930 ప్రమోదూత సంవత్సరాది సంచిక నుండి]

ఉదయగిరి రాజధానిగఁ జేసికొని, రెండవ జలాలుద్దీను మధ్యమాంధ్రరాష్ట్రమేలుచుండెను. ఆ మహమ్మదీయ ప్రభుని రాజ్యమందు జను లెవ్విధమగు న్యూనతయు బాధలుగాక, సరిలేని స్వేచ్ఛ సంపద ననుభవించుచుండిరి. హిందువులు, మహమ్మదీయులు నను తారతమ్యములేక, ప్రజలందరిని సమభావమున నవాబు పరిపాలించుచుండెను. జలాలుద్దీను మతములలో సజ్జనుఁడు. సుఫీ సిద్ధాంతములం దపార భక్తి విశ్వాసములు గలిగియుండు వాతనికి వానితో దులతూఁగు హిందూ వేదాంతశాస్త్రమునందును అమిత గౌరవము గలదు. అతని కన్నులకు బీదసాదలు, పండిత పామరులు నందఱు నొకటియె. జగమంతయు జగదీశుని లీలాకళయె. ప్రజలెల్లరు భ్రాతృసమానులు. పరమాత్మునియందు బుద్ధి నిలిపి, జలాలుద్దీను పూర్వకాలపు ప్రభువరులగు జనక, అంబరీషుల, అక్బరు మున్నగు మహనీయుల పాదచ్ఛాయలనే యడుగు లిడుచు, దేశ పరిపాలన ధర్మము నిర్వర్తించుచుండెను.

శోభితమగు అన్నిటికన్నను జలాలుద్దీనునకు చిత్తశాంతియె ప్రియతమము. అనేకమాఱు తానికి భూలోక జీవనము, ప్రజాపరిపాలనము నతి దుర్భరములుగఁ దోఁచి, తా నీ కష్టభూయిష్ఠమగు సంసారము వదలి, ఏ మోక్షపుణ్యక్షేత్రమునకో, ఏ షిరాజునగర వాటికకో చేరి, అందు పరమేశ్వర ధ్యానమందును, సుఫీ వేదాంతుల సుఖగోష్ఠి దినములు గడుపఁగోరెను. జనము తమ్ముఁడగు నాదిరుషా కొండవీడు ప్రభువై యున్నను సర్వదా సాయము చేయుచు, అతని మనము వదాంత వైరాగ్యమునుండి రాజకార్య నిర్వాహణమునకుఁ ద్రిప్పుచు, ఉదయగిరి ప్రభుత్వ మతఁడు విడకుండునట్లు చేయుచుండెను.

జలాలుద్దీను పారసీక రాజకుటుంబములోని యొక సుందరిని బరిణయమయ్యెను. ఆ సుకుమారి హిందూస్థానమునకు వచ్చి కొన్ని వత్సరములైనను, ఈ దేశపు శీతోష్ణస్థితులకును, జనాచార పద్ధతులకును నభ్యాసపడలేదు. ఆ ప్రాంతములెల్ల నుదయగిరి యుద్యానవనమువంటిది. నడివేసవి యెండలు, దేహము నెంత దహించుచున్నను ఉన్నత పర్వత శిఖరమున హిమాలయమువలెఁ జల్లగనుండు నుదయగిరి శిలాదరికి రాకుండును. ఆ నగ రెంత సౌఖ్యప్రదముగ నున్నను, జాలెయురాకాంత కను రెప్పడును దూరపు షిరాజు వృక్షవాటికల మీఁదను, అందలి పుష్పజాలముమీఁదను వాలియుండును. వసంతకాలమున నుదయగిరి తరురాజముల నాశ్రయించు పికావళి పారసీకోద్యానముల నుండు గండుఁ గోయిలవంటివిగావు యాతరుణి తలంపు! హిందూదేశమందలి శీతాలవు లేయెండ ఆ లేమకు గ్రీష్మఋతువువలె దుస్సహముగ నుండును. ప్రభుపత్ని సౌఖ్య పదుపాయములేమి కొఱంత వాటిల్లఁగలదు? ఆ సుందరి కెటులైన హిందూదేశ నివాసము సుఖవంతము చేయఁగోరి, నవాబు పారసీకమునుండి వివిధ పుష్పజాతుల మొలకలు తెప్పించి నాటించెను. వీటన్నిటిలో పన్నీరు యుదయగిరి నీ చెట్లు, వృద్ధినొందెను. కాని యెన్ని సౌఖ్యము లుండినను, హిందూదేశ జీవనము కారాగృహవాసమని జాలెయురాణి యనుకొనుచు, వాపోవుచు, కృశింపఁజొచ్చెను. వ్యాకులిత హృదయమున జనించి, దేహమున ప్రవేశించిన యా మానస వ్యాధి నే వైద్యుడును నివారింపలేకుండెను. ఎట్టి నృత్యములు, కావ్యములు నా సుకుమారి తలపు నెడబాపలేకుండెను. యునానీ వైద్యులు, ఆయుర్వేదవిద్వాంసులును ఆ రాణి [illegible] రోగనిదానము [illegible]. జలాలుద్దీను మనశ్శాంతికి విఘాతము కల్పించుచు ప్రియసతి శరీరవ్యాధి ప్రబల [illegible].

2

అష్టాంగమున నొక ప్రఖ్యాత వైద్యుఁడుండెను [illegible] ప్రియముగ శ్రీనాథుఁడు [illegible] వైద్యుడు [illegible] వైద్య విద్య [illegible]

[illegible]

బుద్ధికుశలతను గురించి మంత్రులవలన విని, నవాబు అతని మిగుల సత్కరించి, వైద్యము చేయింపఁగోరి, ఖిల్లా పరిసరముల నుండెడి కదళీవనమునందలి భవనము నతనికి విడిది చేసెను. మహమ్మదీయులలో ఘోషాపద్ధతి యుండుట లోకవిదితము. రాజకుటుంబములలో నీమరియాద మరింత ప్రాముఖ్యము వహించియుండును. రోగిని జూడక, నాడి పరీక్ష సలుపక, ఇతరులు తెలిపెడి రోగ చిహ్నములనుబట్టి వ్యాధి నిర్ధారణ చేయుట ఎట్టి వైద్యునికిని దుస్సాధ్యము. అనివార్యములగు ప్రతిబంధముల గూర్చి యనుకొన నేమి ప్రయోజనము? బాల్యమున శ్రీనాథుఁడు తండ్రియొద్ద వైద్య విద్యాభ్యాసము చేయు దినములలో, రాజాంతఃపుర స్త్రీల నాడి నిదాన మెట్లు కనుఁగొనవలెనని యడిగి, రోగుల ఛాయా ప్రతిఫల సందర్శనమువలన రోగ నిర్ధారణము చేయు విధ మాయనవలన గ్రహించెను. ఇప్పుడది శ్రీనాథుఁడు జ్ఞప్తికి దెచ్చుకొని, నవాబునకుఁ దెలియఁజేసెను. అంత నంతఃపురమున రోగి మంచము దగ్గఱ నొక తెర వేయించిరి. క్రింద నుంచిన పన్నీరు తొట్టెలో రాణి ముఖ ప్రతిబింబము స్పష్టముగఁ గానవచ్చెను. ఈ విధము బరీక్షించి వైద్యుఁడు వ్యాధి నిరూపణము సేయఁ దొడఁగెను. లేతతమలపంటి రాణి ముఖబింబము పండుటాకువలె నగుట, కనుకొన లందు నీలిమ నేర్పడుట, కనులు సోలుచుండుట, శిరము తూలుచుండుటయు రోగమునకు ముఖ్య చిహ్నము లగునట్లు అతఁడు కనిపెట్టెను. వైద్యుని కోరికవలన నవాబు వేసిన ప్రశ్నలకు రాణి ప్రత్యుత్తరము లొసంగెను. ఆ సంభాషణ మూలమున రోగి కంఠధ్వని, ధోరణి, రుచులు, పరిస్థితులును దెలిసెను. ఇవ్విధమున నా వైద్యుఁడు పరీక్ష జరిపి, రోగ నిర్ధారణ చేసెను.

3

లోకము విరోధవర్గ పరిపూరితము! గురువునకు గురువు, వైద్యునికి వైద్యుఁడు, వర్తకునికి వర్తకుఁడు శత్రువులుగ నేర్పడుచున్నారు. ఒకరి నొకరు ద్వేషించి, సమయము దొరికినచో నొకరి నొకరు అటవీ మృగములవలె కబళింపఁ జూచుచుందురు! అంతియ కాని, మిత్రత్వమె వ్యాపార మాత్రముగఁ జేకొని, ఒండొరుల భావానుభవముల సాహాయ్యమున జనులు తమ విధులను మరింత బాగుగ నెఱవేర్చుట కర్తవ్యమని గ్రహింపకున్నారు. శ్రీనాథుని ప్రణాళిక యిట్టిది కాదు. రోగ నిర్ధారణమునట్ల వైద్యునికి సర్వజ్ఞత్వము సమకూరదు. రోగి కిదివఱకు వైద్యము చేసినవారు తెలుసుకొనవలసిన మిత్రులని యాతని మతము. కావున శ్రీనాథుఁడు రాణి పూర్వపు చికిత్సకుల పరిచయమునుచేసి, రోగ వివరణమును గూర్చి వారు సలిపిన కృషి వివరము, వ్యాధిని గురించి వారికిఁగల యనుభవములను గ్రహించెను. శిశువులకును, రాణివాసపువారికిని వైద్యము చేయుట మిగుల కష్టము. పరదేశ జనితయగు జాలెయురాకాంతయొక్క తనూతత్త్వ మతికోమలము. మనోవ్యధచే నేర్పడిన మహామేహమునకు వైద్యులు చేసిన ప్రతిక్రియలె వ్యాధిని మరింత పెంచెను! బంగారు తామరవంటి యా సుకుమార తత్త్వమునకు కలకండ పలుకె కఠినతరము, మధురిందువె మోహాధిక్యమును గలుగఁజేయును! ఈ విషయ పరిస్థితులందు మిగుల శ్రద్ధ వహించి, తన మేధాశక్తినంతయు నుపయోగించి, శ్రీనాథుఁ డెట్టకేలకు చికిత్సావిధానము నిర్ణయము చేసెను.

4

ద్వాదశ ప్రాయములోని వైద్యకుమారుని మందు రాణికి గుణమిచ్చుచుండెను. నిరతము పిలుపు నందుకొనుచుండు జాలెయురా యువుడు పరిచారికల సాహాయ్యము లేని [illegible] సంభాషింపఁ దొడఁగెను. [illegible] క్రమముగ నారోగ్యవృద్ధి గాంచుచుండుట ప్రభువు [illegible] మండెను. పుత్రిక యుత్సాహానంద భరితయయ్యెను. పరిచారికలు ప్రమోద హృదయములతో బయలు వెడలుచుండిరి.

శ్రీనాథుఁడు ప్రతిదినమునవే దేవునికి పూజలు సమర్పించుచుండువాఁడు. [illegible]

[illegible]

గోచరమయ్యెను. పవిత్రస్త్రీల నివసించు మేడవాయుగమున నొప్పెడి పదునాలు సత్వర మున బాల యొకతె పాదరిండ్లలో వడచివచ్చి, ఈ మాతన పుష్ప మొకటి కోసి, అరుణిమ ముందు దాని సెవయుగు తన కోమల పాణితలమును బట్టి సంతసమున నాఘ్రాణించు చుండెను. ఆ సుందరి చెక్కులు, పెదవులు తరుణకాంతుల నెలరారుచుండెను. ఆమెంత మృదులాంగములు నిర్మాణ రహస్యము లోకమున కెఱింగింప గుణవాసముగ ననుకరించు టకై ధాత యీసుకుమార సుమముల సృజించెనా యనునట్లుండెను! ఈ బాల నవాబు కుమారీరత్నమగు గుల్‌నారియే!


శ్రీనాథుడు గుల్‌నారిని జూచుట కిది మొదటిసారి కాదు. వాడు రాజాంతఃపుర మున వస్తిటుగ గానవచ్చిన రోగి కొక ప్రక్కగ నిలుచుండి నాసిగోడ కానుకొనియుండు నొక బాల ప్రతిబింబ మాతని కనుల కపుడు గోచరించెను. అట్టి సుకుమార సుందర రూపము మానవ భామినులలో నుండునని తలంపక, అతి శీఘ్రముగ నుండెడి తన నయ నముల భ్రమింపజేయుటకు ఏ గంధర్వాంగనయో ఇచ్చటికి దాపు వచ్చెనని యా యువకుడూహించెను! ఆ కనుల తీరు, మోముసొంపు, ఆ పరగిన ప్రకాశము, ముంగు రుల కాంతలు వీక్షించి, ఈ జవ్వని దేవాంశ సంజనితయగు వనితయని యా విప్ర కుమారుడు విభ్రాంతి నొందెను! ఇపుడా సుందరాంగి మఱల వాని కన్నులకు ప్రసన్నమగునపుడు, ఈ కామిని మర్త్యలోక నివాసిని గానమ్మనని యెుకింత విశ్వ సించినను రాణి సన్నిహిత బంధువర్గములోనిదై యుండనోపునని యా యువకుడు తలపోసెను. ఏలనో వాని మది గురుతెఱుంగలేని మెత్తని తాకునకు గురియయ్యెను. అతి సూక్ష్మ రోగాంకురములు నిరపాయముగ శరీరమునకుం గావించిన యుపకృతి గని పెట్టిన దిట్టరి, గుల్‌నారినిగూర్చి తలంచునపుడు, తన హృదయసీమను కొల్లగొను కామచోరుని జాడలు పరికింపనేరకుండెను!

మోహ మెపుడు నొకప్రక్కనె ప్రసరించునని భావించుట మానవుల వెఱ్ఱి! అద్దంకిసీమ వైద్యుడు కిల్లాలో గాలపెట్టి, తన జనని చికిత్సకు బూనిననాటి నుండియు, గుల్‌నారి యా యువకునందు సదభిప్రాయమున నుండెను. బ్రహ్మతేజ మున నొప్పెడి యా వయస్సుని వదన పద్మమును అంతఃపుర గవాక్షములనుండి యాపాలతి పలుమారు పొడగాంచియుండెను. బుద్ధి కౌశల్యమునకు నిలుకడగు నయ సంపదయు, ప్రజ్ఞాధికత కెనయగు సహృదయతయు ఆ జవ్వనుని మోమునమ్మిని తమ్మి చూలి లిఖియించినట్లుగ గుల్‌నారికి నయనగోచరమయ్యెను! అనుభవశాలులు, వయో వృద్ధులునగు ఘన వైద్యుల చేతులకుం జిక్కని వ్యాధి యీ యువకునకు చెల్లమగునాయని పులువు రమకున్నను, నివిశే ఈ రోగము గ్రాహ్యముగునని నమ్ముచు, నివిశే జయము సమకూర్పుమని రాజకుమారి యుల్లాసు ప్రార్థించుచుండును ఈ వైద్యుని హస్త మమృతహస్తమనియు, ఇతఁ డిచ్చెడి ఔషధము సంజీవియనియు గుల్‌నారి తల్లిని ప్రోత్సహించుచు, రోగనివారణమునకు దోహదములగు ధైర్య విశ్వాసముల రాణి హృద యమునఁ బాదుకొల్పెను. ఇవ్విధమున శ్రీనాథునియెడ సదభిప్రాయ సద్భావములు ఆ యంతఃపుర సీమ నల్లుకొనియెను.


5

శ్రీనాథుని పేరిపుడు సంస్థానమునం దెల్లెడలను వ్యాపించెను. చిరకాల వ్యాధి పీడితయగు జాలెయికారాణి తొలకరివానకుం దెప్పిరిలు పూల మొకవలె కలకలదేరెను. నవాబు కృతజ్ఞతను ననుసరించి యున్ని పదునాయము లీ చిన్న వైద్యునకు సమకూరెను. మార్కోదయమగు నప్పటికి పూజకు వివిధ జాతుల పుష్పములు, పత్రములను రాజ పుత్రిక స్వయముగ కోటనుండి పంపుచుండును అప్పటినుంచె శ్రీనాథునికిఁ బ్రియ మగు పూవు పేరులేని యా యెఱ్ఱనిపూవె. ఆ పుష్పమునకు తన ప్రేయసియగు గుల్ నారికిని ఆ విప్రకుమారుడు సామ్యము కల్పించుకొని సంతోషించుచుండును! ఆ పూవు పేరు పన్నీరు పూవని వాని కిపుడు తెలిసెను గుల్‌నారి మోవి, చెక్కులు, పదపాణి తలములు, పన్నీరు పువ్వును బోలియుండుటచేత, ఆ సుందరిని పన్నీరు పువ్వని యా తరుణుడు తన మనమున వ్యవహరించి, ముదమందుచుండును! దేవుని పూజలకు శ్రీనాథుని కిని పన్నీరు పూవులే ముఖ్యమయ్యెను. పన్నీరుపూల నెత్తావుల నాఘ్రాణించుట వాని కెంతో సంతోష జనకము. అతని కన్నులను సేద దీర్చునది పన్నీరుపూవు. పన్నీరుపువ్వును గురించి యతఁడు పగలంతయు దలపోయును, రాత్రులంతయు కలలు గాంచును! పురుషార్థములు, ముక్తి మోక్షములు శ్రీనాథునికి పన్నీరుపూవె! ఆ కుసుమమె, కుసుమ కోమలియె, ఆ ప్రియునికిఁ గల్పతరువు. అతనికి స్వర్గము, సర్వమును పన్నీరుపూవె!

ఒకనాడు శ్రీనాథుడు స్వవిషయ విమర్శన మొకింత సలిపెను. అతఁ డీ పర దేశము వచ్చి కొన్ని మాసములైనది. దైవానుగ్రహమువలన, తాను వచ్చిన కార్యము సఫలమగుట సత్యమె. కాని, యొరులవ్యాధి నివారణఁ జేయవచ్చిన తానె యుపచార్య వ్యసనపీడితుఁడగుట యెంత శోచనీయము! పరదేశమందలి మక్కువచేత స్వస్థల మును మఱచెడి మందుఁ డెచటనైన గలడా! తనకు ప్రేమాస్పదులగు ప్రాంతబంధుగు లను వీడి, క్రొత్త చుట్టములకై పరితపించుట యెట్టి వెఱ్ఱి! మోహము వివేకము నడంచును. సత్కుల సంజాతుఁడగు తానీ యవన జవ్వనిమీద వలపు గొనుట యెట్టి యవమానము! ఎంత యసత్యము! అన్యజాతి మత సంప్రదాయములతో నొప్పెడి యీ ముస్లిము రాజకన్యక వైద్యవృత్తి జీవనము గాగల యొక విదేశ బ్రాహ్మణ వ్యక్తిని ప్రేమించి, యాతని పాణిగ్రహణ మొనర్చునా ? అందని మ్రానిపండ్లకు ఱాళ్లవేసి ఫలమేమి? సత్వరమె ముగించి, బహుమతి నంది, యింటికేగి తానేల కృతార్థత నొందరాదు?



బంతి ఆట [1930 ప్రమోదూత సంవత్సరాదిసంచికనుండి]



ఉత్సాహి—2 (మద్దెలకాడు).

[1930 ప్రమోదూత సంవత్సరాదిసంచికనుండి]

శ్రీనాథునికి రాజకన్నియ మీఁది ప్రేమము ఆత్మ విమర్శనము, ఆత్మ బోధనములను సాధారణ చికిత్సా సాధనముల నతిక్రమించిన జీవన వ్యాధిగఁ బరిణమించెను! నలువు ప్రాణమునే శిక్షించేయునపుడు, వ్యక్తి లక్షణములగు కులాభిజాత్యాభిమానములు, అజ్ఞానమానములను పరిగణించునా? సంసార బంధములు కోసివైచిన విరాగి వలె నీ ప్రియుఁడు ఏకాగ్రచిత్తుఁడై, ప్రేమాధినాథుని కంజలులు నలుపుచు, దినములు పుచ్చుచుండెను. ఆ విప్ర పుత్రకుని కా ముస్లిమురాజాస్మరణ మయ్యెను! ఆ సుందరి దినదినము ప్రాతస్సమయమున తన మృదుకరములఁ బ్రీతితోఁ గోసి యుంచెడి పన్నీరు పూవులే యా ప్రియుని కమూల్యములగు కానుకలు, అతని యిష్ట దైవమున కర్పింపఁదగు పూజా ద్రవ్యములును!

6

ఇంక రాజగృహమునందలి గుల్‌నారిని గూర్చిన సమాచారములు పరికింపవలయును. ఏకైకపుత్రిక యగుటచేతను గుల్‌నారి జనని జనకుల కన్నులకు పెన్నిధియే! భువనమోహినియగు పుత్రికయందు మాతా పితరుల కమిత వ్యామోహ ముండుట యాశ్చర్యము గాదు. ఆ బాలయందుఁ గానవచ్చెడి సుగుణ శీలములు వారి ప్రేమ వృక్షమునకు దోహదము లయ్యెను. అసమాన బుద్ధి చాతుర్యముతో భాసిల్లెడి యా బాల జనకుని వేదాంత ప్రసంగములందు పాల్గొనుచుండును. గుల్‌నారి సాదీ మున్నగు పారసీక కవి పుంగవుల కావ్య రాజములఁ జదివి, అందలి మనోహర భావములను గూర్చి జననితో ముచ్చటించుచు, నిరతము యవన కవితా మధురసము నాస్వాదించుచుండును. పారసీక కవుల వర్ణనలందు గుప్పించిన గులాబి పూవులను ప్రియ తనయకుఁ జూపించుటకై నవాబు పారసీకమునుండి గులాబి యంటులు తెప్పించి, ఉదయగిరిని నాటించెను! ఆ మొక్కల సంరక్షణ భార మా సుందరిమీఁదనే యుండెను. హిందూదేశీయు లనాదిగ పెర్షియానుండి వచ్చెడి గులాబి పూలసారమగు పన్నీరు వాడుచుండెడివారు కాని, ఆ కుసుమముల దర్శన భాగ్య మిదివఱ కెఱుఁగరు! కావుననే యిపుడు ఉదయగిరి మీఁద విరియు నీ క్రొత్త జాతి పూవులను దేశీయులు పన్నీరు పూవులని వ్యవహరింపఁ దొడంగిరి. నెల్లూరుసీమవారు నేటివరకును గులాబి పూవులను పన్నీరు పూవు లనియె పేర్కొనుచుందురు. ఆ పూఁదోఁటలను ప్రప్రథమమునఁ బెనుచుచుండిన యారాజకన్నియకు "పన్నీరుపువ్వు" అని జనులు పేరిడిరి. గుల్‌నారి యను పారసీక నామమునకు నిదియె యర్థమగుటచేత, అన్నివిధముల నా రాజకుమారికి "పన్నీరు పువ్వు" సార్థక నామ మయ్యెను.

పొదరిండ్ల పెంచుచును, పూఁదీగెలు జక్కచేయుచును, సతతము కుసుమములతోఁ గాలము గడపు గుల్‌నారిని మధులిహమను ముద్దుపేర తండ్రి పిలుచుచుండువాఁడు. గుల్‌నారి విద్యాబుద్ధుల దాఁటిపోయిన వయస్సయ్యెను, తలిదండ్రుల కింకను బాలికయే! తాను బాలనియె యా తరుణియు తలంచుచుండును! కాని, కన్నెమనమును, కాముని ప్రబోధనమును ఎట్టి లేఁతప్రాయము వారికిని వయసు గొనవచ్చును! ప్రేమమూర్తియగు జనని చిరకాల వ్యాధి గుల్‌నారికి వ్యాకులతతోపాటు ప్రాయమును బెంచెను. యౌవన వైద్యుని చికిత్సచే తల్లి స్వస్థత నొందుటకు పుత్రిక యపరిమితముగ సంతోషించెను. ఆ యువకు డసమానబుద్ధి ప్రజ్ఞలతో నొప్పువాఁడని వాని జూచినపుడె గుల్‌నారి గ్రహించెను. అతని మూలమునఁ గదా జనని జీవములు దక్కినవి! యారాజకన్నియ వైద్యునెడ మితిలేని కృతజ్ఞత గలిగియుండెను. సుగుణాన్వితుఁడగు నా సుందర పురుషునం దా సుదతికిఁ గుదిరిన సద్భావము వట్టి కృతజ్ఞత గాదు. ఆ యువకుని తన హృదయాధినాథునిగ గుల్‌నారి భావించెను! మనము తన మన సెట్టి తలంపులకు లోనగుట బాల్య లక్షణమని యా తరుణి యొక్కొకతఱి తలపోసి, తనకుఁ గల విద్యా వివేకముల సాహాయ్యమున సద్వినిహసించి నిరోధింప యత్నించెను. కాని, ప్రేమాంకురము తన హృదయ క్షేత్రముల తల మోపఁగనె వేరు తన్ని వృక్షమగుట కా యువతి విస్మయ మందెను! నూతన ప్రేమ వ్యాజమున నిట్లు గుల్‌నారి వయస్థ యయ్యెను!

కుశాగ్రబుద్ధిగల గుల్‌నారి ఈ నూతన పాశమును ద్రుంచివేయ నెన్ని ప్రయత్నములో చేసెను. తనకును, బ్రియునికిని గల జాతిమత సాంఘికాచార విషయములుగల వ్యత్యాసమును దలపోసెను. జనని జనకుల యసమ్మతిని గూర్చి యోచించెను. లోకుల వ్యాఖ్యానము నూహించెను. తన ప్రేమ సాఫల్యమునకు లోకమంతయు నడ్డుపడునట్లుగ భావించెను. జన నీ ప్రతిబంధకము లన్నియు దాఁటి వెడలి, ఆ సుదతి హృదయమందలి ప్రేమ లతిక తల యెత్తి యాకస మంటునట్లు గానవచ్చెను! మంకునట్లు పట్టిన పసిపట్టి వలె నా సుదతి ప్రేమ శిశువు మాతృహితబోధనలు పెడచెవిని బెట్టుచుండును! గింజకొనిన కొలఁది కంఠము బిగియించు మరిత్రాటివలె, తొలఁగింపవలెనని యత్నించిన కొలఁది ప్రేమపాశము హృదయమును బంధించుట కా వనిత వనటఁజెంది, చేయుట నేమియుఁ దోఁపక, చేష్టలు దక్కియుండెను!

చేతనములకెల్ల చైతన్యమగు ప్రేమమునకు పెనుపు నైసర్గిక లక్షణము. జనకుని యానచే ననుదినము క్రొత్త వైద్యుని పూజలకు పన్నీరుపూవు లంపెడి గుల్‌నారి, ఒకనాఁడు తన ప్రణయ వృత్తాంతము ప్రియునికిఁ దెల్పి యాతని మన మెఱుంగఁగోరి, తాను వ్రాసిన చిన్న కమ్మ చుట్టును పూలమర్చి బంతికట్టి, దానిని పూలలో నిమిడ్చి, పూలగంప నెప్పటివలె వైద్యుని విడిది కంపెను! పూవుల కెదురుచూచుచుండు శ్రీనాథుఁడు, పూలమధ్యమందు పూబంతి చూచి విస్మయమంది, తన గుండియ లాత్రమునఁ గొట్టుకొనుచుండఁగ, అది మెల్లన విప్పెను. లోని లేఖ చూచి చదువుకొనునపుడు ఆ ప్రియుని హృదయ మా లోకమున లేదు! ఏ చిత్ర ప్రపంచమునవో, ఏ కల్పతరువుల



(మద్యపాన నిషేధ ప్రచారము నుద్దేశించినది)

పిచ్చా—తగా! [1930 ప్రమోదూత సంవత్సరాదిసంచికనుండి]



ఎలాగైతేనేమి అల్లుడు మామా కలుసుకున్నారు!

[1930 ప్రమోదూత సంవత్సరాదిసంచికనుండి[

లేదో, తాను విశ్రమించుచు, మందర పక్షిజాలముల కిలకిలా రావములు వినుచుండు నట్లుగ నా యువకునికిఁ దోచెను! లేఖా విషయము లెవ్వి? ఆ యువన కన్యకమీఁది మది నిలుపుటచే తనకు లోక మెంత శోభాయమానముగ నున్నదో, తనముగూర్చియే తలంచుచు ప్రొద్దుపుచ్చుచుండుటచే నా తరుణికి నటులె యుండెను! కదళికావన మున సేవకులు కోసి కోటకుఁ గొనిపోయెడి ఫలపత్రముల మధ్యమున తన ప్రత్యుత్తరపు ప్రేమలేఖను బొందుపఱచి, విప్రకుమారుఁడు గుల్‌నారి కంపెను. ఈ విధమున నా యువతీ యువకుల ప్రేమానురాగములు పెంపారుచుండెను!

7

సోమ్యాదినములు క్షణములై సాగిపోవును. తాను వచ్చిన కార్యము దైవానుగ్రహమున సఫలమై రాణి సంపూర్ణారోగ్యము గాంచెఁ గావున, రాజానుమతి యైనచో తాను బోయి వచ్చెదనని శ్రీనాథుఁడు నవాబునకు విన్నవించుకొనెను. మఱునాఁడు ప్రభువు నిండు కొలువునుండి శ్రీనాథు నుచితాసనాసీనుం జేసి, అతని వైద్య నైపుణ్యమును ప్రశంసించెను. మంత్రులు వాని నెంతో శ్లాఘించిరి. వయసునఁ జిన్నయినను, విద్యా ప్రాభవమున నితఁడు పెద్దయనియు, వైద్య రహస్యము లితనికివలె నింకెవ్వరికి నెఱుకపడవనియు, కావున నేలిక యొసంగెడి యెంతటి గొప్ప పారితోషికమును స్వీకరించుటకైన నీ యువకుఁ డర్హుఁడనియు ఆస్థాన వైద్యవేత్త యుపన్యసించెను. తమమీఁద నుదయుగిరి వారికిఁ గల యుపకారబుద్ధియె తన జయమునకుఁ గారణముగాని, ఇతర వైద్యులకు లేని ప్రజ్ఞాతిశయము తనయందు లేదని శ్రీనాథుఁడు సవినయముగు ప్రత్యుత్తర మిచ్చెను. అంతట నవాబు శ్రీనాథునిచేత నొక గులాబిపువ్వునుంచి, బంగరు పళ్లెరమున నుండిన వరహాలరాశి నాని కొనఁగవోయెను. తాను సువర్ణము గోరనని యు, తన కమ్మ మిన్న కొక పన్నీరుపూవె చాలు ననియు నా యువకుఁడు రాజునకు విన్నవించెను! గొప్ప బహుమతి నందవెడి యిట్టి వెడఁగు లెందునైన నుందురాయని పలువు రాశ్చర్యమందిరి. అర్ధాంగీసమవారు సత్యకాలపువారని కొందఱును, బహుమతి చాలదని నవాబునకు నచ్చఁజెప్పుటకే ఈ గడుసరి యిట్లు చేసెనని మరికొందఱును అనుకొనిరి. అంతటితో సభ గంపెను

వైద్యయువకుని యుద్దేశము నవాబున కేమియు బోధపడకుండెను. ఆయన యొకటి నిర్ధారణ చేసికొనెను. ఇంత ధైర్యముగ మెలఁగనేర్చినవాఁడు మిగుల యోగ్యుఁడైనను, అత్యాశాపీడిత హృదయుఁడైనను గావలయును! ఫలాపేక్షా విరహితులగు వేదాంతులకు ధనకాంక్షా విరోధ మెంతటిదని? ఒకవేళ నీతని మనసు అధిక ధన సీకారమునందె మగ్నమైన దనుకొన్నను, ఇంతటి మేలు చేసిన వైద్యుని కష్టము ప్రభువు లుంచుకొనుట న్యాయమా? కావున నిండుసభలో నిటుగాక, ఈ మా అంతఃపురమునకు రప్పించి, రహస్యముగ నభిప్రాయము గమనించి, వాని ఋణము దీర్చనైచి, తాను గృతకృత్యత నొందవలెనని నవాబు ఉద్దేశించెను

8

ప్రభునాజ్ఞ ననుసరించి శ్రీనాథుఁ డా మఱునాఁడు నగరున కేగెను. రాణి వాసమును కడ్డముగఁ దెరవేయఁబడియుండెను. నవాబు కాంచన పీఠిపై గూర్చుండి శ్రీనాథుఁడు తనకుఁ జేసిన సలాము లందుకొని, కుర్చీలో నాతనిఁ గూర్చుండఁబెట్టెను.

పొట్టకూటికి పాటుపడుచున్న ఉద్యోగి గౌరవము పొందుచుండ

ప్రజల జ్ఞానాభివృద్ధికి పాటుపడుచున్న జ్ఞానిని చూచువారు లేరు. [1930 ప్రమోదూత సంవత్సరాదిసంచికనుండి]

వెనుకటికంటె నెక్కువగ మసిఁడి నాణెములు పళ్లెరమునఁ దళుకొత్తుచుండెను. అపుడె వికసించిన యొక పెద్ద గులాబిపూవు సువర్ణరాశిపై సొబగొందుచుండెను. రాజ్ఞీ రాజపుత్రికలు తెరవెనుక నాసీనలై యుండిరి. అరచుండి తెరలు తెరలుగ నితెంచు పూల నెత్తావులును, కాంచన కంకణముల కలస్వనము లును ఆ సుందరు లీ సభా కార్యక్రమము నతి కౌతుకాయత విలోచనముల విలోకించుచుండిరని ప్రకటనము చేయుచుండెను!

ప్రథమమున ప్రభువు కొన్ని యుపోద్ఘాత వచనములు పలికెను. శ్రీనాథుఁడు తన కుటుంబమున కొసఁగిన మహోపకార మాతఁ డుగ్గడించి, తన కృతజ్ఞతా సూచకముగు నీ చిన్ని కానుకను గైకొని తనను గౌరవింపుమని యా యువకుని వేడెను. శ్రీనాథుఁడు వినయ పూర్వకముగు వినతు లొనర్చి తన హృదయము కాంచన రత్నములు దగిలియుండలేదనియు, దేవరకు సమ్మతమయ్యెనేని తన పలువుల కోరికయగు నొక పన్నీరుపూవె చాలుననియు విన్నవించెను! ఈచిన్ని కోరికకు రాజు, రాజ్ఞియు నద్భుతమందిరి. ఆశ్చర్యలగ్నమానసులుగానివారు వస్తుయు, నాతని కలముల రాణియుగురాజకన్యయును

తురుష్క ప్రభువు సుశీలి, ధీరోదాత్తుఁడు విప్రపుత్రకుని పలుకులకు ఆ మహనీయుని మనమున తొలకరి మెరుపువలె నొక యోజన స్ఫురించెను! వైద్యునటునె కూర్చుండుమని చెప్పి, రాజు చటుకున తెరలోనికిఁబోయి రాణితోఁ గొంత ముచ్చటించి, పిమ్మట పుత్రికతో సంభాషించి, తెరవెలుపలకు వచ్చి, "యువకుఁడా! నీ బుద్ధికుశలత వేల్పైనదని మున్నె యూహించితిని. ఇపుడు నీ ధైర్యము ప్రశంసనీయమని తేలినది. మఱి యే తెలివి ప్రయోగమో, నీసాహసమునకు నీ శిరసె సమాధాన మీయవలసి యుండెడిది! నా మనస్సునకు మాత్రము సత్యధర్మపరులె ముఖ్యములుగాని క్షణభంగురములగు బాహ్యభిమానములు గావు నీ ప్రేమను గాంచెను. ప్రేమసత్యములకు పెనుగొన్నయగు పరమాత్ముఁడు నిన్నాశీర్వదించుఁగాక! నీ కోరిక మరందెలిపెదవా?"

"దేవర వారికి నా యందు దయగ్రహమున్నచో, నాకు పన్నీరుపూవు ప్రసాదింపవలయును!" అని శ్రీనాథుని ప్రత్యుత్తరము

రాజు.—"పన్నీరుపూవు మాకు ప్రియము, పవిత్రము నైనది! అద్దాని నీవు శయన గృహాలంకరణముగనేకాక, దేవతా మందిరమునఁ గూడ గౌరవించెదవా? లలిత కళా జన్మభూమియగు పారసీకోద్యానములందును, అధ్యాత్మిక విద్యా రహస్యములగు సూఫీ దేవాలయ ప్రాంగణములందును ప్రభవించిన ఈ పూవుఁ దీఁగె పవిత్ర వేద భూమియందు వర్ధిల్లఁగలదని అంటుగట్టుట కవకాశముచ్చెది సుమీ!"

వైదిక నిష్ఠాపరుఁడగు నా విప్రకుమారుని ప్రేమమును కిది క్లిష్టమగు సమస్య! ఐన దీని కతఁ డొసఁగు సమాధానమును బట్టియె అతని ప్రేమమునకుఁ గల ధైర్యస్థైర్యములు తేటపడఁగలవు ఇపు డతఁడు అపంతయు గొంకక "మహాప్రభూ! సత్యసంధత యువక్రతముగ నుండెడి భాగ్యశాలురు వంశ్యుఁడనేని, పన్నీరుపువ్వును తగిన స్థానమున్నించి, ఎన్నటికిని వన్నెవాయని విధముగఁ గాపాడఁగలను!" అని ప్రత్యుత్తరమిచ్చెను

అంత నవాబు దిగ్గన లేచి, ఒరలో ప్రేలాడు కాంచన ఖడ్గము దీసి, "హృదయము గలిసిన చోటుల నడుమ నెందుకు?" అని పలికి, తెర నొక్క వ్రేటునఁ జీల్చి, "హృదయేశ్వరీ! మా ప్రాణసమానయగు పుత్రిక పన్నీరుపూవునకు తగినవాఁ డీ వైద్యకుమారుఁడె సుమీ! దేవుఁడు ప్రీతితోఁ గలిపిన హృదయములు వేఱుచేయుటకు మనుష్యమాత్రులము మన మెవ్వరము? స్వాంతము సత్య ధర్మములందున్న పవిత్రులకె స్వచ్ఛమగు ముస్లిములు! ఓ స్నేహితా! వీరి దాంపత్యము దైవ సమ్మతము!" అని వక్కాణించెను.

అంత నా యువతీ యువకులు రాజ్ఞీరాజులకు మ్రొక్కి, వారి దీవనలతో గృహస్థాశ్రమ స్వీకారము చేసిరి!

9

కందుకూరుసీమలో పశ్చిమ దిగ్భాగమున కమలూరను గ్రామము గలదు. అందు క్రొత్తగ నొక బ్రాహ్మణ కుటుంబము వచ్చి కాపురముండెను. ఏ ప్రభువు ప్రాపకమునో వారికి గొప్ప భూవసతి ప్రాప్తించెను. గృహస్థుఁడు వైద్యశిఖామణి. గృహిణి అప్సరసవంటి శరీర సౌందర్యమును నొప్పునది. దేశభాష బాగుగ రాకుండుట చేతనో, మరి యే కారణముననో ఆగర్భ శ్రీమంతురాలగు నా యిల్లా లెప్పుడు నిల్లు విడిచియుండునది కాదు. ఐనను, దాన గుణాధిక్యమున నా కోమలి దేవతా విగ్రహమె! పూల మొలకలు పెంచుటయం దాసుందరి కెంతయు నాసక్తి. ఆ పడఁతిపేరు పన్నీరుపువ్వు. వారి సంతతివారు పన్నీరుపూలవంటి శరీర సౌందర్యమున నొప్పుచు, భక్తివిరక్తములనకును, లలితకళలం దభిరుచికిని వాసికెక్కియున్నారట.

10

కమలూరు గ్రామమందును, చుట్టుప్రక్కల నైరారు గ్రామములందును ఇప్పటికిని "శ్రీనాథము" అను ఇంటిపేరుగల గొప్ప భూస్వాము లున్నారు. ఇవటఁ దప్ప దేశమం దెచటను శ్రీనాథమువారు లేరు. మొట్టమొదట కొన్ని యనుమానముల చేత ఆ వైదికులను తక్కిన బ్రాహ్మణ సంఘమువారు, కొంత తక్కువగఁ జూచిరట గాని, శ్రీనాథమువారి కిపు డట్టి బాధలు లేవు. సోమయ వారి యిష్టదేవత. స్త్రీపురుషులు లలాటమందలి బొట్టుమీఁద చాంద్రరేఖ నలంకరించుకొందురు. వింతయగు నొక చాంద్రాయణవ్రతము వారు జరుపుచుందురు. మహమ్మదీయులయెడ వీరు అత్యంత సోదరభావము గలిగియున్నారు. ఈ వంశమున పలువురు కవిత్వ ధోరణికిని, లలిత కళాభిరుచికిని ప్రసిద్ధికెక్కియున్నారు. వినయ సంపత్తునకును, శరీర సౌందర్యమునకును శ్రీనాథమువారు పేరువడియున్నారు!

(ఈ యైతిహ్యమునందలి ముఖ్యాంశములు స్పెయిను దేశీయుఁడగు జోసెఫ్ మేటిగ్ అను హిందూదేశ చరిత్ర పరిశోధకుని దినచర్య పుస్తకమునుండి గ్రహింపఁబడినవి)

కల్పసూత్రములు

శ్రీ వై. కోటీశ్వర దీక్షితులుగారు

[1931 ప్రజోత్పత్తి సంవత్సరాదిసంచికనుండి]

'కల్ప్యతే—సమర్థ్యతే యాగ ప్రయోగో అనేనేతి కల్పః' అను వ్యుత్పత్తిచేత కల్పశబ్దము నిష్పన్నమగు చున్నది 'శిక్షా వ్యాకరణ ఛందః' ఇత్యాది వేదాంగము లారింటిలో కల్పసూత్రము ఆఱవ వేదాంగముగా నున్నది. అట్టి వేదాంగమగు కల్పసూత్రజాలమును గూర్చి యొకింత వ్రాయుచున్నాము.

ద్విజాతు లందఱు తాము నిత్యము చేయుచున్న మతాచార విధులందు తా మే వేదములకు, సూత్రమునకు, గోత్రమునకు చేరియున్నారో, ఆ గోత్రమునకు మూల పురుషు లెవ్వరో ఈ విషయమును సంస్మరించుచునే యున్నారు:— "చతుస్సాగరపర్యంతం గోబ్రాహ్మణేభ్య శ్శుభం భవతు. కాశ్యప, ఆవత్సార, నైధ్రువ, త్ర్యార్షేయ ప్రవరాన్విత కాశ్యపసగోత్రః, యజుర్వేదీ, తైత్తిరీయ శాఖాధ్యాయీ, ఆపస్తంబసూత్రః, నారాయణ శర్మా అహం భోః అభివాదయే" అని చెప్పుచుందురు. గోత్ర ప్రవర శాఖా సూత్రనామము లను తమకు సంబంధించినవి చెప్పుకొందురు. కనుక తమ తమ గోత్ర శాఖా సూత్రము లను గూర్చి తెలిసికొనుట ద్విజులందఱకు అత్యావశ్యకమని వేఱుగ చెప్పనక్కఱలేదు.

భరతఖండమునందుగల ద్విజాతు లందఱు ఋగ్యజుస్సామాథర్వములను నాలుగు వేదములకు సంబంధించియున్నారు. అనగా ద్విజాతులని చెప్పబడువా రందఱు పై నాల్గు వేదములలో ఏదో ఒక్క వేదమును లోకమునందు ఆదిలో పఠన పాఠనములతో ప్రచారము నొనర్చిన మహర్షి యొక్క వంశమునకు సంబంధించినవారని భావము. ఇచట వంశమునది మాతా పితృ సంబంధముగా కూడ నుండవచ్చును. అపారమయిన విద్యాసముద్రమును ఒక్క పురుషు డవగాహన మొనర్చుట యశక్యమను విషయము నెఱింగిన మహర్షులు అపారమయిన వైదిక విజ్ఞానమంతయు లోకమునందు పఠన పాఠ ములతో వ్యాప్తి నొందవలయునను సదూహతో కొందఱను ఋగ్వేదాధ్యాయులుగను, కొందఱను యజుర్వేదాధ్యాయులుగను, కొందఱను సామవేదాధ్యాయులుగను, కొందఱను అథర్వ వేదాధ్యాయులుగను ఆదియందు నిర్ణయించి ఆ యా వేదమును చదువవలసినవారి సంతతికి చేరినవారలు ఆదియందు తాము చదువవలసిన వేదమును పూర్తిగ పఠించిన తరువాతనే ఇతర వేదముల పఠించవలయుననియు, తమ వేదమును పఠించక ఇతర వేదముల పఠించిన యెడల అతడు శాఖారండుడు అని పిలువబడి సర్వ ధర్మ కర్మలయందు బహిష్కృతుడగుననియు కఠినముగ శాసించిరి. ఇట్టి కఠిన శాసనము వల్లనే అర్థికముగ భూలోకమున లాభము లేకపోయినను అవికలముగ పఠనపాఠనము లందు దేశభేదముగాని, భాషాభేదముగాని లేక భరతఖండము నందంతట నాల్గు వేదములకు వ్యాప్తి నేటివఱకు గనంబడుచున్నది.

ఒక్కొక్కశాఖకు సాధారణముగ ఒక్కొక కల్పసూత్రము ఏర్పడియున్నటుల తోచుచున్నది. ఈ కల్పసూత్రములందు స్మార్తవిభాగము, శ్రౌతవిభాగము, ధర్మవిభాగము అని మూడు విభాగము లున్నటుల తెలియవచ్చుచున్నది. స్మార్తవిభాగమునకు గృహ్యసూత్రమనియు, శ్రౌతవిభాగమునకు శ్రౌతసూత్రమనియు, ధర్మ విభాగమునకు ధర్మసూత్రమనియు వ్యవహారము విభజించియున్నది. వివాహమయిన పిదప పత్నీ సహితుడయిన గృహస్థుడు చేసెడి వాని క్రియలను కొన్నిటిని వివాహాగ్నియం దవశ్యము చేసి తీరవలయును. గృహ్యసూత్రమునందు చెప్పిన క్రియలలో కొన్ని ప్రతిదినము చేయవలసినవియు, కొన్ని అమావాస్యాదికములగు ఆ యా తిథులందు చేయవలసినవియు గలవు. గృహ్యసూత్ర విహితములగు క్రియలన్నియు ఒక్క గృహ్యాగ్నియందే చేయదగినవి కనుక ఆ యగ్నియందు చేయదగిన వైదిక విధుల నుపయోగించబడుచున్న మంత్ర సమూహమునకు 'ఏకాగ్నికాండ' యను సార్థక నామము సుప్రసిద్ధము.

ఋగ్వేదమునకు 21 శాఖలును, యజుర్వేదమునకు 101 శాఖలును, సామవేదమునకు 1000 శాఖలును, అథర్వవేదమునకు 9 శాఖలును గలవని వ్యాకరణ మహాభాష్యమున పతంజలి వ్రాసియున్నాడు. ఆ ప్రకార మిప్పుడు ఆ యా వేదములయొక్క శాఖలన్నియు ప్రచారమునందు లేవు. ప్రచారమునందుగల శాఖలకు సంబంధించినంత వఱకు కల్పసూత్రములను గూర్చి యిచ్చట వివరించుచున్నారము.

1. ఋగ్వేదకల్పసూత్రములు : 1. ఆశ్వలాయన కల్పసూత్రము

ఋగ్వేదమునకు చేరిన ఆశ్వలాయన సూత్రము ననుసరించుచున్న బ్రాహ్మణులు వంగదేశములోను వంగ ద్రావిడులలోను అధిక సంఖ్యాకులు గలరు. ఆంధ్ర బ్రాహ్మణులలో వెలనాడు, వేగినాడు, తెలంగాణ్యము మున్నగు అంతర్విభాగములందున్నా ఋగ్వేదమునకు చేరిన ఆశ్వలాయన సూత్రము ననుసరించువార లున్నారు. ఆంధ్ర బ్రాహ్మణులలో కంచికమ్మలు, నందవరీకులు అను తెగలవారు కేవలము ఆశ్వలాయన సూత్రమునకు సంబంధించినవారే. ఈ కల్పసూత్రముయొక్క గృహ్య శ్రౌత విభాగములు మాత్రము నాగరాక్షరములందు వ్యాఖ్యాన సహితముగ ముద్రితములయి యున్నవి. ఆశ్వలాయన ధర్మసూత్రము మాత్రము లభించుటలేదు. ఉన్నటుల గూడ ప్రాచీన నిబంధన గ్రంథములం దెచటను స్మరింపబడియుండలేదు.

ఆశ్వలాయన గృహ్యసూత్రమునకు హరదత్తాచార్యకృతమగు 'అనావిల' యను వ్యాఖ్యయు, గార్గ్యనారాయణకృతమగు వృత్తియు, శ్రౌత సూత్రమునకు నారాయణకృత వృత్తియు నాగరాక్షరములందు ముద్రితము లయియున్నవి. ఇదిగాక ఈ గృహ్యసూత్రమునకు జయంతస్వామి, ఆనందరాయవాజపేయి, దేవస్వామి, విష్ణుగూఢస్వామి మున్నగువారిచేత వ్రాయబడిన వ్యాఖ్యాన గ్రంథములు గలవు. కుమారిలస్వామి, రఘునాథదీక్షితులు, గోపాలసుధి మున్నగువా రొనర్చిన గృహ్య సూత్రకారికలు, తిరుమలయజ్వ నరసింహభట్టు మున్నగువారిచేత సంకలితములయిన ప్రయోగ గ్రంథములు అనేకములు గలవు. 'లఘు ఆశ్వలాయనస్మృతి' అను పేరుతో శ్లోక రూపముగనున్న ధర్మశాస్త్ర గ్రంథమొకటి ఆనందాశ్రమ గ్రంథమాలికయందు ప్రకటితమయియున్నది. ఇదిగాక దాదాపు 2000 శ్లోకములుగల 'ఆశ్వలాయన స్మృతి' యను వ్రాతప్రతి బొంబాయి యూనివర్సిటీ లైబ్రరిలో గలదని తెలియవచ్చుచున్నది.

2. శాంఖ్యాయనగృహ్యసూత్రము 2. (కౌషీతకీ గృహ్యసూత్రము)

ఈ పేరుతో ఒక గృహ్యసూత్ర గ్రంథము, శ్రౌతసూత్ర గ్రంథము ముద్రితమయి యున్నది. ఈ సూత్రము ననుసరించు బ్రాహ్మణులు ఆంధ్ర ద్రావిడ దేశములందుగల బ్రాహ్మణ శాఖలందు గనంబడుటలేదు. మలయాళ బ్రాహ్మణులందున్నా, ఉత్తరహిందూస్థానమునందున్నా గలరని తెలియవచ్చుచున్నది. ఈ సూత్రమునకే కౌషీతకీ గృహ్యసూత్రమనియు నామాంతరము గలదు. శ్రౌతసూత్రమునకు సాంఖ్యాయన శ్రౌత సూత్రమనియే ప్రసిద్ధిగాని కౌషీతకీ శ్రౌత సూత్రమను ప్రసిద్ధి లేదు. ఈ గృహ్య సూత్రమునకు బ్రహ్మదత్తకృతభాష్యము, దయాశంకర రఘునాథ రామచంద్రాదులచేత రచింపబడిన వ్యాఖ్యలు, కృష్ణజీ ద్వివేదికృత గృహ్యసూత్రపద్ధతి మున్నగు గ్రంథములు గలవు. ఈ సూత్రము ననుసరించు బ్రాహ్మణు లత్యల్పసంఖ్య గలవారగుటచేత కాబోలు, ఈ గృహ్యసూత్రమునకు సంబంధించిన వ్యాఖ్యానాది గ్రంథములలో నొక్కటియు ముద్రితము కాలేదు. అనర్తకృత శాంఖ్యాయన శ్రౌత సూత్ర వ్యాఖ్యమాత్రము ఏషియాటిక్కు సొసైటీవారిచేత ముద్రితమయియున్నది. ఋగ్వేద కల్పసూత్రములు సమాప్తము.

2. యజుర్వేద కల్పసూత్రములు

యజుర్వేదము కృష్ణమనియు, శుక్లమనియు ద్వివిధముగా గలదు. అందు కృష్ణ యజుర్వేద కల్పసూత్రములను గురించి ప్రథమమున వ్రాయుచున్నాము. కృష్ణ యజుర్వేదశాఖలలో తైత్తిరీయశాఖ, మైత్రాయణీయశాఖ, చరకశాఖ అను మూడు శాఖలు, తత్సూత్రములు మాత్రమే వ్యవహారమునం దున్నటుల తెలియవచ్చుచుండుటచేత ఆ శాఖలకు సంబంధించిన కల్పసూత్రములను క్రమముగ పేర్కొనుచున్నాము.

2. అ. తైత్తిరీయ శాఖా కల్పసూత్రములు :

3. ఆపస్తంబ కల్పసూత్రము—1.

ఈ యాపస్తంబ కల్పసూత్రము తైత్తిరీయశాఖకు సంబంధించిన ఆరు సూత్రములలో నొకటి. ఈకల్పసూత్రముయొక్క గృహ్య శ్రౌత ధర్మ విభాగములు మూడున్నూ సభాష్యములుగ ముద్రకములయి లభించుచున్నవి. భరతఖండమునం దన్నిటికన్న నీ సూత్రము ననుసరించు బ్రాహ్మణులు గలరు. ఆంధ్ర ద్రావిడ బ్రాహ్మణులలో అత్యధిక సంఖ్యాకులు ఆపస్తంబ సూత్రము ననుసరించుచున్నారు. ఆపస్తంబ సూత్రమునకు కపర్ది కృతభాష్యము, హరదత్త, రుద్రదత్త, ధూర్తస్వామి, గోపాలయజ్వ మున్నగువార లొనర్చిన వ్యాఖ్యలు, కపర్ది, సుదర్శనాచార్యుడు మున్నగువార లొనర్చిన కారికలు, లింగా

భట్టు, టప్పనభట్టు మున్నగువారలు సంకలిత మొనర్చిన ప్రయోగ గ్రంథములు అనేక సంఖ్యగలవి లభించుచున్నవి. గృహ్య ధర్మసూత్రములు ఆంధ్ర, ద్రావిడ, నాగరాక్షరములందు కూడ ముద్రితములయియున్నవి. శ్రౌతసూత్రము వ్యాఖ్యగ వాల వోజల క్రిందట నాగరాక్షరములందే ముద్రితమయియుండెను గాని యిప్పుడా గ్రంథము లభింపదు. ఈ గృహ్యసూత్రమునకు విద్యారణ్య కృతవ్యాఖ్య కూడ యొకటి యున్నటుల తెలియవచ్చుచున్నదిగాని ఆ గ్రంథ మింతవఱకు నాకు లభింపదు.

4. సత్యాషాఢ హిరణ్యకేశీయ కల్పసూత్రములు—2

ఈసూత్రము తైత్తిరీయశాఖకు సంబంధించిన కల్పసూత్రములలో నొకటి. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు ఆంధ్రులలో లేరు. ద్రావిడ కేరళ బ్రాహ్మణులలో నీసూత్రము ననుసరించు బ్రాహ్మణులు గలరు.' ద్రావిడబ్రాహ్మణులలో నీసూత్రము ననుసరించు బ్రాహ్మణులకు "కేశియర్లు" అని వ్యవహారము గలదు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులలో పలువురు పుణ్యనగరమునను, తత్సమీప మహారాష్ట్రదేశమునందును గలరు. వారిలో అధికసంఖ్యాకులు మహారాష్ట్రులు. సవ్యాఖ్యానముగ ఈ సూత్రమునకు సంబంధించిన గృహ్య ధర్మశ్రౌతవిభాగములు పూనాలో ఆనందాశ్రమ గ్రంథమాలాధిపతులచేత యిప్పుడే ముద్రితములయి యున్నవి. ఈ ధర్మసూత్రమునందు గల గ్రంథమంతయు అచ్చటచ్చట కొంచెము భేదముతో ఆపస్తంబసూత్రమునకు సరిపోవుచున్నది. ఈసూత్రమునందు వివాహయోగ్యయగు కన్యక "నగ్నిక"గా నుండవలయునని చెప్పబడినది. మహాదేవుడు, వాంఛేశ్వరుడు, గోపాలభట్టు, మాతృదత్తుడు మున్నగు వారలు చేసిన కల్పసూత్రవ్యాఖ్యలు కొంతకొంతవఱకు అచ్చటచ్చట లభించుచున్నవి. ఒక్కరే చేసిన సమగ్రకల్పసూత్ర వ్యాఖ్యానము లభింపనందువలన ఆయాభాగములకు లభించినంతవఱకు చేర్చి సమగ్రముగ వ్యాఖ్యా సహితముగ నీకల్పసూత్ర గ్రంథము నాగరాక్షరములందు ముద్రింపబడినది

4. బోధాయన కల్పసూత్రము—3

ఈసూత్రముకూడ తైత్తిరీయశాఖకు సంబంధించిన కల్పసూత్రములలో నొకటియే. గృహ్యధర్మ శ్రౌతవిభాగములు మూడున్ను లభించుచున్నవి. ద్రావిడులలోను, కర్ణాటకులలోను ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు గలరు. ఆంధ్రదేశమునందు ఆదిశైవులనియు, శివద్విజులనియు అచ్చటచ్చట గనబడుచున్న బ్రాహ్మణశాఖా బ్రాహ్మణులలో పలువురు తా మీసూత్రమునకు చెందినవార మని చెప్పుకొనుచున్నారు. ఆంధ్రదేశమునందుగల ఇతర బ్రాహ్మణశాఖలలో నీసూత్రము ననుసరించువారు గనబడుట లేదు. సర్వవేదవ్యాఖ్యాతలును, మహర్షికల్పులును అగు శ్రీమత్సాయణమాధవాచార్యులు ఈ బోధాయనసూత్రీయులగు బ్రాహ్మణులే. ఈ కల్పసూత్ర గ్రంథము ఇతర కల్పసూత్రగ్రంథములకంటె చాలపెద్దదిగ నున్నది. నాగరాక్షరములందు మైసూరు గవర్నమెంటువారు గృహ్యధర్మవిభాగములను మూలమాత్రమే ప్రకటించియున్నారు. శ్రౌతసూత్రము ఏషియాటిక్ సొసైటీవారిచేత ముద్రింపబడుచున్నది. గోవిందస్వామి, లక్ష్మణ, శిష్ట మున్నగువారొనర్చిన సూత్రవ్యాఖ్యలు, కేశవస్వామి, కనకసభాపతి మున్నగువార లొనర్చిన గృహ్యకారికలు, ప్రయోగపద్ధతులు మున్నగునవి కలవుగాని అవి యన్నియు అముద్రితములు. ఆపస్తంబ, హిరణ్యకేశీయ గృహ్యసూత్రములందు చెప్పిన విషయములకంటె అధికవిషయము లీసూత్రమునందు చెప్పబడియున్నవి. 'అనుక్త మన్యతో గ్రాహ్యం' అను అభ్యనుజ్ఞ ననుసరించి ఆపస్తంబాదిసూత్రముల ననుసరించు బ్రాహ్మణులు తమసూత్రములందు చెప్పబడని స్మార్తకర్మల విషయములు బోధాయన సూత్రమునందు చెప్పబడిన వాని నాచరించుచున్నారు. ఉపనయనమునందు నాల్గవ నాడు చేయునట్టి పాలాశకర్మయున్నూ, వివాహమునందు అయిదవ నాడు చేయునట్టి 'నాకబలి' కర్మయున్నూ బోధాయనసూత్రమునకు సంబంధించినవియే. ఇట్లే అంకురార్పణము, మహాన్యాసాభిషేకము, మృత్తికాస్నానవిధి మున్నగునవికూడ బోధాయనసూత్ర ప్రతిపాదితములే యని వైదికులు తలంచుచున్నారు. బోధాయనధర్మశాస్త్ర మను పేర శ్లోకబద్ధమయిన ధర్మశాస్త్ర గ్రంథముకూడ ఒక్కటి లభించుచున్నది.

6. భారద్వాజ కల్పసూత్రము—4

ఈసూత్రముకూడ తైత్తిరీయశాఖకు చేరినదే. ఈ సూత్రముయొక్క గృహ్యవిభాగము మూలమునూత్రము ముద్రితమయియున్నది. శ్రౌతవిభాగము ముద్రితము కాలేదు. దాదాపు 1 ప్రశ్నలవఱకు అచ్చటచ్చట లైబ్రరీలలో శ్రౌతసూత్రము లభించుచున్నట్లు తెలియవచ్చుచున్నది. ధర్మసూత్రము మాత్రము ఇంతవఱకు లభించలేదు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు ద్రావిడబ్రాహ్మణులలో నొకటి రెండుచోట్ల అల్పసంఖ్యాకు లున్నటులు తెలియవచ్చుచున్నది. ఈసూత్రమునకు కపర్దిస్వామి, భాస్కరుడు, హరిహరుడు భాష్యముల నొసర్చినట్లున్నూ, భట్టరంగు డనువాడు ప్రయోగవృత్తి రచించినట్లున్నూ తెలియవచ్చుచున్నది. ఇదిగాక 'భారద్వాజస్మృతి' యను పేరుగల ఒక శ్లోకబద్ధమగు ధర్మశాస్త్రగ్రంథముకూడ గలదని తెలియవచ్చుచున్నది.

7. వైఖానస కల్పసూత్రము—5

ఈ సూత్రముకూడ తైత్తిరీయశాఖకు సంబంధించిన కల్పసూత్రములలో నొకటియే. గృహ్యధర్మ శ్రౌతవిభాగములు మూడున్ను లభించుచున్నవి. గృహ్యధర్మవిభాగములు మాత్రము ముద్రితములు. శ్రౌతసూత్రము అముద్రితము. ఈ సూత్రము ననుసరించు బ్రాహ్మణులు వైఖానసవైష్ణవులని యందురు. ఆంధ్రద్రావిడ కర్ణాటక

రాత్రి కళ్లకు గంతలు, ముందు తెలుపు వెనుక ఎరుపు దీపములు

పగలు హారను, ఎరుపు జండా

పరిశోధక మహాశయుడు
[1931 ప్రజోత్పత్తి సంవత్సరాది సంచికనుండి]

పట్టణములలో మోటారు ప్రమాదములు లేకుండుటకు కొన్ని సూచనలు
[1931 ప్రజోత్పత్తి సంవత్సరాది సంచికనుండి]

దేశములందే ఈసూత్రము ననుసరించువారు గలరు. మహారాష్ట్రమందుగాని, ఇతర దేశములందుగాని ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు లేరు. స్మార్త బ్రాహ్మణులలో గాని మధ్వబ్రాహ్మణులలోగాని యీసూత్రము ననుసరించువారు ఆంధ్రద్రావిడ కర్ణాటక బ్రాహ్మణులలో కూడ లేరు ఈ కల్పసూత్రమునకు నృసింహకృత ప్రయోగదర్పణ గ్రంథము గలదు. శ్రీనివాసదీక్షితీయవ్యాఖ్యానము కూడ లభించుచున్నది ఈ వైఖానస గృహ్యసూత్రమునందు ఇతర సూత్రములవలె సూత్రాంతర సహాయ మక్కరలేద వియు, సకలవిషయములను తమ సూత్రకారుడే చెప్పియున్నాడనియు, ఇతర సూత్రముల కంటె ఇదియే ఈసూత్రమునందుగల విశేషము అనియు తత్సూత్ర నుసారులు సగౌరవ ముగ చెప్పుకొందరు. ఈ గృహ్యసూత్రమునకు సంబంధించిన మంత్రము లన్నియు "వైఖానసమంత్రప్రశ్నాష్టకము" అను పేరుతో ఆంధ్రాక్షరములలో ముద్రితములై యున్నది. ఈ గృహ్యసూత్రమునందు బ్రాహ్మ, దైవ, ఆర్ష, ప్రాజాపత్య, గాంధర్వ, రాక్షస, ఆసుర, పైశాచములను అష్టవిధ వివాహలక్షణములు చెప్పబడినవి వీనిలో బ్రాహ్మణునకు దానపూర్వకములగు బ్రాహ్మ, దైవ, ఆర్ష, ప్రాజాపత్యవివాహములే శస్త ములనియు, గాంధర్వ, రాక్షస, పైశాచ, ఆసురములను నాలుగు వివాహములు నింద్యములు కావున తగవనియు చెప్పబడియున్నది బ్రాహ్మక్షత్రియవైశ్యజాతులవారు నగ్నికయగు కన్యనుగాని, గౌరియగు కన్యనుగాని పెండ్లాడవలయు ననియు నగ్నికయనగా 8, 10 సం॥ వయస్సుగల పిల్లయనియు, గౌరియన 10 పైబడినది 12 సం॥ లోపల వయస్సుగలిగి ఋతుమతికాని పిల్లయనియు వివరింపబడినది ప్రథమ ఋతుస్నానము చేసినవెంటనే మొట్టమొదట భర్తను సందర్శింపవలెననియు, ఈగృహ్య సూత్రమునందు ప్రతిపాదింపబడియున్నది ఈ కల్పసూత్రమునకు శ్రీనివాసదీక్షితీయ వ్యాఖ్యయు, నృసింహవాజపేయికృతమగు దర్పణమను వ్యాఖ్యయు గలవు

8. వాధూల కల్పసూత్రము—6.

ఇదియు తైత్తిరీయశాఖకు సంబంధించిన కల్పసూత్రమే ఈ సూత్రము యొక్క గృహ్యశ్రౌతవిభాగము లిప్పుడే లభించినవి. కాని అప్రకాశితమై నానాగ్రంథరూప ముగా నున్నది. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు కేరళదేశమునందు దేవాలయాలలో ఒకరిద్దరు గలరట దాదాపు బోధాయనసూత్రముతో చాలవిషయములందీ సూత్రము పోలియుండునట ప్రత్యంతరము లభింపలేదు "వాధూలస్మృతి" యను శ్లోకబద్ధ ధర్మశాస్త్రగ్రంథముకూడ ఒక్కటి లభించుచున్నది. ఈ ఎనిమిది తైత్తిరీయ శాఖాసూత్రములు.

2. ఆ. మైత్రాయణీయ శాఖాసూత్రములు:

9. మానవ కల్పసూత్రము- 1.

మైత్రాయణీయశాఖకు సంబంధించిన కల్పసూత్రములలో నిది యొకటి. ఈ కల్పసూత్రముయొక్క గృహ్యశ్రౌతవిభాగములు మాత్ర మిపుడు లభించుచున్నవి. ధర్మ విభాగముకూడ ఉండియుండవలయుననియు, ఇప్పుడు శ్లోకరూపమున మనకు లభించు చున్న మనుస్మృతికి ఆమానవధర్మసూత్రము మూలముగా నుండియుండుననియు కొందరు విద్వాంసులు తలంచుచున్నారు. ఈ మైత్రాయణీశాఖా సంహిత ముద్రిత మయి యున్నది. అష్టావక్రవ్యాఖ్యా సహితముగ మానవగృహ్యసూత్రము బరోడా యందు ముద్రితమయి యున్నది. శ్రౌతసూత్రము కూడ మూలమాత్రము ముద్రి తమయి యున్నది. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు బొంబాయి రాజధానిలో నాసికయందున్న గుజరాతుదేశమునందున్ను గలరు ఈ గృహ్యసూత్రమునందు "నగ్నిక" యగుకన్య వివాహయోగ్యమని చెప్పబడియున్నది. ఈమైత్రాయణీ సంహిత ముద్రిత మయి లభించుచున్నది.

10. వారాహ కల్పసూత్రములు—2.

ఇదియు మైత్రాయణీయశాఖకు సంబంధించిన కల్పసూత్రమే గృహ్యవిభాగము మాత్రమే ముద్రితమయియున్నది. శ్రౌతవిభాగము కూడ లభించునటుల తోచెడివి. ధర్మసూత్రవిభాగము మాత్రము లభించునటుల తోచదు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు ఆంధ్ర ద్రావిడకర్ణాటాదిదేశములం దెచ్చటను కనబడుటలేదు. బహుశః గుర్జరదేశమునం దుండవచ్చునని ఊహింపబడుచున్నది ఈ గృహ్యసూత్రమునందు వివాహయోగ్యయగు కన్యక "అనగ్నిక"గా నుండవలయునని చెప్పబడినది ఈ రెండు మైత్రాయణీయ శాఖాసూత్రములు.

2. ఇ. చరకశాఖా సూత్రములు: 11. కఠక కల్ప సూత్రము—1.

ఇది చరకాధ్వర్యుద్వాదశశాఖలలో నొకటియగు కఠకశాఖకు సంబంధించిన కల్ప సూత్రము. దీనినే లౌగాక్షిసూత్ర మనియు నందురు. ఈ కల్పసూత్రముయొక్క గృహ్యవిభాగము సవ్యాఖ్యగ దయానందగ్రంథమాలికయందు లాహోరులో ముద్రితమయి యున్నది. శ్రౌతవిభాగము లభించవచ్చునని తోచుచున్నది. కాని యింతవరకు లభించ లేదు. ధర్మసూత్రవిభాగ మున్నది లేనిది తెలియవచ్చుటలేదు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు కాశ్మీరమునం దున్నారట. ఆంధ్రద్రవిడకర్ణాటదేశములం దెచ్చటను గనం బడుటలేదు. ఈసూత్రమునకు దేవపాలుడు, ఆదిత్యదర్శనుడు, బ్రాహ్మణబలుడు అనువార లొనర్చిన వ్యాఖ్యానములు, గంగాధరుడు సంకలన మొనర్చిన కాఠకాహ్నికము, కాఠకగృహ్య పంచిక, కాఠకగృహ్యపరిశిష్టము మున్నగు గ్రంథములు గలవు. ఈ కాఠకగృహ్యసూత్రము లౌగాక్షికృతమనియు తెలియవచ్చుచున్నది. నిబంధగ్రంథములం దచ్చటచ్చట లౌగాక్షి

భావము ఉదయించుట —





భావము ప్రబలమగుట —





భావము అంతమొందుట —






కవి: [1931 ప్రజోత్పత్తి సంవత్సరాది సంచికనుండి]













మన దినచర్య. [1931 ప్రజోత్పత్తి సంవత్సరాది సంచికనుండి]

అవసరము లేని ఆర్భాటము [ఒక జర్మను చిత్రము ననుసరించి.]
[1931 ప్రజోత్పత్తి సంవత్సరాది సంచికనుండి]

పట్టణములలో దేహపరిశ్రమకు వీలులేదని విచారించవద్దు.
[1931 ప్రజోత్పత్తి సంవత్సరాది సంచికనుండి]

స్మృతియను పేరుతో ఆశౌచసంస్కారాది విషయములందు శ్లోకరూపప్రమాణవచనములు గొన్ని లభించుచున్నవి. ఈ కాఠకసంహిత నాగరాక్షరములందు ముద్రితమయి లభించు చున్నది. ఈ మూడుశాఖలు కృష్ణ యజుర్వేదమునకు సంబంధించినవి.

2. ఈ. శుక్ల యజుర్వేద కల్పసూత్రములు :

12. కాత్యాయన కల్పసూత్రము—1.

కాత్యాయన కల్పసూత్రము శుక్లయజుర్వేదశాఖకు సంబంధించినది. దీనికే కాతీయసూత్రమనియు, పారస్కరసూత్రమనియు నామాంతరములుకూడ గలవు. శుక్ల యజుర్వేదశాఖయొక్క 17 శాఖలలో కాణ్వమాధ్యందినములను రెండుశాఖలు మాత్రము నేడు ప్రచారమునం దున్నవి ఈ శాఖాద్వయముయొక్క సంహితాబ్రాహ్మణ గ్రంథ ములు రెండున్ను కాణ్వసంహితయనియు, కాణ్వశతపథబ్రాహ్మణమనియు, మాధ్యందిన సంహిత, మాధ్యందినశతపథబ్రాహ్మణమనియు వ్యవహారమునం దున్నవి. ఈ కాణ్వ మాధ్యందినశాఖలు. రెంటికిన్ని కల్పసూత్రము మాత్రము కాత్యాయనసూత్రము ఒక్క టియే. ఈసూత్రముయొక్క గృహ్యశ్రౌతవిభాగములు ముద్రితములయి సర్వత్ర లభించుచున్నవి ధర్మసూత్రవిభాగము మాత్రము లభించుటలేదు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు పంచగౌడులందున్నూ పంచద్రావిడులందున్నూ భరతఖండమునం దంతట గలరు. ఆంధ్ర ద్రావిడదేశములం దీసూత్రము ననుసరించువారిని ప్రథమశాఖీయులనియు వ్యవహరింతురు. ఈసూత్రమునకు వామదేవుడు, హరిహరుడు, కర్కుడు, ధర్మయజ్వుడు మున్నగువారలు లొనర్చిన వ్యాఖ్యానము లసంఖ్యాకములు గలవు. అట్లే గృహ్యపరిశిష్టములు, పరిశిష్టములు, గృహ్యకారికలు మున్నగునవికూడ చాల గలవు. కాత్యాయన స్మృతియనియు, వృద్ధకాత్యాయనస్మృతియనియు శ్లోకబద్ధధర్మశాస్త్ర గ్రంథములు లభించుచున్నవి. యజుర్వేద కల్పసూత్రములు సమాప్తము.

3. సామవేద కల్పసూత్రములు : అ. రాణాయనీయశాఖ :

13. ద్రాహ్యాయణ కల్పసూత్రము 1.

సామవేదముయొక్క 1000 శాఖలలో ఇప్పుడు ప్రచారమునందు రాణాయనీయ, కౌథుమ, జైమిని అనుమూడు శాఖలు మాత్రమే గలవు. ఈమూడు శాఖలలో రాణాయనీయశాఖకు సంబంధించినది ద్రాహ్యాయణకల్పసూత్రము. ఈ సూత్రముయొక్క గృహ్యశ్రౌతవిభాగములు లభించినవి ముద్రితములయి ప్రచారమునం దున్నవి ద్రాహ్యాయణగృహ్యసూత్రమునకు ఖాదిరగృహ్యసూత్రమనియు, గౌతమగృహ్యసూత్రమనియు నామాంతరము లున్నటులు తెలియవచ్చుచున్నది. గౌతమపితృమేధసూత్రమని యొక గ్రంథము ముద్రితమయి యున్నది కాని ఆగ్రంథము నాకు లభించలేదు. ముద్రిత మయిన ద్రాహ్యాయణశ్రౌతము సమగ్రగ్రంథము కాదని తెలియవచ్చుచున్నది. ఈ కల్ప సూత్రము ననుసరించు బ్రాహ్మణులు భరతఖండమునం దంతట పంచద్రావిడులందును, పంచగౌడులందును గలరు ద్రాహ్యాయణధర్మసూత్రము లభించలేదు. గౌతమ ధర్మ సూత్రమను పేర నొక ధర్మశాస్త్రము సూత్రబద్ధము ప్రచారమునం దున్నది. హర దత్తాచార్యుడు, మస్కరియనువారు వ్యాఖ్యానము కూడ నొనర్చిరి. ఆంధ్రటీకాత్యాత్పర్య సముపేతముగ మామిత్రులు కావ్యవ్యాకరణతీర్థ, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రులవారు గౌతమ ధర్మసూత్రమును హరదత్తవ్యాఖ్యతో ఆంధ్రాక్షరములతో ముద్రించియున్నారు. ఇది యీ కల్పసూత్రములు ననుసరించునని తోచుచున్నది. రుద్రస్కందుడు, శ్రీనివాసుడు మున్నగువారు ద్రాహ్యాయణ గృహ్యసూత్రవ్యాఖ్యాతలు. వాలాగ్నిహోత్రియను వాతడు గృహ్యకారికలను, వినూనందనుడను వాతడు గృహ్యసూత్రప్రయోగము నొనర్చిరి. ఆంధ్ర ద్రావిడ దేశములం దీశాఖయే వ్యాప్తియందున్నది.

ఆ. కౌథుమశాఖ: 14. గోభిలకల్పసూత్రము—1

గోభిలగృహ్యసూత్రము సామశాఖీయకౌథుమశాఖకు సంబంధించినది. లాట్యాయన శ్రౌతసూత్రమనుపేరనున్న సూత్రగ్రంథమున్నూ, గోభిలగృహ్యసూత్రమనుపేరనున్న గ్రంథమున్నూ కౌథుమశాఖకు సంబంధించినవని చెప్పుచున్నారు. ఈ విషయమింకను ఇంకా విచారించవలసియున్నది. ఈ సూత్రము ననుసరించువారు విశేషించి గుజరాతు నందును, ఉత్తరహిందూస్థానమునందును గలరు. ద్రావిడదేశమునందుకూడ అచ్చట చ్చట కొందఱు గలరని తెలియవచ్చుచున్నది. భట్టనారాయణుడు, యశోధరుడు, మహే శచంద్రుడు మున్నగువారు పయిపుటిసూత్రమునకు వ్యాఖ్యాన మొనర్చిరి. సాయణా చార్యులకూడ యీ గృహ్యసూత్రమునకు వ్యాఖ్యానమొనర్చినటులు తెలియవచ్చుచున్నది. గోభిలసంధ్యాసూత్రము, శ్రాద్ధసూత్రము మున్నగు సూత్రగ్రంథములుకూడ గలవు. గృహ్యకారికలు, గృహ్యసంగ్రహములు, గృహ్యప్రయోగములు మున్నగునవికూడ చాల గలవు. గోభిలస్మృతియను గ్రంథముకూడ గలదు. ఈ గృహ్యసూత్రమునందు "నగ్నిక" యను కన్యకను వివాహమాడుట శ్రేష్ఠమని చెప్పబడియున్నది. ఈ సూత్రము వ్యాఖ్యగ ముద్రితమయి యున్నది.

ఇ. జైమినిశాఖ: 15. జైమినీయ కల్పసూత్రము—1

ఇది సామవేదజైమినీయశాఖకు సంబంధించిన కల్పసూత్రము. ఈ సూత్రము యొక్క గృహ్యశ్రౌతవిభాగములు మాత్రము లభించుచున్నవి. ఈ సూత్రము ననుస రించువారు ద్రావిడ కర్ణాటక కేరళ బ్రాహ్మణులందు అత్యల్పసంఖ్యాకు లచ్చటచ్చట గనం బడుచున్నారు. శ్రీనివాసకృత వ్యాఖ్యతోడ ఈ గృహ్యసూత్రము ముద్రితమయియున్నది.

[illegible] సూత్రమునందు [illegible] మయియున్నది [illegible] వీయ సామశాఖాసంహిత, బ్రాహ్మణ, [illegible] నందు ముద్రితములయియున్నవి [illegible] లతో లాహోరు దయా [illegible] ముద్రింపబడి [illegible] గృహ్యసూత్రము [illegible] యున్నది సామసూత్రములు [illegible]

4. అధర్వణవేద కల్పసూత్రములు :

16. కౌశిక కల్పసూత్రము—1

[illegible] శాఖ [illegible] ముందు సూత్రము [illegible] ఇతర వేదములవలె దాని ననుసరించి గృహ్య [illegible] చేయును, [illegible] [illegible] ఇతర వేదములవలెనె [illegible] బ్రాహ్మణులు కలరు [illegible] శాఖ [illegible] కౌశిక సూత్రము [illegible] బ్రాహ్మణము [illegible] గోపథ బ్రాహ్మణము [illegible] [illegible] కుటుంబ [illegible] అధర్వవేదీయులయిన బ్రాహ్మణులతో [illegible] జ్ఞాపకమున్నది [illegible] ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికయం [illegible] అధర్వవేదము [illegible] [illegible] ఇతర కల్పసూత్రము [illegible] గృహ్యకర్మము, అభిచారికర్మము, [illegible] గ్రంథము కూడ గలదు కౌశిక [illegible] ఒకటి గలదు

వైతానసూత్ర [illegible] పేరు గల అధర్వవేదీయ శ్రౌతగ్రంథ [illegible] ములు తెలియవచ్చుచున్నది గాని ఆ గ్రంథము నాకు లభించలేదు

కల్పసూత్రముల సామాన్య విచారము

వేదములు యజ్ఞ [illegible] ప్రచార [illegible] కల్పడినవని భారతీయమహర్షుల [illegible] చక్కగా విరూపించుటకే యజ్ఞ [illegible] ఏర్పడి [illegible] అధ్వర్యుడు, హోత, ఉద్గాత, బ్రహ్మయను [illegible] నిర్వహింతురు వీరిలో బ్రహ్మ అందరిని [illegible] క్రియాజాతము మాత్రమే ప్రధానముగ [illegible] హోతయను ఋత్విక్కు చేయవలసిన [illegible] ఋగ్వేదీయ కల్పసూత్రమునందు వివరింపబడియుండును [illegible] చేయవలసిన [illegible] క్రియాజాతము మాత్రమే [illegible]

[illegible] కల్పసూత్రములందు [illegible] ప్రకారం [illegible] [illegible] గ్రంథము [illegible] [illegible] అధికముగా [illegible]

బ్రాహ్మణ [illegible] ఋగ్వేదీయ కల్పసూత్రములందు అన్నిటి [illegible] ఉండు (ఉ. [illegible] కల్పసూత్రములు) [illegible] తెలియవచ్చుచున్నది కాని సమగ్రి [illegible] లభించియుండ నందు ఇంతకంటె విశేషించి చెప్పజాలను.

లభించని గృహ్యసూత్రములు

ప్రాచీనులగు వ్యాఖ్యాతలు [illegible] గ్రంథములం దుదాహరించిరి [illegible] గ్రంథరాశియం దలభించుటచేత గృహ్యసూత్రములు గలవు [illegible] నామములు మాత్రము ఉదాహరించుచున్నాను—

1 [illegible] గృహ్యసూత్రము [illegible] శ్రౌతసూత్ర వ్యాఖ్యయందు [illegible] 9 11 21 సూత్రముల వ్యాఖ్యానమునందు ఉదాహరించియున్నారు

2. శాట్యాయన [illegible] — [illegible] కల్పసూత్రము మహాదేవ [illegible] శ్రౌతసూత్ర వ్యాఖ్యయందున్నా, 6 5 గోపీనాథ వ్యాఖ్య 10 10 యందున్నా ఖాదిర గృహ్య వ్యాఖ్యయందు [illegible] ఉదాహరింపబడినది స్మార్త ప్రాయశ్చిత్త విషయమై శాట్యాయన సూత్రమను పేర స్మార్తసూత్రమునొకయందు బాల వచనములు ప్రమాణములుగ ఉదాహరింపబడియున్నవి ఇతర గ్రంథములందు కూడ శాట్యాయన కల్పసూత్రము ప్రమాణముగ [illegible]

3 బాబాలి గృహ్యము.— యజుర్వేదీయ శాఖకు సంబంధించు గృహ్యసూత్రముగా నుండవచ్చును మస్కరికృత గౌతమ ధర్మసూత్ర వ్యాఖ్యయందు రెండు తావుల నీ గృహ్యసూత్ర వచనము ఉదాహరింపబడినది

4 పైంగ్యగృహ్యసూత్రము —పైంగి కల్పమను పేరు పతంజలి వ్యాకరణ మహాభాష్యము (పా సూ 4 2 66) నందు స్మరింపబడినది గౌతమధర్మ సూత్ర మస్కర భాష్యమునందు రెండు తావుల నీ గృహ్యసూత్రవాక్యము ఉదాహరింపబడినది.

5 బైజావాపగృహ్యసూత్రము:—యాజ్ఞవల్క్య స్మృతి 1. 275 శ్లోక అపరార్క వ్యాఖ్యయందు బైజావాప గృహ్యసూత్రమునుండి వినాయకశాంతికి సంబంధించిన ప్రమాణవచనము ఉదాహరింపబడినది కుమారిలభట్టు కూడ తంత్రవార్తికము నందు 1—3—11. పూర్వమీమాంసా సూత్రవ్యాఖ్యయం దీ గృహ్యమును స్మరించెను

6 ఆథర్వణ గృహ్యసూత్రము— 14 అధ్యాయములు, 141 కండికలు కలిగియున్నదు ఈ గ్రంథమునందు అంత్యేష్టివిధులను గూర్చి చెప్పబడియున్నది బొంబాయి యూనివర్సిటీ లైబ్రరీయందు వ్రాతప్రతి యున్నట్లు తెలియవచ్చుచున్నది వీంకంత క్షుత [illegible] దీ గృహ్యసూత్రము [illegible] ప్రమాణవచన ముదాహృతమయినది.

7 శౌనక గృహ్యసూత్రము:—యాజ్ఞవల్క్యస్మృతి వ్యాఖ్యయందు విశ్వరూపుడున్నూ, అపరార్క వ్యాఖ్యయందున్నూ, హేమాద్రి కృత చతుర్వర్గ చింతామణియందున్నూ ఈ గృహ్య సూత్రము స్మరింపబడినది. ఈ గృహ్య పరిశిష్టము కూడ అపరార్కమునందు స్మరింపబడినది ఋగ్వేద శాఖలలో నిది యొక శాఖకు చేరిన సూత్రము కావచ్చును. శౌనకోక్తబృహత్కారిక యనుపేర ఋగ్వేద సూక్తముల యొక్క వినియోగాదికమును తెలుపు 20 అధ్యాయముల గ్రంథము పూనా దక్కను కాలేజి లైబ్రరీయందు గలదు ఇండియాయందు ముద్రితమయిన ఋగ్వేద భాష్యము నందు కూడ ఆదియందు ఈ శౌనక కారికలు కొన్ని చేర్చబడియున్నవి.

8. పరాశరగృహ్యసూత్రము:—ఈ పేరుతో నొక గృహ్య సూత్ర ముద్రితము మావద గృహ్య సూత్రోపోద్ఘాతమున గలదు. విక్టరు పుస్తకసూచియందు 'పరాశర గృహ్యసూత్ర' మను పేర నొక గ్రంథనామముగానబడుచున్నది. తంత్రవార్తికము

(పూర్వ మీమాంసా సూత్ర భాష్యమునకు కుమారిలకృత వ్యాఖ్యాన రూపగ్రంథము) నందు వేద శాఖా విభాగ నామములందు "పరాశర బ్రాహ్మణము" అను పేర కానంబడుచున్నది. ఈ గృహ్యసూత్రము బహుశ: ఆ పరాశరశాఖకు చేరినదై యుండవలయును.

9 శార్ఙ్గం గృహ్య సూత్రము -- ఈ గృహ్యసూత్రము బహుశః సామవేదమునకు సంబంధించియుండునని తోచుచున్నది.

10 శ్వేతాశ్వతర గృహ్యసూత్రము.--శైవ ప్రచారిణీ పత్రికా సంపాదకులు తమ కడ "శ్వేతాశ్వతర" గృహ్య సూత్రమను గ్రంథము అముద్రితముగ గలదని చెప్పిరి గాని నేను గ్రంథమును స్వయముగా చూడలేదు.

11 నిదాన సూత్రము--ఈ పేర సామవేదమునకు సంబంధించిన గ్రంథ మొకటి గలదు. శుల్బసూత్రమని మరొక సూత్ర గ్రంథము కూడ లభించుచున్నది. అయినను ఈ రెండు సూత్ర గ్రంథములు గృహ్యసూత్రములుగాని, శ్రౌతసూత్రములుగాని కావని మా విశ్వాసము.

యజుశ్శాఖలలో కపిష్ఠల కఠసంహితయని యొక సంహితయు, అథర్వ శాఖలలో పిప్పలాదశాఖయను యొకటియు వ్రాతప్రతులు ... లభించినట్లు తోచుచున్నది. అట్టి యపూర్వ గ్రంథము లందుబాటులో లేనందున వానిని గూర్చి వ్రాయుట కవకాశములేదు.

మనుస్మృతి, విష్ణు, హారీత శంఖలిఖిత ధర్మసూత్రము లాదియుండెడివియు, ఇప్పుడు గానంబడుచున్న మనుస్మృతి విష్ణు హారీత శంఖ లిఖిత స్మృతి గ్రంథములు ఆ సూత్ర గ్రంథములయొక్క అనుకరణములని ... తలంచెదరు. ఆ పేరుగల కల్ప సూత్రములు కూడ యుండవలెనని వారి యూహ.

ఉపసంహారము

కల్పసూత్రములను గురించి యిచట తెలిపిన లక్షణములును మా దేశము నందు ప్రచారములో నున్న కల్ప సూత్ర గ్రంథములను లభించినంతవరకు స్వయముగ చూచియు, తద్వ్యాఖ్యానముల ... బ్రాహ్మణముల ... వివరించియు వ్రాసియున్నాను. వైద్యనాథీయ ... ప్రకార ... స్మృతి రత్నాకరము ... కల్ప సూత్రములను గూర్చి ... చెప్పబడియున్నది --

"అగ్ని ... సూత్రే ... అథ ... వ్యాఖ్యాస్యామః, 1 బోధాయనం, 2 ఆపస్తంబం, 3 సత్యాషాఢం, 4 ద్రాహ్యాయణం, 5 అగస్త్యం, 6 శాండిల్యం, 7 ఆశ్వలాయనం, 8 శాంభవం, 9 కాత్యాయనం ఇతి నవ పూర్వ సూత్రాణి

1 వైఖానసీయం, 2. శౌనకీయం, 3. భారద్వాజం, 4. అగ్నివైశ్యం, 5. జైమినీయం, 6 వాధూలం, 7 మాధ్యందినం, 8 కౌండిన్యం, 9 కౌషీతక మితి నవాపరసూత్రాణి

అష్టాదశ సంఖ్యాతా ... సంస్కారా ఇతి"

ఇట గలదు. ఇందుగల పూర్వ సూత్రములు, అపరసూత్రము లనుదానికి గల వ్యత్యాసము బోధపడుటలేదు. ఈ 18 సూత్రములలో వ్యవహారములో నున్న యజుర్వేదీయములగు బోధాయన, ఆపస్తంబ, సత్యాషాఢ సూత్రములున్నను, అథర్వ వేదీయ కౌశికసూత్రములున్నను వీనిలో పరిగ్రహింపబడలేదు. తెలిసినంతవరకు సామవేదాది ప్రచారములలో లేని అగస్త్య, శాండిల్య, శాంభవ సూత్రములు మూడు సూత్రములందున్నవి, ... అగ్నివైశ్య, మాధ్యందిన, కౌండిన్యములను నాలుగు సూత్రములు అపర సూత్రములందున్నవి చెప్పబడియున్నవి. ప్రచారములోనున్న సూత్రములను వదలుటకును, ప్రచారములోలేని సూత్రములను పరిగ్రహించుటకును గల కారణము దురూహ్యము. కల్పసూత్రములకు సంబంధించిన గ్రంథములలో అధిక భాగము ముద్రితమే అయియుండలేదు. ముద్రితములయిన గ్రంథములు కూడ విదేశములందు ముద్రింపబడియుండుటచేత ... భరింపరానంత మూల్యముతోనున్నవి. ప్రాచీనమగు వైదిక వాఙ్మయమును సంరక్షించుట యనగా మనయొక్క ప్రాచీన నాగరకతను కాపాడుట యని మనము నేటికి గుర్తెరుగలేదు. పరిపాలకులు విదేశీయులగుటచేత వైదిక ... వ్యక్తికి ... విశేషించి వారు ప్రోత్సాహము చూపర్చజాలరు. మతాచారి ధర్మ సంరక్షణమునకు నున్న, సద్ధర్మ బోధకులైన శ్రీ మచ్ఛంకర భగవత్పాదాచార్యుల వారిచే సంస్థాపింపబడిన ... పీఠముల నలంకరించుచున్న పీఠాధిపతులైనను ... అవకాశము ... గ్రంథములను ప్రకటించుటయో, లేక ... పరిష్కరించి, ప్రాచీన ... నగరములందైనను గ్రంథ భాండాగారము లందు అందరకు పరిశీలనార్థము లభించునటుల ఏర్పాటులను చేయుటయో తమ ... వశ్యక కర్తవ్యముగా చేసెదరుగాక! ఇట్టి ... యత్నము ... అన్నింటికి ... వేద ధర్మ పరిపాలకుడగు భగవాను ... పీఠాధిపతుల ... కలుగజేసి వైదిక వాఙ్మయము నుద్ధరించెడి ... లభింపనట్లు చేయుదురుగాక యని ప్రార్థించుచు విషయాంతరమునందు లేఖిని నియోగించుచున్నాను.

"లోకా స్సమస్తా స్సుఖినో భవంతు"



వాసిరెడ్డీయము

అమరవాది హనుమచ్ఛాస్త్రిగారు, ఎం. ఏ.

[1932 అంగీరస సంవత్సరాదిసంచికనుండి]

వాసిరెడ్డీయ మనునది రెండాశ్వాసములుగల ఒక అముద్రిత గ్రంథము. దీని రచించిన అమరవాది రామకవి గుంటూరు మండలవాసి. సత్తెనపల్లి తాలూకాలోని వాశె మఱ్ఱి అగ్రహార మీయన జన్మస్థలము. సుమారు 78 సంవత్సరములు జీవించి, కాళయుక్తి సం. కార్తిక బహుళ షష్ఠినాడు (1918 సం) దివంగతుఁడైనాఁడు.

ఈ రామకవి రచించిన గ్రంథములలో ముఖ్యమైనవి ద్రౌపదీ పరిణయము, వాసిరెడ్డీయము, కార్తిక పురాణము అను గ్రంథములు. వీనిలో మొదటిదగు ద్రౌపదీ పరిణయము ఎనిమిదాశ్వాసముల ప్రబంధము. భారతములోని ద్రౌపదీ స్వయంవర కథను విస్తరించి ప్రబంధ రూపముగా రచించినాఁడు. ఆధునికులచేఁ గృతములగు ఉత్తమ కావ్యములలో నిది యొక ముఖ్యమయినది. ఈ రామకవి మిక్కిలి ప్రౌఢకవి. కవితాధార ధారాళమయి, మనోజ్ఞముగ నున్నది. శైలి గంభీరమై కవియొక్క కల్పనా చాతుర్యమున కెంతయు ననుకూలముగ నున్నది. గ్రంథములోఁ బాలభాగము నారికేళ పాకమే. ఈ ద్రౌపదీ పరిణయ ప్రబంధము కృష్ణాతీరస్థమయిన ముక్త్యాలపురమునం దవతరించియున్న శ్రీ ముక్తేశస్వామి కంకితము చేయఁబడినది. తత్పురాధిపతియైన శ్రీ రాజా వాసిరెడ్డి భవానీ ముక్తేశ్వర ప్రసాదనాయుఁడు బహద్దర్ మన్నెసుల్తాను జమీన్‌దారు ఈ కృతిని భరించినాఁడు. గ్రంథకర్త గ్రంథాదియందుఁ గృతిభర్తృ వంశమయిన వాసిరెడ్డివారి చరిత్రయంతయు జక్కఁగ వర్ణించియున్నాఁడు.

ఈ వర్ణనతోఁ దృప్తినొందక, తమ వంశ చరిత్రమంతయు ప్రత్యేక గ్రంథముగ రచింపుమని, పై రాజావారి వంశీయులలో నొకరగు వాసిరెడ్డి వేంకటలక్ష్మీ నరసింహనాయుఁడుగారు కోరుటచే వాసిరెడ్డీయ మను నీ గ్రంథమును రామకవి రచించియున్నాఁడు ఈ సంగతినే కవి యిట్లు వివరించుచున్నాఁడు.

"సమ, మత్పూర్వ బుధార్జితా గణిత మాన్య క్షేత్ర భవ్యాగ్రహా
రనిరాయాస సమగ్రజీవను, మహేంద్ర శ్లాఘ్యమాన ప్రవ
ర్తను, నన్నమరవాది రామయను, మేధా దక్షిణామూర్తి సాం
ద్రసవానుగ్రహభా క్కవిత్వ మహిమున్, రప్పించి తా నిట్లనున్.

"శ్రుత వేదాధ్యయనుండు, మాన్యత వచఃకీర్ణుండు, సన్న ప్రదా
త తమోహరుఁ, డయాచకుండు, గిరిశ ధ్యానావధానుండు, వి
శ్రుత శిష్యాగ్రణి యౌ భవద్గురుఁ డహో! సోమేశ్వరాధీశ్వ దీ
క్షితవర్యుండు, తదాత్మజుండవగు నీశీలంబు సామాన్యమే!"

"ఘనవాక్ప్రౌఢిమ, ద్రౌపదీ పరిణయ గ్రంథాది, మావంశవ
ర్ణనముం జేసితివంచు వింటి; మఱియున్ మా ప్రాచ్య రాజ్యంబు, హా
ణనరేంద్రుల్ గయికొంట, దానికగు నానాకారణంబుల్, రయం
బున నీ వొక్క ప్రబంధ మార్యులు లామోదింపఁ గావింపుమా!"

ఇట్లుకోరిన మీఁదట దా నీ ప్రబంధ రచన కంగీకరించితిననియును,

"వాసిరెడ్డి చరిత్రమై వఱలుకతన
వాసిరెడ్డీయ మనఁగ నాహ్వయ"

మొనర్చితి ననియును గవి తెలుపుచున్నాఁడు.

వాసిరెడ్డివారి వంశావళి యంతయు గవి వర్ణించిన రీతి నిట సంగ్రహించుచున్నాము.

విష్ణు పాదోద్భవమయిన నాల్గవ జాతిలోఁ గలిగిన ప్రజ ఋజు మార్గవర్తులై యుండిరఁట. వారినిఁ గాంచి, తమ పెద్దలు "మహాశుభ వైభవశాలి కమ్మా!" అని దీవించిరఁట. అంతటినుండి యది కమ్మజాతియై వర్ధిల్లెనఁట. ఇట్లు తత్కులోత్పత్తి విధానమును జమత్కారముగఁ దెల్పి, ఆ కమ్మకులములో వాసిరెడ్డివా రెట్లు ప్రభవించిరో కవి తెలియఁజేయుచున్నాఁడు.

రెడ్డిరాజులలో ముఖ్యుఁడగు అనవేమారెడ్డి సార్వభౌముఁడు రాజ్యమేలుచున్న కాలములోఁ గమ్మకులములో సదాశివనాయఁడను నొక శూరవరేణ్యుఁ డుద్భవించి యుండెను. ఈతని శౌర్యముఁ గూర్చి విని, అనవేముఁ డాతనిఁ బిలిపించి, యోగ్యత నరసిక్కట్టి, కొంత సేన కధికారిగా నియమించెను. అటుపిమ్మట నొకానొక సమయమున బశ్చిమ దేశాధిపతులు రెడ్డి ప్రభువులపైఁ దిరుగ బాటొనర్చి తా మీయ వలసియున్న కప్పము నెగనైచిరి. అంత వారిపై ననవేముఁడు దాడి వెడలి, వా రొక రాయబారి ముఖమున నాతని కిట్లు కబురంపిరి. "ఇంత సేన వ్యర్థముగా నశింప నేల? మొనగాని నొకని నేర్పఱచికొని, ద్వంద్వ యుద్ధముసేయ నాజ్ఞాపింతము. అప్పుడగు జయాపజయములఁ బట్టి మన గెల్పోటములు నిర్ణయింతము." ఇట్లు వర్తమాన మంపినపుడు, తన సేనయందుఁ దగిన శూరుని నొక్కనినైనను గాంచనేరమి, అనవేముఁ డేమియుఁ బాలుపోక దిక్కులు సూచుచుండ, సదాశివ నాయఁడా పనికిఁ దా నంగీకరించెను.

"అని వేవేగ సదాశివ ప్రభుఁడు దృప్యద్యోద్ధ సన్నద్ధుఁడై
తనతో మార్కొనఁ బూనియున్న రిపుయోధశ్రేష్ఠుతో మోహరిం
చి, నితాంతాహవ మాచరించి, యతనిన్ సింహంబు మత్తద్విపం
బును బోలెం దునిమెన్ హితాహితులకున్ మోదంబుఁ ఖేదంబుఁగాన్"

ఇట్లు

"పెనఁకువ నోర్చి, శాత్రవుల బిట్టరిగాఁపులఁ జేసి, రాజరా
జనియెడి వాసి రెడ్డి కలరార్పఁటఁ దా నల వాసిరెడ్డినాఁ
దనరె సదాశివ ప్రభుఁడు ధాత్రి క్రమంబున వాసిరెడ్డివా
రనఁగఁ దదీయ వంశభవు లందఱు విశ్రుతి కెక్కి రుర్వితిన్"

ఈరీతి వైరుల హతమొనర్చి, తన పేరు ప్రతిష్ఠలు నాపాదఁ జాలుటచే, మిగుల సంతసించి, అనవేమ సార్వభౌముఁడు సదాశివనాయునికి దక్షిణదేశమం దొక కొంత భాగ మిచ్చి, 'రాజా' బిరుద మొసంగి గౌరవించెను. ఇట్లు ప్రభువుచే ననుజ్ఞాతుండై సదాశివనాయఁడు రాజ్యమేలుచుండ, నాతని పూర్వపు వైరులు ఒకానొక రాత్రి నాతని బంధుమిత్రయుతముగ సంహరించిరి. దైవవశమున నెట్లో, ఒక బ్రాహ్మణ పురంధ్రి సాహాయ్యమున నా సదాశివ ప్రభుని పుత్రుఁడు, రెండేండ్ల ప్రాయముగల శ్రీగిరిమల్లిఖార్జున నాయకుఁడు వైరులచేఁ జిక్కక, నిజ మాతామహస్థానమును జేరఁగల్గెను. ఇతని సంతతియే క్రమేణ శాఖోపశాఖలుగా బయలుదేరి, వృద్ధిఁజెంది జగమున వినుతి కెక్కినది. సదాశివ నాయనియందు గౌరవాదరములుగల ఆనాటి ఓఢ్ర కర్ణాట దేశ పాలకులందఱు తమకు గప్పముకట్టు నేర్పాటుమీఁదఁ గొంత భూమిని శ్రీ గిరి మల్లిఖార్జుననాయుని సంతతివారికి 'మిరాశిదఖల్' సలిపిరి.

ఇట్లు వృద్ధిగాంచిన వాసిరెడ్డీయులలో వీరపనేఁడు సుప్రసిద్ధుఁడయ్యె. తనతో సమానులగు వీరులు లే రనునటు లితఁడు 'మున్న భాష్నగరి' పేరిట రాష్ట్రమును బరిపాలించెను. ఇతనికి రాఘవయ్య, చౌదరి రామన్న, చంద్రమౌళి అను మువ్వురు పుత్రులు గలిగిరి. ఒకప్పు డీ ముగ్గురును గొంత దేశము సంపాదింపఁగోరి ఢిల్లీ పాదుషాను బోయి చూచిరి.

"కన, యుష్మాదుష్కహాకు విభ్రము చమత్కారంబులన్, హర్ష పూ
ర్తినిఁ గావించి, తదీశువల్ల నల నందిగ్రామ సీమోనన
ర్తన సర్వంబునకున్ స్థిరంబగు జమీన్‌దారీ మిరాశీదఖల్
ఘనముద్రాధ్వరుదాంకముల్ వడసి వేడ్కన్ వచ్చి, రత్సుత్రభుల్"

తమ స్వార్జితమయిన నందిగామ సీమయంతయు మూఁడు వంతులుగా విభాగించుకొనిరి. పెదవాఁడైన రాఘవయ్యకు మాగల్లువంటును, రెండవవానికి రాఘవపురియును, తృతీయుఁడగు చంద్రమౌళికి చింతలపాటివంటును బాలువచ్చెను.

చింతలపాటివంటున కధిపతియైన చంద్రమౌళి కృష్ణాతీరమున నెలసియున్న ముక్త్యాల రాజధానిగాఁ గొంతకాలము రాజ్యము చేసిన పిమ్మట నాతని పుత్రుఁడు రాఘవయ్య రాజ్యమునకు వచ్చి పరిపాలించెను. ఈయనకు రాజమౌళి అచ్చన్నగారలను పుత్రద్వయము గల్గెను. పెద్దవాఁడైన రాజమౌళి పెద్దకాలము ప్రజారంజకముగ రాజ్యమేలి అమితదానపరుఁడై 'విప్రమ భూదాన చక్రవర్తి' అను బిరుదము గాంచినాఁడు. ఈ రాజమౌళికి శ్రీ చంద్రమౌళియు, నాతనికి రామలింగ వీరన్నప్రభువులను వారలును జనించిరి. జ్యేష్ఠుఁడగు రామలింగశౌరి రాజ్యమేలుచుండ వీరన ప్రభువు సేనాధిపతియై, అన్నను గొలిచియుండె. ఇట్లు పాలించిన రామలింగన్ననరపతి కైదుగురు, రాజమౌళి, లక్ష్మీపతి, రాఘవయ్య, చంద్రమౌళి, వేంకయ్యప్రభుఁడు అనువారలు పుత్రులైరి. వీరిలోఁ బెద్దవాఁడైన రాజమౌళి, యనంతరము తనకు సంతతి

కేమించి, తన తరువాతి తమ్ముని సింహాసనాసీనుని జేసెను. ఇట్లు క్రమానుగతముగ రాజ్యలక్ష్మి రామలింగని వాల్గవ కొడుకగు చంద్రమౌళిని వరించెను. ఈతని ప్రాభవ మునుగూర్చి కవి యిట్లు పలుకుచున్నాడు :—

"అతని ప్రభుత్వవేళకు సమస్త విదర్భ మహోపవర్తనం
బతులిత సార్వభౌమ బిరుదాంకిత హూణ నృపాధికార సం
గతమయి క్రాలఁగాఁ దదధికారవశుండయి, యాతఁ డుర్వి స
ద్వృత గతి వేలఁ దాఁ దనకు ముక్త్యపురం బది రాజధానిగాన్."

ఆ చంద్రమౌళి భూకాంతుడు సుప్రసిద్ధ శివ పూజా ధురంధరుఁడగు చిన వేంకటాద్రిరెఁ గనినాఁడు. పిమ్మట నీ చినవేంకటాద్రి నాయుఁడు ముగ్గురు కొడుకులను గనెను. పెద్దవాఁడు భవాని ముక్త్యేశ్వర ప్రసాదనాయుఁడు. చంద్రమౌళి రెండవవాఁడు. కనిష్ఠుఁడు సదాశివ ప్రసాద ప్రభుఁడు. భవానీ ప్రసాద భూకాంతుఁడు చాలకాలము రాచరిక మనుభవించి, అనేక భూదానము లొసర్చి, రాజ్యము విజయుఁడగు ఉమా మహేశ్వరుని కైవసమొనర్చి, శివపూజా లగ్న మానసుఁడై వేశాంతి గైకొనెను. ద్రౌపదీ పరిణయము సంకితముగావిన దీయనయే యనువంగతి నీ క్రింది పద్యము చాటుచున్నది.—

"అల ద్రౌపదీ పరిణయము
వెలయ మదుక్తకృతి నొంది ప్రియంబగు చిం
తలపాటి గ్రామమునఁ గు
చ్ఛలమాన్యము నా కతం డొసఁగె బహుమతిగాన్"

ఇంతటితో మొదటిశాఖయొక్క చరిత్ర ముగిసినది. కవియును, గ్రుతిభర్తయు సమకాలికు లగుటవలన, నాసయుని చరిత్ర వర్ణించుటకు వీలుకాకపోయినది.

రెండవ వంటున కధిపతియైన చౌదరి రామన్నతిపతి రాఘవపురము ముఖ్య పట్టణముగాఁ జేసికొని రాజ్యమేలినాఁడు. అక్కాలమున నీతఁ డనేక ధర్మ కార్యముల నొనర్చెను. ఈ రాజన్యునకు వీరవేఁడు, రాఘవయ్య, చినపద్మనాభరాయఁడు, చంద్ర మౌళి, రామలింగము, నారసింహప్రభుఁడు ఆను నార్వురు పుత్రు లుదయించిరి. జ్యేష్ఠుఁ డగు వీరననికి వీరశిరోమణియగు సూరయ్యచౌదరి జన్మించి, తండ్రి యనంతరము రాజ్యాధిపత్య మొందెను. ఈతని రాజ్య పరిమితి యిట్లు వర్ణింపఁబడినది:—

"మగఁటిమి నృపంబు గడిమన్నెవరీలు నోర్చి కాంచు న
త్యగుణవదాన్య శిలయుగ మాత్మభవం బగుమండ ముమ్మకా
న్నగరుమ ముమ్మభావ్నగరు నాఁగల నప్పాభవోభయప్రతి
రగురుతరోపవర్తనము రాజ్యము సూరయ చేసె మన్నతిన్"

సూరయ్యకుఁ గల్గిన యిరువురు కొడుకులలోఁ జినవరన్న పెద్దవాఁడు. చిన రామలింగం చిన్నవాఁడు. చిన పరన్న రణకుశలుఁడేకాక నీతికోవిదుండు గూడనై యుండినాఁడు. ఇతని పిదప నీతని యవీయుఁడు చినరామలింగభూపతి ప్రభుత వహించెను.

ఈ చినరామలింగముయొక్క తాతకు ద్వితీయ సోదరుఁడైన చినపద్మనాభము యొక్క కథ యిట ప్రసంగ వశమున వర్ణింపఁబడుచున్నది. ఈయన కొంతకాలము సంపాదింపఁగోరి హైదరాబాదు నవాబుగారిని దర్శించి, శ్రీవారిచే 'సెలాన్గిరి' నడసి,

"హిదుషిహీ మెహార్బా నిట్లు గిల్కొల్పి
చినపద్మనాభుఁ డింపెసయ, తేత
వోలును, సెమగంచిప్రోలు లోనైన నా
నా సీమలకు జమీన్‌దారి నసదు,
మన్నెసవారి సముస్నతి, గడిదుర్గ
పతులచేఁ గొను వర్తదారినసదు,
తెల్ల జెండా, నగల్ దివ్వెటీ, భూచక్ర
గొడుగు 1, నాప్తాని , కూనిసెలవు 2
అలఘు దేశముఖీసరునాతి సటవా
హస్తితురగాది బహుమతు లల నవాబు
వలనఁ గొనెనప్పు, వస్త్రంబు లలవరించి
బ్రాహ్మణావనకారియై ప్రభుత నలిపె."

చిన పద్మనాభము క్షేత్రయాత్ర గావించి, తన విరోధులగు వెలుగుల రామ రాజు మంత్రప్ప మొదలగువారిఁ దునుముటయేగాక వారి కోటల దున్నించి, ఆముదపు వెదలు వేయించినాఁడట! స్వప్నామునఁ దన్నిన పిదప నీతఁడు నైజ దుర్భేద్యమగు చింతపల్లి కోటను గట్టించినాఁడు. ఈతనికి 'వేటపద్మనాథ' నను వ్యవహారము కల దని యది ప్రాప్తించిన విధమును గ్రంథకర్త యిటుల నుడువుచున్నాఁడు:—


"ప్రజాహితవాజ్యుఁ డాతఁడు శరన్నవరాత్ర మహోత్సవార్చితో
దనములఁ గోయు వాజ్యములు ధారుణిమీఁద నరుల్లగట్ట, నె
ట్టన నవి సారంజ్ సెలగుటన్ ఘటియించిరి, వేటపద్మనా
భన్నన సమాహ్వయం బఖిలజాడులు లప్పటినుండి కీర్తిగన్"

ఈ చినపద్మనాథరాయనికి సంతతిలేమి, యాతఁ డర్పించినదెల్ల నతని యన్నగారి మనుమఁడును, రాఘవపురమున కధిపతియైనయట్టి చినరామలింగప్రభువునకు సంక్ర

1. ఇట్టి ప్రయోగముయొక్క సాధుత్వము చింత్యము.
2. కూనిసెలవు అనఁగా, ముఖ్యముగ నిరంకు నధికారము.









గొప్పవారిని నాటకానికి పిలిచినయెడల
[1932 ఆంగీరససంవత్సరాదిపంచికనుండి]

ఇచ్చిన పైకమునకు సంతోషించినారై లకూలి—




[1932 అంగీరస సంవత్సరాదిపంచికనుండి]




Carona





మించెను. అతనికిం గూడ సంతతి లేమిం జేసి, ఆతని రాజ్యమంతయును, అంతగా రెండవ వంటయిన రాఘవపురీ జమీ యాతనిస్సు, మూడవ వంటువారైన రాఘవయ్యగారి వంశీయులకుం జేరిపోయెను.

మూడవ వంటయిన మాగల్లు చేకొని రాఘవయ్యకోవ యిట్లు వర్ధిల్లం బడియున్నది. ఈ రాఘవయ్యకుం బెదపద్మనాభ నాయుడను పుత్రుం డుదయించి సకల జనానుమోదియై, ధర్మకార్య నిరతుడునై, అనేక భూదానము లొసఁగినాఁడు. ఇతనికి పెద రాఘవయ్య, చంద్రమౌళి, నాగన్నచౌదరి, రామన్న, లక్ష్మీపతి, బుచ్చన్న ప్రభువు అను వార్వురు పుత్రులు గల్గిరి. వీరిలోం బెద్దవాఁడు రాజ్య మేలిన పిదప జ్యేష్ఠ కనిష్ఠ న్యాయ మనుసరించి క్రమేణ నాగన్న ప్రభువాయెను. అతనికి రామన్న జగ్గప, నాయుడమ్మ అను ముగ్గురు సుతు లుదయించిరి. జ్యేష్ఠుడగు రామన ప్రభువునకు పాపయార్యుఁడను పుత్రుఁడును, వానికి రామానాయుఁడు, రామనాథబాబు అను కుమార యుగ్మకమును జన్మించె. నాగన్నగారి నాయుడమ్మగారికిం జంద్రమౌళి యను సుతుం డుదయించి, యాతఁడు పిమ్మటం బద్మనాభ రామన్నగారు, జగన్నాథబాబు అను విద్వత్పుత్రులం గాంచెను.

నాయుడమ్మగారికంటెం బెద్దవాఁడైన జగ్గపనాయుఁడు సగుల శూరుఁడు కావుటంజేసి, పెక్కు జైత్రయాత్రలు సలిపి, అనేక సీమలం దన రాజ్యములోఁ గలిపికొనినాఁడు. ఈతని పాలనమునాటికి రెండవ వంటు జమీ కూడ వచ్చి చేరిపోయెను ఈతఁడు వెలిదాత. కవియొక్క జన్మస్థానమయిన బాలెమర్రుగ్రహారము వొసంగిన దీ ప్రభూత్తముఁడే.

ఈ జగ్గపతికే మహామహుఁడయిన శ్రీ వేంకటాద్రినాయఁ డుదయించినది. ఈ రాజచంద్రునిగూర్చి అధికముగాఁ జెప్పనవసరము లేదు ఏలన,

"అతఁ డంఘ్రిఖన్నాసి యగునాఁడె, తన్నాత్మ
యశము దిక్తటముల సంకురించె,
అతఁడు విద్యాభ్యాసి యగునాఁడె, తద్గుణా
వళి తద్జ్ఞజిహ్వనివాసి యయ్యె;
అతఁడు ఖళూరిక సడరునాఁడే తన్న
హమ్ము విద్విట్చర్య లడ్డగించె;
అతఁడు రాజ్యారంభి యగునాఁడె, తద్రిపు
వ్రజ మటవీక్రమారంభ యయ్యె;
రాజమాత్రుండె? దర్పవార్ధకృత తలన
హస్తవిష్యాపదార్పణాజ్ఞ వార్షి
త యవనేద్ధత్త మన్నెసుల్తాను బిరుద
ముద్రిత విభుత్వతతి వెంకటాద్రి నృపతి"

ఈయన కృష్ణాతీరస్థము, గుంటూరు పురమునకు ఉత్తర దూరస్థమునై వెలసి చరిత్ర ప్రసిద్ధమగు అమరావతి పట్టణమును దనకు ముఖ్య పట్టణముగాఁ జేసికొని ధరణిం బాలించెను ఈ కమ్మకులమునం దుద్భవిల్లిన రాజోత్తములలో నీయన కెన యగువా రెవ్వరు లేరనియే చెప్పవచ్చును. సుప్రసిద్ధ శివపూజా ధురంధరుఁడగు నీ ప్రభువు దేవాలయముల కొసర్చిన సేవ అపారమయినది. జీర్ణప్రాయములై మిక్కిలి హీనస్థితియం దున్న పెక్కు దేవాలయముల నుద్ధరించి, వానికి భూవసతి గల్పించి, తన జన్మము సార్థకము చేసికొనినాఁడు. ఇప్పటికిని గన్నుల పండువుగ నీయన విగ్రహము అమరావతియందలి దేవాలయములోని గర్భగృహమున కెదురుగనుండి, దేవదర్శనమునకు వచ్చువారల హృదయ మాకర్షించుచున్నది.

ఈయన ప్రాభవ మింతింత యనరానట్టిది. ఈ ప్రభువు కాలమునాటికి విదర్భదేశమంతయును దురుష్కుల చేతనుండి దాటి, పాశ్చాత్యులను హూణుల (బ్రిటిషువారు) స్వాధీనమాయెను. వారివలన 'యిస్తిమిరారి' నొంది, శ్రీ వేంకటాద్రి నాయుఁడు తన జమీని బరిపాలించినాఁడు. ఈ పద్యము గాంచుఁడు:—

"అమ దుర్గానటీ హంవీర రతిపతి
హాలిలి గజఘటా చక్రవర్తి
జన్నగట్టడియుత్త జట్టిమల్లుఁడు, మన్నె
హంవీర బిరుదు, రాజాధిరాజ
బిరుదు, రాజాబహదరు మన్నె మల్తాను,
4సరు దేశముఖ మహాబిరుదు, రెడ్డి
కర్ణాట నృపరమాకామునుండు, గడిదుర్గ
గండర గండఁడు, కదన విజయ
వీర శంకర జనవహంవీర మన్నె
రాయ పరరాజభీకర రాజచంద్ర

3. ఇట్లు నాయుడు శబ్దమునకు అమ్మ అను పదముచేర్చి పేరు పెట్టుకొను నాచారము ఇప్పుడు గూడ మగవారిలో నున్నది. వాసిరెడ్డి వారిలో నిప్పుడును నాయుడమ్మ అను ఆయన ఉన్నాఁడు.

4 'సరు' అనునది ఇంగ్లీషులోని 'Sir' అను బిరుదమునకుం దెలుగు రూపు.


బట్టలు చింపక తెచ్చిన చాకలి—


సద్ధక్ష వకీలు—


రక్తము రాకుండా క్షౌరము చేసిన మంగలి—


...వు వచ్చక నగయిచ్చిన కంసాలి—

బిరుదుండై వేంకటాద్రి భూవిభుం డొప్ప
జనులు జయవెట్టఁ బ్రాజ్యరాజ్యం బొసర్చె."

ఈ నృపాల శేఖరుం డొసర్చిన దాన ధర్మము లనమానములు. "అఖిలపాల గ్రామ లక్ష్యదుం"డగు నీరాజ సాక్షాత్తు "గోదాన నృగిరాజు". "ప్రతి చండికానవరాత్ర వ్రతాయుత దంపతీ పూజైక ధన్యమూర్తి" యును, "అఖిల పుణ్యస్థలార్థ్యాన్న సత్రస్థాపి" యునై వినుతికెక్కినా డీయన. ఒకా నొకప్పు డీయన మత్స్య పురాణోక్త క్రమంబున హిరణ్య గర్భమహమును గావించి, ఆభర్మ.... వ్రక్కలుచేసి, అర్థులకుఁ బంచియిచ్చినాడు. ఈయన యీవి నెంతని కొనియాడఁగలరు?

"పరమల పాలి జీవనము, సంతత మర్థుం కొంగుమ్రొక్కు, భాస్వరకవిరాజి కుద్గమిత పద్మనిధానము, మిత్రపాళికిన్
భరిత వసూత్కరంబు, బుధసంక్తికి నిమ్మకట కల్పకంబు పో
స్థిరముగ వేంకటాద్రినరదేవశిఖామణియీవి మాయురే!"

ఈ ప్రభూత్తముని గుఱించి యెంత వర్ణించినను దనివి తీఱదు. ఇన్ని పలుకు లేల?

"మనువస్త్రతి మనువో బ్రం
దము; జాహ్నవి కృష ; నందనము నందన; మ
య్యమరావతి యమరావ ;
అమరేంద్రుఁడు వేంకటాద్రియై యతఁడలరెన్"

ఇట్లీరీతి సతులైశ్వర్య భోగంబులఁ దులఁ దూఁగుచుండిన—"ఈ నృపశేఖరున కసవత్యచింత యొకటి గాటముగ సలముకొనినది. కాఁబట్టి కొంతవడికి హితులగు తద్జ్ఞులతో నాలోచించి, తన పితృవ్యుల పౌత్రులగు జగన్నాథబాబు రామనాథబాబు గారలను వరుసగఁ దన పెద్ద భార్యకును, ద్వితీయ భార్యకును దత్తత నలవరించినాఁడు. మృదుని గణమణ్ణుఖలవారి వీ పుత్రద్వయము తమఁ జేరి కొలువఁ బెద్దకాలము గి ధరణి నేలి, తుదకు "అస్త్ర చంద్ర వసు నద్ధవ" హాణ శకాబ్దమందు (1815 ఎ. డి.) పరలోక యాత్రఁ జాలించినాఁడు.

శ్రీ వేంకటాద్రి నాయని యనంతరము జ్యేష్ఠపుత్రుఁడగు జగన్నాథబాబు న్యాయలబ్ధమగు సింహాసన మధిష్ఠించి, లోకరంజకముగఁ బాలింపసాగెను. ఇంతలో శ్రీ వాసిరెడ్డి సంస్థాన సౌభాగ్యాకాశమునందు దురదృష్ట మేఘము లలుముకొన నారంభించినవి. రాజాగారి సోదరుఁడగు రామనాథబాబు హృదయమున సింహాసనము దగులొక్కనఁ జొచ్చినది. అన్న దమ్ముల కిరువురికిని విరోధము పుట్టించుట కిట్టి తఱి యెప్పుడు ప్రాప్తించునా యని కాచికొనియున్న దుర్మార్గులగు వారలకీ యదను పండుగ సమయ మయినది.







భారత శ్రీమంతుని కాలక్షేపము [1932 అంగీరస సంవత్సరాదిసంచికనుండి]

ఇంకేమున్నది? ఇటునైపు కొందఱు, అటునైపు కొందఱు చేరి పురు లెక్కించినారు. క్రోధానలము మెండైనది. ఏక రీతిగాఁ జిగిరి శాఖోపశాఖలుగా విస్తరిల్లియున్న వాసిరెడ్డి వంశ మహా వృక్షమునం దిట్టి మాత్సర్యమను పురువు ప్రవేశించిన తర్వాత, ఈ మహాతరువు ప్రిలిపోవుటలో వింత ఏమి? అభిమానధనులగు శ్రీ రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయఁడుగారి దత్తపుత్రు లిరువురు దమ తగాదా పరిష్కరింపుమని ఆంగ్ల ప్రభుత్వమువారి యందుఁ జేరినారు.

క్రమేణ, వ్యాజ్యపు గ్రంథము చిన్న చిన్న కోర్టులనుండి దాఁటి పై, మద్రాసు హైకోర్టుదాఁక నడచినది. క్రింది న్యాయస్థానములలో గెల్పోటములు పరస్పర మయినను దుదకుఁ బ్రధాన న్యాయస్థానమువారు జగన్నాథునికే జయలక్ష్మి నిని వరించినారు. అంతట మరల సింహాసనారూఢుఁడై జగన్నాథబాబు నిర్విచారముగ ప్రాభవము నల్పుట కారంభించి, తండ్రికిఁ దగిన కొడుకనిపించుకొని, 1825—వ సంవత్సరమున నాకము సేరఁబోయెను.

అన్న యిట్లు మృతి నొందగానే, అపరిమితానందభరితుఁడై రామనాథబాబు సింహాసన మాక్రమించెను. కాని ఎక్కువకాల మీ యానంద మనుభవించుట విధి ఓర్వలేకపోయెను. పట్టుమని పదిమాసము లాతఁడు రాజ్యపాలన మాచరించెనో లేదో, "లేటు జగన్నాథబాబు" గారి జ్యేష్ఠ మహిషి, అచ్చమ్మగారు రద్దు దగిలి, మరల వ్యాజ్యము లోనికి దింపెను. ఇట్లు వీ రిరువురు రచ్చలకెక్కి పోరాడుచుండ, ద్వితీయభార్యయగు రంగమ్మగారు పరిస్థితి నధఃకరించి, తన దత్తపుత్రుఁడగు లక్ష్మీపతినాయనికే రాజ్యము రావలయునని తాను గూడఁ బోరాటములోనికి దిగినది. ఈ విధమున వీరు మువ్వురు ధనవ్యయ మెంతేని లెక్కసేయక, పరస్పరవిజిగీషువులై వాదోపవాదములు సల్పుచుండిరి.

ఇది యిట్లుండ, ఈ తగాదా పరిష్కరింపఁబడువఱకు సంస్థానము ప్రభుత్వమువారి 'తణికీ' క్రింద నుంచఁబడినది. ఇందువలన పరియైన నాథుఁడులేమి, రాజ్య మరాజక మాయెను. జగన్నాథుని జీవితాంతమువఱకు, పేష్కస్తులో నొక్క పైసయైనను బాకీపడని వాసిరెడ్డి వారి సంస్థాన మా భూకాంతు ననంతరము, క్రమేణ ఋణగ్రస్తమాయెను. అయిన వారసులు మువ్వురు కోర్టులంబట్టి తిరుగుచుండ, సంస్థాన నియుక్తులును, పై పరామరికకై నియుక్తులైన ఉద్యోగిగణమును జేరి ఎవరి చేతి కందిన రీతిగా వారు దోచుకొనుటలో నాశ్చర్యమేమి? ఏయేట కిస్తీ ఆయేఁడు చెల్లుబడి కానందున, ప్రభుత్వము వారికి సంస్థాన మెంతయో బాకీపడెను.

"అయ్యెడ బహుధా చరితం
బయ్యె ప్రభుత్వంబు; కుట్ర లనవరతము మెం
డయ్యెన్; మాంద్యగ్రస్తం
బయ్యెన్ దొరతనము; నెలతియయ్యెన్ బొట్టున్."
"ఆ వాసిరెడ్డి రాష్ట్రము
నాపెర నక్క అనుపలన వైభవహీనం
బై పలరె; నౌర్వశేయుని
చే నెంచఁ బీల్చఁబడు తోంటి సింధువు మాడ్కిన్."

ఇట్లుండ, మూలుగు నక్కపైఁ దాటికాయ పడువిధమున, దేశములో దుర్భిక్ష మొకటి సంప్రాప్తించెను. దీనిచే సిదర్భ దేశమంతయు గగ్గోలుపడి, పీనుగుల పెంటయాయెను. వివిధ సంస్థాన ప్రభువులు 'కేచిరాకు' నందిరి. ఎల్లయెడల నాంగ్ల ప్రభుత్వమువారికిఁ జెల్లవలసిన పేష్కస్తు లొట్టి నిలువబడిపోయినవి.

ఇట్టి విషమ పరిస్థితులలోనే 1831 వ సంవత్సరము మార్చి నెలలో హైకోర్టు వారు వాసిరెడ్డివారి దావాను బరిష్కరించి వైచిరి. అదృష్టవశమున రామనాథునికే మరల ప్రాభవమునల్ప భాగ్య మబ్బినది. కాని ఈ పర్యాయ మాతఁడు రాజైనను గాకున్నను నొకటియే యయ్యెను. ఏలయన నీతడు వీయన పేరునకు మాత్రమే రాజు. ప్రభుత్వమువారి బాకీ చెల్లుబడియగు పర్యంతము 1200 రూపాయల మాసభృతి గైకొనుచు నీయనకు ప్రభుత్వమువారి నియుక్తులే రాజ్యము సేయవలసి వచ్చినది.

ఎట్లయినను రాజ్యమనునది లభించెఁగదా యని సంతోషించి రాజ్యపాలనము సాగించుచుండ, పితూరికాం డ్రూరకుండ లేకపోయిరి. రామనాథునిమీఁద లేనిపోని నేరములు గల్పించి గవర్నమెంటున కెఱుక పఱచిరి. దీనిఁ గాంచి, సకల విషయములు కూలంకషముగ విమర్శించి, ఏ యే సంస్థాన మెంతెంత చెల్లింపవలసియున్నదో అవని నిర్ణయించుటకుగాను, సర్కారువారొక విచారణ సంఘమును వాల్టర్ ఇలియాట్ (Walter Elliot) అను వారిని నాయకత్వముక్రింద నేర్పాటుచేసి పంపిరి. ఆయన వా జమిటీ వచ్చి, విచారించినట్లు విచారించి, పేష్కస్తు యెమాత్రము చెల్లిపరచమియు, సర్కారువారు సంస్థానములను దమ క్రిందికిఁ దీసికొనుటయె మేలనియు, వాసిరెడ్డి వారలకుఁ గేవల మొక లక్ష రూప్యముల భరణము (Allowance) ఏర్పాటు చేయవలయుననియు రిపోర్టు చేసినది.

ఆహా! ఎంత సంభవించినది! తర తరములుగ నద్భుతముంటిన వాసిరెడ్డివారి ప్రాభవము, శ్రీ రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయఁడు బహద్దర్ మన్నెసుల్తాను ప్రభువువారు నల్పిన దశతఁ గ్రామాధిపత్యము కుంటుమార్గ మేమియుఁ బ్రభుత్వమునకు పోయినది. సంస్థానమంతయు గవర్నమెంటుకే గలిసిపోయి, రామనాథ ప్రభువులకు, సర్కారు దయానుసారముగ జీవన భృతి యేర్పడినది. నేఁటివఱకు, వారి వారి "భరణము" ల ననుభవించుచు వాసిరెడ్డి వంశజులు కాలక్షేపము సేయుచుండిరి.

ఆనాఁడు హైకోర్టువారు, తన వృత్తిని దత్తత పద్దునెచ్చి, రాజ్యము, రాజ్య





ఆ! శకుంతలేనా? అవును. అది నిజం. రాజేష్ టెక్స్‌టైల్స్ వారిచే నేయబడిన బట్టలు ఎంతో మన్నికగాను, ఆకర్షణీయముగాను వుంటాయి.

[illegible]

రాజేష్ టెక్స్‌టైల్ మిల్స్ లిమిటెడ్

బొంబాయి - 13



లోహియా గ్రూప్ ఎంటర్‌ప్రైజ్

తాళున కిచ్చినందుల కై రంగమ్మ, ఊరకుండలేక శ్రీమీ కౌన్సిలునం దప్పీ లొనర్చి నది. అది అప్పట నవేక వర్షములుగాఁ బడియుండి, తుదకు 1846 వ సంవత్సరమున విచారణకై గ్రహింపఁబడినది. 1848 వ సంవత్సరము మార్చి నెలలోఁ బ్రైవీ కౌన్సిలువారి తీర్మానము భారతదేశమునకు వచ్చి రంగమ్మకు జయ మొసంగినది రామనాథుఁడు హక్కుదారు కాఁడనియు, జగన్నాథబాబున కనంతర మాతని దత్తపుత్రుఁడని విశ్వయింపఁబడిన శ్రీ లక్ష్మీనృసింహనాయఁడే నిజమగు నధికారి యనియు నటు తీర్మానించిరి.

దీని ననుసరించి అంత పర్యంతము రామనాథునకుఁ జెందుచుండిన వేయి రూపాయల మాసభృతి, లక్ష్మీనృసింహనాయని కేర్పాటు చేసిరి. మద్రాసు ప్రభుత్వమువారు లక్ష్మీనృసింహనాయఁడు నంతటితోఁ దృప్తిఁబొందక, తమ సంస్థానము తమకు వచ్చునట్లు చేయవలసినదని పార్లమెంటువారికి విజ్ఞాపన మంపిరేని, రద్యము లేకపోయిన తర్వాత చెప్పట మండిన నేమియని, సపరివారముగ స్వదేశము విడిచివచ్చి, చోళ మండలాంతర్గత కాంచీపురమునం దేకామ్రనాథుని సన్నిధిని, రాజ దరిద్రునట్లు గౌరవ ప్రదముగఁ గాలము గడపసాగెను. తన రాజ్యము పోయినను, రాజశీలము మాత్రము పోనీక, అనేక దాన ధర్మాది సత్కార్యము లాచరించి, వంశ గౌరవము నిలువఁబెట్టినాఁడు.

ఈ భూజానికి, లక్ష్మీనృసింహనాయఁడు జన్మించి, తండ్రినిమించిన కొడుకాయెను. తండ్రిగారివలెనే, ఈయునుగూడ నేకామ్రనాథుని కనేక విధముల కైంకర్యము నడపినాఁడు. ఈయనయే ఈ కృతికర్త. జనకునివలెఁ బార్లమెంటువారి కీయనయు నొక విన్నప పత్ర మంపినాఁడు కాని, ఫలిత మొక్కటియు యైనది. ఈయన కోరిక ప్రకార మీ వాసిరెడ్డీయమును రామకవి 1891 వ సంవత్సరమున విరచించినాఁడు.

"సితకర విధి కరి శశి వ
ర్జిత హాయనాబ్దమున వాసిరెడ్డీయాఖ్యాం
చిత మేతద్వ్యవహార వ
రితము నృసింహాధిపు వాఙ్మఁ గృతిసేయఁబడెన్."

ప్ర భు త్వ ము వా రి వ్యా య దృ ష్టి

ఈ గ్రంథములో కవి తత్తత్సందర్భానుసారముగ ప్రభుత్వమువారిని, వారి ప్రభుత్వమును వేనోళ్లఁ బొగడి, తన రాజభక్తి యంతయుఁ జూపియున్నను, మొత్తముమీఁద నీ వాసిరెడ్డివారి సంస్థానమునకు ప్రభుత్వమువారు నల్పన యువాదరణమును వెల్లడించినాఁడు. అనేక లక్షల ఖరీదుసేయు వాసిరెడ్డి సంస్థానము నేకోలది వెలకో తీసికొనవెంచి, ఈ ప్రభుత్వమువా రితర దేశాధీశుల నీ నేలకు వెలవెట్టకుండ నాటంక పఱచిరి.

"అందు వాసిరెడ్డి నయున యొస్టేట్ల 'నా
బాది' యయిన పిదప వారమల కొ
సంగదలంచి యుపుడు సర్కారున నమూదు
సఱతు మెవరు నిలువ పాడవందు."

"అని బట్టీకాంద్ర కార్తరు
దవరిని కృష్ణాఖ్యయోరుతట కనుదవ
ర్తనము లై దై దుసేతకుఁ
గొనరి ఖరీదులు ఘటించి కుతలార్యకృతే"

ఇఁక నీని యనునయము చూడుఁడు!

"... ..చిరకాల పిర్యికార్జిత రాజ్యము నశించె
గద నేటితో నని మది వగవకుఁ
డిక నాటిదు కప్ప మెల్లఁ దీరవతోన
మా నరిబడిమంలు మాకు నిత్త
మని 'యిహాయితు నామాల' బనిచి మరల
వారమల కీయదలచి సర్కారు క్రిందఁ
దిర్చుమన్నారము బళాయ పెల్లుదమక
నెన్న రియాస్తి వెంకాడ నెనఁగదమము."

"హేటలు పెట్టవచ్చిన నృపాలురఁ బాటలు పెట్టకుండ నే
ర్పాటొనరించి, యింత మంత్రకయు మేమనకుండ ముందిడన్
మాట కరారొనర్చి నెన మా బహుకోట్ల ఖరీదు సేయు నె
స్టేటొక యొద్దుసేఁ దెలుకేసి దివాణ మయారె సేకొనెన్."

విచారణ సంఘమునకు నాయకుఁడుగా వచ్చిన వాల్టరు ఇలియాట్‌దొర చెప్పిన విధానమైనను అమలునకు రాకపోయెను. ఆయన వాసిరెడ్డివారి వంగడమునకు మొత్తముమీఁద నొక లక్ష రూపాయలు 'ఇనాము' నీవచ్చునని అభిప్రాయపడిరి గదా! ఇందులకు బదులుగాఁ గొన్ని వేల రూప్యములు భృతిగా నేర్పడినవి.

ఎట్టి సంస్థానమున కెట్టిదశ పట్టినది! అహా! "......ఏడు, లక్షల పై చిల్లర, సెక్కపై, దశశత గ్రామాశ్రిత ప్రాభవం, బలరారించిన మేటిచీన్ లవణ సాహో! వేయి రూపాయలా?" అని పాపము రామనాథబాబు కన్నీరు పెట్టుకొన్నాఁడట.

గ్రం థ ర చ నా వి ధా న ము

ఈ వాసిరెడ్డీయములోని కవిత్వమునకును, మిగిలిన పుస్తకములలోని కవితా రీతిని గొంచెము భేదము గలదు. ఈ కృతిలోఁ గూడను ప్రథమాశ్వాసమంతయుఁ బ్రౌఢముగ నొక్కనే రచింపఁబడియున్నది. ద్వితీయాశ్వాసము మాత్ర మట్లుగాదు.

సహజముగా రామకవిగారిది కొంచెము క్లిష్టమయిన కవిత్వము. కొన్నిచోట్ల నన్వయ కాఠిన్యము గూడ సంభవించుచున్నది.

ప్రథమాశ్వాస మంతయు ఉద్దామమగు గ్రాంథిక పద విబద్ధమయి అలరుచున్నది. పెక్కుచోట్ల నలంకారములు, కల్పనాచమత్కృతులు నెక్కుచున్నవి. ఇందులోని విషయ మంతయు వంశావళియొక్క వర్ణన మేగాన, కవి తన పాండిత్య నిట నిర్వహించుట కష్టంతర మేమియు లేకపోయినది. పెండ్లి వర్ణనలు రచించుటయందు దీయన కమిత ప్రీతి. ఒక్కొక్క రాజుయొక్క చరిత్రము వర్ణించు సందర్భమున బెద్దవాదిమ ప్రసిద్ధ తార్కికుల సమర్థించినాఁడు. ఈయన కవిత్వమునఁ జెప్పఁదగినది యొక చమత్కారము సందర్భానుసారముగ నే నెత్తి వ్రాసిన వ్యక్తులే తెలియఁజేయుచున్నవి.

మహాకవుల గ్రంథములందుగల పద్యముల యాశయముల గ్రహించుకొని, అమాదిరి పద్యముల రచించుట యనిన ఈ కవికి మిక్కిలి ప్రీతి. విదర్శనమున కీ సీసపద్యము జూడుఁడు—

"అగనాళోగ ఫోగసభవంబున
నేరాజ పాయఁజా నేడంచు;
సక్రాంత విక్రాంత శ్రీ ధురీణత
నేమనం దాపఁజు నెగ్గలాడు;
దృఢ భుజోత్తేజిత తేజ పరంపర
నేయినం దాయను నేనగించు,
సంధానుసంధానబంధూభవచ్ఛక్తి
నేసరుం దా నరు నీనడించు

ఆ వె. సతఁడు బంధురోన్మదాత్యంత పరిపంథి
గంధ సింధు రౌఘ సింధురారి
వెలయు వాసిరెడ్డి వేంకటలక్ష్మీనృ
సింహ నాయఁ డగిన షోగుండు"

ఇట్లనేకములు చూపవచ్చును.

ఈయనకుఁ గల అలంకార ప్రియత్వ మొకప్పు డతిమాత్రమై అన్వయ కాఠిన్యములోనికి దింపుచున్నది. అలంకారములలోఁ గూడ శ్లేష గర్భితమయిన దీయన కెక్కువ నచ్చును. ఇది దిఙ్మాత్రముగ మాపింతును. ఈ క్రింది పద్యములోని శ్లేషఁ గాంచుఁడు:

"కరియే యసీఁదు సంగతి? తలోడకు దాం
దియును మాతంగికాప్తి విడఁడయ్యె
హరియేమి ప్రియ్యమకరుఁడు? వృద్ధుం డయ్యె
నెద భుజంగాప్తి నదలఁడయ్యె
సిరియే, అపంక సంభవుఁడు? ముదుకం డయ్యెఁ
బారదారిక వృత్తిఁ బాయఁడయ్యె
గిరియే యకూటి? దుస్తరవయః క్రముఁడయ్యె
మతి రంకువర్తనో మానఁడయ్యె.
ననుచుఁ గరి హరి సిరి గిరులనా హసించి
పృథివి, వేడ్క నవారణవిభు వశేష
భోగి యక్షయ సౌకర్యపూర్ణుఁ డనఁగ
ముద్రి యగు వేంకటాద్రి ప్రభుని వరించె."

ఒక్క పద్యములో నెన్ని యలంకారములు! శ్లేష, విరోధము, క్రమము మొదలైన వన్నియు నిం దిమిడియున్నవి.

ఇట్లెన్నియేని గనిపించుచున్నవి. పారిజాతాపహరణములోని నృసింహస్తుతిపరమగు పద్యమును మనమునం దిడుకొని, ఈ రామకవి యెట్లు ప్రతిబింబమును గల్పించినాఁడో గమనింపుఁడు:—

"సాంద్ర ప్రదోష సంజాతుం డగుటఁజేసి
పుణ్యోదయ క్రమంబు వెలయింప
జన్మ ప్రదేశ నాశకుఁడయి పుట్టుట
జన్మభూములకు స్వాస్థ్యంబు నెఱపఁ
గౌరుషంబు కోలంతఁబడి ప్రవర్తిల్లుటఁ
బరిపూర్ణ పౌరుష స్ఫురణ నొడ
శస్త్ర చాతురి నరిజయ మొందఁజాలి
శాస్త్ర చాతురి పరిజయము నొందఁ

౧. రంకువర్తన—ఇది సంస్కృత సమాసము. రంకు అనగా నొకవిధమగు ఇఱ్ఱి. అట్టి దానియొక్క సంచారము కలిగియుండుట అని యొక అర్థమును, రంకు వర్తన మన వ్యభిచార మనియు నీరెం డర్థములు కవ్యభిప్రేతములుగాఁ దోచుచున్నవి. కాని రెండవ అర్థమునఁ శకటరేఫముకాని సాధురేఫము కాదు.

ఆపస్తంబుఁడు

పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్య శాస్త్రిగారు

[1932. ఆంగీరస సంవత్సరాదిసంచికనుండి]

శ్రు. నమ ఋషిభ్యో మంత్రకృద్భ్యో మంత్రపతిభ్యః.

తా. మంత్రములం జేసినట్టియు, సంప్రదాయ ప్రవృత్తిచే మంత్రములం బాలించు నట్టియు ఋషులం కొఱకు నమస్కారము.

విజ్ఞాన ధురంధరులగు మహర్షులకు మన భరతఖండము పుట్టినిల్లు. అందు భారత దాక్షిణాత్యులగు నాంధ్రజాతిలోని విజ్ఞాన ధురంధరులలో "ఆపస్తంబుడు" అగ్రగణ్యుడు. కుమారిల భట్టాచార్యుడు, విద్యారణ్యాచార్యుడు, పండితరాయుడు, ఆంధ్ర జాతి పండితులలో నున్న కెక్కినవారై యాంధ్రేతర దేశములలోఁ బ్రసిద్ధి నొందిన వారయ్యు, ఆపస్తంబునివలె మహర్షిత్వము నొందినవారుగారు పాణిని మహర్షిచే మహర్షి యనిపించుకొని పరాశర యాజ్ఞవల్క్య స్మృతులలోఁ జేర్కొనఁబడిన ధర్మములు గల యాపస్తంబుడు గల యాంధ్ర జాతి పొగడఁదగిన జాతి యనఁదగును. ఆపస్తంబునితో సమానుఁడగు మహర్షి యాంధ్రులలో మరియొక్కఁడు కలఁడా? అట్టి యాపస్తంబుఁ డెప్పటివాఁడు? ఎచ్చటివాఁడు? అప్పటి యాచార పద్ధతు లెట్టివి? వాని విజ్ఞాన మెట్టిది? వీనిం గూర్చి నా శక్తి కొలఁది వ్రాయుచున్నాను.

ఆపస్తంబుని కాలము

ఈకాలమున మన వాఙ్మయములోని ప్రతి యంశమును పాశ్చాత్యులే ముందుగఁ బరిశీలించి మనకు మార్గదర్శకు లగుచున్నందులకు కొక ప్రక్క సంతోషమును, మనవారి యౌదాసీన్యమున కొక వంక సంతాపమును నొందవలసియున్నది. మన వేద చతుష్టయమును నాంగ్లీకరించిన "గ్రిఫిత్తు" వలె, మన ఋగ్వేదమును ముద్రించుటకు సంపాదకుఁడగు "మాక్సు ముల్లరు" వలె, మన యాపస్తంబ ధర్మ సూత్రముల నాంగ్లీకరించుటకు జర్మను జాతిజుఁడగు "బుల్హరు" దొర కారకుఁడయి యున్నాఁడు. బుల్హరుగారు తమ యాంగ్లీకరణ ధర్మ సూత్రపు పీఠికలో నాపస్తంబుని కాలముఁగూర్చి విపులముగఁ జర్చించి యాపస్తంబుఁడు ప్రసిద్ధ వ్యాకరణ శాస్త్రకర్తయగు "పాణిన్యాచార్యున" కించు కించు సమకాలికుఁడై క్రీ. పూ. పంచ శత వత్సర ప్రాంతపువాఁడై యుండునని నిశ్చయించియున్నాఁడు అనఁగా పాణిన్యాచార్యులును క్రీ పూ. ఆయిదవ శతాబ్దపువాఁడనియు, ఆపస్తంబుఁడు నప్పటివాఁడేయనియు బుల్హరుగారి తాత్పర్యమై యున్నది. మఱియు బుల్హరుగారు ఆపస్తంబుఁడు క్రైస్తవ శకారంభమున నుండునేమో యని కూడ సమర్థించినారుకాని వారిచ్చిన యాధారములే వారిని బాధించుటచే నాపస్తంబుని క్రీ.పూ. 500 సంవత్సరములకు వెనుకకు నెట్టకొనిపోయినారు. అ నెట్టివేయుటకుఁ గల కారణములు:—

(1) పాణిని వ్యాకరణమున కందుబాటుగాక "ప్రాతిశాఖ్య" (వేదములోని శబ్ద నిష్పత్తిని జేయు వ్యాకరణము) చేతనే నిష్పత్తిం జేయఁగల పదముల నాపస్తంబుఁ డుపయోగించుట.

(2) తరువాత బ్రాహ్మణ ఛాందోగ్యోపనిషత్తులలోఁ జేర్కొనఁబడిన "శ్వేతకేతువు" అను ఋషిని "అవరులలో" (చిన్నవారలలో) జేర్చుట—అనునవి ముఖ్యములు.

పై రెండంశములఁ గూర్చి యించుక విచారింతము. ఆపస్తంబుఁడు పాణిన్యాచార్యుని స్మరింపలేదుగాని పాణిన్యాచార్యుఁడు ఆపస్తంబుని మహర్షిగానె యెఱిఁగి యుండుటచే బాణిని మహర్షి కంటె చాల ప్రాచీనుఁ డనవలసి యుండును. చూడుఁడు: అష్టాధ్యాయి 4—1—100 (బిదాదిగణము). అందు భరద్వాజాదులతో నాపస్తంబుని గలిపియె శంకోక్తిగఁ జెప్పియున్నాఁడు. కాని యా 'బిదాదిగణము' లో ఋషులు కానివారు గూడ చెప్పఁబడుటచే గొందఱు సందేహము నొందవచ్చును. పాణినియొక్క యష్టాధ్యాయిలోని గణములన్నిటికి వత్యుత్తమమగు "గణరత్న మహోదధి" యను నిఘంటువును వర్ధమాన పండితుఁడు క్రీ. శ. 1139 సం. రమున రచియించియుండెను. అందు బిదాది గణములోని యాపస్తంబ భరద్వాజులు మహర్షులనియె వ్రాసియున్నాఁడు. ఈ పాణిని నెప్పుడ యాపస్తంబ శబ్దమును బుల్హరుగారు చూచియుండలేదు. ఇంతమాత్రమే కాదు. పాణిన్యాచార్యులు తన యష్టాధ్యాయియొక్క "కృశాశ్వాది" గణములో పరాశర శబ్దమును గ్రంథకర్తృపరముగఁ జెప్పియున్నాఁడు. ఆ సూత్ర ప్రకారము పారాశరియనునది గ్రంథ మర్థమగును. అది పరాశరస్మృతి యనవచ్చును పరాశర స్మృతిలో ధర్మశాస్త్రకర్తయగు నాపస్తంబుని ధర్మశాస్త్రము పేర్కొనఁబడెను. చూడుఁడు—

శ్లో. శ్రుతా మే మానవా ధర్మా వాసిష్ఠాః కాశ్యపా స్తథా,
ఆపస్తంబ కృతా ధర్మాః శంఖస్య లిఖితస్యచ—ఆచారకాండ, 14 శ్లో.

తా. (వ్యాసుఁ డిట్లు పరాశరునితో ననుచున్నాఁడు.) "ఓ తండ్రి నేను మనువుచే, వసిష్ఠునిచే, కశ్యపునిచే, ఆపస్తంబునిచేఁ జేయఁబడిన ధర్మములను, శంఖునియొక్క, లిఖితునియొక్క ధర్మములను వినియుంటిని" అని చెప్పియున్నాఁడు. ఇందువలన పరాశర స్మృతి పుట్టుటకుఁ బూర్వమె యాపస్తంబుఁడు ధర్మ సూత్రములను రచియించెనని స్పష్టమగుచున్నది. ఇంతమాత్రమె కాదు. యాజ్ఞవల్క్య స్మృతికి మనుస్మృతితో సమానమగు గౌరవము దాని ప్రాచీనతచేఁ గలిగియున్నది. ఆ స్మృతిలోఁ గూడ నిట్లు గలదు—

శ్లో. మ న్వత్రి విష్ణు హారీత యాజ్ఞవల్క్య శవోంగిరాః
యమాపస్తంబ హారీత కాత్యాయన బృహస్పతీ
పరాశర వ్యాస శంఖ లిఖితా దక్ష గౌతమాః,
శాతాతపో వసిష్ఠశ్చ ధర్మ శాస్త్ర ప్రయోజకాః-యాజ్ఞవల్క్య స్మృతి.

తా మనువు, అత్రి, విష్ణువు, హారితుడు, యాజ్ఞవల్క్యుఁడు, ఉశనుఁడు, ఆంగిరసుఁడు, యముఁడు, ఆపస్తంబుఁడు, కాత్యాయనుఁడు, బృహస్పతి, పరాశరుఁడు, వ్యాసుఁడు శంఖుఁడు, లిఖితుఁడు, దక్షుఁడు, గౌతముఁడు, శాతాతపుఁడు, వసిష్ఠుఁడు అనువారలు ధర్మశాస్త్రవేత్తలు

ఈ యంశముల నొక యాజ్ఞవల్క్య శిష్యుఁ డెవరికో చెప్పియుండెనని విజ్ఞానేశ్వర పండితుఁడు తన యాజ్ఞవల్క్యస్మృతి వ్యాఖ్యయగు "మితాక్షరి" లో వ్రాసియున్నాఁడు అందువలన నాపస్తంబుఁడు క్రీ. పూ. 5 వ శతాబ్దమునకుఁ జాల పూర్వపువాఁడనుట స్పష్టము ఇపుడు జాప్రించు పరాశర యాజ్ఞవల్క్య స్మృతులు క్రీ పూ. 6 వ శతాబ్దములోపున రచింపఁబడియుండునని కొందఱును, అంతకు పూర్వపువే యని మఱికొందఱును తలంచుచున్నారు. కౌటిల్యుఁడు (క్రీ పూ 320) పరాశరుని ప్రాచీనాచార్యుఁ డనె. శ్వేతకేతువు నవరులలోఁ జేర్చియుండుటచే శ్వేతకేతువుకంటె నాపస్తంబుఁడు పెద్దవాఁడేమోయని బుల్హరుగా రనుమానించినారు అదియు నసంభవమే యగును. కారణ మేమనఁగా ఆపస్తంబుఁడు శ్వేతకేతువు నవరులలోఁ జేర్పలేదు తనకాలమునం దుండిన యవరులలోఁ గొందఱు శ్వేతకేతువువలె స్వల్పకాలము బ్రహ్మచర్య నియమముల నాచరించియె పూర్వ పుణ్య విశేషముచే వేదర్షులగుచున్నా రనివాఁడు. చూడుఁడు: ఆపస్తంబ ధర్మ సూత్రము, 1—5.

సూ. నియమేషు తపశ్శబ్దః.

తా. బ్రహ్మచారి ఆచార్యాధీనుఁడై చేయవలసిన నియములకే తపశ్శబ్దమని వాడఁబడును.

సూ. తదతిక్రమే విద్యాకర్మ నిస్రవతి బ్రహ్మ సహాపత్యా దేతస్మాత్.

తా. అట్టి తపస్సు నతిక్రమించుటచే విద్యాకర్మ వ్యాపింపదు దీనివలన బ్రహ్మవిద్యను పిమ్మట తన కుమారుని గూడ బ్రహ్మచారి పొందింపలేఁడు

సూ. గర్తపత్య మనాయుష్యంచ.

తా నియమమును దాటింపక విద్యాగ్రహణమును జేసిన యెడల "శ్వభ్ర", మను నరకమునఁ బడును. ఆయుర్దాయము గూడ తగ్గును.

సూ. తస్మా దృషయో వరేషు న జాయంతే నియమాతిక్రమాత్.

తా. అట్టి నియమములను నడపకపోవుటచేతనే యిప్పటివారి యందు (కలియుగమున వర్తించువారియందు లేక చిన్నవారియందు) ఋషులు పుట్టుచుండుటలేదు.

సూ. శ్రుతర్షయస్తు భవంతి కేచి త్కర్మఫలశేషేణ పున స్సంభవే.

తా. కొందఱు కర్మ ఫల శేషముచేత, పునర్జన్మము నొంది యిపుడును వేదర్షులై పుట్టుచున్నారు. (అనఁగా పూర్వ జన్మమున నియమము ననుసరించి యథోక్త బ్రహ్మచర్యము జేసి వేదర్షులై తత్ఫల శేషము ననుభవించుటకుఁ బునర్జన్మము నెత్తి యిపుడు బ్రహ్మర్షులగుచున్నారు. దీని కుదాహరణ మేమనగా)

సూ. యథా శ్వేతకేతుః.

తా. శ్వేత కేతు వెట్లో అట్లు. శ్వేత కేతువనువాడు "ఉద్దాలక ఋషిపుత్రుడు. అతడు పండ్రెండేడులు వచ్చువఱకు విద్యాభ్యాసముఁ జేయక, తండ్రి యట్లుండుట యుక్తముగాదని బోధింప, గురుకులముం జేరి పండ్రెండేడులు మాత్రమే నియమములు జేసి సాంగచతుర్వేదియై యిరువది నాలుగేండ్లు వచ్చునప్పటికి తన యింటికి వచ్చెను. అనఁగా ప్రతి వేదమును శాస్త్రము ననుసరించి పదిరెండేడులు చొప్పున మూడు వేదములు, ముప్పదియాఱేం డ్లభ్యసింపవలసియుండఁగా శ్వేతకేతువు వేదముల నన్నిటిని పండ్రెండు వత్సరములలోన నేర్చి వచ్చియున్నాడు అట్లే యిప్పటి వారలలోఁ గొందఱు పూర్వ పుణ్య విశేషమున స్వల్పకాలములో సాంగవేదవేత్తలై వేదర్షులగుచున్నారని తనకాలపు వృత్తాంతము నాపస్తంబుడు తన ధర్మ సూత్రములలో వ్రాసియున్నాడు.

పై సూత్రములోని శ్వేతకేతూదాహరణము ఇంతకుఁ బూర్వము చెప్పఁబడిన యవరులకై యీయుండుటచే బుహ్లరుగారు శ్వేతకేతు వాపస్తంబునికంటె చిన్నవాఁ డగుటచేతనె యట్లు వ్రాసియున్నాఁడనిరి. కాని పై సూత్రమునకు "హరదత్తాచార్యుఁడు" తన యుజ్జ్వలా భాష్యమున ఛాందోగ్యోపనిషత్తులోని వాక్యముల నుదాహరించియుండుటచే నాపస్తంబుఁడు ఛాందోగ్యముఁ జదివి తత్ప్రతిపాదితుఁడగు శ్వేతకేతువునే తన కాలమున నుండిన కుశాగ్రబుద్ధిగల యొక ప్రతర్పిం గాంచి శ్వేతకేతువువంటివాఁ డప్పుడప్పుడు పుట్టుచుండునని వ్రాసియుండరాదా? నేనొక యేకపత్నీ వ్రతస్థుఁడగు మహారాజును మెచ్చుచు వంచుకొని 'రాజులకు పరస్త్రీ సంగమాభావము దుర్లభము. కాని శ్రీరామునివంటి వాఁ డప్పుడప్పుడు పుట్టుచుండును' అని వ్రాసిన యెడల నేను శ్రీరాముని కాలపువాఁడ నగుదునా? అట్లే యాపస్తంబుఁడు శ్వేతకేతువు కాలపువాఁడు కాకుండినను "ఛాందోగ్యోపనిషద్గాథను" గాంచి శ్వేతకేతువు వేల తనకాలపు కుశాగ్రబుద్ధి యగు ప్రతర్పి కుపమానముగా వ్రాయరాదు? బుహ్లరుగా రింకొక యుపందర్భపు వ్రాతను వ్రాసిరి "ఆపస్తంబుని కాలమునకు వేదర్షుల కాల మతిక్రమించినది" అని. దీనికి కారణము "అవరులలో వేదర్షులు పుట్టుచుండుట లేదు" అని ఆపస్తంబుఁడు వ్రాసెనట! ఇదియు నసంగతపు వ్రాతయె. ఆపస్తంబునికంటె శ్వేతకేతువు చిన్నవాఁడైనచో యాజ్ఞవల్క్యుఁడును ఆపస్తంబునికంటెఁ జిన్నవాఁడె యగును. యాజ్ఞవల్క్యుఁడు శ్వేతకేతుని తండ్రియగు నుద్దాలకునికడ వాజసనేయశాఖ (శుక్ల యజుర్వేదము) నభ్యసించినటులు బృహదారణ్యకోపనిషత్తు కడుఁటను కలదు. ఛాందోగ్య బృహదారణ్యకోపనిషత్తులలోని శ్వేతకేతు, యాజ్ఞవల్క్యుల చరిత్రలను జూచిన నా కాలమున వేదర్షులు తరపరంపరలుగాఁ బుట్టియున్నారని చెప్పవచ్చును. అట్టియెడ వేదర్షుల కేమి కొదువ? కాన బుహ్లరుగారి వ్రాత లపాస్తములు మఱియు నాపస్తంబుఁడు "గృహస్థుఁ"డైనను వత్సరమునకు రెండేసి మాసములు నియమములతో గురుకులముంజేరి విద్యాభ్యాసము జేయవచ్చు ననుటకు శ్వేతకేతువుయొక్క యభిప్రాయము నిటులు వ్రాసియున్నాఁడు—

సూ. నివేశే వృత్తే సంవత్సరే సంవత్సరే ద్వౌ ద్వౌ మాసౌ సమాహితః
ఆచార్యకులే వసేద్భూయః శ్రుత మిచ్ఛన్నితి శ్వేతకేతుః.
ఏతేన హ్యహం యోగేన భూయః పూర్వస్మా త్కాలా చ్ఛ్రుత మకుర్వీత.
తచ్ఛాస్త్రైర్విప్రతిషిద్ధం— ఆ. ధ. ప్రశ్న. 13 ఖండ.

తా. గృహస్థాశ్రమమునఁ బ్రవేశించినను శ్రుతి నిచ్ఛయించు గృహస్థుఁడు ప్రతి వత్సరము నాచార్యకులమున రెండేసి మాసములు సమాహితుఁడై యుండి విద్యను నేర్చుకొనవచ్చునని శ్వేతకేతువు చెప్పెను.

ఈ నియమముచేతనె నేను పూర్వకాలమున శ్రుతి నభ్యసించితిని అని కూడ శ్వేతకేతువు చెప్పెను. అట్లు శ్రుతి నభ్యసించుట శాస్త్రములచేఁ బ్రతిషేధింపఁ బడదు అని కూడ శ్వేతకేతువు చెప్పెను.

పై కారణముచే శ్వేతకేతుఁడు పెద్దవాఁడె శిష్యులకుఁ బ్రత్యేక మొక విధమగు శ్రుత్యభ్యాసమార్గముం గనిపెట్టి చెప్పిన పిమ్మటను ఎంతయో కాలము గడచిన పిమ్మటనే యాపస్తంబుఁడు ధర్మసూత్రములను వ్రాసియుండెనేకాని, ఆపస్తంబుఁడు తనకంటెఁ జిన్నవాఁడగు శ్వేతకేతుని యభిప్రాయములను వ్రాసియున్నాఁడని తలంప నించుకంతయుఁ బొసఁగదు.

మఱియు నాపస్తంబుఁడు; [1]ఉపబృంహితముగా స్వీకరించిన యజుర్వేద కాఠకములోని "స్వాధ్యాయ బ్రాహ్మణము"న వేదాంగములుగా యాస్కుని నిరుక్తముగాని, లగధుని వేదాంగ జ్యోతిషముగాని చెప్పఁబడియుండలేదు. యాస్కుఁడను ఋషి శుక్ల యజుశ్శాఖా ప్రవర్తక ఋషి పరంపరలోని వాఁడుగా బృహదారణ్యకోపనిషత్తుయొక్క అధ్యా 4.; బ్రాహ్మణము (6) న జెప్పఁబడియున్నాఁడు. వేదాంగ జ్యోతిషకర్తయగు "లగధుఁడు" క్రీ.పూ. 12 వ శతాబ్దపువాఁడని యాతని గ్రంథములోని గణితముచేఁ దెలియఁబడుచున్నట్లు జ్యోతిశ్శాస్త్రజ్ఞులు వ్రాసియున్నారు. అట్టి "యాస్క లగధుల" నిరుక్త జ్యోతిషములు రెండును ఆపస్తంబునిచే వేదాంగ విద్యలుగాఁ జెప్పఁబడినవి. చూడుఁడు: ఆ. ధ. 2—5—11.

శ్వేతకేతువు పాండవ పురోహితుఁడగు ధౌమ్యుని శిష్యుఁడగు నుద్దాలకుని పుత్రుఁడు. మఱియు పాండవ ప్రపౌత్రుఁడగు జనమేజయునిచే యజ్ఞముం జేయించిన యాజ్ఞవల్క్యుఁడు, వ్యాసశిష్యుఁడగు వైశంపాయనుని శాపమునకుఁ బాత్రుఁడై కృష్ణయజుస్సు విడిచి పై యుద్దాలకుని కడ శుక్ల యజుస్సు నభ్యసించి వాజసనేయ శాఖా ప్రవర్తకుం డయ్యెను. పై యంశములు మత్స్య భాగవత పురాణములు, బృహదారణ్యకోపనిషత్తును జెప్పుచున్నవి. శతపథ బ్రాహ్మణమున శ్వేతకేతు యాజ్ఞవల్క్యు లిరువురు మిథిలాపురి కేఁగుచుండిన యంశము చెప్పఁబడెను. పై కారణముచే శ్వేతకేతు యాజ్ఞవల్క్యులు పాండవ ప్రపౌత్రుఁడగు జనమేజయుని కాలపువారై మహాభారత యుద్ధానంతరము 150 సంవత్సరములవాఁ డుండిరనుట స్పష్టము మహాభారత యుద్ధము క్రీ పూ 15, 16 శతాబ్దములలోనై యుండెనని నా మహాభారత చరిత్రమున పురాణముల ననుసరించి నిరూపించియున్నాను అందువలన శ్వేతకేతు యాజ్ఞవల్క్యులు క్రీ పూ. 14 వ శతాబ్దపు ప్రాంతమువారై యుండుట స్పష్టము. అట్టి శ్వేతకేతు మతము నుదాహరించినట్టియు, క్రీ పూ. 12 వ శతాబ్దములోని "లగధుని" వేదాంగ జ్యోతిషము నగ్గడించినట్టియు ఆపస్తంబుఁడు శ్వేతకేతు లగధులకుఁ దరువాతను, పాణినిచే మహర్షిగాఁ బేర్కొనఁబడుటచే బాణినికిఁ బూర్వమునను నుండును. పాణినిమహర్షి క్రీ పూ. ఆఱు అయిదు శతాబ్దములలో నుండక క్రీ పూ 8 వ శతాబ్దమున నుండెనని కొందరు తలంతురు. పాణిని "శ్రమణా, లోకాయత" అను బౌద్ధ జైన మత శబ్దముల నుచ్చరించుటచే నాతఁ డొకవేళ క్రీ. పూ. 5, 6 వ శతాబ్దములలో నుండిన నుండవచ్చును. అట్టి పాణినికి ఋషియైన యాపస్తంబుఁడు లగధునకుఁ దిమ్మటివాఁడై క్రీ పూ. 1000 సంవత్సరముల ప్రాంతమున నుండును.

మఱియు నాపస్తంబుఁడు విద్యా ప్రశంసలో షడంగముల పేరు చెప్పెనేగాని సాంఖ్య,యోగ, వైశేషిక, న్యాయ, వేదాంత దర్శనముల పేరులం దలపెట్టలేదు పూర్వమీమాంసాదర్శనమును న్యాయదర్శనముగాఁ జెప్పియున్నాఁడు ఉపనిషత్తులలోఁ గొన్ని యిప్పటికిఁ బొడచూపియున్నవి. ఐతరేయ, శతపథ బ్రాహ్మణములు, బృహదారణ్యకములోని 3 మొదలు 8 వఱకుఁ గల బ్రాహ్మణము లప్పటికిఁ బుట్టలేదు. ఆపస్తంబుఁ డత్యంత కర్మవాదియైనను అద్వైత పరబ్రహ్మోపాసనమునం దభిలాషము కలవాఁడు. ఆతని యధ్యాత్మ విద్యా విశేషము, ఆ. ధ. ప్ర. 1, ఖం. 22. 23 లలోఁ జెప్పఁబడెను. ఈ రెండు ఖండములకు శ్రీ మచ్ఛంకర భగవత్పాదులు చేసిన భాష్య మిటీవల తిరువాన్కూరు మహారాజావారి పుస్తక భాండాగారమునకుఁ జేరినదట. ఆపస్తంబుని యధ్యాత్మ సూత్రములకును, బాదరాయణుని బ్రహ్మసూత్రములకుఁ గల తారతమ్యము బరిశీలింపవలసియున్నది. పాణినికాలమునకు షడ్దర్శనములు పుట్టినటులం గాన్పించును. అనఁగా ఆపస్తంబ పాణిన్యాచార్యులయొక్క నడుమ కాలముననే పూర్వమీమాంస కాక తక్కిన దర్శనములు పుట్టియుండును. ఆదర్శనము లైదును బుట్టుట కించుమించు నాలుగువందల సంవత్సరములకాలమైన నగునుగాన ఆపస్తం

1. వేదములోని యొక వాక్యము దీసికొని వ్యాఖ్యానప్రాయముగా సూత్రమును రచించుట. ఈ యుపబృంహిత వాక్యముల ప్రసక్తి బ్రహ్మసూత్రములకుఁ గలదు.


పట్టణములలో రోడ్డు దాటు సాహసకార్యము
[1932 ఆంగీరస సంవత్సరాదిసంచికనుండి]

బుడు క్రీ. పూ. 1000 సంవత్సరముల నాఁటివాఁడని తలంపుచు, డాక్టరు బుల్హరు గారు చెప్పినటులు క్రీ పూ. 500 నాఁటివాఁడును, శ్వేతకేతువునాఁటివాఁడై క్రీ. పూ. 14— వ శతాబ్దమువాఁడును గాఁడని దృఢముగాఁ జెప్పఁగలుగుచున్నాను.

చిలుకూరి వీరభద్రరావుగారు తమ యాంధ్రుల చరిత్ర మొదటి భాగమున బోధాయనాపస్తంబులు క్రీ. పూ. 477, 323 సంవత్సరముల మధ్యకాలమువారని యే కారణమున వ్రాసిరో తెలియకున్నది. అది యెంతమాత్రము పొసఁగదని నా తలంపు. మఱియు పాణినికాలమున నాయుధ ధారణము బ్రాహ్మణులకు నిషేధముగా లేదనియు, నాయుధ జీవులగు బ్రాహ్మణులు కలరనియు అష్టాధ్యాయియొక్క 4—3—91 సూత్రపు ప్రసక్తిచే నూహింపఁబడుచున్నది. తత్పూర్వమున నుండిన "పిధియముల, పారశికుల" దండయాత్రలచే నాపద్ధర్మముగా బ్రాహ్మణు లాయుధజీవులై యాత్మ సంరక్షణమునకుఁ గడంగిరేమో? ఆపస్తంబునినాఁడు మాత్రము బ్రాహ్మణున కాయుధ ధారణము నిషిద్ధమని యాతఁడు కంఠోక్తిగాఁ జెప్పియున్నాఁడు.

ఆపస్తంబుఁ డాంధ్రుఁడు

ఆపస్తంబుని కల్పసూత్రము ననుసరించి కర్మకలాపముం నాచరించు ద్విజులలో నూటికి తొంబదిమంది యాంధ్రజాతిలోనే కలిగియుండుటచేతను, "చరణవ్యూహ" మను నొక ప్రాచీన గ్రంథములో 'మహార్ణవ తంత్రము' నుండి యెత్తి వ్రాయఁబడిన ఈ క్రింది శ్లోకములచేతను ఆపస్తంబుఁ డాంధ్రుఁడనియు, ఆపస్తంబునిచే "ననుబృంహితమైన" యజుర్వేద శాఖయు, ఆంధ్రపాఠము ననుసరించియుండుట కూడ (శాఖక పాఠము ద్రావిడుల కొక విధము, నాంధ్రుల కొక విధము గలదు) ఆపస్తంబుఁ డాంధ్రుఁడేయని దృఢపఱచుచున్నయు యుక్తిప్రత్యుక్తులచే బుల్హరుదొర గారు వ్రాసినందుల కాంధ్రు లాయనకుఁ గృతజ్ఞులు కావలసియున్నది వా రుదాహరించిన చరణవ్యూహ శ్లోకములు:—

శ్లో. పృథివ్యా మధ్యరేఖాచ నర్మదా పరికీర్తితా,
దక్షిణోత్తరయో ర్భాగే శాఖా భేదశ్చ ఉచ్యతే
నర్మదా దక్షిణే భాగే హ్యాపస్తంబాశ్వలాయనీ,
ఆంధ్రాదిదక్షిణాగ్నేయీ గోదాసాగర (పా) వధి,
యజుర్వేదస్తు తైత్తిర్యో హ్యాపస్తంబీ ప్రతిష్ఠితా

పై శ్లోకములలోని స్ఖలితముల నార్షసదృశములని పండితులు గ్రహింతురుగాక

తా. భూమధ్య రేఖయందు నర్మదానది చెప్పఁబడెను. ఆ నదికి దక్షిణోత్తర భాగములలో శాఖాభేదము చెప్పఁబడెను. నర్మదానదికి దక్షిణ భాగమున ఆపస్తంబ, ఆశ్వలాయన శాఖలు కలవు. ఆంధ్రమున దక్షిణాగ్నేయ దిక్కులలోను, గోదావరి మొదలు సాగరము వఱకును యజుర్వేదముయొక్క తైత్తిరీయశాఖ (ఆపస్తంబీయము) ప్రతిష్ఠింపఁబడెను.

పై శ్లోకముల భావము నాలోచింపఁగా నాపస్తంబశాఖ మన యాంధ్రదేశమున ప్రవేశపెట్టఁబడెనని కాన్పించునుగాని యాపస్తంబుఁ డాంధ్రదేశస్థుఁడని కాన్పింపదు. అగుఁగాక! క్రీ పూ. వేయి సంవత్సరముల నాఁ డీయాంధ్రావనిలో నాపస్తంబుని వంటి బ్రహ్మర్షి పుట్టుటకుఁ దగిన బ్రాహ్మణజాతి కలదా? ఎక్కడ రాక్షసావృతమగు దండకారణ్యాంతర్భాగమగు నాంధ్రదేశము? ఎక్కడ శస్త్రగ్రహణము బ్రాహ్మణున కుండరాదని చెప్పెడి యాపస్తంబుని సాత్విక బ్రాహ్మణ్యము? ఖరాసుర యుద్ధానంతరమునుండి చంద్రగుప్త చక్రవర్తి పాటలీపురము నేలువఱకుఁగల యా మహాయుగకాలములో నాంధ్రదేశపు చరిత్రము అంధీభూతముగానే యున్నది. అరణ్యానిగల యాంధ్రావనిలో చంద్రగుప్తున కేడు వందల యేండ్లకుఁ బూర్వమున నుండిన యాపస్తంబుఁడు ఇపు డాఫ్గనిస్థానములోనిదగు గాంధార దేశవాసియగు పాణిన్యాచార్యునకుఁ గాని, మిధిలాపురిలోని యాజ్ఞవల్క్య స్మృతికర్తకుఁగాని, హిమాలయస్థమగు బదరికాశ్రమమునఁ జేయఁబడిన పరాశరస్మృతికర్తకుఁగాని యెట్లు తెలిసియుండును? కాన ఆపస్తంబుఁ డాంధ్రదేశమున జన్మింపలేదు. ఆర్యావర్తమున నర్మదానది కుత్తర భాగమున నెచటనో జన్మించి యచటనే మహర్షియై తన కల్పసూత్రములను రచించి ప్రఖ్యాతి నొందియుండును. అందువలననే యార్యావర్తమున నతనికి ధర్మసూత్రములకుఁ బ్రఖ్యాతి కలిగెను. కాని యతఁ డెటు లాంధ్రుఁ డగును? ఆంధ్రులనవా రిప్పటి యాంధ్రదేశస్థులేయనియు, యుగాంతరములనుండి యచటనే వీరు నివసించియున్నారనియు దలంపరాదు. విశ్వామిత్రుని సంతతివారే తచ్ఛాపనిహతులై, యాంధ్రులగు నెడల, రామాయణముయొక్క బాలకాండములోని యఱువదియొకటవ సర్గములోని గాథను బదివిన యెడల నయోధ్యకుఁ బశ్చిమ భాగమున విశ్వామిత్రుఁడు తన తనయులకు శునశ్శేపుని కారణమున శాప మిచ్చినటుల గాన్పించును. ఐతరేయ బ్రాహ్మణమునను శునశ్శేపుని కారణముననే విశ్వామిత్రుఁడు తన కుమారులకు శాపమిచ్చినట్లున్నది. ఆ శాపోపశాంతి వేయి వత్సరముల కగునని శ్రీ మద్రామాయణముననే కలదు. చూఁడుఁడు:

శ్లో. మునే స్తు వచనం శ్రుత్వా మధుచ్ఛందాదయ స్సుతాః,
కథ మాత్మసుతం హిత్వా త్రాయసే న్యసుతం విభో.
అకార్య మివ పశ్యామ శ్శ్వమాంసమివ భోజనే.

తా. (శునశ్శేపునకు బదులు నాతని కొమరులలో నొకని యజ్ఞపశువుగాఁ బొమ్మని విశ్వామిత్రుఁ డనఁగా) తత్పుత్రులగు మధుచ్ఛందాదులు విని —ఓ మునివర్యా! ఎట్లు తన కుమారుని విడిచి యన్యుని పుత్రుని గాపాడఁ దలంచితివి? దీనిని భోజనమునందు కుక్క మాంసమునటె గర్హింపుచున్నామని నిరాకరించిరి అప్పుడు విశ్వామిత్రుఁడు కోపముతో నిట్లనుచున్నాఁడు:—

శ్లో. శ్వమాంస భోజిన స్సర్వే వాసిష్ఠా ఇవ జాతిషు,
పూర్ణం వర్షసహస్రం తు పృథివ్యా మనువత్స్యథ.

తా. ఓ పుత్రులారా! మీరు నామాట నతిక్రమించితిరి గాన వసిష్ఠుని పుత్రుల వలె వేయేండ్లు కుక్కమాంసము దినుచు భూమియందు నివసింపుఁడు (అంతకుఁ బూర్వము వాసిష్ఠులకు శాప మిచ్చియున్నాఁడు)

పై కారణములచే విశ్వామిత్రుని శాప మాతని పుత్రులగు నాంధ్రులకు (ఐతరేయ బ్రాహ్మణము ననుసరించి) వేయేండ్లు మాత్రమె భరతఖండపు పశ్చిమ భాగమున నీచత్వ మనుభోక్తవ్యమై యుండును. అందువలననే యాకాలమున నింధు మించు బ్రహ్మవర్త దేశము రచింపఁబడె. మనుస్మృతిలో నీచులుగా నుండిన యాంధ్రులను అరణ్య పశుహింసకులుగాఁ దత్స్మృతికర్త చెప్పియున్నాఁడే కాని యాపస్తంబునినాఁటి కాంధ్రులకు నీచత్వము లేదు. శాపమునకుఁ గాలమితి చెప్పఁబడినది. నా రపుడు భరతఖండపు పశ్చిమ భాగమున నుండిరి. నాఁటి యాంధ్రుల ప్రాచీనపు భాషా సంప్రదాయము లిపుడు (బ్రాహూయి భాషగా) సింధు దేశములో నొక్కెడ వాడఁబడుచున్నదఁట! (చూడుఁడు: 'లింగ్విస్టిక్ సర్వే ఆవ్ ఇండియా' అను పుస్తకము.) నర్మదానది తీరమున నిపుడు "హొషంగవాడ" మండలమున నాంధ్రమును మఱచిన యాంధ్రులు కలరు. "హరికృష్ణశాస్త్రిగా" రను నొక సంస్కృతాంగ్ల భాషా పండితులు తా మాంధ్రులమనియు, నాంధ్రమును మఱచితిమనియు నాకు వ్రాసియున్నారు. రాజపుత్రస్థానములోని 'కోటా' సంస్థానమునఁ గొంద ఱాంధ్రులు కలరఁట? ఆపస్తంబుఁడును చరణ వ్యూహ గ్రంథస్థభావముచే నస్పుటవాఁడె కానచ్చును. ఆతఁ డౌత్తరాహుల యాచారములఁ గొన్నిటిని బేర్కొనియున్నాఁడు. పాంచాల కాశ్మీరాది దేశముల యాచారము లాతనికి భిన్నముగాఁ గాన్పించుటచే నటులు వ్రాసియున్నాఁడు. ఇన్ని సర్వ విధముల నాపస్తంబుఁ డాంధ్రుఁడే యైయున్నాఁడు కాని, ప్రస్తుతము మన మేదేశము నాంధ్ర మనుచుంటిమో యట్టి యాంధ్రదేశమున మాత్ర మాతఁ డుండలేదు.

అతని కాలమున నీ యాంధ్రావని సాత్విక బుధ్ధ్య ప్రవిష్ట ప్రదేశమై కిరాతావృతమై యుండెనని నా తలంపు

ఆపస్తంబుని నాఁటి యాచారము

ఆపస్తంబుని నాఁటి శ్రోత్రి యాచారము ఓనాఁటి యాంధ్రదేశములోని శ్రోత్రియులఁ దలంచుటకైన నిష్టపడని రీతిగాఁ గొన్ని యున్నవి

1 శ్రోత్రియుఁ డింటికి వచ్చిన యెడల సేవకులగు విద్దరు శూద్రులచే కుండలతో నీరు దెప్పించి యాశ్రోత్రియుఁడు స్నానాదికముల కుపయోగించుటలఁజేయవలెను

2. ఆర్యాధిష్ఠిత శూద్రులు వంటచేసి తెచ్చిన వంటకమును "అగ్నా వధిశ్రిత్య అద్భిః ప్రోక్ష్య" అని తా నగ్నియం దొకమా రుంచి దించి నీటిని ప్రోక్షించి యభిమంత్రణఁజేసి దేవ పితృ కార్యాదుల కుపయోగించుట.

3 అల్లుఁడు, ఆచార్యుఁడు, ఏలిక, ఋత్విక్కు తన యింటికి వచ్చినపుడు మాంసాహారము నిడుట

4. పితృశ్రాద్ధములలో ననేకవిధములగు మాంసములను భోక్తల కుపయోగించుట.

ఇట్టివి నేఁటికాలమున సేవగింపుగా నుండునుగాని మఱికొన్ని నేఁటికాలమున కావశ్యకములు, నపేక్షణీయములు నైయున్నవి అందు ముఖ్యమైనది వివాహ విధి పెండ్లి కుమారుఁడు కన్యాదాత యింటికివచ్చి ప్రధాన హోమాంతకార్యమె, కన్యాదాత యింట జరిపికొని, పిమ్మట పెండ్లి కుమార్తెను వాహనముపై నెక్కించియో, బండిపై నెక్కించియో తన గృహమునకుఁ దీసికొనిపోయి ప్రవేశహోమ స్థాలీపచనాదికములు తనయింటనే చేసికొనుట.

ఈ యంతము భారతీయులకు, అందు బ్రాహ్మణ వైశ్య జాతులవారి కవశ్య కర్తవ్యము. శాస్త్ర విరుద్ధముగాని ఈ సంస్కరణముచే నాఁడుపిల్లలం గన్నవారు బాగుపడుగలరు. వరుని పక్షమువారు కన్యాదాతను బీడించి యాతని వేధించు బాధతగ్గును దేశీయులయొక్క దురదృష్టవశముచే శాస్త్రసిద్ధమగు నపై యాచార మడుగంటినది.

మాంసాహారము నే నిష్టగింపనుగాని, మాంసము అభక్ష్యముగాఁ బరిగణింపఁబడుటచే శూద్రుల వంటకముఁ దిను పద్ధతి దూరమై సాంఘిక భేదహేతువై జాతి వైషమ్యములకుఁ గారణభూతమైనది. అది రాను రాను ద్విజులలోనే, బ్రాహ్మణులలోనె యొకరు చూచిన వంటకము నింకొకరు తినరాదను స్థితికి వచ్చినది. శుద్ధశ్రోత్రియులగు నిరువురు భిన్నవాడులుగల బ్రాహ్మణు లొకరియింట నొకరు భుజించుట కిచ్చగింపక పృథక్పాకనియమములు కలవా రగుచున్నారు వైష్ణవ దైవతులలో వడగలి, తెంగలి భేదములు నామధారణముచేతనే విరోధహేతువు లగుచున్నవి ఇది కలికాలము, దురాచార భూయిష్ఠమయినదని, శ్రోత్రియులు నేఁటి కాలమును నిందింపుదురే గాని, ప్రాచీనాచార పద్ధతుల నవలంబించుట కిచ్చగింపకున్నారు

ఇ త ర వి శే ష ము లు

ఆపస్తంబుఁడు తన కల్ప సూత్రములను 30 ప్రశ్నములుగా రచించెను. అందు శ్రౌత సూత్రములు మొదటి 24 ప్రశ్నములు. 25 వది పరిభాష. 26, 27 ప్రశ్నములు గృహ్యసూత్రములు. 28, 29 ప్రశ్నములు ధర్మసూత్రములు. 30వ ప్రశ్నము శుల్బ సూత్రములు.

శ్రౌత సూత్రములలో నాపస్తంబునకుఁ బూర్వమున నుండిన బోధాయన, వాధూలాయనులకు నీతనికి భేద మెట్లుండెనో తెలియదుగాని ధర్మసూత్రములలో బోధాయనాదుల మతమును ఏక కణ్ఠముచే నంగీకారా నంగీకారములు తెల్పియున్నాఁడు. మను, బోధాయన, యాజ్ఞవల్క్యాదు లంగీకరించిన "నియోగ" పద్ధతిని, ఇతఁడు ఖండించి స్వస్త్రీ పాతివ్రత్యముఁ గాపాడుకొనఁ బ్రోత్సాహ మిడినాఁడు. అందుల కప్పటి దేశాల స్థితులే కారణమై యుండును. శ్వేతకేతునివాఁడు స్త్రీ పురుష సంబంధము నాను మాత్రమై వివాహ పద్ధతి నిబంధనానుసారముతేక యథేష్టవిహారముగా నుండినటుల మహాభారతములోని ఆదిపర్వము 120 అ. వలనఁ దెలియనగును. తన తండ్రి దగ్గఱ నుండఁగా తన తల్లినే యన్యుఁడు సంతానము నిమిత్తము కోరినపుడు ఆ పద్ధతిని శ్వేతకేతువు గర్హింపుచుండఁ, దండ్రి యుద్దాలకుఁ డది శిష్టాచారమేగాన నిందింపరాదన, శ్వేతకేతు వా యాచారమును మార్చినటుల అందుఁగలదు. ఉద్దాలకుఁడు, ముద్గలుని కుమారుఁడగు నాకుఁడు, కుమార హారితుఁడు నను వారు, దీర్ఘకాలబ్రహ్మచర్యము చేసినవారు, నియమ వ్యతిరేకముగా స్త్రీలం గూడినవారు, శుక్ల నష్ట రోగముచే మృతిఁజెందుచుండుటయు, నిర్వీర్యులగుటయు, లోకములోఁ జూచి ఈ క్రింది రీతిని లోకమునకుఁ జాటిరఁట! చూడుఁడు:—

"ఏతద్ధ స్మ వై తద్విద్వా నుద్దాలక ఆరుణి రాహైతద్ధస్మ వై త ద్విద్వా న్నాకో మౌద్గల్య ఆహైత ద్ధస్మ వై త ద్విద్వాన్, కుమార హారిత ఆహ బహవో మర్యా బ్రాహ్మణాయనా నిరింద్రియా విసుకృతోపా ల్లోకా త్ప్రయంతి య ఇద మవిద్వాగ్ సోపహాయ సంచరంతీతి, బహువా ఇదగ్ సుప్తస్య వా జాగ్రతో వా రేతః స్కన్దతి." బృహదారణ్యకోపనిషత్, 8—4—4

తా. అరుణుని కుమారుఁ డుద్దాలకుఁడు, ముద్గలుని కుమారుఁడు నాకుఁడు, కుమార హారితుఁడు ననువా రిట్లు చెప్పుచున్నారు. చాలమంది బ్రాహ్మణులు నిరింద్రియులు సుకృతహీనులై మృతిఁజెందుచున్నారు. ఇట్లగుటకు విద్యావిహీనులై సంభోగముఁ జేయుటయు, జాగ్రత్స్వప్నములయందు రేతస్ఖలన మగుటయే కారణముః అని చెప్పిరి.

(అందులకుఁ గొన్ని ప్రాయశ్చిత్త విధులు చెప్పఁబడిన పిమ్మట నిట్లు చెప్పఁబడెను. ఈ చెప్పఁబోవు నంశము పై మువ్వురో మఱియెవరో తెలియదుగాని ప్రక్రమముచే పై మువ్వురే యని తోఁచును.)

మం. "......శ్రీర్హవా ఏషా స్త్రీణాం యన్మలోద్వాసా స్తస్మా న్మలోద్వాససం యశస్వినీ మభిక్రమ్యోపమంత్రయేత."

తా. స్త్రీలలో రజస్వలయై సుస్నాతయైన స్త్రీ శ్రేష్ఠురాలుగాన అట్టి స్త్రీని సమీపించి యభిమంత్రణమును జేయవలెను.

అనఁగా నట్టి యువతికడ కేఁగి నాతో సంభోగమునకు రమ్మని రహస్యముగా కోరవలయును

మ. సాచే దస్మై న దద్యా త్కామ మేనా మవక్రీణీయాత్
సాచే దస్మై నదద్యాత్కామ మేనాం యష్ట్యా వా
పాణినా వోపహ త్యాతిక్రామే దింద్రియేణ
తే యశసా యశ ఆదద ఇత్యయశా ఏవ భవతి.

తా. ఆ పురుషుఁడు కోరిన స్త్రీ సంభోగమున కంగీకరింపని యెడల నలంకారాదికము నిచ్చి ప్రేమను కలుగఁజేయవలెను. అపుడును ఆమె యా పురుషునితో సంభోగమున కంగీకరింపనిచో నామెను కర్రతోఁగాని, చేతితోఁగాని కొట్టి స్వాధీనము చేసికొని నాయశస్సుచే నీయశస్సును స్వీకరించుచున్నానని యామెతోఁ బ్రేడింపవలయును. ఇట్లు బలాత్కరించిన స్త్రీ యపకీర్తికలదే యగుచున్నది. (పిమ్మట బుట్టఁబోవు కుమార భేదముం గూర్చి వ్రాయఁబడిన సంగతులు గ్రంథ విస్తరభీతిచే వ్రాయలేదు.) ఇట్టి యాచార "ముద్దాలకుని" కాలమున నుండుటచేతనే తన భార్య నొక బ్రాహ్మణుఁడు తనయందు పుత్రుని కనెద ననినపుడు శ్వేతకేతుఁడు తన తల్లి సన్న్యుఁడు కనయుట కంగీకరింపకుండుటం జూచి యుద్దాలకుఁడు, కుమారా! ఇది పశుపక్ష్యాదులకువలె మనుష్యులలోఁ గూడ నుండిన శిష్టాచారమే యనినాఁడు కనుక, మార్జాలాదుల దాంపత్యమువంటి దాంపత్యమే మనుజులలో నాఁ డుండెననియు పై యంశము చెప్పుచున్నది. ఆపస్తంబాశ్వలాయనుల గృహ్య సూత్ర రచనాకాలమున కీ పద్ధతి మారినది. కన్యావరణము, వరాన్వేషణము, మధ్యవర్తులు సంబంధములు కుదుర్చుట, సక్రమ వివాహపద్ధతి కల్గినది. శ్వేతకేతుఁడు గొప్ప మేధావి; కేకయ, పాంచాల, మిథిల దేశముల, పండిత పరిషత్తులలోఁ బ్రసిద్ధిఁ జెందినవాఁడు. మఱియు యాజ్ఞవల్క్యుఁడు అతనికి సతీర్థ్యుఁడో, సహాధ్యాయుఁడోయై ఉద్దాలకుని కడ శుక్ల యజుశ్శాఖ నభ్యసించి ప్రత్యేక మా శుక్లయజుస్సు తనవలననే పుట్టిన దను కీర్తి ప్రపంచ వ్యాప్తి యగునటులు జేయించుకొని కురు గాంధార పాంచాల దేశములనుండి వచ్చిన మహా పండితులందరిని జనక సభలో నోడించి పండితరాజగు జనకునే శిష్యునిగాఁ జేసికొనినవాఁడు. మఱియు వైశంపాయనుని శిష్యుఁడై యాతని కెదురొడ్డి జనమేజయుని గూడ తనకు శిష్యునిగాఁ జేసికొని శుక్లయజు స్సంప్రదాయము ననుసరించి జనమేజయునిచే దర్శపూర్ణమాసేష్టులు చేయించినటులు(మత్స్య పురాణము 50 అధ్యాయమున)కలదు. అట్టి వైదిక సంస్కర్త మతము ననుసరించియే వాజసనేయులు వేరొక గృహ్యసూత్రము నేర్పరచిరి. అదియు నాపస్తంబ సూత్రమునందువలె వర, కన్యాన్వేషణాదులతోఁ గూడి యున్నది. ఆనాటి శ్వేతకేతు యాజ్ఞవల్క్యాదుల ప్రబల ప్రయత్నమే వివాహ

నిబంధనము వేర్పరచుటకుఁ గారణమై బోధాయనాదులు గృహ్యసూత్రములు వేయుటకు హేతువై యుండును. ఆపస్తంబునకుఁ బూర్వమె బోధాయన మహర్షి కల్ప సూత్రములను రచించెను. ఆ సూత్రములలోని యనేకాంశముల నాపస్తంబుడు తన కల్పసూత్రములకు సంబంధమగునటులం జేసికొనియున్నాడు. కాని, బోధాయనుని పేరు తన కల్పసూత్రములలో నెచటను జెప్పలేదు. ఆపస్తంబుడు బోధాయనుని శిష్యుఁడని కూడ లోకమున వాడుక కలదు. తన గురువు పేరునైన సూచింపనంతటి గురుద్రోహి యా ఆపస్తంబుఁడు కాడు. ప్రాచీనాచారములలో శిష్యుడు గురువు పేరును జెప్పరాదను పద్ధతి కలదు. అందువలననే యాపస్తంబుడు బోధాయనుని పేరుఁ జెప్పలేదు. బుల్లరుగారు, "వియోగ పద్ధతి బోధాయనుడు చెప్పఁగా నాపస్తంబుడు దానిని ఖండించియున్నాడు" అని వ్రాసియున్నారు. శాస్త్ర చర్చలో గురువు మతమును శిష్యుడు గ్రహింపని సమ్మతి ఖండించుట దోషముకాదు. యాజ్ఞవల్క్యుడు తన కృష్ణయజుర్వేదాధ్యాపకుడగు వైశంపాయనమతమును నిరసించి యాతనిచే శప్తుఁడగు జనమేజయమహారాజన కర్త్వర్యుఁడయ్యెను. శుక్లయజుర్వేదాధ్యాపకుడగు నుద్దాలకునితో జనకసభలో వాదించి యుద్దాలకుని నిరుత్తరుని జేసెను. శ్వేతకేతుఁడు తండ్రియగు నుద్దాలకుని మతమునకు విరుద్ధముగా వివాహవిధిని నెలకొల్పెను. అట్లే శంకరాచార్యుల వారు తన గురువగు "పతంజలి" యొక్క యోగదర్శనమునకు విరుద్ధముగా నద్వైత సిద్ధాంతమును నెలకొల్పెను. అట్లే యాపస్తంబుడును బోధాయనుని వియోగ పద్ధతిని ఖండించియుండును.

మఱికొన్ని విశేషములు

ఆపస్తంబుని గృహ్యసూత్రములు నేటి గృహ్యకర్మముల విషయమై సమగ్రముగను ఆపస్తంబశాఖీయు లాచరించు గృహ్యకర్మములలోని 1. గణేశపూజ 2. పుణ్యాహవాచనము 3. అంకురారోపణము 4. పాలాశకర్మము (మేధాజననము, దాటవిల్లియని యుపనయనపు నాల్గవనాడు చేయు కర్మము) 5. పితృమేధము 6. బ్రహ్మమేధము అను కర్మలనుగూర్చి యాపస్తంబ గృహ్యసూత్రములలో ప్రసక్తిలేదు. మొదటి నాలుగు కర్మములను బోధాయనసూత్రముల ననుసరించియు, చివరటి రెండుకర్మములను భారద్వాజసూత్రముల ననుసరించియే ఆంధ్రదేశనివాసు లాపస్తంబీయులు కర్మకలాపములు నిర్వర్తించు కొనుచున్నారు "పుణ్యాహవాచన" నామ మొకచో నాపస్తంబుఁడు (ఆ. ధ. 1-13-3) స్మరించియున్నాడు "మేధాజననకరణము" "కేచిత్పాలాశం కర్మ కుర్వంతి" అని కేచిత్పక్షమని చెప్పియున్నాడు. సర్వశుభాశుభకర్మలకు నారంభమున జేయు "విఘ్నేశ్వర పూజకు" మంత్రలింగముగా "బ్రహ్మణస్పతి" స్తుతితో గూడిన "గణానాం త్వా" మంత్రమె యాధారమై యున్నది. బోధాయనుడు తన గృహ్యసూత్రములలో నొక్కొక్కకర్మమునకు (గృహ్యకర్మలకు) ప్రత్యేకు దేవతల నర్పింపవలయునని చెప్పియున్నాడు. అంత కర్మయందు "పితృమేధము"నకు భారద్వాజ సూత్రములే యాధారమని చెప్పియున్నారు. ఆపస్తంబుడు బోధాయనుని శిష్యుఁడైనటులు భారద్వాజునాపస్తంబుని శిష్యుఁడనియు, అంత్యకర్మములతోఁ గూడిన యాసూత్రములు శిష్యుఁడగు భారద్వాజుని పేర నాపస్తంబుఁడే రచించెననియు నాంధ్రదేశమున వాడుక కలదు. ఇపుడు కాన్పించు "తైత్తిరీయశాఖ"కు (కృష్ణయజుర్వేదమునకు) ఖాండిక్యశాఖయనియు, ఈశాఖకు (1)ఖాండిక్యుఁడు (2)బోధాయనుఁడు (3) భారద్వాజుఁడు (4)ఆపస్తంబుఁడు (5) హిరణ్యకేశి, అనువారలు సూత్రకర్తలనియు వాడుక కలదు. ఖాండిక్యుఁడు మిథిల దేశపు రాజులలో సీతాజనకునకు నెనిమిదితరములకు మున్నటనుండి కర్మబ్రహ్మవాదియై నటులు విష్ణుభాగవత పురాణములలో వర్ణింపబడియుండెను. ఖాండిక్యునికాలమునవే కృష్ణయజుశ్శాఖ యంకురించి యుండును. ఆపస్తంబుని కల్పసూత్రములలో గొన్నియెడల తైత్తిరీయ బ్రాహ్మణములలోని మంత్రములనే సూత్రములుగా గూర్చియుండుటచే గొందఱు తైత్తిరీయశాఖను ఆపస్తంబశాఖయే యనిరి. కాని యాపస్తంబశాఖలో వే వేదభాగము గానరాదు. ఆపస్తంబుడు వేదర్షులు పుట్టుచుండుటలేదని చెప్పను క్రొత్తముగా నుద్భవించుచున్నారనుటచే ఐతరేయ, శతపథబ్రాహ్మణముల నావిర్భవింపఁజేసిన ఋషులు లించుమించుగ నీతనికాలపువారై యుందురు. బృహదారణ్యకోపనిషత్తు యొక్క 3 మొదలు 8 వఱకు నగు బ్రాహ్మణము లాపస్తంబుని తరువాత నావిర్భవించిన వావిర్భవింపవచ్చును. కారణమే మనగా బృహదారణ్యకములో గురుపరంపరలం జెప్పునెడల "పరీక్షిత్తనయుడగు జనమేజయుని" యశ్వమేధమున కర్త్వర్యుడగు "తురుడు" అనుఋషికి పదిరెండవతరమువాడగు "సాంజీవీపుత్రుడు"ను, ఆకాలముననే యుండిన యాజ్ఞవల్క్యునికి 38 వ తరమువాడగు "పౌతిమాషీపుత్రుడు"ను చెప్పబడుటచే నట్లు తలంపబడెను. ఆపస్తంబునినాటికే కొన్ని వేదభాగము లంతరించినటులు (ఆ. ధ. 1-12-10) జెప్పియున్నాడు. వాజసనేయశాఖను చెక్కుసారు లుదాహరించియున్నాడు. భవిష్యత్పురాణశ్లోకముల నుదాహరించినాడు ఈ క్రింది మునులమతములు పేర్కొని యున్నాడు: 1. శ్వేతకేతుఁడు, 2 హారీతుఁడు, 3.మనువు, 4. కుణికుఁడు, 5. కౌత్సుఁడు, 6 వార్ష్యాయణి, 7. కణ్వుఁడు, 8 పుష్కరసాది. పై ధర్మశాస్త్రకర్తలలో హారీతుని మతమును చెక్కుసారులు తలపెట్టుట జూడ నాతనిమతమునం దీతని కాదరము మెండుగ నుండెనని తోచుచున్నది "కుణికుని వీర్యవచనములు భారతమున చెప్పబడియున్నవి. కణ్వస్మృతి హారీతస్మృతి యను నవి ముద్రితములై నవి కలవుగాని, అవి యాపస్తంబుని నాటివి కాక పరిస్మృతిలోనివిగా గాన్పించును ఆపస్తంబుని నాటికే కల్పసూత్రములు కల్గినటుల చెప్పబడెను. అవి, బోధాయన ఆశ్వలాయనులవి కావచ్చును. ఆశ్వలాయను డాపస్తంబుని మామగారనియు, ధర్మసూత్రములనా రన్యోన్యసంబంధములఁ జేసికొనరాదను నియమ ముండినను ఋగ్వేదకల్పసూత్రకర్తయగు నాశ్వలాయనుని కుమారితను కృష్ణయజుః కల్పసూత్రకర్తయగు నాపస్తంబుఁ డుద్వాహమగుటచే నాంధ్రులలో ఋగ్యజుర్వేదీయు లన్యోన్యము సంబంధములం జేసికొనుచున్నారని పండితు లిదివఱకు జెప్పుచుండిరి. కాని నేఁడా యాచారము మారినది. యజుస్సామవేదులుకూడ నుత్తరసర్కారులలో శిష్టాచారపరులే సంబంధముల నొనరించుకొనుచున్నారు. మీ రాపస్తంబులా? ఆశ్వలాయనులా? అనగా రెండును దెలియక మేము "ఆశ్వారావువారి హర్కారులము" అనెడి ప్రాచీనపు సామెతయే వేఁడున బ్రాహ్మణులలో నూటికిలొంబది తొమ్మండుగుర యెడ స్థిరమై యున్నది. ఆపస్తంబునినాటి రాజకీయ విధానముంగూర్చి రెండుమూడు మాటలు మాత్రమె చెప్పి యీవ్యాసము ముగించుచున్నాను.

1. దేశమున క్షామము లేకుండుటకై భోజ్యపదార్థములు, బంగారము, మణులు, మొదలగువాని నెగుమతిచేయరాదు. 2. తాము కల్పించిన వస్తువులనే యెగుమతి చేయవలెను 3. గ్రామమునకు జుట్టును క్రోశముమేరలోను, పట్టణమునకు జుట్టును యోజనము మేరలోను చోరులచే నెవరిద్రవ్యమైన నపహరింపఁబడినయెడల నాద్రవ్యమును రాజద్రవ్యము నుండి పోగొట్టుకొనినవానికి బూర్తిగ నిప్పింపవలెను. (ఈ గ్రామరక్షణ విషయమునుగూర్చి యొకప్పుడు జస్టిస్ శంకరనాయరుగారు "మోడరన్‌రెవ్యూ"లో ఆపస్తంబుని మతమును చేర్చి యిది విశేషముగా వ్రాసియున్నారు)

న చాస్య విషయే క్షుధా రోగేణ హిమాతపాభ్యాం వావసీదేదభావాద్బుద్ధిపూర్వం వా కశ్చిత్. (ఆ. ధ. 2-10-11.) .

తా. రాజయొక్క పాలనమున దేశములో నెచటను దారిద్ర్యమువేగాని బుద్ధిపూర్వకముగాగాని యెవఁడును, అన్నములేకను, రోగముతోడను, చలిచేతను, ఎండచేతను బాధపడుచుండరాదు. అనగా పై బాధలు లేకుండగ రాజు పరిశీలనముఁ జేయుచుండవలెను.

ఆపస్తంబుని కల్పసూత్రములలోఁ గడపటివగు శుల్బసూత్రములు రేఖాగణిత సంబంధములైనవి. అందు ప్రాగ్విస్తీర్ణయాదికము గూర్చి చేసిన విషయములు—సూక్ష్మదర్శిని, దిక్సూచి లేకుండఁగ నాటివారు చేసిన యత్యద్భుతవిషయములు సొగడదగియున్నవి. ఆపస్తంబుని కల్పసూత్రములపై గల వ్యాఖ్యానములు వారిపేర్లు—

శ్రౌతసూత్రములు:—1. రుద్రదత్త—రుద్రదత్తుడు. 2. నాదాప. 3. దర్శపూర్ణమాసేష్టిభాష్యము— తిమ్మయజ్వ. 4. అణివెళ్ల— అండపిళ్లయు.

ధర్మసూత్రములు:—1. ఉజ్జ్వలాభాష్యము—(హరదత్తుడు)

గృహ్యసూత్రములు:—1. అనాకులావృత్తి — హరదత్తుడు. 2. తాత్పర్యదర్శనము—సుదర్శనాచార్యుడు. 3. సింగాభట్టీయము— సింగాభట్టు. 4. అణివెళ్ల— అండపిళ్లయు. 5. కపర్ది భాష్యము—కపర్ది.

శుల్బసూత్రములు:—1. కపర్ది— కపర్దిస్వామి. 2. కరవింద— కరవిందస్వామి. 3. సుందర.



బాగుపడదలచుకొన్న వారికి కొన్ని సూచనలు (నాయూహా ప్రపంచమున)
[1933 శ్రీముఖ సంవత్సరాదిసంచికనుండి]

ఆంధ్రులు - రాధ

సముద్రాల వేంకటరాఘవాచార్యులుగారు

[1933 శ్రీముఖనామ సంవత్సరాదిసంచికనుండి]

ఆంధ్రమున నేఁ డొక క్రొత్తయుగము జరుగుచున్నది. ఈ యుగ పరివర్తనమున నాంధ్ర సంప్రదాయము లన్నిటిలోను మార్పు రాక తప్పినదికాదు. నూతన సన్నివేశమున గల్గిన ఆంధ్ర మానసిక సంస్కారము భాషలో గూడ దాని క్రొత్త పోకడలను జూపుచున్నది. శిల్పమున గూడ దాని పలుకుబడి చెల్లకపోలేదు. ఆంధ్రులలో విస్తరిల్లుచున్న నూతన వికాసమునకు గల కారణము లన్నిటియందును వంగ భాషా శిల్పములు ప్రధానములు. వానితో గూడ చైతన్య మతము తెలుగు నాటిలో కాలూన గలిగిన పిదప నాంధ్రుల మాధురీ వృత్తి వికసింప దొడగినది. నే డాంధ్రమున నేయింట జూచినను వంగీయ చిత్రకళా నైపుణ్యము చేవలుదేరిన కృష్ణుని పటములు. ఈ చిత్రకళ కంతటికిని మహారాణి రాధాదేవి. అచటినుండి రాధాదేవి నికుంజ పుంజములలోనున్న కృష్ణుని దోడ్కొని యాంధ్ర యువక హృదయములలో ప్రవేశించినది. అచ్చట జరుగుచున్న నూతన నృత్య విలాసమే నేడాంధ్ర లలితకళలలో గోచరించున్న నూతనజ్యోతిర్విలాసము. సర్వతోమధురమగు నీరాధాతత్త్వమును ప్రాచీనాంధ్రు లెట్లు సంగ్రహించుకొనియుండిరి?

ఆంధ్రులకు రాముడు ప్రాణాధిక ప్రియుడు. 'శ్రీరామ' చుట్టనిది వారి కలము సాగదు. 'సీతా రామ పరబ్రహ్మణే నమః' అననిది భిక్షకుడు జోలె తెరువడు. చిలుకలకు భాషాభ్యాసము రామనామముతోనే మొదలగుచున్నది. సంతాపకరమగు విషయము విన్నపుడు 'రామ రామ' యనకుండ నా రూరకొనలేరు. రాముని స్మరింపకుండ రాగము సాగదు. ఆంధ్ర గాయక శిఖామణి, కర్ణాటక సంగీత సుధానిధియగు త్యాగరాయలు తన గీతము లన్నియు హృదయముతో రాముని కర్పించెను. సుప్రసిద్ధాంధ్ర భక్తుడగు గోపన్న రామదాసై పోయెను. వేయేల తుదుమునుండి దేవతార్చనలకు తెలుగు జీవితమంతయు రామమయము. రాముడు పూర్ణముగా నౌత్తరాహుడైనను కైకమూలమున దాక్షిణాత్యసంబంధము గలిగినది. మరియు నా యవసరమున రాముడు దండకారణ్యమున-తెలుగు నాటి గుండెలలో పెక్కు సంవత్సరము లుండెను. అందువలన నాంధ్రులలో రామతత్త్వము పూర్తిగా నిమిడిపోయినది. అంతమాత్రమున కృష్ణుడు తెలుగువారి కపరిచితుడని చెప్పరాదు. ఆంధ్రులు కృష్ణు నెరుంగుదురు. కాని వారి హృదయముల గరచిన వాడు గోకులద్వారకాకృష్ణుడే కాని రాధాకృష్ణుడు గాడని తలంచుటకు కారణములేకపోలేదు.

నన్నయకు పూర్వము పద్య రూపమగు నగు వాఙ్మయము శాసనములలో గన్పించుచున్నను మహాభారతాంధ్రీకరణమె గ్రంథరూపమున దొలుదొల్త గన్పించుచున్నది. అంతవరకు తెలుగునాటిలో కావ్య రచనము ఒక రూపమును దాల్చియున్నట్లు లేదు. అందువలన నప్పటికి విశేష ప్రచారములోనుండి జాతి మత ధర్మముల ప్రచారమున కుపయోగించు గ్రంథముల ననువదించుటతో నాంధ్ర వాఙ్మయము రూపు గొన్నది. కావున నీ కాలమును పౌరాణిక యుగమని చెప్పవచ్చును. నన్నయ మొదలుకొని అల్లసానివానివరకు గల కవు లెల్ల రా యుగమున పురాణేతిహాసములను దెలిగించిరి. రామకృష్ణ కథలేకాక యెన్నియో శైవ పురాణములు తెలిగింపబడినవి. కలము పట్టగలిగిన కవియెల్ల యే పురాణమునో, ఇతిహాసమునో తెలిగింపక విడువలేదు. ఇంత విచ్చలవిడిగా నాయాంధ్రీకరణము కొనసాగినను రాధా చరిత్ర ప్రతిపాదకమగు బ్రహ్మవైవర్తముగాని, దేవీ భాగవతముగాని తెలిగింపబడలేదు. ఈ తెలిగింపబడిన యే గ్రంథమందును రాధా కృష్ణ సంబంధము గానరాదు. శృంగార రస పరమావధిని ముట్టిచూపిన శ్రీనాథాది కవులు గూడ రస స్వరూపులని చెప్పబడు నీ రాధా కృష్ణుల దెస జూడని కారణము తెలియరాదు. విజయనగర సమ్రాట్టగు కృష్ణరాయల కాలమున నాంధ్ర కవితా పితామహుడు నూతన కావ్య ధోరణికి దారిచూపెను. అప్పటినుండి తెలుగు వాఙ్మయమున నైతిక ప్రబోధము, మత రేఖలు సన్నగిల్లొచ్చి లాలసత్వముతో గూడుకొన్న శృంగారము ప్రధానస్థానము నాక్రమించెను. రాజు లట్టి కావ్యములను ప్రోత్సహించుటచే నానాడును, తరువాతను ప్రబంధములు కుప్పతెప్పలుగా వెలసినవి. అపుడు పురాణములు కూడ యనువదింపబడినవి. కాని వాని గౌరవము సడలిపోయినది. అందువలన పురాణములలోని రామకృష్ణ కథలను సంగ్రహించి నూతన కల్పనలతో కావ్యములు రచించిరి. ఈ కృష్ణరాయల కాలముననే రాధకు తెలుగు వాఙ్మయమున దొలుదొల్త స్థానము లభించినది. చింతలపూడి యెల్లనార్యుడు 'రాధా మాధవ'[1]మను కావ్యమును రచించెను. కర్ణాటాధిపుడగు కృష్ణరాయని రాధా మాధవ కావ్యముచే మెప్పించి 'రాధామాధవ కవి' యని పేరు గాంచినట్లు తన కావ్యమున యెల్లనార్యుడు చెప్పికొనియున్నాడు. కవితా రహస్యవేదియు, గవియు నైన కృష్ణరాయల దలయూపించిన ఈ కావ్యము పేరు గూడ నాంధ్రులు వినియున్నట్లు తోచదు. ఇందలి యితివృత్తము: "లక్ష్మీనారాయణులు వైకుంఠమునం దుండగా లక్ష్మికి రామావతారము స్మృతికి వచ్చినది. ఆ దివ్య మంగళ దేహునితో గలిసి, యామె మరల నొక సారి క్రీడింప గోరికవడి మగనితో చెప్పుటకు సిగ్గుపడి శివుని స్మరించినది. అత డరుదెంచి కొన్ని పూర్వ వృత్తాంతములను దెలిపి ప్రసంగవశమున లక్ష్మియుబలాటమును దెలిపి జగన్మోహనమగు కృష్ణావతారమును ధరింపబోవు చున్నావు గనుక యా వేషమున లక్ష్మికి కోర్కి చెల్లింపుమని వెడలిపోయెను. విష్ణు వీమాట నంగీకరించి సఖీసమేతముగా లక్ష్మిని గోకులమున నవతరింప గోరెను. ఆమె యట్లే బృందావన సమీపమునం గల యొక పల్లెలో సహ్రవగోవునకు బుత్రికయై జన్మించెను. ఆమె పేరు రాధ. సఖీ జనులవలన కృష్ణ సౌందర్యమును రాధయు, నారదుని వలన రాధా సౌందర్యమును కృష్ణుడును విని పాణిగ్రహణమున కభిలషించుచుండిరి. రహస్యముగా దౌత్యములు సాగించిరి. కాని రాధికకు స్వయంవరము చాటింపబడియెను. అన్ని దేశములనుండి రాజు లరుదెంచిరి. స్వయంవరములో రాధ కృష్ణుని వరించెను. కృష్ణుని రాజు లెదిరించి పరాజితులైరి. రాధికా సోదరుడగు భద్రకుడు కూడా కృష్ణు నెదరించి ఓడిపోయెను. కృష్ణుడు రాధికతో బృందావనమున కరుదెంచి వసంతోత్సవములు, జల విహారములు మొదలగు సమస్త క్రీడలతో యమునా పులినములను ధన్య మొనరించెను." ఈ కథనుబట్టియె యిది రుక్మిణీ కల్యాణానుకరణమని తలంపనగును. దీనిలోని కవిత్వము రసవంతమై నాటి కవుల కవిత్వమున కెందును దీసిపోవుటలేదు. ఇట్లుండియు దీని కేలనో ప్రచారము గలుగదయ్యెను. ఈ సమయమునకు పాతిక సంవత్సరములు రమారమి మునుముందు గజపతుల యేలుబడిలో చైతన్యదేవుడు గౌడ దేశమునుండి బయలుదేరి గోదావరీ తీరమున కరుదెంచి తన భక్తి సుధ నట వెల్లువ గట్టించెను. ఆ భక్తి వేణువు రాజధాని వరకు బ్రాకలేదను కొనుటకు వీలులేదు. ప్రాకియుండుట చేతనేమో నూతనమగు నీ రాధా ప్రస్తావ మా కవి చంద్రుడు వాఙ్మయములోనికి దీసికొని రాదలంచెను. కాని, చైతన్యరేఖ లద్దానిలో జూపుటకు వెనుకాడెనని తోచుచున్నది.

విజయనగర రాజ్య పతనానంతరము తెలుగు వాఙ్మయలక్ష్మి తంజనగరమునకు బయనము కట్టినది. తంజాపురాంధ్ర నాయకులు తెలుగు భాషా పోషణమునకు పూనిరి. వీరు కృతికర్తలును, గృతిభర్తలును నై యాంధ్రభాష వృద్ధివృద్ధి జేసిరి. ఈ ప్రభువుల సభలలోనె రాధా వాఙ్మయము తెలుగులో నించుక కాలూన గలిగినది. రాధాశబ్దము తెలుగు నాటిలో శాశ్వతముగా నెలకొల్పిన గౌరవము వీరు మూరగొనిరి. వీరి యాదరణమున రాధికాసాంత్వనము రచింపబడినది. తెలుగు కోడె కాండ్ర కందరకును కలకండవంటిదైన ఈ గ్రంథమును కొత్తగ పరిచయము చేయనక్కర యుండదు. తద్గ్రంథకర్త్రియగు ముద్దుపళని సుప్రసిద్ధురాలు. ఆమె కవనము గూడ చాల ముద్దు గురియుచుండును. కాని ఈ గ్రంథ రచనమునం దామె యంతగా శ్రద్ధ వహించినట్లు గానరాదు. ప్రాచీన సంస్కృత వాఙ్మయమునం దా పాత్ర యెట్లు పోషింపబడినది తెలిసికొనుట కామె ప్రయత్నింపలేదు. సాధారణముగా నామె కాలమునాటికి లోకులు చెప్పుకొనుచున్న కొన్ని జనశ్రుతుల నాధారముగా మంచికొని యామె ఈ కావ్యము రచింపబూనుకొనెను. అది ప్రబంధమగుటచేత దానిలో తా నుపయోగించికొన్న పాత్రనామములను గురించి విచారించు టామె కవసరములేక పోయెనేమో? ఇక నది శృంగార ప్రబంధమైనపుడు, తన పోషకుడగు రాజు కుల్లాసము కల్పించుట కట్టి కావ్యము వ్రాయుచున్నపుడు పాత్రౌచిత్య విచారణము మాత్ర మేల అవసరపడియుండును? ఈ కావ్య సృష్టిలో రాధాపాత్రకు సంఘటిల్లిన యధఃపతనము ఇంతింత యని చెప్పరానిది. భావోన్నతి, కల్పనాశక్తి, రసస్ఫూర్తి యున్నంత మాత్రమున దానిని విచ్చలవిడిగా నుపయోగించుట నెవ్వరు నంగీకరింపరు. సమస్త మానవాదర్శ పురుషుడును, భారతాచార్యుడును నగు శ్రీకృష్ణునకు ప్రేమపాత్రురాలగు నాయిక చేయదగిన సమలుగా నందలి వర్ణనలు కల్పింపనుటకంటె వినుట విస్తరింప నొల్లను. మొత్తముమీద నా కావ్య రచనమునాటి కాంధ్రుల కా పాత్రను గురించి అంతియే తెలియును. చైతన్యదేవు డాంధ్రమునుండి చిదంబరమునుండ మధురవరకు తన భక్తి సిద్ధాంతమును వెదజల్లుచు బోయినను దానియం దాంధ్రులకు విశ్వాస గౌరవము లుదయింపలేదని దీనివలన తెలియుచున్నది.

---

1. చెన్నపురి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమునందలి అముద్రిత ప్రతి.

దీనికి బిదప వాంధ్రులలో ప్రచారముగల గ్రంథము రాధా మాధవ సంవాదము. దీనిని వెలిదండ్ల వెంకటపతి రచించెను. ఇతడు క్రీ.శ. 1700 ప్రాంతముల నుండియుండు నని తలపబడుచున్నది. ఈ కావ్యము 'ముద్దు పళని కావ్యమునకు మేలు బంతి' యట. అది నిజమే కాదగియున్నది. రాధికా సాంత్వనమున గర్హింపని కొన్ని మాతవాంశము లిందు గలవు. పెండ్లికాని రాధిక కితడు పెండ్లి చేసినాడు. కాని లోకమునకువారి వాతవికిని వరుని పేరు తెలియదు. సాంత్వనములోని యిళాకళ్యాణమున కిందు రాధా కృష్ణుల ప్రథమానురాగము వర్ణింపబడియున్నది. శుక సందేశము రెండిటియందును గలదు. శ్రీదామునకు బదులిం దుద్ధవుడు పేర్కొనబడినాడు. రాధా కృష్ణ సంవాద ముఖ యులు కల్పించినను ముద్దుపళని కృష్ణుడు రాధికాపాదములపై బడి పాదాహతిని ధన్యుడై యుండ, పౌరుష మడ్డువచ్చినది కాబోలు, వీరని కృష్ణుడు పాదదాపుడ ననిమాత్రము చెప్పి సాహసించినాడు. సాంత్వనమునందలి రాధ బృందావనమునందె యుండిపోయెను గాని సంవాదములోని రాధ ద్వారకాపురి కేగి సవతులకు కయ్యమును గల్పించి తాను సవరించి రుక్మిణీ సమానత్వమును గ్రహింపగల్గినది. ఇందులోని మరొక విశేషము—రాధ శ్రీకృష్ణుని బెండ్లియాడినది. ఈ గ్రంథమునం దావాటికి రాధా కృష్ణ సంబంధమగు దురభిప్రాయముల బారద్రోలుటకు కవి చాల ప్రయత్నించెను. వాని వరుసల యువ వరము, పాతివ్రత్యము వీనియొక్క యుచ్చాటనము కొరకు గవి చూపించిన యుక్తి వాదము, దృష్టాంతములు గమనించినచో నేటి కొందరు నవయువకుల సంస్కార దృష్టి కాతడే మార్గదర్శకుడైనట్లు తెలియుగలదు. ఈత డెన్ని గొడ ప్రాణాయామములు చేసి, మసి బూసి మారేడుకాయ జేసినను తన కావ్య ప్రపంచమున రాధను పతివ్రతను, నీతి బద్ధయగు ప్రియురాలిని కావింప లేకపోయెను. ఏమైనను ఇతడు రాధను కొంతవర కాదర్శప్రాయనుగా జేయుటకు ప్రయత్నించెను.

తరువాత రాధామాధవ సమాగము,[2] కన్పించుచున్నది. దీనిని నిశ్శంక వెంకటపతి రచించెను. ఇందలి కథానాయికయగు రాధ కూడ నందుని చెల్లెలే. లేకలేక కలిగిన చిన్ని కుమారుని యశోద యింటిపనులలో సరిగా జూడదని నందుడు రాధను కృష్ణ పోషణమునకు వియోగించెను ఆమెయు నతని నల్లారు ముద్దుగా బెంచి పెద్దవానిని చేసెను. ఇంతలో రాధ బాగుగా వయసు వచ్చిన దవుటవలన తగిన బంధుపుత్రున కిచ్చి పెండ్లి చేసెను. ఆమె కాపురమున కేగినది. తరువాత క్రమ క్రమముగా కృష్ణుని వయసుతో గూడ రాధానురాగము పెరుగజొచ్చినది. ఒకనాడు మనసు పట్టలేక కృష్ణ డొక ముదియవ్వను జేరి రాధకడకు బంపెను. ఆమెయు లోకమునకు జంకు

2. అముద్రిత ప్రతి చెన్నపురి ప్రాచ్య లిఖిత పుస్తక భాండారము.



బుజ్జగింపు

చిత్రకారుడు : పి. హనుమంతరావుగారు

1934 భావ సంవత్సరాది సంచికనుండి

మన్న రాధ, కందులకు తగిన కొన్ని పతివ్రతాలు చెప్పి యొప్పించెను. అడిమాట తప్పక రాధ యమునా తీరమున కరుదెంచి కృష్ణుని స్థిరానుగ్రహమునకు పాత్రురాలయ్యెను. ఇదియును నైతికాదర్శమున బూర్ణపు గ్రంథములకు దోడుబుట్టువే కాని దీనిలో నొక విచిత్రమగు కథ కలదు—

శ్రోతలు "రాధ నేం శ్రీ కృష్ణు డిట్లు ప్రేమించవలసి వచ్చె"నని కథకుని ప్రశ్నించిరి. మాతు డిట్లు చెప్ప దొడంగెను? "సముద్ర మథన కాలమున జన్మించిన దివ్య పదార్థములను ఇంద్రోపేంద్రులు పంచుకొనిరి. విష్ణువు కౌస్తుభమును, లక్ష్మినిరొమ్ము నెక్కించుకొనెను. అపుడు వారితో బుట్టిన యప్సర కన్యలలో 'హరిహారిణి' యను నామెను విష్ణువు సేవకురాలిగా గ్రహించెను. తరువాత నొకనాడు సేనతో మందర పాముపుల శృంగార క్రీడల దేలుచున్న "లక్ష్మీ నారాయణులకు హరిహారిణి రాక యత్యంతరమును గల్గించెను. దీని కిందిర యోపలేక 'నీవు మగవాండ్వై భూమిం బుట్టు' మని శపించెను. (అది యాకాలమున దేవతలకు విధించు వొక శిక్ష గాబోలు.) ఆమెను ప్రార్థించి తమ్మూలమున గృష్ణానుగ్రహమును బడయ నాతడు భూలోకమున నేను నంద నందనుడనై జనియింతును గావున నీవును జనింపుమనియు, నచట నా సేవ లభించుననియు నచ్చజెప్పినందున నామె నందుని చెల్లెలై పుట్టి యతని సేవించి యాతని యనుగ్రహమునకు పాత్రురాలయ్యెను "ఇదియే కృష్ణునికి రాధ మేనత్తయగుటకు కన్పించు చున్న గ్రంథాధారము. దీని నెచట కవి సేకరించెనో తెలియరాదు. పిదప పేర్కొనదగినది రాధా కృష్ణ విలాసము.[3] ఇది కృష్ణదాసు కృష్ణదాసునిచే రచింపబడినది. ఇది గీత గోవింద రసాలంకృతమని గద్యలో జెప్పబడియున్నది.


దీనిలోని కథా సంగ్రహ మిది : "కృష్ణుడు బృందావనము విడిచి ద్వారకలో గాపురము పెట్టెను. మరల గోకులము మొగము చూడలేదు. గోపిక లోపికలు శోక యుండిరి వారిలో పెద్ద భాగము రాధది. చెలికత్తె నొకర్తును చేరబిలిచి తన యవస్థను చెప్పి కృష్ణుని దోడ్కొని రమ్మని ద్వారక కంపినది. ఆమె సముద్రమును గూడ దాటి ద్వారక కేగి రుక్మిణీ సమేతుడై యున్న కృష్ణుని దర్శించెను శ్రీకృష్ణుడు గోకులములోని వారందరి క్షేమము నడిగెను. దూతిక క్రమముగా జెప్పుచు రాధను దడని యామె కష్టములు వెళ్లబోడి రాధ పంపిన హార మొసంగెను కృష్ణు డది గ్రహించి రాధను మరువ లేదని, భౌతిక సౌఖ్య వాంఛల గుములజేయు నొక దీర్ఘ న్యాస మొసగి యేకాంతమున నీ కొక వృత్తాంతము జెప్పెదునని రుక్మిణి నంగిరమున కంపెను. రుక్మిణియు దూతిని వెంట దోడికొని మందిరమున కేగి సుఖాసీనం గ నించి రాధా కృష్ణుల పూర్వ సంబంధము గూర్చి ప్రశ్నించెను. ఆమె గీత గోవిందానుసారము వర్ణింపసాగెను." ఇంతటితో గ్రంథ మాగిపోయినది. ఇందును 'పచ్చి శృంగారపు' తళుకులు లేకపోలేదు గ్రంథ మసమగ్ర మగుటచే నేమియును చెప్ప వీలులేదు కాని యిప్పటికిని రాధా చరిత్రమును గురించిన సంస్కృత వాఙ్మయ వాసన లాంధ్రులకు చేరవచ్చినని చెప్పవచ్చును.

గోపీనాథుని వెంకటకవి తెనిగించిన శ్రీకృష్ణ జన్మఖండము రాధాచరిత్రమున నూతన యుగమును తెలుగు నాటిలో నెలయించినది. అది బ్రహ్మవైవర్తములోని యొక భాగమని చెప్పనగు. చైతన్య దేవుని భక్తి సిద్ధాంతము నెడల నాంధ్రులకు గలిగిన గౌరవాదులు తెలిపినట్లు కాగలదు. దానిలో నేటి రాధాతత్త్వపు బనా లన్నియు బయలుదేరించియున్నవి. ఇందలి రాధ మానవి గాదు; త్రిమూర్తుల కతీతురాలు; సర్వ సృష్టి సంచాలిని; సంహారిణి; ఆమె ముగురమ్మల మూలపుటమ్మ; ప్రకృతి స్వరూపిణి; శ్రీకృష్ణునకు గూడ ధ్యేయురాలు. ఇటు లెంతయో గలదు. ఈ తత్త్వమును విస్పష్టము గావించు కథ లెన్నియో దానిలో గలవు. వాని నన్నింటి పేర్కొనుట కిచట దావు లేదు. కాని యొకసారి యధఃపతితయై నీచశృంగారరసాలంబయై యున్న రాధ దీనివలన శక్తి స్వరూపిణియు, మహాప్రకృతియు నై పోయినది. దీనికి ముఖ్యగు సావయారాధ్యని దేవీభాగవతము వచ్చి దెచ్చినది. కాని యది యింకను ముద్రింపబడకపోవుటచేత ప్రచారములోనికి రాలేదు. కింకవీంద్ర ఘంటాపంచానన' శ్రీ కొరత లేకుండ దేవీభాగవతము తెనిగించి ముద్రింపించిరి. దానివారి దేవీభాగవతము గూడ నచట స్మరింపబడదగినది. వీనివలన రాధా స్వరూపము పూర్వోక్త ప్రబంధ స్వరూపమునకన్న భిన్నమని యాంధ్రు లెరుగగలిగిరి. ఈ యెరుకకు చిలకమర్తి రామానుజశర్మగారి గోపీకథా కౌముదియు, బ్రహ్మవైవర్త పురాణపు గద్యానువాదము నుత్తేజము కలిగించిన వెంకట పార్వతీశ్వర కవులయొక్కయు, సాహితీ సమితి సభ్యులయొక్కయు, మరి కొందర రఘునాథన కవుల యొక్కయు ప్రేమ గీతములు, వంగ భాషానువాదములు విద్యాధికులలో నీ నూతన తత్త్వమున కొక రూప మొసంగ జాలినవి. వీనియన్నిటి కంటెను జన సామాన్యమునందు రాధయొక్క ప్రాచీనానౌచిత్య జ్ఞాతవమునకు మిక్కిలి తోడ్పడినది, పానగంటివారి పరమార్థ రాధా కృష్ణ నాటకము ఈ క్రొత్త వింతలో నే టెన్నియో గ్రంథములు రాధా చరిత్రమునకు సంబంధించినవి ప్రచురింపబడుచున్నవి. అవి యన్నియు నిచట పేర్కొన జాలనందులకు చింతిల్లుచున్నాను. ఇంతవరకు ప్రాచీన కాలమున నాంధ్రులు రాధ నెరుంగరనియు, నా తెరుగగల్గిన రాధ ప్రబంధములలో గన్పించుచున్నదే యనియు కాలక్రమమున సంస్కృత వాఙ్మయ సాహాయ్యముతో రాధ యొక్క అధునాతనమూర్తి వారి లక్ష్యమునకు చేరువయ్యెననియు నది సంస్కృత వంగ భాషానువాదములచేతను, వంగీయ శిల్పమువలనను ఆంధ్ర వాఙ్మయ పరిష్కారములయం దొక నూతనత్వమును నెలయించుచున్నదనియు తెల్పితిని. దీని యాథార్థ్యమును మరొక్కమారు విన్నవించెదను. సాకొత్తమా, సెలవు.

3. అముద్రితము. చెన్నపురి ప్రా. లి. పుస్త. భాండాగారము.



కాబోయే వకీళ్లకు కొన్ని సూచనలు (నాయుహో ప్రపంచమున)
[1933 శ్రీముఖ సంవత్సరాదిసంచికనుండి]



కాబోయే గ్రంథకర్తలకు కొన్ని సూచనలు (నాయుహో ప్రపంచమున)
[1933 శ్రీముఖ సంవత్సరాదిసంచికనుండి]



[1934 భావ సంవత్సరాది సంచికనుండి]

తెనుఁగు శైలి

కవికొండల వేంకటరావు

[1934 భావ సంవత్సరాదిసంచికనుండి]

పురాణములనుండి :

ప ప్ప య .

జగంబులు పుట్టించును మనువును నమయించును కర్తకైన దేవతలకు కొట్టు నడచిన పెద్ద లేదు. నేను గర్భభూమిని ఐనియుంచి కర్మకుండనైతి.

తిక్కన :

ఈ రెండు దెబ్బలవారును బంచి కుడిచి మిగిలియున్న సకల భూప్రజలకును ప్రమోదం బగుం గావున నట్లు చేసి యందఱచేత దీవనలు వడయుదయ్య.

ఎఱ్ఱాప్రగడ :

నీ గౌరవంబంతయు వెలుంగి కాదె వహ్ని సమానుండైన ఈ మహాముని నారాధించుచు నీయందు భారం బెక్కించెద.

ప్రబంధములనుండి :

మనుచరిత్ర:

అనిన వాక్కులు యక్కుల్లజకరి పలుకుల కులికి కలికలం బడిన యదారం బెఱుఁగు నెఱుఁగాడు వరగించు వెరదమ్మి గొంకరలు.

పారిజాతాపహరణము:

ఈశ్వరంబున నదియ్య వలపిడ్డి సంతోషిత స్వాంతయును, విభింలోకైక సంపూర్ణయావన మహామహిమోదాత్తులనై విరంతర శిల్ప వర్ధిష్ణువగు నా సత్యాస్వప్నులమ బాడు చేయుకం గ్రమ్ముల నెక్కవాడు.

శృంగారనైషధము :

ఇట్లంతర్హితుండై రాజమార్గంబున నిరర్గళ వేగంబునం జని యా రాజకుంజర ఘటాముందరంబగు రాజమందిరంబు డాసి.

విజయవిలాసము :

ముముక్షుజన హృదయంగమంబగు త్రివేణీ సంగమంబున దానంబులు గావించి, యచ్చట మాధవు నారాధించి, భవరసమభవభీరుసమక్రోశంబగు పంచక్రోశంబు ప్రవేశించి.

ప్రభావతీప్రద్యుమ్నము ;

దానవేంద్రా, నీ వలికినట్లు మన మిరుదెగలవారము గశ్యపు సంతానం బగుటం జేసి మన యెల్లవివాదంబులు నలఁగడ తీర్ప వచ్చుండు.

పదములు, కీర్తనములు, కథలునుండి:

రామదాసచరిత్ర:

ఓ భద్రాద్రీశ్వరా! నేను పూర్వజన్మంబున జేసిన కర్మఫలమో, లేక మీ కరుణకు పాత్రుండను గానైతినో, ఈ దుర్మదులచే గొట్టించుటకు నన్ను గలిగియా యిచ్చెదరుగా నన్నుఁ జేయించుట తగునా యని మ్రతిచేయుచున్నాను.

మైరావణచరిత్ర :

ఓ తల్లి, అనేకోట్ల రాక్షసులు యుద్ధము గోరి వచ్చుచున్నారు. వారల సందడి విని బలి యివ్వబోవుచున్నాను. ఈ రామ సౌమిత్రులను......

భారతపత్రిక :

విష్ణుభక్తిలేనివాడు శూద్రుం డన బరగు. వానియెడ భక్తి గలిగిన దండాలన్నైన ఉపచరించుట బుద్ధిమంతులకు నుచితంబుగాదు.

సర్వాయిపాపడు కథ :

పన్నెండుమంది మేస్త్రీలతో తిరువెళ్లి మన్నెంపు వాళ్ల యెల్ల ఒక్కమైన చిక్కుతీసి కొప్పుపెట్టి శ్రీగంధపు చుక్కపెట్టి పాంచాలమొగ్గాల రవికె లేక మీద తొడిగినాది. కండ్లకు కాటిక వేసి పండ్లకు దామా వేసి లోకమెట్లు మేనుకోని బొమ్మంచు చీరకట్టి పిల్లవాణ్ణి చంకపెట్టి కూటిబుట్ట యెత్తుకొని యెదురుగుండ తాను వచ్చి నెళ్ల పెళ్లన తుమ్ముతున్నాదీ ఆ యెల్లమ్మ.

నేటి యొక నాటకము :

తరువాత నో ప్రభూ, మున్ను మూర్ఛిల్లిన మునిబాలుండు నిద్దురనుండి లేచి వచ్చు లేవ నా సోదరు లిద్దరు నితాంత సంతోషక్రాంతస్వాంతులై,

నేటి యొక నవల :

ఆ నలువురు నా నూతన పురుషునితో లోన ప్రవేశించి మందిర ద్వారంబును మూసివైచిరి. లోన కేమి జరుగునో వినుట కామెకు కుతూహల ముదయించెను

నేటి మరికొన్ని విధముల రచనలనుండి.

ఉపన్యాసములు

వేర్వేరు సంఘముల ప్రతినిధులతో సంప్రతించి అందరికిని సమ్మతమగునట్లుగా సాంఘిక సమస్యను పరిష్కరించు ఏర్పాటేదియు చేయలేక పోతిమని ప్రకటించుట కెంతో విచారమును చిన్నదనమును కలుగుచున్నది

పల్లెటూరి కథలు.

కరణం సంకురాత్రి పండుగకు అల్లుణ్ణి తీసుకు రావడానికి వెళ్లాడు. పడవ ద్యారకు రాలేదనే కోపంతో అల్లుడు పండుగకు రానన్నాడు.

చిత్రాంగి :

కాని మీరు పొడుంకాయతోటే సహజంగా పుట్టార్టగా?

ఏమమ్మా, మా మామగారు వచ్చారు అందర్నీ యింట్లోకి రమ్మంటున్నారు. మాకు రాణివి కాబోతున్నావు ఇదేం వేషం, అయమముందే?

నలభీమపాకశాస్త్రము

అయిదుసేర్లు నీళ్లపట్టే కళాయి పాత్రలో నాలుగుసేర్ల నీళ్లుపోసి పొయ్యిమీద కాచవలెను.

నేటి పత్రికలనుండి :

ఆంధ్రభూమి :

బైబిలునందు ఒక కథ కలదు ఇసుకమీద నొకటియు, రాతిమీద నొకటియు రెండు ఇండ్లు కట్టబడినవి

గృహలక్ష్మి :

దేశారాధకుల 'మనకొనమున్నవారు' చెప్పగ యోచించి ఈ మహోత్సవమందు దేశాభ్యుదయము అట్టి యుమాయికుల యోగక్షేమములపై నాధారపడియుండు ననసత్యము.

ఆంధ్రపత్రిక

వాయువిమానములనుండి బాంబులను విసరు పద్ధతి హిందూదేశమునందే గాక ఇంగ్లండులో గూడ ప్రఖ్యాతి గలిగించె ననుటకు సందియము లేదు.

కృష్ణాపత్రిక :

బర్మా విభజనము కన్నియు అమారగుచున్నవి. బర్మా ప్రజలు విభజనమును కంగీకరింతురో లేదో తెలియక పూర్వమే.

వాడుకనుండి :

రైతుమాటలు :

ఎందుకండీ ఈ పాపలు బుడంకరలు కొనుకుపోళ్లకి నష్టం. కొన్ని కట్టేలు మీదుంటాయి. కొన్ని కోతకు సిద్ధంగా ఉంటాయి. ఊడుపువేళకు కొంచెం నయమును కోండి. తాటాకు తెగులు పట్టిందంటారు. దాని జ్యాస్తి మెరుగు. కందిచేలు ఊటెక్కుతున్నాయి

ఒక ఇల్లాలు మాటలు.

చంటిపిల్లం పాట్లాటలు ఎందుకంటాం మనం—అవసరం నూతిన పుల్లలకు అగ్గిపెట్ల గుల్లలకు అవి యెంతో పనిముట్లు అవి వాళ్లకు.


ఒక కూలివాని మాటలు.

పద్దున్నే అబద్ద మాడుకుంటే నాకేం వస్తుంది? పని చేసేవోళ్లె నే అబద్ద మాడుకుంటావా?



[1934 భావ సంవత్సరాది సంచికనుండి]





● లవా టు - 2 [1934 భావ సంవత్సరాది సంచికనుండి]

త్రాపింగుల గ్యాలరీ—(కొన్ని సూచనలు)



(ప్రబంధమందరి—సాదృశ్యమే నిజమె నచో,(బాలకవుల కుపయోగ
పడుటకు చిత్రము) [1934 భావ సంవత్సరాదిసంచికనుండి]



[1934 భావ సంవత్సరాదిసంచికనుండి]

ఈ ప్రకారముగా యథాలాపముగా జదివిన పుస్తకములనుండి, చూచిన పత్రికలనుండి, విన్నమాటలనుండి మనము భాషను సేకరించి గమనించి చూచితిమా, ఎంతమంది తెనుగుభాషను వ్రాయుచున్నారో, ఎంతమంది వాడుచున్నారో అన్ని విధముల తెనుగున్నట్లగుపించు—తెనుగు జాతికిఁ జెందినవా రెవరోయి యున్న 'నేను నేను' అని కొన్ని కోట్లమంది మారుపలుకునట్లు.

కాని తెనుగుజాతిని గురించి తెలిసికొనవలయునన్న మూఁడుకోట్లమంది తెనుగు వారిని వరుసగ నిలువఁబెట్టి వారి ముఖవర్చస్సు గమనించుచున్నామా? గమనించఁగలమా? తెనుగు జాతియని యనుకొనుటలో నేదో కొన్ని లక్షణములు హృదయావలంబనము గొనుచున్నవి. ఆ లక్షణము లున్న జనుల నందఱిని తెనుగు వారినిగ గుర్తించుచున్నాము. అలాగుననే తెనుగు శైలిని గురించి తెలిసికొనుటయున్నను. మనకు తెనుగువా రందఱును మాటలాడు, వ్రాయు సమస్తమును సేకరించి విమర్శించుటకు సాధ్యమా! ఒక్కనాటికి గాదు. కాని తెనుగు శైలి యని యనుకొనుటలో మన కేదో యొకవిధమగు మాటల పొందిక, నీను, నడక, నాలుకపైఁ దాండవించుచుండును. నిజముగ నా యుద్దేశ్యమం దది నిర్వచింపఁబడనేరనిది; అనుభవించవలసినది. 'పంచదార తీపి' యని యన్న, పంచదార తినుటలో మనకుఁ దట్టు తీయందనమని కదా యర్థము. అట్లే తెనుగు శైలి యన్నఁ దెనుగును వాడుటలోఁ దట్టు నొకానొక యొయ్యారపు టుచ్చారణ. కావున నా యీ వ్యాసముయొక్క యభిప్రాయములను బూర్తిగ నెఱుంగవలయునేని తెనుగున మాటలాడుటయందలి యుచ్చరించు పొందిక యిట్టిదని స్మరణకుఁ దెచ్చుకొన్నఁగాని బోధపడదు.

తెనుగునకును సంస్కృతమునకును వివాహబంధ మున్నది. తెనుగునకుఁ దురకమునకుఁ, దెనుగునకు నాంగ్లేయమునకు సంపర్క మున్నది. తెనుగునకు నరవమునకుఁ గన్నడమునకు మైత్రి యున్నది. తెనుగు బంగాళీ, తెనుగు హిందీ, తెనుగు మరాఠీ—యని యన్యోన్య పరిచయములేనివి కావు. కాబట్టి కేవలము తెనుగుదృష్టి యవసరము కావలెనన్నఁ, దెనుగు శైలి కనిపెట్టవలెనన్న మనము ఎట్టి దృక్పథమున నిలువవలెను? సంస్కృత సంబంధములేని, తురకము, ఆంగ్లేయము, కన్నడము, అరవము, మరాఠీ, హిందీ, బంగాళము—వీని సంపర్కములేని యొకానొక నైజపుఁ బోకడఁ బోవు దానిని గ్రహించుకొనవలసియుండును. అదెట్లని పెక్కుమందికి సంశయము పొడమ వచ్చును.

ఒక యావు పాలును మఱియొక యావుపాలును గలసిపోయినట్లు కలసిపోయినవే తెనుగు సంస్కృతములు. వానిని విడదీయుటెట్లు? పంచదార కాఫీకషాయము పాలు కలసి పోయినట్లు కలసి పోయినవే తెనుగు తురకము ఆంగ్లేయము. వీని నొకదానినుండి యొకదానిని విడఁదీయుటెట్లు? అని ఈవిధముగ సందేహ కల్పనలఁ దెనుగు దెలిసికొనుట యసాధ్యముగఁ దోఁచవచ్చును.

అయినప్పటికిని విచారించి చూడవలయును. మనము సాధారణభాషను మాటలాడుచు నడుమ నిచ్చట తెనుగునకు దిగుచుందుము. చటుక్కున వలనే వినబడుకొన్న ట్లా తెనుగు ముక్కలను నాల్గింటిని గొనుఁడు. బజారులందు గుడ్డలాటలు, సరాగాలు, ఇండ్ల కబుర్లు, పాలాంబీడఁ బదాలు, దెనుగు నుడికారము సమయోచితముగ బయల్వెడలునప్పుడు హృదయ మాంధ్రోద్దీపితమై "ఇది తెనుఁ" గనిపించును. అది మీ మనంబున కెక్కించుకొనుఁడు. దాని నాధారభూతముగఁ జేసికొని తెనుగు శైలి యేమొకో యని యోచించుఁడు. అది నా మనవి.

అట్లు విమర్శించునప్పుడు ముఖ్యముగ నాకు గోచరించున దిది—"మన కింకను తెనుగుభాష యున్నది. అది పోలేదు. అది యప్పటప్పట బయల్వెడలి భావము ప్రకటించుచున్నది." అని. "ఎల్లప్పు డట్లనే మాటలాడి యట్లనే భావమును ప్రకటింపఁ గలవార మైతిమా!" అని కూడ మహా పోవుటయును గద్దు. భూమి నే ప్రకారముగ నిరంతర మాంధ్ర భూమిగ నుండఁ దలపోసికొనుచున్నారమో మన నాలుక కూడ నిరంతరము తెనుగు నాలుకగ నుండ వాంఛింతు.

కాని యొకప్పు డాంధ్రరాష్ట్ర మనుకొను భాగము ఉత్కళ రాష్ట్రములోఁ గలసి పోయినచో నది యాంధ్ర రాష్ట్ర మెట్లు కాదో, యొకప్పు డంతయు తెనుఁగై యున్న మన యీ నాలుక యాంగ్లేయమును జేర్చి, సంస్కృతమును చేర్చి హిందీ గలిపి, తెనుగు చవికి వెలియగుచున్నా మంతో యింతో. అయినప్పటి కుత్కళ రాష్ట్ర మున్నంత, తెనుగు మనిషిని గుర్తించుట మానివామా? అట్లే, ఎన్నెన్ని భాషలఁ గలగలసినను 'ఇది తెనుగు శైలి కదా' అని స్ఫురించక మానదు. అది నిర్మలముగ నాలోగా వలెనన్న నొకటే సాధనము. తెనుగువారిని జూచుచు, తెనుగుదేశము దిరిగి చూచుచు మహాత్ములు, తెనుగు నద్దేవారితోఁ బడి పడి తెనుగున మాటలాడుచు, తెనుగు పుస్తకముల నెక్కించుకొనుచు, 'తెనుగు తెనుగు తెనుగు' అని దానిని శ్రద్ధా భక్తులతోఁ బ్రత్యక్ష మొనరించుకొందుమేని తెనుగుశైలి యూహకు వ్యక్తమై నివసించు.


అప్పుడు మీకు [మంచిపొదురు వారికోపాయము, వ్రాక్పాకము, ... అను మాటలు, గ్రామ్య గ్రాంథిక విభజనములు. అప్పుడు మీకుఁ దట్టఁగలవు తెనుగు వారి పురాణ శైలి, తెనుగువారి ప్రబంధ శైలి, తెనుగువారి గేయ శైలి యనునవి

నారికేళపాకమన్న నదియొక తెనుగు నుడికారముయొక్క పొందికను సూచించు మాటకాదు. అది తెనుగు పదములు తక్కువపెట్టి, సంస్కృత సమాసముల నెక్కువ జొనిపి, తెనుగువారి కర్థము గాకుండ వ్రాసిన పుస్తకముయొక్క గుణ సంకీర్తన సందర్భమున నెంచవడిన పదము. అట్లనే ద్రాక్షాపాక కదళీపాక శబ్దములును. ఆ పదములు తెనుగువారు పుస్తకములు వ్రాయుటలోఁగాని, తెనుఁగు నిజగుణమును సూచించుటలోఁగాని యుపకరించవు. సంస్కృతము బాగుగ వచ్చిన తెనుగువానికి నారికేళపాక గ్రంథము లేత గుంజనే యిచ్చి దిగ్రమింగుట కనుపడును. సంస్కృతముగాని యాంగ్లేయ మెక్కుడు వచ్చిన వానికిఁ 'గురిజీ' కావచ్చును. శ్రీ భాషాజ్ఞానమునుబట్టి యొకానొక గ్రంథము సులభముగ నర్థమగుట, కాకపోవుట యనునది తెనుగు శైలిని నిర్వచింపనేరదు.

శైలియన మాటల పొందిక, వాక్యముల కూర్పు, ఒక మానవుఁ డొక మానవునికి తన భావమును ఉచితముగ వెల్లడించుట. తెనుగు శైలియన్న తెనుగు మాటల పొందిక, తెనుగుకూర్పు, తెనుగుసూత్రము. పురాణ సతవమందుఁ దెనుగువారి మాటల పొందిక నీను, నడక వేఱు; ప్రబంధసక్కి వేఱు; పదములు పాటలు నిప్పుడు వేఱు.


ఎంతటి మార్పు చెందినను నా యీ మాటలు తెనుగువారిచే నిరంతర మా యా సందర్భములందు వాడబడుచు, "ఇది తెనుగు నుడికారము" అని తట్టఁజేయుచుండును కావున ప్రతి తెనుగు వానిని నేను వేఁడు ప్రార్థించునది, "ఇందు సంస్కృతము హెచ్చా, తెనుగు హెచ్చా? ఇందు సంస్కృతము దెనుగు కలగలపు లెట్లున్నవి? వీ రితర భాషలు నేర్చి వ్రాయుచున్నారా, నేర్వక వ్రాయుచున్నారా?" అను ప్రశ్న లన్నింటిని పరిశీలించఁ దిగక, మాట, మాట, నక్షర మక్షరము విడదీసి చదువక నేకముగ గుర్తించి 'ఇది తెనుగు పురాణ శైలియా? ఇది తెనుగు ప్రబంధ శైలియా? ఇది తెనుగు గేయ శైలియా?' అని ప్రబోధించుకొనుట శ్రేయస్కరము." అని

అందుల కర్హత యెవరికిఁ గలదన్న నెవ రెన్ని తెనుగు పురాణములను జదివి, యెవ రెన్ని తెనుగు ప్రబంధములను జదివి, ఎవ రెన్ని తెనుగు గేయములను బాడి యానందించుచు నెం దాయానంద మున్నదో గ్రహింప నేరకొందురో వారికే యీ యర్హత కలదు.



ప్రబంధములలోని విరహము

[1934 భావ సంవత్సరాది సంచికనుండి]



శ్రీకృష్ణసాయి ఫిలింస్
ప్రొడక్షన్ నెం.5
ప్రముఖ తారాగణంతో
నిర్మాత. యర్రా అప్పారావు
కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం
శ్రీధర్
శ్రీ ఫిలింస్ విడుదల
VKR

యతిప్రాస మహాసభ

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

[1936 - ధాత సంవత్సరాదిసంచికనుండి]

క

త్రెన్నవారి మేడసరికి సారంగధరుడి మెట్టమీద ఒక పెద్ద తాటాకు పందిరి, దాని పైని—కిందా—మామిడాకు తోరణాలు, రంగు రంగుల జెండాలు, ఎరుపు, పచ్చ, నీలం కాగితాల గొలుసులూ, బుట్టలూ, లేతగాలికి ఊగుతూ కనుల పండువుగా కనిపిస్తున్నవి. ఆ పందిరికి చుట్టూ చిన్న చిన్న కొత్త తాటాకు పాకలు అందంగా బారులుతీరి వీథులు వీథులుగా ఉన్నాయి.

ఉదయం 7 గంటలయింది. బాలసూర్యుని బంగారు కాంతితో కైలాస రోడ్డు మొదలుకొని మెట్టదాకా 'దయచేయుడు. దయచేయుడు' అన్న ఆహ్వానపు బట్టలకు అంతులేదు. వీరభద్రపురంనుంచి వీరేశలింగంతోటకు వెళ్ళేరోడ్డుమీద పోతున్న నన్ను చూసి మిత్రులు సూర్యనారాయణశాస్త్రిగారూ, సీతాపతిగారూ తొందరగా, "శాస్త్రీ, త్వరగ రావాలి. గొప్ప తమాషా జరిగిపోతోంది. పరుగులమీద పోవాలి రమ్మన్నారు. "ఊఁ. ఏదో రాగిశాసనమో, మరణ శాసనమో దొరికింది కాబోలు" అని నవ్వుతూ "ఆగండి. ఏమిటా తొందర?" అన్నాను. "కవిత్వంచేసే తంపట కాదూ! చెప్తేగాని తప్పం" అన్నారు. "పదండి" అని బయలుదేరాను.

చ

సీతాపతిగారు ముందు నడుస్తున్నారు. ఎట్టకేలకు మెట్ట సమీపించాం. పెద్ద తాటాకు పందిరి ఏదో సభాభవనంలాగా కనిపిస్తోంది. "కొంపదీసి ఆంధ్ర సాహిత్య పరిషత్తు అభినవ కవులకు బడిసి ఇక్కడ జరగడం లేదు కదా" అన్నా సూర్యనారాయణశాస్త్రిగారితో. "అంతకన్న ఒక మహాసంస్థ ఎప్పటికీ కవికాకయ్యా మహానుభావా" అని తిర్చిన 'అర్చి' ఒకటి చూపించారు. దానిమీద "అఖిలాంధ్ర యతిప్రాస మహాజనసభ" అనే కాకి బంగారం అక్షరాలు తళతళమన్నాయి ఒక్కసారి. సీతాపతిగారు మాతో రహస్యంగా "ఇక్కడ మన మెవరమో ఎవ్వరికీ తెలియకూడదు. తెలిస్తే పిల్లి మనను చంపేస్తారు. జాగ్రత్త" అని హెచ్చరించారు.

ట

బారులు తీరిన తాటాకుపాకల మొదటి శ్రేణిలో వెళ్ళి వింటున్నాం. వింటూ సీతాపతిగారు ఒక పాకదగ్గరకు నడిచారు. మేము వెంబడించాం. ఆ పాకకు ఒక పైపున 'ఓరుగల్లు ప్రతినిధులు' అని వ్రాయబడిన ఒక అట్ట వ్రేలాడుతున్నది. పాకలోపల ప్రతినిధులు 'కోదండరామునకు జై' అని కోలాహలం చేస్తున్నారు. సీతాపతిగారు చూపుడు వేలు తిప్పుతూ "అదిగో అందులో వారి కందరికీ నాయకుడుగా 'అయోమయి' చేస్తున్న ఆ బక్క సన్నాయన 'అఖండం'గారు. ఈయన అమ్మెరక తరతరాల గారికి చెయ్యాన మేనత్త కొడుకు. ఆయనపక్కన నడువడుతున్న కానుకను కూర్చొన్నాయన 'అమరం'గారు. యీయనా 'అమలం', 'విమలం', 'ప్రతిమలం' ఒక వేలువిడిచిన మేనత్త పిల్లలు. వీరి ఎడంపక్కన కూర్చున్న కుర్రవాడు 'సతి.' అతనిపక్కవాడు అతని ఆత్మబంధువు 'మతి' " అని చెప్పి, ఈ ముగ్గురు కూచిరాజులు తిరుగుతున్నాయన ఎవరు చెప్మా అని ఆలోచిస్తుండగా "ఓహ్ ఈయన 'వరగం' గారంటే" అన్నా కొంటెగా. "శ్శ్ ఛట్. పదండి ముందు" అన్నారు సీతాపతిగారు.

త

అది కొండవీటి ప్రతినిధులున్న బస.

'సమస్యాంబరాయ' అనే కలకలం మాకు దూరానికే వినబడింది. అంతా కత్తి దూసిన సత్తుడు ఉదరస్తగా ఉన్నారు. దగ్గరకు వెడితే తంటాలేమో అన్న భయంతో దూరంగా వింటున్నాం. సీతాపతిగారు ఎవరితోనో వెదికి వెదికి ఉండబట్టలేక పాకలో చూసి "అయ్యా, ధరాదేవిగారు రాలేదేమండీ?" అని అడిగారు. పాకంతా గొల్లుమని నవ్వి "తమకా కార్యక్రమం మాటేమీ తెలియదు కాబోలు. ఈ మహాసభకు మా ధరాదేవిగారే అధ్యక్షత వహిస్తున్నారు. వారు శ్రీకాకోళ సన్నాన వరుసగా, ప్రత్యేకమైన విధి వినోద తీరుగా వస్తూ ఈవేళ 9 గంటల రైలుమీద వస్తున్నారు. బ్రహ్మాండమైన ఊరేగింపుతో గోదావరి స్టేషనుకు వెళుతున్నారు" అన్నారు.

"వెళ్ళి అంతా గోదావరిలో దిగిపోండి. అధ్యక్షోపన్యాసం పీడ వదులుతుంది" అన్నాను నవ్వుగా సూర్యనారాయణశాస్త్రిగారు.

నేను కొంటెగా అందులో ఒకాయనను "అయ్యా, తమపేరేవరండీ!" అన్నాను. అతడు గూబకు కత్తులు చూసినట్టు చూసి "రాజమండ్రి కుర్రాళ్ళకి తొత్తిగా కళ్ళు కనిపించడంలేదు. ఏమాయా ముచ్చిటి చూస్తేగా" అన్నాడు 'గుప' అయిపోయి. "పేరడుగుతే తప్పండీ?" అని సీతాపతిగారు నవ్వి, "శాస్త్రీ తంటా తెచ్చావూ! వాళ్ళ వరుస్క— రంగం చెడుతుంది. నేను చెబుతా వినండి. ఇదిగో బల్లమీద మండిపడివా ఉన్నాడే వాడు 'శలభి' గారు. వాడి పక్కవాడు 'పంబిసి'వాడు. ఉగ్రాక్షతాపతం తిప్పుతున్నాయన 'ఒదిమ' గారు. అతని కెదురుగుండా ఆ వెర్రి మొహంవాడు 'అర్థి.' ఈ పాకా నడిగా వరిగొత్తవాడు 'వికం' గారు." అని చెబుతూ ముందుకు నడిచారు.

ప

ఇంకొకపాక. అది 'జమీందారీ' ఫాయా మనుష్యు లుండదగినంత 'హోదా' గా తయారు చేశారు. ఆ 'రాతిరియుం బవల్ మరవురాని హాయులు' చూస్తే ఒక మహా సామ్రాజ్యం పంచుకు అనుభవిస్తున్న దర్జా గోచరిస్తోంది. పరచిన పట్టు తివాసీమీద ఒక పెద్దమనిషి హుక్కా పీలుస్తూ 'పక్షపాదుష' లా ఉన్నాడు. సీతాపతిగారు తిరి చూసి "ఓహో! వీరు విజయనగర ప్రతినిధులండీ. ఆ హుక్కా పీలుస్తున్నాయన 'హాథుఖ ముల్లం'గారు. మాంచి హాషరైనవాడు. ఇటువెంపు చూస్తున్నాడే అతడు 'అక్షర'. ఇతడు పెద్దన్నగారి దత్తపుత్రుడు. ఆ పొడుగాటివాడు 'వావిరి'. ఇతనికి ముందర్రి తగ్రాజాగారికి మహాదాస్త్రి. ఆ పొట్టి దబ్బుకుర్రాడు 'పోఁడి' ఆ పొడుండటి తున్నవాడు 'తంమే'. ఎలాగో వచ్చి పిల్లల్లో పడ్డాడు" అన్నారు. "ఆ తురక ఎవరండీ వీరితో ఉన్నాడు' అన్నారు సూర్యనారాయణశాస్త్రిగారు. నేను గుర్తించి ఇతడు 'షేక్ కమాలసాహేబు. అదుగో స్త్రీ ప్రతినిధులు—ఈ పక్కనంచని జాకాలావిడ 'అంత ఉయాన.' ఆ నవ్వు చిరావిడ 'భిలహారి గోక్షణ.' ఆ పడుచు 'తవుత్రేక్షణ.' వారి కెదురుగా కూచుని వెర్రిమొహంతో యమితోచక 'శ్రయోత్సవ సంధాయుతు' వినిపిస్తున్నాడు అంటున్నవాడు 'కైతవ కుసుమశరాసనుడు.'" అనేసరికి మా వారిద్దలూ పొట్టలు పగిలేట్టు నవ్వుతూ ఈ పై ప్రతినిధులతో శాస్త్రి ఎట్లాగా తంటాతెస్తాడు. అసలు మన పని చెడుతుంది అని సభాభవనంలోకి లాక్కుపోయారు నన్ను.

గ

ఆహ్వాన సంఘ సమావేశము జరుగుతున్నది. అధ్యక్షుల 'జగన్నుతం' గారు, కార్యదర్శి 'మామగ' గారు. తక్కిన సుమారు సభ్యులు 'సింగ' 'పెలుచ', 'అద్దయు' గార్లు సభా ప్రణాళిక, కార్యక్రమం గూర్చి మాట్లాడుకుంటున్నారు. ప్రణాళిక ఇట్లా సిద్ధమయింది:

(1) 8 గంటలకు బ్రహ్మాండమైన ఉత్సవముతో వీరేశలింగముతోటమీదుగా గోదావరిస్టేషనుకు వెళ్ళి ధరాదేవిగారికి ఘనముగ స్వాగత మిచ్చుట.

(2) యావన్మంది ప్రతినిధులతోను, సభ్యులతోను తిరిగివచ్చి తావన్మందితోను తరువాత ముఖ్యమైన భోజనాదు లాచరించుట.

(3) 2 గంటలకు మహాసభా ప్రారంభము.

(4 అధ్యక్షు యెన్నికలు

(5) ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము.

(6) అధ్యక్ష ప్రసంగము.

(7) ఆనందయతి ఆక్రందనము.

(8) క్రొత్త ప్రతినిధుల కొన్ని మాటలు.

(9) అభినయ తీర్మానములు.

(10) సమాప్తి.

'జగన్నుతం'గారు లేచి "సభాసద ప్రముఖులారా, కార్య ప్రణాళిక కనుంగడు తెక్కగ బడినది. ఎనిమిది గంటలైనది. ఇంక మన వంశ ప్రతిష్ఠ కాపాడుటకు మూలవిరాట్టయిన ధరాదేవి సమస్త్యాగమున కై బయలుదేరండు" అని గంభీరంగా పలికే సరికి ప్రతినిధులందరూ సభాభవనం విడిచారు. 'ధరాదేవికి జై,' 'పెద్దనకూ జై—' అని అరు అత్యుత్సాహముతో పెళ్ళేటంచి బారుతీరి బయలుదేరారు,

స్వరయుతులందరూ ఒక జట్టు. వ్యంజన విరామములందరూ ఒక గుంపు. బిందు విశ్రాంతుల చెట్టాపట్టాలు వెనుక. తరువాత విశేష విరతుల శ్రేణి. అందరివెనకా అఖండ యతిగాడు అప్రకటిని తిట్టుకుంటూ భావకవుల్లో కలిసిపోదామా అని ఆలోచిస్తూ బయలుదేరాడు. ఇనకపేస్తే రాలని యతిపటాలంతో రోడ్డు ఉక్కిరి బిక్కిరి అవుతూ ఒక మహాప్రబంధంలా ఉంది.

ఊరేగింపు వీరేశలింగంతోట దగ్గరకు వచ్చేసరికి చటుక్కున ఇంకా కొందరిని వెంటబెట్టుకుని 'క్రందుగ'గారు ప్రాస ప్రముఖులను వెదుక్కుంటూ వచ్చి కలిశారు.

తిన్నగా ఉత్సవం లక్ష్మీవారప్పేట దగ్గరనుంచి 'సర్కారు పశువుల వైద్యశాల' మీదుగా గోదావరి స్టేషను వద్దకు నడిచింది.

మెయిలువచ్చి స్టేషనులో ఆగింది. అనుకున్న ప్రకారం అక్షరాలా ధరాదేవి కుండే పసేర, జాబితా కంతటికీ జై జై కొడుతూ ఆహ్వానసంఘంవారు ఆమె ఎక్కిన పెట్టె కోసం జనాన్ని తోసుకుని పరుగెత్తుతూండగా, ఒక పెట్టెలోనించి తలంతా నెరిసి ఒకప్పుడు తులలేని వైభవం అనుభవించిన ఒక ముసలావిడ తొంగిచూసింది.

''అదుగో వసుంధరాదేవిగారు'' అంటూ జనం అంతా అటు వెంపు పరిగెత్తారు. అవయవ పటుత్వం తప్పినా సకలాంధ్ర కవిత్వరంగమూ అవిచారుబయలుగా తిరిగిన ప్రాభవమూ, ఏ ఆంధ్రకవి ఆపత్తులోనైనా అడ్డుపడి కాపాడిన ఔదార్యమూ ముఖంలో ప్రతిఫలిస్తూండగా ధరాదేవి జరాభరంతో వణకుతూ దిగింది. ఆమెవెంట 'లీలా' కుమారి, 'లలి' కన్య స్వాగతపత్రాలూ, వంచి పట్టుకు దిగారు.

'మానుగ', 'జగన్నుతం' గార్లు గబగబ పరిగెత్తుకు వచ్చి ధరాదేవి మెడలో కర్పూరపు దండలూ, పూలదండలూ వేసి సాష్టాంగంగా నమస్కరించి లేచారు. వచ్చిన ప్రతినిధులందరూ సాష్టాంగపడదామనుకున్నారుగాని ప్లాట్‌ఫారం పట్టదనీ, పాసింజర్లు తొక్కి చంపేస్తారనీ భయపడి బంకి చేతులతోనే 'దండంచి' తృప్తిపడ్డారు.

'సెకండ్‌క్లాస్ కంపార్టుమెంట్' లోంచి నవనాగరికులగు ముగ్గురు యువకులు 'పోజ' లిస్తూ దిగారు. జనంలో కొత్త ప్రతినిధులన్న గోల పుట్టింది. కార్యదర్శి 'మానుగ' గారు తెచ్చికోలువవ్వుతో తేరిచూసి ''అయ్యా, దయచేయండి! తమరు గుంటూరునుంచా, తెనాలినుంచా బయలుదేరారు'' అన్నారు. ''అసలు మొన్న గుంటూరికో బయలుదేరి తెనాలి నిన్న రాత్రికి వచ్చి ఉదయం బెజవాడలో బయలుదేరాం'' అన్నాడు అందులో ఒకాయన

''తమ నామధేయ.''

''నా పేరు మధురం—ఈయన సలవుబరువు. ఆయన 'మసమం.' ఏదో మా కుటుంబంలో వాళ్ళమే కనక బంధువులనందరిని చూసిపోదామని వచ్చాం.''

''మంచిపని చేశారు. దయచేయండి.''

'మానుగ' వారిని వెంటబెట్టుకుని మహాజనంలోకి వెళ్ళాడు. లీలాకుమారి మధురాన్ని చూసి తన చురుకైన కళ్ళను ఓరగా అప్పలించి పరిచయ సూచకంగా నవ్వింది.

'ప్రేమ గుడ్డిది' అనుకున్నాడు 'వలపుబరువు.' ధరాదేవి కారు ఎక్కుటకు నిరాకరించగా రెండెడ్లబండిమీద ఆమెను ఎక్కించారు. 'లలి' కన్య ఆమెతో బండిలోనే కూచుంది. లీలాకుమారి, కొత్త ప్రతినిధులూ కారులో ఎక్కగా కారు బర్రుమంది.

*

మూడు గంటలకు ఎట్టకేలకు మహాసభ ప్రారబ్ధమయింది.

స్త్రీల ప్రత్యేక స్థలంలో స్త్రీ ప్రతినిధులు కూర్చున్నారు. 'లీల' వారందరికీ నాయకురాలిలాగ కొంచెం ముందుకు కూచుని 'మధురం' మీద ఓ కన్ను పారేసి ఉంచింది. అంతట కార్యదర్శి 'మానుగ' లేచి కన్నులుమూసి, 'శ్రీ వాణీ గిరిజా శ్చిరాయ' అని దైవ ప్రార్థన చేయగా ''ఎవ్వనిచే జనించు కూడా చదివి తీరాలి. చదవకపోతే లేచి వెళ్ళి మే మింకో సభ పెట్టుకుంటా''మని ఓరుగల్లు ప్రతినిధులు తీవ్రాగ్రహం చేశారు. ఓ మూలనుంచి రాజమంద్రి పెద్దమనిషిలేచి ''అయితే 'శ్రీ మద్రామ రమారమణ' చదివి పెట్టవలసిందేనా?'' అని గద్దించాడు. మధురం కెండాలా లేచి ఫక్తు బంగారులో ''గీతాంజలిలోని పది శ్లోకాలు చదివితేగాని మేం ఒప్పుకోం'' అన్నాడు. చట్టున 'జగన్నుతం'గారు లేచి కాంగ్రెసువాది ధీకరారావంతో,

''నాయనలారా! అమ్మలక్క నాయనమ్మలారా! బ్రహ్మాండమైన కార్యక్రమము ముందు బెట్టుకొని దైవ ప్రార్థనకై తగవులాడుట పట్టి ఆంధ్రత్వము. ఆ భారతామ్నాయ గంగా ఛరీరఝరియందు, ఆ నాగనుశాసనునందు మీకు గౌరవము లేదా! వెండియు వఖండ గౌతమీ జలకల హల్లోహల మదబంభర పల్లవ్యసుల నుల్లమలరు ఉద్దండ మండలేశ్వర చండ కాండాతికాండ నికురుంబకరంబిత రాజ రాజ నరేంద్ర చంద్రు పేరోలగమువంటి ఈ 'ధీరోలగమున' నింత వూచిలేని పేచీలు లేవనెత్తుట భావ్యమా? సంభావ్యమా?'' అని గర్జించి అర్ఘారి వర్షి ''ఏ దేవి యాధేయ భావంబున స్థావరజంగమ ప్రపంచము కాలూని క్రాలుచున్నదో, ఏ దయామయస్వాంత యనుగ్రహంబున నన్నయాది కవులు వేమనాది యోగులు కృత్యాద్యవస్థ దాటి కృతకృత్యులైరో, ఏ యుదార శీల గంటము దించి, ఆకు చించి ఆలోచన తెగక తన్నుకొని చచ్చు ఆంధ్రకవుల కడ్డపడి ఆపత్తు దాటించెనో అట్టి శ్రీ వసుంధరాదేవిగారు దయచేసి అధ్యక్షపీఠ మలంకరింతురుగాక.'' అని ఉరిమి కూర్చున్నారు.

''ముసలాళ్ళు అధ్యక్షపీఠాలు వదులుకుంటేనేగాని ఈ దేశం బాగుపడ''దన్నాడు మధురం. వెంటనే ఒణుకుతూ అధ్యక్షపీఠానికి తడుముతున్న ధరాదేవి చేయిపట్టుకుని 'లలి'కన్య పీఠం ఎక్కించింది. కార్యక్రమం ప్రకారం ఆహ్వాన సంఘాధ్యక్షులు తమ ఉపన్యాసం ఇట్లా ప్రారంభించారు :

''అయ్యమ్మలారా! అఖిలాంధ్ర యతిప్రాస మహాజనులారా! స్వాగతము. సుస్వాగతము. నేడు ఇప్పుడు ఇక్కడ మనము ఎందుకు సమావిష్టులమైతిమో యందఱకుం దెలిసినయది కాదా? ఒకప్పుడు మనము తులలేని గౌరవమును, వెలలేని కానుకలను వింపుదరుకొత్త సంపాదించినవారమె కామా! మనవంశము బహు పురాతనమని యిటీవల దొరికిన కరక్కాయవలన మరణ శాసనముంబట్టి సువిదితమైనదికాదా? రాజరాజ నరేంద్రుని మొదలు రఘునాథ రాయలవఱకు మనధాటి కెదురొడ్డిన వా రున్నారా?

''నన్నయ మొదలు చిన్నయదాక మనల గాదని కాలు కదపినవా రున్నారా? బాలకవి పార్థసారథి తఱకము దగ్గఱనుండి మహాకవి భారతమునఱకు మనము పెట్టినది



నేను దావా, దొంగల వేళా
[1935 యువ సంవత్సరాదిసంచికనుండి]



బుద్ధుడునేడు జీవించియున్నయెడల [1935 యువసంవత్సరాదిసంచికనుండి]
అహింసా మహాసూత్రమును ప్రతిఘటించుటకే ఆ బుద్ధుడు బోధించుటకు కాదు.

భిక్షగాళ్లా! (పొంగిపొర్లే ఉత్సాహం, ఉదుటుతో) దప్పి ప్వర్గముమున్ను వన్నయ తాతగారు పోయియున్నాను. తెలుపును నన్ను బిలిచి యథిమాత వృత్రుదిగాం జావిన దినములు తలచు కొన్న నాకు ఎంతో ఆనందము పర్వుతున్నయది. ప్యారు మంచ్చిరగుచున్నది. 'ప్రకంఠుగ బాష్పరోధ మున కంఠముమన్' కిదుచున్నది. అయినను గొప్ప సంగతులు విన్నవించి విరమింతును.

"నేడు కొందరు మన సుహాకవు తిర్చిన ప్రబంధ రాజముల జదివి బాగుపడిపోయి, ఎదురుతిరిగి, పాళ్ల, పదములు, పడికట్టురాళ్ళు అని మన 'భవ్యము' తీయుచున్నారు. చెల్లరే యిది యెంత విశ్వాస ఘాతుకత్వము! అమ్మకచెల్ల పెరి సమ్మగొట్లరు. వంకాయ జిత్తువారి వట్ట గిత పద్య మిచ్చుటవారి కారాధ్యమైనది. ఇందు యతి పొదరుతకు భిక్ష దొరకినను ప్రాస ప్రముఖుల ప్రాణములు పోవుచున్నవి. ఉభయులను గౌరవించు తెలివి విరికి లేదా? నేటికాలపు ది ప్రెమస్ పద్యములకు గూడ ప్రాశనదా! (భీకరంగా) ఆశార్యా అను లేమి! (గర్వంగా) ఆ మత్తేభము లేమి! (మృదువుగా) ఆ చంపకమాల లేమి? (మునాస నగా) ఆ ఉత్పల మాల లేమి? వాని 'స్వనందు' ఈ తుక్కు గీతములకు, పీ చొప్ప గేయము లకు వచ్చునా? మెచ్చు దెచ్చునా? ఛీ! యివి దెప్పుటే? (సభలో: అహా ఏం కొట్టేస్తున్నా డయ్యా దెబ్బలు. బలే! అనే అభినందనాలు) ఏమయినను పోయినది—పోయినది. ఆంధ్ర కవిత్వ ప్రతిష్ఠ అడుగంటినది. పాపము గోపాలకృష్ణయ్య ఏమన్నాడు? "కొత్తనారి కవి గాళ్ల గతు లయోమయముల్లై నన్ను పెధివి తిట్ట నెన్నుచుండ" అని ఆంధ్రమాత ఆవే దనగా విలపించలేదా? లేదలేమి? వదుములు తిరిగింపరేమి? కాళ్లుగుర వేయరేమి? అల్లి లయ మన మేమి చేయగలుగుని యోచించుదు. చెప్పలేదా చిన్నయమారి మహాకవి 'గడ్డి వెంటి గంధ గజమును బంధించు'నని. కావున మన మందరము మన ననూపించిన క్రొత్త కవులను తొక్కి తొక్కిమనిపించుటకు కొత్త కొంగ్రొత్త మార్గము కనిపట్టి ప్రచా రముచేయ నీ మహాసభ' వహ్వానము చేసితిని. అది యిట్టిదనా:—కొత్తకవుల యూహల విదేశియులైన భాష వ్యదేశీయ కావలయును. కనుక వారు భాష కొఱకు ప్రబంధములు చదువునప్పుడు మనము మూతి బిగించి తిర బిగిసితేని యితడు ఎంత తన్నుకొనినను మన యామంత్ర్యమును తెలిసికొనలేక చివరకు మనకు దాసోహమయి చెప్పినట్లు వినును. ఈ ఘనకార్యమునకు మీ రంద రేకముతులై తోడ్పడినచో కుర్రకవుల మెడియలో లొంగదీయగలను.

"నేను చిరకాల మీ యఖండ గౌతమి స్నానమర్పణ స్నాన మాచరించి, పారంగ థర సర్వతమున ఘనతపం బాచరించి ఈ మహా యిరాకరణోద్యమమును గనిపట్టినాను. గాంధి నా ప్రియ శిష్యుడు. చెప్ప మరచినాను.

"నాట్యల పండితాదులు నముచరిత్ర విమర్శనాదికములలో మనము వ్యర్థుల మని దూషించినను నవగురిలోను మనము లేకున్న రసభంగమగునని చెప్పుచుండుటచే వారి నెంతయు మన మభినందింపవలసియున్నది. ఇక మన మనిన వోర్వలేని ముగ్గురను తీవ్రముగ వధింపవలసియున్నది. సోదరులారా! చాల తడవైనది. నేను సూచించిన ఉత్కృష్ట పద్ధతి ననుసరించి వంశ ప్రతిష్ఠ నిలుపు బెట్టుడు."

అని జగన్నాథంగారు మహాసేనులుకాగా ఉప్పెతుతగా లేచిన తప్పటలవంటి చప్పట్లమధ్య ధరాదేవి లేచి, "చిరంజీవులారా! ఎందరో మహామహాపులుండగా నన్ను, ఈ మునలి ముత్తైదువను అగ్రాసన మెక్కించుట నేను తమకున్న స్త్రీ గౌరవమే యని చెప్పకతప్పదు. ఇంత మహోన్నత పదవికి నేను తగను. ప్రాచీన కవిరాజులు నామీద పిక్కరణ గౌరవము చూపినట్లే మీరును వ్యర్థులనగు నామీద వింత యాదరము, ప్రాముఖ్యమునందు మిహాద్దానవము ప్రదర్శించినందులకు చాల కృత జ్ఞతగల దానను.

"నా జీవనము, జనము నేనాడో తెనుగు కవులకే ధారపోసిన నేను ఈ జరాభర మున నేమియు మాటలాడంజాలను. అదియునుంగాక శ్రీ జగన్నాథంగారే చెప్పవలసిన దంతయుం జెప్పి నా భారమును తగ్గించినారు. వారి యమూల్యోప దేశముల ననుసరించి మీరందరు కృతకృత్యులగుదురుగాకయని కోరుచున్నాను" అని చదికిల బడగా, చిన్నన అఖండయతి లేచి "జ్యోతిష్య దనలేన కిమ్మనెడి నాచా రూఢి సత్యంబుగా మీరు నన్ను దరిజేరనీక తరిమికొట్టినారు. నామీద ఆదరం చూపిన కొత్త కవుల వ్యావహారిక భాషతోనే మాట్లాడతాను.

"భారత కవులు న వ్యథిమానించినా, అప్పకవి నాడి పిమ్మంతా వడిపోయినట్లు నన్ను కాదని అడ్డమైన గడ్డి కరచాడు. నా సోదరుడు రంయతికి విషమే పెట్టాడు. నన్ను ఆదరించిన అభినవ కవులను వదుల్చుకుని మేమిద్దరం వారితోటే ఉంటాం. మేము మీతో నెన్న టికీ కలియం. నాకు మీ సంస్థతో సంబంధంలేదు." అని దబాయించి చెప్పికూర్చున్నాడు.

యతిప్రముఖులు మండిపడి "ఏం హొరంగ నిప్పితిరి యిత్తు రకన్ మనమీమలో నిటన్" అన్నట్లు ఉగ్రులై చూశారు. కొత్త ప్రతినిధులలో 'మధురం' లేచి "జగన్నాథంగారి అభి ప్రాయాంతో కొంతవరకూ ఏకీభవిస్తాం. అట్టే చెప్పవలసింది లేదు" అని కూర్చున్నాడు.


కార్యదర్శి లేచి "మహామదాపులగు నన్మత్సోదరులారా! తమరందరుసాదర భావ ముతో వందందు తోడ్పడి సభ జయప్రదముగా జరిపించినందులకుగాను నేనేలు కృత జ్ఞతాభివందనము లర్పించుచున్నాను. ఈ తీర్మానములను తామందఱుచిత్తగించినమ్మతింప గోరుచున్నాను.

1. ప్రస్తుతము, మన సంఘమును బహిష్కరించి క్రొత్త క్రోవలను త్రొక్కు చున్న ఇప్పటి కవుల ప్రబంధములు బట్టుకొనినచో వారి కడుగడ్డున వద్ద తరిమి యెడి పించుటకు నీ సభవారు తీర్మానించుచున్నారు.

2. తమ విమర్శనలలో మనము వ్యర్థులమని దూషించి వ్రాసినను, నలుగురిలోను మనవల్ల రస మున్నదనిలల్లునని చెప్పు నాట్యల పండితాదుల నీ సభవారు అభినందించుచున్నారు.

3. మనలను పీఠికలలోను, పత్రికలలోను దూషించి యుపహాసములకు తెచ్చిన ఛందోదర్పణ పీఠికాకారుడు సీతాపతి, యతిప్రాసలైచ్ఛికములని యుగాది సంచికలో వ్రాసిన సూర్యనారాయణశాస్త్రి, పద్యములలో యతిప్రాసలు తోసి మహా కత్తికట్టిన హనుమచ్ఛాస్త్రిగార్లను ఈ సభవారు పిక్కరించి గర్హించుచున్నారు."


సభ్యులంతా 'బేష్—బలే—అవును' అని చప్పట్లుకొట్టి, అట్టహాసాయిచే తమ ఆమోదమును తెలియజేస్తూ సభలోంచి లేచారు. మే మెవరమో తెలియకుండా బయట పడేటప్పటికి బ్రహ్మాండమయిపోయింది.



ఇది ఆంధ్రత్వమా? [1935 యువ సంవత్సరాదిసంచికనుండి]



ముక్తి కావలెనిచో [1935 యువ సంవత్సరాదిసంచికనుండి]

అన్ని రంగాలలోనూ  అగ్రతాంబూలం...


కిర్లోస్కర్

ఎలక్ట్రిక్ మోటార్లకు మించిన ఎన్నిక, మన్నిక లేవు!

ఇండక్షన్ మోటార్స్
టైప్ యల్. కె.
1 నుంచి **30** వరకు హార్స్‌పవర్

దేశమంతటా లభ్యమవుతున్నాయి!
దేశమంతటా సర్వీసింగ్ కూడా లభిస్తున్నది!!

కిర్లోస్కర్ ఏసియా లిమిటెడ్ వారిచే తయారుచేయబడిన స్లిప్‌రింగ్ మరియు స్క్వైరల్ కేజ్ స్టార్టర్లు 60 హెచ్.పి. వరకు అందరి డిస్ట్రిబ్యూటర్లవద్ద లభించును.



Kirloskar

తయారుచేయువారు:
కిర్లోస్కర్ ఎలక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్,
బెంగుళూరు

పూర్తి విక్రయదారులు:
పారీ & కంపెనీ లిమిటెడ్
మద్రాసు-బొంబాయి-కలకత్తా-ఢిల్లీ

సేఫ్టీ రేజరు

వెంపటి నాగభూషణం, ఎం. ఏ.

[1937 ఈశ్వర సంవత్సరాదిసంచికనుండి]

అంకితం :

కొత్త పోకడలు అంటే భయంలేనివాళ్లకు.

*　　*　　*

అప్సర

శ్రీమేనకమనా
సుమనోదయ కోమల రమణా
కోరకహీరమణీ రదనా
శారద కరపులకిత కుముదా
ధారా జయ వసంత మాధవ—
విజయీ భవ.

(ఓమూలనుంచి విలాసంతో, రెండో ప్రక్కకు నడిచిపోతుంది. తెర ఎత్తగా)

ఒకటో రంగం

[ఆశ్రమ ప్రాంత పుణ్యభూమి : విశాలమైన మఱ్ఱిచెట్టు మొదట వేదికమీద పలచని లేడిచర్మపు రజాయి జారుగా పరచిఉంటుంది: ఒక చివరగా, అజంతా బొమ్మల్లో చూసే మధుకలశము, పానపాత్రమూ ఉంటవి: వాటి ప్రక్కన హుక్కా :

కొంచెం దూరంలో జాలువారుతూన్న సెలయేటి అంచున, అప్పుడప్పుడే అంకు రిస్తూన్న బాలతృణాల్ని మునిపంట నొక్కుతూ, తిరుగుతూన్న ఆడలేడిని అనుసరించి బాలకురంగం చెంగున గెంతుతూంది. విశ్వామిత్రుడు వేదికకు మరో అంచున ఠీవిగా కూర్చుని, అవంక చూస్తూంటాడు.

శిష్యుడు ప్రవేశిస్తాడు : కొంచెం బెదురుతూ దూరంగా నిలబడి, ముందుకు రెండడుగులువేసి, మళ్లా తటపటాయిస్తూ]

శిష్యుడు:—జయము, జయము గురుపాదులకు!

విశ్వామిత్రుడు:—(ఒక నిమిషం ఊరుకుండి, తరువాత రవంత శిష్యుడి వైపుకు తిరిగి, చూచీ చూడనట్లుగా కొంచెం తల ఊపుతాడు రాజ దర్పంతో.)

శిష్యుడు:—తమకోసం దూర్వాసమునీంద్రులు—

విశ్వామిత్రుడు:—(పరధ్యానంగానే, చికాకుతో) ఇప్పుడు వీలులేదు మరోమారు రమ్మను.

శిష్యుడు:—మరి వారు ఇప్పుడే—

విశ్వామిత్రుడు:—పో.

(శిష్యుడు జంకుతూ వెనక్కి వెళ్లిపోతాడు. లోపల గలభా వినవడుతుంది—దూర్వాసుడు ముందుకు రాబోతూంటే, శిష్యుడు అడ్డుపడి వారిస్తున్నట్లు : క్రమంగా శబ్దాలు దూరమౌతవి. తరువాత నిశ్శబ్దం.)

ఆఁ, చింత చచ్చినా పులుసు చావనంటూన్నదే? దేవతలందరూ నాకు జడిసి ప్రాధేయపడ్డ వేళారా? కాని, మళ్లా ఎంతలో మారిపోయినానూ? (లేచి అటూ, ఇటూ పచార్లు చేసివచ్చి మధువును సేవిస్తాడు: విలువనే హుక్కాగొట్టం అందుకుంటాడు.)

అవును మారిపోయాను. మారిపోగలను. నా యథేచ్ఛావిహారం......శిల..... (నవ్వి) నన్ను నేనే దిద్దుకుంటూన్నా—మేనకకోసం.

(మేనక ప్రవేశిస్తుంది. పదునారేళ్ల బాలింతరాలు. మిసమిస లాడుతూంది. కొంచెం వెనుకగా ఒక అప్సర చిత్రీకృతలో పిల్లను ఉంచుకు వస్తుంది.

మేనకను చూసి అమితానందంతో)

వచ్చావా?

మేనక: (చిరునవ్వుతో సమీపించి, అతని భుజాలమీద చేతులువేసి, కళ్లల్లోకి చూస్తూ) ఆఁ.

విశ్వామిత్రుడు:—ఏదీ—తెచ్చావా?

మేనక:—(ఆశ్చర్యం కనబడ్డగా) ఏమిటి?

విశ్వామిత్రుడు:—ఏమిటా? అంత వట్టి మరచిపోయినావేం? చూశావా ఎలా పెరిగిందో? (అని మోచేతిలోతు మాత్రం కనబడుతున్న గడ్డం నిమురుకుంటాడు.)

మేనక:—(తలవంచుకుని, నెమ్మదిగా) లేదు.

విశ్వామిత్రుడు:—(ఉరుముతూ) ఎందుచేత ?

మేనక :—మరే—

విశ్వామిత్రుడు :—మరిలేదు—గిరిలేదు నారదుడిచేత కబురు పంపాను కూడా కాదూ ? ఆ వెధవ చెప్పలా? ఇంత మైమరపా ?

మేనక:—(మోకరించి) కోప్పడవద్దు : నేను మరచిపోలేదు. లేక—పట్టుకు రాలేదు.

విశ్వామిత్రుడు:—ఏం?

మేనక:—అబ్బ! అలా కసురుకుండా వినండి. మొన్ననే సోమయాజులు గార్లందరూ అప్సరలను వరించాచ్చని 'లా' ఆమలులో పెట్టారు: మీకు తెలియదూ?

విశ్వామిత్రుడు:—అలాగేం : నేను సనాతన సభాసభ్యుణ్ణి కానులే: అందుచేత నాకు సర్క్యులర్ రాలేదు: ఐతే?

మేనక:—ఏమీలేదు. వచ్చేవారందరికీ ఇచ్చేటప్పటికి అన్ని బ్లేడ్‌లూ అయి పోయినవి. తిరిగి చేయడానికి—విశ్వకర్మకు ఒంట్లో బాగుండక అతడు పనిలోకి రావడం లేదు.

విశ్వామిత్రుడు:—పోనీ, ఇంద్రుణ్ణి అడిగి అతనిదగ్గర ఏమైనా ఉన్నవేమో అడిగి తీసుకు రాలేకపోయినావా?

మేనక:—బాగుంటుందా చెప్పండి, మీరే. ఆయనకు అక్కర్లేదూ?

విశ్వామిత్రుడు:—'తిలోత్తమాప్రియుడు' కనుక అతనికి గడ్డం మాయ కూడదు. నాలాటి ఏకపత్నీ..

మేనక:—(అపహరించి) అది కాదండీ

విశ్వామిత్రుడు:—అవును: అలాటివాడు నాకు రేజర్ ఎందుకు ఇస్తాడు మొదలు నీవు నన్ను గడ్డం తీసేసుకోమని ఎందుకు ప్రతిమాలావు? ఇదివరకు నాకు దాని ప్రసక్తి ఏమైనా ఉన్నదా? నీవు వచ్చేటప్పటికి గడ్డం పెంచుకు కూచోనా? కబురు అందగానే పంపిస్తావనుకున్నాను. పోనీ, ఆలస్యమైనా, నీవు వచ్చేటప్పుడైనా తీసుకు వస్తావను కున్నాను. అవును, నీకేం?

మేనక:—ఎందుకూ—ఎదుటపడగానే అలా కసురుతారు? (సమీపించి, నవ్వి నంగా) మీరు, ఏలా ఉన్నా నాకు బాగానే ఉంటారు.

విశ్వామిత్రుడు:—చాల్లే. నీ మాయవేషాలు కట్టిపెట్టు.

మేనక: (మారు మాటాడకుండా దూరంగాపోయి నిలుచుంటుంది)

విశ్వామిత్రుడు:—ఏం? మాట్లాడవేం?

మేనక (క్రిందికి చూస్తూ, అలాగే ఉండిపోతుంది.)

విశ్వామిత్రుడు:— ఇలా రా: కదలవేం? ఊఁ, రా ఇక్కడికి.

మేనక:—(సమీపిస్తుంది.)

విశ్వామిత్రుడు:—కనుక, నీవూ వాడూ ఆలోచించుకుని చేసిన పని అన్నమాటా, ఇది?

మేనక:—. . . . .

విశ్వామిత్రుడు:—నా తపస్సు విఘ్నం చేయడానికి, నా బవిరిగడ్డం, నా దీక్ష, జటాజూటం పోయేందుకు, నీవూ ఇంద్రుడూ పన్నిన పన్నాగమా ఇది? నీ చక్కర తీరింది కనుక—నేనిక ఏలా పోతే మీకేం? నా గడ్డం మాసి, చేసుకునేందుకు బ్లేడులేక, నేను ఎంత అవస్థ పడుతూంటేమాత్రం నీకే-? అమ్మా, ఎంతవాళ్లు అప్సరలు! పోనీ వాంగనలకుండే కుత్సితాలన్నీ మీకూ ఉన్నాయి! (ఏమన్నా మేనక దిక్కు చూడటం మాని) కానీ, మిమ్మల్ని చెప్తాను......ఔర్!

శిష్యుడు:—(వింగ్‌లోంచి తొంగిచూసి, తల ఊపిస్తాడు.)

విశ్వామిత్రుడు:—ఓరి, శంభయ్యా! అలా దిక్కులు చూస్తావేం: ముందుకురా: (శిష్యుడు సమీపిస్తాడు) ఆశ్రమంలోకివెళ్లి తైత్తిరీయం రెండో కట్టచాటున రేజ రున్నా, సామసంహితలో పాత బ్లేడున్నా ఉన్నాయి, పట్టుకురా. (శిష్యుడు వెడతాడు.)

ఎంతో అనుకున్నా : నీవు అమ్మాయిని, చిట్టితల్లిని ఎత్తుకు వచ్చేటప్పటికి, చక్కగా షేవ్ చేసుకుని అందంగా ఉండాలని. కానీ, ఇంతచేసిన తరువాత—నీవు నాకు అక్కరలేదు. నామీద మనసు తీరగానే నన్ను ఇలా పరాభవిస్తావేం? సరేలే: నీ రేజరు

రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో
౫౦ సంవత్సరములుగా ఆంధ్రదేశమునకు అపార
సేవచేస్తున్న మొట్టమొదటి తెలుగు దినపత్రిక
ఆంధ్రపత్రిక స్వర్ణోత్సవ సమయమున
మా శుభాకాంక్షలు

నవయుగ ఫిలిమ్స్

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి
మనుష్యులు మమతలు
నాగేశ్వరరావు, జయలలిత, సావిత్రి, జగ్గయ్య
డైరెక్షన్ ప్రత్యగాత్మ

జెమినీ వారి
ఆడ బ్రతుకు
రామారావు, రంగారావు, దేవిక
డైరెక్షన్.. వేదాంతం రాఘవయ్య

మధు పిక్చర్స్
జ్వాలాద్వీప రహస్యం
కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల
డైరెక్షన్.. బి.విఠలాచార్య

ఎ.వి.ఎం వారి
ప్రహ్లాద

బి.ఎ.యస్ ప్రొడక్షన్స్
మోహినీభస్మాసుర
రంగారావు, ధూళిపాళ
డైరెక్షన్.. బి.ఎ.సుబ్బారావు

విక్రమ్ ప్రొడక్షన్స్
వసంతసేన
నాగేశ్వరరావు
డైరెక్షన్... బి.యస్.రంగా

అన్నపూర్ణా వారి
ఆత్మగౌరవం
నాగేశ్వరరావు, కాంచన, రాజశ్రీ, గుమ్మడి, రేలంగి
డైరెక్షన్.. కె.విశ్వనాథ్

భరణీ పిక్చర్స్
ప్రొడక్షన్ నం.18
భానుమతి
డైరెక్షన్.. రామకృష్ణ

ఆత్మా ఆర్ట్స్ వారి
చిలుక-గోరింక
రంగారావు, కృష్ణంరాజు, కృష్ణకుమారి, అంజలి
డైరెక్షన్.. ప్రత్యగాత్మ

వీనస్ వారి
సూరజ్
రాజేంద్రకుమార్, వైజయంతిమాల
డైరెక్షన్.

నీవు పట్టుకెళ్లు: ఇంద్రుడి మొఖాన కొట్టానని చెప్పు. ఎవడిక్కావాలి: మళ్ళ ఏ ఋషి వస్తా చెరపడానికి బయలుదేరేటప్పుడు ఉపకరిస్తాయి.

మేనక:—(కంగారుపడుతూ లోపలికి సైగ చేస్తుంది దాది పసిపాపతో ప్రవేశించగా, తాను అందుకుని, అతన్ని సమీపించి). వ్వ మన్నించండి ఏం చేయాలని చేయలేదు. మీకు గెడ్డం పెరగడం నాకువచ్చినట్లు మున్నదా? పోనీ, నామీద కోపమైతే ఈ పసికందుని, ముద్దు లేమొలకని చూసైనా ఊరుకోండి చూడండి, ఏలా చేతులుజాస్తూ ఎత్తుకోమంటూంది, బంగారంలాంటి పిల్ల కాదా?—ఆ నవ్వు పాలబుగ్గలమీద, ఎప్పుతే, ఏలా పొర్లుతుంది! చూడమ్మా! ఏ దేవ, నాన్నకి కోపం వచ్చిందికాని. (పసిపాప అలిగి అటు తిరిగిపోయింది)

విశ్వామిత్రుడు:— (రవివర్మ బొమ్మలో పోజుతో ఓ చేయి నెత్తిమీదకు ఎగజాపి వారిస్తాడు)

మేనక —(కొంచెం వెనుకకు తగ్గి) ఎంత కఠినులండీ.

విశ్వామిత్రుడు—కఠినుణ్నా?

మేనక:—ఆఁ. తపస్సు కఠినం తరువాత కఠినం: చివరకు మనస్సు కూడా,

విశ్వామిత్రుడు.—అవును కఠినమైతే—నీ మెరమెచ్చులకు కరగిపోకుండా ఉండేదే. (శిష్యుడు వచ్చి రేజరూ, బ్లేడ్లూ అందిస్తాడు భయపడుతూ) దౌర్భాగ్యుడా ఎక్కడకు వెళితే అక్కడే పాతుకుపోతావేం? (మేనకవైపు రేజరు విసిరివేసి) తీసుకుపో, వెళ్ళు.

మేనక:—ఇది తగునా?

విశ్వామిత్రుడు:—క్షేమంగా.

మేనక.—అవును. మనసు మారిపోయినప్పుడు.....వెనం నామీదనే వేసి తప్పించుకోవాలని మీ సన్నాగం నాకు తెలుసులెండి. వెళ్లిపోతాను

విశ్వామిత్రుడు—శ్రీఘ్రంగా.

మేనక:—ఉండనులెండి మీ పాపను మీరు తీసుకోండి.

విశ్వామిత్రుడు.—మీపాప—మాపాప! ఇష్టం లేకపోతే పారవెయ్యి

మేనక:—అలాగే. లేకపోతే, మనకు పిల్లలు ఎందుకా!

[విశ్వామిత్రుడు.—ఎందుకా! నీవు చేసిన పనే, పెద్దదై అదీ చేయడానికి. కానీ ఇది వృధాగా పోదులే. రేజర్‌వల్ల నీకూ నాకూ ఎడబాపులైనవి కదా నీ సంతానానికి ఆదేశావం! రేజరే!

ఛీ! మాయలోపడి ఎంత తపఃఫలం వ్యర్థం చేసుకున్నాను!

(వెళ్లిపోతాడు. మేనక, అప్సర అలా నిలబడి, కదలక ఉంటారు.)

రెండో రంగం

[కులపతి కణ్వుని తపోవనం.
అవతలగా ఆశ్రమకుటీరములు కనబడుతూ ఉన్నవి
మాధవీ నికుంజము దగ్గర శకుంతల నిలుచుని ఉంటుంది]

శకుంతల:— (చేతిలోఉన్న రేజర్ కనబడేటట్లు పట్టుకుని చూస్తూ)

రేజరూరు పగలేవా
మోజు తీరిపోయినా
రేజరా
గడ్డమంటి చెప్పి పంపు
కాని పిలువనంప మనవే.
బ్లేడు కరుకు పూములుకుల
వాడి అబ్బ! వైనకేవే!

ఎన్ని మాయలు, ఎన్ని నమ్మకలు, అన్నీ మరచిపోయినాడా! అంతఃపురాంగనల లోపడి, నన్ను అన్యాయం చేయడం—

(అనసూయవచ్చి (సమీపించి)

అనసూయ:—ఏమి......చేయడం?

శకుంతల:—. . . . .

అనసూయ:—కదులు. ముహూర్తం దాటిపోతుంది కులపతి, బ్రహ్మలోకానికి వెళుతున్నారు. నిన్ను శార్ఙ్గరవుని తోడు తీసుకోమన్నారు.

శకుంతల:—(కోపంగా) నేను వెళ్లను. నగరు చేరుకోగానే పిలిపించుకుంటానని చెప్పి ఇలా వంచన చేస్తాడా? పోనీ, తన పేరే తలుచుకుంటూ బ్రహ్మచారిణిగా ఆశ్రమంలోనే ఉండిపోతాను. ఆయనకు అంత బెట్టా?

అనసూయ:—కాదమ్మా! రాచకార్యాలు—

శకుంతల:—రాచకార్యాలు! అవే నాకన్న ఎక్కువైతే నే నెందుకేం? తేరగా దొరికానని, ఏమీ తెలియనిదానని అంత చులకనగా చూస్తాడా? (వేలితో బెదరిస్తూ)ఆమాట నావద్ద ఎత్తావంటే—

అనసూయ:—వినవూ?......నీమాటల కేమిలే, నేను చూడటం లేదూ, ఎప్పుడు తెప్పుడని కాచుకొని కూర్చోడం? కొంచెం అలికిడి అయితే సైన్యం వస్తున్నదని ఎదురు చూసి నిలిచిపోవడం (రేజరును చూపించి)—అదిగో, వెళ్లేటప్పుడు నీ దగ్గర వదిలేయలేదూ జ్ఞాపకానికని దాన్ని ఒక్కక్షణమైనా ఎడబాస్తున్నావా? సుకుమటలాగా నీటిపలుసు



శ్రీ సామగంటి లక్ష్మీనరసింహారావుగారి షష్టిపూర్తి; అధ్యక్షుడు: శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

[1936 ధాత సంవత్సరాదిసంచికనుండి]

కన్నతల్లిలాగా పెంచుకుంటున్నావా? హరిణ బాలలకు నవ తృణాంకూర ప్రాశనము చేస్తున్నావా? నిదుర లేచినది మొదలు రేజరును మెరుగుపెట్టడం తలచుకుని మురియడం, ఎన్ని నేర్చుకున్నావమ్మా!

శకుంతల —(రేజరును దూరంగా విసిరి) నన్ను మోసంచేసినవాళ్లు—ఇంతే!

అనసూయ.—(తీసి అందియిస్తుంది.)

శకుంతల:—అక్కర్లేదు. నీవు నాతో మాటాడవద్దు

అనసూయ—మాటాడను లే ఇక మీ ఊరికిపోయి మహారాణివైన తరువాత సరే, ఇప్పటినుంచే ఇంత అధికార గర్వమా? కానీలే—

శకుంతల:—నాతో మాటాడవద్దు ఇక్కడనుంచి వెళ్లిపోతావా, నేను వెళ్లనా?

అనసూయ.—మెదలకుండా ఉంటానులే నా కెందుకు, అయినా, మీ దంపతుల సంగతి? మీలో మీకు ఏమేం ఉన్నాయో, ఏం?

శకుంతల:— . . . . .

అనసూయ.—కూర్చో

శకుంతల:—ఊహుఁ

అనసూయ:—పోనీ, నవ్వు.

శకుంతల:—ఊహుఁ. కూర్చొను, నవ్వను—నీతో—

అనసూయ:—మాటాడవు. అయితే ఏం చేస్తావు?

(దూర్వాసుడు వస్తాడు. శకుంతల, అనసూయ ఎడమొగంగా తిరిగి నిలుచుని ఉంటారు.)

దుర్వాసుడు—ఓం భవ్ అన్నం.. ..దేహి

(ఎవరూ కదలరు.)

శం చతుష్పదే.

(విని, అటు చూడకుండా నవ్వుతారు దూర్వాసుడు కొంచెం సకిలిస్తాడు: ప్రయోజనంలేక, రామకునేట్టుగా సమీపించి)

నేను వచ్చానర్రా: (కొంచెం తటపటాయించి వెళ్లి, మామిడిచెట్టు మొదల వేదిక మీద కూర్చుని)

దూర్వాసుడు:—అతిథిపూజ—

(శకుంతల, అనసూయ వినరు)

అర్ఘ్యం, పాద్యం—

(వాళ్లు వెనుకటిలాగానే ఉంటారు: ఆయన ధూకుడుగా వాళ్లమీదకు వెళ్ల(

తెస్తారా లేదా పూజాద్రవ్యాలు? (వాళ్లు చలించరు) శపించనా ఇక తిరుగకుండా! కాచుకోండి (కొంచెం తమాయించి) చిత్ర ప్రతిమలలాగా కదలరేం? మీకు మతి పోయిందా? దివ్యఋషిని—దర్శనం అనుగ్రహించాను. పూజించండి—తరించండి! ఇప్పటికీ చెప్తున్నాను. చెడిపోకుండ—(ఊరుకుని నిదానంగా) ఏమిటే వింత? (దివ్యదృష్టి సారించి) హుఁ. పడుచుదనం పొగరు! శకుంతలా ఈ అవజ్ఞకు ఫలం అనుభవించు. రాజును తలచుకునే కళ్ళతో నన్ను చూడలేవేం? అతనిమీద కోపం నామీద చలాయిద్దామనుకున్నావేం? చూసుకో—(శాపోదకం, అభిమంత్రితం, విడుస్తూ) నిన్ను దుష్యంతుడు మరచిపోతాడు. (అంగలో దాటిపోతాడు.)

అనసూయ:—చండకోపి—శాపం—అమోఘం.

శకుంతల:—కానీ, ఎన్ని కష్టాలు వస్తాయో రానీ. నా విధి వ్రాత! (దుఃఖిస్తుంది.)

అనసూయ:—రా. పోయి ప్రతిమాలుకుని ప్రసన్నుని చేసుకుందాం.

(శకుంతలను బలవంతంగా లాక్కుని వెళుతుంది. స్టేజి ఒక నిమిషం ఖాళీ. అంతలో ఇద్దరూ తిరిగి వస్తారు.)

శకుంతల:—మాయమైనాడు.

అనసూయ:— (తల ఊగిస్తుంది.)

శకుంతల:—ఏం చేయను? ఎవరిని వేడుకోను? ప్రభూ! నీవు కనికరించనందువల్ల కదా ఈ దాసికి ఇన్ని అగచాట్లు! ఎలా బ్రతుకను? ఎందుకు— (కూలబడుతుంది.)

అనసూయ:—సఖీ! ధైర్యం తెచ్చుకో. ఇలా విచారించకూడదమ్మా! ఇప్పటికీ గౌరీ మహాదేవి ఉన్నది. ఆమెకు దయరాదా! (కళ్ళనీరు పెట్టుకుంటుంది.)

(నారదుడు ప్రవేశం. వెంట గానం)

నారదుడు:— లోకైక సుందరానన—చదురా
లోక కళ్మషరహితా
నాకనాథలోచనా మ
నా కమలానహితా.

(శకుంతలన్జూచి మాస్తాడు: మహతిని కిందపెట్టి) ఎప్పుడూ ఒకటే ప్రహేళ! (క్రిందపెట్టి) కక్కురుమనకుండా ఊరుకో, వేళాపాళ లేదూ (బిగ్గరగా) నారాయణ, నారాయణ!

శకుంతల:—(లేచి నిలుచుని) నమస్కారం. దయచేయండి.

నారదుడు:—కల్యాణి! భర్తృసహవాససిద్ధిరస్తు!

అనసూయ:—స్వామీ అయితే పెద్ద పేచీ వస్తుంది!

నారదుడు:— (ఉలికిపడి) ఏం?

అనసూయ:—ఇప్పుడే—దూర్వాసమహాముని శాపం యిచ్చి వెళ్లారు!

నారదుడు:—ఎందుకూ?

అనసూయ:—ఎందుకేమిటి—శాపానికి? ఆయనకు అలవాటే కదూ? ఖాళీగా కనబడ్డాం!

నారదుడు:—అయితే మాత్రం?

అనసూయ.—కాలికిబడ్డ పాము కరవక మానుతుందా? ఊరికేవచ్చి, ఒక్క శాపమైనా ఇయ్యకుండా వెళితే పరువు తక్కువకాదూ? అయినా, తెలియక అడుగుతాను, మీలో మీరు కూడబలుక్కోరా, ఏం, కర్మం? ఒకరు శాపం, వారి వెనుక మరొకరు వరం! పేచీలు ఎందుకు పెట్టుతుంటారు? పోనీ, పెద్దవాడు, ఆయనమాట గౌరవిద్దాం, మీ ఆశీర్వచనం ఉపసంహరించుకోండి.

నారదుడు:—ఏమిటీ! ఉపసంహరించుకోవడమే!—బ్రహ్మవాక్కు!

అనసూయ:—మరి, దూర్వాసమహామునీంద్రునిది?

నారదుడు:—ఆ సంగతి తరువాత ఆలోచించుకోవచ్చును. అసలు జరిగిన కథ ఏమిటో.

అనసూయ:—ఆఁ. పాడిందే పాట! నేను చెప్పలేను. మీరు యోగదృష్టితో—

నారదుడు:—ఊహూఁ. తెలిసింది. మహామంచి పట్టులో చిక్కాడులే: మునులాడు మరచిపోతాడనుకున్నాడు కదూ. అసలు బ్రహ్మచారికేం తెలుసును? కమండలు, జింక ఉన్నాయికదా అని అవక తవకలు చేయడమే! పోనీ, తెలిసివస్తుంది. నేనే గెలుస్తాను.

అమ్మాయీ! తిరిగి ఆశీర్వదిస్తున్నాను. భర్తృసమాగమ.. ...

శకుంతల —అనసూయా! చూడు, ఆ లేడిపిల్ల కుంటుతున్నది. తల్లిదగ్గరనుంచి పారిపోతున్నది. పట్టుకుంటాను. (తొందరగా వెళుతుంది)

అనసూయ.—అప్పుడే ఎందుకమ్మా అంత సిగ్గు! (నారదునితో) పిచ్చితల్లి! సంబరం దాచుకోవాలని వెళ్లిపోయింది. రేఖరు వెదుకుతూ ఇక్కడే పడవేసింది—ఈ పొదలో—అరే! ఏమైంది? కాస్త మీరు కూడా వెదకండి.

నారదుడు:—ఏం రేఖరు?

అనసూయ:—ముందు వెదకండి.

నారదుడు:—కాదు, చెప్పాలి! ఆఁ .అక్కర్లేదులే—నా దివ్యదృష్టి ఉన్నదిగా తెలుసుకుని ఓహో! ఇంకేం? సాధించాను! శకుంతలను మరచిపోయినా, రేఖరు చూడగానే దుష్యంతుడు యిల్లాలిని ఏలుకుంటాడు!—చూడు జాగ్రత్తగా. (ఇద్దరూ వెదుకుతారు.)

అనసూయ:—పోయింది.

నారదుడు:—ఊఁ ఇంతలో ఏమవుతుంది?—శకుంతల పట్టుకు వెళ్లిందేమో?

అనసూయ:—లేదు మనం చూస్తూనే ఉన్నాం కాదూ? ఇదంతా శాపమే! మళ్లా మహాసముద్రంలో—

నారదుడు:—పరవాలేదు, నేను ఉన్నాను కదూ.

అనసూయ:—ఏమై పోయిందంటారు?

నారదుడు:—అదే చెప్పడానికి వీలు లేకుండా ఉన్నది: విచారిస్తాను. దివ్యదృష్టి ఒక—విషయంలో రెండుపర్యాయాలకన్న పనిచేయదు. లేకపోతేనా—

అనసూయ:—మీరే రక్షించాలి ఇప్పుడు పెద్ద దిక్కు ఎవరూ లేరు.

నారదుడు:—మరేం భయంలేదు. శకుంతలను అత్తవారింటికి పంపించివేయవచ్చును. తరువాత భారం నాది.

అనసూయ:—అలాగే.

ఎవరికి తెలుసు, ఇరవై సంవత్సరములలో నేను



ఎవరికి తెలుసు [1936 ధాత సంవత్సరాది సంచికనుండి]

శిల్పప్రదర్శనమును జూడవెళ్లిన వైద్యుడు పరధ్యానముతో



అలవాటు—3 [1936 ధాత సంవత్సరాది సంచికనుండి]

నారదుడు—వెళ్ళివస్తాను. (నిష్క్రమిస్తాడు.)

అనసూయ—ఇదిగో—ఏమండోయ్ (పిలుస్తూ వింగ్‌దాకా వెళుతుంది. నారదుడు వస్తాడు)

నారదుడు—ఇప్పుడు వేళలేదు. తిరిగి మళ్ళ ...

అనసూయ—అందుకు కాదు, పిలిచింది! మీ—మహతిని వదిలివేసి వెళుతున్నారేం—ఇదండి

నారదుడు—(అందుకుంటూ, ఆలస్యంచేసి, అవలోకిస్తూ) మహతిని కాదు, మనసే మరచిపోయినాను. ఇంకా కొంచెం ప్రక్కకు జరుగుతాడు)

అనసూయ—కొంటెతనం—(నారదుని చెక్కిలిమీద చేయి ఆలా ఆని) శకుంతల ప్రయాణం చేడగా కన్ను ఎగురవేసి, నవ్వుతూ పారిపోతుంది)

(గానం)

వసంతతిలకామదను

భరణా, సురమోహనా

లోకైక సుందరనరా

నారదుడు—దీరుకో: సంగీతం పాడినట్టుగానే ఉన్నది మన పని! (గానం ఆగిపోతుంది)

(నడచిపోతాడు)

మూడో రంగం

[రాచనగరిలో. విహారమందిరం. సన్నజాజుల దండను పదిలముగా పుచ్చుకొని చేటి]

చేటి:—(ఎరిక్రమించి) ఏగీ, ఇక్కడ ఎవరూ లేరేం? ప్రభువు ఈవైపు వచ్చినారని కంచుకి చెప్పాడే? ముసలితాతకు దృష్టిదోషం వచ్చిపోతూన్నది కంటికి కనబడ్డవారందరూ మహారాజులే

(ప్రతీహారి ప్రవేశించి, చేటినిచూసి)

ప్రతీహారి—మహారాజులే! నీ స్వయంవరానికి వేసు వాస్తా!

చేటి—(తిరిగిచూసి) నీవు ఉన్నావు బాబూ, ఇక్కడ—

ప్రతీహారి—నీతోడు నీడను నిన్ను చూడకుండా నిమిషం ఉండగలనా? సుదినం! పూలమాల కూడా ఉన్నది కదా—అన్నీ కలిసివచ్చినాయని స్వయంవరమన్నాను—సై (పరిహసించి) ఎంత అందంగా ఉన్నావు?—నిన్ను ఇహ . వదలిపెట్టలేను! జాజులు రేకలు విచ్చినట్టుగా నీ చిన్నారి పెదవులతో—ఏగి . చిరునవ్వు

చేటి. (నవ్వుతూ) జాజులందమా—రవల

గాజులందమా—బావా

ప్రతీహారి— సందమామ వెలుగు నీడ

ఎలసమందమా

చేటి:— ఒరులకందరాని మోవి తేనె

విందులందమా.... . ...

ప్రతీహారి:—అందాలరాశి—ఏ అందమైనా సరే! స్వయంవరందాకా ఆగలేను!—గాంధర్వం—(పట్టుకోబోతాడు)

చేటి.—(చిక్కకుండా తప్పించుకుని) ఉండు, ఎవరన్నా చూస్తారు!—మహారాజ (దూరంగా వెళ్ళి నిలుచుంటుంది)

(దుష్యంతుడు వస్తాడు: కుడిపక్కగా ఉన్న ఆసనంమీద కూర్చుని ఆలోచనతో)

దుష్యంతుడు—కుడి, ఎడమ కన్నులు వంతులు వేసుకొని అదురుతూన్నవి ధర్మనిర్వహణంలో ఏమైనా లోపం చేశానా? మనసు కూడా కలవరపడుతూన్నదే! (ప్రతీహారిని చూసి) పురోహితులు సోమరాతులవారిని పిలుచుకునిరా

(ప్రతీహారి వంగి, నమస్కరించి వెళుతాడు)

చేటి—(ముందుకువచ్చి) దేవా! మహారాణి వసుమతీదేవి పంపిన ప్రేమోపహారము.

దుష్యంతుడు—(దండను మెడలో వేయించుకుంటూ) దేవితో, కానుకను కనులకు అద్దుకొన్నానని చెప్పు

చేటి.—(చేతులు జోడించి, వినయంగా) తమ దర్శన భాగ్యాన్ని కలుగచేయమని మనవిచేసి రమ్మన్నది దేవేరి

దుష్యంతుడు.—మంచిది, అలాగే

(చేటి నిష్క్రమిస్తూండగా, సోమరాతుడు ఎదురు అవుతాడు: ఆయనకు నమస్కరించి, నైదొలగిపోతుంది. పురోహితునికి కొంత వెనుక ఒక రిద్దరు మునికుమారులు, శార్ఙ్గరవుడు—శకుంతల మేలి ముసుగుతో.

వీరిని చూసి దుష్యంతుడు లేచి నిలుచుంటాడు. సోమరాతుడు ముందుకు రెండడుగులు వేస్తాడు. మహారాజ నమస్కరిస్తాడు.)

సోమరాతుడు—వత్స! ఆయుష్మాన్భవ! (వచ్చినవారిని చూపిస్తూ) వీరు కులపతి కణ్వుని దగ్గరనుంచి శుభ సందేశము తీసుకుని వచ్చారు (శ్రోత్రివిధివేత, ఉచిత సత్కారములు చేసి, వెంటబెట్టుకుని వచ్చాను.

దుష్యంతుడు—కణ్వ సందేశమా? తపోధనులకు నమస్కారములు. ఇలా దయచేయండి

(ముని కుమారులు కూర్చుంటారు. శార్ఙ్గరవుడు అతని వెనుక శకుంతల నిలుచునే ఉండిపోతారు)

పూజ్యులైన కణ్వులకు కుశలమా? మీ తపస్సు నిర్విఘ్నముగా సాగుతూన్నదా?

శార్ఙ్గరవుడు—ధర్మ రక్షకులైన మీరు ఉండగా మాకు కొరత ఏమిటి? గురుపాదులు హృదయపూర్వకంగా ఇలా ఖబురు పంపినారు ....



ఆంధ్రుని చిత్తవృత్తి [1936 ధాత సంవత్సరాదిసంచికనుండి]



పరధ్యానముగా వకీలు భార్యతో
నా మాట నమ్మకపోతే ఎవిడెన్సు దాఖలుచేశా

అలవాటు—4 [1936 ధాత సంవత్సరాది సంచికనుండి]

దుష్యంతుడు:—ధన్యుడను. వారి ఆజ్ఞ ఏమిటి?

శార్ఙ్గరవుడు:—"నాయనా! గాంధర్వాన నా కూతురిని వరించడం తెలిసికొని సంతోషించాను. నేను మనస్ఫూర్తిగా ఈమెను నీ వెంటనే ఉంచుకోడం మంచిది" అని చెప్ప మన్నారు.

దుష్యంతుడు—ఇవి ఏం మాటలు?...... (విరువవ్వుతో) పరిహాసములాడుట— పరిహాసకులు లేరని తెలియ చెప్పడమా?

శార్ఙ్గరవుడు:—పరిహాసమా?

దుష్యంతుడు:—కాదా, మరి? అయినా, కానీయండి. మీరు పూజ్యులు! (శకుంతలను చూపించి) ఈ గర్భవతియైన కన్య నాకు వరించిన భార్య?

శార్ఙ్గరవుడు:—ఈమెనే నీవు వరించినది'

దుష్యంతుడు:—అబద్ధము!

శార్ఙ్గరవుడు:—ఆఁ. శాపాయుధులమని మరచిపోయారు.

దుష్యంతుడు—లేదు: మహాప్రసాదము! కాని కడుపుతో ఉన్న పిల్లను భార్యగా వరింపుమని చెప్పినదనే ఆదేశము—అదే వహించాలా, శాపానికి జడిసి?

శార్ఙ్గరవుడు:—ఊఁలా, అమాయకురాలిని వంచనచేయడం కూడా రాజ ధర్మాలలోదేమో? అరణ్యాలలో ఉండే మాకు ఏం తెలుస్తుంది? మా పని మేము చేశాం. ఇక పోయొస్తాం. ఏలుకున్నావనే, లేక—

(శకుంతలతో) ఏమమ్మా! చూశావా, ఈయన వాలకం! పోనీ, చూసిఅయినా పోల్చుకుంటాడేమో, ముసుగుతీయి: ఇప్పుడు సిగ్గుపడితే ఏలా? (ముఖం చూపిస్తుంది.)

(మహారాజుతో) చూడండి, ఈమె ఎవరో....

దుష్యంతుడు:—ఈమె ఎవరు?

శకుంతల:—నాథా!

దుష్యంతుడు:—నాథా!—ఇంత విపరీతమా? అమ్మాయీ నీవు పసిదానవులాగ ఉన్నావు. అప్పుడే ఇన్ని మాయలు ఏలా నేర్చుకున్నావమ్మా?

శకుంతల:—మాయలా! ఎవరివి?

దుష్యంతుడు:— తెలియడంలేదూ?

శకుంతల—మళ్లా అనండి, ఆ మాట.

దుష్యంతుడు — అంటాను. నాకేమి భయం?

శకుంతల—అవును ఇంత దుర్మార్గానికి, మోసానికి ఒడిగట్టిన మీకు (దగ్గరకు వెళ్లి) కోపమా నామీద? మీరు ఎప్పుడు రమ్మంటారా అని కాచుకుని ఉండి ఉండి, స్వతంత్రించి వచ్చేసినందుకు మన్నించండి.

దుష్యంతుడు:—నాకేమీ అర్థం కావడంలేదు.

శకుంతల:—అల్లాగా? ఏమీ తెలియనివారు నన్ను మాయచేసి, ఏలా వరించి, నమ్మిక లిచ్చి.....

దుష్యంతుడు:—ఊఁ. కథ అల్లు—

శకుంతల:—పాపం! ఇది మీకు తగదు! అప్పుడే మరచిపోయినారా? మన చెలిమికి సాక్షిగా నేష్టీరేజరును, మా తండ్రి, మా అమ్మకు యిచ్చిన దానిని మీకు నేను సమర్పించలేదా? ఆశ్రమంలో ఉన్నంతకాలం మీకు అనుదినమూ నేను అమరించి యిచ్చే దాన్నికదా? అప్పుడు మీ నున్నని చెక్కిళ్లు ఎంత ముద్దొచ్చేవి? తోట చెలికత్తెలు నన్ను చూసి ఎంత అసూయపడేవారు! జ్ఞాపకంలేదూ, మొదటిసారి మీరు రేజరు పట్టుకోవడం చేతగాక, గంట్లు పడితే, నేను మందార రేకులు తీసుకువచ్చి అద్దలేదూ? ఏం, చూడండి, మీరు షేవ్ చేసుకుని అక్కడ పడవేసిపోతే తీసి దాచేసి, అల్లరిచేస్తే 'రేజర్ ఒక యెత్తూ, నేను ఒక ఎత్తూ' అని మీరు నన్ను ఎంత బ్రతిమాలుకుని, అనితరజన లభ్యమైన ఆ దేవప్రసాదాన్ని నేను నవ్వుతూ యివ్వగా, కళ్ల కద్దుకుని, మా భాగ్యదేవతవని కౌగలించుకోలేదూ? ముద్దు పెట్టుకుంటానని మీరు ఎంత ఉబలాట పడినా, మూడు రోజులాయె గెడ్డము పెరిగి గరుకుగా ఉన్నదని నేను తప్పించుకుంటే, నామీది మక్కువతో మీరు, సాయంకాలమైనప్పటికీ, ఎవరూ చూడకుండా అప్పు డప్పుడు గెడ్డం చేసుకుని, కలకలలాడుతూఉంటే, నిలువలేక నేనే మీ కౌగిలిలో వాలి పోయినాను కదూ? చివరకు, మీరు ఇక్కడకు వచ్చేస్తూ, రేజరు వెంట పెట్టుకువెళతా నంటే, మీ నున్నని గడ్డం చూసి ఎవరైనా మాయచేసి వలలో వేసుకుంటారని, నేను ఇయ్యకుండా ఉట్టి చేతులతోనే పంపాను కాదూ? చూసుకోండి, ఎంత పెరిగిపోయిందో! అద్భుతంగా కిరీటం పెట్టుకుని, వేషం వేసుకున్న ముని కుమారుడులాగా ఉన్నారు. (దుష్యంతుడు ఉలికిపడి గడ్డం తడుముకుంటాడు) ఏం, గడ్డమంటే అయినా నేను జ్ఞాపకం వచ్చానా? (మీద చేయి వేస్తుంది)

దుష్యంతుడు:—(సంభ్రమంతో) రేజరు! ఏది రేజరు?

శకుంతల:—(దీనంగా) లేదు, పోయింది!

దుష్యంతుడు:—అవును, అలాగే పోతుంది. ఎంత మోసం!

శకుంతల:—నమ్మరూ, ఇంకా ఇప్పటికీ నమ్మరూ?—నిజంగానే పోయిందండీ.

దుష్యంతుడు:—ఇక చాలించు—నీ వేషాలు నచ్చిన ప్రోమను నడు.

శకుంతల:—ఎక్కడికి పోను?—మీ భార్యను—

దుష్యంతుడు.—ఆమాట అంటే ఊరుకోను. భార్యవా?

శకుంతల.—కానా?

దుష్యంతుడు:—నీవు ఎవరో నాకు తెలియదు. వెళతావా, లేదా?

శార్ఙ్గరవుడు:—(ముందుకువచ్చి) ఏమిటయ్యా ఈ అగడం? మీరో మీరు రాజు కదా? ప్రేమయి కంఠాన వేసినపుడు ఊరుకున్నాను, చూస్తూ. పొగరులో తలవంచుకొని ఏలుకుంటావా సజావుగా, శపించనా? (చేయి చాస్తాడు)

శకుంతల:— వద్దు, వద్దు. నా నాథుని ఏమీ చేయవద్దు. నన్ను చూసి అయినా—

శార్ఙ్గరవుడు:—ఊహూఁ. వీల్లేదు. ఎత్తిన చెయ్యి ఊరికే క్రిందకు దింప కూడదు. శపించి తీరాలి! ఏం, రాజా?

(నారదుడు, కణ్వుడు ప్రవేశిస్తారు)

నారదుడు:—(శార్ఙ్గరవునితో) ఏం, పిల్లా కొంచెమైనా కూత ఘనంగానే ఉన్నదే? చదువంతా అయిపోయి, శాపప్రయోగాలదాకా వచ్చావూ?

(దుష్యంతునితో) ఏం రాజా, క్షేమమా?

దుష్యంతుడు:—(మాటాడకుండా ఉలుకుతూ నమస్కరిస్తాడు.)

శకుంతల:—నాన్నగారూ (కణ్వుని కౌగిలించుకుంటుంది.)

నారదుడు:—(కణ్వునితో) ఏమండీ, ఊరుకుంటారేం? చేసిన ఘనకార్యం చెప్పండి, ముందు మీ అల్లుణ్ణి సంకరించండి

కణ్వుడు.—(శకుంతలతో) ఊరుకో తల్లీ! నీకేం భయంలేదు అంతా నా పొర పాటు.

దుష్యంతుడు:—పెద్దలు—నిలుచునే ఉండటం భావ్యంకాదు. దయచేసి ఇలా—

కణ్వుడు.—నాయనా! పెద్దల అభావ్యపు పనులే ఇంతవరకూ తెచ్చాయి. నా తప్పు ఒప్పుకుని మీరందరూ క్షమిస్తేనే కాని కూర్చోను

దుష్యంతుడు —దైవసములు—మీరు తప్పుచేయడం—

కణ్వుడు:—విధి విధానం బాబూ! ఆకలముంతో జీవనంచేస్తూ, అడవిలో పడి ఉండటం మాకు తగిందికాని తగుదుమని నాగరికవేషం వేస్తే ఊరికే పోతుందా?

దుష్యంతుడు —మీ మాటలు వింతగా ఉన్నవి.

నారదుడు:—వినండి! ఇంకా ఉన్నవి వింతలు.

కణ్వుడు —మహాపరాధం—

సౌనరాతుడు.—మీరు మాటి మాటికీ అలా నిందించుకోవడం మహారాజుకు చిన్నతనంగా ఉన్నది.

కణ్వుడు :—(శకుంతలతో) అమ్మా, నన్ను మన్నించవూ?

శకుంతల :—(ఆశ్చర్యంతో) అదేమిటండీ?



రైలు టిక్కట్లు కొనుటకు వెళ్లిన వర్తకుడు పరధ్యానముతో: 'డజను కొంటే ఎంత తీసుకుంటారు?'

కణ్వుడు:—శకుంతల్లీ! నీకు యిన్ని కష్టాలు వచ్చింది నా తెలివితక్కువతనం వల్లనే.

నారదుడు:—ఉపోద్ఘాతం తెగ పెరిగిపోతూంది. ఇకనైనా ఉపక్రమిస్తారా, లేదా, అసలు విషయం? మళా మనం... (సైగతో ఏదో జ్ఞాపకం చేసి) వెళ్లవద్దూ—

కణ్వుడు:—(నవ్వుతూ) చక్కనోయ్—ఇక ...

నారదుడు:—ఉండండి (జనాంతికంగా) ముందు చూపించవద్దూ? శాపమ్మాకం పోయి జ్ఞాపకం రానిదే మీ మాటలు ఏలా నమ్ముతాడు?

కణ్వుడు —అవును (రేజరుతీసి సభ అందరికీ చూపించి, విదానంగా మహారాజ సింహాసనంలో బల్లమీద పెడుతాడు)

దుష్యంతుడు:—(నిద్ర మేల్కొనినవాడిలాగా సంభ్రమంతో) రేజరు, రేజరు! (తలయెత్తి) శకుంతల, నా శకుంతల!

(నారదుడు, కణ్వుడు ఒకరి నొకరు చూసి నవ్వుకుంటారు)

శకుంతల:—నాథా! (కౌగలించుకుంటారు ఉభయులూ.)

నారదుడు — (కొంచెంసేపు ఊరుకుండి) ఇక, అందరం కూర్చుందామా?

(మహారాజు కూర్చుంటాడు ఆసనం. పక్కన శకుంతల—విల్లువి మిగిలి... వారం ఎదురుగా కూర్చుంటారు కణ్వుడు—సుందరం, దర్భాసనం శకుంతలకు అందిచ్చి, నిలుచునే)

కణ్వుడు —రేజరు నేను తీశాను!

శకుంతల —మీరా?

కణ్వుడు.—అవును!

నారదుడు:—ఎందుకో అడగరేం ఎవరూను?

కణ్వుడు:—నేనే చెబుతున్నాను కదా! బ్రహ్మలోకానికి యజ్ఞ సంభావన తీసుకునేందుకు వెళుతూ మీ శకుంతలను చూద్దామని, ఇక ఇక్కడకు వచ్చేస్తుంది కదా ఆమె, మునికుమారికలతో కలిసి పూలు కోసుకుంటున్నాదని ఆ వైపు వెళ్ళి కనబడకపోతే, ఏటు వెళ్లిందో అని అటూ, ఇటూ అక్కడే తిరుగుతూండగా, పచ్చికలో తళతళలాడుతూ ఈ రేజరు కనబడ్డది!

శకుంతల:—నేను విసిరివేశాను, కోపంలో. (దుష్యంతుడు ప్రశ్నిస్తూ చూస్తాడు. ఆమె అతని చెంపలు నిమురుతుంది లాలిస్తూ.)

కణ్వుడు:—చూడగానే మరచిపోయిందేమో తీసుకువెళ్లి యిద్దామని తీశాను. కాని, అంతలో ఒక పిచ్చి ఆలోచన పోయింది వెళుతూన్నది బ్రహ్మలోకంలో సభకు. అక్కడకు రంభాది దేవ గాయనులు అభినయ ప్రదర్శనానికి వస్తారు కదా, చక్కగా గడ్డం తీసేసుకుంటే బాగుంటుందని—

నారదుడు:—ఓహో! ...మీ రూపం తలచుకుంటే నేటికీ నవ్వు వస్తున్నది.

కణ్వుడు:—రేజరును తీసుకు వెళ్లిపోయినాను, వెనుకనుంచి ఎవరిచేతనైనా పంపించవచ్చును కదా అని.

నారదుడు:—ఇంకా నయం నేను కనబడకపోతే అలా చేసేవారముకుంటా? కోతి మూక, మీ శిష్యులు మిమ్మల్ని బ్రతుకనిచ్చేవారేనా?

(శార్ఙ్గరవునితో) నిమ్మకాదు లేనోయ్! నీవు చాలా యోగ్యుడవు, నమ్మదగిన వాడవు! నేను ఎరుగనా ఏమిటి?

కణ్వుడు:—తీరా, అక్కడ ఏవో ఆట పాటలని వాణీధవుడు కదలనిచ్చాడుకాదు. ఏలాగూ ఆలస్యమైందికదా, శకుంతలను చూసిపోదామని వస్తూండగా నారదుడు సంగతి అంతా చెప్పేటప్పటికి—

నారదుడు:—మా యింటిదగ్గర మిమ్మల్ని చూసేటప్పటికే అర్థమయింది నాకు: మా అమ్మ అడిగింది కూడాను, మీరు అలా తయారైనారేమని. నేను, తరువాత చెప్తాలే అని తప్పించుకున్నాను.

కణ్వుడు:—నాయనా, నీ ఋణం ఎలా తీర్చుకోగలను?

నారదుడు:—తిరిగి గడ్డం పెరగనీయండి: తాపసులకు అందులో ఉన్నంత అందం (అందరూ నవ్వుతారు.) పోనీ, భార్య గర్భవతి గనుక, ఈ సమూహాలూ మీ అల్లుడికి దానితోఅవసరం లేదు గనుక, వాడి చూస్తానంటారా? ఉహుం, అమ్మో! పద్దు లేండి. అది కనబడకపోతే అమ్మాయిని మళ్లా మరచిపోతాడేమో? సరే, సమస్త మంగళాని భవంతు! నేను వెళ్లి, ఈ పట్నన దూర్వాసుడికి చెవులు ఎక్కడియాలి. ఎవరు గారి తాలో

దుష్యంతుడు:—మా పూజలు అందుకుని—

నారదుడు:—ఇప్పుడు వీలేదు. తారసాలకు ఎలాగూ వస్తాను కాదూ? ఉత్సవం చూడటానికి వెళాలి. మీ మామగారు ఉంటారుగా, నా వంతు కూడా అయ్యేది. మంచిది, వెళ్లివస్తాను.

[అందరూ లేచి నిలుచుంటారు. నారదుడు వెళ్లిపోతూండగా—తెర.]

అమ్మమ్మ తల్లి

పూడిపెద్ది వేంకటరమణయ్య

[1937 ఈశ్వర సంవత్సరాదిసంచికనుండి]

ఇందలి కథ కొలది సంవత్సరాల క్రిందట ఏజన్సీ ప్రాంతాలలో జరిగింది. ఒక స్నేహితుడు నాకు చెప్పగా విని, అది చాలా విధాలుగా వినదగినదని ఊహించి దానిని చిన్న కథగా అల్లేను. —పూ. వెం. ర.

చెంగల్వరాయుడు టీకాల రైటరు. టీకాలువేసే ఉద్యోగికి రైటరు పేరు ఎలా సార్థకమో నాకు తెలీదు. టీకాల డాక్టరంటే బాగుండు నేమో! అతడు ఏజన్సీలో ఆ గ్రామంలో టీకాలు వేయవలసిన అవసరం కలిగిందప్పుడు రెండు తెలవారుతూంది. ఒక గదబవాని సాయంతో ఆ గదబపల్లె, గదబపల్లో ఏదో పేటగల రెండు మూడు పూరిళ్లు రాలుగల గ్రామసమీపాన్న చిన్న గుడారం వేయించి మకాం చేసేడు. టీకాలు వేయడమనేది ఎంతో సుఖసాధ్యంగా కనబడుతుంది మనకి. ఏముంది? ఒక మనిషి చేయి అందుకొని వాని భుజానికో, ముంజేతికో రాకెటరీలాన్సెట్టు సూదులో ముంచి గిరగిరా త్రిప్పేస్తాడు. కాని పాణిగ్రహణాని కెంత తంతు ఉన్నదో టీకాలు వేయడానికి పాణిగ్రహణం చేయాలంటే అంత తంతు కావాలి. టీకాలంటే అదేమిటో గాని, ప్రజ అంత భయపడరారు. నాటు ప్రజ చెప్పేవద్దు. ఆటవికుల కాసలే తెలీదు మన భాషా? మన ఊసో? ఎంతో నచ్చచెప్పాలి వాళ్లకి. ఆ కార్యభారం చెంగల్వరాయుని మీద పడ్డ దానాడు. ఎలే సంసిద్ధపడ్డాడు కాంపుసామానం, ఇక్మిక్ కుక్కరు, హోల్డాలు, థర్మాఫ్లాస్కు, మరచెంబు తాను మకాం చేసే డా అడవి మధ్యను.

బస సరిగా చేసుకొని, స్నానం చేసుకొని వంట చేసుకొని, భోజనం చేసుకొని ప్రచారం ప్రారంభించడానికి సిద్ధపడ్డాడు. హోల్డాలులోఉన్న తన ఆయుధాల పెట్టె పైకి తీసేడు. మందు కొంచెమే ఉంది లేనే లేదు. క్రొత్త మందు ఏంగీ తపాలా కచేరీకి వచ్చేఉంటుంది అక్కడకు తపాలా కచేరీ మూడు మైళ్ల దూరంలో ఉంది. తనకు తైనాతీ వచ్చిన 'రఘువ' అనే గదబవాని చేతికి ఒక చీటీ వ్రాసి యిచ్చి తపాలాధికారికి చూపుమని వానిని పంపి ఆ గుడారం నడుమ అమర్చుకున్న కాంపుమంచంమీద పడుకున్నాడు చెంగల్వరాయుడు. మెత్తని దిండ్లలో తల పొదువుకొని ఏదో వింత సంచలనం కలిగించే ఆ వన్య ప్రదేశంలో నిర్మలమైన గాలి పీలుస్తూ కొత్త పక్షుల గీతాలు వింటూ ఏమేమో ఆలోచించుకుంటూ పడుకున్న చెంగల్వరాయునికి నిద్రపడుతూంది, మెలకువ వస్తూంది. తిరుగా నిద్ర లోకి దూకుతున్నాడు. ఇలా గెన్ని సారులు చేసేడో కడసారి అతడు కన్ను తెరచికొని చూచేసరికి గుడారమంతా చీకటి వ్యాపిస్తూంది. మబ్బువేసిం దనుకొని గుడార మోవలకు వచ్చి దిక్కులు పరీక్షించేడు. పడమటి కొండ చాటున మసిపోడుతున్నాది సూర్యబింబం. వెలుగువస వెనుకాడుతూంది. ఆ అటవీ ప్రదేశం, ఆ గదబపల్లె, ఆ ప్రశాంత సమయాస్వప్నం ఇవన్నీ వానిని దిగులుతో దిగలాగడం మొదలు పెట్టేయి. వానికి ఒంటరితనం భూతం లాగు కనిపిస్తూంది. "రఘువా రఘువా" అని కౌజుపిట్టలాగు గంటసేపు వాపోయేడు పిలుపుమీద పిలుపు శబ్దపటిమ హెచ్చిస్తూ. "రాలేదు కాబోలు, మూడు మైళ్ల దూరములోనున్న తపాలా కచేరీకి వెళ్లిరావడ మంటే ఇంతసే పేలా? అందులోనూ రఘువనికి గమన వేగానికి పెట్టి వదిపేరు. ఆటవికులకు విశ్వాస మెంతేని ఉంటుంది. చెప్పినపని తూచాలు తప్పకుండా చేస్తారు. పట్టుదలగల కార్యసాధకులు. ఏం చెప్మా రఘువా ఇంకా రాలేదు?" ఎవరు ఎదురు చెప్పేవారు? ఆ కాలొంటూంది. నిశ్శబ్దం ఎక్కువవుతూంది.

పరుపు పరుపున గదబపల్లెలోకిపోయి చెంగల్వరాయుడీ కథ ఆ పల్లె వారిలో కొందరికి వచ్చిరాని గదబ భాషతోను, తెలుగు ఇంగ్లీషు ముక్కలతోను చాప్ప సంప్రవచనాందేసి, ఆభినయంతో కాస్త మెరుగుదిద్ది చెప్పేడు. వారి మనస్సులను కరిగించి, ఇద్దరు గదబ యువకులను తోడు తెచ్చుకొని గుడారమును పడుక్కున్నాడు కాంపుమంచంమీద కదలకుండా. వన్యమృగాల భయం వానికి లేదు. గుడార ద్వారాన కూర్చుండి కాపలి కాస్తున్న గదబవాళ్లున్నారు ఆ భయమూ వానికి లేదు గుడారం చుట్టూ వెన్నెల్లు వెలుగుతున్నాయి ఎడారమంతటా వెన్నెల గాయలే ప్రాకుతున్నాయి. దళ మైన ఉన్ని దుప్పటి తలముక్కగా కప్పుకొని పడుకొన్నాడు చెంగల్వరాయుడు. వానికి నిద్రపట్టలేదు. రఘువ ఏమయినాడు? మందుపెట్టె ఏంచేసేడు? దానిలెక్క తేల్చకపోతే తాను ఎక్కువలో ఎడిపోవలసివస్తుంది. పోస్టుమాస్టరు వ్రాసి కిచ్చేడో లేదో ఏ సంగతీ అనిశ్చితాంధకారంలోను నా వివరణాగోచరమయింది. ఏమైతూ లేకా పదిగంటల పరిమాణంగల ఆ రేయిని పది యుగాల్లాగా గడిపేడు బహ్మాని తెల్లవారగానే గదబలను గుడారమునకు కాపుపెట్టి ఒక్కడే సాయమాన పోస్టాఫీసుకు వెళ్లాడు చెంగల్వరాయుడు.

రఘువుడు వచ్చి మందు పెట్టె తీసికొని వెళ్లినట్టు తపాలాధికారి చెప్పేడు. చెంగల్వరాయునికి సిరు చెమటలు క్రమ్మేయి. ఏం దారి? ఏర తనను నారిదో ఏమి. లోయగులు క్షమించరు మందు పెట్టె పోయిన దంటే ఏమి శిక్ష విధిస్తారో అధికారులు?

వేరి రూపాలుతో మొగాన చెమటతుడుచుకొని ఏమిటంగా నిట్టూర్చి, వెతగడానికి బొరకొన్నాడు రఘువనూ, మందుపెట్టెనూ కూడా. అక్కడకు ఆరుమైళ్ల దూరములోనున్న 'బొరిగాం' అనే చిన్న పల్లె రఘువని నివాస గ్రామం. ఆ సంగతి తెలిసికొని ఆ పల్లెకు నడిచి వెళ్లేడు చెంగల్వరాయుడు. ఎండ మిడిచి ఒళ్లు చిటపట లాడుతూంది చవిటి నేలవలె ఒడలు చమరిస్తూంది. రాత్రినుండీ ఎవోర మెరుగని ఆ శరీరం భారానికి వాని పిక్కలు పీకి వడవడ వణుకుతున్నాయి కాళ్లు. వేడి యూర్పులు బుస కొడుతూ, నాల్క సవరించి పెదవులు తడిపికొంటూ పొడియారిన గొంతు బిగింపును వదలించుకొంటూ కాలి ఆకు చెప్పులు లొట్టుపడ రెండు యామములకా 'బొరిగాం' చేరుకున్నాడు చెంగల్వరాయుడు. ఊరి సమీపానికి రాగానే డప్పుల చప్పుడు వినబడుతూంది. ఏదో పండగలో మున్నట్టున్నారు గ్రామస్థులు. ఊరి వెలుపలనున్న ఒక చెట్టు నీడను తాను విశ్రమించి ఆ యూరి పెత్తనదారును పిలుచుకొనిరమ్మని తనకు సాయంవచ్చిన గదబ యువకుని పంపేడు గ్రామంలోకి. దూరంగా ఏదో రాతితో గోడకట్టి కడుతున్నారు కొందరు గదబలు.దాని కుంద్రనా కట్టుబాటూ చూస్తే దేవతా గారమలాగు తోస్తూంది."ఈ మూర్తి నమస్కరం పొయింది వాడు పిల్లకి.ఇంకా అమ్మవారు—బలులు ఈ విశ్వాసం నానాటి ప్రబలుతూంది. ఇలాటిచోట

టేకాలపత్యం నచ్చచెప్పడం చాలా కష్టం. ఏం చెయ్యను! రోటిలో తల దూర్చి రోకటిపోటుకు భయపడనా?" అని యేమేమో ఆలోచిస్తున్నాడు. ఇంతలో ఆ గ్రామంలోని సంబరం జనసమూహంతో, కలకల ధ్వనితో, మిన్నంటే కేకలతో తన వైపే వస్తూంది. వాళ్లకు కానరాకుండా ఆ చెట్టుచాటున దాగి నిలచేడు వెంగల్రాయుడు— పరిసర జ్ఞానమే లేకుండా ఎగురుతూ, దాటుతూ ఆ క్రొత్తగాకట్టే గుడివైపు పోతూంది ఆ సంబరం. ఆత డా సంబరం నడుమకు నిదానించి చూచేడు. కొందరి చేతులమీద పీఠమతం బిగించి, పూలదండలతో పుక్కిట కల్లుతో ముందుకు చాచిన వాని అరచేతులలోకి ఏదో పట్టుకొని ఒక యువకుడు కూర్చున్నాడు. వానివైపు చూచి సంతోషంతో గంతులు వేస్తున్నారు ఆడూ మగా కలసి. నడుమ నడుమ బలులిస్తున్నారు. కోళ్లూ, గొఱ్ఱెలూ కోసి రక్తం చిమ్ముకుంటూ పచ్చిగంధపు ముద్దలు పట్టించుకుంటున్నారు ఒడళ్ల. పానకం వలె కల్లు జాడీలతో తాగేస్తున్నారు.

గ్రామం పెత్తందారుకోసం వెంగల్రాయుడు పంపిన గదబవాడు తిరిగివచ్చి నరవాహనంమీద ఊరేగుతున్న ఆ గదబ యువకుని చూపుడు వ్రేలితో చూపి "రఘువ" అన్నాడు. ఉలిక్కిపడి వెంగల్రాయుడు వాని వైపు చూచేడు. "అవును. వాడే. అదిగో ముఖాన స్ఫోటకపు గుంటలు. బట్టతల. అప్పైమీది ఎఱ్ఱపంచ తానిచ్చిందే." అనుకొని సంఘమున వానికి జరుగుతూన్న ఆ గౌరవానికి కారణమేమని వాని నడిగేడు. ఆ గదబ వానికి తెలుగు రాదు. గదబ భాషలోనూ సంజ్ఞలతోనూ కూడా ఆ ఉత్సవ వివరాలు తెలిపేడు. అది యొక గ్రామ దేవత ఉత్సవమని బోధ పరచికొని వెంగల్రాయుడు ఊరుకున్నాడు. "ఇది అమ్మతల్లి పండుగ కాదు, అమ్మమ్మతల్లి పండుగ" అన్నా డా గదబవాడు. అది క్రొత్త పేరవడంచేత వానికి బోధపడకపోయినా తెలిసినట్టు జాలిగా తలయూచేడు వెంగల్రాయుడు. ఆ కడుతూన్న గుడి ఆ దేవత కొరకే అన్నాడు గదబ వాడు. 'ఆహా' అన్నాడు వెంగల్రాయుడు. వాని కా మాటలు చెవిని పట్టలేదు. ఆకలి అంతరంగికంగానూ, ఎండ బాహ్యంగానూ వానిలోనూ పైనీ కూడా ప్రజ్వలిస్తున్నాయి. మందుపెట్టె ఏమయిందో వాని నడుగు దామంటే వా డేనుగుమీది నున్నమయి ఎక్కడో అంతరాళాన అందకుండా ఊరేగుతున్నాడు. తన బస అక్కడకు తొమ్మిది మైళ్ల దూరములో నున్నది. నిలువలేక పోయాడు. సొమ్మసిలి ఆ చెట్టునీడను రాయి తలగడగ పడుక్కున్నాడు వెంగల్రాయుడు. వాని వైఖరి చూచి ఆగదబవాడు వాని కాకలి, దాహం విపరీతముగా నున్నవని పోల్చి ఉడికించిన దుంపలు, వెదురు గొట్టముతో తేనే, తామరాకుదొన్నెలో నీరూ తెచ్చి వాని కిచ్చేడు. వెంగల్రాయుడు కాస్త చల్లబడి సేదదేరి, "రఘువని కలుసుకోవచ్చునా?" అని ఆ గదబవాని నడిగేడు. "వా డా గుడివద్ద ఉండవచ్చును. అందరు వెడలి పోయారు సందడి చాలించి. మన మక్కడికి పోవచ్చు"నని వా డన్నాడు. వెంగల్రాయుడు మెల్లగా వాని చేయూతను నడుస్తూ అమ్మమ్మతల్లి క్రొత్త గుడి దగ్గరకు వెళ్లేడు. అక్క డెవ్వరూ లేరు. వా రా దేవత నా గుడిలో ప్రతిష్ఠించి విందు లారగించుటకు గ్రామంలోకి పోయారు. పొద్దు పడమటి దిక్కును సమీపిస్తూంది. కోడి వెండ్రుకలూ, నెత్తుటి మరకలతో నిండిన త్రోవ నరిచూచుకొంటూ ఆ దేవాలయ సమీపానికి వెళ్లేడు. అక్కడ నొక పూలకొట్టె మీద పొదువుగ నుంచిన అమ్మమ్మతల్లిని చూచేడు. ఆ చేరువను నెత్తుటితో వత్తి వెలుగుతూంది. ఇంకా గుడికి పైకప్పు కట్ట లేదు. ఆదేవతవైపు నిదానించి చూచి ఉలిక్కిపడ్డాడు వెంగల్రాయుడు. ఈలోగా దేవతకు సాష్టాంగపడి లేచిన గదబ యువకుడు వాని వైఖరి చూచి వాని నమ్మమ్మతల్లి పూనినదని భ్రమసి వానిచుట్టూ తిరుగుతూ ఏవో గదబ పాటలు మొదలు పెట్టేడు.

కొంత ధైర్యం తెచ్చుకొని వెంగల్రాయ డా గదబ వానిని వారించి, ఆ పూలకొట్టెపైనున్న దేమని వాని నడిగెను. "అదియే అమ్మమ్మతల్లి— వాని జాతరే సాగిస్తున్నా రిప్పుడు ఈ ఊళ్లో క్రొత్తగా. ఈ గుడి ఇంత వేగంగా ఈదేవతకోసమే కడుతున్నా"రని ఆగదబ యువకుడు బదులుచెప్పెను.

కాస్త ధైర్యం తెచ్చుకొని, "నే నా గుడిలోనికి వెళ్లి ఆ దేవతను చూడవచ్చునా?" అన్నాడు.


గదబ:—ఓ. ఆ ఉగ్రం భరించగలిగితే.

పిరికితనంగా 'ప్రయత్నించి చూస్తా' నంటూ ఆ గుడిలోనికి అమ్మమ్మతల్లి చేరువగా పోయి వంగి నిదానించి ఆదేవతను చూచి, చూచి, ఆదేదో చదివి తెలిసికొన్న ట్టవలకు వచ్చి "సరే రా పోదా"మన్నా డా గదబ వానిని వెంగల్రాయుడు. వారిరువురూ కలసి పోస్టుమాస్టరు దగ్గరకువచ్చేరు.

వెంగ:—అయ్యా పోస్టుమాస్టరుగారూ, మీ రా మందుపెట్టె వానిచేతిలో పెట్టినప్పుడు వాడేమన్నాడో చెప్పగలరా?

పోస్టు:—ఇదేమిటని వాడు నన్నడిగేడు. ఇది అమ్మవారిని చంపే [illegible]

ఏం చెయ్యడమో వెంగల్రాయునికి తోచలేదు. గాని అమ్మమ్మ తల్లి టీకారుమాత్రం అక్కడ మందుపెట్టెకు సాగుతున్నాయి.


A Passionate Pilgrim...
ది హిందూస్థాన్ ఐడియల్
ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్
పోస్టు బాక్స్ నెం. 144,
ఎస్. రామదాస్,
మేనేజింగ్ డైరెక్టర్.

త్యాగరాజయ్య సాహిత్యము:

సాహిత్యమును వెనుకకు నెట్టి నూతన సృష్టి చేసిన త్యాగయ్య గానప్రతిభ

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

[1940 విక్రమ సంవత్సరాదిసంచికనుండి]

అనితర సాధారణమైన కావ్యకళను త్యాగయ్య అబ్బురముగా అబ్బించుకున్నాడు.

త్యాగయ్యగారి సాహిత్యము ఆయన సంగీతమువలె విశాలము, వివిధము, ఉన్నతము, అపూర్వమునైన కళ. సరస్వతితల్లి యిరుప్రక్కల చనుబాలను ఇంత సమానముగా కడుపునిండ త్రాగి పెరిగిన బిడ్డడు తెలుగువారిలోనే కాదు —నేనెఱిగినంతవఱకు ఎక్కడను ఇంకొక్కడులేడు. ఇతని సమకాలికులై కర్ణాటకసంగీతరత్నమణు లనదగిన ముత్తుస్వామిదీక్షితులు, శ్యామాశాస్త్రులు, కులశేఖరమహారాజు—వీరిలోనే యెవరికిని కావ్యకళ ఇంత చక్కనిది, ఇంత తేజోవంతమైనది అబ్బలేదు. దీక్షితుల భాష మంత్ర తంత్ర పరిభాషలతో, సంగీతవు నాలుకకు సామాన్యముగా మెదగని సమాసములతో, శబ్దములతో ముక్తాయమయినది. శ్యామాశాస్త్రుల భావ ప్రవాహము కామాక్షమ్మను తలుచుకొని 'అమ్మా! నన్ను బ్రోవవే' యని వాయి విడిచి వేడుటతో పరవశమై స్తంభించుచున్నది. కులశేఖరుల సంస్కృత రచన ముద్దుల మూటయైనను వట్టి మూర్తివర్ణనముతో మొదలై 'మాం పాహి'తో ముగియునేకాని తీవ్రభావముల లోతుకు దిగలేదు. ఇట్లగుటకు కారణము పై ముగ్గురిది హృదయమందు వేదనగాని, ఆందోళనగాని లేని యుపాసన. ముగ్గురును పరమభక్తులే; కావ్యావేశము కలవారే. కాని తాము భజించు దేవత తమ్ము తప్పక కాపాడి మోక్ష మిచ్చునను గట్టి నమ్మికతో సంప్రదాయము ప్రకారము ఉపాసన చేసినవారు. కనుక వారికి ముక్తి లభించియుండవచ్చునుగాని మనకు వారివలన కావ్యకళ లభింపలేదు.

శాస్త్రచోదితములైన నిత్యనైమిత్తిక కర్మములు 'కల్లలని' వానిని వదలివేసిన పరమభాగవతోత్తముడు.

త్యాగయ్య భక్తిజీవిత మట్టిది కాదు. చిన్నతనమున నుండియు నానాదేవతోపాసనకు వాడుకపడియున్నను, వేదశాస్త్ర పురాణములందు విధింపబడిన నిత్య నైమిత్తిక కర్మములు చేయు సంప్రదాయమునకు లోఁగియున్నను, అవన్నియు 'కల్ల' లని వదలి శ్రీరామమూర్తిని 'వాఁడేరా దైవ'మని నమ్మి 'నీవే రా కులధనము సంతతము నీవే రా జీవనము' అని శరణు చొచ్చినవాఁడు. అతని ఆశ అపారమైనది. విరాళ యగునేమో యను ఆందోళన అంతులేనిది. శ్రీరాముని ఈ జన్మమందే, ఈ తోలు కన్నులతోనే దర్శించి తీరవలయునని పట్టుపట్టినవాఁడు. అందుకని జపములుచేసి, ప్రార్థించి, పూజించి, నిందించి, తన్ను నిందించుకొని, వేసటపడి, విసుగుకొని, ఏడ్చి, తప్పాయెనని క్షమాపణ వేడుకొని, ఎన్నో తంటాలపడినవాఁడు. తన కోర్కి ఫలింపకపోయినప్పుడు తనకీ మార్గ ముపదేశించిన 'పెద్దల మాటలు నేఁ దబద్ధమా?' యని భయపడినవాఁడు. వైదిక మార్గనిష్ఠులగు స్మార్త బ్రాహ్మణుల కులమందు పుట్టి ఆ సంఘమందే పెరిగియున్నను 'వేద శాస్త్ర పురాణ విద్యలచే భేదవాదములు తీరక' వారందఱును 'భ్రమసేవా' రనియు, 'యజ్ఞాదులు సుఖమనువారు' 'అజ్ఞాను' లనియు, 'అసురచిత్తు'లనియు ఎదురు తిరిగి తిరస్కరించి తిట్టినవాఁడు. మనసు కల్ల అనుకొన్నను, కలవరింపు అనుకొన్నను, భ్రాంతి అనుకొన్నను సరే, అతఁడు శ్రీరామచంద్రమూర్తిని పలుమారు ఈ జన్మమందే తాను దర్శించినట్లు అనుభవించి అతనితో సాక్షాత్తుగా ఆడి పాడి వేఁడి లసంది లీనుఁడైనవాఁడు. ఇతరులు భుక్తి, ముక్తి రెండును గావలెనని కోరఁగా, అతఁడు 'రామా! నీ భక్తి నాకు భోగానుభవంబులందు బాగుగ బుద్ధి నీయుదు' అని విరక్తికి వరపతుఁడైనవాఁడు. కావుననే దొరలను, నారి చ్చు గౌరవములను మన్నింపక తిరస్కరించి తిరిగిన పరమ స్వతంత్రుఁడు. కాఁబట్టి త్యాగయ్య భక్తి వట్టి దృఢమైన మూఁగ నమ్మిక, జడశ్రద్ధ కాదు; నిమిషమైనను ఊరకుండనీయక దేహ మనస్సుల ప్రతినాడిని కదలించి మీటి ఊఁగించి ఆడించునట్టి అమేయమైన విద్యుచ్ఛక్తి. అది ఆడించిన ఆటలలో మన పాలికి ముఖ్యమైనవి అతని పాటలు.

కాఁబట్టి త్యాగయ్యకృతులలో ఒక దానివలె మఱొక్కటియుండదు. క్రొత్తభావమో, క్రొత్తనుడికారమో తప్పకయుండును. మనఃపూర్వకముగా తీవ్రముగా వెడలని భావ మేదియు కానరాదు. మఱియు మనస్సులో పుట్టిన భావము కావ్య రూపముగా బైలుపడు వేగమునకు అడ్డపడునదేదియు నుండదు.

గేయకల్పనలో అపూర్వశక్తి, అసాధారణ ప్రతిభలుగల ధీశాలి.

కాని ఒకటితప్పు. ఏదనుగా అతని గేయ రచన. మాటలలో ఎంత ఎంత క్రొత్తదనము, వేగము, అందము కలదో అంతకన్న ఎక్కుడగ వానిని పాటలందు చూపఁగల అపూర్వ గేయకల్పనాశక్తి అతనిది. ఒక శంకరాభరణ రాగమందు ముప్పది వర్ణ మెట్టుల నెత్తి, అన్నిటిని అన్ని ముఖములుగా ఆద్యంతము నిర్వహింపఁగల అసాధారణ ప్రతిభ అతని సొమ్ము. ఇతరు లెత్తిన మెట్లకు తన మాటలను జోడించు దేబతనము నతఁ డెప్పుడును చేసినట్లే కానరాదు. కాఁబట్టి మనసులో మాట తోఁచిన వెంటనే దాని నేదైన క్రొత్త నడక గల పాటగానే కూర్పవలయునను ఉత్సాహము అతనికి ఉగ్రపాలితో వచ్చినది. ఇట్లయి మాట పాటకు లోఁగి నిలుచును. ఎన్నియో పాటలలో అతని మాటలు స్వేచ్ఛా ప్రచారములు లేక మంత్రమునకు కట్టువడిన నాగుఁ బామువలె ఎగరొజుచు అణఁగియుండును.

అతఁడు పాటను నేర్చినంత శ్రద్ధతో మాటను నేర్వలేదు. సంగీత భావము ముందఱ సాహిత్యభావము గౌణముగానే నడచును.

ఇట్లగుటకు కారణము త్యాగయ్యకుఁ గల అపారమైన గానవిద్యాపాండిత్యమే. వాకుఁ జాడఁగా పాటను నేర్చినంత శ్రద్ధతో అతఁడు మాటను నేర్వలేదు. మాటయందతనిది ఇంచుమించు పోతన్నవంటి సహజ పాండిత్యము. పాటలో నట్లుగాదు. మ్రవసిద్ధులగు సొంటివారి యింటి శిష్యుఁడు; మీఁదు మిక్కిలి నారదమహర్షి యనుగ్రహమునకు పాత్రుఁడు. 'రజత గిరీశుఁడు నగజకుఁ దెల్పు స్వరార్ణవ మర్మములు విజయముగల త్యాగరాజు

తెలుసే' అను గొప్ప ఆత్మప్రత్యయము గల ప్రౌఢ పండితుడు. కనుకనే అతని సాహిత్యము మూడు పాళ్లు సంగీతము నాశ్రయించి ఆకుమఱుగు పిందెవలె నున్నది. సంగీతభావము ముందఱ సాహిత్య భావము గౌణముగానే నడచును. ఉదాహరణముగా అతని పంచరత్నములలో ఒక రత్నమగు 'సాధించెనే ఓ మనసా' అను ఆరభి పాటను గ్రహింపవచ్చును. 'శ్రీరాముడు తుట్టతుదకు తన్ను మోసగించెనే!' అని ఇందులో త్యాగయ్య అంగలార్చుచున్నాడు. శ్రీరాముడు 'సమయానికి తగుమాట లాడెనే; నే నిచ్చిన పూజ లన్ని కైకొనెనే; అలుగవద్దనెనే; విముఖులతో చేరబో కనెనే; వెత కల్గిన తాళుకొమ్మనెనే; ఇట్లాడిన మాట లన్ని బొంకుచేసి తుదకు చెంత రాకనే తా బట్టిన పట్టు సాధించెనే!' యని—యింకెవరితో చెప్పుకొనగలడు?— తన మనస్సుతో త్యాగయ్య మొఱ పెట్టుచున్న పాట యిది. ఈ భావమును, భాషను అడచి పట్టుకొన్న రాగము ఆరభి. అది ఉత్సాహ ప్రధానమగు ఘన రాగము. స్వరముల నడక జంటలు జంటలుగా పందెపు గుఱ్ఱపు నడకవలె, వాదివాదముతో గంభీరముగా, ధైర్యముగా, నిర్లక్ష్యముగా జరుగవలసి యుండును. కాబట్టి విలంబ కాలముకంటె మధ్యమ ద్రుతకాలములు ఈ రాగ స్వరూపమున కెక్కువ చేరిక గలవి. ఈ రాగమందీ పాటను పాడుచు పై నిరాశ భావమును, దైన్యమును స్ఫురించునట్లు చేయుట నాకు జాడగా అసాధ్యము. ఆరభి రాగమును లయమును బిగువు చెడును. కీర్తిశేషులగు వీణధనము దీనిని మార్దవ ప్రధానముగా పాడినప్పుడు విన్న వారి కిదే భావము కలిగినది.

సాహిత్యమును వెనుకకునెట్టి నూతనసృష్టి చేసిన త్యాగయ్యగానప్రతిభ

త్యాగయ్యగారి గాన ప్రతిభయొక్క నూతన సృష్టిచేసి సాహిత్యమును వెనుకకు త్రోసినది. పల్లవి విస్తరింపులను శిష్యులు చిన్ననాటి నుండి నేర్వవలయునను ఉద్దేశముతో గాబోలును త్యాగయ్య తన పాటలకు వీలున్నచోట నెల్ల కొన్ని సంగతులకనేర్పఱచి అవి తప్పక పాడవలయునని కట్టుపాటు చేసినాడు. ఈ పద్ధతి ఆదివఱకు లేనిది. ఆ సంగతు లన్నియు రాగ తాళ భావములు జూపుట కెంతో అనుకూలముగానున్నను సాహిత్య భావములతో ఏకీభవించుట కష్టము. తన ప్రియదైవము శ్రీరాముని అపూర్వ మధురముగా

"నా జీవనాధారా, నా నోము ఫలమా
రాజీవలోచనా, రాజ రాజ శిరోమణీ
నా చూపుప్రకాశమా, నా నాసికాపరిమళమా
నాజపవర్ణరూపమా, నాదు పూజాసుమమా త్యాగరాజనుత"

అని మహాప్రేమతో సంబోధించు కృతికి త్యాగయ్య బిలహరి రాగములో నిర్పఱచిన మెట్టును సంగతులన్నియు వేసి సంప్రదాయముగా పాడబోయినప్పుడు అక్షరములన్నియు తునుకులాడి ఎక్కడనో ఆవిరియై అంతర్ధానమగును! సంగీతమం దున్నంత పాండిత్యము లేకున్నను ఇదే చిత్తవృత్తి అతని కొన్ని సాహిత్య కల్పనలందును చూడవచ్చును. అన్ప్రాసములను నిర్వహించుట అతడు రచించిన కొన్ని కీర్తనముల భాష భావశూన్యమై రాగలయములను గూడ త్రోసి నడచును. 'తరాన దొరకని వరాల నా యెడను దాను చేసితే సురాసురులు మెత్తురా యిపుడు హరాదినుత మేలరా భక్తత్యాగరాజనుత' ఇత్యాదు లుదాహరింపవచ్చును. సాహిత్య పాండిత్యము దుర్బలము కావుననే ఇట చిత్ర రచనల కతడెక్కువగా చేయి వేయలేదు.

వట్టి పాండిత్యపు సొగసుతో అతడు తృప్తిపడలేదు. అతనికి చాల లోతుకు దిగి చూచు ఆధ్యాత్మిక దృష్టి కలదు.

అనగా త్యాగయ్య కృతులన్నియు నిట్లున్నవని కాదు. ఆయన సృష్టితో [illegible] జరుగుట అసాధ్యము. అతనిది చాల సుకుమారచిత్తము. నిర్మాణశక్తి మెఱుపువలె మెఱయునట్టిది. భావములు తేజోమయములై [illegible] అడగునవి. కాబట్టి అతడు వట్టి పాండిత్యపు సొగసుతో [illegible] చాల లోతుకు దిగి చూచు ఆధ్యాత్మికదృష్టిగల వాడు. [illegible] దంభము లతనికి చాలవు. మఱియు సంగీత సాహిత్య [illegible] అనుభవించు శక్తియు, నిర్మించు శక్తియు కలవాడు కావున, అతని రచనలలో కొన్నిటియందు ఒక దాని కొకటి అడగియున్నను, అనేక కృతులలో రెండును చేయి చేయి పట్టుకొని అపూర్వ సౌహార్దముతో ఏకాగ్రముగా రూపుగొన్న అద్భుత దృశ్యమును మనకు త్యాగయ్య ఎత్తి చూపగలిగినాడు. 'పలుకు పలుకులకు తేనె లొలుకు' కృతులు అతని వెన్నో కలవు. ఆ తేనెలు మాటలవో, పాటవో చెప్పలేము. ఎందుకనగా అవి రెండును మేళగించి దించిన రసాయనములు. 'దొరకునా ఇటువంటి సేవ', 'పక్కల నిలబడి', 'నీ దయచే రామ' మొదలగు ఎన్నో కృతుల ధాతు మాతు మాధుర్యమును, భావగాంభీర్యమును ఎవరు వర్ణింపగలరు?

కాని మొత్తముమీద నాద విద్యామర్మములను గమనించినంత మెలకువతో శబ్దరచనా రహస్యములను గమనింపలేదు.

కాని మొత్తముమీద త్యాగయ్య 'నాద విద్యా మర్మములను' గమనించినంత మెలుకువతో శబ్ద రచనా రహస్యములను గమనింపలేదనుట మనము కనుగొనగలము. భావముల గొప్పతనమునకు సరిరాలేక ఎన్నో చోట్ల అతని భాష తంటాలుపడుచున్నది. వ్యావహారిక రూపములను ఉదాసీనముతో దూర్చినాడేకాని అందుగూడ క్షేత్రయ్యవలె నయము నాజూకును తలపెట్టలేదు. సంగీత సాహిత్యములు రెంటికిని సమాన గౌరవము గల రచన దైవ శక్తితో రావలసినదేకాని దానికై ప్రయాసపడి ఫలము లేదని త్యాగయ్యకుగూడ అర్థమాయెనేమో! భావములోచి మెట్టు స్ఫురించినప్పుడు దానికి తగిన భాష ధారాకారముగా రాదేని అది దాని తప్పే కాని వాది కాదను ఉదాసీనము అతని కుండెనని అనేక కృతులు చాటుచున్నవి. పాటలు రచించువారికందఱికిని ఇది తెగని చిక్కు. తెలుగు పదకవులలో ఈ చిక్కును కొన్ని చోట్లనైన తెంచుకొనగల్గిన మహానుభావుడు ఒక్క త్యాగరాజే.

ఇట్లు సాహిత్యమును అరగంటితో చూచు చిత్తవృత్తి త్యాగయ్యగారియందే బీజ రూపముగా నుండి, గురు భక్తికి పేరుపోయిన అతని శిష్య ప్రశిష్య పరంపరలో మొలచి పెరిగి పెద్దదైనది. ఆయన సంగీతమును నిలబెట్టుటకు భగీరథ ప్రయత్నము చేసినవారు, చేయుచున్నవారు ఎందఱో కలరు. కాని ఆ సాహిత్యము స్ఫురించునట్లు పాడగలవారుకాని, దానిని భాషా దృష్టితో కాపాడినవారుగాని అరుదు. ఒకటికన్న ఎక్కువ చరణములు గల అతని కృతి యేది పాడినను, ఎవరు పాడినను, రెండవ చరణమైనను తాకగోరు పుణ్యాత్ములు నేటి గాయకులలో అపురూపమైనారు. చాలమందికి వేఱు చరణములు కలవని కూడ తెలియదు. డెబ్బదియేండ్ల గొప్ప విద్వాంసు డొకడు, సంస్కృత సాహిత్యమును చక్కగా చదివినవాడు 'సాధించెనే' అను కీర్తనము 'సమయానికి తగు మాటలాడెనే' అను పాదముతోనే ముగిసినదని, మొన్న నేను చెప్పువఱకును భావించియుండెను! నిజముగా ఆపాటలోని జీవమంతయు తరువాతి పంక్తులలోనేయున్నది. కాని ఆరభిరాగము నేర్చుటకై పడిన శ్రమమంతయు సార్థకపఱచి, పల్లవి, ప్రస్తారముచేసి, స్వరరచనలతో పందిలిగట్టుటకు 'సమయానికి' అను ఆవర్తము మిక్కిలి తగియున్నది. ఆ పని చేయుటతో పాటకునికిని, వినువారికిని తృప్తియగును. ఇక తక్కిన సాహిత్య భాగ మెవరికి గావలయును? మఱియు పాడినంతలో నైనను శబ్దార్థములను గమనించు గాయకుడు దొరకుట నేటి మన గొప్ప భాగ్య ఫలము. ఇది ఒక త్యాగయ్య తెలుగు కీర్తనలకేకాక సామాన్యముగా అన్ని భాషల పాటలకును అంటిన పీడ. శ్రుతి తాళ లయములను చక్కగా నిర్వహించు ప్రయత్నములో నమలి మ్రింగవలసినది ఏ శబ్దమైననేమి, ఏ యర్థమైన నేమి?

త్యాగయ్య తెలుగుసాహిత్యమునకు పట్టిన దురవస్థ.

సామాన్యముగ సంగీత విద్వాంసులు నేడు సాహిత్య పరిశ్రమగాని సంస్కారముగాని లేనివారగుటచేత సంగీత విద్య ఇన్నాళ్లవఱకుగాక ఇప్పుడు సాహిత్యపు సంకెళ్లకు లోనుకాక స్వతంత్రముగా నిలుచుటకు ప్రయత్నించుచుండుటచేత, త్యాగయ్య తెలుగు దేశములో పుట్టి పెరుగకపోవుటచేత, అతని శిష్యులందఱును అరవవారే యగుటచేత, తెలుగు దేశమునందు [illegible] సంగీతమునకు వ్యాప్తి రాను రాను క్షీణించుచుండుటచేత

ఉన్న కొందఱు తెలుఁగు గానవిద్వాంసులు తెలుఁగు పాటలు పాడినను అఱవ వారి పద్ధతులే వారికి చాలావఱకు ఆదర్శముగా నుండుటచేత త్యాగయ్య తెలుఁగు సాహిత్యము ఈ యవస్థకు వచ్చినది.

ఇది అఱవవారి దూషణ కాదు. త్యాగయ్యపై నిజమైన భక్తిగల యెవరైనను అఱవదేశపు గాయకులను, రసికులను కృతజ్ఞతతో నమస్కరింపక తీరదు. నాఁటికిని నేఁటికిని త్యాగరాజ కీర్తనలు వారు పెట్టవలసిన బిచ్చమే. త్యాగయ్య, క్షేత్రయ్య మొదలగువారి రచనల ననుభవించుటకు ఎందరో ద్రావిడులు తెలుఁగుభాష సలక్షణముగా నేర్చుకొన్నారు. వారి రచనలను వేదములవలె భక్తితో కాపాడినారు. అదేమాదిరిగా తెలుఁగులో ఎందఱో కృతులు రచింపఁ బ్రయత్నించినారు. వానిని అర్థ తాత్పర్యములతో తెలుఁగులోను, అఱవములోను ప్రకటించినారు; ప్రకటించుచున్నారు. కాని యెంత భక్తి శ్రద్ధలతో నేర్చినను తెలుఁగు వారికి స్వభాష కాదు కావున వారికి పొరపాట్లు తప్పవు. తక్కిన వారి మాట అట్లుండ నిండు: మహా ప్రతిభగల పండితుఁడు కీర్తిశేషుఁడగు సి. ఆర్. శ్రీనివాసయ్యంగార్లవంటివాఁడే ప్రచురించిన త్యాగయ్య కీర్తనములందు, తెలుఁగు రచన యందలి జీవగఱ్ఱలవంటి యతి ప్రాసములను గమనింపక వర్ణమెట్లలో పదవిన్యాసముచేసెను. సాహిత్యపు నడక స్పష్టముగా చతురశ్రగతిలో నుండఁగా 'సిగ్గుమాలి నావలె ధర నెవరు తిరుగఁజాలరయ్య' అను కీర్తనను మిశ్రచాపు తాళమున కమర్చి అవక తవకగా ప్రచురించిరి. ఇఁక కే. వి. శ్రీనివాసయ్యంగార్యులు తెలుఁగు వ్యాకరణ మందలి జడశ్రద్ధచే త్యాగయ్య రచనలను నానాముఖముగా తిద్దిపెట్టిన త్రిప్పటలకు తుది మొదలులేదు. ఇది సహజము. తెలుఁగువారు అఱవ సాహిత్యమునకు చేయివేసినచో ఇంతకంటె మేలుగా పని చేయఁగలరని నమ్ముట కవకాశములేదు. మనముబుద్ధిమంతులమై ఊరకున్నాము గనుక బ్రతికినాము!

తెలుఁగు వారికి మిగిలిన కర్తవ్యము.

కాఁబట్టి ఇదివఱకును తమిళులు చేసిన ఉపకారమునకు వారికి కృతజ్ఞులై, ఇప్పటికైన తెలుఁగువారు తెలుఁగు దృష్టితో త్యాగయ్య సాహిత్యమును సమకూర్చి శోధించి పెట్టుకొని దేశములో వ్యాప్తికి తేవలసియున్నారు. ఇప్పుడు స్వభాషాభిమానము అను పేరితో పర భాషా తిరస్కారము చీడ పురుగువలె అన్ని దేశములందును వ్యాపించుచు భారతీయ విజ్ఞానమును తునకలు తునకలుగా చేయుచున్నది. తెలుఁగు కీర్తనలు పాడఁగూడదను భావము అఱవ దేశములో అందందు తల చూపుచున్నది. అది ముదురుటకు ముందే ఆంధ్రులు మేలుకొనుట మేలు.

న్యాయశాస్త్ర చరిత్రము

శ్రీ పేరి లక్ష్మీనారాయణశాస్త్రి

[1941 వృష సంవత్సరాదిసంచికనుండి]

[దీని చరిత్రనుబట్టిచూడగా నీ శాస్త్రము రెండువిధములుగా నభివృద్ధి చెందినట్లు తెలియఁగలదు. మొదటినుండి 12—వ శతాబ్దము వరకును సూత్ర గ్రంథముల నాధారము చేసికొని ఈ శాస్త్రము వృద్ధి నందినది. అప్పటినుండి సూత్రముల ఫక్కిని విడచి తత్త్వ చింతామణి నాధారముగాఁ జేసికొని ఇది వ్యాప్తి జెందినది. ఈ భేదమును బట్టియే మొదటిదానికి ప్రాచీన న్యాయమనియు, రెండవ దానికి నవీన న్యాయమనియు, వ్యవహారము గలిగినది. కాలభేదమున వీటి శైలిలోఁ గూడ భేదము గలదు.]

హిందూమతమున కాధారభూతమగు వేద మపౌరుషేయము, స్వతఃప్రమాణము అని సార్వజనీనముగా వాడబడుచున్నది. సర్వజ్ఞుఁడగు నీశ్వరునిచే ప్రణీతమనియుఁ బక్షాంతరము గలదు. వేదము శబ్దసముదాయరూప మగుటవలన దీనికిఁ బ్రామాణ్య మంగీకరించిన దర్శనముల కాస్తిక దర్శనములని పేరు. పూర్వమీమాంసోత్తర మీమాంసా సాంఖ్య యోగ న్యాయ వైశేషిక రూపమున దర్శనము లారు విధములు. వీనిని రచించినవారు క్రమముగా జైమిని, వ్యాసుఁడు, కపిలాచార్యుడు, పతంజలి, అక్షపాదుఁడను గౌతముఁడు, కౌలుక్యుఁడను నామాంతరము గల వైశేషికుఁడునై యున్నారు.

ఈ దర్శనములలో వేద విచారణఁ జేయునవి పూర్వోత్తర మీమాంసలు. మిగిలినవి వేదవాక్యములను విషయ వాక్యములనుగాఁ దీసికొనకపోయినను వేదార్థ విచారణ యం దుపయోగించుటవలన నివి కూడ ఆస్తిక దర్శనములుగాఁ బరిగణింపఁబడినవి.

సప్తపదార్థములను బోధించు వైశేషికశాస్త్రము న్యాయదర్శనమునకంటె ప్రాచీనమైనట్లు తెలియవచ్చును.

నాస్తికమతములను ఖండించి ఈశ్వరస్థాపనఁ జేయుచుఁ బ్రమాణ చతుష్టయమును స్థాపించినది, న్యాయదర్శనము.

పతంజలి మహాభాష్యమందు న్యాయదర్శనమునందున్న విషయము కొంత విచారణ చేయుటవలన నిది మిక్కిలి ప్రాచీనమైనట్లు తెలియుచున్నది. దీనినిబట్టి క్రీస్తు జన్మించుటకు పూర్వము మూఁడవ శతాబ్దికంటె నవీనము కాదని చెప్పవచ్చును.

న్యాయ వైశేషిక పదములు భిన్న విధముగా నిర్వచింపఁబడినవి.

ఇతరుల కర్థప్రతిపత్తిని గలుగఁజేయు పరామర్శ ప్రయోజకమగు ప్రతిజ్ఞాది పంచావయవ సముదాయము న్యాయమని చెప్పఁబడును. ఇట్టి న్యాయమును విమర్శించిన శాస్త్రము కాఁబట్టి దీనికి న్యాయశాస్త్రమని వ్యవహారము గలిగియుండవచ్చును. న్యాయ మనఁగా నుదాహరణముగూడ నగుటచే నుదాహరణ ముఖ్యావయవముగా గల యనుమానమును గురించి విచారించుటచే నీ శాస్త్రమునకు న్యాయశాస్త్ర మను వ్యవహారము గల్గినది మరికొందరు చెప్పుచున్నారు.

విశేష మను పదార్థాంతరము నంగీకరించునది వైశేషికమని మనవారు చెప్పుచున్నారు.

న్యాయసూత్రములకు భాష్యమును వ్రాసిన వాత్స్యాయనుని కాలము క్రీ. శ. 350 ప్రాంతమై యుండును.

వైశేషిక సూత్రములకు ప్రశస్తపాదుఁడు పదార్థసంగ్రహ మను భాష్యమును వ్రాసెను. ఇతఁడు ఉద్యోతకరునికంటె ప్రాచీనుఁ డగుటచే 5 వ శతాబ్దమువాఁడు కావచ్చును.

న్యాయ వైశేషిక భాష్యములకుఁ గొంత భేదము గలదు. వైశేషిక భాష్యమున సూత్రములు యథాక్రమమున వ్యాఖ్యాతములు కాలేదు. అన్ని సూత్రములకు వ్యాఖ్యాన మగుటలేదు. న్యాయభాష్యమున యథాక్రమముగా నన్ని సూత్రములు వివరింపఁబడియున్నవి. 6—వ శతాబ్దము చివర నుద్యోతకరుఁడు న్యాయభాష్యమునకు న్యాయవార్తికమను వ్యాఖ్యానమును రచించెను. బౌద్ధనైయాయికుల సిద్ధాంతములను ఖండించి హైందవ న్యాయశాస్త్రమును స్థిరముగఁ జేయుటచే నితఁడు న్యాయశాస్త్రమునకు గొప్ప యుపకారము చేసిన వాఁడగుచున్నాఁడు.

ఉద్యోతకరుని తరువాత వాచస్పతి మిశ్రుఁడు, భాసర్వజ్ఞుఁడు, ఉదయనుఁడు మొదలగువారు బౌద్ధ వాదములను ఖండించి హైందవ సిద్ధాంతములను స్థిరపరచిరి.

ఉద్యోతకరుని తరువాత సుమారు 2 శతాబ్దములు న్యాయశాస్త్రములో నుద్గ్రంథము లేవియు వ్రాయఁబడినట్లు తోఁచదు. 9 వ శతాబ్దపు మధ్య కాలమున వాచస్పతి మిశ్రుఁడు [illegible]. న్యాయసూచీనిబంధనమను శా గ్రంథమును 841వ సంవత్సరమున వ్రాసినట్లు చెప్పుచున్నాఁడు. ఇతని న్యాయవార్తిక తాత్పర్య టీక యింతకంటెను ముఖ్యమైన గ్రంథము. ఇది యుద్యోతకరుని న్యాయవార్తికమునకు వ్యాఖ్యానరూపమగు గ్రంథము. ఇం దితఁడు న్యాయవార్తికములోని విషయములేకాక న్యాయభాష్యములోని యనేక విషయములను గూడ విశదపరచెను. ఈ గ్రంథమువలన నితనికి తాత్పర్యాచార్యుఁడని పేరు వచ్చెను. ఇతఁడు న్యాయశాస్త్ర మందేకాక సాంఖ్య యోగ వేదాంత మీమాంసాశాస్త్రములలోఁ గూడ సుద్గ్రంథములను రచించెను.

10 వ శతాబ్దమున భాసర్వజ్ఞుఁడు న్యాయసార మను గ్రంథమును రచించెను. ఇది రెండధ్యాయముల గ్రంథము ఇం దితఁడు క్రొత్త రీతి నవలంబించెను న్యాయ సూత్రములు, వాని వ్యాఖ్యానములవలె పదార్థ విచారముతో గ్రంథమును ప్రారంభింపక ప్రత్యక్షానుమాన శబ్ద రూపములగు ప్రమాణ విచారముతో నారంభించి నవ్య న్యాయ ప్రవర్తకులకు మార్గదర్శకుఁ డాయెను. ఉపమాన ప్రమాణమును విడుచుట ఈ గ్రంథమునందు మరియొక విశేషము.

సూత్ర భాష్యముల మార్గమును విడిచి స్వతంత్ర గ్రంథములను రచించిన వారిలో నుదయనాచార్యుడు ముఖ్యుఁడు. ఇతఁడు, ప్రశస్తపాద భాష్యమునకు కిరణావళియను వ్యాఖ్యానమును, వాచస్పతి మిశ్రుని న్యాయవార్తిక తాత్పర్య టీకకు న్యాయవార్తిక తాత్పర్య పరిశుద్ధియను వ్యాఖ్యానమును, న్యాయ పరిశిష్టమను నామాంతరము గల ప్రబోధసిద్ధియు, బౌద్ధధిక్కారమను నామాంతరముగల యాత్మతత్త్వవివేకమును, న్యాయకుసుమాంజలియు నను మూఁడు స్వతంత్ర గ్రంథములను రచించెను. న్యాయపరిశిష్టమున జాతినిగ్రహ స్థానముల విచారము గలదు.

ఆత్మ తత్త్వ వివేకమున శూన్యతావాద క్షణికవాద ఖండన పురస్సరముగా నాత్మ స్వరూప వివేచనము గలదు. వీనికంటె ముఖ్యమగు గ్రంథము న్యాయకుసుమాంజలి. ఇందు మీమాంసక—సాంఖ్య—బౌద్ధ—జైన— చార్వాకుల నిరీశ్వర వాదములను ఖండించి యుక్తి మూలమున నీశ్వర స్థాపనము చేయఁబడియున్నది.

ఈశ్వర స్థాపనము చేసి నాస్తిక మతముల నణఁగ ద్రొక్కిన వారిలో ముఖ్యుఁ డుదయనాచార్యుఁడు. ఇట్టి గ్రంథమును రచించుటచే నుదయనుఁడు న్యాయాచార్యుఁ డనిపించుకొనియున్నాఁడు. ఇతఁడు తన లక్షణావళిని 984—వ సంవత్సరమున రచించినట్లు వ్రాసికొనియున్నాఁడు. అందుచే నితఁడు 10—వ శతాబ్దమున జీవించియుండెను. ప్రాచీన నైయాయికులలో నుదయనాచార్యుఁడు కడపటివాఁడని చెప్పవచ్చును.

ఉదయనాచార్యుని తరువాత లెక్కింపఁదగిన నైయాయికుఁడు తత్త్వ చింతామణి కర్తయగు గంగేశోపాధ్యాయుఁడు. ఇతఁడు శ్రీహర్షునికంటె నవీనుఁడును, చింతామణి వ్యాఖ్యాతయగు జయదేవునికంటె ప్రాచీనుఁడును నగుటచే 12—వ శతాబ్దమువాఁడు కావచ్చును.

సామాన్యముగా చింతామణి యని వ్యవహరింపఁబడు తత్త్వచింతామణి యనేక విధముల ప్రాముఖ్యము వహించినది. ప్రాచీన న్యాయ గ్రంథముల రీతిని విడచి ప్రమాణ నిరూపణమున కిందు ముఖ్య స్థాన మీయఁబడినది. అందుచే తత్త్వచింతామణి పదార్థ విచార ప్రధాన శాస్త్రముగా నుండిన న్యాయమును ప్రమాణ విచార ప్రధాన శాస్త్రముగా మార్చినదని చెప్పవచ్చును. ఇటీవల రచింపఁబడిన ముఖ్యములగు న్యాయ గ్రంథము లన్నియుఁ జింతామణి నాధారముగాఁ జేసికొనియే వ్రాయఁబడినవి. ప్రత్యక్షానుమానోపమాన శబ్ద రూపముల చింతామణి నాలుగు ఖండములుగా నున్నది. చింతామణి మొదలగు నవీన గ్రంథములలోని విశేష మేమనఁగా అతి సూక్ష్మదృష్టితో లక్షణముల పరిష్కారము చేయఁబడియున్నది. ఇందుకొరకై యవచ్ఛేద్యావచ్ఛేదక నిరూప్య నిరూపక ప్రతియోగ్యనుయోగ్యాది పారిభాషిక పదములు పరిష్కరింపఁబడినవి. వీని యుపయోగమువలన నవీన న్యాయమున కార్య కారణ భావ ప్రతిబధ్య ప్రతిబంధక భావాదికము

విస్పందేహముగా నిరూపించుటకు నవకాశము కల్గినది.

గంగేశోపాధ్యాయుని చింతామణి సర్వోత్కృష్టమగు గ్రంథమగుటచే తరువాతి నైయాయికులు నూతన గ్రంథములను వ్రాయుటమాని దానికి వ్యాఖ్యానములు వ్రాయుటయందే ప్రవృత్తులైరి.

గంగేశుని కుమారుడగు వర్ధమానోపాధ్యాయుడు తన తండ్రిగారి గ్రంథమునకును, ఉదయనాచార్యుని గ్రంథములకును వ్యాఖ్యానములను వ్రాసెను. ఇవన్నియు ప్రకాశ పేరున వెలయుచున్నవి. జయదేవాపరనామధేయుడగు పక్షధరమిశ్రుడు చింతామణికి ఆలోక మను వ్యాఖ్యానమును వ్రాసెను. ఈ జయదేవుని శిష్యుడు వర్ధమానుని కుసుమాంజలి ప్రకాశమునకు మకరందమను వ్యాఖ్యానమును వ్రాసెను.

16—వ శతాబ్దమున నవద్వీపమున న్యాయశాస్త్ర ప్రచారము చేసిన వాసుదేవ సార్వభౌముని శిష్యుడు రఘునాథుడను తార్కిక శిరోమణి గంగేశుని తరువాత నితడే యెన్నదగిన నైయాయికుడు. ఇతడు గంగేశుని చింతామణికి దీధితియను వ్యాఖ్యను వ్రాసెను. చింతామణిలోని రెండుఖండములకే దీధితి యగుపడుచున్నది. రఘునాథుడు వైశేషిక మత ఖండనమగు పదార్థఖండనము మొదలగు మరికొన్ని గ్రంథములను గూడ రచియించెను.

ఇతని శిష్యుడు మథురానాథుడు. ఈతడు చింతామణికిని, దీధితికిని గూడ వ్యాఖ్యానములు వ్రాసెను. ఇతడును, జగదీశుడును సమకాలికులు. జగదీశుడు దీధితికి వ్యాఖ్యానమును వ్రాసెను. ఇది జాగదీశి యను పేరున వెలయుచున్నది. ఈతడు శబ్దశక్తిప్రకాశిక యను వార్తికగ్రంథమును, భాష్యసూక్తి యను ప్రశస్తపాదభాష్య వ్యాఖ్యానమును, తర్కామృత మను చిన్న ప్రకరణమును గూడ రచించెను.

మథురానాథ జగదీశులకు సమకాలికుడగు హరిరామ తర్కాలంకారుని శిష్యుడు గదాధరుడు. అందుచే నితడు 17—వ శతాబ్దమువాడని చెప్పవచ్చును. ఈతడు కూడ దీధితికి వ్యాఖ్యానమును వ్రాసెను ఇయ్యది గాదాధరి యని ప్రసిద్ధి చెందినది. మరియు నితడు చింతామణి మూలమునకును గూడ వ్యాఖ్యానము వ్రాసెను. ఇదియే మూల గాదాధరి యని వ్యవహరింపబడుచున్నది. ఇవిగాక వ్యుత్పత్తివాద—శక్తివాదములను వార్తిక గ్రంథములను, ఉదయనాచార్యుని యాత్మతత్త్వవివేకమునకు వ్యాఖ్యానము మొదలగు ననేక గ్రంథములను ఈతడు రచియించెను

17—వ శతాబ్దమున రఘుదేవుని శిష్యుడగు శంకరమిశ్రుడు దీధితి కొక వ్యాఖ్యానమును వ్రాసెను. ఇతడే వైశేషిక సూత్రముల కుపస్కారమను నొక వృత్తిని వ్రాసెను. ప్రశస్తపాదభాష్యము సర్వజన సౌలభ్యము గాకుండుటచేత శంకర మిశ్రకృతమగు నుపస్కార రూప వృత్తినే యాధారముగా జేసికొని వైశేషిక దర్శనము పాఠములలో నున్నది.

16—వ శతాబ్దమునందే విశ్వనాథ పంచాననుడు న్యాయదర్శనమునకు పూర్తిగా నొక వృత్తిని వ్రాసియున్నాడు. అతడే నవ్య న్యాయపద్ధతి నవలంబించి కారికావళిని, దానికే ముక్తావళి యను వ్యాఖ్యను రచించెను. ఇది వైశేషికదర్శనము ననుసరించియే వ్రాసినట్లు గానవచ్చుచున్నది. న్యాయసూత్రములలో జెప్పిన రీతిని కొంత యనుసరించినను వాద జల్ప వితండములను జాతి నిగ్రహస్థానములను జెప్పకపోయినందున న్యాయసూత్రములను పూర్తిగా ననుసరించినట్లు కారాదు. వైశేషిక సూత్రములలో జెప్పిన ప్రత్యక్షానుమానములకే ప్రామాణ్యమును విడనాడి న్యాయసూత్రములలో జెప్పిన ప్రమాణ చతుష్టయము నవలంబించుటవలన వైశేషిక మతమును కొన్నిచోట్ల విడిచినట్లు గూడ కానవచ్చుచున్నది. ఈ గ్రంథమునకు దినకరభట్టు దినకరియను వ్యాఖ్యను వ్రాసెను.

ఈ దినకరికి రామరుద్రుడను నాంధ్ర దేశీయుడు రామరుద్రీయ మను వ్యాఖ్యను వ్రాసెను. ప్రస్తుత మది నాలుగు ఖండములకు మాత్రమే లభ్యమైనది. ఇతడు దీనికే కాక గదాధరకృతములగు వ్యుత్పత్తివాద, శక్తి వాదములకుగూడ వ్యాఖ్యానమును వ్రాసెను.

ఇటీవల ప్రాచీన ప్రకరణముల సంగతులను విడనాడి అన్నంభట్టు నవ్యరీతి ననుసరించి తర్క సంగ్రహమను స్వతంత్ర గ్రంథమును వ్రాసెను. దాని కతడే దీపికయను వ్యాఖ్యను వ్రాసెను.

దీపికాభిప్రాయములను పూర్తిగా తెలియజేయుటకు నీలకంఠుడు నీలకంఠీయ మను వ్యాఖ్యను వ్రాసెను. పై వానికి ప్రకరణము లనిపేరు.

పై న్యాయశాస్త్ర చరిత్రమునుబట్టి ఈ శాస్త్రము రెండు విధములుగా వృద్ధి చెందినట్లు తెలియగలదు. మొదటినుండి 12 వ శతాబ్దమువరకు సూత్ర గ్రంథముల నాధారము చేసికొని ఈ శాస్త్రము వికాసము పొందినది. అప్పటినుండి సూత్రముల పంక్తిని విడచి తత్త్వచింతామణి నాధారముగా జేసికొని వ్యాప్తిని జెందినది. ఈ భేదమును బట్టియే మొదటి దానికి ప్రాచీనన్యాయమనియు, రెండవ దానికి నవీన న్యాయమనియు వ్యవహారము గలిగినది. కాలభేదమున వీటి శైలిలో గూడ భేదము గలదు.

గదాధరి మొదలగు మహాగ్రంథములు సంప్రదాయముగా చదివినను దర్శనములందున్న యన్ని విషయములను తెలియనందున ప్రకరణజ్ఞాన మావశ్యకము. ప్రకరణజ్ఞాన మితర శాస్త్రముల కుపయోగించినట్లు ఉద్గ్రంథ పఠన మంత యుపయోగించదు కాన శాస్త్ర మభ్యసించువారు ప్రకరణముల నభ్యసించుట యుక్తమని నా యాశయము.



హైదరాబాదు రాష్ట్ర విద్యాసమస్యలు

శ్రీ సురవరము ప్రతాపరెడ్డి

[1941 వృష సంవత్సరాదిసంచికనుండి]

[1881 నుండి జరుగుచు వచ్చుచున్న విద్యావ్యాప్తి క్రమము—హిందువులకన్న ముసల్మానులలో మూడింతల హెచ్చు విద్యా వ్యాప్తి—స్త్రీ విద్య అధ్వాన్నపు స్థితి—విద్యా వ్యాప్తికి నిజాము ప్రభుత్వమువారు తీసుకొనుచున్న శ్రద్ధ తగినంతగా ఫలించక పోవుటకు కారణములు—హిందువులలో విద్యావ్యాప్తి బొత్తిగా లేకపోవుటకు కారణములు—ఉర్దూ మాతృభాషగా కలవారికి మాత్రమే లాభకరమును, ఇతరులకు కష్ట నష్టములకు కారణమును అయిన ప్రభుత్వ విద్యా విధానము—హిందీకి ఉర్దూ ప్రత్యామ్నాయమా? ఉర్దూ వలన కలిగిన అపార నష్టము—ప్రైవేటు బళ్లపై నిర్బంధాజ్ఞ—జాగీర్లలో విద్య వెనుకపాటు—మత విద్యా ప్రాధాన్యము, తత్ఫలితములు—ఆశాభంగమును కలిగించిన మెకంజీ విధానము—దేశ భాషలకు ప్రోత్సాహము కలిగించిన కొందఱు మొగలాయి రాజులు.]

హైదరాబాదు రాష్ట్రములోని విద్యా సమస్యలను గురించి బ్రిటిషిండియాలోని ఆంధ్రులు సరిగా తెలుసుకొననివారుకారని తోచుచున్నది. పెక్కుమారులు అచ్చట ప్రకటింపబడు విమర్శలను జూచిన వారికీ సమస్యలు సరిగా తెలియలేదని స్పష్టపడినది. అందుచేత ఈ ప్రాధాన్యమందును నేను ఒక ముఖ్యమైన సింహావలోకన చర్చ చేయుటకు ప్రయత్నింతును.

కొన్ని అంకెలు

హైదరాబాదు రాష్ట్ర విద్యా సమస్యలను గ్రహించుటకు ముందు ఈ క్రింది అంకెలను దృష్టిలో నుంచుకొనవలెను.

రాష్ట్ర జనసంఖ్య	1,44,36,148
అందు హిందువులు	1,21,76,727
ముసల్మానులు	15,34,666
భాషా విభజన ప్రకారము చూచిన—	
ఆంధ్రులు	69,72,534
మహారాష్ట్రులు	37,96.838
కర్ణాటకులు	16,20,094
ఉర్దూ హిందీ మాట్లాడువారు	15,07,277
రాష్ట్రాదాయము (1938 లో)	9,15,46,000 రూ.
విద్యపై వ్యయము ,,	1,24,19,072 రూ
విద్య వచ్చినవారి సంఖ్య (1931 జనాభా ప్రకారము)	
హిందువులలో నూటికి	3 3
ముసల్మానులలో ,,	10.3
మొత్తముపై ,,	4 8

1881—వ సంవత్సరమునుండి విద్యావ్యాప్తి యే విధముగా జరుగుచు వచ్చినదో ఈ క్రింది అంకెలు విశదముగా తెలుపుచున్నవి.

సంవత్సరము	నూటికి విద్య వచ్చిన వారు	హిందువులలో నూటికి విద్య వచ్చినవారు	ముస్లిములలో నూటికి విద్య వచ్చినవారు	వ్యయము రూపాయీలు
1881	3.7	2.98	4.9	2,29,220
1891	4.7	3.37	6.6	3,03,292
1901	3.4	2. 5	6 5	7,48,665
1911	3.2	2 3	5.9	10,19,787
1921	3.3	2. 6	8.9	68,29,907
1931	4.8	3. 3	12.4	90,77,063

ఇందలి ఒక చిత్రమును గమనింపవలెను. 1891 లో అనగా 40 ఏండ్ల క్రిందట 3 లక్షల చిల్లర రూపాయీలు మాత్రమే విద్యపై వ్యయము చేయగా నూటికి 4.7 (లేక 1000 కి 47) మంది విద్య వచ్చిన వా రుండిరి. 40 ఏండ్ల తర్వాత 90 లక్షల చిల్లర రూపాయీలు వ్యయము చేసినప్పటికిని విద్యవచ్చినవారిసంఖ్య ఇంచుమించు అంతే ఉండిపోయినది. ఈ 40 ఏండ్లనుండిచేసిన ప్రయత్నమంతయు క్రీ.శ 1891లో స్థితికి వచ్చుటకేనా అని అనిపించును. ఇం దింకొక విశేష మేమనగా ముసల్మానులలో విద్య హిందువులకన్న ఇంచుమించు మూడింతలు హెచ్చుగ వ్యాపించినది. స్త్రీల విద్యను చూచిన అది మరీ అధ్వాన్నముగా ఉన్నది. ఎట్లనగా, క్రీ శ 1921 లో—

హిందువులలో విద్యవచ్చిన స్త్రీల సంఖ్య మొత్తము		17,316
ముసల్మానులలో	,,	19,599
క్రీ శ 1931 లో —		
హిందువులలో విద్యవచ్చిన స్త్రీల సంఖ్య మొత్తము		15,502
ముసల్మానులలో	,,	26,847
హైదరాబాదు రాష్ట్రములో మొత్తం గ్రామముల సంఖ్య		21,830
క్రీ. శ. 1938 లో రాష్ట్రములో మొత్తం పాఠశాలలు		6,189

వీటిపై ప్రభుత్వమువారు 1,24,19,072 రూ వ్యయము చేసినారు.

ప్రభుత్వము వారి ప్రయత్నాలు

నిజాం ప్రభుత్వమువారు విద్యావ్యాప్తికై ఎక్కువ శ్రద్ధ వహించుచున్నారు. ప్రాథమికవిద్య, అనగా ప్రైమరీస్కూలు విద్య ఉచితముగా చెప్పింపబడుచున్నది. లోకల్ఫండు ప్రాథమిక పాఠశాలలలోను, సర్కారీ పాఠశాలలలోను బాల బాలికలనుండి జీతములు తీసుకొనరు. బళ్ల సంఖ్య కూడా చాల హెచ్చినది. 20 ఏండ్ల క్రిందట ఎంత వ్యయము చేయుచుండిరో అంతకు రెండింతలు ఇప్పుడు వ్యయము చేయుచున్నారు. వయోజన విద్యకై రాత్రి పాఠశాలలను కూడ అప్పటప్పట ప్రారంభించినారు. ఈవిధముగా ప్రయత్నములు చేయుచున్నను విద్యా వ్యాపకము తగినట్లుగా కాకపోవుట యేల యని యాశ్చర్యము కలుగవచ్చును. మరియు హిందువులలో విద్యావ్యాపకము బొత్తిగా కనిపించుటలేదు. దీనికి కారణము లెవ్వియో తెలుసుకొనవలసియుండును.

విద్యావ్యాప్తి కాటంకములు

నిజాంరాష్ట్రములో విద్యావ్యాప్తి కానందులకు ముఖ్యకారణములను ప్రజానాయకులు పలుమారు చూపించియున్నారు. హైదరాబాదు ప్రజా విద్యామహాసభ అను పేరుతో ఇంతవరకు మూడు మహాసభలు జరిగినవి. అందలి తీర్మానములను గమనించిన ప్రజా నాయకుల దృష్టిలో విద్యావ్యాప్తి కాటంకము లెవ్వియో విశదమగును. ఇచట ఆ తీర్మానముల సారాంశమును మాత్రము వ్రాయుచున్నాను.

1. రాష్ట్రములో విద్యా వ్యాపకము కావలెనన్న ఈ క్రింది ఏర్పాటులను ప్రభుత్వమువారు చేయవలెను:—

(అ) ప్రైవేటు బళ్లపై పెట్టిన నిర్బంధములను తొలగించవలెను

(ఇ) గ్రంథాలయములపైనను, ప్రైవేటు బళ్లపైనను పోలీసువారు ఒక దృష్టి ఉంచవలెనని క్రీ శ 1911 లో ప్రభుత్వమువారు కావించిన ఆజ్ఞను తీసివేయవలెను.

(ఉ) విద్యా సంబంధపు సభలపైకల నిర్బంధములను తీసివేయవలెను.

2. సర్ఫేఖాసులోను, సంస్థానములోను, జాగీర్లలోను విద్యావ్యాపకము చేయవలెను.

(సర్ఫెఖాసు అనగా మహా ఘనత వహించిన నిజాము ప్రభువుగారి సొంత వ్యయానికై ఒక జిల్లాయు, మరికొన్ని తాలూకాయు ప్రత్యేకించ బడినట్టి భాగము.)

3 వయోజన విద్యకై ఏర్పాట్లు చేయవలెను

4 నిర్బంధ ప్రారంభవిద్య ఉచితముగా చెప్పించు ఏర్పాట్లు చేయవలెను

5. మాధ్యమిక పాఠశాలలలోను, ఉన్నత పాఠశాలలోను ఉర్దూలో విద్య చెప్పించు చున్నారు ఆట్లుకాక ఏ జిల్లాలో ఏ భాష ప్రధాన భాషగా ఉండునో దాని లోనే విద్య చెప్పించవలెను.

నిజాం రాష్ట్రములో కొన్ని సంవత్సరములనుండి ఆంధ్ర మహాసభ ఏర్పడి ప్రజాభ్యుదయమునకై బాగుగా పనిచేయుచున్నది ఇంతవరకు పది మహాసభలు జరిగి నవి. ఈ సభలలోను పై తీర్మానములు కావించ బడుటయేకాక ఈ క్రింది విశేష తీర్మా నములు కావింపబడెను వాటి సారాంశ మేమనగా—

1 ఆంధ్ర స్త్రీలకు ఆంధ్రభాషామూలమున విద్య చెప్పించుటకై కళాశాలలు స్థాపించవలెను

2 ఉన్నత విద్య కూడ మాతృభాషలోనే ఉండవలెను

ఇదేవిధముగా హైదరాబాదు రాష్ట్రములోని మహారాష్ట్రులు, కర్ణాటకులు, మహా రాష్ట్ర సభలును, జిల్లాల సభలును తీర్మానములు చేసియున్నవి ఈవిధముగా ప్రతి మహాసభలోను, ఆంధ్రులు, మహారాష్ట్రులు, కర్ణాటకులు తీర్మానములు చేయుట ఎందు లకో తెలుసుకొనుట కష్టముగా వున్న విషయము స్పష్టమవగలదు

ప్రభుత్వ విధానము

హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వమువారు అవలంబించిన విద్యా విధానము కేవ లము ఉర్దూ మాతృభాషగా కలవారికే లాభకారిగా ఉన్నది ఇతరులకు నష్టకష్టములు కలిగించుచున్నది ఈ రాష్ట్రములో పూర్వము ఉర్దూకు ప్రాధాన్యము లేకుండెను 80 సంవత్సరాలకుముందు ఇప్పట ఫార్సీ రాజకీయభాషగా ఉండెను. కాని, జిల్లా కచ్చేరీలలోను, పాఠశాలలలోను జిల్లాభాషకే ప్రాధాన్యము నిచ్చియుండిరి క్రీ. శ 1834 లో మొట్ట మొదట హైదరాబాదు నగరములో ఒక ఇంగ్లీషు పాఠశాల స్థాపించిరి క్రీ. శ 1859 లో ప్రతి తాలూకాలోను రెండు పాఠశాలలు స్థాపించుటయు, ఫార్సీ కొకటి, ముల్కీ భాషకు (అనగా జిల్లాభాషకు) ఒకటిచొప్పున స్థాపించుటయును ప్రభుత్వమువారు ఆజ్ఞా పించిరి క్రీ. శ 1881 లో 'దేశభాషల' విద్యాబోధను విచారించుకొనుటకు ఒక విద్యాధి కారి ఏర్పాటు చేసిరి క్రీ. శ 1884 లో జిల్లాలలో మొత్తము 125 ముల్కీ భాషల పాఠశాలలను వెలువడుచుండిరి.

ఉస్మానియా విద్యాపీఠస్థాపన

అటు తర్వాత క్రమక్రమముగా ఉర్దూ ప్రారంభమయ్యెను కాని 1917 —వ సంవత్సరమువరకు దానికి ప్రాధాన్యము లేకపోయెను క్రీ. శ 1917 లో సర్ అక్బర్ హైదరీగారు హైదరాబాదు రాష్ట్ర విద్యావిధానములో మార్పు కావించుటకై ప్రభు త్వమువారికిని, మ. ఘ. వ శ్రీ నైజాం ప్రభువుగారికిని ఒక జ్ఞాపిక (Memorandum) పంపుకొనిరి. అందిట్లు సెలవిచ్చిరి .

"పరభాషలో బోధవలన చాలా లోపములు కలుగును విద్యార్థుల మెదడుపై అధికమైనట్టియు, అనవసరమైనట్టియు భారము కలుగును పరభాషలో విద్య చెప్పిం చిన బాలురు విషయగ్రహణశక్తులుగా నుండరు పరభాషలోని చిక్కులను స్వాధీన పరచుకొనుటలో వారి స్వతంత్రబుద్ధి నష్టమగును. ఉర్దూలో విద్య నేర్పిన రెండు ఆక్షే పణలు కలుగవచ్చును రాష్ట్రములో ప్రజా బాహుళ్యము ఇతర భాషలను మాట్లా డును ఉర్దూలో శాస్త్రగ్రంథాలు లేవు మొదటిదానికి సమాధానమేమనగా ఉర్దూ మాతృ భాషగా కలవారు అల్పసంఖ్యాకులనుట నిజమే అయినను ఉర్దూభాష రాష్ట్రముయొక్క విజ్ఞాన సంబంధము కల భాష, మరియు కచ్చేరీ భాషయు అయియున్నది ఇంతేకాక ఉర్దూభాష శిష్టజనుల భాషయు అయియున్నది

(Although it is true that those whose mother-tongue is Urdu, are in a minority yet Urudu is the cultural and official language of the state and of polite Society.")

సర్ హైదరీగారి అభిప్రాయము ప్రకారము క్రీ.శ. 1918లో 'ఉస్మానియా విద్యా పీఠము స్థాపింపబడెను. దానిస్థాపనతో మాధ్యమికోన్నత పాఠశాలలలోను, కళాశాలలలోను ఉర్దూలోనే విద్య చెప్పించుట మొదలయ్యెను. ప్రైమరీ తరగతులలోను మూడవ తర గతినుండియే ఉర్దూ బోధ మొదలయ్యెను. ముల్కీ భాషలకు స్థానము లేకపోయెను. ఉర్దూ ద్వారా విద్య చెప్పుటకు శాస్త్రగ్రంథ లవసరమయ్యెను అందుచేత ఒక తర్జుమా కచ్చేరి ఏర్పాటు చేసిరి. దానిలో 20 ఏండ్లు క్రమపడి 20 లక్షలు ఖర్చుపెట్టి 200 తర్జుమా గ్రంథాలను అచ్చుకొట్టిరి. క్రొత్త శబ్దజాలమును సృష్టించుటకై కొందరు విద్యాధి కులు నియుక్తులైరి. వారు ఏటేటా సుమారు 5000 నుండి 10,000 వరకు ఇంగ్లీషు పదాలకు క్రొత్త ఉర్దూ సాంకేతిక పదములను, ఇతర పదములను సృష్టి చేసిరి. ఈవిధ ముగా ఉర్దూ వాఙ్మయము అభివృద్ధి అయ్యెను ముల్కీ భాషలలో ఒక గ్రంథమైనను అచ్చు కాలేదు. ఒక క్రొత్త పదమైనను సృష్టి కాలేదు ఈ కారణముచేత ఉర్దూ మాతృ భాషకానివారి విద్య పూర్తిగా వెనుకబడెను.

న్యాయమూర్తి నాయకుగారి విమర్శ

ఇట్టి విద్యా విధానమువలన హిందువుల కెట్టి నష్టము కలిగెనో, దానిని గురించి బ్యారిష్టర్ రామచంద్రనాయక్‌గారు (ఇప్పుడు వీరు హైదరాబాదు ప్రభుత్వపు హైకో ర్టులో న్యాయమూర్తి (జస్టిస్)గా ఉద్యోగము చేయుచున్నారు) క్రీ. శ 1931 లో హైదరాబాదులో రాజకీయసభ చేయుటకు ప్రభుత్వమువారు సెలవియ్యనందున వీరారులోని ఆకోలా అను పట్టణములో జరిగిన హైదరాబాదు సంస్థాన రాజకీయ మహాసభకు అధ్యక్షత వహించి తమ ప్రారంభోపన్యాసములో ఈవిధముగ తమ అభి ప్రాయమును ప్రకటించిరి.

"ప్రభుత్వమువారు ఏటేట 7 ల లక్షల రూపాయలను విద్యకై వ్యయము చేసిరను (ఇది 1931 నాటి మాట), విద్య నిచ్చినవారు నూటికి 3 గురు మంది మాత్రమే. అత్యధిక సంఖ్యాక ప్రజల భాష ఉర్దూ కాకున్నను ఉర్దూ ద్వారా ఉస్మానియా విద్యా పీఠములో విద్య చెప్పించుటలో ఎక్కువ ద్రవ్యము వ్యయములోనే పెద్ద పెద్ద జీతాలకు, బంగ్లాల అద్దెలకు, గ్రంథాల తర్జుమాలకు మున్నగువాటికై వ్యయము చేయుచున్నారు. బీదలకన్న ధనికుల పిల్లలకే ఉపకార వేతనాలు ఎక్కువగా ఇచ్చుచున్నారు విదేశాలలో బ్యారిష్టరీలను చదువుటకు సహాయించువారికి, ద్రవ్యము ఎక్కువగా ఇచ్చుచున్నారు. ప్రాథమిక పాఠశాలలలో మాతృభాషలలో సరిగా విద్య చెప్పించరు. ఇది యిట్లుండగా ప్రజలే ప్రైవేటు బడులను స్థాపించుకొనిన వాటిపై ఆంక్షలు, నిర్బంధాలు పెట్టి విద్యావ్యాప్తి కాటంకములు కలిగించుచున్నారు ఉర్దూకాని బాలికలకు రాష్ట్రములో ఒక్క ఉన్నత పాఠశాలయైనను లేదు లార్డు ఇర్విన్ ప్రభువుగారు 'విద్యను ప్రజ లందరికిని ఉపయోగకారిగా ఉండునట్లు చేయవలెను' అని చెప్పిపోయిరి కాని, యింత వరకు ప్రభుత్వమువా రేమియు చేయకపోయిరి "

బ్యారిష్టరులును, జాగీర్దారులును, ఉదారులును, ప్రజానాయకులలో ముఖ్యులుగా నుండి యిట్టివారును, ఇప్పుడు ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులును అయిన శ్రీయుత రామచంద్రనాయక్‌గారిట్టి అభిప్రాయమువంటి అభిప్రాయములనే ప్రతి హిందూ నాయకుడును ప్రకటించుచు వచ్చెను నూటికి 10 మంది మాతృభాషయైన ఉర్దూభాషను దాని వెరుగనట్టి నూటికి 90 మందిపై మోపుటవలన ఎంత నష్టము కలుగును

కాంగ్రెసు వాదము

బ్రిటిషు ఇండియాలో కాంగ్రెసువారు హిందీకి ప్రాముఖ్యము ఇచ్చుచున్నారు కదా, మరి హైదరాబాదు రాష్ట్రములోను హిందీకి ప్రత్యామ్నాయముగా ఉర్దూను ప్రవేశపెట్టితే మీ రాక్షేపింపనేల అని కొందరు అనవచ్చును

కాంగ్రెసువారి హిందీ ముఖ్యభాషగా నుండు ఆదర్శభాష ఇప్పటి ఉర్దూలో ఫార్సీ, అరబ్బీ పదములు నూటికి 75 కన్న హెచ్చుగా నుండి అది కఠినభాషయైపోయి నది అది కూడ నాగరికత కాదు అది పర్షియనుల భాష హిందువులకు , నాగ రికతను సన్నిహిత సంబంధము కల్గినది ఉర్దూ లిపి నేర్చుకొనుట కన్న నాగరిలిపి నేర్చుకొను వలన వచ్చును కాంగ్రెసువారు పాఠశాలలలో మాతృభాషల స్థానములో హిందీని పెట్టి మాతృభాషలకు ద్వితీయభాషక స్థానముగా, లేక ఐచ్ఛికభాషగా ఏర్పాటు చేయవలెనని ప్రచారము చేయలేదు ప్రాథమిక పాఠశాలలలో రెండవ తరగతి పూర్తియగువరకు మాతృభాషలలో చదివి, మూడవ తరగతిలో ఉర్దూ మొదలుపెట్టి, అనగా ఉర్దూ లిపికి మరల 'అలిఫ్' తరగతి నుండి ప్రారంభించి తర్వాత అంతయును ఉర్దూలోనే సదువు టకై కాంగ్రెసువారు ప్రచారము చేయలేదు మీరు కోరిన మాట ఎవ్వరును మాటు హిందీని నిర్బంధ ద్వితీయ భాషగాను, అదియు ఉన్నత పాఠశాలలలోను అదిగూడ నిర్బ ధము లేకుండునట్లుగాను మద్రాసు రాజధానిలో కాంగ్రెసు మంత్రులు ప్రవేశపెట్టిన దానికై ఆందోళనము జరిగినది మద్రాసు వాదులకు మిక్కిలి సంభ్రమము కద అయితే హైదరాబాదులోని నాయకులు ఉర్దూను పూర్తిగా ఎత్తివేయుటకై ఆంద ళనము చేయుటలేదు ఉర్దూను ఉన్నత పాఠశాలలలో నిర్బంధ ద్వితీయ భాషగా ఏర్పాటు చేయుట కంగీకరింతురు అట్లంగీకరించినను ముల్కీ భాషలకు స్థానమేమియు లభింపనందు ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటకుల భాషా సంస్కృతులు , మత సంస్కృ తియు, విజ్ఞాన సంపదయు, దైనందిన క్షేత్రములును పొందుటున్నవని నాయకుల అభిప్రాయమై యున్నది

స్త్రీ విద్య

ఇదివరలో చూపిన అంకెలనుబట్టి ఉర్దూ మాతృభాషగాకల స్త్రీలలో చదువు వచ్చినవారు 26 వేలకుపైగా ఉండుటయు, ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక స్త్రీలలో 15 వేల స్త్రీలేయుండుటయు చూచినచో ఈ ఉర్దూ విద్యా విధానమువలన హిందూ స్త్రీల కెంతటి తీర్చరాని నష్టము కలిగినదో తెలియగలదు ముస్లిం స్త్రీలకన్న హిందూ స్త్రీల సంఖ్య ఇంచుమించు పదింతలైనను, హిందూ స్త్రీలలో విద్యా వ్యాపకము ముస్లిం స్త్రీలకన్న తక్కువగానే యున్నది రామచంద్రనాయకుగారన్నట్లుగా మొత్తము రాష్ట్ర ములో ముల్కీ భాషలలో ఒక ఉన్నత పాఠశాలనైనను ప్రభుత్వము వారు స్థాపింపక పోయిరి.

హిందూ స్త్రీలకు ప్రాథమిక, మాధ్యమిక తరగతులలో ఉర్దూ బోధన అవసరములేదు. వారికి హిందీని ద్వితీయైచ్ఛిక భాషగా ఉన్నత తరగతులలో నేర్పి నేర్పవచ్చును కాని ఆందోళనము చేయగా చేయగా ఇప్పుడు హైదరాబాదు ప్రభు

త్వమువారు మాధ్యమిక తరగతులలో స్త్రీలకు మాతృభాషలలో చదువు చెప్పించుటకు ఒక దిక్కు సెలవిచ్చుచు, ఇంకొక దిక్కు వారికి ఉర్దూను నిర్బంధ ద్వితీయ భాషగా నేర్పవలెనని శాసించినారు. ఆటుతర్వాత పై తరగతులలో అంతయు ఉర్దూలోనే విద్య చెప్పించుచున్నారు. వీరికి కలిగిన నిర్బంధ ద్వితీయభాషా పాండిత్యముతో పై ఉన్నత తరగతులలో సంపూర్ణ ఉర్దూబోధను వీరేమి గ్రహించుకొనగలరో ఊహింప శక్యముకాదు.

ఖాన్గీ బడులు

సొంతబడులను, లేక ప్రైవేటుబడులనే ఖాన్గీబడులు అనియందురు. ఇంతవరకు ఉర్దూవలన కలిగిన అపారనష్టమునుగురించి వర్ణింపబడెను. ఇక ఖాన్గీబడుల ముచ్చటను తెలిసికొనవలెను. 1334 ఫసలీలో, అనగా 16ఏండ్ల క్రిందట విద్యాశాఖవారొక విచిత్రమగు ఆజ్ఞను ప్రకటించిరి. అందలి ముఖ్య విశేషము లేవనగా—

1. విద్యాధికారుల సెలవులేనిది ఇకముందెవ్వరును ఖాన్గీ బడులను స్థాపించగూడదు
2. సొంతముగా స్థాపించుకొన్న ఖాన్గీబడులలో అన్ని కులాల వారియొక్కయు, అన్ని మతాల వారియొక్కయు పిల్లల కాటంకము లేకుండ ప్రవేశమునకు అధికార ముండును.
3. అధికారుల సెలవు లేక సొంతబడులను స్థాపించినట్లైన కలెక్టరుగాని, లేక పోలీసుకమిషనరుగాని, వాటిని మూసివేయించ గలరు

ఇట్టి ఆజ్ఞవలన ఏమి ఫలితము తెలిసెదనగా—1333 ఫసలీలో, అనగా యీఖాన్గీ బడుల ఆమజ్జయగుట కొక సంవత్సరము ముందుండిన స్థితి ఆజ్ఞఅయిన తొమ్మిదేండ్ల తర్వాత ఎట్లు పరిణమించెనో యీ క్రింది అంకెలే తమ కథను వెల్లడించుచున్నవి.

1333 ఫసలీలో నిర్బంధాజ్ఞ	ఖాన్గీబడులసంఖ్య	విద్యార్థుల సంఖ్య
కొక సంవత్సరము పూర్వము	4053	76,654
1342 ఫసలీలో 9 ఏండ్లతర్వాత	776	27,506

ఈవిధముగా విద్యావ్యాపకముపై గొప్ప విరోధము కలుగజేసిన నిర్బంధాజ్ఞ అయిన నాటినుండియు నేటివరకును ప్రజలును, నాయకులును, ఆందోళనము చేయుచువచ్చినను దాని నింతవరకు ఉపసంహరించుకొనక పోయిరి

జాగీర్లలో విద్య

హైద్రాబాదు రాష్ట్రములో మూటికి42పాళ్ళ భూభాగము జాగీరులు, పాయిగాయి, సంస్థానములు అనువానిచే నిండియున్నది ఈ భాగములోని విద్యాస్థితి అత్యంత ఘోరముగా ఉన్నది. పాయిగాలు అనగా మిలిటరీ (సైన్య) భృతికై ప్రత్యేకింపబడి పూర్వపు నిజాం ప్రభువుల బంధువుల కీయ్యబడిన సంస్థానములు. పాయిగాలును, సంస్థానములును జాగీరు వర్ణనలో చేరును జాగీర్దారులు తమ ఇలాఖాలలో పన్నులను నిజాం యిలాఖాలోని ఎన్నిల కన్న హెచ్చుగా విధించి వసూలు చేయుచుందురు. అనేక జాగీర్లలో అక్రమమైన పన్నులు కూడా వసూలు చేయబడుచున్నవి ఈవిధముగా ఆదాయములో ఏమాత్రమును లోపము లేకున్నను వ్యయములో మాత్రము జాగీర్దారులలో ఉదారత ఏమియు కానరాదు.

పాయిగాలలో ఎచ్చటను ఒక ఉన్నత పాఠశాల లేదు కొన్ని ప్రాథమిక పాఠశాలలు మాత్ర మున్నవి. ఉపాధ్యాయులకు చాలామందికి నెలకు మూడు రూపాయల జీతము లభించును. ఖుర్షీద్జాహి పాయిగాలో 387 గ్రామాలు కలవు. దాని సంవత్సరాదాయము 21లక్షల రూపాయల కన్న హెచ్చు. అచ్చటివిద్యాలయా లన్నింటికిని ఏటేట కష్టపడి 360 రూపాయాలు వ్యయము చేయుచున్నారు. ఈమొత్తము కూడా పాయిగాలోకాక హైద్రాబాదులోని ఒక పాఠశాల కిచ్చుచున్నారు. ఈ పాయిగాలో లోకల్ఫండు పేర 92వేలకు పైగా వసూలు చేయుచున్నారు. కాని విద్యకై అందులో నుండి 14 వేలు వ్యయము చేయుచున్నారు.

విఖారుల్ ఉమ్రా పాయిగా అనున దింకొకటి కలదు. అందున 387 గ్రామాలు కలవు. దాని సంవత్సరాదాయము 22లక్షలు. లోకల్ఫండుపేర 77 వేలు వసూలు చేయు చున్నారు. పన్నుల ఆదాయమునుండి విద్యకై ఒక దమ్మిడీకూడా ఇచ్చుటలేదు లోకల్ఫండు నుండి మాత్రము 13వేలు ఇచ్చుచున్నారు.

ఆస్మాన్జాహి అనునది మూడవ పాయిగా. అందు 395 గ్రామాలు కలవు. సంవత్సరాదాయము ఇంచుమించు తక్కిన రెండు పాయిగాలంత కలదు. ఇచ్చట 1లక్షకు మించిన లోకల్ఫండు నుండి 23 వేలు మాత్రమే విద్యకై వ్యయము చేయుచున్నారు.

గద్వాలసంస్థానములో ఇప్పుడొక ఉన్నత పాఠశాల కలదు. అచ్చట సంవత్సరానికి ఇంచుమించు 10 వేల రూపాయాలు విద్యకై వ్యయము చేయుచున్నారు.

వనపర్తి సంస్థానములోను ఇప్పుడొక ఉన్నతపాఠశాల కలదు. అచ్చట ఇంచుమించు 20వేలు ప్రతి సంవత్సరము విద్యకై వ్యయము చేయుచున్నారు.

ఈరాష్ట్రములో చిన్నవి పెద్దవి కలపి 1500 వరకు జాగీరులు కలవు. అనేక జాగీర్లలో జాగీర్దార్లచే నడిపింపబడు పాఠశాలలు లేవు. ఇట్టి జాగీర్లలోని పరిస్థితుల మూలమున, మొత్తము రాష్ట్రములో విద్యావ్యాపకముయొక్క లెక్కలను గుణించు నప్పుడు విద్యావ్యాప్తి తక్కువగా కనబడుచుండుటచే, రాష్ట్రమున కంతకును అపకీర్తి కలుగు చుండును. ఈ యభిప్రాయమును ప్రభుత్వపు విద్యాశాఖవారే తమనివేదికలో వెల్లడించియున్నారు.

మత విద్య

ఉస్మానియావిద్యాపీఠ మేర్పడిన నాటినుండి ముసల్మానులలో సున్నీలకు ఇస్లాంమత విద్య నిప్పించుటకును, షియాలకును, హిందువులకును, ఇతర మతస్థులకును నీతిబోధ చెప్పించుటకును ఏర్పాటు చేసిరి.

హిందూవిద్యార్థులలో దీనిపై అసమ్మతి యుండినట్లు కనిపించుచున్నది అందుచేతనే రెండేండ్ల క్రిందట వందేమాతరం గానమును ఉస్మానియా కళాశాలలోని హిందూ విద్యార్థులు తమకై ప్రత్యేకించిన హాలులో పాడుకొనగా, ప్రభుత్వమువారు దానిని నిషేధించుటచేత హిందూవిద్యార్థులు సమ్మెకట్టిరి ఆసందర్భములో వారు తమ కుండు యిబ్బందుల నిట్లు ప్రకటించిరి.

1. కళాశాలయొక్క హాస్టలులో (వసతిగృహములో) హిందూవిద్యార్థులు షేర్వాని లాగులతో భుజించవలెననుట.
2. కళాశాలలో హిందూ విద్యార్థులను యూనిఫారంపేర లాగు పచ్చషేర్వాని ధరింపవలె ననుట.
3. హిందూవిద్యార్థులకు మతవిద్య చెప్పించు ఏర్పాట్లు లేకపోవుట
4. ఉర్దూ నిర్బంధము ఎక్కువై తమ మాతృభాషలకు స్థానము లేకపోవుట.

ఈవిషయాలనుగురించి వారు ఆందోళనముచేసి, నాగపూరు విద్యాపీఠ కళాశాలలో చాలమంది చేరిరి తుదకు ఏదో పరిష్కారము చేయుదుమని ప్రభుత్వమువారు నచ్చచెప్పిరి. కాని యింతవరకు 3, 4 విషయములలో మార్పులేమియు చేయలేదు ఉస్మానియావిద్యా పీఠములో ఇస్లాంమతమునకై బి.ఏ.,ఎం.ఏ. డిగ్రీలను ప్రత్యేకముగా ఏర్పాటుచేసినారు. దీనినే వారు (Faculty of Theology)అనియందురు ఉస్మానియా విద్యాపీఠములో మతవిద్యకుప్రాధాన్యము నిచ్చుట మంచిపరిణామమును కలిగించదని తోచుచున్నది. హిందూముస్లిముల ఐకమత్యమునకు మారుగా వారిలో విభేదాలకు తావిచ్చును

ఈ పీఠములో ఇంకొక విశేషమేమనగా, విద్యార్థుల కేర్పాటుచేయు గ్రంథములలో ఇస్లాంమతమునకు విరుద్ధమగునంశము లేవియు లేవు కదా అని పరిశోధించుటకై ముస్లిము సభ్యులుకల ఒక వర్గము (బోర్డు) నియోగింపబడియున్నది హిందూమత విరుద్ధముగా ఏమియులేదుకదా అనిపరిశోధించుటకే హిందూబోర్డును నిర్ణయింపబడలేదు

మెకంజీ విధానము

ఆరుసంవత్సరముల క్రిందట హైద్రాబాదు రాష్ట్రవిద్యా పద్ధతిలో మార్పులు చేయుటకై డాక్టర్ మెకంజీ అను ఇంగ్లీషు పండితులు నియమింపబడిరి వారొక కమిటీని ఏర్పాటు చేసి హిందూముస్లిం ప్రజాప్రముఖుల అభిప్రాయాలను, సాక్ష్యములను కైకొనిరి. ఆసందర్భములో వారు కొన్ని బహిరంగోపన్యాసము లిచ్చిరి అందొకయుపన్యాసములో విద్యార్థులకు తమతమ మాతృ భాషలో (వర్నాక్యులర్‌లో) విద్య చెప్పించవలెనని వారభి ప్రాయమిచ్చిరి.

ఈయభిప్రాయమును వినినవెంటనే హిందువులలో ఒక గొప్ప సంచలనము కలిగెను. మెకంజీ దొరవారు చేయనున్న మార్పులో ఇదొక ముఖ్యమైన మార్పుగా ఉండు ననియు, ఇకముందు హిందువులకును విద్యాలాభమును పొందుటకు మంచి అవకాశములు కలుగ నున్నవనియు, విద్యాసంబంధమునకల ఆటంకము లన్నియు తొలగిపోవుననియు హిందువు లభిప్రాయపడిరి

మెకంజీ కమిటీ విచారణ పూర్తియయ్యెను ఆ నివేదిక పూర్తిగా ఆశాభంగమును కలిగించెను. జనుల మాతృభాషలకు పూర్వముండిన స్థితిలో మార్పేమియు కలుగక పోయెను. గత సంవత్సరము నుండియు మెకంజీ (స్కీమును) విధానమును రాష్ట్రములో ప్రవేశపెట్టుచున్నారు. పల్లెటూరిబళ్ళు, పట్టణవాసముబళ్ళు అను భేదము తప్ప వేరే విశిష్టతయును ఇందు కానరాదు. ముఖ్యభాషలలో ఉన్నతవిద్య చెప్పించుటకై ప్రత్యేకముగా బళ్ళనేర్పాటు చేయుటకు ప్రభుత కోశములో ద్రవ్యము లేదని, అవిధానమును నిరాకరించిరి మెకంజీ విధానమును గురించి ప్రత్యేకముగ చర్చించ వలసి యుండును అందుచేత ఇచ్చట సూచన మాత్రము చేయబడినది

నిజాము కాలేజీ

హైద్రాబాదు నగరములో నిజాము కాలేజీ అనునది కలదు. అది ఉస్మానియా విద్యాపీఠము ఏర్పడిన కాలముకన్న పూర్వము బహుకాలమునుండి పనిచేయుచున్నది. అది మద్రాసువిద్యాపీఠముతో సంబంధముకలిగి, అచ్చటి విద్యాపద్ధతి ననుసరించు చున్నది. దానిని తీసివేయవలెనని మెకంజీవిధానము ఏర్పడు కాలములో కొన్ని ఆలోచనలు జరిగెను. ఆసందర్భములో పెక్కుమంది దానిని తీసివేయకూడదని అభిప్రాయ మిచ్చిరి. ఎట్లైతేనేమి అది తీసివేయబడ లేదు. ఈనిజాము కాలేజీ పరిస్థితులనుండి కొన్నివిశేషములు తెలుసుకొనవచ్చును. జనవరి 1941లో దాని వార్షికోత్సవ సందర్భములో ప్రిన్సిపాలుగారు కొన్ని అంకెలను వెలిబుచ్చిరి.

అందిపుడు మొత్తము 380 మంది విద్యార్థులు ఉన్నారు. వారిలో హిందువులు 203 మందియును, ముసల్మానులు 132 మందియును, ఇతరులు 45 మందియును ఉన్నారు. ఉస్మానియా విద్యాపీఠములోని కళాశాలలో ముసల్మాను విద్యార్థు లెక్కువగాను, హిందూ విద్యార్థులు తక్కువగాను ఉన్నారు కాని నిజాముకాలేజీలో హిందూ విద్యార్థుల

ఎక్కువగాను, ముసల్మాను విద్యార్థులు తక్కువగాను ఉన్నారు ఇంకను ఏటేట సుమారు 200మందికి తావు లేదని నిరాకరించుచున్నారు నిజాం కాలేజీలో 300 మందికన్న ఎక్కువమందిని చేర్చుకొనరాదని విద్యాశాఖవారు శాసించియున్నారు ఇంకొక విశేష మేమన హిందూ క్రైస్తవస్త్రీలే విశేషముగా నిజాముకాలేజీలో చదువుచున్నారు. స్త్రీలకై ప్రత్యేకముగా ఉస్మానియావిద్యాపీఠమువారు కళాశాలను స్థాపించినారు. అందు హిందూ స్త్రీలు కానరారు మెకంజీ విధానము ఏర్పాటైన తర్వాత ఇంగ్లీషులో ప్రధానముగా బోధించు చుండిన ఉన్నతపాఠశాలల సంఖ్యయు తగ్గించబడుచున్నది అందుచేతనను రాను నిజాము కాలేజికి విద్యార్థులు పోవుటయు తక్కువ కావచ్చును

ముగింపు

ఈ చర్చయంతయు ఉస్మానియావిద్యాపీఠమును విరసించుటకు గాని, లేక దాని ప్రతిష్ఠకు భంగము కలిగించుటకుగాని చేసినట్టిది కాదు. వికాసము పొందిన ముఖ్య భాషలకును స్థానముండవలెననియు, అట్లుండినచో విద్యా వ్యాపకము కలిగి జనులు వృద్ధికి వత్తురనియు, ప్రాచీనములైన ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక భాషలకును చరిత్ర, సంస్కృతి, విజ్ఞానములు కలవనియు, పై మూడింటికి విద్యా విధానములో స్థానము లేకుండిన వాటి మూలసంస్కృతికే ముప్పు వాటిల్లుననియు ఎత్తిచూపించుటయే దీని ముఖ్యోద్దేశము. ఉర్దూను ప్రతిఘటించు హిందువులు నిజాం రాష్ట్రములో లేరు. తమ మాతృ భాషలను ప్రేమించుట ఉర్దూవారికి వలెనే ఇతర మూడుభాషల వారికిని సహజమనుట గమనించవలసియుండును. నిజ మాతృ భాషలలో బాలబాలికలకు విద్య చెప్పించుట ప్రపంచమందంతటను ప్రకృతి సిద్ధమైన పద్ధతిగా ఉన్నది. ముస్లిం విద్యార్థికి ఉర్దూ ఒకటి మాత్రము నేర్చుకొనవలసి యుండును అది అతని మాతృభాషయే యగుటచేత కష్టరహితమైనది. హిందూ విద్యార్థికి తన మాతృ భాషను నేర్చుకొనవలెను. తనకు మతవిద్య చెప్పించవలెనని సంస్కృతమేని, భాషను నేర్చుకొని మతవిద్యను తానే తనకు తోచినట్లు నేర్చుకొనవలెను సర్కారీభాష కావున ఉర్దూ నేర్చుకొనవలెను తనకిష్టమున్నను, లేకపోయినను సర్కారీ స్కూళ్లలో అదే చదువవలసి వచ్చును అనే సర్కారీ బళ్లలో ఇంగ్లీషుకూడా బోధించుచున్నారు కావున అదియు నేర్చుకొనవలెను లేత వయస్సులోనే ప్రాథమిక తరగతుల నుండియే ఇన్ని యిబ్బందులకులోనై ఎవరాయువు లైనట్టియు, ఉన్నలైనట్టియు హిందూ బాలబాలికలు పరభాషలలో ఏమి తెలివి సంపాదించగలరు? ఏమి అర్థము చేసికొనగలరు? అందుచేత సహజముగా వారిలో విద్యా వ్యాప్తి యేమాత్రమును అగుట లేదు

పూర్వము మొగలాయీలకు తెలుగుదేశములో రాజ్యాలు చేసినారు వారి కాలములో దేశభాషలకు ఎంతో ప్రోత్సాహము కలిగెను. బెంగాలులో బెంగాలీ సాహిత్యమునకు బెంగాలు నవాబులు దోహదమిచ్చిరి జాన్పూరు నవాబులు అవధీ భాషను (అయోధ్య భాషను) ప్రోత్సహించుచుండెను మాలిక్ మహమ్మద్ జయాసీ అను నతడు ఆభాషలో మొదటి ప్రామాణిక కవియని పేరు గాంచినాడు క్రీ.శ. 15వ శతాబ్దములోని ఒక జాన్పూరు నవాబు మహాభారతమును, భాగవతమును సంస్కృతము నుండి బెంగాలీ భాషలోనికి తర్జుమా చేయించి బెంగాలీభాషను పోషించెను

బిజాపూరుసుల్తాను అయిన యూసప్ ఆదిల్షా తనకచ్చేరిలో అంతవరకుండిన పార్సీని తీసివేసి, తనరాజ్యములోని ఎక్కువ జనులచే మాట్లాడబడు మరాఠీ భాషను తనకచ్చేరీ భాషగా నిర్ణయించెను గోల్కొండ కుతుబ్షాలు కొందరు తెలుగును బాగుగా ప్రోత్సహించిరి వారును, వారి ముసల్మాను సేనానులును తెలుగు కవులను పోషించిరి. కొందరు కృతుల నందిరి ఇబ్రహీంకుతుబ్షాకు అద్దంకి గంగాధరకవి తన తపతీసంవరణోపాఖ్యానమును అంకిత మిచ్చెను. ఇబ్రహీంకుతుబ్షా స్వయముగా తెలుగు బాగా మాట్లాడి తెలుగు కవితను స్వయముగా అర్థము చేసికొను విజ్ఞానము కలవాడై యుండెను. అతడు తెలుగుకవిత్వముకూడ చేసె నందురు. వారివిద్య యొక్కటైనను ఇప్పుడు దొరకినచో అదెంతటి సాధారణమైనదైనను ఆంధ్రులు దాని కెంతటి అగ్రస్థానమిత్తురో ఆ విషయము ఆంధ్ర ప్రాంతమునకే యెరుక హైదరలీ సుల్తాను కన్నడములో బాగుగా మాట్లాడు చుండెను.

ఈవిధముగా పూర్వము ముస్లింసుల్తానులు దేశభాషలకు ప్రాముఖ్యము నిచ్చి ప్రజాప్రేమను చూరగొనిన నిదర్శనములు పరిశోధకులకు వెతికినకొలదియు దొరకగలవు.

మ. ఘ. వ. నిజాము ప్రభుత్వమువారు ప్రజానురంజకముగా పాలించు అభిమానము కలవారనుటలో సందేహము లేదు. కాని ప్రభుత్వమునకు ఆలోచనలు చెప్పు వారిలో భావ పరివర్తన మవసరముగా ఉన్నట్లు తోచుచున్నది. హైద్రాబాదు ప్రభుత్వమువారితో హిందువులు లార్డు ఇర్విన్ వైస్రాయిగారు చెప్పిన యీ వాక్యమునే మనవి చేసికొను చున్నారు:

"ఉస్మానియా విద్యాపీఠముపై ముసల్మాను ప్రజల కెంతటి గాఢమగు అభిమానముకలదో, అంతటి అభిమానము హిందూప్రజలకును కలుగునట్లు చేయుటయే ఉత్తమ రాజనీతియై యుండును.

(It will be a task of mature statesmanship, so as to shape the policy of the Osmania University that it may have as stiong an appeal to the Hindu as to the Mohammadan subjects of your state)"

వైదికుల పరిభాషలు

శ్రీ జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి

[1941 వృష సంవత్సరాదిసంచికనుండి]

ఉన్నాంలో శ్రావణి (పన్నానం) పుచ్చుకోడానికి బయలు దేరిన వేదమూర్తులు తరువాత కూడా సంచారంచేసి, ఆశ్వీజమాసాంతం తిరిగి తిరిగి యిళ్లకు వస్తారు. నున్నగా గవ్వ మెఱుగు పెట్టిన ముండిత మస్తకమూ, బ్రహ్మ తేజస్సుట్టిపడే ఫాలమూ, చెవులకు మకరకుండలాలూ, బుజంమీద శాలువా, చేతికి సింహతలాటం మురుగులూ, చంకను మడిసంచీ, నీరుకావి దోవతులూ కలిగి, వేదఘోషలు, చెప్పుకుంటూ, తమ్ము సన్మానించిన చోటల్లా వేద వినాదాలు చేస్తూవుంటారు వేదమెల్ల చదివినవారు. సరస్వతీ దేవి పుంమూర్తులు వారు. అరణ్యాల్లో కూచుని ఉపనిషత్తుల్ని చూచినవారికి వారసులు వారు. నాటి సంప్రదాయము దెబ్బతింటున్న ఈ నాడు కూడా వారు ఇలా ఉన్నారే, ఆనాడు వారు ఎలా ఉండేవారో! నాడేమో గాని, నేడు వారూ అంతో యింతో [illegible] శైవ మాట వాస్తవం.

ఒక క్రొత్త యుగ సంప్రదాయము వచ్చి, పాత వాటిమీద పెంచిగానో, పెద్దగానో తన ప్రభుత్వము వేయుచున్న దినాలు ఇవి నేటి కాలవాహినితో ప్రతివారును అంతో యింతో మునుకలు వేసినవారే, వేసేవారే మార్పు బలీయంగా వచ్చింది పాత వాటి యెడల వైముఖ్యం పెరిగింది. ఆ వేదమూ, అది విధించి కర్మకలాపమూ బలవంతముగానో, భయమువల్లనో జరుపబడుచున్నదేగాని వినయ విధేయలతోగాదు, త్రికరణశుద్ధితోగాదు. యజన యాజనములు మోటబడి కొందరికి సన్నని, అవి విడంబనకును, సంపాదనకును మారినవి. హిందూలలో సప్తపదికి గౌరవం ఏర్పట్టం, అది ఒక అవసరంగా ఉండటంవల్ల వివాహోదికం సమంత్రకంగా జరుపుతున్నాము. (1930 తరువాత జరిగే పెళ్లిళ్లలో వివాహ మంగళం ఎంతో దెబ్బతిన్నది. కాని అసలు మూర్తి గిల్లంతు కాలేదు.) మర్యాదకు ఉపనయనాదులు చేస్తున్నాము తల్లిదండ్రులకు ముట్టచెప్తూయా అని ఆయవావిస్తూనే—పెట్టకపోతే ఏ అరిష్టము చుట్టుకుంటుందో అనే భయాన తద్దినాలు పెడుతున్నాము. (పెళ్లివాళ్లమాటే తద్దినం మంత్రం తేటతెల్లంగా తెలుగు అయితే ఈగుంజాటన పోతుందిగాని, అట్టి పని జరగలేదు.) ఈ మార్పు, ఈ భావ సంఘర్షణ ఒక్కనాడు వచ్చినదికాదు. ఎన్నాళ్లనుంచో వస్తున్నది. ముఖ్యంగా జీవిక ఒక వర్తకంగా తయారైనది. ఎక్కడ పట్టిచూచినా వైదికుల జీవిక మరీ అర్ధాన్నమయినది. వారి జీవితవర్తనానికి పెట్టుబడిలేదు. ఇంత లాభం అని నిర్ణయం లేదు. బేరం ఉన్నా రక్మ లేదు. దయా ధర్మ దిచ్చం అయినది. ఏనాటినుంచి వస్తోందో ఇది. ఈ పతనము (అనుకుంటే ...) కొద్దిలవాటిదో, తరువాతిదోకాని మొత్తంమీద వైదికధర్మములమీద నిరాదరణ ప్రబలినది. మఱీ మఱీ రాను రాను ఆ నిరాదరణ హెచ్చు పెరిగినది. వేద శాస్త్రాదుల యెడలా, వాటితో సంపర్కం పెంచుకున్న శ్రౌతస్మార్త క్రియా కలాపాదుల యెడలా వైముఖ్యం ఎక్కువ అయిన తరువాత అవి మఱీ వర్తకంగా తయారైనవి ఇట్టివి చేయించేవారికి ఆనాటి మన్ననా భౌమ్యుల మర్యాదా ప్రపత్తులు కఱవైనవి డంబమూ, పటాటోపమూ కానవచ్చినవి. కొంత మఱుగు తప్పనిసరి అయినది.

విషయం అంటూఉంటే మాటలకు కొదవా? "ఇచ్ఛా మాత్రం ప్రభోః సృష్టిః." మాటలు సాంకేతికములై వెలసినవి. వాడుకలోకి వచ్చినవి. చెలామణీ అగుచున్నవి. ఇంకను ఇట్టివి పుట్టుటకు ఆక్కర కలుగుచో అట్టివి తయారగుటకు వీలును కూడ కల్పించుకొన్నవి. ఇట్లు ఇప్పటికి తయారైన పదములు కేవలం వైదికుల కడ మాత్రమే చలామణీకాక, ఇతరత్ర కూడ చలామణీ అయినవి. కవుల ప్రయోగములలోనికి గూడ కొన్ని ఎక్కినవి (ప్రయోగములున్న వాటికి అట ఉదాహరణముల నిత్తును). వైదికులు పరస్పరము మాటలాడుకొనుమాటలను చూపి, ఆ సంకేతము ఎటుల పుట్టినదో క్రమముగా నిరూపింతును.

* * *

"ఏమోయ్ శామావధాన్లూ 'వయం దేవస్య' ఎక్కడ ?"

"'దేవాన్నై'లో."

మొదటి బ్రాహ్మడు 'భోజనం ఎక్కడ' అని అడిగినందుకు, 'సత్రమున' అని జబాబు.

తరచుగా వైదికులు పక్కనున్న మాటలు ఈవలి మాటకు సంకేతము చేయుచురు అటుల తయారైనదే 'వయం దేవస్య' శ్రుతిలో 'వయం దేవస్య భోజనం" అని గలదు.

అట్టిదే 'దేవాన్నై' "దేవాన్నై సత్ర మాసత" అని శ్రుతి

* * *

"'తేజోవా' ఏమన్నా ఉంటుందా?"

"'ప్రకాశం' కాదూ. .... ఓ, 'యదస్యమేధం!'"

మొదటి బ్రాహ్మడు 'నెయ్యి యేదైనా వేస్తారా' అని అడిగాడు కడుపు నిండుతుందా, లేక తూష్ణీం (ఊరికే) ఏదో పెట్టామంటే పెట్టాము అనేదేనా అని అడిగిన వాని ఉద్దేశము 'తద్దినము గనుక సమృద్ధిగ వేస్తారు, రావయ్యా' అని రెండవ వాని జబాబు

ఇందాక మన మనుకొన్నదాని పూర్వం ఎక్కడ వేదములు వెతుకుచో కీలకం తెలియగలదు "తేజోవా ఆజ్యం" అని వేదము

"ప్రక్రాంతం శ్రాద్ధకర్మ కరిష్యే" అని శ్రాద్ధం మంత్రము వేయ సన్నయభారతముకే ప్రవాహంగా భావించబడింది. వైదికులకు నేయి అనగా మిక్కిలి మక్కువ ఈ వైదికుల పరిభాషలలో నేతికి రెండు మాటలు కలవు మఱొకటి 'తేజోవై' "తేజో వై ఘృతం" అని మంత్రము.

* * *

"ఏమిపోయ్, అంత 'దేవా దేవేషు' జరిగిందీ ."

"ఆఁ, వానిద్దరూ ఇద్దరూ 'నిషంగిణ' గట్లే ఏదో, మన కెందుకు?"

'ఏమిటోయ్ అంత పోట్లాట జరిగిందీ' అని ప్రశ్న. 'ఇద్దరూ దొంగలే మన కెందుకు' అని జబాబు.

'దేవా దేవేషు' అనగా పోట్లాట. దెబ్బలాట 'నిషంగిణ' అంటే దొంగ రుద్రమున "నిషంగిణ యిషుధిమతే తస్కరాణాం పతయే నమోనమః" అని కలదు విలుకాడను అర్థముపోయి, దొంగ అను అర్థము వీరి పరిభాషలో పుట్టినది.

ఇక్కడ ఒక విశేషము పక్కనున్న మాట కాక కృగంతునైచి ఆ పక్కనున్న మాట అర్థము మొదటి దానికి వచ్చినది. ఇట్టివి మరికొన్ని గలవు.

'దేవ దేవేషు' అను పదమునకు కథ యొకటి ఉన్నది అది వెనక 'భారతి'లో అచ్చైనది గూడ (పిట్ట కథలలో). క్లుప్తముగా ఆ కథ యిది—చిన్నల్లుడు అత్తవారింటికి పోయినాడు. పెద్దల్లుడు వచ్చినాడు. పెద్దల్లుడు వేదమూర్తి; చిన్నాయన శాస్త్రము చదువుతూన్నవాడు; పండితుడు. చిన్నవాడు గనుకను, క్రొత్త గనుకను అతనికి గదిలో మంచము వైచినారు. పెద్దల్లుడు పాతబడుటయు, అరుగులకు పోవుటయుగల్గి, బయట సావిట్లోనే పరుండినాడు. చిన్నాయన శాస్త్రజ్ఞుడగుట గర్వమున గది తలుపు కావుటను పాంకోళ్లు టకటక లాడించుచు రాత్రియంతయు గదినుండి బయటకు, బయటనుండి గదికీ పోవువాడు. చిన్నాయన నిద్రమైకమున నిద్రించుచున్న పెద్దకునికి పాంకోడు దెబ్బలు. దెబ్బతిని తోడియల్లుడు వాపోయి [illegible] డగా పండితుడు 'క్షమధ్వం' (Excuse me) అని తడవ తడవకు అనువాడు ఇటుల చాలా తడవలు గడిచినవి. నిద్ర పోవుటయేగాక నొప్పి, ఇతడు 'క్షమధ్వం' అనుటయు పెద్దాయనను విశేషించి బాధించినవి. ఎన్నడు సహించుచు వచ్చినాడు. చిన్నాతడు మరలవచ్చి పాంకోళ్లతో త్రొక్కి, 'క్షమధ్వం' అని దొడ్లోనికి పోయినాడు. పెద్దాయన యింక భరించలేక, వెంటబోయి పిలక పట్టుకుని 'క్షమధ్వం' అను మాట వంటి మాట (ధ్వనిలో) గల "దేవాదేవేషు [illegible] ప్రథమా ద్వితీయేషు శ్రయధ్వం" అను పన్నమును చెప్పుచు, 'ధ్వం' వచ్చినప్పుడల్లా ఒక్కటి చొప్పున దెబ్బలుకొట్టినాడు అల్లరికి నలుగురూ లేచి అడుగగా [illegible] చెప్పినాడు చిన్నాతడు సిగ్గిలినాడు. ఈ కథలో 'దేవా దేవేషు'తో దెబ్బలు ప్రారంభమైనవి గనుక 'దేవాదేవేషు' అనగా

దెబ్బలాట అను అర్థము సంకేతించినారు వైదికులు. మంత్రమునుబట్టి కాక కథను బట్టి సంకేత మిది.

* * *

" 'సదస్యంట, రావుటయ్యా సుబ్బావధాన్లూ!"

" 'వాయువ్యం' ఏమైనా ఇచ్చారా?"

"ఇవ్వవు. 'ప్రతి ప్రత్యా'యకు ఛవ్వుండదు."

" 'యువాసు'?"

"ఇంకా నయం! మొత్తమ్మీద పోనిచ్చావు కావు."

సదస్యానికి రమ్మనగా 'రూపాయి ఇచ్చారా' అని అడుగుతాడు. అర్ధరూపాయికు తప్పుండదనగా, 'బట్టలు ఏమైనా ఉన్నాయా' అని శంక. మొదట పిలిచినాడు కుమట కుంటాడు.

"వాయువ్యగ్ం శ్వేత మాలభేత" అని మంత్రము. చక్కనున్నమాట అర్థము పూర్వపుమాటకు రాగా 'వాయువ్యం' అనగా "శ్వేతం" అయినది. శ్వేతం అనగా రూపాయికి వైదికులు పెట్టుకున్న ఒక గుర్తు. రూపాయి తెల్లగా ఉంటుంచేత ఆకారాన్నిబట్టి పెట్టుకున్నది అది. 'వాయువ్యగ్ం' అంటే రూపాయి అని అక్షరాన కుర్తినైనా కూడ కొట్టిన పిండి.

"ప్రతి ప్రత్యా యారతులమ్" అని మున్నాం పన్నము. తులం రూపాయికు పర్యాయముగా లోక వ్యవహారంలో కలదు కావున అరతులం అనుమాటకు ముందున్న 'ప్రతి ప్రత్యా'య' అనుమాటను ఇట్లు సంకేతించినారు. ఇట్టిదే 'కృష్ణయ.' "కృష్ణయరుత్తలమ్" అని వేదమున కలదు గనుక అరతులం అర్తులం అని, అర్తులము 'కృష్ణయ'కు అంటకట్టి, 'కృష్ణయ' అనగా అర్ధరూపాయ చేసినారు.

"యువాసు' అనగా బట్ట. పిరికైనను బట్టలు చదివించునప్పుడు ఈ మంత్రము చెప్పుదురు. "యువాసు వాసః పరివీత ఆగా......" అని మొదలు కలది అది. ఆ మంత్రము బట్ట అక్కర కలిగినప్పుడెల్ల వాడబడుటవలన ఆ మంత్రపు మొదటి తువాకే బట్టకుగా సంకేతించబడినది.

* * *

"ఏమిచ్చారుట, అక్కడ?"

"కోటిక్కృష్ణయ"

'ఇద్దరికీ అర్ధ రూపాయ ఇచ్చారు' అంటున్నాడు. మనిషికి పావలా యిచ్చారని విడతీసి చెప్పవలసివచ్చినచో 'ఒరో యత్పుణ్యం' అని. "యత్పుణ్యం నక్షత్రం తద్భట్కుర్వీతోపవ్యుషం" అని శ్రుతి. ఆకారసామ్యమునుబట్టి పావలాను నక్షత్రముగా చేసినారు. నక్షత్ర పదమునకు ముందుండుటనుబట్టి 'యత్పుణ్యం' అనగా పావలా. ఇక్కడ మాటలేకాక అర్థమును మండూకప్లుతి (కప్పగంతు)నైనది.

* * *

"మన శేమయినా ఉందిషయ్యా?"

"రమ్మన్నారు, 'పితత్వానుగాయనం' చెప్పారు."

'లేదన్నారు' అనుదానికి 'పితత్వాను గాయనం చెప్పారు' అని. "పితత్వానుగాయనం నాస్తి" అని శ్రుతి. 'నాస్తి' అనిన అందరకు తెలియును గనుక చాటుదనముకై 'పితత్వానుగాయనం' అనుదానికి ఈ సంకేతపు బరువు వేత్తినబడినది.

* * *

"ఇంటో శేట్ట."

"లేశం, 'మహం చ మే' కావచ్చు."

'ఇంటిలో లే'దని చెప్పిన దానికి పక్కనున్నాతడు చేయు అనుమానము: 'ఇంట లేకేమి, నిద్రించుచున్నాడేమో' అని. చమకమున "మహంచ మే శయనంచ మే" అనిఉన్నది. 'శయనం' అన వెల్లడి యగును. గుట్టుకు 'మహంచ మే.'

* * *

"ఏమి టక్కడ కీచులాడుకుంటున్నారు?"

"'యద్దేవా' చెయ్యొస్తే, ఏమనూరుకుంటాడు!"

ఈ 'యద్దేవా' అనునది వైదికుల పదమాత్రమే నిలువలేదు. లౌకికులకును ప్రాకినది. తన గుట్టును రట్టుచేసి వైదికులను మోసపుచ్చినది. నేడు 'యద్దేవ' అనగా హేళన అని తెలుగు నాట చాలామందికి విదితపరము.

"యద్దేవా దేవహేళనమ్" అని శ్రుతి. 'యద్దేవా—హేళనం' అను మాటల నడుమ 'దేవ' అనునది అడ్డమున్నను కప్పగంతునైచిన దీ హేళనము.

దేవులపల్లి వెంకట సుబ్బారాయశాస్త్రులవారి మహేంద్రవిజయమున—

"అంతమత్స్యలకమద్యంబు తత్త్వం బదే
  తత్వానుగాయమో తరుణయత్నా
పారంగి వదనంబు పారంగ లాంఛను
  యద్దేవ చేయుచో యాయజాక
చంద్రమఃకళ నాభివంద మింద్రోపల
  వ్య మనూనమో నావిర్యావర్య
యస్మినద గృహంబునందె కదా యా శ్రి
  యామ మహంచ మే యాహితాగ్ని
యనను మందాచీ తీరమునను తాన
మున కున్నకాలమునఁ గూడికొనిన క్రొత్త
పేరుయాజాలు స్థలికర్ క్రోడీకొనను
నాత్మ పరిభాష భాషింతు రనుట నిజము" (3 వ ఆశ్వాసం 14 వ పద్యం)

ఈ పద్యమున కౌచిత్యముతో మూడు వైదికుల పరిభాషలు వాడకము చేయఁబడినవి.

(యాయజాకుడు—మాటి మాటికి యజనము చేయువాడు. అప్పవదుప్వాం—టంగారుశల్ను.)

'పితత్వాను గాయనం' అనగా 'లేదు' అని. అట్టిదే 'అత్ శ్రే చాద్గణం'. అత్ శ్రే చాద్గణం అనినను లేదనియే. "అత్ శ్రే చాద్గణం నాస్తి" అని శ్రుతి. బట్టకు 'యువాసు'. అట్టిదే 'సర్వదేవత్యం వై వాసః' అని శ్రుతి.

* * *

"వాడికేం రా, 'అమాయంతు'గాడు"

'బ్రహ్మచారి, వాడికేం' అని ఆ మాట తాత్పర్యము. "ఆమాయంతు బ్రహ్మచారిణః స్వాహా" యని హోమమంత్రం. 'అమాయంతు' అనియే సంకేతము.

* * *

'యోగక్షే' అనగా కరణం. ఏదైనా కార్యము కరణాల, నియోగుల ఇండ్లలో జరిగిన యెడల, సామాన్యముగానున్ను నియోగులను చెప్పవలసి వచ్చిన 'యోగక్షే' అని అందురు. దీనికి మూలము తద్దినం మంత్రమునఁ గలదు "యోగక్షే కరణం వైవ గ్వ్యం విష్ణుమయం జగత్" అని.

'మరుద్భ్యః' అనగా కోమట్లు. మున్నాలప్పముమున "మరుద్భ్యో వైశ్యం" అని ఉన్నది.

'ఇంద్రాణి' అనగా విధవ. వితంతువు. లోకసామాన్యమున విధవ అనునది ఎంత నిరసిగా యధేచ్ఛముగా ఇట్లలో వాడక యగుచున్నదో అటులే యిక్కడ గూడ. దీనికి ఆధారమైన మంత్రమును నా శ్వరుని చెప్పలేదు. 'ఇంద్రాణీ విధవా' యని చెప్పటవో కలదట. సి. పి. బ్రౌన్‌దొరగారు తమ నిఘంటువున ఇటుల వ్రాసిరి: "ఇంద్రాణి Name of the wife of Indra. A sart of bracelet Og, 'Dowager,' a brahmin widow. Enugala 28, July 1830." అని. బ్రౌన్ దొరకు పండితులు చెప్పినదీ తెలియదు గదా. ఆనాటికే పండిత వ్యవహారమున 'ఇంద్రాణి'కి ఈ యర్థము రూఢమై యుండవలయును. ఈ అర్థము ఏటుల కలిగినదో తెలియదు ప్రయోగములు లేవు. శబ్దరత్నాకరాదుల కిది ఎక్కలేదు.

విధవ అనునది ఇంద్రాణికి సిద్ధించినది. దీన్నైన వైదికులు ఇంకొక చమత్కారమును చేసిరి. నవగ్రహాపూజలో శుక్రగ్రహమును అర్చించునప్పుడు అధిదేవతగా ఇంద్రాణిని అర్చింతురు. కావున శుక్ర గ్రహాధి దేవత యన నింద్రాణి గనుక, ఇంద్రాణి విధవ గనుక, విధవను చెప్పవలయునెడ శుక్రగ్రహాధిదేవత అనియు నందురు. "అమ్మో, శుక్ర గ్రహాధి దేవత ఉంది, జాగర్త!" ఇది యొక వైదికుని వాక్యము. దీని మర్మము విడుగొట్టుటకు నా కొక రోజంతయు పట్టినది. విషయమునుబట్టి వచ్చినవి కొన్ని పరిభాషలు కలవు. కాని, విషయమును గూడ విషయముగాఁ జేసినవి యిట్టివి యెన్ని కలవో ('యత్పుణ్యం' యిట్టిదే) కాని, నిక్కముగా తెలియరాలేదు.

* * *

"అబ్బ, పోనిద్దూ వాడో 'అవహత'!"

'అవహత' అనగా పిశాచి. సంధ్యావందనమందును వచ్చు మంత్రమునం దిట్లు కలదు: "అవహతా అసురా రక్షాగ్ంసి పిశాచాః" అని. అవహత అనుదానికి ఈ అర్థము పక్కనున్న 'అసురా'వల్ల వచ్చినదో, మరికొంత పక్కనున్న "పిశాచాః" వల్ల వచ్చినదో తెలియదు. నాకు చెప్పిన అయ్యవారు 'పిశాచాః' అను దానిమండి వచ్చిన దన్నారు. 'అసుర' వల్ల కారాదదా అనగా, 'అవును, అదీ నిజమే' అన్నారు. కాని, ఇది ఇట్లాగు అని నిర్ణయము లేదు.

* * *

'అధర్మాయ' అనగా చెవిటివాడు.

"వాడో 'అధర్మాయ', వాడితోనా విన్నపం."

చెవిటివాడే కానక్కరలేదు. మాట పోయినయని నాని నైతము చెవిటివాడని జపితిరా అనుటకు ఈ నాటు. చెవిటివాడవ మారుకొనరు గదా. అందుకు ఇది. మున్నాల పన్నమున "అధర్మాయ బధిరం" అని.

* * *

అట్టివాడే 'స్వప్నాయ.' ఇతడు గుడ్డివాడు. ఇవాడకు దప్పు పండిత ప్రవరులన్ను, పేరుమార్తులను మాడలేదు. వారిదర్పమునైనను పరికించలేదు. పాపము పుట్టుగ్రుడ్డి! మున్నాలపన్నముననే ఉన్న "స్వప్నాయాంధం" అనునది దీనికి మూలము. 'అంధం' అన తెలియని దెవ్వరికి? కావ ఈ ముసుగు.

* * *

'కంసో' అని మరియొకడు. ఇతగాడు, పాపము, ఏమి పాపము చేసెనో గాని పతనైనాడు.

"వాఁ డుత్త 'కంసో' గాడు. వాడితో నీ కెందుకురా?"

అవి ఖమ్మలను కూకలు పెట్టుదురు. ఈ కూకలు పెట్టుట వరుని. ఇతరుని పతుని తిట్టుచో వాఁ దూరకొమనా? కనకనే కొంత గూఢత. "శంనో అస్తు ద్విపదే శం చతుష్పదే" అని శ్రుతి. ద్విపాద్పశువు అనుటయే "శంనో" అనిన. ఈ 'శంనో' అనునది రూఢికెక్కి ప్రయోగాదులలోని కెక్కినదేమో తెలియదు.

*　　　　*　　　　*

"ఈశంనోకు చాలా 'అగ్ని ర్హిమస్య' కలదు. అమ్మో ఎంత వాఁడనుకొన్నారు మరి?

"ఎంతనుకుంటున్నావూ, అమ్మో, 'అగ్నిర్హిమస్య' కేం లోటూ?"

శ్రౌ 'అగ్ని ర్హిమస్య' అనఁగా భేషజము. వైద్యునకు పటాటోపము, డంబములు అన పర మెక్కుడు. లిరగమూఁతల సామగ్రితోను, ..కూరలతో వాడు అల్లము బెల్లములు తోను చేయు గారడీ వైద్యున కెక్కుడు (తెలుఁగు వైద్యుల మాట. ఇంగ్లీషు వైద్యము మన దేశాన కాలుపెట్టునాఁటికే ఈ పదము రూఢమైపోయినది). అట్టిది కాన భేషజ మనుమాట పటాటోపమునకు పర్యాయమైనది. ఆ భేషజము అందరకు తెలియుటచే వైదికులు 'అగ్ని ర్హిమస్య' అనుదానిని ఆ అర్థమున సంకేతించుకొనిరి. "అగ్ని ర్హిమస్య భేషజం భూమి రావపనం మహత్" అని వేదము

*　　　　*　　　　*

ఇట్టివాఁడే మరియొక్కఁడు 'త్వాష్ట్రము.' ఇదియు నలుగురికీ తెలిసిపోయిన మాట. మరీ ప్రసిద్ధికెక్కినమాట. చాలు ఇనుమంతేనియు లేనిమాట. కన్యాశుల్క మున కరటకశాస్త్రుర్లు అగ్నిహోత్రావధాన్లను త్వాష్ట్రమనును. "త్వాష్ట్రః పశవ ఉచ్యన్తే" అని యొక వాక్యము. ఇది వేదములోనిది కాదని నా అనుమానము. స్వర ముగా నేను వినలేదు. వాక్య విన్యాసముఁ బట్టి కూడా ఇది వేదమునందలిదని అనుకొనను. కాని యిదియే మూలముగా వైదికులు చెప్పిరి

*　　　　*　　　　*

మరియొకఁడు 'యుంబ్రహ్మ.' ఈ యుంబ్రహ్మయు తెలుఁగు దేశాన ప్రసి ద్ధుఁడు. సృష్టికర్తకు ప్రతిగా తయారైనవాఁడు కాఁడితడు కవిబ్రహ్మలకు ప్రతిగా నున్న కవి యుంబ్రహ్మకాఁడు. 'యం బ్రహ్మ వేదాంతవిదో వదంతి."

వేదాంతవేత్తలు శమప్రధానులు. ప్రవృత్తి మార్గమును వదలి, నివృత్తి మార్గ మునఁ బడువారు. పడకపోయినను, నివృత్తి మార్గమును కొండాడువారు. వారిని హేళన చేయుటకు వారు స్తబ్ధులనియు చలిమిడి ముద్దలనియు, చేతకానివారనియు అందురు. వేదాంతవేత్త వక్కనున్న కారణాన 'యంబ్రహ్మ'ను స్తబ్ధత మొదలగువని సంకేతమువలన దక్కినవి. శ్లోకమువలన విదివచ్చుట యిట నిసేఁమ ఇట్లు సంకేతింపఁబడ్డ యుంబ్రహ్మ తన ప్రఖ్యాతికై ప్రాఁకులాడి సంకేతవలల ప్రయోజనమును చెరచినాఁడు. నేఁడు యుంబ్రహ్మను తెలియనివారు లేరు గదా

*　　　　*　　　　*

ఈ ప్రభువుకు చేయు మర్యాదలలో 'ఉద్వాసన' యొకటి. ఇదియు ప్రఖ్యాతిని బడసినదే. 'ఉద్వాసన చెప్పినారు' అనఁగా వెడలఁగొట్టారు అని. అవమానము నిచ్చి తము ఉద్దేశించిన ఉద్దేశించవచ్చునుగాని, నిమిత్తం లేదు. దేవతలను ఆవాహనచేసి పూజలయిన తరువాత వారిని పంపివేయుట ఉద్వాసన. ఇది వైదికులు కల్పించినదయు, చెవిని పలుమారు పడుటవల్ల, ప్రత్యక్షముగా పెక్కు తడవలు చూచుటవల్ల ఉద్వాసన తేటతెల్లమయినది.

> "ఆ నరసేరుహాక్షి వయి నానల నా పరివారు నవ్వ ను
> ద్వాసిత ధైర్యతన్ విపిని వాసనవింటివటేరునమ్ములన్
> గాసిలుచున్నవాఁడ నను గన్నడపేపె విధాత యయ్యయో
> దోసము కాదొకో తనకు తొయ్యలి నీయక యిట్టు లేచుటల్."
>
> —అహల్యా సంక్రందనం, 2—వ ఆ. 83 పద్య.

'ధైర్యము పోయింది' అని చెప్పటానికి సముఖం వేంకటకృష్ణప్పనాయకుఁడు 'ధైర్యం ఉద్వాసితమైంది' అని అన్నాఁడు.

*　　　　*　　　　*

మఱియొక ప్రభుద్ధుఁడున్నాఁడు. అతఁడు 'ద్రాపి.' ఇతగాఁడు ద్రాబ గాఁనూ, దేబగాఁనూ మారినవాఁడు. ఆప్టే నిఘంటువున "ద్రాపః 1. Mud, Mire 2. Heaven, sky 3. A Fool, an Idiot 4. An epithet of Siva 5. A small shell" అని. కన్నడ నిఘంటువున "ద్రాబ— Adj. Aukword or useless" అని. బ్రౌన్ నిఘంటువున ద్రాబ—1. A block head, A fool. ఆముక్తమాల్యద 4—262 adj. Silly, worthless, base, trashy. ద్రాబ సొమ్ము H. S. Trash, Stuff, Rubbish" అని

ద్రాపి అతి ప్రసిద్ధమైన పలు విశారములకులోనై వాడుకలోకి ఎక్కి, ప్రయో గములలోనికి ఎక్కినది. శబ్దరత్నాకరమున "ద్రాప. దే. విశే. అసారుఁడు. అసారము." అని, "దుష్కవితలు లక్షణం బెరుఁగనివారిక ద్రాబలు గూర్చి అల్లఁచున్" (కవి స. 1 ఆ.) అనిన్నీ, అధముఁడు, అధమము అనిన్నీ, "గూబలచే విట్లుయితిమి ద్రాబలమై........" (పంచ : వా. 2. ఆ) అనిన్నీ ఉన్నది. ద్రాపి అనఁగా దరిద్రము, దరిద్రుఁడు. నిర్ధనుఁడని కాదు. (దరిద్రాధాతువునకు దుర్గతి అర్థము) అన్ని విధాలా దరిద్రుఁడని వైదికుల చేసిన సంకేతము. "ద్రాపే—అంధసస్పతే దరిద్రం నీలలోహిత; ఏషాం పురుషాణాం ఏషాం పశూనాం మాభే ర్మారో ఏషాం కించినా మమత్" అని నమకము (రుద్రము.)

'పీఁడు నట్టి దరిద్రుఁడు' అని వ్యాఖ్యాతలు తినటం యిష్టంలేక, తమ అల వాటు చొప్పున దరిద్రం అనే మాటకు ముందు ఉన్న 'ద్రాపే' అనుదానికి ధర్మం పన దరిద్రాన్ని ధర్మిగా వాడి, 'ద్రాపే' అనుదానికి 'దరిద్రుఁడు' అను అర్థమును సంకేతించుకొని వారు. ఇది లోకమున పడినది. నలుగురూ వాడఁజొచ్చినారు. వాడుకలోని కెక్కినది. అనేక వికారములకు పాలయినది. ఆముక్తమాల్యదనాఁటికి—

> "ద్రవిణము నొవ్వఁగొంట, నొఱ ద్రాబలతో నిడుమంట, భూమిగొం
> తవరికి నిచ్చుమంట, ప్రథమాప్తిక చూడక ంకమంట, లో
> బొవయు నృపాలికై యుభయము న్మణిభూషలు గుప్తి బంపి, భూ
> ధవుఁ దరియుం ఓరుందగు భిదం దనయుం దిని మాన్పుకోఁదగున్."
>
> —యామునప్రభు రాజనీతి. 4 ఆ. 248 ప.

ద్రాబద కావ్యమున కెక్కినది పెటికిని రాయలసీమలో ద్రాథ అని అంటారు అని మిత్రులు శ్రీమాన్ తిరుమల రంగాచార్యులుగారు అన్నారు.

కృష్ణా గుంటూరు మండలాలలో దేబె అని వాడుక. ద్రాబ అన్నా, దేబె అన్నా, ద్రాపి అన్నా— మూలము దరిద్రుఁడనే నేఁటి దిట్టలో హైతము అంతర్వాహినిగా దరిద్రుఁడనియే వినఁబడును.

కైలాసవాసి శ్రీ మంచాళ పార్వతీశ్వరశాస్త్రిగారు వెనక ఆంధ్రవారపత్రిక (1937) డిసెంబరులో వ్రాసిన 'వైదికభాష—ఆంధ్ర భాష' అను వ్యాసములో 'ద్రాపే'ని గురించిడు కొంత ముచ్చటించినారు వారు ఈ పదము వైదిక భాషకు చెంది నదే అని అంగీకరించినారు. అట్లనియే ఒప్పుకొన్నారు అర్థవివరణము మాత్రము ఇంకొక విధముగా చేసినారు వారి మాటలు—

"తెలుగువారి తిట్లలో ద్రాపిపథం అనేది చాలా తరుచుగా ఉపయోగిస్తూ ఉన్నది. మనుష్యరూపము మాత్రము కలిగియుండి, మనుష్యునకు కావలసిన తెలివి తేటలు లేనివాణ్ణి 'ద్రాపిపథం' అంటాము ఈ క్రింది మంత్రము చూడండి—

'ప్రథ ద్రాపిం హిరణ్మయం

వసానః వస్తు గ్రస్తనః'

హిరణ్మయం సువర్ణమయం, ద్రాపిం కవచం, ప్రథత్ ధరించెన్.

ఇఁదు ద్రాపి అనఁగా కవచ మర్థము. కవచము ఇంద్రియాలు కండేగాని మను ష్యునకు ఉండే తెలివి తేటలు ఉండవు. కాబట్టి మన వ్యవహారంలో తెలివి తేటలు లేని వారిని ద్రాపిపథం అని తిట్టడం ఆచారం ఈ ద్రాపి ప్రయోగం వారి గ్రంథాలలోకి ఎక్కలేదు కానీ, కావ్యాలలో ద్రాపిని, వైదికభాషలోని ద్రాపిని ఒక్కటే అని చెప్పడానికి అభ్యంతరం ఉండకూడదు"

అని వ్రాశారు వారు వ్రాసిందంతా నేను అంగీకరిస్తాను అర్థ వివరణంలోనే వచ్చినది అభిప్రాయభేదం అదాఁడే ఈ అభిప్రాయభేదం ప్రకటించేదివాఁడను కాని మిత్రుఁడు మల్లాది రామకృష్ణశాస్త్రి వైదిక వాఙ్మయం యింకా గాలించి చూదాం అని అన్నాఁడు. తాను గాలించాఁడు. పుస్తకంలోదే సరిగా ఉండని తరువాత చెప్పాఁడు వేలూరి శివరామశాస్త్రులవార్ని కదుపుకున్నాను ఈ అభిప్రాయభేదం చెప్పాను వారున్నా 'అ అ. అలాగే' అన్నారు నమకమున రుద్రునికి "ద్రాపే, అంధసస్పతే, నీలలోహిత" అని సంబోధనలు కలవు గదా. ఈ మంత్రమునకు సాయణ భాష్యమును, పాల్కురికి సోమ నాథుని రుద్రభాష్యమును ఒక పరి చూడఁదగ్గవి. అవి చూచి, నా అభిప్రాయము రెప్పి నచో నేను మార్చుకొందును. 'ద్రాపి' కి ఈ వైదికుల సంకేతమువల్లనే తిట్టుపోటు తనము అబ్బినదిగాని, కవచము అను అర్థమువల్ల వచ్చినది కాదని తలంతును కవచము బుద్ధిహీనము గనుక, బుద్ధిహీనుఁడికి ద్రాపి అని అంటారనే దానిలో డొంక తిరుగుడు మొదటనుండీ నాకు కనఁబడుచున్నది. ఒక వెరితి కనఁబడుట నా ఒప్పిదమే కావచ్చునుగాని, నా కెందుకో నచ్చుట లేదు.

*　　　　*　　　　*

సాయంత్రము 5 గంటలు కొట్టినారు. భారతి ఆఫీసున శ్రీ గన్నవరపు సుబ్బ రామయ్యగారును, నేనును మాటలాడుచున్నాము. గంట వినిబడుటలోనే ఆయన "యత్తే అగ్నే చేయుదాం" అన్నారు. ఇది 1938 మేనెలలో. నాకు తెలియలేదు. వారే 'యత్తే అగ్నే' అంటే ఏమిటో తెలిపిడి చేసినారు

"యత్తే అగ్నే' అనఁగా ఉద్వాసన. దేవతను ఆహ్వానించి పూజాక్రమము నెర వేర్చిన పిదప ఉద్వాసన చెప్పు మంత్రము ఇది. "యత్తే అగ్నే తేజ స్తేనాహం తేజస్వీ భూయాసం, యత్తే అగ్నే వర్చ స్తేనాహం వర్చస్వీ భూయాసం, యత్తే అగ్నే హర స్తే

వాహం హరిష్వే భూయాసం." అని. ఈ 'యత్తే అగ్నే' అనునది కూడా కొంత ప్రచారము నందుకొన్నదే!

యదగ్నే=కాని (కాణా)
"ఏమిచ్చా రక్కడ?"
"యదగ్నే."

ఎంతో సంభావన యిస్తారని వెళ్లగా, అక్కడ కాని మాత్రమే ఇచ్చిరట. దానిని పై సంభాషణ.

*   *   *

వషట్కారాలు=చివాట్లు.

శ్రౌషట్, వౌషట్ అను ప్రత్యయములకు దురర్థము లేదు. వషట్ అనునది దేవతలకు గౌరవార్థమున ప్రయోగింపబడునది. ఆప్టే నిఘంటువున "వషట్— An exclamation used on making an oblation to a deity, (with dat of the deity) ఇంద్రాయ వషట్. పూష్ణేవషట్. వషట్కార: the formula or exclamation వషట్" అని యున్నది.

కాని, వైదికులు వషట్కారాలు అని చివాట్లను గురించి వాడుదురు. ఏల వాడుదురో తెలిసినదికాదు. బహుశః వ్యతిరేక లక్షణచేత, బుద్ధ ఎద్దు మొద్దు స్వరూపముని "బృహస్పతి పీఁడు" అని వ్యవహరించినట్లును, అమంగళవారమును (కుజుడు యుద్ధాధి దేవత కాన) మంగళవారము అని, జయవారము అని వ్యవహరించి నట్లును చివాట్లను వషట్కారము లనిరేమో అని అనుమానము. వైదికుల నడిగి చూచితిని కాని వారు ఇదమిత్థమని తేల్చి చెప్పలేదు.

*   *   *

"ఏమైందీ అక్కడ......?"
"అయం వై—"

'నే నిక్కడ ఉన్నాను. ఆ సభలో ఏమైన'దని అడుగగా, జబాబు 'అయం వై' అనినాడు. 'అయంవై' అనగా క్షవరము. 'ఏ ముందీ అక్కడ, క్షవరం అయిం'దని జబాబు. "అయంవై లోక ఆససం మహాళ్" అని శ్రుతి.

*   *   *

అసురఘ్నం—సగం
"ఏమిచ్చారట"
"ఇచ్చిందే కొద్ది. అదైనా అసురఘ్నం వొచ్చింది".

ఒకడు పని చేయించి తెచ్చుకొనగా వాటాదారు సగంపంపిణీకి వచ్చాడు. తనకు మిగిలింది సగమే. అది వెల్లడించుచున్నాడు.

"అసురఘ్న మింద్రసఖం సమత్సు" అని మంత్రము. 'ఇంద్రసఖం' అనుదానిలో 'సఖం' ఉండుటనుబట్టి తెలుగున సగము అనుదానికి వైదికపు ఒత్తులతో 'సఖం' అనుటయు శ్రుతిగోచరము కావున సగము అనుదానికి చాటుగా 'అసురఘ్నం' అను పదము సంకేతింపబడ్డది.

*   *   *

'అశ్మా చ మే' అనగా మట్టి.
"ఏం మిగిలిందీ అక్కడ?"
"అశ్మా చ మే, ఏం మిగులుతుందోయ్!"

చమకమున "అశ్మాచ మే మృత్తికా చ మే" అని కలదు. కావున ఇటుల "అశ్మాచమే" అనునది సంకేతింపబడినది. 'అశ్మ' అనుదానికి 'రాళ్లు' అనునది అసలు అర్థము.

*   *   *

దమ్మిడికి 'గర్భం ధత్తే' అని. "గర్భం ధత్తే పయసా" అని శ్రుతి. 'పయస్సుచే (నీరూ—పాలూ) గర్భము ధరించినది' అని అసలు అర్థము.

*   *   *

"వాఁ డిప్పు డేం చేస్తున్నాడు?"
"పాపం! ఆగ్నేయుంతి చేస్తున్నాడు."

ప్రశ్నకు 'పాపం, ముష్టెత్తుకుంటున్నా' డని జబాబు. ఈ అర్థములో ఆగ్నేయుంతిని ప్రయోగించినవారు శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రులవారు వాక్రుచ్చినారు. వారు ప్రయోగించిన వ్యాసం గుర్తులేదుగాని అది కృషి పత్రికలో అచ్చయినది. "ఆగ్నేయుంతి ద్రవిణం భిక్షమాణా:" అని శ్రుతి.

*   *   *

"ఏమయ్యా రామయ్యా ఏం చేస్తున్నట్టు?"
"హుఁ, రుద్రా యాతతామినే."

ఉపవాసాలు చేస్తున్నా ననడానికి క్షేత్రాలు చెయ్యడమని వాడుక. అది ఎట్లాం వచ్చిందో తెలియదుగాని వాడటం ఎటుగుదుము. శ్రీ జనమంచి కామేశ్వరరావు గారిని "ఏమండీ రాత్రి క్షేత్రమా?" అని అడిగినప్పుడు మల్లవరపు విశ్వేశ్వరరావూ, నేనూ విస్తుపోయాము. క్షేత్రం అంటే తెలియక అతనూ, ఉపవాసం అని తెలిసి, ఈమె ఎల్లా అన్నారా అని నేనూను. ఏ కారణాన క్షేత్రానికి ఉపవాసం అర్థం వచ్చిందో తెలియింది కాదు.

బ్రౌన్ నిఘంటువున క్షేత్రమునకు మామూలుగాఁ గల అర్థముల నిచ్చి, తుదిని "(Starvation) (The meaning is peculiar to Telugu)" అనినారు. ఉదాహరణముగా "నిన్న కటిక క్షేత్రముగా ఉండినాడు. (He was starving all yesterday)" అనినారు. వారికిప్పి ఇది వింతగా తోచినది. సమక్షమునున్న పండితులు గూడ తెలియదన్నారు కాబోలు. వైదికులు ఉపవాసానికి 'రుద్రా యాతతామినే' అంటారు. "రుద్రా యాతతామినే క్షేత్రాణాం పతయే నమో నమః" అని వేదము. క్షేత్రము అనునది ప్రత్యక్షమైనది గనుక దాని అర్థమును ముందు మాటకు వాడినారు.

*   *

"భూ ర్భువ స్సువరోం అన్నారుట్రా?"

అని తోటి భోక్తను అడుగుతున్నాడు ఒకడు, 'ఇంకా పాయ్యిలో పిల్లి లేవలేదా' అని దాని కర్థము. అగ్ని ప్రతిష్ఠనప 'భూ ర్భువ స్సువరోం' అని చెప్తారు గనుక విషయాన్ని బట్టి మాటను సంజ్ఞగా చేసుకోడము ఇది.

*   *   *

"సింతు ఎంత?"

"ఏముందీ అక్కడ, యాత్రమవ్య—"

'దక్షిణ ఎంత' అని ప్రశ్న వేశాడు ఒకడు. "దక్షిణా: సింతు సింతు దక్షిణా:" అని స్మార్త కలాప వాక్యముండుటనుబట్టి 'సింతు' అనుదానికి దక్షిణ అను అర్థము సాధించబడినది.

ఈ పైని కొంచెం ముతకమాటలు. తెలిసినను ఉన్న విషయముగాన వీళ్లెవంత మృదువుగా చెప్పెదను. కామ క్రోధాది విషయాలూ, రాజసతామసాలూ అన్నీ ప్రాకృతికాలూ, సహజాలూ గనుకా, అందరిలోనూ మృగ వాసనలు అంతో యింతో గొంద్రు మనుచుండును గనుకా వీరలు బూతులు కూడ వాడెదరు. నిర్భీతిగా, తాము నిర్మించుకున్న కవచము చాటున విచ్చలవిడిగా బూతులను వాడెదరు. పై వారి కేమి తెలియును! దక్షిణ ఎంత ఇచ్చారని అన్న పైదానికి చెప్పిన జబాబు "ఏముందీ అక్కడ, యాత్రమవ్య" అని గదా. "యాత్రమవ్య పశవ స్సుబంధం" అని మంత్రము.

ఇట్టిదే ఇంకొకటి. 'సద్యోవ్యుదరేణ' "సద్యో మదరేణ శిశ్నా" అని సంధ్యావందనంలోని మంత్రము.

*   *   *

దారినిబోవు తరుణిని, జరఠను, సామాన్యముగాని ఆటతో వర్ణించుకొనుట వీరికి రుగదు. సంకేతమని తెలియని సంకేతాలతో వ్యవహరించుకోవాలి మరి. వీరూ సృష్టించుకున్నారు కొన్ని మాటలను. అవి:, అక్రంద, ఏతేహ ఇడాలు. "అక్రంద దగ్ని స్తనయన్ని వద్యా:" అని మంత్రము. "ఏతేహ ఇడా స్తనా:" అనియు మంత్రము.

*   *   *

అరోహోరు—మైథునము.

గర్భాదానఖండంలో మొదట, "అరోహోరు ముపబర్హస్వ బాహూం" అని.

*   *   *

బయట తువ్వర పడుచో వీరు 'యాకుందేందు' అందురు. "యాకుందేందు తుషార హార ధవళా" అని సరస్వతీ స్తోత్రము.

*   *   *

'అరి నీ పిండం పిల్లులకు పెట్టా' అనునది నోటు తిట్టు.

పిండం అనుదానికి వీరి పరిభాషలో "తేభ్య శ్శాయం" అని. "తేభ్య శ్శాయం పిండ: తస్మై తే స్వధా నమో గయాయాం దత్తమస్తు" అని తద్దినం మంత్రము. దీనిలోని ముక్క 'తేభ్యం.'

విడివిడిగానైన కొన్ని పరిభాషలు: టా శా దా ఫా—ఆజాకు. గంగోష్ఠ—పతి ప్రాయుడు. రశ్మి—సంపాదన, లాభం. నికిరపిండం—శాకి ఇత్యాదులు.

వీరు వాడుక చేసిన మాటలలో అసలిని మాట అర్థాన్ని ఇవతలి మాటకు వాడుక చేయడము, ఒకటి రెండు మాటలు దాటినా అవతలనుండే పద అర్థాన్ని మొదటిమాటకు సంకేతం చేయడం, అర్థాన్నిబట్టి ప్రయోగించడమూ, విషయాన్నిబట్టి ప్రయోగించడమూ, పర్యాయంగా వాడటం, కొంత గుర్తుగా వాడటం, వ్యతిరేక లక్షణగా వాడటం ఇవి కలిసినూ ఉంటాయి. ఈ పరిభాషలలో సంపూర్ణంగా వాక్యాలు నిర్మించి ప్రసంగం అంతా యిట్టి మాటలతో చేస్తారు. వాకు లభించని వెన్ని ఉన్నాయో మరి. ఉన్నవాటికి ప్రయోగాలు కావ్య పరంపరలలో ఉన్నాయో లేదో మరి తెలియదు.


నమ్మకమైన స్టోరు

అన్ని రకముల
* జీపులు
* మిలిటరి, సివిల్ స్టేషన్ వాగన్ మరియు
* ల్యాండ్ రోవర్

అన్ని మోడల్ స్పేర్ పార్టులకు స్పెషలిస్టులు

ఫోన్ : 1111
తంతి. EVERGREEN
పోస్టుబాక్సు నెం. 302

జీపు మరియు ల్యాండు రోవరు విడిభాగములకు



రాజు మోటార్ స్టోర్సు

గవర్నరుపేట,
విజయవాడ - 2

ఆంధ్రపత్రికలకు
మాతృసంస్థ
ఆంధ్రపత్రికకు
అభివందనములు



సచిత్ర మాసపత్రిక

సారె

బిస్కట్లు

రుచికి సాటిలేనివి!





	రు. పై.
కోనలమ్మ పదాలు - ఆరుద్ర	1-00
నేను చూసిన అమెరికా — అక్కినేని నాగేశ్వరరావు	2-50
మేలుప్రతి	3-50
రమణారావు కథలు — బి. వి. రమణారావు	2-50
రమణారావు నాటికలు	1-50
రమణారావు కథలు, నాటికలు	5-00
80 రోజుల్లో భూప్రదక్షిణం — ముళ్ళపూడి వెంకటరమణ	5-00
మేలు ప్రతి	6-00
రసికజన మనోభిరామము	1-00

జ్యోతి, బకింగ్‌హాంపేట, విజయవాడ 2

నాదబ్రహ్మము

శ్రీ శొంఠి వెంకటరామమూర్తి

[1942 చిత్రభాను సంవత్సరాదిసంచికనుండి]

1

ముప్పది సంవత్సరముల క్రిందట, నేను ఇంగ్లాండులో ఐ. సి. ఎస్. ప్రొబేషనరుగ నుండగ, ఆంధ్ర పునరభ్యుదయముకొఱకు పాటు పడిన వారిలో నగ్రగణ్యులైన కీర్తిశేషులు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్రపత్రిక ప్రథమ ఉగాది సంచికకు నన్నొక వ్యాసము వ్రాయగోరిరి. నేడు, వారి అల్లుడు—ఇప్పటి పత్రికా సంపాదకులు ఈ సంచికకు ఒక వ్యాసము వ్రాసి పంపగోరినారు. నేనందుకు సంతోషముతో నంగీకరించితిని. వారు నాకు నిర్ణయించిన విషయము 'నాదబ్రహ్మము.'

2

బ్రహ్మము సత్తు అగును అసత్తు కూడ నగును. బ్రహ్మము నిజముగ త్రిరూపాత్మకము— సత్తు, అసత్తు, ఈ రెంటిని అంగీభూతము చేసుకొను పరమ తత్వము. అట్లే త్రిగుణాత్మకము కూడ—సత్వరజస్తమములనెడు గుణములు గలది. ఈ త్రిత్వము నీ క్రింది విధముగగూడ సూచించవచ్చును: అస్తిత్వము (Exixtence), స్పందనము (Vibration), విస్తృతి (Extension); లేదా, జడము (Matter), శక్తి (Energy), ఆకాశము (Ether). బ్రహ్మముయొక్క స్వరూపము అణు రూపాత్మకము (Atomic). అణువులు అంతరిక్షములో ఆవాసస్థాన మేర్పరచుకొన్నవి. అణువుల సంయోగ వియోగములీ అంతరిక్షముగుండ జరుగుచుండుట వలన అంతరిక్షము గూడ అణువుల స్వభావమున బాల్గొనుచున్నదని చెప్పవొప్పును. శక్తిపరిమాణరూపము (Quantam) అణురూపాత్మకము, జడము (Matter), దేశము (Space) అణువుల, ఎలెక్ట్రానుల మయమైనట్లే.

3

త్రిరూపాత్మకమైన బ్రహ్మము అనేక భూమికలలో (levels) అభివ్యక్తమగుచున్నది. జడప్రపంచము మనకు సులభముగ ప్రత్యక్షమగుచున్న భూమిక. జడము అసత్తు. దీని దిక్కు మనకు దేశము (Space), లేక విస్తృతిగ (Extension) గోచరమగుచున్నది. కాలము ఈ రెంటిని అనుబంధములుగ గూర్చుచున్నది. జడ, దేశ, కాలములు మూడును జేరి బాహ్యములుగ గన్పట్టుచున్నను, నిజముగ మనోమయ జగత్తునందు ప్రతిష్ఠితములై యున్నవి. అన్నమయ (Matter-Space-Time), మనోమయములను, అంతర బహిరములను విషయి విషయములను (Subject and Object) అంతర్భుక్తము చేసుకొనునది నిజముగ ఆత్మతత్వము. బ్రహ్మము ఈ సదసత్తుల భూమికల నన్నిటిని సూచించుచుండుటచేత ఇవన్నియు ఆత్మయొక్క భిన్న లోకములే అని తెలియనగును.

4

జడము దేశములో (Space) నివాస మేర్పరచుకొని ఉన్నది. సంచలనము (Motion) ఈ రెంటిని అనుబంధములుగ చేర్చుకొని బ్రహ్మమున కొక భూమిక అగుచున్నది. జడములో సంచలనము కలిగి నాద ప్రపంచ మేర్పడుచున్నది. ఇది మరియొక భూమిక. ఆకాశమునందలి సంచలనము వర్ణ ప్రపంచమును గల్పించుచున్నది. ఇవన్నియు బ్రహ్మము యొక్క భిన్న భూమికలు. సంఖ్యా రూపము మరియొక భూమిక. అందు మన జ్ఞానము గడ్డకట్టుకొనును, తిరిగి కరిగిపోవుచు సంఖ్యా ప్రపంచము నేర్పరచుకొనుచున్నది.

ఈవిధముగా బ్రహ్మము అణురూపమై సంఖ్యా ప్రపంచముగ రూపొందుచున్నది.

5

నాదము అణురూపాత్మకము. సంగీతమున అణువుల స్పందనము క్రమానుగతములైన తరంగ వేగములవలన ఆరోహణావరోహణము లేర్పడుచున్నవి. ఒక తరంగ వేగమును ప్రమాణముగ (unit) 'స' స్వరము నిరూపితమైన ఎడల తక్కిన తరంగ వేగ ప్రమాణములు $\sqrt[12]{2}$ నుండి 12 మెట్లమీద పైకి పోవునప్పుడు రెండై తిరిగి 'స' స్వర మేర్పడును. ఈ స్పందన క్రమమే మన చెవులకు ఇంపును గూర్చును. మనకంటె భిన్నమైన జీవు లుందురేని, నాదవు అణువుల వేరు కూర్పు వారికి శ్రావ్యతను గల్పించవచ్చును. ప్రధాన స్వరముల మధ్యనుండు అంతరములు కూడ నాదవు అణువులతో నిండియుండును- సంఖ్యకు సంఖ్యకు మధ్యనుండు అంతరములు కూడ సంఖ్యామయము లైనట్లు. మన చెవికి సోకని నాద ప్రపంచ మెంతయో కలదు. మనకు శ్రవణ గోచరమైన నాదము ఆ శ్రవణాతీతమైన నాద ప్రపంచమున ప్రతిష్ఠితమై యున్న దనుట నిశ్చయము. మనకు శ్రవణాతీతమైన నాదము మనకు అశబ్దముగ తోచవచ్చును; లేదా మన చెవులకు కటువైన శబ్దముగను తోచవచ్చును. మనకు శ్రుతిరంజకమైన నాదము ఆ మహానాదములోని ఒక అంశమాత్రము.

6

బ్రహ్మమెంత గంభీరమో, ఎంత విశాలమో, ఎంత పూర్ణమో బ్రహ్మభూమికలలో నొకటియగు నాదము కూడ అంత గంభీరము, అంత విశాలము, అంత పూర్ణము అని గ్రహింపనగును. అందుకనియే నాదము పరబ్రహ్మ స్వరూపమని మన ఋషులు కీర్తించిరి.

విమర్శ ప్రమాణము

శ్రీ నోరి నరసింహశాస్త్రి

[1944 తారణ సంవత్సరాది సంచికనుండి]

సృష్ట్యాదినుండి ఇప్పటివరకూ కవు లెంతమంది పుట్టినారో చెప్పలేము. కాని వారిలో మన మిప్పటికీ స్మరించేవారు కొద్దిమందే ఉన్నారు. అయితే మనము మరచిపోయినంత మాత్రముచేత మన జ్ఞప్తిలో లేనివారు కవులు కాకపోరు. మనకు జ్ఞాపక మున్నంత మాత్రముచేతనే వారంతా మంచి కవులు అవడానికీ వీలులేదు. ఇక మనం మరచిపోయిన విమర్శకులు ఎంతమంది ఉండేవారో చెప్పలేము గదా

అందరూ విమర్శకులే

ఇప్పుడున్న కవుల సంఖ్య స్థూలంగా చూస్తే సృష్ట్యాదినుంచీ ఇప్పటిదాకా ఉన్న కవుల సంఖ్యకు సరిపోతుందా అనిపిస్తుంది. ఇక ఇప్పుడు విమర్శకుడు కానివాడే లేడు. డెమాక్రసీ రోజులు గనుక కవిత్వమూ, దాని విమర్శా సర్వసాధారణము కావడము న్యాయమే. నా కెందుకు, నేను పది పన్నెండేళ్ళ వచ్చినప్పటినుంచీ కవిత్వమూ, కవితా విమర్శా మొదలు పెట్టినాను ఎప్పటికప్పుడు నేను చెప్పే కవిత్వమువలెనే నా విమర్శ కూడా నాకుమాత్రము బాగుండేది అయితే ఎప్పటి కప్పుడే కాని ఆ తృప్తి, వెనకటి కాలంలో బాగున్న కవిత్వము కాని, విమర్శకాని ఇప్పుడు నాకే నచ్చడములేదు.

కే ఒక ప్రశ్న

అందువల్ల ఈమధ్య కొంతకాలమునుంచీ నన్ను ఒక ప్రశ్న పట్టి బాధిస్తున్నది బంగారము మంచిదో, చెడ్డదో విచారణ చేయవలెనంటే స్థూలంగా గీటురాయివల్ల చెప్పవచ్చును. ఇంకా సూక్ష్మమైన సాధనాలవల్ల కొలతవేసి ఇంత బంగారము, ఇంత రాగి, ఇంతమట్టి అని చెప్పే వీలున్నది. అట్లాగే ఇతర విషయాలు కూడా మంచిచెడ్డల విచారణ చేయడానికి ఏవో ఆధారాలు—ప్రమాణాలు ఉన్నవి.

ఏది కొలబద్ద?

కవిత్వానికీ, విమర్శకూ అటువంటి కొలబద్దలు ఏమైనా ఉన్నవా? ఉంటే అవి ఎంతవరకు నమ్మదగినవి? కావ్యము మంచిదేదో, చెడ్డదేదో తెలుసుకునేందుకు ప్రమాణము దొరికితే కవిత్వానికీ, విమర్శకూ ప్రమాణము దొరికినట్లే. కాబట్టి రెండింటికీ కలిపి పర్యాలోచన చేదాము. అందులో పాశ్చాత్యులమీద అభిమానముచేత ఆధునికులు అమలులోకి తెచ్చిన కొన్ని ప్రమాణాలు ముందు విచారిద్దాము. అయితే అవి మనకూ కొత్తవి కావు.

కాలమా?

అటువంటి ప్రమాణకోటిలో ప్రథమముగా పరిగణించేది కాలము. ఏ కావ్యము శాశ్వతముగా జనాదరణ పాత్రముగా ఉంటుందో అదే గొప్ప కావ్యమని ఉద్దేశము. ఎన్నో గ్రంథాలు తాత్కాలికముగా జనుల మనస్సులు ఆకర్షిస్తవి. కొద్దిరోజులకు మళ్ళీ వాటి సంగతి తలచేవాళ్ళు కూడా ఉండరు. హోమరు, డాంటే, షేక్స్పియరు—ఇత్యాది మహాకవుల గ్రంథాలు కొన్ని శతాబ్దాలుగా జనము చదివి ఆనందిస్తున్నారు. అవే ఉత్తమ కావ్యాలు. వాటి గుణము శాశ్వతత్వము. కాబట్టి కావ్యానికి కాలమే ప్రమాణము అనిపిస్తున్నది.

అందులో విప్రతిపత్తి లేదు

ఐతే ఇప్పుడు వ్రాసే కావ్యము మంచిదో, చెడ్డదో విమర్శించడానికి ప్రస్తుతము వీలు లేదన్నమాట. కాలము విమర్శించి నిలిపేదాకా మనము ఆగవలసి వస్తుంది. ఇక కాల మంటే ఎంతకాలము!

అదీగాక ఒక్కొక్క కావ్యము ఉండడానికి దాని గుణమేకాక మరెన్నో కారణాలు ఉండవచ్చును. ఒక మహాకవి వ్రాసిన సామాన్య కావ్యాలు కూడా జనము అతనిమీద గౌరవముచేత స్మరిస్తూ మరవకుండా ఉంటారు. ఒక్కొక్కప్పుడు మత సంబంధమైన స్పర్శ కలుగుతే ఆ మతస్థులకు అది పూజ్యమై శాశ్వతమవుతుంది. చివరకు ధైర్యముచేసి చెప్పబోతుగా ఎవరైనా పుస్తకము వ్రాస్తే అన్నిటికంటే అది శాశ్వత మవుతుందని నా విశ్వాసము. విశ్వాసము లేనివారు కాళిదాస ప్రహసన మనే ప్రసిద్ధి ఉన్న ప్రహసనము వ్రాసినవాణ్ణి, మా కవి చెప్పండా అనండి! అశ్లీలానికే ఉత్తమత్వమేకాక మరెన్నో కారణాలు ఉండవచ్చు—చిరంజీవులుగా ఉండడానికి.

ఎంతేకాక ఉత్తమమైనవి ఎన్నో కావ్యాలు కాలగర్భంలో పడిపోయినవి కవి తాను ప్రచారము కోసము ప్రయత్నించకపోతే లోకానికి ఎట్లా తెలుస్తుంది! ఒక్కొక్కప్పుడు ఉపద్రవాలవల్ల కావ్యాలు పోతవి. కొన్ని గ్రంథ భాగాలే కనిపిస్తవి ఎన్నో కాలగర్భంలో పడిపోయినవి చిత్రముగా కొన్నాళ్ళకు పైకి వచ్చి జనాదరణ పాత్ర మవుతున్నవి. ఇటువంటిదానికి గొప్ప ఉదాహరణము ఇప్పుడు మనము సామాన్యముగా భాసనాటకాలని వ్యవహరిస్తున్న ప్రతిమాది నాటకాలు ఇందులో రెండు విశేషాలు. అవి ఎవరు వ్రాసినా చక్కని నాటకాలే. అవి ఎన్నాళ్ళు కాలగర్భంలో పడిపోయినవో తెలియదు గదా! ఇప్పు డా నాటకాలు నమ్మకమైన ఆధారము లేకపోయినా, భాసుడి పేరులో ముడివేయడమువల్ల వాటికి మరింత జనాదరణము వచ్చినదనడము నిస్సందేహ విషయము!

కాబట్టి కాల మనే ప్రమాణము మనకు విశ్వాస పాత్రమైనది కాదు.

విశ్వజనీనతా?

కాలము కాదు. కావ్యము బహు జనాదరపాత్రము కావాలె అంటే ఒక రకమైన మనుష్యులకేకాక బహువిధాలవారికి కావ్యము నచ్చవలె అప్పుడే అది మంచి కావ్య మవుతుంది. అంటే మంచి కావ్యాలు బాలురవద్దనుంచీ పరిణతబుద్ధులవరకూ అందరికీ బాగుండవలె. పిల్లలు కథా చమత్కృతికి వ్యగ్రులవుతారు శాబ్దికులు శబ్ద సౌష్ఠవం వల్ల ముగ్ధులవుతారు ధర్మ ప్రబోధముతో ధార్మికులు సంతుష్టులవుతారు. మహాభారత ప్రస్తావనలో పూజ్యపాదుడైన నన్నయభట్టారకుడు కూడా ఈ గుణమే ఉద్ఘాటించినాడు:

“ధర్మ తత్త్వజ్ఞులు ధర్మశాస్త్రం బని
యధ్యాత్మవిదులు వేదాంత మనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రం బని
కవివృషభులు మహాకావ్యమనియు
లాక్షణికులు సర్వ లక్ష్య సంగ్రహ మని
యైతిహాసికు లితిహాస మనియు
పరమ పౌరాణికుల్ బహుపురాణ సముచ్చయంబని.....”

ఇంకో విధమునా కూడా మన పెద్దలు ఈ గుణాన్నే వర్ణించినారు:

“ఒక్కొక్కని కావ్యము కవి గృహములోనే నశించిపోతుంది మరొకరిది ఆ కవి స్నేహితుల ఇళ్ళదాకా వెళ్ళుతుంది. ఇక మరి ఒకరి కావ్యము విదగ్ధుల వదనములందు పాదము లుంచి విశ్వకుతూహలివలె శాశ్వతముగా సంచరిస్తుంది”

ఈ గుణాన్నే ‘విశ్వజనీనత’ (Universality) అని పాశ్చాత్య విమర్శకులంటారు

అదీ నిలవదు

అయితే ఈ కొలబద్ద వేస్తే ఎన్నో మంచి కావ్యాలు పోతవి. కొన్ని కావ్యాలు పరిణత బుద్ధులకేకాని ఆనందము కలిగించవు:

“........తేజవరాయ చెన్నుగా
టిక నొసంగక బాలకుడు
డెందమునన్ గరగింప నేర్చునే?”

అన్నాడు కాదూ మన తెలుగుకవి! మరి అంత గొప్పగా నన్నయభట్టారకుడు మహాభారతమును ప్రశంసించినాడా? దాన్ని కూడా కొందరు నవనాగరికులు, ద్విజులు తమకు ద్విజేతరులంచేత శాశ్వతముగా దాస్యము చేయించుకోడానికి వ్రాయించిన ప్రచార ప్రధానమైన గ్రంథమని తోసివేస్తున్నారు. అంతమాత్రముచేత మహాభారతము కూడా పోవలసిందేనా? కాబట్టి ఈ విశ్వజనీనత కూడా నమ్మకమైన కొలబద్దకాదు. సూక్ష్మముగా

ఆలోచిస్తే ఇది కూడా ముందు విచారించిన కాలమనే ప్రమాణానికి అపరరూపము! కాబట్టి కాలమూ కాదు, విశ్వజనీతా కాదు!

ఉదాత్తతా? అంటే......

ఇక కొందరు ఉత్తమ కావ్య లక్షణము ఉదాత్తత (Sublimity) అంటారు. మిల్టను వ్రాసిన 'పారడైజ్ లాస్టు' చూడండి! అందులో మనుష్య జాతికే సంబంధించిన ఉదాత్త విషయాలు చిత్రించినాడు. డాంటే వ్రాసిన 'డివైన్ కామెడీ' కూడా అంతే! అట్లాగే గెటే వ్రాసిన 'ఫౌస్టు' ఆలోచించండి రవీంద్రుని 'కింగు ఆఫ్ ది డార్కు చేంబరు'; పీటరు లింకు వ్రాసిన 'బ్రాండు', 'ది స్పైయులెప్'; హాప్ట్‌మను 'ది బెల్'! హోమరు చిత్రించిన యుద్ధము కూడా సామాన్య మానవునిది కాదు. దేవతాసమున్నతమైనదిగా ఉంది. పెద్దలు పురాణము పంచలక్షణమని చెప్పినారు—సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరములు, వంశానుచరితము! ఇట్టి ఉదాత్త విషయ వర్ణన చేసేదే ఉత్తమ కావ్యము!

అందులో బాధకాలు

ఈ గుణము కొలబద్దగా తీసుకుంటే ఉత్తమ కావ్యకోటిలో అందరూ సామాన్యముగా పరిగణించే కావ్యాలు చాలా భాగము పస్తవి. నా కెందుకు నాకు గాఢాభిమాన పాత్రమైన కావ్యాలన్నీ వస్తవి మహాభారతానికి మకుటాయమానమైన స్వర్గారోహణపర్వము ఒక్కసారి జ్ఞాపకము తెచ్చుకోండి! పాండవులలో ఉత్తముడు ధర్మరాజు అందరిలో మానవ శరీరముతో స్వర్గములో అడుగు పెట్టగలిగినవాడు అతడొక్కడే! అతనికి బంధుజనులను చూడ బుద్ధిపుట్టగా ముందు ఉన్నతాసనముపైని దుర్యోధనుణ్ణి చూపుతారు తన సోదరులు నరకములో ఉంటారు దేవతలమీద కొంత సేపటికి అసహ్యము కలుగుతుంది ధర్మరాజుకు! చివరకు మానవతికీ దేవతకీ భేదము విశదీకరించి ఆకాశగంగలో స్నానము చేస్తేనేగాని ధర్మరాజుకు కూడా 'మానుష భావ వికారములు శోక బంధము' వదిలిపోవని, అప్పుడేగాని స్వర్గ సౌఖ్యము అనుభవించరాదని నిర్దేశిస్తారు. ఈవిధముగా ఈ లోకనీతితో కట్టుపడే మనకు ఇంతకంటె ఉదాత్తమైన నీతి బోధించినాడు వ్యాసభగవానుడు! ఈ విధంగానే ఉదాత్త విషయములు చిత్రించినవారే మహాకవికోటిలోకి వస్తున్నారు అయితే ఈ ఉదాత్త ధర్మమే ఉత్తమ కావ్య లక్షణమంటే బాగున్నట్టే, ఉన్నదికాని దీనికి కూడా ఎన్నో బాధకాలు ఉన్నవి.

అసలుకే మోసము

ముందు అవలిది సంసార పక్షమైన కొంతకాదు ఈ కొలబద్దవేసి కొలిస్తే నిలువగలిగే కావ్యాలు బహుస్వల్పము ఇక మహాభారతాదులే కావ్యాలు—ఇతరము కాదంటే కవులు చాలా భాగము వ్రాయకుండా వూరుకోవలసి వస్తుంది. షేక్స్పియరు నాటకాలు చాలా భాగము పోతవి. భవభూతి మాలతీ మాధవము నిలవదు. కాళిదాసు మేఘదూతము, మాళవికాగ్నిమిత్రము, విక్రమోర్వశీయము కూడా గణనలోకి రాకపోవచ్చును. అమరుకము ఏమి కావలె! గాథా సప్తశతి?

అవ్యాప్తి

కవులూ, విమర్శకులూ ఎందరో రామణీయకవాదులు. కావ్యానికి ఉదాత్తత దానికి ఉత్కృష్టత ఆపాదించే ఒక గుణ విశేషమేకాని నిత్య ధర్మముకాదు. ఎన్నోకావ్యాలు రమ్యంగామాత్రమే ఉంటవి. వాటి విషయములో ఈ ఉదాత్తతా ప్రమాణము అవ్యాప్తమైపోతుంది. కాబట్టి నాబోటి వారికి ఈ ఉదాత్తత ఎంత అభిమానమైనా ప్రమాణభూతముకాదని ఒప్పుకోక తప్పనిస్థితి ఏర్పడుతుంది.

పోనీ, రామణీయకమో?

ఇక ఉదాత్తతను బాధించిన రమ్యత పోనీ, విశ్వసనీయమైన ప్రమాణమవుతుందా? కావ్యము మనోజ్ఞముగా ఉండవలె! "A thing of beauty is a joy for ever" అని కీట్సు ప్రారంభించినాడు. కొందరు కళకు గమ్యస్థానము కళయే అన్నారు. కవులు చిత్రకారులవలెనే సౌందర్యోపాసకులు. ఆలంకారికులలో అధునాతనుడైన జగన్నాథపండితరాయలు "రమణీయార్థ ప్రతిపాదక శబ్దమే కావ్య" మన్నాడు. శ్రీ రాయప్రోలు సుబ్బారావు కూడా అన్నాడు:

"నిర్వికల్పక విజ్ఞాన నిరతు లయిన
బ్రహ్మవాదులకును, హ్లాదరామణీయ
వాదులైన కవులకును భేద మెంతు;
తారతమ్య మీమాంసకు తగను నేను."

బాగానే ఉంటుంది

మమ్మట భట్టారకుడు 'కవి భారతి హ్లాదైకమయి' మనీ, 'నవ రస రుచిర' మనీ అన్నాడు. కావ్య విమర్శకు ప్రమాణముగా ఈ రమ్యత, మనోజ్ఞత అని అంగీకరించేందుకు చాలా అవకాశము కనపడుతున్నది. ఎంత చిన్న కావ్యమైనా మనోజ్ఞమైతే మనకది గ్రాహ్యమే!

కాని, దానికి వ్యవస్థ లేదు

ఐతే దీనికి కూడా బాధ లేకపోలేదు. కావ్యానికి మనోజ్ఞతే ప్రధాన లక్ష్యమైతే ఇప్పటికి లోకములో ఉత్తమోత్తమ కావ్యాలుగా పూజింపబడే కావ్యాలే వెనుకబడిపోతవి. ఉదాత్త కావ్యకోటిలో ఉదాహృతమైన కావ్యాలన్నీ మనోజ్ఞతలో చాలా చిన్న కావ్యాలకు తీసిపోవచ్చును. అంతేకాదు ఈ మనోజ్ఞతకు సరియైన వ్యవస్థచేసే వీలులేదు. ఈ మనోజ్ఞత మనిషిని బట్టి మారుతుంటుంది. కాముకునికి శృంగార ప్రశంస ఒక్కటే మనోజ్ఞము. భక్తునికి భక్తి ప్రశంసేకాని శృంగార ప్రశంస అసహ్యము కలిగిస్తుంది. పామర జనానికి పచ్చిబూతు రుచిగా ఉంటుంది. పాపము! వరూధిని మనోజ్ఞత ప్రవరాఖ్యునికి పనికి రాలేదు. ఆ శ్రోత్రియబ్రాహ్మణునికి అరణులు, దర్భలు, అగ్నులు ప్రియములైనట్లు అన్యముల్ కావు.

కాబట్టి ఈ రమ్యత కూడా అవ్యవస్థితమైపోతుంది.

భావనాబలమూ కాదు

పోనీ, కొందరు కవికి భావనాబలము (Imagination) ఉండవలె నంటారు. కదా లంటే ఇదమిత్థమని మనము స్పష్టముగా తెలుసుకునే వస్తువు కా దిది!

కావ్యాలాపాలు

మరికొందరు మనిషిని కావ్యాలు కదిలిస్తవి, ఉద్రేకము కలిగిస్తవి అంటారు. మద్యాదుల సేవవల్ల కలిగే ఉత్సాహమూ, ఆవేశమూ వంటిదే కావ్యపఠనమువల్ల కలిగే ఫలితమని వీరి ఉద్దేశము. తన పాఠకులచేత వీరాంగము వేయించడమే కవి విధి అంటే పెద్దమనుష్యులైనవారు కవిత్వము జోలికి పోరు అటువంటి కావ్యాలను ఉద్దేశించే పెద్దలు 'కావ్యాలాపములు వర్జించవలె'నని పలికి ఉంటారు.

ఉపజ్ఞలో ఓగు

అదికాదు. కవికి ఉండవలసినది ఉపజ్ఞ (Originality) అంటారు కొందరు. అయితే కాళిదాసంతటివాడు తనకు ఉపజ్ఞ లేదని

"మణౌ వజ్రసముత్కీర్ణే సూత్రస్యేవాస్తి మే గతిః"

అని ఉద్ఘాటించినాడు. ఉపజ్ఞ విమర్శకు ప్రమాణమైతే రఘువంశము మంచి కావ్యము కాదని తోసివేసే అవస్థ పడుతుంది అటువంటి కావ్య విమర్శకు దూరమునుండే నమస్కారము చేయవలసి వస్తుంది.

వైచిత్రిలోని విపరీతాలు

మరికొందరు కవికి కావలసినది 'వైచిత్రి' అంటున్నారు. నిజముగా ఆలోచిస్తే ఉపజ్ఞ లేనివాళ్ళు అది ఉన్న వాళ్ళను అనుకరించబోయి చూపే ఉపజ్ఞాభాస ఈ వైచిత్రి అని స్పష్టమవుతుంది కావ్య రచన ధన సంపాదనకూ, కీర్తి సంపాదనకూ ఉపకరించే వ్యాపారముగా మారిన తర్వాత లోకవంచనకు చిల్లర కవులు చేసే గారడీ ఈ వైచిత్రి 'నీ పేరేమి'ని తల్లకిందులుచేసి చెప్పుకనా వైచిత్రిగల కావ్యముగా చేయవచ్చును. అప్పుడు అది 'మిరేపేనీ?' అవుతుంది.

'వైచిత్రి' కావ్యానికి కొలబద్దగా తీసుకుంటే ఏమవుతుందో అది 'వికటకవి'కే వదలవలసి ఉంటుంది.

దేని కదే

ఇక కొందరు "ఏ కావ్యానికి ఆ కావ్యమేగాని కావ్యాలకన్నింటికీ సామాన్య ధర్మము లేదు. ఏ కావ్యానికి అదే ప్రమాణము; అంటే కావ్యము చదివి అది ఏ ప్రమాణముతో బద్ధమైనదో తెలుసుకొని విచారించవలెను" అంటారు ఇది విమర్శకులు ముఖ్యముగా గమనించదగిన విషయము అయితే ఈ పద్ధతి విషయగ్రహణానికి మాత్రమే పనికి వస్తుంది. కాని అది మంచిదా, చెడ్డదా, గొప్పదా, తక్కువదా—ఈవిధముగా విలువ కట్టడానికి ఉపయోగించదు. అర్థము చేసుకోకుండా విమర్శ ప్రారంభించేవారికి ఈ పద్ధతి అడ్డు తగులుతుంది.

అభ్యుదయ రచయితలకు పోటీ

"ఇకముందు లోకంలో రాబోతున్నది కమ్యూనిజము. దానికి అనుకూలించేవే మంచి కావ్యాలు. ఇతరమంతా తుచ్ఛమైనవి" అంటారు ప్రోగ్రెసివ్ రైటర్సు అనే పేరుపెట్టుకొని కొందరు. వారు చెప్పేదంతా కావ్య వస్తువుకు సంబంధించినదేగాని కావ్య స్వరూపానికి సంబంధ మేమాత్రమూ లేనిది ముందు ఎట్లా ఉన్నా అది అంగీకరిస్తే ఇంతవరకూ లోకములో గొప్ప కావ్యాలనుకునేవి తోసివేయవలసి వస్తుంది. వారి రుచి ఎరిగినవారు ఎప్పటికీ అందుకు ఒప్పుకోరు వీరితో పోటీగా చాలా రకాల ప్రచారకులు తమకు ఇష్టమైన ప్రచారానికి ఉపయోగించేదే కావ్యమని పోటీకి వస్తారు.

సున్నకుసున్న, హళ్ళికిహళ్ళి

ఇంతవరకూ పాశ్చాత్య వాసనవల్ల మనవాళ్ళు వాడుకలోకి తెచ్చిన విమర్శాదర్శములు పరీక్షించి చూచినాము. అవి అన్నీ కూడా కేవలము పాశ్చాత్యాలే కావని కూడా సూచించినాము. అయితే పై వాటిని పరీక్షించగా ఒకటీ తృప్తిగా నిలవలేదు.

పూర్వాచార్యు లేమంటారు?

మన పూర్వులు ఎందులో సమర్థులు కాకపోయినా తత్త్వ వివేచనములో మాత్రమ్ము నిపుణులు కాబట్టి వారు దీనికి ప్రమాణ మేమైనా నిర్వచించినారేమో విచారిద్దాము!

రసమతము

భరతమునిప్రభృతులు బహుపండితాదరము పొందిన మతము రసమతము. పెద్దలు ఏమన్నారు:

"కావ్యస్య శబ్దార్థౌ శరీరమ్; రసాది శ్చాత్మా; గుణాః శౌర్యాదివత్; దోషాః కాణత్వాది వత్; రీతయోవయవ సంస్థాన విశేషవత్; అలంకారాః కటక కుండలాదివత్."

ఈ సమష్టి వాక్యములో అలంకారిక మతాలు చాలా భాగము సమన్వయమైనవి. ఔచిత్యవాద మొక్కటే, ధ్వనిమత మొక్కటే మిగిలిపోయినవి. సూక్ష్మముగా విచారిస్తే ధ్వనిమతానికీ, రసమతానికీ ఎక్కువ భేదములేదు ఔచిత్యము కూడా నిజముగా గుణవాదములోనిదే.

కావ్యాత్మ స్వరూపము

ఇక ఈ రసవాదములోగాని, ధ్వనివాదములోగాని కావ్యాత్మ స్వరూప మేమి?

కొంద రన్నారట:

"ధ్వనే, స్తత్త్వం గిరా మగోచరం సహృదయ సంవేద్య మేవ."

మరికొందరు దాన్ని అన్నారుట:

"ప్రతీయమానం పున రన్య దేవ వస్త్వస్తి వాణీషు మహాకవీనామ్,
యత్త ప్రసిద్ధావయవాతిరిక్తం విభాతి లావణ్య మివాంగనాసు"

అట్లాగే రసము కూడా—

"లోకోత్తర చమత్కారః ప్రాణః కైశ్చి త్ప్రమాతృభిః,
స్వాకారవ దభిన్నత్వే నాయ మాస్వాద్యతే రసః."

ఆలాగే—

"పుణ్యవంతః ప్రమిణ్వంతి యోగివ ద్రసనంతతిమ్"

ఈ విధముగా మన పూర్వులు కూడా వివరణాలలో ఎట్లా ఉన్నా రసస్వరూపము చెప్పేటప్పుడు సహృదయైక వేద్యమే ననీ, అనిర్వాచ్యమనీ, బ్రహ్మానందసహోదరమైన అనుభవము కలిగిస్తుందనీ ఇత్యాదికముగా చెప్పవలసి వచ్చినది.

ఎవడు సహృదయుడు?

అయితే ఎవడు సహృదయుడు?

శ్రీ మమ్మట భట్టారకుడు కావ్యానికి హేతువుగా మూడు సామగ్రులు ఉదాహరించినాడు:

"శక్తి ర్నిపుణతా లోక శాస్త్ర కావ్యా ద్యవేక్షణాత్,
కావ్యజ్ఞశిక్షయా భ్యాస ఇతి హేతు స్తదుద్భవే."

అందులో 'శక్తి'ని వివరిస్తూ—

"శక్తిః కవిత్వ బీజరూపః సంస్కార విశేషః, యాం న వినా కావ్యం ప్రసరేత్, ప్రసృతం వా ఉపహసనీయం స్యాత్." అన్నాడు.

నిపుణతను వివరిస్తూ లోకజ్ఞానమూ, ఛందో వ్యాకరణాది శాస్త్రములూ, గజ తురగ ఖడ్గాద లక్షణ గ్రంథములూ, మహాకవుల కావ్యములూ, ఇతిహాసాదులూ—వీటి విమర్శవల్ల వచ్చే వ్యుత్పత్తిగా నిరూపించినాడు.

అభ్యాసము వివరిస్తూ—

"కావ్యం కర్తుం విచారయితుంచ యే జానంతి. తదుపదేశేన కరణే యోజనేచ పౌనః పున్యేన ప్రవృత్తిః" అన్నాడు

అన్నైన "ఈ మూడూ వేరువేరే కారణాలు కావు. కారణమే. అంటే అన్నీ ఉన్నప్పుడే సాధ్యము"ని ఉపదేశించినాడు

కావ్య విమర్శకుడికికూడా తప్పనిసరిగా ఇవన్నీ కావలసిన గుణాలుగా కనబడుతున్నవి. అటువంటి సామగ్రి ఉన్నవాడే సహృదయుడు. వజ్ర పరీక్ష ఎంత కష్టసాధ్యమైనదో అంతకంటే సహస్రగుణము కావ్యపరీక్ష కష్టసాధ్యమైనది. వజ్రపరీక్షకు ఒక వజ్ర ప్రపంచము బాగా తెలిస్తే చాలును. కాని కావ్య విమర్శకు కావలసిన సామగ్రి అపరిమితమైనది.

మనవి

విమర్శప్రమాణము సర్వవ్యాధినివారిణులని చెప్పే చట్కా మందులవలె సులభ సాధ్యమైనది కాదు విమర్శ చేసేందుకు సమగ్రమైన సామగ్రి మన విమర్శకులకు ఎందరికి ఉన్నదో ప్రశ్నించుకోవలసినదని మనవి చేస్తున్నాను.

ఉత్తమ కళావైదగ్ధ్యంగల వస్త్రాలు

వివిధ హంగుల్లో వివిధ రంగుల్లో
ఉత్తమ కళావైదగ్ధ్యంగల వస్త్రాలు
కనులకు విందుగ, ముట్టుకుంటే మాసిపోతాయేమో
ప్రపంచమంతా ప్రశంసించిన వస్త్రాలు

— మందసోర శాసనము 473 క్రీ.శ.



భారతదేశంలో వస్త్రాలను నేయడమంటే ఉత్తమ కళావైదగ్ధ్యంచేత ఉద్దీపనపొంది అందాన్ని నేయడమన్నమాట. ప్రపంచంలో మరెక్కడా చేనేత ఇట్లా ఒక సృజనాత్మక కళగా, ఇంత విస్తృత రంగంలో ప్రయోగించబడలేదు.

ఈ సుసంపన్నమయిన సంప్రదాయము, డెబ్బది లక్షల నేత పనివారి రక్తంలో జీర్ణించిన సంప్రదాయం, ఆధునిక వస్త్రాలంకరణకు అనుగుణమయిన ఆధునిక నమూనాలు, పద్ధతులు స్వీకరించి మరింత సంపన్నమయింది. ఈనాడు భారతదేశపు చేనేత వస్త్రాలు ఇదివరకెన్నడూ లేనంత అందంగా వున్నాయి. మరింత చక్కని నమూనాలలో, రంగులలో, రకాలలో లభిస్తున్నవి. వీటికి కొత్త ప్రయోజనమేర్పడి ప్రపంచమంతటా వాణిజ్య రంగంలో ప్రవేశం పొందినవి విరివిగా కోరబడుతున్నవి గత సంవత్సరము చేనేత వస్త్రాల ఎగుమతి 14 కోట్ల రూపాయల విదేశీ మారక ధనాన్ని ఆర్జించింది.



అఖిల భారత చేనేత బోర్డు

DA-65/221

తెలుగులో సొగసులు

శ్రీ శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి

[1944 తారణ సంవత్సరాదిసంచికనుండి]

తెలుగుభాషలో వుండే సొగసు, వివరించవలసివస్తే ఒక్క తెలుగు మాత్రమే తెలిసిన మనిషికి శక్యం కాదు. మరికొన్ని భాషలు కూడా రావలెను. నాకు తెలుగుతోపాటు, అంతకంటె కొంచెం హెచ్చే సంస్కృతంలో ప్రవేశం వుంది. యింకేదీ రాదు. నన్ను దీన్ని గూర్చి వ్రాయవలసిందని మా శంభుప్రసాదుగారు కోరిరి. అందుచేత వ్రాయడం తప్పింది కాదు.

యెవరి భాష వారికి సొగసుగా ఉన్నట్లు తోచడం సహజం. వేనవేలే కొన్ని వందల సంవత్సరాలకు పూర్వం అరవవాళ్లమే. (మాశాఖ తోటరవశాఖ) కాని యిప్పటం తెలుగు దేశంలోనే మా శాఖ బ్రాహ్మణులు పెరిగిపోయారు. పేరూరి ద్రావిళ్లు యింకా అంతో యింతో (యింట్లోనేనా) అరవం మాట్లాడుకోవడం ఉండిగాని మా శాఖవారు లేశమున్నూ ఆ జోలి లేని తెలగాణ్యంతో పూర్తిగా మేళవించడంచేత నేను తెలుగువాడనే అయినాను. మా ముత్తాత పరమశివగారు మేలుకోటునుంచి (తిరునారాయణపురం) మా చెళ్ల పిళ్ల కుటుంబం వచ్చినట్లు వ్రాసి ఉన్నారు. చెళ్లము+పిళ్ల కలిసిన సమాసం 'చెల్లప్పిళ్ల'గా మారి తుదకు 'చెళ్లపిళ్ల' క్రింద లోకంలో నిల్చిందన్నారు.

"మ. ప్రవరుల్ గొందఱు మేలుకోటఁ గల చె
ల్లప్పిళ్లరాయుండు... ....స
ర్వ విశేషంబుల స్పర్ధఁ బొంది రిలఁ జె
ల్లప్పిళ్లనా రంచునన్.
తే. గీ. అది మొదలుగాఁగ సకల జనానుమతిని
నిమరిరంగ చెళ్లపిళ్ల వారను సమాఖ్య" (వెంకటేశ్వర విలాసము)

శ్రీ కృష్ణదేవరాయలు కన్నడీయుఁడై కూడా తెలుగునే ప్రేమించినప్పుడు నేను యిన్ని తరాలనాఁటి అరవవాడనైనా తెలుగును అభిమానించవచ్చును. కాని నా అభిమానం అట్టిదికాదు. మొదట నాకు తెలుఁగంటే కొంత ఈసడింపుగా ఉండేది. తెలుగులని అని యెవ్వరేనా అంటే అది నన్ను తిట్టినట్టుగ భావించేవాణ్ణి. తెలుగు పండితుడుగా 13 యేండ్లు బందరు హిందూ హైస్కూల్లో ఉన్నానుగాని ఆపేరు నేనెక్కడా వ్రాసి కొనే లేదు అవధానాలలో (యెవరేనా కోరితే చెప్పక తప్పదు గదా!) తప్ప యితరత్ర మేం తెలుగు చెప్పేవాళ్లం కాము. సర్వాత్మనా మాకు (తి. వెం. కవులకు) సంస్కృత మందే అభిమానం. దాని క్కారణం మేము గురుకులవాసంచేసి చదువుకొన్న విద్య సంస్కృతం కావడమే. యిప్పుడేనా కేవలం తెలుగు మాత్రమే తెలిసి కవిత్వం చెప్పేవారి యందు మాకు—కాదు, నాకు—కొంత నిస్సారమే. ఇటీవలం కొన్ని యేండ్ల క్రిందట నాకు "తెలుగు కూడా గౌరవించదగ్గదే" అనే అభిప్రాయం గలిగింది కాని అది కేవలం తెలుగుకాదు.

తే. గీ. "తెలుగు తెలుఁగని యెద్దాన దిగుచకాని
సంస్కృతమ్మున నిస్సారమున్న హెచ్చు
ఒక్కదానఁ బరిశ్రమ యున్నవారు
దాని; కిద్దానికో! రెంటఁ దగుదురయు." (పాణిగృహీత)

శ్రీనాథాదులవలె సంస్కృత పాండిత్యంతో మిళితమైన తెలుగు చెప్పువారు గౌరవనీయులని మా తాత్పర్యం. సంస్కృతంలో విశేషమైన సాహిత్య విహిత్యం లేని కవులను శ్రీనాథునితో ఎవరేనా పోల్చినా, వారే పోల్చుకున్నా అది నాకు లజ్జను కలిగించును.

క. "కేవల సంస్కృత మర్యా
దావిదులను గేవలాంధ్ర తత్పరులను గా
కేవర లుభయభాషా
కోవిదు లున్నారు దీని గురువులు జగతిన్." (పా గృ.)

ఇవిధంగా కొన్నాళ్లకు అభిప్రాయం మార్చిండగాని యింతమాత్రంచేత తెలుగులో సంస్కృతంకంటె కూడా సొగసెక్కువ ఉండనే అభినివేశం కలిగినట్లు లేదు. శ్రీనాథవిలాసాంధ్రీకరణం నాటికి ఆ యీ యభిప్రాయం మొలక ఎత్తినట్లు ఈ క్రింది పద్యము తెల్పును:

క. "కావ్యముగాని నాటకముగాని మరొక్కటిగాని తెల్గునన్
శ్రావ్యముగా వెలంగదు పురాణము తెల్గొనరించినన్ గథన్
శ్రావ్యతగాంచి యొప్పెనని సంస్కృతముం గని గేలిసేయు....."

దీని తాత్పర్య మేమంటే? భారతాదుల వ్యాసకృతమైన సంస్కృతంలోకంటె కూడా తెలిఁగించిన నన్నయాదులవే హృద్యంగా ఉంటాయని. కారణమేమంటే వినీ వినడం తోనే తాత్పర్యం తెలిసే మాత్రులాడ్గదా తెలుగు? సంస్కృతమా? అభ్యాససాధ్యం. అందుచేత సర్వ సామాన్యంగా ఆనందాన్ని కలిగించదు. "అన్న దాలోచనామృతం" వంటి దన్నమాట. తెలుగో? "ఆపాత మధురం" వేంటది. అంగా సంగీతంవంటి దన్నమాట. (ప్రతి తెలుగున్నూ కాదు. ప్రసాదగుణం కలదైతేనే) విశేషాంశాలు కాకపోయినా ముఖ్య తాత్పర్యం ఏమాత్రం అక్షరజ్ఞానమున్నా వక్కని కవిత్వమైతే తెలిసిపోతుంది చూడండి :

క. "దేవమునులైన యనుజుల
తో వి ప్రులతో రక్షరితో నన్ను యిర.
త్నావాసము చేసెదు ధర
జీవనుఁడ! నీవు ధర్మనిష్ఠిత బుద్ధిన్" (నన్నయ్య)

క. "ఆపద గడవం బెట్టఁగ
నోపి శుభంబైనదాని నొడఁగూర్పఁగ మా
కీ పుట్టువునకుఁ బాండు
క్ష్మాపాలుఁడు నిన్నుఁ జూపి చనియె మహాత్మా." (తిక్కన)

క. "ఈలోకము దుగుఁ గొందఱ
కాలోకము గొందఱకు నిహంబును బరమున్
మేలుఁ గొందఱ కధిప!
యేలోకము లేదు మూని యీఁ గొందఱకున్" (ఎఱ్ఱన)

అయీ మాదిరి పద్యాలు భారతంలో ఎన్నో ఉంటాయి. ఉన్నా నేను దీనిని ఉదాహరించడాని క్కారణం నాకు నోటికి వచ్చి ఉండడమే యివి త్వరగా తాత్పర్యం బోధించి జనసామాన్యానికి ఆనందాన్ని కలిగించడంచేత "తెలుగు సంస్కృతవంగని గేలిసేయు" అని కూడా వ్రాయవలసి వచ్చింది యింకా యిలాటి ఎన్నో నాకు కంఠతః వచ్చి వున్నాయి సుమండీ! నా యీ పెద్ద అభిమానం నాకు ముటుక్కారాలు గూడా తగిలిస్తూ ఉంటుంది. అయినా నేను పిల్లని పెన్నును మానలేదు. పిల్లకి పోటీగా వ్రాసిన నాటిని యీనడిస్తాను కూడా.

అయితే కేవలం సంస్కృతాభిమానులు యీ మాటను (గేలిసేయు) సహించరు. నయిగా తెలుగు స్వచ్ఛ భాష అన్నీ, యేమా అన్నీ, దాన్ని వ డీనట్టు కొన్నప్పుడు ఉన్న రింపనే కూడదన్నీ నిందిస్తారు. అందుకు నేనున్నూ వారిలోనే కలుస్తాను. ముగ్గిపోయిందేమిటి! తర్కం, వ్యాకరణం, వగైరాలలో సంస్కృతానికే ప్రాముఖ్యం ఉన్నది. ఆనందం కలిగించే సందర్భంలో మనకు పుణ్య పాపాలతో సంపర్కిత లేదు. కవిత్వం ఆనందం కోసం పుట్టింది. లభిస్తే పుణ్యం కూడా లభిస్తుందన్నా ప్రధానం ఆనందం. పుణ్యమా! "ఎవ ఏక్షేత్రం ఎం మాముషోగినం."

"అభినవ వసిరు స్నిగ్ధ మాసీరఘర్మం", లేదా "వాళ్ళారేఖ్య శ్రీనివాసతిక్" అనే రచనలో కంటె "వెన్నెలలో గరంగు వలివేడులు" అంటే వెంటనే తాత్పర్యం స్ఫురించి ఆనంద బ్రహ్మాన్ని కలిగిస్తుంది. పూర్వకాలంలో నాటకాలు మన తెలుగుభాషలో లేవు. శాకుంతలం వగైరా కొందరు ఆ భాషలో నిక్కిలి వ్రాదుపైన శైలిలో రచించారు. అందులో శ్లోకం—"యాస్యత్యద్య శకుంతలేతి హృదయం సంస్పృష్ట ముత్కంఠయా" అనేది పద్యాలలో (ఈ కాలంలోకాదు. ఆ కాలంలోనే) ఎందరికి తెలుస్తుందో, ఆనందం కలిగిస్తుందో ఆలోచించండి. "కొండంత మంచి దెండము శకుంతల నేఁడు" అన్న పద్యములో అదే అర్థం త్వరలో గోచరిస్తుందంటే రసజ్ఞులు ఒప్పకపోరు. కొండలు దెండము, కొండలము అవి మాత్రం (వ్యావహారికాలు కావుగనా) జన సామాన్యానికి పట్కన గోచరిస్తాయా అని నిందిస్తారు. అందుకే యేమాత్రమో లక్షణమ్యులుగా ఉండేవాళ్లకే అన్నాను. కట్టెలమ్ముకొనేవాళ్లకు కాదు. ఇప్పటికంటె ఆకాలం చాలా సంస్కృత పాండిత్యమయంగా ఉండేది అని చెప్పేవారితో నేనూ యేకీభవించేవాణ్ణేకాని "ఉద్దామ ద్యుమణి ద్యుతి వ్యతికర ప్రక్రీడ దర్కోపల జ్వాలా జాల కరాళ" అనే శైలిలో వ్రాసిన నాటకాలే చాలా ఉన్నాయి. ఆ యీ నాటకాలు ప్రదర్శించేవాలో లేదా ప్రదర్శిస్తే ఎవరో ఉపాధ్యాయులున్నా, శిష్యులున్నా మాత్రమే ఆడియన్సుగా ఉండేవారనుకోవాలి. వారేనా ఆనాడు ఆ యీ నాటక శ్లోకాల వ్యాఖ్యానాలు చూసికాని తాత్పర్యం అవగతం చేసికొన్నప్పు చూస్తుండేవారేమో! విజయనగరం మహారాజులుంగారు ఆనంద గజపతి భవభూతి ఉత్తరరామచరిత్రాన్ని పండితులచేత ప్రదర్శింపచేశారని విన్నాను. ఆ పట్ల

దింలో తప్ప యితరత్ర ఆ ప్రదర్శనం చూచేవాళ్ళు ఉండరు. ఆ పట్నం పండిత మయం కదా! ఇది విషయాంతరం.

తెలుగుభాష మృదువైనది, మధురమైనది అనడానికి మన తెలుగువాళ్ళం మాత్రమే కాదు. అరవవారున్నా (ఇప్పుడుకాదు) అంగీకరిస్తారు. రాగం అరవవారు తమ సాంప్రదాయకంగా ఆలాపించినా కృతి త్యాగరాయలు తెలుఁగే కదా పాడడం? నానాటి త్యాగరాయలు తెలుగును అభిమానించినవాడు కాదు. మొదట తెలుగు (వెల్నాటి) వాఁడే అయినా కృతి రచనా కాలంనాటికి శుద్ధ అరవవాడు. అలా అయివుండి దీని కున్న మాధుర్యం అరవానికి (తెలుగుతేట, అరవం అద్వాన్నం) రాదనియే రచన యావత్తూ తెలుగులోనే నడిపించాడు. త్యాగరాజ సంస్కృత పండితుడయివుండిన్నీ యే కొంచెమో తప్ప దానిలో రచించలేదు. నిన్న మొన్నటిదాకా అరవవారు ఆ కృతులను పాడి పేరుపొంది వారు. ఇటీవల "స్వస్థాన వేష భాషాభిమతా స్సంతః" అన్న శ్లోకపాదానికి ఉదాహరణంగా మారినట్లు వినికిడి.

తెలుగుభాష చాలావఱకు సంస్కృత ప్రాకృత భాషలనుండి పుట్టిన విక్రృతి. కొంత అరవమునుండి దిగినది కొంత కన్నడం. కృష్ణదేవరాయలు కర్ణాటరాజు (వారి పూర్వులు తెలుగువారైతే కానివ్వండి) గదా? ఆఁతఁడేమన్నాఁడో చూడండి:

ఆ. వె. "తెలుఁగదేల యన్న దేశంబు తెలుఁగేను
తెలుఁగు వల్లభుండ తెలుఁగొకండ
యెల్ల నృపులు గొల్వ నెఱుఁగవే బాసాడి
దేశభాషలందుఁ దెలుఁగు లెస్స."

ఈమాట తెలుగుదేశంలో కృష్ణాతీరంలో శ్రీకాకుళంలో వుండే దేవుడన్నట్లు రాయలు వ్రాసినాఁడు. ఆయనకు అరవం, కన్నడం, ఉరుదు, సంస్కృతం, మహారాష్ట్రం ఇన్ని భాషలేనా వచ్చి ఉండాలి వీట్లన్నిటిలోనూ తెలుఁగే మంచి మృదువైనది యని ఆయన తాత్పర్యం. నేను మందసా సంస్థానానికి వెళ్ళినప్పుడు ఆ రాజాగారు మంచి పాండిత్యం సంస్కృతంలో ఉండిన్నీ నావల్ల వసుచరిత్రను ప్రత్యేకించి కోరి శ్రద్ధగా విన్నారు. శ్రీ జయపురం మహారాజాగారు (విక్రమదేవవర్మ) ఓడ్రం, సంస్కృతం నగయిరా లలో విద్వాంసులై యుండి తెలుగు రచనకే ప్రాధాన్యం యిచ్చి నాటకాలు నగయిరా వ్రాసినారు. శ్రీనాథుఁడు "గౌడ డిండిమభట్టు కంచు ఢక్క" పగులు గొట్టించింది సంస్కృత భాషా పాండిత్యంవల్లగాని తెలుగులోఁ గాదు. అట్టి పుడ్డోలవు సంస్కృత కవిసార్వభౌముఁడు రచించిన కావ్యములన్నీ తెలుగులోనేకాని మచ్చుకి కూడా ఒక్క సంస్కృతశ్లోకం ఉన్నట్టూ, విన్నట్టూ లేదు. యే కొన్ని శ్లోకాలోవున్నా అవి ఆయన్ని సంస్కృత భాష కవిని చేయనేరవు పైఁగా ఆ మహాకవి యీలా అన్నాడు. "నా కవిత్వంబు నిజము కర్ణాట భాష" అన్నాడు. (కర్ణా+అటతి') నని కింపైన తెలుఁగన్నమాట.

అచ్చతెలుగు వ్రాస్తామని కొందఱు ప్రారంభించి కుమ్మరి కుండలు కొత్తవి నిర్మించినట్లు క్రొత్త మాటలు నిర్మించి రచిస్తే తెలుగు పూర్తిగా స్వరూపాన్ని గోలుపోయి కోడుభాషగా పరిణమిస్తుంది. అవసరమైనప్పుడు తత్సమ పదాలు చేర్చుకోవ డమే న్యాయాదులకు యిష్టం. కొందరు అచ్చ తెలుగు మాత్రమేకాక పరోష్ఠ్య, నిర్వ చన అని కూడా నియమం పెట్టుకుంటారు. ఇవన్నీ రస స్వరూప మెఱుఁగని వారి పోక డలు. "పాఠ్యేహి రసో యథాతథం కవిభిః." అప్రయత్న సిద్ధంగా వచ్చిన శబ్దచిత్రం తప్ప కవిత్వంలో యితర శబ్దచిత్రం కూడా హృద్యం కాదనియే నా అభిప్రాయం. ఇందుకు లాక్షణికులు వ్యతిరేకించరు.

ఉ. "భారత భారతీ శుభ గభస్తి చయంబులు"
మ. "కురువృద్ధుల్ గురువృద్ధ బాంధవు లనేకుల్"
మ. "మదమాతంగ తురంగ కాంచనలసన్మాణిక్య గాణిక్య"
ఈవిధంగా నన్నయ్యకు అప్రయత్నసిద్ధంగా శబ్ద చిత్రం దొర్లుతుంది.

మ. "బహు రత్న ద్యుతి మేదురోదరదరీ. ......పారత గ్రాహాంధేందిరదిర తుంది లంబు లివి మత్స్యాంతార సంతానముల్"

మ. "అకలం కౌషధ......ఉద్దండ గండక వేదండ వరాహ వాహినీ ఖడ్గ వ్యాఘ్రము"

నన్నయ్య తర్వాత మళ్ళా పెద్దన్నగారికే యీ సంస్కృత ధారలోంచా శబ్దచిత్రం దొరలడం. నాకు నన్నయ్య చుట్టం కాఁడు. అతణ్ణి నేను మిక్కిలిగా మెచ్చుకొన్నం దుకు నాకు ఒక మునలి తిక్కన్నవల్ల చాలా తిట్లు తగిలాఁయి. ఆయితేమాత్రం యేలా మానేది? శాంతం పాపం!

మన చరిత్రలోవున్న శబ్ద చిత్రాలు ప్రయత్న పూర్వకాలుగాని సహజాలు కావు.
సీ. "మందయానము నేర్పు విందిందిర రాజీవ రాజీవ రాజ వ్మరారరాజి"
సీ. "అలినాలినాసాంగ నలినాననదనంగ తులనాధికాళంగ దోఃప్రసంగ"

అయీ విషయం చాలా మునలి వాళ్ళలో కూడా కొందఱే చర్చించ తగ్గది. తక్కిన కొందఱు ఆ యీ కవులను యీసడించినట్లభిప్రాయపడతారు. యేం చేసేది? ఆ యీ కవులు యెంతటి పండితులూ, యెంత కష్టించినవారూ కాకపోతే అలాటి (అవా) యమకం కుదురదు. అది నిజమే. రసజ్ఞులకు కవి తన ప్రతిభను తెల్పుదుచేసే గాని, కష్టం తెలియఁగాకేసిగాని ప్రయోజనం లేదు. రచనలో రస మెంత యున్నదో యోజ్ఞులు చూస్తారు. పైకి డాబుగావుండి తీరా పెడదీస్తే "గుడ్డలు రైకలోపలం బ్రోవి తీసన్న అక్కుటిన లింజము"గా పరిణమించే శబ్ద చిత్రం మృదంగాది ధ్వనిలాఁవుండి అర్థికులకు హాయిని గలిగించదు. అర్థంతోగాని, శబ్దసౌష్ఠవంతోగాని నిమిత్తంలేనిది గానంగాని కవిత్వం కాదు. ఆచార్య గోవర్ధనుఁ డేమన్నాఁడో చూడండి: "కి మపభ్రంశే న భవతి గిరస్య". అపభ్రంశము వ్యాకరణ రీత్యా తప్పయితేనే కాదు, సమంజసమైన అర్థం లేకుండా ఉండేది కూడా ఒక విధమైన అపభ్రంశమే. ఒక మహాకవి—

"మ రారే! మురారే! మురారే! మురారే!
తవా హం తవా హం తవా హం తవా హం"

ఇదేమాదిరిని నాల్గు చరణాలున్న పూర్తి చేశాఁడు సందర్భం ఏమిఁటో దీని కర్థం చెప్పవలసివస్తే ఒక్కొక్క పదానికి నాలుగర్థాలు చెప్పడానికి నిఘంటువు తిరుగ వేయవలసి వస్తుంది. సందర్భం తెలిస్తేనో? యేమీ లేదు "వల్లగింజలోటి బియ్యపు గింజ!" బ్రహ్మదేవుఁడు నాలుగు మొగాలతోనూ విష్ణుమూర్తిని స్తోత్రం చేశాఁడంటే సరిపోతుంది. యింకొక తెలుగు కవి నాల్గు చరణాలా యిట్లే చిత్రించాఁడు. "సీ. సారంగ మదహారి సంపన్నత సహించు ఘనసార సన్నాయ కడు రహించు'. తేటగీతిలో యేవో అవ యవాలను పేర్కొన్నాఁడు దీని సమస్యయానికి సారంగ శబ్దానికిన్నీ ఘనసార శబ్దానికిన్నీ నిఘంటువుఁలోవున్న అర్థాలు చూచుకొంటే, నిమాత్రం అక్కరజ్ఞానమున్నా చాలు.

ఈ మాదిరి కవిత్వాలు "తనకు నాల్గు నిఘంటు పదములు వచ్చుననుచు ఇదిమందికిని దెలుపంగ" నైకి నచ్చునేకాని రసజ్ఞుల ఆమోదానికి పనికిరావు. ముల్లా యేమంది? "మూఁక చెవిటివారి ముచ్చటదియు" అని సాహసించి పలికింది. ఆమాట చాలా గౌరవించతగ్గది. కవిత్వమున్నది ఎందుకు పుట్టిందంటే? తన అభిప్రాయాన్ని పరులకు తెల్పడానికి కదా! అలా తెల్పడంలో కొందఱు నీలయిఁంతలో సులభ శైలిలో తెల్పుతారు. కొందఱో? కఠిన శైలిలో తెల్పుతారు ఈ రెండు పక్షాలలోనున్నా ఋషులు శైలినిబట్టి విచారిస్తే తేలిక శైలిలో తెల్పడమే ఆదరణీయంగా కనపడుతుంది.

"రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్।
అయోధ్య మటవీం విద్ధి గచ్ఛ తాత యథాసుఖమ్" (రామాయణం)
"ధర్మ క్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః।
మామకాః పాండవాశ్చైవ కి మకుర్వత సంజయ!" (భారతము)

యేమాత్రం సంస్కృత విభక్తి జ్ఞానమున్నా పై శ్లోకాలు తాత్పర్యం అవుతాయి. తెలుగులో కూడా యీలాటి శైలికే గౌరవం మనకి పువంబ్యమవుతూన్న తెల్గు పుస్తకాలలో ఆముక్తమాల్యద చాలా కఠినపాకంలో ఉంటుంది. దానిలో కూడా కొన్ని తేలిక శైలి పద్యాలు ఉండబట్టే దానికి కొంతముట్టుకేనా వ్యాప్తి కలిగింది. కొంచెం మచ్చుచూపుతాను:

తే. గీ. "సంగతియె యోయి? యినుమంత టెంగణావు
తత్త్వ నిర్ణయవాదంబు తరమె నీకు
వాడిచేనియు నద్దు మొత్తో యనంగ
లింగమును గట్ట కుడుగ మెలంగి వాడువు"

ఈ ఘట్టంలో మరికొన్ని పద్య రీలాటివే ఉన్నాయి విస్తరభీతిచే వృత్తించి వదలుచున్నాను. ఇతర ఘట్టాంలో కూడా యించుమించుగా యీలాటి తేలిక శైలి ఉండబట్టే ఆముక్తమాల్యద పేరు శాశ్వతంగా నిల్చింది. (1) "ఆ నిష్ఠ నిధి గేహ సీమ" (2) "గృహ సమ్మార్జనమో, జలాహరణమోఁ......సుహరీ! వాదము లేల? లేరె యితరుల్ నీలింకుం బాత్రముల్" (2) "తం పక్షస్స్ఫుట గ్రుక్కి బాతువులు" ఈలా టివి చాలా ఉన్నాయి. బహుతు వర్ణనలు, అలంకారాలతో గ్రంథాన్ని పెంచినా స్వభావోక్తి లుండడంచేత రాయల కవిత్వానికి విద్వల్లోకంలో మంచి పేరు ఉంది.

(1) "మే కెరువుస్ గుంపటి మంచ మెక్కిరి ప్రభుత్వైవ కాప్తి రె ధ్యక్షుడిన్"
(2) "మట్టి మిద్దెంవారికి మరుపాలకు వెంత బాసిన వారికి విదుర చెడియె"

అయీ పుంటంకింపులు వర్ణనలును వర్ణనలలోనివి.

యింతవరకు వ్రాసిన సంగతులు తెలుఁగుకూ, సంస్కృతానికీ కూడా వర్తి స్తాయి. కేవలం తెలుక్కే సంబంధించేవి కొన్ని ఉన్నాయి. అందులో ఒకటి మృదుత్వం. ఇది సంస్కృతంలో లేకపోలేదుగాని తెలుఁగులో ఎక్కువగా చూడవచ్చును.

చ. "వరఁ బడియున్న బక్కచికవం బురుణించుచు నన్నపైఁటలో
నం బిగిగుబ్బదోయి కసు పండువు సేయఁగ మోడ్పుఁ జేతు లౌ
దలను ఘటించి మ్రొక్కిడి సదంబడి మెల్లన డాయఁబోయి తొ
య్యలి నిబిడంతి దోయిట సుహాయస మాయన కిచ్చి యిట్లనన్"

గుఱుతుంచిన రెండు పదాలుతప్ప పై పద్యంలో సంస్కృతపదం లేదు. అందు చేత పద్యాని కంత మృదుత్వం వచ్చింది. ఆ రెండిటిలో 'ఉపాయసం' అనే పదం తెలుఁగు పదంలాగే ఉంటుంది. కైశికీ వృత్తికి ఉదాహరణంగా యిచ్చిన "జితమ్మదన విలాసం కాళ తీయాస్వయేందుం" లోనైన శ్లోకాం కూడా యింత మృదుత్వం వున్నా దీనంత ప్రసాదగుణం దానిలో రావడానికి అవకాశంలేదు అభ్యసిస్తేగాని రాని భాషకదా అది? ఇది ఉగ్గుపాలతో వచ్చేది.

గిడుగు వంతులుగారి వాదానికి నేను కొంతకాలం కేవలం వ్యతిరేకినై ఉండి కూడా సుమారు పదిపండ్రెండు యేండ్లనుండి కొంత అనుకూలుణ్ణిగా మారడని క్కారణం తగినంత పాండిత్యంలేని రచయితలు తమ అభిప్రాయాలు లోకానికి తెలు పుడు చేయడానికొక అవకాశం ఉండడం యుక్తమనియ్యేనే. కొన్నాళ్ళు పత్రికలలో నా రత్నం దుగ్గిరమంచి వ్యాకరణ యుక్తంగానే ప్రకటిస్తేనేగాని బాగుండదనుకొనేవారు.

ఆయన ధర్మమా అని ఇటీవం ఆ పీడ వదిలింది. ఇప్పుడు సంపాదకీయం కూడా వ్యావహారికంలోనే వ్రాసినా లోకం ఆమోదిస్తూనే వుంది. విషయాంతర మేతత్.

యిక తెలుగులో మాత్రమే రాదగిన సొగసులు కొద్దిగా చూపుతాను.

తే. గీ. "విమల మధుర మహోహర వృత్తి నెంయు
వారి బోడగవ......" (వసుచరిత్ర)

యిందులోవున్న 'వారి' శబ్దము ఒక పక్షంలో సంస్కృతం. యింకొక పక్షంలో శుద్ధ తెలుగు. ఒక పక్షంలో 'వారిన్' అని యేక వచనం. వేరొక పక్షంలో 'వారిన్—వారలను' అని అర్థం గనక బహువచనం. ఈ శ్లేష సంస్కృతంలో వచ్చేదికాదు. ఇంకొకటి చూపుతాను:

తే. గీ. "తమ్ములు వదానుజమ్ములై తవరణోలు." (వసుచరిత్ర)

దీన్ని సంస్కృతీకరించవలసివస్తే కంఠం,పట్టుకుంటుంది. 'తమ్ముడు' అనే దాని బహువచనం 'తమ్ములు.' 'తమ్మి' అనే దాని బహువచనం 'తమ్ములు.' దీన్ని అతి ప్రయాసమీద సంస్కృతీకరించవలసి వచ్చింది. యేలాగంటే—

"కనిష్ఠ సముదాయః తత్పాదకమీయాన్ కిమ్"

కనిష్ఠ శబ్దానికి 'తమ్ములు', అనే అర్థం సులువుగానే వస్తుంది. గాని 'పద్మములు' అనే అర్థం రావడం కష్టం. క్లిష్టమీదగాని రాదు. "కే—ఉదకే, నిష్ఠా స్థితిః యేషాం తాని కనిష్ఠాని, పద్మానీత్యర్థః" ఈవిధంగా మార్చి యేలాగో బయటపడవలసి వచ్చింది మాకు వేంకటగిరి సంస్థానంలో. తెలుగులో ఎంతో సులువుగా 'సోదరులు, పద్మములు' అనే ఉభయార్థాలు వచ్చి హృదయంగమంగా ఉన్నాయి. ఈ గీతంలోనే చక్రపదం వగైరాట్ని (చక్ర మేల్పాటి గాయోలు ఐముసరమకు ప్రసవములు గోర్ల మిసువులై యెపంగ దోలు), ప్రసవపదం వగైరాట్ని శ్లేషించినవి ఉన్నాయిగాని అవి ముక్కస్య ముక్కార్థః (కాజట్ట—కమక, కమక—కాజట్టవలె) చేస్తే చిక్కులేదు. ఈ తమ్మిం శ్లేష ఆమాదిరిది కాదని అనుభవజ్ఞులు గుర్తిస్తారు.

శ్లేషదాకా యెందుకు, జాతీయంగా మాట్లాడవలసివస్తే మాత్రం తెలుగులో వచ్చే సొగసు సంస్కృతంలో వస్తుందా? మచ్చు చూపుతాను కొంచెం:

క. "వీరెవ్వరు శ్రీకృష్ణులు
గారా? వీరెన్నడును వెన్న గారలు కవా?
చోరత్వం బించుకయును
నేరరటు? ధరిత్రి నిట్టి నియతులు కలరే?" (భాగవతం)

యిక్కడ పోతన్నగారు బహువచన ప్రయోగం చేసి తెచ్చిన సొగసు సంస్కృతంలో వస్తుందా? యేమి, యెందుకు రాదు? సంస్కృతంలో మాత్రం బహువచనం (శ్లో. ఏతే శ్రీ కృష్ణ న హి హా) లేదా అంటే జవాబు చెప్పడం కష్టం. 'తేభ్యో మహద్భ్యో నమః'. దశరూపకంలో యేమన్నాడు? "తస్మై నమః స్వాదు పరాజ్ముఖాయ" అనలేదా? అయితే దీనికి మార్గదర్శకుండెవడు పోతన్నకు? నన్నయ్య. అతడు సీతయంలో మిళితమైన హాస్యరసంలో—

క. "వీరెవ్వరయ్య? ద్రుపదుని
పౌరోహిత్య యిట్టు కృపణులై పట్టవడన్
వీరికి వంపెనె? యిపుడు మ
హారాజ్య మదాంధకార మది నాపె నాకో" (భారతం)

అని యెత్తిపొడుపుగా, జాతీయంగా చిత్రించాడు. పోతన్నగారు వాత్సల్యరస మిళితమైన యొక విధమైన కోపరసంలో వినియోగించారు. నన్నయ్య వాల్గో చరణంలో వాత్యం వేశాడు అంతః స్థిత కోపాన్ని. పోతన్న యానత్తూ గుంభితంగానే నడిపించాడు. యేదో మహోధారలో రచన సాగుతుంది. ఈ వివార లేశాంకు తిరిక ఉంటుందా? మహాప్రవాహంలో గ్రంథకర్తల కెక్కడ తీరుతుంది?

లోగడ ఉదాహరించిన "రామం దశరథం విద్ధి" అనే యీ శ్లోకానికి వ్యాఖ్యాతలు ఎన్నో అర్థాలు వ్రాశారు. అవి గ్రంథకర్తకు—వాల్మీకికి అభిప్రేతములని యెవరనుకుంటాడు? వివిధమైన శ్లేష లేకుండానే తెలుగులో వచ్చే సొగసులు చూపడం మనకు ప్రస్తుతం. "వచ్చినవాడు ఫల్గుణుఁ డవశ్యము గెల్తు మనంగరాదు" ఈ పద్యం సంస్కృతీకరణం చేసేయెడల యీ 'సొగసు' వస్తుందా? "ఫల్గునో ద్య సమాయాతః" అనిగాని, "ఫల్గునస్తు సమాయాతః" అని గాని మారిస్తే అర్థం మటుకు వస్తుంది గాని దానిలో వుండే సొగసు రాదు.

ఆ యీ సందర్భాలనుబట్టి పరిశీలిస్తే తెలుగుభాష మృదుత్వానికే కాదు; మరి కొన్నిటికి కూడా తనకు మాతృభాషగావుండే సంస్కృతాన్ని అతిక్రమిస్తుందేమో అని నే ననుకుంటాను. ఆ యీ కారణాన్నిబట్టే కాకపోతే వాల్మీకి వ్యాసులంటే యే విషయంలోనూ తీసిపోని శుద్ధ 'బహుమేయత్వరుఁడు' నన్నయభట్టేమి, తిక్కయ్యాదులే, అధికుడో అయిన శ్రీనాథభట్టేమి సంస్కృత విద్వాంసులు "ఆంధ్ర భాషామయం కావ్యమయోనయ విభూషణమ్" అని యీసడించే తెలుగులో, లేదా తెలుగులోనే గ్రంథాలు వ్రాసి పూరుకుంటారా? నాకు కొంతకాలం గతించాక కలిగిన "సంస్కృతమ్ము గని తెలుగేయు" అనే అభిప్రాయం వారికి మొట్టమొదటనే కలిగి ఉండాలి. పరిశుద్ధత తోయురాలు తెలుగులోకంటె సంస్కృతంలోనే ఉండనివ్వండి, రసానికి, పరిశుద్ధికి చాలా దూరం. శృంగారరస ప్రవర్తనకు కూడా అనువాది కర్మకలాపం ఉందిగాని లేక పోలేదు. ఆ పద్ధతిని పగటి సమావేశం పొత్తిగా దూష్యం. భవభూతి—అగుగాక. కాళిదాసుగారి శాకుంతలంలోవుండే శృంగారం ధర్మశాస్త్ర విరుద్ధం. పరాశరుని శృంగారం కూడా డిటో. శాకుంతలంలోని శృంగారరసం ధర్మశాస్త్ర విరుద్ధమని ఆక్షేపించిన వారిని నే నెఱుఁగుదును. వారికి నమస్కారం. కవులకు రసమే ప్రధానం. "సాధ్వీహి లజ్జాయుతాతథం. కవిభిః" కొనసాగకపోతే మానిండిగాని పరూథిని ప్రవరుల శృంగారమున్నూ మిట్టమధ్యాహ్నమే. ఆ శాస్త్రంలోని దానిదే, దీనిది దీనిదే. సంస్కృతానికి సమగ్రమైన వ్యాకరణం వుంది. తెలుక్కి లేదు. దీనిలో నానా చెత్తా చెదారం చేరింది. చేరుతూవుంది యింకానూ కలగూరగంపలా ఉంటుంది ఈ భాష; అయినా మాధుర్యం హెచ్చు. అందుచేత విప్రు కూడా కడిగే వైశ్వదేవపరులు నన్నయాదులు దీనిలో ప్రవేశించారు. అంతకు పూర్వులే అని తోస్తుంది శైవకవులు రచన—పాల్కురికి సోమనాథుని ద్విపదలో ఉండే భాష చాలా బాగుంటుంది—సంస్కృతంలో చాలా వృత్తాలు వున్నా అనుష్టుప్ శ్లోకాలతోటే మాటికి తొంభైపంతులు పురాణాలు ప్రవర్తించాయి. ఆ శ్లోకానికి దీటయినది తెలుగులో ద్విపద ఒక్కటే కనపడుతుంది. శైవకవి సోమనాథుని రచన సర్వమూ ద్విపదలోనే. నన్నయమాత్రం ద్విపద ననాదరించాడు. రంగనాథాదులు ద్విపదకు ప్రాధాన్యం యిచ్చారు. శ్రీనాథుఁడు వెక్కిరించాడు.

కొన్ని సొగసులు సంస్కృతంలోని తెలుగులో తిమ్మిరావడానికి సాధ్యపడవు. మచ్చు చూపుతాను—హర్షుడు బాణమహాకవిని రిడాలాపురుషుఁడని విసివున్న కారణం చేత 'భుజంగ' అని భావోర్చితంగా, అనాదరంగా సంబోధించాడు. దానిమీద బాణుఁడు "కా మే భుజంగతా" అని యెదురుకొని ప్రశ్నించాడు. ఇక్కడ "కా—మే—భుజం—గతా" అని ఒక విఱువు. కామే భుజంగతా" అని ఒక విఱువు. అర్థాన్ని మీరే మాచుకోండి సులువే. ఈ విఱువులు తెలుగులో తిమ్మిరావడం యెంతటి మహాకవికిన్నీ పున్తకాపేక్షే. యీలాటి వింకా సంస్కృతంలో "చేతో వలం కామయతే", "అవంగతం తుకం" "అలంఘనం" మొదలైనవి తరపరంపరగా ఉన్నాయి. ఇవి తెలుగులో రమ్మంటే రావు. వీట్లనే జతుకాష్ఠ శ్లేష అంటారు. "ముంచ మానం దినం ప్రాప్తం నేహ నందీ హారాం తకే" ఈ వక్రోక్తికిగాని, "కేధార పోషణరతాః కేదార పోషణరతాః" ప్రశ్నోత్తరాలు రెండూ వకటిగానే ఉండే యీమాదిరి శ్లోకాలుగాని ఆంధ్రీకరించడం ఘటించదు. కనుకనే యీలా అనవలసి వచ్చింది:

మ. "జతుకాష్ఠక్రియ నొప్పు సంస్కృతపు శ్లేషల్ తెల్గులో మార్చ మా
మతికిన్ శక్యమటంచుఁ దోఁచ, దిఁక, మా మాటట్టులుండంగను
న్నతులై పేరును గాంచినట్టి యల శ్రీనాథుఁడు లిప్పట్టున
న్నతు లర్పించిరి నిక్క మియ్యది ప్రమాణంబుల్ తదుద్గ్రంథముల్."
(మా 'శ్రీనివాస విలాసం')

ఒక భాషలో వుండే సొగసులుగాని, శ్లేషలుగాని మరొక భాషలో రావాలంటే సుఖ సుఖాల రావని అందఱూ యెఱిఁగిందే. దాన్ని బట్టి విశిష్టత్వం చెప్పవలసి ఉండదు.

చ. "తెనుఁగును గొన్ని వంగతులు తియ్యనివై యలరారు సంస్కృతం
బున మఱికొన్ని వంగతులు ముద్దులు మూటలు గట్టుఁగాఁ గొం
దును మఱియందుమన్ సొబగుతోఁ దులఁ దూఁగును గొన్ని వంగతుల్
వసిగొని చెప్పనేల? యిది పండితవేద్యము గాకయుండునే?"
(మా 'శ్రీనివాస విలాసం')

పై పద్య తాత్పర్యాన్నిబట్టి యే భాషలో అంద చందాలు ఆ భాషవే అన్నీ, పరివర్తన చేయడంలో అవి రావడం దృశ్యా దృశ్యమన్నీ చదువరులు తెలిసికోఁగలరు.

ఇంకొక విశేషం. ద్వ్యర్థి కావ్య రచనకు తెలుగులో కొంత సులువు కనపడుతుంది. "సీతను నే విడుఁగ నేఁగున్"—ఇది 'లంకా విజయం' (రావణ దమ్మీయం) లోనిది. ఒక పక్షంలో "సీ? తనునే" అనిన్నీ, ఇంకొక పక్షంలో "సీతను— నే—విడువంగన్" అనిన్నీ విఱుగుతుంది. ఇది సంస్కృతంలో రమ్మంటే వస్తుందా? రాదు వసుచరిత్రలో—

క. ......అఘహరుడును లే
నగవారికి వందన నా
నగవారికి నేల యెసఁగె నర్మజాయ."

"ని నగవారికి—ని శత్రువులకు, ఆ నగవారికి" అని సామాన్యంగా తోఁచే అర్థం. అంతరార్థమో? "అనగ (నది) వారికి (ఉదకమునకు)" అని. గిరికాదేవి భక్తి మతిపడి కూఁతురు గదా?

యీలాటి సొగసులు చాలా ఉన్నాయిగాని, ఆ యీ స్థలాలలో విస్తరించి వ్రాస్తేగాని చదువరులలో చాలామందికి అవగతంకాదు.

తే. గీ. "ఎందు వేటు రారె? యితరు లేమనుతో
దార సంగ సుఖము తప్పు ద్రోచి లకుచు......" (రాఘవ పాండవీయం)

ఈ పద్యంలో రామాయణార్థం చెప్పేటప్పుడు "ఏమనన్—మతోదార (మత ఉదార) సంగసుఖము" అనిన్నీ, భారతార్థంలో "ఏ మనమతోన్—దార సంగ సుఖము" అనిన్నీ విఱుగుతుంది. ఈ సొగసు తెలుగు భాషకేగాని సంస్కృతానకు సంఘటించదు. సంస్కృతంలో వున్న నైషధాన్ని శ్రీనాథుఁడు తెలిగించి ఎక్కువ రసం కలిగించాడు. అనాని క్కారణం భాషే అని నే ననుకుంటాను.

సీ. "పలిన సంభవు వాహనమువారువంబులు
కొలముసాములు మాకుఁ గువలయాక్షి
పడలేటి బంగారు బరువాంబులు తూండ్లు
భోజనంబులు మాకుఁ బ్రావుఁబోఁడి

స్వర్గలోకముదాక సకల లోకంబులు
నాటపట్టులు మాకు నబ్జవదన
మధురాక్షరములైన మా మాటలు వినంగ
నమృతాంధసులు యోగ్య లనుపమాంగి
తే. గీ. భారతీదేవి ముంజేతి పలుకు చిలుక
సమదగజయాన సబ్రహ్మచారి మాకు
వేదశాస్త్ర పురాణాది విద్యలెల్ల
దరుణి వీయాన ఘంటాపథమ్ము మాకు"

ఆ యీ పీసంతో అయిదారో, యెడెనిమిదో శ్లోకాల తాత్పర్యం కలిగి ముద్దు పేసే యిలిద్ది తయారు చేశాడు శ్రీనాథుడు. సంస్కృతంకంటే ఎంతో సొగసుగా వుంది. ఆ సొగసు చాలా భాగం భాష వాసతే. కొంత రచనలో కూడా ఉంటుంది.

రచనా ప్రౌఢిమ యెఱుగని విమర్శకులు 'విద్యలెల్ల ఘంటాపథమ్ము' అన్నచోట శంకిస్తారు వారికి "వేదాః ప్రమాణం" అన్న సాంస్కృతిక ప్రయోగ సాదృశ్యంగాని, "గొల్లం(డ గుబ్బ పాలిండ్ల పాక్షి" లోనైన పిల్లలమఱ్ఱి వగైరాల ప్రౌఢ ప్రయోగాల సొగసుగాని తెలియదనుకోవాలి.

యెంత రసవత్తరమైన శ్లోకాన్నైనా తెలుగులో పెట్టి రసం తేవచ్చుగాని తెలుగులోనే మంచి పోకడలో వున్నదాన్ని సంస్కృతంలో పెట్టి రసం తేవడం కష్టసాధ్యం. చూడండి:

శా. "నానా గాయన గాయనీజనుల గానం బుర్వి నాలింపమో
నానాట న్నగభేదినీటఁ గల గంధర్వాప్సరోగానవి
ద్యానైపుణ్యము లెన్ని యేని వినమో? లంద్రైన వింద్రైన విం
త్రైనాదం బొడఁగూర్చు నే మదికి నిట్లానంద సందోహమున్."
(వసుచరిత్ర)

ఉ. "ఎన్ని భవమ్ములం గలుగు నిక్షుశరాసన సాయకవ్యథా
ఖిన్నత వాడినత్తఱియ నేలఁ గసోయము యాంది చూడ్కులన్
విన్నఁ దనంబు దోఁచు గనువేడుకనుం బయిగాలి సోఁకినన్
వెన్నవరెం గఱంగు నలివేణులు గాఁగటఁ జేర్చు భాగ్యముల్"
(మనుచరిత్ర)

చ ప్రకటజితేంద్రియుల్ మును పరాశర కౌశికులంతవారు స్త్రీ
లకు వశు లంతకన్న మిగులన్ ధృఢమౌ మనికన్న బిగ్గఁగ
ట్టుకొనఁగ నీతఁ డెంత శుకుఁడో? హనుమంతుఁడొ? భీష్ముఁడో? వినా
యకుఁడొ? తలంచుకో నరసిజాయతలోచన! నెమ్మనమ్మునన్"
(వైజయంతీ విలాసము)

శా. "గంగా సంగము మెచ్చనేమనని? మదిన్ గావేరి దేవేరిగా
నంగీకార మొనర్చునే? యమునతో నానందముం బొందునే
రంగత్తుంగతరంగ హస్తముల నా రత్నాకరేంద్రుండు నీ
యంగం బంటి సుఖించెనేని గుణభద్రా! తుంగభద్రా నదీ.

చ. మదభసలాళివంటి కచమా? మృదురంభలవంటి యూరులా?
కదలని మించువంటి తళుకా? విరిబంతుల వంటి గుబ్బలా?
మదన దరంబువంటి గళమా? ముకురంబులవంటి చెక్కులా?
మదవతి జవ్వనం బమృత మాధురి సేయదె యెంతవానికిన్?"
(యామినీ పూర్ణతిలక)

శా. "ఎందు న్మర్మము లెత్తి మాటకిఁ దుటాయించుం గసు ర్పల్కటా
రించున్ జన్నవసైఁ జెఱంగు వలపూరించు న్నగించుం బ్రశం
సించున్ మించు మనోవికారములు సూచించున్ మరుల్ వెంచు న
మ్మించుంబోఁడి స్వభావమో? లతని నమ్మించం బ్రయత్నించుటో?"
(శ్రవణానందము)

యీలాటి వెన్నో తెలుగులో వున్న పద్యాలు సంస్కృతీకరించవలసివస్తే దీనిలో వున్న అందచందాలు రావడం దుర్ఘటం యెంతటి మహాకవికైనా సరే ఈ విషయం పుస్తకాపేక్ష. అది కవిలోపం గాదు. ఆ యా భాషలం దుండే సహజ గుణమే అలాటిది. దీనికి ముఖ్యకారణం ఏదీ వినడంతోటే, మాతృభాష గనుక— తెలుగు—ఎంతో యెంతో అర్థం తెలుస్తుంది సంస్కృతం అలా బోధించదు.

ఏతావన్మాత్రమే కాదు తెలుగులో శ్రవణ కటువుగావుండే ఒత్తక్షరాలు లేవు. సంస్కృతంలో ప్రయత్నించి చెప్పాలంటే (శ్లో. నజల జలదనీలం వల్లవీకేళిలోలం) మృదువుగా చెప్పవచ్చునుగాని సహజ తెలుగు కున్నంత మార్దవం కల పదాలు ఉండవు. అచ్చ తెలుగు పదాలతోటే యావత్తు రచనా సాగించాలనే దీక్షం పెట్టుకుంటే ఆ రచన దుర్బోధంగానూ, కటువుగానూ ఉంటుంది. ఎందుచేతనంటే ఆ రచనలో నుడి భాషకాక కొంత కృతకభాష పడుతుంది. అర్థం బొత్తిగా తెలియని యూరోపి యనులు కూడా తెలుగు చదివించి ఆనందించడం నేను యెఱుగుదును. తత్సమ పదాలు కలిసినా అవి తఱచు తెలుగులో వాడుకొనేవిగా వుంటే తెలుగుకు వున్న మాధుర్యాన్ని చెడగొట్టవు. లోగడ ఉదాహరించిన "లేమసమున్నైన యసజాంతో" అనే నన్నయ్య గారి కంద పద్యంలో యే కొంచెమో తప్ప తక్కిన యావత్తూ తత్సమపదాలే అయినా అర్థం ఝడితిగా స్ఫురించడంచేత అవన్నీ అచ్చ తెలుగుగానే పరిణమించినట్లయినది.

క. "సంజయ! విరథుండయిన భ
వంజయుఁడు జేరికిం గొనఁడు కర్ణుం డిం
ద్రుం డెనకియైన గెల్తు న
సుం జన్నెనె? యట్టివాఁడునుం గయ్యమునన్" (తిక్కన)

క. "కరుణా విరతులు ధర్మ
స్వరూపు లింతకు ఎదీయ జనకుల చనుదెం
తురు వారు వచ్చి నీ కి
చ్చెదరని పాణిగ్రహణము సేయుము నన్నున్" (నన్నయ)

పై పద్యాలలో ఉభయయిన్నూ ఉభయ భాషలు యించుమించు సమంగానే వాడినా అర్థం త్వరగా స్ఫురించడమనే ప్రసాద గుణానికి లేశమూ లోపం కలక్కపోవడం చేత అంతా తెలుగే అనిపిస్తుంది. కష్టత్వారంభ దశలో మనం యెంత కఠినంగా రచిస్తే లోకంలో మనను అంత గొప్ప వాళ్ళనుగా గౌరవిస్తారనే భ్రాంతి కలుగుతుంది. కాని క్రమంగా ఆ వూహ సరియైనదికాదని గోచరిస్తుంది. ఇది విషయాంతరం.

యెంత వర్ణించినా కవిత్వమనేది సులువుగా బోధించేటట్టు ఉండడమే ఆవశ్యకం. ఋష్యుల రచనలలో ఈ అంశం బాగా గోచరిస్తుంది. "లర్మనస్య ఇమే బాణా నేమే బాణా శ్శిఖండినః" ఈ మాదిరి శ్లోకాలు సంస్కృతం రానివాళ్ళకు కూడా సులువుగా తెలుస్తాయి. కాని సంస్కృతమంతా యిదేవిధంగా ఉండనుకోడానికి వీలులేదు. కొందఱు కవులు వారి వారికి వున్న వ్యాకరణపాండిత్యాన్నంతా వినియోగించి తాత్పర్యం దుర్బోధంగా రచించిన మాట సత్యం.

శ్లో. "ఏకైకే నివసంతి తే భుజభృతః కస్మైచిత్ నిగ్రహీష్యామహే
వీరక్షేత్ర మియం పున ర్వసుమతీ సౌంస్త్య మాబిభ్రతీ,
వాలీ త్వాప్యాయమాన మేఽ మపి య చ్ఛక్రే కృతే చక్షుషీ
పశ్యామ ప్రవసీకృతేచ భ్రుకుటిమ న్మ ద్వక్షు మస్మే వయమ్" (మురారి)

ఈ శ్లోకంలో ఒక లోకోక్తి యిమిడ్చి చక్కని పోకడగా రచించి ఉన్నప్పటికీ రెండు మూడుచోట్ల పాషాణపాకంగా ఉండడంచేత దీన్ని కావ్య సంచక పాండిత్యం ఉన్నవాళ్లు కూడా విని ఆనందించడానికి అర్హులు కారు. చూడండి! దీన్ని తెలుగు భాషలో పెడితే యేలాటి అందం వచ్చిందోను—

చ "ఒక రొకరుండ్రు వీరవరు లొక్కరి కొక్కరు తీసిపోరు భూ
మికి యశ మబ్బె రావణుని మెచ్చెన నం చటకొందుమేని వా
లికి నతఁ డెంత యంకె నవలేశము లొక్కట డించి కన్ను లుం
టకుఁ గని నీని యంటకు నొసందగు నయ్యల మేమి చెప్పఁగన్."

ఆశ్లోకంలోవున్న అర్థాన్నే వివరించే ఈ పద్యం శ్రోతల కానందం కలిగించినట్లు సంస్కృతభాష బాగా వచ్చిన పండితులకేనా ఆ శ్లోకం కలిగించనేరదు. అది భాషలోవున్న భేదంగాని అన్యంగాదు. తెలుగుభాషలో వున్న సీసం మాదిరి శ్లోకాలు సంస్కృతంలో యిమిడ్చిందంతో లేకపోలేదు గాని అవి కేవలం విశేషణ కవిత్వానికే తప్ప యితరథా ఉపయోగించవు. వాట్లను అత్యధాటీవృత్తాలని వ్యవహరిస్తారు గాని వృత్తరత్నాకరంలో మత్తేభము లని ఉన్నట్లు జ్ఞాపకం. "ద్వైపాయన ప్రభృతి శాప యుధ త్రిదివసౌ వౌ" అనే కాళిదాస శ్లోకాలనే. సీసానికీ, దీనికీ యెంతో తేడా ఉండదు. ప్రతిచరణానికీ మూఁడేసి ప్రాసలతో రచించినప్పుడే ఈ శ్లోకం అందంగా వుంటుంది. సీసం అలా అక్కఱలేద అనేక విధాల ఉపయోగిస్తుంది.

సీ. "హంసచే దవ నివిసంతతంబును రూప
నిభవాతిశయమున నెఱయుదాని" (భారతం)

సీ. "నితరనవద్యయ ద్విప నానా జయ
శ్రీ వధూటీ సమాశ్లిష్టభుజుఁడు" (నైషధము)

సీ. "తన కన్ను నెఱి కొన్నువన పూని గారిప
మాణ్యమింప జవించినట్టి యార్య" (వసుచరిత్ర)

సీ. "చిన్ని వెన్నెలకందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ
బొడమిన చెలువ తోఁబుట్టు మాకు" (మనుచరిత్ర)

యీలా అనేక విధాలుగా సీసం తెలుగు భాషకు అందం తెస్తుంది. సంస్కృతంలోవున్న అత్యధాటి ఒకటే విధంగా ఉపయోగిస్తుంది. అదేనా కాళిదాసువంటి సమర్థులకేకాని సర్వ సామాన్యులకు దాన్ని స్పృశించే అధికారం లేదు.

ఇంకా ఎన్నో సంగతులు తెలుగును గుఱించి వ్రాయవలసినవి ఉన్నాయి. "ఉడుకుల నాయకుండు—నక్షత్ర సముదాయమునకు నాయకుఁడు; ఉడుకులకు నాయకుఁడు." "రాజీవంబయటంచు—రా, జీవంబ జీవమా రా" ఇత్యాదులు సంస్కృతంలో రానే యెఱుఁగవు. దిఙ్మాత్రం చూపించాను. తుది దానిలో "రాజీవంబె పద్మమే" అని ఒక అర్థం. ఒక్క దేశ భాషలందు మాత్రమేకాదు. సంస్కృత భాషకంటే కూడా తెలుగు మెచ్చును గడిస్తుం దనుటకు సందేహంలేదు. ఎక్కువ మెత్తని హృదయం గలవారు తప్ప అయినా నా అభిప్రాయాన్ని ఆమోదించరు. "పిండికి సంస్కృతమంటే యేం తెలుస్తుంది? పిండిముఖం!" అనేవారు కూడా ఉంటారని నే నెఱుఁగుదును. వాళు యేమీ తెలియనిమాట సత్యమే. అయినా నే నెవరి పద్యాలు ఉదాహరించి ఆ యీ చర్చ చేశానో, ఆ నన్నయాదులు సంస్కృతంలో యెంత వాళ్లయి తెలుగులోకి వచ్చి రచన సాగించారో ఆలోచించుకుంటే వారికి నా తాత్పర్యం సులువుగా అవగతమవుతుంది. ముందు వచ్చిన చెవులకంటే కూడా వెనక వచ్చిన కొమ్ములే వాడి కలిగి ఉండడం అంతా యెఱు

గిందే. సమస్త భాషలకూ తల్లి సంస్కృతభాష. అది గురుస్థానం. రాముడికి విశ్వామిత్రుడు గురువు. ఆతని విద్య రామునియందు సంక్రమించి యెక్కువ శోభించింది. అలాగే సంస్కృతం తెలుగులోకి వచ్చి విశిష్టత్వాన్ని అర్జించింది.

సంస్కృతంలోకంటే తెలుగులో కొన్ని కట్టుబాట్లు (యతిప్రాసలు) ఎక్కువగా ఉన్నమాట సత్యం. ఆ కట్టుబాట్లకు లోగే నన్నయాదులు కవిత్వం చెప్పి ఆచంద్రతారార్కమైన యశస్సు సంపాదించారు. వారి ప్రయోగాల సారస్యం యెఱిగినవారు మాత్రం కవులలో విరళంగా ఉన్నారు. ఎఱుగనివారు తెలిసీ తెలియక దిద్దుబాట్లు చేసి భవిష్యత్కవులకు తీరని అపకారాన్ని చేసి ఉన్నారు. అది అచ్చువలన కలిగిన దోషం.. ప్రెస్సు వారెవరినో సంస్కర్తలుగా పెట్టుకుంటారు. ఆయన జీతం ఆయనకు రావాలి. కనక తోచినట్లల్లా ఆయన సంస్కరిస్తారు. యిప్పటికి అచ్చు వచ్చాక అయిదారుసార్లు యీనా భారతం అచ్చై ఉంటుంది. చూడండి: ఒక ముద్రణానికీ వేరొక ముద్రణానికీ ఎంత భేదం ఉంటుందోను. తిక్కన్నగారి "నమ్మి నమ్మక", ఙ్కార కకారయతి నాగయిరాలు దిద్దినారు. కాని "ఏనిని" అనే ప్రయోగాన్నింకా దిద్దలేదు. 'ఏనిని' తప్పన్న వారుమాత్రం బయలుదేఱినారు. ఈ పైని దిద్దుతారు కాబోలు. "హా పి తే కిం భవిష్య" అని హృదయం తెలిసికోవడం చాలా కష్టం. "కాదన కిట్టి పాటి యపకారము తక్షకు డేల విప్రపంబోధన చేసి" అని నన్నయగారు దధలకు పాసమైత్రిని తెల్పుడుచేమూ ప్రయోగిస్తే దాన్ని "ఏక విప్ర సంచోదన" అని దిద్ది యతి స్థానం కూడా వారి చిత్తం వచ్చినట్లు సవరించారు. ఇంత స్వాతంత్ర్యం, సంస్కృతం సంస్కరించేవారికి ఉన్నట్లు లేదు. "తేనా వైహీతి వృద్ధి రపాఘ రేవ" అనే మొదలైన వాక్యాలవల్ల ఈ సంగతి అవగతమవుతుంది. తెలుగు లిపిలోగాని, సంస్కృత లిపిలోగాని అవైహి, అవేహి అనే రూపద్వయానికి యెంతో భేదం ఉండదు. పొపొసించి దిద్దితే దిద్దవచ్చును. కాని తెలుగులో ఉన్నట్లు సంస్కృతంలో అపండితులు వ్యాఖ్యాతలు లేరు. మాతృభాష కావడం చేత తెలుగులో చాలామంది ప్రవేశాన్ని సంపాదించడానికి అవకాశం వుంది. పూర్వజన్మ వాసనవల్ల కవితాధార కూడా పుట్టవచ్చును. అలాటివారు యేదో రచన చేసుకొని తృప్తిపడితే చిక్కులేదు. వ్యాఖ్యానం చేయడానికి మొదలు పెడతారు. అలా మొదలు పెడితే వచ్చే చిక్కు కొంచెం తెల్పుతాను.

"న మానినీ సంసహతే న్యసంగమం" (భట్టి కావ్యము)

ఆవ్యాఖ్యాతలను "అయ్యా! 'అన్య సంగమం' అన్న సమాసానికి విగ్రహం సెలవియ్యండి" అని అడిగి చూడండి. యేవిధంగా చెపుతారోను. "అన్యస్య సంగమః" అని చెపుతారు. అప్పుడా శ్లోకార్థం చెడి వ్యతిరేకిస్తుంది. "మానవంతురాలైన స్త్రీ (తన భర్తకు) ఇతర స్త్రీతో సంబంధంవుంటే సహించదు." అని రావలసిన దానికి యితర పురుషునితో అని తేలుతుంది. శాస్త్రజ్ఞుడైతే వ్యాఖ్యాత "అన్యస్యా స్సంగమః, అన్యసంగమః" అని వ్యాఖ్యానిస్తాడు. శాస్త్రవాసనలేని వ్యాఖ్యాత అంతమాత్రంతో వూరుకుంటాడా! వూరుకోక "అప్పుడు 'అన్యాసంగమ' కావద్దా? దీర్ఘం యేమయింది" అని శంకిస్తాడు. ఈ చెట్టుక్రింది ప్లీడరీ పాండిత్యాల చేతుల్లోబడి తెలుగు నానావస్థలాలపాలవుతూ వుంది. ఈ వ్యాఖ్యాతలకి భాషలోని లోతుపాతులు బొత్తిగా తెలియవు. తెలియనివారు వూరుకోరు. యేదో తప్పుమార్గాన్ని తొక్కుతారు. వారు తొక్కిన త్రోవనే మరికొందఱు (శతాంధాః కూపం ప్రవిశంతి) పోవడం. ఈ దురవస్థ లేకపోతే తెలుగులో బాగుండేది.

శ్లో. "స్వాధీనో రసనాంచలః పరిచితా శబ్దాః కియంతః క్వచిత్
క్షోణీంద్రో న నియామకః పరిషద శ్శాంతాః స్వతంత్రం జగత్"

"వయం మౌన వ్రతాలంబినః" అని ఈమధ్య హాస్యకరోక వ్యాసాలని కట్టిపెడితే మా తండ్రిపాదుగారు ఐలవంత పెడితే ఈ నాలుగు మాటలూ వ్రాశాను. నైతండికులకు భయంపడి వున్న మాట దాస్తే యేలాగ? "దేశభాషలందు తెలుగు లెస్స" అనే మాట సత్యం. ముమ్మాటికీ సత్యం. ఈ భాషకు యెక్కువగా అందాన్ని కల్పించేవి లోకోక్తులు. ఆ లోకోక్తులు గ్రామ్యంలోనే చాలామట్టుకు ఉంటాయి మన్ను చూపుతాను.

"పాలువిఱిగితే పెరుగగునే?" (సారంగు తమ్మయ్య)
"నుయి దాటేవానికిన్ జింతయా కంతైనం గొదనైననున్" (రామలింగం)
"రోళ్లు రోకళ్లం బాడిన కూరుము లివు డింత దాచికొన్నవ్" (పింగళి)

ఇవి తప్పులనేవారున్నారు. అంతటి మహాకవులకు "ఎఱిగితే, దాటేవానికి, రోళ్ల" అనే ప్రయోగాలు గ్రామ్యాలని తెలియనే తెలియదా? (శాంతం పాపం) అన్నంతపని ఆలోచన పోనేపోదు. ఇది యీ భాష చేసుకున్న పాపమేమో అనుకుంటాను. మనకు వున్న అజ్ఞత్వాన్ని మహాకవుల నెత్తిని రుద్దడంకంటే అపచారం యేముంటుంది? "లోకో క్తీనాం భవే ద్యోగ యథా వ స్తుతి రంజనం" అని అప్పలయ్యజ్వ స్పష్టం ప్రకటించివున్నాడు. సీతారామాచార్యులవారు ఎంతో కాలం శ. ర. నిఘంటు నిర్మాణానికై జీవితాన్ని ధారపోసి గణించిన అనుభవాన్ని క్రోడీకరించి 'త్రిలింగ లక్షణ శేషం' అనే పేరుతో లక్షణ గ్రంథం నిర్మించారు. కూచిమంచి తిమ్మకవి 'సర్వలక్షణ సార సంగ్రహం' రచించి ప్రయోగ విశేషాలు కనబఱచి ఉన్నాడు. ఇవేవీ పరిశీలించకుండా నప్రయోగాలు, అప్రయోగాలు అనడం యెంతో అపచారంగా కనపడుతుంది. నాటికి తొంబదిపాళ్లు ఆంధ్ర భాష వ్యవహారంమీద ఆధారపడి ఉంటుంది అనడానికి సందేహంలేదు, భారత కవులే మార్గప్రదర్శకులు. వారు 'వస్తాడు, పోతాడు' అనే గ్రామ్యాలు ప్రయోగించరుగాక ఈ క్రింది ప్రయోగం చూడండి: "నరుసుకు చుట్టమెవ్వరు"—యిందులో 'చుట్టము' ఏకవచనం, 'ఎవ్వరు' బహువచనం. దీన్ని చక్కని నిర్వాహకులు "చుట్ట మెవ్వాడు" అని దిద్దుతారు. ఆ యీ పీడ మన నెత్తిలో పెట్టుకునే అనుకుంటాము. రెండోచరణంలో ప్రాసలో "ఎవ్వట" అని తిక్కనదాసుడు ప్రయోగించి ఉన్నాడు అది దిద్దడానికి వశంకాదు. అప్పైని యింకో విచిత్రమైన వాదానికే దిగుతారు. వారు ఎందుకో అలా ప్రయోగించి ఉంటారు. మనం మాత్రం దాన్ననుసరించి ప్రయోగించుకోకూడదని కొందఱు. కొందఱో, మహాకవులకు మాత్రం ప్రమాదం రాగూడదా? అట్టి ప్రమాదాన్నే మనం పట్టుకొని ప్రేలాడడమెందుకంటూ వాదానికి దిగుతారు. ఈ చివరవారి వాదం కొంత ఆపాతరమణీయంగా కనపడుతుందిగాని ఆ మహాకవులు ప్రమాదపడి ప్రయోగించినట్లు రుజువు చేయాలా, వద్దా? తిక్కనగారు మూడుచోట్ల ప్రాసస్థానంలోనున్నా, ఇతరచోట్ల తరుముల పొంతదిగానున్నా వాడిన దానిని ('ఏనిని' ప్రయోగం) తప్పని తన వాదమే నిల్పడానికి ప్రయత్నించడాన్ని యేమనాలి? న్యాయమైన కట్టుబాట్లందఱూ విశ్వసించవలసిందే. మనకు తెలియక ఏదో తప్పని తరవాత దానికోసమై పెనుగులాడడం భాషకు తీరని అపకారాన్ని కలిగిస్తుంది. అప్పకవినాటికి తనకు గోచరించివున్న యతులు కొన్ని మాత్రమే లక్షణజ్ఞులు ఉదాహరించారు. "పూర్వకవుల లక్ష్యములు" పరిశీలించి యతుల సంఖ్య అప్పకవి చాలా పెంపుచేశాడు. అట్లే ప్రాసం విషయం కూడా. అప్పకవి యింటుగా గమయతి పూర్వలాక్షణికులకేకాక భారతాదులకు కూడా సమ్మతమైనా యెందుకో నిషేధించాడు. కస్తూరివారు భారతాదులనుండి బహుప్రయోగాలు చూపి సమర్థించారు మనకు పుథయిలూ ప్రాజ్ఞులే, మాన్యులే కనక మనం యిరువురినీ అనుసరించడంలో ఆక్షేపణ లేదు. ల యీ విధంగా భాషకు కొంత స్వాతంత్ర్యం కలిగించడంలో అపచారం యేమీ వుండదు నన్నయాదులు అన్యదేశ్యాలు కొంచెమే వాడినారో, లేక వాడనే లేదో! పెద్దన్నగారు చాలా వాడినారు దిట్టకవి శరభరంపరగా వాడి మెప్పించుకున్నాడు. "మాయబ్బసదమ్ములాప విజమాడితి హైదరజంగు సాహెబా?" అన్నాడు. ఈ సంబోధన మార్పడానికి వీలులేదుగాక, ఎవ్వో మార్పడానికి వీలున్నవే వాడినాడు.

ఈ వైక్లబ్యవాదం తెలుగు కవులనే బాధించలేదు యింత కాకపోయినా యిందులో కొంచెనా సంస్కృతకవులనున్నూ యేదోమాదిరిది బాధించింది. కనుకనే భవభూతి మహాకవి "సర్వథా వ్యవహర్తవ్యం కుతో హ్యవచనీయతా, యథా స్త్రీణాం తథా వాచాం సాధుత్వే దుర్జనో జనః" అన్నాడు. అని అంతతో వూరుకున్నాడా? లేదు. "అతిదుర్జన ఇతి వక్తవ్యం" అని కూడా వార్తికం తగిల్చాడు.

వ్రాస్తే చాలా వ్రాయాలి రస మెఱుంగక పాడుచేసుకొనే వారిని గూర్చి చెప్పేది లేదు రసజ్ఞులైన విద్వత్కవులకు తెలుగు భాషవంటి భాష మఱియొకటి కాదు. రసములేని రచన ఎంత నిర్దుష్టమైనా, స్వహస్తపాకంవలె వుంటుంది. రస మెఱిగిన కవి అలాటిభాష, అనగా శుద్ధ చ్ఛాందస గ్రామ్యంలో కూడా రసం కురిపించగలడు

కా. "అప్పె చూస్తె వస్తె వాస్తె చెవుడస్తె అప్పాగస్తె యేమిస్తె
విస్నావస్తుంటారి బుర్రసెను ఆ విస్నాయి కిస్నారుస్తె
విస్నం డెంతటివాడె? యేర్లు పదిస్తె"

ఈ పద్యం కొంతదికాలం క్రిందట కీ. శే. శైవ దాను శ్రీరామకవిగారిది. బాగుండి కనక నాకు నోటికి వచ్చింది.

"లోకుం రసవశ యాకులుగా నుండునట్ల యవివో కవితల్"

క. "ఏరసము చెప్పఁబూనిన
నా రస మాలించువారి సలరింపని యా
నీరసపుఁ గావ్య తమమం
దూరమునన పరిహరింపుదురు కావ్యజ్ఞుల్"

ఇవి నా స్వంత మాటలుకావు కవికర్ణరసాయనంలోనివి యెంతోసేపూ రసానికి పాటుపడడం కవి కావశ్యం కవిత్వ మనేది రసజ్ఞ లోకానికై పుట్టింది. రచనలో రసమంటూ యే కొంచెమేనా ఉండనిపక్షంలో కవి ఎంత తర్కం వచ్చినవాడైనా ఎంత వ్యాకరణం నేర్చినవాడైనా యెన్ని వీసెల విభూతి ధరించి యెన్ని రుద్రాక్ష పేరుల ధరించి రచించినవాడైనా ప్రయోజనం లేదు

శ్లో. "ఘటఃపట ఇతి స్ఫుటం పటు రటంతి నైయాయికాః
పతంతిచ పతాత్రాం కుచకోటి పాతంబలాః,
వయం వకుళమంజరీ గళదరీణ మాధ్వీఘురీ
ధురీణ శుభరీతిభిః ఫణితిభిః ప్రమోదామహే."

పై శ్లోకంవల్ల తర్క వ్యాకరణాది శాస్త్రాలు ఆనందం యివ్వవు కావన్నీ కవిత్వమే ఆనందం యిచ్చేదన్నీ తేలుతూవుంది. ఆ యీమాట ఒక్క భాషకే సమన్వయించేది కాదు. చెప్పడం సంస్కృతకవి చెప్పినా అన్ని భాషలకూ మనం సమన్వయించుకోవచ్చును. అందులోనున్నా—"అత్రా పిచ చతుర్థాంశః" అన్నట్లు తెలుగు భాషలో ఎక్కువ సొగసులు తీసుకురావడానికి అవకాశం ఉంది. కాని కవికి భాషాజ్ఞానం మాత్రమే ఉంటే చాలదు. చాలా లోకానుభవం కూడా ఉండాలి. అందులోనూ శృంగారరసం వ్రాసి మెప్పించడం మరీ కష్టం. ఎందఱో కవులు శృంగారం వ్రాసిన్నీ మెప్పించగలిగినారీకాలంలోనే కాదు, పూర్వకాలంలోనూ ఉన్నట్లు వారి వారి కృతులు సాక్ష్యమిస్తాయి. జయదేవుని అష్టపదులు శృంగారానికి పెట్టింది పేరు. ఆ జయదేవుడు మెచ్చుకొన్నవాడు ఆచార్యగోవర్ధనుడు గోవర్ధనుఁ డేమన్నాడో చూడండి:

"ఆస్వాదితదయితాధర సుధారసస్యైవ సూక్తయో మధురాః,
అదరితరసాల ముకులో న కోకిలః కం ముదంచయతి"
"అంతరపి బహిరివ హి వ్యంజయితుం రస మశేషత స్సతతం,
అసతి సత్కవిసూక్తిః కాచుమటీ చ త్రయం వేద"

వ్యాసం విస్తరిస్తూవుంది. మరొకప్పుడు చూచుకుందాం. తెలుగు కవిత్వంలో నానావిధములైన అందచందాలు ఉన్నవనిన్నీ, అవి అనుభవైకవేద్యాలనిన్నీ సారాంశం. స్వస్తి.

తంత్రశాస్త్రము-వామాచారము

"ఆనందపురి"

[1944 తారణ సంవత్సరాదిసంచికనుండి]

తంత్రశాస్త్రమును ఆమూలాగ్రముగా పరిశీలింపకయే దురభిప్రాయపూరితములగు సిద్ధాంతములను పెక్కుమంది ఉటంకించుచుందురు. ముఖ్యముగ, వామాచారము, పంచమకారసాధనయును విరసింపబడినంతగా ఇతర విషయములు త్రుణీకరింపబడలేదు. ఆయా విషయములను గురించి తంత్రశాస్త్రమును, తదభిజ్ఞులును చెప్పు విషయములనే ఈ వ్యాసము అభివ్యక్తమొనర్చుచున్నది.

తంత్రశాస్త్రము, ఉపాసనాశాస్త్రము. ఇందు అధికార భేదము ననుసరించి విభిన్న పద్ధతులతో నారాధించు క్రమము ఉద్దేశింపబడినది. తాంత్రిక పరిభాషలో ఈ ఉపాసనాపద్ధతులు 'ఆచారము' లనబడును. కులార్ణవతంత్రము వేదాచారము, వైష్ణవాచారము, శైవాచారము, దక్షిణాచారము, వామాచారము, సిద్ధాంతాచారము, కౌలాచారము అను సప్తవిధాచారములను వర్ణించుచున్నది.[1]

విశ్వసారతంత్రము సంక్షేపముగ వామాచారము, దక్షిణాచారము అను రెండు ఆచారములనే పేర్కొనుచున్నది. మద్య మాంసాదికములగు పంచమకారములతో[2] నొనర్పబడు ఉపాసన వామాచారము. ఇవి లేకుండ నొనర్పబడు ఉపాసన దక్షిణాచారము.[3] ప్రస్తుత మీ రెండు ఆచారములను గురించియే ఆలోచింతము. ముందుగనే ఒక మాట చెప్పియుంచుట మంచిది. అస్మద్దేశీయులగు పూర్వాచార్యులు స్వావలంబితములగు ఉపాసనలకు సంబంధించిన గూఢ విషయములను లోకమునకు దెల్పుటలో నత్యంతము జాగరూకతను వహించెడువారు. ఇట్టి విషయములనుగురించి నలుగురితోడను ప్రసంగించుట అత్యంతము అనుచితము. అత్యంత గంభీరములును, సాధనాపేక్షితములును నగు విషయములను కేవలము గ్రంథాధ్యయనమువలననే గ్రహింపబడదగినవని వెల్లడించిన యెడల అమర్యాదయే యగును. అసంస్కృత బుద్ధియగు వ్యక్తికి విషయము లెరిగినను ఉపకరింపజాలవు. విషయగ్రహణాసమర్థతవలనను, విపరీత గ్రహణము వలనను శ్రద్ధావిహీనుడగును. ఒకసారి అశ్రద్ధ ఆవేశించిన యెడల ఇక ఎన్నడును ఆ విషయములను గురించిన యాథార్థ్యమును గ్రహింపలేడు. యావజ్జీవము అజ్ఞతనే ఆశ్రయించి, ఆయా విషయములను గ్రహించెడు సౌకర్యములను గూడ పోగొట్టుకొనును. కనుకనే సుప్రసిద్ధ వైష్ణవాచార్యుడగు జీవగోస్వామి స్వవిరచితమగు షట్సందర్భాంతర్గతమగు భక్తిసందర్భమున "సాధనా సంబంధములును, పరమ గుహ్యములును నగు విషయములను వెల్లడింపకూడదు" అని అనుశాసించినాడు. అద్వైతాచార్యుడగు మధుసూదన సరస్వతి కూడ మహిమ్నస్తోత్ర వ్యాఖ్యయందు ప్రణవోపాసనముగురించి వివరించుచు, ఈ ఉపాసనా రహస్యమును స్వయముగనే గురువునుండి గ్రహింపవలెనని నుడివినాడు.

వామాచార దక్షిణాచారములు రెండును గూడ సాధనకు సంబంధించిన విషయములు. సాధన పథానువర్తులు కానివారికి ఈ విషయమున నెట్టి యభిజ్ఞతయును ఉండజాలదు. గ్రంథములు తెల్పునది అత్యల్పము. సాధనకు సంబంధించిన నిగూఢ తత్త్వములను గ్రంథస్థ మొనర్చు ఆచారము పూర్వమునలేదు. కాని, తంత్రశాస్త్ర గ్రంథసంకలయిత లందఱును సాధకు లగుటవలన కొంతమట్టుకు వామాచారమును గురించి మనము వారి రచనలనుండియే కొన్ని విషయములను గ్రహింపగల్గుచున్నారము.

2

పండితులలో పెక్కుమంది ఉపాసనములోని సూక్ష్మతత్త్వమునకు బాహ్యమగు పంచమకారములతో సంబంధ ముండరాదనియే తలతురు. వీరు కులార్ణవతంత్ర ప్రతిపాదితమైన ఆధ్యాత్మికార్థమునే గ్రహింపగోరుదురు. ఈ అర్థము కులార్ణవ తంత్ర పంచమాధ్యాయమున ప్రకటితమైనది. అచ్చట పంచమకారమునకు బదులుగ వాసనా శబ్దము ప్రయోగింపబడినది. వాసనా శబ్దము దర్శన శాస్త్రమున 'సంస్కారము, మోక్ష స్వరూపము' అను నర్థములో వాడబడుచున్నది. పంచమకారముల ఆధ్యాత్మిక స్వరూప మన పంచమకారముల మోక్షరూపమని పర్యవసానము.

మూలాధారమున కుండలినీశక్తి నెలయుచున్నది.[4] ఈ కుండలినీ శక్తిని సాధన బలమున జాగరిత మొనర్చి, బ్రహ్మరంధ్రమున సహస్ర దళ పద్మమునందున్న పరమాత్మతో సంయోజిత మొనర్చి, చిన్మయుడగు పరమశివునితో కుండలినీ శక్తికి సమరసత్వమును, అనగా ఆత్యంతికమగు సమ్మేళనమును గూర్పవలెను. అప్పు డొకానొక సుఖానుభూతి లభించును. ఆ స్థితియందు సహస్ర దళ పద్మనిఃసృతమగు సుధాపానమున సాధకుడు విరతుడగును. ఈ సుధయే మద్యము. ఇది ప్రథమ మకారము.

జ్ఞానఖడ్గమున పాప పుణ్య రూపములగు పశువులను బలియొనర్చి, పరమాత్మయందు చిత్తమును లయ మొనర్పవలెను. ఇట్లొనర్పగలిగినవాడే పలాశి—మాంసభోజి. ఇది ద్వితీయ మకారమగు మాంసము.

మనస్సును, సమస్తేంద్రియములను విషయవర్గమునుండి మరల్చి, అంతర్ముఖత్వము నందవలెను. ఇట్లొనర్పగలిగినవాడు మత్స్యాశి. ఇది తృతీయ మకారము.

కులకుండలినీశక్తిని ప్రబోధించి, ఆ శక్తిని సేవింపగలిగినవాడే శక్తిసేవకుడు. ఇది చతుర్థ మకారము.

ప్రబుద్ధమైన కుండలినీ శక్తిని పరమాత్మతో సమ్మిళిత మొనర్చి ఆనందానుభవ మందగల్గువాడు మైథునసేవి. ఇది పంచమమకారము.

గురుముఖమునుండి—గ్రంథముఖమున కాదు—ఏవంవిధములగు పంచమకారముల'వాసన'ను గ్రహించి,పంచమకారములను సేవించినయెడల ముక్తి లభించును. మూలాధారమునుండి బ్రహ్మరంధ్రము వఱకును వ్యాపించియుండిన సుషుమ్నానాడియందున్న 'లింగత్రయము' నెఱిగి, షట్చక్రభేదన మొనర్పగలిగినవాడే పంచమకారములను సేవింప సమర్థుడగును.[5] గురువునుండియు, కులశాస్త్రములనుండియు ఈ తత్త్వమును చక్కగా గ్రహించిన యనంతరమే పంచమకారములను సాధింపవలెనని నియమము. లేకుండిన భ్రష్టత్వమే సిద్ధించును.[6]

---

1. "సర్వేభ్య శ్చోత్తమా వేదా వేదేభ్యో వైష్ణవం పరమ్,
వైష్ణవా దుత్తమం శైవం శైవా ద్దక్షిణ ముత్తమమ్.
దక్షిణా దుత్తమం వామం వామాత్సిద్ధాంత ముత్తమమ్,
సిద్ధాంతా దుత్తమం కౌలం కౌలాత్పరతరం నహి."
—కులార్ణవతంత్రమ్, 2.

2. "మద్యం మాంసంచ మత్స్యంచ ముద్రా మైథున మేవచ,
మకార పంచకం దేవి! దేవతా ప్రీతికారకమ్"
—కులార్ణవతంత్రమ్, 2.

3. "ఆచారో ద్వివిధో దేవి! వామదక్షిణ భేదతః,
పంచముద్రాది సంయుక్తో వామాచారః ప్రకీర్తితః.
పంచముద్రాది రహితో దక్షిణాచార సంజ్ఞకః."
—విశ్వసారతంత్రమ్.

4. "దేహస్య మధ్యమో భాగో మూలాధార ఇతీర్యతే,
గుదాద్ద్వ్యంగులా దూర్ధ్వం మేఢ్రాత్తు ద్వ్యంగులా దధః.
త్రికోణో యోనిముఖాగ్రశ్చ కన్యకాయోని సన్నిభః,
యత్ర కుండలినీనామ పరాశక్తిః ప్రతిష్ఠితా."
—మహానిర్వాణ తంత్రమ్, 4—12—13.

5. "లింగత్రయ విశేషజ్ఞః షడాధార విభేదకః"
—కులార్ణవతంత్రమ్, 5

6. "శ్రీగురోః కులశాస్త్రేభ్యః సమ్యగ్విజ్ఞాయ పావనమ్,
పంచముద్రా నిషేవేత చాన్యథా పతితో భవేత్"
—కులార్ణవతంత్రమ్, 6

ఉపర్యుక్త విషయములను విశదముగ నాలోచించి చూచిన యెడల ఈ ఆధ్యాత్మిక పంచమకారములు మహోచ్చమగు యోగావస్థనే నిర్దేశించుచున్నవని గ్రహింపగలము. తత్స్థితినిబొందిన వానిని జీవన్ముక్తుడనదగును. వాసనా శబ్దమే 'పంచమకారము'ల యొక్క సూక్ష్మత్వమును సూచించుచున్నది. యోగము నాశ్రయించినచో నిట్టి సూక్ష్మస్థితి లభింపగలదను విషయమును సూచించుటకే 'యోగవిత్' శబ్దమును కులార్ణవ తంత్రము ప్రయోగించుచున్నది. ఇది యోగమునందలి ప్రాథమికావస్థ కానేరదనియు, పరిపక్వ స్థితియే యనియు 'లింగత్రయ విశేషజ్ఞ, షడాధార విభేదక' శబ్దములు తెలుపుచున్నవి. ఇట్టి స్థితిని బొందుట అంతగా తేలికయైన విషయము కాదు. గురూపదేశమును యథావిధిగ నవుష్ఠించిన యెడలనే సిద్ధించును. విజ్ఞానశాస్త్రమునందలి అనుష్ఠానిక వ్యాపారము (Practical work) గ్రంథావలోకమునచే సిద్ధింపదు. యోగ్యుడగు అధ్యాపకుని సహాయ్య మున్ననే సిద్ధించును ఈ విషయమునే స్మరింపజేయుచుకులార్ణవ తంత్రము ఉపక్రమోపసంహార న్యాయము ననలంబించి గురునినుండియే రహస్యమును గ్రహింప మపదేశించుచున్నది.

3

శ్వేతాశ్వతరోపనిషత్తులో గూడ యోగ విషయము ప్రస్తావితమైన విషయము ఆధ్యాత్మిక శాస్త్రాధ్యయన మొనర్చువారి కందఱకును దెలిసిన విషయము. పాతంజలదర్శనము ఈ వైదికయోగమునే విశేషముగ పర్యాలోచించుచున్నది. వైదికయోగసాధనయును, తాంత్రికయోగ సాధనయును ఒకే పద్ధతి ననలంబించుచున్నవని చెప్పజాలము. ఉభయ యోగముల ఆదర్శము ఒక్కటియగు జీవన్ముక్తియే యైనను, అనుష్ఠాన పద్ధతియందు భేద మున్నది. కుండలినీశక్తిని చైతన్యవంత మొనర్చుటయే తాంత్రిక యోగమునందలి ప్రధాన వ్యాపారము. వైదిక యోగమున కుండలినీ ప్రసక్తియే లేదు. షట్చక్రభేదము కూడ ఉపనిషత్తులలోగని, యోగసూత్రములలోగాని కానరాదు. షట్చక్రభేద మొనర్పకున్న తాంత్రికయోగమే లేదు.

ఈ పంచమకారములను 'వాసన' అని నిర్ణయించి కులార్ణవ తంత్ర మూరకుండలేదు. బాహ్య పంచమకారముల విషయముకూడ పంచమోల్లాసములో పర్యాలోచింపబడినది. పంచమకారముల 'వాసన'ను అనగా సూక్ష్మతత్త్వమును గ్రహింపకుండ వాని నుపయోగించినచో పాతిత్య మాపాదిల్లునను విషయము నింతకుపూర్వమే తెల్పితిమి. ఇక నీ ద్వివిధ విషయముల సామంజస్యము చూపింతము.

ఇంతవఱకు మనము గ్రహించిన దేమన: యోగసాధనయొక్క చరమ స్థితియే వామాచారముయొక్క లక్ష్యము, లేక గమ్యము. ఈ గమ్యమునే కులార్ణవము వాసన యనుచున్నది. ఈ లక్ష్యమును బొందజేయు నిమిత్తమే బాహ్యపంచమకారోపదేశము. ఈ అభిప్రాయమును నిరాకరించిన యెడల ద్వివిధ—పంచమకారములకును సామంజస్య మేర్పడదు. యోగసాధకునకు మనస్థైర్యముతోబాటు మనఃప్రసాదము కూడ నుండవలెను. దీని నిమిత్తమే పాతంజలదర్శనము ప్రాణాయామాదుల నుపదేశించుచున్నది. తంత్రశాస్త్రము పంచమకారములవలననే ఈ యుద్దేశ్యమును సఫల మొనర్చుచున్న దనుకొనుటలో అసామంజస్య మేమియును లేదు.

కులార్ణవము కులమార్గము (వామాచారము)ను బహుళముగ ప్రశంసించియు,

"కృపాణ ధారాగమనాద్ వ్యాఘ్రకంఠావలంబనాత్,
భుజంగ ధారణా న్నూన మశక్యం కులసేవనమ్"

—కులార్ణవతంత్రమ్, 2.

అని దీని కష్టసాధ్యత్వమును, నిపత్సంకులత్వమును సూచించుచున్నది. కనుక, ఈ సాధన సామాన్యుల నిమిత్తము కాదని తేలుచున్నది. లోకోత్తరులగు వారికి కూడ అసాధ్యవిషయ మనుటలో సందేహము లేదు. మఱియును, ఒకేవంశమున నందఱును అసాధారణ మహిమతో నుద్భవింపలేరు. కనుక నియ్యది వంశ పారంపర్యమగు సాధనగ కూడ గ్రహింపగలమా యను విషయము కూడ సంశయాస్పదము. ఇందు ఇష్టసిద్ధికంటె అనిష్టమే వాటిల్లునను భయము శాస్త్రకారులకు గూడ కలదని వారి యభిప్రాయమును జాచిన గ్రహింపగలము.

4

పరశురామకల్పసూత్రము వామాచార సంప్రదాయమునకు ప్రామాణ్యమగు గ్రంథము. ఇది ఉపాసకులకు కొన్ని నియమముల నేర్పరచుచున్నది. లోకవిద్విష్టమగు కర్మము [7]నాచరింపకూడదనుట వానిలో నొకటి. వర్తమానకాలమున మద్యపానము శిష్టాచార సమ్మతము కాదు. లోక విద్విష్టము. కనుక కులశాస్త్రముల నత్యంతముగ నాదరించువారు కూడ నిప్పుడు పంచమకారముల నాదరింపరాదని తేలుచున్నది. వ్యవహార పక్షమునగూడ, అత్యంత రహస్యముగనే గ్రహింపనగునుగాని, వెల్లడియైన పరిత్రాప్తి యని కల్పసూత్రము తెల్పుచున్నది. [8]మఱియును, సర్వక్షేత్రముల నీని వ్యవహారము శాస్త్ర సమ్మతము కాదు. అనుకల్పముగ నిర్ధరింపబడిన ద్రవ్యములనే గ్రహింపవలెనని యను మున్నది.

లోకాచార విరుద్ధమైన యెడలను [9]దేశాచార విరుద్ధమైననట్లును, చిత్తశుద్ధి లేకున్నను [10]మద్యాదులను గ్రహింపకూడదు. తంత్రశాస్త్రము మద్యపాన విధానమును హోమరూపమున వర్ణించుచున్నది. [11]పూజయం దుపయోగింపబడిన మద్యము హవిస్స్వరూపము. అవశిష్టాంశమును హోమమం దుపయోగింపవలెను. ఈ హోమాగ్ని సాధారణాగ్ని కాదు. స్వాంతర్గతమగు చైతన్యాగ్ని. ఈ హోమకర్మ మొనర్చువాని ఆధ్యాత్మిక భావన మహోన్నతమై యుండవలెను. "అజ్ఞానరూపాంధకారమునకు విరోధియును, స్వయంప్రకాశమానమును నగు చైతన్య రూపాగ్ని నిత్యము నాయందు ప్రజ్వరిల్లుచున్నది. అందు నిఖిల విశ్వమును నేను ఆహుతిగ నొసగుచున్నాను. ధర్మాధర్మ రూపమగు హవిస్సును, ప్రదీప్తాత్మ రూపమగు అగ్నియందు మనస్సను స్రువమును గ్రహించి, సుషుమ్నా నాడీ పథమున నిఖిలేంద్రియ వృత్తులను ఆహుతిగ నొసగుచున్నాను"[12] ధ్యాన మొనర్చుటకుగాను చిత్తస్థైర్య మావశ్యకము. దీనిని బొందజేయుటకే మద్యపాన విధి. చిత్తమును స్థిర మొనర్చి దేవతా ధ్యాన నిమగ్న మొనర్పనగును. మద్యపానమున చిత్తమునకు వికారము ఘటిల్లకూడదు.[13]

5

పంచమకారముల తీవ్రతను సహింపజాలనివారును, రోగ పీడితులును, వృద్ధులును నగువారు గూడ వీనిని ఉపయోగింపకూడదు. ఈ విషయముల నన్నిటిని గమనించిన యెడల ఈ సాధనకు అధికారి అత్యంతము దుర్లభుడు—లేనే లేడు—అనిపించును. పూర్ణాభిషిక్తుడగు వ్యక్తి వీనిని యథేచ్ఛగ నుపయోగింపవచ్చు నందురుకాని, అట్టి వాడు కూడ అరుదే. [14]పూర్ణాభిషిక్తుడన్నను, బ్రహ్మజ్ఞాని యన్నను ఒక్కటియే. అట్టివాడు యథేచ్ఛగా వర్తింపవచ్చు ననుట స్తుతియేగాని అన్యము కాదు. అతడు యథేచ్ఛముగ వర్తింపను వర్తింపడు; ఇట్టి సాధనతోడను ప్రయోజనము లేదు. అతడు కృతకృత్యుడు. తన్ను పూర్ణాభిషిక్తునిగ భావించు యథేచ్ఛా విహారిని తంత్రశాస్త్రవేత్తలే నిందించియున్నారు.[15]

వామాచారముకంటె దక్షిణాచారమే శీఘ్రముగ ముక్తిని ప్రసాదింపగలదని మహాపండితుడగు భాస్కరరాయలు లలితాసహస్రనామభాష్యమున స్పష్టముగ నుడివియున్నాడు. భాస్కరరాయలు స్వయముగ వామాచారము ననలంబించినవాడు. కాళికాపురాణము కూడ ఈ విషయమునే చెప్పుచున్నది. అయినను భాస్కరాదులు యథార్థాధికారిని వామాచారమును పరిగ్రహింపమని చెప్పినారు. ఇది యొక మతము.

శారదాతిలకతంత్ర సంకలయితయగు లక్ష్మణేంద్ర దేశికుడును, సౌందర్య లహరి టీకాకారుడగు లక్ష్మీధరుడును వామాచారము నొప్పలేదు. శివార్కమణి దీపికయందు అప్పయ్య దీక్షితులవారు కూడ వ్యతిరేకాభిప్రాయమునే సూచించిరి. తంత్రసార ప్రణేతయగు కృష్ణానంద ఆగమవాగీశుడు కూడ వామాచారము అత్యంత కఠినమని అభిప్రాయమొసగెను.[16]

ఈ విషయముల నన్నిటిని పర్యాలోచించి చూచిన యెడల అత్యంత క్లిష్టమును, ప్రతిపద భయావహమును నగు వామాచారమును పరిత్యజించి దక్షిణాచారమును గ్రహించుటయే శ్రేయోదాయకము. వామాచార సాధన కర్హుడగువాడు నూటికి కోటికి సాధకులలో నొక డుండవచ్చును. అతనికి నా నమోవాకములు.

---

7. "కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యా విహిత హింసా స్తేయ లోక విద్విష్ట వర్జనమ్"— —పరశురామకల్పసూత్రమ్ 1—19.

8. "ఆనందం బ్రహ్మణో రూపం తచ్చ దేహే వ్యవస్థితం, తస్యా భివ్యంజకాః పంచమకారాః, తైరర్చనం గుప్త్యా, ప్రాకట్యాన్నిరయః."

—అందే 1—12

9. "వ్యవహార—దేశ—స్వాత్మ్య— ప్రాణోద్వేగ— సహాయానుయవయాంవి ప్రమివార్యైన తదనుకూలః పంచమాది పరామర్శః"— (పరశురామకల్పసూత్రమ్, 10—56.

10 "కులద్రవ్యం నిషేవేత యదా సత్త్వాధికా మతిః,
అన్యథా సేవనం కుర్యాత్ పతనాయైన కల్పతే."

—కల్పసూత్రవృత్తి కారధృతమ్.

11. "అంతర్నిరంతర మనింధన మేధమానే
మోహాంధకార పరిపంథిని సంవిదగ్నౌ,
కస్మింశ్చి దద్భుత మరీచివికాసభూమౌ
విశ్వం జుహోమి వసుధాది శివావసానమ్"

—వృత్తి కారధృతమ్.

12. "ద్రవ్య మాస్వాద్య విధివ న్మనో విశ్రాంతిం నయేత్,
తతో ధ్యాయేత్ పరంజ్యోతి రాత్మజ్యోతి స్సనాతనమ్"

—గణేశ్వర సంహితా.

13. "యావ న్న చలతే దృష్టి ర్యావ న్న చలతే మనః,
తావత్ పానం ప్రకుర్వీత పశుపాన మతః పరమ్.
యావ న్నేంద్రియవైకల్యం యావ న్న ముఖవైకృతమ్,
తావ దేవ పిబేత్ ద్రవ్య మన్యథా పతనం భవేత్."

—పరమానందతంత్రమ్.

14. పరశురామకల్ప సూత్ర వృత్తి 5—22

15. అందే, 3—11

16. "తస్మా ద్రవ్యాది శ్రితః స్యా న్మతిమాః పురుషోయది,
తద్వై న పరమేశాని నమర్థః కులసాధనే."

తిక్కన

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ

[1944 భారతి సంవత్సరాదిసంచికనుండి]

నాటిక

* ఇందువచ్చు పాత్రలు *

మనుమసిద్ధి—రాజు
తిక్కన—మంత్రి
చిన్నకొమ్మన్న—తిక్కన కొడుకు (14 ఏండ్ల బాలుడు)
మారన్న—దళపతి

అన్నమాంబ—తిక్కనతల్లి
సీతమ్మ—తిక్కనభార్య
ప్రోలమ్మ—ఖడ్గతిక్కనతల్లి, అన్నమాంబ తోడికోడలు.

*



నేను రచించుచున్న 'తిక్కన' అను నవలలోని రెండవభాగము రెండవ అధ్యాయమునకు ఇది రూపాంతరము. కొద్ది మార్పుతో ఒక రంగము నాటకముగా వ్రాయబడినది. అద్దంకి ప్రభువయిన మహారాష్ట్ర సారంగుడికిన్ని, నెల్లూరి ప్రభువయిన మనుమసిద్ధికిన్ని జరిగిన యుద్ధములో మనుమసిద్ధికి సంపూర్ణ విజయము కలిగినదిగాని తిక్కన తండ్రియున్ను, సర్వసేనాధ్యక్షుడును, గుంటూరి దండనాథుడును అయిన కొమ్మన్న యుద్ధములో చనిపోయినాడు ఈ సమాచారము దళపతులలో నొకడును, కొమ్మన శిష్యుడును, భావి జీవితములో మార్కండేయ పురాణకర్తయును అయిన మారన్న కొమ్మన్న భార్య అయిన అన్నమాంబకు తెలుపుటకై పంపబడ్డాడు. ఆ సందర్భమునే ఈ నాటిక వివరించుచున్నది

[పాత గుంటూరులో కొమ్మనదండనాథుని గృహము. చిన కొమ్మన్న, మారన్నల ప్రవేశము]

చిన్నకొమ్మన్న—ఏమి మారన్నా, అప్పుడే వచ్చావు? యుద్ధానికి పోలా?

మారన్న—(వంచిన తల ఎత్తకుండా) పోయే వచ్చారా.

కొమ్మన్న—మరి యుద్ధం చేశావా?

మారన్న—(తలెత్తి) చేశాను.

కొమ్మన—ఎవరినైనా పొడిచావా? నీవు పొడవకపోతే మాని, నిన్నెవరైనా పొడిచారా? (బాగా పరికించి) ఏదీ, ఎక్కడా కత్తి గీసుకొనిపోయినట్లుగానైనా లేదే?

మారన్న—(కొమ్మనను భుజముమీద తట్టుతూ) తీవ్రయుద్ధమే జరిగింది లేరా.

కొమ్మన—(ఎగతాళిగా) యుద్ధం జరిగి ఉంటుందిలే. నీవు కూడా కాస్త (తన భుజము చూపి) ఒణమేశావా?

మారన్న—(కొద్ది నవ్వుతో) పోట్లాడాములే, ఉండరా. (చిన్న ముఖము పెట్టును.)

కొమ్మన—ఏం, మొగ మట్లాఉంది? మొదట బర్రట్లాడుతూ పోయి—పారిపోయి వచ్చావా? (పాటోపంగా ఎగాదిగా చూస్తూ) సేనాపతిగారు మిమ్మల్నందరిని కవ్వించి పురికొల్పిందరే, ఉప్పొంగి అంటే ఉప్పొంగి అని వెనక్కి పిక్కబలం చూపావా? భేరి మోగంగానే భయపడి వచ్చిన దళంలాగ కనపడుతుందే! యుద్ధంలోనుంచి పారిపోయి వచ్చిన వాండ్లకు ఎఱ్ఱ చెరువు గట్టున మఱ్ఱిచెట్టుక్రింద మెడకు ఉచ్చు తగిలిస్తారు. జాగ్రత్త!

మారన్న—ఒరే కొమ్మన్నా! నీ వాగుడు కాస్త కట్టిపెట్టు. మామ్మగారెక్కడున్నారు?

కొమ్మన— (కోపపూర్ణముతో) ఏమి, యుద్ధపు వంగతులు చెప్పు.

మారన్న—చెపుతా లే. మామ్మగారెక్కడున్నారు ?

కొమ్మన—నాయనమ్మ వస్తే చెపుతావా? గౌరీవ్రతం చేసుకుంటున్నారు. ఇవాళ ఉపవాసం. అదుగో వస్తున్నారు. (ఎదురుగా నడుస్తూ) నాయనమ్మా! మారన్న యుద్ధానికిపోయి వచ్చాడు. వార్తలు చెపుతాట్ట. రమ్మని రా.

మారన్న—అమ్మా! నమస్కారము.

అన్నమాంబ—ఎప్పుడు వచ్చావు మారన్నా!

మారన్న—ఇప్పుడే వస్తున్నాను తల్లీ!

అన్నమాంబ—ఎక్కడయింది?

మారన్న—ఒంగోలునుంచి ఈవరంగందాకా తల్లీ.

అన్నమ్మ—యుద్ధానికి తారసిల్లారా రెండు పక్షాలూ?

మారన్న—యుద్ధం పూర్తి అయి మనకు సంపూర్ణ విజయం కలిగింది తల్లీ.

అన్నమ్మ—విక్రమసింహపుర సేనలు వచ్చి కలుసుకున్నవా ?

మారన్న—అవి రాకముందే మన ఒక్క గుంటూరుసేనే కదిపింది. మన అశ్విక దళం వీరవిహారం చేసి—

అన్నమ్మ—(సంతోషంతో మెడ పొడిగించి) ఒక్క మీ తాతయ్యగారి సేనకే యావత్తు విజయమూ చెందుతుం దన్నమాట. ఈసారి మరీ యుద్ధానికి పోవడమంటే స్వర్గానికి పోతున్నంత ఉత్సాహపడ్డారు.

మారన్న—(చకితుడై) ఇదేమి తల్లీ అట్లా అంటిరి?

అన్నమ్మ—(పూర్వభావ ఉద్ఘాట్య కంఠముతో) తల్లీ అని ధ్వనించిందా ? సర్వా లేదు లే. (ఇష్టగోష్ఠి ధ్వనితో) అంతా బాగున్నారా?

మారన్న—(తలవంచి) అంతా ఎట్లా బాగుంటారు తల్లీ!

అన్నమ్మ—అవును. యుద్ధం గదా! పాపం! పదాతులే ఎక్కువ పోతారు. సేనాపతులు వెనుక దూరంగా ఉంటారు గనుక వారికి అపాయం తక్కువ.

మారన్న—(భావగర్భితంగా) వాండ్లుకూడ కొందరు పోతారు తల్లీ!

అన్నమ్మ—(ఆకాంక్షా స్ఫూర్తితో) కేతన కులాసాగా ఉన్నాడా?

మారన్న—ఉన్నాడు తల్లీ! సైన్యంతో వస్తాడు.

అన్నమ్మ—దళపతులు కూడ దెబ్బతింటారు. జనంలో ఉంటారు గనుక. సేనాపతులు ఎవరు పోయినారు? అల్లాడమంత్రి కులాసాగా ఉన్నాడా? తాతగారికి క్షేమమా?

మారన్న—అల్లాడి కులాసాగానే ఉన్నాడు తల్లీ !

అన్నమ్మ—(ఆతురతతో) మరి తాతగారు?

మారన్న—తాతగారా తల్లీ!

అన్నమ్మ—(ఆవేగంతో) అవును. తాతగారు. ఏమిటి సందేహము?

మారన్న—(కళ్లనీరు కారుస్తూ) తలవంచి, లేరు తల్లీ!

అన్నమ్మ—లేనేలేరా?

మారన్న—లేరు తల్లీ, లేరు. యశఃకాయమాత్రం ఉంది.

అన్నమ్మ—(కంట తడి ఆపుకుంటూ) ఏం జరిగిందేమిటి?

మారన్న—(వీరోత్సాహంతో) తన అయిదు వందల అశ్విక దళంతో పది వేల సైన్యంపైబడి అతిభయంకరంగా ఒక జాము వీరవిహారంచేసి కఱకుటమ్ములతో ఎక్కువమంది దళపతుల ప్రాణవాయువులు హరించి చివరకు సారంగుని చెన్నంటి అర్ధచంద్ర బాణప్రయోగించు సారంగు) దక్షిణ బాహావును నఱకంగా ఖేదించి కొమ్మనభూపుడు అస్తమించాడు తల్లీ! (అని తలవంచుకొనును.)

అన్నమ్మ—(ఉత్సాహం అణచుకొని) నా నాథుని వీరశిరోభూషణముతో నా చెవులకు విందు చేశావోయి మారన్నా! నా నాథుని వైదిక ఖడ్గ మంత్రరచనము, ధనుర్వ్యాసమారచనము నా చెవుల మ్రోగుతున్నవోయి. నా నాథుడు యుద్ధానికి బయలుదేరేముందు నామీది అపార ప్రేమచే నాకు బహూకరించిన దివ్య ధీర రూపప్రదర్శనమును మరచిపోలేనోయి. నా మనఃఫలకంపై చిత్రించుకున్నాను. అనంతకాలమూ ఆ రూపాన్ని అట్లే పట్టిఉంచుకుంటాను మారన్నా!

కొమ్మన—(ఆశ్చర్యంగా వింటూ) అయితే, తాతయ్యగారు యుద్ధంలో చనిపోయినారా అమ్మా?

అన్నమ్మ—అవును, పోయినారోయి.

కొమ్మన—మనము ఏడవకూడదు గదూ అమ్మా?

అన్నమ్మ—కూడదు బాబూ!

కొమ్మన్న—(మొగముమీద దృష్టి నిలిపి) నువ్వు కూడా ఏడువకోకు అమ్మా! తాతయ్యకు వీరస్వర్గము రాదు మనము యేడుస్తే.

అన్నమ్మ—(దుఃఖము దిగమ్రుక్కొని) ఏడువనులే బాబూ! (మారన్నతో) మారన్నా! నన్ను నెమ్మదిగా గౌరీమందిరంలోకి తీసికొనిపో. బాబును అటూ, ఇటూ తిప్పుకొనిపోయి వాడివాండ్లు వచ్చేవరకు ఏమరాయించి కనిపెట్టి ఉండు.

మారన్న—తల్లీ! ఇటు ఇటు.

అన్నమ్మ—(కాళ్లు తడబడుతూ కొద్ది దూరం అతను దారి చూపిస్తూంటే నడుస్తుంది.)

మారన్న—ఇదిగో గౌరీ మందిరం.

అన్నమ్మ—నేను ఇక్కడ కూర్చుంటాను. ఇక నన్ను పలకరించవద్దు. తలుపు దగ్గరవేసి పో.

మారన్న—అట్లాగే తల్లీ! (తలుపు వేసి) ఒరే బాబూ, కొమ్మన్నా, రా. (చెయ్యి పట్టుకొని కొంతదూరం నడిపించును.)

కొమ్మన్న—ఇక్కడ కూర్చుందాం. నాకు యుద్ధపు సంగతులన్నీ చెప్పు.

(ఇద్దరూ కూర్చుంటారు)

మారన్న—చెప్పనా? భయపడవు గదా?

కొమ్మన్న—నాకా భయము? సంగతులన్నీ చెప్పాలి. తాతయ్య ఏం చేశాడేమిటి, వెళ్లగానే?

మారన్న—తాతయ్య ఆశ్వికదళాన్ని రెండుగా చేశాడురా ముందు. మధ్యలో తాను తంగరాట్టుమీద నిలబడ్డాడు చేతులో ధనుస్సు సంధించి.

కొమ్మన్న—పారంగుడో మరి?

మారన్న—అతనూ సైన్యాన్ని రెండు భాగాలు చేశాడు. మధ్యలో తానూ ఇంద్ర నీలంమీద నిలువబడ్డాడు.

కొమ్మన—తరువాత?

మారన్న—తరువాత తాతయ్య కుడివైపు బలాన్ని కదిపాడు.

కొమ్మన—ఇద్దరూ ఎదురుముఖ్ల నిలిపారు గదా బలాన్ని, పారంగుడు తన కుడి వైపు బలాన్ని కదపలా?

మారన్న—(మెచ్చుకుంటూ) నీకు యుద్ధం ఎట్లా నడుస్తుందో తెలుసురా?

కొమ్మన—నే చెప్పింది సరేనా?

మారన్న—సరే.

కొమ్మన—నన్ను సైన్యంలో చేర్చుకోమంటే మొన్న తాతయ్య 'నువ్వు చిన్నవాడి' వన్నాడు. లేకపోతే నేను కూడా రణరంగానికి రాకపోయినావా? ఆఁ—తరువాత ఏమి జరిగింది?

మారన్న—తాతయ్య ఎడమవైపు బలాన్ని కొద్దిగా ముందుకు నడిపాడు. పారంగుడి బలం రెండడుగులు వెనుకకు వేసింది.

కొమ్మన—మన కుడివైపు బలం ఏం చేసింది.

మారన్న—అకస్మాత్తుగా ఒక పెట్టున శత్రు సైన్యంమీద పడ్డది. పారంగుడి ఎడమ బలమూ, మన బలమూ కదిశాయి.

కొమ్మన్న—అప్పుడే సరైన యుద్ధం మొదలన్నమాట. ఆఁ.

మారన్న—తాతయ్య అల్లెతాడు ఖంగున మోగించాడు.

కొమ్మన—పారంగు డేమి చేస్తున్నాడు? బాణ ప్రయోగం చెయ్యలేదా?

మారన్న—చేశాడు. దాన్ని తాతయ్య మధ్యలోనే తుంచేశాడు.

కొమ్మన—బలే! అన్నీ మధ్యలో విరుగగొట్టాడుగా?

మారన్న—ఆఁ. కొట్టేశాడు. పారంగుడుమాత్రం పూరకున్నాడా?......బాబూ! అదుగోరా, బల్లమీద నీ అమ్మగారూ, దొడ్డఅమ్మగారూ వస్తున్నట్లున్నారు. పో, తీసుకురా.

(ప్రవేశము: సీతమ్మ, ప్రోలమ్మ)

కొమ్మన—(పరుగెత్తుకుంటూపోయి సీతమ్మ ప్రక్కన నిలువబడి వాండ్లను నడిపించుకొని వస్తాడు.)

సీతమ్మ—(పరికించి) దివాణమంతా చిన్నబోయి ఉంది.

ప్రోలమ్మ—అంత పరివారం గదా! అదుగో మిగిలాడు-కోనగావి—దివాణంపూర్తే మునిలి బయ్యన్న. కాస్త నవిటన్నే వాండ్లంతా యుద్ధానికి పోయినారు. (కంటికి చేయి అడ్డం పెట్టుకొని చూచి) అదుగో మారన్న. నీవు పోలే యుద్ధానికి?

మారన్న—పోయివచ్చాను తల్లీ!


ప్రోలమ్మ—అట్లాగా? అమ్మా యెక్కడ?

మారన్న—గౌరీ మందిరంలో ఉన్నారు.

ప్రోలమ్మ—పద.

సీతమ్మ—అత్తయ్య మొగం ఎట్లా చూడడం అత్తయ్యా!

ప్రోలమ్మ—ఏమి చెప్పేమే తల్లీ! మన చేతనయినదా? అన్నా, అన్నా!



రెంటాల వేంకటసుబ్బారావుపంతులుగారు. బి. ఎ., బి. ఎల్

వీరి కాంగ్లేయాంధ్రభాషలయం దసర్గళపాండిత్యము గలదు. వీరాంగ్లేయాంధ్ర భాషలయం దనేక గ్రంథములను రచించినారు. సుప్రసిద్ధ మహాకవియగు షేక్స్పియరు కవిహృదయరహస్యములను గ్రంథరూపముగ వ్రాసి యాంధ్రులకు గీర్తిదెచ్చి వారు. వీరు స్వతంత్రజీవనప్రియులు. ప్రద్యార్జనోపాయము లనేకములు వీరికి బాగుగఁ దెలియును. వీరార్ద్రహృదయముతో బంధువులకు, మిత్రులకు, విద్యార్థులకు ధనసహాయముఁజేయు చుందురు. పంతులుగారాంధ్రులలో విఖ్యాత పురుషులు,

[1910 సాధారణ సంవత్సరాదిసంచికనుండి]

సీతమ్మ—(దగ్గరకుపోయి మొగముమీద చేయిబట్టి నిమురుతూ) అత్తయ్యా! ఇదేమిటి మొగమంతా బిగుసుకపోయింది!

ప్రోలమ్మ—(ఒళ్లు పట్టి చూచి) ఒళ్లంతా అట్లాగే ఉంది. మరణవార్త అకస్మాత్తుగా వినబట్టి నరాలన్నీ బిగబట్టి ఉంటవి. మెల్లిగా వేళ్లతో ఒంటిమీద రాయుండి. (కాసిని నీళ్లు మొగముమీద చిలకరించి) తల్లీ, అన్నా! కళ్లు తెరచి చూడు. నేను అక్కయ్యను. సీత చూడు, ఎట్లా దుఃఖపడుతున్నదో!

అన్నమ్మ—(కళ్లెత్తిచూచి, నెమ్మదిగా లేచి కూర్చున్నది. దుఃఖము ఆపుకోలేక వెక్కుతూ 'అక్కయ్యా' అని కావలించుకున్నది.)

కొమ్మన—అమ్మా! ఏడువకూడదు. ఏడుస్తే తాతయ్యకు కష్టమవుతుంది.

ప్రోలమ్మ—(వీపు నిమురుతూ) ఎంత అణుచుకుందామన్నా ఆగదే తల్లీ! తలగాలిందే దుఃఖము, కడుపు కాలిందే దుఃఖమని ఆపితే ఆగేది కాదే తల్లీ!

సీతమ్మ—కళ్లెత్తిచూడు అత్తయ్యా. ఏదైనా మాట్లాడు నాతో. నాకు భయంగా ఉంది అత్తయ్యా!

అన్నమ్మ—(కొద్దిగా తల యెత్తి, కండ్లు తెరచి) ఏముంది మాట్లాడడానికి? అంతా అయిపోయింది. పెద్దవాడు వచ్చాడా?

సీతమ్మ—రాలే దింకా. ఇప్పుడో, ఇంకాసేపటికో వస్తారనుకుంటున్నాము.

అన్నమ్మ—రాంగానే చెప్పు. అక్కయ్యా మన కీ రాత తప్పింది కాదు గదా!

ప్రోలమ్మ—తప్పదే తల్లీ! తప్పించుకోవడం మనవశమా! అమ్మా! ఇంత పసుపు కుంకుమాలతో వెళ్లిపోయే వ్రాత మనకు వ్రాయలేదు. అదే పుణ్యవతులకో?

సీతమ్మ—అదుగో మా పెద్దబ్బాయి వస్తున్నారు అత్తయ్యా!

అన్నమ్మ—వచ్చాడా నా తండ్రి?

సీతమ్మ—ఆఁ, వచ్చారు. ముంగిట వున్నారు.

కొమ్మన—(గంతువేసి ముందుగా పోయినాడు)

(ప్రవేశము : మనుమసిద్ధి, తిక్కన, కొమ్మన)

కొమ్మన—(దగ్గరకుపోయి) నాన్నా, తాతయ్యగారు వీరవిహారం చేసి వీరస్వర్గానికి వెళ్లారట గాదూ?

తిక్కన—ఎవరు చెప్పారు బాబూ?

కొమ్మన—మారన్న చెప్పాడు. అవునా?

తిక్కన—అవును బాబూ!

రాజు—(చిరునవ్వుతో) ఎవరండీ పిల్లవాడు?

తిక్కన—చిన్న కొమ్మన్నండి. బాబూ! వీరు మన రాజుగారు. వీరికి నమస్కారం చెయ్యి.

కొమ్మన—(వీరపద్ధతిని నమస్కరించి, వీర వైఖరితో నిలుచుంటాడు.)

రాజు—(వీరపద్ధతిని ప్రతి నమస్కారం చేశాడు.)

కొమ్మన—(వెనుకడుగువేసి ప్రక్కకు తప్పుకుంటాడు.)

రాజు—ఆంధ్రజాతి అంతా ఇలా తయారైతే?

తిక్కన—శ్రీ గణపతిదేవ చక్రవర్తి, శ్రీ శివదేవ మహామంత్రి ఈ కలలే కంటున్నారు.

రాజు—దేశం అంతఃకలహాలతో కుంగిపోతున్నది.

తిక్కన—తమ రిప్పటికైనా గ్రహించారు. సంతోషమే.

రాజు—(నాలుగడుగులు వేసి, విచారముతో నిలుచుంటాడు.)

తిక్కన—ఏమిటి ఆలోచిస్తున్నారు? ..

రాజు—నాకు గుండె దడదడలాడుతున్నది.

తిక్కన—గుర్జింమీద దీర్ఘప్రయాణం చేశారు. అది కొంచెము జబ్బయింతువు కూడాను.

రాజు—అందుకు కాదు. నేను అన్నమాంబగారి ఎదుట పడటానికి భయపడుతున్నాను. దుఃఖము పట్టలేక ఏమి తీవ్రంగా మాట్లాడతారో!

తిక్కన—అమ్మగారి తండ్రి సూరన్నసోమయాజులు శాపవాక్యముల దెంటిని సమానప్రతిభతో వర్తింపచేశాడు. ఆమె వీరవత్ని. (నవ్వుతూ) వీరమాత కూడాను. ఈ చిన్న కొమ్మన్నది ఆమె తీర్పు ఈ వంగడములో ఐదు తరములనుండి నా స్తిత్రిక్, ఘంటానికి వీరనధార లేదు

రాజు—మామా! క్షమించు నిమిషములో వీరరసం కురిపించావు ఇకమీద నీవు కత్తిని ఒరలోబెట్టి ఘంటాన్ని బయిటికిలాగి ఆంధ్రావనిని సర్వతోముఖంగా విజృంభింపజేస్తూ కవిబ్రహ్మవై ఆంధ్రజాతిని సృష్టించుటువుగాని

తిక్కన—తమరు సిద్ధ సంకల్పులు కదా!

(రాజు, తిక్కన గారి మందిరములోకి వస్తారు. ప్రోలమ్మ, సీతమ్మ విశ్రమిస్తారు.)

రాజు—అమ్మా! నమస్కారము.

తిక్కన—అమ్మా! మన రాజుగారు.

అన్నమ్మ—విజయవార్తలు విన్నాను. వారు ప్రభువువారి సేవలో అర్ధశతాబ్దము ప్రశంసాపాత్రంగా వర్తించి చివరకు వారి సేవలోనే వీరమరణము గాంచి ధన్యులైనారు అని నా వాక్యములుగా వారితో మనవి చేయవోయి.

రాజు—మా రాజకుటుంబము మీ మంత్రి కుటుంబానికి మూడు తరములనుంచి ఎంతో ఋణపడి యున్నది.

అన్నమ్మ—ఈ పిల్లవాడిని కనిపెట్టి ఉండండి.

రాజు—నాకు మంత్రి, సోదరుడు, తండ్రి, గురువు కూడా ఈ పిల్లవాడే.

అన్నమ్మ—చిత్తము. ఇంతవరకూ మీ మా కుటుంబములకు అట్టి సంబంధమే ఉన్నది. మీ క్షేమమే మా క్షేమము.

నాయనా! నేను ఈ వార్త విని నీ కోసమే కని పెట్టుకొని ఉన్నాను. సహగమనానికి నీవు ఏర్పాటు చేయించు.

తిక్కన—(కన్నీటితో) అమ్మా! నన్నేమి చేసిపోతావు? నాన్న వియోగమే భరింపలేకుండా ఉన్నాను.

అన్నమ్మ—అందరికీ భగవానుడే రక్షకుడు. నీకూ ఆతడే. భర్త పురుషుడు; భార్య ప్రకృతి. పార్వతీ పరమేశ్వర దాంపత్యమే మన వంశమునకు ఆదర్శము. పురుషుడు పోయిన తరవాత జడస్వరూపమయిన స్త్రీ జీవితము నిరర్థకము.

తిక్కన—"అత్మా వై పుత్రనామా సి" అని పుత్రుడు లేనప్పుడే శాస్త్రాలు సహగమనాన్ని అంగీకరించినవి తల్లీ!

అన్నమ్మ—పురాణదృష్టాంతములనుబట్టి ఆచారము భిన్నము భిన్నముగా నున్నదోయి.

తిక్కన—ఆచారమునకు శాస్త్రాధారము లేదు తల్లీ. ఇంకొక విషయము కూడ నీవు మన్నించవలసియున్నది. తండ్రిగారు మరణ సమయములో నీవు సహగమనం చేయవద్దని, తన ఈ కడసారి కోరికను మన్నించవలసినదని గట్టిగా చెప్పినారట. దొడ్డనాన్నగారు కూడ ఆటులనే తమ కోరికను వెల్లడించారు. దొడ్డమ్మగారు కూడ దానిని మన్నించారు.

అన్నమ్మ—ఇది వాస్తవమా?

తిక్కన—నీ పాదాల సాక్షిగా మనవి చేస్తున్నాను.

కొమ్మన—ఎందుకు నాన్నా, మీరు ఇంత వద్దని బలవంత పెడతారు?

తిక్కన—(నిర్వాంతపోయి, మళ్ళీ సద్దుకొని) బాబూ! తాతగారి ఆజ్ఞయి యిది.

కొమ్మన—అయితే సరే.

రాజు—(కుర్రవాడిమీద చేయివేసి) భేష్! బాగుంది.

అన్నమ్మ—అక్కయ్యా! నీ వేమంటావు?

ప్రోలమ్మ—నేను కొండంత ప్రభువును పోగొట్టుకొని జడములాగ నిత్యభర్యాలు మింగుతూ రోజులు లెక్కపెట్టుకుంటూ జీవించడం వారి ఆజ్ఞచేతనే. నీవు కూడా తపస్సు చేసుకుంటూ ఉండు తల్లీ!

అన్నమ్మ—సరే. ఇక నిత్యకర్మకు ఏర్పాటు చేసుకోండి.

తిక్కన—ప్రభూ! సెలవా యికను?

రాజు—అమ్మా! శలవు.

అన్నమ్మ—చిత్తము. (అందరూ నిష్క్రమింతురు.)

అన్నమాంబ

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ

[1946 వ్యయ సంవత్సరాదిసంచికనుండి]

కొమ్మనదండనాథుడు—తిక్కన తండ్రి. నెల్లూరు ప్రభువగు మనుమసిద్ధి పాలనలో గుంటూరికి దండనాథుడు. మహాపండితుడు. అధ్యయనపరుడు. వీరుడు. సారంగునితో మనుమద్దికి ఒంగోలులో జరిగిన యుద్ధములో సేనాపతిగా ఉండి విజయముగాంచి వీరమరణమును బొందినాడు.

అన్నమాంబ—కొమ్మనదండనాథుని భార్య; తిక్కనతల్లి.

సీతమ్మ—తిక్కన భార్య.

దోహత్తనారాయణ—ఖడ్గ తిక్కన తమ్ముడు; కొమ్మన శిష్యుడు.

అన్నయమంత్రి—వరంగలు నుంచి వచ్చిన రాయబారి.

ఆనాటికి పదోరోజు. బంధువులంతా అన్నమాంబ మొగం చూడడంకోసం వస్తున్నారు. సీతమ్మ కాపురానికి వచ్చిన కొత్తలో అన్నమాంబకు పెండ్లీడు వచ్చిన ఒక్క ఆడపిల్లపోయింది. సీతమ్మ "అత్తయ్యా—అత్తయ్యా" అంటూ తలలో నాలుకలాగు వదలకుండా వెంటదిరుగుతూ పుత్రికా శోకాన్ని మరిపించింది. చూచినవాండ్లు తల్లీ, బిడ్డా అనుకుంటారుగాని అత్తా, కోడలూ అని అనుకోరు. తిక్కనకు నెల్లూరిలో ఉద్యోగమయిన కొత్తలో తల్లిని వదిలి అత్తవారింటికి పోయినట్లుగా గుంటూరునుంచి నెల్లూరు పోయింది.సంవత్సరానికి ఒక మాటయినా తల్లిని చూడడానికి పోకపోయినా మళ్ళుబట్టినట్లు అత్తా, కోడలూ ఒకరి నొకరు చూచుకోకుండా ఉండలేకపోయేవారు. సీతమ్మ తల్లి "నా బిడ్డకు మందుపెట్టి నాకు గాకుండా చేసిం"దని వియ్యపురాలిని పోస్యమాడేది. శపారి వచ్చినప్పటినుంచి అత్తను నిమిషము వదిలి పెట్టకుండా ప్రక్కలోనే, మీద చేయివేసుకొని పడుకొనేది. ఈరోజు ఉదయంనుంచి ప్రక్కన కూర్చొని, మొగమువంక చూస్తూ, ఏకధారగా కండ్లనీరు గారుస్తూ కూర్చున్నది

అన్నమాంబ—ఆదేమిటే పిచ్చిపిల్లా! ఒక్కమోయిని కండ్లనీళ్ళు పెట్టుకుంటూ కూర్చుంటావు. కండ్లకు అపరోధము గాదూ?

"నీ పునిస్త్రీమొగము ఈ జన్మానికి ఇక మళ్ళీ చూడముగా అత్తయ్యా" అని సీతమ్మ పెద్ద పెట్టున ఏడ్చింది.


అంతలోకే తిక్కనా, దోహత్త నారాయణ గదిలోకి వచ్చారు.

అన్నమాంబ—నాయనా వచ్చావుటరా దోహత్తా! నీవు అందరికంటె రెట్టింపు పాఠాలు తీసుకొని ఎక్కడా పట్టు పోకుండా ఒప్పచెప్తుతూంటే మురుసుకొనేవారు. అనధ్యయనపు రోజుల్లో గూడా ఏవో పాఠాలిస్తుంటే 'విశ్రాంతి లేకపోతే వాడికి జబ్బు చేయదా?' అని నేనంటే, 'వాడి'కేమీ జబ్బుచేయదు. అట్లా అనబోకు. నిజంగా జబ్బు చేస్తుంది' అనేవారు. పాఠాలు చెప్పడమంటే అలుపు ఎన్నడూలేదు. ఇక్కడికి యాళ్ళయేండ్లనుంచి విధి విరామం లేకుండా ఒక్క తీరున పాఠాలు చెప్పిన నోరు మూతబడ్డది. ఆ చదువుకొన్న చదువంతా ఏ మట్టిపాలయిందో?

కడపటిమాట తిక్కనకు శూలమై తాకింది. దోహత్త తిక్కన మొగం చూచాడు తండ్రి మరణమువలన సృష్టి విధానమును గూర్చిన ఆయన విశ్వాసము లెన్నటికో సాదు కదిలిందని యెరుగడు.

తిక్కన—ఒరే నారాయణా! మత సిద్ధాంతములను గూర్చి నాన్నగారు తరచుగా వెల్లడిచేస్తూ వచ్చిన అభిప్రాయాలు కొన్ని నాకు కొత్తగా కనుపడేవి. మీరిద్దరూ ఏకీభవిస్తుండేవాండ్లు. ఈ పది రోజులలో నా యభిప్రాయాలలో నా తలవెంట్రుకలన్ని మార్పులు వచ్చినవి. ఏదో సందేహం కలగడం, నివర్తి కావడం దానంతట అదే అవుతున్నది.

ఇది 'తిక్కన' అనుపేర శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు వ్రాసియుండు నవలలో 5, 6 అధ్యాయముల గ్రంథము.



దౌహిత్ర—శుద్ధసత్త్వబుద్ధులకు ఎందరోలు భగవంతుడే కలిగిస్తాడు. సమాధానాలా ఆయనే చూపుతాడు.

తిక్కన—ఇదివర కిట్లా సమాధానాలు రావడంలేదు

దౌహిత్ర—భగవంతు డీమధ్యనే మీకు సత్త్వబుద్ధి ప్రసాదించి ఉంటాడు.

తిక్కన—ప్రత్యేక పరిస్థితు లేమి వచ్చినవి?

దౌహిత్ర—చిన్న మన దొడ్లో మామిడి ఈ యేడు పూతకు వస్తుందిరా అంటిరే. మామిడి పూతకు వస్తుంది. కోడి కూతకు వస్తుంది. లేడి యీతకు వస్తుంది.

తిక్కన—కాలము పక్వం చేస్తుంది.

దౌహిత్ర—భగవానుడు పక్వం చేస్తాడు.

తిక్కన—కాలస్వరూపిణియైన శక్తి చేస్తుంది.

దౌహిత్ర—భగవంతుడు లేకుండానా?

తిక్కన—భగవంతుడు ద్రష్టగా ఉంటాడు. చూస్తూవుంటే సృష్టి అయిపోతూ ఉంటుంది.

దౌహిత్ర—ఆయన చూస్తూవుండకపోతేనో?

తిక్కన—బండి ఆగుతుంది.

దౌహిత్ర—మీరు రోజూ మామిడిచెట్టువంక చూస్తున్నారు. అది పెరుగుతున్నది. పరబ్రహ్మముకూడా చూస్తూ ఉన్నాడు. అది పెరుగుతున్నది. రెండుచూపులూ ఒకటేనా?

తిక్కన—వాడి పట్టే చూపు.

దౌహిత్ర—మీరు కండ్లు బెట్టుకొని చూచినా అది పెరగడంలేదు. పరబ్రహ్మ కండ్లు లేకుండా చూచినా అది పెరుగుతున్నది.

తిక్కన—ఆయనవిషయములో చూస్తున్నాడనే ధాతువుకు చేస్తున్నాడనే అర్థము

దౌహిత్ర—చేస్తున్నాడని అనకుండా ద్రష్ట అని ఇంకొకమాట ఉపయోగించి సంతమాత్రంచేత చేయనట్లు అర్థంకాదు. నా ఉద్దేశములో గౌడపాదుని అజాతవాదానికి కాళ్లు లేవు ఒక వస్తువును చేయడమంటే రోట్లో వేసి దంచి చేస్తేనే చేయడంగాదు. ఎట్లా చేసినా చేసినట్లే. ద్రష్టగా ఉండి చేయడం చేసే విధముంలో భేదం.

తిక్కన—శక్తి చేస్తుంది.

దౌహిత్ర—ఎవరి శక్తి?

తిక్కన—శక్తికలవాడిది

దౌహిత్ర—ఆ శక్తు డెవరు? పరమాత్మే శక్తుడయితే శక్తి చేసిందన్నా, పరమాత్మ చేశాడన్నా ఒకటే.

ఇటువంటి వాదములలోకి దిగితే దౌహిత్ర తిక్కన విషయాలు మరచిపోతాడని తిక్కనకు తెలుసు. తామూ ఆదారినే కొంతసేపు పోయినాడు అక్కడ తప్పుకొని తల్లి వంక తిరిగి 'అమ్మా' అని పిలిచాడు.

అవ్వ—ఆపా రేమిరా? మీ నాన్నగారి మాటలు వింటూ ఉన్నాన్నది

తిక్కన—ఈ భావాలన్నీ వారివే. వారికి మాతవ భావాలు స్థిరపడి వెల్లడించేటప్పటికి నేను నెల్లూరు వెళ్ళిపోయినాను బాగా ముమ్మరపు రోజులలో వీ డాయన దగ్గర భావ్యశుద్ధి చేసుకున్నాడు. వీడు మొదటినుంచీ కూడా తిక్కతర్కం చేస్తూనే ఉండేవాడు. ఇప్పుడు పెద్ద సిద్ధాంతి అయినాడు. మమ్మును వాదములో పెలకట్టనీయుడు.

అవ్వ—వాడిని ఆశీర్వదించు. మంచి ఉద్యోగము కూడ దొరికింది. దేవుడిచ్చిన ఆయువు తిన్నగావుంటే వాడే ప్రభువు డవుతాడు

దౌహిత్ర—చిన్నమ్మా—ఇదంతా నీవలనేనే.

అవ్వ—కావియ్య నాయనా! నా కథ ముగిసింది కదా. ఇక రోజులు లెక్కబెట్టుకుంటూ కాలంకోసం కనిపెట్టుకొని ఉంటూ.

దౌహిత్ర—చిన్నమ్మా! నీవు పండిపోయినావే.

అవ్వ—ఇక ఎండి రాలుతాను.

తిక్కన విభ్రమపడి వింటున్నాడు. పండి, ఎండి, రాలడమనే మాటలు ఆవేశభావాలు తోస్తూ మనస్సును తొలుస్తున్నవి.

తిక్కన—అమ్మా! ఇవ్వాళ పదవరోజు. జరుగవలసిన పనేమిటి?

అవ్వ—(కొంతసేపు పాలోచించి) మీ రిద్దరూ కూడ ఇక్కడే ఉన్నారు. నాకు మీ నాన్నగారు పోయినారనే భావమేలేదు. సహగమనము చేయవలెనని అప్పుడు తోచింది గాని అంత తీవ్రత ఇప్పుడులేదు. భగవానుని అర్ధనారీశ్వరత్వం తెలుసుగా సృష్టికి వస్తున్నది. భార్యా భర్తలు రెండు వ్యక్తులుగారు. మానవునియొక్క కుడిభాగము పాదరస పదార్థము; ఎడమభాగము గంధక ద్రవ్యము. పురుష స్త్రీ సమ్మేళనములో ఏ ద్రవ్యము బలవత్తరమో ఆ రూపము సువ్యక్తమవుతుంది. ఏక వ్యక్తి ముఖద్వయముతో జన్మించి తూర్ధ్వయమున ఆత్మోపలబ్ధిని పొంది పూర్ణత్వమును పొందుతుంది. వీటికి పూర్తిగా ఎడబాటులేదు. ఉభయులను స్థూల శరీరములలోనే ఉండవలసిన అవసరములేదు. ఆ రూపము యొక్క ఛాయ నేను. నే వెళ్లినప్పుడును మనాసినినే. ద్వైధ్యమే లేదు నాకు.

తిక్కన—నా కందలేదే తల్లీ నీ వున్నత భావాలు!

అవ్వ—పురుషునికీ, ప్రకృతికీ సత్యత్వములో లేదా ఉండవచ్చుమగాని నిత్యత్వములో లేదు గదా.

తిక్కన—అవును.

అవ్వ—సదసత్తులకు ఎడబాటు ఎక్కడ వున్నది?

దౌహిత్ర—సాంఖ్యదృష్టిలో చూచినా లేదు. వేదాంత దృష్టితో చూచినా లేదు.



ముక్కు దిబ్బడివేస్తుంది ఎందుకు?

చలిగాలి మీ వ్యాధి నిరోధక శక్తిని తగ్గిస్తుంది. ముక్కు లోపలి చర్మంలోని వ్యాధి నిరోధకాలన్నీ నీరసించి పోతాయి. సాధారణ జలుబులకు మూలకారణ మవుతున్న విషక్రిములు నాశికా నిరోధకాలను దాటి ముక్కు లోపలి చర్మాన్ని ప్రకోపింపజేసి శ్లేష్మ ద్రవాన్ని ఎక్కువగా జనింపజేయడంవల్ల ముక్కు ఓగురా ఉంటుంది. కాని మీరు బాధపడవలసిందేనా? సాధారణ జలుబుకు నివారణ ఇంకా కనిపెట్టలేదు. కనీసం మీరు చేయగలిగిందేమంటే చలిగాలి తగలకుండా వెచ్చని దుస్తులు వేసుకొని జలుబును ఎక్కువచేసే దుమ్ము, చలిగాలి తగలకుండా పూర్తిగా విశ్రమించడమే. ఏది ఎలాఉన్నా, సరికం జలుబు ఉన్నప్పటికీ, ముక్కు దిబ్బడను పోగొట్టుకోవచ్చు. నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్ అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ త్వరగా గుణాన్నిచ్చే 'నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్' ముక్కు దిబ్బడను అమోఘంగా కుదిర్చే మందుల సమ్మేళనంతో కలిపి తయారు చేయబడినది. ముక్కు దిబ్బడ తగ్గిపోయి హాయిగా గాలిని శ్వాసింపజేసి ప్రకోపించిన నాసికా ద్వారంలోని చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. అప్పుడప్పుడు అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ లోని శక్తివంతమైన మందులను పీల్చడంవల్ల హాయిగా ఉంటుంది. సరియైన జాగ్రత్త తీసుకుంటే జలుబు తగ్గిపోతుంది.

చలికాలం తేమకి అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ అవసరానికి అందుబాటుగా ఉంచండి.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ - క్షేమంగా గుణాన్ని కలిగించే నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్

అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ



JWT/AM/6610

అన్న— ఇంతవరకు అవగాహన అయింది

అన్న—ప్రకృతికి అనాథత్వ మెప్పటికీ లేదు. ఈ జంట ఎరూపస్థితినుండి సరూపస్థితి కిరావడమౌతుంది.

దౌహిత్ర—అద్భుతమయిన రూపము వస్తుంది.

అన్న—అద్భుతమే. లోపలనున్నదే వ్యక్తమయింది. మరియొకచోటినుంచి రాదు.

తిక్కన—అది లీల గదా.

అన్న—లీలలో ఆనంద ముండదా?

తిక్కన—ఎవరికి ఆనందం?

అన్న—ఎవరికి లీలో వారికే ఆనందం.

అన్నయమంత్రి—(గది వాకిట్లోనుండి)

"నేను అన్నయ్యను. అమ్మగారి శలవయితే వారి దర్శనం కొరకు లోపలకు రావలెనని బయట నిలుచున్నాను. మీ యందరి సంభాషణను విన్నాను. ఇక ఆగలేను. శల విప్పించండి. లోపలికి వస్తాను. నా అమ్మ దగ్గరకు నేనుమాత్ర మెందుకు రాకూడదు?"

తిక్కన తల్లివంక చూచాడు. ఆమెకు ఆక్షేపణ లేనట్లు తోచింది.

తిక్కన—అయ్యా! తమరు రావడాని కేమాక్షేప ణున్నది? దయచేయండి లోపలికి.

అన్నయ్య—ధన్యోస్మి.

అని లోపలికివచ్చి ఉత్తరీయము నడుముకు జుట్టుకొని అన్నపూర్ణాంబకు సాష్టాంగ నమస్కారముచేసి వెంపలు వేసుకొని కూర్చున్నాడు.

తిక్కన—ఇంతవరకు సంభాషణంతా విన్నారు గనుక ఇక్కడినుంచే సాగింతాం.

అన్నయ్య—లీల ఎవరికో ఆనందమూ వారికేనని దౌహిత్రగారన్నారు.

అన్న—కనిపెంచిన తలిదండ్రుల కానందముండదా?

దౌహిత్ర—ఉంటుంది. పిల్లలు చస్తే ఉండదు.

అన్న—ఒరే నారాయణా!......ఇప్పుడు దౌహిత్రవు గనుకనే. బాణాలు రెండు చేతులా విసిరి దౌహిత్ర బిరుదు సంపాదించావు. వాదములో గూడా అంతే నీవు. అయినా నేను మొదటి పేరుతోనే పిలుస్తాను.

సృష్టిలో చావులేదు. లయము లేనేలేదు. ఈ విశ్వ మాతాపితలు అంత తెలివితక్కువ వాండ్లూ, చేతగాని వాండ్లూకారు. అట్టి తెలివి తక్కువ పని చేయరు. సంపూర్ణదృష్టి లేక పునస్థితి లయము అని అనుకుంటాము. ఏమనుకున్నా గమ్యస్థానమువంక నడుస్తూనే ఉంటాము. మన అభిప్రాయాలనుబట్టి సృష్టిక్రమము మారదు. గమ్యస్థానము వంక నడుస్తూనే ఉంటాము మెల్ల మెల్లన.

దౌహిత్ర—దీనివలన విశ్వపితలకు అనుభవ ముండదా?

అన్న—ఉంటుంది. ఆనందానుభవము. నీవే అంటివిగా!

తిక్కన—సృష్టి లేకుండా వారి కనుభవము రాదా!

అన్న—ఈ అనుభవము రాదు. అనుభవము లేకుండా ఏ అనుభవమూ రాదు. అది అసంభవము. స్వవచన వ్యాఘాతము.

తిక్కన—నిష్కామ కర్మ అయితేనో?

దౌహిత్ర—నిష్కామకర్మ విషయములో కోరిక లేదన్నారుగాని అందువల్ల అనుభవము లేదనలేదు.

అన్న—చాలా శాఖాచంక్రమణ మయింది. అసలు విషయానికి వస్తాము. నలుగురూ ఏమయినా అనుకుంటారేమోనని లోకాచారము జరుపుకొంటే జరుపుకోవచ్చును.

దౌహిత్ర—మనము కర్మకాండలో భాగము కాదు. పూరిబయటికిపోయి మంగలికి తలయియ్యడం అనవ్వాం.

తిక్కన—శ్రీమద్రామానుజులు వపనము చేయించుకొన్న స్త్రీని చూస్తే సచేల స్నానము చేయవలసిం దన్నారు.

అన్నయ్య—బసవేశ్వరులు కూడ అంగీకరించలేదు.

అన్న—ఊరిబయటికి పోకుండా యిక్కడే జరుపుకోవచ్చు. విశేష చర్చలేకుండా కానియ్యండి. నా భావములో నేను నిత్య సువాసినినే.

ముగ్గురూ బయటికి వచ్చారు.

తల్లితో మాట్లాడి యివతలకు వచ్చిన తరువాత ఆమె వ్యక్తపరచిన పురుష ప్రకృతుల నిత్యదాంపత్య లీలాసిద్ధాంతము తన మనోనేత్రమునకు మఱుగుపడియున్న ఒకనూతన విజ్ఞాన ప్రపంచమునకు కవాటము బార్లా తెరచి ప్రదర్శించినట్లయింది. ఆ ప్రపంచానికి ఎటుచూచినా అంతు కనబడలేదు. "పాదోస్య విశ్వా భూతాని, త్రిపాద స్యామృతం దివి" అని పురుష సూక్తములో చెప్పినట్లు మూడు భాగములు యథాప్రకారముగానుండి నాలుగవ భాగము మాత్రము ఈ సమస్తమున్నైనది. "ఏతావా నస్య మహిమా"—ఇది ఆయన మహిమట. అని తనలో తాము పైకి వినబడేటట్లు అనుకుంటూ నవ్వుతున్నాడు తిక్కన.

దౌహిత్ర—ఏమిటన్నయ్యా యోచిస్తున్నావు? చిన్నమ్మ చెప్పిన దానిమీదనేనా ఈ ఆలోచన?

అన్నయ్య—సృష్టి యావత్తూ పరమాత్మునియొక్క వ్యక్త అర్ధనారీశ్వర రూపమే.

దౌహిత్ర—ఇది అంతయు ఆయనయొక్క మహిమ అని ఎందుకన్నారు?

అన్నమాంబ—ఒరే నారాయణా! ఆ మాటలు ఇక్కడే మాట్లాడుకోరాదా? నేను కూడా వింటాను.

అన్నయ్య—అవును. వారి దగ్గరే మాట్లాడితే వారి సాయం కూడా కలిసివస్తుంది.

ముగ్గురూ మరల లోపలికిపోయి కూర్చున్నారు.

అన్నయ్య—దోహత్త ప్రశ్న కేమి జవాబు?

తిక్కన—ఏ హద్దులకూ లోబడనట్టియు, అమృత స్వరూపియునగు పరవస్తువు ఇరుకులలో ఒదిగి శాలబద్ధమై జరామరణములకు లోనై యుండుటయే పరమాత్ముడు చేసిన మహాత్యాగము. అందుచేతనే మానవుడు త్యాగము చేయలేక జీవింపగూడదని ఈశోపనిషత్తు చెప్పుచున్నది. త్యాగమువల్లనే అమృతత్వము పొందుదురని "త్యాగే నైకేన" అను శ్రుతివల్ల ప్రకటితమవుతున్నది. ఈ త్యాగమే ఆయన మహిమ. మానవుడు దాని ననుకరించవలెను.

దోహత్త—ఒకప్పుడు లోభిగావుండి త్యాగి అయినాడని అర్థమా?

తిక్కన—ఆయన ఎప్పుడూ త్యాగే.

దోహత్త—పరమాత్మునకు సగుణ నిర్గుణాలు రెండూ స్వభావ ధర్మములే అన్న మాట.

అన్నయ్య—ఒక వస్తువు సగుణమూ, నిర్గుణమూ గా గూడా ఎల్లా ఉంటుంది? ఏదో ఒకటే సాధ్యమవుతుంది.

తిక్కన—అందువల్లనే పరబ్రహ్మము ఎప్పుడూ నిర్గుణుడే అన్నారు.

దోహత్త—అంటే పరబ్రహ్మము ఈ విశ్వమంతా కావడముగాని, సృష్టించడముగాని లేదన్నమాట. సృష్టిస్తున్నాడని అనేక శ్రుతులు చెపుతున్నవే?

తిక్కన—అవునంటే పరబ్రహ్మ మార్పుజెందినట్లు అంగీకరించవలసి వస్తుంది. అందుకని మార్పు చెందినట్లు కనపడునుగాని నిజముగా మార్పు చెంద డన్నారు.

దోహత్త—ఎవరిని మోసగించడానికి ఈ కనపడడము? సత్యమేదో అదే కనపరచ రాదా?

తిక్కన—ఆయన సత్యమునే కనపరుస్తున్నాడు. మనమే భ్రమపడుతున్నాము

దోహత్త—లేనిది ఉన్నట్లు కనపడి మనలను భ్రమ పెడుతున్నాడు.

తిక్కన—ఆయన చేయనట్లే కనపడుతున్నాడు. మనమే భ్రమపడుతున్నాము.

దోహత్త—శ్రుతులు పరబ్రహ్మము చేస్తున్నాడనిగాని, అవుతున్నాడనిగాని చెప్పకపోతే మన మీ దేవుడి గొడవ లేకుండా హాయిగా ఉందుముగా. అదిగాక మన నీ భ్రమతో ఎందుకు సృష్టించవలె?

తిక్కన—మీరే అయినారు ఈ భ్రమతో.

దోహత్త—అయితే నేను ఇదంతా అయినానని సృష్టిస్థితి లయములు నావల్లనే అవుతున్నవని బడాయికోసము ఒక విధంగా చెప్పుతూ తను మారినానని అనుకుంటారని భయపడి తానేమియు నెరుగనని మరియొకచోట చెపితే అదే మోసమని నేనంటాను. నిజమేదో అదే చెప్పమంటాను. ఆ దేవుడూ, ఆయన శ్రుతులూనూ.

అన్నమాంబ—సృష్టిలోనూ, శ్రుతులలోనూ వ్యక్తమవుతున్న ఈ అద్వైత భావము భగవంతుని మోసమువల్లనని ఒకరివాదమువల్లనూ, జీవునియొక్క బుద్ధి లేనితనమువల్లనని మరియొకరి వాదమువల్లనూ తేటపడుతున్నది. ఈ వాదములలో ఏది సత్యమనుకున్నా, వేదాంతముయొక్క బుద్ధి లేనితనము రుజువవుతుంది. ఇప్పటి కీ వాదము చాలించండి.

దోహత్త—భగవంతుడు వాస్తవమునకు భిన్నముగా కనపడుతున్నాడని ఆయన అన్నాడు గనుక అది మోసమని నే నన్నానుగాని అది నా విశ్వాసముగాదు.

అన్నమాంబ—విశ్వాసములేని వాదన చేయవద్దు. మీ వాదనే దారి తొలిగింది ఈ విషయము మరియొకప్పుడు యోచింతాము. మొదట మీరు ప్రారంభించిన త్యాగము సంగతి మాట్లాడండి.

తిక్కన—ఏవిధమయిన హద్దులకూ లోబడని పరమాత్ముడు హద్దులలో నిముడుటయే త్యాగమనీ, ఈ త్యాగమే ఆయన మహిమను వెల్లడించుననీ నా అభిప్రాయము.

దోహత్త—బయటి బలవంతము లేకుండా స్వేచ్ఛగా నొక కార్యము చేసినప్పుడు ఏ ప్రతిబంధకమూ ఉండదు. వ్యక్తము కావడం పరమేశ్వరుని స్వభావము.

తిక్కన—త్యాగ మనగా అదే. కష్టముతో చేయు త్యాగమునకు విలువ తక్కువ. సృష్టి నిర్హేతుకముగ జరుగుచున్నది. ప్రేమచేత ప్రేరేపింపబడినచో సర్వోత్కృష్టమయినది. ఇట్టి ప్రేమ తల్లి పిల్లలలోనూ, నాయకీ నాయకులలోనూ, స్నేహితులలోనూ సృష్టి యందు వ్యక్తమౌతున్నది.

దోహత్త—అందువల్లనే జ్ఞాన స్వరూపుడైన భగవానునికంటె ప్రేమాస్పదుడయిన భగవంతునినే గోరుకొందును. 'ప్రజ్ఞానం బ్రహ్మ' యను మహావాక్యముకంటె 'రసో వై సః' అను మహావాక్యమే నన్ను వివశుణ్ణి చేస్తుంది. ఈ భావమునే యొక మహాత్ముడు—

> "ఉపాసతా మాత్మవిదః పురాణాః పరం పుమాంసం నిహితం గుహాయాం,
> వయం యశోదా శిశు బాలలీలాకథాసుధా సింధుషు లీలయామః"

అని అన్నాడు

> "పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః ప్రియః ప్రియాయార్హసి దేవసోఢుం"

అని గీత చెపుతున్నది

"ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్" అని శ్రుతి కడపటి వాక్యము చెప్పినది.

అన్నమాంబ—భగవానుడు శక్తిస్వరూపుడు. ఇచ్ఛాశక్తి, మంత్రశక్తి, ఉత్సాహ శక్తి యని శక్తి మూడు విధములు. మన మింతవరకు మంత్ర ఉత్సాహ శక్తులనుగూర్చి యోచించినాము. ఇచ్ఛాశక్తి ఈశ్వరుని మూలశక్తి. ప్రజ్ఞాదిశక్తులు దానిపై నాధారపడి యున్నవి. నిరంతరమును సృష్టిస్థితిలయములను గావించునదియే సంకల్ప శక్తి. 'ఏకం సత్' అను మహావాక్యము అతని నిజ స్వరూపమును దెలుపుచున్నది. పరబ్రహ్మ ఆనామముగాదు. అది నిత్యచలనము. ఉనికి మనుకులు అతని స్వభావములు.

దోహత్త—భగవంతుని ఉండుటలో అగుట గూడ ఇమిడియున్నది. భగవంతుని యొక్క ఈ సృష్టి ప్రేరణశక్తియే జంతువులను వివిధ కార్యములకు బురికొల్పుచున్నది. వృక్షములలోని కదలికయును, నదుల ప్రవాహశక్తియు, సూదంటురాతి ఆకర్షణ శక్తియు భగవానుని సంకల్పశక్తియొక్క వికాసములే.

అన్నమాంబ—దానికి బృహదారణ్యకోపనిషత్తు చెప్పింది కూడ కలపండి. పరబ్రహ్మకు ఒంటరిగావుంటే తోచదుట. రెండుగా ఉంటాడుట. విశ్వమంతా పతిపత్ని రూపం దాల్చింది. అర్ధనారీశ్వర పాత్రను ధరించి విశ్వమంతా నాట్యరంగంచేసి నటరాజను బిరుదమును సంపాదించాడు పరబ్రహ్మ. విష్ణువై లోకమంతా రాసమండలము చేసి రాధామాయితో వేణుగానం చేస్తూ నిత్య లీల సల్పుతున్నాడు. బ్రహ్మయై శారదా ముఖమున చొచ్చి కలల సంయోగమునే సృష్టి కావ్యమును రచించి మహాకవి యనిపించుకున్నాడు. నదులవేగమున, అయస్కాంతముల ఆకర్షణమున, అణువుల రసాయనిక సమ్మేళనమున ఆ వేగము ప్రకటితమౌతున్నది. తరుగుల్మలతాదులలో దాంపత్య ధర్మము సుస్పష్టమౌతున్నది. చిగురు జొంపముల లేతదనమున, విరిగుత్తుల కమ్మతావులయందు, ఆమని విలసనమున రసములు చిప్పిలుతున్నవి. తాళదంపతుల విప్రలంభము, పాట్న దంపతుల ప్రణయ కలహము, చిక్కుడు దంపతుల సంయోగము, లతాధిసారికల గాలి బొజంగులతోడి పై యాటలు విశ్వజననీజనకుల విలాసములను వ్యక్తపరుస్తున్నవి. శుకపిక శారికల వేణుగాన వరళులు, శరభ సింహ శార్దూలముల ఘోర వియోగ కల్లోలములు జగత్పితల కామ సూత్రములపై కారికలు. బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ, సన్యాసములు విశ్వ దంపతుల కొక్కోకమునకు వ్యాఖ్యానములు. పథ్యమును, లంఘనమును క్షుధాభోగములకు దారితీయునుగాని వానిని నశింపజేయునట్లు వానప్రస్థ సన్యాసములు దాంపత్య విరమణమునకు గాక విరమణమునకే తోడ్పడును. వియోగము సంయోగాసక్తిని తీవ్రపరచును. ఆశ్రమ ధర్మములు దాంపత్య ధర్మముయొక్క అవస్థలు.

ఇది సృష్టి రహస్యము. భగవానుడు అణువై, వృక్షమై, జంతువై, మానవుడై విరాడ్రూపమున అన్నమయ, ప్రాణమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశముల నలంకరించుకొని ఆత్మోన్నతిని బొందుచున్నాడు. బీజరూపమున అతని యునికిని సున్న శక్తు లన్నియు మనికిలో విస్తరిల్లుతున్నవి. ఇదియే విరాడ్రూపమున మొలచి, పెరిగి, పూచి, కాచి, పండిన అశ్వత్థము. బృంహతిరి బ్రహ్మ—అనంతముగ పెరిగి పోతున్నాడు. ఆకాశమున నిమిషమునకు లక్షల యోజనముల వంతున విస్తరించుచు, మృణ్మయ అన్ని వైపుల నాక్రమించుచున్నది. ఇదియంతయు భగవాముని ఏకపాద్విభూతి యన్నారుగాని యది పాతమాట. ఇప్పటికి బహుపాద్విభూతియై యుంటుంది. ఉనికి పూర్ణమయి ఎచో మనికి అపూర్ణము గాదు. భగవానుని ఉనికి మనుకులు రెండూ ఒకటే వట్టి ఉనికి కంటే మనికే మేలయింది. భగవానుని మనికి నిత్యము, సత్యము గూడాను.

ఇందులో మానవుని భాగము అతిస్వల్పము. పరమాణువులము. కాని ఈ మహాయంత్రములోని ప్రతి యణువును గూడ భగవానునితోపాటు ఆత్మోన్నతిని బొందుచున్నది. విశ్వ కళ్యాణము మనకును కళ్యాణమే. ఇది భగవానుని త్యాగమా? ఆయనమున్న దేమి చినిడింది! ఇది స్వామికి నిత్యభోగము. నేను నా నాధునితోచేరి పరమాత్మునితోపాటు నిత్యమును సహభోజనము గావింతును. మాకు వియోగములేదు. నేను నిత్య సుమంగళిని.

అన్నయ్య—తల్లీ! మాకు విశ్వదాంపత్యోపనిషత్తును వినిపించితివి

అన్న—తోచినది చెప్పితిని. ప్రస్తుతావస్థలని ఒరిపిడిలో ఇది నాకు సువ్యక్తమైనది.

అన్నయ్య—తల్లీ!

తిక్కన నిస్తబ్ధుడై కూర్చున్నాడు

దోహత్త—చిన్నమ్మా! ఎవరో అనుకుంటారని ఈ ఎవరోపని అంతా జరపడం నా కేమాత్రం ఇష్టంలేదు.

అన్న—మీయిష్టము.

తిక్కన—అవసరము లేదనుకుంటాను.

అన్నయ్య—నా అభిప్రాయమూ అదే.

తిక్కన—అన్యాయము రాత్రి నేనూ, చిన్నవాడు, రాజాగారు మాట్లాడడములో సారంగపాణివల్ల రావలసిన రెండు లక్షల రూప్యములను విద్యకై వినియోగించవలసినదని నిశ్చయించుకున్నాము గుంటూరిలో వాస్నగారపేర ఆయుర్వేద, ధనుర్వేద కళాశాలను స్థాపించవలయునని తలంచితిమి. ఇకమీద మన కీ వూరిలో పనిలేదు. గనుక మన భవనములను కళాశాలల కిచ్చివేసిన బాగుండునని తోస్తుంది మీ అభిప్రాయమేమి?

అన్నమాంబ—నా కిక్క డేమిపని—ఇచ్చివేయవచ్చును.

అన్నయ్య—చాల ఉత్తమమయిన ఏర్పాటు.

దోహత్త—ఈ ఏర్పాటు చిన్నప్ప జీవితాదర్శములకు అనుగుణ్యంగా ఉన్నది.

తిక్కన—సరే, పొద్దెక్కింది ధర్మోదకాల పని చాలాసేపు పడుతుంది గూడను లేవండి.

అంతా లేచారు.

[illegible] (మధ్య) [illegible] గారు

భారతి రజతోత్సవ కవిసమ్మేళనంలో పాల్గొన్న కవి పండితులు.

ముందువరుస - (ఎడమనుండి) శ్రీయుతులు [illegible] లక్ష్మీకాంతం, [illegible] రామకోటేశ్వరరావు, డాక్టర్ నేలటూరి వేంకటరమణయ్య, వ్యాసు శివశంకరులు, వేటూరి శివరామశాస్త్రి, [illegible] ప్రసాద్, [illegible] చంద్రదివాకర్, టి. ఎస్. శాస్త్రి, డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి. (రెండవవరుస): బులుసు వేంకటేశ్వరులు, డాక్టర్ గిడుగు సీతాపతి, నిడదవోలు వేంకటరావు, విశ్వనాథ సత్యనారాయణ, నోరి నరసింహశాస్త్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, మల్లంపల్లి సోమశేఖరశర్మ, పిలకా గణపతిశాస్త్రి, గరిమెళ్ల సత్యనారాయణ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, డాక్టర్ కోట సుందరరామశర్మ. (మూడవవరుస) జనమంచి రామకృష్ణ, కోరాడ రామకృష్ణయ్య, చదలవాడ పిచ్చయ్య, ఆకుండి పరబ్రహ్మశాస్త్రి, శ్రీరంగం శ్రీనివాసరావు, వేదం వేంకటరాయశాస్త్రి, న్యాపతి రాఘవరావుగార్లు.

[1949 సర్వధారి]

నేటి తెలుగు, నోటి తెలుగు

శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి

[1948 సర్వధారి సంవత్సరాది సంచికనుండి]

వెలయగలదు, నేడు వఱకులేని వేరు‑ వేరుగా ఆంధ్రరాష్ట్రం తప్పక వెలయగలదు.

అప్పటినుండీ ఆంధ్రరాష్ట్ర పరిపాలనాతంత్రమంతా, భాషా ప్రయోజనములన్నీ ఆంధ్రభాషామూలకముగనే సాగవలసి తీరును. అంతేకాక వాఙ్మయమునకూడా తెలుగు కీర్తి పెంపొందగలదు.

పరిపాలనాతంత్రములలో ముఖ్యముగా కౌన్సిళ్లు, డిస్ట్రిక్టుబోర్డులు, మునిసిపాలిటీలు, కలెక్టరు మొదలగువారి ఆఫీసులు, కోర్టులు, విద్యాశాలలు, అక్కడి వ్యవహారములు అన్నీ తెలుగులో సాగితే, ఆ యా చోట్ల ఉద్యోగులు, సభ్యులు తెలుగులోనే పనులు సాగిస్తే, ఆంధ్రదేశము నలుమూలలవారు, నానా జాతులవారు సమాన స్వాతంత్ర్యముతో వాగ్వ్యవహారములు ఆయా చోట్ల సాగిస్తే, వాటిని షార్టుహాండు రిపోర్టర్లు అట్లట్లే వ్రాసికొని పత్రికలకు పంపితే, వారి భాషితములు మార్చ వీలులేదు గనుక వాటిని అట్లట్లే పత్రికలవారు ప్రకటిస్తే వాటిముట్టుకు నేటిది కాకపోయినా రేపటిదయినా తెలుగు 'నోటి తెలుగు!' కాకతప్పదు.

మాట్లాడే భాషకూ, వ్రాసే భాషకూ ఐక్యమో, కాకపోతే సాన్నిహిత్యమో అనివార్యం ఏర్పడుతుంది. ఈ మార్పు రాక తప్పదు.

తెలుగు పుట్టిననాటినుండి నేటివరకూ తెలుగువారు భాషాప్రయోజనాలను పెక్కింటిని పరభాషల ద్వారానే పడయడం సంభవిస్తూ వచ్చింది.

ఆదికాలంలో సంస్కృత ప్రాకృతములు తర్వాత తురక, ఇంగ్లీషు భాషలు తెలుగు ప్రజలమీద వెల్లివిరిసి తెలుగుకు రూపేర్పడని పెంపొందించి భాషాప్రయోజనములను పెక్కింటిని తను మూలాన తెలుగు ప్రజలకు ప్రసాదిస్తూ వచ్చినవి.

ఆ యా కాలములలో భాషా ప్రయోజనాలలో ఒక్కటయిన సాహిత్య ప్రయోజనానికి మాత్రమే తెలుగు కొంత ఉపయోగపడుతూ వచ్చింది. కాని అందులో కూడా ఆ యా కాలాలలో సంస్కృత ప్రాకృతములయు, తురుష్కాంగ్లములయు తాకిడి తెలుగు రచనలకు తగులుతూనే వచ్చినది. సర్వ స్వతంత్రత తెలుగుకు పూర్వం కలుగనే లేదు.

అయిపోయిందేదో అయిపోయింది. ఇప్పుడు దేశకాలముల తీరులు మారినవి. ఎప్పుడూ చవి చూచి ఎరుగని మార్పులు సమకూరినవి.

భారతదేశానికంతా ఏకమొత్తాన రాజ్యాంగభాషగా, నవ్యనాగరక భాషగా మూరేండ్లపాటు తెగ వెలిగి అనేకాపూర్వప్రయోజనములనుసాధించి పెట్టిన ఆంగ్లభాష ఇక క్రమక్రమంగా తెరమరుగు కావలసిన స్థితికి వచ్చినది. దాని స్థానమును కొంతవరకైనా హిందీ ఆక్రమించుకొనబోతున్నది.

అయినా అది సర్వ భారతదేశ సామాన్య వ్యవహారములకే పనిగొంటుంది. కాని నేటిదాకా ఇంగ్లీషు పట్టినట్లు దేశభాష వ్యవహారంపై కుత్తికపట్టు పట్టదట!

రాష్ట్రపాలనవ్యవహారాలన్నీ దేశభాషలలోనే జరుగును గనుక దేశభాషలకిక కుత్తిక కోతలు కలుగవు.

కౌన్సిళ్లలో, స్కూళ్లలో, ఇళ్లలో, వాకిళ్లలో, రోడ్లలో, రికార్డులలో, కోర్టులలో, ఉపన్యాసాలలో, రాజ్యశాసనాలలో, గ్రంథ పఠన రచనలలో తెలుగుదేశంవారు సర్వేసర్వత్రా తెలుగు వాడుకనే సాగించగలిగినారంటే—ఆహాహా! తెలుగుకు పలుకుబడి, వెలుగుబడి ఎంతో సర్వోదయంగా పెరుగుతుం దన్నమాట!

తెలుగు వెలుగు లెంత దేదీప్యమానంగా వెలయగలవన్నమాట!

ఇది సర్వోదయమే. సంతోషకరమే. కాని అప్రయోజనపు గొల్పులూ కొన్ని చిక్కులు దీనినుండి మొగరేగుతున్నవి.

గ్రాంథికభాషకూ, ఇంతా ఇటీవల ప్రబలిన వ్యావహారిక భాషకు కూడా ఇప్పటిదాకా ఏదో హద్దుపద్దులలో కొంతవరకైనా ఆచిపట్టుతుంటూ వస్తున్నారు యూనివర్సిటీలవారు, గ్రంథరచయితలు, పత్రికారచయితలు, మరీ పండితులూను.

ఇక దేశం నాయగంపులవారిదాకా సర్వతోముఖమయిన స్వాతంత్ర్యం చెలరేగినదంటే హరిజనుల దగ్గరనుండి ఘనరాజులదాకా సర్వప్రజలూ సర్వ స్వదేశ వ్యవహారములలో సమాన స్వతంత్రులూ, సమాన భాగస్వాములూనయి బజారు కలుపుకొని సర్దుల్లనూ, వద్దుల్లనూ సాగించువారంటే వారి వారి భాషలుమాత్రం కలగాపులగములు కాకుండా దూర దూరములుగానే ఉండిపోగలవా! 'మీజాతి తక్కువది, మా జాతి ఎక్కువది' అనరానట్టే, 'మీ పలుకుబడి తక్కువది, మా పలుకుబడి ఎక్కువది' అని యిక అనవీలుండదు.

కుమారిలభట్టీయాన్నిబట్టి వర్ణాశ్రమ ధర్మాలమా, నన్నయభట్టీయాన్నిబట్టి ఆంధ్రభాషా వ్యవహారాలమా, ఆచిపట్టుకొనే వారు నాలుకలు కరచుకోవలసిన స్థితి వస్తుంది, తప్పదు.

అది పెద్ద యుగపరిణామం వంటిది.

భాషావిషయంలోనే అయినను; ఈ మహత్తర పరిణామంలో రేపు ఇటువంటి స్థితి ఏర్పడుతుందని నిస్సంశయంగా నిరూపించడం విపరీతమూ కాదు. అసలు ఆంధ్రభాషావృక్షం ఎన్ని చిలవలు పలవలు వేస్తూ పెరుగుతూ వచ్చిందో, ఏ కొంతయినా దాని విజృంభణ పూర్వం ఎట్లా ఉండేదో, ఇప్పుడెంత ఉందో పరిశీలించి గుర్తించి చూచినవా రెవ్వరున్నారు?

పై పై జాతులవారి తేరుకున్నభాషల మెఱుగులే ఇంతదాక సారస్వత రచనలలో సాగుతున్నవిగాని దేశం నాలుగంచులా తిరిగి భాషను సర్వేచేసి దాని సర్వాంగ సౌందర్యమును గుర్తించినవా రెవరున్నారు?

జరిగితే ఇకమీదనే ఆ పని జరుగవలెను—ఆంధ్రులే ఆంధ్రదేశాన్ని పాలిస్తారు గనుక!

వాళ్లు, ఊళ్లు, గుళ్లు, కొండలు, నదులు, చెరువులు మొదలగు వాని పేర్లు, వాని పుట్టుపూర్వోత్తరాలు, తచ్చరిత్రలు, జాతులు—తచ్చరిత్రలు, ఆ యా నాళ్లలో ఊళ్లలో ప్రఖ్యాతులైనవారి చరిత్రలు గ్రంథాలు, శాసనాలు, విగ్రహాలు—నాటి కథలు, నోటి పాటలు, పద్యాలు, సామెళ్లు, పలుకుబళ్లు, అపూర్వపదాలు, వాక్య విన్యాసాలు వగైరాలు, బహుజాతులవారి, బహు దేశభాగములవారి భాషాభేదములు, ఆచార వ్యవహారములు—అన్నీ సమాకలనంచేసి సముద్ధరిస్తూ నాటిలోని గుణాగుణములు గుర్తించి నిరూపిస్తూ ఉన్నచో సర్వప్రజలలోనుండి, వారి భాషల నుండి, సారాంశములందగినట్లు ప్రజలూ, వారి భాషలూ మెఱుగులు

దేరితేరి బహుముఖముల, బహువిధముల భాషా రచన స్వాతంత్ర్యంతో సాగి సాగి కొంతకాలం గడిస్తే ఆ బహుత్వంలోనుండి యేకత్వము నెలకొన గలుగుతుంది. ముందు ముందు కాని, అట్టిస్థితి యేర్పడదు. అంటే, యిప్పుడే ఇటువంటి భాషనే 'ఈ విధంగానే వాడవలసింది' అని శాసించడం కూడ ఎవరికీ తరముగాదు

పుర్రెకో బుద్ధి, నోటికో మాటా! మాటాడే భాషకు విలువ ఏర్పడ్డప్పుడు మనిషి మనిషికీ భాషా భేదాలు మరీ ఏర్పడగలవు.

ఒక్కడేకూడా విషయ భేదాలనుబట్టీ, సమయ సందర్భాలనుబట్టీ గ్రాంథిక వ్యావహారిక రూపద్వయంలో కూడా అనేకాంతరాంతర భేదములను వాడుకచేస్తూ ఉంటాడు.

నామట్టుకు నేనే యెఱిగి యెఱిగి అనేక సందర్భాలలో అనేక విధ భాషలను వాడేస్థితిలో ఉంటాను.

వీటి పరిణామాలన్నీ శుభపర్యవసాయులు కాగలవనే ఆశిస్తున్నానుగాని, కొన్ని సందర్భములలో దిగ్భ్రమ కూడా చెందుతూఉంటాను.

ఇప్పటికీ సంస్కృత సమాసాడంబరంబుల డంబులతో పరమచ్ఛాందసముగా వచన రచన చేసేవారు కొందఱు -

ముద్దులు గొలిపే పలుకులతో ఇది గ్రాంథికమనికాని, వ్యావహారికమనికాని నిరూపింప వీలులేనంత సున్నితముగా, సుభముగా వచన రచన చేసేవారు కొందఱు—

ఒడుపులు, ఒయ్యారములుగల వాడుకభాషలో బొంగరమును త్రిప్పినట్లు పొంకముగా వచన రచన చేసేవారు కొందఱు—

మాటాడేటప్పటికంటే కూడా పలుకులను అరగరాచి గాలికి తూలిపోయేటంత తేలికగా వచన రచన చేసేవారు కొందఱూ ఉన్నారు.

కాని వ్యావహారిక రచన పెంపొందసాగినకొద్దీ నుడికారములు, నానుళ్లు, పలుకు పొంకములు, కాకువులు తెలుగు రచనలో వెల్లివిరియసాగినవి.

హృదయములకు హత్తుకోజాలనివి, వ్యవహారానుసరణములేనివి, సంస్కృత పదాడంబర రచనలు సన్నగిల్లిపోజొచ్చినవి.

పుట్టుకతోనే సంగీత హేసనతో కొందఱు పొలుపొందుతూ ఉండేటట్టు సరసాంధ్ర రచనా స్వభావంతోనే జన్మించి చదువు సందె అంతగా లేకపోయినా అతిమనోజ్ఞరచనలు సాగిస్తున్నవా రనేకు లున్నారు. తెలుగు తియ్యదన మట్టిది!

కష్టపడి గట్టిగా విద్యాభ్యాసాదికము కావించి కూడా, పద్యరచన లేవో పరగిస్తూ కూడా విద్వాంసులే కొందఱు అందమయిన వచన రచనల నెలవరుచుకోజాలక పోతున్నారు.

'పత్రికా విలేఖరుల', 'ప్రాముఖ్యతను,' 'విభాగిత భారతదేశమును', హిందూ మహమ్మదీయ 'సఖ్యతను'—ఇక కాదన వీలులేదు కాబోలును.

ఇట్టి పదాలను పత్రికలే కొంతవఱకు పుట్టించి పోషిస్తున్నవి. 'లోకవాడుక'లోనుండి వచ్చినవి కావు పయిపలుకులు.

శయ్యలో వైవిధ్య ముండుగాక! గ్రాంథికమునగాని, వ్యావహారికమునగాని పదముల నుపయోగించుటలో భాషాలోకజ్ఞుల ననువర్తించుటావశ్యకము గదా! ఆచిపట్టునా రెవ్వరు?

వివిధత యింత వింతగా విజృంభిస్తున్నా, కొన్నాళ్లకు దీనిలోనుండి యింకా సిద్ధమయిన రచనపు సరకు నెగడగలదు.

వైవిధ్యమే మెఱుగులు దేరితేరి తనలోనుండి హార్దమహితమయిన యైకవిధ్యము నవతరింపజేయుగలదు.

సత్యాన్వేషణ

శ్రీ గోపీచంద్

[1949 విరోధి సంవత్సరాదిసంచికనుండి]

మానవలోకంలో ధర్మానికి చోటు లేకుండాపోయిందని లోకం గగ్గోలు పెడుతూ వుంది. ఇంచుమించు అన్ని దేశాలలోని మేధావులూ ఈ విషయం నొక్కి చెప్పుతున్నారు. పరిస్థితులు ఈ విధంగానే సాగిపోతే, కొద్ది కాలంలోనే మానవుడు, యుగ, యుగాలనుంచీ తను సంపాదించిన జ్ఞానం, సంస్కారం కోల్పోయి జంతుజాలంలోకి దొర్లుతాడని భయపడవలసిన పరిస్థితులు కన్పిస్తున్నాయి.

ఇటీవల పెచ్చు పెరిగిపోయిన దోపిడీ విధానం, దారిద్ర్యం దీనికి కారణం. మనిషికి ఏదో ఒక రకంగా బ్రతకటమే ముఖ్యసమస్య అయింది బ్రతుకు దినదినగండం అయింది. అన్నమే 'పరబ్రహ్మ స్వరూపం' అయింది. మనిషి 'ఆర్థికజీవి' అయ్యాడు. అన్నం సంపాదించటానికి అవసరమైన మార్గాలుకాక, మిగిలినవన్నీ తన విరోధివర్గం తమను మోసం చేసి, తమను అజ్ఞానంలో, దారిద్ర్యంలో, బానిసత్వంలో అట్టిపెట్టటానికి లోకంమీద రుద్దిన 'విలువలు'గా పరిగణింపబడినై. అన్నంకోసం మానవుడు తన 'ఆత్మను' చంపుకున్నాడు. సహజపరిణామాన్ని ఆరికట్టుకున్నాడు. బ్రతుకే దుర్భరం అయినప్పుడు అది అవసరమే అయింది. సంఘంలో నైతిక విలువలకు చోటు లేకుండా పోయింది

మానవపరిణామం ప్రాణం నిలుపుకోవటంతో ఆగదు. షడ్రసోపేతంగా భోజనం లభించినంతమాత్రాన మానవుడు తృప్తిపడడు. నిజమే. కాని జన సామాన్యానికి తిండే కరువు అయినప్పుడు, ఏదో ఒకవిధంగా తిండి సంపాదించటమే ఆదర్శం అవుతుంది. తమకు తిండిని సంపాదించిపెట్టే ప్రతిసాధనం ఉత్తమ సాధనమే అవుతుంది. నైతిక విలువలు నశిస్తాయి. సంఘం ఉడికిపోతుంది. ప్రజాబాహుళ్యాన్ని దారిద్ర్యంలో ఉంచటంవల్ల వచ్చినపాపం, మొత్తం సంఘానికి కొడుతుంది. మానవజాతి జాతే నశించే స్థితికి వస్తుంది. దారిద్ర్య నిర్మూలనమే దీనికి మందు. నైతికసూత్రాలవల్ల ప్రయోజనం ఉండదు. మానవుణ్నే మిగిలిన విలువలను కోరగలిగిన స్థితిలో పెట్టాలి. ముందు అన్నం......

"అన్నమే పరబ్రహ్మం" అన్నాడు సత్యాన్వేషకుడైన శిష్యుడు.

"నాయనా, అన్నాన్ని పరిగించు" అన్నాడు గురువు.

శిష్యుడు పరిగించాడు. సత్యాన్ని కనిపెట్టాను అనుకున్నాడు.

"ప్రాణమే పరబ్రహ్మం" అన్నాడు.

"నాయనా, ప్రాణాన్ని పరిగించు" అన్నాడు గురువు తొణకకుండా.

శిష్యుడు పరిగించాడు. ఈసారి తప్పకుండా సత్యాన్ని కనిపెట్టాను అనుకున్నాడు. ఉప్పొంగిపోయాడు.

"జ్ఞానమే పరబ్రహ్మం" అని చెప్పాడు.

దీనికి కూడా గురువు తొణకలేదు. "నాయనా, జ్ఞానాన్ని పరిగించు" అని చెప్పాడు.

శిష్యుడు జ్ఞానాన్ని పరిగించాడు. "ఆనందమే పరబ్రహ్మం" అని చెప్పాడు. ఆధ్యాత్మికవాదులకు 'సుఖప్రాప్తి, దుఃఖ నివృత్తి' పరమార్థం.

ఆధ్యాత్మికవాదులు మానవునిలో అన్నమయ, ప్రాణమయ, జ్ఞానమయ, ఆనందమయ కోశాలున్నాయని చెపుతారు. ఇది జీవకోటి పరిణామాన్ని నిరూపిస్తుంది. కాని ఒక కోశం వృద్ధి చెందినంత మాత్రాన పూర్వకోశం రూపరహితం కాదు. ఉంటూనే ఉంటుంది. దానికి అవసరం అయిన పనులు జరుగుతూనే ఉండాలి. కాని మానవుని పరిణామాన్నిబట్టి ఒక్కొక్క దశలో ఒక్కొక్క కోశం ప్రాధాన్యము వహిస్తుంది.

పరిణామం ప్రవాహం లాంటిది. అంటే ఎప్పటికప్పుడు కొత్తనీరు కలుస్తున్నా పాతనీరు ఉండనే ఉంటుంది. పరిణామవాదాన్నిబట్టే కదలని స్థితినుంచి కదులుతూ, ఒక చోటునుంచి కదలని ఆ స్థితినుంచి నాలుగు కాళ్లమీద నడిచే స్థితికీ, ఆస్థితినుంచి రెండు కాళ్లమీద నడిచే మానవుని స్థితికీ ప్రకృతి పరిణామం చెందినదని తెలుస్తుంది. ఈ బాహ్య లక్షణాలన్నీ మానవునిలో కనిపిస్తూనే ఉన్నాయి. ఈ ప్రపంచం స్థూలదృష్టికి కనిపిస్తున్నట్లు, ముక్కలు ముక్కలుగా, ఏ ముక్కకి ఆ ముక్కగా పరిణామం చెందటం లేదు. ఒకే పునాదినుంచి ఒకేవిధంగా పెరుగుతున్నది.

*　　　*　　　*

ఆధ్యాత్మికవాదులు భావానికి ప్రాధాన్యం ఇచ్చారు. పదార్థం చైతన్యం వేరని, *చైతన్యశక్తి అనేక రూపాలు ధరిస్తూ ఉందని అనుకోవటం దీనికి కారణం. శక్తికి గుణం* ఉండదు. రూపం ఉండదు. జీవకోటికి సహజమైన కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్యాలు పదార్థానికి సంబంధించినవి. వీటిని జయించాలి: మానవుడు మోక్షాన్ని పొందాలంటే త్రిగుణాతీతుడు కావాలి. తత్వమసి, 'అహం బ్రహ్మాస్మి' అనే సంస్కారాన్ని పొందాలి అన్నారు.

పదార్థం చైతన్యం వేరు అనుకోవటంవల్లా, చైతన్యశక్తి అనేక రూపాలు పొందుతూ ఉంది అని అనుకోవటంవల్లా, తనకూ మోక్షానికీ మధ్య పదార్థం నిలబడి తనను తప్పు దారులను తొక్కిస్తున్నది అని అనుకోవటంవల్లా అనేక చిక్కులు తటస్థించినవి. శరీరంమీద ఏహ్యభావం కలగటం, భౌతికసమస్యలనుంచి వైదొలగటం, ప్రపంచాన్ని రోయటం, ఎవరికి వారే తమ ముక్తికోసం కృషి చెయ్యటం, మానవ ప్రయత్నం మీదకంటే భగవంతునిమీద భారం వెయ్యటం మొదలయినవి. ఈ దృష్టివల్ల ప్రజా బాహుళ్యానికి తీరని అపకారం జరిగింది. అజ్ఞానంలో, దారిద్ర్యంలో మగ్గటమే వారి జీవితం అయింది. తాము ముక్తిని పొంది, నిరంతరం ప్రజల సేవలో మునిగి తేలినటువంటి బుద్ధునిలాంటి మహాపురుషులు మనదేశంలో లేకపోలేదు. వారికి విముక్తి లభించింది. వారి మనస్సులు అతినిర్మలంగా ఉంటాయి. వారు నిరంతరం కర్మలు చేస్తుంటారు. కాని ఆ కర్మలు బంధాలు కావు. వారిని అంటవు. ఈ స్థితికంటే పైస్థితి ఏదైనా వున్నా వారు కోరరు. బుద్ధుడు ఈ విధంగానే ప్రవర్తించాడని చరిత్ర చెప్పుతుంది. లోకంకోసం పైస్థితిని అతను నిరసించాడు.

కాని ఇటువంటి దివ్య పురుషుల్ని కూడా ఆధ్యాత్మికవాదులు 'నాస్తికులు' అని నిందించారు. దీనివల్ల ఆధ్యాత్మికవాదుల మనఃప్రవృత్తి అర్థం అవుతుంది. ఏదైనా భగవంతుని వాసయోగ్యమైన ఈ శరీరం, వివిధ రూపాలు, ఈ ప్రపంచం వారికి హేయభూయిష్ఠంగా కనబడటం చాలా ఆశ్చర్యం......

మన వేదాంతంలో జ్ఞాని కర్మ చెయ్యాలా, అక్కర్లేదా అనే సమస్య చాలా తీవ్రమైన సమస్య. ఈ సమస్యమీద అనేక వాదోపవాదాలు చెలరేగినై. సామాన్య మానవుల మాట అటు వుంచి, జ్ఞానము, కర్మ, ఈ రెండూ వేరు వేరు అయినట్లు అర్జునుడు శ్రీకృష్ణుని 'జ్ఞానకర్మలలో ఏది ఉత్తమము?' అని అడిగాడు. ఇది ఉత్తమమా, అది ఉత్తమమా అని అడగటానికి ఈ రెండూ ఒకదానికి ఒకటి సంబంధంలేని విషయాలు కాదు. ఒకదానిమీద ఒకటి ఆధారపడిన విషయాలు. ఒకే వస్తువుయొక్క రెండురూపాలు, ఎవరికీ అకర్మ స్థితిగాని, పూర్ణకర్మస్థితిగాని సాధ్యంకాదు.

ఆలోచన కూడా ప్రకృతి చేష్టే! సంకల్పం కూడా కర్మే!

భగవంతునిమీద ఆధారపడటంవల్లగానీ, ఎవరి విముక్తికోసం వారు పాటుపడుతూ, భౌతిక సమస్యలను సామాన్యుల చేతుల్లో ఉంచటంవల్లగానీ ప్రజల స్థితి దుర్భరంఅయింది. దీనికి తోడు, అధికారంలో ఉన్నవారు ఆధ్యాత్మికవాదాన్ని తమ అధికారాన్ని నిలబెట్టుకొటానికీ, తమ సుఖాలకూ ఉపయోగించుకోవటం మొదలుపెట్టారు. ప్రజలు నానాటికీ దుర్భర పరిస్థితుల్లో చిక్కుకుపోయారు. వారిని రక్షించటానికి మరొక సిద్ధాంతం అవసరమయింది. ఆ పరిస్థితులు మరొక సిద్ధాంతానికి దారితీసినాయి

భగవంతుడు లేడు. సంఘంలోని ఈ హెచ్చుతగ్గులు భగవంతుడు సృష్టించాడని చెప్పటం మోసం. ప్రజాబాహుళ్యాన్ని దారిద్ర్యంలో ఉంచి, వారి సహజ శక్తుల్ని చంపి, నిరపాయంగా దోపిడీ చెయ్యటానికి స్వార్థపరులు, ధనికవాదులు సృష్టించిన సిద్ధాంతం ఇది. వర్గ సామరస్యం అబద్ధం. దోచుకునే వాళ్లకీ, దోపిడీ చెయ్యబడే వాళ్లకీ సామరస్యం ఏమిటి? వర్గ కలహమే యథార్థం. వర్గకలహంవల్లే సంఘం అభివృద్ధి చెందుతూవుంది.

పదార్థమే అనాది పదార్థం. పదార్థానికి విడిగా దానిని నడిపించే పరశక్తి లేదు. పదార్థం తనకు తానే పరిణామం చెందుతూ వుంది. అది దాని స్వభావం. పరిణామం చెందుతూ తనలోవున్న శక్తులను బహిర్గతం చేసుకుంటూ ఉంది. ఈ పరిణామాన్ని ఎవ్వరూ పైనుంచి నిర్దేశించలేదు. ఎవ్వరూ పైనుంచి ఈ పరిణామానికి సహాయం చెయ్యటం లేదు. అనుభవంవల్ల ప్రకృతిధర్మాలను అర్థం చేసుకొని, ప్రకృతినుంచి రక్షించుకొటానికి అవసరమైన గుణాలను తనలో తానే వృద్ధి చేసుకుంటూ జీవకోటి వృద్ధిపొందుతూ ఉంది

మానవుడు ఆర్థికజీవి. ఆర్థిక పరిస్థితులే అతని దృష్టిని నిర్ణయిస్తున్నాయి. అతని దృష్టి మారాలంటే ఆర్థిక పరిస్థితులు మారాలి. సంఘం రెండు వర్గాలుగా చీలింది—ధనవంతులు, బీదవాళ్ళు. వాళ్ళ దృష్టిని, వాళ్ళ పరిస్థితిని నిర్ణయించింది. వీళ్ళ దృష్టిని, వీళ్ళ పరిస్థితిని నిర్ణయించింది. ఈ ఇద్దరికీ ఈ భిన్న పరిస్థితులు సంఘంలో ఉన్నంతకాలం సరిపడదు. ధనవంతులకు 'హృదయ పరివర్తనం' కలిగి బీదవాళ్ళకు సహాయం చేస్తారనుకోవటం హాస్యాస్పదం. వాళ్ళ ఆర్థిక పరిస్థితిని నిర్ణయించినప్పుడు ఆర్థిక పరిస్థితినిబట్టి భావాలు కలిగేటప్పుడు, ఆ పరిస్థితి యథాతథంగా ఉండగా వాళ్ళ దృష్టి ఎలా మారుతుంది? ఇవన్నీ అబద్ధాలు. బీద ప్రజలను మోసం చెయ్యటానికి చెప్పేమాటలు. ఈ మాటలు నమ్మగూడదు. బీదప్రజలు బాగుపడటానికి విప్లవమే మార్గం. అందుకు వర్గ కలహమే సాధనం. "ప్రపంచ కార్మికులారా, ఏకము గండు." "ఈ పోరాటంలో సంకెళ్ళు తప్ప మనకు పోయేది ఏదీ లేదు."

ఈ సిద్ధాంతంలో భావానికి ప్రాధాన్యంలేదు. భావం ఆర్థికపరిస్థితుల చేతుల్లో కీలుబొమ్మ అయింది. భావంతోపాటు మానవుని పని అంతే అయింది. భగవంతుడు ఒకడున్నాడని అంగీకరించే ఆధ్యాత్మికవాదులు 'పురుష ప్రయత్నం అవసరం' అని చెప్పేవాళ్ళే. వీరూ 'మానవ ప్రయత్నం అవసరం' అంటారు. అనటమేగాని మానవుడు ఒకప్పుడు భగవంతుని చేతుల్లోనూ మరొకప్పుడు భగవంతుని చేతుల్లోను కీలుబొమ్మ అయినప్పుడు ఎట్లా వీలు? అవసరం ఎక్కడ? అంతేకాదు. నైతిక విలువలు కూడా సంఘంలో స్థానం లేకుండా పోయింది.

అన్నం కావాలి. ధనికవర్గం అధికారంలో ఉన్నంతకాలం బీద ప్రజలకు అన్నం దొరకటం అనేది పేరాన జరిగే పనికాదు. కాబట్టి బీదప్రజలు అధికారాన్ని చేపట్టాలి. అందుకు ఏ పని చెయ్యట అవసరమైతే అదే ధర్మం. ఏ సాధనం ఈ ఆదర్శాన్ని నెరవేర్చ గలుగుతుందో, అదే ఉత్తమ సాధనం. మిగిలినవన్నీ బూటకపు మాటలు. సంఘంలో మార్పు రాకుండా ఉండటానికి ధనికవర్గం తయారు చేసిన తియ్యని మాత్రలు

ఈవిధంగా సిద్ధాంతం నిర్మింపబడింది. ఉద్యమం ప్రచారంలోకి వచ్చింది. బీదప్రజలు నడుం కట్టారు. విప్లవాలు చెలరేగినై. దయాసత్య శౌచాలు లేవు. మానవుడికీ మానవుడికీ వున్న సంబంధం తెగిపోయింది. ధనార్జన పరమార్థం అయింది. ఏవిధంగానైనా సరే డబ్బు సంపాదించటమే ప్రయోజకత్వంగా భావింపబడింది. మిగిలిన విలువలన్నీ దద్దమ్మల వ్యవహారక్రింద జమకట్టబడినై. ఒకరి నొకరు మోసం చేసుకోవటం, అబద్ధం ఆడో, అవినీతిగా ప్రవర్తించో తన పనిని నెరవేర్చుకోవటం పురుషలక్షణం అయింది. మానవసంఘం దద్దరిల్లింది. ఉత్తమ పురుషులు మానవులను ఆవహించిన ఈ పైశాచిక దృష్టికి ఆహుతి అయ్యారు. మానవులు ఏళ్ళతరబడి మూటకట్టిన తమ సంస్కారాన్ని తుడిచిపెట్టి ఏకాఎకిని జంతుజాలంలోకి దిగజారటానికి సిద్ధపడుతున్నారు. తమ సమాధిని తామె తవ్వుకుంటున్నారు. ఎవరికి వారు ఏదో ఘనకార్యం చేస్తున్నట్లు, ఏదో ఒక లోకోత్తర విషయాన్ని సాధిస్తున్నట్లు భావిస్తూ తమ శక్తినంతా ఉపయోగించి వృధా కాలయాపన అవుతుందేమో అనే భయంతో, రేపు మనది కాదు అనే ఆతురతతో తమ సమాధిని తామె తవ్వుకుంటున్నారు.

ఇక గత్యంతరం ఏమిటి?

ప్రపంచానికి ఈ విషమ పరిస్థితి 'మానవుడు ఆర్థికజీవి' అనుకోవటంవల్ల వచ్చింది. ఈ సిద్ధాంతం సామాన్య ప్రజలను గర్భ దారిద్ర్యంలో వుంచి, ఉత్తమ సిద్ధాంతాలను తామె ఆచరించకుండా, ఇతరులను తమ సొంత బలుపుకి ఉపయోగించుకోటానికి గాను వాడే ధనికవర్గంవల్ల అవసరం అయింది. బ్రతుకే అనిత్యంగా కనపడేటప్పుడు మిగిలిన మాటలు ఎవరి చెవులకి ఎక్కుతై. కాబట్టి, ఈ సిద్ధాంతం గాలి దుమారానికి మళ్ళే ప్రజల్లో వ్యాపించటానికి ముఖ్యకారకులు ప్రజలు కాదు; ఈ సిద్ధాంతాన్ని నమ్మి ప్రజలను రెచ్చగొట్టే నాయకులు కాదు.....ఈ సిద్ధాంతం అవసరాన్ని సంఘానికి 'తప్పనిసరి' చేసిన స్వార్థపరులు......

* * *

జీవకోటి పరిణామం ఎక్కడో ఒకచోట ఆగదు. మానవుడు బ్రతకటానికి చేసే ప్రయత్నాన్నుంచి స్వతంత్రేచ్ఛకూ, స్వతంత్రేచ్ఛనుంచి సత్యాన్వేషణకూ పరిణామం చెందాడు. కాని, మానవుని జ్ఞానం సంకుచితం అవటంవల్ల, ఒక దశలో వున్న మానవుడు ఆ దశే సత్యమనీ, నిత్యమనీ అనుకొని ఆ దశను పట్టుకొని కూర్చోవటంవల్ల అనేక చిక్కులూ, వ్యర్థ పోరాటాలూ వస్తున్నాయి. ఎప్పటికప్పుడు పరిణామం చెందటానికి ఆ పరిణామానికి తగిన సంస్కారాన్ని సృష్టించుకోటానికీ, మానవుడు వెనుకంజ వెయ్యటానికి విజ్ఞానం, అజ్ఞానజనితమైన భయం, రెండూ కారణాలు. కోతులు మానవదశకు రావటానికి చాలా ఎదురు తిరిగి ఉంటై. ఈ పరిణామాన్ని సూచించే చిహ్నాలను నిరుపయోగమైన, తమ బ్రతుకుని అంతంచేసే చిహ్నాలుగా భావించి వాటిని నిర్మూలించటానికి ఎంతో ప్రయత్నించి ఉంటై. ఎందుకంటే తాము వున్న స్థితికి ముఖ్యావసరంగా కనపడే అనేక లక్షణాలు వచ్చే స్థితిలో ఉండవు. అవి లేకుండా తా మెలా బ్రతకటం? రెండు కాళ్ళమీద నడవటానికి ప్రయత్నించిన మొదటి కోతిని మిగిలినవన్నీ ఎంత ఎగతాళి చేసివుంటయ్యో! 'దాని కేమి పోయే రోగం!' అని బుగ్గమీద వేలువేసుకొని ఉంటై.

మానవునిలోనూ ఈ లక్షణాలే కనిపిస్తున్నయి. ఎప్పటి కప్పుడు పైస్థితికి వెళ్ళటానికి భయం. అదేదో అగాధంగా కనిపిస్తుంది. ఈ స్థితికి అవసరం అయిన వాటిని వొదులుకుంటే ఏ మవుతామో అనిపిస్తుంది. దీనినే 'fear of freedom' అంటారు. ఈ భయంవల్ల ఎదురు తిరిగి తన ప్రాణాలను కూడా లెక్కచెయ్యక పోరాడుతాడు. ఉన్నచోట ఉండటమే వాంఛిస్తాడు. తెలియని మిత్రుని కంటే తెలిసిన విరోధే నయం అనుకుంటాడు.

ఒక దశలోవున్న మానవుడు పై దశలో వున్న మానవుణ్ణి అర్థం చేసుకోవటం కూడా కష్టమే. ఎందుకంటే అతని చిత్త ప్రవృత్తి వేరు. అతనిసమస్యలు వేరు. అతని పరిష్కార మార్గాలు వేరు. ఎవరికి వారు తమ తమ చిత్తవృత్తులనుబట్టే ఇతరులను అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తారు గనుక, అపార్థం చేసుకోటానికే ఎక్కువ వీలుంది. ఈ విషయం మన నిత్య జీవితంలో అనుక్షణం అనుభవానికి వస్తూనే ఉంటుంది. కాని పై స్థితిలో ఉన్నవారికి కింది స్థితిలో ఉన్నవారి సమస్యలు అర్థం చేసుకోవటం తేలిక. వారికి మార్గంచూపి, అంటే వారి సమస్యలను పరిష్కరించటానికి సహాయపడి, వారి అభివృద్ధికి ఆటంకం తొలగించటం వారి ధర్మం. ఈ దృష్టివల్లనే 'వేదాంతం ఆకలితో మాడేవారికి గాదు', 'నా దేశంలో ఒక కుక్క ఆకలితో మాడుతున్నా, దాని ఆకలి తీర్చటమే నా ధర్మం' అనే సూక్తులు వేదాంతుల నోటినుంచి వెలువడ్డవి.

కాబట్టి ఆర్థిక పరిస్థితులే మానవుని దృష్టిని నిర్ణయిస్తాయి అనుకోవటం పొరపాటు. అది ఒక బలమైన శక్తి. కాని మానవుని దృష్టిని నిర్ణయించే శక్తి మరొకటి కూడా ఉంది. అది జ్ఞానం. దీనిని సంస్కారం అనండి, భావం అనండి, మరింకేమన్నా అనండి— ఆర్థిక పరిస్థితికాక మరొక శక్తి కూడా మానవుని దృష్టిని నిర్ణయించటానికి తోడపుతూ ఉందనిమాత్రం అంగీకరించాలి. ఇది అంగీకరించకపోతే, మానవుడు పరిష్కరించలేని విషమ పరిస్థితులు కలుగుతాయి. భావాన్ని కూడా ఒక శక్తిగా అంగీకరించినంత మాత్రాన భావవాదుల సిద్ధాంతా న్నంతా అంగీకరించవలసిన అవసరంలేదు. పదార్థం వేరు, శక్తి వేరు అని ఒప్పుకోవలసిన అవసరం లేదు. ఈశక్తే వివిధ రూపాలను ధరిస్తూ ఉందని ఒప్పుకోవలసిన అవసరంలేదు. ఈ శక్తి కూడా పదార్థంలోనుంచి పుట్టినదే. కాని తన ప్రభావంవల్ల తాను వృద్ధి చెందగలదు. తా నొక శక్తిగా వృద్ధిచెంది, మానవుణ్ణి మార్చగలదు. పుట్టటం పదార్థ పరిణామంవల్ల పుట్టినా, పుట్టిన తరువాత తన కాళ్ళమీద తను నిలవగలదు.

"మీరు అన్నట్లు జ్ఞానం అంత శక్తి గలదైతే ఇతర వర్గాలకు చెందిన మేధావులు, మధ్యలో మోసంచేసి ధనికవాదుల్లో చేరతారు ఎందుకు?" అని అడిగాడు శిష్యుడు.

శిష్యుని మనస్సులో చెలరేగుతున్న ఊహలు గురువు గమనించాడు. 'మానవుని దృష్టి అచ్చగా ఆర్థిక పరిస్థితినిబట్టే ఉంటుంది' అని చెప్పేవారి వాదన ఇది. ఆర్థిక పరిస్థితే కారణం అయినప్పుడు, ఇతర వర్గాలకు చెందిన మేధావులు బీద ప్రజలకు సహాయం చెయ్యటానికి పూనుకోవటంగానీ, బీదవాళ్ళ అభివృద్ధికోసం పాటుపడే పార్టీలో చేరటంగానీ, ఎలా తటస్థిస్తుంది?' అనే ప్రశ్నకు 'కీర్తికోసం' అంటున్నారు. ఎవ్వరైనా నరినడక మానకుంటే 'అదుగో చూడు' అని వేలుపెట్టి చూపుతున్నారు. ఇటువంటి మేధావులు ఎవ్వరైనా అగ్రగాములుగా ఉండి విప్లవాన్ని నడిపితే ఏమీ చెప్పలేక 'declassed individuals' అని చెపుతున్నారు. ఆర్థిక పరిస్థితికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చి, భావాల బలాన్ని అంగీకరించకపోవటంవల్ల వచ్చిన చిక్కులు ఇవి. ఈ సమస్యలన్నీ శిష్యున్ని కలవర పరుస్తున్నాయనిగురువు గ్రహించాడు.

"నాయనా, అటువంటి వాళ్ళు భావాల బలంవల్ల చేరినవాళ్ళుగాని ఆర్థికస్థితివల్ల చేరినవాళ్ళు కాదు. కష్టాలను తట్టుకునే జ్ఞానం వాళ్ళకు లేనప్పుడు తమ ప్రయత్నంనుంచి విరమిస్తారు. ఇది ఒక్క మేధావులకే కాదు. బీద ప్రజలకు కూడా వర్తిస్తుంది. దీనజనోద్ధరణకు కంకణం కట్టుకున్న పార్టీలకు ఎంతమంది బీద ప్రజలు వ్యతిరేకంగా నిలవటంలేదు! వారికి తగిన చైతన్యం లేదని నీవు సరిపుచ్చుకుంటావు. వీరిని గురించి కూడా 'కష్టాలను ఎదుర్కొనే 'భావ బలం' వీళ్ళకు లేకపోయింది' అని ఎందుకు అనుకోవు? అది కాకుండా మరొక విషయం కూడా నీవు ఆలోచించాలి. ఇతర వర్గాలకు చెందిన మేధావులు ఆపేక్షించేది అన్నం కాదు. వారిని నడిపేశక్తి స్వతంత్రేచ్ఛ, సత్యాన్వేషణ. వ్యక్తిగతంగా వారి అభిలాష ఏదైనా, దారిద్ర్యం నిర్మూలించటం ప్రథమ కర్తవ్యం గనక బీద ప్రజలకోసం, అన్నంకోసం పోరాడే ఉద్యమాలలో పాల్గొంటారు, ఒళ్ళు దాచుకోకుండా పాటుపడుతారు. కాని వారి వ్యక్తిగతఅభిలాషలైన 'స్వతంత్రేచ్ఛ'కు, 'సత్యాన్వేషణ'కు ఈ ఉద్యమాలు అడ్డు తగిలినప్పుడు ఆ ఉద్యమాలనుంచి విరమిస్తారు. అంతకంటే గత్యంతరం ఏముంది?" అన్నాడు గురువు.

* * *

మానవుని పరిణామానికి దోహదం ఇచ్చే తత్వాల్లో భావానికి ప్రాధాన్యం ఇచ్చితీరాలి. జీవకోటికి తెలివితేటలు వచ్చినప్పటినుంచీ, ఆలోచించగలిగిన శక్తి వృద్ధిపొందినప్పటినుంచీ, భావ ప్రభావం మానవునిమీద ఎక్కువగా కనిపిస్తూవుంది. ఆలోచనాపరుల సంబంధాల్లో ఆర్థికదృష్టి ఎంత తక్కువగా కనిపిస్తుందో మనకు తెలిసిన విషయమే! భావానికున్న ఈ శక్తిని మనం అంగీకరించకపోతే, స్వాతంత్ర్యంకోసం ఆస్తులను అమ్ముకున్న వారినీ, ఇతర వర్గాలకు చెందిన బీదవాళ్ళకోసం సమస్తం త్యాగం చేసినవారినీ మనం అర్థం చేసుకోలేము

ప్రకృతి నియమబద్ధమైంది. మానవుడు ప్రకృతిలో భాగమే. అందువల్ల ఈ 'నియమ బద్ధత' ఎప్పుడూ ఉంటూనే వుంది. ఇన్ని అవాంతరాలు దాటి ఎవరో ముందుండి దారి చూపుతున్నట్లు ఒక స్థితినుంచి ఒక స్థితికి పరిణామం చెందగలిగేది కాదు. స్వభావసిద్ధంగావున్న ఈ నియమ బద్ధతే నీతికి దారి తీసింది.



ఆంధ్రపత్రిక సంపాదకవర్గంలో శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు. వారి ఎడమ ప్రక్కన ఉన్నవారు సహాయ సంపాదకులు శ్రీ చల్లా శేషగిరిరావుగారు

మానవజీవితంలో నీతినియమాలు ఎక్కడనుంచో వచ్చిపడినవి కాదు. ప్రకృతిలోవున్న నియమబద్ధతకు సంబంధించినదే. ఒకరి కొకరు సహాయం చేసుకోవటంవల్లా, అందరూ కలిసి బ్రతకవలసిన అవసరం ఉండటంవల్లా వొచ్చినవే. వారిపెడువల్ల పుట్టి, అవసరంకొద్దీ నిలిచినవే. కాకపోతే పరిణామ క్రమంలో జీవకోటికి ఆలోచనాశక్తి వొచ్చినతర్వాత, సాంఘికపరిస్థితులకు దూరంగా వాటంతట అవి నిలబడగలుగుతున్నై. మానవకోటిని మృగదశకు జారకుండా కాపాడుతున్నై. నీతి నియమాలు సంఘానికి ద్వారపాలకుల్లాగా ఎల్లప్పుడూ ఉండవలసిందే. వీటిని కాపాడి ఆచరించవలసిన బాధ్యత మాత్రం ముందు అన్నంకోసం తాపత్రయపడవలసిన అవసరం లేనివర్గానిది. వారే వీటిని విస్మరించి నిర్దాక్షిణ్యంగా ధనార్జనే పరమార్థంగా పెట్టుకుంటే, అన్నాతురులు తమ పొట్టకోసం వాటిని తిరస్కరించి విజృంభించటంలో ఆశ్చర్యంలేదు. 'నీవు రేపిన సుడిగాలి నీవే అనుభవిస్తావు'. ధర్మంగా బ్రతుకుతూ, దారిద్ర్యంలో, అజ్ఞానంలో 'దినదినగండంగా'జీవితం వెళ్లబోసుకునే వాళ్ల సమస్యల పరిష్కారానికి సహాయపడి, వాళ్ళు కూడా నీతి నియమాలు పాటించటానికి వీలైన పరిస్థితులను సృష్టించటం పైవర్గాల వారి విధి. అది జరగనప్పుడు ప్రళయమే.

* * *

మానవుడు పరిణామంలోని రాబోయే దశకు వెళ్లటానికి భయపడుతున్నాడు. తనవాడు మానవ జీవితానికి ఏవి ముఖ్యావసరం అనుకుంటున్నాడో, వాటికి రాబోయే దశలో విలువ ఉండదు. 'అవి ఉంతంగా లేని స్థితిలో తను ఎలా బ్రతికేటట్టు? తను ఏమైపోతాడో?' అని విపరీతమైన భయంతో వణికిపోతున్నాడు. ఇప్పటి లక్షణాలనుబట్టి ఆ స్థితిలో ఇప్పుడున్న ఆర్థిక సంబంధాలు, ఇప్పుడున్న విలువలు అన్నీ తారుమారు అయ్యేటట్టు కనిపిస్తున్నాయి. ఇప్పుడున్న మానవుని చిత్త ప్రవృత్తికి ఆస్థితి ఏమీ ఆకర్షవంతంగా కనుపించటంలేదు. పర్వత శిఖరాగ్రంనుంచి లోయలోకి దూకవలసిన మనిషికిమల్లే భయపడుతున్నాడు. కాని పరిణామశక్తి అతన్ని ముందుకు నెడుతూవుంది. అతను ఉక్కిరిబిక్కిరై ఎదురు తిరిగి పోరాడుతున్నాడు. రావలసిన స్థితికి దోహదం ఇచ్చే గుణాలను నిర్మూలించుకుంటున్నాడు. ఏ సంస్కారం, ఏ విజ్ఞానం, ఏ నైతిక దృష్టి తనను "ముందుకు వెళ్ళు, ముందుకువెళ్ళు" అని ప్రోత్సహిస్తూ ఉందో, బలవంతపెడుతూ ఉందో దాని గొంతు నులమటానికి పూనుకున్నాడు. అది నశిస్తేగాని తనకు రక్షణలేదు అనుకుంటున్నాడు. మృగదశకు తరలిపోవటానికి ఉవ్విళ్లూరుతున్నాడు. ఆత్మహత్య చేసుకుంటున్నాడు.

ఇది నేటి విషమావస్థ. ఒక్క సంఘమే కాదు, ఏ మానవుడికి ఆమానవుడే విషమావస్థలోపడి కొట్టుకుంటున్నాడు. అధోగతికి పోతున్న ప్రస్తుత పరిస్థితులలో బ్రతకడానికి అవసరం అయిన దృష్టి, ఈ దృష్టికి వ్యతిరేకంగా ముందు స్థితికి వెళ్లమని ప్రోత్సహిస్తున్న పరిణామశక్తి—ఈ రెంటికీ సమన్వయం కుదరక గగ్గోలు పడుతున్నాడు. తనలో రేగిన ఈ ద్వంద్వ సంరంభంవల్ల నిర్వీర్యుడై దిగాలుపడి కూర్చున్నాడు.

మానవుడు రక్షింపబడాలి. పరిణామం అవిఘ్నంగా ముందుకు సాగిపోవాలి. మానవుని పతనానికి కారణం అయిన దారిద్ర్యాన్ని నిర్మూలించి, పురోగమనానికి అవకాశం కలిగించే పరిస్థితులు సృష్టించాలి. మానవునిలో వున్న, వచ్చే దశను సూచించే లక్షణాలకు ప్రోత్సాహం ఇచ్చి విజృంభింపజెయ్యాలి. ఆ శక్తులను సంఘటితపరచి, ముందుకు నడవాలి. మానవునికి 'చిన్నచూపు' అలవాటైంది. స్వభావమైంది. ప్రతివస్తువునీ విభజించిగాని చూడలేక పోతున్నాడు. ఏ ముక్కకి ఆ ముక్కే పరిపూర్ణం అనుకుంటున్నాడు. వీటిని అన్నిటినీ కలిపి చూడగల శక్తి అతనికి కావాలి. భిన్నత్వంలో ఏకత్వం చూడగలగాలి. మానవుడు ముఖ్యం. మానవుని శ్రేయస్సు మనం కాంక్షించేది. మానవుని సహజ శక్తులు అభివృద్ధి చెందటానికి అవకాశం కలిగించటం లక్ష్యం. ఏ రూపంలో, ఏ పేరుతో మానవుని స్వతంత్ర పిపాసను అరికట్టటానికి ప్రయత్నించినా అది మానవుని పతనానికీ, సంఘవినాశనానికీ దారి తీస్తుంది.

ప్రపంచపురోగమనాన్ని నిర్ణయించటానికి కొలబద్ద మానవుడే. అతన్ని వదిలి సంఘ శ్రేయస్సు అనేది ప్రత్యేకం లేదు. దేశం, సంఘం, వర్గం, పార్టీ—ఈ భిన్న దృక్పథాలకు ఆదర్శం మానవుని సహజ శక్తులు విజృంభించే అవకాశం కలుగజెయ్యటమే గాని, తనకు మానవునికి భిన్నంగా వ్యక్తిత్వం ఆపాదించుకొని, ఏదో ఒక వంకతో అరికట్టటం కాదు. ఏ దృక్పథమైనా అతని పరిణామానికి దోహదం ఇచ్చేదిగా వుండాలి. కాని, అతనిమీద పెత్తనం చెలాయించేదిగా వుండగూడదు.

"Man is the measure of things"

స్వవిషయము

"ఆంధ్రభాషయందు సంవత్సరాది సంచికను ముద్రించుట కిదియే ప్రథమ ప్రయత్నము" అని, ఆంధ్రపత్రిక స్థాపకులు నాగేశ్వరరావు పంతులుగారు 1910 సాధారణ సంవత్సరాదిని ప్రచురించిన ఆంధ్ర పత్రిక తొలి సంవత్సరాది సంచిక తొలి "విన్నపము"లో తెలిపారు.

"ఆంధ్రదేశమునందు భాషాభిమానులు, విద్యావంతులు, గ్రంథకర్తలు, సంఘ సంస్కరణ పరాయణులు మొదలగు పూజార్హు లనేకులు గలరు. ఈ మహనీయుల సౌశీల్య సద్భావన లాంధ్ర లోకాభివృద్ధికి దోడ్పడుచున్నవి. ఈ సత్పురుషుల స్వరూప పరిచయమును ధృఢపరచుటయే ఈ సంచిక ప్రథానోద్దేశము" కావడం వల్ల ఈ సంవత్సరాది సంచికలు తొలి ప్రచురణ మొదలు తడవని ఆంధ్ర సంస్కృతికి సంబంధించిన విషయాలంటూ లేవు. వివిధ విషయాలు గురువైనవీ, గంభీరమైనవీ ఈ సంచికలలో చర్చితాలు. వాటితో ఆంధ్రావళిలో పలురీతుల ఆశలు చిగురు లెత్తాయి. స్వభాషాభిమానం గాఢతరమయి ప్రత్యేక విశ్వవిద్యాలయం, ప్రత్యేకరాష్ట్రం అవసరమనే తపన రగిలింది. ఆంధ్రచరిత్రకు, దేశ చరిత్రకు చరిత్ర మొదలయింది. ఆధునిక విజ్ఞానశాస్త్ర విషయావబోధకోసం జిజ్ఞాసాంకురాలు మొలకెత్తాయి. భాషలో కొత్త తీరు తీయాలు పొడగట్టాయి. భావంలో భవ్యరీతులు ఏర్పడ్డాయి. కవితలో కొత్త సొకడలు సొటమరించాయి. ఏటివల్ల ప్రతి సంచిక ఆ యా సంవత్సరపు ఆంధ్ర సమష్టి చరిత్రకు దర్పణమైంది; తర్వాతి సంవత్సరపు ప్రగతికి దోహదమయింది.

"విద్యాపరిషత్తును స్థాపించి, గ్రంథ భాషాంతరీకరణ వ్యవహారమును జరుపుటకు, ముఖ్యావశ్యకమైన సంపూర్ణ నిఘంటువు నొక్కటికిని రచింపజేయుటకును బవిబూనవచ్చును. దీనివలన మన యాంధ్రులకు ముఖ్య పట్టణ మొకటి లేనిలోపము దొలగును. బహువిధ పరిశ్రమములవలన బహుజన జీవనోపాయమునకు మార్గము కలుగును. దీనివలన నాంధ్ర విశ్వ విద్యాలయ మొక్కటి తలసూపుటకవకాశము కలుగును." అని పంతులుగారు తొలి సంవత్సరాది సంచికలో "ఆంధ్ర మహాజనుల కొక విన్నపము"లో సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపన అవసరమని అప్పుడే ఘంటాపథంగా చెప్పిన కీర్తి ఆంధ్రపత్రిక తొలి సంవత్సరాది సంచికదే.

సంవత్సరాది సంచికల ప్రచురణ ఏ రీతిగా ప్రప్రథమము, విశిష్టము, మార్గదర్శకము అయిందో ఈ స్వర్ణోత్సవ సంచిక ప్రచురణకూడా ప్రప్రథమము, విశిష్టము, పథప్రదర్శకమూను. దీనిలో ముఖపత్రం మొదలు తుదిపుటవరకు సంకలితాలైన అంశాలన్నీ పాత సంవత్సరాది సంచికలలవే.

ఈ యాభై సంవత్సరాల చరిత్రను సింహావలోకనం చేస్తున్నట్టిది ఈ స్వర్ణోత్సవ సంచిక. ఇరవయ్యో శతాబ్దంలో తొలి సగం—యాభై సంవత్సరాలు-అవధిగా పెట్టుకొని సంవత్సరాది సంచికలలోని వివిధ విషయాలను, మణిపూసలవంటివాటిని ఈ స్వర్ణోత్సవ సంచికలో చేర్చాము; అలా చేర్చడంలో ఇతరత్రా గ్రంథరూపంలో ప్రచురితం కాని వ్యాసాలనే సాధ్యమైనంతవరకు చేర్చాము. విషయ విస్తృతిని, ఆంధ్రదేశ విస్తృతిని దృష్టిలో ఉంచుకుని. ప్రాచీనాధునాతన పృక్పథాలను తెలిపే వ్యాసాలను—భావనాబలం, దూరదృష్టి, ఆధునిక వైఖరి, నిష్కర్ష తేటతెల్లం చేసే వ్యాసాలను ఏరాము. రచయితలలో అప్పటినుంచి ఇప్పటివరకు వెలిగిన పరిణామ దశలను చూపడానికి కూడ ప్రయత్నించాము.

ఆయా రంగాలలో కృషిచేసి, ఉద్దండులని పేరుమోసిన పెద్దలను, నేటివారికి—ముఖ్యంగా యువకులకు—తెలియనివారిని, పరిచయం చేయడంకోసం వారి ఛాయా చిత్రాలు దాదాపు డెబ్బయి ప్రచురించాము. వీటిలో చెక్కు అపూర్వమైనవి; అనిదంపూర్వమైనవి; మరెక్కడా లభించనివీను. వ్యంగ్య చిత్రాలు దాదాపు నలభై అప్పటి మన స్థితిని తెలుపుతాయి.

ఈ సంచికలో రాజకీయ వ్యాసాలు కనిపించవు. దీనికి కారణం సంవత్సరాది సంచికలలోను రాజకీయ సాహిత్యం అంతగా ప్రచురితం కాకపోవడమే. రాజకీయోద్యమాలు, రాజకీయ సంఘటనలు సంభవించాయికాని, రాజశాస్త్ర సంబంధమైన పరిశోధన వ్యాసాలు ఇతర రంగాలలో వచ్చినట్టుగా రాలేదు. "రాజ్యాంగ వ్యవహారములను గురించి ఎవరును వ్రాసియుండలేదు." అని 1912 పరీధావి సంవత్సరాది సంచిక ప్రస్తావనలో పంతులుగారు వివరించారు. కనుక ఈ స్వర్ణోత్సవ సంచికలో రాజకీయ వ్యాసాలు సంకలితం కాలేదు. సంస్కృతికి చరిత్రకు, సాహిత్యానికి, ఇతర శాస్త్ర విషయాలకు, కళలకు సంబంధించిన వ్యాసాలకే సంకలనం పరిమితం అయింది.

అర్ధ శతాబ్ది పైగా ధారావాహికంగా వెలువడుతున్న సంవత్సరాది సంచికలు ఆంధ్రజాతి సంస్కృతి రంగంలో చేసిన సేవ ఎలాటిదో, ఆంధ్రావళికి తెలుపుతాయి; దానికి ఆదర్శాలుగా నిలబడుతాయి; మణిదీపాలుగా వెలుగొందుతాయి. ఆమణి దీపాలవెలుగును ఎంతో కొంత ప్రతిఫలింపజేసే వెలుగురేక ఈ స్వర్ణోత్సవ సంచిక; ఆంధ్రపత్రిక చరిత్రకు జ్ఞాపికే ఈ స్వర్ణోత్సవ సంచిక. దీనిని ఆంధ్రావళికి అందజేస్తున్నాము.

"ఈ సంచికను ప్రచురించుటకుగల సామర్థ్య మాంధ్ర మహాజనుల సాహాయ్యమువలన గలిగినది......ఈ కార్య సాఫల్యమునకు దోడ్పడిన మిత్రు లనేకులు గలరు. వారల సౌహార్ద భావమునకు వందనములు" అని పంతులుగారు తొలి సంచికలో చేప్పినట్టు, ఆంధ్రపత్రిక తలపెట్టిన కృషికి ఇంతకాలంగా సహకరిస్తూ వచ్చిన ఆంధ్రమహాజనులందరికీ ఈ స్వర్ణోత్సవ శుభ సమయంలో కృతజ్ఞత తెలుపుతున్నాము.

INDEX TO ADVERTISERS



ఆమె ఆరోగ్యం కోరి అమ్మ చెప్పిన మాటలో ఎంత అనుభవం వుందీ! ఎందు కంటే కడుపులో బిడ్డ తల్లి నుంచే తన పోషకాహారాన్ని తీసు కుంటుంది. తల్లికీ, బిడ్డకీ కావలసిన అత్యవసర పదార్థాలు నిత్యమూ తినే తిండిలో లభించక పోవచ్చు. అందుకనే రోజూ ఒక్క ప్రినేటల్ కేప్స్యూల్ వేసు కోడం చాలా మంచిది.


ప్రినేటల్ కేప్స్యూల్ సుగుణాలేవిటో డాక్టర్లందరికీ తెలుసు. ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ సరైన పాళ్లలో కలిపి, తల్లికీ, బిడ్డకీ కావలసిన ఈ పోషకాహారాన్ని లెదర్లీ కంపెనీ ప్రత్యేకంగా తయారు చేసింది.

ఒక్క ప్రినేటల్ కేప్స్యూల్ వేసు కుంటే చాలు. నిత్యమూ అవసరమైన పోషక పదార్థాలు లభిస్తాయి...వెల 15 పైసలు మాత్రమే.

ప్రతి ప్రినేటల్ కేప్స్యూల్ లోనూ బిడ్డ ఆరోగ్యానికీ, తల్లి క్షేమానికీ చాలా అవసరమైన ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ వుంటాయని గుర్తుంచుకోండి. వీటివల్ల శరీరానికీ ఎముకలకీ, రక్తనాళాలకీ ఎంతో మేలు కలుగుతుంది; రోగ నిరోధక శక్తి కలుగుతుంది.

ప్రసవానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తను గురించి తగిన సలహాలిచ్చే ఉచిత కరపత్రం ప్రతి కావాలంటే సయానమిడ్ ఇండియా లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 195, హైదరాబాదు-1 కు వ్రాయండి, మీ మందుల షాపులో గాని తీసుకోవచ్చు.

శుభస్య శీఘ్రం! ఇవ్వాళ్టి నుంచే
ప్రినేటల్
కేప్స్యూల్
వేసుకోడం ఆరంభించండి రోజుకి ఒక్కటి చాలు.



లెదర్లీ డివిజన్, సయానమిడ్ ఇండియా లిమిటెడ్

CHCM12-TEL

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press, [illegible]
Madras-1. Chief Editor: S. [illegible]